వృకోదరు = వృకమువలె తోడేలు; దాని ఉదరమువంటి ఉదరముకలవాడు కనుక, లేక అన్నిటిని తన్మయముచేయు 'వృక' మను అగ్ని ఉదరమున కలవాడు కనుకను భీముడు వృకోదరుడను పేరు పొందినవాడు.

ఆ|| పాండవశ్రేష్ఠులందఱిలో ఆ శంఖధ్వనులవలన కలిగిన ఫలితమును వివరించుచున్నారు—

19.స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్
నభశ్చ పృథివీం చైవ తుములో వ్యనునాదయన్. **19**

పదవిభాగము:- తుములః = అంతటను వ్యాపించినట్టి, సః ఘోషః = ఆ ధ్వని, నభశ్చ = ఆకాశమును, పృథివీంచైవ = భూమిని, వ్యనునాదయన్ = మారుమ్రోగించుచు, ధార్తరాష్ట్రాణాం = దుర్యోధనాదులయొక్క, హృదయాని = గుండెలను, వ్యదారయత్ = పిక్కటిల్లజేసెను.

తా:- పాండవవీరుల శంఖముల యొక్క ఆ పెంకుటిధ్వని భూమ్యాకాశములను దద్దరిల్లజేయుచు దుర్యోధనాదుల గుండెలను ద్రద్దరిలజేసెను.

వ్యాఖ్య:- శ్రీకృష్ణాదులయొక్క శంఖధ్వనులు దుర్యోధనాదులయొక్క హృదయములు అను భేదించివేసెనని చెప్పుటచే వారల ఎనిమిది ప్రాణములు అప్పుడే పోయినవనియు, వారికి ఉత్సాహము పుట్టుగతినవదనియు వ్యక్తమగుచున్నది.

ఆ|| తదుపరి అర్జునుడు ఉత్సాహోద్ధతుడై శ్రీకృష్ణునితో ఎటులీ పలుకులను పలికెనో (వాటిని శ్లోకములద్వారా) తెలియజేయుచున్నాడు-

20.అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజ:
ప్రవృత్తే శస్త్రసమ్పాతే ధనురుద్యమ్య పాణ్డవ: **20**

21.హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే

పదవిభాగము:- మహీపతే = ఓ ధృతరాష్ట్రమహారాజా! అథ = అంతట, శస్త్రసమ్పాతే = ఆయుధ ప్రయోగము, ప్రవృత్తే (సతి) = ప్రారంభమగుచుండగా, కపిధ్వజ: = వానరమండలి చిహ్నమందుగల, పాణ్డవ: = అర్జునుడు, వ్యవస్థితాన్ = యుద్ధసన్నద్ధులైయున్న, ధార్తరాష్ట్రాన్ = కౌరవులను, దృష్ట్వా = చూచి, ధనుః = విల్లును, ఉద్యమ్య = చేబట్టి, తదా = ఆ సమయమున, హృషీకేశం = శ్రీకృష్ణునిగూర్చి, ఇదమ్ = ఈ, వాక్యమ్= మాటను, ఆహ= పలికెను.

తా:- ఓ ధృతరాష్ట్రమహారాజా! ఆయుధప్రయోగము ఆరంభింపబడుచుండగా కపిధ్వజుడు అర్జునుడు యుద్ధసన్నద్ధులైయున్న కౌరవులను చూచి, ధనుస్సును చేబూని శ్రీకృష్ణునితో ఎట్లు పలికెను—

వ్యాఖ్య:- "కపిధ్వజుడు" - అర్జునుని రథమునొక్క చిహ్నమై వానరమండలి యుండుటచే అర్జునునకు కపిధ్వజుడను పేరు వచ్చినది. రథము స్థానమున మనుష్యరూపంలో ఆంజనేయుడు యుద్ధమున పాండవులకు విజయము కలుగునిమిత్తము అర్జునుని రథము యొక్క చిహ్నమై తాను సూర్యుండుడిగిన వరకిచ్చియుండెను. (భారతము — అరణ్య 151 అ)

అర్జున ఉవాచ:-

సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత. **21**

22. యావదేతాన్నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్
కైర్మయా సహ యోద్ధవ్యమస్మిన్ రణసముద్యమే. 22

అర్జునుడు చెప్పెను-

టీక:- అచ్యుత - ఓ కృష్ణా! అస్మిన్ = ఈ, రణసముద్యమే = యుద్ధారంభమునందు, మయా = నాచే, కైసహా = ఎవరితో, యోద్ధవ్యమ్ = యుద్ధము చేయుటకవలసియున్న, యోద్ధుకామాన్ = యుద్ధము చేయగోరియున్నట్టి, అవస్థితాన్ = (ఇచట) నిలబడియున్న, ఏతాన్ = (ఇట్టి) వీరు, యావత్ = ఎంతలో, అహమ్ = నేను, నిరీక్షే = చూడగలను, (తావత్ = అంతలో), ఉభయోః సేనయోః = రెండుసేనలమధ్యను, మధ్యే = నడుమను, మే = నా రథమును, రథమ్ = రథమును, స్థాపయ = నిలబెట్టుము.

తా:- అర్జునుడు చెప్పెను — ఓ కృష్ణా! ఈ యుద్ధారంభమునందు నేను ఎంతో పోరుసల్పవలయుచో, అట్టి ఈ యుద్ధకాంక్షులను ఎచటినుండి నేను చక్కగా తారుణ్యుడవో నిందు సేనల మధ్య అచ్యుత నారథమును నిలబెట్టుడు.

వ్యాఖ్య:- శత్రువులతో తలపడుటకు ముందుగా, శత్రుపక్షమున ఎందఱు కలరో, ఎవరెవరు కలరో, వానిందము ఏప్రకారముగనున్నారో అంతయు గమనించుట ఉత్తమ యోధుని లక్షణము. కనుకనే అర్జునుడు వారలను చక్కగా చూచుటకై రథమును అరయుసేనల మధ్యకు తీసికొనిపొమ్మని శ్రీ కృష్ణునకు చెప్పెను.

"అచ్యుత"—చ్యుతిలేనివాడు అచ్యుతుడు. అపగా వినాశములేనివాడు, లేక స్వస్వరూపమునుండి చలించనివాడు-అని అర్థము. లేక తనాశ్రితులయందిసవారిని సంసార సముద్రమున చ్యుతినొందింపకుండ చూచువాడనియు అర్థము చెప్పవచ్చును. తమతమ అధ్యాత్మోపాదులయందు చ్యుతి లేనివారు మాత్రమే అచ్యుతుని చేరగలరు. కావున అచ్యుతుని చేరదలంచువారు తమ పాదులయందుం చేలాటి చ్యుతి, లోపము కలుగనీయక మాధవుండయ్యెను.

23. యోత్స్యమానానవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియచికీర్షవః. 23

టీక:- దుర్బుద్ధేః = దుష్టబుద్ధిగల, ధార్తరాష్ట్రస్య = దుర్యోధనునకు, యుద్ధే = యుద్ధమునందు, ప్రియచికీర్షవః = ప్రియము చేయుగోరినవారై, యే ఏతే = ఏవీరులు, అత్ర = ఇక్కడ, సమాగతాః = చేరియున్నారో, (తాన్ = ఆ) యోత్స్యమానాన్ = యుద్ధముచేయబోవుచున్న వారిని, అహమ్ = నేను, అవేక్షే = చూతెమ్ము.

తా :- దుష్టబుద్ధిగల దుర్యోధునకు యుద్ధమున ప్రియమొనగూర్చనెంచి ఇచట చేరియున్నట్టి ఈ యోధులను నేను చూతెదను.

వ్యాఖ్య:- 'దుర్బుద్ధేః' - దుర్యోధనుడు పాండవులతో సఖ్యముతో నెమ్మదిగా అని చాలమంది చెప్పిరి. తిక్కనగారు వ్యాయముగ వారికి దక్కవలసిన రాజ్యమును నూరు లాసుకొని నానాహింసలు పెట్టుచున్నాడు. కనుకనే 'దుర్బుద్ధి' అని దానిని దుర్బుద్ధిడని పేర్కొనెను. 'యుధిష్ఠిరాత్ప్రభృత్యాది—' అని వెయిట మనుజులు నిశించిపోవును అని శ్లోకంలో భవిష్యత్తులో చెప్పబడినా ఇ. దినిబట్టి దుర్యోధనునకు మున్ముందు కలుగబోవు హాని సూచించుటకే 'దుర్బుద్ధి' అని వచించెనే గాని వినాశమునందిసదని మన మూహించుకొనుట. మఱియు ఎవరికైన బుద్ధి శుద్ధత్వము లేక అవినీతములలో నుండుటయందిసవారిని, అట్టివారు జీవితాంతము దుర్బుద్ధి మనిషనే అనుకొనుట, అనుకరణము, వినాశము తప్పక పొందుటయందు కాక్షన సమర్థులే అశీర్వదించుటకొనుగాని 'దుర్బుద్ధి' అనరు.

"ప్రియచికీర్షవః"- దుర్బుద్ధియగు దుర్యోధనునకు ఎటువంటి పనులు చేసినచో వాండు అమ్మ యుద్ధమున మడియగ పాండవుల రాజ్యభాగములను వారికి యిచ్చునో అట్టి పనులు చేయుటకై వచ్చిన దుర్యోధనునివలె దుర్బుద్ధి నాశయించుటగాని, అతని చెప్పుచాటువారై అడ్డమైన హింసలుగాని ఎన్నటికిని తగదు.

॥ అర్జునుని యీ వాక్యములను విని శ్రీ కృష్ణ దేవుడేమో చెప్పబోవుచున్నట్లు సంజయ ఉవాచ:-

24. ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత
సేనయోరుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్. 24

25. భీష్మద్రోణప్రముఖతస్సర్వేషాం చ మహీక్షితాం
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి. 25

సంజయ ఉవాచ = సంజయుడు చెప్పెను—

టీక:- భారత = భరతవంశమున బుట్టిన ఓ ధృతరాష్ట్రమహారాజా! ఏవమ్ = ఈ ప్రకారము, గుడాకేశేన = అర్జునునిచే, ఉక్తః = చెప్పబడిన, హృషీకేశః = శ్రీ కృష్ణుడు, ఉభయోః సేనయోః = రెండుసేనలనడుమ, మధ్యే = నడుమను, భీష్మద్రోణప్రముఖతః = భీష్ముల ద్రోణుల మొదలుగాగల, సర్వేషాం మహీక్షితాం = అందఱు రాజుల యెదుటను, చ = మఱియు, రథోత్తమమ్ = శ్రేష్ఠమగు రథమును, స్థాపయిత్వా = నిలిపి, పార్థ = ఓ అర్జునా!, సమవేతాన్ = చేరియున్న, ఏతాన్ = ఈ, కురూన్ = కౌరవులను, పశ్య = చూడుము, ఇతి = అని, ఉవాచ = చెప్పెను

తా:- సంజయుడిట్లు పలికెను - ఓ ధృతరాష్ట్రమహారాజా! అర్జునుడిట్లు చెప్పగా సంతట శ్రీ కృష్ణుడు ఉత్తమమగు ఆ రథమును రెండుసేనలమధ్య భీష్మద్రోణులయెదుట, సమస్తరాజాలయెదుట నిలిపి 'అర్జునా! ఈ చేరియున్న కౌరవులను చూడుము !' అని చెప్పెను.

వ్యాఖ్య:- 'గుడాకేశ:' = నిద్రను జయించినవాడు. తమోగుణమును నిర్జించినవాడు. అతిజాగరూకుడని భావము. అధ్యాత్మబోధయొక్క శ్రవణమువకు ఏకాగ్రత, ప్రమాద రాహిత్యము అత్యావశ్యకములు. అట్టి సద్గుణములు గీతాబోధరూప వరమార్థవిద్యను శ్రవణముచేయుమన్న అర్జునుడయిందు వలన 'గుడాకేశ' పదము ఎరుపించుచున్నది. 'కురూన్' = 'కౌరవులను' బారును అని శ్రీకృష్ణ దర్శనమునకు చెప్పరి. కౌరవు లందరిని అర్జునునకు అతిసమీపులందువుచే. కావున ఏ వ్యజనమును బాటి అర్జు మని చిత్తము శోకపించిన్నము కామన్నదో అట్టివారి కొట్టిదులనే వరమాత్మ రథమును పెలెట్టిరి. గీతోపదేశమునకు క్షేత్ర మిచటనే తయారగుచున్నది. రథము నిల్చోట పెలవులద్వారా గీతాశాస్త్రమావిర్భవించుటకు అనువైన వరిస్థితిలో శ్రీకృష్ణ దర్శనము ప్రవేశపెట్టుచున్నారు. గీతావిద్యాసము నిర్వకేపుల మహద్భాగ్యమే యగునుగదా !

అ॥ శ్రీకృష్ణుని యీ వాక్యమును విని అర్జును డేమి చేసెనో సంజయుడు చెప్పుచున్నాడు-

26. తత్రాపశ్యత్స్థితాన్ పార్థ: పితౄనథ పితామహాన్
ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్ పుత్రాన్ పౌత్రాన్ సఖీంస్తథా.
26

27. శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయోరుభయోరపి

పదా:- తత్ర = పిమ్మట, పార్థ: = అర్జునుడు, తత్ర = అచ్చట, ఉభయో: సేనయో: అపి = రెండు సేనలయందును, స్థితాన్ = ఉన్నట్టి, పితౄన్ = తండ్రులను, పితామహాన్ = తాతలను, ఆచార్యాన్ = గురువులను, మాతులాన్ = మేనమామలను, భ్రాతౄన్ = అన్నదమ్ములను, పుత్రాన్ = కొడుకులను, పౌత్రాన్ = మనుమలను, సఖీన్ = స్నేహితులను, తథా = అటులనే, శ్వశురాన్ = మామను, సుహృదశ్చైవ = హితముగోరువారినిన్ని, అపశ్యత్ = చూచెను.

తా:- తదుపరి అర్జును డచట రెండుసేనలయందును నిల్చియున్నట్టి తండ్రులను, తాతలను, గురువులను, మేనమామలను, అన్నదమ్ములను, కొడుకులను, మనుమలను, స్నేహితులను, మామలను, హితైషులను - (అందరిని) చూచెను.

వ్యాఖ్య:- తండ్రులు — భూరిశ్రవుడు మొదలైనవారు
తాతలు — భీష్ముడు "
గురువులు — ద్రోణాచార్యుడు "
మేనమామలు — శల్యుడు "
అన్నదమ్ములు — దుర్యోధనుడు "
కొడుకులు — దుర్యోధనవ్యుత్పుడగు లక్ష్మణుడు మున్నగువారు.
మనుమలు — లక్ష్మణపుత్రుడు మున్నగువారును.
స్నేహితులు — అశ్వత్థామ "

మామలు — ద్రుపదుడు మున్నగువారును.
హితైషులు — కృతవర్మ "

'ఉభయసేనలయందు' అని చెప్పబడిన తన సైన్యమందిరి బంధువులనూ అర్జునుడు చూచెనని భావము.

అ॥ తం ప్రకారమున ఇరుపక్షములందిరి సైనికులను తాను ఆయుష్మంతులు అర్జునుడు చేసెనో చెప్పుచున్నారు—

తాన్సమీక్ష్య స కౌన్తేయస్సర్వాన్ బన్ధూనవస్థితాన్. **27**

28. కృపయా పరయావిష్టో విషీదన్నిదమబ్రవీత్

పదా:- స:కౌన్తేయ: = ఆ అర్జునుడు, అవస్థితాన్ = (యుద్ధసన్నద్ధులై) నిలిచియున్న, తాన్ = ఆ, సర్వాన్బన్ధూన్ = బంధువులందిరిని, సమీక్ష్య = బాగుగాచూచి, పరయా = అంతయైన, కృపయా = కనికరముతో, ఆవిష్ట: = కూడినవాడై, విషీదన్ = దుఃఖించుచు, ఇదమ్ = ఈ చెప్పబోవు వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా:- అర్జునుడు యుద్ధభూమియందు నిలబడియున్న ఆబంధువులందిరిని చూచి పరమకారుణ్యుడై, దుఃఖించుచు నిట్లు పలికెను—

వ్యాఖ్య:- 'కృప' యునగా దయ, కరుణ, కనికరము, జాలి - అని యర్థము. అది గొప్ప మంచిగుణమే. కాని చూడవలసినచోట చూపినచో అది శోకించుట. అర్జునుడు యుద్ధమునందు కీర్యుకొనిన కౌరవులపై అర్జునుడు కనికరము నిలపాడాయెను. వీరందిరు 'నావారు, నా బంధువులు' అను మమత్వబుద్ధి అతని కుదయించెను. 'వీరి నెట్లు చంపుదును' అను దిగులు కలిగెను. క్షత్రధర్మమైన అర్జునునకు యుద్ధనుమయమునే అనుచితము శోధించకేదు. ఎటనటనా , ఆ కృపను చూపవలసినవారిపై చూపులుకు, చూపవలసి నవు యమున చూపులుకు వాతరు ప్రారంభించెను. ఈ దోషమునే గీతాశాస్త్రవిధోధమునే శ్రీకృష్ణమూర్తి అర్జునుని వ్యాధియనుకుండే తొలగించుచున్నారు.

"విషీదన్"-'దుఃఖించుట' అని చెప్పబడినది ఎంతటి శూరులకులను, ధీరుల కైన పామర్థ్యము లున్నట్టిది అవిద్య తొలగినచో మనుజుడు ఒక్క క్షణములో క్షింగి పోగలడని బుడావసుచున్నది. అర్జునుడు మహాశక్తిమంతుడు. వెట్టి దివ్యములగు అస్త్ర శస్త్రములు కలవాడు. అయినను అజ్ఞాన మావరించినపుడు బాలుని చందమున శక్తివిహీనుడై దుఃఖింప మొదలిడెను. మహావ్యాధికి చికిత్సచేయనిచో శరీర మెంత పాపమున్నను వింతపీడిను. కావున అత్యజ్ఞానమునే అవిద్య పూర్తిగా తొలగు వరకు మాత్రమే తీవ్రమైన వరితాపమొందిను. దుఃఖాహిత్యము పట్టించుకొను అర్జు నుడు మాత్రమే తీవ్రమైన వరితాపమొందిను. దుఃఖాహిత్యము పట్టించుకొను అర్జు నుడంతటివాడే అవిద్యనే దుర్బంధ్యమును బొందినా, శ్రీ పామాన్యం విషయము

వేయుగా చెప్పవలెనా? కావున అధ్యాత్మవిద్యద్వారా మనోలయమును, తద్వారా మనశ్శాంతి పొందులు ప్రతిజీవికిని ప్రదానకర్తవ్యమై యున్నది. అర్జునుని దీనస్థితిని చూచి వెంటనే అత్మవిద్యనే శ్రీకృష్ణమూర్తి బోధించెను.

అ॥ అర్జునుడు శ్రీకృష్ణపరమాత్మతో తన దీనపరిస్థితిని విన్నవించుకొనుచున్నాడు—

అర్జున ఉవాచ:-

దృష్ట్వేమం స్వజనం కృష్ణ యుయుత్సుం సమువస్థితమ్. 28

29. సీదన్తి మమ గాత్రాణి ముఖం చ పరిశుష్యతి
వేపథుశ్చ శరీరే మే రోమహర్షశ్చ జాయతే. 29

30. గాణ్డీవం స్రంసతే హస్తాత్త్వక్చైవ పరిదహ్యతే
న చ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః. 30

అర్జున ఉవాచ = అర్జునుడు చెప్పెను.

టీక:- కృష్ణ = ఓ కృష్ణమూర్తి! యుయుత్సుమ్ = యుద్ధమునకేయులుకొఱకు, సమువస్థితమ్ = సమకూడియున్న, ఇమమ్ = ఈ, స్వజనమ్ = బంధుజనమును, దృష్ట్వా = చూచి, మమ = నా యొక్క, గాత్రాణి = అవయవములు, సీదన్తి = శిథిలములగుచున్నవి, ముఖం = మోమును, పరిశుష్యతి = ఎండుకొనిపోవుచున్నది, మే = నాయొక్క, శరీరే = శరీరమునందు, వేపథుశ్చ = వణకును, రోమహర్షశ్చ = గగుర్పాటును, జాయతే = కలుగుచున్నది, గాణ్డీవమ్ = గాండీవమను నామముకల ధనుస్సు, హస్తాత్ = చేతినుండి, స్రంసతే = జారిపోవుచున్నది, త్వక్చైవ = చర్మమును, పరిదహ్యతే = మండుచున్నది, అవస్థాతుం = నిలుచుటకైనను, న చ శక్నోమి = శక్తి లేనివాడగు నున్నాను, మే = నా యొక్క, మనః = మనస్సు, భ్రమతీవ చ = గిట్టుచు తిరుగుచున్నట్లున్నది.

తా:- అర్జునుడు చెప్పెను— ఓకృష్ణమూర్తీ! యుద్ధముచేయులుకై ఇచట నిమ కూడిన ఈ బంధుజనములను జూచి నా అవయవములు వెళ్ళబడిపోవుచున్నవి; నోరెండుకొని పోవుచున్నది; శరీరమందు వణకు పుట్టుచున్నది; గగుర్పాటు కలుగుచున్నది; గాండీవము చేతినుండి జారిపోవుచున్నది; చర్మము మండుచున్నది; నిలబడుటకైనను నాకు శక్తి లేకున్నది; మనస్సు గిట్టుచు తిరుగుచున్నది.

వ్యాఖ్య:- ఈ శ్లోకములందు అర్జునుని కానబడుచున్న శారీరక మానసిక వికారములు తెలుపబడినవి. ఇతడున్నియు భయమునకు, అధైర్యమునకు, విరుద్ధభావము లని చెప్పవచ్చును. యుద్ధమనిమిత్తమైనా శత్రుసంహారమనిమిత్తమైనా చెక్కచెదరి అర్జునుడు, ఎన్నడో సంగ్రామమునందు విజయముపొందియున్న అర్జునుడేనా ఇతడు అని ఎంత

విరుద్ధభావమనిపించును? అతని శరీరలక్షణమునకు, రాతకాక్షికి ఏమాత్రము కేడు. కాని మానసికముగ వీరుడు గొప్ప చెప్పుకొనుట కేనరేమి? ఏమి 'వాడు' (వ్యక్తిని), ఏది చెప్పి పంపుదును? . . . అను మనస్తత్వము గలిగియుండుటచేత. ఇదియే మనకారము. ఈ మనకారి మర్మమును పరిపూర్ణముగా ఏదే ఏదే యిట్లు కలవరపాటులు మొదలగును. "క్లైబ్యం మాస్మగమః పార్థ; నైతత్త్వయ్యుపపద్యతే; క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరన్తప" అని ఈ మనకారమే అర్జునునకు వచ్చిన రోగము. దానికి ఔషధమేమి? విరుద్ధభావ మండదు. దానిని శ్రీకృష్ణమూర్తి అర్జునుని కిట్లు ప్రసాదించబోవుచున్నారు.

అ ॥ యుద్ధవిముఖతకు అర్జునుడు తన కారణములను శ్రీకృష్ణునకు చెప్పుచున్నాడు—

31. నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ
న చ శ్రేయోఽనుపశ్యామి హత్వా స్వజనమాహవే. 31

టీక:- కేశవ = ఓ కృష్ణమూర్తీ!, విపరీతాని = అవిర్భావకములను, నిమిత్తాని చ = శకునములనుగూడ, పశ్యామి = చూచుచున్నాను, అహవే = యుద్ధమున, స్వజనమ్ = బంధువులను, హత్వా = చంపి, అహం = ఆనుమ్మలు, శ్రేయః = శ్రేయస్సును, చ పశ్యామి = చూడజాలకున్నాను.

తా:- ఓ కృష్ణమూర్తీ! (వెక్కి) అవాకుసవాకులను సూచనలు చూచుచున్నాను. యుద్ధమునందు బంధువులను చంపివేసుకొని పొందబోవు లాభమెద్దియో నాకు గనుపింపులేదు.

32. న కాఙ్క్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖాని చ
కిం నో రాజ్యేన గోవిన్ద కిం భోగైర్జీవితేన వా. 32

టీక:- కృష్ణ = ఓ కృష్ణా!, విజయమ్ = విజయమును, న కాఙ్క్షే = కోరను, రాజ్యం చ = రాజ్యమును, సుఖాని చ = సుఖములను, న (కాఙ్క్షే) = కోరను, గోవిన్ద = ఓ కృష్ణా, నః = మనకు, రాజ్యేన = రాజ్యముతో, కిమ్ = ఏమి (ప్రయోజనము)?, భోగైః = భోగములతోనాని, జీవితేన వా = లేక జీవితముతో నాని, కిమ్ = ఏమి (ప్రయోజనము)?

తా:- కృష్ణా! నేను విజయమునుగాని, రాజ్యమునుగాని, సుఖములనుగాని కోరను. రాజ్యముతోనాని, భోగములతోనాని, జీవితముతోనాని మనకేమి ప్రయోజనము?

వ్యాఖ్య:- వైరాగ్యమునకంటెను అత్యున్నతమగు (అభ్యున్నతము) మనోలయంబెంతయు మన శాస్త్రనిర్ణయమును కలదు. అయితే అధ్యాత్మోన్నతియుగల గీతాశాస్త్రమును

శ్రవణము చేయుచున్న అర్జునుని కట్టి వైరాగ్యము కలదా? అతడు జ్ఞానమున కధికారియా? అను సంశయము ఈ శ్లోకమునే నివారితమగుచున్నది. ఎదియో యొక విధముగ అర్జునునకు తీవ్రవిరక్తి కలిగినది. ప్రాపంచిక సుఖముల యెడల రోతకలిగినది. రాజ్యము, భోగములను నతడు తృణప్రాయముగ వెంచెను. వెయ్యేల, మూడులోకములు తనకు సమర్పింపబడినను అక్కరలేదను నిర్ణయమునకు వచ్చెను. కట్టి తీవ్రవైరాగ్యోత్పత్తి కాలమే బ్రహ్మవిద్యాబోధనకు తగిన సమయార్హము. కనుకనే శ్రీకృష్ణమూర్తి అర్జునుని కిదివఱకెన్నడును బోధించక, వైరాగ్యము, భోగవిగర్హణత్వము హృదయమున పొంగ ప్రజ్వలించిన ఆ యుద్ధసమయమునసే అదనుజూచి పరమార్థతత్త్వమును బోధించెను.

33. యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖాని చ
త ఇమేఽవస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనాని చ. 33

34. ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితామహాః
మాతులాః శ్వశురాః పౌత్రాస్యాలాస్సంబన్ధినస్తథా. 34

పదార్థము:- నః = మనకు, రాజ్యం = రాజ్యమును, భోగాః = భోగములును, సుఖానిచ = సుఖములును, యేషామర్థే = ఎవరికొఱకు, కాంక్షితమ్ = కోరబడినవో, తే = అట్టి, ఆచార్యాః = గురువులు, పితరః = తండ్రులు, పుత్రాః = కొడుకులు, తథైవ చ = అట్లే, పితామహాః = తాతలు, మాతులాః = మేనమామలు, శ్వశురాః = మామలు, పౌత్రాః = మనుమలు, శ్యాలాః = బావమఱదులు, తథా = అట్లేకారమే, సంబన్ధినః = సంబంధము కలవారు, ఇమే = వీరెల్లరును, ప్రాణాన్ = ప్రాణములను, ధనానిచ = ధనములను, త్యక్త్వా = విడిచి, యుద్ధే = యుద్ధమునందు, అవస్థితాః = నిలబడియున్నారు.

తా:- ఎవరి నిమిత్త మీ రాజ్యమును, భోగములను, సుఖములను మనము కోరుచుమో, అట్టి గురువులు, తండ్రులు, కొడుకులు, తాతలు, మేనమామలు, మామలు, మనుమలు, బావమఱదులు, సంబంధులు - ఎల్లరును ప్రాణములమీద, ధనములమీద ఆశ వదలుకొని రణరంగముమీద వచ్చి నిలబడియున్నారు.

35. ఏతాన్న హన్తుమిచ్ఛామి ఘ్నతోఽపి మధుసూదన
అపి త్రైలోక్యరాజ్యస్య హేతోః కిం ను మహీకృతే. 35

పదార్థము:- మధుసూదన = ఓ కృష్ణా!, ఘ్నతోఽపి = (మమ్ము) చంపువారలైనను, ఏతాన్ = వీరిని, త్రైలోక్యరాజ్యస్యహేతోః = మూఁడులోకములు రాజ్యమిత్తమునుకొనులైనను, హన్తుం = చంపుటకు, నేచ్ఛామి = ఇచ్ఛయింపను, మహీకృతే = భూలోకరాజ్యమునకొఱకు, కిం ను = (ఇక) నన్నుఁజంపుటేమి?

* అపి త్రైలోక్య రాజ్యస్య హేతోః కిం ను మహీకృతే. (1-35)

తా:- ఓ కృష్ణా! నన్ను చంపువారలైనను వీరిని ముల్లోకముల రాజ్యాధిపత్యము కొఱకైనను నేను చంపనిచ్ఛింపను. ఇక భూలోక రాజ్యమునకొఱకు వేఱుగనెట్లుందునా?

వ్యాఖ్య:- "మధుసూదన" — మధువను రాక్షసుని చంపుటచే శ్రీకృష్ణునకు మధుసూదనుఁడను పేరువచ్చినది.

36. నిహత్య ధార్తరాష్ట్రాన్నః కా ప్రీతిస్స్యా జ్జనార్దన
పాపమేవాశ్రయేదస్మాన్ హత్వైతానాతతాయినః. 36

పదార్థము:- జనార్దన = ఓ కృష్ణా!, ధార్తరాష్ట్రాన్ = దుర్యోధనాదులను, నిహత్య = చంపి, నః = మనకు, కాప్రీతిః = ఏమి సంతోషము, స్యాత్ = కలుగును, ఆతతాయినః = దుర్మార్గులగు, ఏతాన్ = వీరిని, హత్వా = చంపిన, అస్మాన్ = మనలను, పాపమేవ = పాపమే, ఆశ్రయేత్ = పొందును

తా:- ఓ కృష్ణా! దుర్యోధనాదులను చంపుటచే మనకేమి సంతోషము కలుగును? దుర్మార్గులైనను వీరిని చంపుటవలన మనకు పాపమే కలుగును.

వ్యాఖ్య:- "ఆతతాయినః" = మహాపాపములు చేయువారు - (1) ఇంటికి నిప్పు పెట్టువారు (2) విషము పెట్టువారు (3) అడుగకుండను రక్షించి హింసించువారు (4) ధనము నపహరించువారు (5) భూమిని ఆక్రమించువారు (6) ఇతరుల భార్యలను హరించువారు - అను వీరుగార్కులను ఆతతాయు లనిరందురు*. (దుర్యోధనాదులు ఈ యారు రకముల పాపములను జేసినవారే)

37. తస్మాన్నార్హా వయం హన్తుం ధార్తరాష్ట్రాన్ స్వబాన్ధవాన్
స్వజనం హి కథం హత్వా సుఖినస్స్యామ మాధవ. 37

పదార్థము:- మాధవ = ఓ కృష్ణా!, తస్మాత్ = అందువలన, స్వబాన్ధవాన్ = మనబంధువులగు, ధార్తరాష్ట్రాన్ = దుర్యోధనాదులను, హన్తుం = చంపుటకు, వయం = మనము, నార్హాః = తగినవారముకాము, స్వజనం = మనవారిని, హత్వా = చంపి, సుఖినః = సుఖంబులము, కథం = ఎట్లు, స్యామహి = కాగలము?

తా:- ఓ కృష్ణా! కావున మన తండ్రులను దుర్యోధనాదులను చంపుటకు మనము తగము. మనవారిని చంపి మన మెట్లు సుఖులమగుదుము?

వ్యాఖ్య:- 'స్వ స్వ' అని అర్జునుడు కలవరించి చివరకు 'వాది' యను మమకారంతో మతికి గట్టిగ పాతుకొనిపోయినది.

* అగ్నిదో గరదశ్చైవ శస్త్రపాణిర్ధనాపహ
క్షేత్రదారాపహార్తా చ షడేతే హ్యాతతాయినః (వసిష్ఠస్మృతి 3-16)
* సుఖాన్భవాన్ – (పాఠాంతరము)

'నేను, వాడు' (అహంకార, మమకారములు) యను నీరెండును జీవునకు మోక్షమార్గమున మహా ప్రతిబంధకములై యున్నవి. 'తానేవాడే నేను' అని యనుకొనునంతవఱకు ఎట్టి భావములు అనుభవమవదంలేదు. ఇందుకే శ్రీకృష్ణపరమాత్మ అర్జునుని ఈ దేహాభిమానమును 'నీవు ఆత్మవేగాని దేహముకాదు' అను అఖండ జ్ఞానోపదేశముద్వారా తొలగించివేయుచున్నారు.

38. యద్యప్యేతే న పశ్యన్తి లోభోపహతచేతసః
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్. 38

39. కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుమ్
కులక్షయకృతం దోషం ప్రపశ్యద్భిర్జనార్దన. 39

పదచ్ఛేదము:- యద్యపి = ఎంతయు, ఏతే = ఈ దుర్యోధనాదులు, న పశ్యన్తి = తెలిసికొనలేకపోయినను, లోభోపహతచేతసః = లోభముచే కొట్టబడిన మనస్సులు గల, కులక్షయకృతం = వంశనాశనమువలన గలుగు, దోషం = దోషమును, మిత్రద్రోహే = మిత్రద్రోహమునందలి, పాతకం చ = పాపమును, కథం = ఎట్లు, న జ్ఞేయం = తెలిసికొనకుండుట, అస్మాభిః = మనచేత, అస్మాత్ పాపాత్ = ఈ పాపమునుండి, నివర్తితుం = తొలగుటకు, కథం = ఎట్లు, జ్ఞేయం = తెలియబడదు? జనార్దన = ఓ కృష్ణా! కులక్షయకృతం = వంశనాశనమువలన గలుగు, దోషం = దోషమును, ప్రపశ్యద్భిః = చక్కగా తెలిసికొనుచున్న, అస్మాభిః = మనచేత, పాపాత్ = ఈ పాపమునుండి, నివర్తితుం = తొలగుటకు, కథం = ఎట్లు, జ్ఞేయం = తెలియబడదు?

తా:- ఓ కృష్ణా! రాజ్యలోభముచే భ్రష్టచిత్తులైన దుర్యోధనాదులు వంశనాశనమువ లన గలుగు దోషమును, మిత్రద్రోహమువలన గలుగు పాపమును ఒకవేళ యెఱుగకున్నను, ఈ రెండింటిని బాగుగ తెలిసినట్టి మన మేల యీ పాపకృత్యమునుండి విరమింపగూడదో అర్థము కాకున్నది.

వ్యాఖ్య:- "లోభోపహతచేతసః" = లోభముచే గొట్టబడిన చిత్తములుగలవారు (దుర్యోధనాదులు) కామక్రోధలోభములను దుష్టత్రయములో లోభము కోటు పంపాదించుకొన గల్గినది. ఈ మూడింటి నరకద్వారములుగ ముమ్మొందు భగవానుడు వర్ణించియున్నా రుగా. ఆ దుర్గుణములు చిత్తమును కలుషితముగ నొనర్చును. ఆ లోభాదుల వాత్సల్యాంశములవలన దుర్యోధనాదుల మానవత్వము బాగుగ దెబ్బతినిపోయినది. కను కనే లోభోపహతచేతస్కులంచి వారు పలుకుచుండిరి. శ్రేయఃకాములు ఆ దుర్గుణములను పరిహరింతురు.

అ॥ అర్జునుడు తన వాదమును కొనసాగించుచున్నాడు—

40. కులక్షయే ప్రణశ్యన్తి కులధర్మాస్సనాతనాః
ధర్మే నష్టే కులం కృత్స్నమధర్మోఽభిభవత్యుత. 40

---

* ప్రవిశన్తి నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః
కామక్రోధస్తథా లోభస్తస్మాదేతత్త్రయం త్యజేత్. (16-21)

41. అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యన్తి కులస్త్రియః
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః. 41

42. సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ
పతన్తి పితరో హ్యేషాం లుప్తపిణ్డోదక క్రియాః 42

పదచ్ఛేదము:- కులక్షయే = వంశమునశించి, సనాతనాః = అనాదిగా (వంశపారంపర్యముగా) వచ్చుచున్న, కులధర్మాః = కులధర్మములు, ప్రణశ్యన్తి = నశించిపోవుచున్నవి, కృత్స్నం = సమస్తమైన, కులం = కులమును, అధర్మాభిభవాత్ = అధర్మము, అభిభవతి = వ్యాపించుటవలనగదా! కృష్ణ = ఓ కృష్ణా!, ప్రదుష్యన్తి = అవ్యభిచారిణులుగా నుండుచున్నవి, కులస్త్రియః = కులస్త్రీలు, ప్రదుష్యన్తి = చాల చెడిపోవుదురు, వార్ష్ణేయ = వృష్ణివంశమువారి యందు పుట్టినవాడవగు ఓ కృష్ణా!, స్త్రీషు దుష్టాసు = స్త్రీలు చెడిపోగా, వర్ణసంకరః = వర్ణసంకరము, జాయతే = కలుగుచున్నది, సంకరః = (వర్ణ) సంకరము, నరకాయ = నరకమునకు, కులఘ్నానాం = కులమును తెలియనివారికి, కులస్య చ = కులమునకును, నరకాయైవ = నరకమునకొఱకే (యగును), హి = నిశ్చయముగా, ఏషాం = పితరులకు, పితరః = పితృదేవతలు, లుప్తపిణ్డోదక క్రియాః = పిండోదకములు (శ్రాద్ధములు, తర్పణములు) లేనివారై, పతన్తి = అధోగతిని పొందుదురు.

తా:- ఓ కృష్ణా! కులము నశించుటచే అనాదిగనున్న కులధర్మములు అంతరించిపోవును. ధర్మము నశించుటచే కులమంతటను అధర్మము వ్యాపించుటచే కులస్త్రీలు చాల చెడిపోవుదురు. స్త్రీలు చెడిపోవుటచే వర్ణసంకరమగును. అట్టి వర్ణసంకరమువలన సంకరము చేసినవారికి, సంకరజాతులలోని కులమువారి కంతటికిని నరకము సంప్రాప్తించును. వారి పితృదేవతలు శ్రాద్ధములు, తర్పణములు లేనివారై అధోగతిని పొందుదురు.

43. దోషైరేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః
ఉత్సాద్యన్తే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః 43

44. ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన
నరకే నియతం వాసో భవతీత్యనుశుశ్రుమ. 44

పదచ్ఛేదము:- కులఘ్నానాం = కులమును నాశనము చేయుచూరియొక్క, వర్ణసంకరకారకైః = జాతి సంకరమును చేయు, ఏతైః = ఈ, దోషైః = దోషములచేత, శాశ్వతాః = శాశ్వతములైన, జాతిధర్మాః = జాతిధర్మములు, కులధర్మాశ్చ = కులధర్మములును, ఉత్సాద్యన్తే = నశించిపోవుచున్నవి, జనార్దన = ఓ కృష్ణా! ఉత్సన్నకులధర్మాణాం = నశించిన కులధర్మములుగల, మనుష్యాణాం = మనుజులకు, వరకే = నరకమందు, నియతం = స్థానము, వాసం = నివాసము, భవతి = కలుగునని, ఇతి = అని, అనుశుశ్రుమ = (పెద్దలవలన) వినియున్నాము.

---

1 నియతం. (పారాశరము) – దీర్ఘకాలమని కుర్థము

తా:- ఓ కృష్ణా! కులనాశకులయొక్క శాశ్వతమైన ధర్మములు నశించిపోవుటవలన శాశ్వతములగు ధర్మములు, కులమునందు మిగిలిన వారిని అధర్మము పట్టుకొనును.

45. అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్
యద్రాజ్యసుఖలోభేన హన్తుం స్వజనముద్యతాః. 45

టీక:- అహో = ఆశ్చర్యము!, బత = అయ్యో!, యత్ = ఏ కారణమువలన, వయమ్ = మనము, రాజ్యసుఖలోభేన = రాజ్యసుఖమునందలి యాశవలన, స్వజనమ్ = బంధువులను, హన్తుం = చంపుటకు, ఉద్యతాః = ప్రయత్నించితిమో, (తత్ = ఆ కారణమువలన) మహత్పాపం = మహాపాతకమును, కర్తుమ్ = చేయుటకు, వ్యవసితాః = సమకట్టినవారమైతిమి.

తా:- కటకటా ! రాజ్యసుఖమందలి యాశచే మనము బంధువులను చంపుట కుద్యమించి మహాపాపమును చేయుటకు సమకట్టితిమికదా!

46. యది మామప్రతీకార మశస్త్రం శస్త్రపాణయః
ధార్తరాష్ట్రా రణేహన్యుస్తన్మే క్షేమతరం భవేత్. 46

టీక:- అశస్త్రం = శస్త్రమును ధరించకయున్నట్టియు, అప్రతీకారం = ఎదిరించక యున్నట్టియు, మాం = నన్ను, రణే = యుద్ధమునందు, శస్త్రపాణయః = చేతియం దాయుధములను ధరించిన, ధార్తరాష్ట్రాః = దుర్యోధనాదులు, హన్యుర్యది = చంపుదురేని, తత్ = అది, మే = నాకు, క్షేమతరమ్ = మిగుల క్షేమమైనది, భవేత్ = అగును.

తా:- ఆయుధములు ధరించకయు, ఎదిరించకయుండున్న నన్ను ఆయుధములు చేబూని ఆ దుర్యోధనాదులు వధియించిన అందువలన, అది నాకు మిగుల క్షేమమైనదియే యగును.

వ్యాఖ్య:- "క్షేమతరం" — విరక్తుడైయున్న తాను శత్రువుచే వధింపబడినచో అది తాను మేలొందగలదని అర్జునుడీ క్రింది కారణములచే చెప్పుచుండెనన్నమాట.

(1) కులనాశనముచేసి క్రొత్తగా పాపము సంపాదించుట కొంగిపోయి అత్యల్ప పుణ్యమును కాపాడుకొనుట అగును.
(2) బంధువధవలన కలుగు పాపము తప్పిపోవును.
(3) బంధుమిత్రాదుల ప్రాణములు దక్కును.
(4) బంధుమిత్రాదుల ప్రాణములను కాపాడుటవలన కలుగు పుణ్యము వ్యక్తిని మోక్షప్రాప్తి కనుకరించును.

ఇట్లు అర్జునుడు ఖిన్నతాత్పర్యముగ తన మానసికాందోళనము శ్రీకృష్ణపరమాత్మకు వ్యక్తము చేసి తదుపరి ఏమియుపలికెనో వినుటకు సంజయుడు వెనువెంటనే చెప్పుచున్నాడు—

సంజయ ఉవాచ:-

47. ఏవముక్త్వార్జునస్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్
విసృజ్య సశరం చాపం శోకసంవిగ్నమానసః. 47

సంజయ ఉవాచ = సంజయుడు చెప్పెను—

టీక:- సంఖ్యే = యుద్ధభూమియందు, అర్జునః = అర్జునుడు, ఏవమ్ = ఈ విధముగా, ఉక్త్వా = చెప్పి, శోకసంవిగ్నమానసః = మిక్కిలి చింతతో మనస్సు కలవాడై, సశరమ్ = బాణములతో కూడిన, చాపం = ధనుస్సును, విసృజ్య = విడిచిపెట్టి, రథోపస్థే = రథముమీద, ఉపావిశత్ = చతికిలబడెను.

తా:- సంజయుడు చెప్పెను – (ఓ ధృతరాష్ట్ర మహారాజా!) యుద్ధభూమియందు అర్జునుడీ ప్రకారముగ చెప్పి శోకముచే కలతచెందిన చిత్తముతోడనే బాణములతో కూడిన విల్లును పారవైచి రథముపై చతికిలబడెను.

వ్యాఖ్య:- "శోకసంవిగ్నమానసః" — అర్జునుడు శోకావేశచిత్తుడై ధనుర్బాణాదులను పైకిట్లు అనరాదిచెను. అర్జునుని జీవితమునందు విషాదమూలమే వచ్చిన మొట్ట మొదటిసన్నివేశము కాదు. కాని ప్రతిసారియు ప్రబలమైన కారణముండియే దుఃఖించెను. వ్యక్తిసన్నివేశమునుగూర్చిన అందోళనమే అది. అ అందోళన ఆవేదనగా మారెను. తత్ఫలితముగ నాతడు కార్యమును, ధర్మమును విస్మరించివైచెను. యుద్ధమును నిరాకరించెను. అస్త్రసన్యాసము [illegible] దీసికొని శ్రీకృష్ణపరమాత్మ యుపదేశమును [illegible] విషాదము విషాదముగానుండక విషాదయోగమనుగా మారెను. [illegible] ప్రపంచిక సుఖములయెడల, రాజ్యభోగములయెడల వైముఖ్యమును [illegible] తెలిసికొనులకొఱకై వరితపించెను. (ధర్మసూక్ష్మతలు) . అట్టి [illegible] క్షణమూ కర్తవ్యవిశ్వకమైయున్నది. ధైర్యసాహసములు, ధర్మనిర్ణయములు [illegible] (విషాదము) యోగమువకు దారితీయును. ఒకదానియందు (విషయలోలముండి) విరక్తి, మరియొక దానియందు (ధర్మసూక్ష్మముండి) అనే మార్గములు [illegible] యున్నది. అనగా ప్రపంచిక వైరాగ్యముండి విరక్తి, ధర్మసూక్ష్మ వైరాగ్యముండి అనాసక్తియుండినచే సమగ్రవిషయమున ఉన్నది ఎట్లుటులా [illegible] అర్జునుడ కీరెండును సమకూడినవి. ఇందులో మొదటి అర్జునుడు [illegible] మాత్ర మెనుటెంటనే చిక్కి [illegible] దృశ్యవిషయములపై విరక్తికలిగి ధర్మముకొఱకై తపనపడినచో, [illegible] వానికి జ్ఞానోదయము, పరమశాంతి తప్పక లభించును.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే అర్జునవిషాదయోగో నామ

ప్రథమోధ్యాయః

ఇది ఉపనిషత్స్వరూపమైన, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జునసంవాదమునను
[illegible]

మొదటి అధ్యాయము

ఓమ్ తత్ సత్

సాఙ్ఖ్య యోగము

నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః. (2-23)

ఈ ఆత్మను ఆయుధములు ఛిన్నమును చేయలేవుగాని. అగ్ని దహింపజాలదు, నీరు తడియజాలదు, గాలి ఎండింపజాలదు.

శ్రీ భగవద్గీత

అథ ద్వితీయోఽధ్యాయః

ఓం

రెండవ అధ్యాయము

సాఙ్ఖ్యయోగం

ఓం

సాఙ్ఖ్యయోగము

ఈ అధ్యాయముయొక్క పేరు :-

"సాంఖ్యయోగము". సంఖ్యతో కూడినది సాంఖ్యము. సాంఖ్యమనగా జ్ఞానము. జ్ఞానవిచారణయందు అవశ్యమైన్నట్టివనుము శోధించినపుడు సంఖ్యను అనుసరించిన ఏ వస్తువు గనుక అయ్యది సాంఖ్యమని చెప్పబడును. [illegible] శ్లోకములను శేష 96 తత్వములను చెప్పగ శోధించి, అవి అవాస్తవభావములని [illegible] వానికి సాక్షిగమున్నట్టి పరమాత్మను గ్రహించుటయే సాంఖ్యవిద్య; ఆత్మానాత్మవివేక [illegible] విజ్ఞానమే సాంఖ్యము. ఈ అధ్యాయమునందు ఆత్మస్వరూపము చెప్పబడినది అనగా, పంచభూతాత్మకమగు దేహమునుయొక్క నశ్వరత్వము ప్రతిపాదించి, [illegible] జ్ఞానమందలి యంశములు మిక్కిలిముఖ్యమగు పద్ధతులు చేసి దీనికి సాంఖ్యయోగమని పేరు వచ్చినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు:-

1.అర్జునుడు తన మానసిక వ్యధను శ్రీకృష్ణపరమాత్మ కెఱింగించి, [illegible] పాదము వర్ణించుట	(1 [illegible] 10 శ్లోకము)
2.ఆత్మస్వరూప వర్ణనము	(11 [illegible] 30 శ్లోకము)
3.క్షాత్రధర్మము నినుసరించి యుద్ధముచేయుటలోని అవశ్యకత్వము	(31 [illegible] 38 శ్లోకము)
4.నిష్కామకర్మయోగ ప్రతిపాదనము	(39 [illegible] 53 శ్లోకము)
5.స్థితప్రజ్ఞని లక్షణములు, అతని మహిమ	(54 [illegible] 72 శ్లోకము)

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకు గల సంబంధము:-

శ్రీకృష్ణుడు అర్జునుని రథమునకు రెండుసేనల మధ్య నిలబెట్టగా కౌరవులు బారులు తీర్చియున్న బంధువులను చూచి అర్జునుడు శోకావేశుడై వారి పైన బాణములను మనంబున దిగులుబొంది గాండీవమును జారవిడిచి రథముపై కూలబడిన క్రిందటి

అధ్యాయమున చెప్పబడినది. అర్జునుని యీ దీనస్థితిని జూచి శ్రీకృష్ణపరమాత్మ ఈ అధ్యాయమున వానికి ధైర్యోత్సాహము మొదలుకొని ఆత్మయొక్క నిజతత్త్వమును, కర్మరహస్యమును బోధించుచున్నారు—

॥ అర్జునుని మానసిక పరిస్థితిని వర్ణించుచు సంజయుడీయధ్యాయము మనకు తెలియజేయుచున్నాడు—

సంజయ ఉవాచ:-

1. తం తథా కృపయావిష్టమశ్రుపూర్ణాకులేక్షణమ్
విషీదన్తమిదం వాక్యమువాచ మధుసూదనః. 1

సంజయ: ఉవాచ = సంజయుడు చెప్పెను—

టీక:- తథా = అట్లు, కృపయా = కనికరముచేత, ఆవిష్టం = కూడుకొనియున్న వాడును, అశ్రుపూర్ణాకులేక్షణమ్ = కన్నులతో నిండిన వ్యాకులములైన నేత్రములు గలవాడును, విషీదన్తమ్ = దుఃఖించుచున్నవాడునగు, తమ్ = ఆ యీర్ష్యునిగూర్చి, మధుసూదనః = శ్రీకృష్ణమూర్తి, ఇదం వాక్యమ్ = ఈ (చెప్పబోవు) వాక్యమును, ఉవాచ = పలికెను.

తా:- సంజయుడు చెప్పెను — ఆ ప్రకారముగ కనికరముతో గూడుకొని కంటినీరు పెట్టుకొనినవాడై వ్యాకులత్వముతోంది దుఃఖించుచున్న అర్జునుని జూచి శ్రీకృష్ణు డిట్లు పలికెను.

వ్యాఖ్య:- "అశ్రుపూర్ణాకులేక్షణమ్" = తీవ్రవైరాగ్యము కలిగినవాని లక్షణమిట్టి దనుగానే యుండును. ప్రపంచ లోగములయెడల, దృశ్యవిషయముల యెడల విరక్తి కలిగియుండ, సంసారమునై బోధ జనించి అతని కంటివెంట ధారధారగా కన్నీరు కారుచుండును. ఐశ్వర్యభోగములు హీనదూతములుగా తోచుచుండును. ఇట్టి స్థితియే అర్జునునకు కలిగినది. వైరాగ్యోపదేశమునకు ఇట్టి వైరాగ్యము ఒక అర్హత (Quaiification) అయియున్నది. ఇదివరనివానికి అధ్యాత్మవిద్య బోధించబడినను ముఱిగిపుడ్డకు వేసిన రంగువలె విష్ణ్వయోగమైపోవును. శ్రీకృష్ణమూర్తి కావలెనని అధ్యాత్మరహస్యమే శమునకు అర్జునుడు (ఇట్టి వైరాగ్యావలంబనముద్వారా) అర్హతను సంపాదించుకొనెనని సన్నివేశము చెప్పుచున్నది.

"కృపయావిష్టమ్" = కృప, దయ, కనికరము మంచిగుణములే. కాని మూఢ జనులారై చూపబడునపుడు, చూపబడని సమయమున చూపనగాని అవి సత్ఫలమును గలుగజేయుటలేదు. అప్పుడవి వ్యాకులత్వమును కలిగిస్తాయి. అదిగాన మనకు ఒడగట్టినట్టి అనులై అర్జునుడు కనికరము తాలెమి. ఇది త్రోతలర్మిపరిపక్వము. కావునవే 'శిష్టికిని, శిష్టులారై ఈ సమయమున మనకి రాదు'నియు తన ప్రతియుదర్మమును కార్యాన్వయ మొనర్పవలెనియు అర్జునుడు తోచినటులైను.

"మధుసూదన" — మధువును రాక్షసుని సంహరించుటచే శ్రీకృష్ణుని కాపేరు వచ్చెను. (మధువనగా తేనె అనియు అర్థము కలదు. అహంకారము, శబ్దాదివిషయములు, దృశ్యభోగములు తేనెవలె మొదట ఆనందకరములుగా తోచును. తరువాత విషమువలె బాధించును. కావున వానిని త్యజించవలెను. అటులే మధుసూదనత్వమును లక్షణము కలవాడే మధుసూదనుడను పరమాత్మను తెలుసుకొనును.)

॥ అర్జునుని దీనస్థితిని జూచి శ్రీకృష్ణమూర్తి యీతనికి ధైర్యమును పురికొల్పు చున్నారు—

శ్రీ భగవానువాచ:-

2. కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్
అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున. 2

శ్రీ భగవానువాచ = భగవంతుడైన శ్రీకృష్ణుడు చెప్పెను—

టీక:- అర్జున = ఓ అర్జునా! అనార్యజుష్టమ్ = సాధువులచే సేవింపబడనిదియు, అస్వర్గ్యమ్ = స్వర్గప్రాప్తికి భంగకరమైనదియు, అకీర్తికరమ్ = అకీర్తిని కలుగజేయునట్టి దియు, ఇదమ్ = ఈ, కశ్మలమ్ = మనోవ్యాకులత్వము (మోహము), విషమే = (ఈ) విషమసమయమందు, త్వా = నిన్ను, కుతః = ఎక్కడనుండి (లేక ఏ కారణమువలన), సముపస్థితమ్ = పొందినది?

తా:- శ్రీభగవానుడు చెప్పెను — 'ఓ అర్జునా! నీవు ఆపత్సంకటమునందిరుక్కొనియున్నవాడవు, స్వర్గప్రతిబంధకమును, అపయశస్సును గలుగజేయునదియు నగు ఈ మోహము ఈ యొడుదుడుకు సమయమున నీకెక్కడనుండి వాపులంచినది?'

వ్యాఖ్య:- "కశ్మలమిదమ్" — పరిణతనము, శోకము, మనోవ్యాకులత్వము మొదలైన వానిని భగవానుడు కశ్మలము (మాలిన్యము) అని చెప్పినది. శరీరమునకు ఏ ప్రకారము మాలిన్య మంటుకొనునో, అటులనే ఆత్మకును శోక, మోహ, కార్పణ్యాదిరూపమాలిన్యము అంటుకొనును. దేహమునైతే మరికొంత మన్ను, మన్నంటే మున్నగువానిచే కడిగివేయుటలన్ను మనోమాలిన్యమును మాత్రము బోధచే వివారించవలెను. అర్జునుని యీ కశ్మలము శ్రీకృష్ణమూర్తియొక్క దివ్యజ్ఞానోపదేశముచే తొలంగిపోవునున్నది. అట్లే ప్రతివారునున్ను వారి వారి చిత్తవికారములను పరిశోధించుకొని అజ్ఞానమాలిన్యమును గీతాబోధామృతమును సమాస్వాదనచే తుడిచివేయవలెను.

"అనార్యజుష్టమ్". ప్రపంచములో పెంపులేనివారు మాత్రమే కలరు. అట్టివారు అనార్యులు అని. సన్మార్గమును నివలంబించువారు, ఏ పనిని తేలికచేయువారు, ప్రకాశమును వాంఛించువారు, ధైర్యము, ఉత్సాహము గలిగియుంటారు అట్టివారు. మార్గమును నవలంబించువారు, అవివేకతను, కశ్మలమును తేలిచూచువారు. అంధకారమును వాంఛించువారు, అధైర్యము, విసుక్కోవుము, వింతచేతి కలిగియుంటారు అట్టివారు, అధైర్యము, విసుక్కోవుము,

తాము ఆర్యుల తెగలో చేరియున్నారా, లేక అనార్యుల తెగలో చేరియున్నారా యని ప్రతివారు తమ్ముతామే ప్రశ్నవేసికొని ఆర్యులుగ నుండుటకే యత్నించవలెను.

ప్రశ్న:- అవైర్యము, శోకము, భీతి మున్నగు అవగుణము లెట్టివి?

ఉత్తరము:- (1) అవి మనమ్మునందరి మంచికి (2) ఆచార్యులచే నేర్పించబడినవి (3) స్వార్థపరత్వములోకములను కలుగజేయునవి (4) అపకీర్తిని కలుగజేయునవి.

3. క్లైబ్యం మాస్మగమ: పార్థ నైతత్త్వయ్యుపపద్యతే
క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరన్తప. 3

టీక:- పార్థ = ఓ అర్జునా!, క్లైబ్యమ్ = అవైర్యమును, మాస్మగమ: = పొందకుము, ఏతత్ = ఇది, త్వయి = నీయందు, న ఉపపద్యతే = తగదు, పరన్తప = శత్రువులను తపింపజేయు ఓ అర్జునా!, క్షుద్రమ్ = నీచమైన, హృదయదౌర్బల్యమ్ = మనోదుర్బలత్వమును, త్యక్త్వా = విడిచి, ఉత్తిష్ఠ = (యుద్ధమునకు) లెమ్ము.

తా:- ఓ అర్జునా! అవైర్యమును పొందకుము. ఇది నీకు తగదు. నీచమగు ఈ మనోదుర్బలత్వమును విడి యుద్ధమునకేయులుకు లెమ్ము.

వ్యాఖ్య:- "క్లైబ్యమ్"- అనగా క్లీబత్వము, నపుంసకత్వము, పౌరుషము లేకుండుట, పిరికితనము, అవైర్యము. 'దీనిని పొందకుము' అని భగవానుడర్జునుని హెచ్చరించుచున్నారు. అవైర్యము చాల నీచమగు స్వభావమగుటచే 'క్లైబ్యం' (నపుంసకత్వము) అని దానిని వర్ణించి, దాని నాశనమొందినందులకు భగవానుడర్జునుని వరిహసించుచున్నారు.

మగుణములలో ధైర్యము, నిర్భయత్వము చాల ప్రధానమునైనవి. అవి యుండినచో తక్కిన మగుణములన్నియు వచ్చి చేరును. కనుకనే భగవానుడు గీత 16 వ అధ్యాయ ప్రారంభములో నిరువదియాఱు మగుణములను వేర్కొనుచు తొలుదొల్తనే 'అభయం'* అను మగుణరాజమును వర్ణించి చెప్పిరి.

తత్వజ్ఞానం పవిత్రం ధైర్యం అభిశక్తి, పరాక్రమం
ఇవేతే దుర్గత శిష్టై తత్ర దేవాసి శిశ్రిత.

'తత్వజ్ఞానము, పవిత్రము, ధైర్యము, సద్బుద్ధి, శక్తి, పరాక్రమము అను నీయాఱు మగుణములమ్మ ఎచట నుందువో, అచట పాపులే భగవానుడు కావురముండువ'ని చెప్పలు చెప్పిరి. అట్లుకానిచో గీతలో ఒంటరిదముగ శ్రీకృష్ణమూర్తి ఈ ధైర్యమును మగుణము నేల ప్రతిపాదించవలెను? భగవానుడు వోరుతెరచుటతో దనే మొట్టమొదట ఈ నిర్భయత్వమును మంత్రతాడము అతని ముఖారవిందము నుండి అడుగిడెను. గీతాచార్యులు అనేక తత్వములను చెప్పడంచి తొలుదొల్తనే

* అభయం సత్వసంశుద్ధిర్జ్ఞానయోగవ్యవస్థితి

'నిర్భయత్వము'ను బోధించుటచాడ, దీనిలో ఏదియో గొప్ప మర్మార్థ శక్తి దాగి యున్నదని నిశ్చయమగుచున్నది. అర్జునుని క్లైబ్యము చాల ఘర్హనీయము. అటువంటి శ్రీకృష్ణమూర్తి యను వైద్యుడు తన ముందులవైభవమున అనేక దివ్యరూపములలో ఈ నిర్భయత్వరూపి రామబాణవిద్యానిధానమును వెలి వెట్టి మొట్టమొదట కావలసిన వైద్యం చేసి. అజ్ఞానజనిత మనోదౌర్బల్యమే అర్జునుని వ్యాధి. అట్టి వ్యాధిమయి ప్రపంచోత్పత్తి శ్రీకృష్ణుని దొరతనము.

"ఉత్తిష్ఠ"-'ఉత్తిష్ఠత! జాగ్రత! ప్రాప్యవరాన్నిబోధత'—

'లెమ్ము, మేలుకొనుము, మహనీయులను సమీపించి విజ్ఞానమును బొందుము' అని ఉపనిషత్తులు మోషించుచున్నవి. అట్లే బావామిడు "లెమ్ము! క్షాత్రవీరులక్ష్యమ్! కర్తవ్యమును పాలింపుము" అని అర్జునుని హెచ్చరించుచున్నాడు.

"పరన్తప" - ఓ అర్జునా! నీవిదివఱలో నెందఱో శత్రువులను తపింపజేసితివి. వారందఱు నీకు బహుశత్రువులు. ఇపుడు నీ యంతశత్రువులను, శోకమోహాములను, అవైర్యమును, మనోదౌర్బల్యమును జయింపుమని 'పరన్తప' అను పదముచే సూచించబడుచున్నది.

॥ శ్రీకృష్ణుని యీ బోధనవాక్యములను విన్న అర్జునుడు తన పాతకోణమే ప్రదర్శించుచు వూహనీయులగు భీష్మద్రోణులతో తలపడుట పాపమేయనుచు యీ మరుపుచున్నాడు—

అర్జున ఉవాచ:-

4. కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన
ఇషుభి: ప్రతియోత్స్యామి పూజార్హావరిసూదన. 4

టీక:- అర్జున ఉవాచ = అర్జునుడు అనెను, అహమ్ = నేను, మధుసూదన = ఓ కృష్ణా!, పూజార్హౌ = పూజింపదగినవారు, అరిసూదన = శత్రువులను సంహరించువాడా! భీష్మమ్ = భీష్ముని, చ = ద్రోణుని, సంఖ్యే = యుద్ధమునందు, కథమ్ = ఏ విధముగా, ఇషుభి: = బాణములతో, ప్రతియోత్స్యామి = ఎదిరించి యుద్ధముచేయగలను ?

తా:- అర్జునుడు అనెను— ఓ కృష్ణా! భీష్మద్రోణులు పూజార్హులు శత్రుసంహారా. అట్టివారిపై బాణములను వదలి నేనెట్లు యుద్ధము చేయగలను ?

వ్యాఖ్య:- శత్రుసంహారమునే చేయవచ్చిన భీష్మ ద్రోణాదులు అర్జునుని కంటె గౌరవము, భక్తిభావము కంటే ఈ క్లైబ్యమునే వ్యక్తపరుచుచున్నది.

5. గురూనహత్వా హి మహానుభావాన్
శ్రేయో భోక్తుం భైక్ష్యమపీహ లోకే
హత్వార్థకామాంస్తు గురూనిహైవ
భుంజీయ భోగాన్ రుధిరప్రదిగ్ధాన్. 5

టీక:- మహానుభావాన్ = మహానుభావులైన, గురూన్ = గురువులను, అహత్వా = చంపక, ఇహలోకే = ఈ లోకమునందు, భైక్ష్యమపి = భిక్షాన్నమైనను, భోక్తుం = భుజించుటకు, శ్రేయో హి = మంచిదికదా!, గురూన్ = గురువులను, హత్వా = చంపియో, ఇహైవ = ఈ లోకమునే, రుధిరప్రదిగ్ధాన్ = రక్తముచే పూయబడిన, అర్థకామాన్ = అర్థకామములతోకూడిన (ధనసంపదలు, కామ్యవస్తువులు), భోగాన్ = భోగములను, భుంజీయ = భుజించవలసినదగుటను.

తా:- మహానుభావులైన గురువులను చంపక ఈ లోకమునందు భిక్షాన్నమైనను భుజించుట మంచిది. వారిని చంపినచో అత్యంత వారిరక్తముతో తడిసిన ధనసంపదలనే, (కామ్యభోగములనే) అనుభవింపవలసి యుండును.

వ్యాఖ్య:- "గురూన్ మహానుభావాన్"- ద్రోణాచార్య, కృపాచార్యులవంటి గురువులు; భీష్మ, బాహ్లిక, సోమదత్త, భూరిశ్రవ, శల్యాది మహావీరులు అని యున్నది.

6. న చైతద్విద్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుః
యానేవ హత్వా న జిజీవిషామ
స్తేऽవస్థితా ప్రముఖే ధార్తరాష్ట్రాః. 6

టీక:- నః = మనకు, కతరత్ = ఏది, గరీయః = శ్రేష్ఠమో, ఏతత్ న = తెలియకూడ, విద్మః = ఎఱుగము, జయేమ యద్వా = (మనము) జయించెదమో, (లేక) నః= మనలను. జయేయుః యదివా = (వారే) జయించెదరో? యాన్ = ఎవరిని, హత్వా= చంపి, న జిజీవిషామః = జీవించ కోరమో, తే ధార్తరాష్ట్రాః ఎవ = అట్టి ధృతరాష్ట్రుని సంబంధులగు దుష్టులే, ప్రముఖే = ఎదుట, అవస్థితాః = నిలిచియున్నారు.

తా:- వైనా ఈ యుద్ధములో మనము గెల్తుమో! లేక వారే గెల్తురో మెఱుగము. ఈ రెండిటిలో మనకేది శ్రేష్ఠమోకూడ తెలియదు. ఎవరిని చంపి మనము జీవించగోరమో అట్టి దుష్టులు యుద్ధమున మనయెదుట నిలిచియున్నారు.

అ॥ కర్తవ్య మోహాక్రాంతుడై అర్జునుడు శ్రీకృష్ణమూర్తికి శరణాగతుడగుచున్నాడు

---

1 భైక్ష్యమపీహ — పాఠాన్తరము

7. కార్పణ్యదోషోపహతస్వభావాః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే
శిష్యస్తేऽహం శాధి మాం త్వాం ప్రపన్నమ్. 7

టీక:- కార్పణ్యదోషోపహతస్వభావాః = కృపణత్వమను దోషముచే కొట్టబడిన స్వభావము గల (నేను), ధర్మసమ్మూఢచేతాః = ధర్మవిషయములో మిక్కిలి మోహము చెందిన మనస్సు గల నేను, పృచ్ఛామి = అడుగుచున్నాను, యత్ = ఏది, నిశ్చితమ్ = నిశ్చయింపదగిన, శ్రేయః = శ్రేయస్సు, స్యాత్ = అగునో, తత్ = దానిని, మే = నాకు, బ్రూహి = చెప్పుము. అహమ్ = నేను, తే = నీకు, శిష్యః = శిష్యుడను, త్వామ్ = నిన్ను, ప్రపన్నమ్ = శరణుజొచ్చిన, మామ్ = నన్ను, శాధి = శాసింపుము.

తా:- (ఓ కృష్ణా!) కృపణత్వము (అత్యల్పానుకూల్యము) అను దోషముచే కొట్టబడిన స్వభావముగల ధర్మవిషయములో మిక్కిలి మోహమును పొందియున్నాను. ఏది నిశ్చయముగా శ్రేయస్కరమో దానిని చెప్పుడు—నేను నీకు శిష్యుడను; శరణుజొచ్చిన నన్ను ('ఈ ప్రకారముగా నడువుము' అని) శాసింపుము.

వ్యాఖ్య:- "కార్పణ్యదోషః"- కృపణుని భావము కార్పణ్యము. కృపణుడనగా లోభి, దరిద్రుడు అని సామాన్యముగా అర్థము. అత్యల్పానుకూల్యమందు* మనకుగూడ అర్థము. మొదటి అర్థము అర్జునునకు అన్వయింపదు. ఎందనగా అతడు లోభత్వము ఏకోశమందును లేదు. కాపున కార్పణ్యమనగా ఉపవిష్టత్వంబు తెలుపుటయే అత్యల్పానుకూల్యము, అనగా అల్పానుసంధానమే అని అన్వయించుకొనుచుండుము.

మొదటి అధ్యాయమున చాలవఱకు అర్జునుని ఉపన్యాసమే నడచినది. ఆ సమయమున శ్రీకృష్ణమూర్తి నోరెత్తలేదు. అర్జునుడు అంతయు తెలిసినవాడవో ఏమేమో ధర్మసన్నములను పలవాపలవరించుచుండ వినుచుండి వెడలిపోనేమో 'వాసాంసి జీర్ణాని యథా విహాయ' అనుశ్లోకమును అనుసంధించి ఏల చెప్పవలెనని ఎంచుకొనియో శ్రీకృష్ణ దేవుడు మౌనము వహించియుండిరి. కాని మహానుభావుడు మిక్కిలి అర్జునుడు తన ఎదుటనిని చెంపనే ప్రహరించి ఇక ఉపన్యసింపలేని స్థాయిలోనికి తాడించి దానిని శరణాగతుడయ్యెను. శరణాగతి యొనరించి తన వివశత్వమును వ్యక్తపఱచి ధర్మసమ్మూఢచేతుడనగు పామరుడనని యెంచెను. శిష్యుడనయిన తన్నొకనిగా స్వీకరించెను. శిష్యుడెంతటి మహత్తరమగు ధర్మమునకు అధికారియో, గురువున కాతనిపై అంతటి ప్రీతి కలిగియుండును. కావున అర్జునుని దైవదత్తత్వాన్నా, శరణాగతత్వాన్నా, అత్యల్పానుకూల్యత్వాన్నా తన శిష్యధర్మమును పాలించెనో, శ్రీకృష్ణమూర్తియు మెచ్చెంచుచే తన యుపదేశమును

---

* యథా వా వివక్షితం కార్పణ్యం కృపణత్వం అత్యల్పానుకూల్యాత్మకం ఇతి కృపణ (భూ అ. 3-8-10)

పాలించి. ఎక్కని ఆధ్యాత్మికోదధే నాతనిని కడతేర్చిరి. అర్జునుడు శిష్యప్రాపమును ఆశ్రయించినచో, శ్రీకృష్ణుడు సంసారసాగరమును అతిక్రమించియుండెడివారుకాదు. మనకు గీత అదించియుండెడిదియుకాదు. కావున ప్రతీకు ఆధ్యాత్మికము ద్వారా అర్జునుడు లోకమునకు మహోపకార మొనర్చినవాడాయెను. మహాపక్షపులందరిసున్నూ గీతయందు తెలియబడిన ఈ సుయోగ్యన్యాయమును చక్కగా తెలిసికొని తరించుట మంచిది.

"ఉపాతస్వభావ" - ప్రతివాని 'స్వభావము' వాస్తవముగా నిర్మలమైనది. కాని స్వకృతదోషములచే అది కొల్లబడి మలినమైపోవుచున్నది. కొందఱకి కామదోషముచే కొల్లబడుచున్నది. కొందఱకి క్రోధదోషముచే కొల్లబడుచున్నది. కాని అర్జునునకో కృపణత్వ (అజ్ఞాన) దోషముచే కొల్లబడి చిత్తము విర్మాధర్మవివేచనాశక్తి లేకయుండెను. తమ నిర్మలస్వభావము దోషములచే కుంటితమైనను అవివేకులు తద్దోషనివారణకై యత్నింపకయుందురు. అర్జునుడో, అట్లుకాక తన చిత్తమందలి దోషమును వెనువెంటనే గ్రహించి దానిని నిరసింపదలచి మార్గము సంధించెను. ఏమి ఆ మార్గము ? సద్గురువు నాశయించులయే. ఎవరా గురువు? శ్రీకృష్ణపరమాత్మయే. అర్జునుడు తత్క్షణమే భగవానునకు శరణాగతుడై 'నేను నీ శిష్యుడను, నన్ను శాసింపుడు!' అని వేడుకొనెను. శ్రీకృష్ణునకు పాదాక్రాంతుడయ్యెను. అహంకారమును పారద్రోలెను. తల వంచెను. పరమాత్మైక్యమున పులకితాంగుడు కిది యొకటియే మార్గము.'అహం' భావమును పారద్రోలి సద్గురువు నాశయించులయే సంసారసముద్రమును దాటులకు ఏకైక ఉపాయము. సద్గురువు అను నావలోనియొక్క అలుపునిమయమును గైకొనినచో సతతము భవసాగరమును అవలీలగా దాటింపడేయుగలడు. కావున ముముక్షువులెల్లరు అర్జునునివలె సద్గురువులయొద్ద వినయాన్వితులై పాదాంచ అత్యక్షానమొంది ధన్యసార్థక మొనర్చుకొనుదురుగాక.

ఆ అట్లే శరణాగతి చెంది తన మనస్తాపమును పోగొట్టుకొనిన ఇతర ఉపాయమెద్దియు తనకు కానరాకున్నదని అర్జునుడు విన్నవించుచున్నాడు—

8.న హి ప్రపశ్యామి మమాపనుద్యా
ద్యచ్ఛోకమున్ఛోషణ మిన్ద్రియాణామ్
అవాప్య భూమావసపత్నమృద్ధం
రాజ్యం సురాణామపి చాధిపత్యమ్. 8

పదచ్ఛేద:- భూమౌ = భూమండలమునందు, అసపత్నం = శత్రువులు లేనట్టిదియు, ఋద్ధమ్ = సమృద్ధమైనట్టిదియునూ, రాజ్యమ్ = రాజ్యమును, (మఱియు) సురాణామ్ = దేవతలయొక్క, అధిపత్యమ్ = ఆధిపత్యమును, అవాప్య అపి = పొందియున్నాడ, భవేత్ = ఉండినయెడల, యత్ = ఏ, ఉచ్ఛోషణమ్ = మనుల శోషణమును గావించునట్టి, మమ = నా యొక్క, శోకమ్ = దుఃఖమును, యత్ = ఏది, అపనుద్యాత్ = పోగొట్టునో, (తత్ = దానిని) నహి పశ్యామి = కనుగొనజాలనుగదా!

తా:- ఈ భూమండలమున శత్రువులులేని సమృద్ధమైన రాజ్యమును, (స్వర్గమున) దేవతలయొక్క ఆధిపత్యమును పొందియున్నాడ, ఇంద్రియములను శోషింపజేయుచున్న ఈ నా దుఃఖము నేది పోగొట్టగలదో దానిని కనుగొనజాలకున్నాను.

వ్యాఖ్య:- బాహ్యప్రపంచమున ఎన్నినందములను, అధికారములను, పదవులను పొందినప్పటికిని, అవి మనుజుని మానసిక అశాంతిని తొలంగింపజాలవు. మహోన్నతి అవి కుదర్చజాలవు. కనుకనే భూలోక, స్వర్గలోకాధిపత్యములు రెండును తొడుత తన మనోదుఃఖమును నివారింపజాలకున్నవని అర్జునుడు నిర్ణయించెను. మహోన్నతికి అత్యవసరమొకటియే పరమౌషధము. దానినే అర్జునుడు గ్రహించుటకు ప్రయత్నించుచున్నాడు. కాబట్టి ప్రపంచములో ప్రతివారును ; ముఖ్యముగా ఏదైనా సాధించవలెనని బాహ్యప్రపంచపోకడలను, పదవులు, లోగములు కాదనియు, అత్యవసరమే ఉండు వస్తువుమాత్రమే అని గ్రహించుట మంచిది.

ఆ॥ ఈ ప్రకారముగ పలికి తదుపరి అర్జునుడు చేసినదేమో సంజయుడు చెప్పుచున్నాడు—

సంజయ ఉవాచ:-

9.ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశ: పరన్తపః
న యోత్స్య ఇతి గోవిన్ద ముక్త్వా తూష్ణీం బభూవ హ. 9

సంజయ ఉవాచ = సంజయుడు చెప్పెను.

పదచ్ఛేద:- పరన్తపః = శత్రువులను తపింపజేయువాడు, గుడాకేశ: = అర్జునుడు, హృషీకేశమ్ = శ్రీకృష్ణునితో, ఏవమ్ = ఈ ప్రకారముగ, ఉక్త్వా = చెప్పి, యోత్స్యే = యుద్ధము చేయను, ఇతి = అని, గోవిన్దమ్ = (ఆ) కృష్ణపరమాత్మతో, ఉక్త్వా = పలికి, తూష్ణీంబభూవ హ = ఊరకుండెను.

తా:- సంజయుడు చెప్పెను— ఇట్లుపలికి అర్జునుడు శ్రీకృష్ణునితో చెప్పి 'నేను యుద్ధము చేయనూ'ని పలికి ఊరకుండెను.

ఆ॥ ఎట్లు శ్రీకృష్ణ డేమి చేసెనో సంజయుడు వచించుచున్నాడు—

10.తమువాచ హృషీకేశ: ప్రహసన్నివ భారత
సేనయోరుభయోర్మధ్యే విషీదన్తమిదం వచ:. 10

టీక:- భారత = ఓ ధృతరాష్ట్రమహారాజా ! ఉభయోః సేనయోః = రెండుసేనలమధ్య, మధ్యే = నడుమ, విషీదన్తమ్ = దుఃఖించుచున్న, తమ్ = ఆ అర్జునునితో, హృషీ. = శ్రీకృష్ణుడు, ప్రహసన్నివ = నవ్వుచున్నవానివలె, ఇదం వచః = ఈ (చెప్పబోవు) వాక్యమును, ఉవాచ = పలికెను.

తా :- ఓ ధృతరాష్ట్రమహారాజా ! రెండుసేనల మధ్య విలపించుచున్న ఆ దుర్యుగునితో శ్రీకృష్ణుడు నవ్వుచున్నవానివలె ఈ(క్రింది) వాక్యములను పలికెను.

వ్యాఖ్య :- "ప్రహసన్నివ"- హసన్ = నవ్వుతు, ప్రహసన్ = బాగుగనవ్వుచు; అర్జునస్థితియుండుచున్నవారిని జూచియు, వారి చేష్టలను పరికించియు, జ్ఞానులకు నవ్వు నవ్వుచుండును. అర్జునునకు ధర్మసూక్ష్ముము తెలియనందువలన పరిస్థితి అయోమయముగ మన్నపై శోకమును గలిగించెను. ఏమియెరుగనివాడువలె శ్రీకృష్ణునకు అదియొక నవ్వులాటగ నుండెను. మాయను దాటువారు మాయాబద్ధములగు దేహేంద్రియములం దులతోను, తదితర ప్రపంచపు పదార్థములతోను తాదాత్మ్యమొంది, వాని గుణములను తమయుండే అలోచించుకొని దుఃఖించుచున్నారు. వివేకవంతులగు జ్ఞానులో ఆ మాయను జయించి తదధీనములగు ఇంద్రియాదులకు లోబడక, వాని గుణములను తమయుండారోపించుకొనక సాక్షిగా జూచుచుందురు. అట్టివారికి మాయావిలాసంతములు చేష్టలు నవ్వుపుట్టించుచుండును. ప్రారబ్ధము అని తెలిసినవాడు దానిని పామునుకొని ఏడ్చువానిని జూచి నవ్వడా ? పరిహసించడా ? ఎంబోల్లివాని వికృతచేష్టలను తండ్రి చూచి నవ్వునట్లు అజ్ఞానుల దుర్గతి జ్ఞానులకు హాస్యాస్పదమయిలుగ నుండును. అజ్ఞానికి 'గోచ్ఛేదం పాపకార్యం' అనునట్లు తనగోచ్ఛేదనమంత సంసారము మహాపాపకరముగ తోచును; జ్ఞానికి 'సాగర గోష్పదాయతే' అనునట్లు సంసారమహాపాపకరము రవ్వంత అణుమాత్రముగ తోచును. కావునే ఇటులు మోహాగ్రస్తుడగు అర్జునుని వింతచర్యలన్నియు పరమజ్ఞానియగు శ్రీకృష్ణునకు హాస్యాస్పదకరములుగ నవ్వుచ్చెను. ఒకని ముఖమునందు విషాదమున్నది ('విషీదన్తం'), మఱియొకని ముఖమునందు అనందమున్నది ('ప్రహసన్') ఇదియే అజ్ఞానికి, జ్ఞానికిగల భేదము.

॥ ఇక శ్రీకృష్ణ-అర్జున సంవాదమున నవతరించిన దివ్యసందేశమును పండితులు వివరించుచున్నారు— ప్రథమమున ఎవరినిగూర్చియు శోకింపదగదని భగవానుడు వచించుచున్నారు—

శ్రీభగవానువాచ:-

11. అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే
గతాసూనగతాసూంశ్చ నానుశోచన్తి పణ్డితా:. 11

శ్రీభగవానువాచ - శ్రీభగవంతుడు (శ్రీకృష్ణపరమాత్మ) చెప్పెను—

టీక:- త్వమ్ = నీవు, అశోచ్యాన్ = శోకింపదగనివారినిగూర్చి, అన్వశోచ: = శోకించితివి, ప్రజ్ఞావాదాంశ్చ = బుద్ధివాదముతోగూడిన మాటలనుగూడ, భాషసే = పలుకుచున్నావు. పణ్డితా: = ఆత్మజ్ఞానులుకాంచి, గతాసూన్ = మరణించినవారినిగురించియు, అగతాసూన్ = బ్రతికియున్నవారిని గురించియు, న అనుశోచన్తి = దుఃఖింపరు.

తా:- శ్రీకృష్ణభగవానుడు చెప్పెను-(ఓ అర్జునా!) నీవు శోకింపదగినవారికి గూర్చి శోకించితివి. పైగా బుద్ధివాదముతో గూడిన వాక్యములనుగూడ పలుకుచున్నావు. జ్ఞాని లగువారు మరణించినవారిని గురించిగాని, జీవించియున్నవారిని గురించిగాని దుఃఖింపరు.

వ్యాఖ్య:- గీతాబోధ ఈ శ్లోకముతండి ప్రారంభమగుచున్నది. కనుకనే గీతాశాస్త్రమున కీశ్లోకము బీజమని చెప్పబడినది* వ్యష్టిమంతిడు బీజమువం టిదిబీయుచున్నట్లు, గీతాతత్త్వమంతయు ఈ శ్లోకమునం దిమిడియున్నది.

గీతాప్రబోధము 'అశోచ్యాన్' అను పదముతో ప్రారంభమై చివర అధ్యాయము లోని 'మాశుచ:' అను పదముతో పంతమైనది. కనుక శోకరాహిత్యమే గీతయొక్క పరమలక్ష్యమని స్మరించుచున్నది.

"అశోచ్యాన్" - ప్రపంచములోని ప్రతివస్తువుకున్ను అస్తి, భాతి, ప్రియ, నామ రూపములను పదింటితో పేర్చబడియున్నది. అందు మొదటి మూడింటిని (సత్, చిత్, ఆనందము) నిత్యములు. తక్కిన నామరూపములు రెండిని కల్పితములు. మొదటి మూడుమాత్రమే లేవుని వాస్తవవస్తురూపము; నామరూపములు కావు. నిత్యమగు తన స్వరూపము ఏకాత్మయందును నిండియుండి, కావున దానికొఱకై శోకింపవలసిన అవశ్యములగు నామరూపములు మార్పుపొందినను, పోయినను అవి తన స్వరూపమువలన గమక వానికై శోకింపులుయు విచ్ఛిన్నమొనవుము. కాబట్టి ఇక శోకింపులు దేని కొఱకు? అని భగవానుడు ప్రశ్నించుచున్నారు.

"ప్రజ్ఞావాదాంశ్చ" - బుద్ధివాదముతో గూడిన పలుకులు - బుద్ధి కొంత మాత్రమే పోగలదు. ఆ పైన పోలేదు. బుద్ధికి అతీతమైనదున్న వస్తువు అత్మ. (ఏవంబుద్ధేఃపరంబుద్ధ్వా ...). బుద్ధి(Conscious state) ప్రకృతియం దింద్రియములకు కమక బుద్ధివాదమునందు కొన్ని లోపములుండుటకు అస్కారమున్నది. బుద్ధిని దాటి అత్మను(Super-conscious state) వ్యక్తంచినవానికి అట్లుండదు. అతడు పరమార్థ తత్త్వమును,యథార్థస్వరూపమును పరిపూర్ణముగ తెలిసినవాడు. అట్టివాడు ఏదియు అజ్ఞానులవలె బాధపడడు. కనుక బుద్ధియును తన కొంతవరకుతో కొంచి తనకు తోచిన విధముగ పలికెను. "ఇవన్నియు బుద్ధివాదములోయి !" అని ఒక్కమాటతో వాని నిర్ద్వంద్వి భగవానుడు కొట్టిపారేసెను.

---

* "అస్య శ్రీభగవద్గీతాశాస్త్రమంత్రస్య..... ఓంశ్యాన్యశోచ్వమిత్యాది బీజం...

"నానుశోచ్యే వదేతాం"- పాండిత్యముగా మాటలాడినంతనే కార్యనాటకాలంకారము లందును, కవిత్వాదులందును ప్రకర్షత్వము కలవారి లోకములో వాడుక. కాని దుఃఖార్హముగా మాటలాడినంతనే ఎవరికొఱకును, దేనికొఱకును దుఃఖింపనివాడని భగవాన్ మీద్వేషులు పేర్కొనిరి.[1] ఇంతియేకాదు, శ్లోకాగ్నిచే సమస్తకర్మలను భస్మీభూతమొనర్చినవాడే పండితుడ[2]ని 4వ అధ్యాయమునను, నిర్వికల్పులందును నిమగ్నమైనవాడే పండితుడ[3]ని 5వ అధ్యాయమునను చెప్పబోవుచున్నారు. ఇట్టి సూత్రములు కలవానికే భగవానుడు పండితుడను బిరుదునొసంగుచున్నారు. కావున ఋషులు విద్యాప్రౌఢి న్యూనాధిక్యములను గణించి భగవదుక్తమగు పాండిత్యమును సంపాదించి నిర్వేశ్వరులకు ప్రతిపాత్రులు కావలసియున్నారు.

ప్రశ్న:- పండితులంటే ఎవరు?

ఉ:- జీవించియున్నవారినిగూర్చినా, మరణించినవారినిగూర్చినా, లేక మఱి వస్తువును గూర్చినా దుఃఖింపనివాడే పండితుడు.

ఈ పండ్యాదులనుగూర్చి యెందులకు శోకించరాదో కారణమును చెప్పుచు ఆత్మయొక్క శాశ్వతత్వమును ప్రతిపాదించుచున్నారు–

12.న త్వేవాహం జాతు నాసం న త్వం నేమే జనాధిపాః
న చైవ న భవిష్యామస్సర్వే వయమతఃపరమ్. 12

పదా:- అహమ్ = నేను, జాతు = ఒకప్పుడును, నాసం = (ఇది) లేదనుది, వాయి = లేదు లేదు. త్వమ్ = నీవు (న అసీ: ఇతి). న = లేదనుది లేదు, ఇమే = ఈ, జనాధిపాః = రాజులు, (న అసన్ ఇతి)న = లేదనుది లేదు, అతఃపరమ్ = ఇకమీదట, సర్వేవయమ్ = మనమెల్లరమును, న భవిష్యామః (ఇతి) న = లేకపోవుదుమనునదియు, న ఏవ = లేదు.

తా:- అర్జునా! నేనుగాని, నీవుగాని, (యుద్ధభూమియందుగాని) రాజులుగాని, ఒకప్పుడును లేమనుట కాదు. ముందును లేకపోవుదుమనుటకాదు.

వ్యాఖ్య:- ఈ శ్లోకముద్వారా భగవానుడు 'తత్త్వమసి' మహావాక్యోపదేశమును చేయుచున్నాడు. 'నేను, నీవు, సమస్తజీవులు' అందఱును శాశ్వత ఆత్మస్వరూపులే అని ఉపదేశించుచున్నాడు. జీవుని, శివుని ఒకేపదికపై సమానస్థాయిలో నిలు

1 నశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే. (2-11)
2 జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః. (4-19)
3 లభంతే చైవ బ్రహ్మనిర్వాణమృషయః క్షీణకల్మషాః. (5-18)

భగవానుడు నెలకొల్పిరి. ఇది విరుద్ధవాక్యమును అద్వైతాత్మకమే. ప్రస్థానత్రయ సారాంశమిదియే. అర్జునుడు త్రైలోక్యమునుగూడ భగ్నముచేయుటకు శక్తుడైనప్పటికిని శ్రీకృష్ణపరమాత్మ దగ్గరనే, బ్రహ్మజ్ఞానమునకు అధికారియని నిశ్చయించి భగవానుడు మహోన్నతములగు పరమార్థసత్యములు వాని కివ్వడముగా బోధించి మనకందించుచున్నారు.

'నీవు, నేను, ఈ రాజులు అందఱము నిత్యులము' అని చెప్పులవలన ఈ క్రింది సత్యములు బోధపడుచున్నవి–

(1) ఆత్మ నిత్యము

(2) తాము ఆత్మయేకాని దేహము కాదు.

(3) అందఱిలోపలుండును ఒకే ఆత్మ వ్యాపించియున్నది.

ఇట్టిబోధనే జీవునకు అవరిమితైశ్వర్యము, ఆనందము కలుగులాడు. ఏమనిన, తాము ఎన్నటికిని నశించులేదని తెలిసినపుడు ఇక తొందఱెక్కువగాని, ఇతరులొక్కరిని మరణమునుగూర్చిన దుఃఖమునకు అవకాశములేదు. శ్రీకృష్ణపరమాత్మ అర్జునునకు ధైర్యమును పురికొల్పులకై ఉపాయము మాలోచించి, ఇట్టి సిద్ధాత్మబోధచేయ్వ కారణమేదేవేతనమ అది పట్టించెదని విన్నయించి మొట్టమొదటనే సంక్షిప్తమగు ఆత్మవిద్య నుపదేశించుచున్నారు.

"నత్వేవ వయమతఃపరమ్" - (మనమందఱమును) అని చెప్పుటయందున్న అత్యద్భుతత్వమందు భగవంతునకు, భక్తునకు, గురువునకు, శిష్యునకు లేదనే లేదనియు, అందఱము ఒకే పద్ధస్థితివిధు స్పష్టముగనున్నది. కనుకనే అందఱియులు శ్రీ రామలింగస్వామి 'అత్మబుద్ధ్యా త్వమేవాహం' (ఆత్మదృష్టియందు నీవు నేను ఒకరే) అని పలికిరి. ఉపాధివలననే జీవత్వమేర్పడినది. ఉపాధిలావము పోయినపుడు తత్వము శివుడు కానిదు (శోఽహం). కాబట్టి ఇక దేహములు నశించినను మిగిలి వుండునది లేదు (దాని శాశ్వతమును ఆత్మకనుక). మఱియు ఎవరును తాత్కాలికమని దిగులుపడవలసిన అవసరము (తాను వాస్తవముగా పొందిన పరమాత్మ స్వభావమే కనుక). ఈ సత్యమును శ్రీకృష్ణపరమాత్మ ఒక చిన్న దర్శనమాత్రముచే విశిష్టచిత్తుడగు అర్జునునందు గొప్ప ధైర్యసంచారమును గావించిరి.

ప్రశ్న:- జీవు లెవరు?

ఉ:- ఆత్మయే కాని దేహము కాదు.

ప్రశ్న:- ఆత్మ యెట్టిది?

ఉ:- పూర్ణమండియున్నది, ఖండము గాదు, మొదలు తుదలేనిది. రాకపోకలు లేదు. అది శాశ్వతమైనది.

ప్రశ్న:- ఈ నిత్యము కొందరికి మాత్రమే ఉన్నదంటారా?

ఉ:- కాదు. పిపీలికాది బ్రహ్మపర్యంతము సర్వులకును వర్తించును. అందఱును అనేకములగు జన్మల అత్మన్యయాపులో ఉందుచున్నారు.

అ॥ దేహవియోగానంతరమున్ను అత్మ ఉండియేయుండునని తెలుపుచున్నారు—

13. దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా
తథా దేహాన్తరప్రాప్తిర్ధీర స్తత్ర న ముహ్యతి. 13

పదా:- దేహినః = జీవునకు, అస్మిన్‌దేహే = ఈ శరీరమునందు, కౌమారమ్ = బాల్యము, యౌవనమ్ = యౌవనము, జరా = వార్ధక్యము, యథా = ఎట్లుకలుగునో, తథా = అట్లే, దేహాన్తర ప్రాప్తిః = మఱియొక శరీరమున పొందులయు(కలుగుచున్నది), తత్ర = ఆ విషయమున, ధీరః = జ్ఞాని, నముహ్యతి = మోహమునొందడు (శోకించడు).

తా:- జీవునకీ శరీరమునందు బాల్య, యౌవన, వార్ధక్యములను అవస్థ లెట్లు కలుగుచున్నవో అట్లే మరణానంతరము మఱియొక శరీరమును పొందుటయు తటస్థించుచున్నది. కావున విషయమున జ్ఞానియగువా డెంతమాత్రమును మోహమును(శోకమును) పొందడు.

వ్యాఖ్య:- (1)బాల్యము (2) యౌవనము (3) వార్ధక్యము (4) దేహాంతరప్రాప్తి - అను నాలుగవస్థలు జీవునకు కలుగుచుండునని భగవానుడు తెలుపుచున్నారు.

'దేహ' అని చెప్పబడినందువలన ఈ మార్పులు దేహమునకేగాని ఆత్మకుగావని స్పష్టమగుచున్నది. బాల్యముపోయి యౌవనము వచ్చునపుడు ఎవరును దుఃఖించుటలేదు. యౌవనముపోయి వార్ధక్యము వచ్చునపుడు దుఃఖించుటలేదు. అట్లనే వార్ధక్యము పోయి మరణము, దేహాంతరప్రాప్తి కలిగినపు డేల దుఃఖించవలెనని భగవానుని ప్రశ్నతీరువాఁడొకఁడు మహాపీడులు వానినిగూర్చి వచ్చిచుకొనక అవి సంభవించినపుడు చేసుకునవలె ధీరుఁడై గంభీరముగా వర్తించుచుండును. పైన చెప్పిన బాల్యాదులను నాలుగవస్థలలో మొదటి మూడును కనుపించి అనుభవమునకు తెలియుచుండగా వాఁడవది (దేహాంతరప్రాప్తి) ఉన్నదని తెలియదు. కాని దానిని చివరి వాఁడవడిగు దేహాంతరప్రాప్తియను అవస్థయు కనుపించుచుండును,మొదటి మూడును ఎట్లు నిత్యములో అటియు వచ్చే నిత్యమనియు, కావున దానివిషయంచి దిగులుపొందక ధీరులవలె ప్రవర్తించవలెనియు మదోపదేశమున్నాడు. అయితే (కర్మరాహిత్యము పొందినవానిని) జ్ఞానిమాత్ర మీదేహాంతరప్రాప్తియుండదేయని సామాన్యునకు మాత్రమే అది యుండునని గ్రహించవలెను—

దేహచక్రము(Cycle of the body)

కర్మదోషమున్నంతవఱకును ఉపాధికి ఈ నాలుగవస్థలను చక్రభ్రమణమువలె పొందఁ జేయుచుండును. జ్ఞానముచే కర్మనంతితము చెయ్యఁబడినదియుమాత్రము దేహమున్నఁ, కర్మబంధములగు శుభాశుభాద్యవస్థలున్న లేకుండును. అదియే మోక్షస్థితి.

ప్రశ్న:- జీవికి ఎన్ని అవస్థలు? అవియేవి?

ఉ:- జీవికి నాలుగవస్థలు. అవి క్రమముగా బాల్య, యౌవన, వార్ధక్య, దేహాంతర ప్రాప్తులు.

ప్రశ్న:- ధీరుఁడెవఁడు?

ఉ:- బాల్య, యౌవనాదులందువలె మరణ, దేహాంతరప్రాప్తులు సంభవించినపుడును ఏ మాత్రము దుఃఖింపనివాఁడు.

అ॥ ఆ బందుమిత్రాదులవలన గలుగు సుఖదుఃఖాది ద్వంద్వములు అనిత్యములనియు, వానిని ఓర్చుకొనవలెనియు చెప్పుచున్నారు—

14. మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ శీతోష్ణసుఖదుఃఖదాః
ఆగమాపాయినోఽనిత్యాస్తాం స్తితిక్షస్వ భారత. 14

పదా:- కౌన్తేయ = ఓ అర్జునా! మాత్రాస్పర్శాస్తు = ఇంద్రియములయొక్క శబ్దాది విషయ సంయోగములన్నవో, శీతోష్ణ సుఖదుఃఖదాః = శీతము, ఉష్ణము, సుఖము, దుఃఖములనివిచ్చునవియు, ఆగమాపాయినః = రాకపోకలు గలిగియు, అనిత్యాః = అస్థిరములను (అయినవిచ్చునవి), తాన్ = వానిని, భారత = భరతకులమందు బుట్టిన ఓ అర్జునా ! తితిక్షస్వ = ఓర్చుకొనుము.

తా:- ఓ అర్జునా! ఇంద్రియములయొక్క శబ్దస్పర్శాది విషయసంయోగములు ఒకవుడు శీతము, ఒకవుడు ఉష్ణమును, ఒకవుడు సుఖమును మఱియొకవుడు దుఃఖమును గలుగజేయుచుండును. మఱియు నవి రాకడపోకడలుగలవియై, అస్థిరములై యున్నవి. కాబట్టి వానిని ఓర్చుకొనుము.

వ్యాఖ్య:- జగత్తు మిథ్యయను జ్ఞానము లేనివారు బాహ్యవదార్థముల సంయోగములచే ఇంద్రియములకు గలుగు శీతోష్ణ, సుఖదుఃఖాది వికారములను సత్యము అనుకొని తమయందు వాని సంస్కారించుకొని బాధపొందుచున్నారు. కాని ఈవికారములన్నియు ప్రకృతిసంబంధములే యనియు, అత్మ అకర్తయు, నిర్లేపుడు నని యెఱుంగువానికి అట్టిబాధ యుండదు. కావున నమబుద్ధిచే వీనిని సహించుకొనవలయునని భగవాను డర్జునునకు బోధించుచున్నారు.

"సుఖదుఃఖదాఃా"- శబ్దాది విషయములవలన కలుగు సుఖము కేవలసుఖము కాదు. దుఃఖమిశ్రితసుఖము. ఏలయనిన కేవల సుఖమైనచో మరల దుఃఖము కలుగగూడదు. కాని అట్లు లేదు. ఒకింత సుఖము నవి కలుగజేసినను వెనువెంటనే అవరిమితదుఃఖము కాచుకొనియేయుండుము. కనుకనే వానిని 'సుఖదాఃా' అని చెప్పక 'సుఖదుఃఖదాఃా' అని భగవానుడు వర్ణించిరి.

"ఆగమాపాయినఃా" - రాకపోకలు కలవి. ప్రపంచిక సుఖములు తుచ్ఛంగానున్నవి ఎవరును మరిపోరాదు. ఏలయనిన అవి రాకడమాత్రమే కలిగియున్నవి కాని. పోకడయున్నే కలిగియున్నవి. చుట్టుముకొనే వస్తువు. మరల పోవును. అవి అనిత్యములు. కావున వానియెడల ప్రీతి, మమకారము, అనక్తి కలిగియుండగూడదు. అట్టివాడే ధీరుడని ముమ్మందు చెప్పబోవుచుండు. ఆ తలుకుబెలుకు సుఖములపై ఆశ గలిగి వానివెంబడగుచుండువారు దుఃఖమునే అభ్యసించువారై సంసారగర్తమున పడిపోవును. కావున అట్టి క్షణికసుఖములపై ప్రాకులాడక శాశ్వతాత్మసుఖమునపై యుత్సాహించవలెను.

"తాం స్తితిక్షస్వ"- తితిక్ష అనగా ఓర్పు. శీతోష్ణాదులు సంభవించుసమయము నమ్మ దావముఖ్యి వానిని ఓర్చుకొనవలెను. 'తితిక్ష' అనునది శమదమాదిషట్సంపత్తులలో నొకటి.

ప్ర:- శబ్దస్పర్శాదివిషయములయొక్క స్వభావ మెట్టిది?

ఉ:- అవి (1) శీతోష్ణ, సుఖదుఃఖదాయకములు (2) రాకపోకలు కలవి (3)అనిత్యములు.

ప్ర:- ఆ విశేషణములు ఉపయోగించి వేమిచేయుటకు?

ఉ:- మొదటిదానితో వాని మోసంబోగి, రెండవదానితో మంచికాదని,

మూడవదానితో వాని అశాశ్వతత్వమును జూపి, ఆ విషయములపట్ల మోహదుఃఖాదులందు సమస్థితి గలిగియుండుమని చెప్పి వలితము చేకూరునో వచించుచున్నారు—

15. యం హి న వ్యథయన్త్యేతే పురుషం పురుషర్షభ
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే. 15

పదార్థ:- పురుషర్షభ = పురుషశ్రేష్ఠుడవగు ఓ అర్జునా! ఏతే = శబ్దస్పర్శాదివిషయములు, సమదుఃఖసుఖం = సుఖదుఃఖములను సమముగా భావించువ్, ధీరం = ధైర్యశాలిని, యం పురుషం = ఏ మనుజుని, న వ్యథయన్తి = బాధింపవో (చలింపజేయవో), సః = అతడు గదా, అమృతత్వాయ = మోక్షమునొందుటకు, కల్పతే = తగియున్నాడు.

తా:- పురుషశ్రేష్ఠుడవగు ఓ అర్జునా! ఎవనిని ఈ శబ్దస్పర్శాదులు బాధింపవో (చలింపజేయవో), సుఖదుఃఖములందు సమభావముగల అట్టి ధీరుడే మోక్షమున కర్హుడగును.

వ్యాఖ్య:- "పురుషర్షభ"- (పురుష శ్రేష్ఠ). "ఇంద్రియములను జయించి, విషయసుఖములచే చలింపక, సుఖదుఃఖాదులందు సమభావముగల (లౌకిక శ్రేష్ఠత్వములోగాక) పారమార్థిక శ్రేష్ఠత్వమునుగూడ సంపాదింపుము ఓ అర్జునా!" అని పురుషర్షభ అను సంబోధన వాడబడినది.

"సమదుఃఖసుఖం ధీరమ్"- సుఖదుఃఖములందు సమానత్వము గలిగి యుండుటయే ధీరత్వము. అత్మయందు స్థితుడై సుఖదుఃఖముల రెండింటిని మనోవికారములుగా వీక్షించువాడే అట్టి ధీరుడు. దుఃఖ మెట్లు ఒకానొక మనోవికారమో, సుఖమున్ను అట్టిదియే. కావున మనస్సునకు సాక్షియగు అత్మయందు నిలకడగలిగియుండు ధీరులగు మహనీయులు, ఆ రెండింటిని సమముగనే వీక్షింతురు (జనకుని దూస్థానమున శుకునివలె)

"సోఽమృతత్వాయ కల్పతే"- మోక్షమునకు అమృతత్వమని పేరు కలదు. అంటే రూపవద్వస్తువంతయు మృతిస్వభావము; అవయవవిభాగములతోను, వినాశముతోను గూడినది. అత్మస్థితిరూపమోక్షము మరణరహితమైనది. కావున మోక్షమునా అకాశమందో, వ్యర్థమందో కల ఒకానొక వస్తువుకాదు. అమృతత్వవదియే మోక్షము. మృత్యురహితమగు అత్మస్థితియే మోక్షము. అద్దానిని పొందినవాడు మరల మృత్యువాతబడడు. మరల జన్మించడు. (దుర్లభా సమవాప్తే తద్వాపి విమలం మమ).

మోక్షార్థులై భగవాను డిచట ఒకానొక జాతినాని, మతమునుగాని, కులమునుగాని వేర్కొనలేదు. ఎవరు ఇంద్రియనిగ్రహము, విషయతాహిత్యము, సుఖదుఃఖసమభావము

గతిగీయుందురో అట్టి వీరులే మోక్షమునకు అర్హులని పలికిరి. అహో! గీతలో ఎట్టి ఉదాత్తభావములు ప్రకటింపబడినవో చూడుడు!

ప్రశ్న:- మోక్షమనగా నేమి?

ఉత్తరము:- పునరావృత్తిలేని శాశ్వత ఆనందమునందుటయే మోక్షము.

ప్రశ్న:- దాని నెవరు పొందగలరు?

ఉత్తరము:- శ్రేష్ఠవ్యాధివిషయములచే వలించివేసినవారు, మిథ్యాలోకమునందు సమభావము గలిగి యున్నవారు మరు వీరులే మోక్షము పొందగలరు.

ప్రశ్న:- వీరులంటే ఎవరు ?

ఉత్తరము:- శబ్దాది విషయములను జయించినవారు, మిథ్యాలోకమునందు సమభావము కలవారు వీరులనబడుదురు.

అ॥ ఏది పెద్దమైనవో, ఏది అవద్యమైనవో విశదీకరించుచున్నారు—

16. నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః
ఉభయోరపి దృష్టోఽన్తస్త్వనయోస్తత్త్వదర్శిభిః. 16

పదార్థ:- అసతః = లేదానికి, భావః = ఉనికి, నవిద్యతే = లేదు, సతః = ఉన్నదానికి, అభావః = లేమి, నవిద్యతే = లేదు, అనయోః = ఈ, ఉభయోరపి = రెండింటియొక్క, అన్తః = నిర్ణయమును, తత్త్వదర్శిభిః = జ్ఞానులచేత, దృష్టః = చూడబడినది.

భా:- అవాస్తవములై (నామరూపాత్మకములై, వలించు వ్యాపారములుగలవియై) వట్టి దేహాదులకు ఉనికిలేదు, సత్యమైనట్టి ఆత్మకు లేమిలేదు. తత్త్వజ్ఞానులగువారి రెండింటి యొక్క నిర్ణయమును బాగుగ తెలిసికొనియున్నారు.

వ్యాఖ్య:- "తత్త్వదర్శిభిః" — 'దర్శిభిః' అని చెప్పుట వలన తత్త్వమును ప్రత్యక్షముగ చూచినవారని అర్థము. కేవలము వేటితో పలుకువారుకాదు ("తత్త్వవాదిభిః" కాదు:). సత్యమును కరతలామలకముగ గాంచినవారని అర్థము. అట్టి జ్ఞానులు నిత్యానిత్యవస్తువివేకమును చెప్పగ గలిగియుందురు. అవగా ఏదికలదో, ఏదిలేదో వారికి బాగుగ తెలియును. ఈదేహాదిద్వైతభ్రాంతియందు వలించువరికావున వరమార్థముగ లేనిది. అట్టి లేదానికి ఉనికి ఏకాలమందును ఉండబోదు. ఒకవేళ కనుపించినను అది ఎండమావులవలె అభావమేయగును. అత్మయో, నిత్యముగ వున్నవు. దానికి లేమి ఏకాలమందును ఉండబోదు. ఈ యథార్థస్థితిని జ్ఞానులుమాత్ర మెఱుగగలరు. తదితరులు ఈ సత్యమును తెలిసికొనలేక, లేనిదానికి ఉనికి కల్పించియు, ఉన్నదానికి లేమి కల్పించియు వాచాలాత్వం పొందుచున్నారు.

(1) ఉన్న దానిని అనంతమని (అత్మ) లేదనుట ఒక దోషము.
(2) లేని అగత్తు ఉన్నదనుట మరియొక దోషము.

మొదటి దానిని అనంభావన యనియు, రెండవ దానిని వివరీతభావన యనియు నందురు. అనంభావనచే సత్యవస్తువు వారికి దూరమైపోవుటచే సంసారబంధము వారినుండి వలాయనమై పోవుచున్నది. వివరీతభావనచే అసత్యవస్తువు దరిజేరుటచే దుఃఖము చెంతకు వచ్చుచున్నది.

అట్టి దుఃఖము అంతము కావలెనని ఉన్నదానిని ఉన్నట్లుగను, లేదానిని లేదట్లుగను చూచిన చాలును. ఇదియే శాంతికి మార్గము. దుఃఖరాహిత్యమునకు దారి. తత్త్వజ్ఞులీవిశేషమును గ్రహించి తమ తమ జీవితములను కృతార్థమొనర్చుకొనిరి. అట్టివారిని తెలిసికొనలేక సంసారచక్రమున తగుల్చుని దుఃఖముల పొందుచున్నారు.

ఈ శ్లోకమునందు "బ్రహ్మసత్యం, జగన్మిథ్య" యను వేదమహావాక్యము ఉద్ఘాటింప బడినది.

ప్రశ్న:- తత్త్వజ్ఞానం వల్ల యేమిటిని గతిగీయుందురు?

ఉత్తరము:- నామరూపాత్మకమును దృశ్యప్రపంచమును లేదానిదిగను, వర్ణింపనలవిగాని మాయను కూడ లేదానిదిగను వారు చూచుచుందురు.

అ॥ సైన దెల్పిన సత్, అసత్తుల రెండిటిలో పద్యమ్మపూర్వార్ధ మెట్లా చెప్పుచున్నారు—

17. అవినాశి తు తద్విద్ధి యేన సర్వమిదం తతమ్
వినాశమవ్యయస్యాస్య న కశ్చిత్కర్తుమర్హతి. 17

పదార్థ:- అవినాశి = ఈ వస్తువు ప్రపంచమునకు, తు = కాని (ది వరమాత్మనకు), తత్ = వ్యాపించియున్నదో, తత్ = దాని, అవినాశి = నాశము లేదానిదిగా, విద్ధి = ఎఱుంగుము, అస్య = ఈ, అవ్యయస్య = వలించని నిత్యవస్తువునకు, వినాశమ్ = నాశమును, కర్తుమ్ = కలుగజేయుటకు, కశ్చిత్ = ఎవరికిని, న అర్హతి = తగదు.

భా:- ఓ అర్జునా! ఈ వస్తువు ప్రపంచమునకు ఏ వరమాత్మనకు వ్యాపించియున్నదో, అది నాశరహితమై యున్నదని యెఱుంగుము. అవ్యయమగు అట్టి అత్మకు వినాశము చెందుటను కలుగజేయుటాదులు.

వ్యాఖ్య:- మనకు వరావరమన్నట్లు వ్యాపించియుండు అత్మనేదో వ్యాపించియుండునో—

(1) నిర్వచనములను అత్మరూపములుగ దలంచి వాని యెదుట ప్రేమ, భయ, కరుణ గతిగీయుండవలెను.

(2) భగవంతుడగు ఆత్మ అతినిమేషమున నుండుటచే ఏ కాలమందును పాపము చేయరాదు.

(3) తన వాస్తవస్వరూపమగు ఆత్మ నెవరును నశింపజేయజాలరు కనుక పార్థుడు మహాధైర్యసంయుక్తుడై ఆనందముతో నిరంతరము అట్టి ఆత్మనుగూర్చి మననము చేయుచు స్వాత్మనంస్థితుడై మెలగవలెను.

ప్ర:- ఆత్మ యిట్టిది?

ఉ:- (1) సమస్త ప్రపంచమును వ్యాపించియున్నది (2) నాశరహితమైనది (3) అట్టి వినాశము నెవరును చేయజాలరు.

ఆ॥ ఇట్లు సదవస్తువును గూర్చి వివరించి ఇక, అసదవస్తువునుగుఱించి తెలుపు చున్నారు—

18. అన్తవన్త ఇమే దేహా నిత్యస్యోక్తాశ్శరీరిణ:।
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత. 18

పదా:- నిత్యస్య = నిత్యుడును, అనాశినం = నాశనము లేనివాడును, అప్రమేయస్య = ప్రత్యక్షాది ప్రమాణములచే తెలిసికొనబడనివాడునగు, శరీరిణ: = దేహియైన ఆత్మయొక్క, ఇమే దేహా: = ఈ శరీరములు, అన్తవన్త: = వినాశము కలవిగా, ఉక్తా: = చెప్పబడినవి, తస్మాత్ = ఆ కారణమువలన, భారత = ఓ అర్జునా! యుధ్యస్వ = యుద్ధము చేయుము.

తా:- ఓ అర్జునా! నిత్యుడును, నాశరహితుడును, అప్రమేయుడునగు దేహి (ఆత్మ) యొక్క ఈ దేహములు నాశవంతములుగా చెప్పబడినవి. (ఆత్మయో శాశ్వతుడు). కాబట్టి (ఆత్మనుగూర్చికాని, దేహమునుగూర్చికాని శోకమును వదలి) నీవు యుద్ధము చేయుము.

వ్యాఖ్య:- "అన్తవన్త ఇమే దేహా" = దేహములు అంతము (నాశము) కలవి. తాను దేహముకాదు దేహి; శరీరము కాదు శరీరి. దేహములు నశించును. కాని దేహియగు ఆత్మ నశించదు. నాశవంతములగు ఇట్టి దేహముల నెన్నటికిని నమ్మరాదు. దానితో తాదాత్మ్యము పొందరాదు. నిత్యుడైన ఆత్మనే నమ్ముకొని, ఆతడే తానని భావించవలెను.

"శరీరిణ:" — అని చెప్పుటవలన, ఆత్మ దూరమునలేదు, శరీరమువలే వ్యాపించి యున్నాడని స్పష్టమగుచున్నది. కావున శరీరభావమువీడి శరీరిభావము గలిగియుండ వలెను.

"తస్మాద్యుధ్యస్వ" - 'ఆత్మ నశించదు కావునను, నీవు దేహముకావు కనుకను ఈ దుఃఖమునువీడి ధైర్యముతో నీ విధ్యుక్తకర్మము నాచరింపుము'ని భావము. జ్ఞానముతో గూడి కర్మ నాచరింపుమని బోధించి అర్జునునకు హితబోధ చేయుచున్నారు.

ప్ర:- దేహములయొక్క స్వభావమేమి?

ఉ:- అది నాశవంతమైనది.

ప్ర:- దేహియగు ఆత్మ యిట్టివాడు?

ఉ:- (1) నిత్యుడు (2) నాశరహితుడు (3) అప్రమేయుడు

ఆ॥ ఆత్మయొక్క స్వరూప స్వభావముల వింశము వివరించి చెప్పెను అ దెవ్వరును చంపలబడుదురు తెలియజేయుచున్నారు—

19. య ఏనం వేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతమ్।
ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే. 19

పదా:- య: = ఎవడు, ఏనమ్ = ఈ (శరీరమందలి) ఆత్మను, హన్తారమ్ = చంపువానిగ, వేత్తి = తెలిసికొనుచున్నాడో, యశ్చ = ఎవడు, ఏనమ్ = దీనిని, హతమ్ = చంపబడినవానిగ, మన్యతే = తలంచునో, తౌ ఉభౌ = ఆ యిద్దరును, న విజానీత: = తెలిసినవారుకారు, అయమ్ = ఈ ఆత్మ, న హన్తి = చంపుటలేదు, న హన్యతే న = చంపబడుటయు లేదు.

తా:- ఎవడీ యాత్మను చంపువానిగ నెఱుగునో లేక ఎవడు చంపబడునానిగ భావించునో, వారిరువురును వాస్తవమెఱిగినవారు కారు. యథార్థముగ ఈ యాత్మ దేనిని చంపుటలేదు, దేనిచేతను చంపబడుట లేదు.

వ్యాఖ్య:- కఠోపనిషత్తునందు ఈ శ్లోకమును పోలిన శ్లోకమే యొకటి గలదు*. (1) ఆత్మ చంపువాడు కాదు అని చెప్పుటవలన కర్మఫలాదులు ఆత్మకు లేవని తెలియు చున్నది. ఆత్మ చేయువాడుకాదు, చేయించువాడుకాదు. కర్మఫలాదులు బుద్ధికేగాని బుద్ధికి సాక్షియగు ఆత్మకుగావు. ఆత్మకు కర్మఫలసంపాదించువాడు వెల్వవాడయని గీత మరపుచున్నది.

(2) ఆత్మ చంపబడువాడు కాదు - అని చెప్పుటవలన శాశ్వతుడని, నిత్యకారుడని స్పష్టపడుచున్నది. కావున సాధకుడు 'తానాత్మస్వరూపుడనియు, మరణంరహితుడనియు, మరణము దేహమువకేయనియు, తాను దేహసాక్షియై, నిత్యనిరంజనుడై వెలుగొందు చుండువాడ'నియు భావన చేయుచుండవలెను.

ప్ర:- ఆత్మ యిట్టివాడు?

ఉ:- అతడు చంపువాడు కాదు, చంపబడువాడు కాదు (అకర్త, అవికార).

---

* య ఏనం వేత్తి హన్తారం యశ్చైనం మన్యతే హతమ్
ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే. (కఠ. ఉ. II-19)

అ॥ ఆత్మ యేం చంపబడదో స్పష్టీకరించుచు అతడు నిర్వికారుడని పలుచు చున్నారు—

20. న జాయతే మ్రియతే వా కదాచి
న్నాయం భూత్వా భవితా వా న భూయః
అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే. 20

పదవిభాగము:- అయమ్ = ఇతడు, కదాచిత్ = ఎప్పుడును, జాయతే = పుట్టుటలేదు, మ్రియతే = చచ్చుటయులేదు, వా = (భవించుట) లేకుండి, భూత్వా = (భవించుట) కలుగువాడుమరల (భవ), [భూత్వా = ఉండి, భూయః = మరల, భవితా వా = (క్రొత్తగా) కలుగువాడుకాడు (భవ),] అయమ్ = ఇతడు, అజః = పుట్టుటలేనివాడు, నిత్యః = మరణములేనివాడు, శాశ్వతః = ఎల్లప్పటినుండువాడు, పురాణః = అనాదియైనవాడు, శరీరే హన్యమానే (సతి) = శరీరము చంపబడినను, న హన్యతే = చంపబడుట లేదు.

తా:- ఈ ఆత్మ ఎప్పుడును పుట్టుట లేదు. చచ్చుట లేదు. భవించుట లేకుండి మరల క్రొత్తగా కలుగువాడు కాదు. (ఉండి మరల లేకుండువాడును కాదు). ఇతడు అజుడు మరణము లేనివాడు; శాశ్వతుడు, పురాతనుడు. శరీరము చంపబడినను ఇతడు చంపబడుటలేదు.

వ్యాఖ్య:- ఈ శ్లోకమును బోలినదియు కఠోపనిషత్తునందు గలదు*. గీత ఉపనిషత్సారమును కేవాక్యముచే విదర్శనము.

శరీరము నశించినను ఆత్మ నశించదని చెప్పుటవలన శరీరముకంటె వేరై ఆత్మ పొడిగా మనకొదవి స్పష్టమగుచున్నది. కావున మనుజుడు నశించు శరీరముతో తాదాత్మ్యముపొందక నశించని ఆత్మయే తానని నిరంతరము భావించుచుండవలెను. దానినే అపరిమితైశ్వర్యము, అనందము కలుగును. నిర్భయత్వము ఆవించును. మరణ భయము పోనూంచలై పోవును.

ప్రశ్న:- ఆత్మయొక్క స్వరూపము చెప్పుడి?

ఉ:- (1) ఆతడు పుట్టుక చావులు లేనివాడు (2) ఎల్లప్పటిను ఉండువాడు (3) స్థిరమైన వాడు (4) శాశ్వతుడు (5) పురాతనుడును (6) శరీరము నశించినను నశించనివాడు.

---

* న జాయతే మ్రియతే వా విపశ్చి
న్నాయం కుతశ్చిన్న బభూవ కశ్చిత్
అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే.

అ॥ ఆత్మ ఒకరిని చంపునా చెందుచుకాదో వివరించుచున్నారు.

21. వేదావినాశినం నిత్యం య ఏనమజమవ్యయమ్
కథం స పురుషః పార్థ కం ఘాతయతి హన్తి కమ్. 21

పదవిభాగము:- పార్థ = ఓ అర్జునుడా!, యః = ఎవడు, ఏనమ్ = ఈ ఆత్మను, అజమ్ = పుట్టుకలేనివానిని, అవ్యయమ్ = క్షీయములేనివానిని, అవినాశినమ్ = నాశరహితుని, నిత్యమ్ = నిత్యునిని, వేద = తెలిసికొనుచున్నాడో, సః పురుషః = ఆ మనుజుడు, కథం = ఎట్లు, కమ్ = ఎవనిని, ఘాతయతి = చంపించును?, కమ్ = ఎవనిని, హన్తి = చంపును?

తా:- ఓ అర్జునా! ఈ ఆత్మ నెవరు అవినాశరహితుడు నిత్యునిగాను, నాశ రహితునిగాను, నిత్యునిగాను ఎఱుంగునో, అట్టి వాడెట్లు ఒకనిని చంపించుండు, తాను చంపగలండు?

వ్యాఖ్య:- ఆత్మ నిత్యుడు కావున అతని నెవరును చంపలేరు, చంపించలేరు కావుము.

అ॥ దేహము అనిత్యములు, దేహియగు ఆత్మ నిత్యుడను విషయమును ఉపమానముద్వారా తెలియజేయుచున్నారు—

22. వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ. 22

పదవిభాగము:- నరః = మనుజుడు, జీర్ణాని = శిథిలమైన (చిరిగిపోయిన), వాసాంసి = వస్త్రములను, విహాయ = విడిచి, అపరాణి = కొత్తవియైన, నవాని (వాసాంసి) = క్రొత్తవస్త్రములను, యథా = ఎవిధముగ, గృహ్ణాతి = గ్రహించుచున్నాడో, తథా = అవిధముగనే, దేహీ = ఆత్మ, జీర్ణాని = శిథిలమైన, శరీరాణి = దేహములను, విహాయ = విడిచి, అన్యాని = కొత్తవియైన, నవాని(శరీరాణి) = క్రొత్తశరీరములను, సంయాతి = పొందుచున్నాడు.

తా:- చిరిగిపోయిన పాతబట్టలను విడిచి మనుజుడు కొత్తవియగు కొత్తబట్టలు వెట్టు ధరించుచున్నాడో, అట్లే దేహియగు ఆత్మయు శిథిలమైన పాతశరీరములను విడిచి కొత్తవియగు క్రొత్తశరీరములను ధరించుచున్నాడు.

వ్యాఖ్య:- గీతయందు ధరించుట కొన్ని చోట్ల ఉపమానముద్వారా దోచి యేయును పోవుదుము. దృష్టాంతముచే పామాన్యనకూడా విషయము తెన్నుగా దోచవచ్చుచుండును. ఇచ్చోట అట్టి ఉపమానమే ఒకటి ప్రయోగింపబడినది.

చాకిరివానికి మురికిబట్టలు వేయునవు దెవరును దుఃఖించుట లేదు. వెళ్ల అకుల శిథిలమైపోవుటందు రాలిపోవునవు దెవరును అపేదనము నొందుటలేదు. ఏలనగిన, క్రొత్త క్రొత్తవి తొడిగి ఎప్పుడుందునను ధైర్యము కలదు. మరణమున్న అంతియేయని భగవాను డిటుల తెలుపుచున్నారు. శిథిలదేహపరిత్యాగమే మరణము. తీవుడు తన పూర్వదేహమును వదలి మాతన శరీరమును గ్రహింపబోవుచున్నాడు. కనుక మరణ మనది దుఃఖింపవలసిన విషయముకాదని శ్రీకృష్ణమూర్తి తెలిపిచ్చుచున్నారు. అయితే జ్ఞానమును పంపాదించి కర్మసంన్యాసయోగమువర్తుకొని, మరల జన్మగావి, మరణముగాని లేకుండ చేసికొనుటయే పరోత్తమమని భగవానుడు మున్ముందు తెలుపుదురు.

'శరీరాణి' అని బహువచనము ప్రయోగింపబడుటచే (జ్ఞానాగ్నిచే కర్మసంచయము దగ్ధము కావింపబడినచో) తీవు డనేక జన్మలు ఎత్తవలసి యుండునని స్పష్టమగుచున్నది.

"తీర్ణాని" అను పదమునకు 'శిథిలమైన ప్రారబ్ధముకల దేహము' అని అర్థము చెప్పవలసియుండును. ఏలనగిన, వార్ధక్యమందే అందఱును మరణించుటలేదు. యౌవన బాల్యములందును గూడ మరణించుచున్నారు. అపుడు వారి దేహములు నవీనములుగ నుండునే కాని శిథిలములుగ నుండవు. 'దేహీ' అని చెప్పబడుటచే మరణము దేహమునకేకాని దేహిడుగు ఆత్మకు కాదని స్పష్టపడుచున్నది. ఉపాధులు మారుచున్నను వానికి పాక్షియగు ఆత్మ కొంతమైనను మారక (అచలోఽయం సనాతనః అనునట్లు) నిత్యంముగ నున్నది. అదియే తీవుని వాస్తవస్వరూపముకాని దేహముకాదు.

॥ ఆత్మను పంచభూతము లెప్పుడు బాధింపలేవని మరువుచున్నాడు—

23. నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః. 23

పదా:- ఏనమ్ = ఈ ఆత్మను, శస్త్రాణి = ఆయుధములు, న ఛిన్దన్తి = ఛేదింపజాలవు, పావకః = అగ్ని, ఏనమ్ = ఈ ఆత్మను, న దహతి = కాల్చజాలదు, అపః = నీరున్ను, ఏనమ్ = ఆత్మను, న క్లేదయన్తి = తడుపజాలరు, మారుతః = గాలి, న శోషయతి = ఎండింపజాలదు.

తా:- ఈ ఆత్మను ఆయుధము చెప్పడును చేదింపజాలవు. అగ్ని దహింపజాలదు, నీరు తడుపజాలదు, గాలి యెండింపజాలదు.

వ్యాఖ్య:- తీవునకు (1) శరీరము (2) మనస్సు (3) ఆత్మ - అను మూడు కలవు. వీనిలో ఒకదానికంటె మఱియొకటి అతిసూక్ష్మముగనుండును. స్థూలపంచ భూతములు (శస్త్రాస్త్రాదులు) స్థూలమగు శరీరమునే బాధింపగలవుగాని సూక్ష్మమగు మనస్సును గాదు. అట్లే అతిసూక్ష్మమగు ఆత్మ వెట్లు ఆయుధాదులు బాధింపగలవు?

వరమార్థదృష్టియందు చూచినచో స్థూల సూక్ష్మ దేహములు రెండును ఆత్మ యందు రజ్జుసర్పమువలె కల్పింపబడినవేయగును. కల్పితవస్తువు, దేని ఆధిష్ఠానము నాశంపైనను బాధింపజాలదు. మృణ్మయపాత్రము ఉష్ణాగ్నిచే తయారుకాదా! ఆత్మయొక్క యిట్టిస్వభావమును మనసును చేయుచుండినచో తీవునకు అవరిమిత ధైర్యము చేకూరగలదు.

॥ ఆత్మయొక్క అట్టి అవినాశత్వమునే తిరిగి ఏతిపాదించుచున్నాడు —

24. అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవ చ
నిత్యస్సర్వగతస్స్థాణురచలోఽయం సనాతనః. 24

పదా:- అయమ్ = ఈ ఆత్మ, అచ్ఛేద్యః = ఛేదింపజాలదు, అదాహ్యః = ఈ ఆత్మ, అదాహ్యః = కాల్చబడజాలదు, (మఱియు) అక్లేద్యః = తడుపబడజాలదు, అశోష్యః మఱియు = ఎండింపబడజాలదున్ను, అయం = ఈ ఆత్మ, నిత్యః = నిత్యుడు, సర్వగతః = అంతటను వ్యాపించియున్నవాడు, స్థాణుః = స్థిరస్వరూపుడు, అచలః = చలనములేనివాడు, సనాతనః = అనాదియైనవాడు.

తా:- ఈ ఆత్మ ఛేదింపబడజాలదు, దహింపబడజాలదు, తడుపబడజాలదు, ఎండింపబడజాలదు. ఇతడు నిత్యుడు, సర్వవ్యాపి, స్థిరస్వభావుడు, నిశ్చలుడు, పురాతనుడు.

వ్యాఖ్య:- పంచభూతములు పాంచభౌతికవస్తువులనే బాధింపలవు. ఆత్మయో పంచభూతాత్మకము కాదు. కావున వాని ప్రభావమేమిటను అతనికి బాధకాదు.

"నిత్యః, సర్వగతః" - అను రెండు పదములచే ఆత్మ కాలమునకు, దేశమునకు అతీతుడని వివరించబడినది. ఎల్లకాలములయందునూ నిత్యుడు; ఎల్లదేశములం దుండువాడు సర్వగతుడు. దేశకాలముల రెండింటియందును వ్యాపించియుండి అన్ని వాని కతీతుడై వర్తించుచున్నాడు. ప్రపంచమంతయు ప్రతిక్షణము కాలమునకు లోబడియున్నది. కాలము గ్రసించని వస్తువుగాని, ప్రదేశములేని వస్తువుగాని ఏదియు కాలగర్భమున విలీనమునై పోవుచున్నవి. ఈ ప్రపంచము కాలమున్నంత వఱకు మ్రింగివేయుచుండి, అట్టికాలమును ఆత్మ ప్రసాదించుచున్నది. కనుకనే దీనినికి 'అంతకాంతకుడు' అని పేరు గలదు. అనగా నిత్యుడు. అట్టి సర్వవ్యాపకమున్న వస్తువే పరమావధిస్థానమని 'ఫుట్టుట చావు' అనునట్టి వెలుగొందించు 'నిత్యసామాన్యరూపమున' వెలుగొందించు వాడు. ఈ నిత్య మెంతవరకు నిజ పాపపుణ్యములను తీవు చెప్పి సాధించుటలేదు? వాడు. ఈ నిత్య మెంతవరకు నిజ పాపపుణ్యములను తీవు చెప్పి సాధించుటలేదు? వర్తించుచున్నాడు. ప్రపంచమంతయు నిత్యమైన వ్యాపించి ఏమియైనను పట్టించుకుండి వాటి సర్వసాక్షియగు పరమాత్మ నిర్వాణ వ్యాపించి ఏమియైనను పట్టించుకుండి వాటి సర్వసాక్షియగు పరమాత్మ నిర్వాణ నిర్వికల్పయందు పాపము వెనకైన వేయుచుండా? కావున నిట్టి నిత్యమైనట్టి మనసునుచేయుచు చిత్తమున కతీతమైనట్టి రాయిండ చూడవలెను.

అత్మ సర్వవ్యాపి యగుటవల్ల నాతడు వేఱొకచోటికి పోవుట వుండదు. అతడు దేనిలోను ఉండివగిదా కదిలి వెళ్ళుటకు? కాబట్టి స్థాణువని యతడు వర్ణింపబడెను. మఱియు నాతనుడని వర్ణింపబడెను. అత్మ నిత్యతత్త్వ విచారణమే వాస్తవము. నిత్యతనుకానట్టి క్షణిక ప్రపంచిక వస్తుభాగమునుగూర్చిన విచారణచే ముక్తి యెన్నటికిని చేకూరదు. కావున అత్మవిచారణారూపమగు సనాతనధర్మమునే జీవుడాశ్రయించవలసియుండును.

ప్ర:- అత్మ యిట్టివాడు?

ఉ:- వేదింపబడనివాడు, దహింపబడనివాడు, తడియబడనివాడు, ఎండింపబడనివాడు, నిత్యుడు, సర్వవ్యాపకుడు, నిశ్చలుడు, సనాతనుడు.

అ॥ ఈ ప్రకారముగ అత్మ శాశ్వతుడని యెఱింగి దుఃఖమును పొరబ్రోలవలెనని వచించుచున్నారు.

25. అవ్యక్తోఽయమచిన్త్యోఽయమవికార్యోఽయముచ్యతే
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి. 25

పదా:- అయమ్ = ఈ అత్మ, అవ్యక్తః = ఇంద్రియములకు గోచరించనివాడు, అయమ్ = ఈ అత్మ, అచిన్త్యః = మనస్సునే చింతింపవలసినవాడు, అయమ్ = ఈ అత్మ, అవికార్యః = వికారమునొందింపబడనివాడు, (ఇతి = అని) ఉచ్యతే = చెప్పబడుచున్నాడు, తస్మాత్ = అందువలన, ఏనమ్ = ఈ అత్మను, ఏవమ్ = ఈప్రకారముగ, విదిత్వా = తెలిసికొని, అనుశోచితుం = దుఃఖింపబడుట, న అర్హసి = తగదు.

తా:- ఈ అత్మ ఇంద్రియములకు గోచరముకానివాడు, మనస్సునే చింతింప శక్యము కానివాడు, వికారములు పొందింపదగనివాడనని చెప్పబడుచున్నాడు. కావున ఈ ప్రకారముగ తెలిసికొని నీవు దుఃఖింపతగవు.

వ్యాఖ్య:- స్థూలపంచభూతాత్మక పదార్థమైనచో అది నేత్రములు కనుపించును. కాని అత్మ అట్టివాడు కాదు. కాబట్టి నేత్రాదుల కగోచరుడు. అట్లే సూక్ష్మపంచభూతాత్మకమైనచో మనస్సునకు గోచరించును. కాని అత్మ అట్టివాడు కాదు. కావున మనస్సున కగోచరుడు. మనస్సు లయించినపుడు శేషించువస్తువే అత్మ. మనస్సును శుద్ధమొనర్చుటద్వారా అద్దానిని అధిష్ఠానమందు లయించజేయుటవలన మిగులువదియే అత్మ. ఈ ప్రకారముగ మహాపండితుడనుచే వర్ణింపబడువస్తువు మనస్సున కెట్లగోచరింపగలదు? కావునే అత్మ అచింత్యుడని యిట వర్ణింపబడెను. మఱియు ప్రపంచములోని ఏమాత్ర దృశ్యవస్తుజాలమ్ము పుట్టుట, పెరుగుట మున్నగు అఱు విధములైన వికారములకు లోనగుచుండును. అత్మ అట్టి దృశ్యవస్తువు కాదు. ద్రష్టమాత్రుడు. దేహకాలాతీతుడు నిర్వికారుడని యిట్లు నిర్ణయించి. మఱియు కార్యము వికారమొందుట ఎన్నటికైనను తన కారణమందు లయించును. అత్మయో కార్యము కాదు. సర్వకారణములకును కారణము కాబట్టి వికారమే అట్ట పొందవినదు.

"తస్మాదేవం విదిత్వైనం నానుశోచితుమర్హసి" – శోకమునకు మనస్సు నిర్వికారమునుగూర్చిన జ్ఞానమే చేరందులదే. తాను కోమలుడు, మనస్సుడు తండ్రి వానితో తీపు దెబ్బలు తాకాల్సినంతలో మెఱపెలుపే దుఃఖమని అశ్రయించును. కాని తాను వాస్తవమున దేహమునని, మనస్సుకాని కాదిడు, నిర్వికారుడు అత్మయే యనియు పట్టుపట్టుకుండా, నిత్యాత్మ యుండా యెంతటి దుఃఖమున కాస్కారమెటులు? కనుకనే శ్రీకృష్ణమూర్తి అర్జునుని బట్టి అత్మజ్ఞాన మొంది దుఃఖహేతుడవు కమ్మని యిట బోధించుచున్నారు.

దీనిని బట్టి యీతాత్పర్యమున్నను మిగులదుఃఖకరమైన సంసారమునందుండి తల్లడిల్లుచుండు తనులకు తద్దుఃఖనివారణోపాయము చెప్పి అత్మజ్ఞానమే (స్వస్వరూపానుభవమే) అని బోధించుటద్వారా స్పష్టమనుచున్నది. కాన అత్మానుభవమే సర్వులును అన్వేషింపవలెను. అత్మజ్ఞానమెటులనే ఈయెంపా నాదాంతరమున వెలుగునిచ్చు దివ్వె.

ప్ర:- అత్మయొక్క లక్షణములు ఇంకను వివరించి చెప్పుడు?

ఉ:- అతడు (1) ఇంద్రియముల కగోచరుడు (2) మనస్సునే రంజింపజేసినవాడు (3) నిర్వికారుడు.

ప్ర:- కాబట్టినారణమున కపాయమేమి?

ఉ:- ఈ ప్రకారముగ అత్మనెఱింగి, అట్టి అత్మానుభూతి కాంక్షించుకు గోకారణమేమును పాతువు.

అ॥ ఇక జీవద్దృష్టమునెరింగి మానిమను అత్మమగూర్చి శోకింపుట తగదని వచింపమనున్నారు—

26. అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసే మృతమ్
తథాపి త్వం మహాబాహో నైనం శోచితుమర్హసి. 26

పదా:- మహాబాహో = గొప్ప బాహువులు కల ఓ అర్జునా!, అథ = ఓహో, ఏనమ్ = ఈ అత్మను, నిత్యజాతమ్ వా = పుట్టినిదనుకొనుచున్నవాడవు గాని, నిత్యమ్ = స్థిరుడని, మృతమ్ = మరణమునొందువానిగాని, మన్యసే = తలంచుచున్నచో, తథాపి = అట్లయిన, ఏవమ్ = కావలెను, శోచితుమ్ = దుఃఖింపుటకు, త్వమ్ = నీవు, న అర్హసి = తగవు.

తా:- ఓ అర్జునా! ఒకవేళ ఈ అత్మ (దేహముతోకాలు) పుట్టుచు చచ్చుచు నుండువాడని తలంచినను, అట్టిదుఃఖమునకు నీవు శోకింపుట తగదు.

---

* అత్మా వా అరే ద్రష్టవ్యో శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యో (బృ - ఉ)

వ్యాఖ్యా:- "మహాబాహో!" - "ఓ అర్జునా! నీవు గొప్ప బాహాబలము (శారీకబలము) కలవాడవు. అది చాలదు. ఆధ్యాత్మికబలముకూడ నుండవలెను. అదిలేనందువలననే నీవు శోకించుచున్నావు. నీ బాహాబలము నీ మానసికవ్యథను పోగొట్టజాలకున్నది. కావున శారీకశక్తి (Physical energy) ని కూడ సంపాదింపుము" అని తెలుపులకు కాబోలు 'మహాబాహో' అను పదము మిన్నోట వాడబడినది.

శ్రీకృష్ణపరమాత్మ అర్జునుని ఊరడించు నిమిత్తము సై(ఆత్మ) స్థితినుండి దిగి వచ్చి సామాన్యజనులతలంపు 'జీవదృష్టి' ని తాత్కాలికముగనైనాసరి ఆ స్థితియందును దుఃఖమున వికాశములేదని వచించుచున్నారు.

'అది'-'ఒకటే' అని తెలిపినందువలన ఇది సిద్ధాంతవక్షముకాదనియు, సామాన్య జనుల దృష్టిననుసరించి చెప్పబడిన విషయమే యనియు స్పష్టమగుచున్నది. ఆత్మ దేహములోపలు పుట్టుచు చచ్చుచు నుండినగూడ శోకమునకు తావులేక యుండ, ఇక వాస్తవముగ పుట్టక, చావక నున్నవు దద్దాని విషయమై వేఱుగ చెప్పవలెనా యని భావము.

27. జాతస్య హి ధ్రువో మృత్యుర్ధ్రువం జన్మ మృతస్య చ
తస్మాదపరిహార్యేర్థే న త్వం శోచితు మర్హసి. 27

టీక:- జాతస్య = పుట్టినవానికి, మృత్యు = చావు, ధ్రువోహి = నిశ్చయముగా!, మృతస్య = చచ్చినవానికి, జన్మ = పుట్టుకయు, ధ్రువం = నిశ్చయము, తస్మాత్ = ఆకారణము వలన, అపరిహార్యే = తప్పింపశక్యముకాని, అర్థే = (ఈ) విషయమందు, త్వమ్ = నీవు, శోచితుమ్ = దుఃఖింపుటకు, న అర్హసి = తగవు.

ఈ (ఒకటే నీవీ దేహాత్మను చావుపుట్టుకలుపంచానినిగి తలంచెదవేని అత్మతో) పుట్టినవానికి చావునిశ్చయము. చచ్చినవానికి పుట్టుక తప్పదు. తప్పనివరియగు ఈ విషయమున నీవిక శోకింపుట యుక్తముకాదు.

వ్యాఖ్యా:- ఇదియు పూర్వ శ్లోకమువలె సామాన్యదృష్టి ననుసరించి చెప్పినదేయగును. యదార్థముగ ఆత్మకు పుట్టుచావులు లేవని చేప్పి.

"అపరిహార్యే"- ఆత్మజ్ఞానము పొందనంతవఱకును ఈ జననమరణములు అవి వార్యములే (తప్పింప శక్యముకానివే) యగును. ఆత్మజ్ఞానము కలిగినపిమ్మట ఇక ఆ పంపరాచక్రపరిభ్రమణము (చావుపుట్టుకలు) ఆగిపోవును. అప్పుడే అవి 'పరిహార్యము' అగును. కావున శ్రీకృష్ణపరమాత్మ జ్ఞానోపదేశమును క్షుణ్ణంచని సామాన్యులమగూర్చియే ఈ శ్లోకమున చెప్పుయుండిరని గ్రహించునది. అట్లుకానిచో 'న త్వాయతే మ్రియతే వా కదాచిత్...' మున్నగు శ్లోకములకు, ఆ పరమసత్యములకు వ్యాఘాతము సంభవించును. ఇకను భగవానుడు సామాన్యజనుదృష్టిని గైకొని అట్టి దృష్టి

యుండే అత్మ శోకింపరానివాడు, ఇక ఆత్మదృష్టియందు మోహము చెందుట చెప్పనలవికాని యని తెలిపినట్లూహించవలెను.

28. అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత
అవ్యక్తనిధనాన్యేవ తత్ర కా పరిదేవనా. 28

టీక:- భారత = ఓ అర్జునా!, భూతాని = ప్రాణులు (ప్రాణం కలిగినవి), అవ్యక్తాదీని = అదియందు (పుట్టుకకు పూర్వము) కంటి కనబడని స్వరూపము గలిగియు, వ్యక్తమధ్యాని = మధ్యమందు(పుట్టినపిదప) అనగలిగిన రూపము గలిగియు, అవ్యక్తనిధనాన్యేవ = మరణంపిదప పిదప (అంతమందు) అనబడని స్వరూపము గలిగియే (ఉన్నవి - అనుచున్నారు). తత్ర = ఆ విషయమున. (ఇక)పరిదేవనా = దుఃఖము, కా = ఏల?

భా:- ఓ అర్జునా! ప్రాణికోట్లన్నియు పుట్టుకకు పూర్వము కనబడకయు పుట్టిన పిదప (దేహములో నూడి) కనబడుచునును, మరణంపిపిదప మరల కనబడకయు నుండుచున్నవి. అట్టివాని విషయమై శోకింపనేల? (మొదట కనబడక, మరల కనబడి, తిరిగి అంతరించిపోవు భ్రాంతిరూపములైన ఈ దేహముల కొఱకై దుఃఖింపవలయుని భావము. శేక, అదియందు ఏ అవ్యక్తరూపమునిలిచియున్నవో, అట్టి అవ్యక్తరూపమునే తిరిగి అంత్యమున ధరించుచుండ ఇక దానికై శోకింపనేల? అదియు చెప్పవచ్చును.)

వ్యాఖ్యా:- ప్రాణులకు పుట్టుకకుపూర్వ పిదేహములలో నుండుటయుకేడు. మరణించిన పిదపయదు లేదు. మధ్యకాలములో మాత్రము కలదు. అదృశ్యములయిండి లేనిదై మధ్యకాలమునమాత్ర మగుపడునది మిథ్యనన్నవేయగునో. అది భ్రాంతి మాత్రమే. స్వప్నజగత్తు నిద్రకువూర్వము లేదు, నిది ఉడిపి పిదప లేదు. మధ్యమాత్రము కలదు. అట్టిది మిథ్యామాత్రమే యెట్లగుచున్నదో అట్లే మధ్యకాలమునమాత్ర మనిపించు ఈ దేహాది దృశ్యపదార్థములుకూడ ఎండమావులవలె అసత్యములు, భ్రాంతిరూపములు నగును. అట్టివానికొఱకై ఇక దిగులేల? అని భగవానుడు ప్రశ్నించుచున్నారు.

ఈ ప్రకారముగ అనేక యుక్తుల్చిద్వారా శ్రీకృష్ణమూర్తి అర్జునుని శోకమును వివి వారించుటకు యుత్నించుచున్నారు — ఇంతవఱకు కాతని దోషంచిదుక్తులు పంక్షేపముగ దిగువ వివరించబడుచున్నవి—

(1) ఆత్మ శాశ్వతము. ఈ అంత్యదుఃఖాదులు ఆత్మవిషయములు కావు వానికొఱకై దుఃఖించవలదు.

---

* యున్నదా యున్న వాస్తవమే అన్నట్లే భాసమాత్రమే
అట్లా మిథ్యా జగత్సృష్టియని వేదాన్తసిద్ధాన్తం. (శ్రీ శంకరాచార్యులు)
వది మొదలు లేదో, చివరయు లేదో, అది మధ్యలో కనిపించును కనబడుచును. కాబట్టి వది నిజము కాదు. ప్రాతీభాసికమిథ్యను వివరించుటకు ఈ ఆక్షేపణయు మధ్యలో వచ్చినది కూర్చుము చేపితము. ప్రాతీభాసికమిథ్యను వివరించుటకు ఈ ఆక్షేపణయు మధ్యలో ఇపుడు కనిపించిను మిథ్యయేయని వేదాంతులు వెలువరించుచున్నది.

(2) ఆత్మ నిత్యకారమైనది. అది చినిగిన వస్త్రములవలె పాతశరీరములను తొలగించివేసి నూతన శరీరములను ధరించుచుండును. కావున ఆ శరీరములకై శోకింప నవసరములేదు.

(3) ఒకవేళ ఆత్మ ఎల్లవేళలు పుట్టుట, చచ్చుట నున్నదని యనుకొనినను చచ్చినది మరల పుట్టును గావున దానికై దుఃఖింపనక్కఱలేదు.

(4) ఈ శరీరములు పుట్టకపూర్వము లేవు. చచ్చినపిదప లేవు. మధ్య మాత్రము కొంతసేపు అగపడుచున్నవి. కావున అవి భ్రాంతిమాత్రములే. అట్టివానికై శోకించుట తగదు.

అ॥ ఈ ప్రకారముగ ఆత్మనుగూర్చిగాని, దేహమునుగూర్చిగాని శోకింప వనిలేదని అనేకవిధములుగ తెల్పి అట్టి అద్భుతమగు ఆత్మస్వరూపమును సాక్షాత్కరించుకొనువారు చాల అరుదని వచించుచున్నారు—

29. ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేన
మాశ్చర్యవద్వదతి తథైవ చాన్యః
ఆశ్చర్యవచ్చైనమన్యశ్శృణోతి
శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్. 29

పదా:- కశ్చిత్ = ఒకానొకడు, ఏనమ్ = ఈ ఆత్మను, ఆశ్చర్యవత్ = ఆశ్చర్యమైనదానివలె, పశ్యతి = చూచుచున్నాడు, తథైవ = అటులనే, అన్యః = మఱియొకడు, ఆశ్చర్యవత్ = ఆశ్చర్యమైనదానివలె, ఏనమ్ = ఈ ఆత్మను, వదతి = చెప్పుచున్నాడు, అన్యః = ఇంకొకడు, ఏనమ్ = ఈ ఆత్మను, ఆశ్చర్యవత్ = ఆశ్చర్యమైనదానివలె, శృణోతి = వినుచున్నాడు, శ్రుత్వా = వినియును, ఏనమ్ = ఈ ఆత్మను, కశ్చిత్ న = (వారిలో) ఎవడును, వేద చ ఏవ = ఎఱుంగుటయే లేదు (పూర్తిగ అనుభూతి పొందుట లేదు).

తా:- ఈ ఆత్మను ఒకానొకడు ఆశ్చర్యమైనదానివలె చూచుచున్నాడు. మఱియొకడు ఆశ్చర్యమైనదానివలె (వివరించుచూ) చెప్పుచున్నాడు. ఆట్లే వేఱొకడు ఆశ్చర్యమైన దానివలె వీనివినుచూ వినుచున్నాడు. అట్లు వినియు, చూచియు, చెప్పుచుగూడ ఒకడును దానిని వట్టిగా తెలిసికొనుటలేదు (పూర్తిగ అనుభవించుటలేదు).

వ్యాఖ్య:- అధ్యాత్మవిద్య మాత్రమట్టిది (Theory)లాంటి వర్ణనమాత్రముకాదు. అది ఆచరణాపూర్వకమైన విజ్ఞానము (Practical Science). దానిని గూర్చిన ప్రతి విషయముకూడ ప్రత్యక్షముగ అనుభూతమొనర్చుకొనినమాత్రమే పూర్ణముగ తెలియును. కాని అట్టి అనుభూతి అందఱులకు లభించుటకు బహుజన్మార్జిత పుణ్యపరిపాకము, చిత్తనైర్మల్యము,

వానివారాహిత్యము అవసరములు. కనుకనే పాదపరిమాణమైనదంతటి దొడ్డగు గంధానికి మాత్రమే బ్రహ్మజ్ఞానమునందు ప్రవేశము కలుగుచున్నది. తక్కినవా రొకవేళ బ్రహ్మజ్ఞానమును, ఆత్మవిచారణను జేపట్టినను పూర్ణపరిణామమును పొందజాలక యుందురు. హృదయగ్రంథి సత్త్వగుణప్రధానమైయున్నచో, రజస్తమస్సులు తొలగి పరిశుద్ధమగుచుండి వచో నిర్మలదర్పణమందు వస్తువు చక్కగ ప్రతిబింబించునట్లును, తుడిచిన గుడ్డయందు రంగు బాగుగ ప్రవేశించునట్లును, మెత్తటి పేండుండి చిత్తము శీఘ్రముగ మైల తెత్తునట్లును, బ్రహ్మసాక్షాత్కారము శీఘ్రముగ లభించుచుండు. ఆ ప్రకారము చిత్తశుద్ధి కలవారు లోకమున అరుదుగ నుండుటవలననే ఆత్మానుభూతి పొందినవారును చాల అరుదుగా నున్నారని భగవానుడు వచించుచున్నాడు.

'కశ్చిద్ధీరః ప్రత్యగాత్మాన మైక్షత్ ఆవృత్త చక్షురమృతత్వమిచ్ఛన్'

ఇంద్రియనిగ్రహముగలిగి, బాహ్యవిషయములనుండి చిత్తమును మరలించి. అంతర్ముఖుడై మోక్షమును గూర్చిన తీవ్రతరాదిలాషతో నూరి దుర్భేద్యమైన ఈ ఒకానొక శిరీరము మాత్రమే ప్రత్యగాత్మను సాక్షాత్కరించుకొనుటకని కఠోపనిషత్తు వచించుచున్నది.

ఆత్మ ఒకానొక దృశ్యవస్తువువలె చూడబడునదికాదు, వినబడునదికాదు. చెప్పబడునది కాదు. అది ఇంద్రియాతీతమైనది. అతిసూక్ష్మమై, హృదయగుహాంతరాళమందు దాగియున్నది. విష్కామకర్మ, భక్తి, వైరాగ్యము, ధ్యానము, అనువిద్యాది సద్గుణములు మొనగు సాధనములద్వారా హృదయమును వినిర్మలమొనర్చుకొని ఆత్మవిచారణద్వారా అట్టిది నమధూతమొనర్చుకొనవలయును. ఇచట 'వేదచైవకశ్చిత్' అనుదానికి 'ఎవరును తెలిసికొనుటలేదు' అని అర్థముకాదు. తెలిసికొనువారు చాల అరుదని మాత్రమే దీనర్థము. ఆత్మ దృశ్యవస్తువులకంటె వస్తువిధముల విలక్షణమైనది కనుక దానిని అందఱును ఆశ్చర్యముగ చూచుచున్నారు.

ఈ శ్లోకమునకు మఱియొక అర్థమునుగూడ చెప్పవచ్చును • ఆత్మనుగూర్చి చూచువాడు, వినువాడు, చెప్పువాడు (ఆత్మానుభవము పొందినవాడు) లోకములో అత్యాశ్చర్యకరమైనవాడు. అట్టివారు మహాదుర్లభులు.

అ॥ ఇంతదనుక ఆత్మనుగూర్చి విచారణచేసి ఇక ఆ విచారణను ఉపసంహరించుచు, ఆత్మ నిత్యుడు కావున ఎవరును ఎవరికొఱకును శోకింప వనిలేదని మరల కల్పకవిధమున వచించుచున్నారు—

• శ్లోకభావము కఠోపనిషత్తునందును తెలుపబడినది—
శ్రవణాయాపి బహుభిర్యో న లభ్యః
శృణ్వన్తోపి బహవో యం న విద్యుః
ఆశ్చర్యో వక్తా కుశలోస్య లబ్ధా
ఆశ్చర్యో జ్ఞాతా కుశలానుశిష్టః. (కఠోపనిషత్—1-2-7)

30. దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత
తస్మాత్సర్వాణి భూతాని న త్వం శోచితుమర్హసి. 30

పదచ్ఛేద:- భారత = ఓ అర్జునా!, సర్వస్య = సమస్త ప్రాణులయొక్కయు, దేహే = దేహమునందు (ఉన్న), అయమ్ దేహీ = ఈ ఆత్మ, నిత్యమ్ = ఎల్లప్పుడును, అవధ్య = సంహరింపనివాడు, తస్మాత్ = అందువలన, సర్వాణి = సమస్తములైన, భూతాని = ప్రాణులను గురించి, త్వమ్ = నీవు, శోచితుమ్ = దుఃఖించుటకు, న అర్హసి = తగవు.

తా:- అర్జునా! సమస్త ప్రాణికోట్లయొక్కయు దేహములందు వసించియున్న ఈ ఆత్మ యెన్నడును చంపబడదు. కావున ఏ ప్రాణినిగూర్చియు నీవు శోకింపదగదు.

వ్యాఖ్య:- దేహము చంపబడినను, దేహములోనున్న ఆత్మ చంపబడదు. 'దేహి' అని చెప్పబడినందువలన, ఆత్మ దేహమునందేయుండి, దేహమునకు సాక్షిగా వెలయుచున్నాడని అర్థము.

'నిత్యం' అని పేర్కొనులువలన శాశ్వతమేదియో యొక కాలమున వర్తించునది కాదనియు, ఎల్లపుడును ఆత్మ అవధ్యుడే అనియు తెలియుచున్నది.

ఈ శ్లోకమునందు 'సర్వ' శబ్దప్రయోగము రెండుసార్లు చేయబడినది - 'సర్వస్య' 'సర్వాణి భూతాని' అని. దీనినిబట్టి సమస్త ప్రాణులయొక్క దేహములందును - ఆ దేహము ఏ జాతికి చెందినను, మనుష్యులకు చెందినను, స్త్రీయైనను, పురుషుడైనను, అంతుడైనను, స్థావరమైనను సరియే - ఆత్మ వసించుచున్నాడనియు, సర్వులయందును సమానముగ వర్తించుచున్నాడనియు స్పష్టమగుచున్నది. సామాన్యజనులు దేహము మరణించునపుడుకాని, రోగగ్రస్తమగునపుడుకాని, బాధపొందునపుడుకాని, తామే మరణించుచున్నామనియు, బాధపొందుచున్నామనియు తలంచి దుఃఖించుచుందురు. అట్టి తలంపులు చాల పొరపాటని భగవాను డీశ్లోకముద్వారా వెల్లడించుచున్నారు. దేహము జాతింపబడినను, మరణించినను దేహములోని ఆత్మయందు తాను వాస్తవముగ ఏ మాత్రము జాతింపబడుటలేదు, మరణించుటలేదు. ఈ సత్యము చరాచర ప్రాణికోట్ల స్థావరజంగమ దేహములన్నిటి యందును వర్తించును. కాబట్టి ఇక శోకమునకు తావే లేదని భగవానుడు స్పష్టపరచుచున్నాడు. దీనినిబట్టి శోకము పోవుటకు ఉపాయము తాము దేహములుకావియు, దేహియగు ఆత్మయే యునియు తలంచుటమాత్రమే యగును. దేహ జాతియే దుఃఖము, ఆత్మజాతియే దుఃఖరాహిత్యము జీవులకు కలుగుచుండును. కావున తాము ఆత్మయనియే విజ్ఞులు నిరంతరము భావనచేయుచుండవలెను.

"భారత" — 'భా' అనగా ప్రకాశము, 'రతః' = అనురక్తికలవాడు — ఓ అర్జునా! నిజమైన ఆత్మజ్ఞానప్రకాశమునందే నీవు సదా నిరతుడవై యుండుము. దేహాభిమాన రూప తమస్సునందు మునుంగకుము అని 'భారత' అను సంబోధనచే అర్జునుకు హెచ్చరింపబడియుండవచ్చును.

ప్ర:- దేహమునొక్కడు, దేహి (ఆత్మ) యొక్కడు వ్యతిరేకములను వివరింపుము?

ఉ:- దేహము వధింపబడును, నశించును. దేహియగు ఆత్మ వధింపబడదు, నశించదు.

ప్ర:- శోకము తొలగుటకు ఉపాయమేమి?

ఉ:- దేహముతో తాదాత్మ్యమును పొందక తాము ఆత్మయే యని భావనచేయుటచే శోకము తొలగిపోవును.

అ॥ ఇంతవరకును పాంఖ్యయోగసహితము ఆత్మయొక్క నిత్యత్వమును బోధించి, ఇక నివ్వరు ఏడుశ్లోకములద్వారా క్షత్రియుధర్మమును నిరూపించుచున్నను నీవు సంతాపము తగదని భగవాను డర్జునునకు బోధించుచున్నారు—

31. స్వధర్మమపి చావేక్ష్య న వికమ్పితు మర్హసి
ధర్మ్యాద్ధి యుద్ధా చ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య న విద్యతే. 31

పదచ్ఛేద:- చ = మఱియు, స్వధర్మమ్ = స్వకీయ (క్షత్రియ) ధర్మమును, అపి = అని, అవేక్ష్య = చూచియైనను, వికమ్పితుమ్ = చలించుటకు, న అర్హసి = తగవు, క్షత్రియస్య = క్షత్రియునకు, ధర్మ్యాత్ = ధర్మయుతమైన, యుద్ధాత్ = యుద్ధమునకంటె, అన్యత్ = మఱియైన, శ్రేయః = మేలు, న విద్యతే హి = లేదుగదా!

తా:- మఱియు ఓ అర్జునా! స్వకీయమగు క్షత్రియ ధర్మమును విచారించినను యుద్ధమునకు వెనుదీయుట నీకు సంమతింపదగదు. ఎందుకనగా, క్షత్రియునకు ధర్మయుద్ధముకంటె శ్రేయస్కరమైనది మఱియొకటి లేదుకదా!

వ్యాఖ్య:- కర్తవ్యనిర్వహణమందు, స్వధర్మాచరణమందు, దివ్యజీవనము నిర్వహించుకాని కార్యములందు శ్రీకృష్ణుని కెంతప్రీతియో ఈ శ్లోకములవలన తెలుసుకొనవచ్చును. శరీరమున్నంతవఱకును ప్రతివారును ఏదియో యొక కార్యమును చేయుచునే యుండవలసి అట్టిచోట స్వధర్మానుకూలమైన కార్యమును నిష్కామముగా నిర్వహించుటవలన ఉత్తమశ్రేయము లభించుటయేకాక చిత్తశుద్ధిద్వారా మోక్షమును సంప్రాప్తింపజేయును. ఇచట 'ధర్మ్యాత్' అని చెప్పబడిన ధర్మయుద్ధమునే క్షత్రియు డాశ్రయింపవలెనని అధర్మయుద్ధమును గూడి స్పష్టపరిచియుండవచ్చును.

32. యదృచ్ఛయా చోపపన్నం స్వర్గద్వారమపావృతమ్
సుఖినః క్షత్రియాః పార్థ లభన్తే యుద్ధమీదృశమ్. 32

పదచ్ఛేద:- పార్థ = ఓ అర్జునా! యదృచ్ఛయా = అంతటగా (కోరకుండ), చ ఉపపన్నమ్ = సంప్రాప్తమైనదియు, అపావృతమ్ = తెఱువబడిన, స్వర్గద్వారమ్ = స్వర్గద్వారమువంటిదియు, ఈదృశమ్ = ఇట్టి

తండ్రిశ్రీ = ఇట్లే, యుద్ధమ్ = యుద్ధమును, (యే) క్షత్రియాః = ఏ క్షత్రియులు, లభన్తే = పొందుచున్నారో, (తే = వారు) సుఖినః = సుఖవంతులు (ధన్యులు).

తా:- ఓ అర్జునా! అనాయత్నముగనే లభించినట్టిదియు, తెఱవబడిన స్వర్గద్వారము వంటిదియు (స్వర్గమును గలుగజేయునదియు) అగు ఇట్టి యుద్ధమును ఏ క్షత్రియులు పొందుదురో వారు నిక్కముగ సుఖవంతులే యగుదురు.

వ్యాఖ్య:- 'పార్థ' – అర్జునుని 'పార్థా' అని సంబోధించుట శ్రీ కృష్ణమూర్తి అర్జునుని తల్లియగు పృథ (కుంతీదేవి) యొక్క జ్ఞాతిదర్శనిర్వ్యపాణమునుగూర్చిన సందేశము వానికి జ్ఞాపకము చేయుచున్నట్లున్నది. యుద్ధమువకు పూర్వము కుంతీదేవి పాస్తినా పురమునుండి శ్రీ కృష్ణునిద్వారా అర్జునున కీ క్రింది సందేశమును బంపెను - "దేని నిమిత్తము క్షత్రియుమాత కుమారుని పంపుచున్నదో అట్టి సందర్భ మిపుడేతెంచినది" *.

బాహ్యయుద్ధము క్షత్రియులకు మాత్రము కలదు. అంతర్యుద్ధము (కామక్రోధాదులతో, రాగద్వేషాదులతో, దివ్యజీవానిలతో పోరు) ప్రతివారికిని కలదు. బాహ్యయుద్ధమును దివ్యస్ఫూర్తికముగ నాచరించుచే స్వర్గము లభించును. అంతర్యుద్ధమున గెలుపొందువారికి మోక్షము సంప్రాప్తించును (మోక్షద్వారమపావృతమ్). నిజముగ క్షత్రియవీరులు యుద్ధమెపుడువచ్చునా యని ఉవ్విళ్ళూరుచుందురు. అట్టి తీవ్రముముక్షువులు మాయతో, అజ్ఞానముతో ఎపుడు యుద్ధముచేతుమా యని కాచుకొనియుందురు. క్షత్రియులకు యుద్ధమందువలె వీరికి అవిద్యతో పోరునల్పులయందు వరమప్రీతి.

33. అథ చేత్త్వమిమం ధర్మ్యం[1] సంగ్రామం న కరిష్యసి
తతస్స్వధర్మం కీర్తిం చ హిత్వా పాపమవాప్స్యసి. 33

పదవిభాగము:- అథ = ఇక, చేత్ = ఏని, త్వమ్ = నీవు, ఇమమ్ = ఈ, ధర్మ్యమ్ = ధర్మయుక్తమైన, సంగ్రామమ్ = యుద్ధమును, న కరిష్యసి చేత్ = చేయకుందువేని, తతః = అందువలన, స్వధర్మమ్ = స్వధర్మమును, కీర్తిం = కీర్తిని, హిత్వా = విడిచి, పాపమ్ = పాపమును, అవాప్స్యసి = పొందగలవు.

తా:- ఇక నీవు ధర్మయుక్తమగు ఈ యుద్ధమును చేయకుందువేని, దానిచే నీవు స్వధర్మమును విడనాడినవాడవై, కీర్తిని పోగొట్టుకొని పాపమును పొందగలవు.

---

* ఎక్కడనక్కడమో వాడ్ల వెళ్ళాడ్తుంటే స్వగతం
యుద్ధం క్షత్రియా మాతే అన్య కాలేఽయమాగతం (మహాభారతము ఉ-137-910)
కుంతీదేవి—ఓ కృష్ణా! కడపటిదైన క్షత్రియుమాత కొమరుని గమనించునదో, అట్టి సందర్భమిపు డేతెంచినది అర్జునునితో నీవు, చిరంతరము యుద్ధమున్నట్టిదగు ధర్మమితోను చెప్పుము.

1. అథచేత్త్వం ధర్మ్యమిమం — పాఠాంతరము.

34. అకీర్తిం చాపి భూతాని కథయిష్యన్తి తేఽవ్యయామ్
సంభావితస్య చాకీర్తి ర్మరణా దతిరిచ్యతే. 34

పదవిభాగము:- అపిచ = మఱియును, భూతాని = ప్రాణులు (జనులు), తే = నీ యొక్క, అవ్యయామ్ = చిరకాలమువఱకు మాయకుండినట్టి, అకీర్తిమ్ = అపకీర్తిని, కథయిష్యన్తి = చెప్పుకొనగలరు, సంభావితస్య = గౌరవింపబడినవానికి, అకీర్తి, = అపకీర్తి, మరణాత్ = చావుకంటెను, అతిరిచ్యతే = అధికమైనదగుచున్నది.

తా:- మఱియు లోకులు నీయొక్క అపకీర్తిని చిరకాలమువఱకు చెప్పుకొనుచుందురు. గౌరవముగ బ్రతికినవానికి అపకీర్తి చావుకంటెను అధికమైనది.

వ్యాఖ్య:- చేయరానివని చేసినవారు, చేయవలసినవని చేయనివారు లోకమున అపకీర్తి వ్యాపించును. చేయవలసిన ధర్మయుద్ధమును చేయనందునే అర్జునుడు అపకీర్తి పాలాయెనని శ్రీ కృష్ణమూర్తి హెచ్చరించుచున్నారు. గౌరవస్థానమున అపకీర్తి మరణము కంటెను బాధాకరమైనది. ఏలయనిన, మరణ మొక్క శరీరమునే బాధించును. అపకీర్తివో తరతరములు బాధించును.

అంతరార్థము:- జీవుడు అత్మస్వరూపుడు. మహోన్నతపీఠమునుండి వచ్చి, అతడు ఇంద్రియ మనోబుద్ధులకు లోబడినచో అపకీర్తిపాలగును. కావున అత్మస్థితిని బడసి, మాయను, ఇంద్రియాదులను జయించి అట్టి అపకీర్తి రాకుండ కాపాడుకొనుట యతని కర్తవ్యము.

35. భయాద్రణాదుపరతం మంస్యన్తే[2] త్వాం మహారథాః
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్. 35

పదవిభాగము:- చ = మఱియు, యేషామ్ = ఎవరో, త్వమ్ = నీవు, బహుమతః భూత్వా = గౌరవింపబడినవాడవై, లాఘవమ్ = చులకనను (అగౌరవమును), యాస్యసి = పొందెదో, (తే = అట్టి), మహారథాః = మహారథులు, త్వామ్ = నిన్ను, రణాత్ = యుద్ధమునుండి, భయాత్ = భయమువలన, ఉపరతమ్ = మానినవానిగా, మంస్యన్తే = తలంతురు.

తా:- మఱియు ఇంతవఱకు ఏ మహారథులయెడ నీవు మన్ననా భావంబులు చూపించితివో, వారెల్లరు నిన్నిపుడు మూలకువలేని భయముచే యుద్ధమునుండి మానిన వానివిగ నిన్ను దలంతురు.

---

2. మన్యన్తే — పాఠాంతరము

36. అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యన్తి తవాహితాః
నిన్దన్తస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్. 36

పదచ్ఛేదము:- తవ = నీ యొక్క, అహితాః = శత్రువులు, తవ = నీ యొక్క, సామర్థ్యమ్ = సామర్థ్యమును, నిన్దన్తః = దూషించుచున్నవారై, బహూన్ = అనేకములయిన, అవాచ్య వాదాంశ్చ = అనరాని మాటలనుగూడ, వదిష్యన్తి = పలుకుదురు, తతః = అంతకంటె, దుఃఖతరమ్ = మిగుల దుఃఖకరమైనది, కిమ్ ను = ఏమి కలదు?

తా:- (ఇంతియేకాక అత్తవి)శత్రువులు నీయొక్క సామర్థ్యమును దూషించుచు చెక్కు దుర్భాషణములనుగూడ పలుకుదురు. దానిని మించిన దుఃఖ మేమి కలదు?

అ॥ ధర్మయుద్ధమువలన ఇహపరలోకములందు గలుగు శ్రేయమును వచించుచున్నారు—

37. హతో వా ప్రాప్స్యసి[1] స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్
తస్మాదుత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృతనిశ్చయః. 37

పదచ్ఛేదము:- కౌన్తేయ = ఓ అర్జునా! హతో వా = (నీవు) చంపబడినవాడవైతివేని, స్వర్గమ్ = స్వర్గమును, ప్రాప్స్యసి = పొందినవు. జిత్వా = జయించితివేని, మహీమ్ = రాజ్యమును, భోక్ష్యసే = అనుభవించగలవు. తస్మాత్ = అందువలన, యుద్ధాయ = యుద్ధముకొఱకు, కృతనిశ్చయః = చేయబడిన నిశ్చయము కలవాడవై, ఉత్తిష్ఠ = లెమ్ము.

తా:- అర్జునా! ఒకవేళ నీవీ ధర్మయుద్ధమందు శత్రువులచే చంపబడినచో స్వర్గమును పొందెదవు. అట్లుకాక నీవే జయించినచో భూలోకరాజ్యము వనమరి పెంతెదవు. ఈ ఉభయమును పొందువిధములు మేలే. కావున లెమ్ము, యుద్ధమునకు సంసిద్ధుడవుకమ్ము.

వ్యాఖ్య:- ఈ శ్లోకము ముముక్షువులకు ప్రాణమువంటిది. ఇదియొక మహా మంత్రము. సాధనసంపత్తి వివేక, వైరాగ్యము, శమదమాదులు కలిగినవుడెట్లి దీనిని పఠించుచుండినచో మహదైర్యము చేకూరుచుండు. ఎంతనిన, ధర్మవ్యవస్థకమైన బాహ్య యుద్ధమున శూరుడు జయించినచో రాజ్యమును, మరణించినచో స్వర్గమును ఎట్లు పొందునో, అట్లే అవిద్య (మాయ)తో పోరుసల్పినవాడు ముక్తిని, ఆత్మానాత్మవివేకయుద్ధమున పాల్గొనువాడు విద్యయు పొందినచో మోక్షమును, మరణము పొందినచో ఉత్తమలోక ప్రాప్తిని పడయుచున్నాడు. కావున కౌన్తేయ! నీవు యుద్ధమునకు నాయత్తమగుమని శ్రేయమే తెలుపుచున్నది. అర్థాత్ములకు పరమార్థమునకే ఒకవేళ మరణమే ముముక్షువునకు మరణము సంభవించినచో అత్తవి జీవన్ముక్తి మరి యేమోక్షమున్నది కనుమరుగయు, ఉత్తమ

[1] ప్రాప్స్యసి - పాఠాంతరము

లోకములందు నిశ్చయముల నెనుకొనిన మరల ధర్మాధర్మముల విశ్లేషణలో పడి యోగులయొక్క కులమునందే జన్మించి తానవిలంబంలో పరిపక్వత కానిపించునని భగవానుడు మున్నందు (6వ అధ్యాయము) చెప్పబడు. కావున ముముక్షువు తన ఆధ్యాత్మిక సాధనము, వ్యక్తిత్వాల తన సిద్ధాంతమును పోషణము నడిపించుకొ కృతనిశ్చయుడుకై ముందునకు సాగిపోవలెను అట్టిని పెలుపు గోముల కంతకును శ్రీకృష్ణమూర్తి పొందిక చేయుచున్నాడు.

"కృతనిశ్చయుడు"- అని చెప్పబడినందువలని ఇట్టి మనుధర్మమిపుడుకు పొద నను ఏమాత్రము వదలరాదను ధృడనిశ్చయము గలిగియుండవలెను అని స్పష్టమగుచున్నది. ధృడమైననిశ్చయము, వల్మరల లేనివాని మాయ శ్రేయము లేదేయును. కావున జాగరూకుడై యుండవలెను.

'తస్మాదుత్తిష్ఠ'*-'లెమ్ము' అని భగవాను డుద్బోధనము కైవ్యమును బోధించు చున్నారు. సంసారవ్యాప్తియున అనేక దుఃఖములండు. కావుటయుములయిందరి ప్రగతి ముఖములకై దేవుడాదించు సాధనాంశమే నెయించిన చాలవా ఓ కృష్ణా! నీ వాక్యములు, ఉత్సాహజనకములుగాను బోలదు ఎంతేని అవసరమునకై యున్నవి.

అ॥ కార్యముల నేనకార మాచరించినచో మనిషారు పాపమునొందదో చెపుచు చున్నారు—

38. సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి. 38

పదచ్ఛేదము:- సుఖదుఃఖే = సుఖదుఃఖములను, లాభాలాభౌ = లాభనష్టములను, జయాజయౌ = జయాపజయములను, సమే కృత్వా = సమానములుగానెంచి, తతః = ఆపిమ్మట, యుద్ధాయ = యుద్ధముకొఱకు, యుజ్యస్వ = సిద్ధపడుము, ఏవమ్ (నేవ) = అట్లు చేసినచో, పాపమ్ = పాపమును, న అవాప్స్యసి = పొందవు.

తా:- సుఖదుఃఖములందును, లాభనష్టములందును, జయాపజయములందును సమ బుద్ధిగలిగి యుద్ధమునకు సంసిద్ధుడవుము. అట్లు చేసినచో నీకు పాపమ పొందకుందువు.

వ్యాఖ్య:- ఈ శ్లోకమున భగవానుడు కర్మరహస్యమును బోధించుచున్నారు. కర్మము చేయుమను ఏవిధమైన పాపమొనరుచుము అంటుబడకుండు విధానమును తెలుపుచున్నారు. అదియే సమభావము (Balance of mind). సుఖదుఃఖాదులందు సమబుద్ధిగలిగి కర్మ

(భగవద్గీత)

* తస్మాత్ = తత్ + మాత్ = ప్రాప్తవాక్యబోధిత.
లెండు, మేలుకొనుడు,మహాత్ముల వాక్యంబు శ్రద్ధమాలింపుడు!

నావరింపవలయును. దానిచే మనుజుడు పాపపుణ్యములేకుండును. సుఖము తొలుస్థించి నవుడు పొంగిపోయి గర్వించక, దుఃఖము కలిగినపుడు క్రుంగిపోయి విచారపడక సమస్థితి కాపాడుకొనవలెను. సమచిత్తమందు ఆత్మ చక్కగా ప్రతిబింబించును. అట్టివాడిక పాపము వెల్లు పొందగలడు? కర్మమార్గము తక్కువనియు, కర్మ బంధహేతువనియు, జ్ఞానకారకమనియు కొందఱు తలంచుదురు. కాని భగవాను డట్లు చెప్పలేదు. సమబుద్ధి గలిగి కర్మ నాచరించినచో ఆ కర్మవలన పాపమెన్నటికిని చేకూరదని గీతాచార్యులు మోషించుచున్నారు. 'కర్మయందు దోషములేదు. కర్మముచేయు విధానమందు గలదు' అని పాఠకులు గుర్తెఱిగి అకర్మమును సమబుద్ధితో వారింపవలెను.

"తతో యుద్ధాయ యుజ్యస్వ"- అని చెప్పులవలన కర్మరంగమున ప్రవేశించుటకు ముందు కర్మమెట్లు చేయువలెనో ఆ పద్ధతి తెలిపికొని యుండవలెనని స్పష్టపరచుచున్నది.

తతః = అటుపిమ్మట, - యుద్ధముచేయుము అని భగవానుడు పలికెను. దేనికి పిమ్మట?సుఖదుఃఖాదులందు సమభావమును అలవాటుచేసికొని అపిమ్మట. అట్టి సమత్వమును ముందుగా సంపాదించుకయే కర్మక్షేత్రమున దిగినచో పతనమొందిపోవును. కర్మయొక్క ఒడిదుడుకులచే చంచలత్వమొందును. మఱియు పాపమును సంపాదించును. కర్మమునకు తోడుగ జ్ఞానము తప్పక ఉండవలెను. అపుడే అది రాణించును. అందువలనే శ్రీకృష్ణపరమాత్మ అర్జునునకు తొలుదొల్తనే జ్ఞానముపదేశించి, ఆపిదప కర్మము బోధించెను.

ప్రశ్న:- కర్మమెట్లు వెసులాచరించవలెను?

ఉత్తరం:- సుఖదుఃఖాదులందు సమబుద్ధిని అలవఱిచుకొనుట.

ప్రశ్న:- కర్మమెట్లు చేయుటచేత పాపములుపొందక మంచిను కలిగియుండును?

ఉత్తరం:- చిత్తమందు సుఖదుఃఖాదులయెడల సమభావమును కుదుర్చుకొని కర్మచేసినచో పాపమంటదు.

అ॥ ఇంతవఱకు సాంఖ్యయోగమునుగూర్చి బోధించి ఇక కర్మయోగము వొకింత చెప్పటకు ప్రారంభించుచున్నారు—

39. ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు
బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి. 39

పదచ్ఛేదం:- పార్థ = ఓ అర్జునా! సాంఖ్యే = అత్మతత్త్వవివేచనయుందు, ఏషా = ఈ ప్రతిపాదించబడిన, బుద్ధి = జ్ఞానము, తే = నీకు, అభిహితా = చెప్పబడినది, యోగే = కర్మయోగమందు, ఇమాం = ఈ, శృణు = వినుము, బుద్ధ్యా = ఎట్టి ఏకాగ్రతతో, యుక్తః = కూడినవాడవై, కర్మబంధం = కర్మబంధమును, యయా = ఎవరిచేత, ప్రహాస్యసి = వదలగలవో, (తామ్ = అట్టి) యోగం = కర్మయోగమును, బుద్ధిం = బుద్ధిపూర్వకముగా, శృణు = వినుము, ఏవం = ఇట్లు, త్వం = నీవు, కర్మభిః = కర్మలచేత, న బధ్యసే = బంధింపబడవు.

తాత్పర్యం:- ఓ అర్జునా! ఇంతవఱకు సాంఖ్యశాస్త్రమున చెప్పబడిన ఆత్మతత్త్వవివేచనము మును తెలిపియుంటిని. ఇక యోగశాస్త్రమందలి కర్మయోగవిషయమైన వివేకమును నీకు తెలువరచుచున్నాను. అర్థమైనచో నీవు కర్మబంధములండి పూర్తిగా విముక్తుడవు కాగలవు. కాబట్టి శ్రద్ధతో వాంఛింపుము.

వ్యాఖ్య:- కర్మచేసినను బంధింపబడక మండవలెనని, ఆ కర్మ యిట్లు చేయువాడో దానిని గూర్చిన వివేక మవసరము. అట్టి వివేకమునే 'బుద్ధి' అని యిట వేర్కొనబడి. అట్టి బుద్ధితోగూడి కర్మనాచరించినచో ఏకర్మ కర్మబంధమున తొలగొట్టబడు. బంధ మును గలుగజేయుకర్మ అత్యంత మోక్షమార్గమున పాపపుణ్యములను పరిమార్చివేయును. కావున భగవానుడు తెలువరచిన అట్టి 'బుద్ధి'ని, అట్టి కర్మయోగరహస్యమును ప్రతివారును పాపగతమొనర్చుకొని బంధవిముక్తులు కావలయును.

అ॥ కర్మయోగముయొక్క మహిమను వర్ణించుచున్నారు—

40. నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్. 40

టీక:- ఇహ = (మోక్షమార్గమును) ఈ కర్మయోగమునందు, అభిక్రమనాశ: = ప్రారంభించి వది విన్నంగుట, న అస్తి = లేదు, ప్రత్యవాయ: = దోషమున్నట్లు (లేక విఘ్నమొకటున్నట్లు). న విద్యతే = లేదు, అస్య ధర్మస్య = కర్మయోగమనెడు ధర్మమునుయొక్క, స్వల్పమపి = శేషమైనను, మహతః = గొప్పదైన, భయాత్ = భయమునుండి, త్రాయతే = రక్షించుచున్నది.

తాత్పర్యం:- ఈ కర్మయోగము ప్రారంభించబడినది విన్నంగొట్టబడి కానేరదు. మార్గ యుగములకు ముందుగా ఏకారణమునేనైను మర్యాద విరిచిపోయినను దోషము లేదు. ఈ కర్మయోగానుష్ఠానమను ధర్మము ఒకింతైనను గొప్పదైన (జననమరణ ప్రవాహ రూపమైన) సంసారభయమునుండి రక్షించుచున్నది.

వ్యాఖ్య:- బుద్ధితో (వివేకముతో) గూడిన ఈ కర్మయోగము అనగా విష్ణ్వాజ్ఞ కర్మయోగమును (వ్యాత్మిక సాధనము) ప్రారంభించిన వ్యక్తికిముందే వెనుకటి జన్మల సత్ఫలమును గలుగజేయును. ఒకవేళ ఏదైన అవాంతరమువలన మర్యాద విరిగి పోయినను దోషములేదు. ఎన్ననుము నేలలో నాటినవిత్తు చిరంజీవికి దానిని తొలచినచో పోయిన సమాత్రమే వలిచము చేతికి వచ్చును. మర్యాద ఎప్పుడైన అలవడినమును మానవేమనో ఆ మొలక ఎండిపోయి వలమునివ్వదు. అట్టిది కాని విష్ణ్వాజ్ఞకర్మయోగము. ఎంతచేసి అంత వలమువంగునేకాని దానివలన దోషమన్నటికి కలుగదు.

"తాయతే మహతో భయాత్"- వివేకముతో నూడిన ఈ కర్మాచరణము, లేక నిష్కామకర్మయోగము ఎంత కావింపబడినను మహాభయమునుండి జీవుని కాపాడునని వచింపబడినది. ప్రపంచములో అన్ని భయములలోను గొప్పభయమేది? మరణ భయము. జననమరణాహీన సంసారభయము. అట్టిది నీ నిష్కామకర్మానుష్ఠానము తొలగించివేయుచున్నది.

చిన్న విత్తులోవ్యయైనను మోకరంలుకొన్నతమహాకార్యమును బీజీభూతమొనర్చునట్లును, చిన్న ఓడయైనను విశాలమహాసముద్రమును దాటించునట్లును ఈ వరమార్థసాధనము ఎంతసాధనమైనను మోహసంసారవిత్తమండి జీవుని కాపాడుచున్నది. కాబట్టి పాఠకు లిది నిలు వించుకోనవసరమేలేదు. భూమ్యుస్థితి మొట్టమొదటి పాండశేక పోయినను తమ పాఠమును విడువకి ఆచరించుచుండవలెను. చిన్న భూజమైనను, చిన్న మంత్రమైనను, ఒక్క వుణ్యకార్యమైనను, దానిని నిత్యము పెట్టుకొని, దానియందు వరిపూర్ణ విశ్వాసముంచి ఆచరించుచుండినచో క్రమముగా సరిలేని సంసారసముద్రతరంగోపాయమై విలసిల్లును. కొంచెము ఎక్కించినను, పద్యానుసారముగ చక్కని సేవించినచో భయం కరమగు కోమమగూడ మాన్పునుగదా!

కర్మయోగమను ధర్మము వ్యర్థమైనను మహాసంసారభయమునుండి జీవుని వరి రక్షించునని భగవాను డీశ్లోకమున నెలవర్చిన విషయము పాఠకలోకమున కెంతయో ఆశ్వాసమును గలుగజేయుచున్నది. ఎలనినిన "ఈ అనంత సంసారసాగరము వెల్లరి గలమా, ఈ మోక్షమార్గమున నెళ్లు దాటులమా, అయ్యో! మేము అన్ని ధర్మముల వారించితిమే, వినుంటమా సాధనచేయుచేమ:- అది ఆ ముసులకే, ఆ ముపీశ్వరులకే తెల్లను, మాబోటి సామాన్యులు అంత తపస్సు నెల్లు చేయుగలరు?" అని యీ ప్రకారముగ చింతించుచుండు జనులకు శ్రీకృష్ణ భగవంతు డొసంగి మోక్షప్రాప్తికి, సంసార భయవినాశమునకు చక్కని వరసాధనమును భగవాను డిచట నొసంగినారు. కావున భయద్యోగములై విశ్వాసముంచి నిష్కామకర్మయోగమును అధ్యాత్మికధర్మము ఎంతైనను ఆచరించి జనులు బంధవిముక్తులగుదురుగాక!

ప్రశ్న:- నిష్కామకర్మమను ధర్మముయొక్క ప్రాశస్త్యమును వివరింపుడు?

ఉత్తరం:- (1) దాని ప్రారంభంలోనే వచ్చే నెమ్మదిలో నాది (2) కొంత ఆచరించి మధ్యలో వదిలిన దోషము లేదు (3) కొద్ది ఆచరించిన నాటి సంసారభయమును తొలగించును.

ప్రశ్న:- సంసారభయమునుండి తప్పుకొనులకు ఉపాయమేది?

ఉత్తరం:- వివేకబుద్ధియుక్తమగు కర్మాచరణము (నిష్కామ కర్మానుష్ఠానము).

అ॥ ఉత్తమ కర్మయోగముయొక్క స్థిరచిత్తమునకును, లోనాసక్తుల చంచలమానసము లకు గం లేదమును తానుచూపుచున్నాడు

41. వ్యవసాయాత్మికా బుద్ధిరేకేహ కురునందన
బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్. 41

టీక:- కురునందన = ఓ అర్జునా!, ఇహ = ఈకర్మయోగములోన్, ఏకా = ఒకటియే, వ్యవసాయాత్మికా = నిశ్చయముతో గూడినట్టి, బుద్ధి = బుద్ధి, ఏకా = ఒక్కటియే, అవ్యవసాయినామ్ = నిశ్చయములేనివారలయొక్క, బుద్ధయః = బుద్ధులు, హి = నిజముగా, బహుశాఖాః = పలువిధములుగ వ్యాపించియున్నవిగాని, అనన్తాశ్చ = అనంతములుగనున్నవిగదా!

తా:- అర్జునా! ఈ కర్మయోగానుష్ఠానమున నిశ్చయముతోగూడిన బుద్ధి ఒక్కటియే. నిశ్చయములేనివారలయొక్క బుద్ధులు పలు విధములుగను, అనంతములుగను నున్నవి.

వ్యాఖ్య:- దైవమందు (అత్మయందు) నిశ్చయము నిలియున్న బుద్ధి ఒక్కటియే అయియున్నది. ఏలనినిన, అది ఆ దైవమును తప్ప అన్యమును కాంక్షించదు. అది శాఖోపశాఖలుగ విస్తరించదు. దైవమును ఇష్టమొండే ఏకాగ్రముగ నుండును. అట్టి నిశ్చయాత్మకమగు బుద్ధిగలవారు వేదము వతకాండమునను, పరలోకవిషయ మైకోమ్మ ముగ నుండును. ఏకాగ్రచిత్తులు ఈశ్వరారాధనము వారి కాంక్షలను తీర్చుచుండును. అట్టి దైవభక్తియు లేనివారు అనేక సాంసారిక విషయములు ఆశించుదురు. భోగైశ్వర్యములకై వెదుకుదురు, వారు ప్రాప్తమే తమ ఇష్టమని భావించి పలుబుద్ధిగలిగియుందురు. ఎట్టివారి బుద్ధి ఏకోన్ముఖము నుండక దొంతరైనవారి బహుశాఖలుగ విస్తరించి, ప్రపంచవిషయములపైపడి వెళ్ళి వెదుకుచు, లోను లగు కాంక్షించుచు అనేక కర్మకాండలలో చిక్కుకొని ఎల్లరితముగ ఏకాగ్రతలేనివై వర్తించును. చివ్వరివిషయములలో సూక్ష్మకోరికలుగలుగు చూచుచుండ్రారా ఏకోన్ముఖములు కాగా క్రిందనున్న కోరికలయందు తప్పకయుండేవేయుదురు. అయితే వేలవేలుగ నున్నవుడు అట్టిశక్తికి గలిగియుండవు. అట్టిచిత్తమునే నిశ్చయాత్మకమని ఏకాగ్రబుద్ధి యందును అభండిశక్తి వరాశిల్లును. ప్రపంచవిషయములు అనేక భిన్నవిషయములయిండి యుండును అభండశక్తి వరాశిల్లును. ప్రపంచవిషయాసక్తులు అనేక భిన్నవిషయములయిండి ప్రపంచించిన మనుష్యులవాఁడ కోరికలు తీర్చుకొనులయుండే యిట్టిశక్తియుక్తి రాదు. అట్టిశక్తి లేనివారి బుద్ధి అనేకశాఖోపశాఖలుగ విస్తరించి, అనేకవిధములుగ వ్యాపించియున్నదని, అవస్థాభేదములున్నవిగదా!

41. వ్యవసాయాత్మిక బుద్ధిరేకేహ కురునందన
బహుశాఖా హ్యనన్తాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్. 41

టీక:- కురునందన = ఓ అర్జునా!, ఇహ = ఈకర్మయోగములోన్, ఏకా = ఒకటియే, వ్యవసాయాత్మికా = నిశ్చయముతో గూడినట్టి, బుద్ధి = బుద్ధి, ఏకా = ఒక్కటియే, అవ్యవసాయినామ్ = నిశ్చయములేనివారలయొక్క, బుద్ధయః = బుద్ధులు, హి = నిజముగా, బహుశాఖాః = పలువిధములుగ వ్యాపించియున్నవిగాని, అనన్తాశ్చ = అనంతములుగనున్నవిగదా!

తా:- అర్జునా! ఈ కర్మయోగానుష్ఠానమున నిశ్చయముతోగూడిన బుద్ధి ఒక్కటియే. నిశ్చయములేనివారలయొక్క బుద్ధులు పలు విధములుగను, అనంతములుగను నున్నవి.

వ్యాఖ్య:- దైవమందు (అత్మయందు) నిశ్చయము నిలియున్న బుద్ధి ఒక్కటియే అయియున్నది. ఏలనినిన, అది ఆ దైవమును తప్ప అన్యమును కాంక్షించదు. అది శాఖోపశాఖలుగ విస్తరించదు. దైవమును ఇష్టమొండే ఏకాగ్రముగ నుండును. అట్టి నిశ్చయాత్మకమగు బుద్ధిగలవారు వేదము వతకాండమునను, పరలోకవిషయ మైకోమ్మ ముగ నుండును. ఏకాగ్రచిత్తులు ఈశ్వరారాధనము వారి కాంక్షలను తీర్చుచుండును. అట్టి దైవభక్తియు లేనివారు అనేక సాంసారిక విషయములు ఆశించుదురు. భోగైశ్వర్యములకై వెదుకుదురు. వారు ప్రాప్తమే తమ ఇష్టమని భావించి పలుబుద్ధిగలిగియుందురు. ఎట్టివారి బుద్ధి ఏకోన్ముఖము నుండక దొంతరైనవారి బహుశాఖలుగ విస్తరించి, ప్రపంచవిషయములపైపడి వెళ్ళి వెదుకుచు, లోను లగు కాంక్షించుచు అనేక కర్మకాండలలో చిక్కుకొని ఎల్లరితముగ ఏకాగ్రతలేనివై వర్తించును. చివ్వరివిషయములలో సూక్ష్మకోరికలుగలుగు చూచుచుండ్రారా ఏకోన్ముఖములు కాగా క్రిందనున్న కోరికలయందు తప్పకయుండేవేయుదురు. అయితే వేలవేలుగ నున్నవుడు అట్టిశక్తికి గలిగియుండవు. అట్టిచిత్తమునే నిశ్చయాత్మకమని ఏకాగ్రబుద్ధి యందును అభండశక్తి వరాశిల్లును. ప్రపంచవిషయాసక్తులు అనేక భిన్నవిషయములయిండి యుండును అభండశక్తి వరాశిల్లును. ప్రపంచవిషయాసక్తులు అనేక భిన్నవిషయములయిండి ప్రపంచించిన మనుష్యులవాఁడ కోరికలు తీర్చుకొనులయుండే యిట్టిశక్తియుక్తి రాదు. అట్టిశక్తి లేనివారి బుద్ధి అనేకశాఖోపశాఖలుగ విస్తరించి, అనేకవిధములుగ వ్యాపించియున్నదని, అవస్థాభేదములున్నవిగదా!

42. యామిమాం పుష్పితాం వాచం ప్రవదన్త్యవిపశ్చితః
వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతివాదినః. 42

43. కామాత్మానం స్వర్గపరా జన్మకర్మఫలప్రదామ్
క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి. 43

44. భోగైశ్వర్యప్రసక్తానాం తయాపహృతచేతసామ్
వ్యవసాయాత్మికా బుద్ధిస్సమాధౌ న విధీయతే. 44

టీక:- పార్థ = ఓ అర్జునా! వేదవాదరతాః = వేదములందు వలయును చెలియలి దాగములందు (అర్థవాదములందు) ప్రీతిగలవారును, నాన్యదస్తీతివాదినః = అందు చెప్పబడిన స్వర్గాదులకంటె అధికమైన ఫలము వేరొకటి లేదని వాదించువారును, కామాత్మానః = కోరికలతో నిండిన మనస్సుగలవారును, స్వర్గపరాః = స్వర్గమునందు దానికి గలవారును (అను), అవివేకినః = అవివేకులు (తత్త్వము తెలియని అల్పబుద్ధులు), జన్మకర్మఫలప్రదామ్ = జన్మ మును, కర్మమును, దాని ఫలమునుకు ఇచ్చునట్టిదియు, భోగైశ్వర్యగతిం ప్రతి = భోగములకు, ఐశ్వర్యములకు సంపాదించుటకు, క్రియావిశేషబహులాం = వివిధకర్మకలాపములతో గూడినదియు, పుష్పితాం = పలుపరములు కాని కేవల పుష్పములవలె చూపులకు మాత్రము రమ్యమైయుండి యుపరియు (అను), వాచం = ఏ యీ, వాచమ్ = వాక్యమును, ప్రవదన్తి = విశేషించి చెప్పుచున్నారో, తయా = దానిచేత, అపహృత = అపహరింపబడిన, చేతసామ్ = మనస్సుగలవారిని, భోగైశ్వర్యప్రసక్తానామ్ = భోగములందు, ఐశ్వర్యములందు మిక్కిలి యాసకలవారు సనువారికి, వ్యవసాయాత్మికాబుద్ధిః = నిశ్చయమైనబుద్ధి (ఏకాగ్ర బుద్ధి), సమాధౌ = దైవ్యానమందు (సమాధిస్థితియందు), న విధీయతే = కలుగనేరదు.

తాత్పర్యం:- ఓ అర్జునా! వేదమునందు వలయునుదెలుపు భాగములం దిష్టముకల వారును, అందుచెప్పబడిన స్వర్గాది వలితములకంటె అధికమైనది వేరొకటియెద్దియు లేదని వాదించువారును, విషయాంచలతో నిండిన చిత్తముకలవారును, స్వర్గాదిలాభమునే అల్పబుద్ధియు, జన్మము, కర్మము, తత్ఫలము నొసంగునదియు, భోగైశ్వర్యసంపాదనకై వివిధకార్యకలాపములతో గూడినదియు, పలుపూర్వమైనదియునగు ఏ వాక్యమును చెప్పుచున్నారో, అట్టివానిచే సమ్మోహింపబడిన చిత్తముకలవారును (అవాక్యమునందిష్ట బుద్ధిగల వ్యామోహమందు పడువారును) భోగైశ్వర్యప్రసక్తులునగు జనులకు దైవ్యానమందు (సమాధి విషయందు) నిశ్చయమైన (ఏకాగ్రమైన) బుద్ధి కలుగనే కలుగదు.

వ్యాఖ్య:- పుష్పితాం వాచమ్ - పలుపదములుకాని వాక్యములు — లోన పలుపు లేనట్టి మోడుగా, బంతి, మల్లెలు పుష్పములవలె శోభనివి. వైకి పొగడుగా నున్నందు లోన ఎత్తువలేవి. మోక్షమునుపలము నివ్వనట్టి కామ్యకర్మాదులంగూర్చిన వాక్యములం దామము.

"ప్రవదన్తి"- 'పదన్తి' అని చెప్పక 'ప్రవదన్తి' అని చెప్పుటచే సాహసములుగు తమ వాక్యములమ వారు అధికముగా పలుకుచుందురని అర్థము. (Empty Vessels make much noise)

"అవిపశ్చితః" — అవివేకులు, అల్పజ్ఞులు — కామ్యకర్మాదులను చేయువారు స్వర్గాది భోగముల పలికించువారు, వెలితలక్కువవారని యిట చెప్పబడినది. అట్టి వారిని తెలివికలవారిలో లెక్కింపుడు అనుట్లలేదు. కావున ఎంతటి మహాపండితుడై నను, వేదవేత్తయైనను, కామ్యబుద్ధిగలిగి, స్వర్గాదిభోగముల పరమైన్ని చెప్పుచున్నచో వారిని దృష్టియం దాతడు పట్టి అవివేకియే యగును. అట్టివారి కనువిప్పు-కొఱకై భగవాడే వాక్యములను చెప్పుచున్నారు. మఱియు స్వర్గాదులనుగూర్చి అటుల భోగములను గూర్చి భగవానుడ చెప్పి యభిప్రాయముకాదో ఈ శ్లోకములందు వెల్లడియగుచున్నది.

"వేదవాదరతాః" — వేదములో వలయును చెలియలి అర్థవాదములు కొన్ని కలవు-'ఈం ప్రకారము చేసినచో ఈం యీవ్యక్తులోగములు కలుగును'- అని. అట్టివాని పట్టుకొని వారు ప్రేలాడుదురు. వేదవేదాంతములలో మోక్షప్రాప్తికై యువదేశించుటకు లోదలెన్నియో కలవు. వాని నన్నింటిని వదలిపేసి, కామ్యకర్మవిధానమునే పట్టుకొని 'ప్రపంచమున ఇది తప్ప మఱియొకటి యేదియు లేనిదే'వని వాదించుదురు. వేదమునందు మూడు విభాగములు కలవు — (1) కర్మకాండ (2) ఉపాసనాకాండ (3) జ్ఞానకాండ అని. ఈ శ్లోకములందు తెలుపబడిన అవివేకులు మొదటి కర్మకాండనే పట్టుకొని, అందును స్వర్గాదివలయములనుగూర్చి చెప్పబడినమాటే ప్రకటించి, తక్కిన రెండింటిని వదలివేయుదురు. వారి వర్ణన పరికాదని గీతాకార్యులు చేరించుచున్నారు.

"కామాత్మానం"- కోరికలే స్వరూపముగ గలవారు, ఎంపిండిందా కోరికల కలవారని అర్థము. దారేషణ, ధనేషణ, పుత్రేషణలలో మూడి కామసాధనమునకు తమ స్వాధీయమున వెలవొసంగువారు. ఆ ప్రకారము ఉండరాదు. స్వాధీయమున దానంతటకు తానేయువశేనేకాని కామాది దుష్ప్రవృత్తులకుగాదు. దైవాత్ములు, కుటుంబాత్ములు, పరమాత్ములు కావలెనేకాని కామాత్ములు, క్రోధాత్ములు కారాదు.

"స్వర్గపరాః"- వారు మోక్షపరులుకాదు. స్వర్గపరులు. అర్థవాదభాగమున స్వర్గమున కాధిక్యత యొసంగలదు. సైగా స్వర్గాది సుఖములంటుగాని స్థిరంకాదని వానికే మోక్షము లభించునని అట చెప్పబడినది. కాబట్టి సామాన్యబుద్ధులో స్వర్గము అధికముగ తోచవచ్చుగాని జ్ఞానులదృష్టియందుగాదు. ఎందుకని స్వర్గమున్న ఒకానొక లోకమే. పుణ్య స్థితి లయములు దానికిన్ని కలవు. అయితే అంతటి దీర్ఘకాలస్థాన ఒకింత వాస్తవముగ మందివచ్చును. దానివలన ప్రయోజనమేమి? అది శాశ్వతమైన ముక్తికాపుగదా! సైగా పుణ్యము క్షీణించినచో మరల క్రిందపడిపోవలసినదే కదా? కావున విషయభోగములలో మునిగి తీవువియందు మగ్నమైపోవుటవలన కాతనివి దూరునిగ తేయువట్టి అవ్యవసాయులంచే మనుజులకు కలుగు వలయుచున్నా

మేదియును లేదు. విజ్ఞులద్దానిని ఆశింపరు; పైగా దానిని బంధకరముగ భావింతురు. భువానుమిహాది ఇచట ఆ స్వర్గాదిప్రభులను త్రివిధముగ విమర్శించి చెండాడిరి. కాబట్టి వైరాగ్యశీలురును, మోక్షకాంక్షులునగు వారెవరును వానిజోలికి పోరాదు.

"అన్యకర్మఫలప్రదామ్"- కామ్యకర్మలు ఒక్కరాహిత్యము నెవ్వలికిని కలుగజేయు భావము. కర్మ, జన్మ - జన్మ, కర్మ అను సంపారచక్రమున అవి జీవుని పడవేయును. కనుకనే భగవానుడు గీతయందు నిష్కామకర్మనే ప్రోత్సహించిరిగాని కామ్యకర్మను గాదు. కాబట్టి జన్మకర్మనామములను దారుణపరితములను గలుగజేయు ఆ కామ్యకర్మలను మనవజాతికి లాభకరంపరాదు.

"క్రియావిశేషబహులాం భోగైశ్వర్యగతిం ప్రతి" - స్వర్గాది భోగములను, ఐశ్వర్యములను లభ్ధిలంచి వానికొరకై అనేక యజ్ఞయాగాదుల నాచరించుమను, కర్మకాండయందు వారు మునిగిపోవుదురు. వారు యత్నించునది శాశ్వత దైవసుఖము కొఱకుగాదు, క్షణిక ప్రాపంచిక సుఖముకొఱకు.

"తయాపహృతచేతసామ్"- కామ్యకర్మవిషయులు చెప్పే తియ్యనిమాటలచే వారి చిత్తము లీప్పటికే మోసపోయినవి. వానినే వారు మోసపోవుచున్నారు. కావున అట్టివారి సహవాసము చేయరాదు. సత్సంగములయొక్క, పాడువుంగినవుల యొక్క, విరాగుల యొక్క సాంగత్యము చేసినచో చిత్తము దైవోన్ముఖముగ ప్రవర్తించును.

"వ్యవసాయాత్మికా బుద్ధిః సమాధౌ న విధీయతే" — అట్టి భోగైశ్వర్యప్రపంచ విషయ కోరికలు నష్టమేమియునిన, అది కలవారికి ధ్యానమందు, దైవచింతనయందు మనస్సు విలీనము పొందదు. చిత్తము బహిర్ముఖముగను, అట్టివారికి సమాధిస్థితి ఎన్నడును సిద్ధించదు. నాలో ఏకముచున్నవాడు దీని మెల్లు మహాపంచలముగా నుండునో వారి చిత్తమున్ను అట్లుండును. దానినే అశాంతి, అశాంతినే దుఃఖవియోగము వారికి కలుగును. కావున మోక్షమునకు అత్యావశ్యకమైనట్టి ధ్యానసిద్ధ చక్కగా జరుగులుకొఱకై చిత్తమును విషయభోగములనై కి పరుగిడనీయకుండ చూడవలయునును.

ప్రశ్న:- భోగైశ్వర్య ప్రాప్తికి వేదము కలుగు ఫలమేమి?

జ:- దానివే దైవకార్యములందు మనస్సు నిలుపదు.

ఆ విషయములు చాలవని త్యజించి అత్యాసులవమును పొందుటగురించి ప్రశ్నించుచున్నాడు—

45. త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్. 45

టీక:- అర్జున = ఓ అర్జునా!, వేదా = వేదములు (వాటి భాగములైన కర్మకాండము), త్రైగుణ్యవిషయా = త్రిగుణాత్మకములగు పదార్థములను తెలుపుట, (తస్మాత్ = అవి), నిస్త్రైగుణ్యో = త్రిగుణములను విడిచినవాడవును (లేక త్రిగుణములవలన గలుగు విషయాసక్తిని విసర్జించినవాడవును), నిర్ద్వంద్వో = సుఖదుఃఖాది ద్వంద్వములు లేనివాడవును, నిత్యసత్త్వస్థో = విశుద్ధసత్త్వము నాశ్రయించినవాడవును, నిర్యోగక్షేమ = యోగక్షేమములు లేనివాడవును, ఆత్మవాన్ = ఆత్మజ్ఞానివియు, భవ = కమ్ము.

తా:- ఓ అర్జునా! వేదములు (అందలి భాగములగు కర్మకాండము) త్రిగుణాత్మకములను (సంసార) విషయములను తెలుపునవిగానున్నవి. నీవు త్రిగుణములను వదలినవాడవును, ద్వంద్వములు లేనివాడవును, నిరంతరము విశుద్ధసత్త్వము నాశ్రయించి వాడవును, యోగక్షేమములుద్దిస్తే లేనివాడవును, ఆత్మజ్ఞానివిమ్ము!

వ్యాఖ్య:- "త్రైగుణ్యవిషయా వేదా"- నై ష్ఠికములందలి సంస్కృతములన్నీ చూచినచో కర్మకాండకు, యజ్ఞయాగాదులకు సంబంధించిన వేదభాగము (పూర్వభాగము) ను గూర్చియే యిటులు ప్రస్తావించబడినదని నిశ్చయించుకొనవచ్చు. వేదములొక్క ఉత్తరభాగము త్రిగుణాతీతమగు పరబ్రహ్మమునుగూర్చియే వర్ణించినది. ధూమ్రవర్ణమంతయు త్రిగుణములతో నూడినది. అది అల్పమైనది. ధూమ్రవర్ణమును అల్పమొలయే త్రిగుణాతీతమైనది. అది సర్వోత్తమమైనది. గుణములకు రోలడియున్న వాటికి ఈ బంధము, ఈ బాధలు, ఈ దుఃఖములు, కష్టములు. గుణములపాలు అయ్యందుండు స్థితగతియున్న జ్ఞానికి వివియేవియు నుండవు. కనుకనే భగవాను డిట్లనుచు గుణాతీతుడును, ఆత్మవంతుడుగ కమ్మని ఆనతిచ్చెను.

"నిత్యసత్త్వస్థో"- ఇచట తెలుపబడిన సత్త్వము త్రిగుణములోని సత్త్వము కాదు. త్రిగుణములను దాటుమనిచెప్పే మరల ఒకానొక గుణము నాశ్రయించుమని ఎవ్వరికిని బోధింపరు. కావున ఇచట 'సత్త్వము' అను విశుద్ధసత్త్వస్థితి లేక ఆత్మస్థితి యని అర్థము చెప్పుకొనుట మంచిది. 'క్షిప్తం సత్త్వమయ్యతే' (ఆత్మజ్ఞానమొక్క ప్రాప్తి కారణము చిత్తము సత్త్వమవలయును) అని శ్రీ మచ్ఛంకరులవారు తెలిపియున్నారు. 'నిత్యసత్త్వస్థో' అని చెప్పబడినందున ఏదియో ఒకానొకకాలమందునాకు నిలకడగు సత్త్వము నాశ్రయించి, ఆత్మస్థితుడై యుండవలెనని భావము.

"నిర్యోగక్షేమ ఆత్మవాన్"- యోగమనగా దేనినన్నను పొందుట, క్షేమమనగా దానిని కాపాడుట - ఈ రెండును లేకుండుటని భావమని తెలిసెను. ఎవనినా ఆత్మయందున్న వానికి ఏమున్న ఎద్దాన్నములు పొందబడినట్లే యుండును గాని ఇక వానికి దేనిని వాంఛించవలెను? ఆత్మవంతుడై (ఆత్మవాన్) యుండుమని భావమాత్ర. 'దివాన్, పిండర్యవాన్, అధికావాన్,. . . .' అని చెప్పక 'ఆత్మవాన్' అని చెప్పబడుట ప్రపంచములోని ఏమున్న ఎద్దాన్నములకంటెను, ఎదిపులకంటెను ఆత్మస్థితియే సర్వోత్తమమైనదని మానితముచున్నది.

ప్ర:- ఏ ప్రకారము వర్తించువారికిగా శ్రీకృష్ణ భక్తులనుకు లోబించెను?

ఉ:- (1) త్రిగుణములను దాటినవారై (2) ద్వంద్వములు లేకుండువారై (3) విరంతరము విశుద్ధసత్త్వమందు (అత్మయందు) స్థితిగల్గియుండువారై. (4) యోగక్షేమములర్పస్సు యుండరాదు (5) అత్మజ్ఞానము వర్తించువారై.

అ॥ అత్మజ్ఞానయొక్క మహిమను వేర్కొనుచున్నారు—

46. యావాన్ అర్థ ఉదపానే సర్వతస్సంప్లుతోదకే
తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః. 46

పదా:- ఉదపానే = చాని మొదలగు చానియందు, యావాన్ = ఎంతటి ప్రయోజనము కలదో, సర్వతస్సంప్లుతోదకే = అంతటను నీటితో నిండియున్న అల్పప్రవాహమునందు, తావాన్ (+ అర్థం) = అంతటి ప్రయోజనము (యదా + తథా) ఎట్టుకలుగుచున్నదో - దానియం దెట్టి భిమిడియున్నదో, సర్వేషు వేదేషు = సమస్త వేదములందును (వేదోక్తములైన సమస్తకర్మములలోను) (యావాన్ అర్థం = ఎంత ప్రయోజనముగలదో) (తావాన్ అర్థం = అంతప్రయోజనము) విజానతః = అత్మస్వరూపవిశేషజ్ఞానముగల, బ్రాహ్మణస్య = బ్రహ్మనిష్ఠునకు, (తదా + భవతి = ఆ ప్రకారమే కలుగుచున్నది - బ్రహ్మానందమునం దిమిడియున్నది.)

తా:- స్నానపానాదుల కుపయుక్తమగు స్వల్పజలముగల చాని మొదలగువాని దుంటెంత ప్రయోజనముకలదో, అంతప్రయోజనము అంతటను నీటితో నిండియున్న మహత్తర అల్పప్రవాహమునం దిమిడియున్న సందమున వేదములందు చెప్పబడిన సమస్త కర్మములందును ఎంత ప్రయోజనము కలదో అంత ప్రయోజనము పరమార్థతత్త్వము నెఱిగిన బ్రహ్మనిష్ఠునకు బ్రహ్మానందమున నిమిడియున్నది.

మఱియొక అర్థము:- స్నానపానాదులవిషయమై అంతటను నీటితో నిండియున్న చెఱువు మొదలగువానియందు మనుజున కెంతటి ప్రయోజనము కలదో అంతటి ప్రయోజనమే సమస్తములైన వేదములందును అనుభవజ్ఞుడైన బ్రహ్మనిష్ఠునకు కలదు.

వ్యాఖ్య:- చిన్న చిన్న లావులందు స్నానపానాదుల కెంత ప్రయోజనములకలదో అంత ప్రయోజనము నిర్మల జలముతో నిండిన తటాకము దంతర్భూతమైయున్నది. అట్లే వేదములందు చెప్పబడిన సమస్తకర్మకాండయొక్క ఫలము, అత్మానుభవముగల బ్రహ్మజ్ఞానియం దంతర్భూతమైయున్నది. కాబట్టి అట్టి బ్రహ్మనిష్ఠుడు వేదములందలి ఆ కామ్యకర్మాదివిధులను చెప్పబడిన అష్టైశ్వర్యము 'శతే వంశాశ్' న్యాయము సమకూరించియు (మాయాధీనుడు యూశై యిమిడియున్న సందమున). ఏమగుపాదమునందు తక్కిన అన్ని ప్రాణులయొక్క పాదములు ఇమిడియున్నట్లును, అత్మసుఖమునందు ఇతరములగు సమస్తసుఖములును ఇమిడియున్నవి. కాబట్టి అత్మానుభవముగల ధన్యి వేదోక్తములగు సర్వాది కామ్యకర్మఫలములకై దేవులాడదు. ఇచట 'తావాన్' అని

చెప్పక 'విజానతః' అని చెప్పడందువలన పైపైజ్ఞానము (Superficial knowledge) చాలదనియు, అనుభవజ్ఞానముండవలెనని స్పష్టపఱచుచున్నది.

ఈ శ్లోకమును రామానుజాచార్యులు మొదలగువారు మఱియొక విధముగా వ్యాఖ్యానించిరి - దప్పికగొనినవానికి మహాతటాకమువలన అలసంతటపోవు ప్రయోజనమువలె, వాలుగు దోసిళ్ళు నీళ్లు మాత్రము చాలును. రోగి అన్ని దినుసులుండి తినుటకేదు. ఏ ఒక్క దినుసైనను చక్కగ నేవించవలయును. ఆకలిలేనివాడు అన్నపానాదులు నన్నింటిని భుజించుటక్కఅలేదు. నిద్దురపోవు మెతుకులు తినవలయును. అట్లే ఏ వేదమంత్రము నకు సమస్త వేదములలోను బ్రహ్మప్రాప్తికి అవసరమైన ఒకటి రెండింటిని మాత్రము అభ్యసించి, అనుభూతమొనర్చుకొనిన చాలును. తక్కిన కామ్యకర్మాదులన్నిటితో మనకిక ప్రయోజనమేమిటియునులేదు. వేదములందు అనేక మంత్రములు. ఉపనిషత్తులు, బ్రహ్మము చెప్పబడినవ్యక్తిని దవర్గోనము సరించి మోక్షదాయమనుచేయుటకు సాధకునకు ఏ ఒక్క మంత్రమో, ఉపాసనమో, ధ్యానమో నిశ్చయముగా నిమ్మనించినచాలును. 'అన్నియు మేము చేయలేదే' యని యెవరును దిగులుపొంద వలదనియే భగవానుడు ఈ శ్లోకాన్ని మొనంగుచున్నారు.

అ॥ ఇక కర్మయోగముయొక్క వర్ధతిని భగవానుడు తెలుపుచున్నారు —

47. కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన
మా కర్మఫలహేతుర్భూర్మా తే సఙ్గోస్త్వకర్మణి. 47

పదా:- తే = నీకు, కర్మణ్యే = కర్మమునందే, అధికారం = అధికారము (అస్తి = కలదు) కదాచన = ఒక్కప్పుడును, ఫలేషు = (నాని) ఫలములందు, (అధికారం = అధికారము) మా = వలదు, కర్మఫలహేతుం = కర్మఫలములకు కారణమైనవాడవు, భూర్మా = కాకము, అకర్మణి = కర్మలుచేయకుండుటయందు, తే = నీకు, సఙ్గ = అక్తి, మా అస్తి = కలుగకుండునుగాక!

తా:- (అర్జునా!) నీకు కర్మమనేయుటయందే అధికారము కలదు. కర్మఫలము లాశించుటయం దేమాత్రము నీ కధికారములేదు. కర్మఫలములకు నీవు కారణభూతు డవుకాకుము. మఱియు కర్మలు మానుటయందును నీకాసక్తి కలుగకుండునుగాక!

వ్యాఖ్య:- అర్జునా! కర్మలుచేయుటయే నీవంతు. ఫలమునుగోరుట కాదు. అది భగవాను డిచట తెలిపెను. అనగా ఫలాభిసంధిరహితముగా, తత్ప్రకారబుద్ధితో, కర్తృత్వరహితముగ కర్మం నాచరింపుమని భావము. 'కదాచన' అని చెప్పడంచేత ఏకాలమందును అట్టి ఫలమును వాంఛింపకుమని భగవాను డానతిచ్చెను. ఫలమునుగోరి చేయు కర్మంచే చిత్తశుద్ధి కలుగదు. చిత్తశుద్ధి కలుగనిచో అత్మజ్ఞాన మబ్బదు. అత్మజ్ఞానములేనిచో మోక్షము లేకపోయెను. కాబట్టి మోక్షాపేక్షి నిష్కామకర్మ అత్యంతావశ్యకమై యున్నది.

"మాతేసఙ్గోస్త్వకర్మణి" - కర్మలయొక్క ఫలమును కోరవందని చెప్పిరిగదా యని అనిలు కర్మలే మానెదవేమో, అట్లొన్నటికిని చేయరాదని భగవానుడు చెప్పుచున్నారు. ఏలనవిన, అది పోమితితనముక్రిందకు వచ్చును. అది తమోగుణము. ఏ కర్మయు చేయక మందుటు గొప్పతనముకాదు. నిద్రలో ఎవరును ఏకర్మయు చేయరు. గోడ ఏకర్మయు చేయదు. వానికి గొప్పతనమేమియు రాదేదు. కావున తమోగుణమున్న మిగు అకర్మణ్యత్వమును దూరముగి పారద్రోలుమని భగవానుడు శాసించుచున్నారు. సోమరుల కీవాక్యమొక గొడ్డలిపెట్టుగ తయారైనది. కొందరు సమాధివిన్న యను పేరిట కేవలము తమన్నునందే కాలము గడుపుచున్నారు. అట్టివారు ఇహపరము లకుగూడ చెడినవారగుదురు. వారు లేని ఏదిమోయొక నత్కార్యమును చేయుటమేలు. కర్మచేయక ఎవరును ఉండలేదు - కావున ఏదిమోయొక కర్మను చేయువలెను. దానినే నిష్కామముగ నాచరింపుడని భగవాను డానతిమ్మచున్నారు. అట్లు చేసినచో అపారమగు మేలు చేకూరుగలదు. గీతయొక్క ప్రధానాశయములలో ఈ అనాసక్తియోగ మొకటి. అకర్మణ్యుడై కదమున చతికిలబడిన అర్జునుని కర్మవీరునిగ తయారుచేసిన బోధ లివియే. కావున ఇట్టి నిష్కామకర్మతత్వమును బాగుగ తెలిసికొని జనులు తమ జీవితములను సింస్కరించుకొనవలసియున్నది.

ప్ర:- మనుజులకు జీవితం దరికారము కాదు ?

ఉ:- కర్మలు చేయుటయందే అధికారము కలదుగాని ఫలము లాశించుటయందు గాదు.

ప్ర:- దేనిని త్యజించవలెను?

ఉ:- కర్మఫలమును, అకర్మణ్యత్వమును (దేనిని చేయకుండుటను) రెండింటిని వదలవలెను.

ప్ర:- కాబట్టి ఏమిచేయాలేదు?

ఉ:- కర్మంను చేయుము ఫలమును వదలవలెను.

48. యోగస్థ: కురు కర్మాణి సఙ్గం త్యక్త్వా ధనంజయ
సిద్ధ్యసిద్ధ్యో: సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే. 48

పదా:- ధనంజయ = ఓ అర్జునా!(అన్న = నీవు) యోగస్థ: = యోగమున్నయుండుండి, కురు = (నీవు, నాది యను) అభిమానమును, అక్తిని, త్యక్త్వా = వదిలి, సిద్ధ్యసిద్ధ్యో: = ఫలము కలిగిను కలిగకపోయినను, సమోభూత్వా = సమముగి నున్నవాడవై, కర్మాణి = కర్మములను, కురు = చేయుము, సమత్వం = (అట్ల) సమబుద్ధియే, యోగ: (ఉ) = యోగమండ్, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా:- ఓ అర్జునా! నీవు యోగమున్నయుండుండి, సంగమును త్యజించి, ఫలించినను, ఫలించకపోయినను సమానముగి నున్నవాడవై కర్మలను చేయుము. అట్ల సమత్వబుద్ధియే యోగమనబడును.

వ్యాఖ్య:- యోగమున్నయుండుండి కర్మలను చేయుమని భగవంతు డాజ్ఞాపించెను. యోగమనగా నేమి? కార్యములయొక్క సిద్ధి, అసిద్ధులందు సమభావము గలిగియుండుటయే యోగమని యిట పేర్కొనబడినది. అయితే అట్టి సిద్ధ్యసిద్ధులు మొక్క నిర్ణయించెదరు? సమత్వబుద్ధిని (Equilibrium of mind) కాపాడుకొనుట ఎట్లు? మనిషుకు రాబి అత్మయందు నిలుకడకలిగినపుడు మాత్రమే అట్టి స్థితి కలుగగలదు. అదియే బ్రాహ్మీ స్థితి. మనస్సు అత్మలయొక్క కలయికయే యోగము. ఈ పరమాత్మయొక్క సంయోగమే యోగము. అట్టి యోగస్థితియందే శాంతిసౌఖ్యములభించి పరిపూర్ణ మానవ జీవితమును యోగమును పేరిటు చెప్పబడెను. కావున యోగమున్నయుండి అనగా అత్మయందు నిలుకడకలిగి దృశ్యములతో సంగము (Attachment) ను త్యజించి ఫలము యొక్క ప్రాప్తాప్రాప్తములందు సమభావముగల్గి కార్యములను చేయుము భగవాను డానతిమ్మచున్నారు.

కార్యములను ప్రారంభించుటకు ముందుగా 'యోగస్థుడు' కావలెను. అనగా యోగమునందుండుటను నేర్చుకొనవలెను. ధైర్యమిచ్చి, అత్మబుద్ధిని బాగుగ అలవరచుకొనవలెను. లేకున్న ఆ కార్యములు అందివచ్చినపుడు పరిపూర్ణము కాక యోగమునందుండుటను అర్థసంయొక్క కర్మలను చేయులువలదు. అనేకులకు లాభాలందు, జయాపజయములందు, సిద్ధ్యసిద్ధులందు చిత్తవికారము (చిత్తచాంచల్యము) కలుగుటచే అశాంతికి లోనగుచున్నారు. చివరిలబ్ధి కర్మాచరణము ప్రారబ్ధము ధైవకారణ, అత్మ చింతన తప్పకుండవలెనియు, అపుడే కర్మ విజ్ఞానము నిష్ఫలము, నిర్లేపముగి నుండించుననియు స్పష్టమొనర్చుచున్నది. కర్మాచరణమునకే ముందుగా కర్మ యోగమునకు ముందు పాంఖ్యయోగము (జ్ఞానము) ఉపదేశించబడెను.

ప్ర:- యోగమనగా నేమి?

ఉ:- సమత్వబుద్ధియే యోగ మనబడును.

ప్ర:- కర్మం నేనెలా మాచరించవలయును?

ఉ:- (1) యోగస్థుడవుండుండి (2) సంగమును (అభిని, అభిమానమును) వది (3) కార్యము సిద్ధించకపోయిన సమభావము గల - కర్మం నాచరించుము

అ॥ కామ్యకర్మములనువీది సమత్వబుద్ధితో నాచరించు కర్మము ఎట్లుండునని దోచించుచున్నారు—

49. దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ
బుద్ధౌ శరణమన్విచ్ఛ కృపణా: ఫలహేతవ:. 49

పదచ్ఛేదము:- ధనంజయ = ఓ అర్జునా!, బుద్ధియోగాత్ = సమత్వబుద్ధితో గూడిన నిష్కామ కర్మముకంటె, కర్మ = ఫలాపేక్షతో గూడిన కామ్యకర్మము, దూరేణ = మిక్కిలి, అవరంహి తమ్ = తక్కువైనదా! (కాబట్టి) బుద్ధౌ = (ఆ) సమత్వ బుద్ధియందు, శరణమ్ = ఆశ్రయమును, అన్విచ్ఛ = అభిలషింపుము, ఏ పాతవ = ఫలమును గోరువారు, కృపణా = అల్పులు (దీనులు).

తా:- ఓ అర్జునా! (నీవు చెప్పిన) సమత్వబుద్ధితో గూడిన నిష్కామకర్మము కంటె ఫలాపేక్షతో గూడిన కామ్యకర్మము చాల తక్కువైనది గదా! కావున సమత్వరూపమైన అట్టి నిష్కామకర్మానుష్ఠానబుద్ధినే నీ వాశ్రయింపుము. ఫలమును గోరువారు అల్పులు (దీనులు).

వ్యాఖ్య:- అర్జునుని సందేహనివృత్తికొరకు 'ధనంజయ' అను పదమినట వరుసగా రెండు శ్లోకములందు ఏయోగింపబడుట గమనింపదగినది. లౌకికధనమునే కాక, జ్ఞానధనమును, యోగధనమును గూడ జయింపుము ఓ అర్జునా! అని మాచించుచున్నది.

గీత యందు మున్ముందు కొన్నిచోట్ల బుద్ధియోగమును పదము జ్ఞానయోగమును అర్థమున నుపయోగింపబడును. ఇచట సమత్వబుద్ధితో గూడిన నిష్కామకర్మయోగమును అర్థమున నివియు నుపయోగింపబడినది. కామ్యకర్మ జననమరణములకు హేతువైనది. నిష్కామకర్మ చిత్తశుద్ధిద్వారా మోక్షమునకు హేతువైనది. కాబట్టి ఈ రెండింటికి సంబంధమే లేదు. కామ్యకర్మ మిక్కిలి అల్పమైనది. దానిని గోరువారు దీనులు, అల్పులు (కృపణా ఏ పాతవ). వారు జననమరణరూపమగు సంసారప్రవాహమున గొట్టుకొనిపోవుదురు. అట్టి దీనత్వమును, కృపణత్వమును ఎవరును ఆశ్రయించరాదని భగవాను డిచట హెచ్చరించుచున్నారు. మానవులపై పుట్టి ఈశ్వరుడిచ్చిన బుద్ధిశక్తులను దుర్వినియోగపఱచి విషయాదులం దానక్తి గలిగి, ఫలాపేక్షతో కర్మలజేయుచు కృపణులై వర్తింపులు అత్యంతశోచనీయము. కావున అట్టి దీనత్వమును పారద్రోలి 'బుద్ధౌ శరణమన్విచ్ఛ' అని భగవాను డెంచిచ్చినట్లు విజ్ఞాను సమత్వబుద్ధియుక్తమగు నిష్కామ కర్మమునే ఆశ్రయింపవలయును. కామ్యకర్మములను త్యజించివేయవలెను. తన బుద్ధిని తానే శరణుపొంది తరింపవలెను. బుద్ధిని సమత్వయుతముగ, నిష్కామభావముతో గూడినదానిగ సొవర్చి అట్టి తన బుద్ధినే ఆశ్రయించినచో అదియే జన్మతరణములకు హేతువుగా నుండని భగవాను డిచట తెలుపుచున్నారు.

ప్ర:- ఏమియోగం చేసు కర్మమిట్లని?

ఉ:- బుద్ధియోగమై యైనది. (నిష్కామకర్మయే బుద్ధియోగమైనది).

ప్ర:- మిమిశాను చేసి శరణుపొందమనెను?

ఉ:- తన బుద్ధిని సమత్వముతోను, నిష్కామభావముతోను గూడినదానిగ జేసికొని అట్టి బుద్ధినే శరణుపొందమనెను.

ప్ర:- ఏలాంటిఫలముతో కర్మలుజేయువా రెట్టివారు?

ఉ:- అతిదీనులు (కృపణులు). వారు సంసారసముద్రమున గొట్టుకొనిపోవుచుందురు.

అ॥ అట్టి సమత్వబుద్ధితో వారించు నిష్కామకర్మమునకు ఫలమును చెప్పుచు దానినే ఆశ్రయించవలసినదిగా తిరిగి బోధించుచున్నారు—

50. బుద్ధియుక్తో జహాతీహ ఉభే సుకృతదుష్కృతే
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగ: కర్మసు కౌశలమ్. 50

పదచ్ఛేదము:- బుద్ధియుక్తః = సమత్వబుద్ధితో గూడినవాడు, ఉభే = రెండునట్టి, సుకృతదుష్కృతే = పుణ్యపాపముల రెండింటిని, ఇహ = ఈ లోకములోనే (ఈ జన్మలోనే), జహాతి = విడుచుచున్నాడు, తస్మాత్ = ఆ కారణమువలన, యోగాయ = సమత్వబుద్ధిరూప నిష్కామకర్మయోగమునకొఱకు, యుజ్యస్వ = సిద్ధపడుము, కర్మసు = కర్మలయందు, కౌశలమ్ = నేర్పు యోగ (ఆ)= యోగము (అని), ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా:- సమత్వబుద్ధి గలవాడు పుణ్యపాపముల రెండింటి ఈ జన్మలోనే తొలగించు కొనుచున్నాడు. కావున అట్టి సమత్వబుద్ధియుక్తమగు నిష్కామకర్మయోగముకొఱకు యత్నింపుము. కర్మలయందలి నేర్పరితనమే యోగమనబడును.

వ్యాఖ్య:- బుద్ధియుక్తుడనగా సమత్వబుద్ధితో గూడి అనాసక్తముగ, నిష్కామముగ కర్మలనాచరించువాడు. అట్టి వానికి పుణ్యముగాని, పాపముగాని అంటదు. ఏలనన ఆసక్తితో, ఫలాపేక్షతో కర్మలను జేయువారికే పుణ్యపాపముల సంబంధముండును. అనాసక్తముగ, ఫలాపేక్షారహితముగ జేయువారికి ఆ పుణ్యపాపముల సంబంధమే మియు నుండదు* వారు బంధవిముక్తులై వెండియుందురు. అటులను మహాపురుషులు వారు నిష్కామబుద్ధితో పుణ్యకార్యములను లోకహితార్థ మాచరించుచునే యుందురు. గీతయందును భగవాను డచటచట పుణ్యకార్యములను ప్రోత్సహించుచున్నారు@.

పాపకర్మలను వదలినట్లే పుణ్యకార్యములను వదలివైచి పుణ్యకార్యములను తొలగవలెను. ఆ పుణ్యకార్యములను అనాసక్తముగ నిష్కామబుద్ధితో చాచరించుట కర్మబంధవిముక్తులగు విదుషులలో పాపముల రెండింటిని విడుచుచున్నాడని చెప్పబడినది. కేవల నిష్కామకర్మాచరణముచే మాత్రము మనుజుడు అత్యుత్కృష్టుడై పరిపూర్ణుడగుచున్నాడని చెప్పుటకు తక్కిన సమయములందు పుణ్యకార్యములను అనాసక్తముగ మహాపురుషులాచరించు

---

* యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబన్ధనః. (3-9)
@ (1) యుష్మాకం శ్రేయ ఏవం జ్ఞానం పుణ్యకర్మసు. (7-28)
(2) యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ (18-5)

చుపేయుండురు. కావున వక్కినివారికంటె తమ చిత్తశుద్ధికొఱకును, ఆత్మజ్ఞానోదయముకొఱకును పుణ్యకార్యములను, దైవకార్యములను ఏవిధ నిష్కామబుద్ధితో ఆచరించుచుండవలెను. ఆత్మోన్నతి కిదియే మార్గము.

"కౌశలమ్" — సమత్వబుద్ధితో నూడి కామ్యకర్మలనుండి మనస్సును తొలగించి కామ సామ్యమే యోగము. ఈ ప్రకారము కర్మలయందు నేర్పరితనమునొసగి దుఃఖములయే యోగమని చెప్పబడుచున్నది. కర్మలనుచేయువు వానియందు తగు ధ్యానము, చింతనమును బొందికి నుండుట సామర్థ్యమే యోగము. అనగా సమత్వ బుద్ధితో గూడి విష్కామముగ, అనాసక్తముగ, కర్మల నాచరింపగల్గు శక్తియే యోగమని బుద్ధ దేవుడనుచున్నాడు.

ప్రశ్న:- యోగమనగా నేమి?

ఉత్తరం:- కర్మలు చేయుచుండుటలో నిర్లిప్తతనే యోగము (అనగా నిర్లిప్తతో అనాసక్తముగ కర్మలు నాచరించుట సామర్థ్యమే యోగము).

51. కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణ:
జన్మబన్ధవినిర్ముక్తా: పదం గచ్ఛన్త్యనామయమ్. 51

పదచ్ఛేద:- బుద్ధియుక్తా: = సమత్వబుద్ధితో నూడిన, మనీషిణ: = వివేకవంతులు, కర్మజమ్ = కర్మములవలన కలిగిన, ఫలమ్ = ఫలమును, త్యక్త్వా = విడిచి, జన్మబన్ధవినిర్ముక్తా: = జన్మమనెడి బంధములనుండి విముక్తులైనవారై, అనామయమ్ = దుఃఖరహితమగు, పదమ్ = స్థానమును, గచ్ఛన్తి = పొందుచున్నారు సుమా!

తా:- సమత్వబుద్ధితో నూడిన వివేకవంతులు కర్మముల వానివలనను వాని ఫలములను త్యజించినవారై జననమరణాదులనెడి బంధములనుండి విముక్తులను పొందినవారై దుఃఖరహితమగు మోక్షపదవిని పొందుచున్నారు.

వ్యాఖ్య:- మనిషి ఎంతటి విద్వాంసుడు, బుద్ధిమంతుడు, ప్రజ్ఞాశాలి అయినవాడు కర్మఫలమును త్యజించుమని యిచట చెప్పబడినది. వీనినిబట్టి కర్మలనాచరించుటకు పూర్వము వివేకము అత్యావశ్యకమని తేలుచున్నది. కర్మము సరియైనదని, సంగమును సాధనములతో నాచరించుటవలన కలుగు సత్ఫలము, విష్కామముగ, నిస్సంగముగ నాచరించుటవలన కలుగు శ్రేయము బాగుగనెఱింగియుండినవాడే (అట్టి విద్వాంసుడే, కర్మరహస్యమును తెలిసికొనినవాడే) కర్మఫలములను త్యజించి ఉత్తమపదమును పొందగలడు. వివేకము కలవాడే మనుజుడు కర్మలను విష్కామముగ, అనాసక్తముగ నాచరింపగలడు. కనుకనే యిచట బుద్ధియుక్తులు, మనీషులు మాత్రమే కర్మఫలత్యాగమొనర్పగలరని చెప్పబడినది.

విష్కామకర్మద్వారా చిత్తము శుద్ధమైనదా, అట్టి నిర్మలచిత్తమున ఆత్మజ్ఞాన మురియుచునే వారు జన్మబంధరహితులగుచున్నారు. వీనినిబట్టి కర్మమార్గము మోక్షమార్గమునకు

తెల్లువకరించుచున్నదో యిచట స్పష్టీకరించబడినది. కర్మమార్గమే మోక్షమార్గమని కొందఱు నిందింపవచ్చును. కాని ఫలాపేక్ష దానిలో నుండుటచే సమాధానమొసంగినది. కర్మలను వలాదిశూన్యరహితముగ, అనాసక్తముగ నాచరించువారు నిర్మల, నిరుపద్రవ, భవబంధరహితమోక్షపదమును తప్పక పొందగలుగుదురని శ్రీకృష్ణార్జున సంవాదము.

"జన్మబన్ధవినిర్ముక్తా:" — ఈ ప్రపంచమున ప్రతివారున్నూ అందు మెచ్చు కొనువాయని విచారించుచున్నారు. అట్టి బంధవిముక్తికి ఫలాపేక్ష లేకుండా నిష్కామకర్మలు ఆచరించుచున్నారు. '౭ దేవులారా! మీరు బంధవిముక్తులై, సనాతనమగు మోక్షపదవిని పొందడంతటిదే కర్మఫలము విష్కామముగ, ఈశ్వరార్పిత బుద్ధితో నాచరింపుడు. దానివలన చిత్తశుద్ధిగలిగి, ఆత్మజ్ఞాన ముదయించి మీరు తప్పక మోక్షపదమును పొందగలరు'ని శ్రీకృష్ణమూర్తి భక్తుల కార్యప్రబోధనము చేయుచున్నారు.

"మనీషిణ:" — ఒకనికి ప్రజ్ఞకలదా, లేదా యని తెలిసికొనుటకు ఉపాయము పాండిత్యప్రకర్షను పరీక్షించుటగాదు. అతని ఆచరణమున విష్కామభావము, అనాసక్తియున్నవా లేవా యని చూచుటయే యుక్తము. కర్మరహస్యమెఱిగి లోకమున అనాసక్తముగ వ్యవహరించువాడే వాస్తవముగ ప్రజ్ఞావంతుడుగాని లౌకికపాండిత్య మురుట రహస్యముకలవాడు కాదు.

"పదం గచ్ఛన్త్యనామయమ్" — ప్రపంచమున అనేక గొప్పపదవులు కలవు. చక్రవర్తి పదవి, దేవేంద్రపదవి మున్నగునవి. కాని అవి యింత గొప్పవైనను ఎంతో ఎత్తైన స్థితులే యుగుము. పుట్టుక, చావు, దుఃఖములనుండి అవి మనలను తప్పింపలేవు. ప్రపంచములో అవ్వి పదవులలకంటె గొప్పదై, దుఃఖములేమిక్కి లవలేశమైనను లేనిదై, బంధరహితమైనట్టి ఒకానొక పదవి కలదు. అదియే అత్మ పదవి. బ్రహ్మపదవి. దానిని పొందుటయే ప్రతిజీవియొక్క లక్ష్యము. అట్లాపదవిని పొందుటకు మార్గమేది? ఫలాపేక్ష లేకుండా ఆ మార్గము నిట మనకుపదేశించిరి. ఎల్లవిధనిరపేక్షతయు, కర్మల నాచరించుచు చిత్త శుద్ధిని, తద్ద్వారా ఆత్మజ్ఞానమును బడయుటయే ఆ మార్గము. కావున ఫలాపేక్ష నణచివేసి తరించుదురుగాక!

ప్రశ్న:- ప్రజ్ఞాశీలుర (బుద్ధిమంతుల) లక్షణమేమి?

ఉత్తరం:- విష్కామకర్మాచరణము.

ప్రశ్న:- అట్టి విష్కామకర్మాచరణమువే వారు దేనిని పొందుదురు.

ఉత్తరం:- జన్మబంధరహితులై వారు పరమపదమను మోక్షపదమును పొందుదురు.

ప్రశ్న:- పరమాత్మపద మెట్టిది?

ఉత్తరం:- (1) జన్మబంధములేనిది (2) పరమపదము (దుఃఖములు) లేనిది

అ॥ అట్టి మోహస్థితిని ఏమని చెప్పుదు పొందగలరో నిరూపించుచున్నారు—

52. యదా తే మోహకలిలం బుద్ధి ర్వ్యతితరిష్యతి
తదా గన్తాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ. 52

పదార్థ:- యదా = ఎప్పుడు, తే = నీయొక్క, బుద్ధిః = బుద్ధి, మోహకలిలమ్ = అజ్ఞాన మనుమాలిన్యమును, వ్యతితరిష్యతి = దాటునదో, తదా = అప్పుడు, శ్రోతవ్యస్య = వినదగిన దానిని, శ్రుతస్య = వినబడినదానిని, నిర్వేదమ్ = విరక్తిని, గన్తాసి = పొందగలవు.

తా:- అర్జునా! నీబుద్ధి యెప్పుడు అజ్ఞానమను మాలిన్యమును దాటివేయునో (తొలగించుకొని పరిశుద్ధమగునో) అప్పుడిక వినవలసినదానిని గూర్చియు, వినినదానిని గూర్చియు, నీవు విరక్తిని గలిగియుందువు.

వ్యాఖ్య:- తీవ్రనిశ్చయము మోహమునుదాటి అవలకు పోవులయేట. ఆ మోహమునకే అజ్ఞానము, మాయ, ప్రకృతి మున్నగుపేర్లు కలవు. తమస్సునకు అవల పరమాత్మ కలడు. 'తమసస్తు పారే' అను వేదవాక్య మీనిత్యమునే బోధించుచున్నది. ప్రకాశ రూపమగు ఆ పరమాత్మను జేరవలెనేని, అడ్డుగానున్న మోహము (తమస్సు)ను దాటవలసియున్నది. విష్కామకర్మాచరణద్వారా, శ్రవణ మనన నిదిధ్యాసనరూప ఆత్మ విచారణద్వారా, అక్కార్యమును సాధించవలెను. ఈ ప్రకారముగ బుద్ధి యెపు డీ అజ్ఞానమాలిన్యమును దాటిపోవునో, అపుడంగం పరమాత్మ సాన్నిధ్యమును జేరునో, అపుడిక ధ్యేయమన్నవుండదు యది రమించుచుండును గావున శ్రవణాదులం దాసక్తి లేకయుండును. అయితే యిది సాధ్యవస్తువును (ఆత్మను) పొందినవారిని గూర్చి చెప్పబడెకాని సాధకుల నుద్దేశించి చెప్పబడి కాదని యెఱుంగవలెను. సాధకులు తాత్కాలిక శ్రవణాదులను తప్పక చేయుట తీరవలెను.

"మోహకలిలమ్"- అని చెప్పినందువలన జనుల హృదయములందు అజ్ఞానము మిరికి నేరియున్నదనియు, దానిని ప్రయత్నపూర్వకముగ విష్కామకర్మాచరణాదుల ద్వారా ఆత్మవిచారణద్వారా తొలగించుకొని ఆత్మసాక్షాత్కారము పొందవలయునని యిట్లు చెప్పబడినది.

53. శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా
సమాధా వచలా బుద్ధి స్తదా యోగ మవాప్స్యసి. 53

పదార్థ:- శ్రుతివిప్రతిపన్నా = నానావిధ శ్రవణాదులంచే కలతజెందియున్న, తే = నీయొక్క బుద్ధిః = బుద్ధి, యదా = ఎప్పుడు, నిశ్చలా = చలింపనిదై, సమాధా = పరమాత్మధ్యానమందు, స్థాస్యతి = నిలిచియుండునో, తదా = అప్పుడు, యోగమ్ = యోగమును (భగవత్సాక్షాత్కారమును), అవాప్స్యసి = పొందగలవు.

తా :- నానావిధములగు శ్రవణాదులంచే కలతజెందియున్న నీ బుద్ధి యెప్పుడు చలింపనిదై పరమాత్మధ్యానమందు స్థిరముగ నిలిచియుండునో, అప్పుడు నీ వాత్మసాక్షాత్కారమును పొందగలవు.

వ్యాఖ్య:- వేదములందు 'ఈ పంచమునకై ఈ కర్మను జేయుము' – అని యీప్రకారముగ చెప్పబడిన అర్థవాదరూపములకై వాక్యము లనేకములను వినుట బుద్ధి ఒకదానియందును స్థిరత్వమునుపొందక కలతజెందియుండును. అట్టి బుద్ధి యెప్పుడు వానిని త్యజించి, తత్త్వవిచారంచే అజ్ఞానమాలిన్యమును దాటి, ఫలాశా పరలోక భోగాదులం దాసక్తిని వదలి, విక్షేపమును పారద్రోలి, పరమాత్మధ్యానమందే స్థిరముగ నెలకొనియుండునో, అప్పుడే మనుజుడు ఆత్మసాక్షాత్కారమును (తమస్సుకై) పొందగలడని యిచట చెప్పబడినది. అట్టి స్థితియే 'యోగ'మని చెప్పబడినది. ఇచట తెలుపబడిన 'యోగ' శబ్దమునకు చిక్కము, ఉపాత్మపరమాత్మాల కలయిక, అని దుర్వ్యాఖ్యలు. బుద్ధి ఆత్మయందు విలీనమగుటే ఈ యోగము. అసలీ రెంటిని విడిగ కలతనొందియున్న బుద్ధి తుల్యతుదకు విచారంచే ధ్యానవిషయములలంటే మాలిన్య, విక్షేప రాహిత్యమున్న ఆత్మయం దెప్పుడు నిశ్చలముగ ధ్యానమున్నదైయుండునో, అప్పుడు తుంగభద్ర నదీసముద్రమునందు కలియునట్లు, ఆత్మయందు విలీనమై పరమశాంతిని, అనందమును పొందును. అప్పుడే యోగము (చిక్యము) సిద్ధించియున్నది – అని బాదామి వీరు తెలిపిరి.

చిత్తము చపలముగానున్నచో ధ్యానమునాది, యోగమునాది పండదనియే యోగులు స్పష్టపఱచినా నిరూపించబడినది. కనుకనే 'నిశ్చలా' 'అచలా' అను రెండు విశేషణములు చేర్చబడినవి. చేయి పణకమున్నచో, కాలు దాల్చలేని మనిషిచో మారి రండనము ఆ దారి మెళ్ళ ప్రవేశించిదో, అట్లే ఏకాగ్రత, నిశ్చలత్వము లేనో బుద్ధి (మనస్సు) ఆత్మయందు ప్రవేశించదు.

కాబట్టి సాధకుడు (1) శ్రవణము ఎంత చేసి మనననిదిధ్యాసనములను మిళ్ళించుటగ జేయువలెను. మఱియు శ్రవణములోనే ఏ భాగ్యవేదుడు, ఏయేదాలను జరుపవలెను. కొద్దిగ పని యెప్పుడో అవసరమవలెను. (2) కాసేపు, గూడ జరుపవలెను. కొద్దిగ పని యెప్పుడో అవసరమవలెను. (2) కాసేపు, ధ్యానవిషయములనుండి, భోగములనుండి చిత్తమును మరల్చి, అంతర్ముఖమొనర్చి ఆత్మయందు స్థాపితము చేయువలెను. చిత్తవేగాని నిలిచియుండవలెను; చపలత్వము వీడి ధ్యేయాకారమంటే నిలిచి యుండవలెను.

మనుజుడు ఆత్మసాక్షాత్కారము పొందుటయే ఎన్ని క్లిష్టకార్యములో అనాది చెప్పబడినది. అత్యనుభూతికి కారణమవుట లేదు. ఎట్లయిన చిత్తము చెదరు

విముఖత్వమును, వికారగతము దొందుగుఱుపు, అపుడే మోహస్థితిని అది బడయుగఱ్ఱును. కనుకనే యదా (ఎప్పుడు), తదా (అప్పుడు) అను రెండువదము లిచట ప్రయోగింప బడినవి.

ప్ర:- తీవ్రవైశ్యరూపమును యోగము మనుజున కెట్లు సిద్ధించును?

ఉ:- బుద్ధి యెపుడు విశ్వంమై, నిర్వికల్పమై, అత్మధ్యానమందు స్థిరముగ నుండునో అపుడ తీవ్రవైశ్యరూపయోగము సిద్ధించును.

అ॥ స్థిరబుద్ధియుతుడగు జీవన్ముక్తునిగూర్చి భగవానుడు పలికిన యీ వాక్యములను విని, అట్టి స్థితప్రజ్ఞుని లక్షణము లేవియో తెలిసికొనవలెనను అభిలాషయించిన అర్జునుడీ క్రిందివిధముగ ప్రశ్నించుచున్నాడు—

అర్జున ఉవాచ:-

54.స్థితప్రజ్ఞస్య కా భాషా సమాధిస్థస్య కేశవ
స్థితధీ: కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్. 54

అర్జున ఉవాచ = అర్జునుడు చెప్పెను—

పదార్థ:- కేశవ = ఓ కృష్ణా!, సమాధిస్థస్య = సమాధియందున్న, స్థితప్రజ్ఞస్య = స్థిరబుద్ధి గలవానియొక్క, భాషా = లక్షణము, కా = ఏది?, స్థితధీ: = స్థిరబుద్ధిగలవాడు, కిమ్ = ఏమి, ప్రభాషేత = పలుకును?, కిమ్ = ఏరీతిగ, ఆసీత = ఉండును, కిమ్ = ఎట్లు, వ్రజేత = సంచరించును?

తా:- అర్జునుడు అడిగెను — ఓ కృష్ణా! సమాధియందున్న స్థితప్రజ్ఞుడగు జీవన్ముక్తునియొక్క లక్షణమేమి? అత డెట్లు మాట్లాడును? ఏరీతిగ నుండును? ఎట్లు సంచరించును?

వ్యాఖ్య:- సమాధినిష్ఠయందుండు యోగియొక్క అనగా ఆత్మజ్ఞానియగు జీవన్ముక్తునియొక్క లక్షణములెవ్వియో తనుసందేహమున అర్జునుడు తెలిసికొన దలంచెను. కొందఱు పండితులు పైకి దాంభికముగ సమాధినిష్ఠయందున్నట్లు నటించుచుందురు. కాపున నిజముగ సమాధినిష్ఠలను కనిపెట్టుటకు మార్గము లోకమునకు కావలసియున్నది. దైవవశాత్తు అర్జునుడే తత్సంబంధముగ ప్రశ్నను అడిగినైనను. ఒక వ్యక్తి ఏదియైన అధ్యాత్మికవిందాలో పడుచున్నాడో, లేదో, అతడు నిజమైన యోగియో లేక మోసగాడో కనిపెట్టుటకు అర్జునుడు తెలిసికొనగోరిన యీమూడు గుర్తులు కానుము — (1) అతని వాక్కు, (2) అతని వివేకము, (3) అతని నడక. ప్రతివానికి వానివాని గుణము వాని ప్రకృతిబట్టి ప్రతిబింబించును. అజ్ఞానియొక్క ప్రతికార్యమందు తమోగుణము, రజోగుణము, అవిచ్ఛిన్నముగ సంచరించును. బ్రహ్మజ్ఞానియొక్క ప్రతి

కార్యవ్యవహారమందు దైవత్వము, శాంతి, విరక్తి తొణికిసలాడుచుండును. కాపున స్థితప్రజ్ఞుడు మహానిదుర్దశయందున్నను లక్షణములు, స్వరూపవ్యవహారములు, దైవంబిట్టి తేటతెల్లమగునని తెలిసికొనినచో, అవిచూచి తక్కినవారున్నూ ఆ మార్గమున నడిచి తరింపవచ్చును ఉద్దేశ్యములో అర్జునుడీ ప్రశ్నను వైచెను.

స్థిత + { ప్రజ్ఞ / ధీ } — అనగా ప్రజ్ఞను, లేక బుద్ధిని అత్మయందు స్థిరముగ నెలకొల్పినవాడని అర్థము. తక్కినవారు ఛిన్నబుద్ధి, ప్రజ్ఞ అత్మయందు (దైవమందు) ఉండక దృశ్యమందు (విషయములందు) గలదని యున్నము. కాపున ప్రజ్ఞయందువాడు స్థితప్రజ్ఞుని లక్షణములు వెలుగు వాని నాచరణయందుండుకొని భవబంధవిముక్తుండై పరమపదమును పొందవలెను. స్థితప్రజ్ఞుని లక్షణములను గూర్చిన యీ భాగము (శ్లో 54 నుండి — 72 వఱకు) సమస్తయందు మహాప్రాముఖ్యత గలదియై యున్నది. కాబట్టియే వ్యాసమహర్షి ప్రతిదినము ఈ భాగమంతయు పారాయణము చేయుచుండెడివారు.

ప్ర:- స్థితప్రజ్ఞుని ఏయే లక్షణములను అర్జునుడు తెలిసికొనగోరెను ?

ఉ:- (1) అతని భాష (2) అతని వివేకము (3) అతని నడక - వీటిని తెలిసికొనగోరెను.

అ॥ అర్జునుని ప్రశ్నకు సమాధానమొసంగుచు శ్రీకృష్ణభగవానుడు 18 శ్లోకముల ద్వారా స్థితప్రజ్ఞుడగు జ్ఞానియొక్క లక్షణములను వివరించుచున్నాడు—

శ్రీ భగవానువాచ:-

55.ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్
ఆత్మన్యేవాత్మనా తుష్ట: స్థితప్రజ్ఞస్తదోచ్యతే. 55

శ్రీభగవానువాచ = శ్రీకృష్ణభగవాను డిట్లు పలికెను—

పదార్థ:- పార్థ = ఓ అర్జునా!, యదా = ఎప్పుడు, మనోగతాన్ = మనస్సులోనున్న, సర్వాన్ = సమస్తములైన, కామాన్ = కోరికలను, ప్రజహాతి = పూర్తిగ పరిత్యజించునో, ఆత్మన్యేవ = ఆత్మయందే, ఆత్మనా = ఆత్మచే (ఆత్మసంబంధియగు మనస్సుచే), తుష్ట: = సంతుష్టుని పొందినవాడై (భవతి = ఉండుచున్నాడో), తదా = అప్పుడు, స్థితప్రజ్ఞ: (ఇతి = స్థితప్రజ్ఞుడని (విశ్వంమైన బుద్ధిగలవాడని), ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా:- శ్రీభగవానుడు ఇట్లు చెప్పెను – ఓ అర్జునా! ఎప్పుడు మనుజుడు తన మనస్సునందున్నట్టి కోరికలన్నిటిని సంపూర్ణముగ పరిత్యజించునో, మఱియు అత్మయందే అత్మచే (నిర్మల చిత్తముతో) పరిపూర్ణతను సంతుష్టిని పొందుచుండునో, అప్పుడాతడు స్థితప్రజ్ఞుడని చెప్పబడును.

వ్యాఖ్య:- అనేకులు తమ గురువులయొద్దకేగి 'అయ్యా! మాకు మోక్షమెప్పుడు లభింపము ? ఈ సంసారదారి మా కెప్పుడు తొలగును ?' అని ప్రశ్నించుచున్నారు. అప్పుడు గురువులు శ్లోకమున భగవానుడు చెప్పిన విమార్గానుసారమే చెప్పుచున్నారు. అనుయొక్క మోక్షప్రాప్తికి నిరోధమైన ముహూర్తము వారివారి చేతులలోనే యున్నది. 'యదా = ఎప్పుడు నీవు పాపము చేయుదువో, తదా = అప్పుడు నీవు మోక్షమును పొందుదువు' అని ముక్తసరిగ వినుట చెప్పబడినది. ఈ శ్లోకమందు తెలుప బడిన యోగ్యత ఏ క్షణమందు లభించునో ఆక్షణమందే యూతనికి ముక్తి కరతలామలకమగును. కావున తన శంకను శాంతి కలుగలేదే, దుఃఖము శమించలేదే యని పెద్దలను, శాస్త్రములను విమర్శించిన లాభములేదు. తాను చేయవలసిన పాపపు నిశ్చయముగా చేయువలెను.

ఆ పాపము మొట్టమొదటి - వ్రజేతి యదా కామాన్ పర్యాన్ —

(1) మొట్టమొదట తనయందున్న కోరికలన్నిటిని సంపూర్ణముగ వదలివేయవలెను. ఇచట 'వ్రజేత్' (విడుచుచున్నాడు) అని చెప్పక, 'వ్రజేత్' అని చెప్పుట వలన కోరికలను విశేషముగ వదలవలెనియు, 'పర్యాన్' అని బహువచనమువలన ఏ ఒక్కటియు మిగులకుండ అన్నికోరికలను విడనాడవలెనియు వ్యవహరించుచున్నది. కామము, అగ్ని, యుగము, రోగము, శత్రువు, రాగము, వైరము, విషము మున్నగు వస్తువులు ఒకింత శేషించియున్నను మహోపద్రవము కలుగును గావ వానిని సంపూర్ణముగ తొలగించివేయువలెనని శాస్త్రములు వక్కాణించుచున్నవి*. అసంపూర్ణముగ అన్ని కోరికలను త్యజించినను, సంపూర్ణముగ కొన్ని కోరికలను వదలినను ఎక్కువ హితము చేకూరదనియు, సంపూర్ణముగ అన్నిటిని త్యజించియుండుటే అతిశ్రేష్ఠమగు మోక్షము చేకూరుననియు తెలుపుటకే భగవాను డీ శ్లోకమున 'వ్రజేత్' 'పర్యాన్' అను రెండుపదములను ప్రయోగించిరి.

కోరికలు మనమ్మనుయొక్క మూలములందు దాగుకొని యుండును. వానిని చూచుటకు అవి లోన తలంచియుండును. కనుకనే 'మనోగతాన్' అని చెప్పబడి నది. దోషముగాని, అందముగాని లభ్యములేదు. మనమ్మనందే కలదు. కాబట్టి మనమ్మను ఆధారాధికారమూలమున ఏకైకమను దివ్యముయొక్క మహోదయమున ఏ యే కోరికలున్నవో వెతికి వానిని ఏరిపారవేయువలెను. అన్నములో రాతిపెట్టలను, పైరులో కలుపుమొక్కలను, ఉద్యానమునందు కంటకములను, కూరలోపల పిడుపులను ఎట్లు ఏరి దూరముగ పారవేయుదుమట్లు, మనమ్మనందలి కోరికలన్నిటిని సంపూర్ణముగ

* కామాన్ దుఃఖాత్మకాన్ శాస్త్రే దుఃఖాన్యాహుర్విపశ్చితః
స్వేచ్ఛాచారే విషాదాం ఽ శేష. వ్యాఖ్యాతు తాంశ్చ.

తొలగించివేయువలెనని భగవాను డిచట తెలుపుచున్నాడు. ఈ కోరికలు అనే బంధం నుండియు జీవుని వెంటాడుచు మనవానినాహంభావమనే పరిమితిలో కారాగారమున చక్కగ రూఢివడి, వేళ్ళతన్నుకొని, వివిధవిధములను గుంజాడుచున్నవి. కాబట్టి వానినారహితముగ, మూలముతో సహా వాని న్నంటిని వెతికి వెదకి దూరముగ పారవేయువలెను. ఒక్కటి శేషించియుండినను ప్రమాదమే. ఎందను, కొండను దాకొని అన్నికోరికలను విడనాడి చివరకు ఏ ఒక్కదానియందో మనస్సును పెట్టుకొని క్రమముగ మరల బంధమునబడి దిగజారిపోవుచున్నారు. అల్పదుఃఖము పర్వతం వచ్చి మీదపడి శేషించినను కొంతకాలమునకు అది మోదాపాదముగ పరిణమించుటకదా! కనుకనే భగవానుడు 'సమస్తకామపరిత్యాగ సంన్యాసస్యాత్మనే' అనుట ఎంతయు చివరాకైన భక్తి త్యాగమున అత్యవిచారణ, వివేక వైరాగ్యాదులు సహోదరభావములని సందర్భము.

(2) ఇక రెండవ పాదము — 'అథ నే మనాయస్వ' - తన అత్యధుండే తాను సంతుష్టుడైయుండుము. ఈ అనందము ఎటులు అలంబము ? అను ప్రశ్నకు జీవుల సమాధాన మెప్పుడును దొరుకుచునే వచ్చినది. అనందమే పరబ్రహ్మము. ప్రత్యక్షముగ కాదు. శబ్దవ్యాప్తి విషయములో లేదు. మాటలోనుగాని మనసులో నిలుచును. చతుర్దశభువనములను అంగుళిమ అంగుళిమ కాదాపెట్ట వెతకిను తప్ప, అనందము లభించునేరదు. అనందము దయలోపలకు వస్తువులలో కాదు. అది తన అత్యధుండే (తనయందే) లభించును. మనస్సునందింగల సంకల్పవికల్పాదిని పెల్లగించి, సహజముగనే, అవుడు స్వతస్సిద్ధముగ వెలయుచున్న ఆత్మానందమును తిలకించుట వేదాంతమందలి శ్రేయము. బ్రహ్మానందము కొత్తగా తయారుచేసి పెట్టకోన వచ్చుటకాదు. ఆ ధ్యానందము స్వతః సహజముగ ఉండినదే గుర్తించుట కాని అనాది అజ్ఞానముచే మరుగువడియున్నది. ఎవ్వరు ఎవరి, వైరాగ్యాదులచే మనస్సులను వెళ్ళ దీయుచున్న ఆ కామాదులను బూడిదను తుడిచివేయుచో లోపలున్న వివాద ఆత్మానందము ప్రసన్నతమసించుచున్నది. పాదని తొలగించినచో స్వర్ణమును తాము దానంతటనుండును. దుమ్మును తుడిచినచో అద్దమువలెనున్న విజ్ఞానఘనమను ఆత్మానందము ప్రకాశించును. పాత్ర దోషములు, వానివలు, కోరికలు సంపూర్ణముగ తొలుపబడ్డచో ధర్మమూర్తియైన స్వయంప్రకాశవిలాసమాత్ర బయల్పడును. కనుకనే ఈ శ్లోకమున ప్రతిపాదించిన పద్ధ కామనారాహిత్యమును పొందినచో, రెండవపాదమున 'అనాయస్వ' అనగా అత్మానందము అను పాద్యమును భగవానుడు పలికెను. పాదమేనాడో పాద్యము లభించిన భావము.

ఈ ప్రకారముగ కోరికలన్నిటి శూన్యము విడనాడి, నిరంతము అత్మధుండే సంతుష్టుని రూపుడాడు స్థితప్రజ్ఞుడు, జీవన్ముక్తుడు, స్థిర అని చెప్పబడినది. ఈ గుర్తులే ఒకటి సూక్ష్మస్థితిని రూపిరి కొనితి రూపు తెలిపకొనవచ్చును. తమ్ముశ్చిని ముఖమున నదా తప్పి, అనందము తాండవించుచుండును. కోరికలుగలవాని ముఖమున

దినులు, దుఃఖము పట్టి ప్రేరేపించును. స్థితప్రజ్ఞత కై పొందవలసిన పదార్థ మేదియు లేదుకనుక తన స్వాధీనమందే బ్రహ్మానందామృతసాగరమున ఓలలాడుచుండును. ఇదియే అతనికి గుణము.

ప్ర:- స్థితప్రజ్ఞని లక్షణము లెవ్వి?

ఉ:- (1) మనస్సునందలి కోరికలన్నిటి సంపూర్ణముగ విడనాడుట (2) నిరంతరము ఆత్మయందే సంతుష్టచిత్తుడగుట.

ప్ర:- ప్రపంచమున పూర్ణానంద మెవరు అనుభవిస్తారు ?

ఉ:- ఈ ఆత్మయందే.

56. దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహాః
వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే. 56

పదా:- దుఃఖేషు = దుఃఖములందు, అనుద్విగ్నమనాః = క్షోభములొందని మనస్సుగల వాడును, సుఖేషు = సుఖములందు, విగతస్పృహాః = అపేక్ష లేనివాడును, వీతరాగభయక్రోధః = అనురాగము, భయము, కోపము తొలగినవాడును (అగు), మునిః = (అట్టి) మననశీలుడు, స్థితధీః (ఇతి) = స్థితప్రజ్ఞుడని, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా:- దుఃఖములందు కలతలొందని మనస్సుగలవాడును, సుఖములందు అపేక్ష లేని వాడును, అనురాగము, భయము, కోపము తొలగినవాడు నగు (అట్టి) మననశీలుడు స్థితప్రజ్ఞుడని చెప్పబడును.

వ్యాఖ్య:- స్థితప్రజ్ఞని మొదటిపై లక్షణము ఈసు లేర్పఱుపబడుచున్నవి. ప్రజ్ఞను బట్టియే ఆత్మయందు స్థిరముగ నెలకొల్పువారు స్థితప్రజ్ఞులవలయును. సామాన్యులట్టి ప్రజ్ఞ ప్రపంచమునందు, దేహాది దృశ్యమునందు తగులుకొని దైవమందు విలసిల్లజేయజాలరు. కావున వారు స్థితప్రజ్ఞులకారు. ఇచ్చోట స్థితప్రజ్ఞతకు మూడు లక్షణములు చెప్పబడినవి.

అవి యేవనిన—

(1) దుఃఖములం దాతని మనస్సు ఎవరికైన క్షోభయు పొందదు. కలతనొందదు. మనుష్యులకు సైనను మోర్యులకు, మనుష్యులను ప్రేమించువానికి గలుగు వర్ణింపరాని ఉద్వేగము, మనస్సునందు చేష్ట, మనస్సునకు తంటలనుండవిడుట, మోహర్యములు మరు మఱియాదులు అత్మజ్ఞునకుండవు. అతడు మనస్సునకు పాఱిగా నుండును. పాఱివి పాక్షికత్వమును పెచ్చుపెరివి చూపించును. కావున దుఃఖములం దాతడు ఏ క్షోభయులేక యుండును. పర్వతమును బాణములు వేధించజాలవట్లును.

సముద్రతరంగములు తీరస్థపర్వతమును కదలించివేయజాలవట్లును, తామరయాకుమొక్క దారములు మదపుటేనుగును బంధించజాలవట్లును, దుఃఖాదులు ధీరుని వేధించజాలవని శ్రీమన్నిమహేంద్రులు పూర్వము శ్రీరామచంద్రునకు బోధించియుండిరి.

(2) అట్లే సుఖములు సంప్రాప్తించినపుడు ఉబ్బిపోవుటయు ధ్యానికుండదు. దుఃఖము వలె సుఖమున్ను ఒకానొక మనోవికారమే అయియున్నది. కావున మనస్సును దాని ఆత్మనుచేరి స్థితప్రజ్ఞుని ఆ మనోవికారమేమియు చేయజాలదు. మఱియు అవంతిదాస్థానందసముద్రమే తనరూపముగ గలిగియున్న ధ్యాని, అందలి ఒకానొక అణుకైనై, సైగ ప్రతిబింబితరూపమైనట్టి ప్రపంచసుఖము నెన్నడైన వాంఛించునా? మేరుకొండవాడు న్యగ్రోధరాజ్యసుఖమును కోరుకొనునా? ఒకవేళ కోరినచో అది ఉండకపోవుటయుర్థము. అనగుని ధ్యానమున శుకముని ప్రభృతులు మహాద్భుతసుఖసంపూర్ణులై వాంఛ, మనోవికారంబును కలతలొందక నుండియుండిరి వారు స్థితప్రజ్ఞుని అంతిమముగ చెప్పవచ్చును. అట్లే యెవరైనను ఎరియే ఈ లక్షణములను గలిగియున్నచో వారు స్థితప్రజ్ఞులే యగుదురు.

(3) మఱియు స్థితప్రజ్ఞులగువారు రాగ, భయ, క్రోధములు లేక యుందురు. ధ్యానవిధ్యస్థియందు సమస్తము అత్మస్వరూపముగనే గోచరించును. కావున 'తత్ర కో మోహ: కః శోక ఏకత్వమనుపశ్యతః' అను శంకరాచార్యవినిర్దిష్టము సమంజసంబే వారికి శోకమోహాదులులేవు, రాగభయక్రోధాదులుగాని యెట్లుండగలవు? అంతయు తానైయుండ ఇక తనపై తనకు రాగమేమి, భయమేమి, క్రోధమేమి? కావున ఆత్మానుభవముగల స్థితప్రజ్ఞని కిట్టి వికారము లెవ్వియు నుండనేరవు.

'ముని' అనగా మననశీలుడు. మహనీయులు అర్థాత్మికవిద్యామూలమ్ము చెప్పిన మహనము చేయుచుందురు. కావున వారికి మునులను పేరువచ్చినది. అట్టి మనన మనగా విచిత్రవిద్యామూలమ గావించునదే ఆ యా శాస్త్రము లెవరికి అనుభవాములు కావు. మనన విచిత్రవిద్యామూలమ్ము గావించునదే ఆ యా శాస్త్రము లెవరికి అనుభవాములు కావు. మనన శీలుడే స్థితప్రజ్ఞత్వమును, జీవన్ముక్తిని పొందగలుగును. ఈ విషయమును తెలుపులకొఱకే కాబోలు 'ముని' యను పదమును ప్రయోగించబడినది. అర్వాచీనకాలమున వారు 'ముని' యను పదమున కర్థము తెలియక 'మౌనం' వ్రతమును వికారమందును అర్థాన్వేషణము లకు పోలేదు. మౌనులు 'మౌనం' వ్రతమును వికారమందును అర్థాన్వేషణములకు పోలేదు. మననశీలురు, పారదనవరులు మాత్రమే జీవన్ముక్తిపదమును పొందగలరు.

ప్ర:- స్థితప్రజ్ఞని మొదటి లక్షణములు తెల్పుము ?

ఉ:- (1) దుఃఖములందు క్షోభపొందకుండుట (2) సుఖములు రాగా కొండెము (3) రాగ, భయ, క్రోధములు లేకుండుట.

57. యస్సర్వత్రానభిస్నేహ స్తత్తత్ప్రాప్య శుభాశుభమ్
నాభినన్దతి న ద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. 57

పదచ్ఛేదము: యః = ఎవడు, సర్వత్ర = సమస్తవిషయములందును, అనభిస్నేహః = అభిమాన ములేనివాడై, తత్ = ఆ యా, శుభాశుభమ్ = ప్రియ, అప్రియ విషయములను, ప్రాప్య = (ఒకవేళ) పొందినను, నాభినన్దతి = సంతోషింపడో, న ద్వేష్టి = ద్వేషమునుపొందడో, తస్య = అట్టివాని, ప్రజ్ఞా = జ్ఞానము, ప్రతిష్ఠితా = నిశ్చలమైనది (అట్టివాడు స్థితప్రజ్ఞుడు అగును).

తా: ఎవడు సమస్తవిషయములందును (దేహ, బంధు, లోగాదులందు) అభిమానము లేకయుండునో, ఆ యా ప్రియాప్రియములు సంభవించినను సంతోషమును గాని, ద్వేషమునుగాని పొందకుండునో, అట్టివాని జ్ఞానము నిశ్చలమైనది యనును (అట్టివాడే స్థితప్రజ్ఞుడు).

వ్యాఖ్య: 'యః' (ఎవడు) - ఈతడుం దనకిచ్చిల్ల ఈ యున్నట్లనయోగము వేదులబడినది. 'ఎవ డిట్టి యోగ్యత గలిగియుండునో, అతడు ముక్తినిబొందును' అని చెప్పబడినదేగాని, జాతి, మత, వర్ణ, లింగ, వయోవిచక్షణయేమియును నిట చూపబడలేదు. ఇదియే గీతయొక్క విశాలదృక్పథమునకు గుఱుతు.

"సర్వత్రానభిస్నేహ:" - ఎల్లవిషయములందును అభిమానము లేకుండవలెనని చెప్ప బడినది. సామాన్యముగ అప్రియవిషయములం దెవనికిని అభిమానముండదు. అట్టి ప్రియవిషయములందును అభిమాన మెవనికి లేకుండునో అతడే స్థితప్రజ్ఞుడు. ప్రియ మునగాని, అప్రియమునగాని అంతయు మాయయందు (దృశ్యమునందు, ప్రకృతియందు) అంతర్భూతమే కాపున, మాయాతీతపరమాత్మయందు స్థితిగలవాని కవి ఏ మాత్రము రుచింపవు. కావున వానియం దభిమానము లేకుండును.

ప్రశ్న: ప్రాప్తించిన ఏ యే విషయము లందు లక్షణము తెలుప వేర్కొనలేదని ?

ఉత్తరము: (1) సమస్త విషయములందును అభిమానము లేకుండుట (2) ప్రియాప్రియము లందంటిని, సంతోషమునుగాని, ద్వేషమునుగాని లేకుండుట - అను స్థితప్రజ్ఞలక్షణము లిట్లు చెప్పబడినవి.

58. యదా సంహరతే చాయం కూర్మోఽఙ్గానీవ సర్వశ:
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్య స్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. 58

పదచ్ఛేదము: యదా = ఎవ్వడు, అయమ్ = తనయొక్క (జీవ), కూర్మ: = తాబేలు, అఙ్గానీవ = అవయవములనువలె, ఇన్ద్రియార్థేభ్య: = ఇంద్రియవిషయములనుండి (ఇంద్రియార్థములనుండి), ఇన్ద్రియాణి = ఇంద్రియములను, సర్వశ: = అన్నివైపులనుండియు, సంహరతే = మరలుచున్నాడో, (తదా = అప్పుడు), తస్య = అతని యొక్క, ప్రజ్ఞా = జ్ఞానము, ప్రతిష్ఠితా = నిశ్చలస్థిరమైనది.

తా: తాబేలు తన అవయవములను లోనికిముడుచుకొనినట్లు, యోగి యెవ్వడు తన ఇంద్రియములను ఇంద్రియార్థములగు విషయములనుండి సర్వతో మొత్తముగ మరలుచున్నాడో, అపు డాతని జ్ఞానము నిశ్చలస్థిరమైనది యనును. (అతడు స్థితప్రజ్ఞుడనును).

వ్యాఖ్య: మోక్షప్రాప్తికి (అత్యుత్కృష్టాత్మానుభవమునకు) ఇంద్రియనిగ్రహము అత్యంత ఆవశ్యకమును విషయ మిచట తెలుపబడుచున్నది. 'యదా' అను పదము ప్రయోగించి సందులేకుండ మనుజునకు ఎప్పుడిట్టి యింద్రియనిరోధము సిద్ధించునో, అప్పుడే అట్టి అత్యుత్తముడు స్థిరముగ నెలకొనినవాడని వచింపబడినది. ఈ వాక్యమునే పతంజలి మహర్షి "యోగశ్చిత్తవృత్తినిరోధ:; తదా ద్రష్టు: స్వరూపేఽవస్థానమ్" అని రెండు మాటలలో ద్వారా వ్యక్తమొనర్చెను. అవగా ఎవ్వడు చిత్తము తనిలోపల్ని విషయ వృత్తులను త్యజించి, అంతర్ముఖమగునో, అప్పుడది అత్యుత్తమ స్థితిని పొందినట్లు భావము.

ఈ తత్త్వము చిటల భగవాను డొక చక్కని ఉపమానముద్వారా బోధించెను. తాబేలు ఏ కొంతెము శత్రువుగాని, అలజడిగాని కలిగినచో వెంటనే తన అవయవము లన్నిటిని లోనికి (చిప్పలోనికి) ముడుచుకొనును. అట్లే యోగియుగూడ శత్రు వ్యూహాది బాహ్యవిషయము లన్నిటినుండియు మనస్సును మళ్ళించి, ఉపసంహరించి, అంతరాత్ముడుం దద్ద్వారవి వెలకొల్పును. 'సర్వశ:' అని చెప్పబడిన ఏ ఒకానొక ఇంద్రియమునో నిగ్రహించుట చాలదనియు, అన్నిటి నిరోధించుటయెపుడు స్థిర నిరూపించబడినది. రాత్రి తలుపులన్నిటిని మూసినను, చక్కదనపు తెఱచియుండిన దొంగ అందుండి లోనికి ప్రవేశించి పనిచేయుగలడు. కిటికీ లన్నిటి మూసి చక్కదనపు తెఱచియుండిన నాలుగే ప్రమిదియుండిన దీప మారిపోవును. కావున మనుజుడు కడు వాంఛాపూర్ణుడై సర్వేంద్రియములను విషయములనుండి మరల్చవలెను. అట్టివాడే, స్థితప్రజ్ఞత్వమునకు ఇట్టి విషయరాహిత్య మెంత అవశ్యకమయిన దీతాకారుడు ఈ శ్లోకమున బోధించుచున్నారు.

ప్ర:- మనుజుడు స్థితప్రజ్ఞు డెట్లు కాగల్గును ?

ఉ:- ఎవ్వడు మనుజుడు తన ఇంద్రియము లన్నిటి శబ్దాది విషయములనుండి మరల్చునో, (మఱియు చిత్తమును అంతర్ముఖ మొనర్చి ఆత్మయందు స్థాపితమొనర్చునో) అట్టివాడు స్థితప్రజ్ఞు డగుచున్నాడు.

అ॥ ఈ ప్రకారముగ స్థితప్రజ్ఞుని లక్షణములను వేర్కొని శత్ర వివుడు ఆత్మ జ్ఞానముచేతనే విషయవాసన నిర్మూలముగ తొలగగలదని వచించుచున్నారు —

59. విషయా వినివర్తన్తే నిరాహారస్య దేహినః
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే. 59

ప్ర:- నిరాహారస్య = శబ్దాది విషయములను స్వీకరించనట్టి, దేహినః = జీవునకు, రస వర్జం = విషయవాసనను, విషయాః = విషయములన్నియు, వినివర్తన్తే = నివర్తించుచున్నవి (తొలగుచున్నవి), పరమ్ = పరమాత్మను, దృష్ట్వా = చూచినప్పుడులే, రసోఽపి = ఆ విషయవాసనకూడ, అస్య = ఇతనికి, నివర్తతే = తొలగిపోవుచున్నది.

తా:- శబ్దాది విషయములను స్వీకరించనట్టి జీవునకు, ఆ విషయములు తొలగు చున్నవేకాని వానినిగూర్చిన వాసన పోవుటలేదు. పరమాత్మను దర్శించినచో ఆ వాసనయు విషయములతోపాటు తొలగిపోవుచున్నది.

వ్యాఖ్య- ఈ శ్లోకము పాదకులకు అతిముఖ్యమైనది. ఏలనన, పాదసాధనకు సంబంధించిన ఒకానొక పరమరహస్య మిందు తెలియజేయబడినది. అది యేదియో విచారించెదము—

వానప్రస్థాశ్రమ, మహోపనిషత్, తత్త్వజ్ఞానము అను మూడు పాదవులు శాస్త్రములందు తెలుపబడినవి. ఈ మూడున్ను ఏకకాలమందే సాధింపబడినచో తప్ప సాక్షాత్కారము కలుగదనియు చెప్పబడినది. అందు వానప్రస్థాశ్రమముచే తత్త్వజ్ఞానము, తత్త్వజ్ఞానముచే వానప్రస్థాశ్రమము సిద్ధించుచుండును. మొకటి శ్లోకమున వానప్రస్థాశ్రమముచే తత్త్వదర్శనము సేకూరునని చెప్పబడగా, ఈ శ్లోకమున తత్త్వదర్శనముచే (ఆత్మావలోకనముచే) వానప్రస్థాశ్రమము సిద్ధించునని చెప్పబడినది. వానప్రస్థము వహించినచో ఆత్మదర్శనము కాదు. ఆత్మను దర్శించినచో వానప్రస్థము వహించవు. కనుకనే ఇచట 'పరందృష్ట్వా రసోఽపి నివర్తతే' = పరమాత్మను దర్శించినమ్మాత్రచే వానప్రస్థ విషయవాసన నివర్తించును - అని తెలుపబడినది. వానప్రస్థాశ్రమము (లేక ఆత్మదర్శనము)ం రెండింటిని ఏకకాలమునందే అభ్యసించవలెనని శాస్త్రము బోధించుచున్నది.

వానప్రస్థాశ్రమము సామాన్యమైనవని కాదు. మోక్షమునొసగి కైవల్యమొసగు దానియందే యిమిడియున్నది. అది సిద్ధించినచో సమస్తమును సిద్ధించినట్లే అనేక జన్మార్జితములైన సంస్కారములు మనలనుండి వానప్రస్థమును పొందించుటకై ప్రయత్నించుచుండును. ఇంద్రియములకు శబ్దాది విషయములు అవసరము. ఆ యవసరమును అనగా విషయములను స్వీకరించవలసినంతమాత్రము చేత. లోనగు విషయవాసన వదలనివి యెవరును భ్రమపడరాదు. పుట్టుక కొట్టినంతమాత్రమున పాము పాము కాదు. ఆ విషయవాసన నిర్మూలముగ తొలగుటకు ఆత్మను పొందవలసియుండును. (పరందృష్ట్వా). ఆత్మయొక్క నిత్యత్వమును, జగత్తుయొక్క మిథ్యాత్వమును అనుభూతి చెందవలసి యుండును. ఆత్మతత్త్వమును గూర్చిన శ్రవణమనన నిదిధ్యాసములు చెప్పగా వినియే విషయములందలి అనిత్యత్వమును, ఆత్మయొక్క శాశ్వతత్వ, ఆనందత్వములను బాగుగ తెలిసికొనవలెను. అట్లయే విషయములందలి ప్రీతి, రాగము క్రమముగా తొలగి వచ్చి వానప్రస్థ మవ్యాహతి తుదకు వశించిపోవును. కావున సాధకులు తాము వేసిన ఇంద్రియములను ప్రయత్నపూర్వకముగ విలోకించుటలో లేక రమణీయమగు (వానప్రస్థోపయోగకరమగు) చేయుగల్గిలో బాగుగ పరీక్షించుకొని, భగవానుడు దయతో తెలిపిన ఈ (ఆత్మ) తత్త్వ దర్శనరూపమగు ఉపాయమును అనుసరించి వానప్రస్థాశ్రమమును గావించుకొని జన్మసార్థకత నొందవలెను.

'నిరాహారస్య' అను పదమునకు 'ఉపవాసముచేసేవానికి' అని కొందరందము చెప్పరు. కాని దానికంటె ఏ అర్థమే సముచితముగ నున్నది.

ప్ర:- మోక్షప్రాప్తికి ఇంద్రియములను విషయములనుండి మరల్చుటకూడ కావలసినదా ?

ఉ:- కావలసు. చిత్తమునకూడ విషయవాసనకూడ తొలగవలెను.

ప్ర:- ఆ వాసన తొలగుటకు ఉపాయమేమి ?

ఉ:- పరమాత్మను దర్శించుటయే. అట్లా ఆత్మతత్త్వసందర్శనము ద్వారా ప్రపంచమిథ్యాత్వమును, ఆత్మయొక్క సత్యత్వమును ప్రత్యక్షముగ అనుభూతి చెందుకొనుటయే.

అ॥ ఆత్మదర్శనము కొంతు ప్రయత్నము మనచుచున్నను కొందరికి అది యేల సిద్ధించుటలేదో కారణము తెలుపుచున్నారు—

60. యతతో హ్యపి కౌన్తేయ పురుషస్య విపశ్చితః
ఇన్ద్రియాణి ప్రమాథీని హరన్తి ప్రసభం మనః. 60

ప్ర:- కౌన్తేయ = ఓ అర్జునా!, యతతః అపి = (ఆత్మావలోకనము కొఱకు) ప్రయత్నము చేయుచున్నవాడైనను, విపశ్చితః = విద్వాంసుడై (శాస్త్రజ్ఞానముగల), పురుషస్య = పురుషుని యొక్క, మనః = మనస్సును, ప్రమాథీని = క్షోభము గూర్చియున్న, ఇన్ద్రియాణి = ఇంద్రియములు, ప్రసభమ్ = బలాత్కారముగ, హరన్తి = లాగుచున్నవిగా!

తా:- ఓ అర్జునా! ఇంద్రియములు మహాశక్తివంతములైనవి. ఎలవనిన, ఆత్మావలోనమిలోపల దుర్నిరీక్షించుచున్నట్టి విద్వాంసుడగు మనుజునియొక్క మనస్సునుగూడ బలవంతముగా (విషయములవైపు) లాగుకొని పోవుచున్నవి.

వ్యాఖ్య:- ఇంద్రియము లెంత బలవత్తరములైనవో ఇచట నిరూపింపబడినది. 'వివిశ్చితః' అని చెప్పబడిన విద్వాంసుడైనవానియొక్క మనస్సునుగూడ ఇంద్రియములు వారంవారము చుండి ఇట్లు బాహ్యమునకు మనస్సునుబలాత్కారముగా వేఱుగ చెప్పవలెనా? యని తెలిపినట్లైనది. అట్లు ఇంద్రియములను నిగ్రహింప దుర్నిరీక్షించుచున్న వానినిగూడ అవి పడద్రోచ్చుచుండు. అనగా దుర్నిరీక్షణ అభ్యాసముల నవి యెంతబాధించునో ఊహించుకొనవచ్చును. 'అలవానిస్థిరబుద్ధినామో విద్వాంసమపి కర్షతి' — ఇంద్రియసమూహము బలవత్తరమైనది. అది విద్వాంసునినిగూడ 'ఊపివేయును' అని వ్యాసభగవానులు తెలిపిరి దున్నారు. 'వివిశ్చితః' బలాత్కారముగా లాగివేయునని చెప్పబడే ఆ ఇంద్రియము లెంత శక్తివంతములో తెలిసికొనవచ్చును.

ప్రతివేదుండును అభ్యాసాత్మయుక్తము, వర్ణాదిస్మయుక్తము కొంతవరిమితిలో తరుగుచుచే యుండును. పాఠకుడు దైవసంబంధమయినంత వేకరించుకొనుచుండి, అట్లు మాయయు, అవిద్యయు తన సైన్యములు ఇంద్రియములను, విషయాదులను, వానిబలమ నిమాయత్తపఱుచుకొనుచుండును. ఆ యుద్ధమందలి ఒకానొక సన్నివేశమే ఈశ్లోకమున విశదీకరించబడినది. ముముక్షువునకు దైవసంపత్తియొక్క బలము విస్తారముగ నున్నచో ఈ సంగ్రామమున విజయము సాధింపగలడు. ఈ శ్లోకమున విద్వాంసుని మనస్సును ఇంద్రియములు బలాత్కారముగ లాగివేయుచున్నవని చెప్పినంతమాత్రమునే ఎవరును అధైర్యము పొందరాదు. తన పాండవసంపత్తిని (శమదమాదులను), ఇంకను పలుతరములనుండి కొని శత్రువును ఎదుర్కొనవలెను. అత్యాగత వనికిరాదు. ఈ భావమునే దాలోపలి శ్లోకమున భగవానుడు తెలిపినవారు.

"వివిశ్చితః" — పాండిత్యము కలవానినిగూడ ఇంద్రియములు వేధించుచున్నవని చెప్పినయిటుల కేవలము శాస్త్రజ్ఞానము మాత్రము తాలదనిరియు, అనుభవజ్ఞానము కూడ సంపాదించినగాని ఇంద్రియములను స్వాధీనపఱుచుకొనలేమని తెలిపినట్లైనది.

ఇంతవఱకు శత్రువులైన బలవత్తరులైన పాపకులకు నిర్బలులైన అంధనా కేనందువలన ఓడింప మంచిదనుటను వేదము వివరించుచుండవచ్చును. కాని ఇచ్చట భగవానుడే శ్లోకమున శత్రువులయిన్ని బలీయులైనప్పటికి వివేకముతో పోరినచో ఇకమీరిలు ముముక్షులు కాని వెల్లంపుంబుము (దైవసంపత్తిని) వేహరించుకొని ఆత్మానాత్మ సంగ్రామమున విజయమును తెచ్చుకొనవలయును.

ప్ర:- ఇంద్రియములయొక్క శక్తి యిట్లుండ ఎటులసంపత్తు ?

ఉ:- అయ్యది మోక్షమార్గమున దుర్నిరీక్షించుచున్న విద్వాంసుని మనస్సునుగూడ బలాత్కారముగా విషయములవైపునకు లాగుకొనుచున్నది.

అ॥ కాబట్టి ముముక్షు వేమి చేయవలెనో తెలుపుచున్నాడు—

61.తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః
వశే హి యస్యేన్ద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. 61

పదచ్ఛేద:- తాని = ఆ యింద్రియములను, సర్వాణి = అన్నింటిని, సంయమ్య = చక్కగా నిగ్రహించుకొని, యుక్తః = సమాధిస్థితి (మనఃస్థైర్యము) గలవాడును, మత్పరః = నాయందే నిశ్చలమైన చిత్తముగలవాడుగను, ఆసీత = ఉండవలెను, హి = ఏలనగా, యస్య = ఎవనియొక్క, ఇంద్రియాణి = ఇంద్రియములు, వశే = స్వాధీనమందు (వర్తిస్తే = ఉన్నచో), తస్య = అతనియొక్క, ప్రజ్ఞా = జ్ఞానము, ప్రతిష్ఠితా = నిశ్చలమైనది (దృఢ = అనుభవమైనది).

తా:- (బలవత్తరములగు) అట్టి యింద్రియములన్నింటిని చక్కగా నిగ్రహించుకొని పాధకుడు మనఃస్థిరత్వము (సమాధి) గలవాడై వాయందే (అత్మయందే) అచంచలమైన మనస్సు గలియుండవలెను. ఏలనగా, ఎవని యింద్రియములు స్వాధీనమునందుండునో, అతని జ్ఞానమే నిశ్చలమై వెలయగలదు.

వ్యాఖ్య:- 'సర్వాణి' అని చెప్పబడినవి, ఏ ఒక్క ఇంద్రియమును నిగ్రహించబడక మిగిలియున్నను అది ప్రమాద హేతువనియు, కాబట్టి అన్ని ఇంద్రియములను చక్కగా నిగ్రహించుకొనవలయుననియు ఆదేశించబడినది. కుండకు ఏ ఒక్క చిల్లయున్నను నీళ్లన్నియు కారిపోవునుగదా! ఏ ఒక్కటికిటికి తెరిచియున్నను దీపం మాడిపోవునుగదా! 'తదస్యహరతి ప్రజ్ఞాం వాయుర్నావ మివాంభసి (2-67)' అని ముందుండి భగవానుడే ఈ విషయమును స్పష్టపఱచియున్నారు.

ఈ శ్లోకమున రెండు సాధనలు చెప్పబడినవి. (1) ఇంద్రియములన్నింటిని విషయములవైపు పోనీయక నిగ్రహించుట (2) మనస్సును భగవంతునియందు (ఆత్మయందు) నిలగ్నముచేయుట. అనగా దుర్నిరీక్షణము నిరోధించుట, ధ్యానాభ్యాసము వాటిలించుట రెండును అవసరమే. ఇందు మొదటిదియగు దుర్నిరీక్షణము మాత్రము నిరోధించి నున్నచో, అంత ప్రయోజనముండదు. ఎటులనా అట్టి దుర్నిరీక్షణనిరోధితి నానిపి (మనస్సు) లో మనుజునకు కలుగుచుచే యుండుటకిదా! కాబట్టి రాత్రోలాలు అత్మ యందు నిలుకడ, అత్మధ్యానముకూడ నుండవలెను. అట్లు లోనవలెను పాతముగ కొంత ద్రవ్యమును మిగుల్చుకొనవలెను. అపుడే తీపుపని శాంతి నిలుచు. అట్లే విషయవిరక్తితోడాలు అత్మచింతనకూడ తప్పక నుండవలెను ఈ శ్లోకము బోధించు

మున్నది. వానివాక్యము, తత్త్వజ్ఞానము రెండును అవశ్యకములే యని సాధకుడు గుర్తెఱుంగవలెను. ఒకవేళ రెండవదియగు ఆత్మధ్యానమును మాత్రమే స్వీకరించినచో, వశపడని ఇంద్రియములు చిత్తమును బహిర్ముఖములుగ నీడ్చివేయుప్రమాదము కలదు. కాబట్టి ఇంద్రియనిరోధము, అత్మచింతన రెండును అవసరములేయని శ్రీకృష్ణమూర్తి తెలుపుచున్నారు.

"యుక్త:"- అనగా కూడుకొనినవాడు; దృశ్యముతో కూడుకొనక దృక్స్వరూపమగు ఆత్మతో కూడుకొనినవాడు— అనగా ఏమరిపాటియుం దుండువాడు అని భావము.

"మత్పర:" - (వాయందు అనక్తమైన చిత్తము కలవాడు) - శ్రీకృష్ణమూర్తి పాత్రలో ఎవరూహ్యమే కమక, 'వాడుండు' అని తెలిపినవుడు 'అత్మయుండు' అని మనము గ్రహించుకొనవలెను. ద్వైతభావము కలవారు, సగుణారాధకులు శ్రీకృష్ణుని దివ్యమంగళమూర్తిపై మనస్సును నిలుపుచేయుదురు. క్రమముగ వారు శ్రీకృష్ణుడు అత్మస్వరూపమున తమ హృదయమందే కలడని యెఱింగి ద్వైతమునుండి అద్వైతమునకు, సగుణమునుండి నిర్గుణమునకు మారిపోరు. గీత భక్తిమార్గావలంబులకు, జ్ఞానమార్గావలంబులకు, నిర్వ్యక్తమను ఉపాసకులకై యున్నదనుటకు ఇట్టి పదములే తార్కాణము ('అత్మవరు' అని చెప్పక 'మత్పరు' అని యిట్లు చెప్పబడినది)

శ్లో॥ శ్లోకమున మొదటిపాదము సాధనను, రెండవపాదము ఆ సాధనవలన కలుగు ఫలితమును తెలుపుచున్నవి. మొదటిపాదము ఇంద్రియములను నిగ్రహించి మనస్సును ఆత్మయందు స్థాపించవలసినదనియు, రెండవపాదము, అట్లొనర్చిన వారికే ఆత్మజ్ఞానము, ఆత్మానుభూతి స్థిరముగ నుండునటనియు బోధించుచున్నవి. ఇంద్రియనిగ్రహము లేనిచో ఆత్మయందు నిలుకడ కలుగదు. ఒకవేళ కలిగినను ఎక్కువవేళ నిలువదు. ఎంతయో కష్టపడి ఆత్మజ్ఞానము, ఆత్మస్థితి సంపాదించుకొనుచుండినను, ఇంద్రియములను విచ్చలవిడిగా విషయములపైకి పోనిచ్చుచుండినచో ఆ సంపాదించినశక్తి వ్యర్థమైపోగలదు. ఒకడు సైకిలోనికి కష్టపడి పీల్చుతోడుచున్నను పాలములో అచటచట ఎలుకలొక్కలు న్నచో, ఇక ఆ పీడు నిలుచునా? అట్లే ఆత్మజ్యోతి (జ్ఞానము) ఆరకుండ ఉండవలెనన ఇంద్రియములను కిలకిలలను, సంద్రియములను మూయవలసినదిగా (నిగ్రహించవలసినదిగా) భగవాను డిచట ఆదేశించుచున్నారు. అట్లు మూసినవానికే ప్రజ్ఞ, బుద్ధి (ఆత్మ యందు) స్థిరముగ నెలకొనియుండునేకాని అన్యులకు కాదని వ్యవహారముగా చెప్పవచ్చును. కాబట్టి మోక్షసాధ్యాశ్రమందు ఇంద్రియనిగ్రహా మెట్టి కీలకస్థాన మాక్రమించుచున్నదో, అది ముముక్షువులు ఎంత అవశ్యకమో యోచించుకొనుడు.

ప్ర:- మోక్షసాధకు డెటుల సాధనము కొన్?

ఉ:- (1) ఇంద్రియములన్నియు విషయములపైకి పోకుండ నిగ్రహించుట (2) తమ్మును ఆత్మయందు స్థాపించుట.

ప్ర:- ఎటుల జ్ఞానము స్థిరముగ నుండగలదు?

ఉ:- ఏకేంద్రియము విషయము కలవానియొక్క జ్ఞానము స్థిరముగ నుండజాలదు.

ఆ॥ విషయ చింతనమువలన కలుగు దోషప్రమాదమును రెండు శ్లోకములద్వారా వెల్లడించుచున్నారు-

62. ధ్యాయతో విషయాన్ పుంస: సఙ్గస్తేషూపజాయతే
సఙ్గాత్సంజాయతే కామ: కామాత్క్రోధోఽభిజాయతే. 62

63. క్రోధాద్భవతి సమ్మోహ: సమ్మోహాత్స్మృతివిభ్రమ:
స్మృతిభ్రంశా బుద్ధినాశో బుద్ధినాశా త్ప్రణశ్యతి. 63

పదా:- "విషయాన్" = (శబ్దస్పర్శాది) విషయములను, ధ్యాయత: = చింతించుచున్న, పుంస: = మనుజునకు, తేషు = ఆ విషయములందు, సఙ్గ: = అక్తి, ఉపజాయతే = కలుగుచున్నది, సఙ్గాత్ = అక్తివలన, కామ: = కోరిక, సంజాయతే = పుట్టుచున్నది. కామాత్ = (అట్టి) కోరికవలన, క్రోధ: = కోపము, అభిజాయతే = పుట్టుచున్నది. క్రోధాత్ = కోపమువలన, సమ్మోహ: = అవివేకము (తన యొడలు తనకే తెలియని స్థితి). భవతి = కలుగుచున్నది, సమ్మోహాత్ = అవివేకమువలన, స్మృతివిభ్రమ: = మతి (భవతి = కలుగుచున్నది) , స్మృతిభ్రంశాత్ = మతిపోవుటవలన, బుద్ధినాశ: = బుద్ధినాశము (భవతి = కలుగుచున్నది), బుద్ధినాశాత్ = బుద్ధినాశమువలన, ప్రణశ్యతి = వ్యక్తిపోవుచున్నాడు (వ్యక్తిగా చెడినవాడగుచున్నాడు).

భా:- మనుజుడు శబ్దాదివిషయములను చింతించుచుండుటవలన అవిషయములయం దాసక్తి జనించుచున్నది. అట్టి యాసక్తివలన దానియం దాతనికి కోరిక ఉదయించుచున్నది. ఆ కోరికవలన కోపము పుట్టుచున్నది. కోపమువలన అవివేకము, అవివేకమువలన మతిపోవు, మతిపోవు వలన బుద్ధినాశము క్రమముగ సంభవించుచున్నది. బుద్ధినాశమొనరు చుటకు వ్యక్తిగ చెడినవాడగుచున్నాడు.

వ్యాఖ్య:- (దృశ్య) విషయచింతన ఎంతటి అనర్థమునకు దారితీయునో ఈ రెండు శ్లోకములందును వివరీకరించబడినది. శత్రువు మిత్రుడివలె ఎటుంచి మెల్లగా లోన ప్రవేశించును. మొదట కొద్దినోటిమాత్రము అడ్డించి క్రమక్రమముగా వాకిటనంతా ఆక్రమించి వెన్నరించి వెన్నరించి చుట్టుకు తనకు చోటిచ్చినవానిని వెళ్ళగొట్టును.

"Give me room to sit down and I can make room to lie down"

'నాకు కూర్చొనుటకు మాత్రము చోటిచ్చినానాకు, పెండుకొనుటకు చోటు నేనే చేసికొనగలను'- అని మనమ్మ అమాయక (అంగడిపాపడి). విషయలాపన స్వల్ప మేవే చేసికొనగలను' అని మనమ్మ అమాయక (అంగడిపాపడి). విషయలాపన స్వల్ప ముగ మనమ్మవ ప్రవేశించినచో అదియే వెంగి వెంగి మనుజుని అధోగతికి త్రోపివేయును.

'ఈస్టిండియాకంపెనీ' వారు (ఆంగ్లేయులు) మొట్టమొదట భారతదేశమునకు వ్యాపార రీత్యా వచ్చి కొద్దిస్థలమును అద్దించి తీసికొనిరి. కాని కొంతకాలమునకు వారు బల మతి తమకు వేయిచ్చిన భారతీయులనే తుదకు అణగద్రొక్కవేసిరి. అట్లే విషయ సంకల్పమున్న.

మొదట మనుజునకు ఏ సంకల్పమున్న ఉండదు. నెమ్మదిగా ఏదియో యొక దృశ్యవస్తువునుగూర్చి అతడు చింతించుటొదలిడును. అపుడు దానితో మనస్సునకు ఒకవిధమైన సంబంధము (Attachment) ఏర్పడును. ఆ సంబంధమే ముదిరి ఆ వస్తువు అనుభవింపవలెనను కోరికగా పరిణమించును. దానినే కామ మందురు. అది చాల చెడ్డది. 'మహాపాప్మా' (చాల పాపిష్ఠిది) అని భగవానుడు దానిని ముమ్మందు పద్ధించి చెప్పెదరు. ఇంటిలో పాముగాని, దొంగగాని కొరబడినచో ఎంత అవకాశమును చేయుదురో వ్యాదయములో కామము కొరబడినవుడును అంత కీడొనర్చును. కావున ఇంటిముంది నిర్మలము, దొంగల బయటికి తరిమివేయులాగున ఈ కామపిశాచమును గూడ వ్యాదయమున ప్రవేశించిన తక్షణమే బయటకు సాగనంపవలెను. (ఈ అతడు ప్రవేశింపకయే యుండినచో ఇంకను మంచిది). మొలకగా నున్నపుడే దానిని త్రుంచివేయవలెను. అట్లు చేయకున్న అది తన స్నేహితులను, చుట్టములను (క్రోధాదులను) వెంటవే పిలుచుకొనివచ్చి, తన పక్షమును బలపఱచుకొని జీవుని యధోగతికి త్రోసివేయును. ఆ మట్టుమంతయును వివరు గీతాచార్యులచే బహు మంద రముగ విశదీకరించబడినది. ఇది సాధకులకు అతిముఖ్యమైనది. వివరవివ మనుజునకు శత్రువులెవరో, వారెట్లు లోనికి ప్రవేశించుదురో, ఎట్లు బలవదుదురో, జీవుని మొట్ట మొదట క్రిందికి ద్రోయుదురో, వారిని జయించుట ఎట్లో, ఆవిషయమంతయు కూలంకషముగ వివరు చర్చించబడినది.

కామమనునది వ్యాదయమున ప్రవేశించి వెంటనే క్రోధమునుగూడ రంగస్థలమునకు తెచ్చును. ఈ కామ క్రోధము లిరువురును పరమమిత్రులు. ఒకరిని విడిచి మఱొకరు ఉండజాలరంటే వస్తుహితత్వము విరియుండు కాలము. కోరిక గలిగినపుడు దాని సమకూర్చుకొనుటలో అడ్డు వెట్టినవారిపై క్రోధము జనించును. క్రోధము కల్లవంటిది. అది జనించినపుడు మనుజుడు బుద్ధి మంచిచెడ్డలను మఱచిపోవును. కించిత్కరుడగును. చిత్తము వికలత్వము పొందును. యుక్తాయుక్తములను మఱచును. అవేశపూరితుడై దుష్కర్మములను చేయ మొద ప్రవర్తించును. కనుకనే క్రోధములేని సమ్యోషము (మైమఱపు) జనించునని యిటకు చెప్పబడినది. అట్టి సమ్యోషమునే జ్ఞానశక్తి (స్మృతి) హరించును. దానినే బుద్ధి నాశము. బుద్ధి నాశమనే మనుజుడు మహాపతనము పొందిపోవును. కాబట్టి విజ్ఞులగువారు ఇంద్రియములను విషయములనుండి వేరుచేసి, మనస్సును విషయముల మీదుగూర్చి చింతించుటయే కాక తాము అగరూపులై యుండవలెనని దానిని ధ్యానము చేసిన పొందుటకై చేయుమన్నారు.

"ధ్యాయతో విషయాన్"- అను పదమునకు ఒక విశేషము కలదు. అదేమనగా — ధ్యానమనునది ఒక క్రొత్తవిషయముకాదు. అది ప్రాపంచిక అనుభవములలో అత్యవసరమైనదే. కాని వారు (దృశ్య) విషయములను ధ్యానింపనవసరములేదు. ధ్యానించుటలేదు. ఇంతియే భేదము. కాబట్టి ఇపుడు దైవధ్యానమును వేర్పుకొనుటకుయుండినచో, ఏ యేకాగ్రత, ఏ అవిక్షి పూర్వము విషయోగములం దుండియున్నదో దానిని దైవముపైనుంకు త్రిప్పిన చాలును. క్రొత్తగ చేయవలసిన దేమియులేదు. అట్లయే మోక్షము కరతలామలకమగును. మన్లేదు చిట్టి పరమునే వారాయణుని కోరియుండెను*. కావున విషయధ్యానమును పరిహరి దైవధ్యానమును స్వీకరించవలెను. మోహము అని చెప్పక సమ్మోహము అని చెప్పబడినది, క్రోధము అని చెప్పక విధ్వంసమును చెప్పబడినను, వ్యక్తి అని చెప్పక ప్రజ్ఞాశక్తి అని చెప్పబడినను ఆ యా వస్తువులయొక్క, క్రియలయొక్క అధిక్యత చెప్పదలచుటచేనైనది.

ప్ర:- జీవుని వినాశమునకు హేతువేది?

ఉ:- (దృశ్య) విషయచింతన

ప్ర:- అది యే ప్రకారముగ జీవుని అధోగతిపాలు చేయును.

ఉ:- విషయచింతనచే విషయసంగమేర్పడును. దానిచే కామము, కామముచే క్రోధము, క్రోధముచే సమ్మోహము, సమ్మోహముచే విభ్రాంతి, విభ్రాంతిచే బుద్ధినాశము, బుద్ధినాశముచే అధోగతిపాలై క్రమముగ పతనమొందును.

శ్లో॥ ఇంద్రియములనుండి మనస్సును వేర్పఱచుకొనిన స్థితప్రజ్ఞుడు ఎవరనియు ఎట్లు మెలగునో ఎట్టి పరిణామము పొందునో వివరించుచున్నారు—

64. రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి. 64

టీక:- తు = కాని, విధేయాత్మా = స్వాధీనమైన మనస్సుగలవాడు, రాగద్వేష వియుక్తై:= రాగద్వేషములు లేనివియు, ఆత్మవశ్యై = తన స్వాధీనమునందున్నవియు (మన), ఇంద్రియై: = ఇంద్రియములచేత, విషయాన్ = శబ్దాది రాగద్వేషయోగ్యములగు అన్నివిషాల) విషయములను, చరన్ = అనుభవించుచున్నవాడైనను, ప్రసాదమ్ = మనోనిర్మలత్వమును (మనస్సాంతిని), అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

---

* యా ప్రీతిరవివేకానాం విషయేష్వనపాయినీ
త్వామనుస్మరతస్సా మే హృదయాన్మాపసర్పతు. (భాగవతము)
"అవివేకులకు విషయములం దెంతటి ప్రీతియు అట్లే యుండో, అట్టి అచ్చ మెచ్చ ప్రీతియు నాయొక్క హృదయమునుండి తొలగిపోకుండ నీవు చేయుము."

తా:- కాని, స్వాధీనమైన మనస్సుకలవాడు, రాగద్వేషరహితములును, తనకు అధీన ములై యున్నవిషయములలో (దేహయాత్రోపయుక్తములగు) అన్న పానాది విషయములను అనుభవించుచున్నవాడైనను మనోనిర్మలత్వమును (మనశ్శాంతిని) పొందు చున్నాడు.

వ్యాఖ్య:- మనోనిర్మలత్వమును, తత్ఫలితముగ మనశ్శాంతిని ఎవరు పొందగలరో ఈ శ్లోకమునందు నిరూపించబడినది. రాగద్వేషములు లేనివాడును, ఇంద్రియమనంబులు స్వాధీనమునందున్నవాడును మనోనిర్మలత్వమును, మనశ్శాంతిని తప్పక పొందగలడని యిట్లు వచింపబడినది. అట్టివాడు దేహనిర్వహణార్థము అన్నపానాది విషయముల నుపయోగించినను అతని మనోనిర్మలత్వమునకు, శాంతికి ఏ విధమైన భంగమున్నూ వాటిల్లదు. విషపూరితాలు వెలికివేయబడిన నిర్విషములవలన వానిచేనట్లు, రాగద్వేషములు ఉడిపి ఇంద్రియములలోను, మనస్సులోను ప్రవేశించుట వ్యవహారించినను వానివలన ఏ హానియు గలుగబోదు. చెప్పినట్లు మిగుల మంచి సుఖములు కల రథము గమ్యస్థానమునకు నిరాటంకముగ చేర్చునట్లును, వానివలన రథికునకు పరమశాంతి గలుగునట్లును, స్వాధీన పడిన ఇంద్రియమనంబులుగల మనుజునకు శరీరయాత్రావ్యవహారమందును చిత్తశాంతి లోటుండదు.

"ఆత్మవశ్యై:, విధేయాత్మా" - అను రెండువిధములు ప్రయోగించినందువలన, ఇంద్రియములు, మనస్సు తనకు విధేయములుగా నుండవలెనేకాని తాము వానికి దాసులు కాగూడదని స్పష్టమొనరించినది. ప్రపంచములో అనేకులు తమ ఇంద్రియమనంబులకు దాసానుదాసులై పరితంత్రులుగ వర్తించుచున్నారు. అట్టివారికి చిత్తశాంతి యెన్నటి కిని లభింపదు. ఎటువంటి ధనవంతుడైనను, బలవంతుడైనను, విద్యావంతుడైనను, తన ఇంద్రియమనంబులు తనకు విధేయములుగానిచో శాంతిని పొందుకొనలేడు. కనుకనే భగవాన్ పలుచోట్ల శాంతికి, నిర్మలత్వమునకు చక్కని మార్గమును బోధించుచు ఇంద్రియా దులు వశమొందినవాడే వానిసుఖవిషయమందని నుంబావధముగ చెప్పుచున్నాడు. కావున తన ఇంద్రియమనంబులకు తాను దాసుడుకాక, అవి అడించినట్లు ఆడుక, పారతంత్ర్యమున పాల్పోక, వశపరచుకొనుటచేతను, భగవదర్పణచేతను వానిని వశీకరించుకొని పరమశాంతిని, ఆనందమును పొందవలయును.

ప్ర:- శాంతిని, నిర్మలత్వమును ఎవరు పొందగలరు?

ఉ:- (1) రాగద్వేషములు లేనివాడు (2) ఇంద్రియమనంబులను స్వాధీనపరచుకొనినవాడు పొందగలడు.

65. ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే
ప్రసన్నచేతసో హ్యాశు బుద్ధిః పర్యవతిష్ఠతే [1] **65**

1 పర్యవతిష్ఠతే = పాఠాన్తరము

పదార్థ:- ప్రసాదే = మనోనైర్మల్యమును (చిత్తశాంతి) కలుగగా, అస్య = వీనికి, సర్వదుఃఖానాం = సమస్తదుఃఖములయొక్కయు, హాని: = వినాశము, ఉపజాయతే = కలుచున్నది, ప్రసన్న చేతస: = నిర్మలమనస్సు గలవానికి, హి = ఱి, అశు = శీఘ్రమే, బుద్ధి: = బుద్ధి, పర్యవతిష్ఠతే = (పరమాత్మయందు) స్థిరముగ నిలుచుచున్నది!

తా:- మనోనిర్మలత్వము కలుగగా దానివలన మనుజునకు సమస్తదుఃఖములున్నూ తొలగిపోవుచున్నవి. నిర్మలమనస్కునకు బుద్ధి శీఘ్రముగ (పరమాత్మయందు) స్థిరత్వమును పొందుచున్నది.

వ్యాఖ్య:- ప్రతిజీవియు దుఃఖరాహిత్యము, ఆనందప్రాప్తి యనే రెండిటిని కోరుచున్నాడు. అవి యెట్లు లభించునో? దానికి సమాధాన మీ శ్లోకమున భగవానుడు తెలియజేయుచున్నారు. మనస్సు యొక్క నిర్మలత్వమొనరిచే తీరున ఆ రెంటిని సిద్ధించుచున్నవి. చిత్తమెవుడు రోగవాసనలచే నిర్మలమూఁబడియో అవుడు జీవితలక్ష్యము సిద్ధించినదగుచున్నది. ఏలనగా, నిర్మల దర్పణము (అద్దము) నందు వస్తువు చక్కగ ప్రతిబింబించునట్లు, శుద్ధాంతఃకరణమున, శాంతచిత్తమున అధిష్ఠానమగు ఆత్మ దేదీప్యమానముగ ప్రకాశించును.

'మోక్షో హి చేతో విమలం సమ్యగ్జ్ఞాన వదంతిమే' (విష్ణుధ)

ఉత్తమజ్ఞానవిచారణచే నేర్పడిన నిర్మలచిత్తమే మోక్షమని శ్రీ విష్ణుమహాదులు పలికియున్నారు. పతంజలిమహర్షియు అట్టిభావమునే వ్యక్తపరచియున్నారు.* కావున మోక్షమును గోరువారందరును తమ చిత్తమందలి విషయవాసనా బీజములను కడిగివైచి అద్దానిని నిర్మలముగ చేసుకొనవలయును. అట్లు చేయుటలకు రెండు మహత్తర ఫలితములు చేకూరునని భగవానుడు నుడువుచున్నారు. అవి యేవనిన—

(1) సమస్త దుఃఖములు నశించుట.

(2) బుద్ధి శీఘ్రముగ ఆత్మయందు స్థిరత్వము పొందుట.

మొదటిది దుఃఖరాహిత్యము. రెండవది ఆనందప్రాప్తి. ఆ రెంటిని మనో నిర్మలత్వము వలన సిద్ధించుచున్నవి. 'నిర్వదుఃఖాహం' అని వెలువడిన ఏ ఒక్క రెండు దుఃఖములో నశించుట కాదనియు, అద్యాత్మిక, అధిదైవిక, అధిభౌతిక, సమస్తదుఃఖములు దానివలన మూలమించుననియు స్పష్టము చేయబడినది. అట్టి ఆమోఘఫలితము! దుఃఖములలోబడి మ్రగ్గుము, కాలాతీతములలో చింతించుము, ఎట్టి ఆమోఘఫలితము!

* చిత్తమే అత్మతో సమానమగు నిర్మల్య మొందు సందర్భమే, అట్టిస్థితి ప్రాప్తమే చిత్తము అత్మతో సమానమగు నిర్మల్య మొందు సందర్భమే (మోక్షము)

ఒక్క క్షణకాలమైనను సుఖమును, శాంతిని బొందులకు వీలుకావలెని అనేక ఇంతకు మించిన వరితమేమి కావలయును? కావున అట్టి వరితమునకై చిత్తశుద్ధి సంపాదించవలసినదిగా ధనవాంఛకు కొరుగాలో బోధించుచున్నారు. అది లేకున్న ఎన్ని ఐశ్వర్యములకైనను ఈ సంసారయాతన శమించనేరదు.

ఇక చిత్తనైర్మల్యమునే గలుగు రెండవ వరితము, ఆనందప్రాప్తి. 'బుద్ధిః సత్వ వతీ' - చిత్త మెవుడు నిర్మలమునో అవు డది ఆత్మయందు స్థిరత్వమున్ పొందునని వచించబడినది. ఆత్మయనగా సచ్చిదానందపాగరము; బ్రహ్మానందవారాశి. అర్థానియందు చిత్త మెవుడు స్థిరత్వమొందునట్లో, ఇక తీవుని యానందమునకు మేరయుండునా? చతుర్ముఖానందముకూడ ఏ యాత్మానందసాగరమున ఒకానొ కిందువే అయిదున్నట్లో అట్టిదానియందు బుద్ధి మిళితమైనచో, స్థిరతనుబొందినచో ఇ జీవితాశయము పర్యవసించిన్నట్లే యగును. కాబట్టి దుఃఖాహిత్య, ఆనందప్రాప్తులను ఈ మహోన్నతవరితార్థయమును చేకూర్చగలు మహోనైర్మల్యమును ప్రయత్నపూర్వకముగ తీవుడు పాదించవలయునని ఈ శ్లోకముయొక్క తాత్పర్యమైయున్నది.

ప్రః- మొట్టమొదటముగ శమించుటకు ఉపాయమేమి?

ఉః- మనస్సును నిర్మలముగ నొనర్చుటయే.

ప్రః- ఎటువి బుద్ధి ఆత్మయందు విలుకడమొందును?

ఉః- నిర్మలరీతిగలుగుచున్న బుద్ధి.

ప్రః - మహోనైర్మల్యమువలన కలుగు వరితము లేవి?

ఉః- (1) మొట్టమొదట దుఃఖములు నశించును (2) బుద్ధి శీఘ్రముగ ఆత్మయందు విలుకడమొందును (తద్వారా ఆనందప్రాప్తి పెంపొందించును).

ఈ ఇక ఇంద్రియనిగ్రహసంబంధమును స్పష్టపరచుకొనువారియొక్క దుస్థితిని రెండ శ్లోకములద్వారా తెలియజెప్పుచున్నారు.

66. నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా
న చాభావయతః శాన్తిరశాన్తస్య కుతః సుఖమ్. 66

పదవిభాగము - అయుక్తస్య = ఇంద్రియనిగ్రహము లేనివాని (ఇంద్రియములను, మనస్సు అదుపులో లేని వాని) , బుద్ధిః = నిర్మలబుద్ధి, నాస్తి = కలుగదు, అయుక్తస్య = ఇంద్రియ నిగ్రహములేనివాని, భావనా = ఆత్మచింతనయును, న = కలుగనేరదు, అభావయతః = ఆత్మచింతనలేనివాని, శాంతిః = శాంతియు, న = కలుగదు, అశాన్తస్య = శాంతిలేనివాని సుఖమ్ = సుఖము, కుతః = ఎక్కడిది?

తాత్పర్యము:- ఇంద్రియనిగ్రహము, మనస్సంయమములు లేనివాని నిర్మలబుద్ధి కలుగదు. ఆత్మచింతనయును సంభవించనేరదు. ఆత్మచింతన లేనివాని శాంతి లభించదు. శాంతి లేనివానికిక సుఖమెచటిది?

వ్యాఖ్య:- ప్రతిజీవియు పూర్ణసుఖము నిరీక్షించుచున్నాడు. ఆ సుఖ మెచట నున్నది? అది యెట్లు లభించును? దృశ్యవిద్యాసంబంధ, విషయోపభోగ లభించు సుఖము వాస్తవ సుఖము కాదు. అది వికారసుఖము, క్షణికసుఖము, దుఃఖ మిశ్రితసుఖము. అవిచ్ఛిన్న పరిపూర్ణ పరితోషదుఃఖము కలుగజేయ చిత్తమందు శాంతి యేర్పడవలెను. అశాంతమానవునకు సుఖము వీనుకానేరదు. అటుపై అట్టి శాంతి ఏ విధముగ లభ్యమగును? వస్తు ప్రపంచపు పదార్థములను వింతించుటవల్ల కలుగదు. ఒకవేళ ఒకింతకాలిగినను అది నిలువదు. శాశ్వతముగ అన్నివార్ల నైజ మునుగూర్చి చింతించుటవలన, ధ్యానించుటవలనే చిత్తమున శాంతినెలకొనును. నిజ ఆ యాత్మచింతన అశుద్ధమనస్సుగలవారియందు అసాధ్యమైనది. ఎందువలన? బుద్ధి శుద్ధముగానున్నపుడే (మనోనైర్మల్యస్థితియందే) ఆత్మచింతన. వికారము తటస్థించును. అయితే ఆ బుద్ధియొక్క శుద్ధత్వము దేనివలన కలుగును? చిత్తమున విషయసంబంధ ప్రవర్తనవలన దృశ్యవాసనలు లేకయున్నపుడు మాత్రమే బుద్ధి నిర్మలమై యుండును. ఇంద్రియనిగ్రహమువలననే, మనస్సంయమనమువలననే బుద్ధి వికారరహితమగును. ఈ విధముగ బ్రహ్మానందమునకు, నిత్యవిరతిదుఃఖమునకు హేతువు ఇంద్రియనిగ్రహమని తెలుపుచున్నది.

సుఖమును గోరుదువా	—	శాంతిని విడుదుము.
శాంతిని కోరుదువా	—	ఆత్మచింతన చేయుము.
ఆత్మచింతన కోరుదువా	—	నిర్మలబుద్ధి గలిగి యుండుము.
నిర్మలబుద్ధిని కోరుదువా	—	ఇంద్రియనిగ్రహము లేర్పఱుము.

—అని ఈ శ్లోకమున భగవానుడు వివరించుచు సుఖమునకు శీఘ్రమార్గము ఇంద్రియనిగ్రహమునందే కలదని వాసిచ్చినది. కాబట్టి జీవాకాంక్షలను మనోనిగ్రహము పరిపూర్ణముగ సాధించుటయందు శ్రీకృష్ణుడు మార్గదర్శనము చేయుచున్నాడు. ఆ ఇంద్రియనిగ్రహమును ఏ విధముగ సాధించవలయునో తర్వాత అభ్యసించవలయును.

1. ప్రః- సుఖము దేనివలన కలుగును?

   ఉః- శాంతివలన.

2. ప్రః- శాంతి దేనివలన లభించును?

   ఉ- ఆత్మచింతనవలన.

3. ప్ర:- అత్యధికంగా చేసేవాడు ఎలాంటివాడు?

ఉ:- నిష్కాముడైనవాడు.

4. ప్ర:- నిష్కాముడైన వాడెవడు?

ఉ:- ఇంద్రియనిగ్రహమువలన, మనస్సంయమనమువలన, విషయవిరక్తి వలన.

67. ఇన్ద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమివామ్భసి. 67

పదార్థ:- చరతాం = విషయములందు ప్రవర్తించుచున్న ఇంద్రియములలో, యత్ = ఏ ఇంద్రియము, మనః = మనస్సు, అనువిధీయతే = అనుసరించిపోవుచున్నదో, తత్ = ఆ ఇంద్రియము, అస్య = దీనియొక్క, ప్రజ్ఞామ్ = వివేకమును, అంభసి = నీటియందు, నావమ్ = ఓడను, వాయుః = (ప్రతికూల) వాయువువలె, హరతి = తుంబుకొనిపోవుచున్నది!

తా:- విషయములందు ప్రవర్తించుచున్న ఇంద్రియములలో నెద్దానిని మనస్సు అనుసరించి పోవునో, అదొకటి మనుజునియొక్క వివేకమును - జలమందు ఓడను ప్రతికూలవాయువు వెడలుకై లాగుకొని పోవునట్లు - హరించివేయుచున్నది.

(యత్ మనః అనువిధీయతే తత్ = ఏ మనస్సు అనుసరించిపోవుచున్నదో ఆ మనస్సు - అనియు అర్థము చెప్పవచ్చును.)

వ్యాఖ్య:- సాధకుడు ఇంద్రియార్థములను శబ్దస్పర్శాదులందు విరక్తి కలిగి యుండవలెను. అట్లుకాక ఇంద్రియములు విచ్చలవిడిగా విషయారణ్యములందు సంచరించుచుండగా దానివలన కలుగు మహత్తర, వైమానిక ఇచట వర్ణింపబడినది. విషయములందు సంచరించు ఇంద్రియములలో ఏ యింద్రియమును మనస్సు అనుసరించి వర్తించునో అది మేనవేయునో ఆ యింద్రియము వానివి సంపాదికనావమున వడగ్రోయును; నాశకొంపకు నూర్చును. ఈ వెండియ్యమును పోషించుట కీటలు నొక చక్కని దృష్టాంతమును మనము చెప్పబడినది. ఏ ప్రతికూలపు సముద్రమున ప్రతికూలవాయువు, లేక తుపానుగాలి ఓడను అవలోకమునకు తెచ్చివేయునో, లేక సముద్రమునందు కూలద్రోయునో, ఆ ప్రకారమే మనస్సు నెన్నుకొను ఇంద్రియము మనుజుని దైవమార్గమునుండి తప్పించి పాపకూపమున కూలద్రోయుచున్నది. ఒక్క యింద్రియమే యింత అవస్థపాలు చెయ్యగలుండ నా పంచేంద్రియములను మనస్సు అనుసరించిపోవుచో సంసారస్థితి ఏమగునో మీరే తెలుపవలెనా?

కావున మనస్సును పట్టి వివేకవంతముగా జేసి దానిని యింద్రియములవెంట పరుగిడనిచ్చుటలోని చాకచక్యమును, మతియు ఇంద్రియములను మనస్సు అదుపులో

నుంచి విషయములయందు ప్రవర్తించకుండ విరోధించును వానివి తన స్వాధీనమందుంచుకొనవలెను. అట్లుకాక, వానితోబాటు మనస్సుకూడ విషయములపైకి పోయినచో, ఆ యింద్రియములు మనుజునివిద్ధమ, వివేకమును బూడిదపాలు చేయునని యిట చెప్పబడినది. కాబట్టి సాధకుడు తాను సంపాదించిన ఒకింత వివేకము, ఆత్మజ్ఞానము నుద్రక్షితముగ నుండవలెనన, ఇంద్రియద్వారములను మూసివేసి (నిగ్రహించి), విషయవాయువు అందుండి తొంగుండచూడవలెను. శంకరవ్యాఖ్యే ఈ శ్లోకమునందు చెల్లడించబడినది. అనేకమంది సాధకులు ఎంతయో ప్రయత్నముచే ఒకింత ఆత్మజ్ఞానము, ప్రజ్ఞ, వివేకము సంపాదించిరి, అయినతే ఇంద్రియములను విషయములపైకి పరుగులుపెట్టే, లేక, వైరాగ్యము నన్నగిలుటే తమ యీ ప్రజ్ఞనంతను వమ్ముచేసికొనుచుండుట కానబడుచున్నది. అట్టివారికి పాపకూపమున నుండుట కొంతకై ఈ ప్రకారములగు బోధలను భగవాను డిటట సాధించుచున్నాడు. కావున పెట్టే బోధల నాలకించి సాధకులు తమ యుపాసనయందు కడు జాగరూకులై వర్తించవలయును.

ప్ర:- ఇంద్రియములు, మనస్సు విషయములందు సంచరించినచో కలుగు హానియేమి?

ఉ:- అట్లు విషయములందు ప్రతి సన్నివేశమున్న ఇంద్రియములు, మనస్సు మనుజుని (ప్రజ్ఞను) వివేకమును, దైవభక్తిని నశింపజేయును.

॥ కాబట్టి ఇంద్రియనిగ్రహము కలవానియొక్క ప్రజ్ఞయే స్థిరముగ నుండునని వచించుచున్నారు—

68. తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః
ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా. 68

పదార్థ:- మహాబాహో = గొప్పబాహువులుగల ఓ అర్జునా!, తస్మాత్ = అందువలన, యస్య = ఎవనియొక్క, ఇన్ద్రియాణి = ఇంద్రియములు, ఇన్ద్రియార్థేభ్యః = విషయములనుండి, సర్వశః = సర్వవిధములచేత (పూర్ణముగా), నిగృహీతాని = నిగ్రహింపబడినవో, తస్య = అతని యొక్క, ప్రజ్ఞా = జ్ఞానము (వివేకము), ప్రతిష్ఠితా = మిగుల స్థిరమైనది అయియున్నది.

తా:- కాబట్టి ఓ అర్జునా ! ఎవని తన యింద్రియములను విషయములపైకి పోనీయక సర్వవిధముల అరికట్టుచున్నాడో, అతని జ్ఞానమే మిగుల స్థిరమైయుండును.

వ్యాఖ్య:- "సర్వశః" - అని చెప్పబడిన ఇంద్రియములను ఒకింత నిగ్రహించుట చాలదనియు, సంపూర్ణముగ నిగ్రహించవలయుననియు, సర్వవిధముల ప్రయత్నము చేసి ఎన్నిన వానిని లొంగదీసికొనవలయుననియు స్పష్టపరచుచున్నది.

ఇంద్రియార్థములను శబ్దస్పర్శాది విషయములపైకి పోనీయక ఎవడు తన ఇంద్రియములను సంపూర్ణముగ నిగ్రహించునో, అట్టివాని వివేకమే స్థిరముగ నుండునని,

అప్పటివరకు బద్ధిమే ఆత్మదిండు ఫ్లేచత్వమును పొందువరకు భగవాను తీరు వెలువ చూచారు. ఈ ప్రకారముగ ఏదేవే వాళ్ళి చెప్పులువలన మోక్షమార్గమున ఇంద్రియనిగ్రహమున కెట్ట ప్రయత్నమునకంటే తేలుతెల్లమగుచున్నది. 'మాకు దుఃఖము పోవలెను. సంపాదించిన శమించవలెను, మోక్షము కలుగవలెను' అని మనుజు వెలుకుచున్నా రేకాని, దాని కెట్టప్రయత్నము చేయుచుండరు. కావున దుఃఖరాహిత్యమును గోరువారు భగవానుడు తెలిపిన ఈ ఇంద్రియనిగ్రహాది సాధనంమ తప్పక అవలంబించవలెను.

ప్రశ్న- ఎవరియొక్క ప్రజ్ఞ (ఏకము) స్థిరమైయుండునంటే?

ఉ- ఇంద్రియములను నింపూర్ణముగ నిగ్రహించువానియొక్క ప్రజ్ఞ స్థిరమైయుండునని.

ఆ సామాన్య మనుజ ప్రవృత్తికిని సంయమశీలుడైన యోగులయొక్క ప్రవృత్తికి భేదములు తూపుచున్నారు–

69.యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః. 69

పద- సర్వభూతానామ్ = సమస్తప్రాణులకును, యా = ఏది, నిశా = రాత్రియో, తస్యామ్ = దానియందు, సంయమీ = ఇంద్రియనిగ్రహముగల యోగి, జాగర్తి = మేలుకొనియుండును, యస్యామ్ = దేనియందు, భూతాని = ప్రాణులు, జాగ్రతి = మేలుకొనియుండునో, సా= అది, పశ్యతః = పరమార్థతత్త్వమును తెలిసిమనుచున్న, మునేః = (ఆత్మ) మననశీలునకు, నిశా = రాత్రి (భవతి = అగుచున్నది).

యా [illegible] ప్రాణులకు (సామాన్యజనులకు) ఏది (పరమార్థతత్త్వము) రాత్రియై (దృష్టికి గోచరంకాక) యున్నదో, దానియందు ఇంద్రియనిగ్రహపరుడగు యోగి మేలుకొనియుండును (ఆత్మావలోకనము చేయుచుండును). దేనియందు (ఏ శబ్దాది విషయములందు) ప్రాణులు మేలుకొనియున్నారో (అవశ్యతో ప్రవర్తించుచున్నారో) అది (విషయాసక్తులకు) పరమార్థతత్త్వమును దర్శించు మునీంద్రునకు రాత్రిగా యుండును (దృష్టిగోచరంకాకయుండును).

వ్యాఖ్య- ఈ శ్లోకము అలంకారిక భాషలో చెప్పబడినది. "అజ్ఞానులకు ఏది రాత్రియో అది జ్ఞానులకు పగలు, జ్ఞానుల కేది రాత్రియో అది అజ్ఞానులకు పగలు" అని రెండు తెలుపబడినది. దీనిని సూచ్యవ వివరణ:- ఆత్మ, పైవము, ఇంద్రియనిగ్రహము మున్నగు పరమార్థవిషయములు అజ్ఞానుల కేమియును తెలియకు తెలుకొనవలెనను బుద్ధాశమున్న వారుకుండరు. అవిదేవియు వారి దృష్టికి గోచరించవు. అవి వారికి చేదిద్ద దుఃఖము. కావున అవి వారికి రాత్రివంటివని చెప్పబడినది.

ఆ పరమార్థవిషయములందు వారు అజాగరూకులై యుందురు. విముఖులై యుందురు. నిర్లక్ష్యముగ ప్రవర్తించుదురు. కాని సందుమళులైన ఫలసంయోగ్యమైన పుణ్యకర్మ చేయుట చేత కేవలము విరుద్ధముగ నుండును. ఎందువివ, వారు నిరంతరము ప్రపంచమున భ్రాంతిగలిగి యుందురు. అత్మవిషయమై ఎట్టి కాంక్షలేకుండుట. ప్రపంచమున ఒక్కక్షణమైనను విశ్వసించరు. భ్రమాసురాయుండు మేలుకొనియుండును కావున అజ్ఞానులు నిద్రపోవుచుండు వైపవిషయమున ఫలసంయోగమందుట. వారి కేది రాత్రియో అదియే వీరికి పగలు.

మఱియు జ్ఞానులగు మహాపురుషులు ఇంద్రియనిగ్రహపరులై, విషయోపయోగమందు విరక్తి గలిగి వామరూపాత్మకమగు ఈ ద్వైతప్రపంచమును మిథ్యగా భావించుట, ప్రాపంచిక విషయములం దాసక్తిలేక యుండుట. ఇంద్రియాలయమున కెట్టి కార్యము లందు విముఖత్వము గలిగియుండుదురు. అవి వారి దృష్టికి గోచరంబైనను, వినుట ఈ విషయాదులన్నియు, లోనివిశానములన్నియు వారికి రాత్రివంటిలేకయుండు. వారియందు సంయమశీలురు నిదురలోనుచుండురు. కాని అవియే అజ్ఞానుల మహాసంతోషమునందును. అపార్థశమునకు వారియందే ప్రీతిగలుట, వారే మనసంతోషమున కాశ్చేషము చేయుచుండురు. ఆ విషయలోనములందు, వామరూపప్రపంచమందు వారు ఎట్టా జాగరూకులై యుందురు. కాబట్టి అవి వారికి పగలు వంటివి. ఏ ఇంద్రియవిషయములందు జ్ఞానులు నిదురించుచున్నారో, వానియం దజ్ఞానులు మేలుకొనియున్నారు. వారి కేది రాత్రియో వీరికది పగలు.

రాత్రికాలమున వంచలించు అంతువు అనేకములు పెద్ద - పెద్ద పశువులు, గుడ్లగూబ, రాక్షసులు, క్రూరమృగములు మున్నగునవి. మనకు పగలు వాటి కవి రాత్రి మనకు పగలు. అజ్ఞాన తిమిరాంధుల కెట్ట వెలుపువారు. జ్ఞానులు దివచరుల వర్గమునకు చెందినవారు.

"సంయమీ"- అని ప్రయోగించులువలన ఇంద్రియనిగ్రహము చేయుచు ఎట్టి అత్మవిషయమున మేలుకొనగలిగినదియు (జాగర్తి). అట్టి వారియందుమాత్రమే ప్రకాశ (ఆత్మ) కానరాదనియు స్పష్టముగ చేరుచున్నది. ఇట్టియు అత్మాత్మీయ సంయమము (ఇంద్రియనిగ్రహము) వ కెట్టి మహాస్థితిమి కలదో మున్ముందు చర్చించి నిరూపించబడినది.

"పశ్యతో మునేః"- మునులు అనగా మననశీలు వనేకులయిన ప్రపంచాన్ని అబద్ధమని నమ్మినంద మును లందిరు. 'పశ్యతః' అని చెప్పబడినందున భగవంతుని (ఆత్మా) ప్రత్యక్షముగ చూడవచ్చునని, అనుభూతమొనర్చుకోనవచ్చునని మరి స్పష్టమగు చున్నది. అట్టి స్థితిని ప్రతివారున్ను పొందవలసియున్నది.

విషయలోనములు త్యజించువారెవరిదియు, ఇంద్రియనిగ్రహులో అత్మసుఖ మెట్టా మేలుకొనియుండువారెవరిదియు ఈ శ్లోకము బోధించుచున్నది.

ప్ర:- అజ్ఞానికి, జ్ఞానికి గల భేదమేమి?

ఉ:- అజ్ఞాని -{ద్వైతవిషయములవ ప్రవర్తించుకుండును. / విషయభోగములందు సదాప్రవర్తించును.

జ్ఞాని -{ద్వైతవిషయములవ సదాప్రవర్తించుచుండును. / విషయభోగములందు విరక్తి గలిగియుండును.

అ॥ శాంతివి యివరు పొందగలరో రెండు శ్లోకముల ద్వారా చెప్పుచున్నారు—

70. అపూర్యమాణమచలప్రతిష్ఠం
సముద్రమాపః ప్రవిశన్తి యద్వత్
తద్వత్కామా యం ప్రవిశన్తి సర్వే
స శాన్తి మాప్నోతి న కామకామీ. 70

పదా:- అపూర్యమాణమ్ = తరకములచే (నదీజలము మున్నగువానిచే) సంపూర్ణముగ నిండి వలదివదియు, అచలప్రతిష్ఠమ్ = స్థిరమైనదియునిశీగలదియు (పర్వుమీరనిదియు) అగు, సముద్రమ్ = సముద్రమును, అపః = (వది మొదలగువాని) జలములు, యద్వత్ = ఏ రీతిగా, ప్రవిశన్తి = ప్రవేశించుచున్నవో, తద్వత్ = ఆ రీతిగనే, సర్వే కామాః = భోగ్యవిషయములన్నియు, యమ్ = ఏ మనుజుని (బ్రహ్మనిష్ఠుని), ప్రవిశన్తి = ప్రవేశించుచున్నవో (ప్రవేశించి అణగిపోవుచున్నవో), సః = అట్టివాడు, శాన్తిమ్ = శాంతిని, ఆప్నోతి = పొందుచున్నాడు, కామకామీ = విషయాపేక్ష కలవాడు, న (ఆప్నోతి) = పొందడు.

భా:- జలములచే సంపూర్ణముగ నిండినట్టిదియు, నిశ్చలమైనదియు అగు సముద్రమును నదీజలము మున్నగునవి యేప్రకారము ప్రవేశించుచున్నవో, ఆ ప్రకారమే భోగ్యవిషయములన్నియు ఏబ్రహ్మనిష్ఠుని పొంది (అతనిని విక్షుభితము చేయలేక) అణగిపోవుచున్నవో, అతడే శాంతిని పొందుచుగాని విషయాపేక్ష కలవాడుకాడు.

వ్యాఖ్య:- "కామాః" - అను పదమునకు 'కోరికలు' అను అర్థ మిచట చెప్పుట సమంజసముకాదు. ఎందువలన బ్రహ్మజ్ఞానికి, స్థితప్రజ్ఞునకు కోరికలెప్పుడు నుండవు. కావున 'కామ్యన్తే, ఇతి కామాః' అను వ్యుత్పత్త్యర్థమునబట్టి 'భోగ్యవిషయములు' అని అర్థము చెప్పుట మంచిది.

శాంతిని యివరు పొందగలరో ఈ శ్లోకమున వివరింపబడినది. కామమునకు దాసుడు, విషయాపేక్షుడు, కోరికలను కోరుచుండువాడు శాంతి నెన్నటికిని పొంద జాలడని ఇచట స్పష్టముగ చెప్పబడినది. 'స కామకామీ' కోరికలను కోరువాడు, విషయాపేక్ష కలవాడు, కామమును అణుంచివేసినవాడు మాత్రమే శాంతిని పొందగల్గుటకు కారణమును వివరించుటకై ఇచట వొక దృష్టాంతము చెప్పబడినది.

జ్ఞాని యొక సముద్రమునకు పోల్చి చెప్పబడెను. సముద్రము తనలోని ఎంతటి జలము మార్యాదమున కావిరియై మేరదాటకుండగ వరగంతలెదురొచ్చిన ఒక్క అంగుళమైనను తగ్గదు. అట్లే అనేక నదులద్వారా, వర్షములద్వారా ఎంతటి జలము దానియందు వచ్చివడుచున్నను అవసరమైనను పెరుగదు. సముద్రమెంత మంచిది. అట్లే జ్ఞానియగువాడు, స్థితప్రజ్ఞుడు తన యింద్రియములకు శబ్దాదివిషయము లనేకములు గోచరించినను, గోచరించకున్నను నిర్వికారుడుగ నుండును. ఏమాత్రము చలించడు. అతనికి విషయాపేక్ష ఒకింతైనను లేకుండును. 'వద్దేకాదా' అని చెప్పుటలో ఒక విషయముకాదు, అనేక భోగ్యవిషయములున్నిటి పీడవదిలను. అది అటులే అణగిపోవును. వికారమును గలుగజేయదు. అవసరానికి జ్ఞానియున్నాడు ఒకవేళ వైరాగ్యము నిత్యవ్యవహారమున అనేక దృశ్యవిషయములమధ్య దూరిలు తలుపులను, ఇంద్రియములద్వారా యితనికి శబ్దాదివిషయములు గోచరించినను వికారమున్న లేకుండునని భావము.

ఆపూర్యమాణమచలప్రతిష్ఠం
సముద్రమాపః ప్రవిశన్తి యద్వత్
తద్వత్కామా యం ప్రవిశన్తి సర్వే
స శాన్తిమాప్నోతి న కామకామీ. (విప్పుతో)

అని శ్రీవసిష్ఠమహర్షులు వలికినట్లు అన్నిధర్మములకు సంబంధించిన లోకము లందానక్తి లేకుండుటయేయగును. ఒకవేళ అపేక్షయుండినచో అది తీరిన ధన్యుడగుట కొందలేదనియే తాత్పర్యము. సముద్రము మహాలయమునే పరిపూర్ణత్వమైయుండినట్లు జ్ఞాని బ్రహ్మానందమునే పరిపూర్ణుడైయుండును. మఱియు సముద్రము అంతరమై, సుడి తిప్పుతమై యుండునట్లు తీవమ్యస్థితుడు నిర్వికారుడై నిత్యుడై మేరుసమాన గాంభీర్యము గలిగియుండును.

చిన్న చిన్న చెలువులలో, దొరువులలో, సుంకులలో, బావులలో నిండియుండి, నదులలో అధికజలము వచ్చివచ్చినపుడు అవి పొంగి పొరలి పోవుట కానవచ్చును, ఎండలు బాగుగ కాచినపుడు ఫూర్తి యెండిపోవును అట్లే అజ్ఞానుడు స్వాదయమున భోగ్యవిషయములు శబ్దాది విషయములు పరిపూర్ణముగ లభించినపుడే వికారమందియై, చపలచిత్తుడై ప్రవర్తించుచుండును. ఏవిషయములు లభించనిచో శోకాకులుడై, దీనుడై వర్తించుచుండును. ఇదియే జ్ఞానులకు, అజ్ఞానులకు గల భేదము. ఈ భేదమే ఈ శ్లోకమున విరూపించబడినది. మఱియు, కోరికలు కోరువాడు శాంతి పొందలేడని ఎవరుచూచియు చెప్పబడినందున, మనుజుడు కామమును త్యజించి (లేక తనలోనుండి) విషయాపేక్షను వదలి వాంఛారహితుడు ('అకామకామీ') కావలెనుకాని వాంఛావిషయములు (కామ్యములు) ఎన్నటికిని కారాదు.

ఇచట నింకొక రహస్యమున్నదండు. సముద్రము నదీజలములచేగాని, వర్షజలము చేగాని తనకు తానై ఎన్నటికిని కోరదు. అవసరమే వైరాగ్యము వర్ధిల్లదు. అట్లే జ్ఞానియు ఏ విషయమును కోరడు. కాని విషయోపభోగములు ఒకవేళ వైరాగ్యము శబ్దాది

విషయములు తుచ్ఛించినను వానిచే నణగిపోవుతము తొంగకక, నిర్వికారుడై యుండునని భావము.

కాబట్టి శాంతి నభిలషించువారందఱును ఈ శ్లోకమును, అందును ముఖ్యముగ 'విహాయ కామాన్ యః సర్వాన్' అను చివఱిపాదమును బాగుగ మననము చేయుదురు, తమయందున్న ఒక్కొక్క కోరికను బయలుకు లాగిపారవేసి కామరూప పిశాచమువకు తన స్వాధీనమున భనిమంత్రణము చేయుక తత్ఫలితముగ పరమశాంతిని, అత్మానందమును అనుభవించునెయును.

ప్రశ్న:- శాంతిని ఎవరు పొందగలరు?

ఉత్తరము:- ఏ కోరికలు లేనివారు, విషయజ్ఞానమునే విస్మృతముకాని స్వాధీనముకలవారు, నమస్తమును వదలి నిర్వికారుడై చున్నాయనువాడు శాంతిని పొందును. అంతియేకాని, కోరికలను కోరుచుండినవాడెప్పటికిని శాంతిని పొందలేడు.

71. విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాం శ్చరతి నిస్స్పృహ:
నిర్మమో నిరహంకార: స శాన్తి మధిగచ్ఛతి. 71

పదవిభాగము:- యః పుమాన్ = ఏ మనుజుడు, సర్వాన్ = సమస్తమైన, కామాన్ = కోరికలను, శబ్దాదివిషయములను, విహాయ = విడిచి, నిస్స్పృహ: = వానియందు అశలేనివాడును, నిర్మమ: = మమకారములేనివాడును, నిరహంకార: = అహంకారవర్జితుడును అయి, చరతి = వ్యవహరించుచున్నాడో, స: = అతడు, శాన్తిమ్ = శాంతిని, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

తాత్పర్యము:- ఎవరు సమస్తమైన కోరికలను, శబ్దాదివిషయములను త్యజించి వానియం దేమాత్రము ఆశలేక, అహంకారమమకారవర్జితుడై వ్యవహరించునో అట్టివాడే శాంతిని పొందుచున్నాడు.

వ్యాఖ్య:- స్థితప్రజ్ఞుని లక్షణములనుగూర్చి ఇదివఱలో అర్జునుడు నాలుగు ప్రశ్నలడిగెను. అవి యేవనగా—

(1) కా భాషా (అతని లక్షణమెట్టిది?) (2) కిం ప్రభాషేత = ఏమి పలుకును? (3) కిమాసీత = ఏరీతి మసలును? (4) వ్రజేత కిమ్ = ఎట్లు సంచరించును?

(1) ఇరువది 55వ శ్లోకమునుండి అర్జునుడు చివఱవఱకును చెప్పినదియిదియే. స్థితప్రజ్ఞుని లక్షణమునుగూర్చియే కావున అది మొదటి ప్రశ్నకు సమాధానమగును. (2) 55వ శ్లోకమునుండి 57వ శ్లోకము వఱకు రెండవ ప్రశ్నకు సమాధానము. (3) 58వ శ్లోకమునుండి 61వ శ్లోకము వఱకు మూడవప్రశ్నకు సమాధానము. (4 మూడవ అనుబంధము 61 వ శ్లోకములోని 'యుక్త ఆసీత' - అని ప్రత్యుత్తరము). (4) 71వ

శ్లోకము చాల్చవ ప్రశ్నకు సమాధానము - 'వ్రజేత కిమ్' అనుదానికి 71వ శ్లోకములోని 'చరతి నిస్స్పృహ:' అనునది ప్రత్యుత్తరము] శాంతి యొనరించుటలో మరల ఈ శ్లోకమున విశదీకరించుచున్నారు. శాంతిని, సుఖమును పొందదలచువారందఱును వాళ్ళు అతి ముఖ్యమైన పాఠములను అవలంబించవలసియుండును. అవియే యవియ - (1) సమస్తమైన కోరికలను, శబ్దాదివిషయములను త్యజించుట (2) వానియందే మాత్రమును అభిలాష లేకుండుట (3) అహంకారమును పారద్రోలుట (4) మమకారమును విసర్జించుట. ఇందొక్కొక్క దానిని గూర్చి యంత్రేనమూ విచారించెదము. (1) స్థితప్రజ్ఞ మెట్టిస్థాయియందున 'ప్రజహాతి యదా కామాన్ సర్వాన్' - అను విషయమునే అనగా సమస్తములైన కోరికలను విడనాడవలెనను దానినే భగవానుడు మఱల నిట్లాజ్ఞ యించుచున్నారు. 'సర్వాన్' (సమస్తములైన) అను పదమును బాగుగ గమనించ వలయును. ఏఒక్క కోరికయు, విషయమునను స్వాధీనమున మిగిలియుండరాదని భావము. ఏలనన, అదియే వెలిగి వెలిగి విస్తరించి పాతకునకు ఉపద్రవము తెచ్చిపెట్టునందు. కావున అన్నిటిని త్యజించివై చి స్వాధీనమును విశేషవానసాహితముగ చేసుకొనవలెను. (2) విషయములను, వాంఛలను తొలగించినను మఱల వానిని గూర్చిన అభిలాషాది, వసన్నరూపమునావి గలుగుచీయుక నిస్స్పృహుడై మెలగవలెను. (3) అహంకారమును దరికిచేర్చరాదు. వాస్తవముగ తాము అత్యల్పులని దేహాది ఉపాధిరూపము కాదు. కావున అత్యల్పమనుకొని దేహాదులందహంభావమును విసర్జించవలయును. (4) దేహమే తనదికానివుడు దేహమునకు బయటుగం డ్రోతశోభంద్రాది వస్తాశ్రయులు తనవి యెట్లగును? కాబట్టి వానియందు మమత్వమును త్యజించవలెను — ఈ ప్రకారముగ ఈ వాళ్ళను సాధనములను అవలంబించినో అతడు పరమశాంతిని బడయుగలడని భగవానుడు తెలుపుచున్నారు. అని దేనివా చీమంపాదుశ్రమువ తొలగ్గినవి అశాంతిని, దుఃఖమును పొందుచుండును.

ఈ శ్లోకమున 'యః' (ఎవరు) అని దుష్పద ప్రయోగము చేయుటచేతనే వై అర్థములు గలవాడెవడైనను సరియే, ఏ జాతి ఏ కుల స్త్రీపురుషులైనను, క్షీణుడైనను, పురుషుడైనను, పండితుడైనను శాంతిని, మోక్షమును తప్పక పొందుగలుగునని స్పష్టమగుచున్నది. ఈతయం దిట్టి ఏకాం భావముతో సర్వత్ర ప్రకటింపబడియున్నవి.

ప్రశ్న:- శాంతిని ఎవరు పొందినట్లగును?

ఉత్తరము:- (1) కోరికలను, విషయములను అప్పటి వదలినవాడును (2) స్వాధీనమును వీడుటందును అభిలాష లేనివాడును (3) అహంకారమును పారద్రోలినవాడును (4) మమకారమును వదలినవాడును - అగు మనుజుడు శాంతిని పొందినట్లగును.

॥ ఇట్లు నిర్వికల్పస్థితిని అంత్యకాలమువఱకును నిలిచియుండునెడలను, దానివలన మోక్షమును లభించునెడలను దోరించుచున్నాయి—

విషయములు తుచ్ఛించినను వానిచే ఎట్టిమాత్రము లొంగకొక, నిర్వికారుడై యుండునని భావము.

కాబట్టి శాంతి కలిగింపవారందరును ఈ శ్లోకమును, అందును ముఖ్యముగా 'ఏవ్వా మాప్తుతి న కామకామీ' అను చివరిపాదమును బాగుగ మననము చేయుచు, తెలియందున్న ఒక్కొక్క కోరికను బయలుకు లాగిపారవేసి కామరూప పిశాచమువకు తావు వ్యాపియుయున్న మనసంతైనను చోటీయక తత్వరితముగ పరమశాంతిని, ఆత్మానందమును అనుభవించవలయును.

ప్ర:- శాంతి ఎవరు పొందగలరు?

ఉ:- ఏ కోరికలు లేవారు. విషయాలంబులే నిశ్చితమొకాని వ్యాపియుయుకలవారు. ఏమియును వలె నిర్వికారుడై యొప్పారుటాను శాంతి పొందును. అంతియేకాని, కోరికలను కోరుచుండునా పెట్టలేని శాంతి పొందలేదు.

71. ఏవాయు కామాన్ యుత్సర్వాన్ పుమాం శ్చరతి నిస్స్పృహ:
నిర్మమో నిరహంకార: స శాన్తి మధిగచ్ఛతి. 71

పదా:- యుం పుమాన్ = ఏ మనుజుడు, సర్వాన్ = సమస్తములైన, కామాన్ = కోరికలను, శబ్దాదివిషయములను, ఏవాయు = విడిచి, నిస్స్పృహ: = వానియందు ఆశలేనివాడును, నిర్మమ: = మమకారములేనివాడును, నిరహంకార: = అహంకారవర్జితుడును అయి, చరతి = సంచరించుచున్నాడో, స: = అతడు, శాన్తిమ్ = శాంతిని, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

తా:- ఎవరు సమస్తములైన కోరికలను, శబ్దాదివిషయములను త్యజించి వానియం దేమాత్రము ఆశలేక, అహంకారమమకారవర్జితుడై ప్రవర్తించునో అట్టివాడే శాంతిని పొందుచున్నాడు.

వ్యాఖ్య:- ప్రస్తుతమున్న శ్లోకములయందుగూర్చి ఇదివఱలో అర్జునుడు నాలుగు ప్రశ్నలడిగెను. అవి యేవియనిన—

(1) కా భాషా (అటు శ్లోకములెట్లు?) (2) కిం ప్రభాషేత = ఏమి పలుకును? (3) కిం ఆసీత = ఏరీతిని యుండును? (4) వ్రజేత కిమ్ = ఎట్లు సంచరించును?

(1) రెండు 55వ శ్లోకమునుండి అధ్యాయము చివరవఱకును చెప్పినవియన్నియు స్థితప్రజ్ఞుని వర్ణనాస్వరూపములుగానే కావున అవి మొదటి ప్రశ్నకు సమాధానములగును. (2) 55వ శ్లోకమునుండి 57వ శ్లోకము వఱకు రెండవ ప్రశ్నకు సమాధానము. (3) 58వ శ్లోకమునుండి 61వ శ్లోకము వఱకు మూడవప్రశ్నకు సమాధానము. (4 మూడవ అనుబంధ 61 వ శ్లోకములోని 'యుక్త ఆసీత' - అని ప్రత్యుత్తరము). (4) 71వ

శ్లోకము నాలవ ప్రశ్నకు సమాధానము - 'వ్రజేత కిమ్' అనుదానికి 71వ శ్లోకములోని 'చరతి నిస్స్పృహ:' అనునది ప్రత్యుత్తరము] శాంతి మొదటి అధ్యాయంలో మరియు ఈ శ్లోకమున విశదీకరించుచున్నారు. శాంతిని, మోక్షమును పొందదలచువారందఱును నాలుగు అతి ముఖ్యమైన పాదనలను అవలంబించవలసియుండును. అవియే యివి - (1) సమస్తమైన కోరికలను, శబ్దాదివిషయములను త్యజించుట (2) వానియందే మాత్రమును ఆశలేక వీడుండుట (3) అహంకారమును పారద్రోలుట (4) మమకారమును విసర్జించుట. ఇందొక్కొక్క దానిని గూర్చి వివరించెదము. (1) స్థితప్రజ్ఞుడు పుట్టపారంభమున 'వ్రజేత్ యది కామాన్ సర్వాన్' - అను విషయమునే అనగా సమస్తములైన కోరికలను విడనాడవలెనను దానినే భగవానుడు మఱల నిట్లు వచించుచున్నాడు. 'సర్వాన్' (సమస్తములైన) అను పదమును బాగుగ గమనించవలయును. ఏఒక్క కోరికయు, విషయమున్ను హృదయమున మిగిలియుండరాదని భావము. ఏలనన, అదియే పెరిగి పెరిగి విస్తరించి పొరకునకు ఉద్భవము తెచ్చిపెట్టగలదు. కావున అన్నిటిని త్యజించివై వ్యాపియుయును విశేషచైతన్యసహితముగా చూచుచవలె. (2) విషయములను, వాంఛలను తొలగించినను మఱల వానిని గూర్చిన ఆలోచనాది, సంస్మరణముగాని గలుగనీయుక నిస్స్పృహుడై మెలగవలెను. (3) అహంకారమును రవికించేర్చరాదు. వాస్తవముగ తాను అట్టిదేమీ కాని దేహాది ఉపాధిభావము కాదు. కావున అత్మభావనగల్గి దేహాదులందహంభావమును విసర్జించవలయును. (4) దేహమే తనదికానివుడు దేహమునకు బయటుగల క్షేత్రగేహాలందాది వస్తువులు తనవి యెట్లగును? కాబట్టి వానియందు మమత్వమును త్యజించవలెను — ఈ విధమున ఈ నాలుగు సాధనములను ఎవడమ్మష్ఠించునో అతడు పరమశాంతిని పరిపూర్ణముగా పొందుచున్నాడు. అవి లేనివా దేహంపాంచభౌతికమున తొల్గించి అశాంతిని, దుఃఖమును పొందుచుండును.

ఈ శ్లోకమున 'యుం' (ఎవడు) అని యుపయోగ ప్రయోగమును చేయుటలోనివై అర్థతత్వ గంభీరవలయము పరిణమించి, ఏ జాతి మత కుల వర్ణమంతు లెంచి నవారైనను, స్త్రీయైనను, పురుషుడైనను, బ్రహ్మాదులైనను శాంతిని, మోక్షమును తప్పక పరిపూర్ణముగాంచుని నిస్సందేహముచున్నది. గీతయం దిట్టి విశాల భావముతోనే సర్వత్ర ప్రకటింపబడియున్నది.

ప్ర:- శాంతి ఎవరు పొందగల్గుదు?

ఉ:- (1) కోరికలను, విషయములను అన్నిటిని విడనాడినవారును (2) దృశ్యవస్తువులందును ఆశలేక వీడినవారును (3) అహంకారమును పారద్రోలినవారును (4) మమకారమును విడిచినవారును - అను మనుజులు శాంతిని పొందగల్గుదురు.

ఆ॥ ఇట్లు నిర్విషయస్థితిని అంత్యకాలమువఱకూడ నిలిచియుండవలెనియు, దానివలన మోక్షము లభించుననియు బోధించుచున్నారు—

72. ఏషా బ్రాహ్మీస్థితిః పార్థ నైనాం ప్రాప్య విముహ్యతి
స్థిత్వాస్యా మన్తకాలేపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి. 72

పదచ్ఛేదము:- పార్థ = ఓ అర్జునా!, ఏషా = ఇది, బ్రాహ్మీస్థితిః = బ్రహ్మానందంతో కూడినస్థితి, ఏనామ్ = దీనిని, ప్రాప్య = పొంది, న విముహ్యతి = వివేకాన్ని తిందదు, అన్తకాలేపి = అంత్యకాలమందుగూడ, అస్యామ్ = ఈ స్థితియందు, స్థిత్వా = నిలిచి, బ్రహ్మనిర్వాణమ్ = బ్రహ్మానందమును (మోక్షమును), ఋచ్ఛతి = పొందుచున్నాడు.

తా:- అర్జునా! ఇదియంతయు బ్రహ్మానందంతో కూడిన స్థితి; ఇట్టి బ్రాహ్మీస్థితిని పొందినవాడు మళ్ళ మొన్నటిని వివేకాన్ని తిందదేరడు. అంత్యకాలమునందు గూడ ఇట్టి స్థితియందున్నవారు బ్రహ్మానందరూప మోక్షమును పడయుచున్నారు.

వ్యాఖ్య:- స్థితప్రజ్ఞని పంచందములుగ వింతవింతలకు తెలుపుచువచ్చిన పాదవలము- అనగా ఇంద్రియనిగ్రహము, విషయత్యాగము, అహంకార మమకార రాహిత్యము మున్నగువానిని చేయుచురాగా జీవబ్రహ్మైక్యము సిద్ధించును. శోకము భ్రమరముగా మారు చందమున జీవుడు బ్రహ్మస్వరూపుడై వెలయును. అదియే బ్రాహ్మీస్థితి. అట్టి స్థితియందు మన వాడు బ్రహ్మానందలహరిలో తేలియాడుచు సాంసారికక్రమలను, వివేకాన్ని మరల మొన్నటిని పొందకనే యుండును.

"అన్తకాలేపి"-అనెప్పుడములో 'అపి' అను శబ్దమునకు 'కూడ' అని అర్థము. 'అన్తకాలేపి' అనగా అంత్యకాలమునందుగూడ— ఇట్టి బ్రాహ్మీస్థితియం దుండువాడు నిర్వాణరూపమగు మోక్షమును పడయును అని భావము. అంతియేకాని అంత్యకాలమందు 'మాత్రమే' అని యిటులు చెప్పబడలేదు. అట్లు చెప్పయుండినచో అనగా జీవితమంతయు పోరులలో వ్యవహరించి బ్రహ్మజ్ఞానమును అంత్యకాలమునకు వాయిదా వేయుదురు. అయితే పాపపాలమునాని, బోధించువారు లేకపోవుటవలనాని, లేక మఱేదో కారణములేనాని జీవితమంతయు గడపుచుండి మూర్ఖ తలంచెక వార్ధక్యమున, లేక అంత్యకాలమూ దైవచింతన ప్రారంభముచేసిన, అది మంచిదేకాని శరీర దౌర్బల్యాదులచే అట్టివి పాపవు చక్కగా జరుగదు. మఱియు ఈ వరమార్థపాదము, ఇంద్రియనిగ్రహాదులు కామజయము ఒక్కరోజులో సిద్ధించువదికాదు. అనేక జన్మార్జిత మతివి వాసనలు ఒక క్షణములో మాయమైపోవునా? ఎంతయో దీర్ఘకాలము బుద్ధి బలముతో, వివేకాన్వేషణతో జీవనపాదన చేయనే సిద్ధించును. కావున ఆరోగ్యము, బలము, వైద్య, వివేకి దా.. గలిగియున్న రాయోపవకాలములే అధ్యాత్మికపాదనలకు వరిపైన వేలు. కనుకనే ధనామరు గీత - 6వ అధ్యాయమున—

'తప్యాత్మశ్రేయసి కాలే మామమస్మర యుధ్యచ' ఎల్లకాలమందును ధనవ్రింపుచ చేయుమని చెప్పకేకాని వివేకాలమందే యని చెప్పలేదు. మఱియు జీవితమంతయు ఏ పాపవ చేయుదురో, ఏ నామము నెమ్మరించుదురో, అంత్యకాలమున అదియే అబ్బుటకు వమ్ము. అట్లుకాక వరిగా అంత్యకాలమునవే ప్రారంభించినో (మంచిదేకాని) అర్జున భగవత్స్మృతి చెప్పగ గలుగుట దుర్లభము. కాబట్టి అంత్యకాలమున దైవస్థితిలో వివేకవి కలుగులటకును జీవితమంతయు దానినిగూర్చిన ప్రబలప్రయత్నము గావింపవలెను.

మఱియు 'అంత్యకాలము' ఎలానివిమయమున వచ్చునని విశ్లేషించి చెప్పుట కెరకిని పాద్యవడదు. అందువలన ప్రతినిమిషమును, దాల్యయౌవనములనుగూడ దైవచింతా మయముగ వొనర్చినచో బ్రాహ్మీపాదయందు గడిపినచో ఇక అంత్యకాల మెప్పుడు తటుస్థించినవేమి? మరణ మెప్పుడు సంభవించినవేమి? కాబట్టి పాదకు జీవితయున్న కడుజాగరూకులై వార్ధక్యముకొనకు వేచియుండక, అంత్యకాలము కొనకు విశ్లేషించక బాల్యయౌవనాదులందునూడ బ్రాహ్మీస్థితియొక్క అనుభవమునందు విలసిల్లుచుండుటగుచ మూడవలెను.

ప్ర:- బ్రాహ్మీస్థితి యనగానేమి?

ఉ:- ఇంద్రియనిగ్రహ, కామజయాదులచేను, అత్మసంతుష్టచేను గలుగు బ్రహ్మానంద స్థితియే అది.

ప్ర:- ఆ స్థితి యిప్పుడు కలిగియుండునెట్లు?

ఉ :- బాల్యయౌవనములందును, అంత్యకాలమందుగూడ.

ప్ర:- దానివలన గలుగు ప్రయోజనమేమి?

ఉ:- జీవుడు బ్రహ్మానందమూర్తియను మోక్షమును పడయును.

ఓం

ఇది శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే సాఖ్యయోగోనామ

ద్వితీయోధ్యాయము

ఈ పుస్తకమును శ్రీమతి శ్రీమతులు, బ్రహ్మవిద్యలు, యోగశాస్త్రములు,
శ్రీకృష్ణార్జునసంవాదమును ఈ తాత్పర్యంతో సాఖ్యయోగమును

రెండవ అధ్యాయము

ఓం తత్ సత్

కర్మ యోగము



౮ "మేవాధిపతే వహ్నిర్యథాదర్శోమలేవయ
యు. శ్చేవావృతో గర్భస్తథేదమావృతమ్. (3-38)

పొగచేత గ్లేయు, మురికిచేత అద్దమును, మావిచేత గర్భమందలి యుప్పు ఏ ప్రయుంతంగాయు ఈ కామముచేత ఈ అత్మజ్ఞానమును కప్పబడియుండును.

శ్రీ భగవద్గీత

అర ఏతిహాసాధ్యాయం

మూడవ అధ్యాయము

కర్మయోగం

కర్మయోగము

ఈ అధ్యాయమంతటిలో సారం —

"కర్మయోగము" - లోకమున కర్మనేయక ఏ జీవియు ముండలేదు. కాని వారికి విముక్తమునైన కర్మంను వారు తప్పక నిష్కామబుద్ధితో చాచరించవలయును. తమ విద్యుక్తకర్మమును ఎలాచేసినచేత ఈశ్వరార్పణబుద్ధితో చాచరించవలెను. ఈ యీ కార్యములను మనుజు చేయుట కాచరించవలయునో, చాని చాచరించినచో కలుగు నవకారమేమియో, ఆచరించినచో కలుగు మేలెద్దియో, ఏ కర్మ బంధమును గల్గిం చునో, ఏ కర్మ ముక్తికి దారితీయునో - ఈ ప్రకారమైన కర్మలు ఎందుకరించిన వివిధ విషయములు వివరముగా ఈ అధ్యాయమున చర్చించుటయుండుటచేతనే దీనికి కర్మయోగమని పేరుపెట్టబడినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు:-

(1) అనాసక్తిభావముతో విహితకర్మల చాచరించుట ఉత్తమమని విధించుట (1నుండి 8 శ్లోకము వఱకు)

(2) ఎలాచేసినచేత చేయబడు కర్మ దుష్టమేయని తెలుపుచు అట్టి దుష్టమగు చాచరించుటచేత యీ వ్యక్తికిని లోకమునకును కలుగు అనర్థములను తెలియజేయుట. (9నుండి 16వఱకు)

(3) జ్ఞానియు, సామాన్య ప్రజానుయిన్ను లోకసంగ్రహార్థము కర్మలాచరించుటయే యుండు చుండి చేయవలయును. (17నుండి 24వఱకు)

(4) అజ్ఞానియొక్కయు, జ్ఞానియొక్కయు లక్షణములను చెప్పుటచేత, రాగద్వేషరహితముగ కర్మనాచరించుటయే యుత్తమమని యుద్బోధించుట. (25నుండి 35వఱకు)

(5) కామక్రోధాదులు స్వభావమును, వానిని అణుంచు పద్ధతిని తెలియజేయుట.
(36 నుండి 43వశ్లో.)

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకు గల సంబంధము:-

క్రిందటి అధ్యాయములో సాఙ్ఖ్యయోగములయొక్క ప్రాధాన్యమును భగవానుడు అంద మును జ్ఞానోపదేశమును అర్జునునకు గావించిరి. మరల మధ్యలో నిష్కామకర్మయోగమును గూర్చిన ప్రశంస సాకీంతగావించిరి. అర్జునుడు మరల స్థితప్రజ్ఞని లక్షణములను, ఇంద్రియనిగ్రహాదిసాధనము వలన మహోన్నతమును ప్రాప్తిస్థితిని, జ్ఞానసాధనమును వర్ణించి చెప్పెరి. అరియంతయు విని అర్జునుడు జ్ఞానమే కర్మకంటె వధికమని భగవానుడు నిర్ణయించినట్లు భావించి జ్ఞానమే గొప్పదని భగవానుని యభిమతమైనచో నన్నెందుకీ కర్మరంగమున - యుద్ధమును ప్రచండకర్మక్షేత్రమున వారు దింపుచున్నారను సంశయము గలిగి భగవానుని తిరిగిందివిధముగ ప్రశ్నించుచున్నాడు—

అర్జున ఉవాచ :-

1. జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన
తత్కిం కర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ. 1

అర్జున ఉవాచ = అర్జునుడు చెప్పెను—

ప||:- జనార్దన = ఓ కృష్ణా!, బుద్ధి = జ్ఞానము, కర్మణ: = కర్మముకంటె, జ్యాయసీ = శ్రేష్ఠమైనది (అని), తే = నీయొక్క, మతాచేత్ = అభిప్రాయమైనచో, అత్ = అట్లయిన, కేశవ = ఓకృష్ణా!, ఘోరే = భయంకరమైన, కర్మణి = (యుద్ధమను) కర్మమునందు, మాం= నన్ను, నియోజయసి = ప్రవర్తింపజేయుచున్నావు, కిం = దేనికొరకు ?

తా:- అర్జునుడు చెప్పెను — ఓ కృష్ణా! జ్ఞానము కర్మముకంటె శ్రేష్ఠమైనదని నీ యభిమతమగుచో, మఱి యీ భయంకరమైన (యుద్ధ) కర్మమునందు నన్నేల ప్రవర్తింపజేయుచున్నావు ?

వ్యాఖ్య:- ఇరుల బుద్ధియునూ జ్ఞానము. క్రిందటి అధ్యాయమున 49, 50, 51 శ్లోకములను భగవానుడు చెప్పినపుడే – అసగా కర్మకంటె బుద్ధియోగము శ్రేష్ఠమని వెల్లడించినపుడే అర్జునుని మనంలోని శంకలన్నీ తీసివేసి ముందుకు తీసికొని పోవుటకు అవసరమైన ప్రశ్నలు అడిగి యుండవచ్చును. "నీవు, భగవానుడు కర్మంటుండే నీ అధికారము గలదు, (కర్మణ్యేవాధికారస్తే 2-47) కర్మలను చేయుము (కురు కర్మాణి 2-48) కాబట్టి లెమ్ము, యుద్ధము చేయుము (తస్మా ద్యుధ్యస్వ 2-18) అని ఒకచెప్పి మరల బుద్ధియోగముకంటె కర్మ చాల తక్కువైనది (దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగా ద్ధనంజయ 2-49) అని చెప్పెదవే! ఈ పరస్పరవిరుద్ధములుగ మన్నదే!" ఈ ప్రకారముగ సందేహించి రెండవ

అధ్యాయమునలో 49, 50, 51 శ్లోకములను భగవానుడు చెప్పినపుడే తన సంశయము వానినుండి వెల్లడించియుండవచ్చును. కాని మెలమెల్లనే శ్రీకృష్ణమూర్తి "బుద్ధి యెపుడు సమాధియందు నిలుకడపొందునో, అపుడు (తీర్థప్రశ్నకర్తవు) యోగమును బడయగలవు' అని తోచిన, తక్షణమే అర్జునుడు సమాధియనేది ఏలాగున ఉంటుంది వాని (స్థితప్రజ్ఞని) లక్షణములను తెలిసికొనవలెనను ఉత్సుకత కలిగి, తానే ముందుగా ప్రశ్నించబోవును. అట్లనే దానికి సమాధానముగ స్థితప్రజ్ఞలక్షణములను భగవానుడు చెప్పి పూర్తిచేసినపిమ్మట అర్జునుడు తన సందేహమును వెలువరిచి వాని యుత్తరమును వినెను. ఈ మూడవ అధ్యాయ ప్రారంభముననగ రెండు శ్లోకములు ఆ సందేహమును సూచించునవే యుండము.

2. వ్యామిశ్రేణేవ [1] వాక్యేన బుద్ధిం మోహయసీవ మే
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్. 2

ప||:- వ్యామిశ్రేణ = మిశ్రమమైనదానివలెనున్న, వాక్యేన = వాక్యమునకే, మే = నాయొక్క, బుద్ధిం = బుద్ధిని, మోహయసీవ = కలవరపెట్టినట్లుగా (ఉన్నావు), అనఘ= నేను, యేన = దేనిచేత, శ్రేయ: = శ్రేయమును, ఆప్నుయామ్ = పొందుదునో, తత్ = అట్టి యొకదానిని (కర్మనో, లేక జ్ఞానమో), నిశ్చిత్య = నిశ్చయించి, ఏకం = చెప్పుము.

తా:- (ఓ కృష్ణా!) మిశ్రమమైనదానివలెనున్న వాక్యములచేత బాబుద్ధిని కలవరపెట్టు చున్నట్లున్నారు. కావున నేను దేనిచే శ్రేయమును పొందగలనో అట్టి యొకదానిని (కర్మ, జ్ఞానములలో) నిశ్చయించి నాకు తెల్పుడు.

వ్యాఖ్య:- 'ఇవ' (వలె) అను పదమును అర్జునుడు రెండు సార్లు యుయోగించుటలో శ్రీకృష్ణమూర్తి పొందికగ కలపబడిన వాక్యములను, సందిగ్ధవచనములను చెప్పుచున్నను అర్జునునకు తన అభ్యాసమునుబట్టి ఆ పదము గన్పట్టుచున్నదని భావము మాత్రమందుంచుకున్నది.

॥ అర్జునుని యీ ప్రశ్నకు భగవానుడు సమాధానమనునట్లు మోక్షప్రాప్తికిగల రెండు మార్గములను తెలుపుచున్నారు—

శ్రీ భగవానువాచ:-

3. లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్. 3

శ్రీ భగవానువాచ = శ్రీ భగవంతుడు చెప్పెను—

---

1. వ్యామిశ్రేణేవ - పాఠాంతరము

టీక:- అనఘ = పాపరహితుడవగు ఓ అర్జునా !, పురా = పూర్వము, లోకేస్మిన్ = ఈ లోకమునందు, మయా = నాచేత, పాంఖ్యానామ్ = పాంఖ్యులకు (జ్ఞానమార్గావలంబులకు), జ్ఞానయోగేన = జ్ఞానయోగమునుచేతను, యోగినామ్ = యోగులకు (కర్మమార్గావలంబులకు), కర్మయోగేన = కర్మయోగమునుచేతను, ద్వివిధా = రెండువిధములుగ, నిష్ఠా = అనుష్ఠానక్రమము, ప్రోక్తా = చెప్పబడినది.

శ్రీ భగవానుడు పలికెను —

తా:- పాపరహితుడవగు ఓ అర్జునా! పూర్వ మీలోకమున పాంఖ్యులకు (తత్త్వ విచారణాపరులకు) జ్ఞానయోగము, యోగులకు కర్మయోగము అను రెండు విధములగు అనుష్ఠానము నాచే చెప్పబడియుండెను.

వ్యాఖ్య:- "అనఘ" — 'పాపరహితుడా' యని అర్జునుని శ్రీకృష్ణమూర్తి యిట సంబోధించిరి. చిత్తము పాపరహితమగునపుడే అందు బ్రహ్మవిద్య చక్కగ ప్రవేశింపను. గుడ్డకు మురికి పడలిపోయినపిమ్మటనే రంగువేయుము. వేదాంతబోధకు, ఆత్మవిచారణకు అర్జునుడు అనుపత్యము (పాపరాహిత్యము) ద్వారా అర్హతము సంపాదించుకొనెను. అర్జునుడు పాపరహితుడు కనుకనే శ్రీకృష్ణమూర్తి అతని యోగ్యతము గుర్తెఱంగి గీతాజ్ఞానమును ఆధ్యాత్మికోపదేశము పలికి గావించిరి.

జీవులలో వారివారి మనస్తత్వము ననుసరించి ఒక్కొక్కరికి ఒక్కొక్క మార్గమునందు ప్రీతిగలిగియుండును. కొందఱికి తత్త్వవిచారణయందు అనక్తిగలిగి యుండును. వీరు సాంఖ్యులు, జ్ఞానయోగులు. ఇట్టివారికి అనుగుణ్యమైనదోర జ్ఞానయోగమేయగును. ఈ తరహావారికి సృష్ట్యారంభమున, (లేక పూర్వకాలమున) భగవానుడు జ్ఞానయోగమును పాఠ పద్ధతిని ఉపదేశించిరి. మఱికొందఱికి కర్మమార్గమున ప్రీతిగలిగియుండును. వారు యోగులు. అట్టివారికి వారి సంస్కారము ననుసరించి బోధించదగు విద్య కర్మయోగమే యగును. కావున అట్టి కర్మయోగమునే వారికి పూర్వము పరమేశ్వరుడు బోధించిరి. వారివారి పాఠనము వారిస్వేచ్ఛానుకూలురు పరస్పరతంత్రులు. ఇట బలాత్కారమేమియు లేదు. ఏలయనిన, ఒకవిధానమును ఒకరిప్రవృత్తికి విరుద్ధముగ అతనిపైరుద్దినచో, అది కృతిమముగానుండి అతనికి ఉన్నతిని గలుగజేయజాలకుండును. ఒక గమ్యస్థానమును చేరుటకు అనేక మార్గములుండవచ్చును. ఒక శిఖరము చేరుటకు నెక్కిదారులుండవచ్చును. ఏ దారిగుండా ప్రయాణము సల్పినను తుదకు అందరును గమ్యస్థానమునే చేరుదురు. కాబట్టి యెవరి మనస్సు ఏ మార్గమునందు ప్రీతిగందైయుండునో, వారు ఆ మార్గమున శ్రద్ధాభక్తులతో ననుసరించి ఇక్ష్యమగు పరమాత్మను చేరవచ్చునని భగవాను డిటు తెలుపుచున్నారు. గీతయం దనేక యోగములు పలింపబడినప్పటికిని అవ్వటిని ప్రధానముగ ఈ రెండు యోగముల (జ్ఞాన, కర్మయోగముల) క్రిందనే విరజింపవచ్చును.

పూర్వమెవుడో (సృష్ట్యారంభమున) శ్రీకృష్ణ డీ రెండుయోగములను బోధించి రని తెలుపబడుటవలన శ్రీకృష్ణుడు త్రికాలాబాధితుడు, దేశకాలాదులనే పరిచ్ఛిన్నుడు కానివాడనియు, పాక్షాత్పరమాత్మయే యనియు స్పష్టమగుచున్నది.

ప్ర:- పూర్వము భగవానుడు ఏమేమి తరించుట కెన్ని మార్గములను బోధించెను? అందేవి?

ఉ:- రెండు మార్గములను బోధించెను. (1) జ్ఞానయోగము (సాంఖ్యుల ఉపయోగార్థము) (2) కర్మయోగము (కర్మయోగుల ఉపయోగార్థము).

అ॥ ఈ రెండు మార్గములందును కేవలము కర్మలను త్యజించినంత మాత్రముచే మోక్షము లభించదని పలించుచున్నారు—

4. న కర్మణా మనారమ్భా న్నైష్కర్మ్యం పురుషోశ్నుతే
న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి. 4

టీక:- పురుషః = మనుజుడు, కర్మణామ్ = కర్మలయొక్క, అనారమ్భాత్ = ఆచరించక పోవుటవలన, నైష్కర్మ్యమ్ = నిష్క్రియమును అత్మస్వరూపస్థితిని, న అశ్నుతే = పొందడు, సన్న్యసనాదేవ = కర్మత్యాగముచేయుట మాత్రము వలనే, సిద్ధిమ్ = మోక్షమును, న చ సమధిగచ్ఛతి = పొందనేపొందడుగదా!

తా:- మనుజుడు కర్మం వాచరించకపోవుటవలన నిష్క్రియమును అత్మస్వరూపస్థితిని పొందజాలడు. కర్మత్యాగమాత్రముచే మోక్షసిద్ధిని ఎవరును పొందనేరరు.

వ్యాఖ్య:- ఈశ్లోకమునందలి మొదటిపాదము కర్మమార్గమును గూర్చియు, రెండవ పాదము జ్ఞానమార్గమునుగూర్చియు వివరించినది. కర్మమార్గము ననుసరించువాడు తన విద్యుక్తధర్మమును, తన కర్తవ్యమును, తన విహితకర్మమును (నిష్కామముగ) ఆచరించకపోయినచో వానికి చిత్తశుద్ధి గలుగదు. అత్తఱి దుస్తరమైన నైష్కర్మ్య అత్మ స్థితిని వేఁజాలడు. అట్లే జ్ఞానమార్గమునం దుండువాడును బాహ్యానుష్ఠానమాత్రముచే, కర్మత్యాగమాత్రముచే మోక్షసిద్ధి నెన్నటికిని బడయజాలడు. ఏలయనిన మోక్షమునకు అంతరంగానుష్ఠానము, బాహ్యానుష్ఠానము ముఖ్యముగ కావలసియున్నది. ఈ ప్రకారముగ ఏ దృష్టినుండి చూచినను కేవల కర్మత్యాగము మోక్షహేతువు కానేరదని భగవానుడు పలించుచున్నారు.

కర్మలను నిష్కామముగ నాచరించినచో చిత్తశుద్ధి కలుగును. చిత్తశుద్ధి కలుగనిచో జ్ఞాన ముదించజాలదు. జ్ఞాన ముదయించినచో మోక్షము (నిష్క్రియ అత్మస్థితి, లేక నైష్కర్మ్యసిద్ధి) చేకూరును. కనుకనే భగవాను డిటు కర్మం వాచరించినచో మోక్షమదని కాదనియేదని వాబడ్డిరి. ప్రారంభమున ప్రతివాడును కర్మాచరణము ఆశ్రయించినచే దుస్తరమగు జ్ఞాననిష్ఠాక్రమము అత్మానుభవమును అలయుకొల్లుచున్నారు. కర్మలను

విడచుట మాత్రముచే మోక్షసిద్ధిని యెవరును పొందలేరు. సైగా అట్టివారు పామరులై జీవితమును వ్యర్థముగ తమమున్నందు గడిపివేయుదురు. కావున నైష్కర్మ్యపరబ్రహ్మము వేయితో మొదలునే కర్మరహితులై తమలు అలు దైవమువకుగాని ఇలు ప్రపంచమువకు గాని ఉపకరింపక ఉదరపోషణలు కాకుండ చూడవలెను.

తమమున్నుండి రజమ్ములోనికి, రజమ్మునుండి సత్త్వములోనికి, సత్త్వమునుండి విశుద్ధ సత్త్వమునకు లేక గుణాతీతమువకు జీవుడు క్రమముగ పోవలెను. అట్టి స్థితి ప్రారంభ మున కర్మాచరణమువలననే సాధ్యమగునుగాని అకర్మణ్యత్వమువలనగాదు. కనుకనే భగవానుడిచట నైష్కర్మ్యసిద్ధియు మోక్షము సామాన్యమైనది కాదనియు, అది అకస్మాత్తుగ తొడివచ్చునది కాదనియు, కర్మాచరణములేక, చిత్తశుద్ధికి వలయు విష్కామకర్మలను మొదలుచేయుక ఆ స్థితి యెన్నటికిని సంభవించనేరదని ఢంకా మోగించినట్లు చెప్పుచున్నాడు. మనిషియు అభ్యంతరముగ వానలు కలిగి బాహ్యమున అన్నిటి వదలిసేసినంతమాత్ర మున మనిషిలు పాపించిపోవునది యేమియు లేదనియు, బాహ్యసన్న్యాసమాత్రమున ముక్తిము సిద్ధించదనియు గీతాచార్యు లిచట విస్పష్టమొనర్చిరి. కర్మలను త్యజించుట, త్యజించకపోవుట కాదు ప్రధానము. రెంటి వానలు చూడవలెను. చిత్తము నిర్మలత్వ మొందవలెను. అదియే ముఖ్యము. అదియో మొట్టమొదట కర్మాచరణమువలననే సాధ్యపడును. కావున భగవానుడు కర్మాచరణమును (విష్కామకర్మయోగమును) ఇచట ప్రోత్సహించుచున్నాడు. ఇవ్విధముగ సోమరులకు, అకర్మణ్యులకు సర్వేశ్వరుడు చక్కని గుణపాఠమును వేర్పినవాడై, దీనినిబట్టి ప్రారంభమున ప్రతివారును చిత్తశుద్ధి కొఱకై ఎదియో యొక నవవిధ కర్మను దైవప్రీత్యర్థముగ (ఫలాభిసంధిరహితముగ) తప్పక వారించియే తీరవలెనని స్పష్టమగుచున్నది.

ప్ర:- మోక్షము దేనివలన పొందుదురు ?

ఉ:- (చిత్తశుద్ధికొఱకై) కర్మాచరణ చేయకపోవుటచేగాని, బాహ్యసన్న్యాసమాత్రముచేగాని మోక్షము లభించదు.

ప్ర:- మఱి మోక్షము దేనివలన పొందుదురని దేనివలన స్పష్టమగుచున్నది ?

ఉ:- విష్కామకర్మాచరణమువలన క్రమముగ మోక్షము సంప్రాప్తించును. మనిషియు అర్థం అయినాము, అనా కామనాత్యాగమువలన మోక్షము లభించగలదు.

అ॥ ఇక కర్మయోగమొయొక్క అవశ్యకతను భగవానుడు ఎక్కిరీతుల తెలియ చేయుచు ప్రపంచమువని కర్మత్యాగము లౌకికముగ అసాధ్యమని తెలుపుచున్నారు—

5.న హి కశ్చిత్క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్
కార్యతే హ్యవశ: కర్మ సర్వ: ప్రకృతిజైర్గుణై:. 5

టీక:- కశ్చిత్ = ఎవరుమ్ము, జాతు = ఒకప్పుడును, క్షణమపి = క్షణకాలమైనను, అకర్మకృత్ = కర్మమునుచేయనివాడై, న హి తిష్ఠతి = ఉండడుకదా!, హి = ఎందువలనగా, ప్రకృతిజై: = ప్రకృతి (మాయ) వలన పుట్టిన, గుణై: = గుణములచేత, సర్వ: = (అజ్ఞులను) ప్రతివారును, అవశ: = అవ్యతిరిక్తులై (తమ వశములోకుండ), కర్మ = కర్మమును, కార్యతే = చేయింపబడుచున్నారు.

తా:- (ప్రపంచమున) ఎవరును ఒక్క క్షణకాలమైనను కర్మమునుచేయక ఉండనేరరు. ప్రకృతివలన బుట్టిన గుణములచే ప్రతివారును బలాత్కారముగ కర్మములను చేయుచునే యున్నారు.

వ్యాఖ్య:- కర్మలను చేయక ఎవరును ఒక్క క్షణమైనను ఉండలేరు. గాలిపీల్చుటయు కర్మయే, తినుట కర్మయే, నడచుట కర్మయే, మాట్లాడుట కర్మయే. ఇంతేల ఎవరైన ప్రపంచమున ఉండగలరా? కావున సర్వులకు కర్మ అనివార్యమైనదని భగవానుడు వలుకుచున్నారు.

మనిషియు, జ్ఞానివవ్వ తక్కిన ప్రతిజీవియు మాయకు, ప్రకృతికి లోబడియే యున్నాడు. తత్ప్రకృతిజన్యములగు త్రిగుణముల కాతడధీనుడై ప్రవర్తించుచున్నాడు. కావున ఆ యా గుణముల ననుసరించి కర్మల నాతడు అవశుడై ఆచరించుచునే యుండును. అయితే ఇచట 'సర్వ:' అను పదమునకు 'తీవమ్ముక్తులగు మహాపురుషులు తవ్వ తక్కిన వారందరు' అని యర్థము. ఏలయనిన వారు గుణాతీతమును అత్యున్నతిని బడసినవారు. గుణములకు లోబడినవారుకారు. వారిని మాయ ఏమియు చేయజాలదు. అయినను వారి దేహేంద్రియాదులు ప్రకృతియం దంతర్భతములు కావున అయ్యవి నావినా విధిష్ట కార్యముల నాచరించినను, వారు అకర్తలై నిష్పంగముగ నుందురు.

ఇక అజ్ఞానులగువారు ప్రకృతికి, దానిగుణములకు బద్ధులై యున్నవ్వటికిని అంత మాత్రముచేత విరుద్ధాహారవిహారాదులను వదిలేరు. పురుషప్రయత్నము వాక్షయించి శుద్ధ కర్మచే అశుద్ధకర్మను, పుణ్యముచే పాపమును రూపుమాపి శుద్ధకర్మలతో నిష్కర్మల నాచరించును, విష్కామముగ ప్రవర్తించినచో క్రమముగ చిత్తనైర్మల్యమును బడసి వారున్న మోక్షస్థితిని పొందగలరు.

అ॥ ఇంద్రియములను బిగబెట్టికూర్చొనుట కర్మత్యాగము (నైష్కర్మ్యము) ఎన్నటికిని కానేరదని వచించుచున్నారు—

6.కర్మేన్ద్రియాణి సంయమ్య య ఆస్తే మనసా స్మరన్
ఇన్ద్రియార్థా న్విమూఢాత్మా మిథ్యాచార స్స ఉచ్యతే. 6

టీక:- య: = ఎవడు, కర్మేన్ద్రియాణి = కర్మేంద్రియ జ్ఞానేంద్రియములను, సంయమ్య = అణచిపెట్టి, మనసా = మనస్సుచేత, ఇన్ద్రియార్థాన్ = ఇంద్రియములయొక్క (శబ్దాది

విషయములను, స్మరన్ = చింతించును, అన్యే = ఎన్నో, మిథ్యాచారాః = వంచకులైన మనుష్యులు, పః = అతడు, మిథ్యాచారః = మోసపూరిత ఆచరణంవాడని, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

భా:- ఎవడు కర్మేంద్రియములను అణచిపెట్టి మనస్సుచేత ఇంద్రియములు అయిన్ని శబ్దాది విషయములను చింతించుచుండునో మూఢబుద్ధులను అట్టి మనుజుడు కపటమైన ఆచరణంవాడని చెప్పబడుచున్నాడు.

వ్యాఖ్య:- ఇచట కర్మేంద్రియాలే అనుచితమునకు కర్మేంద్రియము, జ్ఞానేంద్రియములు రెండును అని అర్థము. ఏలయిన కొన్ని ఇంద్రియములనుగూర్చి మాత్రమే చెప్పుచో దంభాచారియొక్క చిత్తం అపూర్ణముగా మండును.

"పెంయమ్య" — ఇది పాదపు రెండవ పెంయమము కాదు. ఎందువలనగా, అట్టి ఉత్తమ పెంయమములేవాడు మిథ్యాచారి యెన్నటికిని కానేరడు. దంభము కొంతను ఇంద్రియములను తీరనికోరికలచ్చిక్కిని కూర్చుని మనస్సుచే ముల్లోకములను తిరుగాడువారిని గూర్చియే ఇచట చెప్పబడినది. అయితే ప్రారంభమున కొంతటి సాధకులంకురూడ ధ్యానమందు మనస్సు దైవముపై (భక్తిమువై) నిలుపక చదివిన్నట్లు పలుకొన్నచుండుము. దానికిని ఈ దంభాచారియొక్క ప్రవర్తనకును చాల వ్యత్యాసము కలదు. ఎందుకనగా, ముముక్షువు తనమనస్సు విషయములపై పరుపెట్టినను దాని మండి మరలించి అత్యంతము (దైవముపండు) స్థాపించుటకు యత్నించుచుండును. దంభాచారి అట్లనేడుడు. సాధకుడది చేయుచున్నాడు. ఈతడిది చేయుచున్నాడు. ఈతడు చేయువది కృతిమిథ్యాచారము, దంభాచారము.

అధ్యాత్మసాధన ప్రారంభించినపుడు ముముక్షువు దాని పద్ధతిని, క్రమమును చక్కగ తెలిసికొనియుండవలెనని ఈశ్లోకమువలన పృష్ణమగుచున్నది. లేకున్న కుమార్గమున పడిపోవును. పెద్దలగు మహాత్ములవలన, అనుభవజ్ఞులగు గురువులవలన సాధనపద్ధతులను ప్రత్యక్షముగ తెలిసికొనవలెను. 'ఇంద్రియనిగ్రహము అవశ్యకమైనది' అను మాత్రమును మాత్రము గ్రహించి, దాని లోతుపాతులను తెలియనిచో ఇంద్రియములను అణచిపెట్టి లోన మనస్సులో లోకవ్యవహారమంతయు, విషయలోగమంతయు గావించుచుండులు సంభవించును. కాబట్టి ఇట్టి ప్రమాదమును తప్పించుటకే గురోర్ముఖమును శ్రీకృష్ణపరమాత్మ అట్టివారిని చక్కదిద్దుటకై గీతాశాస్త్రమున ఈ విధమైన హెచ్చరికలు పెక్కింటిని అవుడవుడు కావించుము చేయుదురు.

లోకమున లోగంవలె నటించు అజ్ఞానులు కొందఱుండవచ్చును. ప్రపంచమును వంచించుటకోసము ఇంద్రియములను అణచిపెట్టి వారొకలోక మూర్ఖుల్లమ, మనస్సు నానానామయమై యుండినచో అది లోకములందు సంచరించుచుండును. ఇట్టి ద్రవంచనాబుద్ధులనుకూడ, అట్టి దైవనింద్యములనుకూడ రెండింటిని వారు చెడినవారగుదురు-కనుకనే భగవాను డిట్లన్నాడు! 'మూఢం'బను పదము చాందసియొంది 'విమూఢు'అని వేరు వెట్టెను.

ఇంద్రియములకు నిత్యం విషయములను అనుభవించుశక్తిగాని, తెలిసికొనుశక్తిగాని లేదు. మనస్సు వానితో చేరినప్పుడే అవియా శక్తులలర్పడును. కావున మనస్సులేనప్పుడు ఇంద్రియములను విసర్జించుటవలన ప్రయోజనము కలదు. కాని కేవలము ఇంద్రియములను బలవంతముగవలన ప్రయోజనమేమండదు. అట్లు బలవంతపెట్టినచో అది మిథ్యాచారము కాగలదు. విజ్ఞులగువారు అట్టి ప్రవర్తనను విడనాడుదురని. ఇంద్రియములతోపాటు మనస్సునుగూడ అదుపులో పెంచుకొనవలెను. అట్లు మనస్సును అదుపులో పెంచుకొనినచో, అత్తటి ఒకవేళ ఇంద్రియములు దేహయాత్రానిమిత్తమైన అవసరాల విషయములందు ప్రవర్తించినను ప్రమాదములేదు. ఈ విషయమును తదుపరి శ్లోకమున తెలియజేయుచుండు.

ప్ర:- మిథ్యాచారమనగా నేమి ?

ఉ:- ఇంద్రియములను మాత్రము అణచిపెట్టి మనస్సుతో ముల్లోకములందును పెనవేసిపోవు, విషయములను పెంచించుచు మిథ్యాచారము (దంభాచారము) అగును.

శ్లో॥ మనస్సునందాసక్తిని విడిచి ఇంద్రియములచే విద్యుక్తమగు కర్మలాచరించువా డుత్తముడని నిర్ణయించుచున్నారు—

7. యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున
కర్మేంద్రియైః కర్మయోగమసక్తస్స విశిష్యతే. 7

పదా:- అర్జున = ఓ అర్జునా!, యస్తు = ఎవడైతే, ఇంద్రియాణి = ఇంద్రియములను, మనసా = మనస్సుచేత, నియమ్య = నియమించి, కర్మేంద్రియైః = ఈ కర్మేంద్రియ జ్ఞానేంద్రియములచేత, కర్మయోగమ్ = కర్మయోగమును, అసక్తః = సంగములేనివాడై, ఆరభతే = చేయుచున్నాడో, సః = అతడు, విశిష్యతే = శ్రేష్ఠుడగును.

భా:- ఓ అర్జునా! ఎవడు ఇంద్రియములన్నిటిని మనస్సునే నియమించి, వానిచే కర్మయోగమును సంగములేనివాడై ఆచరించునో, అతడుత్తముడు.

వ్యాఖ్య:- పైశ్లోకమువందువలె ఇచటకూడ 'ఇంద్రియాణి' 'కర్మేంద్రియైః' అను పదములచే ఇంద్రియములన్నిటియందును విశేషితములగును. ఏలయిన ఒక్క కర్మేంద్రియముతోనే ఆచరించబడు కర్మయోగము అవ్యాప్తమే కాగలదు.

మనస్సును చక్కగా నిగ్రహించి (అంటిలి వానినుండి దూరీకృతముచేసి), ఇంద్రియములను ఏయే విషయములందు అంటుచు (అనక్తుడై) ఫలాపేక్షారహితముగ కర్మలు సాధించినచో మనుజుడు బద్ధుడు కానేరడు. ఇంద్రియములు మనస్సువశలో లోబడియుండవలెను. మనస్సు భగవంతుని లోబడియుండవలెను. ఇంద్రియములు వానివాని కార్యములను చేసినను చేయుకున్నను మనస్సుయొక్కనిశ్చలతయే బంధమునకు కారణము.

అనాసక్తియే మోక్షమునకు కారణము. కాబట్టి అట్టి నిస్సంగత, విషయవాసన, మనస్సున లేకుండచేసి, తదుపరి ఇంద్రియములచే కార్యములను చేసినను దోషము కలుగదని భగవానుడు తెలుపుచున్నారు. కనుకనే మహనీయులు మొట్టమొదట మనస్సును మము నభ్యసించి, ఇంద్రియములను అదుపులోనికి తెచ్చుకొని అట్టి విశుద్ధేంద్రియములచే లోకహితార్థము కర్మలను చేయుచుందురు.

ప్రశ్న:- కర్మయోగము ఎట్లు సిద్ధించుచున్నది?

ఉత్తరం:- ఇంద్రియనిగ్రహంబులను విగ్రహించి అట్టి విధమైనేంద్రియములచే అనాసక్తబుద్ధితో కర్మ యోగమును సిద్ధించుచున్నది.

ఆ॥ కావున, శాస్త్రవిధితమగు కర్మను (నిష్కామబుద్ధితో తప్పక) ఆచరించుమని నీకిదే భగవాను డర్జునుని ఆదేశించుచున్నారు—

8. నియతం కురు కర్మత్వం కర్మ జ్యాయో హ్యకర్మణ:
శరీరయాత్రాపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణ:. 8

పదార్థ:- త్వమ్ = నీవు, నియతమ్ = (శాస్త్రములచే) విధుమింపబడినట్టి, కర్మ = కర్మమును, కురు = చేయుము, అకర్మణ: = కర్మము చేయకుండుటకంటె, కర్మ = కర్మము (చేయుట), జ్యాయ: హి = శ్రేష్ఠమైనదికదా!, అకర్మణ: = కర్మచేయకపోవుటవలన, తే = నీకు, శరీరయాత్రాపి చ = దేహయాత్రకూడ, న ప్రసిద్ధ్యేత్ = సిద్ధించనేరదు.

తాత్పర్యం:- (ఓ అర్జునా!) నీవు (శాస్త్రములచే) విధుమింపబడిన కర్మను చేయుము. కర్మచేయకుండుటకంటె చేయుటయే శ్రేష్ఠము. మఱియు కర్మ చేయకపోవుటవలన నీకు దేహయాత్రకూడ సిద్ధించనేరదు.

వ్యాఖ్య:- 'నేనేమి చేయువాడవో అనుదిన్నముగ చెప్పుము కృష్ణా!' అని శ్రీ. అర్జునుడారంభములో అర్జునుడు విడిగిన ప్రశ్నకు శ్రీకృష్ణమూర్తి 'నియతం కురు కర్మ' (నీవు కర్మమును త్యజించక శాస్త్రవిధుమితమగు కర్మను చేయుము) — అని యిటలు స్పష్టముగ నాదేశించిరి. విధుతకర్మచే చిత్తము శుద్ధమై, ఆత్మజ్ఞానోదయము కాగలదు. కర్మమును త్యజించి కూర్చొనుటవలన ఏమియు సిద్ధించదు. దానికంటె కర్మచేయుటయే మేలు. అదియు నిష్కామ్య, నైవార్పితకర్మయైనచో ఇంకను శ్రేష్ఠము - అని భగవానుడు నుడువుచున్నారు. మఱియొక దృష్టితోచూచిన, కర్మచేయనిచో అసలు శరీరము నిలుచుటయే కష్టమనిపించు. దేహయాత్రయే అత్యవసరమనిపించి ఆ విధముగను కర్మాచరణను ప్రోత్సహించుచున్నారు.

ప్రశ్న:- కర్మచేయుట మేలా, చేయకుండుట మేలా?

ఉత్తరం:- చేయుటయే మేలు.

ప్రశ్న:- ఎట్టి కర్మ చేయవలెను?

ఉత్తరం:- శాస్త్రవిధితమగు కర్మ చేయవలెను.

ప్రశ్న:- కర్మచేయుటలో కలుగు లాభమేమి?

ఉత్తరం:- అత్యవ (1) చిత్తశుద్ధిగలుగును, చిత్తశుద్ధిలేనిచో జ్ఞానముండదు, జ్ఞానములేనిచో మోక్షము లభించదు (2) కర్మచేయుటలో దేహయాత్రకూడ కొనసాగును.

ఆ॥ కర్మబంధనమునుండి విడివడుటకు ఉపాయమును చెప్పుచున్నారు—

9. యజ్ఞార్థాత్కర్మణోన్యత్ర లోకోయం కర్మబన్ధన:
తదర్థం కర్మ కౌన్తేయ ముక్తసఙ్గ: సమాచర. 9

పదార్థ:- కౌన్తేయ = ఓ అర్జునా!, యజ్ఞార్థాత్ = యజ్ఞము కొఱకై (భగవత్ప్రీతియైనట్టి), కర్మణ: = కర్మముకంటె, అన్యత్ర = ఇతరమగు కర్మమునందే, అయమ్ లోక: = ఈ లోకము (మనుజులు), కర్మబన్ధన: = కర్మములచే కట్టుబడియున్నది (కాబట్టి), తదర్థమ్ = ఆ యజ్ఞముకొఱకైన, కర్మ = కర్మమును, ముక్తసఙ్గ: = సంగమును విడిచినవాడవై, సమాచర = చెప్పగా చేయుము.

తాత్పర్యం:- ఓ అర్జునా! యజ్ఞముకొఱకైన (భగవత్ప్రీతికరమైన, లేక లోకహితార్థమైన) కర్మముకంటె ఇతరమగు కర్మములచే మనుజు బంధింపబడుచుండును. కాబట్టి ఆ యజ్ఞముకొఱకైన కర్మమునే సంగరహితుడవై (ఫలాపేక్షలేక) ఆచరింపుము.

వ్యాఖ్య:- గీతయందు శ్రీకృష్ణమూర్తి యజ్ఞము, నిష్కామము, త్యాగము మున్నగు పదములకు మౌలికమగు అర్థమును వెల్లడించెను. యజ్ఞమును సామాన్యముగ వారు కలోనున్న అగ్నిహోత్ర, మంత్ర, తంత్ర, ఋత్విగాదులతో గూడిన ఒకానొక క్రియగా వర్ణించక, భగవత్ప్రీతియమైన, లేక పరహితార్థమైన క్రియగా వర్ణించి చెప్పెను. ఇట్టి యజ్ఞము ప్రతివానికిని అందుబాటులో మండగలదు కావున, దీని వానించి ప్రతివారును తరింపులకు చక్కని యవకాశముండును. సామాన్యముగ కర్మ సంసారబంధనమును కలుగజేయునని లోకములో నొక ప్రతీతి. పుణ్యకార్యములు చేసినను ఆ పుణ్యఫలము ననుభవించుటకై మరల జన్మమెత్తవలసియుండునని యు, కావున అట్టి కర్మంబు చేయరా దనియు కొందఱు భయపెట్టుదురు. కాని గీతాచార్యు లట్టి భయములను తొలగించివేసిరి. నిష్కామముగ ఫలాపేక్షతో చేయబడు కర్మమే అన్యాదిభావవైపరీత్యములకు హేతువై బంధమును గలుగజేయునని యు, తద్విపరీతమైనది, అనగా నిష్కామబుద్ధితో చేయబడు కర్మ మెన్నటికిని బంధమును గలుగజేయదని యు స్పష్టీకరించిరి. భగవత్ప్రీతియమైన కర్మముగాని, లోకహితకరమగు కర్మగాని ఫలాపేక్షారహితముగ చేయబడునది, బంధము వెన్నటికిని గలుగజేయదు. సైగా అట్టి నిష్కామకర్మ చిత్తశుద్ధిద్వారా మోక్షమునకు హేతువునుగా కాగలదు.

ఒకే కర్మ సంగముతో చేసినచో బంధమును, సంగరహితముగ చేసినచో (చిత్త శుద్ధిద్వారా) మోక్షమును కలుగజేయును. ఒకేకర్మ స్వార్థమువకై చేసిన బంధము; భగవదర్థము, లోకహితార్థము చేసినచో మోక్షమును కలుగజేయును. కాబట్టి కర్మలో దోషములేదు. దానిని చేయు పద్ధతిలో దోషము కలదు. వక్రముగ వాచరించుటయే ఆ దోషము. వికారముగ వాచరించుటయే ఆ లోపము.

శ్రీ కృష్ణమూర్తి అర్జునునితో 'కర్మలను చెప్పగ వాచరింపుము' (సమాచర) అనిచెప్పి కర్మయోగమును ప్రోత్సహించిరి. అయితే అకర్మలను ఎట్లు చేయవలెనో ఆ పద్ధతిని ముందుగా తెలిసికొనుమని హెచ్చరించిరి. కర్మరహస్యము, కర్మకౌశలము తెలిసికొనియే కర్మను చేయువలెను. లేకున్న దానిలో తగుల్కొనిపోవుదురు. ఆ కర్మరహస్యమేమంటే భగవానుడే రెండుమూలతములద్వారా యిటుల బోధించిరి. అవి యేవియనిన — (1) యజ్ఞముకొఱకై (ఒనుపత్తిశికరములైన, పరహితార్థములైన) కర్మలనే చేయువలెను. (2) కర్మలను సంగరహితముగ, (ఎలాపేక్షారహితముగ) వాచరించవలెను. ఈ ప్రకారముగ వాచరించువరకు కర్మ సామాన్యమైనది అయినను మహాయజ్ఞముగ మారిపోయి వీపువకు పరమశ్రేయమును కలుగజేయగలదు. అపుడు కర్మ కర్మగానుండక ధ్యానముగ మారిపోవును (Work will be transformed into worship). బంధకరముగ నుండక మోక్షకరముగ పరిణతిచెందును.

ప్ర:- ఎట్టి కర్మము బంధనమును కలుగజేయదు?

ఉ:- యజ్ఞముకొఱకైన (భగవత్ప్రీతికరమైన, పరోపకార్థమైన) కర్మ బంధనమును కలుగజేయదు. అట్టిది సంగరహితముగ, ఎలాపేక్షలేక (నిష్కామముగ) వాచరించవలెను.

॥ యజ్ఞముయొక్క మహిమను తెలియజేయుచున్నారు—

10. సహ యజ్ఞాః ప్రజాస్సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః
అనేన ప్రసవిష్యధ్వమేషవోఽస్త్విష్టకామధుక్. 10

పదా:- ప్రజాపతిః = బ్రహ్మదేవుడు, పురా = పూర్వము (సృష్ట్యాదియందు), సహయజ్ఞాః = యజ్ఞములతోగూడి, ప్రజాః = జీవులను, సృష్ట్వా = సృష్టించి, అనేన = దీనిచేత (శంయజ్ఞములనేత), ప్రసవిష్యధ్వమ్ = వృద్ధిని పొందుడు, ఏషః = ఇది, వః = మీకు, ఇష్టకామధుక్ = ఇష్టములను కోరికలు విమృష్టమగునా, అస్తు = అగునాక, (అని) ఉవాచ = పలికెను.

తా:- పూర్వము బ్రహ్మదేవుడు యజ్ఞములతో గూడ ప్రజలను సృష్టించి 'ఈ యజ్ఞములచే మీరభివృద్ధినిపొందుడు. ఇవి మీ యభీష్టములను నెరవేర్చునాక!' అని వారితో పలికిరి.

వ్యాఖ్యా:- మనుజా దెవుడు సృష్టించబడెనో, అతనితోనే అతడు బంధమునుండి

ముక్తుడగుటకు వలసిన పాదపోపాయములుకూడ సృష్టించబడెనని ఈ శ్లోకమందు తెలుపబడినది. అనగా! భగవంతు డెట్టి కరుణామయుడో, ప్రాణికోట్లను తరింపజేయుటకెంత కుతూహలముకలవారో చూడుడు! 'అయ్యో! ఈ సృష్టించబడిన ప్రజలు పెంపొరలంద మునుపటి జననమరణప్రవాహమున కొట్టుకొనుచు ఇంచుకేని శాంతిలేక తల్లడిల్లుదురు. అట్టివారు ఆ సంసారనరకబాధలనుండి తప్పించుకొనుటెట్లు?' అని వాత్సల్యరుడు ఆలోచించి మొట్టమొదటనే మోక్షసాధనోపాయములైన అనేక యజ్ఞములనుగూడ సృష్టించిరని యిట పేర్కొనబడినది.

యజ్ఞమనగా భగదీయమైనట్టిగాని, పరోపకారమనందగు మైనట్టిగాని, అత్యవసరం బంధమైనట్టి గాని క్రియయని భావము. ఈ యజ్ఞములనుగూర్చి విస్తారముగ రాబోవు అధ్యాయమున తెలుపబడగలదు.

"ఇష్టకామధుక్" — ఈ యజ్ఞములు కామధేనువువలె జీవుల యభీష్టములను నెరవేర్చి, వారిని ఉన్నతపథగాములుగ నొనర్చునని చెప్పబడినది. జీవులు మిక్కిలిగముగ నరిషడ్వర్గములబట్టి దుఃఖరాహిత్యము, పరమానందప్రాప్తి అను రెండును ఈ యజ్ఞముల వాచరించుటద్వారా జీవుడు తప్పక పొందగలడు. కావున అవి ఇష్టకామధుక్ — అని వచింపబడినవి. ప్రసవిష్యధ్వమ్ - అని పేర్కొనుటవలన జీవుని వైతిక, అధ్యాత్మికాభివృద్ధిని ఆ యజ్ఞములు కలుగజేయుగలవని ఇట సృష్టముచేయబడినది.

ప్ర:- బ్రహ్మదేవుడు ప్రజలను సృష్టించునపుడు వారితోనే మఱి వేటిని సృష్టించెను?

ఉ:- యజ్ఞములను (నిత్యకార్యములను, వైవకార్యములను).

ప్ర:- వానివలన ప్రయోజనమేమి?

ఉ:- అవి జీవుని అధ్యాత్మికాభివృద్ధిని కలుగజేయును - కామధేనువు వంటిదగుట అతని కోరికలను (శాంతిసుఖములను, మోక్షమును) నెరవేర్చును.

11. దేవాన్భావయతానేన తే దేవా భావయన్తు వః
పరస్పరం భావయన్తః శ్రేయః పరమవాప్స్యథ. 11

పదా:- అనేన = ఈ యజ్ఞములచేత, దేవాన్ = దేవతలను, భావయత = సంతోషపెట్టుడు, తే దేవాః = ఆ దేవతలు, వః = మిమ్ములను, భావయన్తు = (వర్షాదులచే) సంతుష్టినొందించుదురు గాక!, (ఈ ప్రకారముగ), పరస్పరమ్ = ఒకరినొకరు, భావయన్తః = సంతోషపెట్టుకొనువారలై, పరమ్ = ఉత్కృష్టమగు, శ్రేయః = శ్రేయస్సును, అవాప్స్యథ = పొందగలరు.

తా:- ఈ యజ్ఞములచే దేవతలను తృప్తిపఱచుడు. ఆ దేవతలున్నూ మిమ్ములను (వర్షాదులచే) తృప్తినొందించుదురుగాక! ఈ ప్రకారముగ పరస్పరము తృప్తినొందించు

కామలువలన ఉత్తమశ్రేయమును పొందగలరు.

వ్యాఖ్య:- అనేక దేవతం రూపమిననున్నది సాక్షాత్ పరమేశ్వరుడే కనుక, ఏ దేవతను పూజించినను, అర్చించినను, ధ్యానించినను భగవంతుని ఆరాధించినట్లే యగును. కావున తంయుజ్ఞములద్వారా జీవులు భగవంతుని ఆరాధించినచో, భగవానుడు వారల నమగ్రహించుదురు. ఆ యా దేవతల మూలకముగ తత్తత్ఫలములను ఒసంగుచుండును. ఈ ప్రకారముగ జీవుడు యజ్ఞములద్వారా (ఫలాపేక్షారహితనత్కర్మంద్వారా) భగవంతు నెవుడారాధించునో అపుడు వారనుగ్రహించి జ్ఞానముద్వారా పరమశ్రేయమగు మోక్ష మాతనికి కలుగజేయుగలరు.

"శ్రేయః పరమ్" – ప్రపంచములో అనేక శ్రేయములున్నను వాని నన్నింటి మించిన శ్రేయముగు మోక్షమును భగవదారాధనపరుడు పడయగల్గుచున్నాడు. కనుకనే అయ్యది యిచట పరమశ్రేయమని పచింపబడినది. అత్యస్థితి (మోక్షస్థితి) యొకటియే లోకమున పరమశ్రేయము. దానిని భగవత్కారుణచే జీవుడు పొందగలడు. ఏయపని పర్యేశ్వరుని అనుగ్రహమునేనిదే ఈ మాయ నెవరును దాటలేరు. ఆ భగవత్కారుణమో, జీవునియొక్క వ్యక్తియుపురుష ప్రయత్నముచేతనే లభించుచున్నది.

జీవునకు దేవునకు సంబంధము (link) లేనిచో ఎవడును ప్రపంచమున వ్యక్తికారాదు. కావున ప్రాపంచికవ్యక్తులంతోకంటె దైవముతో ఎక్కువ సంబంధమును ఏర్పఱుచుకొనవ లెను. ప్రపంచమనుజులు ఒకపుడు మనకు సహాయము చేయవచ్చును, మఱొకపుడు చేయులేకపోవచ్చును. ఎట్లున్నను వారితోటి సంబంధము ఈ జన్మములోనే అంతమగును. కాని దైవసంబంధ మట్లుకాదు. దైవము జన్మజన్మాంతరము జీవుంనెంటుండి వారికి శ్రేయమును గలుగజేయును. లేక, వారివారి పాదపద్మప్రణతమబట్టి ఈజన్మము పనే మోక్షమును గలుగజేయవచ్చును. కాబట్టి అట్టి పరోత్తమమగు దైవసంబంధము నెవరును విస్మరింపరాదని ఈ శ్లోకమున జ్ఞాపకము చేయబడినది.

ప్రశ్న:- పరమశ్రేయమగు మోక్ష మెట్లు లభించును?

ఉ:- యజ్ఞముం (ఎలాటిసంధిరహిత నత్కర్మల) ద్వారా భగవంతుని, లేక, దేవతలను అరాధించుటచే (క్రమముగ చిత్తశుద్ధిగలుగి, దానిచే జ్ఞానసాధ్యమై, అట్టి జ్ఞానమువలన) మోక్షము లభించును.

అట్టి భగవదారాధనవిధానమును భగవంతునకు నివేదించుట అనుభవించువాడు దొంగయని చెప్పుచున్నారు—

12. ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః
తైర్దత్తాన్అప్రదాయైభ్యో యో భుఙ్క్తే స్తేన ఏవ సః. 12

పదార్థ:- యజ్ఞభావితాః = యజ్ఞముచే సంతోషింపబడిన, దేవాః = దేవతలు, వః = మీకొఱకు, ఇష్టాన్ = ఇష్టములగు, భోగాన్ = భోగములను, దాస్యన్తే = ఇయ్యగలుదురా!, తైః = వారిచేత, దత్తాన్ = ఇవ్వబడిన (వ్యష్టిసృష్టి భోగములను), ఏభ్యః = ఏకొఱకు (ఆదేవతలకు), అప్రదాయ = సమర్పించకయే, యః = ఎవడు, భుఙ్క్తే = భుజించుచున్నాడో, సః = అతడు, స్తేన ఏవ = దొంగయే యగును.

తాత్పర్య:- మనుజుడు చేయు యజ్ఞముంచే సంతోషించి దేవతలు వానికి ఇష్టములైన భోగములనిత్తురు. అట్లు వారిచే ఇవ్వబడిన యా భోగ్యవస్తువులను తిరిగి వారికి సమర్పించకనే ఎవడనుభవించునో అతడు దొంగయే యగును.

వ్యాఖ్య:- యజ్ఞములచే ఆరాధించబడినవుడు భగవంతుడు, లేక ఆ యా దేవతలు అన్నాది భోగ్యవదార్థములను వారికి కలుగజేయుదురు. భగవదర్పితమునైవేద్యాది తిరిగి భగవంతునికి సమర్పించక, లేక భగవత్ప్రసాదబుద్ధిచే ప్రాణికోట్లకు ఒసంగక తాము భుజించినచో, లేక అనుభవించినచో అతడు దొంగయే యగునని ఇట వెల్పబడినది. 'దొంగ' అను పదమునకు వివరణమేమి? తనది కానివస్తువును దాని ప్రభుయము చెల్లించక తెచ్చుకొనువాడే దొంగ. అన్నము మొదలగు భోగ్యవస్తువులు భగవంతుని సొత్తు. మనదికాదు. ఏయపని దానిని మనము తయారుచేయలేము. పరమాత్మయే వర్షములను కురిపించి, వన్యములలోని జీవశక్తిని ప్రోద్బలించబోవే ధాన్యమును పుష్టించి చి. కావున దానిమూల్యమును మనము భగవంతునకు చెల్లించవలెను. చక్తియే దానిమూల్యము. కృతజ్ఞతయే దానిమూల్యము. కావున ఆ అన్నమును భగవంతునకు (కృతజ్ఞతాపూర్వకముగ) నివేదించవలెను. లేక దానిలో కొంతభాగమును ప్రాణికోట్లకు సమర్పించవలెను. అట్లుచేయకున్న దానిని జీవుడు దొంగిలించినట్లే యగును. ఈ ప్రకారముగ తనకర్పించిన అన్నాదిభోగ్యవదార్థములను తిరిగి తనకర్పణకు సమర్పించక అనుభవించువాడు దొంగయే యని శ్రీకృష్ణమూర్తి స్పష్టముగ చెప్పుచున్నాడు.

కాని యిపుడు ప్రపంచమున ఎందఱుప్రకారముగ దైవమునకు నివేదన చల్లుచున్నారు? ప్రపంచవాసుల దృష్టిలో మనుజు డెంత గొప్పవాడైనను, విద్యావంతుడైనను, ధనవంతుడైనను, రాజైనను, భగవంతుని దృష్టిలో దొంగ యనిపించుకొనిన నేమి ప్రయోజనము? కావున అట్టి స్థితి కలుగకుండ చూడవలెను. మఱియు ప్రపంచములో దొంగకు శిక్ష విధింపబడుచున్నది. అట్లనే దైవవస్తువులను స్వార్థమునకు వినియోగించుకొను ఈ దొంగలకు శిక్ష యుండదా? వారికి కర్తయిదు తగిన శిక్షను విధించియేతీరును. కావున ముముక్షువులు తమకున్నంతలో ఏదియో కొంతవదార్థము కనీసము ఒక్క కణమైనను – భూతకోట్లకు ప్రసాదించుచు, తాననుభవించుదానిని 'బ్రహ్మార్పణము' లేక 'కృష్ణార్పణము' లేక 'రామార్పణము' చేసి తదుపరి యనుభవింప వలెను. ఈ ప్రకారముగ కర్తృకార్పణబుద్ధి, చక్తిచాపన, పరోపకారదృష్టి అలవఱచుకొని ధన్యులు కావలయును.

ప్ర:- యజ్ఞములనే (ఏలాపేక్షారహిత నిష్కర్మలనే) వారారించలేరీ భగవంతుడు ఇమిల కేమి యివ్వనుము?

ఉ:- వారివారికి శక్తియుక్తులైన అన్నాది భోగ్యపదార్థముల నిచ్చుదురు.

ప్ర:- అవి అడిగినవుడు తీపు దేమినేయువెము?

ఉ:- వెంటనే వానిని ఆ యా దేవతలకు, లేక భగవంతునకు నివేదన చేయువెను.

ప్ర:- అట్లనేయుక నమర్పించినవో కలుగు వప్పమేమి?

ఉ:- అత్తజే యూతడు దొంగిలింద వరిగణించలేరీ తగు ఆత్మ నమర్పించలేపెమ్మును.

అ॥ పదార్థములను భగవదర్పితముచేసి యనుభవించువారికి కలుగు నత్ఫలము, ప్రాప్తము కొఱకు వివియోగించువారికి కలుగు దుష్ఫలితము వచించుచున్నారు—

13. యజ్ఞశిష్టాశినస్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః
భుఞ్జతే తే త్వఘం పాపా[1] యే పచన్త్యాత్మకారణాత్. 13

పదచ్ఛేదం:- యజ్ఞశిష్టాశినః = యజ్ఞమందు భగవదర్పణముచేసి మిగిలినదానిని తిను, సన్తః = సజ్జనులు, సర్వకిల్బిషైః = సమస్త పాపములనుండియు, ముచ్యన్తే = విడువబడుచున్నారు, భుఞ్జతే = మేతు = ఎవరైతే, ఆత్మకారణాత్ = తమ (యుదరపూరణ) నిమిత్తమే, పచన్తి = వండుకొనుచున్నారో (భుంచుచున్నారో), పాపాః = పాపులైన, తే = వారలు, అఘమ్ = పాపమును, భుఞ్జతే = తినుచున్నారు.

తా:- యజ్ఞమువందు (భగవదర్పణముచేసి) మిగిలిన పదార్థమును తిను సజ్జనులు సమస్త పాపములనుండియు విడువబడుచున్నారు. అట్లుకాక ఎవరు తమ నిమిత్తమే భుంచుచున్నారో, అట్టివారు పాపమును తినువారే యగుదురు.

వ్యాఖ్య:- భగవదారాధనరూపములగు యజ్ఞములను గావించి, అన్నాదులను భగవంతునకు అర్పణచేసి (లేక, భగవత్స్వరూపులే యగు ప్రాణికోట్లకు కొంతభాగమును సమర్పించి) మిగిలిన పదార్థమును భుంచువారు సమస్తపాపములనుండియు విముక్తులగుదురని యిటుల చెప్పబడినది. 'సర్వకిల్బిషైః' — అని చెప్పబడినందున, ఒకటి రెండు పాపములనుండి కాదనియు, సమస్తపాపములనుండియు విడువబడునని తెలుపబడినది. దీనినిబట్టి యజ్ఞములకు, భగవన్నివేదనమునకు, త్యాగమునకు, పరోపకారమునకు ఎంతటి సామర్థ్యమున్నదో స్పష్టమగుచున్నది. కనుకనే శంకరాచార్యనివత్తుమొక్క ఆరంభమున 'కేన త్యక్తేన భుఞ్జీథా' — 'ఏకున్నదానిలో నాకింత త్యాగమొనర్చి భుంచెదను. నీకున్నది భగవంతునకు అర్పించి భుంచుము' — అని చెప్పబడినది. అట్లు కాక

1 తే త్వఘం భుఞ్జతే పాపా - పాంస్తురమ్

స్వార్థము కొఱకే భుంచువారు, దైవమున కర్పించక భుంచువారు, పరప్రాణికి ఒకింతైనను త్యాగమొనర్పక భుంచువారు, పాపమును భుంచుచున్నట్లే యని భగవానుడు వారిని తీవ్రముగ మందలించెను. వారు పాపమునే మూలుగులుకొనుచున్నారు. లేక, పాపమునే భుంచుచునే అద్యుది వారి రక్తనాళములలో ప్రవహించు వారు కేవలము పాపరూపులే యగుచున్నారని భావము. కావున స్వార్థమే పాపహేతువు, స్వార్థత్యాగమే మోక్షహేతువని ఈ శ్లోకముద్వారా తెలుపబడుచున్నది. భగవంతునకు నివేదించక, పరప్రాణికి ఒకింతైనను పెట్టక వంటచేసినవానములను అరగించినను విషము తినినట్లేయగునని యిది, తాత్పర్యార్థమునుబట్టి, భూతకోట్ల కొంత త్యాగము చేసి మిగిలిన దానిని అది అమృతమేయగునని యిటు లెల్లడించబడినది.

మనిషయు మానవునకు తన నిత్యజీవితమున ఏదైన కోయువాడు, మాటువాడు, వినబడుచున్నవాడు, వండువాడు, తిండువాడు, తెలియక కొంత ప్రాణహింస జరుగవచ్చును. దానినే పంచమహాపాతములందురు. ఆ పాపమును పరిహరించుటకు పంచమహాయజ్ఞము లేర్పడినవి. అవి యేవియనిన — (1) దేవయజ్ఞము (హోమము) (2) పితృయజ్ఞము (తర్పణము) (3) నృయజ్ఞము (అతిథిపూజ) (4) బ్రహ్మయజ్ఞము (వేదాధ్యయనము) (5) భూతయజ్ఞము (ప్రాణులకు అన్నమిడుట). కావున ఇవియు, ఇంకను భగవదారాధనరూపములై, పరోపకారపరంపరలై సర్వ ఇతరములను నగు యజ్ఞముల నాచరించుచు, యజ్ఞశేషమును మాత్రము భుంచుచు మందు వారు పాపరహితులై, క్రమముగ పరమశ్రేయము పొందగలరని భగవాను డీశ్లోకమున తెలుపుచున్నారు.

ప్ర:- యజ్ఞశేషమును (దైవార్పితముచేసి శేషించిన దానిని) భుంచువారికి కలుగు ఫలితమేమి?

ఉ:- వారు సర్వపాపములనుండి విముక్తులగుదురు.

ప్ర:- అట్లుకాక, స్వార్థముకొఱకు భుంచువారికి కలుగు ఫలితమేమి?

ఉ:- వారు పాపమునే పొందుదురు. పాపరూపులే యగుదురు.

అ॥ యజ్ఞము మహావిస్తృతమైనదనియు, పరమాత్మకూడ దానియందు మనస్థితుడై వెలయుచుండునని యు చెప్పబడుచున్నది—

14. అన్నాద్భవన్తి భూతాని పర్జన్యా దన్నసంభవః
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః. 14

15. కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షరసముద్భవమ్
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్. 15

పదార్థ:- అన్నాత్ = అన్నమువలన, భూతాని = ప్రాణులు, భవన్తి = కలుగుచున్నవి, పర్జన్యాత్ = మేఘమువలన, అన్నసంభవ: = అన్నము కలుగుచున్నది, యజ్ఞాత్ = యజ్ఞము వలన, పర్జన్య: = మేఘము, భవతి = కలుగుచున్నది, యజ్ఞ: = యజ్ఞము, కర్మసముద్భవ: = సత్కర్మానుష్ఠానములవలన గలుగుచున్నది, కర్మ = సత్కర్మము, బ్రహ్మోద్భవమ్ = వేదములవలన గలుగుచున్నది, బ్రహ్మ = వేదము, అక్షరసముద్భవమ్ = అక్షరపరమాత్మవలన గలుగుచున్నది, తస్మాత్ = అందువలన, సర్వగతమ్ = అంతటను వ్యాపించిన, బ్రహ్మ = బ్రహ్మము, నిత్యం = ఎల్లపుడును, యజ్ఞే = యజ్ఞమునందు, ప్రతిష్ఠితమ్ = ఏర్పాటుచేసినదానిని, విద్ధి = తెలుంగుము.

తా:- ప్రాణులు అన్నమువలన కలుగుచున్నవి. అన్నము మేఘమువలన కలుగుచున్నది. మేఘము యజ్ఞమువలన కలుగుచున్నది. యజ్ఞము సత్కర్మవలన కలుగుచున్నది. సత్కర్మ వేదములవలన కలుగుచున్నది. వేదము అక్షరపరబ్రహ్మము వలన కలుగుచున్నది. కాబట్టి సర్వవ్యాపకమగు బ్రహ్మము నిరంతరము యజ్ఞమునందు ప్రతిష్ఠింపబడినదానిగ తెలుంగుము.

వ్యాఖ్య:-

బ్రహ్మమువలన వేదము, వేదము వలన సత్కర్మ, సత్కర్మవలన యజ్ఞము కలుగుచున్నది. ఇక్కారణమున యజ్ఞమునందు బ్రహ్మము సదా ప్రతిష్ఠితమై యుండుచున్నదని యిట్లు చెప్పబడినది. కనుకనే యజ్ఞాదులు మహోన్నతములై చిత్తశుద్ధికారకములై, మోక్షప్రదములై యొప్పుచున్నవి. (పై చక్రమున వర్షము, అన్నము, శరీరము యజ్ఞము మున్నగు వింతరూపములై యుండుటవలన వానిని లిఖింపబడలేదు). పైకార్యములు (యజ్ఞాదులు) సామాన్యములని తలంపరాదు. ఎందునిన వానియందు సాక్షాత్ వ్యాపక బ్రహ్మము నుపలబ్ధమై యున్నదని గీత యుద్ఘోషించుచున్నది. కాబట్టి వర్ణాశ్రమ

వానినాచరించి శ్రేయస్సుగ చిత్తశుద్ధి ద్వారా బ్రహ్మసాక్షాత్కారము నొంది బంధవిముక్తులు కావలసియున్నారు.

"యజ్ఞాద్భవతి పర్జన్య:" — యజ్ఞమువలన వర్షము కురియుచున్నదని చెప్పబడినది. దీనినిబట్టి యజ్ఞాదులయొక్క అవావమువలనకి కింద - కాలుకము చేర్చబడుచున్నదని స్పష్టమగుచున్నది. కావున శేష సిద్ధాన్నము భోంచుము, అన్యశుద్ధిలేకుండ తమకు సత్కర్మలను విధిగ నాచరించవలయును.

ప్ర:- యజ్ఞము లెందులకు పవిత్రములైనవి?

ఉ:- వానియందు సర్వవ్యాపక బ్రహ్మము ప్రతిష్ఠితమైయున్నది. కావున వాని నాచరించుట ద్వారా తీవునకు శ్రేయస్సుగ బ్రహ్మమునొక్క సాక్షాత్కారము సిద్ధించుచున్నది.

॥ యజ్ఞాచరణ సత్కార్యముల నాచరించనివాని జీవితము నిష్ఫలమని వివరించుచున్నారు—

16. ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః
అఘాయురింద్రియారామో మోఘం పార్థ స జీవతి. 16

పదార్థ:- పార్థ = ఓ అర్జునా!, యః = ఎవడు, ఏవమ్ = ఈ ప్రకారము, ప్రవర్తితమ్ = ప్రవర్తింపజేయబడిన, చక్రం = జగచ్చక్రమును, ఇహ = ఈ లోకమున, న అనువర్తయతి = అనుసరించి వర్తించడో, సః = అతడు, అఘాయుః = పాపజీవితమునలవాడును, ఇన్ద్రియారామ: = ఇంద్రియలోలనక్తుడును (అయి), మోఘమ్ = వ్యర్థముగ, జీవతి = బ్రతుకుచున్నాడు.

తా:- ఓ అర్జునా! ఈ ప్రకారముగ ప్రవర్తింపజేయబడిన చక్రమును ఈ ప్రపంచమున ఎవడునుసరించి వర్తించడో, అతడు పాపజీవితమును గడుపువాడును, ఇంద్రియలోలుడును అయి వ్యర్థముగ బ్రతుకుచున్నాడు.

వ్యాఖ్య:- యజ్ఞములు (నిష్కామబుద్ధితో చేయబడు సత్కార్యములు) సామాన్యమైనవి కావు. వానియందు సర్వవ్యాపకపరబ్రహ్మమునొక్క శక్తి ఇమిడియున్నది. కావున వానిననుసరించువాడు పరమశ్రేయమును (మోక్షమును) పొందును. అనుసరించనివాడు తన జీవితమును వ్యర్థము చేసికొనును. ఎలయనిన అతడు పైవిషయము నెరుంగడు. దృశ్యమును నమ్ముకొని విషయలోలుడై పాపపుబ్రతుకు బ్రతుకును. యజ్ఞమూ సత్కర్మలంచే భగవంతుని, లేక దేవతలను ఆరాధించనివాడు, త్యాగబుద్ధిలేనివాడు పరోపకారమునేదనివాడు సంపాదికాసమేతుడి జీవితమును వ్యర్థమొనర్చుకొనువాడని యిట్లు తెలుపబడినది. అట్లుకాక పైన చెప్పబడిన ఈ సత్కర్మలను నిరంతరం యజ్ఞరూపసత్కర్మల నాచరించువాడు భగవదనుగ్రహమునకు పాత్రుడై, చిత్తశుద్ధి పొంది శ్రేయస్సుగ మోక్షప్రాప్తిని, సంతరించును. ఎవరికి వారుకాదగు. మహోన్నతమైన

వుట్యాదులుజీవితము; ఒకడు ఇంద్రియారాముడు, మఱియొకడు ఆత్మారాముడు; ఒకరు వ్యర్థజీవి, మఱియొకడు పార్థకజీవి.

భగవంతుని మఱచుటయే పాపము (To forget God is sin) అని చాటిచెప్పుట వక్కాణించుటవారు. సైవదెల్పిన ధర్మచక్రము పనిచేస్తుంటివారు దైవమును పొందుట దృశ్యమునే వెంబడించుటయని, కావున వారు పాపమును మూలుకొనుచుండుట, కనుకనే వారిని 'ఆత్మాయువులు' (పాపపుబ్రతుకుజీవులారు) అని గీతాచార్యులు చేర్కొనుచున్నారు. మఱియు దృశ్యమును సత్యమని నమ్మి దానివెంట పరుగిడువారు సహజమని వచ్చి, మఱియు దృశ్యమును సత్యమని నమ్మి దానివెంట పరుగిడువారు సహజమని ఇంద్రియములలోలుడై, విషయాపేక్షచే ప్రవర్తించుట కారణమని వారిని 'ఇంద్రియారామ' అనియు పర్కొంచినది. అట్టివారి జీవితము తమకునాని, పరులకునాని ఉపయోగపడదు. గనుక వారిని 'మోఘజీవితము' (వ్యర్థజీవితము) అనియు చెప్పుచున్నది. కావున వారిని 'మోఘజీవితము' (వ్యర్థజీవితము) అనియు చెప్పుచున్నది. మోఘపురుషులై పుట్టి, దైవమును విస్మరించి, ఇంద్రియసుఖములలో మునుగులుటకంటె క్రీస్తు శీలకారులలో జన్మించుట మేలు. కావున భగవానుడు చేర్చినవి ఈ యుష్టాచరణాపూర్వ ధర్మచక్రమునెమఱించి మోఘజీవితమును పార్థకము చేసుకొనవలయును.

ప్రశ్న:- యజ్ఞాచరణాపూర్వము ధర్మచక్రము నిలువరించినవాని గతి ఏమగునని?

ఉత్తరం:- (1) అతడు పాపమయజీవితము గడిపియుండును. (2) ఇంద్రియలోలుడై వర్తించును. (3) జీవితమును వ్యర్థముచేసుకొనును.

॥ ఆత్మపాక్షాత్కారముగల మహనీయులు వ్యక్తి దైవమువంటి నిరంతరము వర్తించుచుందురు. కావున అట్టివారికిమాత్ర మీ యజ్ఞాది కార్యనిర్వహణమువలన ఏది చేయుటకు లేదని రెండుశ్లోకములద్వారా చెప్పుచున్నారు—

17. యస్త్వాత్మరతిరేవ స్యాదాత్మతృప్తశ్చ మానవ:
ఆత్మన్యేవ చ సన్తుష్టస్తస్య కార్యం న విద్యతే. 17

పదార్థ:- యః మానవ: తు = ఏ మానవుడైతే, ఆత్మరతి: ఏవ = ఆత్మయందే రమించువాడును, ఆత్మతృప్త: చ = ఆత్మయందే తృప్తిని పొందువాడును, ఆత్మని ఏవ = ఆత్మయందే, సన్తుష్ట: చ = పరిపూర్ణమైనవాడును, స్యాత్ = అయినో, తస్య = అట్టివానికి, కార్యమ్ = చేయదగినది, న విద్యతే = లేదు.

తాత్పర్యం:- ఎవడు కేవలము ఆత్మయందే ప్రేమయము, ఆత్మయందే తృప్తిని పొందుచు, ఆత్మయందే సంతోషపరిపూర్ణుడుగుండునో, అట్టి ఆత్మజ్ఞానికి చేయదగినది (విధి) ఏదియుండదు.

వ్యాఖ్య:- కర్మయోగము శిక్షించువంటిది విధి లోకములో కార్తినంటికి తెప్పి తక్కినవారందఱికిని గురువు. ఆ కార్తినుండి యెవడో ఈ శ్లోకమందు చెప్పబడినది.

ఆత్మారాములు, ఆత్మతృప్తులు, ఆత్మసంతుష్టులు — అను మహనీయులకు కర్మ సంబంధమైన విధిలేదు. వీలయినా సమస్త కర్మలయిన్నా, పాపపుణ్యాలన్నా ఆవల (ఇవ్వలను) ఆత్మసాక్షాత్కారము. అదియో వారికి లభించియేయున్నది. కర్మద్వారా పొందదగిన వస్తువును వారు పొందియైరి. కాబట్టి శాస్త్రము అట్టివారికి 'విధి' ని తొలగించెను. అయినను లోకసంగ్రహార్థము అట్టి మహనీయులు నిష్కర్షం వారంచేతనే యుండియుండి. వారు కర్మచేసినను దోషములేదు, చేయకున్నను దోషములేదు.

అయితే ఇట్టి స్థితి సామాన్యజనులందఱికిని అన్వయించదు. ప్రపంచములో అత్యాత్మ భూతినిబడిన మహనీయులు చాల అరుదుగా నుందురు. తక్కినవారందఱును కర్మ చేయవలసినదే. కృతార్థులు కావలయునని కృతకృత్యులు కావలసినదే. అయితే మాము వ్యూహస్థితిని పొందకున్నను, పొందినట్లు నటించి ఆకర్మణ్యులవరాదు. అది కపటము, మిథ్యాచారము.

ప్రపంచములో నిండుడెబ్బదిమంది విషయరతి, విషయతృప్తి, విషయసంతుష్టిలో కాలక్షేపము చేయుచున్నారు. దానివలన ఫలమునకూగాని, పరమునకూగాని వారికి లాభం పరిణామం లేదు. కాబట్టి ఆ వర్జితని మార్చుకొని 'ఆత్మరతి, ఆత్మతృప్తి, ఆత్మసంతుష్టి' — వీనిని పొందులాగున ప్రయత్నించవలెను. జీవితోద్దేశమిదియే. వాస్తవముగా ఆవలమము అనులు తలంచులాగున బయలులేదు. అది వ్యాపకమునందే కలదు. బయట మఱియొక ప్రతిబింబాభాసండము, స్వప్నదృశ్యము. లోపలని శాశ్వత నిరతిశయానందము, కనుకనే విజ్ఞులగువారు దృశ్యపదార్థములయెడల విరక్తి గలిగి, అంతర్ముఖులై ఆత్మానందమున గ్రోలుచుందురు. అట్టివారిని గూర్చియే ఈ శ్లోకము ప్రస్తావించబడినది.

"మానవ" — అని ప్రయోగించబడినందువలన, ప్రతిమానవులను అట్టి ఆత్మను భవరూపమైన జీవన్ముక్తస్థితిని చేరుటకును అర్హతకలదనియు, సర్వమానవులును ఆత్మ మత కులభేదములేక అట్టి మహోన్నతస్థితిని ప్రయత్నముచే పొందవచ్చునని చెప్పుచున్నది.

ప్రశ్న:- కర్మయోగమును గూర్చిన ఏది తెలియక లేదు?

ఉత్తరం:- ఆత్మారాములు, ఆత్మతృప్తులు, ఆత్మసంతుష్టులు ఏమి మహనీయులకు కర్మమును గూర్చిన విధిలేదు.

18. నైవ తస్య కృతేనార్థో నాకృతేనేహ కశ్చన
న చాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయ:. 18

పదార్థ:- తస్య = అతనికి (అట్టి ఆత్మజ్ఞానికి), ఇహ = ఈ లోకమందు, కృతేన = కర్మచేయుట వలన, అర్థ: = ప్రయోజనము, న ఏవ = లేదు, అకృతేన = కర్మచేయకపోవుటవలన, కశ్చన = ఏమాత్రము (కించ = లేశము), న = లేదు, అస్య = ఇతనికి, సర్వభూతేషు = ఎల్లరయందు సమస్తప్రాణులందును, కశ్చిత్ అర్థవ్యపాశ్రయ: = ప్రయోజనమునిమిత్తమై మాశ్రయించవలసిన, [illegible] = వేమాత్రము, న = లేదు.

తా:- అట్టి ఆత్మజ్ఞాని కి ప్రపంచమున కర్మచేయుటచే ప్రయోజనముగాని చేయకుండుటచే దోషముగాని ఏదియులేదు. మఱియు వానికి సమస్తభూతములయందును ఎట్టి ప్రయోజనము కొఱకైనను ఆశ్రయింపదగినది యేమియులేదు.

వ్యాఖ్య:- పైనచెప్పిన జీవన్ముక్తుడగు ఆత్మజ్ఞానికి కర్మచేయుటచేగాని, చేయకపోవుటచేగాని ప్రయోజనమేమియు లేదని తెలుపబడినది. ఏలయనిన, అతడు నిరంతరము ఆత్మయందే సంతృప్తిపడి యుండుట గనుక కర్మచేగాని, కర్మత్యాగముచేగాని క్రొత్తగ పొందవలసిన విషయము ప్రపంచమున అతని కేమియులేదు. అతడు తలంచు కొనినచో కర్మచేయవచ్చును; చేయకను ఉండవచ్చును. ఏది యేమియునులేదు. అయినను లోకక్షేమము కొఱకై అట్టి మహనీయులలో నెక్కువ సత్కర్మలు నాచరించుటనే యుందురు.

మఱియు అట్టి ఆత్మనిష్ఠులు ప్రపంచమున ఏ ప్రయోజనము నిమిత్తమైనను ఒకరిని ఆశ్రయించవలసినదని లేదని వచించబడినది. ఎందువలననగా, అన్నిప్రయోజనములు దేనివలన సిద్ధించుచున్నవో, అన్ని ప్రయోజనములకును కూడలి, మూలస్థానము (Head-Quarters) ఏదియో అట్టి ఆత్మను వారు పైనను చేసికొనియే యున్నారు. 'శతే సంచాశత్' (మూలలో యూపై ఇమిడి యున్నది) — అను న్యాయము ననుసరించి సమస్తప్రపంచికి ప్రయోజనములున్న ఆత్మప్రాప్తియం దంతర్భూతములే అయియున్నవి. కావున అట్టివారొకరియొద్ద చేయుచుండవలసిన పనిగాని, ఒకరికి లొంగవలసిన పనిగాని, ఒకరిని ఆశ్రయించవలసిన అవసరముగాని యేదియును లేదు.

అయితే అట్టి కర్మసంబంధమైన విధి శేకుండులు ఆత్మనిష్ఠుని కొకనికేకాని తక్కిన వారికి కారు. తక్కినవారందఱును తప్పక (విష్కామబుద్ధితో) కర్మనాచరించవలసినదే. ఉద్యోగవిరమణానంతరము ఉపకారవేతనము (Pension) తీసికొనుచు, తిరిగానుండు వారిని బాల విద్యార్థిదశలోనున్నవారుగాని, ఉద్యోగిగాని తన కర్తవ్యమును వదలినచో వారిని బ్రష్టులైపోవుదురు, అట్లే జీవన్ముక్తదశ పొందకపూర్వము కర్తవ్యనిర్వహణమును, (కర్మవిధిని) త్యజించువాడున్న పతనమునొందిపోవును. కావున పాఠకు లీ విషయమున కడుజాగరూకులై మెలగుచు తమతమ పాఠనలయం దేమాత్రము కొఱత రానీయక మాచుచుండవలెను.

॥ ఏ కర్మలను ఆచరించవలసినదిగా నీవు భగవానుడు అర్జునుని ఆదేశించుచున్నారు—

19. తస్మాదసక్తస్సతతం కార్యం కర్మ సమాచర
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః. 19

పదార్థ:- తస్మాత్ = అందువలన, (త్వమ్ = నీవు), అసక్తః = సంగము (ఫలాపేక్ష) లేనివాడవు (అయి), సతతమ్ = ఎల్లప్పుడును, కార్యమ్ = చేయదగిన, కర్మ = కర్మమును, సమాచర = చొప్పగ నాచరింపుము, అసక్తః = సంగములేనివాడు (అయి), కర్మ = కర్మమును, ఆచరన్ = ఆచరించుచున్న, పూరుషః = పురుషుడు, పరమ్ = మోక్షమును, ఆప్నోతి = పొందుచున్నాడుకదా!

తా:- కాబట్టి నీవు సంగము (ఫలాపేక్ష) లేనివాడవై, చేయదగినకర్మను ఎల్లప్పుడును చక్కగ చేయుచుండుము. అసక్తుడై కర్మనాచరించు మనుజుడు (క్రమముగ) మోక్షము పొందుచున్నాడు.

వ్యాఖ్య:- "తస్మాత్" — ఆత్మజ్ఞానికి కర్మనిర్వహణమునందు విధిలేదు. తక్కిన వారందరున్ను కర్మ నాచరించవలసినదే. 'కాబట్టి' (పాదవిశేషయుండున్న) నీవు కర్మ తప్పకచేయవలెను. అయితే (1) దానియందలి సంగమును, వ్యక్తిత్వమును (attachment) విడనాడి చేయుము. (2) మఱియు శాస్త్రవిహితములుగు కార్యములనే చేయుము. ఈ రెండువిశేషణములున్న చేతియున్నచో అట్టిది కర్మము దోషవర్జితమై మోక్షమునకు నూడ హేతువై యలరును. కనుకనే అట్టి విష్కామకర్మను ఎల్లపుడు (సతతమ్) ఆచరించుచుండుమని భగవాను డర్జునునకు హితవొసంగిరి. కర్మము అందకరమైనచో దేవదేవు డట్లు బోధించుదురా? కర్మమువలని వ్యక్తిత్వమును, ఫలాపేక్షను, వదలినచో ఆ కర్మము నైష్కర్మ్యమునకు, మోక్షము ('పరమ్')నకు దారితీయు గలదు. వదలనిచో ఆ కర్మము బంధకరమై, సంసారహేతువై వర్తించును. ఇదియే కర్మయందలి రహస్యము.

తక్కిన యోగములతోబాటు కర్మయోగముకూడ మోక్షదాయక మెట్లగునో ఈ శ్లోకమునందు స్పష్టీకరించబడినది. అనాసక్తకర్మయోగమువలన చిత్తము శుద్ధముకాగా మోక్షప్రాప్తికి చక్కని వాతావరణమేర్పడుచున్నది. 'మోక్షో హి వేతో విషయే' అనునట్లు చిత్తమయొక్క నైర్మల్యస్థితియే మోక్షము. అదియో, విష్కామకర్మాచరణము తప్పక సిద్ధించుచునేయున్నది. మఱియు లోకములో అనేకసామాన్యమైన ద్వార, ద్వారపాలకులందు ప్రవేశించువారు అదుదుగా నుందురు. కర్మ, భక్తిమార్గములందు ప్రవేశించువారు ఎట్టి పని నుందురు. కాబట్టి ఇమిలకు మెలతిమిగి అందులోనుండి ఆ రెండుమార్గములను తక్కిన జ్ఞానధ్యానాదిమార్గములతోబాటు భగవానుడు ఫలయందు చక్కగ ప్రోత్సహించినవాడైరి.

ప్ర:- కర్మ నేవిధంగా మాచరింపవలెను?

ఉ:- (1) అసక్తుడుగ (ఫలాపేక్షారహితుడుగ, విష్కాముడుగ) నాచరింపవలెను. (2) చేయదగిన, అనగా శాస్త్రవిహితములగు కర్మలనే ఆచరింపవలెను.

ప్ర:- ఆ ప్రకారము మాచరించినచో కలుగు ఫలితమేమి?

ఉ:- అట్లాచరించినచో మనుజుడు సత్వశుద్ధి పరమపదమును మోక్షమునే పొందును.

అ॥ జనకాదుల దృష్టాంతమునొసంగి నిష్కామకర్మయోగమును బలపఱచు చున్నారు—

20. కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః
లోకసంగ్రహమేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి. 20

పదా:- జనకాదయః = జనకుడు మొదలగువారు, కర్మణైవ = (నిష్కామ) కర్మముచేతనే, సంసిద్ధిమ్ = (చిత్తశుద్ధిద్వారా) మోక్షమును, ఆస్థితాహి = పొందిరికదా! , త్వమ్ = నీవు, లోకసంగ్రహమ్ = జనులను సన్మార్గమున ప్రవర్తింపజేయుటను చును ప్రయోజనమును, సంపశ్యన్ అపి = ఆలోచించినైనను, కర్తుమేవ = కర్మమును చేయుటకే, అర్హసి = తగియున్నావు.

తా:- జనకుడు మున్నగువారు నిష్కామకర్మముచేతనే మోక్షమునుపొందిరి. జనులను సన్మార్గమున ప్రవర్తింపజేయు ముద్దేశ్యముచేనైనను నీవు కర్మంబు చేయుటకే తగియున్నావు.

వ్యాఖ్య:- క్రిందటి శ్లోకమువందు నిష్కామకర్మాచరణముచే మనుజుడు పర మాత్మను (మోక్షమును) పొందగలడని పలికిన సిద్ధాంతమునే యిందు జన కాదుల దృష్టాంతముచే బలపఱచుచున్నారు.

'జనకాదయః" — అని చెప్పబడిన జనకుడు, అశ్వపతి, ఇక్ష్వాకుడు, ప్రహ్లాదుడు, అంబరీషుడు, భగీరథుడు, మున్నగు చక్రవర్తులని అర్థము. వీరు నిష్కామకర్మయోగము క్షాత్రధర్మమునందు కాదనియు, అనేక రాజులు పూర్వము దానినవలంబించి ముక్తిధామమును జేరిరనియు, కావున అర్జునుడుకూడ దాని నవలంబించవచ్చుననియు భగవానుడు తెలుపు చున్నారు. రాజ్యమును పాలించుచు మోక్షమును బడయగలమా యనియు, కర్మచేతనే మోక్షసిద్ధి నెవరైన పొందగలిరా యనియు అర్జునుడు ప్రశ్నించకమునుపే శ్రీకృష్ణమూర్తి దానికి సమాధాన మిచట చెప్పుచున్నాడు. కర్మమును నిష్కామముగ జేయుచుచే చిత్తము నిర్మలమగును. నిర్మలచిత్తమందు జ్ఞానముదయించును. జ్ఞానవిచారణచే మోక్షము సిద్ధించును. ఈ ప్రకారముగ నిష్కామకర్మయోగము మోక్షహేతువేయగుచున్నది. అన కుడు మొట్టమొదట అనేక వేదార్థములు పలుపేర్లరూపములని గాంచి, చిత్తము శుద్ధముకాగా అత్మవిచారణబలిసి వ్యవ్యక్తరూపపాక్షాత్కారరూపమోక్షమును బడయ గలడని యీ యోగవాసిష్ఠమున చెప్పబడినది. కావున అవాప్తకర్మవలన ముక్తిపొందుటలో సందేహమేమియునులేదు.

ఇక లోకసంగ్రహమనగానేమి, అవగా లోకులను అసన్మార్గమునుండి తప్పించి సన్మార్గమున ప్రవర్తింపజేయుటయైనను. కర్మయోగమత్యావశ్యకమని భగవానుడు వాక్రుచ్చు చున్నారు. పరోపకారమున కెంతటి ప్రాధాన్యమొసంగబడెనో చూడుడు! ఒక్క ప్రాణికైనను ఉపకారముచేయుట మహాపుణ్యప్రదమైనది. అందును మోక్షోపాయమగు

కర్మయోగమును తాను పాటించి ఇతరులచే పాటింపజేయుటలు, తద్వారా జనులను భవబంధనములనుండి విడిపడజేయుటలు అనుదానికి మించిన ఉపకారము మఱియొకటి యేమికలదు? కనుకనే 'నీవు నిష్కామకర్మయోగమును బోధించి జనులనుగూడ సన్మార్గమునకు ద్రిప్పి తరింపజేయుము'ని భగవానుడు దర్జునునకు హితబోధ గావించిరి.

ప్రశ్న:- కర్మయోగమునే విడువఁజెప్పరైన మోక్షమును బడసిరా? పడసినవా రెవరు?

ఉత్తరం:- పడసిరి. వారే జనకాది చక్రవర్తులు మున్నగువారు.

ప్రశ్న:- కర్మయోగమును పాటించుటవలన ప్రపంచమునకు కలుగు ప్రయోజనమేమి?

ఉత్తరం:- దానివలన అనేకులను అసన్మార్గమునుండి ద్రిప్పి సన్మార్గమున ప్రవర్తింపజేయుటలు అవకాశము కలుగును.

అ॥ పెద్దలు చేయుదానినే పిన్న లనుకరించుదురను లోకన్యాయమును పలికించు చున్నారు—

21. యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః
స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే. 21

పదా:- శ్రేష్ఠః = గొప్పవాడు, యత్ యత్ = ఏ ఏ కర్మమును, ఆచరతి = చేయుచున్నాడో, ఇతరః జనః = తక్కిన జనులును, తత్ తత్ ఏవ = ఆ యా కర్మనే (ఆచరతి = చేయుచున్నారు), సః = అతడు, యత్ = దేనిని, ప్రమాణమ్ = ప్రమాణముగా, కురుతే = చేయుచున్నాడో (గైకొనుచున్నాడో), లోకః = లోకము (జనులు), తత్ = దానిని, అనువర్తతే = అనుసరించుచున్నది.

తా:- గొప్పవా డే కర్మను చేయునో దానినే తక్కినవారున్ను చేయుదురు. అతడు దేనిని ప్రమాణముగ గైకొనునో, తక్కినవారును దానినే అనుసరించుదురు.

వ్యాఖ్య:- సామాన్యముగ లోకములో నొక వాడుక కలదు. పెద్ద చేసినదారిలో తక్కినవారున్ను దాని ననుసరించుదురు. కాబట్టి శ్రేష్ఠులగువారు తమ ఆచరణవిషయమై బహుజాగరూకులుగ నుండవలెను. వారు పెట్టిన ఒరవడినే తక్కినవారున్ను అనుసరించు టవలన తమ యనుష్ఠానవిషయమై అప్రమత్తులుగ వ్యవహరింపవలెను. శాస్త్రవిరుద్ధముగు ఆచరణ లేకయుండవలెను. అర్జునుడు తన శౌర్య, ధైర్య, పరాక్రమములచేతను, సన్మార్గప్రవర్తనచేతను లోకములో గొప్ప ఖ్యాతి వహించెను. అంతటి గొప్పవాడు అకర్మ ణ్యుడుకాక, తన విద్యుక్తధర్మమును పలుపేర్లరహితముగ, అవక్రముగ, వారించినచో దాని చూచి తక్కినవారున్నూ 'అహో, అర్జునుడంతటివాడే ఈ ప్రకారముగ కర్మ వారించివచ్చిన మనమేల చేయరాదు' అని తలంచి నిష్కామకర్మాపరులై, చిత్తశుద్ధిని

బడివి వరమశ్రేయము నొందగలరు. 'యథా రాజా తథా ప్రజా' - అను ఆర్యోక్తి ననుసరించి తాను అకర్మణ్యుడై యున్నయెడల తక్కిన ప్రజలున్ను ఏ కర్మ చేయక ఊరక నుండి క్రమముగ కర్మభ్రష్టులై పోవుదురు. కాబట్టి లోకక్షేమదృష్టిని విచారించియైనను పెద్దలు నిష్కర్మల నాచరింపవలసియేయున్నారు.

మఱియు పెద్దవారు తాము దేనిని ప్రమాణముగ గైకొందురో, ఇతరులున్ను దానినే ప్రమాణముగ తీసికొందురు. ఏ వాక్యమును, ఏ సిద్ధాంతమును, ఏ వర్ణ తిని, ఏ శాస్త్రమును వారాదరించెదురో తక్కిన ప్రజలున్ను దానినే స్వీకరించి యాదరించుదురు. ఈ ప్రకారముగ నత్యసిద్ధాంతము, శాస్త్రనియతక్రమము విరివిగ ప్రచారములోనుండుటకాక ఎందులో వాని నమ్మించుటద్వారా మోక్షభాగులు కాగలరు. కాబట్టి పెద్దలు మహోన్నత ధర్మములను మున్నుండి తామాచరించి లోకమునకు దారులు అత్యావశ్యకమని భగవాను డిటు బోధించుచున్నారు.

"ఆచరతి" — ఈ శ్లోకమున శ్రీకృష్ణపరమాత్మ ఆచరణకు ఎక్కువ ప్రాధాన్య మొసంగిరే కాని 'వాచా' జ్ఞానమునకు గాదు. ఈ విషయమును పాఠకులు బాగుగ గమనింపవలసియున్నది. ఆచరణ, అనుష్ఠానము లేని ఒట్టి వాక్యములచే ప్రయోజనము లేదు. కావున ముందు తాను చేసిచూపవలెనని భగవదాదేశమై యున్నది. అప్పుడే జనులకు వానిపైగాని, శాస్త్రవాక్యములపైగాని విశ్వాసమేర్పడగలదు.

॥ ఇక మూడు శ్లోకములందు కర్మయోగావశ్యకతను వ్యక్తీయదృష్టాంతము ద్వారా వరిపోషించుచున్నారు—

22.న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన
నానవాప్తమవాప్తవ్యం వర్త ఏవ చ కర్మణి. 22

టీక:- పార్థ = ఓ అర్జునా!, మే = నాకు, త్రిషు లోకేషు = మూడులోకములందును, కర్తవ్యమ్ = చేయదగినకార్యము, కించన = ఒకింతైనను, న అస్తి = లేదు, అనవాప్తమ్= పొందబడనిదియు, అవాప్తవ్యమ్ = పొందవలసినదియు (అగు వస్తువేదియు), న = లేదు, (తథాపి) చ = అయినను, కర్మణి = కర్మమందు, వర్తఏవ = ప్రవర్తించుచునేయున్నాను.

తా:- అర్జునా! నా కీ మూడులోకములందును చేయదగినకార్య మేదియును లేదు. మఱియు పొందబడనిదియు, పొందదగినదియు నగు వస్తువున్ను ఏదియు లేదు. అయినను నేను కర్మమందు ప్రవర్తించుచునేయున్నాను.

వ్యాఖ్య:- శ్రీకృష్ణమూర్తి సాక్షాత్ పరమేశ్వరుడే కనుక లోకములన్నియు వారి కుక్షియందే వెలయుచుండును. అట్టితాను ఇక ఆ యా లోకములందు వారికి చేయ దగినకార్యమునాని, పొందవలసినవస్తువునాని యెట్లుండగలదు? అయినప్పటికిని కరుణా

మయులు కనుక భక్తసంతరణార్థము అవతారములెత్తి ప్రపంచక్షేమార్థమై కర్మలను చేయు చునే యున్నారు. వాస్తవముగ పరాకారుడైనను సాకారరూపమును ధరించి, ప్రపంచో కంపిమెలసి, వారికి ధర్మములను, తత్త్వరహస్యములను బోధించి, ముక్తిమార్గమును జనులకు కరతలామలక మొనర్చుచున్నారు. సాక్షాత్ భగవానుడే ఈ ప్రకారముగ కర్మల నాచరించునుండ, ఇక సామాన్యజనులు ఆచరించవలెనందా? తీవ్రముక్తులైనప్పటికిని, తత్త్వానుభూతిని తాము బడసినప్పటికిని, అనేకులు భగవాను ఈ అదర్శముపై గైకొని లోకసంగ్రహార్థము పెక్కుకార్యముల నాచరించుచునేయున్నారు. కాబట్టి ఇక సామాన్య లైనవారు, సాధకులు, ముముక్షువులు అకర్మణ్యత్వమున పారద్రోలి అభ్యుద్ధరణకొఱకై విహ్యామనుగ, అనాసక్తముగ కర్మలను తప్పక ఆచరించవలయును. దానిచే వారికి వరమశ్రేయము కలుగగలదు.

23.యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతన్ద్రితః
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః. 23

టీక :- పార్థ = ఓ అర్జునా!, హి = ఏలయనగా, అహమ్ = నేను, జాతు = ఎప్పుడును, అతన్ద్రితః (సన్) = జాగరూకుడనై, కర్మణి = కర్మమందు, న వర్తేయం యది= ప్రవర్తింపక పోతినేని, మనుష్యాః = మనుష్యులు, సర్వశః = అన్ని విధముల, మమ = నా యొక్క, వర్త్మ = మార్గమునే, అనువర్తన్తే = అనుసరించి వర్తించుదురు.

తా:- అర్జునా! ఏలయనగా, నేనెల్లవాడును జాగరూకుడనై కర్మమందు ప్రవర్తింపక పోయినచో, మనుష్యులు సర్వవిధముల నా యొక్క ఆ మార్గమునే అనుసరించి వర్తించుదురు.

వ్యాఖ్య:- "అతన్ద్రితః" — 'తంద్రత' అనగా పోమరితనము, అంటిత, మత్తు. అట్టి పోమరితనములేని స్థితియే అతంద్రత; జాగరూకతయని భావము. శ్రీకృష్ణపర మాత్మ తనకేమియు కర్మచేయవలసిన అవసరము లేకున్నను మహాజాగరూకుడనై కర్మలను చేయుచున్నానని చెప్పెను. ఎంతనిన, తాను కర్మలను మానివేసినచో తక్కినవారున్ను మానివేసి అధఃపతనము నొందుదురని వారి భావము. ఆ విషయమునే ఈ శ్లోకము దాతడు వ్యక్తము చేసెను. కనుకనే మహాపురుషులు, అదర్శమూర్తులు, మహాప్రవక్తలు తమ తమ కర్మాచరణవిషయమున, ధర్మప్రవర్తనవిషయమున అత్యంతజాగరూకులై వర్తించిరి; వర్తించుచున్నారుకూడను. చరిత్రమే ఇందులకు ప్రబల విదర్శనము.

మఱియు, 'అతన్ద్రితః' అను పదప్రయోగమునే ముముక్షువులు తమ పాదవందు కదుసావదానముగ మందువలెనని హెచ్చరిక చేయబడుచున్నది. ఏ కర్తవ్యము లేని భగవానుడే తన యీశ్వరతనిషయమున ఇంత అప్రమత్తుడై యుండి, ఇక ఎంపార బంధవిముక్తి కొఱకై ఎంతయో కర్మ, పాదన చేయవలసియున్న సామాన్యజనులు

ఎంత జాగరూకతతో కర్మనాచరించవలయునో ఊహించుకొనవచ్చును. పాపపుణ్యాల తంత్రత వదిలేరాదు. ఎందుకనగా, అజాగ్రతమన్నచో ఎటువంటి మేధావినుగూడ మాయ వదలగొట్టగలదు. ఇంద్రియములు మహాప్రబలమైనవి. కాబట్టి అవిశ్రాంతము వానిదెబ్బను ముముక్షువు కాచుకొనియుండవలెను. ఎంతయో వివేకము, ఎంతయో జాగరూకత, ఎంతయో భగవత్కృపా ఈ సందర్భమున అవశ్యకములైయున్నవి. రాత్రి మెలుకువండి పడుపు డ్రైవరు ఎంత అప్రమత్తుడైయుండునో, ఏ క్షణమున అజాగ్రత ఆతని మృత్యువున వెంటపెంచునను అనుభవజ్ఞుని హెచ్చరికత్త ఎట్లు వాళ్ళునో, అట్లే ముముక్షువుయ్యు తమ అధ్యాత్మికపురోభివృద్ధిందు పొంచియున్న మృత్యువు ఎంతో గొప్ప వలయము వేయగలదు. 'ఫలము' అని ప్రయోగించినందువలన భగవానుడు తానాచరించు కర్మం విషయమై ఏ కాంక్షయును అజాగ్రత వహించరని వ్యక్తమగుచున్నది. అట్టియు పాపంచవారి ముట్టుండ, ఇక విధియు పాపించని పాపాత్మయను శెట్టుండవలెను? ఏమంటిమి బహుజాగరూకులై యుండవలెనని భావము. కనుకనే శాస్త్రములు "ప్రమాదో వై మృత్యుః" (ప్రమత్తత, అజాగ్రత చావుతో సమానము) అని హెచ్చరించుచున్నవి. శ్రీశంకరభగవత్పాదులున్ను ఈ విషయమున గొప్పహెచ్చరిక చేయుచుండిరి. కాబట్టి పాఠకులు భగవానుడు తెలిపిన ఈ 'అజాగ్రత' అను పదమును మఱుల మఱుల ధ్యానము చేసికొనుచు అప్రమత్తులై తమసాధనను కొనసాగించవలెను.

24. తస్మాదసక్తః సతతం కార్యం కర్మ సమాచర
అసక్తో హ్యాచరన్ కర్మ పరమాప్నోతి పూరుషః॥ 24

పదవిభాగము:- తస్మాత్ = కనుక, అసక్తః = అంటుకొనకుండా, సతతం = ఎల్లప్పుడు, కార్యం = చేయదగిన, కర్మ = కర్మను, సమాచర = చక్కగా ఆచరించుము, అసక్తః = అంటుకొనకుండా, హి = ఏలయన, ఆచరన్ = ఆచరించుచున్న, కర్మ = కర్మను, పరం = పరమాత్మను, ఆప్నోతి = పొందును, పూరుషః = మానవుడు.

తా:- కనుక, అంటుకొనకుండా ఎల్లప్పుడు చక్కగా ఆచరించదగిన కర్మను ఆచరించుచున్న మానవుడు పరమాత్మను పొందును.

వ్యాఖ్య:- కనుక, అంటుకొనకుండా, ఎల్లప్పుడు చక్కగా ఆచరించదగిన కర్మను ఆచరించుచున్న మానవుడు పరమాత్మను పొందును. ఇది ఫలితము. ఇట్టి ఫలితమును పొందుటకు ఆచరించవలసిన కర్మ ఎట్టిదో, అది ఎట్లు ఆచరించవలెనో, ఆచరించుటలో ఏ ఏ జాగ్రత్తలు వహించవలెనో ఈ శ్లోకమున తెలుపబడినది. ఈ శ్లోకమున ఫలితమును, ఫలితమును పొందుటకు ఆచరించవలసిన కర్మను, ఆ కర్మను ఆచరించుటలో వహించవలసిన జాగ్రత్తలను తెలుపబడినవి. ఈ శ్లోకమున ఫలితమును తెలుపుటకు పరమాత్మ అను పదము ప్రయోగింపబడినది. పరమాత్మ అనగా ఎవరు? ఆ పదమునకు అర్థమేమి? అను విషయములు ఇంతకు పూర్వము వివరింపబడినవి. ఇక్కడ మరల వివరింపనక్కరలేదు. కర్మను ఆచరించుటలో వహించవలసిన జాగ్రత్తలు రెండు. అవి అసక్తుడై ఆచరించుట, సతతము ఆచరించుట. ఈ రెండు జాగ్రత్తలను వహించుటకు ఆచరించవలసిన కర్మ ఎట్టిదో ఈ శ్లోకమున తెలుపబడినది. ఆ కర్మ నియతకర్మ. నియతకర్మ అనగా ఏమి? అది ఎట్లు ఆచరించవలెను? అను విషయములు ఇంతకు పూర్వము వివరింపబడినవి. ఇక్కడ మరల వివరింపనక్కరలేదు. ఈ శ్లోకమున ఫలితమును పొందుటకు ఆచరించవలసిన కర్మ నియతకర్మ అని మాత్రము తెలిసికొనిన చాలును.

---

* ప్రమాదో వ్రత్యువెతుయాం ని కృత్వా భాష్య
ప్రమాదో మృత్యుర్భాత్రా భగవద్భిర్మృత్యుభిః (పరమార్థసారము 322)
ప్రమాదమును మృత్యువును సమానముగా (అజాగ్రత) చెప్పుటను మనకొరకు. ఆ పదములతో సమానమని భగవంతుడు మనకొరకు చెప్పెను

భూతుడవగుదును. వారిని అన్ని విధముల హెచ్చరించవలసియుండును. కావున ప్రతి సంక్షేమముకొఱకు నేను కర్మను చేయుచునేయుందునని భగవానుడు కర్మయోగము యొక్క ఆవశ్యకతను నిరూపించుచున్నారు. భగవంతుడు ప్రాణికోట్లయందు వెంటనే కరుణగలిగి, వారి శ్రేయము వారెంతగాడుగు కాంక్షించుచున్నారో ఈ శ్లోకమువలన వ్యక్తమగుచున్నది. ఇట్టిదగుగ నిశ్చలుడు భగవానుని యుపకరణము వలనను కర్మను త్యజించక లోకక్షేమముకొఱకు పాటుపడవలయును.

॥ లోకహితము కొఱకు ధ్యానంచవారు అవశ్యముగ కర్మం నాచరించవలయునని యుద్బోధించుచున్నారు—

25. సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వన్తి భారత
కుర్యాద్విద్వాంస్తథాసక్తశ్చికీర్షుర్లోకసంగ్రహమ్॥ 25

పదవిభాగము:- భారత = ఓ అర్జునా!, అవిద్వాంసః = అజ్ఞానులు, కర్మణి = కర్మయందు, సక్తాః = అంటుకొని (పలాపేక్షగలవారై), యథా = ఏ ప్రకారము, కుర్వన్తి = చేయుచున్నారో, తథా = ఆప్రకారమే, విద్వాన్ = జ్ఞాని, అసక్తః = అంటుకొనక (పలాపేక్ష లేనివాడై), లోకసంగ్రహం = లోకక్షేమమును, చికీర్షుః = నెలకొల్పదలంచువాడై, (కర్మణి = కర్మయు) కుర్యాత్ = చేయవలెను.

తా:- ఓ అర్జునా! అజ్ఞానులు కర్మలందు అంటుకొని ఫలాపేక్షతో చేయకాము చేయుచున్నారో, అప్రకారమే జ్ఞానులు వానియందు అంటుకొన ఫలాపేక్షరహితులై లోకక్షేమమునిమిత్తము కార్యములు నాచరించవలెను.

వ్యాఖ్య:- అజ్ఞానులు, జ్ఞానులు ఇరువురును కర్మచేయుదురు. కాని అజ్ఞానులు ఫలాపేక్షతో చేయుదురు. జ్ఞానులు ఫలాపేక్షరహితులై చేయుదురు. ఒకరు కర్మయందు అంటుకొని కర్మబద్ధులైన నాచరించుదురు. మఱియొకరు అంటుకొనక కర్మబద్ధులు కాకుండ చూచరించుదురు. అజ్ఞానులు స్వార్థమునకొఱకు కర్మచేయుదురు. జ్ఞానులు లోకక్షేమమునిమిత్తము చేయుదురు. కర్మంచేయుట ఇరువురికిని సమానమే. కాని వర్తనతో మాత్రము భేదము కలదు. ఒకరు కర్మలలో అంటుకొని పోవుదురు (సక్తులు). మఱియొకరు అంటుకొనక నుందురు (అసక్తులు). మొదటివారికి కర్మ బంధమును కలిగించును. రెండవవారికి అదియేకర్మ ముక్తిని ప్రసాదించును. ఒకే కర్మ తెలియనివాడినన్ కీడుచేయును; తెలినవాడినన్ మేలు చేయును. ఒకే అన్ని తెలియనివాడినన్ పడలు కాచును. తెలి వాడినన్ పంచుకొను తయారుచేయును. అట్లే కర్మ ఒక గొప్ప అయుధమువంటిది. దాని వాడుకొనుట, ఉపయోగించుట ముందుగా తెల్లయించుకొని చేయుకొనవలెను. అట్లుకాక అయ్యరి పెంపారలందనిమిత్తి యను ఛ్యమును పొందరాదు. కర్మయను ఈ గొప్ప అయుధము వాడుకోవలెనో,

ప్రయోగించువారెవో గీతయందు పలుచోట్ల భగవానుడు అందఱికిని తేటతెల్లముగ వేర్వు నున్నారు. 'కర్మయను ఆయుధమును మూలపెట్టవలదు (మాతే సఙ్గోఽస్త్వకర్మణి); దానిని వాడుకొనుడు; కాని తెలిసి వాడుడు!, ప్రయోగమును వేర్వుకొని వాడుడు!' అని హెచ్చరించుచున్నారు. ఈ శ్లోకమునం దాప్రయోగమెట్లిదో చక్కగ వివరింపబడినది. అనాసక్తముగ కర్మలను జేయుటయే ఆ ప్రయోగపద్ధతి.

"ఏకీర్షు ర్లోకసఙ్గ్రహమ్" — అను పదములవల్ల లోకహితమునందు భగవానుని కెంత ప్రీతియో విదితమగుచున్నది. భగవత్ప్రీతికరమైన అట్టి లోకకల్యాణమును పాటించుట వివేకవంతుని విద్యుక్తధర్మము. తావత్పర్యాగ్నిచే సంతప్తులగు ప్రాణికోట్లను తరింప జేయుటకు ఏ ఒకింత నవీయమొనగూర్చినమ అది చాల గొప్పదే యగును. కావున విద్వాంసుడగువాడు (జ్ఞాని) అనాసక్త కర్మాచరణద్వారా లోకహితమును పాటించ వలెనని భగవాను డీశ్లోకమున ఆదేశించుచున్నారు. వారిని బాగి తక్కినవారున్ను నిష్కామకర్మము నవలంబించి తరించుటకు వీలుండును.

"భారత" — అను పదముచే అర్జునుని అవుడవుడు సంబోధించుచు భగవాను డతని యుత్సాహమును రేకెత్తించుచున్నారు. ఆ పదమునకు 'భరతవంశమున జన్మించి ఒట్టి' అను అర్థమున్నవ్వటికిని ఇంకొక చక్కని అర్థమున్ను గలదు. (భా = ప్రకాశము, రతః = ఆసక్తికలవాడు) ప్రకాశమునం దాసక్తి కలవాడు భారతుడు. 'ఓ అర్జునా! నీవు! అజ్ఞానాంధకారమును పాగొట్టుకొని జ్ఞానదీప్తియందు విరతుడవుకమ్ము!' అని బోధించుటయగును.

ప్ర:- వివేకవంతుడు కర్మం నేఁకారము చేయవలెను ?

ఉ:- అనాసక్తుడై (నిరాసక్తరహితుడై) చేయవలెను.

ప్ర:- ఎందులకు?

ఉ:- లోకక్షేమముకొఱకు.

26. న బుద్ధిభేదం జనయేదజ్ఞానాం కర్మసఙ్గినామ్
జోషయే త్సర్వకర్మాణి విద్వాన్యుక్తః సమాచరన్. **26**

టీక:- విద్వాన్ = జ్ఞాని, కర్మసఙ్గినామ్ = కర్మములందానక్తిగల, అజ్ఞానామ్ = అజ్ఞానులకు, బుద్ధిభేదమ్ = (నిరాసక్తితో కర్మం నాచరించెడు) బుద్ధికి చలనమును, న జనయేత్ = పుట్టింపగూడదు, సర్వకర్మాణి = సమస్తకర్మలను, (స్వయం) యుక్తసమాచరన్ = (తాను) యోగయుక్తుడై (అత్మయందు స్థితుడై) వేర్వుతో నాచరించుచు, జోషయేత్ = (వారిచే) చేయించవలెను.

తా:- జ్ఞానియనువారు కర్మలనాసక్తులగు అజ్ఞానులయొక్క బుద్ధిని కదలించరాదు.

తాను యోగయుక్తుడై వేర్వుతో సమస్తకర్మలు నాచరించుచు, తనయాచరణము చూచి వారున్ను ఆ ప్రకార మనుష్ఠించునట్లు చేయవలెను.

వ్యాఖ్య:- కర్మయందు తగుల్కొని వలాసక్తితో కర్మలనాచరించువారి బుద్ధిని జ్ఞాని తన మౌళికజ్ఞానంచే దివంమొనర్చక, తను నిర్మలయాచరణచే వారును తన మార్గమునకు ప్రత్యక్షనవలెనని చెప్పబడినది. లోకములో కొందఱు విష్కామకర్మ తత్త్వము తెలియక ఏదియో కొంత విశ్వాసముతో, శ్రద్ధతో వలాసక్తియుతముగ కర్మలను చేయుచుందురు. అట్టివారి! 'మీరు చేయువది తప్ప, శంకరాచార్యులు చేయవద్దు వేళాళ దారి కలదు.' అని బోధించినచో యుథార్థమును గ్రహించువారు చాల అరుదుగా నుందురు. కావున అట్టి బోధంచే వారిలో కొందఱు కర్మలను అసలే వదలివేయు ప్రమాదము కలదు. దానివలన వారు ఉభయభ్రష్టులై మోక్షమున్నందు వడిపోవుదురు. కాబట్టి అట్టివారి ఏమియు కదలించక, తానుమాత్రము అత్మస్థితుడై, ఇంద్రియనిగ్రహవారుడై అనాసక్తముగ కర్మలు నాచరించుచుండినచో, ఆ నిర్మల యనుష్ఠానమును, అత్మశాంతిరూపమగు దాని ప్రత్యక్షఫలితమును వారు నేరులో చూచి గ్రహించి, తమ చిత్తములుమగూడ మార్చు కొని కాలక్రమమున నిష్కామకర్మాచరణపరులై మెలంగగలరు. ఇదియే శ్లోకమున తెలుపబడిన భావము.

మౌళికబోధనంచె అనుష్ఠానముద్వారా చేయు బోధ మహోపయుక్తమని గతిగి యుండు నని శ్లోకముద్వారా వ్యక్తమగుచున్నది. నలాపేక్షలై చేయు ఉపన్యాసములు (Platform speeches) కంటె నిరాడంబరముగ ఏకాంతముగ గావించబడు నిష్కామ మనిత్రానుష్ఠానమే (Silent unselfish work) మహత్తరమైనదని దీనివలన వ్యక్తమగుచున్నది. మఱియు హేయవాదము వర్ధిల్లు ఈ విజ్ఞానయుగమున 'నాన్' బోధలే ఒకరిని మెప్పించుటగాని, మార్పగల్గుటగాని చాల కష్టము. తనయొక్క శుద్ధమైన అనుష్ఠానముచే ఎందఱో తమలనైన మార్పవచ్చును. అప్పుడే తమలను వారి బోధలపై నమ్మకమేర్పడగలదు.

"యుక్తః సమాచరన్" — అని చెప్పుటవల్ల తాను యోగయుక్తుడై, అత్మయందు నిలుకడగలిగి, నిష్కామబుద్ధితో కర్మలను ఆచరించుచుండవలెనని గ్రహించవలెను. 'ఆచరన్' అని చెప్పక 'సమాచరన్' అని చెప్పుటచే పవిత్రమగు అనుష్ఠానము గతిగియుండవలెనని బోధపడుచున్నది.

ప్ర:- అజ్ఞానుల నేప్రకారము బోధించవలెను?

ఉ:- తాను నిర్మలముగు ఆచరణగతిగి, అనాసక్తుడై కర్మలనాచరించుచు, దానివలన వారు వేర్వుకొనుటాగున ప్రవర్తించుటయే వారికెటులు గావించు ఉత్తమబోధ.

అట్టి జ్ఞానికిని, కర్మవలాసక్తుడగు అజ్ఞానికిని గల భేదమును రెండుశ్లోకముల ద్వారా తెలుపుచున్నారు—

27. ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః
అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే. 27

పదచ్ఛేదము:- ప్రకృతేః = ప్రకృతియొక్క, గుణైః = గుణములచేత, సర్వశః = సానాదిము లుగ, క్రియమాణాని = చేయబడుచున్న, కర్మాణి = కర్మములను, అహంకారవిమూఢాత్మా = అహంకారముచే వివేకశూన్యమైన మనస్సుగలవాడు, అహం = నేను, కర్తా = చేయువాడను, ఇతి = అని, మన్యతే = తలంచుచున్నాడు.

తా:- ప్రకృతివలన బుట్టిన సత్త్వరజస్తమోగుణములచేతనే సమస్తకార్యములు జరుగు చుండగా, అహంకారముచే వివేకశూన్యమైన మనస్సుగలవాడు తానే చేయుచున్నానని తలంచుచున్నాడు.

వ్యాఖ్య:- ప్రకృతివలన బుట్టిన సత్త్వరజస్తమోగుణములే 'మనోబుద్ధిచిత్తాహంకార ములు, సూక్ష్మపంచభూతములు, కర్మేంద్రియ జ్ఞానేంద్రియములు, శబ్దాదివిషయములు' - అను ఇరువదినాలుగు తత్త్వములుగా మార్పునొందినవి. కాబట్టి ఈ దృశ్యప్రపంచము, దేహము, మనోబుద్ధ్యాదులు సమస్తము ప్రకృతిజన్యమే అయియున్నది. ప్రకృతివలన బు గిన ఈ దేహేంద్రియాదిరూప ఉపాధిచేతనే సమస్త కర్మలు చేయబడుచున్నవి. కాని వానికి సాక్షియగు ఆత్మచేతగాదు. తాను వాస్తవముగ ఆత్మస్వరూపుడు. ఆ ఉపాధికి, దేహేంద్రియమనంబులకు సాక్షి. కావున యథార్థముగ తానేకర్మయు చేయులేదు. ప్రకృతియే అంతయు జరుపుచున్నది. దేహేంద్రియ మానసాదుల సంయోగముగు ఉపాధియే ఆ యా కార్యములన్నింటిని చేయుచున్నది. కాని దేహాదులం దభి మానముగల అవివేకి 'నేను చేయుచున్నాను, నేనే కర్తను' అని తలంచుచున్నాడు. దేహాహంభావముచే వశుడై మనస్సు వివేకముచే గోల్పోయి ఆత్మానాత్మతత్త్వశూన్య మైయుండుటచే కర్తృత్వమును తనపై తీసుకొనికొనుచున్నాడు. తత్ఫలితముగ అవివే కము, దుఃఖములను అనుభవించుచున్నాడు.

జ్ఞానికిని అజ్ఞానికిని భేద మిటులేయున్నది. అజ్ఞాని ఉపాధితో తాదాత్మ్యమొంది కర్తృత్వభోక్తృత్వములను తనపై ఆరోపించుకొని బాధలొందుచున్నాడు. జ్ఞాని ఉపాధి తనముండి వేఱుచేసికొని, తాను ఆత్మయేకాని ఉపాధికాదని తలంచి, అద్దానిని సాక్షీ భూతముగ వీక్షించుచు కర్తృత్వాదులులేనివాడై, పరమానంద మనుభవించుచున్నాడు. దుఃఖము దుఃఖరాహిత్యము కర్తృత్వ, అకర్తృత్వాదులపై ఆధారపడియుండును. అజ్ఞా నికి అనంతదుఃఖము, జ్ఞానికి అనంతానందము కలుగుట కిదియే కారణము. కావున విజ్ఞుడుగువాడు ప్రకృతిచేయుచున్నవి తనపై ఆరోపించుకొనక కర్తృత్వరహితుడై తన నిత్యస్వరూపమగు ఆత్మయందే స్థితుడై యుండవలెను.

"అహంకార విమూఢాత్మా" - అను పదముచేత అహంకారము లేనిచో కొంచెము మేము తెల్పినవో వెల్లడియగుచున్నది. అహంకారము వివేకమును రూపుమాపి

వివేకశూన్యమును కలిగిస్తుంది. కాబట్టి దేహాదులందు అహంకార మెన్నటికిని నశిం చియుండదాయె. ఆత్మయందే 'నేను'ను భావము కలిగియుండవలెను (అహం బ్రహ్మాస్మి).

ప్ర:- ప్రపంచములోని సమస్తకర్మలు దేనిచే చేయబడుచున్నవి?

ఉ:- ప్రకృతిచే (ప్రకృతిజన్యములగు గుణములచే).

ప్ర:- కాని అహంకారముగల మనుజు చేసిని తలంచుచున్నాడు?

ఉ:- తానే కర్తనని తలంచుచున్నాడు.

ప్ర:- ఖలితమేమి?

ఉ:- భ్రమచేతముగ ఆత్మవిచారము, దుఃఖమును అనుభవించుచున్నాడు. కాబట్టి తా నాత్మస్వరూపుడని, కర్త కాదని తలంచి దుఃఖరహితుడై బ్రహ్మానందము పొందవలయును.

28. తత్త్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః
గుణా గుణేషు వర్తన్త ఇతి మత్వా న సజ్జతే. 28

పదచ్ఛేదము:- మహాబాహో = గొప్పబాహువులుగల ఓ అర్జునా!, గుణకర్మవిభాగయోః = గుణము లయొక్కయు, కర్మలయొక్కయు విభజనమునుగూర్చిన, తత్త్వవిత్తు = యథార్థమును తెలిసినవాడు, గుణాః = (ఇంద్రియాదులను) గుణములు, గుణేషు = (శబ్దాది విషయములను) గుణములయందు, వర్తన్తే = ప్రవర్తించుచున్నవి, ఇతి = అని, మత్వా = తలంచి, న సజ్జతే = సంగము (అభిమానము) కలిగియుండడు.

తా:- గొప్పబాహువులుగల ఓ అర్జునా! గుణములయొక్కయు, కర్మలయొక్కయు విభజనమునుగూర్చిన యథార్థమెఱిగిన జ్ఞాని గుణములు (ఇంద్రియాదులు) గుణములందు (శబ్దాదివిషయములందు) ప్రవర్తించుచున్నవని, (ఆత్మస్వరూపుడగు తనకు వాస్తవముగ వానితో ఏ సంబంధమున్ను లేదని) తలంచి కర్మలందు సంగము (అభిమానము) లేకుండును.

వ్యాఖ్య:- ప్రపంచమున, దేహములుగూడ ఆత్మ, అనాత్మ, దృక్కు, దృశ్యము కలిసియున్నవి. అరెండింటిని విడదీయవలెను. తత్త్వవేత్త వానిని విభజించగలడు. అట్లు విభజించ శక్తిగలవానినే తత్త్వవేత్తయందురు. 'తం స్వాన్వరీదాత్మస్థమ్ యేనుపశ్యంతి ధీరాస్తేషాం శాంతి శ్శాశ్వతీ నేతరేషాం' అను కఠోపనిషద్వాక్యరీతిగా ముండగడ్డనుండి దర్భను వేఱుపరచునట్లు, దివ్యములోనుండి మట్టిగడ్డలను వేఱుపరచునట్లు అత్మానాత్మల సంమోహముసుండి అనాత్మను వేఱుచేయవలెను. అట్లు వేఱుపరిచి జ్ఞానియగువాడు ప్రపంచమునందలి, తన దేహమునందలి సమస్తకార్యములు ఆ అనాత్మనే ప్రకృతియే చేయబడుచున్నట్లు వీక్షించును. ఆ యా గుణములు తత్తద్గుణసంబంధములైన కార్యము

అందు ప్రవర్తించుచున్నవేకాని ఆత్మయగు తనకు వానితో నేలాటి సంబంధములేదని గ్రహించును. అట్లు గ్రహించినవాడై ఆ ప్రకృతితో (దృశ్యముతో) సంగము, అభిమానము లేకుండును. అవక్తుడై యుండును. ప్రపంచమున సంచరించుచున్నను తామరాకుపై నీటిబిందువువలె నిర్లేపముగ నుండును, 'న పశ్యతి' - అంటుకొనదు.

అడమై, వ్యవహారుల్యమైనట్టి దృశ్యముతో చైతన్యవంతుడగు ద్రష్ట ఎట్లు పశ్యడు కాగలడు? చలికివ వెన్నముద్ద మజ్జిగయం దెట్లు మునుంగక, మజ్జిగతో సంబంధములేక వేఱుగనుండునో, తత్త్వవేత్తయు దృశ్యముతో సంబంధ వేఱుగనుండును. కావున ఆ యా దృశ్యసంబంధములెవ మనుజులకు భాతికి అంటకమందును. దుఃఖమునకు కారణము (ప్రకృతి) సంగమే. సంగరాహిత్యమే మోక్షము. 'దృగ్దృశ్యసంయోగో హేయహేతుః' — (దృక్కు దృశ్యముల కలయికమ విడవాడవలెను) — అని పతంజలి మహర్షియు మడివియున్నాడు. ఈ ప్రకారముగ అత్మానాత్మవిచారణ లేనివాడు సంసారమున మునుంగును. ఏలయనగా పతడు దేహమే తానని, ఇంద్రియములే తానని, మనస్సే తానని భావించి, వానియం దభిమానముంచి, ఆ యా ఇంద్రియకృతకార్యములను తానే చేసితినని తలంచును మోహమొందుచున్నాడు. కాబట్టి అనాత్మ (దృశ్య) వస్తువులగు దేహేంద్రియాదులపై అభిమానము వీడి అత్మయందే నిలుకడ గలిగియుండవలెను. దుఃఖవిముక్తికి ఇదియొకటియే ఉపాయము. సంసారచక్రమునుండి తప్పించుకొనుట కిదియే శ్లోకము.

ప్రశ్న:- తత్త్వవేత్త కర్మం దెట్లు ప్రవర్తించును?

ఉత్తరం:- అత్మానాత్మవివేకము కలవాడగుటచే పతడు "ఆ యా గుణములు ఆ యా కార్యము లందు ప్రవర్తించుచున్నవే కాని అత్మడగు తానేమియు చేయుటలేద"ని నిశ్చయించి కార్యములందు సంబద్ధుడుకై మెలగును.

॥ అవక్తితో కర్మలమచేయువారి చిత్తమును కదిలించరాదనియు, తాను చక్కగ సమన్వయించి వారిని దారికి తిసికొనిరావలయుననియు నిదివఱలో తెలిపిన భావమునే మరల వాక్కిట్లెన్నుచున్నారు —

29. ప్రకృతేర్గుణసమ్మూఢాః సజ్జన్తే గుణకర్మసు
తానకృత్స్నవిదో మన్దాన్కృత్స్నవిన్న విచాలయేత్. 29

పదార్థ:- (యే = ఎవరు), ప్రకృతేః = ప్రకృతియొక్క, గుణసమ్మూఢాః = రాపాది గుణములనే మోహాచ్ఛాదితులైనవారై, గుణకర్మసు = గుణములయొక్క, (దేహేంద్రియమానసాదుల) కర్మలందు, సజ్జన్తే = అసక్తులగుచున్నారో, తాన్ = ఆ అజ్ఞానులను, మన్దాన్ = మందమతులైనను, తాన్ = ఆ కర్మసంగులను, కృత్స్నవిత్ = అత్మజ్ఞుడు జ్ఞాని, న విచాలయేత్ = చలింపజేయగూడదు.

తా:- ప్రకృతియొక్క రాపాదిగుణములనే మోహాచ్ఛాదితులైనవారై దేహేంద్రియాదుల యొక్క క్రియలందు ఆసక్తులై వర్తించు కర్మసంగులను అజ్ఞానము, మందమతులను అత్మజ్ఞుడగు జ్ఞాని చలింపజేయగూడదు. (కర్మలు మానమనట్లు చేయరాదు.)

వ్యాఖ్య:- ఈ అధ్యాయమందలి 26వ శ్లోకమున చెప్పిన భావమునే ఇచ్చట కొంతకు మరల చెప్పుచున్నారు - అత్మజ్ఞులగు మహనీయులు కర్మలం దాసక్తులై యున్నట్టి అనగా పలాదులను కోరుటద్వారా, కర్తృత్వబుద్ధి గలిగియుండుటద్వారా సక్తులై యున్నట్టి అజ్ఞానుల మనస్సును చెడగొట్టక, తమ ఉన్నతాచరణద్వారా వారిని గూడ తమదారికి మెల్లగ తిసికొనిరావలెను. తామాచరించి తమ విద్యామాచరణనే క్రమముగ వారికి ప్రోత్సాహమును గలుగజేయవలెను. తమ వెన్నిదియందున్న ఆ వెర్రిబాయొక్క నిమ్నోన్నతస్థానమును, నిస్సంగస్వభావమును తాని వారిని క్రమముగ సన్మార్గగాములు కాగలరు.

"అకృత్స్నవిత్" — గుణకర్మములందు, దృశ్యవదార్థములందు అభిమానము, సంగము కలవారిని అల్పజ్ఞులని భగవానుడు పేర్కొనెను. వారెంతటి ప్రాపంచిక విద్యాపాండిత్యము కలిగియున్నను, గొప్పపండితులైనను ప్రకృతికి, ఇంద్రియవిషయము లకు దాసులై యున్నారు. కనుక అల్పజ్ఞులేయగుదురు. మఱియు 'మన్దాన్' అని చెప్పుటచే వారు పెద్దలదృష్టిలో, భగవంతునిదృష్టిలో మందమతులే అయియున్నారు. కావున గుణసంగమును, ప్రకృతిదాసత్వమునుపోని వర్యవేత్త (కృత్స్నవిత్) కావలెనేకాని, వాని వంటపెట్టుకొని మందమతుడు (అకృత్స్నవిత్) అనిపించుకొనగూడదు.

"కృత్స్నవిత్" — దేనిని తెలిసికొనినచో సమస్తము తెలియబడినది అగు చున్నదో (యస్మిన్విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి) అట్టి అత్మను ఎఱుంగుటయే సర్వజ్ఞత్వము. దానినెఱుంగువాడే కృత్స్నవిదుడు. సమస్తబ్రహ్మాండములకును మూలాధారమైనట్టి బ్రహ్మ (అత్మ) వస్తువు నెఱింగినచో అంతయు తెలిసికొనబడినటియే అగును. కనుకనే మహనీయులగు ఋషులు, మునులు మొట్టమొదట తమప్రాపంచిక మును శోధించుకొని, ఇంద్రియములను జయించి, ప్రకృతిని స్వాధీనపఱచుకొని, అత్మానుభవ మొందుటద్వారా సర్వజ్ఞులు (కృత్స్నవిదులు) కాగల్గిరి. అదియే మనుష్యజన్మకర్తవ్యమును ఏకైకమార్గము. శాంతికి మఱమునకు ఉపాయము.

ప్రశ్న:- ప్రకృతిగుణములకు దాసులై వర్తించు కర్మసంగులెట్టివారు?

ఉత్తరం:- అజ్ఞానులు, మందమతులు.

ప్రశ్న:- అట్టివారిని జ్ఞాని ఏమనిచేయరాదు?

ఉత్తరం:- వారియొద్ది చెడగొట్టకుండ వ్యర్థము అత్తమాచరణద్వారా వారిని క్రమముగ తమదారికి తిసికొనిరావలెను.

అ॥ ఈ అధ్యాయప్రారంభమునగల అర్జునుని ప్రశ్న ననుసరించి పరమశ్రేయమునకు మార్గమేదియో పలికిచున్నారు—

30. మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః. 30

పదా:- సర్వాణి కర్మాణి = సమస్తకర్మములను, మయి = నాయందు, అధ్యాత్మచేతసా = అధ్యాత్మచిత్తముతో (అత్మయందు వెలసిన మనస్సుతో), సన్న్యస్య = సమర్పించి, నిరాశీ = ఆశలేనివాడవును, నిర్మమ: = మమకారములేనివాడవును, భూత్వా = అయి, విగతజ్వరః = సంతాపరహితుడవై, యుధ్యస్వ = యుద్ధము చేయుము.

తా:- సమస్త కర్మములను నాయందు అధ్యాత్మచిత్తముతో సమర్పించి, ఆశలేని, మమకారములేని లేనివాడవై, విశ్రాంతిగ యుద్ధమును చేయుము.

వ్యాఖ్య :- "అధ్యాత్మచేతసా" – జనులలో చాలమందిమొక్క చిత్తము ప్రాపంచిక భావములతో, దృశ్యవికారములతో నిండియుండును. దైవమునకు, పరమాత్మకు అనుట లోలు దొరకుట దుస్తరము. అది అధ్యాత్మచిత్తముకాదు. అది ప్రాపంచిక చిత్తము. ప్రతివారును అధ్యాత్మచిత్తము గలిగియుండవలెనని భగవంతు డాజ్ఞాపించుచున్నారు. అట్టి జ్ఞానముచేతను, పరమార్థచింతనంచేతను చిత్తము నిండియుండి విరతిశయభక్తిభావనమున: వ్యాప్తమై యుండవలెను. అదియే అధ్యాత్మచిత్తము. అట్టి పవిత్రభావనముతో గూడుకొని సమస్త కర్మలను భగవదర్పణము గావింపవలెనని ఇట బోధింపబడినది. 'సర్వాణి కర్మాణి' అని చెప్పుటవలన, ఒకటి రెండు కర్మలు కాదనియు, తాము చేయు సమస్తకార్యములను ఈశ్వరార్పణబుద్ధితో నాచరింపవలెనని విదితమగుచున్నది.

"నిరాశీ, నిర్మమ:" — ఆశ, మమకారము పారద్రోలవలెనని పైన్నరించబడినది. ఈ ప్రపంచమున భగవంతుడు (ఆత్మ) తప్ప ఒక వస్తువుగాని విజ్ఞానము వాంఛింప దగినది మఱియొకటి యేదియునులేదు. ఆత్మ యొకటియే సత్యమైనది. దృశ్య ప్రపంచమంతయు దాని ప్రతిబింబరూపము, కల్పితము, మిథ్య. అట్టి కల్పిత, మిథ్యాప్రపంచమున వివేకవంతుడగువాడు ఏ పదార్థమందైన ఆశగాని, మమకారముగాని యొల్లంచగలడు? కావున ఇట్టి విచారణద్వారా ఆశను, మమకారమును పెరికివేసి మనుజుడు అట్టి పవిత్ర భగవదర్పితచిత్తముతో తన విద్యుక్తకర్మల నాచరించవలయునని అర్జునుని మిషమున లోకమునకంతకును బోధింపబడినది. అర్జునుడు క్షత్రియుడు కావున 'యుధ్యస్వ' (యుద్ధము చేయుము) అని చెప్పబడినది. తక్కినవారలు వారివారి సాంప్రదాయోచితకార్యములను ఈశ్వరార్పణబుద్ధితో, పైనచెప్పిన అధ్యాత్మగుణముతో గూడి యాచరింపవలయును. దీనివల్ల గృహస్థాశ్రమములో నున్నవారుకూడ తరింపులకు అవకాశ మేర్పడుచున్నది.

కోరికలన్నిటిని పూర్తిగ విడువవలెనని మొట్టమొదట చెప్పిరి. కోరికలు ఎటు నుండివచ్చును ? సంకల్పమునుండి. సంకల్పమే కోరికలకు, ఆశలకు తల్లి. కనుకనే 'సంకల్ప ప్రభవాన్' అని వానినిగూర్చి చెప్పబడినది. వివేకవైరాగ్యాదులచే విషయములను గూర్చిన సంకల్పమే తరుముచుండ చూచినచో, ఇక కోరికలు జనింపనేరవు. ఈ ప్రకారముగ కోరికలన్నిటిని పూర్తిగ విడువవలయునని ఆదేశింపబడినది. 'సర్వాన్' అని చెప్పుట వలన ఏ ఒకటి రెండు కోరికలనో వదలిన చాలదనియు, అన్నిటిని వదలవలెనియు తేలుచున్నది. ఏలయనగా, ఒక్క విషయాశ మిగిలియున్నను అది పాడుకునకు చెప్పరాని కీడును చేకూర్చును. కాబట్టియే భగవానుడు గీతయందు కోరికలను విడువ వలసినదని బోధించుచున్నచోట్ల 'సమస్తానకోరికలను' అని వాక్యము చెప్పుచుండుట. అగ్నికాని, శత్రువుకాని, రోగముకాని, ఋణముకాని, విషయాశగాని ఇంత శేషించి యున్నను అదిమే కాలక్రమమున బలపడి అనర్థకారము కలుగజేయుగలవు. కావున విషయవాంఛ నన్నిటిని తొలగించవలెను. అయితే అన్నిటిని కొద్దికొద్దిగానో గించిన చాలదాయనిన, చాలదని చెప్పుటకై 'అశేషతః' (పూర్తిగా) అను పదమునుగూడ ప్రయోగించిరి. కామము అన్నిటికిని ప్రబలశత్రువుగనుటచే దానినియందు పాము పనిచేయదని పాఠకులను హెచ్చరించుటకుగాను 'సర్వాన్' 'అశేషతః' అను రెండు విశేషణములను దానికిచ్చిరి. అనగా కోరికలను కొన్నిటిని పూర్తిగ విడుచుటగాని, అన్నిటిని కొద్ది కొద్దిగా విడుచుటగాని చాలదనియు, అన్నిటిని పూర్తిగ విడువవలెనియు బోధించబడినది. కోరికలన్నచో వాని సమూహమంచుటకూడ చిత్తము బేరుకుముగ పరుగెత్తుచుండును. అవిలేనిచో అంతర్ముఖముగ ప్రవర్తించుచుండును. కనుకనే ధ్యానవిఘ్నకరం కామమాత్యాగ మత్యవశ్యకరము.

ఇవ్విధముగ సమస్తవాంఛలను సంపూర్తిగ వదలినచో మనస్సునే ఇంద్రియములన్నిటిని (తాబేలు తన అవయవములను లోపలికి ముడుచుకొనునట్లు) శబ్దాది విషయములనుండి మరలించి లోపలికి త్రిప్పవలెను. ఇంద్రియము లను గుఱ్ఱములను మనస్సను కళ్ళెమునే లాగి అదుపులో నుంచవలయును. ఇటుల 'విధమ్య' అని చెప్పక 'వివిధమ్య' అని చెప్పుటచే మనస్సునే ఇంద్రియములను బాగుగ నిగ్రహించవలెనియు 'గ్రామం' (సమూహము) అని చెప్పుటవలన ఒక్క ఇంద్రియమునేకాక అన్ని యింద్రియములను నిరోధించవలెనియు, 'సమన్తతః' అను పదమును ప్రయోగించుటవలన, ఒకవైపునుండికాక అన్నిచోట్లనుండియు ఇంద్రియములను మెలకువగా వ్యాపరమున ప్రవేశపెట్టవలెనియు స్పష్టమగుచున్నది. ఇంద్రియములను నిగ్రహించుటంతశక్తి మనస్సునకు కలదు. మనస్సు వివేక వైరాగ్యయుక్తమైనది యగుచో ఇంద్రియములను లాగి తనవశమందుంచుకొనగలదు. లేనిచో ఇంద్రియములు చెప్పినట్లు అది ఆడును. కాబట్టి వివేకయుక్తమగు మనస్సునే ఇంద్రియసమూహమును బాగుగ నిగ్రహించవలెనని బోధించబడినది.

తదుపరి ధైర్యముతో గూడిన బుద్ధిచే మనస్సును మెల్లమెల్లగ బాహ్యప్రపంచముముండి (విషయాదులనుండి) మరలించి ఆత్మయందు స్థాపితము చేయవలెను. మనస్సును స్వాధీనము చేసికొనగలశక్తి బుద్ధికి గలదు. 'మనస్తు పరాబుద్ధిం' అని ఇదివఱకే చెప్పబడినదికదా! అజ్ఞానులకు మనస్సుచెప్పినట్లు బుద్ధి ఆడును. జ్ఞానులకు బుద్ధిచెప్పినట్లు మనస్సు ఆడును. అయితే బహ్మాంతర విషయవాసనలతో గూడుకొనిన మనస్సు పామరబుద్ధికి అవాలు చెప్పదు. కనుకనే 'ధృతిగృహీతయా' - అని చెప్పిరి. అనగా ధైర్యముతో గూడిన బుద్ధిచే మనస్సును స్వాధీనపఱచుకొనవలెను. మనస్సు పులివంటిది. కావున బుద్ధి మేకగా నుండగూడదు. సింహమువంటి నుండవలెను. 'సైంహీవృత్తి'ని ఆశ్రయించవలెను. 'బుద్ధ్యా ధృతిగృహీతయా' అనుదాని యర్థమిదియే. ధైర్యస్థైర్యములతో గూడిన బుద్ధిచే మనస్సును అంతర్ముఖముగ జేయవలెను.

అయితే ఈకార్యమున కొందరపాటు పనికిరాదు. 'శనైఃశనైః' - మెల్లమెల్లగా మనస్సునుబలించి మెలకువ తెచ్చుకొనిరావలెను. ఇట బలాత్కారము పనికిరాదు 'కాలేన చిత్తబాలత్వమ్' అని పలుమారు చెప్పినట్లు మనస్సును బాగుచి లాలించి, పాలించి, బుజ్జగించి వివేకముతో నెమ్మదిగ దానిని బాహ్యప్రపంచముముండి మరలించి అంతర్ముఖము చేయవలెను. పాఠకులలో కొందఱు భగవానుని ఈ ఆదేశమును పాటించక కొందరపడి మనస్సును బలాత్కారముగ లాగి తుదకు అపజయమును పొందుచున్నారు. దివ్య వ్యక్తులపై వెర్రభక్తులుచేసి అంధవిశ్వాసాలను కొందరపాటుచే మొదటనే వెర్రవెర్ర పాదములు చేసినచో శరీరము, మనస్సు తట్టుకొనలేవందువలన ఆత్మరక్షణకే చేసు సంధించుచున్నది.

అను అంగ్లసామెత మనుషులంతా మెల్లమెల్లగా పాటించుచువచ్చినచో అదియు సంప్రాప్తించ గలదు.

ఈ ప్రకారముగ వీరంభిస్తే మమ్మును మెల్లమెల్లగ నిగ్రహించి తదుపరి దానిని తీరుతెన్నులెక్కి అత్మయందు వెలుగొందవచ్చును. అత్మచింతన యను ఆహారము దాని కొనగలదు. అత్తటి, పదగండ్ల సముద్రమున అయుగుల చందమున, ఆ మమ్ము అత్మసాగరమున (బ్రహ్మార్పణమున) విలీనమై అత్మాకారముగ పరిణమించి పోగలదు. అదియే మోక్షము. అయితే మమ్మును అట్లు అత్మయందు స్థాపించి మరల అత్మేతరముగు దేనిని చింతించకుండవలెను. కనుకనే 'న కించిదపి చిన్తయేత్' అనియు పెన్నురించవలదు. ఏలయనగా, పొరపాటున యేదైనా చింతించినచో అనర్థమాచరించినచో రోగమెట్లు పడదుకాదో, అట్లే అత్మయందు మమ్మును స్థాపించి మరల దృశ్యవస్తువులనుగూర్చి చింతించుచుండినచో ఆక్షేమముచేకూరదు. కావున అత్మధ్యానమను మందును 'అత్మేత రమగు దేనిని చింతించకుండుట' అను పథ్యముతోగూడ సేవించినచో భవరోగము పటి బాపకుండు. ఇన్నియుదుమును పాఠకులు బాగుగా జ్ఞప్తియుండుంచుకొని ధ్యానకాలమున (అత్మతస్) అన్యవస్తువును దేనిని భావించకుండులాగున యత్నించవలెను.

'అత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చిన్తయేత్'

(అత్మయందు మమ్మునిలిపి అన్యమగు దేనిని చింతించరాదు) అను ఈ గీతావాక్యము మనుస్మృతులయొక్క పారమున్న, మనుస్మృతిపథంయొక్క పంక్తిపై దూపమున్న అయుయున్నందువల్ల ముముక్షువు శిద్ధాని మరల మరల స్మరించును అనుష్ఠానముకై తీసికొని రావలయును. అనగా దృశ్యమును భావించక ద్రష్టృభావమగు అత్మయందే మమ్మును విలువలేదు.

ప్రః- ధ్యానాభ్యాసి అవలంబించవలసిన విధానము లెవ్వి?

ఉ:- (1) కోరికలన్నిటి భూర్తిగ విడనాడవలెను.

(2) మమ్మును, ఇంద్రియములను విషయములనుండి మరలించవలెను.

(3) ధైర్యపూర్వకముగ అట్టిచో మమ్మును ధ్యానానుసంధానముండి మెల్లమెల్లగ మరలించి అత్మయందు స్థాపించ వలయును.

(4) అట్లు మమ్మును అత్మయందుంచి అత్మేతరమగు దేనిని చింతించకుండవలయును.

ప్రః- కోరికలు దేనినుండి పుట్టును?

ఉ:- విన్నాముకదా

ప్రః- పారకుండు ఎట్టి బుద్ధి గలిగి యుండవలెను?

ఉ:- ధైర్యముతో నూచిన బుద్ధి గలిగియుండవలెను.

ప్రః- పారన యెట్లు చేయవలెను?

ఉ:- మెల్లమెల్లగ చేయవలెను. తొందరపాటు పనికిరాదు.

॥ పూర్వపు అలవాటునే ఒకవేళ పారకుండు ధ్యానకాలమున మమ్ము అదుపులు పరుగెత్తినచో ఏమిచేయవలెనో వరించుచున్నారు—

26. యతో యతో నిశ్చరతి మనశ్చఞ్చలమస్థిరమ్
తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్. **26**

పీక:- చఞ్చలమ్ = చపలస్వభావముగలదియు, అస్థిరమ్ = నిలకడలేనిదియు (అగు), మనః = మమ్ము, యతః యతః = ఎచ్చెచ్చటికి (ఏ యే విషయములపైకి), నిశ్చరతి = సంచరించుచున్నదో, తతః తతః = అచ్చటచ్చటనుండి, ఏతత్ = దీని (మమ్ము), నియమ్య = మరలించి (బాగుగ వశపఱచుకొని), ఆత్మని ఏవ = ఆత్మయందే, వశం = అధీనమును, నయేత్ = పొందించవలయును (ఆత్మయందే నిలువలాగున చేయవలెను).

తా:- చపలస్వభావము గలదియు, నిలకడలేనిదియు అగు మమ్ము ఎచ్చెచ్చటు (ఏయే విషయములయందు) సంచరించునో అచ్చటచ్చటనుండి దానిని మరలించి ఆత్మయందే స్థాపితము చేయవలెను. ఆత్మకధీనముగ నొనర్చవలెను.

వ్యాఖ్య:- మమ్ము ఆత్మయందేనిలిపి ఇతరమగుదేనిని చింతించరాదని క్రిందటి శ్లోకమున చెప్పబడినది. ఒకవేళ ఆత్మయందది నిలువక అదుపులు పరుగెత్తిపోయినచో అప్పుడేమిచేయవలెనను శంక కీనాడు సమాధానముగా చెప్పుచున్నారు. ఈ అనుభవపూర్వకమైన శాస్త్రము (Practical Science) కనుక, పారకుడెదుర్కొను కష్టనిష్ఠురములన్నిటిని ముందుగనే తీసిపారి అది సమాధానమొసంగుచున్నది.

మమ్ము బహుచపలమైనది. ప్రారంభస్థితిలో అది ఒక చోట నిలకడగా నుండదు. అత్మధ్యానమందు దానిని ప్రవేశపెట్టినను అది అప్పుడప్పుడు అదుపులు పారిపోయి విషయములపై ప్రాకుచుండును. అట్టపై పారకు దేమిచేయవలెను? ఎచ్చెచ్చటుకు అది పరుగెత్తినచో అ యా విషయములనుండి మరలించవలెను. అయితే అది తీరేక మరలునా? అ యా విషయములందలి నశ్వరత్వాది దోషములను చక్కగ విచారించినచో వెంటనే మమ్ముపై విరక్తిజనించును, రోషపుట్టును; అట్టపై అది మెలకువ మరలును. 'దుఃఖదోషానుదర్శనమ్' అను పీ పద్ధతిని భగవానుడు ముందుచెప్పబోవును. కావున వివేకవైరాగ్యాదులు మెరయుటనే

మనమ్మునకు విషయములందలి దోషములను బాగుగ పసుగొన్నచో అట్టిమనస్సు ఆత్మయందు స్థాపించబడును. బాహ్యమునగంది దుఃఖమిశ్రితమగు క్షణికసుఖమునియందు, అర్యంతరమున ఆత్మయందుగంది విరతిశయానందమును పొందినవారు ఇక తుచ్ఛసుఖములపై ప్రాణము పెట్టనుండక మనస్సు విషయములనుండి మరలి ఆత్మకదను వచ్చును. శంకరాచార్యులు విజ్ఞాను మనస్సు ఆత్మయందుంచి, ఆత్మకదినముగ వొన రుపబడునని అనేక చెప్పుచున్నది. అట్లాత్మయందు ఆత్మ మనస్సుకదివై యుండును. అనగా మనస్సు చెప్పినట్లు మనము చాడుచుండును. అట్లుకాక మనస్సు ఆత్మకు అధీనమై యుండునపుడే శాంతి సుఖములు కలుగుచుండును. ఆత్మది సైచేయుగా మండవలెనే కాని మనస్సునదికాదు. కనుకనే 'ఆత్మైవ వశం నయేత్' - మనస్సును ఆత్మకధినముగా చేయువలెనని భగవంతు డాదేశించుచున్నారు.

కాబట్టి సాధకుడు మనస్సుయొక్క చర్యలను బాగుగ గమనించుచుండవలెను. అట్టిని మనస్సుతో ఐక్యమైపోయి మనోవికారములను తనకంచె వేఱుగా చూడజాలకుండును. కనుకనే వానిని నిగ్రహించజాలకుండును. వివేకవంతుడు తనయందు వికారముదయించగనే దానిని పాక్షిగ చూచును నిగ్రహించగల్గును. మనస్సు ఎటుపోయినది, ఎటు వచ్చినది అట్లని చూడజాలడు. ధ్యానయోగియో దాని చర్యలను బాగుగ వీక్షించు చుండును. అట్టి వీక్షణమునే అర్యసించవలసినదని భగవాను శ్లోకమున బోధించుచున్నారు. సంకల్పమే మనస్సుయొక్క రూపము. కావున, ఏ యే సంకల్పము లీవ ఉదయించి దృశ్యవిషయములపై ఇనుమందువో దాని వచ్చోటినుండి మరలించి, ఆత్మయందు నెలకొల్పవలెను. ఇదియు శాంతికి వేఱుమార్గము లేదు. అట్టి ఆత్మస్థితియే జీవన పరమావధి.

ప్రశ్న:- మనస్సుయొక్క స్వభావమెట్టిది?

ఉత్తరం:- చంచలమైనది, విజ్ఞకలిగినది.

ప్రశ్న:- మనస్సు ఆత్మయందు నిలువక బయలుదేరినచో ఏమిచేయవలెను?

ఉత్తరం:- ఎక్కడెక్కడికి అరిచినా, (ఏవేమార్గములనో) అనుసరించుచుండి దానిని మరలించి అది ఆత్మయందు స్థిరంచవలెను. ఆత్మనిష్ఠము చేయవలెను.

ఈ మనస్సును విషయములనుండి మరలించి ఆత్మయందు స్థిరంచుచువలన కలుగు ఫలితమును వివరించుచున్నారు—

27. ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్
ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూతమకల్మషమ్. 27

పదవిభాగము:- ప్రశాన్తమనసమ్ - మిక్కిలి శాంతమైన మనస్సుగలవాడును, శాన్తరజసమ్ - (కామక్రోధాదిరూప) రజోగుణ వికారములు తొలగినవాడును, బ్రహ్మభూతమ్ - బ్రహ్మానందమును పొందినవాడును, అకల్మషమ్ - దోషరహితుడును (అగు), ఏనమ్ - ఈ, యోగినమ్ - యోగిని, ఉత్తమమ్ - శ్రేష్ఠమైన, సుఖమ్ - సుఖము, ఉపైతి - పొందుచున్నాడా!

తాత్పర్యం:- ప్రశాంతచిత్తుడును, (కామక్రోధాది) రజోగుణవికారములు తొలగినవాడును, బ్రహ్మ భూతమును పొందినవాడును, దోషరహితుడగు ఈ ధ్యానయోగిని పరోత్తమమగు సుఖము (ఆత్మానందము) పొందుచున్నదిగదా! (అట్లు పొందును తాత్పర్యమిది భావము)

వ్యాఖ్య:- విరతిశయమగు మెనరికియొనో ఫలము వివరించబడినది. ప్రశాంతమగు పాపావ్యాపములందఱును అనుభవించునది ఉత్తమసుఖముగాదు. దృశ్యమున్నంతలందు పూర్ణ సుఖములేదు. కాలమునకు, దేశమునకు లోబడిన సుఖము శాశ్వతమైనది కానేరదు. అది ఇంద్రియసుఖమైనను, హిరణ్యగర్భసుఖమైనను సరియే. ఆత్మసుఖమొకటియే దేశకాలవస్తువు లకు లోబడకయున్నది. కనుకనే దాని వీను 'ఉత్తమసుఖ' మని పేర్కొనిరి. దివిలిచ్చి తక్కిన సుఖమంతయు విశ్వస్థమనియే చెప్పుచున్నది. కావున విజ్ఞుడైనవాడు ఆత్మానుభవ పరిపూర్ణాత్మసుఖమునుకొఱకే అన్వేషించును. ఏ యే సాధనలు అవలంబించినచో అట్టి మనోన్మనీసుఖము తీవ్రముగ లభించునో ఈ శ్లోకమున తెలియజేయుచున్నది.

(1) ఒడుదుడుకులులేకుండ మనస్సును ప్రశాంతముగ నుంచుట.

(2) రజోగుణ తమోగుణ వికారములచ్చోటు చిత్తమున లేకుండుట.

(3) వ్యాపదయుపేందు వానివానాశిన్యముగాని, పాపదోషముగాని, ఏమిటను లేకుండుట.

ఈ మూడు పాధనలచే మనుజుడు బ్రహ్మావ్యయానందమును పొందగల్గును. అట్టుల పైన చెప్పిన ఉత్తమసుఖ మాతనిని వెతకికొనుచువచ్చి అతనిపాలి పడును. లోకములో అనుభవింపబడుచున్న సుఖమెటులుండునది వెతకును దానికొఱకై పరుగెత్తుచుండి, పై మార్గములలుగ యోగిని సుఖమే తనంతటతాను వచ్చి పొందుచున్నదిగదా! అహో! యోగిని ఎట్టి మనోన్మనస్థితియో యోచించుకొనుడు! అట్టి స్థితిని ప్రతివారును అందుకొనుము. అయితే పైన చెప్పిన మూడు సాధనము తప్పక అవలంబించవలెను.

పరమాత్మను పొందుటకు అర్జునోదవలెనన్న ఏ చిత్తమాలిన్యముండో దానిని ముందుగా తొలగించుకొనవలెను. దృశ్యానుభవమును విమర్శించి దానిని 'ఆత్మానుభవ'గ పొందవలెను. అవిశ్వస్థవిషయములు మూడులోకములన్న ఇంచుమించు ఒక్క పర్యాయము తెరచి చూచినచో, లోక దుఃఖము, బూడి, ఎముకలు, గుడ్డిగములు, పందికొక్కులు, దోమలు, రోళ్ళు, పిశాచములు కాపురముండియుండును. అట్టిది వానినన్నింటిని అటులుకు

సెంబోవేసి, ఊడ్చి, కడిగినవుదుమాత్రమే అయిన్ను వివాహయోగ్య మెట్లు కాగల్గునో, అట్లే తీవ్రవియుపాది ఎన్నిజన్మలనుండియో అజ్ఞానాంధకారమున మునిగియున్నందున కామక్రోధాదుల నివృత్తులు, రాగద్వేషాది మూషికములు దానిలో చేరియున్నవి. ఇపుడు వివేక, వైరాగ్య, భక్త్యాదివితిములచే పాప, వాసనాదూరిని నిర్మలమొనర్చి, జ్ఞానప్రకాశమును కలుగజేయుటవలన అత్మదేవునకు వివాహయోగ్యమై తనరుచున్నది. మలినమైనదగు మనస్సందు భగవంతుడు వివసించడు. కనుకనే 'శాన్తరజసమ్' 'అకల్మషమ్' మున్నగు పదములద్వారా హృదయనైర్మల్యమునొక్కి అవశ్యకతను గీతాచార్యులు వాక్కి వక్కాణించిరి. 'ప్రశాన్తమనసమ్' అని వెన్నెల వంటి మనస్సు వివిధమైన ఒడుదొడుకులు, వాహ్యములేక, మనుగ, శాంతముగ నుండవలెనని ఉద్బోధింపబడినది. కాబట్టి భగవత్సాక్షాత్కారమునకు, అత్యంతిక మిళామధూతికి మనస్సుయొక్క (1) విశ్రాంత్యము (2) నిర్మాంత్యము రెండును పరమావశ్యకములని వ్యవస్థీకరించుచున్నది.

ఇట్టి మగుణములు కలవాడు పాక్షుల్ బ్రహ్మాన్వేరూపుడేయగును. ఏలనవిన, అవరణము తొలగినవారు తీవ్రుడు శివుడే యగుచున్నారు. చిత్తమునందలి దోషములు తొలగిపోనివారు 'చిత్తము' చిత్తుగా మారుము. అనగా చిద్రూపాత్మయందు లయమై బ్రహ్మాకారముగనే వెన్నెందును. కావున అత్తజ్ఞ తీవ్రుడు బ్రహ్మభూతుడగును. అట్టి బ్రహ్మభూతుడయిన్నచో మేమనెంచునే ఉత్తమనిశ్రేయము వరుగెత్తుకొనివచ్చి చేరును. మోక్ష ఇచ్ఛ అతిమెలలో వూలాపారమునైనను. కాబట్టి దేనిచే మోక్షము చేకూరునో ఆ ప్రయత్నమందే దృష్టినుంచుకొనినచో, దానిని పాపించుటయందే దత్తచిత్తుడై యున్నచో మోక్షము దానంతట వరియే వచ్చిచేకూరును. అత్తజ్ఞ తాము కోరకున్నను బ్రహ్మానందము తనకరకు వచ్చియే తీరును.

కాబట్టి 'హాంకము మోక్షము కలుగలేదే', 'ఆనందము నన్ను పొందలేదే' అని యెవరును దిగులుపడవల్సిన అవసరము లేదు. ఏ క్షణమందు మనము తమ మనస్సును కల్మషరహితముగ, రజోగుణతమోగుణవర్జితముగ గావించుకొందుమో ఆ క్షణమందే పరోక్షత్తనిశ్రేయమునిచ్చి వారిని వరించును - అని భగవాను శ్లోకమున నిర్ణయము అరయనొసంగిరి. కావున తత్ప్రయత్నము చాలించి ఆనందామధూతిని బడసి ధన్యము కావించుకొనవలెను.

ప్రశ్న:- ప్రశాంతముతో అన్ని నిశ్రేయసంబులు ఉత్తమనిశ్రేయమెట్లగును?

ఉత్తరం:- మోక్షనిశ్రేయము (ఆత్మానందము).

ప్రశ్న:- తాని మొదట పొందవలెను?

ఉత్తరం:- (1) ప్రశాంతచిత్తము (2) రజోగుణ, తమోగుణరాహిత్యము (3) దోషరహితము - ఎటువంటి ఇట్టి ఉత్తమనిశ్రేయమును పొందగలము.

ప్రశ్న:- కాబట్టి ఉత్తమనిశ్రేయము అదియటుల ఉపాయముచెప్పి?

ఉత్తరం:- (1) మనస్సును ప్రశాంతముగ నుంచుకొనవలెను (2) మనస్సునందలి కామాది రజోగుణ తమోగుణ వికారములను తొలగించవలెను (3) మనస్సునందుగల వాసనామాత్యమును, పాపమును పారద్రోలి దానిని దోషరహితముగ జేసికొనవలెను.

అ॥ అత్యధ్యానవరుడగు అట్టి నిర్మలచిత్తునకు కలుగు ఫలితమును మరల తెలుపుచున్నారు—

28. యుఞ్జన్నేవం సదాఽఽత్మానం యోగీ విగతకల్మషః
సుఖేన బ్రహ్మసంస్పర్శమత్యన్తం సుఖమశ్నుతే. 28

పదార్థ:- ఏవమ్ = ఈ ప్రకారముగ, సదా = ఎల్లవేళలు, ఆత్మానమ్ = మనస్సును, యుఞ్జన్ = ఆత్మయందు విలుపుచు, విగతకల్మషః = దోషరహితుడగు, యోగీ = యోగి, సుఖేన = సులభముగా, బ్రహ్మసంస్పర్శమ్ = బ్రహ్మానుభవరూపమైన, అత్యన్తమ్ = మిగుల గొప్పదైన, సుఖమ్ = ఆనందమును, అశ్నుతే = పొందుచున్నాడు.

తాత్పర్యం:- ఈ ప్రకారముగ మనస్సు నెల్లవేళలు ఆత్మయందే విలుపుచు దోషరహితుడగు యోగి బ్రహ్మానుభవరూపమైన పరమనిశ్రేయమును సులభముగ పొందుచున్నాడు.

వ్యాఖ్య:- బ్రహ్మానందము సులభముగ లభించుట కుపాయ మిటులు చెప్పుచున్నారు. అనేకులీప్రశ్ననే యడుగుచుందురు - 'మోక్షము సులభముగ లభించుటకు మార్గమేది?' అని. దానికి భగవానుడీ శ్లోకమున సమాధాన మొసంగిరి. మోక్షము సులభముగ లభించుటనివ రెండు పాదములను చేయుటచేను. — (1) మనస్సులోగల పాపములను దుర్గుణములను, కామక్రోధాదులను పోగొట్టుకొనవలెను. (2) మనస్సును విరంతరము ఆత్మయందు లయించుటేయుచుండవలెను (ఆత్మధ్యానపరుడై యుండవలెను). మొట్టమొదట చిత్తమందలి కల్మషము (దోషము) దూరీకృతము కావింపియున్నది. (విగతకల్మషః). ఈ కల్మషరాహిత్యమునుగూర్చి భగవానుడు గీతయందు పలుచోట్ల పొగుడుచున్నారు. ఏలయనిన, మలినచిత్తమున ఆత్మజ్ఞాన మురదయించదు. కల్మష చిత్త మాత్మయందు లయించదు. దృశ్యభావనలు, పాపములుగల మనస్సు విజాతీయముగ నుండును గావున సజాతీయముగు ఆత్మయందది కలియదు. కావున దానియందలి దోషములను ప్రయత్నపూర్వకముగ తొలగించి నిర్మల మొనర్చినచో ఆత్మయందు లయించిపోవును. వాసనారాహిత్యము, ఆత్మచింతన రెండును అవశ్యకములేయని ఈ శ్లోకమున చెప్పబడినది. ఒకవైపున చిత్తమును నిర్మలమొనర్చును, మఱియొక వైపున ఆత్మచింతనచే నద్దానిని ఆత్మయందు విలయమొనర్చు యత్నము చేయును నుండవలెను.

ఈ ప్రయత్నమును ఎటియో ఒకానొక కాలమున చేసి చాలదియు, నిరంతరము చేయుచుండవలెనియు తెలుపుచుండినది. 'సదా' అను పదముయొక్క అర్థమదియే.

అత్రజే, మనుజుడు అతిసులభముగ బ్రహ్మానుభూతినిబడసి పరమానందమును శైవమును పొందుకొనగలడు. సైన చెల్పిన సాధనమ తేయువారికి బ్రహ్మాసాక్షాత్కారము సుల భముగ లభించును; చేయువారికి ఎంతకష్టపడినను లభించదు. 'బ్రహ్మానంస్పర్శమ్' అని చెప్పెనందువలన యోగి పాక్షాల్ పరమాత్మను స్పృశించగలడని స్పష్టమగుచున్నది. ప్రపంచమున దృశ్యములో కాలముగడుపు ఏ వ్యక్తిగాని, దృశ్యవస్తువు ఏదిగాని బ్రహ్మ మును తాకలేదు. మిథ్యావస్తువు సత్యవస్తువు నెట్లు స్పృశించగలదు? స్వప్నవదార్థము జాగ్రతుని తగులగలదా? విర్మలచిత్తుడగు ఒక్క ఆత్మధ్యానపరాయణుడే బ్రహ్మము (ఆత్మను) తాకగలడు. బ్రహ్మమందు లీనముకాగలడు. అత్రజే యాతనికి కలుగు సుఖము అంతింతగాదు. 'యో వై భూమా తత్సుఖమ్, నాల్పేసుఖమస్తి' (చాం. 7-23-1) అనునట్లు భూమారూపమగు అనంతసౌఖ్య మాతనికి కలుగును. దృశ్యవస్తువులయం దల్పి సుఖముండదు. కనుకనే ఆ భూత్మసుఖమును 'అత్యన్తసుఖమ్' అని యిటు వర్ణించిరి. హిరణ్యగర్భుని సుఖముకూడ ఆ భూత్మానందపాగరమున నొక బిందువే యని ఉపనిషత్తులు మోషించుచున్నవి. ఆ భూత్మానందము నెవరైనను పొందగలరు. ఈ జీవితమునందే పొందగలరు, సైన చెల్పిన ప్రయత్నముల నాచరించినచో.

ప్ర:- మోక్షసుఖమును సులభముగ పొందుట కుపాయము లేవి?

ఉ:- (1) మనుష్యులందరి పావనావనము, దోషములను పోగొట్టుకొనుట.

(2) మనుష్యుని నిరంతరము అత్మధ్యానమున లగ్న మొనర్చుట.

ప్ర:- మోక్షసుఖమెట్టిది?

ఉ:- (1) నిరతిశయమైనది (2) బ్రహ్మమును స్పృశించినది (బ్రహ్మసుభవరూపమైనది).

ఆ॥ ప్రపంచమున వ్యవహరించువారు ఆ ధ్యానయోగి యిట్టిభావము కలిగియుందురో చెప్పుచున్నారు—

20. సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః. **20**

టీ:- యోగయుక్తాత్మా = యోగముతో గూడుకొనిన మనుష్యులాత్మ, సర్వత్ర = మనుష్య చరాచరప్రాణులందును, సమదర్శనః = సమదృష్టిగలవాడై, ఆత్మానమ్ = తన్ను, సర్వభూతస్థమ్ = మనుష్యభూతోల్లసుందున్నవానిగను, సర్వభూతాని = మనుష్యభూతములన్ను, ఆత్మని చ = తనయందున్నవిగను, ఈక్షతే = చూచుచున్నాడు.

తా:- యోగముతో గూడుకొనిన మనుష్యులాత్మ (అత్మైక్యము పొందినయోగి) మనుష్య చరాచర ప్రాణికోల్లసుందును సమదృష్టిగలవాడై తన్ను సర్వభూతములందున్న వానిగను, సర్వభూతములు తనయందున్నవిగను చూచుచున్నాడు.

వ్యాఖ్య:- ఇచట యోగమనగా జీవబ్రహ్మైక్యము. మనుష్య ఆత్మయందు కలయుట (ఐక్యమొందుట, విలీనమైపోవుట)యే యోగము. అట్టి యోగమును పాపించినట్టి మహా నీయుపియొక్క ఆత్మణమెట్టిదో ఇట వివరించుచున్నారు. అతడు మనుష్యప్రాణులందును తనను, తనయందు మనుష్య ప్రాణులను వీక్షించును సర్వత్ర సమదృష్టి గలిగియుండునని వచించబడినది. అది యెట్లు పాద్యమగునో విచారించెదము.

ఈదృశ్యజగత్తంతయు అధిష్ఠానమగు ఆత్మయందు కల్పించబడినది. సర్పము రజ్జు వునందు కల్పించబడినట్లు, స్వప్నము జాగ్రత్పురుషునియందు కల్పించబడినట్లు, ఈ మనుష్య ప్రపంచము, మనుష్య ప్రాణికోట్లు, దెయ్యాలు, బ్రహ్మాండమంతయు ఆత్మయందే ఆరోపించబడినది. ఆరోపితవస్తువు అధిష్ఠానమందే కావురముండునందుగాని అన్యత్రకాదు. అన్యత్ర దాని ఉనికికి అవకాశములేదు. కావున ఆత్మయే తానవి అనుభూతమొనర్చు కొనినయోగి తనయందే ఈ జగత్తునంతను వీక్షించును. మఱియు జగత్తునందంతట అధిష్ఠానమగు ఆత్మయే వ్యాపించియున్నది గనుక, జగత్తునందు తనమగాంచును. ఇట్టి స్థితి ధ్యానయోగముచేగాని, మఱియే ఇతర యోగముచేగాని మనుష్యుని ఆత్మ యందైక్యపరచుకొని ఆత్మసాక్షాత్కారమొందినయోగికే చెల్లునుగాని తక్కినవారికి కాదు. ఏలయనగా తాను ఆత్మయేకాని, దేహముకాదు, ఉపాధికాదు అని అనుకొనివాడు మాత్రమే ఈ సర్వాత్మస్థితి నందవించును. తాను దేహమే యనుకొనువాడింకను ఆత్మను జేరలేదుగనుక సర్వభూతములందు తమ్మునిగాని, తనయందు సర్వభూతములనుగాని చూడలేడు. దేహభావన సంకుచితమైనది. అట్టిభావన గలవాడు విశాలత్వమును బడయజాలడు. దేహమునకు దేహమునకు మధ్య అతడు భేదమునే కాంచును. భేదమే స్పర్ధకు, అశాంతికి కారణము. ఆత్మభావనగలవాడు ఉపాధులందు భేదమును కాంచక అంతయు అత్మగనే చూచును. అట్టివానికిక పరప్రాణిమెడల ద్వేషముండదు. అంతయు తన ఆత్మయే, తనశరీరమే, తనమువ్వే అనుకొనువానికి మాత్రమే పూర్ణదయ, పూర్ణకరుణ, పూర్ణప్రేమ కలుగగలవు. దీనివిబట్టి నైతికక్షేత్రము (Ethical field)నకు ఆధారము అధ్యాత్మక్షేత్రమే (Spiritual field) యని స్పష్టమగుచున్నది. 'సర్వము ఆత్మయే, ఆత్మయందే సమస్తముకలదు' అను అధ్యాత్మిక సిద్ధాంతమే సమస్త నైతిక సంపత్తికి, సమస్త గుణములకు మూలకందమై యున్నది.

సాధకుడు యోగమునందు పూర్ణత్వము బడయుటకుగాను ఇట్టి సర్వసమత్వమును, విశాలదృష్టిని అలవఱచుకొనవలెను. మఱియు ఇట్టి సమదృష్టిగలవాడే నిజమైన యోగియని యెఱుంగవలెను. ఒకడు యోగి అగునా, కాదా యని తెలిసికొనుట కీ సర్వభూతదయ, సమత్వము ఉపకరించును.

ప్ర:- (అనూదుడగు) యోగి యిట్టి ఈక్షణములు గలిగియుండును?

ఉ:- ఎల్లప్పుడు సమదృష్టిగలవాడై సమస్తప్రాణికోల్లసుందు తనను (ఆత్మను), తనయందు (ఆత్మయందు) సమస్తప్రాణికోల్లసమ గాంచును.

ఆ విశ్వాత్మ భావంతోనే పిల్లింపువారు భావర్జిస్తేయుండెన్నడును మరుగువడుచు తెలుపుచేయుచున్నారు—

30. యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి
తస్యాహం న ప్రణశ్యామి స చ మే న ప్రణశ్యతి. 30

పదా:- యః = ఎవరు, సర్వత్ర = సమస్తభూతములందును, మామ్ = నన్ను, పశ్యతి = చూచుచున్నారో, సర్వం = సమస్తభూతములను, మయి = వారుందు, పశ్యతి = చూచుచున్నారో, తస్య = అట్టివి, అహం = నేను, న ప్రణశ్యామి = కనుమరుగవను, సః = అట్టివారు, మే = నాకు, న ప్రణశ్యతి = కనుమరుగవరు.

తా:- ఎవరు సమస్తభూతములందును నన్ను చూచుచున్నారో, మఱియు నన్ను సమస్తభూతములందును గాంచుచున్నారో అట్టివారికి నేను కనుమరుగవను, వారును కనుమరుగవరు.

వ్యాఖ్య- శ్రీకృష్ణభావమును సర్వత్రవుండెయిక్కి అత్యుత్తములు కావున శ్రీరంగ శ్లోకమునందు చెప్పబడిన యోగదుష్కరులు సర్వత్రవుండెను శ్రీకృష్ణుని (భావంతుని), శ్రీకృష్ణునియందు (భావంతునియందు) సర్వత్రవుండెను గాన వీరు దుర్లభము. ఈ ప్రకారముగ ఎవరు సమస్తభూతములను పరమాత్మయందును, పరమాత్మయందు సమస్తభూతములను గాంచునో, అట్టివారికిక పరమాత్మ కనుమరుగ ఎట్లుండగలరు? ఇట్లు కనుమరుగు అనగా ఒకానొక దృశ్యమున్నపుడు వారిచెట్లు కాను పాక్షాత్కరింపను (అదృశింపను) యని యర్థము. తీవ్రమగు పరమాత్మజ్ఞ్యానైనమ్మలు ఇక ఇరువురును ఒకే చైతన్యమున్నమగుచుండి ఇక ఒకరికి తెలియక ఎటులెట్లుండగలరు?

మఱియు (వైకుంఠపతిగోచరమైన) భావంతునియెడల్ల అమ్మగా మెలగువారై యుండి గలదను ప్రశ్నకేమి పరమాత్మను చెప్పబడినది. ఎవరు సమస్తప్రాణికోట్లయందును భావంతుని (దైవమును), మఱియు భావంతునియందు సమస్తప్రాణికోట్లను చిత్తింపుచో, అట్టివారెయిడల భావమునకు పూర్ణమ్మభావమందుమని వచ్చుచున్నది. ఎందుచేత 'యోమే పశ్యతి' - అతడు నాకు కనుమరుగవరు అని భావమందు తెలియ. అతడు భావంతుని దృష్టియందు ఎప్పటికిని, భావంతుడు కాతడు పరమపదమునందు భావము. సర్వత్రవుండు భావంతుని విశ్వరూపము తన్నాశ్రయించుటనే యీతడు మిగుల ప్రేమింపు చుండును. భావర్జిస్తేవి వారే యొక్కమగ అల్పించుట అహో! వారెట్టి దుర్లభులండిలు! వారి జీవితము ధన్యమైనట్లే! సమస్తములోని చిన్న చిన్న అణుకాలు దృష్టియందు పడుటకై వెళ్ళి అగుచాళ్ళు పడుటంచే ఛీ వైరాగ్య ధ్యానము ద్వారా అగ్నాదుని దృష్టియందు పడుట మంచిది. వారి అడుగును అడుగులై దుష్టింపులు మంచిది. అయితే అణుకాళ్ళు అంతము?

వారి కృపాశక్తిచేత మెళ్ళుచున్నము? దానికి సమాధాన మీ శ్లోకము నందు. (ధ్యానము ద్వారా) సర్వత్రవుండెయిక్కి పరమాత్మను, పరమాత్మయందు సర్వత్రవుండెయిక్కి అమరమును పంపొందించుకొనిన చాలును. భావత్కృపచే అటులై వర్ధిల్లుచుండు. అట్లుకాక వేదబద్ధి గలిగియుండువారి వలి మొన్నటివలి అంచనాలేదు.

ఈ శ్లోకమునందు దుర్లభస్థితిగోచరము చేయబడెను గమనింపదగినది. 'యః' ఎవరైనమనుచేతే - ఈ ప్రకారముగ పొందనేయునో భావత్కృపాదాము మాత్రము పలిత మాత్రము పొందుచుండు. దాని మత కంటి ప్రశ్నకే కాలు లేవేదు.

ప్ర:- భావంతు చెనటి గోచరించును? ఈ, భావర్జిస్తే చెనటి గోచరించును?

ఉ:- సమస్తభూతాశ్రయందు భావంతుని, భావంతునియందు సమస్త భూతాశ్రయు గాంచువారికి భావాదము తప్ప గోచరించను. మఱియు భావర్జిస్తేవి అన్నియు తప్ప గోచరించును.

ప్ర:- (పిపిల్లి) భావర్జిస్తేయుండు పలుటై, ఈ భావంతుని ప్రశ్నాతీతులుటై పని చేయుటకేను?

ఉ:- సమస్త ప్రాణులందును పరమాత్మను, పరమాత్మయందు సమస్తప్రాణులను గాంచుటకు. (మఱియు సమస్తప్రాణుల పిత మొన్నటివలిదియెను).

ఆ అట్టి సర్వాత్మదృష్టికలవారు ఏ కార్యములుజేసిను వారిచేతను పరమాత్మయందే పనిచేయుచుండుమని తెలుపుచున్నారు—

31. సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః
సర్వథా వర్తమానోపి స యోగీ మయి వర్తతే. 31

పదా:- సర్వభూతస్థితమ్ = సమస్తభూతములందుండున్న, మామ్ = నన్ను, యః = ఎవరు, ఏకత్వమ్ = ఐక్యభావమును (సర్వత్ర ఒకే పరమాత్మయను భావము), ఆస్థితః = పొందియున్నారో, సర్వథా = ఏ విధముగ ప్రవర్తించుచున్నవారైనను (వ్యవహరించుచున్నను, ఈ భావముండున్నను), సః = వారు యుండి, వర్తతే = ఉండినవారగుచున్నారు.

తా:- ఎవరు సమస్తభూతములందున్న నన్ను ఐక్యభావమున (సర్వత్ర ఒకే పర మాత్మయను భావము) గని పూజించుచున్నారో, అట్టి యోగి ఏ విధముగ ప్రవర్తించుచున్నవారైనను (సమాధిస్థితియందున్నను, ఈ వ్యవహారము వర్తించుచున్నను) వారుండే (ఆత్మయందే) ఉండినవారగుచున్నారు.

వ్యాఖ్య- (1) భావంతు చెనటి మన్నారు? (2) ఏయుపాయముచే మను అట్టి భావంతునియందు స్థితిని పంపొందించుకొనవలెను? అను ప్రశ్నం కీనటి సమాధాన

మొదలుకొనియే. దేవుడెవరు మన్నారను వింతయును సామాన్యముగ ప్రతివానికిని గలుగు సందేహము. దేవుడొకానొకడు మాత్రమే కాడు. మనస్సే పరమాత్మ ప్రాణకోట్లయందును నివసించుచున్నారు. దేవుడు లేనిచోటు లేదు. పాలలో వెన్నవలె, పువ్వులో పరిమళమువలె, మన్నులో మానివలె, వెలుతురులయందు రమ్యమువలె భగవానుడు మన్ను భూతములందును వ్యాపించియున్నట్లు ఇచట స్పష్టముగ తెలుపబడినది. కాబట్టి సర్వ ప్రాణులు భగవత్స్వరూపులేయని తలంచి ఎవరికిని అపకారము చేయరాదు. ప్రాణకోట్ల యందు దయ, కరుణ కలిగియుండవలెను. వానికి హితమాచరించవలెను. అదియే మాధవసేవ యగును.

ఇక రెండవప్రశ్న — విధులపాయముచే మనుజుడు పరమాత్మయందు స్థితి పొందగలుగుకొనునెట్లు? సర్వత్ర ఒకే పరమాత్మ వ్యాపించియున్నారను అపరోక్షజ్ఞానము గలిగి వారిని సేవించునాడు, ధ్యానించువాడు తుదకు వారినే పొందుచున్నాడు. ఒకే మార్గమందును చిన్న చిన్న లోపాదులందు వివిధముగ ప్రతిబింబించిన చందము నను, ఒకే వస్త్రమే అనేక వేషములు వేసిన విధమునను, ఒకే బంగారము చిన్న చిన్న ఆభరణములు రూపమున వెలయుచున్నట్లును, ఒకే మృత్తిక వివిధములాదులందు అనుస్యూతమై యుండుచున్నట్లును, ఉపాధులు వేర్వేరుగనున్నను పరమాత్మ ఒకరే నమస్సే సర్వాంతర్యామిగను అట్టి భగవానుని సేవించువారు, ధ్యానించువారు తుదకు వారినే పొందుదురు. ఇదియే రెండవప్రశ్నకి ఉపాధము.

అట్టి సాత్మబుద్ధి, అపరోక్షతత్త్వపరిజ్ఞానము కలవారు ఏ విధముగ ప్రవర్తించువ్యక్తిని భగవంతునియందే వినియోగముండునని చెప్పబడినది. అనగా అతడు సమాధియందున్నను, లేక వ్యవహారమునున్నను, లేక ఉపరతమున్నను, చిత్తమెవ్వరును ధ్యేయమందే (ఆత్మయందే) తన్మయమై యుండును. మనుష్యరూపము వేయువారి దృష్టిలోను 'కనపడు' యుంత్రమువంటి మాట్లు ఎఱుకపర్చినను ఉత్తరపు దిక్కునే మాపుపెట్టు, సాత్మబుద్ధిమనుజు అట్టి మనోవీధులు ప్రవహించుచున్న అనేకకార్యములు చేయుచున్నను భగవంతునియందు వినియోగముచున్నవారే యుగుదురు. కనుకనే అత్యుత్తమ మగు మనోవీధులు ప్రవహించుటలో లోపించుటవ్యాధము చెప్పి కార్యములను చేయుచు వారి భగవత్ప్రాప్తికి ఏమార్గము రంగము కలుగకనే యున్నది.

అయితే "సర్వదా సర్వభావేన" అనుదానియర్థము ఏది యుపేక్షావరణములకు లోనవ్వనివాడు, దుర్బలుడైయుండనవ్వనివాడు; అట్టి దుష్ప్రవృత్తులలోనివారు అటు ధ్యానింపలేరు. పరమాత్మానుభవమునుగూర్చియు వినుటవల్లగాని, గ్రంథపఠనముచేతగాని, సాధ్యమగునా? అట్టి మనోవ్యాపకత్వమును తొలగించి గలవాడు సాత్మబుద్ధిని పొందుటకు ప్రయత్నించి గలవాడు ఏకాంతమందైన ప్రదేశమున చిరకాలము భగవానుని ధ్యానించుటయే అత్యవసరము. ఒకవేళ దుష్టసంగతి వలన ధ్యానము కాని మనోవీధిని వ్యాపకమవలెను. కాబట్టి మన్ను వేదాంతము

వాక్యమునకే, ముముక్షువులు కర్తవ్యాకర్తవ్యాలకై యుండవలెను. తమ ప్రవర్తనలు దోషాలకు లోనగు రాకడకై చూచుచుండవలెను. ఇట్టి పరమార్థమును బహుశ్రద్ధగ గమనించవలెను. 'ఏ విధముగ ప్రవర్తించితిని' అనుదాని బదులు 'సర్వాత్మవిజ్ఞానము కలవాడు ధ్యానముందున్నను, లోకవ్యవహారము చూచించినను, ఎట్లున్నను అతని ఆత్మస్థితికి లోటు లేదనియే' యుగును.

ప్రః- భగవంతుడు ఎటు మన్నాడు?

ఉ:- సమస్తసర్వప్రాణకోట్లు యుండును వ్యాపించియున్నాడు.

ప్రః- భగవంతునియందు స్థితిలాభమయిన తీరు ఏమి చేయుటకు?

ఉ:- సర్వత్ర సాత్మబుద్ధిగలిగి అట్టి అద్వయపరమాత్మను చేరుటకు, ధ్యానించుటకు.

ప్రః- ఆత్మజ్ఞానము మానవులకు లోకమున వ్యవహరించుటకు అతని భగవత్ప్రాప్తికి వాటంకమగునా?

ఉ:- కలుగదు. అతడెట్లు ప్రవర్తించిను అతని భగవత్ప్రాప్తికి లోటు కలుగదు.

అ॥ అట్టి అత్మదృష్టి గలిగి సర్వజీవులను తమవలె మనుజులు చూచువారు సర్వోత్తములని పలుచుచున్నారు—

32. ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః. 32

పదా:- అర్జున = ఓ అర్జునా!, సర్వత్ర = సమస్తప్రాణులయందును, సుఖంవా = సుఖమును గాని, దుఃఖం యదివా = దుఃఖమునుగాని, ఆత్మౌపమ్యేన = తనతోడ పోల్చుకొనుచు (తన ఆత్మవంటిదే తక్కినవారి ఆత్మయునెడు భావముతో), సమమే = సమానముగా, యః = ఎవరిని, పశ్యతి = చూచుచున్నాడో, సయోగీ = ఆ యోగి, పరమః (శ్రేష్ఠః) = శ్రేష్ఠుడని, మతః = తలంపబడియున్నాడు.

తా:- ఓ అర్జునా! సమస్తప్రాణులయందును సుఖమునుగాని, దుఃఖమునుగాని తనతోడ పోల్చుకొనుచు (తన ఆత్మవంటిదే తక్కినవారి ఆత్మయునెడు భావముతో), తనవలె సమానముగా ఎవరిచూచునో, అట్టియోగి శ్రేష్ఠుడని తలంపబడియున్నాడు.

వ్యాఖ్యా:- ఈ శ్లోకమున అపరోక్ష వేదాంతము (Practical Vedanta) బోధించు చున్నారు. ఒకటికి రెండు లేదని అది అపరోక్షద్వారా తెలియుచుండుము. వాక్యద్వారా 'అంతయు బ్రహ్మమే, అంతయు వైవమే' అని మాత్రము పలుకుటకు అపరోక్షానుభూతులు సరిపడవు. అది అనుభవవేదాంతమగును. లోకము

త్రికరణశుద్ధముగ ఆచరించవలెను. తాను పంకిల్పించినదానినే చెప్పవలెను. చెప్పినదానినే చేయవలెను. వేదాంతము నిత్యవ్యవహారములో దొరబడవలెను. మహనీయులాప్రకారమే కనించిరి. లేనిచో సిద్ధాంతము 'పుష్పితాం వాచమ్' అనునట్లు నిష్ఫలమైపోవును. కాబట్టి 'అంతటు ఒకే ఆత్మ కలదు' అను సిద్ధాంతము నాచరణయం దుంచినవుడు సమస్తప్రాణులయెడల దయ, కరుణ, ప్రేమ కలిగియుండవలసివచ్చును. తనదేహమునకు, తన మనుష్యునకు తానెట్లు సుఖమును, శాంతిని, దుఃఖాభావమును కోరుచున్నాడో, అట్లే వరుంచిషయమైకూడ భావించవలెను. ఇదియే ఆత్మౌపమ్యదృష్టి. ఈ ప్రకారముగ సుఖదుఃఖములందు తనతోబాటు సమానముగ ఇతరులనుగూడ చూచునట్టి యోగియే యోగులందఱిలోను సర్వశ్రేష్ఠుడని భగవానుడు పలికిరి.

కాబట్టి మనుజులలో శ్రేష్ఠత్వము వారి ఆచరణపై ఆధారపడియున్నదని భగవద్వాక్య ములచే వ్యక్తమగుచున్నది. 'ఓ జీవులారా! 'అంతయు బ్రహ్మమే' అను సిద్ధాంతమును ఆచరణలోనికి తీసికొనివచ్చి సర్వజీవులయెడల ప్రేమను, కారుణ్యమును వర్షించకేయుడు. అపుడే మీరు నిజమైన భక్తులు, యోగులు కాగలరు.' అని భగవాను డిచట నిస్సం కోచముగ చెప్పినైచిరి. ఈ వాక్యములు వాచావేదాంతులగు పామరుల గుండెలను పిల్చునవియైయున్నవి. అధ్యాత్మరంగమున 'వాచావేదాంతము' నకు, పామరితనమునకు చోటు లేకుండచేయుటకు కాబోలు ఇట్టి తమఃప్రపంచక వాక్యములను భగవానుడు అపుడపుడు పలుకుచుండురు. కావున ముముక్షువులు జాగరూకులై 'సర్వంఖల్విదంబ్రహ్మ' ఇత్యాది వరమార్థమాత్రములను ఆచరణయందుంచి సర్వభూతములను తనవలె జూచుచు దయార్ద్రహృదయులై వర్తించవలెను. అట్టివారే భగవద్దృష్టిలో సర్వశ్రేష్ఠులు.

పశ్చిమదేశములందు మతమున, నంఘమున, 'సోదరత్వము' (Brother-hood) నకు అనుట చాల ప్రాముఖ్యతను జూపుచుండురు. మంచిదే. కాని అది చాలదు. ఏలయనిన, సోదరులలోగూడ వరస్పర మెన్నియో వైమనస్యములు, అభిప్రాయభేదములు, వైరములు ఉదయించుచున్నవి. కావున సోదరత్వము ప్రేమయొక్క వరాకాష్ఠను సూచించనేరదు. గీతాది గ్రంథములు, ఉపనిషత్తులు ప్రేమ యొక్క చరమస్థితిని బోధించుచు 'ఆత్మౌప మ్యభావము'ను అనులో మద్దోధించినవి. 'సోదరత్వము' దాటి ఒక మెట్టు ఇంకను పైకిపోయి విశ్వమువంతను ఒకే ఆత్మరూపముగ కౌగిలించుకొనునట్లు చేయవని. ఇదియే గీతయొక్క, ఉపనిషత్తులయొక్క మత; సైందవమత సిద్ధాంతము యొక్క ప్రత్యేకత.

ఈ శ్లోకమున 'సర్వత్ర' అని చెప్పుటందువలన, ప్రేమజూపవలసినది ఏ ఒకరిద్దరిపై ననే కాదనియు, కేవలము మానవులపైననే కాదనియు, సమస్తచరాచర భూతకోట్లయెడల దయాది సద్గుణములను ప్రదర్శించవలెననియు స్పష్టపడుచున్నది.

'ఏయోగి పరమో మతః' అని బోధించినందువలన సామాన్యయోగులలందుండి (ఆత్మౌపమ్యదృష్టిగల) యోగులలో సర్వశ్రేష్ఠుడై చెప్పుండవలెనని మాచించినట్లైనది.

ఆ॥ భగవానుడు బోధించిన జీవబ్రహ్మైక్యరూపము, లేక సర్వాత్మదృష్టి రూప మగు ఈ యోగమును అర్జునుడు అందుకొనలాక ఈ క్రింది విధముగా భగవానుని ప్రశ్నించుచున్నాడు—

అర్జున ఉవాచ :-

33. యోఽయం యోగస్త్వయా ప్రోక్తస్సామ్యేన మధుసూదన
ఏతస్యాహం న పశ్యామి చఞ్చలత్వాత్స్థితిం స్థిరామ్. 33

అర్జున ఉవాచ = అర్జునుడు పలికి ప్రశ్నించెను.

టీక:- మధుసూదన = ఓ కృష్ణా! సామ్యేన (సామ్య) = (మనస్సు యొక్క) సమత్వముచే (విశ్వంతత్వముచే) సిద్ధించదగిన, యం = అయిమ్ యోగం = ఏ యీ యోగము, త్వయా = నీచే, ప్రోక్తం = చెప్పబడినదో, చఞ్చల్యా = చిత్తయొక్క, స్థిరామ్ = స్థిరమైన, స్థితిమ్ = నిలుకడను, చఞ్చలత్వాత్ = మనశ్చాంచల్యమువలన, అహమ్ = నేను, నపశ్యామి = చూడలాకున్నాను (తెలిసికొనలాకున్నాను)

తా:- అర్జునుడు ఇట్లు ప్రశ్నించెను — ఓ కృష్ణా! మనోవిశ్రాంత్యమునే సిద్ధించదగిన ఏ యోగమును మీరువదేశించితిరో దానియొక్క స్థిరమైన నిలుకడను మనస్సుయొక్క చపలత్వమువలన నేను తెలిసికొనలాకున్నాను.

వ్యాఖ్య:- శ్రీకృష్ణపరమాత్మ ఆత్మతత్త్వమునుగూర్చి గంభీరముగ బోధించుచు పోవు చుండిరి. ఆకస్మాత్తుగ అర్జునుడు మధ్యలో తనకు గల సందేహమును అడిగినైచెను. ఈ ప్రకారముగ అర్జునుడు మధ్యలో ప్రశ్నించినచో ఇంకను ఎంతయో ఆలస్యమగు ఆత్మతత్త్వబోధామృతమును శ్రీకృష్ణపరమాత్మ వర్షించియుండెడివారేమో! అయినను అర్జునుని ప్రశ్నయు ముముక్షువులకు చాల ఉపకరించునదే అయియున్నది. "దేవా! జీవాత్మ పరమాత్మల సామ్యరూపమైనదియు, మనోవిశ్రాంతినే సిద్ధించదగినదియునగు ఈ ధ్యానయోగమునందు నాకు స్థిరమగు నిలుకడ కలుగకున్నది. ఏలయనిన, నా మనస్సు చపలముగనున్నది" అని అర్జునుడు తన పరిస్థితిని భగవానునకు వెల్లడించెను. శిష్యుడు గురువుయొద్ద తన హృదయమును తెరచి మాట్లాడవలెను. ఏదియు కప్పిపుచ్చగూడదు. వైద్యునియొద్ద రోగి తనపరిస్థితి ఉన్నది ఉన్నట్లు చెప్పవలెనేకాని దానిక మనటు మని కీడాడు. లేకున్న వివరీతపరిణామములు కలుగవచ్చును. తన యాంతరంగికభావమును హృదయము విప్పి చెప్పినపుడే శిష్యుడు గురువులవల్ల పరిపూర్ణఫలమును పొందగలడు. అట్లొనర్చని బడియగలడు. అర్జునుడు సచ్ఛిష్యుడు కనుకనే తనహృదయమును విప్పి భగవానునిముందుంచెను. తన మనస్సు చపలముగానున్నదనియు, తత్ఫలితముగ ఆత్మ యందు నిలుకడను పొందజాలకున్నదనియు, అచపలత్వమును పొగొట్టుట కుపాయమును సెలవిమ్మనలసినదనియు వేడెను.

అర్జునుడు ప్రపంచములోగల సకల ముముక్షువుల తరపున ప్రతినిధియైయున్నాడు. సారందకి తరపున అతడు 'సకాతు' తీసికొనియున్నాడు. కాబట్టి సాధకులందఱిని సామాన్యముగ బాధించునట్టి సంశయమునే అతడడిగెను. అద్దానికి భగవానుడు చెప్పే విమోదానము ఒక్క అర్జునునకే కాక సమస్తముముక్షులోకమునకును ఉద్దేశింపబడినదే యగును.

'పామ్యేవ' అని చెప్పబడుటవల్ల ధ్యానయోగము మనస్సుయొక్క సమత్వమునేతనే, నిశ్చలత్వమునేతనే సిద్ధించునట్టిది వ్యష్టిమగుచున్నది. మాదిరంద్రములో దారము పెక్కించబడినవి అది విక్షాగ్రముగను నిశ్చలముగను ఉండవలెను. అట్టి మనస్సు ద్వారంద్రములో, లేక మోక్షద్వారములో ప్రవేశించవలెనని నిశ్చలముగనుండవలెను. పోలో తీయబడువాడు వ్యక్తి నిశ్చలముగా లేనిచో బొమ్మ సరిగా పడదు కదా! కావున మనస్సు చపలముగానున్నచో ధ్యేయవస్తువు సరిగా అనుధ్యానముకాదు. అర్జునునకట్టి మనోనిశ్చలత్వ మింకను కలుగలేదుగనుక దానినిగూర్చి భగవాను నిట్లు ప్రశ్నించెను.

ఇచట 'పామ్యేవ' అను పదమునకు 'సమదృష్టిరూపముతో లేక సర్వాత్మ దృష్టి రూపముతో' అనియు అర్థము చెప్పుకొనవచ్చును.

ప్రశ్న:- యోగము దేనిచే సిద్ధించును?

ఉత్తరం:- మనోనిశ్చలతచే, సమత్వముచే సిద్ధించును (మనస్సు చపలముగానున్నచో యోగముండు స్థిరముగా నిలువదు కలుగదు).

• అ॥ మనస్సును నిగ్రహించుట అసాధ్యమని అర్జునుడు తెలుపుచున్నాడు —

34. చఞ్చలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్. 34

పదార్థ:- కృష్ణ = ఓ కృష్ణా!, మనః = మనస్సు, చఞ్చలమ్ = చంచలమైనదియు, ప్రమాథి = (దేహేంద్రియాదులను) క్షోభపెట్టునదియు, బలవత్ = బలవంతమైనదియు (నిగ్రహించుట కష్టసాధ్యమైనదియు), దృఢమ్ హి = (విషయప్రవర్తనమునందు) దృఢమైనదియునుగదా!, తస్య = దానియొక్క, నిగ్రహమ్ = నిరోధము, వాయోః ఇవ = గాలిని అణచిపెట్టుటవలె, సుదుష్కరమ్ = మిగుల కష్టసాధ్యమైనదని, అహమ్ = నేను, మన్యే = తలంచుచున్నాను.

భా:- కృష్ణా! మనస్సు చంచలమైనదియు, క్షోభమును గలుగజేయునదియు, అసాధ్యమైనదియు, దృఢమైనదియునుగదా! కావున అద్దానిని నిగ్రహించుట, గాలిని అణచిపెట్టుటవలె మిగుల కష్టసాధ్యమైనదని నేను తలంచుచున్నాను.

వ్యాఖ్య:- మనస్సు నిశ్చలముగ నుండినచో యోగము (ఐక్యము) సాధ్యమగును. కాని మనస్సు మహాచంచలమైనది. అది దేహేంద్రియాదులను క్షోభపెట్టుచు

శాంతముగున్నాదయుమును - క్షీరసాగరమును మందరపర్వతమువలె తీవ్రముగ మథించి వైచుచున్నది. మఱియు అనేకజన్మార్జిత వాసనలను, సంస్కారములను, దృశ్యప్రపంచమును అది ప్రోగుచేసుకొని బలవత్తరమై, దృఢమైయున్నది. అందుచే వశ్యంది నిగ్రహించి బయటకు పొద్యవడకమున్నది. శ్లోకరూపముగ అర్జునుడు మనస్సుయొక్క సామర్థ్యమును వర్ణించుచు దాని స్వరూపమును వాలుగు విశేషణములతో తెలియజెప్పెను. అవియేవి యనిన - (1) చపలత్వము (2) క్షోభజనకత్వము (3) బలవత్వము (4) దృఢత్వము. మనస్సుయొక్క శుభాశుభములు నిర్ణయించు అనుధ్యానైకవేద్యమును. చాలామంది మనస్సును ముల్లుగ్రుచ్చుకొనిన, కల్లుత్రాగిన, దయ్యమువట్టిన, తేలుకుట్టిన కోతితో పెద్దలు పోల్చిచెప్పిరి. మనస్సు ధ్యానకాలమున సాధకులను ముప్పుతిప్పలు పెట్టుట అందఱికిని తెలిసినదే. మఱియు దేహేంద్రియములను, హృదయమును అది శాంతముగ నుండనీయదు. ఒక్కొక్క మాటవరుసలు కించిదైనను. అశాంతిని గలుగజేయుట, మరల మామూలు శాంతస్థితికి వచ్చుటకు కొన్ని మానసములుకూడ పట్టవచ్చును.

శ్లోకరూపముగ మనశ్శక్తిని గూర్చి అర్జునుడు అభివర్ణించి, దానిని నిగ్రహించుట కష్టతరమనియు వచించి దానినెట్లు స్వాధీనమునకొనవలెనో ఉపాయమును సెలవిందుమని భగవానుని ప్రార్థించెను. 'దుష్కరమ్' అని చెప్పక 'సుదుష్కరమ్' అని చెప్పుటవల్ల మనోనిగ్రహము అతిప్రయాసకరమని వ్యక్తమగుచున్నది.

ప్రశ్న:- మనస్సుయొక్క స్వభావమెట్టిది ?

ఉత్తరం:- అది (1) చంచలమైనది (2) దేహేంద్రియాదులను క్షోభపెట్టునది (3) బలవత్తరమైనది (4) దృఢమైనది.

అ॥ అర్జునుని వాక్యములను విని శ్రీకృష్ణపరమాత్మ మనస్సును నిగ్రహించు ఉపాయములను సెలవిచ్చుచున్నారు—

శ్రీ భగవానువాచ :-

35. అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్
అభ్యాసేన తు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే. 35

శ్రీ భగవానువాచ = శ్రీ భగవంతుడు పలికెను—

పదార్థ:- మహాబాహో = గొప్పభాహువులుగల ఓ అర్జునా!, మనః = మనస్సు, దుర్నిగ్రహమ్ = నిగ్రహించుటకు కష్టసాధ్యమైనది; చలమ్ = చంచలమైనది, (ఇత్యత్ర = అని చెప్పుటలో) అసంశయమ్ = సందేహములేదు, (తథాపి = అయినను) కౌన్తేయ = ఓ అర్జునా! అభ్యాసేన తు = అభ్యాసమునేతను, వైరాగ్యేణ = వైరాగ్యమునేతను, గృహ్యతే = (ఆ మనస్సు) నిగ్రహింపబడుచున్నది.

తా:- శ్రీ భగవంతుడు పలికెను — గొప్పదాపాపులుగల ఓ అర్జునా! మనస్సును నిగ్రహించుట కష్టమే. మఱియు అది చంచలమైనదే. ఇట ఏలాటి సంశయమున్న లేదు. అయినను అభ్యాసము చేతను, వైరాగ్యముచేతను అది నిగ్రహింపబడగలదు.

వ్యాఖ్య:- మనస్సు చంచలమైనది, దానిని నిగ్రహించుట కష్టసాధ్యమైనది. (ప్రయత్నతో గూడినదని) - అను విషయమును శ్రీకృష్ణభగవానుడున్న ఆమోదించెను. కాని అంతమాత్రముచేత భయపడవలసిన పనిలేదనియు, అభ్యాసవైరాగ్యములచే అయ్యది నిగ్రహింపబడగలదనియు ధైర్యమును కల్పించి. మన్నుగాని, వ్యక్తిగాని బలశాలి అయినంత మాత్రమున ఎవరును అంకుశమువలన పనిలేదు. దానిని అణచుటకు తగిన ఆయుధమును వెతికికొనిన చాలును. ఏమగు చాల గొప్పదే. అయినచేమి? ఒక చిన్న అంకుశమును సంపాదించుకొనిన చాలును. దాని ఆటకట్టించేట్లు యగును. అట్లే పంపాము, పులి మున్నగునవి మహాభయంకరములైనవి. అయినను ఒక చిన్న తుపాకిగుండుచే వాటిని మట్టుపెట్టుచున్నది. ఎట్టు బలిష్ఠమైనదైనను ముక్కుత్రాటికి లొంగుచున్నదిగదా. అట్లే మనస్సుయొక్కబలీయత, పామర్థ్యమునుజూచి 'గాచరా' పడవద్దనియు దానిని లోబర్చుకొనుట కుపాయముకలదనియు పలికి, ఆ యుపాయమేదియో బయలుపెట్టిరి. మనస్సు 'దుర్నిగ్రహ'మైనదేకాని 'అనిగ్రహ'మైనదికాదు. దానిని జయించుట కష్టసాధ్యమేకాని అసాధ్యముకాదు. తగు ప్రయత్నముచే అది తప్పక నిగ్రహింపబడగలదు.

ఇక దానిని నిగ్రహించుటకు భగవానుడు బోధించిన ఉపాయములనుగూర్చి వివరించెదము. ఈ శ్లోకము పారకలోకమునకు అతిముఖ్యమైనది. ఏలయనిన ఎల్లవారికి వాటిని అనుభవాదికాలమునుండి ఈసంసారసాగరమునబడి దరిగానక ఈదుచున్నారో, ఈ జననమరణాది దుఃఖములకు లోనగుచున్నారో, ఏది ఆత్మానుభూతికి ప్రధానమగు అడ్డుగోడగా నిలిచియున్నదో, అట్టి మనస్సుయొక్క నిగ్రహమునుగూర్చి యిట్లు వచించబడినది. అందును సాక్షాత్ అవతారమూర్తియగు శ్రీకృష్ణభగవానుని ముఖారవిందమునుండి ఆ యుపాయము వెలువడుటంబట్టి అది అత్యంతప్రాధాన్యమును పొందుచున్నది. మనస్సును నిగ్రహించుట ఎట్లు? అను ఈ ప్రశ్నయే దాదాపు ప్రతివాని నోటనుండా వచ్చుచున్నది. ఈప్రశ్న వివరించబడినచో ఇక అధ్యాత్మిక పాదమంతయు వ్యర్థి అయినట్లే. కాబట్టి దీనినిగూర్చి భగవాను డేమి బోధించిరో తెలిసికొనుట అత్యావశ్యకము.

(1) అభ్యాసము (2) వైరాగ్యము అను రెండు ఉపాయములచే మనస్సు తప్పక నిగ్రహింపబడగలదని భగవానుడు హామీనొసంగిరి. పతంజలి మహర్షియు అట్లే నుడివిరి*. వైరాగ్యమనగా దృశ్యవిషయములందలి వ్యర్థత్వాది దోషములను విచారించి వానియెడల విద్వేషము గలిగియుండుట. దానిచే మనస్సు బహిర్ముఖముగ పరుగెత్తక అంతర్ముఖముగ మరలును. వైరాగ్యము ఎందులకు కలిగియుండవలెనన - ఈ దృశ్య

* అభ్యాసవైరాగ్యాభ్యాం తన్నిరోధః. (పతంజలి)

ప్రపంచములోని సమస్తపదార్థములును కాలక్రమమున నశించునవిగనైయున్నవి. తుదకు శరీరమున్న కొంతకాలమువకు నశించిపోతీరును. అశాశ్వతములగు వస్తువస్తుపదార్థములపై వాంఛయేల? [శాశ్వతవస్తువు ఒక్క ఆత్మయే (దైవమే). కావున దానియెడలమాత్రము కోరిక గలిగియుండవలెను] ఒకవేళ ప్రాపంచిక లోగములను అనుభవించినను తృప్తికలుగదు. ఆశ తగ్గదు. మరల వానియందు ద్విగుణీకృతవాంఛ ఉదయించును. దానివలన వాసనలు బలపడి సంసారబంధము వృద్ధియగును. నైగా మనస్సు విషయాసక్తమునగుచు, బహిర్ముఖమగుచున్నకొలది ఆత్మవస్తువు దూరమగుచుండును. ధ్యానమందు మనస్సు విలసకుండును. కాబట్టి మనస్సు నిశ్చలమగుటకై, స్వాధీనపడుటకై విషయవైరాగ్య మత్యవసరమైయున్నది.

ఇక మనోనిగ్రహమందు గమనించవలసిన రెండవయంశము అభ్యాసము. అభ్యాసముచే, సతతప్రయత్నముచే ఏ కార్యమైనను సాధింపబడగలదు. 'సతు దీర్ఘకాలనైరన్తర్యసత్కారసేవితో దృఢభూమిః' - అని పతంజలి మహర్షియు బహుకాల నిరంతరాభ్యాసముచే మనోనిగ్రహము తప్పక సాధ్యపడగలదని చెప్పియున్నాడు. పామరు లకు మనస్సులొంగదు. ఏలయనగా దానిని లొంగదీయుటకు వారు ప్రయత్నమే చేయరు. ప్రయత్నముగాని, అభ్యాసముగాని లేనిచో శాశ్వతకరంగమువగాని, పరమార్థరంగమువగాని ఏకార్యమును సాధింపబడదు. ఒకచిన్న పరీక్షయుం దుత్తీర్ణులు కావలెనన ఎన్నిరోజులో కష్టపడవలసియుండ, ఇక ఎన్నిజన్మలనుండియో గడ్డకట్టియున్న కఠినమగు మనస్సును కరగించుట ఎంత శ్రమ, ఎంత అభ్యాసము గావింపవలసియుండునో యోచించుకొనుడు! కాబట్టి ప్రతిరోజున్న మనస్సును విచారవైరాగ్యములచే బాహ్యమునుండి మరలించి అంతరంగమున ఆత్మధ్యానమందు నియోగించుటయు అభ్యాసమును బహుకాలంగుల గావించుచున్నచో అచిరకాలములో మనస్సు స్వాధీనపడి ఆత్మయందే నిరంతరము స్థితిని పొందుచుండగలదు.

ఈ శ్లోకమున అర్జునుని 'మహాబాహో' అని శ్రీకృష్ణుడు సంబోధించిరి. 'ఓ అర్జునా! నీవు గొప్పభుజబలము, పరాక్రమము గలవాడవు, లౌకికశక్తినంతనుస్వాధీనపరచుకొనుడవు. అట్టి నీ శక్తిని అధ్యాత్మరంగమునగూడ వ్యక్తమొనర్చి అభ్యాసవైరాగ్యములద్వారా మనస్సును నిగ్రహించి, విజయమును పొందుము'అని యీ సంబోధన ద్వారా భగవానుడు తెలిపినట్లున్నది. అర్జునుడు మనోనిగ్రహము దుష్కరమని పలికినది మాని అంతనికి ధైర్యమునే పురిగొల్పుటకై 'మహాబాహో' అని యిట్లు సంబోధించియు నుండవచ్చును.

ప్ర:- మనస్సు ఎట్టిది?

ఉ:- (1) చంచలమైనది (2) నిగ్రహించుటకు కష్టసాధ్యమైనది.

ప్ర:- ఏ సాధనములచే మనస్సు నిగ్రహించబడగలదు?

ఉ:- (1) అభ్యాసము (2) వైరాగ్యము — అను వీనిచేతనే మనస్సు స్వాధీనపడగలదు.

అ॥ మనస్సును ఎందులకు నిగ్రహింపవలెనో చెప్పుచున్నారు—

36. అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః. 36

టీక:- అసంయతాత్మనా = నిగ్రహింపబడని మనస్సుగలవానిచేత, యోగః = యోగము, (బ్రహ్మాక్యము), దుష్ప్రాపః = పొందశక్యముకానిది, ఇతి = అని, మే = నాయొక్క, మతిః = అభిప్రాయము, వశ్యాత్మనా తు యతతా = స్వాధీనమైన మనస్సుగల్గి ప్రయత్నించువానిచేతనో, ఉపాయతః = ఉపాయముచేత, అవాప్తుమ్ = పొందుటకు, శక్యః = పొద్యమైనది.

తా:- నిగ్రహింపబడని మనస్సుగలవానిచేత యోగము (బ్రహ్మాక్యము) పొంద శక్యముకానిది అని నా అభిప్రాయము. స్వాధీనమైన మనస్సుగల్గి ప్రయత్నించువానిచేతనో, ఉపాయముచే అది పొంద శక్యమైయున్నది.

వ్యాఖ్య:- మనస్సును నిగ్రహించనివానికి ఆత్మసాక్షాత్కారము లభించదు. ధ్యానయోగమందు నిలుకడ సంభవింపదు. అది నిగ్రహించినవానికే ఆత్మైక్యము పొద్యమగును- అని భగవానుడిచట తెలియజేయుచున్నారు. కావున మోక్షాపేక్షగల వారందఱిమన్ను మెక్కుపారనలచే, ఉపాయములచే మొట్టమొదట తమ మనస్సును, ఇంద్రియములను నిగ్రహించవలెను. అవి పట్టుతప్పి విశ్వంబిడిగా విషయారణ్యములందు సంచరించుచున్నంతవఱకు మోక్షమునుగూర్చిన వార్తయేయుండదు. ఏలయనగా మనస్సు ఆశాపాశములచే గట్టబడి బహిర్ముఖముగ ప్రవర్తించునపుడు ఆత్మయందు (దైవమందు) ప్రీతిలేక, అంతర్ముఖత్వముపొందక యుండుటచే వస్తుతః ఆత్మస్వరూపమును తెలియజాలకయుండును.

అయితే, అట్టి మనస్సంయమము ఎట్లు లభించును? దీనికి భగవానుడీ క్రిందటి శ్లోకమున సమాధాన మొసంగియుండిరి. అభ్యాసము, వైరాగ్యము అను రెండింటిని అక్కడ యించినచో మనస్సు స్వాధీనపడగలదు. 'యతతా' (ప్రయత్నించువానిచేత) అని యిటులు చెప్పుటవల్ల యోగము, లేక ఆత్మసాక్షాత్కారము సిద్ధించుటకు ప్రయత్నమత్యావశ్యకమనియు, ప్రయత్నశీలునికే యోగములభ్యమగుగాని, సోమరులకుగాదనియు స్పష్టపఱచినట్లైనది. సోమరి, అకర్మణ్యుడు, అలసుడు ఏ రంగమునను వృద్ధిగిరాలేడు. పరమార్థరంగమున అసలు రాలేడు. జన్మజన్మాంతరములనుండి జీవుని చెన్నంటుచున్న దుష్టవాసనలను అంతమొందించుటకు ప్రబలమగు పురుషప్రయత్న మవసరము. మఱియు 'ఉపాయతః' అని చెప్పబడుటవల్ల మార్గమును అయించుటకు, పరమాత్మను (యోగసిద్ధిని) పొందుటకు యుక్తియు అత్యావశ్యకమని తెలుపుచున్నది. కొన్నిచోట్ల శక్తియు, కొన్నిచోట్ల యుక్తియు శత్రుజయమున మనకి వచ్చును. ఎంతటిగొప్పకార్యమైనను కొన్ని సందర్భములలో యుక్తిచే అతిసులభముగ పరిసమాప్తిగాంచును. అట్టి యుక్తులను, ఉపాయములను ముముక్షువు పెక్కింటిని తెలుసుకొని, వానిచేతను, మఱి ఇతరములగు అనేక మార్గములచేతను ఎట్టివిధమున భగవత్సాక్షాత్కారమును పొందవలెను.

'మే మతిః' (నా యొక్క విశ్వాసము అని భగవాను డిటులు తెలిపినందువల్ల మనోనిగ్రహములేనివానికి దైవసాక్షాత్కారము లభించదనియు, అదిలేనివానికి ఉపాయములచే అది పొద్యపడగలదనియు సిద్ధాంతీకరించిరి. భగవంతునియొక్క విశ్వాసాభిప్రాయమై యుండుటచే ముముక్షువుల కీవాక్యములం దెంతటి విశ్వాసము గలిగియుండవలెనో, ఎంతటి గొప్ప ప్రమాణముగ వీనిని స్వీకరించవలసియుండునో ఊహించుకొనవచ్చును. కావున ఇక 'మా మనస్సు లయింపబడునో లేదో, మోక్షము సిద్ధించునో లేదో' అను సంశయముల వెనకము వెట్టుకొనక, భగవద్వాక్యములపై వరము విశ్వాసముగలిగి అభ్యాస వైరాగ్యాది ఉపాయముల నాశ్రయించి యత్నించుచు మనస్సును స్వాధీనముంచుకొని ఆత్మసాక్షాత్కారరూపయోగమును ఈ జన్మయందే పొందించివేయవలెను.

ప్ర:- యోగసిద్ధిని (ఆత్మసాక్షాత్కారమును) ఎవరు పొందగలరు? ఎవరు పొందలేరు?

ఉ:- మనోనిగ్రహముకల్గి ఉపాయములచే యత్నించువాడు పొందగలడు. అదిలేనివాడు పొందలేడు.

ప్ర:- మోక్షమెట్టివానికి లభ్యమగును?

ఉ:- ప్రయత్నశీలుడగువానికే లభ్యమగునుగాని యత్నరహితుడగు సోమరికి కాదు.

అ॥ యోగమువందు శ్రద్ధగలిగియు మనోనిగ్రహము లేనికారణమున జరుగుచున్నట్టి పొరపాటువల్ల ఏ గతిని పొందునో తెలిసికొనవలెనని అర్జునుడు దానిని ప్రశ్నించుచున్నారు—

అర్జున ఉవాచ :-

37. అయతిశ్చశ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి. 37

అర్జునఉవాచ = అర్జునుడడిగెను—

టీక:- కృష్ణ = ఓ కృష్ణా!, శ్రద్ధయా = శ్రద్ధతో, ఉపేతః = కూడినవాడును, (కాని) అయతిః = మనోనిగ్రహశక్తిలేనివాడగుటచే, యోగాత్ = యోగముండి, చలితమానసః = తొలగిన మనస్సుగలవాడును (అగు పాఠకుడు), యోగసంసిద్ధిమ్ = యోగసిద్ధిని (ఆత్మసాక్షాత్కారమును), అప్రాప్య = పొందక, కాం గతిమ్ = ఏ గతిని, గచ్ఛతి = పొందుచున్నాడు?

తా:- అర్జునుడడిగెను — కృష్ణా! శ్రద్ధతో గూడియున్నవాడును, కాని నిగ్రహశక్తి లేని వాడగుటచే యోగముండి తొలగిన మనస్సుగలవాడును గు పాఠకుడు యోగసిద్ధిని (ఆత్మసాక్షాత్కారమును) పొందజాలక మఱియేగతిని పొందుచున్నాడు?

వ్యాఖ్య:- మనస్సును నిగ్రహించినచే యోగసిద్ధి (ఆత్మసాక్షాత్కారము) కలుగునని శ్రీకృష్ణమూర్తి చెప్పగా, అందులకు అర్జునుని కొకసందేహముకలిగినది. ఒకనికి యోగమందు, ధ్యానమందు, గురువాక్యమందు శ్రద్ధయున్నది; విశ్వాసమున్నది. పాదువేయుచున్నాడు.

కాని మనస్సు ధ్యానమందు నిలుకడను పొందులేదు. అది స్వాధీనమవకున్నది. అట్టివారు ఆత్మోన్నతిని పొందక మరణించినచో ఏగతిని పొందును? - అనునది అర్జునుని ప్రశ్న. ఈ ప్రశ్న సామాన్యముగ లోకములో చాలమందికి కలుగుచుండును. ఏలయన, ఈ అధ్యయందే మోక్షసిద్ధివర్యంతము తీవ్రప్రయత్నము చేయువారు నాల్గు రందురు. మధ్యతరగతివారైయుండి ఒకింతనిష్ఠబలువువారే ఎక్కువ. కావున అట్టి వారు ఈఅధ్యాయందు యోగముమొక్క పరాకాష్ఠను బడయకున్నస్థితిలో అకస్మాత్తుగ దేహవియోగము సంభవించినచో వారిగతి ఏమగును? అను సంశయము సిక్కముగ నెక్కువమందికి గలుగుచుండును. కావున అర్జునుని ప్రశ్న, దానికి భగవానుడొసంగు సమాధానమును పాఠకలోకమునకు లెస్సగ మనకరించునదై యున్నది. శ్రద్ధాభక్తులు గలిగి యున్నమ ఈ అధ్యయందు పూర్ణత్వమును పొందతాలవి వారవేకులు తమకు అధోగతి యేమైన తటస్థించునేమోయని భయపడుచుందురు. కావున అట్టివారి భయమును అర్జునుని యీ ప్రశ్న - దానికి భగవాను డొసంగు సమాధానము తొలగించునై చున్నది.

ప్రశ్న:- అర్జునుడు శ్రీకృష్ణుని యేమని ప్రశ్నించెను?

ఉత్తరం:- ధైర్యస్థైర్యాది క్షత్రలోగూడి యున్నవాడును, కాని మహాపరాక్రమశీలుడునైన అర్జునుడు, యోగభ్రష్టుని పొందతాలక మరణించినచో వాతడేగతిని పడయును? అనునది అర్జునుని ప్రశ్న.

38. కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణ: పథి. 38

పదచ్ఛేదం:- కచ్చిత్ = గొప్పతావాపులుకం ఓ శ్రీకృష్ణా!, బ్రహ్మణ: = బ్రహ్మమునొక్క, పథి = మార్గమునందు (మోక్షమార్గమగు యోగమునందు), అప్రతిష్ఠ: = స్థిరత్వము లేనివాడు, విమూఢ: = మూఢుడు, ఉభయ విభ్రష్ట: = ఘోరకర్మల రెంటినిని వెడిసినవాడై, ఛిన్నాభ్రమ్ = ఖండించిన మేఘమువలె, న నశ్యతి కిమ్ = నశించిపోడాయేమి?

తాత్పర్యం:- గొప్ప తావాపులుకం ఓ శ్రీకృష్ణా! బ్రహ్మమార్గమున (యోగమున) స్థిరత్వ ములేనివాడగు మూఢుడు ఘోరకర్మల రెండింటినిని వెడిసినవాడై చెదిరిన మేఘమువలె నశించిపోడా యేమి ?

వ్యాఖ్య:- అధ్యాత్మమార్గమున ప్రవేశించియు అందు స్థిరత్వమునుపొందనివాడు విడిచియై యిట ప్రశ్నించుచున్నవాడు. 'పరిప్రశ్నేన' అను పదమునందలి 'పరి' అను ఉపసర్గము మండి, యోగమార్గముమండి అని కొందరును, సర్వతోముఖమైనదని కొందరును అర్థము చెప్పిరి.

ఆ॥ ఈ రీతి యీ ప్రశ్నకు సమాధాన మొసంగవలసినదిగా అర్జునుడు భగవానుని ప్రార్థించుచున్నాడు—

39. ఏతన్మే సంశయం కృష్ణ ఛేత్తుమర్హస్యశేషత:
త్వదన్య: సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే. 39

పదచ్ఛేదం:- కృష్ణ = ఓ కృష్ణా!, మే = నాయొక్క, ఏతత్ = ఈ, సంశయమ్ = సందేహమును, అశేషత: = పూర్తిగా, ఛేత్తుమ్ = పోగొట్టుటకు, అర్హసి = తగుదువు, అస్య = ఈ, సంశయస్య = సందేహమును, ఛేత్తా = పోగొట్టువాడు, త్వత్ = నీకంటె, అన్య: = మఱియొకడు, న హి + ఉపపద్యతే = లభించునుగదా!.

తాత్పర్యం:- కృష్ణా! ఈ నాసందేహమును పూర్తిగా తొలగించుటకు నీవేతగుదురు (సమర్థులు). నీకంటె ఇతరులెవ్వరును దీనిని తొలగింపజాలరు.

వ్యాఖ్య:- అర్జునుడు గురువగు శ్రీకృష్ణమూర్తియెడల అమ్మ భక్తిభావమును, సంపూర్ణవిశ్వాసమును ప్రదర్శించుచున్నాడు. 'పరిప్రశ్నేన సేవయా' (4-34) అను వాక్యములోని 'పరిప్రశ్న' కిది చక్కటి యుదాహరణము. శిష్యుడు గురువును ప్రశ్నించునపుడు ఎంతయో వినయవిధేయతలు చూపవలెను. అప్పుడే గురువునకు 'పరిప్రశ్నముతో శిష్యునిపై తనయనుగ్రహమును చూపును. గురువుచెంత, దైవముచెంత, పెద్దలచెంత, దర్పము పనికిరాదు. అహంభావ, దర్పములు కలవారు గుర్వనుగ్రహమునకును, దైవానుగ్రహమునకును ఎన్నడును పాత్రులు కారేరు.

శ్రీకృష్ణమూర్తి త్రిలోకనాథుడు. సాక్షాత్ ఈశ్వరుడు. సమస్త బ్రహ్మాండమంతటి భూతభవిష్యద్వర్తమాన భూతకోట్లయొక్క గతులన్నింటి నెఱింగినవారు. కావున యోగభ్రష్టులయొక్క జీవనచరిత్రము చక్కగ దెలిసినవారు. అట్టి మహాపురుషుడు తన యెదుటనుండగా, ఇక మఱియొకనిని తనసంశయనివృత్తికై అర్జునుడెట్లాశ్రయించగలడు ? అట్టిసమర్థత మరియెవరికి కలదుగనుక! కాబట్టియే అర్జునుడు 'మీరే నా సంశయమును ఛేదించుటకు తగుదురు, అన్యులు కాద'ని భగవానునితో చెప్పుటకు కారణమైనది.

ఆ॥ అర్జునుని యీ ప్రశ్నకు భగవానుడు సమాధానమొసంగుచున్నారు —

శ్రీ భగవానువాచ :-

40. పార్థ నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే
న హి కల్యాణకృత్ కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి. 40

శ్రీ భగవానువాచ = శ్రీ భగవంతుడు చెప్పెను.

పదచ్ఛేదం:- పార్థ = ఓ అర్జునా!, తస్య = వానికి (యోగభ్రష్టునకు), ఇహ = ఈ లోకమందును, వినాశ: = వినాశము, న విద్యతే ఏవ = లేనే లేదు, ఆముత్ర = పరలోకమందును, న = లేదు, తాత = నాయనా! కల్యాణకృత్ = మంచినిచేయువాడు, కశ్చిత్ = ఎవడును, దుర్గతిమ్ = చెడుగతిని, న గచ్ఛతి హి = పొందడుగదా!

భా:- శ్రీభగవంతుడు చెప్పెను — ఓ అర్జునా! అట్టి యోగభ్రష్టుని ఈలోకమందునూ, పరలోకమందునూ వినాశము కలుగదే కలుగదు. నాయనా! మంచికార్యములు చేయువాడెవడును దుర్గతిని పొందడుగదా!

వ్యాఖ్య:- నిష్కామకర్మానుష్ఠానులకు భగవానుడు అభయమొసంగుచున్నారు. యోగాభ్యాసము, ధ్యానము మున్నగునవి చేయువారు ఒకవేళ తమ లక్ష్యమును పొందక పూర్వమే మరణించినచో వారికి దుర్గతి విమాత్రమున్ను గలుగదని సాధకులకు భగవానుడు చేసి వివరించి. ఇంతియేకాదు. మంచికార్యములు చేయువాని కెన్నడును వినాశముగాని, దుర్గతిగాని కలుగనేకలుగదని భేరీప్రయోగించి చెప్పెరి. భగవానుని ఈ వాక్యము భక్తులకు, సాధకులకు, బ్రహ్మానుభూతిని పొందినవారికి సంజీవినివంటిది. వారికిది యెంతయో ఉత్సాహమును కలిగించుచున్నది. తమ సద్గతి విషయమై సంశయాస్పదులైయున్న నిష్కామకర్మానుష్ఠానులందఱికి ఈవాక్యము ప్రాణముపోసినట్లైనది. ఈశ్లోకమును బాగుగ కంఠస్థముచేసి, అవుడవుడు స్మరించుచుండినచో ఇక దిగులు, దుఃఖము, సంకటము మనకు కలుగనేరవు. ఇట్టి ధైర్యోద్బోధకవాక్యములచేతనే పాతకులు పరమార్థరంగమున ఇతోధిక శ్రద్ధాభక్తులతో వ్యవహరించగలరు. చెడ్డవనికి భయపడవలసినవాడేకాని మంచివాని కెంత చిన్నదైనను భయపడనవసరములేదని స్పష్టమగుచున్నది. వారువారు చేయు నిష్కామకర్మముల ప్రమాణంని అనులకు లభించు సత్ఫలితములో ఒకింత తారతమ్యముండవచ్చునేకాని, దుర్గతిమాత్రము మొన్నడును అట్టివారికి కలుగనేరదు.

'ఇహ', 'అముత్ర' అని రెండువరములు ప్రయోగింపబడినందువలన, ఇహలోకమునూ, పరలోకమందునూ, మతెచ్చటనూ నిష్కామకర్మానుష్ఠానులకు చేటులేదని భావము. మఱియు 'కల్యాణకృత్' (శుభకార్యము) అను సర్వసామాన్యపదము (General term) ప్రయోగించుటచేత ఏ పుణ్యకార్యమైనను, నిష్కామకర్మమైనను సరియే ఉత్తమగతిని కలుగజేయుననిగాని దుర్గతినిరాదని స్పష్టమగుచున్నది. యోగాభ్యాసమున్న ఒకానొక నిష్కామకర్మానుష్ఠానమునంతటిని మరణించినను వానికి దుర్గతి యెన్నడును కలుగదనియు, సద్గతియే కలుగునని చెప్పుటచే భగవానుని ఈ సమాధానమునందు అణుమాత్ర సంశయము విప్రతిపత్తియులేదుగనుము.

మఱియు శ్రీకృష్ణపరమాత్మ యొసంగిన ఈ ప్రత్యుత్తరమునందు పాపాత్ములకు, దుష్కార్యపరులకు, అనుచితాచరణయుక్తులకు దుర్గతి తప్పకకలుగునందని ధ్వనించుచున్నది. పాపుల కీలోకమందును, పరలోకమందుమగూడ వినాశమే కలుగుగలదని స్పష్టమగుచున్నది. (వినాశమనగా నీరవమ్ము, దుఃఖము మొదలైనవి కలుగుటయని చెప్పనవసరము లేదు.) కావున వారివి త్యజించినవారి నిష్కామకర్మానుష్ఠానులకై అధ్యాత్మపథికులకై శ్రేయస్సు కావున వారివి త్యజించినవారి నిష్కామకర్మానుష్ఠానులకై అధ్యాత్మపథికులకై శ్రేయస్సు పొందవలెను. లక్ష్యమగు ఆత్మసాక్షాత్కారమును తీవ్రమధ్యముండే పొందినవారిని చూచినను ఒకవేళ పొందకపోయినను, వైభగవద్వాక్యములవలన ధైర్యమును తెచ్చుకొని ముందునకు పాపవలెను.

ప్ర:- యోగభ్రష్టుని కెట్టి గతి లభించును ?

ఉ:- అతడు ఈలోకమునగాని, పరలోకమునగాని దుర్గతి చెందుటను గలుగదు. సద్గతియే కలుగును.

ప్ర:- ఇట శ్రీకృష్ణమూర్తి సద్గతిలభించునని విశదముచేసి ?

ఉ:- 'శుభకార్యములను చేయువారికెవరికిని దుర్గతి కలుగదు, సద్గతియే కలుగునను సత్యము వినలు వెల్లడించెను.

అ॥ దేహవియోగానంతరము యోగభ్రష్టు కెట్టి సద్గతిలభించునో వివరించుచున్నారు—

41. ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీ సమాః
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే. 41

టీక:- యోగభ్రష్ట: = యోగమునుండి తొలగినవాడు (యోగమ్మిని పొందినవాడు), (మరణానంతరము), పుణ్యకృతామ్ = పుణ్యముచేసినవారియొక్క, లోకాన్ = లోకములను, ప్రాప్య = పొంది, శాశ్వతీ: = అనేకములైన, సమా: = సంవత్సరములు, ఉషిత్వా = (అట) నివసించి, (తదుపరి) శుచీనామ్ = పరిశుద్ధులైన (సదాచారసంపన్నులైన), శ్రీమతాం = శ్రీమంతులయొక్క, గేహే = గృహమునందు, అభిజాయతే = పుట్టుచున్నాడు.

భా:- యోగభ్రష్టుడు (మరణానంతరము) పుణ్యాత్ముల లోకములనుపొంది, అట అనేక సంవత్సరములు నివసించి, తదుపరి పరిశుద్ధులైనట్టి (సదాచారసంపన్నులైన) శ్రీమంతులయొక్క గృహమందు పుట్టుచున్నాడు.

వ్యాఖ్య:- యోగభ్రష్టుడగువారు దుర్గతినిపొందునని క్రిందటిశ్లోకమున చెప్పబడినది. మఱి యట్టి సద్గతిని పొందునో ఈశ్లోకమున నిరూపించబడినది. అతడు (మరణానంతరము) పుణ్యవంతులయొక్క లోకములకు అని, అట చాలకాలము వసించి, తదుపరి సదాచారసంపన్నులైన ధనవంతుల గృహమునందు జన్మించును. అట్లు జన్మించి తానిదివరలో ఎడిచిపెట్టి వెళ్ళిన యోగాభ్యాసమును మరల కొనసాగించును. పుణ్యాత్ములలోకము లందు సుఖమేతప్ప దుఃఖముండదు. మఱియు శ్రీమంతుల గృహమందు దారిద్ర్యాది బాధలెప్పియు నుండవు. వారు సదాచారసంపన్నులైన శ్రీమంతులు గనుక రోగపీడాది దుష్పరిస్థితులు వారికుండవు. మరల యోగాభ్యాసమును కొనసాగించుటకు అనుకూలమైన ప్రదేశమే అది యగును. కాబట్టి యోగభ్రష్టునకు మరణానంతరము ఎక్కడిది అనుకూలం వాతావరణమే పండించుటమాత్రమే ప్రతికూలమైనది కాదు. అందుచే వానికి సద్గతియే లభించునని స్పష్టమగుచున్నది.

ఈ శ్లోకమున 'శుచీనామ్' 'శ్రీమతామ్' అను రెండుపదములు తెలుగులో ఒకటే అని, 'పరిశుద్ధులైనట్టి, శ్రీమంతులైనట్టి' అని వానిభేదమును, విశేషమైన సదాచారము

ముండ్లయందు యోగభ్రష్టుడు ఒకవేళ జన్మించినచో మఱి భోజనాదులనిర్వహింపకై మనుల
క్రమించవలసినయుండును. తత్ఫలితముగ యోగమున కంతరాయము కలుగవచ్చును. అట్టి
కలుగకుండ శ్రీమంతుల యింట్లలో పుట్టినచో భోగవిలాసములందు మునిగిపోవు చిక్కు
కలుగదు. కావున దారిద్ర్యముకంటెను, దురాచారముకంటెను యింట్లయుండి యోగభ్రష్టుని
భగవానుడు జన్మనియ్యకుయున్నారు. అందు సైద్ధాన్తమునకు ఏ అటంకమున్ను
ఆతనికుండదు. అంగీ పారమంగై, చక్రంగై భగవానుని పెట్టి అన్యాకరుణా శమను
ధ్యానించువారి నేయుకంట్లతో వారు కనిపెట్టుచుందురు. కావున ఇక మనుజుడు
పైవిమార్గమున ప్రవర్తించుట కేమి సంకోచించవలెను?

(1) యోగభ్రష్టుడు పుణ్యవంతుల లోకములకు జనుచని చెప్పుటవల్ల, యోగము
మహోన్నతమైనదని స్పష్టమగుచున్నది. (2) మఱియు చక్కని ఐశ్వర్యములోని
మరల యోగము కొనసాగించుటవల్ల (శుచిత్వమును రాబోవుశ్లోకమున భగవా
నుడు తెలుపుచుండు) తానింతవఱకుచేసిన అభ్యాసము నిష్ఫలముకాదనియు తేలుచున్నది.
(3) దీనముతోడాలు సదాచారమున్నచో రాణించుటయును 8వ శ్లోకముద్వారా స్థిరించు
చున్నది. కావున ఐశ్వర్యవంతులు తమ ఐశ్వర్యముతోడాలు శుచిత్వము (సదాచార
సంపన్నత్వము) కూడ కలిగించుటకై దృష్టించవలెను. దివ్యత్వమునకు శుచిత్వమును
పోషించవలయును. ఒకవేళ ఈ రెండిటిలో ఏది గొప్పదను ప్రశ్న వచ్చినచో
శుచిత్వముకే (సదాచారత్వముకే) ప్రాముఖ్యత నిచ్చుటవలసినచ్చును. ఏలయన,
అది భగవంతుని పవిత్రమునకు తీపుని గొనిపోవుటందు.

8వ రెండవ అధ్యాయప్రారంభమందలి కొన్ని శ్లోకములు ('దేహినోఽస్మిన్ యథా
దేహే' మున్నగునవి), 9వ ఆఱవ అధ్యాయమునివఱకుగల శ్లోకములు ('ప్రాప్యపుణ్యకృతాం
లోకాన్' మున్నగునవి) 'అన్వాంతరవిద్వాంసము'ను విశ్లేషించుచున్నది.

ప్రశ్న: యోగభ్రష్టుడు మరణించి మొత్త ఎన్ని జన్మలు దాల్చును?

జవాబు: ఆతడు మొదట పుణ్యవంతుల లోకమునకేగి అచ్చట చాలకాలము నివసించి తదుప
రి సదాచారసంపన్న శ్రీమంతుల గృహమందు జన్మించి తానిదివఱకే విడిచిపెట్టిన యోగము నచ్చట
నుండి కొనసాగించును.

11వ 9వ శ్లోకమున సామాన్యయోగులనుగూర్చి చెప్పి 10వ శ్లోకమున ఉత్తమయోగి
యోగులమిక్కి మరికాస్తంత స్థిరీకరణముగూర్చి తెలియజెప్పుచున్నారు—

42. అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్. 42

పదచ్ఛేదం:- అథవా = లేక (ఉత్తమ తరగతి యోగియైన), ధీమతామ్ = జ్ఞానవంతులు, యోగినామ్ = యోగులయిక్కడ, కులే ఏవ = వంశమునందే, భవతి = పుట్టువున్నాడు, ఈదృశమ్ = ఈ ప్రకారము, జన్మ = జన్మము, యత్ = ఎటికంటే, ఏతత్ హి = అదియే, లోకే = ప్రపంచమున, దుర్లభతరమ్ = మిక్కిలి దుర్లభమైనది.

తాత్పర్యం:- శ్లో, (ఉత్తమతరగతి యోగియైనచో) జ్ఞానవంతులగు యోగులయిక్కడ వంశ
మందే జన్మించుచున్నాడు. ఈ ప్రకారము జన్మము లోకమున మహాదుర్లభమైనది.

వ్యాఖ్య:- ఒకింత పాపవశమో మరణించిన యోగులమగూర్చి క్రిందటి శ్లోకమున
వర్ణించలేదేమి. యోగపాథన ఎక్కువగజేసి ఆత్మసమాధి మాత్రము పొందక మరణించిన
వారిస్థితి యిట్లుండునో, వారి కెట్టిగతి లభించునో ఇచట వివరించబడినది. అట్టి
వారు మరణించిన పిదప ధీమంతులగు యోగులవంశమున, తమ్ముయమ్ములగు మహాత్ముల
వంశప్రదాయమున జన్మించుదురు. (క్రిందటి శ్లోకమున వర్ణించబడినవారు మాత్రమే 40
మార్కులు సంపాదించినవారని చెప్పినచో, వీరు మాత్రమే 80 మార్కులు సంపా
దించినవారని చెప్పవచ్చును). ఉత్తమయోగిపుంగవుల వంశమందు కలుగు అట్టి జన్మ
లోకమున మహాదుర్లభమైనదని భగవానుడు నుడివిరి. ఏలయనగా వారు ధీమంతులు
(జ్ఞానవంతులు) కనుక, అత్యాసక్తిమమును కొన్నిగా బడసినవారుకనుక, ఆ జన్మందు
వారు వంశపారంపర్య సత్సంస్కారములనుపరించి పుట్టుకనుండియే శుభకార్యాలవై ఆక్ష
ణ వైరాగ్యాదులతో గూడియుండుట కవకాశమేర్పడును. చిన్ననాటనుండియు
దైవసాన్నిధ్యవాతావరణమందు జీవించుట సామాన్యమైన విషయముకాదు. మహాయోగము.
అనేక జన్మల పుణ్యసంస్కారఫలితము. అట్టి ఉత్తమయోగభ్రష్టుడు ప్రారంభము
నుండియు ఏ విఘ్నమునున్నేక పాపపు కొనసాగుట. ఏలయనిన, ఆ ఒక్కంటిని
యోగుల సంప్రదాయమందు నిరంతర అధ్యాత్మవిచారణ, యోగసాధన, సమయసమ్మతి,
పరమార్థగ్రంథపఠనము మున్నగునవిమే వెలాతెల్లముండును. ఆచ్చిరుద్దమున్ని బోధించు
వారుకాని, ఆచరించువారుకాని ఆ చుట్టుపుండరు. 'కావున పూర్వము' తాము చెప్పినట్లు
సాధనమొక్క ఒకింతశేషమును అభ్యాసంతో పూర్తిచేసికొని కృతార్థులగుటకు గొప్ప
అవకాశ మతనికి అచట లభించుచున్నది.

ప్రపంచమునగల అన్ని జన్మలకంటెను యోగులవంశమునందలి జన్మమే సర్వో
త్కృష్టమైనదని భగవంతుడు పలుచోటులలో దానియొక్క గొప్పతనము చెప్పియున్నాడు.
'శ్లోకములో ధనికులజన్మ గొప్పదికాదు. రాజారాజులజన్మ గొప్పదికాదు. బ్రాహ్మణజన్మ
గొప్పదికాదు. చంద్రునిజన్మ గొప్పదికాదు. ధీమంతులగు యోగుల జన్మమే గొప్పది'.
ఆ భగవానుడు మొక్కకంఠముతో బల్కియున్నారు. మనమే అట్టిజన్మ దుర్లభమని చెప్పి
'దుర్లభతర'మని వేర్కొనిరి. కాబట్టి పైవిషయమందు, యోగాభ్యాసమందు, అభ్యాస

భూతియందుమాత్రమే వాస్తవము గాఁ వ్యక్తమగుచున్నదని గ్రహించి విజ్ఞులు వానికొఱకై ప్రేమము కృషి శం ఇవ్వయందే వలువవలయును. వరమార్థసాధన ఎంత అధికముగఁజేసిన అంతమేలు కలదు. దానిచే జన్మ పావనమగును. మోక్షము సన్నిహితమగును.

'ఉగ' అను పదమునకు వంశము లేక సంప్రదాయము అని అర్థము చెప్పవచ్చును.

ప్ర:- తత్తమంతరతి యోగసాధన అధికముగఁజేసి భక్తిమును పొందక మరణించినవారికి ఎట్టి పర్యవసానము కలుగునో వివరింపుడు?

ఉ:- అట్టివారు శ్రీమంతులగు యోగుల కులుంబములో జన్మించుదురు. (అట్టి పుట్టుకనుండియే యోగాభ్యాసమును కొనసాగించి తరించుదురని భావము).

ప్ర:- ప్రపంచమున అన్ని జన్మలకంటెను శ్రేష్ఠమగు జన్మయేది?

ఉ:- శ్రీమంతులగు (జ్ఞానసంపన్నులగు) యోగుల కులుంబమునందు (లేక సంప్రదాయమునందు) జన్మించుట.

॥ అట్లు యోగుల వంశమున జన్మించిన పిదప అతని పరిస్థితిని, కార్యక్రమమును వివరించుచున్నారు—

43. తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికమ్
యతతే చ తతో భూయస్సంసిద్ధౌ కురువర్ధన. 43

పదార్థ:- కురువర్ధన = ఓ అర్జునా!, తత్ర = ఆ యోగికులమునందు (అతడు), పౌర్వదైహికమ్ = పూర్వదేహసంబంధమైన, తం = ఆ, బుద్ధిసంయోగమ్ = యోగసమన్వితమైన బుద్ధితోటి సంపర్కమును, లభతే = పొందుచున్నాడు, తతః = అట్టి పూర్వజన్మసంస్కారము వలన, భూయః = మరల (అధికముగ), సంసిద్ధౌ = సంపూర్ణయోగసిద్ధి (మోక్షము) కొఱకు, యతతే = ప్రయత్నము చేయుచున్నారుకూడను.

భా:- ఓ అర్జునా! అట్లాతడు యోగులవంశమున జన్మించి పూర్వదేహసంబంధమైన (యోగసమన్వితమైన) బుద్ధితోటి సంపర్కమును పొందుచున్నాడు. అట్టి (యోగ) సంస్కారమువలన వాఁడు సంపూర్ణయోగసిద్ధి (మోక్షము) కొఱకై మరల శ్రేష్ఠతరప్రయత్నము సల్పుచున్నాడు.

వ్యాఖ్య:- అట్లు యోగులయొక్క వంశమందు జన్మించి అతడేమిచేయుచో ఇట్లు వచించుచున్నది. పూర్వజన్మయందు తానభ్యసించి అసంపూర్తిగ విడిచిపెట్టిన యోగమును మరల ఎత్తుకొని పూర్ణసిద్ధికలుగువఱకు దానిని సాధించుము. ఎటుల పదలెనో అటులనుండి తిరిగి ప్రారంభించుము. అతనికి పూర్వపుశరీరము పనిచెయ్యకపోవచ్చు పూర్వపు మనస్సు బుద్ధి, సంస్కారములు పనిచేయకపోవు. మోక్షపర్యంతము అవి ఉండియేయుండును.

కాబట్టి పూర్వజన్మయందలి బుద్ధితోటి సంయోగము ఎటుల మరల పొందెనని చెప్పుచున్నది (సంబంధము తెగకేదని భావము). అది పుణ్యబుద్ధియైనచో ఆ పుణ్యసంస్కారమే యిపుడు విజృంభించును. పాపబుద్ధియైనచో పాపసంస్కారములు అలుముకొనును. కావున పూర్వము తానుచేసినది పనిచెయ్యక శం ఇవ్వయందు తిరిగి తయారుచేయును. ఇది 'బ్రాట్ టోవరు' (Brought over) వర్ధతివంటిది. అనగా ఆంగ్లములో క్రొత్తబ్బి ప్రాయువారు ఒకవేళకొక్క పూర్తికాగానే దానిని కూడి అమొత్తమును మఱచిపోవచ్చు లేక వ్రాయుచున్నారు. అట్లే యోగసిద్ధులగువాడు పూర్వజన్మయందు యోగాభ్యాసము ఎటుల విడిచెనో అటులమందియే తిరిగి యిపుడు ప్రారంభించి మోక్షసిద్ధి కలుగువఱకు నిర్విరామముగ ప్రయత్నము సలుపుచుండును. 'సంసిద్ధౌ' (సమ్యక్ - సిద్ధౌ) అని చెప్పినందువలన పూర్ణసిద్ధికొఱకే అతడు యత్నశీలుడై యుండునని స్పష్టమగుచున్నది. యోగులవంశమందు జన్మించుటవలన ఆధ్యాత్మికవాతావరణమే అలుముకొనుటచే అతని పాదన కేమాత్రము ప్రతిబంధము లేకుండును.

దీనినిబట్టి పుణ్యముగాని, పాపముగాని, జ్ఞానముగాని, అజ్ఞానముగాని, విద్యానులు గాని, దుర్వాసనలుగాని జన్మజన్మాంతరము తీపునివెంట పిదపఁ వచ్చునవే యుండునని తేలుచున్నది. జ్ఞానాగ్నిలో దగ్ధమైనపుడుమాత్రమే కర్మ అంతమై జీవుడు జీవన్మరణచక్రపరిభ్రమణమునుండి విముక్తిని కల్గించును. కావున శరీరము పతనమగుటకు పూర్వమే జీవుడు తన బుద్ధికి పూర్ణముగు పారమార్థిక వికాసమును కల్గించవలెను. అనేక పాదవలద్వారా అద్దానికి దైవసంస్కారములనే కలుగజేయవలెను. ఎందుచేత అట్టి సంస్కారమొకటియే మరణకాలమున తీపునివెంట నుండునది. తక్కిన వస్తువులన్నియు, తుదకు దేహముకూడ ఇటులనే విడిచిపోవును. కాబట్టి విజ్ఞుడుగువాడు తనవెంట ఎల్లప్పుడు ఉండు మోక్షదేహమును (మనస్సును, బుద్ధిని) పరిశుద్ధముగను, దైవసంపదయుతముగను, అత్యజ్ఞానసంపన్నముగను తీర్చుకొనవలెను. చేసిన పుణ్యముగాని, పాపముగాని పనిచెయ్యకపోవుటచే, ఏ ఒకింత జన్మముగాని, ధ్యానముగాని, జ్ఞానముగాని, పరోపకారముగాని, ధర్మముగాని శం ఇవ్వయందు చేసినచో, అది మఱుజన్మయందు ఇంకను వికసించి జనన మరణరూప సంసారదుఃఖమునుండి తీపుని విడిపించుకొండు. (వ్యాస మవ్యవ్య ధర్మవ్య త్రాయతే మహతో భయాత్ 2-40) కాబట్టి స్వాధ్యాయమును దైవమయముగను, ధర్మమయముగను గావించుకొనుము శం ఇవ్వయందే కడతేరుటకు కృతనిశ్చయుడై, ఒకవేళ జీవితాంతమునాటికి మోక్షాపేక్షమును పొందలేనిచో మఱుజన్మయందైన దానిని కొనసాగించి పూర్తిచేయవలయును. అమూల్యమగు ఈ మానవజన్మను రోగనిదానములందు వ్యర్థము చేయరాదు. పరమార్థ సామగ్రిని త్వరత్వరగా సంపాదించవలెను. లేనిచో తదుపరి పశ్చాత్తాపము పొందవలసి యుండును.

ప్ర:- అట్లు యోగుల వంశమందు జన్మించి పాపము చేసినచో?

ఉ:- పూర్వము తాను ఆచరించిన యోగమును పూర్ణపరచి కలుగబోవుకీడు తప్పి పాపించును.

ప్ర:- పుట్టగానే అతడి యోగవంస్కారం మొట్ట కలుగును?

ఉ:- పూర్వజన్మయందలి యోగవిషయకనైపుణ్యముతో పాటుగా వంశయోగము కలుగును. అందుచే ఎన్నో యోగవంస్కారం మేర్పడును.

అ॥ యోగముయొక్క మహిమను వర్ణించుచున్నారు—

44.పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే. 44

పదా:- సః = అతడు (యోగభ్రష్టుడు), అవశః అపి = యోగాభ్యాసమువలన తానుగా (మొదట) నిశ్చయించుకొన్నను, తేన = ఆ, పూర్వాభ్యాసేన ఏవ = పూర్వజన్మమునందలి అభ్యాసబలముచేతనే, హ్రియతే = (యోగముపైపునకు బలాత్కారముగా) ఈడ్చబడుచున్నాడుగదా!, యోగస్య = యోగముయొక్క, జిజ్ఞాసుఃఅపి = తత్త్వము తెలుసుకోవలెనని వాంఛామాత్రమునే, శబ్దబ్రహ్మ = వేదమును (వేదోక్త కర్మానుష్ఠాన ఫలమును), అతివర్తతే = అతిక్రమించుచున్నాడు (దాటిపోవుచున్నాడు).

తా:- అతడు (యోగభ్రష్టుడు) యోగాభ్యాసమునకు తానుగా (మొదట) నిశ్చయించుకొన్నను పూర్వజన్మమునందలి అభ్యాసబలముచేతనే యోగముపైపునకే ఈడ్చబడుచున్నాడు. యోగము తెలుసుకోవలెనని వాంఛామాత్రముచేతనే (యోగాభ్యాసముచేయు నిశ్చయంతమాత్రముచేతనే) వేదములందు చెప్పబడిన కర్మానుష్ఠాన ఫలమును మనుజుడు దాటిపోవుచున్నాడు.

వ్యాఖ్య:- పూర్వజన్మమందుచేసిన యోగసాధనయొక్క ఫలితమెట్టిదో చూపుచున్నారు. ఈ జన్మయందు యోగమునుగూర్చి తానుగా ఏమియు ఆలోచనజేయకపోయినప్పటికిని, మనుజుడు పూర్వసంస్కార ప్రాబల్యముచేతనే యోగముపైపునకే ఈడ్చబడుచున్నాడు. సంస్కారముయొక్క ప్రాబల్యమెట్టిదో చూడుడు! కావున ఏపాపో చేసిన పుణ్యము తీవ్రతకు ఏ ప్రకారముగ అక్కరకు వచ్చునో భగవాను డిచటి యీపద్యమున చూపించినాడు. చేసిన పుణ్యమునాని, పాపమునాని తమ తమ కర్తవ్యములను నెరవేర్చుకొనియేతీరును. పుణ్యము పుణ్యఫలమిచ్చినే కలిగించును. పాపము పాపఫలమిచ్చినే కలిగించును. కనుకనే పుణ్యము పుణ్యఫలమిచ్చునే వరకై, భగవత్ప్రాప్తి, యోగాభ్యాసకుశలత, పరమార్థవిచారణ కొందఱికి పుట్టుకతోనే వచ్చి కలుగుటను నిరూపించుచున్నారు. పూర్వపుణ్యము, యోగాభ్యాసము ప్రబలముగ గలవాడు

ఒకవేళ మధ్యకనుండదలంచినను అవి తండ్రియొక్క పూర్వసంస్కారముచేత బలాత్కారముగ నాతనిచే పుణ్యమే చేయించును. యోగాభ్యాసములోనికే అతనిని దింపును. కాబట్టి శ్రేయఃకాముడగు జీవుడు తన మనస్సును పుణ్యవంతముగను, పరమార్థ సంస్కారయుతముగను, యోగాభ్యాస కుశలముగను ఈ జన్మయందే ఒనర్చుకొనవలయును.

ఇక ఈ శ్లోకముయొక్క రెండవపాదమున భగవానుడు యోగముయొక్క మహిమ యెట్టిదో నిరూపించిరి. యోగమును (జీవబ్రహ్మైక్యమును) తెలిసికొనవలెనని జిజ్ఞాస మనుజుడు కుదుర్చుకొనినంతమాత్రమువలనే అతడు శబ్దబ్రహ్మమును - అనగా వేదోక్త కర్మానుష్ఠానఫలమును, లేక శాస్త్రజన్యజ్ఞానము (పరోక్షజ్ఞానము) యొక్క ఫలమును దాటిపోవుచున్నాడని చెప్పబడినది. దీనినిబట్టి అత్యభ్యాసపూర్వకముగ యోగమున కెట్టి మహిమ గలిగియున్నదో వ్యక్తమగుచున్నది. యోగమును తెలిసికొనవలెనని తలంపుచేతనే మనుజుడు శబ్దబ్రహ్మమును దాటిపోవునపుడు, ఇక యోగము సాధించినవాని నెంతవలితము కలుగునో వేఱుగ చెప్పనక్కఱలేదు.

ప్ర:- యోగభ్రష్ట ఏ జన్మయందు మరల యోగముపైపునకే ఏ ఆకర్షణచేతను?

ఉ:- పూర్వజన్మసంస్కారమును యోగాభ్యాసంచేసిన మాత్రకారముగ వశమని బలాత్కారముగ యోగముపైపునకే ఈడ్చుచున్నది.

ప్ర:- యోగముయొక్క మహిమ యెట్టిది?

ఉ:- దానినిగూర్చిన జిజ్ఞాసామాత్రముచే మనుజుడు శబ్దబ్రహ్మమును (వేదోక్త కర్మానుష్ఠాన ఫలమును) దాటిపోవుచున్నాడు.

అ॥ యోగభ్రష్ట యెట్టి పర్యవసానమును బడయునో వచించుచున్నారు—

45.ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః
అనేకజన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్. 45

పదా:- ప్రయత్నాత్ = ఎట్టిదంతో, యతమానః = యత్నించుచున్న, యోగీ = యోగభ్రష్టుడో, సంశుద్ధకిల్బిషః = పాపములుండి పరిపూర్ణుడైన (దోషరహితుడై), అనేకజన్మ సంసిద్ధః = అనేక జన్మలందు చేయబడిన అభ్యాసవిశేషముచే దొరకబడిన యోగసిద్ధి గలవాడై, తతః = ఆ పిమ్మట, పరాం = పరోక్షజ్ఞానమైన, గతిమ్ = గతిని (మోక్షమును), యాతి = పొందుచున్నాడు.

తా:- ఎట్టిదంతో ప్రయత్నించుచుట్టి యోగ పాపరహితుడై, అనేకజన్మలందు చేయబడిన అభ్యాసముచే యోగసిద్ధిపొందినవాడై, ఆ పిమ్మట పరోక్షజ్ఞానమును (మోక్ష) గతిని బడయుచున్నాడు.

వ్యాఖ్యా:- యోగి యేప్రకారముగ పరోక్షవస్తువగు మోక్షవదవిని బడయగల్గునో యిట్లు వివరింపబడినది. మోక్షప్రాప్తి కీయెడ మూడు విషయములు ప్రస్తావింపబడినవి. (1) పట్టుదలతో గూడిన ప్రయత్నము (2) అనేక జన్మలందు చేయబడిన అభ్యాసము (3) పాపరాహిత్యము - మోక్షసాధనము పదిరోహించుట కీమూడున్ను అత్యావశ్యకములు.

ఏ కార్యమందైనను పట్టుదల, దృఢప్రతిజ్ఞ, అత్యవసరములు. ప్రాపంచిక కార్యము లందే అవి అవసరమైనపు డిక ఆధ్యాత్మికకార్యములందు వేఱుగ చెప్పవలెనా? 'వాయు మాత్మాబలహీనేన లభ్యా' - 'ఈ ఆత్మ దుర్బలునిచేత పొందబడదు; పోమరుల కిది అలవికాదు' అని ఉపనిషత్తులు హెచ్చరించుచున్నవి. కావున ప్రయత్నమవసరము. అదియు పట్టుదలతో, అధ్యవసాయముతో గూడిన ప్రయత్నమై యుండవలెను. లేకున్న మాయ ఒక్క తీపులో అతనిని పడగొట్టివేయగలదు. 'కశ్చిద్ధీరం ప్రత్యగాత్మాన మైక్షత్' - అని ఉపనిషత్తులు వచించినట్లు ధైర్యము, పట్టుదలయున్నవాడే ఆత్మను పొందగలడు.

అట్టి దృఢప్రయత్న మీజన్మయందు యోగికి గలుగుచున్నదనిన, పూర్వమెన్నియో జన్మలందు చేయుచువచ్చిన అభ్యాసఫలితమే అది. మానవజన్మ లభించుటయు, మోక్షేచ్ఛకలుగుటయు, పరమార్థపంస్కారము జనించుటయు బహుజన్మార్జిత సుకృత ఫలితమని శాస్త్రములు వక్కాణించుచున్నవి. కావున ఈ జన్మలో ఒకనికి యోగమందు దృఢతరాభ్యాసము కలిగినచో అది ఎన్ని జన్మలందో క్రమముగ పరిపక్వమైనట్టి స్థితియే యగును. అయితే ఈ వాక్యమునే మోక్షమువకు ఎన్నియోజన్మలవసరమని భావింప రాదు. అట్లు భావించి దిగులుపొందరాదు. తీవ్రప్రయత్నమునే ఈ జన్మయందే - కాదు, కాదు - ఈ క్షణమందే మోక్షసిద్ధిని బడయవచ్చును. అనేక జన్మలకొఱకు వేచియుండవలసిన పనిలేదు. ఇదివఱలో నెక్కడ జన్మలందలి ప్రయత్నములేవనే ఇపుడీ యుంతఃకరణశుద్ధి, దైవకృప కలిగినవని తలంచినచాలును.

ఇక మూడవది పాపరాహిత్యము. చిత్తమందు పాపవాసనయున్నంతవరకును ఆత్మ సాక్షాత్కరింపదు. కావున ఆత్మానుభూతి సిద్ధించవలెనని, పాపము చెప్పగ కడిగివేయ బడవలెను. జప, ధ్యానాదులుచేతను, భక్తిచేతను, నిష్కామకర్మచేతను పాపదోషములు తొలగించుకొందు ప్రయత్నము శుద్ధమగును. అత్యంత నిర్మలపరోపరమువలె నది వెలుగొందు మండును. అట్లొకప్పుడు ప్రయత్నసైథిల్యమువలన కలుగు భగవానుని 'పంకుర్వకిల్బిషం' పాపము పూర్తిగ కడిగివేయుటకిని మాత్రమే మోక్షసిద్ధిని బడయగలదని పలికెను. దుష్కృతి తుడిచివేయబడిన వీపురు యొక్కపరమాత్మ సంబంధము కడిగివేయబడిన జాతియొక్కపరమో, ప్రాదేశికపాపవాసనయును కడిగివేయబడిన వైశ్య ధ్యానము, అత్మవిచారణ, నిష్కామకర్మ మున్నగునవి అత్యవసరములై యున్నవి. వాని మూలముచే యోగి నిర్మలాత్మానుభవ పరిపూర్ణుడగును.

'పరాంగతిమ్' అని చెప్పబడిన మోక్షపదవి ప్రపంచములోగల అన్ని పదవుల కంటెను సర్వశ్రేష్ఠమైనదని స్పష్టపఱుచుచున్నది. వీడుపనివి, తక్కిన పదవులన్నియు పునరావృత్తిని కలుగజేయును. మోక్షపదవి (వైష్ణవి) యొక్కటియే పునరావృత్తి రహితమైనది. అట్టి సర్వశ్రేష్ఠపదవిని పొందుటకు మార్గమును సర్వేశ్వరు డిపుడు పొందువఱించెను (పాపరాహిత్యాదిపాదములు). అద్దానినందుకొని బ్రహ్మానుభూతిని బడసి జీవులు ధన్యులయ్యెదరుగాక!

ప్ర:- ప్రపంచములో అన్నిటికంటెను ఉత్తమగతి యేది?

ఉ:- ఆత్మసాక్షాత్కారము [(బ్రహ్మానుభూతి) మోక్షము]

ప్ర:- అది యీపుడు పొందు విధమును?

ఉ:- (1) పట్టుదలతో గూడిన ప్రయత్నముచేతను (2) అనాదికాలిక ధ్యానాభ్యాసములచేతను (3) పాపరాహిత్యముచేతను లభించుచుండును.

అ॥ యోగియొక్క గొప్పతనమును వర్ణించుచున్నారు—

46. తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున. 46

పదవిభాగ:- అర్జున = ఓ అర్జునా!, యోగీ = యోగి, తపస్విభ్య = (కృచ్ఛ్రచాంద్రాయణాది) తపస్సులొనర్చువారికంటె, అధికః = శ్రేష్ఠుడు, జ్ఞానిభ్య అపి = శాస్త్రజ్ఞానముగలవారికంటెను గూడ, అధికః = శ్రేష్ఠుడని, మతః = తలంపబడుచున్నాడు, యోగీ = యోగి, కర్మిభ్యశ్చ = (అగ్నిహోత్రాది) కర్మలు చేయువారికంటెనుగూడ, అధికః = శ్రేష్ఠుడు, తస్మాత్ = అందువలన, యోగీ = యోగివి, భవ = కమ్ము.

తా:- ఓ అర్జునా! యోగియగువాడు (కృచ్ఛ్రచాంద్రాయణాది) తపస్సులు చేయువారికంటెను, శాస్త్రజ్ఞానముగలవారికంటెను, (అగ్నిహోత్రాది) కర్మలుచేయువారికంటెనుగూడ శ్రేష్ఠుడని తలంపబడుచున్నాడు. కాబట్టి నీవు యోగివి కమ్ము.

వ్యాఖ్యా:- ధ్యానయోగియొక్క అధికత్వత ఇపుడు నిరూపించబడుచున్నది. అతడు (1) తపస్సులంకంటె (2) శాస్త్రజ్ఞ (పరోక్ష) జ్ఞానులంకంటె (3) కర్మనిష్ఠులంకంటె గొప్పవాడని వచింపబడినది. తపస్సులనగా ఇపుడు కృచ్ఛ్రచాంద్రాయణాదులను వ్రతపు వారినియు, జ్ఞానులనగా శాస్త్రజ్ఞానము మాత్రము కలవారినియు, కర్మనిష్ఠులనగా అగ్నిహోత్రాది (యజ్ఞయాగాది) కర్మలం దొనర్చు వారినియు అర్థము. 'జ్ఞానాద్ధ్యానం విశిష్యతే - అని ముమ్మొదట ఈ యర్థమునే భగవానుడు వెల్లడించుచుండగా శాస్త్రజ్ఞ పరోక్షజ్ఞానముకంటె ఆత్మధ్యానము శ్రేష్ఠమని తానము. ఏది మీపు

పరమాత్మవిషయమునకు సమీపమునతీసుకొనిపోవును, లేక దేవిద్వారా తీసుకొనిపోవును అత్యంతము (దైవము నకు) అతిసన్నిహితుడై వర్తించును, అదియే తక్కిన యన్నిటికంటెను శ్రేష్ఠమైనదగును. ఈ మాత్రముద్వారా ప్రపంచములోగల సమస్తపదార్థములయొక్క అంతస్తును, మ్యావాదిత్యతత్వము మనము గుర్తించుకొనవచ్చును.

'యోగీవ' - (యోగివత్కమ్ము) అని భగవానుడు అర్జునుని శాసించిరి. యోగము యొక్క శ్రేష్ఠత్వమును ముందుగా చెప్పుటే తదుపరి అట్లానతిచ్చుట ఇచట గమనింప దగినది. కనుకనే 'తస్మాత్' (అందువలన) - అనువదమును ప్రయోగించుట జరిగినది. దేవైనను సహేతుకముగ చెప్పినపుడే యెదుటివారికి విశ్వాసము కలుగును. కావున శ్రీకృష్ణుడిమ్ము అట్లే చేసిరి. ధ్యానముయొక్క పద్ధతిని, విలువను చాల దూరము చెప్పి చెప్పి తుట్టతుదకు 'ఈ కారణములచే నీవు యోగివి కమ్ము' అని కరుణతో పలికిరి. కావున భగవానుడానతిచ్చిన విధమున ప్రతివారును యోగికావలెనే కాని భోగికారాదు. 'యోగీవ' అని సర్వులకును బోధించవలెనేకాని 'భోగీవ' అని చెప్పరాదు. యోగము రోగమును నిర్మూలించును. అహం భవరోగమును రూపుమాపును. భగవద్దైక్యమును ప్రసాదించునట్టి యోగమే సర్వపాపాపకరణములయొక్క విముక్తికి సర్వోత్తమ ఉపాయము. యోగివికమ్మని భగవాను డర్జునుని కొక్కనికే బోధించినను, సర్వులకును బోధించినట్లే తలంచవలెను. యోగులమగా అలాంటములు, కాషాయాంబరములు ధరించి పాండిత్యమును ప్రకటించినవారని అర్థముకాదు. మనస్సును విషయాదులనుండి మరలించి, అంతర్ముఖమొనర్చి ఆత్మయందు స్థాపించువాడే యోగి. భగవద్ధ్యానము చేయు వాడే యోగి. యోగి అయినవుడే భవబంధవిమోచనము గల్గును. అహం ధ్యానము ద్వారా వ్యవ్యేరూపసాక్షాత్కారము కలుగు నపుడు జీవుడు ముక్తినొందును. కావున అట్టి మహోన్నత యోగపదము పరిష్కించి సర్వులును తరించవలయును.

ప్రశ్న:- యోగి యెట్టివారు?

ఉత్తరం:- అతడు (1) తమ్యోగంకంటెను (2) శాస్త్రజ్ఞానంకంటెను (3) కర్మనిష్ఠకంటెను గొప్పవాడు.

ప్రశ్న:- కావున భగవాను డర్జునుని కేమని చెప్పెను?

ఉత్తరం:- 'నీవు యోగివికమ్ము' అని బోధించెను.

అ॥ యోగులో నెవరు శ్రేష్ఠుడో వచించుచున్నారు—

47. యోగినామపి సర్వేషాం మద్గతేనాన్తరాత్మనా
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః. 47

టీక:- సర్వేషాం యోగినాము అని = యోగులందఱిలోను, యః = ఎవడు, మద్గతేన = నా యందు నిలువబడిన, అంతరాత్మనా = మనస్సుతో, శ్రద్ధావాన్ = శ్రద్ధగలవాడై, మాం = నన్ను, భజతే = పేరించుచున్నాడో (ధ్యానించుచున్నాడో), సః = అతడు, యుక్తతమః = మిక్కిలి శ్రేష్ఠుడని, మే మతః = నాయభిప్రాయము.

తా:- యోగులందఱిలోను ఎవడు నాయందు మనస్సును నిలిపి శ్రద్ధతో నన్ను ధ్యానించుచున్నాడో అట్టివాడు సర్వశ్రేష్ఠుడని నా అభిప్రాయము.

వ్యాఖ్య:- ప్రపంచమున అందఱికంటెను యోగులు ఉత్తములని క్రిందటి శ్లోకమున చెప్పబడినది. ఆ యోగులలో నెవరు సర్వశ్రేష్ఠులో ఇచట తెలియుచున్నారు. అత్యంత శ్రద్ధగలిగి అంతరాత్మయందే మనస్సును నిలిపి అట్టి పరమాత్మనే ధ్యానించువాడు యోగులలో సర్వోత్తముడని శ్రీకృష్ణమూర్తి అవతరించిరి. శ్రీకృష్ణుడు చరాచర ప్రాణి కోట్ల హృదయాంతరాళములందు వెలుగొందు పరమాత్మయే కనుక, 'నా యందు మనస్సును నిలుపుము' అను వాక్యములయొక్క అర్థము హృదయపద్మమున అంతరాత్మయందు చిత్తమును నింగ్ల మొనర్చుమనియే యగును. కేవల శ్రీకృష్ణమూర్తి యొక్క సగుణరూపమునైనను భక్తులు ధ్యానించవచ్చును. ఎట్లున్నను, మనస్సునందలి వాసనాద్వేషములతొలగి, ధ్యేయమన్నను పరమాత్మయందు లయించి జీవుడు అత్మ మాత్రుడై శోభించుటయే ముఖ్యము. అదియే యోగము. అట్టిది ఆచరించువాడే సర్వశ్రేష్ఠుడగు యోగి. 'యోగులందఱిలోను' అని చెప్పనందువలన కర్మయోగమునుగాని, ద్రవ్యయోగమునుగాని, జ్ఞానయోగమునుగాని - దేనినిమనసరించువారైనను వారిమార్గమునందు భక్తిని తోడించినపుడే చక్కనివిలితముల సీయగలవు. శంఖారవమే యిటుల తెలుపబడినది. ఏ విత్తనమైనను నీటితో తడిసినపుడేకదా మొలకెత్తును. అట్లే భక్తియను జలముతో గూడినపుడే ఏ మార్గమైనను శ్రేష్ఠగతి పలింపగలదు. విశ్వమాయాపాశవిముక్తకార్యమున పాలకునకు భగవదనుగ్రహమునకేదే విలయము దుష్కరము. కనుకనే మహాపథము శ్రేష్ఠమని ఏ మార్గము మనమనుసరించినను భక్తినిమాత్రము ఆశ్రయించియే తీరుదురు. గీతయందు దాదాపు ప్రతి అధ్యాయమందును ఎక్కడనో ఒకచోట శంఖభక్తినిగూర్చి భగవానుడు వాక్కు చెప్పుచునేయుందురు.

'శ్రద్ధావాన్' — అని చెప్పుటవలన పాలకుడు అత్యంతశ్రద్ధగలిగి భగవంతుని సేవించ వలెనని సూచనచేయబడినది. ఈ శ్రద్ధనుగూర్చి గీతాచార్యులు తన ప్రపంచమున అనేక చోట్ల వాక్కు చెప్పుట గమనించదగినది. అశ్రద్ధతో చేసినకార్యము చేయనిదానితో సమానమే అయినను ఒకచోట ముప్పుందు చెప్పుదురు (17-28). శమదమాదిసాధనలలో శ్రద్ధ అనునదికూడ ఒకటి చేర్చబడియున్నది. కాబట్టి పాలకుడు అతిశ్రద్ధాళువై భగవంతుని ధ్యానించవలెను. 'మద్గతేన' అనుటవలన మనస్సును అన్యత్రపోనీయక ఆత్మయందే నెలకొల్పవలెనని సూచించబడినది. అట్లు శ్రద్ధతో దైవమును ధ్యానించువాడు మహాశ్రేష్ఠుడు (యుక్తతముడు) అని చెప్పుటవలనను (ఇచట 'తమ' ప్రత్యయము చేర్చబడుట గమనింప

దినది), 'ఇది వాఙ్మిశ్రితప్రాయము' అని భగవానుడు తెలుపుటచేతను, ఉత్తర గీతలో ఆత్మ ధ్యానము చెప్పి మహత్తులందో తేలుచెప్పినచున్నారి. ప్రాపంచిక జనులు దృష్టితో గొప్పవాడు అనిపించుకొనుటమాత్రమున చాలదు. భగవంతుని దృష్టి యందు 'ఏదు గొప్పవాడు' (యుక్తతముడు) అనిపించుకొనవలెను. అట్టి స్థితియో, (ఉక్తతోగూడిన పరమాత్మధ్యానమువలననే చేకూరగలదని యిటను స్పష్టముచేయుచుండిరి. కావున అద్దానిని ముముక్షువు తప్పక ఆశ్రయించి భగవత్ప్రాప్తమునుపొందుటకై ప్రయత్నించవలయును.

ప్ర:- మానవులలోను భగవంతునిదృష్టిలో ఎవరు సర్వశ్రేష్ఠులు?

ఉ:- (1) మిగుల శ్రద్ధతోగూడినవాడు (2) ఆత్మనుగు అత్మయందు, శ్రీ కృష్ణుని యందు మనస్సును పెంచగ్ల మొనర్చువాడు (3) అట్టి పరమాత్మనే నిరంతరము ధ్యానించువాడు సర్వోత్తమయోగియనుము.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే ఆత్మసంయమయోగోనామ

షష్ఠోధ్యాయ:

ఇది ఉపనిషత్సారహస్యము, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును,

శ్రీకృష్ణార్జున సంవాదమున శ్రీ భగవద్గీతయందు ఆత్మసంయమయోగమను

ఆఱవ అధ్యాయము

ఓమ్ తత్ సత్



ఆరవ అధ్యాయం

ఏడవ అధ్యాయము

విజ్ఞానయోగం

విజ్ఞానయోగము

ఈ అధ్యాయము యొక్క పేరు:-

'విజ్ఞానయోగము' విజ్ఞానమునూ విశేషజ్ఞానము. శ్రీ అనుభవపూర్వకమైన జ్ఞానము. శ్రీ క్షేత్రజ్ఞ (ఆత్మ) స్వరూపము. జ్ఞానమాత్రముతో సంతృప్తిపొందక, విజ్ఞానమును గూడ సముపార్జించవలెనని భగవానుని చూళ్ళ. అనుభవైక జ్ఞానముతోనే క్షేత్రక్షేత్రజ్ఞయోగము విజ్ఞానముయొక్క పరిపక్వమున్ను ముముక్షువు పొందియుండ వలెను. అట్టి విజ్ఞానముగూర్చి అనగా స్వానుభవయుక్తముగు పరమార్థజ్ఞానముగూర్చి విశేషముగ తెలుపబడిన అధ్యాయముగుటచే దీనికి విజ్ఞానయోగమని పేరువచ్చినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు:-

(1) విజ్ఞానసహితముగు జ్ఞానముయొక్క ప్రస్తావన
(1వ శ్లో నుండి 3వ శ్లోవఱకు)

(2) పరాపర ప్రకృతులయొక్క వర్ణనము (4వ శ్లో నుండి 7వ శ్లో వఱకు)

(3) సమస్తపదార్థములందును పరమాత్మయొక్క అస్తిత్వమును ప్రతిపాదించుట.
(8వ శ్లో నుండి 12వ శ్లో వఱకు)

(4) అసురభావయుక్తులయొక్క గర్హణము, దైవీసంపదయుక్తులయొక్క ప్రశంస, చతుర్విధ భక్తుల వివరము. (13వ శ్లో నుండి 19వ శ్లో వఱకు)

(5) ఇతర దేవతలనుగూర్చిన ఉపాసనావిషయము.
(20వ శ్లో నుండి 23వ శ్లో వఱకు)

దినది), 'ఇది వాఙ్మిశ్రితప్రాయము' అని భగవానుడు తెలుపుటచేతను, ఉత్తర గీతలో ఆత్మ ధ్యానము చెప్పి మహత్తులందో తేలుచెప్పినచున్నారి. ప్రాపంచిక జనులు దృష్టితో గొప్పవాడు అనిపించుకొనుటమాత్రమున చాలదు. భగవంతుని దృష్టి యందు 'ఏదు గొప్పవాడు' (యుక్తతముడు) అనిపించుకొనవలెను. అట్టి స్థితియో, (ఉక్తతోగూడిన పరమాత్మధ్యానమువలననే చేకూరగలదని యిటను స్పష్టముచేయుచుండిరి. కావున అద్దానిని ముముక్షువు తప్పక ఆశ్రయించి భగవత్ప్రాప్తమునుపొందుటకై ప్రయత్నించవలయును.

ప్ర:- మానవులలోను భగవంతునిదృష్టిలో ఎవరు సర్వశ్రేష్ఠులు?

ఉ:- (1) మిగుల శ్రద్ధతోగూడినవాడు (2) ఆత్మనుగు అత్మయందు, శ్రీ కృష్ణుని యందు మనస్సును పెంచగ్ల మొనర్చువాడు (3) అట్టి పరమాత్మనే నిరంతరము ధ్యానించువాడు సర్వోత్తమయోగియనుము.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే ఆత్మసంయమయోగోనామ

షష్ఠోధ్యాయ:

ఇది ఉపనిషత్సారహస్యము, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును,

శ్రీకృష్ణార్జున సంవాదమున శ్రీ భగవద్గీతయందు ఆత్మసంయమయోగమను

ఆఱవ అధ్యాయము

ఓమ్ తత్ సత్



ఆరవ అధ్యాయం

ఏడవ అధ్యాయము

విజ్ఞానయోగం

విజ్ఞానయోగము

ఈ అధ్యాయము యొక్క పేరు:-

'విజ్ఞానయోగము' విజ్ఞానమునూ విశేషజ్ఞానము. శ్రీ అనుభవపూర్వకమైన జ్ఞానము. శ్రీ క్షేత్రజ్ఞ (ఆత్మ) స్వరూపము. జ్ఞానమాత్రముతో సంతృప్తిపొందక, విజ్ఞానమును గూడ సముపార్జించవలెనని భగవానుని చూళ్ళ. అనుభవైక జ్ఞానముతోనే క్షేత్రక్షేత్రజ్ఞయోగము విజ్ఞానముయొక్క పరిపక్వమున్ను ముముక్షువు పొందియుండ వలెను. అట్టి విజ్ఞానముగూర్చి అనగా స్వానుభవయుక్తముగు పరమార్థజ్ఞానముగూర్చి విశేషముగ తెలుపబడిన అధ్యాయముగుటచే దీనికి విజ్ఞానయోగమని పేరువచ్చినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు:-

(1) విజ్ఞానసహితముగు జ్ఞానముయొక్క ప్రస్తావన
(1వ శ్లో నుండి 3వ శ్లోవఱకు)

(2) పరాపర ప్రకృతులయొక్క వర్ణనము (4వ శ్లో నుండి 7వ శ్లో వఱకు)

(3) సమస్తపదార్థములందును పరమాత్మయొక్క అస్తిత్వమును ప్రతిపాదించుట.
(8వ శ్లో నుండి 12వ శ్లో వఱకు)

(4) అసురభావయుక్తులయొక్క గర్హణము, దైవీసంపదయుక్తులయొక్క ప్రశంస, చతుర్విధ భక్తుల వివరము. (13వ శ్లో నుండి 19వ శ్లో వఱకు)

(5) ఇతర దేవతలనుగూర్చిన ఉపాసనావిషయము.
(20వ శ్లో నుండి 23వ శ్లో వఱకు)

విజ్ఞాన యోగము



మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః. (7-3)

అనేకవేలమంది మనుషులలో ఏ ఒకానొక మోక్షసిద్ధికై యత్నించును వారిలో అట్లు యత్నించువారైన అనేకమందిలో ఏ ఒకానొకయాత్రమే నన్ను సత్యముగ తెలిసికొనగలుగుచున్నారు.

(6) భగవానుని ప్రళయమును ఎఱుంగనివారి పెద్దతనము, ఎఱుంగనివారి మరణము.
(24వ శ్లో॥ నుండి 28వ శ్లో॥ వఱకు)

పూర్వాధ్యాయములతో ఈ అధ్యాయమునకల గల సంబంధము:-

క్రిందటి అధ్యాయములయొక్క చివర, యోగులందఱిలోను మహాత్ముండు ఎంగ్నైన చిత్తముగల శ్రద్ధతోకూడినవాడు పెర్కొనబడెను శ్రీకృష్ణమూర్తి అతడెవ్వడు, వాని మహాత్మ్యమెట్టిది, వ్యక్తమైన వ్యవహారములందు దగ్గఱ తెలిసికొనుటకై మార్గమేమి అట్టి ధ్యానము, ఏకాగ్రచింతనము పొందవలెనందు. కాబట్టి భగవత్స్వరూపమును, దాని మహిమను, దాని యునికిని బట్టి తెలియజేయుటనిమిత్తము ఈ అధ్యాయము ప్రారంభింపబడుచున్నది—

శ్రీ భగవానువాచ :-

1. మయ్యాసక్తమనాః పార్థ యోగం యుఞ్జన్మదాశ్రయః
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు. 1

శ్రీ భగవానువాచ :- శ్రీ భగవంతుడు చెప్పెను.

పదా:- పార్థ = ఓ అర్జునా! మయి = నా యందు, ఆసక్తమనాః = ఆసక్తిగలమనస్సుగల వాడవును, మదాశ్రయః = నన్నే ఆశ్రయముగ గలవాడవును (అయి), యోగమ్ = యోగమును, యుఞ్జన్ = ఆచరించుచు (అభ్యసించుచు), మామ్ = నన్ను, అసంశయమ్= సంశయములులేని, సమగ్రమ్ = సంపూర్ణముగ, యథా = ఏ ప్రకారముగ, జ్ఞాస్యసి = తెలిసికొనగలవో, తత్ = దానిని (ఆ విధమును), శృణు = వినుము.

భా:- శ్రీ భగవంతుడుచెప్పెను — ఓ అర్జునా! నాయం దాసక్తిగల మనస్సు గలిగి, నన్నే ఆశ్రయించి యోగము నాచరించుచు నిస్సందేహముగ సంపూర్ణముగ నన్నెట్లు తెలిసికొనగలవో దానిని (ఆ విధమును) చెప్పెదను వినుము.

వ్యాఖ్య:- భగవంతునిగూర్చి తెలిసికొనినవారు మనలో చాల అరుదుగ నుందురు. అందును ఏ విధమైన సందేహములేక సంపూర్ణముగ తెలిసికొనువారింకను అరుదు. ఆ ప్రకారముగ భగవంతుని తెలిసికొనవలెనన్న, మొట్టమొదట మూడు అర్హతలుండ వలెను. అవియేవియనిన—

(1) భగవంతునియందే మనస్సు అనన్యమైయుండవలెను. (2) భగవంతుడే ఆశ్రయించవలెను. (3) భగవత్ప్రాప్తికై ధ్యానాదియోగముం నభ్యసించవలెను.

మనస్సు ఒక చూర్ణమైయుండుటచే, దానిని భగ్నముచేసినచో తప్ప అనన్యమైనదిగ చేయుటకో భగ్న విద్యాశిక్షలు గోచరించును. అంతమ్మాత్రముగ శ్రీకృష్ణుడో అర్జునునెట్లు (భగవంతుడు)

గోచరించును. దేనియందు చిత్తము శీఘ్రముగ ఆసక్తిగలిగియుండునో దానినిగూర్చియే అది విరుద్ధము చింతించునుండును. అట్లగుట మనస్సు శబ్దాదివిషయములందే ఆసక్తి గొనుచుండినచో వానినిగూర్చియే చింతించును పరమాత్మ నెఱుంగజాలకుందుము. విజ్ఞానులారు తమమనస్సును భగవదున్ముఖముచేసి భగవత్తత్త్వము మనుభూత మొన రించుకొని పరమానంద మనుభవించుదురు. కావున జ్ఞానంబనగ శాశ్వతపరమాత్మనే ఆశ్రయించుటయనియు వ్యర్థ ప్రపంచక పదార్థములనుగాదు. శ్రుతికిదృశ్యపదార్థములను వమ్ముకొని వాని వాశ్రయించినచో తీవ్రదుఃఖాది మహాప్రమాదములు వెదుకొనివచ్చి చుట్టుకొనవచ్చును. కావున 'మయ్యాసక్తమనాః' 'మదాశ్రయః' అనువదములు ద్వారా భగవదాశ్రయమే యిటుల ప్రోత్సహించబడినది.

'వాసుదేవస్సర్వమితి' మనస్సులోని, వచస్సు ఆశ్రయించి (ధ్యాన) యోగము సభ్యముగ మనము వస్తువును తెలిసికొనగలంగనే జ్ఞానయోగమునకు భక్తియోగము, ధ్యానయోగము పరిపుష్టాంశములుగ నుండగలవని తెలియుచున్నది.

మఱియు, 'మాకు భగవత్తత్త్వము తెలియులేదే' అని కొందఱనుకొనుచుందురు. దానికి సమాధాన మీశ్లోకమున చెప్పబడినది. దైవమునుండే ఆసక్తిగొనిన చిత్తము గలిగియుండుట, దైవమునే ఆశ్రయించుట, ధ్యానాదియోగముల సభ్యపఱచుట అను యోగ్యతలుంటచేతి దైవవిజ్ఞానము, దైవానుభూతి గలుగగలదని యిటు మాచింపబడినది.

ప్రశ్న:- భగవంతుని సంపూర్ణముగ, నిస్సంశయముగ తెలిసికొనుటెవరిని కావలసిన యోగ్యతలవ్వి?

ఉ:- (1) భగవంతునియందే మనస్సు ఆసక్తిగొనియుండుట (2) భగవంతుని ఆశ్రయించుట (3) (ధ్యాన) యోగాభ్యాసమును పాటించుట.

2.జ్ఞానం తేఽహం సవిజ్ఞానమిదం వక్ష్యామ్యశేషతః
యద్జ్ఞాత్వా నేహ భూయోఽన్యజ్ఞాతవ్య మవశిష్యతే. 2

పదార్థ:- యత్ = దేని, జ్ఞాత్వా = తెలిసికొని నిమ్ములు, ఇహ = ఈ ప్రపంచము, భూయః = మరల, జ్ఞాతవ్యమ్ = తెలిసికొనబడునది, అన్యత్ = మఱియొకటి, న అవశిష్యతే = మిగిలియుండదో, ఇదమ్ = అట్టి యీ, సవిజ్ఞానమ్ = అనుభవసహితమైన, జ్ఞానమ్ = జ్ఞానము, అశేషతః = సంపూర్ణగా, తే = నీకు, వక్ష్యామి = చెప్పెదను.

భా:- దేని తెలిసికొనినచో మరల యీ ప్రపంచమున తెలిసికొనదగినది మఱియొకటి మిగిలియుండదో అట్టి అనుభవసహితమగు జ్ఞానమును సంపూర్ణముగ నీకు చెప్పెదను.

వ్యాఖ్య:- పట్టుపట్టి భగవంతుని తెలిసికొనుటకు ఆ వ్యాకులంలోనే ఉల్లాసము తెలియ జేయుచున్నది. చిక్కుడగు అర్జునునకు భగవానుడు విజ్ఞానసహితముగ జ్ఞానము మనవేసెద నని బోధించుచున్నారు. ప్రపంచమున అనేక విద్యలు, కళలు కలవు. కాని వానిలోనొక్కటి తెలిసికొనినను విద్య సంపూర్ణమును కానేరదు. ఇంకను కొంత శేషించియే యుండును. కాని భగవంతుని గూర్చిన జ్ఞానమును అనుభవపూర్వకముగ పొందినచో మనస్సును తెలిసికొనినట్లే యగును. అప్పటి ఇక తెలియదగినది మిగిలియుండదు.

'యస్మిన్విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి'

అను ఉపనిషద్వాక్య మీయర్థమునే స్పష్టీకరించుచున్నది. కావున దేని తెలిసికొనినచో నీవు నిస్సందేహము తెలిసికొనవలసినదగునో, ఏది మనస్సాక్షాత్కారమొక్కి పారమైయున్నదో అట్టి ఆత్మతత్త్వమును, (భగవత్తత్త్వమును) అనుభూతమొనర్చుకొనిన చాలును. తెల్సి మొదట వీక్షింపనిన చాలును. ఆకులను, కొమ్మలు తడిమినట్లే యగును. కావున బ్రహ్మానుభూతిని పొందినచో అన్నియనుభవములను లభించినట్లేయగును. మహారాష్ట్రు జగద్గురువు ప్రదక్షిణము చేసినచ్చిరి. ఏమెల్లవారును తండ్రియగు శివునికామాత్రము ప్రదక్షిణమునేసి తద్వారా మనస్సబ్రహ్మాండమును ప్రదక్షిణముచేసిన ఫలితమును పొంది సవారైరి అట్లే ఒక్క బ్రహ్మవిద్యను లభించినచో మనస్సవిద్యలు వేరువేరుగాను. మఱియు, మనుజుని ఆయుష్కాలము చాల తక్కువ. శాస్త్రములకు, విద్యలకు అంతులేదు. కావున సారాతిసారమగు దైవము తెలుసుటయే తీపు కర్తవ్యము. అట్లుకాక జీవితమునంతను ఇతరవిద్యల సంపాదనయందుమాత్రమే గడిపి బ్రహ్మవిద్యను, భగవద్విజ్ఞానమును పొందినచో అన్న వెర్రకము కాగలదు. కనుకే శ్రీకృష్ణపరమాత్మ అర్జునుని కడతేర్చదలంచి అట్టి బ్రహ్మవిజ్ఞానము మనవేసెదనుటకు పూనుకొనిరి.

ఇటుల జ్ఞానము, విజ్ఞానము అని రెండు తెలుపబడినవి. జ్ఞానమనగా శాస్త్ర దివ్యజ్ఞానము, శబ్దబ్రహ్మము. విజ్ఞానమనగా అనుభవజ్ఞానము, పరబ్రహ్మము. పూర్ణరూప రాహిత్యము, ఆనందప్రాప్తి అనుభవజ్ఞానములనవే, అనగా భగవత్తత్త్వానుభూతియనవే కలుగగలదునాని వారా పిదపలోను. కావున గీతలో నెక్కడోట్ల జ్ఞానముతో పాటు విజ్ఞానమునుకూడ అర్థించవలసినదిగా భగవానుడు హెచ్చరించిరి. 'అశేషతః' అని చెప్పినందువలన, 'ఈ విజ్ఞానమును సంపూర్ణముగ వివరించుచున్నాను. ఇక నాపలో ఏ కొరవలేదు' అని తెలిపినట్లైనది. ఇటు జ్ఞానమునగా 13 వ అధ్యాయమందు చెప్పబడిన అమానిత్వాది గుణములనియు, విజ్ఞానమనగా క్షేయమగు పరబ్రహ్మమనియుతాను చెప్పుకొనుము.

ప్రశ్న:- తీపును తియ్యదనమును దేని తెలిసికొనవలయు?

ఉ:- జ్ఞానమును, విజ్ఞానమును (అనుభవజ్ఞానమును)

ప్ర:- అట్లాత్మ విజ్ఞానమందుక్కు మనిషి యిట్లిరి?

ఉ:- దాని తెలిసికొనువలె నమ్మనము తెలిసికొనవల్లి యనును.

ప్ర:- దేని తెలిసికొనవలె నమ్మనము తెలియబడినట్లియగును?

ఉ:- పరబ్రహ్మమును అనుభవార్థముగ తెలిసికొనవలె నమ్మనము తెలియబడినట్లియగును.

॥ అట్టి పరమాత్మనుగూర్చి తెలిసికొనువారు లోకములో చాల అరుదని పలుచుచున్నారు—

3. మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః. 3

పదా:- మనుష్యాణామ్ = మనుష్యులలో, సహస్రేషు = అనేక వేలయందు, కశ్చిత్ = ఎవడో ఒకానొకడు, సిద్ధయే = మోక్షసిద్ధికొఱకు, యతతి = ప్రయత్నముచేయుచున్నాడు, యతతామ్= అట్లు ప్రయత్నించుచున్న, సిద్ధానాం అపి = ముముక్షువులందును, కశ్చిత్ = ఎవడో ఒకానొకడు, మామ్ = నన్ను, తత్త్వతః = వాస్తవముగ, వేత్తి = తెలిసికొనుచున్నాడు.

తా:- అనేకవేలమంది మనుజులలో ఏ ఒకానొకడో మోక్షసిద్ధికై ప్రయత్నించుచున్నాడు. అట్లు ప్రయత్నించువారైన అనేకమందిలో ఏ ఒకానొకడుమాత్రమే నన్ను వాస్తవముగ తెలిసికొనగలుచున్నాడు.

వ్యాఖ్య:- ప్రపంచములో అనేకకోట్లమంది జనులున్నప్పటికిని, అందు అధ్యాత్మ మార్గమున ప్రవేశించువారు అరుదు. ప్రవేశించి మోక్షసిద్ధికై ప్రయత్నించువారు ఇంకను అరుదు. అట్లు ప్రయత్నించువారిలో కడతేరువారు, భగవదనుభూతిని పూర్ణముగ పొందువారు ఏ ఒకానొకడో మాత్రమే యుండును. పరుగుపందెములో మొదట బయలుదేరువారు అనేకులుందురు. మధ్యలో కొందరు నిలిచిపోవుదురు. కడకు ఏ ఒకరిద్దరో గమ్యమును చేరుకొందురు. చెట్టువలకు అనేక పూవులుపూయును. అందు చాలవాటికు రాలిపోయి ఏ కొన్నియో పండ్లుగ మారును. అవియు చాల రాలిపోగా కొద్దిమాత్రమే ఫలములుగ పరిణమించును. అట్లే ముముక్షువుల విషయమునను, భగవత్ప్రాప్తియందు భక్తి కుదుర్చుకొనలేనివి చాలవాటిలో మిక్కిలి ముండువలెనే, మాయా ప్రభావమున అనేకులు కొట్టుకొనిపోవుచుండ పుణ్యవశమున ఏ ఒకానొక ధీరుడో పరమాత్మనుగూర్చి యత్నించుచుండి, అనవరతయత్నమునే తత్ఫలమున పరిపూర్ణుడగుచున్నాడు (శ్రద్ధావాన్ లభతే జ్ఞానం). పూర్వపుణ్యమువలన అధ్యాత్మమార్గమున

* మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః.

కొందరు అడుగువెట్టినప్పటికిని, భగవత్సాక్షాత్కార రూపమైన మోక్షమును పొందువరకును అట్లు యత్నశీలురగువారు చాల అరుదుగానుందురు. ఈ విషయమునే గీతాచార్యుడు శ్లోకమున తెలియజేసిరి.

అధ్యాత్మమతి మాటలంతో కలుగునదికాదు. దానికి ఎంతయో మహత్తరమైన ప్రయత్నము, నిష్ఠురత, త్యాగము అవసరము. ఇంద్రియనిగ్రహము, మనస్సంయమము మున్నగునవి అవశ్యకములు. కావున సోమరులు ఆ ఆధ్యాత్మము వెప్పటికి తెలియరు. ముక్తిధామమునకుపోవు మార్గములో అనేకపరీక్షలు (Selections) ఉండును. వానిలో నెగ్గినవారే పైకిపోవుదురు. అక్కడక్కడ నిర్ణయింపబడిన విధమున పాల్గొనకమంతయు దారిలో నిలిచిపోవుదురు.

'తత్త్వతః' (యథార్థముగ) అనిచెప్పినందువలన, దేవుని తెలిసికొనుటా దనేకులుం డినను, యథార్థముగ తెలిసికొనినవారు (అవగా అనుభవించువారు) ఏ ఒకానొకడు మాత్రమే యుండుననియు భగవంతునిగూర్చి పెల్లుబ్బునట్టి జ్ఞానము గలిగియుండుటు చాలదనియు, ఆతనిని అనుభూత మొనర్చుకొనువలెనెడియు స్పష్టమగుచున్నది. మృగము మానవుడగుటకు ఎన్నిమో జన్మలు పట్టియుండినను మానవుడు మాధవుడుగ మారుటకు అంతకాలము పనిలేదు. కావున కాలయాపనచేయక త్వరితముగ యత్నశీలుడై ఆత్మజ్ఞానమును బడసి ఇమ్మహాజన్మకిది పొందవలయును.

ప్ర:- ఇందులో మోక్షసిద్ధికొఱ కెందరు ప్రయత్నించుదురు?

ఉ:- సూటిగ కోటి ఏ ఒకానొకడో ప్రయత్నించును.

ప్ర:- అట్లు ప్రయత్నించువారిలో నైజమును వాస్తవముగ తెలుసుకొనెందరు?

ఉ:- ఏ ఒకానొకడో.

॥ భగవానుడు తనయొక్క పరావరప్రకృతులను వర్ణించెదోపుము మున్ముందు అపరాప్రకృతినిగూర్చి తెలియజేయుచున్నారు—

4. భూమిరాపోనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా. 4

పదా:- భూమిః = భూమి, ఆపః = జలము, అనలః = అగ్ని, వాయుః = గాలి, ఖమ్= ఆకాశము, మనః = మనస్సు, బుద్ధిః = బుద్ధి, అహంకారః ఏవ చ = అహంకారమును, ఇతి= అని, మే భిన్నా ప్రకృతిః = నా యీ ప్రకృతి, అష్టధా = ఎనిమిది విధములుగా, భిన్నా= విభజింపబడినది.

తా:- భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము - అని యీ ప్రకారముగ ఎనిమిది విధములుగ నా యీ ప్రకృతి (మాయ) విభజింపబడినది.

వ్యాఖ్య- పరాపరప్రకృతులనుగూర్చి చెప్పదలంచి ముందు అపరాప్రకృతిని వర్ణించు చున్నారు. పంచభూతములు, మనస్సు, బుద్ధి, అహంకారము, అను ఈయెనిమిదియునేరి అపరాప్రకృతియగును. ప్రకృతి జడమైనది. పురుషుడు (ఆత్మ, బ్రహ్మము) ఒకడే చైతన్యరూపుడు. ప్రకృతి దృశ్యము. పురుషుడు దృక్కు. ప్రకృతి నశించును. పురుషుడు (ఆత్మ) శాశ్వతుడు. ఈశ్లోకమున మనస్సు, బుద్ధి, అహంకారము - అనునవి పంచ భూతములతో సమానముగ చెప్పుకొనబడినవి. అవియు పంచభూతములవలన ఒకేతరగ తిగ పరిగణింపబడినవి. పంచభూతములు జడములు. కావున మహాబుద్ధ్యాదులున్ను వాస్తవముగ జడములేయని దీనిలెట్టి స్పష్టపడుచున్నది. సామాన్యముగ జనులు మహాబుద్ధ్యాదులను చైతన్యములుగ భావింతురు. అది పొరబాటు. అవియు జడములే. రాయి, మట్టి, కాయ్యవంటివే అవియు. ఈ ప్రకారముగ మనస్సున్ను జడమేయని యెవరు తెలియుదురో అపుడు దానియొక్క బలము, శక్తి ఉడిగిపోవును. ఒక పాంచ భౌతికపదార్థమువలె అది నెట్టునరిపోవును. జడమగుమనస్సును ఎటులను చైతన్యస్వరూపు (ఆత్మ)పై అధిపత్యము చలాయించజాలదు. ఈరహస్యమును తెలియలేని అజ్ఞానులే అది ఆలంబించుచున్నది. కావున మమ్మును విగ్రహించుటకు ఈ ప్రకారమగు ప్రకృతి పురుష వ్యవహారమైన మత్యావశ్యకమై యున్నది.

ప్ర:- భగవంతునియొక్క అపరాప్రకృతి యెన్ని విధములు? అవి యేవి?

ఉ:- ఎనిమిది విధములు. అవియేవనిన - (1) భూమి (2) జలము (3) అగ్ని (4) వాయువు (5) ఆకాశము (6) మనస్సు (7) బుద్ధి (8) అహంకారము.

5. అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్
జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్. 5

పదా:- మహాబాహో = గొప్పదానపులుగల ఓ అర్జునా!, ఇయమ్ = ఈప్రకృతిని, అపరా = నిష్టమైనది, ఇతరు = వేరొకటి, అన్యామ్ = వేఱొకదియు, యుయా = దేనిచే, ధరిం ఉతే = ఈభవంబును, ధార్యతే = ధరింపబడుచున్నదో, (తామ్ = అట్టి), జీవభూతామ్ = జీవరూప మైనదియును, మే = నాయొక్క, ప్రకృతిమ్ = (పరా) ప్రకృతిని, పరామ్ = శ్రేష్ఠమైనదానినిగా, విద్ధి = ఎఱుంగుము.

భా:- గొప్పదానపులుగల ఓ అర్జునా! ఈ (అపరా) ప్రకృతి చాల అల్పమైనది. వేరొకటి వేఱొకటియు, ఈ జగత్తునంతను ధరించునదియు, జీవరూపమైనదియునగు మఱియొక ప్రకృతిని (పరాప్రకృతిని) శ్రేష్ఠమైనదానినిగా నెఱుంగుము.

వ్యాఖ్య- ఈ నివురు పరాప్రకృతినిగూర్చి వచించుచున్నారు. ఏది జీవరూపమైనదో, దేనిచే ఈ జగత్తంతయు ధరింపబడుచున్నదో, అది పరాప్రకృతి యనబడును. ఇదియు

అపరాప్రకృతివలె భగవంతుని (పురుషుని) అధీనమైయున్నది. కనుకనే వాయొక్క ప్రకృతి అని చెప్పబడినది. ఇక పరాప్రకృతి యనగా నెట్టిదో, అపరాప్రకృతి యనగా నెట్టిదో, దృష్టాంతముద్వారా తెలిసికొందము - ఒక కుండ కలదు. దానిలో నీరున్నది. ఆ నీటిలో సూర్యుడు ప్రతిబింబించెను అనుకొనుడు. ఇచ్చోట మూడు వేములు దోచును; అవియు మనస్సు; సూర్యప్రతిబింబము (చిదాభాసరూపుడగు) జీవుడు; సూర్యుడు పరమాత్మ. మూడవది, జలము, అపరాప్రకృతి. సూర్యప్రతిబింబము పరాప్రకృతి. ఆ రెండిటికంటె విలక్షణుడగు సూర్యుడు పరాపరప్రకృతులకతీతుడగు పురుషుడు (భగవాను). శ్రీమాన్ కరాచార్యులవారు తమ ఏకశ్లోకీదాత్పర్యం దివ్యముగానే స్పష్టముగ విరూపించి యుండిరి*.

•

వికారములన్నియు మలు, అని, ప్రతిబింబములోకే కలుగుచూచి సూర్యుని వెళ్ళుకాదో, అట్లే సమస్తజగద్వికారములున్ను పరాపరప్రకృతులంకే కలుగుచూచి తద్విలక్షణమైన ఆత్మ కనుపడదు. అపరాప్రకృతియగు పంచభూతాదులు జడములు. పరాప్రకృతియగు చిదాభాసుడు జీవాపచైతన్యరూపుడు. జీవరూపుడు. కాలక్రమే జీవభూతమైనట్టి ఈ పరాప్రకృతియే జడమగు ఈ జగత్తు ధరింపబడుచున్నది (ధార్యతే). అట్లైతివిచారణయందు రెండు ప్రకృతులున్ను మిథ్యయేయగును, ఆభాసరూపముంగానే నిశ్చితమై తద్విలక్షణుడైన పురుషుడు(ఆత్మ) ఒకడే సత్యముగతేలును. కాబట్టి ముముక్షువుడాడు పరాపరప్రకృతు లను రెండిటినిదాటి సాక్షియగు ఆత్మను చేరవలెను. జీవత్వమువరి అవిద్యమువంటి ఒకింతమేలైనను, అదియు ప్రకృతియం దంతర్గతమే కావున మిథ్యయే అయియున్నది. స్వప్నమందలి రాతికి జీవునికి గల భేదమే అపరా పరాప్రకృతులకున్ను గలదు. స్వప్నమందలి జీవుడు స్వప్నమందలి రాతికంటె కొంతమెఱుంగే అయినను, రెండును స్వప్నరూపములే కనుక వాస్తవముగ జీవుడే అయిదున్నవి. మేలుకొనినవా డొకడే సత్యము. అట్లే ఎవరిదుం జీవపరాపరప్రకృతులు రెండును అభావరూపములై పర్యవసించునవో, అట్టి సర్వాధారుడగు అధిష్ఠాన పరమాత్మయే సత్యము. ఈవిష యమును ముముక్షువు చక్కగ గుర్తెఱిగి జీవజగత్తులకు విలక్షణుడైన సాక్షియగు ఆత్మను సాక్షాత్కరించుకొని బంధవిముక్తుడు కావలయును.

---

* మలం జలం తద్వదమర్శబింబం
మోదు నిర్యం దివ చిక్యభేర్క,
తద్వచ్చి ఏత త్త్రయమాభాసకం
స్వయంప్రకాశో హరిషా యతా తథా. (ఏకశ్లోకీదాత్పర్యము - 221)

కుండను, నీటిని, అందలి సూర్యప్రతిబింబమును - అన్నిటినందరి వేరే సాక్షిగానుండి అన్నిటి ప్రకాశింపజేయుచున్నట్టి స్వయంప్రకాశ పరమాత్మయను సూర్యబింబము వెల్లడగానెయుండును.

ప్ర:- పరాప్రకృతియొక్క స్వరూపమెట్టిది?

ఉ:- (1) అది జీవరూపమైనది (2) దానిచేతనే ఈజగత్తంతయు ధరింపబడుచున్నది (3) కావునే ఉత్కృష్టమైనది.

॥ ప్రకృతులకు అతీతుడైన తానే జగత్తుకు పరమకారణుడని భగవాన్ము పరించుచున్నారు—

6.ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ
అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా. 6

పదా:- సర్వాణి = సమస్తములైన, భూతాని = ప్రాణులు, ఏతద్యోనీని = ఈపరాప్రకృతులకే కారణముగా గలిగినవి, ఇతి = అని, ఉపధారయ = తెలిసికొనుము, అహమ్ = నేను, కృత్స్నస్య = సమస్తమైన, జగతః = ప్రపంచమునకు (ఈ రెండు ప్రకృతులద్వారా) ప్రభవః = ఉత్పత్తికి కారణభూతుడను, తథా = ఆ ప్రకారమే, ప్రలయః = నాశమునకు (ప్రళయమునకు) కారణభూతుడను (అయియున్నాను).

భా:- (అది, చేతనములగు) సమస్త భూతములన్నియు ఈ రెండు విధములగు (పరావర) ప్రకృతుల వలననే కలుగునవియని తెలిసికొనుము. (ఈ రెండు ప్రకృతుల ద్వారా) నేనే ఈసమస్త ప్రపంచముయొక్క ఉత్పత్తికి, వినాశమునకు కారణభూతుడనై యున్నాను.

వ్యాఖ్య:- జడ, చేతన, ప్రకృతులనెడి ప్రాణులు పెంటవించుచున్నవి. ఆ రెండి టికి విశ్వకణుడైన పరమాత్మ ఆ ప్రకృతులద్వారా జగత్తుయొక్క సృష్టిస్థితిలయములను గావించుచున్నారు. కావున సమస్త జగత్తునకు కారణభూతుడు వాస్తవముగ ఆ సర్వా ధిష్ఠానపరమాత్మయే. ప్రకృతియను ఉపకరణముద్వారా వారే సూత్రధారియై ఈ జగన్నాటకమంతయిని ఆడించుచున్నారు. అధిష్ఠానమగు పరమాత్మయందు ఆరోపం బడిన జగత్తుయొక్క సృష్టిస్థితిలయములకు అధిష్ఠానమే హేతుభూతమగును గదా! (కాని, వాస్తవముగ అద్వైతదృష్టియందు పరమాత్మ నిర్వికారుడై ఏమియు చేయకయు, చేయించకయు సాక్షిగానున్నవారే యుగుదురు.)

ప్ర:- సమస్తప్రాణికోట్లు ఎట్లుండినది ?

ఉ:- పరాపరప్రకృతులవల.

ప్ర:- ఈ సమస్తజగత్తుయొక్క సృష్టిస్థితిలయములకు కారణభూతు డెవరు ?

ఉ:- పరమాత్మయే (ఆ రెండుప్రకృతులద్వారా) ఈ జగత్తుయొక్క సృష్టిస్థితిలయములకు కారణభూతుడైయున్నాడు.

॥ పరమాత్మయే ఈ జగత్తునకు హేతుభూతుడును ఆధారమాత్రుడును గావున వారే యిట్లెడము వ్యాపించియున్నారని పరించుచున్నారు—

7.మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ
మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ. 7

పదా:- ధనంజయ = ఓ అర్జునా!, మత్తః = నాకంటె, పరతరమ్ = మేలుగ(శ్రేష్ఠమైనది), అన్యత్ = మఱియొకటి, కించిత్ = ఏదియు, న అస్తి = లేదు, సూత్రే = దారమునందు, మణిగణాఇవ = మణులు నిమూళాయమానెకి, మయి = నాయందు, ఇదంసర్వమ్= ఈ సమస్తప్రపంచమును, ప్రోతమ్ = కూర్పబడినది.

భా:- ఓ అర్జునా! నాకంటె వేఱుగ మఱియొకటి ఏదియు లేనేలేదు. దారమందు మణులవలె నాయం దీసమస్తప్రపంచము కూర్పబడినది.

వ్యాఖ్య:- దేవు డెటనున్నాడు? ఏ విధముననున్నాడు? అను ప్రశ్నం శ్లోక మున నిమూదానము చెప్పబడినది. పాలయందు వెన్నవలె, పువ్వులందు మాదవలె, మణులందు దారమువలె పరమాత్మ జగత్తునందంతటను వ్యాపించియున్నారు. వారు లేనిచోటు లేదు. వారికంటె వేఱైన మఱియొక వస్తువెద్దియు ముల్లోకములందును లేదు. ఈ సత్యమే యిచట విరూపింపబడినది.

మణిరత్నమాలయందు దారములేనిచో మణులు నిలవవు. మణులకు ఆధారమైనది దారము. మణులకు స్వతం నిలబడుశక్తిలేదు. దారమువలననే అవి నిలబడుచున్నవి. దారములేనిచో మణులు చెల్లాచెదరైపోవును. మఱియు మణులు అనేకములున్నను, రకరకములైనవి యున్నను దారమొక్కటే మొఱయిడు. జగత్తునందలి చరాచర ప్రాణికో ట్లన్నియు (వివిధజాతులు, వివిధమతములు, వివిధరూపములుకలవి) మణులు. పరమాత్మ దారము. పరమాత్మలేనిచో ఆ ప్రాణికోట్లున్నయు నిలువజాలవు. ప్రాణులన్నిటి ఒక్కొ కొర్పుగల్గినది అంతర్యామియగు ఆ పరమాత్మయే. వారి ఆధారమువలననే అవియున్నయు వర్తించుచున్నవి. మఱియు మణిమాలయందు మణులే సౌందర్యమునకు కారణంబగును దారముగాదు. దారము మాత్రమ్మదృష్టికి కారణంబగును. అట్లే భగవంతుడు సౌందర్యమునకు, వర్ణవైచిత్ర్యమునకు గోచరించడు. జ్ఞానదృష్టమువకే గోచరించుచుండును.

కొందఱు 'మాకు దేవుడు కనపించుటలేదే ? ఉన్నచో మాకేల కనపించడు? కాబట్టి లేడు' అని అజ్ఞానవశమున బబ్బాచుందురు. మణిమాలయందలి 'దారము కంటికి కనపించుటలేదు; కావున అందు దారములేదు'అనుటకన్న చందమువనేయుండును వారి వాక్యము. అది ఉన్మత్తప్రలాపమేయగును. మణిమాలయందు దారము సౌందర్యానికి కారణమైనట్లు

గాక వివేకదృష్టిమాత్ర మెట్లు గోచరించునో అట్లు జగత్తువంటిది పరమాత్మ వ్యాపించియున్నను వివేకదృష్టికి, జ్ఞాననేత్రమునకు మాత్రమే వారు గోచరించుదురు*. జడమందు చేతనమును, నశ్వరమందు శాశ్వతమును, వికారమందు నిర్వికారమును చూడగల్గునదే జ్ఞాననేత్రము. ఉపాధులన్నియు జడములు, వానియం దమన్యాతమై వ్యాపించియున్న అంతరాత్మను వీక్షించగల్గులయే జ్ఞానచక్షువు. అజ్ఞానులు దార్వాముమ మాత్రమే చూచుదురు. వారి దృష్టి అంతవరకే పోవును. ఎటువంటి మహాత్ముడైనను దార్వాముమ, ఉపాధిని మాత్రమే చూచునో, లోనున్న పరమాత్మను చూడనిచో అతడజ్ఞానియే యగును. కావున 'X' కిరణములను ('X' rays) వేసిచూచి వస్తువుయొక్క అభ్యంతరవిశేషములు గోచరించునట్లు వివేకమను కిరణములను ప్రయోగించి ప్రతివస్తువుయందును, వస్తువునందును లోపలెలుగుచున్న పరమాత్మను వీక్షించవలెను. ఒక వ్యక్తిని చూడగనే దేహమును మాత్రము వరికించువాడు అధముడు. మనస్సును చూచువాడు మధ్యముడు. ఆత్మను గాంచువాడు ఉత్తముడు. దేహము, మనస్సు ప్రకృతిరూపములు, జడములు. ఆత్మయొక్కటియే పురుషుడు; చైతన్యము. కావున విజ్ఞులు దానినే ఆశ్రయించవలెను. ఇటువంటి భగవద్వాక్యములను వివిధ పీఠములు మనుజులు ప్రయత్నపూర్వకముగా తమ దృష్టిని మార్చుకొని స్థూలమునుమాత్రమేకాక, అంతరమునగల సూక్ష్మమగు అత్మవస్తువునుగూడ అవలోకించుటను అభ్యసించవలెను.

భగవంతునియొక్క స్వరూపమును, స్థానమును నిరూపించుటవలన ఈ శ్లోకము సాధువరులగు ముముక్షువులకు అతిముఖ్యమైయున్నది. 'వరతరమ్' - అను పదమునకు మిక్కిలి శ్రేష్ఠమైనది అనియు అర్థము చెప్పవచ్చును. ఈ శ్లోకమున తెలుపబడిన మణిమాలాదృశ్యముయొక్క వివరములు—

మణిమాల	జగత్తు
(1) మణులు.	(1) దృశ్యపదార్థములు.
(2) దారము.	(2) పరమాత్మ.
(3) మణులు అనేకములు, (అనేక రకములు) దారము ఒక్కటే.	(3) పదార్థము అనేకములు, (అనేక రకములు) పరమాత్మ ఒక్కడే.

*. వెళ్ళగం వెంబితాన్తం జ్ఞానచక్షుర్హిచక్షతే
అజ్ఞానచక్షుర్నో క్షేత యాన్తం తామిస్రవాసినీ (అత్మబోధ - శ్రీ శంకరాచార్యులవారు)
సర్వవ్యాపకుడును వెళ్ళిదానివంటివాడుగా ఆత్మను జ్ఞానదృష్టితో చూడగల్గును, ప్రకాశమానుడగు సూర్యుని గ్రుడ్డివాడు చూడజాలనట్లు అజ్ఞాని పరమాత్మను చూడజాలడు.

(4) దారములేనిచో మణులు వీలుపడవు.	(4) పరమాత్మలేనిచో జగత్పదార్థము లెన్నియు వీలుపడవు.
(5) సూత్రదృష్టికి దారము కనిపించదు.	(5) అజ్ఞానదృష్టికి పరమాత్మ గోచరింపడు.
(6) వివేకదృష్టికి దారము కనిపించును.	(6) జ్ఞానదృష్టికి పరమాత్మ గోచరించుదురు.

ప్రశ్న:- జగత్తుయొక్క వాస్తవస్వరూపమెట్టిది ?

ఉ:- పరమాత్మకంటె వేఱుగ ఈ జగత్తునందు ఏ పదార్థమున్నూ లేదు.

ప్రశ్న:- జగత్తునందు పరమాత్మ యేప్రకారముగ వ్యాపించియున్నాడు ?

ఉ:- మణులందు దారమువలె.

ప్రశ్న:- కాంటి భగవద్దర్శనమువలన యేమిచేయవలెను ?

ఉ:- వివేకదృష్టిని (జ్ఞానదృష్టిని) సంపాదించవలెను.

॥ తనయొక్క ఆ సర్వవ్యాపకత్వమును భగవానుడు వాటిని శ్లోకముల ద్వారా వెలియజేయుచున్నారు—

8. రసోఽహమప్సు కౌన్తేయ ప్రభాస్మి శశిసూర్యయోః
ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు. 8

పదచ్ఛేదము:- కౌన్తేయ = ఓ అర్జునా, అహమ్ = నేను, అప్సు = ఉదకములయందు, రసః = రుచియు, శశిసూర్యయోః = చంద్ర సూర్యులయందు, ప్రభా = కాంతియు, సర్వవేదేషు = సమస్త వేదములయందు, ప్రణవః = ఓంకారమును, ఖే = ఆకాశమందు, శబ్దః = శబ్దమును, నృషు = మనుష్యులయందు, పౌరుషమ్ = పరాక్రమమును, అస్మి = అయియున్నాను.

తాత్పర్యము:- అర్జునా! నేను జలమందు రుచియు, చంద్ర సూర్యులయందు కాంతియు, సమస్త వేదములందు ఓంకారమును, ఆకాశమందు శబ్దమును, మనుష్యులయందు పరాక్రమమును అయియున్నాను.

వ్యాఖ్య:- సమస్త చరాచర ప్రాణికోట్లయందు మణులందు దారమువలె తాను వ్యాపించి యున్నానని భగవానుడు క్రిందటి శ్లోకమందు ప్రతిపాదించెను. ఆ సత్యమును ఋజువు చేయుటకై కొన్ని కొన్ని వస్తువులను తీసికొని వానియందు తానెట్లు వ్యాపించియున్నది కనుట తెలుపుచున్నారు. నీటియందు తాను రుచిరూపమునను, చంద్రసూర్యులందు ప్రకాశరూపమునను, వేదములందు ఓంకారరూపమునను, ఆకాశమందు శబ్దరూపమునను,

మనుష్యులందు పరాక్రమరూపమునను ఉన్నట్లు భగవానుడు చెప్పియున్నాడు. దీనిబట్టి పరమాత్మ ఏమన్న వస్తువులందును ఓతప్రోతమై అంతర్యామిరూపమున వ్యాపించియున్నట్లు స్పష్టమగుచున్నది. రుచికిని జలమునకు అవినాభావ సంబంధము ఎంతయు ఉంది. రుచిలేనిది జలముండదు. రుచికి జలమునకు అవినాభావ సంబంధము ఎంతయు ఉంది. జలమే రుచి, రుచియే జలము. రెండింటిని విడదీయుటకు వీలుండదు. అట్లే ప్రకాశమే సూర్యుడు. సూర్యుడే ప్రకాశము. ప్రకాశములేని సూర్యుని యెవరును ఊహించలేరు. ఈప్రకారముగ సర్వవస్తువులను గుణించియు గ్రహించుకొనవచ్చును. భగవానుని సర్వవ్యాపకత్వమును అతిశీఘ్రమే తెలిసికొనుట కష్టతరముగనుక సామాన్య జనుల అట్టి విశ్వవ్యాపకభావము మనబుద్ధిగ్రాహ్యమగుటకొఱకై కొన్ని ఉదాహరణము లిచ్చుట పొందుపరుచుచుండిరి.

వేదములందు తాను ఓంకారరూపమునమన్నట్లు భగవానుడు చెప్పినందువలన వేదము లందిని సారము ఓంకారమేయని తేలుచున్నది. మఱియు 'సర్వవేదేషు' అని పేర్కొన బడినందువలన సమస్తవేదములయొక్కయు సార మోంకారమేయని స్పష్టమగుచున్నది. ఇదం అతయుష్కాలము అతిస్వల్పమగుటవలనను, వేదము అనంతములగుట వలనను పారమార్థమైన విషయము తెలిగా అనుష్ఠించినచో అన్న తరించిపోగలదు. అట్టి సారమే ఓంకారము. కావున ప్రణవమును జపించుచు ప్రణవార్థమును చింతించుచు ప్రణవవాచ్యుడగు పరమాత్మను ధ్యానించుచుండిన పరమశ్రేయము లభించుగాక.

మనుష్యులందు పరాక్రమ (ఉత్సాహ, ధైర్య) రూపమున తానున్నానని భగవానుడు చెప్పినందువలన, ఆ మనుజరూపము మనకాల కర్తవ్యావశ్యకమని స్పష్టమగుచున్నది. ధైర్యము, పరాక్రమము, ఉత్సాహము ఉండుటలు సాక్షాత్ భగవానుడు కావుటమే. దిగులు, దుఃఖము, పరిశీలనము, ప్రేతాకారముఖములు (Long faces) ఉండుటలు దరిద్రుమలు వసించును. కావున దుర్బలత్వమును పారద్రోలి భగవత్స్వరూపమునకై యీ ధైర్యోత్సాహ సుగుణములను ఆర్జించవలయును. అట్టివారు ధన్యులు.

ప్రశ్న:- భగవాను డే యే వస్తువులం దేయేరూపమున నుండునో మనుజులకు కొన్ని తెలుపుము?

ఉ:- (1) నీటియందు రుచి రూపమును (2) చంద్రసూర్యులందు కాంతిరూపమును (3) వేదము లన్నిటియందును ప్రణవరూపమునను (4) ఆకాశమందు శబ్దరూపమును (5) మనుష్యులందు పరాక్రమరూపమునను భగవానుడున్నాడు.

9.పుణ్యో గన్ధ: పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు. 9

పదచ్ఛేద:- (మఱియు నేను) పృథివ్యామ్ = భూమియందు, పుణ్య: గన్ధ: = మంచి వాసన, విభావసౌ = అగ్నియందు, తేజ: చ = ప్రకాశమును, అస్మి = అయియున్నాను, సర్వభూతేషు = సమస్త ప్రాణులయందు, జీవనమ్ = ప్రాణమును (జీవ అయియున్నాను), తపస్విషు = తపస్వులయందలి, తప: చ = తపస్సును, అస్మి = అయియున్నాను.

భా:- (మఱియు నేను) భూమియందు సుగంధమును, అగ్నియందు ప్రకాశమును, సమస్తప్రాణులయందు ప్రాణమును (జీవ అయియున్నాను), తాపసులయందు తపస్సును అయియున్నాను.

వ్యాఖ్య:- గంధములేని భూమిని, ప్రకాశములేని అగ్నిని, ప్రాణములేని ప్రాణిని, తపస్సులేని తపస్విని మన మూహించలేముకదా! కాబట్టి ఆ యా వస్తువులం దలి సారమే పరమాత్మ. దీనిచే వారు సమస్త పదార్థములందును పూర్ణముగ వ్యాపించియున్నారని స్పష్టమగుచున్నది.

10.బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్
బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్. 10

పదచ్ఛేద:- పార్థ = ఓ అర్జునా! మామ్ = నన్ను, సర్వభూతానామ్ = సమస్తప్రాణులయొక్క, సనాతనమ్ = శాశ్వతమైన, బీజమ్ = బీజమని (కారణమని, మూలమని), విద్ధి = ఎఱుగుము, (మఱియు నేను) బుద్ధిమతామ్ = బుద్ధిమంతులయొక్క, బుద్ధి: = బుద్ధియు (వివేకమును), తేజస్వినామ్ = వీరులయొక్క, తేజ: = ధైర్యమును, అస్మి = అయియున్నాను.

భా:- ఓ అర్జునా! నన్ను సమస్తప్రాణులయొక్క శాశ్వతమైన బీజమని యెఱుంగుము. మఱియు, బుద్ధిమంతులయొక్క బుద్ధియు, వీరులయొక్క ధైర్యమును నేనే అయియున్నాను.

వ్యాఖ్య:- 'బీజం మాం సర్వభూతానాం' – ఈ వాక్యముద్వారా సమస్త ప్రాణులయొక్క బీజము (మూలము) ఆ పరమాత్మయేయనియు, వారిమండియే వర్ధిల్లు మన్నట్లుచెప్పి యున్నాడు స్పష్టమగుచున్నది. అందఱికిని బీజము వారే కనుక ఇక 'వాడెక్కువ, వీడు తక్కువ,' అను భేదబుద్ధికి అవకాశమేలేదు. కావున ఎట్టి తక్కువకులమందు అవ్వించినవ్వటికిని, ఎట్టి పాపాత్ములైనవ్వటికిని, అబీజము, తన తండ్రి ఆ పరమాత్మయే యని నిశ్చయించి మనలాగు పుణ్యవంతుడవ అగ్రపూజలు కావలసియున్నది. తాను తక్కువ అని యెవరును దూషించుకొఱకులేదు. అందఱికిని బీజ మాధారమనియే అయియున్నారు. అందఱికి 'పరబ్రహ్మ' గోత్రమే అయియున్నది. బీజముయొక్క స్వభావమే చెప్పవలయుదుము. కావున అందఱును వాస్తవముగ నివాసవబ్రహ్మస్వరూపులే అయియున్నారు. అవిద్యావశమునచే మనలాగు తాత్కాలికి, కేవలమని, దృశ్యమని భ్రమించుచున్నాడు. ఎప్పుడైతే ధైర్యోత్సాహములను భగవద్భావమంత వలన ఆ అవిద్య తొలగిపోవునో అపుడు తాను సనాతన అత్మ స్వరూపుడేయనియు, తనకు మూలమును ఆ పరమాత్మయే యనియు నిశ్చయించి పరమానందభరితుడగును.

ఎటువంటి పీనుడైనను, రంకాయిడైనను, దరిద్రుడైనను, దీనాతిదీనుడైనను తనకు బీజము, మూలము పరమాత్మయేయని తెలిసికొనినచో ధైర్యశాలియగుటయందు తన వివేచనా మెఱిగినవుడు ఎట్టి అల్పుడైనను మేరుసమానాంతర్యము చేకూర వివేచనా మెఱిగినవుడు ఎట్టి అల్పుడైనను మేరుసమానాంతర్యము చేకూర

గలదు. సీతాచార్య కొందరిగూడ 'వీరు అల్పులు, వీరుదేవు, తక్కువజాతివాడు' అని భేదించలేదు. వైవెన్ను 'వీరొక్క బీజము నవాతవరమాత్మయే' అని పలిందు మున్నారు. 'సర్వభూతానాం' అని చెప్పుటచే ఏ ఒకానొకనికో అతడు బీజముకాదు ఎదు నమస్త ప్రాణికోట్లకును బీజమిదియు స్పష్టమగుచున్నది. ఇట్లీదశే ఇపుడు లోకమున కెంతయో అవసరమునైయున్నవి. పంపారమున క్రుంగిపోవుచుండువారి వీ రోరులు వైకి లేవనెత్తుచుండును. తరంగము చిన్నది. అయినచేమి? దానినెనుక దానికారణముగ, కారణముగ, బీజముగ అవంతనముద్రము కలదు. కావున తరం గము తన అల్పరూపమునుగూర్చి దుఃఖించక, తనకు బీజభూతమైన మహాసముద్రమును తలంచుకొని ధైర్యమొందవలెను. అట్లే మానవులున్ను తన చిన్న ఉపాధినిగూర్చి స్మరించక, తన బీజము, తన విజిరూపము, తన ఉపాధికి ఆధారము పరమాత్మయే యని నిశ్చయించుకొనినచో ఎంతధైర్యము చేకూరును! తనకు మూలము తన తండ్రి కాదు, తాతకాదు, ముత్తాతకాదు, సాక్షాత్ పరమాత్మయే యను నమ్మకము పూర్తిగ ఉండవలెను. కనుకనే ఇప్పటికిని ద్విజులు సంధ్యావందనమునందు కడ్డుకడకు ప్రవర చెప్పునపుడు తమగోత్రము పలిందు పందర్భమున ఏ మహర్షినో స్మరించుదురుకాని తమతండ్రితాతలందరి అన్యాయమనాదు.

'బీజం మాం సర్వభూతానాం' అను వాక్యముద్వారా భగవాను డీ శ్రీందిదోరము జనులకు గానించుచున్నారు — "ఓ జీవులారా! మీరు అల్పులని, దీనులని ఏ కామందును భావించరాదు. మీ అందఱికొక్క బీజము, మూలము నేనే. అది సామాన్య బీజము కాదు, శాశ్వతమైన (సనాతనమ్) బీజము. కాబట్టి మీరందఱు నానరంపరలో పుట్టినవారే. మీకు నేనే మూలపురుషుడను. మీరందఱు దైవాంశములో జన్మించినవారే. చెట్టు విత్తనమునకు అన్యముగా నుండదు. మీరందఱు వృక్షరూపులు, ఆ వృక్షమునకు నేను బీజమును. నేను సనాతనుడను గనుక మీరున్ను సనాతనులే (శాశ్వతులే) యుగయుగాలు. తాత్కాలికమునందు నమ్మకముంచి తరించిపోండు. దేహా మను గతిగి అవసరమునుగ దుఃఖముల పాల్పడకుడు! మీ విజిరూపమును పెంపొందించి పిండాకోరమువలె వైకిలెండు!"

శ్రీకృష్ణభగవానుని ఈ దివ్యఘోరము స్మృతిపథమునందుంచుకొని తరించుట ప్రతి జీవియొక్కయు విధ్యుక్త ధర్మము.

ప్రశ్న:- మొట్టమొదటి కోళ్లకు బీజభూతు లెవరు?

ఉత్తరం:- పరమాత్మయే.

ప్రశ్న:- అని వ్యర్థమా మెప్పిరి?

ఉత్తరం:- శాస్త్రాలైనది (మూలమును)

11. బలం బలవతాం చాహం కామరాగవివర్జితమ్
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ. 11

పదవిభాగం:- భరతర్షభ = భరతాంగ్రేష్ఠుడవగు ఓ అర్జునా!, అహమ్ = నేను, బలవతామ్ = బలవంతులయొక్క, కామరాగ వివర్జితమ్ = ఆశ, అసురాగము లేనట్టి, బలమ్ = బలమును, భూతేషు = ప్రాణులయందు, ధర్మావిరుద్ధ = ధర్మమునకు విరుద్ధముగాని, కామ: = కోరికలు, అస్మి = అయియున్నాను.

తాత్పర్యం:- భరతకులశ్రేష్ఠుడవగు ఓ అర్జునా! నేను బలవంతులయొక్క ఆశ, అసురాగము లేని బలమును, ప్రాణులయందు ధర్మమునకు వ్యతిరేకములుకాని కోరికలు అయియున్నాను.

వ్యాఖ్య:- బలము కలిగియుండుట మంచిదే. కాని అది కామము, రాగము లేనిదై యుండవలెను. అవగా ధర్మవిరుద్ధమగు కార్యములను తీయుటకుండుటయు, విషయ పలిందలనైన కోరికలను పెంపొందించ వలయకుండుటయును, దృశ్యమాత్రులందు అసురాగము, ఆసక్తి చూపుటకుండుటయు వినియోగపడునది కానిదై యుండవలెను. ధర్మకార్యములకు, పరోపకారకార్యములకు, దైవకార్యములకు, పరమార్థసాధనకు వినియోగపడు బలము ఉత్తమమైనది. అది మానసిక బలముకాని, శారీరక బలము కాని, కామరాగములతో గూడినదియు, విషయభోగములనుకొనకు వినియోగపడునదియునగు బలము నిష్ప్రయో జనమైనది. అది నశించునది, అనుచితబలము. భగవన్నిర్మాణమునకది యోగ్యముకాదు. 'వర్జితమ్' అని చెప్పక 'వివర్జితమ్' అని చెప్పుటవలన బలమందు కామ, రాగములు స్వీయమాత్రము నేరకయుండవలెనని స్పష్టమగుచున్నది.

మఱియు ధర్మమునకు, శాస్త్రోక్తమునకు విరుద్ధముకాని కోరికలు తానేయని భగవానుడు పలిచిచ్చుచున్నారు. కోరిక దుర్వినియోగపడుచుండునపు డది అనుచితమై వర్తించును. సద్వినియోగపడుచుండునపుడు దైవికమై యున్నాను. దేహధారణనిమిత్తము లగు అన్నపానాదులం గూర్చిన ఇచ్ఛామాత్రరూపమైనదియు, మోక్షేచ్ఛా పలిందలైన దియు, గృహస్థులకు సత్సంతానమాత్రనిమిత్తమైనదియు నగు కోరిక ధర్మానుకూలమైనది. కావున అది దోషరహితమైనదగుటచే అట్టి కోరికలు తన రూపమేయని భగవానుడు పలించిరి. అయితే ఇవిపలలో అనేక పర్యాయములు కోరికలన్నియు విడువవలసినదిగా (సర్వాణి యదాకామాన్ పరిత్యజ్య) బోధించి, ఇపుడు 'ధర్మమునకు విరుద్ధముకాని కోరికలు నేను' అని సీతాచార్య లేక చెప్పరని కొందఱు ప్రశ్నించవచ్చును. అందులకు సమాధానమేమనగా — కోరిక మూడువిధములు (1) చెడ్డకోరిక (2) మంచికోరిక (3) కోరికలేకుండుట. ప్రారంభస్థితిలో పాడకుడు చెడ్డకోరికను విడనాడి, మంచివానిని గ్రహించవలెను. ధర్మమునకు విరుద్ధముకాని కోరికలను స్వీక రించవలెను. (దుస్సంకల్పములను వీడి సత్సంకల్పములను గ్రహించవలెను.) అనగా

* అసురాగమస్మి — పాఠాంతరము.

పరోక్షార్థమును గూర్చిన కోరిక, అన్యతరించువశమను కోరిక, భగవద్ధ్యానము చేయు శమను కోరిక, స్వాప్నికైనచో నిత్సంతానప్రాప్తికి హేయమగు కోరిక, పుణ్యకార్యములు నాచరింపవలయునను కోరిక మున్నగువాని ప్రారంభములో నవలంబించి క్రమముగ పాప వినివృత్తితో పుణ్యసంపాదమును, నిష్కాంక్షత్వమును అనగా నికోరికలు, ఏ సంకల్పమున్న లేని ఆత్మస్థితిని పొందవలెను. ఈ ప్రకారముగ ఆత్మస్థితికి దోహదమొనరుచుటవల్ల దుర్వాసనాలాంఛనుడగు కోరిక లేమిని ప్రోత్సహించబడి ధర్మవిరుద్ధమగు కోరికలుమాత్రము ఇంద్రియములచేసి గ్రహింపవలెను. కాని ఎప్పటికైనను కోరికలన్నిటిని విడనాడినచో ఆత్మ నిర్వికల్పస్థితి గలుగదనియు సాధకులు గుర్తెఱుంగవలయును.

అ॥ జగత్తునకు మూలకారణము తానేయని భగవానుడు చెప్పుచున్నారు—

12.యే చైవ సాత్త్వికా భావా రాజసా స్తామసాశ్చయే
మత్త ఏవేతి తా న్విద్ధి న త్వహం తేషు తే మయి. 12

పదా:- సాత్త్వికాః = సత్త్వగుణముచేతనైన, భావాః = పదార్థములు (లేక వ్యవహారములు), యే = ఏవి (ఐనచో), రాజసాః = రజోగుణముచేత గలిగినవియు, తామసాః = తమోగుణము వలన గలిగినవియు, యే = ఏవి (ఐనచో), తాన్ = వానిని, మత్తః ఏవ ఇతి = నావలన గలిగినవియే యని, విద్ధి = తెలిసికొనుము, తు = కాని, తేషు = వానియందు, అహమ్ = నేను, న = లేను, తే = అవి, మయి = వాయందు, (నన్ను = ఉన్నవి).

తా:- సత్త్వరజస్తమోగుణములనే గలిగిన పదార్థములు (లేక వ్యవహారములు) ఎన్ని కంటే అవి నా వలనే కలిగినవని నీవెఱుంగుము. అయితే నేను వానియందు లేను. అవి వాయందున్నవి. (నేను వానికి వశుడనుగాను, అవి నాకు వశవర్తులై యున్నవని భావము).

వ్యాఖ్య:- ఆధారములేనిదే ఆధేయము వీలవదు. ఈ సమస్తప్రపంచమునకును అందరి పదార్థములకును ఆధారము పరమాత్మ. ఆతని సత్తవలననే అవి సత్తగలిగి యున్నవి. అదిష్ఠానమగు ఆత్మయొక్క వివర్తమాత్రమే ఈ ప్రపంచము. అనగా భ్రమచే రజ్జువునందు గోచరించు సర్పమువలె తెల్లని రజ్జువు కారణభూతమైనదో అట్లే ఈ జగత్తునకు పరమాత్మ కారణభూతులైయున్నారు. కనుకనే ఇటు సాత్త్వికాది గుణములవలన గలిగిన 'నావలనవే కలిగినవని' భగవానుడు చెప్పుట కారణమైనది. ఈ ప్రకారముగ ఆ జగద్భావ వస్తువులన్నియు పరమాత్మపై ఆధార పడియున్నవి. కాని పరమాత్మ వానిపై ఆధారపడులేదు. సర్పము రజ్జువునందు గలదు. రజ్జువు సర్పమునందు లేదు. అనగా సర్పము రజ్జువుపై ఆధారపడియున్నది. అంతేకాని రజ్జువు సర్పముపై కాదు. తరంగములు సముద్రముపై ఆధారపడియున్నవి. సముద్రము తరంగములపై కాదు. 'అవి వాయందున్నవి. నేను వానియందులేను' అను భగవద్వాక్యములయొక్క అర్థ మిదియే.

'న త్వహం తేషు తేమయి' – అను వాక్యమువలన మరియొకవిధముగాగూడ అర్థము చెప్పవచ్చును -- ఎట్లనిన – (అహం తేషు న, తేమయి న) నేను వానియందునాని, అవి నాయందునాని లేవు. ఇది పూర్వాధ్యాయోక్తిని గూర్చి చెప్పవాక్యము. ఈ దృశ్యజగత్తు వ్యవహారయత్నై వాస్తవముగ (పరమార్థదృష్టియందు) లేనిదై యున్నది. కావున లేని వస్తువునందు పరమాత్మ యుండుటయేమి? పరమాత్మయందు ఆ లేని వస్తు వుండుటయేమి?

ఈ శ్లోకమునందు మొదటిపాదము, రెండవపాదములోని పూర్వార్ధము చెప్పిన విశిష్టాద్వైత తత్త్వమును, రెండవపాదములోని ఉత్తరార్ధము అద్వైతతత్త్వమును సూచించుచున్నది. గీతయందు పరిపూర్ణ అద్వైతస్థితి బోధించబడిన కొంది సందర్భములలో ఇదియొకటియై యున్నది. (బ్రూహ్యేవ వ వ బాష్యం (9-5) ఇత్యాదిసందర్భములు)

ఈ శ్లోకమున రాజస తామస భావములుకూడ పరమాత్మవలనే కలిగినవని వాక్య ముచే ఆయుష్పభావములను ప్రోత్సహించిన ప్రమాదము భావించరాదు. వానియొక్క మొత్తం అధిష్ఠానము పరమాత్మయే యని తెలుసుకొనుటకే అట్లు పలుకబడినది.

ప్ర:- పరమాత్మ యిట్టివాడు?

ఉ:- పత్త్వరజస్తమోగుణ పరిణామములను వస్తువులను ఆధారమాత్రుడు. అవి అతనికి వశుంకై యున్నవి. అతడు వానికి వశుడై లేడు.

అ॥ అట్టి పరమాత్మను ఇమ లేక తెలిసికొనవలయునన్నారో పలుకబడుచున్నది—

13.త్రిభిర్గుణమయైర్భావై రేభిస్సర్వమిదం జగత్
మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్. 13

పదా:- ఏభిః = ఈ చెప్పబడిన, త్రిభిః = మూడువిధములైన, గుణమయైః = (సత్త్వ రజస్తమో) గుణములయొక్క వికారములను, భావైః = వ్యవహారములచేత, సర్వం ఇదం జగత్ = ఈ ప్రపంచమంతయు, మోహితమ్ (సత్) = మోహమును (భ్రాంతిని, అవివేకమును) పొందించబడినదై, ఏభ్యః = ఈ త్రిగుణములకంటెను, పరమ్ = వేఱైనట్టిదు (అతీతమైనట్టిదు), అవ్యయమ్ = వికారహీనమైనట్టిదు, మామ్ = నన్ను, న అభిజానాతి = తెలిసికొనజాలకున్నది.

తా:- ఈ చెప్పబడిన మూడువిధములగు సత్త్వరజస్తమోగుణములయొక్క వికారములగు వ్యవహారములచేత ఈ ప్రపంచమంతయు మోహమును (అవివేకమును) పొందించబడినదై ఆ గుణములకంటె వేరై (అతీతమైనదై) వికారహీనమైనట్టి నన్ను తెలిసికొనజాలకున్నది.

వ్యాఖ్య:- ఆకసము మేనుమొదలే చల్లనిగ నున్నదనియెడు మేనుమనసు ఆకసమున్న సూర్యుని మేనుమనసు ఉష్ణమున్న దని చెప్పి మాడజాలదో, అట్లే త్రిగుణమయ

ఆవుమన్ను పరమాత్మను త్రిగుణమయస్వరూపములను, వికారములకు లోనైన జనులు తెలిసికొనజాలకున్నారు. మఱియు అత్తివంటిలోనున్న పురుగులవలె త్రిగుణాత్మకమగు మాయాగోళమున జీవులు పరిభ్రమించుచున్నారు. తత్త్వవిచారణయను బండబారు టనునే మనుజులెవ్వరు త్రిగుణాత్మకమగు ఈ మాయామేఘమును తొలగించివేయువా రెవరు? అట్టి నిరావరణముగ ప్రకాశించుట. అత్మసాక్షాత్కారము అవును వ్యవహారమును అత్మ నిరావరణముగ ప్రకాశించుట. అత్మసాక్షాత్కారము అనిన ఈ శ్లోకమున జీవుడేవిధకారము త్రిగుణాత్మకమగు మాయనే బంధిన అనిన మనుజులెవ్వరు ఈ మాయామేఘమును తొలగించివేయువా రెవరో తెలుపబడినది. రాబోవు శ్లోకమున ఈ బంధము నెట్లు తొలగించుకొనవలెనో వివరించబడినది. ప్రతిమనుజుడును మొట్టమొదట తాను మాయాధీనులందరివలెనే అజ్ఞానులమున్నామను నిత్యము గ్రహించుట అత్యావశ్యకము. విజయునగ తాను బంధింపబడియున్నాడని తెలిసినవాడు తద్విముక్తికై తప్పక ప్రయత్నించగలడు. 'నర్వ మిదం ఖల్వి' అని శ్లోకమున చెప్పబడినట్లు ప్రపంచమందలి సమస్తజీవులను (తన మిత్రులమనుచు) ధనవంతులు, బలవంతులు, సౌందర్యవంతులు, శాస్త్రవిద్యావంతులు — అందరును బంధనమందేయున్నారు. కావున ఈ నిత్యమెఱిగి ప్రతివారును తమ బంధవిముక్తికై తప్పక ప్రయత్నించవలెను. 'తమనెన్ను వారి' అనునట్లు పరమాత్మ శమమ్ము (అజ్ఞానము) అను తెర ఆవరించుచున్నారు. వారిని దర్శించుటే సంపారదుఃఖము శమించుట. అయితే భగవద్దర్శనము కావలెనన్న జీవునకు దేవునకు మధ్యగల త్రిగుణాత్మకమగు పొర చేరుచుండవలెను. భక్తివైరాగ్యాదులచేతను, నిష్కామకర్మాచరణముచేతను, అరిషడ్వర్గములను క్రమముగ రజోగుణ తమోగుణములను బోగొట్టుకొని, అనిమిట సత్త్వగుణమునుగూడ దాటి కేవలాత్మస్థితియందు నిలకడను పొందవలెను. అదియే మోక్షము.

వాకు భగవంతు డేం కనిపించుటలేదు ? అవి కొందఱు ప్రశ్నించుదురు. వారికి ఈ శ్లోకమున సమాధానము గలదు. త్రిగుణములచే మోహితులైయున్నవారికి ఈయు పరమాత్మనెఱుగజాలరు. మఱియు దుఃఖము నంతముచేసికొనజాలరు. వేశములు పాపనెన్నుచుండువారు 'వాకు వస్తువులు కనిపించుటలేదే' అని ప్రశ్నించుచుండుటే వైపరీత్యము. 'అవేమిటి' యేమి ఈ పొర ఎత్తివేయువలెను. అవును పదార్థములు వున్నవిధముగ నీవరించుము. ఆట్టి ప్రావంచికోద్గములకై ప్రాకులాడక మొట్టమొదట ఈ వ్యాధియనంతరి రజోగుణ తమోగుణాదులను, వాని వికారములను పురుషప్రయత్నముచే త్యాగి పొరను పగులగొట్టి తొలగించుటకు యత్నించవలెను. భగవద్దర్శనమున కిదియే మార్గము.

ప్రే:- పరమాత్మ యున్నాడు ?

ఉ:- అవ్యయుడు, నాలుగున్ను.

ప్రే:- ఆ రెండు మండును? ఆవి స్థావరమై?

ఉ:- త్రిగుణములకు అతీతం. (త్రిగుణములు = సత్త్వరజస్తమోగుణములు)

ప్రే:- జీవులీ అతీతుని తెలిసికొనజాలకున్నారు ?

ఉ:- వారు త్రిగుణములకు అతీతులైనచో వారికి మోహితులై అతనిన్ని పరమాత్మను తెలిసికొనజాలకున్నారు.

ప్రే:- వారుని భగవంతుని తెలిసికొనజాలకపోవుటకు ఉపాయమేమి ?

ఉ:- నిష్కామకర్మ, ఆత్మవిచారంచే ఈ త్రిగుణాలను దాటిపోవలెను. అదియే యుపాయము.

॥ త్రిగుణాత్మకమగు ఈ మాయాబంధమునొక్క స్వభావమును తెలియజేసి దానిని తొలగించుట కుపాయమును చెప్పుచున్నారు—

14. దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా
మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే. 14

పదచ్ఛేద:- హి = ఏలయనగా, దైవీ = దైవసంబంధమైనదియు (అలౌకికసామర్థ్యముకలిగినది), గుణమయీ = త్రిగుణాత్మకమైనదియునగు, ఏషా = ఈ (వెన్నబడిన), మమ = నాయొక్క, మాయా = మాయ (ప్రకృతి), దురత్యయా = దాటుటకు కష్టసాధ్యమైనది, మాం ఏవ = నన్నే, యే = ఎవరు, ప్రపద్యన్తే = శరణుజొందుచున్నారో, తే = వారు, ఏతాం మాయామ్ = ఈ మాయను, తరన్తి = దాటుచున్నారు.

తా:- ఏలయనగా, దైవసంబంధమైనదియు (అలౌకిక సామర్థ్యముకలిగినది), త్రిగుణాత్మకమైనదియునగు ఈ నాయొక్క మాయ (ప్రకృతి) దాటుటకు కష్టసాధ్యమైనది. (అయినను) ఎవరు వన్నే శరణుజొందుచున్నారో వారీమాయను దాటివేయుదురు.

వ్యాఖ్య:- జనులు భగవంతుని ఏల తెలిసికొనలేకయున్నారో శ్రీకృష్ణశ్లోకమున చెప్పబడినది. ఈశ్లోకమున భగవంతుని పొందుటకు, మాయను దాటుటకు ఉపాయము చెప్పబడుచున్నది. కాబట్టి ముముక్షువుల కీ శ్లోకము అతి ముఖ్యమైయున్నది. దీనిని సంపూర్ణముచేసి నిరంతరము మననము చేయుచుండవలయును.

దేవుని దర్శించుటకు ఒక పెద్ద అడ్డుగోడయున్నది. అది అడ్డమున్నందున ఎవరును ఈ పరమాత్మను దర్శించజాలకున్నారు. దానినే 'మాయ' అందుము. 'పెన్న రాతి పెరుమాళ్ళనీవ' అనునట్లు ఈ మాయను దాటినచో పరమాత్మదర్శనమగును. అయితే దానిని దాటుట ఎట్లు? ఆవస్తువు ఈశ్లోకమున స్పష్టంగ చెప్పబడినది. మాయను అధిష్ఠించియు భగవానుడు వాటిని విశేషణములను వేర్చివిడువుచున్నారు. అవియేవి యనిన — అది (1) దైవసంబంధమైనది అనగా అలౌకికమైనది, గొప్పసామర్థ్యము కలది (2) త్రిగుణాత్మకమైనది (3) భగవంతునకు లోబడినది (4) దాటుటకు కష్టసాధ్యమైనది. ఈ మాయాశబ్దములను గురించి ఒకింత వివరించెదము.

(1) మాయను 'దైవీ' (దైవసంబంధమైనది) అని వర్ణించుటచే అది సామాన్యమైనది కాదనియు, భగవత్సంబంధమైనదనియు, మహత్తర శక్తిసామర్థ్యములుగలది అశాశ్వతమైనదియు వ్యక్తమగుచున్నది. దీనినే 'వైష్ణవీమాయ' అనికూడ అందురు. అది మహాశక్తివంతమైయుండుటవలన అనేకులను మేధావంతులను, బలవంతులను, రాజాధిరాజులను, ఇంద్రులను చంద్రులనుగూడ పరిగొట్టి అజ్ఞానమందు, అవివేకులను వివేకమందు పడద్రోయుచున్నది. ఇటువంటిది శాశ్వతమునైన తెలివితేటలు దాని దగ్గర ఉపయోగింపవు. అది దైవసంబంధమైనది కనుక దైవిక ఉపాయములవలననే లోబడునందు.

(2) 'గుణమయీ' అని చెప్పుటచే ఈ మాయ త్రిగుణాత్మకమైనదని, అనగా పంచ్చ రజస్తమోగుణములచే వ్యాపింపబడుగుణమని తెలియుచున్నది. మాయకు (ప్రకృతికి) వేరు ఆధారములేదు. త్రిగుణములచే దాని ఆకారము. కనుకనే 'గుణమయి' అని చెప్పఁబడినది. త్రిగుణములలో ఒక్కొక్క గుణమును లాభపరచుకొనుటచే ఇక మాయ మిగులదు. ఈ గుణములచే మోహితులై (భ్రమింపబడి)యే జనులు తన్నాశనమొనర్చుకొన్నారని శ్రీకృష్ణుడు శ్లోకమువలే భగవానుడు తెలిపియుండుటలు గమనింపదగినది.

(3) 'మమ' (నాయొక్క) 'మాయా' అని చెప్పుటవలన ఈ మాయ భగవంతునకు పాక్షికమై యున్నదని వ్యక్తమగుచున్నది. ఇంద్రజాలపు పెంపుదుమ్మగములు యుఁజూచి లోబడియుండునట్లు మాయ పరమేశ్వరునికి లోబడియున్నది. ('మాయి పంతు మహేశ్వరమే'). ఈ మాయ సామాన్యజనులను మిన్నిచిప్పలు పెట్టునటియెమను దేవుని దగ్గర ఆటలాడుచుండును (యుఁజూచినంత భ్రమింపనిది). మాయకు లోబడినవారికి దాని పాశము. మాయను పాక్షికమొనర్చుకొనిన పరమాత్మకునాని, దానిని జయించు శక్తిమంతునకాని అది అల్పమునకాదేమను. 'యూ మా పాపాయా' (ఏదిశేదో అదియే మాయ) అనుటకన్న దాని రహస్యమెఱిగినవారికి అది లేదేయగును. మహనుభావులు భయంకరముగ తోచినను గురుత్వంబునకు గొప్పదలంపువలె తోచును. అవిలేక దాని దాటవేయుము. ఒక దోమకు గొప్పదలము మహాపాపరముగ తోచుము. అట్లాకారమే మహాశక్తివంతమను ఈ మాయ, ఈ ప్రకృతి జనులకు అమర్థంబమీయముగా నుండి వీను పరమాత్మకు సాధనమే అతని కొక ఉపకరణముగ పర్యవసించుచున్నది. కనుకనే 'మమ మాయా' — నాయొక్క మాయ, నాకు లోబడినమాయ అని భగవానుడు చెప్పుటకు కారణమైనది.

(4) 'దురత్యయా' – (దాటుటకు కష్టసాధ్యమైనది) మాయమడాటు కష్టసాధ్యమేకాని అసాధ్యముకాదు. మమ్మును ఆశ్రయించినవారు, ఇంద్రియములకు దాసులు విషయాసక్తులను ఈ మనుజులు మాయను దాటలేరు. ఆర్తత్రాణపరాయణులు, వైవిజ్ఞాసువులు, భక్తివైరాగ్యాదిసాధనసంపత్తులు దాటుగలరు. ఈ విషయమును వేరు పాదములందు భగవానులు చెప్పుచున్నారు.

ఈ ప్రకారముగ మాయయొక్క భయంకరత్వరూపమును తెలిసికొనుము. అంత మాత్రమునే ఎవరును భీతిల్లనవసరములేదు. నమ్రతము విశాలమైనది, దుష్టరమైనది ఒకదిన్ని ఓడిన సంపాదించినచో దానిని అవలీలగ దాటవేయవచ్చును. అట్లే భయంకర మాయాస్వరూపమును దాటుటకు భగవానుడు ఈ శ్లోకములోన్ని రెండుపాదములు తక్కిని పదమును ప్రసాదించినారు. అదియే భక్తి, భగవదాశ్రయము, భగవచ్ఛరణాగతి, ఆత్మనివేదన. 'మమ్ము శరణుజొందువారి భయంకరమగు మాయను మేలుమాయ దాటవేయుగాక'ని పరమాత్మ కరుణతో లోపించిరి. విశ్వనాథ పాదాంబుజము అను దివ్యవాక్కే అపారసంసారసాగరమును దాటవేయవచ్చునని శ్రీ శంకరాచార్యులను తెలిపియున్నారు*. అదిలేనిచో దాని దాటుట అసాధ్యమే యగును. ఏ ఇతర ఉపాయమున్ను అట్టు మనకీరాదు. భగవచ్ఛరణాగతియే ఏకైక మార్గము.

మాయను జయించవలెనని, లేక దాటవలెనని, దాని పాక్షికమొనర్చుకొనివారి పాదములు ఆశ్రయించవలెను. దానిని వశమొనర్చుకొనివారు పక్షాన్ పరమాత్మయే. కాబట్టి వారినే శరణులొందవలెను. కొన్ని భవనములయందు కాపలిక్కలుండును. అది యెవరిని లోపలికారనీయదు. కాని యజమానిని మంచి చేసికొనినచో అది లొంగిపోవును. అట్లే ఆ మాయయు భగవంతుని ఆశ్రయించినవారికి దారినొసంగును. తనమ్మక్తులగు మహాత్ములను భగవదాశ్రయమునే మాయను దాటియుండుటయుక ఆచారవేవకూడ ముముక్షువుల కెంతయో ఉపకరించును.

'తరన్తి' (నన్నాశ్రయించినవారు మాయను తప్పక దాటుదురు) – అని భగవానుడు విశ్వస్థమగ తెలియజేయుటవలన ఇక ఈ విషయమై వంకోచము పనికాదు. ప్రాపంచికవస్తువులను, ప్రాపంచికమనుజులను శరణుజొందుటవలన పరమార్థమున్ను మోక్షమున్ని చేకూరదు. దైవమును, దైవభక్తులనే ఆశ్రయించవలెను. 'మామేవ' (నన్నే) అని 'ఏవ' పదమును ప్రయోగించుటచే ఇతరమును దేవిని ఆశ్రయించక ఒక్క పరమాత్మనే ఆశ్రయించవలెనని సూచితమగుచున్నది. కావున ఎవరి తరణము వారిచేతులలోనేయున్నది. దైవము వాశ్రయించినచో తరింతురు. విషయములో నాశ్రయించినచో పతనమొందుదురు.

---

* అపార సంసార సముద్రమధ్యే
పమ్మజ్జతో మే శరణం కిమస్తి
గురో కృపాళో కృపయా వదైత
ద్విశ్వేశ పాదాంబుజమస్థిపోతం. (శ్రీ శంకరాచార్యులు)

శిష్యుడు:- దయామయా! అపారమగు ఈ సంసార సముద్రమున మునుంగుచున్న నాకు ఆశ్రయమేదియో తెలుపుము?

గురువు:- భగవానుని పాదపద్మము అను పటిష్టమైన నౌకను ఆశ్రయింపుము. తరించి పోవుము.

కాళ్ళు వ్యవస్థాపించబడినవాడై చిక్కని మరియు అందమైన చిక్కని వెంట్రుకలు మొలవడమును.

(భగవంతుని శరణుపొందినవారి వారికి అమృతత్వప్రాప్తి కార్యములుకలిగి, అశ్వర్యము, ఐశ్వర్యము గలిగియుండుట మొదలైనవియును.)

ప్ర:- మాయ అన్నదా?

జ:- (1) దైవమైన (అలౌకికమైనది) (2) త్రిగుణాత్మకమైనది (3) భగవంతుని సృష్టికర్తయైనది (4) దాటుటకు దుష్కరమైనది.

ప్ర:- అయితే ఆ భగవంతుని మాయను దాటుట ఎట్లు?

జ:- భగవంతుని శరణుపొందువారు, ఆశ్రయించువారు ఈ మాయాసముద్రమును అవలీలగా దాటగలుగుదురు. తక్కినవారు దాటలేరు.

॥ అయిను కొందరు భగవానుని ఏ శరణుపొందులేదో కారణమును ఎవరనుచున్నారు—

15.న మాం దుష్కృతినో మూఢాः ప్రపద్యన్తే నరాధమాः
మాయయాపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాः. 15

పదా:- దుష్కృతినः = పాపములుచేయువారును, మూఢాः = బుద్ధిహీనులను, మాయయా = మాయచే, అపహృతజ్ఞానాः = అపహరింపబడిన జ్ఞానముగలవారును, ఆసురమ్ = రాక్షసులయొక్క, భావమ్ = స్వభావమును, ఆశ్రితాः = ఆశ్రయించువారును, (అగు), నరాధమాः = నరులలోనిహీనులు (పాపులు), మామ్ = నన్ను, న ప్రపద్యన్తే = పొందులేరు (ఆశ్రయింపలేరు).

తా:- పాపములుచేయువారును, మూఢులును, మాయచే అపహరింపబడిన జ్ఞానము గలవారును, రాక్షస స్వభావమును (అసురగుణములను) ఆశ్రయించువారు వగు మనుజాధములు నన్ను పొందులేరు (ఆశ్రయింపలేరు).

వ్యాఖ్య:- భగవంతుని శరణుపొందువారు మాయను దాటుటయందు శ్రేష్ఠులని ముందు చెప్పబడినది. అయితే అందరును శరణుపొందుటలేదుగదా, కారణం ఏమని మరల ప్రశ్నించుట, మాయచే అపహరింపబడిన వివేకము గలవారు, అసురస్వభావము వారి యందువారు వగు అధములుతప్ప మిగతా అందరును భగవంతుని శరణుపొందుదురని ఇట్లు తెలుపబడినది. పైవారిలో పాపాత్ములనుటలోనే మాయను దాటుటకై ఎవరో

ముందుముందే కొట్టుకొనుచుందురు. అట్లనుట భగవంతుని పొందుటకు 'మాయ' కొక అడ్డంకి అనుది ఒక గమనింపగా, దాని ప్రభావముచే ప్రవేశించుట అసాధ్యమవ్వకూడదు. ఇచ్చటనూ, అది మన వ్యవస్థయను, జ్ఞానమను, స్థిరమైన వివేకమును పొందించవేయును. ఇటువంటి 'మాయయూ వ్యాఖ్యాత్మా' అని చెప్పబడి, అది లోన ప్రవేశించినచో వరుని 'నరాధముని'గ మార్చివేయును. దేవతను దానవుని రూపొందించును. విద్యని 'మాయ'ను జీవితమును 'మాయ' అనుటేమి? అనేక భావావేశములు, కామక్రోధాదులు, రాగద్వేషాదులు, వివిధవాంఛాదులు మున్నగునవి చుట్టుముట్టిన 'మాయ' యగును. కావున వివేకవైరాగ్యాదులచేతను, భగవద్భక్తి, భగవదాశ్రయములచేతను ఈ మాయ యను దొంగను వ్యవధులుపెట్టుకొనుటకు తొందర వివేయవలెను. అట్లు చేయనిచో ఈ శ్లోకమున చెప్పబడినట్లు మాయాగ్రహమునే మనుజాధమ మార్గములుగ, పాపిగ, నరాధమునిగ, అజ్ఞానిగ, రాక్షసునిగ ఏదోనొకటి దోర్చుగలదు.

ప్ర:- భగవంతుని ఎవరు ఆశ్రయింపరు?

జ:- (1) పాపులు (2) మూఢులు (3) నరాధములు (4) మాయచే అపహరింపబడిన వివేకముగలవారు (5) ఆసురస్వభావము ఆశ్రయించువారు (అజ్ఞానముగ వారు వారివారి స్వభావమున మునుగుచుందురు.

ప్ర:- మనుజుని జ్ఞానమును (వివేకమును) అపహరించేదు దొంగ ఎవరు?

జ:- మాయ.

॥ ఇక ఎట్లువారు భగవంతుని భజించెదరో తెలుపుచున్నారు—

16.చతుర్విధా భజన్తే మాం జనాాः సుకృతినోర్జున
ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ. 16

పదా:- భరతర్షభ = భరతవంశశ్రేష్ఠుడవు, అర్జున = ఓ అర్జునా!, అర్తः = ఆర్తిగల వున్నవారు, జిజ్ఞాసుः = (భగవంతుని) తెలిసికొనగోరువారు, అర్థార్థీ = ధనము (సంపత్తి) పొందింపవారు, జ్ఞానీ చ = (అట్ల) జ్ఞానముగలవారును (అగు ఏ), చతుర్విధా = నాలుగు విధములైన, సుకృతినः = పుణ్యాత్ములు, జనాాः = జనులు, మామ్ = నన్ను, భజన్తే = పొందుచున్నారు (భజించుచున్నారు).

తా:- భరతవంశశ్రేష్ఠుడవు ఓ అర్జునా! ఆర్తిగలవారును, (భగవంతుని) తెలిసికొనగోరువారు, ధనము (సంపత్తి) పొందింపవారు, (అట్ల) జ్ఞానముగలవారు, ఈ ఏ నాలుగువిధములైన పుణ్యాత్ములను జనులు నన్ను పొందుచున్నారు (భజించుచున్నారు).

వ్యాఖ్య- భగవంతుని సేవించువారి విషయమై ఇదివఱకు చెప్పబడినది. ఇక సేవించువారిలోర్చి ఇటు చెప్పబడుచున్నది. (1) ఆర్తుడు (2) జిజ్ఞాసువు (3) ధన్వి (4) జ్ఞాని - అను నాలుగు రకములవారు పరమాత్మ నాశ్రయించుచుందురని యిట పేర్కొనబడినది. వీరందఱును విధియో విధముగ భగవంతుని స్మరించుచున్నారు. కావున అందఱును పుణ్యాత్ములేయని చెప్పబడినది. అయితే ఏ హేతువునే ప్రేరితులై వారు పరమాత్మను సేవించుచున్నారో దానియొక్క తారతమ్యముచేతనే వారిలో భేదమేర్పడినది.

అందు మొదటివాడగు ఆర్తుడు ఏదైన ఆపత్తు తటస్థించినపుడు భగవంతుని స్మరించును, ప్రార్థించును. ఏదైన రోగబాధ గలిగినపుడుగాని, చోర వ్యాఘ్రాదుల వలన కీడు సంభవించినపుడుగాని, ఏదైన యితర కష్టము సంభవించినపుడుగాని పరమేశ్వరుని వెంటనే స్మరించును. అట్టి దుఃఖాత్మకమగుచున 'ఏడుకొండలవాడు' గాని మఱియొక దేవుడుగాని అతని స్మృతిపథమునకు వచ్చును. ఈ తరగతికి చెందినవారు ఇహంలో చాలమంది కలరు. కష్టములలో దేవునకు మ్రొక్కుకొనువారు, మరువులు కట్టుకొనువారు మున్నగువారందఱు ఈ తరగతికిచెందినవారే. ఎట్టున్నను ఏదియో నెపమున భగవంతుని స్మరించులండట్టే వారు పుణ్యాత్ములలోనే జమకట్టబడిరి.

ఇక రెండవవాడు జిజ్ఞాసువు. భగవత్తత్త్వ మెట్టిదో తెలిసికొనవలెనంచువాడు. ప్రపంచములో ఇహము కోల్పుకొంది యున్నప్పటికిని ఇట్టి దైవజిజ్ఞాసకులవారు చాల అరుదుగనుందురు. కంటికి కనిపించు దృశ్యపదార్థములనుగూర్చి జిజ్ఞాసయే యొక్కవ మంది కలిగియుందురు. మఱియు వానిగూర్చియ అన్వేషణ (Research), విచారణ, పరిపాదనలందే కాలము గడుపుచుందురు. దేవునిగూర్చి వారు పట్టించుకొనరు. అసలు దేవుడొకడు ఉన్నాడనియే వారిలో కొందఱు నమ్మరు. కావున దైవజిజ్ఞాస కంటారు గావ్యూరే, పుణ్యాత్ములే యగుదురు. వారు అధ్యాత్మక్షేత్రమున అడుగుపెట్టిరి. ఇక క్రమక్రమముగ వారు పాధవపై పైకిపోవుదురు. 'జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే' — అని గీతాచార్యులు దైవజిజ్ఞాసకులవారు శబ్దబ్రహ్మమును అనగా శాస్త్రోక్త కర్మానుష్ఠానమును అతిక్రమించిపోవుచున్నారని యిదివఱలోనే చెప్పియుండిరి. అట్టి జిజ్ఞాసు బాహ్యానుష్ఠానము వంటనే జీవుడియం దుదయించుచున్నది.

మూడవవాడు 'అర్థార్థి' అనగా ధనము కొఱకు, పంచదలకొఱకు, ఐశ్వర్యము కొఱకు మాత్రము భగవంతుని భజించువాడు. అతని ఉద్దేశ్యము దేవుడియందుభక్తియనే అనుభూతిని ప్రాపించుకొనుటకంటె అధిపత్యమొందుటయేయనుటయే. ఈతడును విధియో కాలమునే భగవంతుని స్మరించుచున్నాడు కనుక పుణ్యాత్ముడేయని చెప్పబడినది.

ఇక నాల్గవవాడు జ్ఞాని. భగవత్తత్త్వము చెప్పగ తెలిసినవాడు, అనుభూతమొందు కొనినవాడు. ఆత్మానాత్మవివేకము గలవాడు. వ్యష్ట్యపాసకులందఱిలో మిన్న యైనవాడు. అతడు విరంతరము నిత్యమైనట్టిదగు ఆత్మయందే భక్తిగలిగి, ఆత్మనే స్మరించును, ధ్యానించుచుండును. అర్థునివలె, అర్థార్థివలె ఒకానొక కోరికతో నతడు భగవంతుని స్మరించువాడుకాడు. అతడు వివిధమైన కామ్యబుద్ధియులేక యుండును. కనుకనే ఈశ్వర వారందఱిలోనుండు ఈతడే ఉత్తముడని రాబోవు శ్లోకములో భగవానుడు తెలియజేయు దురు. ఈ ప్రకారముగ నలుగురును పరమాత్మను విధియో విధముగ భజించుచుండుట అందఱును పుణ్యాత్ములేయని యిట తెలుపబడినది. ఆర్తభక్తులలో గజేంద్రుడు మున్నగువారిని, జిజ్ఞాసుభక్తులలో పరీక్షిత్తు, ఉద్ధవుడు మున్నగువారిని, అర్థార్థభక్తులలో సుగ్రీవ ధ్రువాదులను, జ్ఞాని భక్తులలో శుక, నారద, వ్యాస, ప్రహ్లాదాదులను పేర్కొనవచ్చును.

ప్ర:- భగవంతుని సేవించువా రెన్నితరములు? వారెవరు?

ఉ:- నాలుగు రకములు. వారు క్రమముగ (1) ఆర్తుడు (2) జిజ్ఞాసువు (3) అర్థార్థి (4) జ్ఞాని.

అ॥ ఈ నలుగురిలో జ్ఞాని శ్రేష్ఠుడని పలుకుచున్నారు—

17. తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః. 17

టీ:- తేషాము = వారి (ఆ నలుగురి)లో, నిత్యయుక్త = ఎల్లపుడును పరమాత్మతో గూడియుండువాడును, ఏకభక్తి = ఒక్క పరమాత్మయందే భక్తిగలవాడును (అగు), జ్ఞాని = (ఆత్మ) జ్ఞాని, విశిష్యతే = శ్రేష్ఠుడనుచున్నాడు, జ్ఞానిన = (ఆత్మ) జ్ఞానికి, అహమ్ = నేను, అత్యర్థమ్ = మిక్కిలి, ప్రియః హి = ఇష్టుడుగదా!, సః చ = అతడును, మమ = నాకు, ప్రియః = (మిక్కిలి) ఇష్టుడే.

భా:- వారి (ఆ నలుగురి)లో నిత్యము పరమాత్మతో గూడియుండువాడును, ఒక్కపరమాత్మయందే భక్తిగలవాడును జ్ఞాని శ్రేష్ఠుడనుచున్నాడు. అట్టి జ్ఞానికి నేను మిక్కిలి ఇష్టుడైనవాడను; అతడును నాకు మిగుల ఇష్టుడే.

వ్యాఖ్య- రెండవ శ్లోకములో చెప్పబడిన నలుగురు భక్తులలో ఎవరు శ్రేష్ఠులో ఇటు వివరించుచున్నారు. వారందరిలో జ్ఞానియే ఉత్తముడని చెప్పబడినది. ఏ రీతిని, అతనిలో తక్కిన ముగ్గురికిలేని రెండు విశిష్టగుణములు కలవు - అవియే (1) నిత్యయుక్తత్వము (2) ఏకభక్తి.

(1) నిత్యయుక్తత్వమనగా విరంతరము పరమాత్మతో (ధ్యానములో) నిండియుండుట. అనగా జ్ఞాని విరంతరము అత్యధ్యానపరుడై అత్యధికమగు ప్రీతిగల

యుండునని భావము. తక్కినవారగు అర్థార్థి, జిజ్ఞాసువు, ఆర్తుడు అపుడపుడు హరి మును స్మరించుచుందురు. వారు అనిత్యయుక్తులు (Part-timed devotees). వారు కొంతకాలము హరిచింతనజేసి తదుపరి ప్రపంచకార్యములందు ప్రవేశించి హరిమును మఱచుచుందురు. జ్ఞానియే సర్వకాలసర్వావస్థలయందును భగవంతునితో (ఆత్మతో) గూడి యుండును. అదియే నిత్యయుక్తత్వము. నిరంతరము హెచ్చగు (జ్ఞానము) నందుండుటనే అచ్చటివారి దరిని చేరుటి (అజ్ఞానము) రానేరదు. కాబట్టియే వారు మాయామోహమును జయించి పరోక్షాస్పష్టులై చెప్పొందుచున్నారు. తక్కినవారు 'నిత్యయుక్తులు' కానందునే కొంతకాలము భగవంతుని విస్మరించుటవలన వారియందు అవిద్యచేరుటకు అవకాశ మున్నది. సాధకులగువారు ప్రారంభమున కొంతకాలము భగవద్ధ్యానముచేసికొని తదుపరి కొంతకాలము ఇతరవిషయములు విచారించినప్పటికిని, క్రమక్రమముగ ఆ ధ్యానకాలమును, హరిస్మరణమందును హెచ్చుకొనుచుపోయి తుదకు నిరంతర హరిస్మరణాభ్యాసమును చేకుర్చుకొనగలరు. అపుడే యీతడు హరిభక్తులందరిలోను అగ్రగణ్యుడై యుండగలడు. అట్టివాడే 'నిత్యయుక్తుడ'గు జ్ఞాని. అట్టి జ్ఞానికే తక్కిన భక్తులందరిలోను భగవానుడు ప్రథమస్థానము (First mark) నొసంగును.

ఇక జ్ఞానియొక్క రెండవలక్షణము 'ఏకభక్తి'. అనగా జ్ఞానికి రెండుమూడుభక్తులు ఉండవనియు ఒకేభక్తియనియు అర్థము. అతనిది పంచభక్తి, నవభక్తి, శతభక్తి కాదు. ఏకభక్తి. అనగా ఒక్క పరమాత్మయందు తప్ప మఱియేనియందును భక్తిలేనివాడు. ప్రపంచములోని అనిలో కొందఱికి ధనమందు భక్తి, కొందఱికి కీర్తియందు భక్తి, కొందఱికి భార్యయందు భక్తి, కొందఱికి అధికారమందు భక్తి, మఱికొందఱికి విషయభోగములందు భక్తి యుండును. కాని జ్ఞానికో ఒక్క భగవంతునియందు (ఆత్మయందు) తప్ప తక్కిన దేనియందును భక్తియుండదేరదు. తక్కినవారికి అనేక విషయములందు ప్రీతియుండు టవలన, ఏకభక్తి లేనందునలన మనస్సు చంచలముగానున్నదై ఒకేవస్తువునందు ఏకాగ్రత, నిష్ఠ లేనిదియుండును. ధ్యానవిషయం దిచంచలత వనికిరాదు. ఒకే దైవమస్తువునందు ఆత్మయందు దృష్టి ఏకాగ్రముగ నిలువనలేదు. భగవద్వ్యతిరిక్తములగు వస్తువులపై దృష్టి వెడలిపోదాము. ఇదియే ఏకభక్తి. ఇట్టిది జ్ఞానికి కలదు. కనుకనే యీతడు భక్తులందరిలోను భగవద్దృష్టియందు పరోక్షరిస్థానము పొందగలిగియుండుటకు కారణము.

'అత్యర్థమే' (మిక్కిలి) అని చెప్పబడుటవలన అట్టి జ్ఞానికి భగవంతునియందు అనన్యప్రీతియుండునని తెలియుచున్నది. జ్ఞానిదృష్టియందు దృశ్యవస్తువులన్నియు నశించి పోవునవే గావున వానియందాతడు ప్రీతిగొనడు; శాశ్వత పరమాత్మయందే మిక్కిలి ప్రేమించును. ఈ ప్రకారము భక్తుడెవరు భగవంతుని ప్రేమించునో, భగవంతుడును భక్తుని ప్రేమించుచున్నాడు. 'ప్రేమము ప్రియం' (అతడు వీరు మిక్కిలి ప్రియులు) అను

వాక్య మీయర్థమునే సూచించుచున్నది. ప్రపంచిక విషయమొక్క ప్రేమమును పెంపొందించుట మంచిదైనను దైవమొక్క ప్రేమమును పెంపొందించుట ఇంకను మంచిది. అది జీవన్ముక్తియొక్క ఆరోగ్యమే అయియున్నది. అట్టి స్థితియే నారాయణ సన్న సాన్నిధ్యమగును. ఇతరులు మెచ్చినచో ఏ కార్యమైనా లభించును. భగవంతుడు మెచ్చినచో మోక్షమే లభించును.

ఈశ్లోకమున జ్ఞానికి 'ఏకభక్తి' యుండునని చెప్పుటవలన వాస్తవముగ భక్తికి జ్ఞానమునకును భేదములేదని తేటతెల్లమగుచున్నది. జ్ఞానికి భక్తియుండును, భక్తునకు జ్ఞానముండును. ఒకటి యొక్కువ, ఒకటి తక్కువ అను భావమే లేదు. అందులోను చూచుకొనినచో ఈవిషయము అన్నియు చక్కగా తెలియగలవు. పరాశ్మాయుండు భక్తి, జ్ఞానము, ధ్యానము అన్నియు ఒకటేయే యుండును.

ప్ర:- హైవశక్తిని నిలుగురు భక్తులలో ఎవరు శ్రేష్ఠులు?

ఉ:- జ్ఞాని.

ప్ర:- ఎందువలన?

ఉ:- అతనికి (జ్ఞానికి) (1) నిత్యయుక్తత్వము (నిరంతరహరిస్మరణము) (2) ఏకభక్తి - అను రెండు విశిష్టగుణములు కలవు. అవి తక్కినవారికిలేవు. కావున అతడు శ్రేష్ఠుడు.

ప్ర:- జ్ఞానికి ఈ ప్రపంచమున అందఱికంటెను మిక్కిలి ప్రేముడెవరు ?

ఉ:- భగవంతుడు.

ప్ర:- భగవంతునకు అందఱికంటె మిక్కిలి ప్రేముడెవరు?

ఉ:- జ్ఞాని.

ప్ర:- కావున, ఇమలయొక్క కర్తవ్యమేమి?

ఉ:- 'ఏకభక్తి' రూపమగు జ్ఞానమును సముపార్జించుకొనుటయే భగవంతునకు అత్యంతప్రియులగుటకై యత్నించవలెను.

ఆ॥ అయితే తక్కిన భక్తులమాటేమిటనిన, వివరించుచున్నారు—

18. ఉదారా: సర్వ ఏవైతే జ్ఞానీత్యాత్మైవ మే మతమ్
ఆస్థితః స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్. 18

టీక:- ఏతే సర్వే = వీరందఱును (పైన చెప్పిన నలుగురు భక్తులు), ఉదారా: ఏవ = సంపదారే, జ్ఞానీతు = జ్ఞానియున్నచో, ఆత్మ ఏవ = నిజ (ఆత్మ = అని) మే = నాయొక్క,

మనమే = అంతఃకరణము, పరః = పరుడుగా, సః = అతడు, యుక్తాత్మా (ఏవ) = వానిలో మనస్సును స్థిరముగా నిలిపినవాడై, మాం హి = నన్నే, అనుత్తమామ్ = సర్వోత్తమమైన, గతిమ్ = ప్రాప్యస్థానముగా, ఆస్థితః = (నిశ్చయించి) ఆశ్రయించుకొనియున్నాడు.

భా:- వీరందరిలోను (పైవరికివేసిన వలుగురు భక్తులు) మంచివారే. కాని అందు జ్ఞానియో పాక్షాత్ నేనేయని నాయభిప్రాయము. ఏలయనగా అతడు నాయందే చిత్తమును స్థిరముగ నెలకొల్పి నన్నే సర్వోత్తమమైన ప్రాప్యస్థానముగ నిశ్చయించి ఆశ్రయించు కొనియున్నాడు.

వ్యాఖ్య:- పైనచెప్పిన వలుగురు భక్తులలోను జ్ఞాని శ్రేష్ఠుడని చెప్పినంత మాత్రమునే భక్తినవారు తీసివేయదగినవారని అర్థముకాదు. వారున్ను మంచివారే. భక్తిలేని పామర వ్యక్తులకంటె వారెంతయో ఉత్తములు. ఎందుకనగా వారు శ్రద్ధతో ఏదియోవిధముగ పైవరమును ఆరాధించుచునేయున్నారు. కాబట్టి వారందరిని 'ఉదారులు' (మంచివారే) అని భగవాను డిచట వేర్కొనియున్నారు. అయితే వారందరిలోను జ్ఞానియొక్క అంతస్తు వెర్రది. అందులకు కారణము నిరంతర భగవచ్చింతనచే అతడు పాక్షాత్ భగవత్స్వరూపుడే యగుచున్నాడు. 'బ్రహ్మవిద్బ్రహ్మైవ భవతి' — 'బ్రహ్మవేత్త పాక్షాత్ బ్రహ్మమేయగుచున్నాడు' అని శ్రుతియు వక్కాణించుచున్నది. నమ్రదమువెడిన వడగండ్ల సముద్రమావమే యగునట్లు, జ్ఞానియొక్క చిత్తము బ్రహ్మమునందు లయమై బ్రహ్మాకారముగనే పరిణమించుచున్నది. కనుకనే జ్ఞానికిని భగవంతునకును భేదములేదని యిట పరిణమించిరి. 'మేమతమ్' - (ఇది నానిశ్చయము) - అని భగవానుడు చెప్పుటవల్ల ఈ వాక్యములయొక్క పరమతాత్పర్యము వెల్లడియగుచున్నది.

భక్తిన మున్నగు భక్తులు ద్వైతప్రపంచమున తిరుగాడుచుందురు. జ్ఞాని అద్వైత పీఠములో విహరించుచుండును. భగవంతుడు తనకంటె వేఱుగమన్నారని తలంచి ద్వాపంయము ప్రారంభస్థితిలో అరుగుచుండును. ఆరూఢస్థితిలో భగవానుడు తనకంటె వేఱుగనుండడు. ధ్యాత ధ్యేయమై యున్నను. జీవుడు శివుడగును. ఇట్టిస్థితి నిరంతర ఆత్మచింతనచేతను, అపరోక్షవిజ్ఞానముచేతను, వాసనాక్షయము వలనను గలుగ గలదు. కనుకనే 'యుక్తాత్మా' అని చెప్పబడినది. జ్ఞాని ఆత్మయందే తనచిత్తమును నిరంతరము నిలుపగ మొగ్గుచుండునని భావము.

ఆత్మవిదుని, బ్రహ్మవిదుని 'అనుత్తమాం గతిమ్' — సర్వోత్తమమగు గతిగా, పర గా వర్ణించుటవల్ల ప్రపంచములోని సమస్తశాస్త్రవిదులు దానికిందు అల్పము లనియే తేలుచున్నది. కావున పరుగాము ప్రయత్నపూర్వకముగ అట్టి సర్వోత్తమబ్రహ్మవిదు కాంతే యుండి జీవితమునకు ధన్యము గావించుకొనవలయును.

ఈయధ్యాయ శ్లోకములు పూర్తి అద్వైతస్థితి వర్ణించబడినది. భక్తుడు పాక్షాత్ భగవంతుడుగా మారిపోవుట ఇచట తెలుపబడినది. జీవితపరమావధి అదియే. ద్వైతమునందు

భగవంతుడు ఒకింతదూరములోనుండును. విశిష్టాద్వైతములో ఇంకను దగ్గరగా నచ్చును. అద్వైతములో ఇంకను దగ్గరకువచ్చి తానే భగవంతుడనా మారిపోవును. కనుకనే జీవన్ముక్తులగు మహాపురుషులను పాక్షాత్ పైవరముగ అనుకరించుచుందురు. 'ద్వ్యవహారపరోవారః' — రెండుచేటులంతో వారాత్మ విష్ణువు — అను వాక్యము వారికే చెల్లును. వారికి భగవంతునకు ఏ మాత్రము ఎడములేదు. అట్టి అద్వయజ్ఞానస్థితి కలుగువఱకు ముముక్షువు నిరంతరము అభ్యాత్మపారవ వెలువునే యుండవలెను. ప్రతివారును అట్టి జ్ఞాన పరాకాష్ఠస్థితిని ఎప్పటికైనను పొందవలెయుండును. కర్మ, భక్తి, ధ్యానాదులన్నియు తుట్టతుదకు ఈ జ్ఞానస్థితినే కలుగజేసి ముక్తికి హేతువులై వరగును. కనుకనే భగవానుడు జ్ఞానమునకు, జ్ఞానికి ఇట్టి అధిక్య మొసంగుటకు కారణమిది.

ప్ర:- పైన చెప్పిన వలుగురు భక్తులు ఎట్టివారు?

ఉ:- అందరును చాల మంచివారే.

ప్ర:- అయితే అందు జ్ఞానికి ఎందుల కాధిక్యత మొసంగెను?

ఉ:- జ్ఞానికిని భగవంతునకును భేదముండదు. జ్ఞాని పాక్షాత్ భగవంతుడే యగుచున్నాడు. అందువల్ల (జ్ఞానీత్వాత్మైవ మేమతమ్)

ప్ర:- ఏ కారణమునే జ్ఞాని అట్టి భగవత్స్వరూపమును పొందును?

ఉ:- అతడు తన మనస్సును చక్కగ నిగ్రహించి ఆత్మయందు స్థపించి (యుక్తాత్మా) అట్టిచో పరమగతిగా పెంచి అందే స్థితుడై యుండును కావున.

ఆ॥ అట్టి జ్ఞానులు లోకములో చాల అరుదని చెప్పుచున్నారు—

19. బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్మాం ప్రపద్యతే
వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః. 19

పదా:- బహూనామ్ = అనేకములైన, జన్మనామ్ = జన్మములయొక్క, అన్తే = చివర, జ్ఞానవాన్ (ఏవ) = జ్ఞానంకలుడు (అయి), మామ్ = నన్ను, ప్రపద్యతే = పొందుచున్నాడు, వాసుదేవుడే (భగవంతుడే) అని (తెలిసికొని), సర్వమ్ = సమస్తము, ఇతి = అని, సః మహాత్మా = అట్టి మహాత్ముడు, సుదుర్లభః = (లోకములో) మిక్కిలి అరుదు.

భా:- అనేకజన్మలయొక్క అంతమున మనుజుడు జ్ఞానవంతుడై సమస్తము వాసుదేవుడే (భగవంతుడే) యను సద్బుద్ధిగల్గి నన్ను పొందుచున్నాడు — అట్టి మహాత్ముడు లోకములో చాల అరుదు.

వ్యాఖ్యా- వీరు అనాదికాలమునుండి ఈ సంసారచక్రమున పరిభ్రమించుచున్నారు. కృపీటుకార్యచేతఁబుట్టి దొరికిన మనుష్యజన్మమున మానవుఁడై జన్మించుచున్నారు. అట్లు జన్మించిన ప్రతిమానవుఁడును ముక్తికొఱకై ప్రయత్నించుచుండరు. ఏ కొందఱుమంది పుణ్యాత్ములో ప్రయత్నించుచున్నారు. అట్లు ప్రయత్నించువారిలోను ఏ ఒకానొకఁడుఁదో అత్మజ్ఞానమొంది తరించిపోవుచున్నారు*. ఒక్కొక్క జన్మయందు జీవుఁడు కొంతకొంత అధికపుణ్యమును సంపాదించుకొనుచుండగా ఎట్టకేలకు ఏ ఒకానొక జన్మయందో జీవుఁడు ఆర్యాత్మిక సాధనంచేతను, పరమేశ్వరుని అనుగ్రహముచేతను అతనికి జ్ఞానముదయించును. అపుడు సమస్తమును భగవన్మయముగ, ఆత్మమయముగ, 'వాసుదేవమయముగ' నుండును. అట్లు సర్వాత్మదృష్టిగలవాఁడై జ్ఞాని భగవత్సాక్షాత్కారము పొందుచున్నాఁడు. ఎన్నిజన్మల పుణ్యాధిక్యతచేతను, పురుషప్రయత్నబలముచేతను, సాధనాతిశయముచేతను జీవునకుఁబట్టి మహాత్తరమదని తోఁకరాదును. జ్ఞానవంతుఁడగుటయాగ్యము చేకారును. కనుకనే జ్ఞానవంతులను మహాత్ములు లోకములో చాల అరుదు(సుదుర్లభులు) అని భగవానుఁడు వేర్కొనిరి. 'దుర్లభ' అని చెప్పక 'సుదుర్లభ' అనిచెప్పుటవలన అట్టివారు మాటికి కోటికి ఏ ఒకానొకఁడో ఉందురని భావము.

అయితే, ఇంకను అనేక జన్మలకైనను జ్ఞానవంతుఁడనగలఁడుననిని తలంచి శోకమగ నమున మహాత్మా, ఇంతవరకు గడచిన జన్మలన్నియు ఆ అనంతకోటిజన్మంని భావించి తజన్మయుండే కడతేరుటకై, జ్ఞానమును పొందుటకై ప్రయత్న మాచరింపవలెను. అట్టి జ్ఞానమును పొందినది లేనిది తెలిసికొనుటకై భగవాను క్షేత్రమున పెట్టి పరీక్ష (Test) వొకదానిని నిర్వహించియున్నారు. 'అంతయు వాసుదేవమయముగ (భగవన్మయముగ ఆత్మమయముగ) తనకు కానవచ్చుచున్నదా?' అని పారకుడు తనలో పరీక్షించుకొనుచుండవలెను. ఆవిధముగ కానుపించినచో నామరూపములే కనుపించుచో సాధన ఇంకను నిరపేక్షము కాలేదని తలంచి ధ్యానవిచారణాద్యభ్యాసములను పీవ్రతరముగావించవలెను. జ్ఞానప్రాప్తికి గుఱుతు ఈ 'సర్వఖల్విదంబ్రహ్మ' (అంతయు బ్రహ్మమే) అను సిద్ధాంతమునొక్క అనుభూతిని పొందుటయే యగును. ప్రారంభస్థితిలో మనకాఁ దేవుని ఏ గుడియందో, ఏ చిత్రపటములోనో, ఏతీర్థమందో చూచుము. ఆరూఢస్థితియందు ఆ దేవునే సర్వత్ర చిత్రించగలఁము. 'జగమంతా రామమయమే' అనుస్థితి వీరూరును.

ఈ శ్లోకమున 'బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్' అని చెప్పినచోట జ్ఞా అనేక జన్మలైనపిదప మోక్షమునొందునని అర్థముకాదు. అనేక జన్మలకు మనుజులు జ్ఞాన మందుటై మోక్షమునొందుననియే అర్థము. ఏ క్షణమున జ్ఞానమును పొందితో ఆ క్షణమునవే మోక్షము లభించుగాందు.

* (1) యతతా మపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః (7-3)
(2) అనేకజన్మ సంసిద్ధస్తతో యాతి పరాంగతిమ్ (8-15)

అంతయు భగవన్మయముగాంచు జ్ఞానమంతయు నీకూర్చుదు 'మహాత్మా' అను బిరుదు వొందగలదు. అట్టి బిరుదము సంపాదించుటకై నిర్వహించు దృష్టిగలిగి 'సామాన్యాత్ముఁడు'గ నుండరాదు. విశాలదృష్టి నవలంబించి 'మహాత్ముఁడు'గ మారిపోవలెను. అప్పుడే జన్మము పార్థకమగాగలదు.

ప్రశ్న:- జీవుఁడు మోక్షము నెపుడు పొందగలఁడు ?

ఉ:- జ్ఞానవంతుఁడైనపుడు.

ప్ర:- జ్ఞా నెపుడు పొందును ?

ఉ:- అనేక జన్మలందలి ఆధ్యాత్మసాధనచే పక్వకము చొందిన జన్మయందు పొందును.

ప్ర:- జ్ఞాని యుట్టిలక్షణము గల్గియుండును ?

ఉ:- అంతయు వాసుదేవమయముగ (భగవన్మయముగ, ఆత్మమయముగ) అను భావము గల్గి యుండును.

ప్ర:- లోకములో 'మహాత్ము' ఎవరనవచ్చును ?

ఉ:- జ్ఞానియే.

ప్ర:- అట్టి జ్ఞానులు లోకములో ఎందరా నుందురా ?

ఉ:- ఉందురు. వీలానాకొఁదీ అల్పులుండును. వారు మహాత్ములు.

ప్ర:- ఒకరు జ్ఞాని అగునా కాదా యని పరీక్షించుటకు ఉపాయమేమి ?

ఉ:- అతని దృష్టిలో అంతయు వాసుదేవమయముగ మన్నదా లేదా యని తెలిసికొనవలెను.

॥ కోరికలతో గూడి ఇతరదేవతం వారాధించువారినిగురించి చెప్పుచున్నాము—

20. కామైస్తై స్తై ర్హృతజ్ఞానాః ప్రపద్యన్తేఽన్యదేవతాః
తం తం నియమమాస్థాయ ప్రకృత్యా నియతాస్వయా. 20

పదా:- స్వయా = తమయొక్క, ప్రకృత్యా = ప్రకృతి (జన్మాంతర సంస్కారము) చేత, నియతాః = ప్రేరేపింపఁబడిన మనుజులు, తైస్తైఃకామైః = అయా (వివిధములైన) కోరికలచేత, హృతజ్ఞానాః = అపహరింపఁబడిన వివేకముగలవారై, తం తం నియమమ్ = అయా (దేవతారాధన సంబంధమగు) నియమములను, ఆస్థాయ = అవలంబించి, అన్యదేవతాః = ఇతర దేవతలను, ప్రపద్యన్తే = భజించుచున్నారు.

తా:- (కొందరు) తమయొక్క ప్రకృతి (జన్మాంతర సంస్కారము) చే ప్రేరేపింపబడినవారై వివిధదేవతలందరి కోరికలచే వివేకమును గోల్పోయి, దేవతారాధన సంబంధమైన ఆ యా విధములలో నియమించి ఇతర దేవతలను భజించుచున్నారు.

వ్యాఖ్య:- కొందరు పరమాత్మనుగూర్చి ధ్యానించక వివిధనియమాదులందమైన కోరికలు పెంపొందుటకై ఇతరదేవతలం వారాధించుచున్నారు. దానికి కారణము వారు తమ వివేకము గోల్పోవుటయేయని ముందు తెలుపబడినది. అది యెట్లుపోయినది? కోరిక అను దొంగలు వారిప్రాపకమున ప్రవేశించి వారిజ్ఞానమును (వివేకమును) హరించి మోసగించి (కామైః హృతజ్ఞానాః). తత్ఫలితముగ వారు ఆత్మయొక్క గాంభీర్యమునెఱుంగలేక, పరమాత్మనుపేరంటు విడిచిపెట్టి ఇతరదేవతం వారాధించుచున్నారు. తత్సంబంధమైన విధములను, నియమములను అనుసరించుచు వారిని భజించుచున్నారు. వారి ఆరాధనఫలము కోరికలు పెంపొందుటయేకాని మోక్షముకాదు. కావున మోక్షము వలెనని తీవ్రవైరాగ్యయుతులగు పాఠకు లంవలంబించదగిన పద్ధతి యిదికాదు. కోరిక అను అంతముచేకొని, ఇంద్రియములను నిరోధించి హృదయస్థపరమాత్మను వీరంతరము ధ్యానించుటయే ముక్తికి మార్గము.

'కామైః హృతజ్ఞానాః' – అని చెప్పుటవలన వివిధవాంఛలు విజ్ఞానమును హరించి వేయునని, వాటివెనుకపడు వ్యక్తిమునుచున్నది. కావున భగవద్భక్తిమున మహాప్రమాద అకములగు వానిని విజ్ఞులు తెల్పుచారు.

ఈ అధ్యాయమున 15వ శ్లోకమున చెప్పబడిన 'మాయయాపహృతజ్ఞానాః' – కోరికలచే అపహరింపబడిన జ్ఞానములు మూఢులకును, ఈ శ్లోకమున చెప్పబడిన 'కామైహృతజ్ఞానాః' – కోరికలచే అపహరింపబడిన జ్ఞానములుగలవారికిని చాల తారతమ్యములుండును. మొదటివారు తమోగుణప్రేరితులు. వీరు వస్తుగుణ రహస్యము మిక్కిలిమంగ గుణము కలవారు. వీరికి దైవమందు విశ్వాసమొకలదు, వారికిలేదు.

ప్రశ్న:- తమయొక్క జ్ఞానము హరించివేయునది ఏది?

ఉత్తరం:- కోరిక, విషయాలు.

ప్రశ్న:- అది యిట్లు జరుగుచున్నదని?

ఉత్తరం:- అన్నంతా విషయపంచ్యాకులంచే.

ప్రశ్న:- అట్లయిన మనుజుడేమిచేయుచున్నాడు?

ఉత్తరం:- జ్ఞానము పోగొట్టుకొని పరమాత్మను విడిచిపెట్టి ఇతరదేవతం వారాధించుచున్నాడు.

ఆ! అదా దేవతారాధనలకు మంగు ఫలితమును రెండుశ్లోకములద్వారా చెప్పచున్నారు —

21. యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్. 21

పదవిభాగము:- యః యాం భక్తః = ఏ యే భక్తుడు, యాం యాం తనుం = ఏ యే (దేవతా) రూపమును, శ్రద్ధయా = శ్రద్ధతో, అర్చితుమ్ = పూజించుటకు, ఇచ్ఛతి = కోరుచున్నాడో, తస్య తస్య = వానివానికి, తాం శ్రద్ధామ్ ఏవ = దానిపట్ల తగిన శ్రద్ధనే, అచలామ్ = స్థిరమైన, దానిని, విదధామి = చేయుచున్నాను.

తా:- ఏ యే భక్తుడు ఏ యే (దేవతా) రూపమును శ్రద్ధతో పూజించవలెనని చున్నాడో, దానిదానిపట్ల తగిన శ్రద్ధనే వానివానికి నేను స్థిరముగ గలుగజేయుచున్నాను.

వ్యాఖ్య:- మనుజుడు పరమాత్మనాక ఇతరదేవతలను ఆరాధించుచున్నంత మాత్రమున వారిపై వారు కీలుక మహింపరు. పైపెచ్చు ఆ యా దేవతంబరిమితం ఆరాధించి, శ్రద్ధను దృఢపఱుచుదురు (అచలాంశ్రద్ధాంవిదధామి). అహా! పరమేశ్వరుడెయొక్క దయాఔదార్యమెట్టిది. అయితే భక్తిశ్రద్ధంతో పూజించుండి భజించువారికి మాత్రమే సహాయము చేయుదురు. అది దేవతారాధికారు. కనుకనే 'శ్రద్ధయా' అను పదము చేర్చబడినది. అట్టి శ్రద్ధగలిగియున్నవారికి ఆ శ్రద్ధ వంటను తాము బలపఱచెదనని శ్రీకృష్ణపరమాత్మ అవధిచ్చిరి.

హిందూమతములోగల విశిష్టతయే ఇది. ప్రతివారిమ్మ వారివారి సంస్కారము ననుసరించి తగిన మార్గమును వెతుకుకొనుటకు, తగిన దేవతను ఉపాసించుటకు సంపూర్ణమగు స్వేచ్ఛ దీవిదుండుగలదు. నిమార్గములుండా పోయినను, ఎవరి అభిప్రాయంమొరి ముందుకోసమ తుట్టతుద కందఱమ్ము గమ్యము అత్మనే చేరువలెయుండును. అట్టి పరమాత్మరూపాపేక్ష్యమును చేరుటకు వారివారికి తగిన మార్గమును, తగిన ఇష్టదేవతను వారు ఎన్నుకొనవచ్చును. అయితే భక్తిశ్రద్ధంతో పురోగమనము సాగించుచుండవలెను. గమ్యమునుగూర్చి మెల్లగా వదలినను, త్వరగా వదలినను నడక మాత్రము ఆపకూడదు. మఱియు ఇష్టమునైపుడే వదలవలెనొనని మొదటకు వదలగూడదు. ఈ రెండు పదు మనుంచే మనుజుడు ఎన్నటికైనను పరమపేక్ష్యమగు అత్మనేపుని చేరుకొనుండు. ఇతర దేవతం ఉపాసించువారి భక్తిశ్రద్ధలను భగవాను డేం స్థిరపఱచుచున్నారనా, వారిట్టి దృఢవిశ్వాసమే ఎన్నటికైనను దేవదేవుడగు పరమాత్మను పొందింపజేయునే. కాబట్టి వారికి తమతమ మార్గములు అమలపరచుటకు స్వేచ్ఛయు, అన్నిటిపై దృఢత్వమును భగవాను దొసంగుచున్నారు. దీనివల్ల ఎవరు ఆర్యాత్మకోసమై ఎంతటి ప్రయత్నము పెంపొందో వారిలో అంతటి ఫలితమునే పొందుండని స్పష్టమగుచున్నది. ప్రయత్నమే చేయని వానికి ఫలితమున్ను లభించదు. తీపుడు తాము తుత్సంనవిధే భగవంతుడు మాత్ర మేమి చేయగలరు? కాబట్టి ముముక్షువులెల్లరు తీవ్రవిధుత్న మూపొంది గమ్యమును శీఘ్రముగ చేరవలయును.

ప్ర:- భగవంతునిగాని, ఇతర దేవతలనుగాని ఉపాసించువారు ముక్తులుగా ఉండుటలేదు కదా?

ఉ:- భక్తి, శ్రద్ధ

ప్ర:- అట్టి భక్తిశ్రద్ధలతో ఆ యా దేవతల నుపాసించువారికి భగవాను డెట్టి వరములు వేయును?

ఉ:- వారికి ఆయాదేవతలయందుగల శ్రద్ధానుగుణమైన ఫలితములను ప్రసాదించును.

అ॥ ఆ యితర దేవతలద్వారా భగవానుడే వారికి తగినఫలితముల నొసంగునుగదని తెలుపబడుచున్నది.

22.స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధన మీహతే
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్. 22

పదా:- సః = ఆతడు (పైన తెలుపబడిన కామ్యభక్తుడు) తయా శ్రద్ధయా = అట్టి శ్రద్ధతో, యుక్తః = కూడుకొనినవాడై, తస్య = ఆదేవతయొక్క, ఆరాధనమ్ = పూజను, ఈహతే = చేయుచున్నాడు, మయా = వానిచేతనే, విహితాన్ = విధింపబడిన, తాన్ కామాన్ హి = ఆయాకోరికలనే (కోరినవస్తువులనే), తతః = ఆ దేవతనుండి, లభతే = పొందుచున్నాడు.

తా:- అతడు (పైన తెలుపబడిన కామ్యభక్తుడు) అట్టి శ్రద్ధతో గూడుకొనినవాడై ఆ యా దేవతలయొక్క ఆరాధనము గావించుచున్నాడు. మఱియు నాచే విధింపబడిన ఆ యా యిష్టవిషయములను ఆ యా దేవతలద్వారా పొందుచున్నాడు.

వ్యాఖ్య:- ఆ ప్రకారముగ భగవంతునిచే స్థిరపఱుపబడినట్టి శ్రద్ధతో గూడుకొనివాడై ఆ భక్తుడు ఆ యా దేవతం నారాధించును తత్ఫలితముగ వారిమండి తన యిష్టవిషయములను బొందుచున్నాడు. అట్లా దేవతలనుండి యీతడు తన యిష్టవిషయములను బడయుటకిని, అట్టివి భగవంతునిచే విధింపబడినవే యగును. కాబట్టి వాస్తవముగ భగవంతునినుండియే యీతనికి లభించినవగును. ఈ చరాచర ప్రపంచమంతయు ఒక ప్రభుత్వయంత్రాంగము (Universal Government). పరమాత్మ దాని యధిపతి. ఇందలి దేవతలందఱు భిన్నభిన్న శాఖలను నిర్వహించు ఉద్యోగులు. భగత్సృష్టిసంరక్షణములవంటివి, శాసనములవంటివి జగత్ప్రభువగు పరమాత్మయే తొలుదొల్త నిర్ణయించినవైనను. వానినమలపఱచియే ఆ యా క్రింది శాఖాధిపతులు కార్యములు నెఱవేఱుచుండుట యుండును. కాబట్టి భక్తులు వారివారి వాంఛితములను ఆ యా దేవతలద్వారా పొందినను దేవుడేపుగను పర్యవేక్షించువాడే దాని నిర్ణయించును (ప్రభుత్వమున క్రింది ఉద్యోగులద్వారా జరుపబడినది వాస్తవముగ ప్రభుత్వాధిపతియొక్క శాసనమే కాదా అటులే జరిపింపఁబడును).

భగవంతుడు కల్పనిష్టమువంటివారు. వారి వాఞ్ఛలుంచి శ్రద్ధతో ఎవరేది కోరి దానిని వారి కొసంగుదురు. కాబట్టి అల్పములగు ప్రాపంచిక దృశ్యవిలాసములను వారిని కోరుటకంటె శాశ్వతమగు మోక్షమునే కోరుట .శ్రేయస్కరము.

ఈశ్లోకము చివరగల 'హి, తాన్' అను రెండు పదములను కలిపి కొందఱు 'హితాన్' అని అన్వయించి 'హితాన్, కామాన్' - ఇష్టములైన భోగ్యవస్తువులు అని అర్థము చెప్పిరి. కాని అయిష్టములైన భోగ్యవస్తువులను ఎవరును కోరరు గనుక ఆ విశేషణము దానికి తగలించుట అనవసరమని తోచుచున్నది.

ప్ర:- ఆ యా దేవతలపై శ్రద్ధ కలుగజేయువాడు ఎవ్వడు?

ఉ:- వారిని ఇతోధికశ్రద్ధతో నారాధించుట.

ప్ర:- తత్ఫలితముగ వానికేమి పొందును?

ఉ:- తన యిష్టవిషయములను వారివలన పొందును.

ప్ర:- ఆ విషయములను ఎవరు ప్రసాదించిరి?

ఉ:- దేవదేవుడగు పరమాత్మయే. కావున అతడే ఆ యా దేవతలద్వారా వానివానిఁ కాంక్షితములు నొసంగినట్లగును.

అ॥ అయితే ఆ యా దేవతం నారాధించుటవలన లభించువి వ్యర్థఫలితములే యనియు, తన్నారాధించుటచే శాశ్వతమోక్షము లభించుననియు భగవానుడు పలుకుచున్నారు—

23.అన్తవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్
దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి. 23

పదా:- అల్పమేధసామ్ = అల్పబుద్ధిగలిగిన, తేషామ్ = వారియొక్క, తత్ ఫలమ్ తు = ఆ ఫలమన్నచో, అన్తవత్ = అంతముగలదియే (అశాశ్వతమగు), భవతి = అగుచున్నది, దేవ యజాం = దేవతలను పూజించువారు, దేవాన్ = దేవతలను, యాన్తి = పొందుచున్నారు, మద్భక్తాః = నాభక్తులు, మామ్ అపి యాన్తి = నన్నేపొందుచున్నారు.

తా:- అల్పబుద్ధి కలిగిన వారియొక్క ఆ ఫలము నాశవంతమైయున్నది. (ఏ కనుక) దేవతలను పూజించువారు దేవతలనే పొందుచున్నారు. నాభక్తులు (మమ్ము పూజించువారు) నన్నే పొందుచున్నారు.

వ్యాఖ్య:- పరమాత్మను వదలి ఇతరదేవతల నారాధించువారెట్టివారో వారెట్టి ఫలితమును బొందుదురో, భగవద్భక్తు లెట్టి ఫలితములను బొందుదురో ఈశ్లోకమున

ఎరిగించినది. పాశ్చాత్య దేవదేవుడు పరమాత్మను వదలి ఇతర దేవతల నారాధించువారు, భజించువారు అల్పజ్ఞులనే పాందుదురు. కావున అట్టి వ్యక్తులచేతముల్ని అల్పులు వీరు అల్పబుద్ధి (Small brain) కలవారని ఇట వేర్కొనబడినది. ఎందువల్ల, పూర్ణబుద్ధికలవారైనచో శాశ్వతమైనదానిని, అన్యరాహిత్యమును కలుగజేయు వస్తువు పరమాత్మనే ఆశ్రయించెదరుగదా! అల్పవికారములు, అల్పజీవితములు గలిగిన దేవతలను నమ్ముకొని శాశ్వతపరమాత్మను విస్మరించువారు అల్పబుద్ధులేకదా! వారు పాందెడి ఫలమున్ను అల్పమగుటయుండును (అన్యథా). గనుగానదివి వదలి ప్రక్కదేవున్ని చిన్నదాని ఆశ్రయించువాడెట్టివాడో, కల్పవృక్షమును వదలి ప్రక్కనేగల చిన్నచెట్టును కోరువాడెట్టివాడో, పరమాత్మనువదలి అల్పఫలప్రదాతలగు దేవతల నాశ్రయించువారును అట్టివారేయగుదురు. కనుకనే వారిమ్ము స్వల్పఫలమునను, లోగ్యవర్ధమునను బడిపి అనందింపమున్నారు.

ప్రపంచమున నిమ్నస్థులాని, ఏ వ్యక్తిగాని, అతడింద్రుడైనను సరియే, చంద్రుడైనను సరియే దృశ్యవర్గములోనే చేరియుండును గావున కాలక్రమమున నశించిపోవును. దృగ్గ స్థమగు ఆత్మయొకటియే ఈప్రపంచమున నిత్యక అవినాశవస్తువు. కనుక విజ్ఞులర్జునికోళ కే అన్వేషింపుదురు. అర్జునినే ఆశ్రయించుదురు. అల్పబుద్ధికలవారే ప్రాపంచికసుఖముల వొసంగు వస్తు దేవతాసమూహమును ఆశ్రయించుదురు. 'దేవతల నారాధించువారు దేవతలను, నన్నారాధించువారు నన్ను పాందుదురు' అని భగవాను డిపట్ల తెలియజేసి. కాబట్టి సరితియు సుజనదాతయగు పరమాత్మయొక్క భక్తుడగుట ఉత్తమమో, అల్ప మెఱమొసంగెడి ఆ యా దేవతలయొక్క భక్తులగుట ఉత్తమమో వివేకముకలవారు యోచించవలెను. ఇట్లు యోచించి తమ యూవచ్ఛక్తిని, అమూల్యమగు మాన వజీవితమును పునరావృత్తిరహిత శాశ్వత మోక్షసుఖము వొసంగు పరమాత్మయొక్క పాదారవిందములనే వినియోగించి ధన్యులుకావలెను. ఎవరు దేనిని ఆరాధించిన, వారు దానినేపాందుదురు. రాక్షసులను ఆరాధించిన రాక్షసులనే పాందుదురు. దేవతల నారాధించిన దేవతలనే పాందుదురు. పరమాత్మ నారాధించిన పరమాత్మనే పాందుదురు. అందమునాని, స్వర్గమునాని, మోక్షమునాని వారివారి చేతులలోనున్నది. కావున కొంతతెలివి వినియోగించి, దూరముగ ఆలోచించి తాను యత్నించుటకి ఎట్టి వస్తువు అవసరమువుగలదో? అది పంపారంభమును రహితమొనర్చగలదా? లేక దానిని పంపు ధ్రువపఱచునో? అని రాగపు యోచించియే పాదకుడు కార్యమునకు దిగవలెను. కావున మనోజ్ఞులగు పదుగురుపుల సలహను, శిష్ట గీతాది సద్గ్రంథములసలహను ప్రపంచములోని సర్వోత్తమ వస్తువేదియో మక్కాగా తెలిసి అట్టి సర్వేశ్వరునియొక్క (పరమాత్మయొక్క) పాదారవిందములనే అవశ్యముగ ఆశ్రయించి తరించవలెను.

ప్రశ్న:- దేవతలు నారాధించువారు పొందు పంపెట్టిది ?

ఉ:- నాశవంతమైనది (అంతవత్ తు).

ప్రశ్న:- అట్టి నాశవంతమును పంపుల్నై ప్రయత్నించు దార్శనికులు ?

ఉ:- అల్పబుద్ధిగలవారు (అల్పమేధసామ్).

ప్రశ్న:- దేవతారాధకులు దేనిని పొందుదురు ? పరమాత్మను ఆశ్రయించువారు దేనిని పొందుదురు?

ఉ:- దేవతారాధకులు అయూదేవతలను, భగవదారాధకులు భగవంతుని (అన్యపఱ్ఱాం భావమోక్షమును) పొందుదురు.

ప్రశ్న:- కాబట్టి విజ్ఞులంతా దేనిని చేయుటకిమి ?

ఉ:- శాశ్వత మోక్షపద పొందుట పరమాత్మనే ఆశ్రయించుటకిమి.

ఈ॥ అయిదవ పంపులో కొందరు తన్నెందుకాశ్రయించుటలేదో తెలియజేస్తున్నారు—

24. అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యన్తే మామబుద్ధయః
పరం భావమజానన్తో మమావ్యయమనుత్తమమ్. 24

పదవిభాగము:- అవ్యక్తమ్ = నాశరహితమైనట్టిదు, అనుత్తమమ్ = సర్వోత్తమమైనట్టిదు, పరమ్ = ప్రకృతిపరమై (విజ్ఞానమై) వట్టిదు, మమ = నాయొక్క, భావమ్ = స్వరూపమును, అజానన్తః = తెలియని, అబుద్ధయః = అవివేకులు, అవ్యక్తమ్ = వేళాకింద్రియములకు గోచరము కాని (ప్రపంచాతీతమగు), మామ్ = నన్ను, వ్యక్తిం అవన్నమ్ = పాంచభౌతికదేహమును పాందినవానినిగా, మన్యన్తే = తలంచుచున్నారు.

తా:- నాశరహితమైనట్టిదు, సర్వోత్తమమైనట్టిదు, ప్రకృతిపరమైనట్టిదు నాస్వరూపమును తెలియని అవివేకులు అవ్యక్తరూపుడనగు (ప్రపంచాతీతుడనగు) నన్ను పాంచభౌతికదేహమును పాందినవానినిగా తలంచుచున్నారు.

వ్యాఖ్య:- భగవంతుడు వాస్తవముగ నిరాకారుడు, సర్వవ్యాపి, ప్రపంచాతీతుడు. ప్రకృతికి విలక్షణమైనవాడు, అంతము, నాశరహితుడు. లోకోద్ధారార్థమై వారు అప్పుడప్పుడు దేహముమధరించి దుష్టశిక్షణ, శిష్టరక్షణ, ధర్మసంస్థాపనాది కార్యముల వొనర్చుటకై లోకమున అవతరించుచుందురు. మాయను స్వాధీనపఱచుకొనువాడు కనుక వారు తన యిచ్ఛానుసారము దేహమును గ్రహించుటకు, త్యజించుటకు శక్తిగలిగియుందురు.

ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా (4-6) అని వారే ఒకచోట యముచే పలికియుండిరి. కావున అవతార మవతరించినవారు అనగా వ్యక్తిత్వమును (దేహమును) స్వీకరించినవారు వారి సమష్టిత్వమున కేమాత్రము తంకుజేయదు. వ్యక్తి భావము వారు తాత్కాలికముగా కల్పించుకొనినదే యగును. వాస్తవాత్మకమైన యా దేహము వారి వివిధాత్మభావములకు, భక్తుల సమ్మగ్రహించుటలోను తాత్కాలికముగ గ్రహించినదే యగును.

అయినను వివేకములేనివారు, మందబుద్ధులు ఆ చిన్నదేహమే భగవంతుని యుద్భావ భూమియిదు, భగవంతుడు మనుష్యమాత్రుడే యనియు తలంచుచున్నారు. దేవకీసుత దేవులకు బుట్టిన ఈ కామసంను మానవశరీరమే భగవంతుడనియు, అంతకు మించి మఱియొకరూపము వానికిలేదనియు వారి యభిప్రాయము. ప్రారంభములో భక్తిశ్రద్ధలు కలుగుటకు భగవాను పాకారరూపమును గ్రహించినను, అంతమాత్రముతో తృప్తిపొందక అతని నిరాకారరూపమునుగూడ క్రమముగ తెలిసికొనవలసియుండును. పరమాత్మకు ఏనాకారరూపములు రెండుమాత్రమే కలవు. భక్తుల మనుగ్రహించుటకొఱకై సైకొను రామ కృష్ణాద్యవతారములు ఆకారరూపము. అవ్యక్త, అనంత, నిర్గుణ, చిద్ఘన నైర్యరూపము నిరాకారరూపము. కనుకనే 'పరంభావమ్' అని దానినిగూర్చి చెప్పిరి. అదియే భగవానుని వాస్తవస్వరూపము. దానిని విశ్వసింపక, పాంచభౌతిక దేహము మాత్రమే భగవంతుడని తలంచువారు అవివేకులు, అల్పబుద్ధులు (అబుధులు) అని పేర్కొనబడినది. ఏలయనగా వారు దృశ్యమునకు పరమై, అవ్యయమైన అపరిచ్ఛిన్నస్వరూపమును ఎఱుగక, పరిచ్ఛిన్నమైన వ్యక్తరూపముమాత్రమే భగవంతుడని చెప్పుచున్నారు. అది చాల పొరబాటు. కనుకనే వారు మందబుద్ధులని తెలుపబడిరి.

భగవంతుని కీటు వాలుగు విశేషణములు చెప్పబడినవి. (1) అవ్యక్తత్వము (2) ప్రపంచాతీతత్వము (3) అవ్యయత్వము (4) సర్వోత్తమత్వము. పరమాత్మ వాస్తవముగ అవ్యక్తుడు. అనగా స్థూలనేత్రమునకు కానరాడు. ఏలయనిన, వ్యక్త మగు ప్రతివస్తువు విడిపోయేటికి నిమిషమునన నశించిపోవును. పరమాత్మయు వ్యక్తరూపముమాత్రము కలిగియున్నారని తలంచువో వారును నశించిపోవుచారనియే దానింపవలసివచ్చును. అట్లుకాదు; వారు అవినాశి. కావున భౌతికనేత్రమునకు కానుపించు నిర్గుణరూపముమాత్రమే, లేక ఉపాధిమాత్రమే దేవుడని తలంచుట అది కేవలము భ్రమమాత్రమేయగునని ఇటు స్పష్టీకరింపబడినది. మఱియు భగవంతుడు అతిమాహ్న మైనవారు. సూర్యమగు ఆకాశమే కంటికి కనబడకయుండ ఇక మనస్సు కంటెను అతిమాహ్న మైన చిదాకాశరూపపరమాత్మ కంటికి ఎట్లు కానవచ్చును? కనుకనే అవ్యక్తరూపుడని చెప్పబడినది. (అయినను మనుజులు శుద్ధబుద్ధిచే వారివారి హృదయమున అత్మరూపమున పశ్చాత్కరించుకొనుటయే యున్నాడు). మఱియు దృశ్యమునకు పరుడై దృశ్యరూపుడై యుండుటవలన ప్రపంచాతీతుడని చెప్పబడెను. నాశము లేనందున ఆ అవ్యయుడని పేర్కొనబడెను. దేశకాలములకు అతీతుడై, దృశ్యదోషరహితుడై నాశరహితుడైయుండుట వలన సర్వోత్తముడని తెలుపబడెను.

ఈశ్లోకముద్వారా — నిరాకారవాదులు, సాకారోపాసకులు, విగ్రహారాధనపరులు, భగవంతుని ఒక వ్యక్తిమాత్రముగ దలంచి పేరించువారు, క్రమముగ ఏకాగ్రత, భక్తి దాగుగ కలిగినపిదప క్రమముగ తమ భక్తిని, దృష్టిని విశాలపఱచి, సైపెచ్చు ఎక్కి భగవంతుడు విగ్రహమొందు మాత్రమేకాక సమస్త చరాచరములందును, భూతలమున్న ర్వత్రమాత్రమొందును వ్యాపించి ప్రపంచాతీతుడై వర్తించుచున్నాడనియు, అతడు అవ్యక్తరూపుడనియు గ్రహించవలెనని మార్గితముచున్నది.

ప్రశ్న:- భగవంతుని వాస్తవరూపమెట్టిది?

ఉత్తరం:- (1) అవ్యక్తమైనది (2) ప్రపంచాతీతమైనది (3) నాశరహితమైనది (4) సర్వోత్తమమైనది.

ప్రశ్న:- భగవంతు లొక చిన్న దేహమేయని తలంచువారెట్టివారు?

ఉత్తరం:- అవివేకులు.

శ్లో॥ వికారణములచేత జనులు పరమాత్మను తెలిసికొనజాలకున్నారో, ఒకవేళ తెలిసినను సామాన్యమానవునిగ నమ్ముచున్నారో ఇటు విశదపఱచుచున్నారు—

25. నాహం ప్రకాశ: సర్వస్య యోగమాయాసమావృత:
మూఢోయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్. 25

పదార్థ:- యోగమాయా సమావృత: = యోగమాయచే బాగుగ గ్రుంబడియున్న, అహమ్ = నేను, సర్వస్య = అందఱికిని, ప్రకాశ: న = కనపించువాడనుగాను, మూఢ: = వివేకములేని, అయం లోక: = ఈ జనులు, మామ్ = నన్ను, అజమ్ = పుట్టుకలేనివానిని, అవ్యయమ్ = నాశంలేనివానిగను, నాభిజానాతి = ఎఱుంగరు.

తా:- యోగమాయచే బాగుగ కప్పబడియుండుటచే నేను అందఱికిని కనపించువాడనుగాను. అవివేకులగు ఈజనులు నన్ను పుట్టుకలేనివానిగను, నాశంలేనివానిగను ఎఱుంగరు!

వ్యాఖ్య:- భగవంతుడు సర్వవ్యాపి అయియున్నచో అందఱికిని ఎందుకు కానరారు? సర్వజనులును ఏల వారిని తెలిసికొనజాలకున్నారు ? అను ప్రశ్నల కీటు సమాధానము చెప్పబడుచున్నది — పరమాత్మ యోగమాయచే గ్రుంబడి అందు దాగుకొనియున్నారు. కాబట్టి జనులకు ప్రత్యక్షముగాకయున్నారు. ఎవరా మాయను ఏకాంచిచే చేసించెనో దుర్ వారు భగవంతుని ప్రత్యక్షముగా గాంచగలరు. భగవంతునకును, జనులకును మధ్య ఒకతెర (curtain) కలదు. అది త్రిగుణాత్మకమైనది. అనగా సత్త్వరజస్తమోగుణము అను మూడుపొరలు కలిసియున్నది. తమోగుణము నల్లటిమొద్దుపొర. రజోగుణము ఎఱ్ఱటిపొమాన్యపొర. సత్త్వగుణము తెల్లటి నల్లపొర. ఈమూడుపొరలతో నూరీయు వున్నది మాయావరణ. దీనిలో నిష్కామకర్మ, భక్తి, వైరాగ్య విచారాదులచేతను, సాధనాశక్తులచేతను ఒక్కొక్కపొరను చేదించుకొనుచుపోయి ఆ మాయావరణంలో కనుమ పూర్తిగ తొలగించుకొనినచో అపుడు అవలున్న పరమాత్మ నిరాకారరూపముగ ప్రత్యక్షముగ కానుపించుచుండు. ఆధ్యాత్మరంగమున తెలుపబడిన సమస్తసాధనము లీపు నకు, దేవునకు మధ్యగల ఆ మాయయను అడ్డుగోడను ఎట్లాగైనను తొలగించుకొనుటకుగను. అంతియేకాని దేవుని క్రొత్తగ పొందులకాదు. అట్లని నిర్యాణముచే తమయందు నెలకొనియున్న దేవుడు పొందబడినట్లగును.

అయితే మాయాధునిక ప్రేరింపబడువాడును దైవదర్శనము కాక యున్నది. భగవంతుడున్నాడు - కాని అజ్ఞానులకు కానరాకయున్నాడు. సూర్యుడు న్నాడు- కాని గుడ్డివారికి కనిపించుటలేదు. దివమున్నది, కాని కుండ బోర్లించబడి యున్నది. అందుచే అది మెరయికిని గోచరముకాకయున్నది. ఆకుండను తీసివేసేవారికి శీఘ్ర మగుజ్ఞానివారికి మాత్రమే లోనగు దివము కనిపించును. ఇదియే మాయా తంగము. భగవంతుడు వాస్తవముగ దివ్యరూపుడు, నామములేనివాడు. అనిష్టయమును మాయమాటల వివేకవంతులుమాత్రమే తెలిసికొనగల్గుచున్నారుకాని మాయకులోబడు మూఢులుకారు అని గీతాచార్య దివము లోదించుచున్నారు.

అవివేకులు మాయను పోషించుచున్నారేకాని తుప్పించజేయుటలేదు. అనేక విషయ వాసనలు, దుర్వ్యసనములు, రోగసంబంధోత్పత్తి, కామక్రోధాదులు - మున్నగువానిచే వారు మాయ పెంపును బలపరచుచున్నారు. దానికి పుష్టిగల ఆహారము నొసగు చున్నారు. అందుచే అది ఇనుమ బలపడి, దృఢపడి, బాగుగ పెల్లుబికి భగవద్దర్శనమునకు మిగిలిన అద్దుగోడవలె నుండి తీవ్రమగు మోక్షమార్గమున మహా తిబంధకముగ వర్తించు చున్నది. కాబట్టి విజ్ఞులగువారు ఆ మాయాధారణము దక్షిణవైరాగ్యాదులచే విచ్ఛిన్న మొనర్చి భగవంతుని సాక్షాత్కరించుకొనవలెను.

ఈ శ్లోకమున 'సర్వస్య' (ఎవరికిని కనబడుటలేదు) అని చెప్పినదాని అర్థము అజ్ఞాని కెవరికిని కనిపించుటలేదనియే యగును. మఱియు భగవంతుడు యోగమాయచే కప్పబడియున్నాడను విషయము వ్యతిరిక్తముండు చెప్పబడియగును. ఏలనన, వాస్తవ మునకు వేరుగా నొక్కటి ఏ ఆవరణమున్ను లేదు. అతడు నిరావరణ శుద్ధ చిన్మయమూర్తి. అజ్ఞానము తీవ్రం దృష్టినమవరించినట్లు అన్ను చెప్పబడినది. మాయనకు మేమునకు వాస్తవముగ నిరంతరమున్ను లేదు. కాని మేమునకు క్రింద మున్నవారిదృష్టినమవరించి మాయను మేమునకే కప్పబడియున్నాడని చెప్పబడును. అట్లే భగవద్విషయమున్ను.

కొందరు 'యోగమాయా సమావృతః' అను పదమును మూఢునకు విశేషణముగ తీసుకొని యోగమాయావృతుడను మూఢుడు (అజ్ఞాని) దేవుని తెలిసికొనజాలకున్నాడని అన్వయించెదరు.

ప్రశ్న:- భగవంతుడు నీ కెందుకు కనిపించుటలేదు?

జవాబు:- యోగమాయచే కప్పబడియుండుటవలన.

ప్రశ్న:- యోగమాయ నిర్వచనమెట్లు?

జవాబు:- (1) అద్భుతశక్తియైన (2) నాశనశక్తియైన.

ప్రశ్న:- భగవత్స్వరూపము నెందు తెలుసుకోవాలనుకున్నారు?

జవాబు:- అజ్ఞానులు.

ప్రశ్న:- ఎందువల ?

జవాబు:- భగవంతుని దుష్టులున్న మాయాధారము అవరణము రాని వీలుంటలేదు కావున.

ప్రశ్న:- కాబట్టి విజ్ఞులను మీరు వేటుకొనుము?

జవాబు:- తమకు భగవంతునిపట్ల మధ్య అడ్డుగోడగా నిలిచియున్న మాయాధారావరణమును తొలగించు (శుద్ధిచేయుటకై) ప్రయత్నపూర్వకముగ అధ్యాత్మసాధనలో శీఘ్రంగమి యథార్థాత్మను పొందవలయును.

అ॥ ఆ యోగమాయ భగవానుని వ్యాపించుండే యుండినవిధముగానే వారి పరోక్షత్వమున కదియేమిటను అడ్డుకలుగజేయుటలేదు. కనుకనే ప్రకటించుకొనలేదు. కావున తాను భూతభవిష్యద్వర్తమాన త్రికాలములన్నిటి ఎఱుంగుదునని భగవానుడు తెలుపుచున్నారు—

26. వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన. 26

పదవిభాగము:- అర్జున = ఓ అర్జునా, అహమ్ = నేను, సమతీతాని = గతించినట్టిది, వర్తమానాని చ = ఉన్నట్టిది, భవిష్యాణి చ = రాబోవుట్టిది, భూతాని = ప్రాణులను, వేద = ఎఱుంగుదును, మాం తు = నన్నో, కశ్చన = ఎవరును, న వేద = ఎఱుంగరు.

భా:- ఓ అర్జునా! నేను భూతభవిష్యద్వర్తమానకాలములందలి ప్రాణులందరిని ఎఱుంగుదును. నన్నుమాత్ర మెవరును ఎఱుంగరు.

వ్యాఖ్య:- భగవంతునియొక్క సర్వజ్ఞత్వమున్ను మీరు తెలుసుకొనుటకై ప్రాణులు దేనిని కాంక్షించుచున్నారు, ఆ కాంక్షా, భగవానుని కప్పిపుచ్చుటయు (ఏ యోగమాయ) ఉన్నది. కావున సమస్తచరాచరములు సర్వేశ్వరునిలోనే వర్తించుచుండినను, [illegible] తెలియని ప్రాణిగాని, తెలియని విషయముగాని భూతభవిష్యద్వర్తమానములలో [illegible] ఉండనేరదు. ఎట్లనగా, ఎన్నికాలములందు వారు తానుగానుంటో [illegible] దురు. ఈ సత్య మెఱింగినవాడే పాపములేదను తెలుసుకొనగలడు. అట్టి పాపరాహిత్యగతి దర్శనమార్గమందే ప్రవర్తిల్లుచుండును.

మఱియు ఈ శ్లోకమునందు తీవ్రమొక్క అత్యవసరము ఎత్తిచూపబడినది. తీవ్రము కాలాతీతము. వర్తమానము. భవిష్యద్గమ్యము. భూతభవిష్యత్తులు తెలియువారు, పరమేశ్వరుడో కాలాతీతుడు, అనంతుడు, సర్వజ్ఞుడు. అట్టివానియందు

తీసుకోవాలి? అయినను ఆ అజ్ఞానులు తన ధనమునుజూచియు, బలమును చూచియు, విద్యనుజూచియు, అధికారమునుజూచియు, సౌందర్యమునుజూచియు గర్వించు చున్నారు. ధనమదమునే, అధికారమదమునే భగవంతుని శిక్షకు తీసికొనుటలేదు. ఈ శ్లోకము అజ్ఞానమునొక్క ప్రభావమేయగును. సత్యమెఱిగినవాడు తనయొక్క అల్పత్వమును గుర్తెఱిగి భగవంతునియొక్క అనంతశక్తిని వేనోళ్ళ కొనియాడును. భక్తిపూర్వకముగ అతనికి ప్రణమిల్లును. ప్రపంచములో వికొంచెము శక్తిసామర్థ్యము ఉన్నవారినే ప్రజలు ఎంతయో ఆదరించి, గౌరవించి, ప్రమ్మరథముపట్టుచున్నారు. అట్టిచో అనంతశక్తిసంపన్నుడగు పరమేశ్వరుని ఎంత అధికముగ గౌరవించి పూజించవలెను? కావున శ్లోకముద్వారా తీవుడు పరాత్పరుని త్రికాలజ్ఞానమును, అనంతశక్తిసామర్థ్యమును, అమరత్వమును తెలిసికొని అకుంఠితభక్తితో వానిని పేవించి కృతార్థుడుకావలెను. గర్వాహంకారములను పరిత్యజించవలెను.

శ్లోకమున 'పవ్వెవరును తెలిసికొనుటలేదు' (మాంయవేద నకశ్చన) అను వాక్యము యొక్క అర్థము 'శ్రద్ధాళక్తులులేనివారు, ఆత్మజ్ఞానములేనివారు తెలిసికొనుట లేదనియే' యగును. భగవంతుని తెలిసికొనినవారు చాల అరుదుగను, తెలియనివారు అధికముగ నున్నందున శంకరుడు చెప్పెడియైనది. అంతఃపురమున పైఅంతస్తులోని కిటికీలోనుండి చూచు రాణీవాసపు క్రిందివీధిలో పోవువన్న ధనమునంతను ఖర్చుపెట్టగలము. కాని బాలులోనివా రామెను చూడజాలరు. అట్లే పరమాత్మ పర్వతీపులను గాంచినను అతనిని గాంచలువారు చాల అరుదుగనున్నారు. కావున తీవుడు తాను కృతార్థు డెటకావలెనన, పంపారపాగరమును తరించవలెనన, తన అల్పత్వమును, భగవాను పెర్వశక్తిమత్వమును గుర్తెఱిగి అతనియెడల భక్తి ప్రపత్తులుగలవాడై పర్వతిందువు నమస్కారములో కొలదినిమిష్టు తనచిత్తమును పరమాత్మయందు లయింపవేయవలెను. భగవంతుడు తీవుని తెలిసికొనినిమ్ము, తీవుడుమ్ము భగవంతుని తెలిసికొనినచో ఆక్షణమునవే అతడు ముక్తిగాంచును. అంతవఱకును బంధమున తిరుగాడుచునేయుండును.

ప్రశ్న- భగవాను శక్తిసామర్థ్యములను వర్ణింపుము ?

ఉత్తరం:- అతడు త్రికాలజ్ఞుడు, భూతభవిష్యద్వర్తమానములందలి పమస్తప్రాణులను, పదార్థములను ఎఱుగువాడు.

ఆ! అట్టి తనను ఇంకనేం తెలిసికొవలెనన్నారో పదించుచున్నారు—

27. ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వన్ద్వమోహేన భారత
సర్వభూతాని సమ్మోహం సర్గే యాన్తి పరన్తప. 27

పదవిభాగం:- సర్గం = సృష్టియందు జనించిన, భారత = ఓ అర్జునా, సర్వ- ప్రాణులలోనికి (తే, ఈ ప్రపంచమున), ఇచ్ఛాద్వేషసముత్థేన = రాగద్వేషములనుండి (తే, రాగద్వేషములవలన) పుట్టిన, ద్వన్ద్వమోహేన = మిథ్యాద్వంద్వభూతమగు వ్యామోహము (అవివేకము)చే, పరన్తప = పమస్తప్రాణులను, పమ్మోహమే = మిక్కిలి అజ్ఞానమును, యాన్తి = పొందుచున్నవి.

తా:- శత్రువులను తపింపజేయు ఓ అర్జునా! పమస్తప్రాణులను పుట్టుకతో ఇదే రాగద్వేషములనుండి మొలకొనుచున్న ద్వంద్వరూపమైన వ్యామోహమువలన మిక్కిలి అజ్ఞానమును పొందుచున్నవి.

వ్యాఖ్య- పమస్తజీవులను పుట్టుకతోనే ప్రబల అజ్ఞానమును పొందుచున్నారు. మహామాయ ('వైష్ణవీ'మాయ) వారిని ఆవరించివేయుచున్నది. అందువలనే వారు పరమాత్మను దర్శించజేక పంపారకూపమున చిక్కుకొనిపోవుచున్నారు. మోక్షమును వదలుకొనుచున్నారు. అది పామాన్యమైన అజ్ఞానముకాదు. మిక్కిలి దట్టమైనది. దీనినే 'మోహం' అని చెప్పి 'పమ్మోహం' అని చెప్పది. ఈ అజ్ఞానమువలన పాతుమే? నిఖిలజీవాదిద్వంద్వరూపమగు వ్యామోహము. అదియో, ఇచ్ఛాద్వేషముల వలన — అనగా కామక్రోధములవలన పుట్టుచున్నది. కాబట్టి మోక్షమునకు ప్రతిబంధమైనట్టి అజ్ఞానమును తొలగించవలెనన ఇచ్ఛాద్వేషములు రెండును విడిచిపెట్టవలెను. (ఒకదాని అనుభవించవలెనను, వేఱ పొందవలెనను కోరికనే ఇచ్ఛయందురు. దాని పమభావం చులలో అర్థమవుచున్నారెవరైనా కీడుగ పరిణమించుటను ద్వేషమందురు.) ఇచ్ఛ-విషయాయొక్క దృశ్యపమ్మెళనందు కోరిక, అరిలాభ మెవరు ఐనంతో అవరు చిత్తము పరిణామము దానిని పొందవలెననెడి సంకల్పముతో నిండి, దానిని గూర్చియే చింతించుచు మనోవిహంగమునుండును. ఏకాగ్రత లేక యుండును. పంచేంద్రియములు అత్య న్నాగ ప్రతిబింబించును. కావున అశాంతి, దుఃఖము కలుగుటకు కారణమగుచున్నది. ఒకవేళ అవిద్యయను అంధకారమును, దానివలన తప్పికలుగజేసి, దానిపై ఈ అపేక్షలన్ని పెంచి పోషించును. కోరికలు అనుభవించుకొంది పెరుగునేగాని తరుగవు. కాబట్టి ఇచ్ఛయను ప్రబలశత్రువును వివేకవైరాగ్యములద్వారా పూర్వమునుండి పెకలించివేయవలెను.

తా:- ఎవడు ఇంద్రియద్వారములన్నిటిని బాగుగ అరికట్టి, మనస్సును హృదయమందు (ఆత్మయందు) కొద్ది స్థానించి, శిరస్సునందు (బ్రహ్మరంధ్రమందు) ప్రాణవాయువుకి నుంచి, ఆత్మసంబంధిత ధారణము (యోగధారణ) గలవాడై సర్వబ్రహ్మమునకు వాచకమైన 'ఓమ్' అను ఒక్క అక్షరమును ఉచ్చరించును నన్ను ఎడతెగక చింతించును శరీరమును వదలునో అతడు పరోత్కృష్టస్థానమును (మోక్షమును) పొందుచున్నాడు.

(4) ఈ ధ్యానించుటకు చక్కని మంత్రం ఏమిటి తెలుపబడినది. అదియే ప్రణవము (ఓంకారము). అది పరబ్రహ్మమునకు వాచకము. వేదములయొక్క సారము (ప్రణవ వ్యర్థవేదము). మంత్రములు కన్నిటిని రాజా. 'వ్యాహరన్' (ఉచ్చరించును)— అని చెప్పి వెంటనే 'మామనుస్మరన్' (నన్ను మాత్రమే ఎల్లప్పుడూ చింతించుచుండును) అనియు చెప్పుటవలన అట్టి ఓంకారమును కేవలం ముచ్చరించినమాత్రముచే వారదనియు, దాని యర్థమునుగూడ తాగుచు మననముచేయుచుండవలెనియు స్పష్టపరుచుచున్నది. ఏలయనిక మంత్రమునుమాత్ర ముచ్చరించి మంత్రార్థమును భావించనిచో ఆ మంత్రమువలన పూర్ణఫలము కలుగనేరదు. పిరంగిలో మందు మాత్రము కూరి గుండుతోక కాల్చినచో శబ్దమువచ్చునేకాని ఇచ్ఛితము నది లేదనియు, అట్లే ప్రణవమంత్రమున్న అర్థయుక్తముగ చేసినచో బ్రహ్మమను ఇచ్ఛితము నది వచ్చుగాదు. 'అనుస్మరన్' అని పలికినటువలన మరల మరల ఎడతెరపిలేక పరమాత్మను చింతనచేయుచుండవలెనని బోధించబడినది.

ఈ ప్రకారముగ సైవాలగుపాదనియమ అవలంబించువాడు పరమాత్మపదమును శీఘ్రముగ పొందగలడని తెలుపబడినది. 'యః' (ఎవడైన) అని ప్రయోగించబడినందువలన, ఏజాతివాడైనను, ఏమతమువాడైనను, స్త్రీయైనను, పురుషుడైనను, సైపాదవాసులనియనిచో, ప్రణవమును జపించినచో పరమగతిని తప్పక పొందగలడని తేలుచున్నది. 'పరమాం గతిమ్' అని తెలుపుటవలన, బ్రహ్మపదవి ప్రపంచములోగల అన్నిపదవులకంటెను పర్యాప్తమైనదని స్పష్టముచేయబడినది. కాబట్టి చిన్నచిన్న ప్రాపంచిక పదవులకై శక్తిని ధారపోయుటకంటె విరతియూపందరూ పరోక్షమును ఆత్మపదవికై ప్రయత్నించుట మేలు.

ఈ శ్లోకముద్వారా ఈ క్రింది విషయములు స్పష్టపరుచుచున్నవి—

(1) జపముమాత్రము చాలదు. ధ్యానముకూడ ఉండవలెను. అనగా మంత్రార్థ రహితాలాపు మంత్రార్థచింతనమున్న ఉండవలెను.

(2) అన్నిమంత్రములలోను ఓంకారమే, అనగా ప్రణవమంత్రమే శ్రేష్ఠమైనది.

(3) భగవంతుని ఎప్పుడో ఒకప్పుడు స్మరించుట చాలదు. మరల మరల విడువకుండ స్మరించుచుండవలెను.

(4) ఇంద్రియములలో ఏ ఒకటి రెండింటినో అరికట్టుట చాలదు; అన్నిటిని నిగ్రహించవలెను.

(5) మనస్సు లయించుటయే ధ్యానము.

వ్యాఖ్య- పరమగతియను మోక్షమొకటి ఉన్నదని మాత్రము తెలిసికొనిన ప్రయోజనము లేదు. ఆ పదమును అంతకాలమువ మాత్రము చేయువలెనని అర్థము కాదు. జీవితకాలమంతయు ఆ ప్రకారముగ చేయుచు, అంత్యకాలమువగూడ అట్లొనర్పగలిగియుండుటే ఉండవలెనని రాజు వానికి పాదవులు చెప్పబడినవి — (1) ఇంద్రియద్వారముల పరికట్టుట (2) మనస్సును హృదయమందు స్థాపించుట (3) ప్రాణవాయువును శిరస్సునందుంచి అత్యంతయోగసాధనలు అవలంబించుట (4) ఓంకారము నుచ్చరించుచు బ్రహ్మమును ధ్యానించుట. వానిని గురించి సంక్షేపముగ విచారించెదము.

(1) ఇంద్రియద్వారములన్నిటిని సంయమనమొనర్చుట ధ్యానమునకు ఆత్యావశ్యకము. వానిని తెరచియుంచినచో మనస్సు ఆ యా ఇంద్రియములవెంట బహిర్ముఖమై జనులవల్ల ధ్యేయమగు ఆత్మయందు ఏకాగ్రత కుదరదు. గాలి ఎక్కువగ వీచువపుడు కిటికీలు తెరచియుంచినచో ఇంటిలోనగల ప్రమిదదీపము ఆరిపోవునట్లు, ఇంద్రియద్వారములను అరికట్టినచో జ్ఞానజ్యోతి ఆరిపోవును. కనుకనే ఇంద్రియములు వానివాని విషయములగు ఇంద్రియార్థములవైకి పోకుండ నిగ్రహించవలెనని ఇట్లు చెప్పబడినది. 'పరేర్ద్రియాణి' అని చెప్పుటవలన ఏ ఒకటి రెండు ఇంద్రియములనో నిగ్రహించినచాలదనియు అన్నిటిని నిగ్రహించవలెనియు బోధించబడినది. ఒక్క కిటికీ తెరువబడియున్నను గాలికి దీపమారిపోవునుగదా! మోక్షప్రాప్తికి వలసిన వాలుగు సాధనలలో ఇట్లు ఇంద్రియనిరోధమును మొట్టమొదటగా పేర్కొనుటలో ఒక విశేషము కలదు. అది యేదియనిన — వానిని అరికట్టినచేగాని తక్కిన ఏ యితర సాధనము చక్కగా అలవడదు. కనుకనే 'ఉపాత్తస్వమిద్ధిర్యాద్యాదా వియమ్యభరతర్షభ' అని భగవాను డిదే పలలో చెప్పియుండిరి. 'అదా' మొదటనే ఆ పని చేయవలెనని ఆదేశించిరి. కాబట్టి మోక్షమును గోరువారందరున్ను ప్రథమమున తమ ఇంద్రియద్వారములు మూసి (అరికట్టి), బహిర్ముఖంచుటై వానిని విస్తరించివేయక తాబేలు తన అవయవములను ముడుచుకొనినట్లు ఇంద్రియములను లోనికి ముడుచుకొనవలెను.

(2) తదుపరి మనస్సును హృదయమందు కేంద్రపరచవలెను. హృదయమనగా పరమాత్మస్థానము. ఐదుట వివ్వలివిగ మనస్సును తిరగనీయక, లోపలిలాగి హృదయమున (ఆత్మయందు) స్థాపించవలెను. మనస్సుయొక్క ఆత్మస్థానము హృదయము. కాబట్టి దానిని అటుపై అయత్నింపవలెను. మొదటిపాదనచే ఇంద్రియములను బాహ్యమును పెడమోమువిడిరో, అపుడు వాయుకుదురు మనస్సును శక్తిహీనమై మెలకువగ వశపరుచును.

(3) మనస్సు ప్రాణవాయువును శిరస్సునందు (బ్రహ్మరంధ్రమున) నిలిపి 'యోగధారణ'ము అవలంబించవలెను. మనస్సును పరమాత్మయందు విశ్రమముగ నిలిపి ఏకాగ్రతతో ధ్యానించుటే యోగధారణము.

(6) పైనుచెప్పిన ధ్యానకర్తలు గతించుచున్నవారిచివరిసమయమున ఓంకారమంత్రమును ఉచ్చరించుచు నన్నే ధ్యానించుచున్నచో వారు నన్నే పరమాత్మనుగా పొందుదురు. ఇందులో ఏ మాత్రమును సందేహము లేదు.

ప్రశ్న:- ఈ ప్రకరణమున ఏ ప్రశ్నకు సమాధానము చెప్పబడినది ?

ఉత్తరం:- పరమాత్మప్రాప్తి (బ్రహ్మప్రాప్తి).

ప్రశ్న:- దాని మార్గము ఏమిటి?

ఉత్తరం:- ఎవరు (1) సమస్తేంద్రియములను నిగ్రహించుచూ (2) మనస్సును హృదయమున (అత్మయందు) స్థిరంచుచూ (3) ప్రాణవాయువును, శిర: దృష్టిని కనుబొమ్మలమధ్యనుండు (బ్రహ్మరంధ్రము) నందు) నిలిపి ఆత్మధారణాయోగమున నిలకడగా ఓంకారమనెడి ఏకాక్షరబ్రహ్మ ప్రణవమంత్రమును జపించుచు ప్రణవార్థమగు పరబ్రహ్మమును నిత్యము చింతించుచుండునో, అట్టివాడు ఆ పరోక్షమగు పైవదమును పొందగలడు.

ఆ॥ నిరంతర ధ్యానశీలునికే పరమాత్మ సులభముగా పొందబడునని పలుమార్లు చెప్పుచున్నారు.

14. అనన్యచేతాస్సతతం యో మాం స్మరతి నిత్యశ:
తస్యాహం సులభ: పార్థ నిత్యయుక్తస్య యోగిన:. 14

పదవిభాగము:- పార్థ = ఓ అర్జునా!, యః = ఎవరు, అనన్యచేతాః = ఇతరవిషయములందు ప్రవర్తించని మనస్సుగలవాడై, మామ్ = నన్ను, నిత్యశః = ప్రతిదినము (ప్రతిక్షణము), సతతమ్ = స్థిరముగా, స్మరతి = స్మరించుచున్నాడో, నిత్యయుక్తస్య = నిరంతరధ్యానయుక్తుడైన, అహ్ = ఆతనికి, అహమ్ = నేను, సులభః = సులభముగా పొందబడువాడనగుదును.

తాత్పర్యం:- ఓ అర్జునా! ఎవరు అనన్యచిత్తుడై నన్నుగూర్చి ప్రతిదినము నిరంతరము స్మరించుచుండునో అట్టి నిరంతరధ్యానయుక్తుడు నేను సులభముగా పొందబడువాడనై యున్నాను.

వ్యాఖ్య:- భగవంతుని ఎవరు సులభముగా పొందగలరో యిచట వచింపబడినది. మోక్షమనుటయందుగాని, భగవానుని సాక్షాత్కరించుట అసాధ్యతరమని అనుట భావ్యము కాదు. కాని చేయవలసిన పద్ధతిప్రకారము ప్రయత్నముచేసినచో అసాధ్యమగు పరమాత్మను పొందవచ్చునని ఇచట చెప్పబడుచున్నది. ఎవరు అనన్యచిత్తుడై ప్రతిదినము నిరంతరము భగవచ్చింతన చేయుచుండునో అట్టిది పైవదమును సులభముగా పొందగలడని వచింపబడినది.

'అనన్యచేతాః' — చిత్తమందు ఇతరచింతలేకయుండుట లేక భగవత్సంబంధమైన లేక ఏ విధమైనను అనన్యచిత్తమునొక్క ఆత్మయందు. మనస్సు దృశ్యవిషయములపై

పరుగిడక దృక్స్వరూపమగు పరమాత్మయందే లగ్నమైయుండవలెను. సామాన్యముగా మనలనొక్క మనస్సు ఎక్కువగా విషయములపైనే ప్రవర్తించుచుండును. అట్టిది 'అనన్యచిత్తము' కాదు, 'అన్యచిత్తమే' యగును. మఱికొందఱి చిత్తము కొంత దృశ్య విషయములపైకి, కొంత పైవదమునుపైకి వ్యాపించుచుండును. ఇదియు అనన్యచిత్తము కానేరదు. ఈ అనన్యత్వమును స్పష్టముగా వివరించుటకే కాబోలు ఇచట 'సతతమ్' (ఎల్లప్పుడును), 'నిత్యశ:' (ప్రతిదినము) అను రెండు పదార్థకపదములు ప్రయోగింపబడినవి. దీనినిబట్టి నిరంతరపైవస్మరణము భగవాను పొందొక్కటియే శ్రేయోత్పత్తిమార్గమగుచున్నది. కొందఱు ఏదియోయొకటో రెండు నిమిషములు పైవమును స్మరించుదురు; మఱికొందఱు ప్రతిరోజు కొద్దిపాటి పైవమును చింతించుదురు. ఈ రెండు పద్ధతులును మంచివేకాని అసిధారావ్రతము. ప్రతిదినము, నిరంతరము ఎడతెగక పైవస్మరణ చేయుటను బాగుగ అభ్యసించవలెను. అదియే అనన్యచిత్తపు లక్షణము. అట్టి వానికే భగవంతుడు సులభసాధ్యుడగును. అతడే నిత్యయుక్తుడు. నిరంతరధ్యానపరుడు. అట్టి నిరంతర పైవచింతనను ప్రారంభమున కుదరకపోయినను ప్రయత్నపూర్వకముగ అట్టిది అభ్యసించియే తీరవలెను.

ఏయేవిషయ, భగవద్విస్మృతి ఏ క్షణమందు సంభవించునో, ఆ క్షణమందే మాయ ప్రవేశించి చిత్తమున సంబ్రాంక్కొనిపోవుచు మరల విషయాసక్తునిగా చేయుచుండును. కాబట్టి ఈవిషయమున సాధకుడు బహుజాగరూకుడైయుండి పైవస్మృతి ఏకాలమందును కలుగకుండులాగున చూడవలయును. 'వాస్తవానికి భయమే' అనునట్లు పైవవిషయమున ఏదో మేలుకొనియుండుటానికి పంపారయము ముండవలెను. కాబట్టి నిరంతర భగవత్స్మరణద్వారా మాయను ఒకింతయు చిత్తమందు అవకాశమివ్వకుండవలెను. అట్టి నిరంతర పైవస్మరణశీలుడే పరమాత్మను సులభముగా పొందగలడని యిట చెప్పబడినది. (దీనినిబట్టి, అట్టి అనన్యపైవచింతన, నిత్యయుక్తత్వము లేనివారికి పైవప్రాప్తి సులభతరముకాదని సూచితమగుచున్నది). కావున పైవప్రాప్తికి సులభమార్గమును అభిలషించువారందఱను శ్రీకృష్ణపరమాత్మ కనుతో పలికిన ఈ ఉపాయమును అవలంబించి మన్మ పార్థక మొనర్చుకొనవలెను.

ప్రశ్న:- భగవంతుని ఎవరు సులభముగా పొందగలరు?

ఉత్తరం:- (1) అనన్యచిత్తులై (2) ప్రతిదినము ఎడతెగక నిరంతరము పైవమునుగూర్చి చింతించువారు (అనగా నిత్యయుక్తులు) భగవంతుని సులభముగా పొందగలరు.

ప్రశ్న:- దీనినిబట్టి భగవత్ప్రాప్తికి (మోక్షముపొందుటకు) సులభోపాయమేమిటని తేలుచున్నది?

ఉత్తరం:- (1) అనన్యచిత్తత్వము (చిత్తమందు పైవము తప్ప ఇతర దృశ్యరూపవస్తు చింతలు లేకుండుట) (2) నిరంతర పైవస్మరణము.

ఈ అట్టి పరమాత్మనుపొందినవారు మరల దుఃఖభాగ్యమొందరు అని ఈ పంపారమును బోధించుచున్నారు—

15. మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్
నాప్నువన్తి మహాత్మానస్సంసిద్ధిం పరమాం గతాః. 15

పదవిభాగము:- పరామ్ = సర్వోత్తమమైన, సంసిద్ధిమ్ = మోక్షమును, గతాః = పొందిన, మహాత్మానః = మహాత్ములు, మామ్ = నన్ను, ఉపేత్య = పొందినవారై (ప్రాప్యశ్రమము అయినవారై), పునః = మరల, దుఃఖాలయమ్ = దుఃఖములకు నిలయమునైన, అశాశ్వతమ్= అనిత్యమైనదియునగు, జన్మ = జన్మమును, నాప్నువన్తి = పొందరు.

తాత్పర్యం:- సర్వోత్తమమైన మోక్షమును పొందిన మహాత్ములు నన్ను పొందినవారై మరల - దుఃఖాలయమై అనిత్యమైనట్టి - జన్మను ఎన్నటికిని పొందనేరరు.

వ్యాఖ్య:- భగవంతుని పొందినవారు మరల ఈసంసారకూపమున పడరని ఇటు తెలుపబడుచున్నది. వైపుణ్యమును పొందినంతవఱకు జీవుడు పుట్టుట, చచ్చుట అను ఈ అవసరబంధవ్యవహారమైన సంసారచక్రమున తగుల్కొని నానాబాధల నొందుచుండును. పరమాత్మను పొందినవెంటనే మరల సతనికి పునరావృత్తియుండదు. మరల జన్మసంసారమున పుట్టుటగాని, దుఃఖము అనుభవించుటగాని యుండదనేరదు. కాబట్టి మోక్షమంటే ఆవశ్యకతయేమిటో ఇటు చక్కగ బుజాపుచేయబడినది. భగవత్ప్రాప్తిగాని, మోక్షముగాని ఏల పొందవలెనని కొందఱు ప్రశ్నింతురు. అట్టివారి శీఘ్రకమున చక్కటి సమాధానమిచ్చుచుండినది. భగవానుని పొందినచో అననుభవదారుణమండి మనము శ్వాసించవలసిన అవసరమే లేదు. అందుచే దుఃఖమున్న అంతముకాదు. కాబట్టి దుఃఖరాహిత్యమునకై ప్రయత్నమే తప్పక ఆశ్రయించవలసియున్నది.

అయితే కొందఱు — 'ఈ జన్మ అనేక విషయభోగములతోగూడి చాల ఆనందకర మైనదే' అని వ్యవహరింతురు. ఇట్టి విపరీతబుద్ధులకు శ్రీకృష్ణపరమాత్మ ఈ శ్లోకమున మాటిగ జవాబు చెప్పిరి. 'జన్మ' అనునది యెట్టిదో ఎట్టిస్వభావము గలిగియున్నదో విస్పష్టముగ వీరికి తెలియజేసిరి. (1) దుఃఖాలయము (2) అశాశ్వతము – అను రెండు విశేషణములచే భగవానుడు జన్మనుగూర్చి వర్ణించిరి. అనగా అది దుఃఖమునకు నిలయము, అనిత్యము అని భావము. ఈ రెండు దోషములును జన్మయందు కలవు. కావున అట్టిది పొందినవారు మెచ్చుట కాగలదు. ఒకవేళ ఒకింత సుఖము కనుపించినను, అది అల్పసుఖము, ప్రతిబంధసుఖము, దుఃఖమిశ్రితసుఖమేకాని, అవిచ్ఛిన్న పరిపూర్ణ సుఖము కాదు. ప్రాపంచికసుఖము దుఃఖమునుగూడ తనవెంట తెచ్చుకొనుచుండును. కావునే పెద్ద అర్థవ్యత్యయంతిని గలదిమనుజాతమున్నది. ఇట్కారణమున భగవానుడు జన్మను

'దుఃఖాలయము'వి పేర్కొనిరి. ఆలయమనగా నెలవు, స్థానము, రాజమందిరము, కట్టడ మందము, శివాలయము — అనునవి ఆ యా దేవతలకు, అధికారములకు నెలవులై యొప్పుచున్నవో, అట్లే జన్మయు దుఃఖాలయమైయుండుటవలన దుఃఖమునకు కావుర స్థానమై యున్నదని అర్థము. మఱదేవతలకాదు. అవివేకముచే జనులిట్లు మఱచియున్నదని తలంచుచున్నారేకాని వాస్తవముగ దుఃఖమే కలదని వైభవవ్యాఖ్యముద్వారా విస్పష్టపఱచియున్నది. త్రికాలజ్ఞుడును, సర్వజ్ఞుడునగు శ్రీకృష్ణపరమాత్మ జనులందఱిని గనుపించి ప్రవంచమునందున్న దుఃఖస్థితిని జన్మయొక్క వాస్తవస్వరూపమును ఇటు బహిర్గతముచేసిరి. 'ఓ జీవులారా! ప్రపంచమిథ్యమనుకొని మోసపోకుడు. అందు సుఖమున్నదని తలంచి వానివెంట పరుగెత్తి జీవితమును వ్యర్థముచేసికొనకుడు. అవి దుఃఖాలయములేకాని సుఖాలయములు కావు. క్షణికములే కాని శాశ్వతములుకావు' – అని పరమాత్మ జనులను హెచ్చరించుచున్నారు. వాస్తవము విచారించిన అవిద్యయొక్క ప్రభావమునే జనులట్లు దుఃఖమును సుఖముగ తలంచుచున్నారు*.

కాబట్టి దుఃఖాలయమై, అశాశ్వతమైనట్టి ఈ జన్మవెంబడియే మరల పడకుండ లాగున చూడవలెను. అయితే అందులకుపాయమేమి? 'మాముపేత్య' — ఇదియే ఉపాయము. అనగా భగవానుని పొందుటయే, ఆశ్రయించుటయే. కావున భక్తిజ్ఞాన వైరాగ్యధ్యానాదులద్వారా పరమాత్మను పొందులాగున జనులు ఈజన్మయందే ప్రయత్నము చేయుమాచరించవలెను. భగవత్ప్రాయుజ్యము 'పరమాం సంసిద్ధిమ్' – సర్వోత్కృష్ట మగు పదమున, సిద్ధిగ వర్ణించబడుటవలన మనస్సు ఇతరవిషయములవ్రయు దానికంటె తక్కువేయని స్పష్టమగుచున్నది. మఱియు మహాత్ములెందఱో అట్టి సంసిద్ధినిపొందిరని యిటు చెప్పబడుటచే తక్కినవారును ప్రయత్నాతిశయముచే తప్పక పొందులాగున తేలుచున్నది. అయితే మహాత్ముడు కావలెనేకాని అల్పాత్ముడుకాడు. ఏర్పఱచిన్నచో, పరమాత్మ నాశ్రయించువారు మహాత్ములు. మలినచిత్తులై దుష్కర్మలనుజేయు వారు గిడువారు అల్పాత్ములు. కావున మహాత్ములగులాగే దుష్కర్మలనుజేయరాదు. 'మహాత్మా' అనునది ఒకవిధము. అనిత్యము నాశ్రయించక నిత్యము నాశ్రయించువారందఱికిని, క్షణికము నాశ్రయించక శాశ్వతము నాశ్రయించువారందఱికిని, అనాత్మ నాశ్రయించక ఆత్మనే ఆశ్రయించువారందఱికిని ఈ విధము తప్పక అన్వయించును. పరమాత్మ నాశ్రయించు అట్టి మహనీయులు జన్మరాహిత్యమూల నైష్కర్మ్యము పొందులాగున మరల దుఃఖమాయమైన ఈ పంపారమునకు తిరిగిరారనియు, మరల జన్మము పొందరనియు ఇటు చెప్పబడినది. ఏది పరమార్థమునుజేరినవానికి మరల మెలకువ రాదు గదా! అట్లే జీవన్ముక్తులుకూడ. కాబట్టి దుఃఖమును కోరినవారందఱున్ను, సుఖము

---

* అనిత్యాసుఖదుఃఖాత్మకం మత్యలోకమాప్యేత్యాహుర్మామ్ (పాఠాంతరం)

అనిత్యమైనదానివల్ల నిత్యమునగాని, అసుఖమైనదానివల్ల సుఖమునగాని, దుఃఖమును సుఖమునగాని, జన్మను మృత్యువు తొలగించుటకుగాని అవిద్య.

పరిత్యజించువారందఱున్న వైపు చెప్పిన ఈ భగవద్ధ్యానమందు విశ్వాసము కలవాఁడై, అన్యమనస్కుఁడు కాకుండుటచేత అది వదలిపోవుటకై భగవత్ప్రాప్తియును, పరమపదమును దుఃఖప్రదముగానెంచి అది వదలిపోవుటకై భగవత్ప్రాప్తియును ఏకకాలమున పరిత్యజించి తరించువాఁడగును.

ప్రశ్న:- ఈ ప్రకరణమున్న (8వ ఈ అధ్యాయమున్న) ప్రధానాంశమేమిటి ?

ఉత్తరం:- ఈ (1) దుఃఖనివృత్తియు (2) ఆత్యంతికము - అయియున్నది.

ప్రశ్న:- ఆట్టి పరమపదమును (ఈ అధ్యాయమును) ఎవరు పొందఁజాలరు ?

ఉత్తరం:- భగవంతుని పొందని మనుజులు.

ప్రశ్న:- భగవత్ప్రాప్తియొక్క మొట్ట మొదటి అయియున్నది ?

ఉత్తరం:- పరోక్షజ్ఞానము వలన (పిమ్మట) అయియున్నది.

ప్రశ్న:- దుఃఖాత్యంతమున కుపాయమేమి ?

ఉత్తరం:- మరల జన్మలేకుండుటయే.

ప్రశ్న:- జన్మలేకుండుటకు మార్గమేమి ?

ఉత్తరం:- భగవంతుని పొందుటయే.

॥ ఇట్టి పరమాత్మస్థానమును బొందినవాఁడు తిరిగి ఏ లోకమున కేనియు మరల జన్మకువచ్చి యిటకు తెలుపుచున్నాఁడు—

16. ఆబ్రహ్మభువనాల్లోకాఃపునరావర్తినోఽర్జున
మాముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే. 16

టీక:- అర్జున = ఓ అర్జునా! ఆబ్రహ్మభువనాల్లోకాఃపునరావర్తినోఽర్జున = బ్రహ్మలోకమువఱకుగల లోకములన్నియు, పునరావర్తినః = తిరిగివచ్చెడి స్వభావముగలవి (పునర్జన్మను గలుగజేయునట్టివి), మామ్ = నన్ను, ఉపేత్య తు = పొందినట్టివానికి, పునర్జన్మ = మరలజన్మ, న విద్యతే = లేదు.

తా:- ఓ అర్జునా! బ్రహ్మలోకమువఱకుగల లోకములన్నియు తిరిగివచ్చెడి స్వభావము కలవి (అనగా వానిని పొందినవారు మరల జన్మమెత్తవలసియే వచ్చుదురు). నన్ను పొందినవానికో మరల జన్మలేదు.

---

* ఆబ్రహ్మభువనాల్లోకాఃపునరావర్తినోఽర్జున - (పాఠాన్తరము).

వ్యాఖ్య:- బ్రహ్మాండపురాణమునందు చెప్పఁబడిన భూలోకము, భువర్లోకము, స్వర్లోకము, బ్రహ్మలోకము మొదలగునవి. కాని అవియన్నియు పునరావృత్తి గలవిగనే యున్నవి. అనగా వానిని పొందినవారు మరల జన్మమెత్తుదురు. కాని పరమాత్మనుఁబొందినవారు మరల మొట్టమొదటివి జన్మములందరుదురు. ఇదియే వైపుపాత్ర్యాధ్యాయంలోని విశేషము. దీనికి కారణము కలదు. బ్రహ్మలోకపర్యంతమునుగల సమస్తలోకములున్ను దృశ్యమునందంతర్భూతములైయున్నవి. కనుకనే జన్మాదులకు హేతువులైయున్నవి. అట్టి (వైపము) ఒకటియే ఈ ప్రపంచమున దృశ్యమునాని మన్నది. అది ఆ దృశ్యమును పొక్షిగా దాను దృక్ - అన్నది. అది దేశకాలక్రియలకు పరమునాఁ పరిచ్ఛిన్నములై, నాశవంతములై యుండును. అట్టి పరమాత్మవస్తువును బడసినవానికి జన్మము లేదు, జన్మములేదు.

కాబట్టి పునరావృత్తితో గూడిన స్వర్గాది ఇతరలోకములకై యుత్సంచులో కీడ మును దారబోయులుచందు బ్రహ్మైకాత్మ్య విచారణాది సాధనములద్వారా ఆత్మలోకమును చేరుటయే మేలు. అనగా భగవత్ప్రాప్యమును బడయుటయే శ్రేయస్కరము.

ప్రశ్న:- మరల జన్మ కలుగకుండుటకై ఉపాయమేమి ?

ఉత్తరం:- పరమాత్మను గాంచుటయే.

ప్రశ్న:- బ్రహ్మలోకమువఱకుగల సమస్తలోకములయొక్క స్వభావమేమి ?

ఉత్తరం:- పునరావృత్తి (తిరుగబోయినవానికి మరల జన్మము కలుగును).

॥ బ్రహ్మదిలోకములయొక్క స్వభావప్రభావమును, కాలావచ్ఛేదమును తెలుపు చున్నారు—

17. సహస్రయుగపర్యన్తమహర్యద్బ్రహ్మణో విదుఃరాత్రిం యుగసహస్రాన్తాం తేఽహోరాత్రవిదో జనాఃా. 17

టీక:- (యే) జనాఃా = ఏ జనులు, బ్రహ్మణఃా = బ్రహ్మదేవునియొక్క, యత్ జనాఃా = ఏ వగలు (కాలమో దానిని), సహస్రయుగపర్యన్తమ్ = వేయియుగములు పరిమితిగల దానిని, విదుఃా = ఎఱుఁగుదురో, తే = అట్టివారు, అహోరాత్రవిదఃా = రాత్రింబగళ్ళయొక్క (కాలమునొక్క) తత్త్వము తెలిసినవారగుదురు (కాలతత్త్వమును తెలిసికొనువారగుదురు.)

తా:- ఏ జనులు బ్రహ్మదేవునియొక్క మనుష్య వేయియుగముల పరిమితిగలదాని గను, అట్టి రాత్రిని వేయియుగముల పరిమితిగలదానిగను ఎఱుఁగుదురో, అట్టివారు రాత్రింబగళ్ళయొక్క తత్త్వమును బాగుగ తెలిసిన వారగుదురు.

వ్యాఖ్య:- బ్రహ్మలోకము మొదలుగాఁ గలసమస్తలోకములు కాలమునకు లోబడినవి, క్షయశీలములని, పరిణామవంతములని, జన్మకారణములని ముందటి శ్లోకమున

వెలువడినది. ఇవి బ్రహ్మదేవునియొక్క కాలవిభజనని సూచించును, అట్లుగా బ్రహ్మలోకమున్న కాలమునలోబడియే యున్నదను భావమున దగవానుడు వ్యక్తీకరించుచున్నాడు. బ్రహ్మదేవుని పగలు వేయి మహాయుగముల కాలము. అట్లే అవి రాత్రియు వేయి మహాయుగములు. ఈ ప్రకారముగ బ్రహ్మదేవుని ఒక్కరోజు రెండువేల మహాయుగముల కాలవిభజన గలిగియున్నది. మహాయుగమనగా నలుబదిమూడులక్షల ఇరువదివేల సంవత్సరముల కాలము. ఎట్లనిన—

కృతయుగము -	432000	సంవత్సరములు
త్రేతాయుగము -	864000	" (కృతయుగమువకు రెండు రెట్లు)
ద్వాపరయుగము -	1296000	" (కృతయుగమువకు మూడు రెట్లు)
కలియుగము లేక వర్తమానయుగము-	1728000	" (కృతయుగమువకు నాలుగు రెట్లు)
మొత్తము	4320000	సంవత్సరములు = 1 మహాయుగము

ఈ మొత్తమునాలుగు ఒక మహాయుగ మనబడును. అట్టి వేయి మహాయుగములు బ్రహ్మదేవునకు ఒక పగలు. మఱియొక వేయి రాత్రి.

అనగా, 4320000x1000=4320000000 సంవత్సరములు బ్రహ్మదేవుని పగలు. 4320000000x2=8640000000 సం॥ బ్రహ్మదేవుని ఒక రోజు.

ఇట్టిరోజులు 360 చేరి బ్రహ్మదేవుని ఒక సంవత్సరకాల మగును. అట్టి సంవత్సరములు 100 చేరి బ్రహ్మదేవుని ఆయుర్దాయ మగును. దీనినిబట్టి బ్రహ్మలోకమున్ను కాలస్వరూపమే ఇమిడియే యున్నదనియు, ఒకానొకసమయమున అదియు నశించియేపోవు నవియు పై వివరములనుబట్టి తెలియుచున్నది. కావున విద్వాంసు లట్టి వస్తురహితలోకములయందాసగాని, తల్లోకాంతర్గత భోగసముదాయములయందాసగాని వాంఛింపక, కాలాతీతుడగు పరమాత్మనే ఆశ్రయించి తరించి పోవుదు. సమస్తపదార్థములను, బ్రహ్మాండములను కాలము గ్రసించివేయును. కాలమును పరమాత్మ గ్రసించివేయును. అతడు అంతకాంతకుడు. కావున ఏ మహనీయుడయినను దేవకాలాదులన్నియు వశ్యమయి వెలయుచున్నవో, అట్టి సత్యస్వరూపుడగు పరమాత్మ ధ్యానించుటయు, కాలమునకు లోబడినవారియందు వరిష్ఠ గలిగియుండుటయు కాలాతీతమును వెఱింగినవారి లక్షణము. ఈ ప్రకారము దృశ్యప్రపంచమయొక్క వాస్తవత్వము (కాలికత్వము), ఆత్మయొక్క శాశ్వతత్వము వెఱింగినవారే కాలాతీతము గనుగొనగలరు. అదే బ్రాహ్మీస్థితియగును.

ప్రశ్న:- బ్రహ్మదేవుని పగలు, రాత్రి ఎంతెంత కాలపరిమాణము గలిగియున్నవి ?

జవాబు:- ఎన్నెన్నో వేయి మహాయుగముల కాలము గలిగియున్నది.

ప్రశ్న:- దీనినిబట్టి తేలిన దుంటమేమి ?

జవాబు:- బ్రహ్మలోకముగూడ కాలమునకు లోబడియేయని తేలుచున్నది. కాలమునకు లోబడు వాడు ఒక పరమాత్మయే. కావున అన్యథాశ్రయులకై, మొక్కవలసి అతనినే ఆశ్రయింపవలెను భావము.

॥ ప్రపంచమయొక్క వస్తవ్యవహారమును, పరిణామశీలత్వమును తెలియజేయు చున్నారు—

18. అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవన్త్యహరాగమే
రాత్ర్యాగమే ప్రలీయన్తే తత్రైవావ్యక్తసంజ్ఞకే॥ 18

పదచ్ఛేదము:- అహరాగమే = పగటియొక్క ప్రారంభమునందు, అవ్యక్తాత్ = అవ్యక్తము (ప్రకృతి) నుండి, సర్వాః = సమస్తమయిన, వ్యక్తయః = చూచుచున్నట్టివి, ప్రభవన్తి = పుట్టుచున్నవి, రాత్ర్యాగమే = రాత్రియొక్క ప్రారంభమునందు, అవ్యక్తసంజ్ఞకే = అవ్యక్తమను పేరుగల, తత్రైవ = దానియందే (ఆ ప్రకృతియందే), ప్రలీయన్తే = లీనమగుచున్నవి.

తాత్పర్యము:- బ్రహ్మదేవుని పగలు ప్రారంభమగునపుడు అవ్యక్తము (ప్రకృతి)నుండి సమస్త చరాచరవస్తువులు పుట్టుచున్నవి. మరల రాత్రి ప్రారంభమగునపుడు ఆ అవ్యక్తమునందే లీనమగుచున్నవి.

వ్యాఖ్య:- ఒక్క పరమాత్మయు తక్కినవస్తువులన్నియు పుట్టుక, చావు కలిగియే యుండును. ఆ పదార్థములన్నియు పరమాత్మయందే స్థితిమున్నను మాయయందు (అవ్యక్తము, లేక, మూలప్రకృతియందు) ఉద్భవించి లయించుచుండును. నిరయము తమస్సునందు స్వల్పపదార్థములన్నియు వ్యష్టిసంబంధి మరల ఆ తమస్సునందే పరమయిపోవునట్లును, మేలుకొనినవానికి వానితో ఏ సంబంధమున్ను లేకపోవును, ఈ సమస్త జగత్తుకూడ పరమాత్మయందు అధ్యారోపమునమున్న అవ్యక్తము (ప్రకృతి) నందుద్భవించును, తిరిగి దానియందే లయించుచున్నది. కావున ఈ స్వప్నప్రపంచముతో వాస్తవముగ పరమాత్మకు సంబంధమున్న లేదు. అయినను వాని యున్నంతవరకు అధిష్ఠానమూలమై వెలయుచున్నారు.

ప్రశ్న:- ఈ సమస్త జగత్పదార్థములు దేనినుండి పుట్టుచున్నవి ?

జవాబు:- అవ్యక్తమునుండి (అవ్యక్తము = మూలప్రకృతి, మాయ)

ప్ర:- ఎప్పుడు పుట్టును ?

ఉ:- బ్రహ్మదేవుని పగలు ప్రారంభమునప్పుడు.

ప్ర:- ఎప్పుడు అంతము ? ఎన్నేండ్లు అయుష్షు ?

ఉ:- బ్రహ్మదేవునియొక్క రాత్రి ప్రారంభమునప్పుడు అయుష్షు. ఎనిమిది పుట్టుమన్నవో అట్టి మనుషులు 8బిలి అయుష్షుమన్నవారు.

॥ సైవత్వమొందినవారికిని లీవు లీప్రకారమే మరలమరల పుట్టుట గిట్టుట సమానమని వచించుచున్నారు—

19. భూత్వాగ్రామమ్ అవశం పార్థ ప్రభవత్యహరాగమే.
రాత్ర్యాగమేలయం పార్థ ప్రలీయంతే 19

టీక:- పార్థ = ఓ అర్జునా!, ఏ ఏ అయమ్ భూత్వాగ్రామం = ఆ ఆ యీ ప్రాణి సమూహమే, అవశం = కర్మవశాధీనమై, భూత్వాభూత్వా = పుట్టిపుట్టి (అనేకమార్లెత్తి), రాత్ర్యాగమే = (బ్రహ్మదేవుని) రాత్రియొక్క ప్రారంభమున, ప్రలీయతే = లయ మొందుచున్నది, అహరాగమే = (బ్రహ్మదేవుని) పగటియొక్క ప్రారంభమున, ప్రభవతి = పుట్టుచున్నది.

భా:- ఓ అర్జునా! ఆ యీ (పూర్వకల్పమందలి) ప్రాణిసమూహమే కర్మ వశాధీనమై పుట్టిపుట్టి (బ్రహ్మదేవుని) రాత్రియొక్క ప్రారంభమున (మరల) విలయమొందుచున్నది. అది (బ్రహ్మదేవుని) పగటియొక్క ప్రారంభమున పుట్టుచున్నది.

వ్యాఖ్య:- పూర్వకల్పమందలి అప్రాణిసముదాయమే కర్మవశాధీనమై మరల ఈ కల్పమందు పుట్టుచున్నది. మరల వచ్చును మరల పుట్టును — ఈప్రకారముగ పరంపర మనోవక్రమున తిరుగాడుచున్నది. 'భూత్వాభూత్వా' అని చెప్పినందువలన జీవుడు ఎటుచెందు జన్మలకాదియు, (జ్ఞానప్రాప్తిచే) కర్మము అంతము కావంత వఱకు ఎన్నియో జన్మశతములందునుటయు సృష్టమగుచున్నది. కర్మబద్ధుడు కావున జీవుడు 'అనాదుడు' చెప్పబడెను. ఆశాపాశము లను సంకెళ్ళచే బద్ధుడైనందువలన అతడు అవ్యాకంఠుడై యున్నాడు. కావున ప్రయత్నపూర్వకముగ ఆత్మజ్ఞానమును సంపాదించి ఆద్వారా కర్మబంధమును ఛేదించినచో ఈజనన మరణరూప సంసారచక్రపరిభ్రమణము నుండి విడుదల పొందవచ్చును. ఇట్లు చెప్పినయొక్క జన్మము జీవుడెత్తియున్నాడు. ఏదియో మృత్యువశమున ఈ మానవజన్మ వచ్చినది. ఎంతయో పుణ్యవిశేషమున ఈ మానవజన్మను పడువఱకుగాని, పరమార్థ విజ్ఞానముమూలమున జన్మ రాహిత్యము పూర్ణవిరామము (Fullstop) ను పెట్టవచ్చును. ఇంతవఱకు అనేకమార్లు అమలు అపూర్ణవిరామము (Comma) నే పెట్టుచువచ్చిరి. కావున ఫుల్‌స్టాప్ మను పెట్టించుకొని, ఇంతటి వాళ్ళయింది జన్మపరంపరను అంతముగావించుకొనుట ఉత్తమము.

ప్ర:- (జన్మము చూచిన కావలసినవాడు) మరలా చచ్చుటయేమి ?

ఉ:- వాడు సృష్టిరహస్యము పట్టడు, ప్రాణులందు అజ్ఞానముండును.

ప్ర:- జన్మరాహిత్యము చేసే తీరులు ?

ఉ:- అత్మజ్ఞానమునే, వ్యవ్యక్తోపాసనమునే (జ్ఞానాన్నైర్గుణ్యాత్ కర్మాపాయాత్ తథా - 4-37).

॥ ఈ అవ్యక్తము (ప్రకృతి) కంటె పరమాత్మ అతీతుడనియు, నాశరహితుడనియు వచించుచున్నారు—

20. పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్సనాతనః
యస్సు సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి. 20

టీక:- యః భావః = ఏ పరమాత్మవస్తువు (అక్షరవర్ణమ్యము), తస్మాత్ అవ్యక్తాత్ = ఆ అవ్యక్తము (ప్రకృతి) కంటెను, అన్యః = వేఱైనవాడు, పరః = ఉత్తమమైనవాడు, అవ్యక్తః = ఇంద్రియములకు గోచరంచనివాడు, సనాతనః = పురాతనము (అనాది) అయినవాడునునో, సః (భావః) = ఆ పరమాత్మవస్తువు, సర్వేషుభూతేషు = ఎప్పటిప్రాణికోట్లు, నశ్యత్సు (నశ్యత్సు)= నశించుచున్నను, న వినశ్యతి = నశించడు.

భా:- ఏ పరమాత్మ వస్తువు ఆ అవ్యక్తము (ప్రకృతి) కంటె వేఱైనవాడు, ఉత్తమమైనవాడు, ఇంద్రియములకు వ్యక్తముకానివాడు, పురాతనమైనవాడునునో, అట్టిది సమస్తప్రాణికోట్లు నశించినను నశించకయే యుండును.

వ్యాఖ్య:- శ్లోకంలోనికమువ అవ్యక్తము (మూలప్రకృతి) ను గూర్చి చెప్పుచున్నది. ఇచ్చట ఆ అవ్యక్తముకంటె వేఱైనవి మఱియొకటిలేదనియు, అదియే శాశ్వత పరబ్రహ్మమనియు వివరించి తెలుపుచున్నారు. మాయాంతర్గతమైన సమస్తప్రాణికోట్లకును, ఆ పరమాత్మకును ఎంతయో వ్యత్యాసమున్నది. ఎట్లనగా—

ప్రాణికోట్లు	పరమాత్మ
(1) మాయకులోబడినవారు	మాయాతీతుడు. ప్రకృతిని వశమందుంచుకొనివారు.
(2) అల్పరూపులు	మహత్తర చిద్రూపుడు
(3) ఇంద్రియములకు గోచరించువారు	ఇంద్రియాగోచరుడు (అవ్యక్తరూపుడు)
(4) అది కలవారు	అవాఙ్మనసగోచరుడు (మనోతీతుడు)
(5) నాశము కలవారు	అవినాశి

శం: ప్రకారముగ ఏమన్నచో భూతశ్రేష్ఠమగు పరమాత్మకమునుగూర్చి వేద మీశ్లోకమున చక్కగ వర్ణించియుండలేదు. తీసిపుచ్చి తీయుడు భావంబుని ఏలు అర్పించువలెనో, పూజించువలెనో, ధ్యానించవలెనో మున్నగ్గవిమర్శనమున్నది. వశించువస్తువు వశించునివస్తువును ధ్యానించుటే తిరుమతము. కావున తీయుట కష్టకరము తమ ఉపాధితో తాదాత్మ్యమునొందక తమ కష్టప్రాప్తంచక వ్యర్థమయిన శాంతి గర్వించక, తమలోనే దేదీప్యమానముగ వెలుగు తున్న పరాత్పరుని, హృదయాంతర్వర్తియగు పరమాత్మను కొలుచును, ధ్యానించును, క్రమముగ వారితో సైక్యమొంది అమృతావ్యయమును బడయువాయును.

ప్రః- పరమాత్మ యిచ్చినాడు ?

ఉ:- (1) అవ్యక్తము (మాయ) కంటె పెద్దవనాడు (2) పర్వశ్రేష్ఠుడు (3) ఇంద్రియములకు గోచరించినాడు (4) అనాదివ్యాపకుడు (సనాతనుడు) (5) ఏమన్నభూతశ్రేష్ఠుని వశించినవాడు, తాను వశించినవాడు.

॥ అట్టి పరమాత్మను పొందినవారికి మరల జన్మలేదని వచించుచున్నారు—

21. అవ్యక్తాత్పర: పురుషో వ్యాపకోఽలింగ ఏవ చ।
యం జ్ఞాత్వా ముచ్యతే జన్తురమృతత్వం చ గచ్ఛతి॥ 21

పదార్థ:- (యం = పరమాత్మ), అవ్యక్తాత్ = (ఇంద్రియములకు) అగోచరుడనియు, అక్షరం = అ = నాశరహితుడనియు, ఉక్తః = చెప్పబడెనో, తమ్ = అతనిని, పరమామ్ = పరోక్షమైన, గతిమ్ = ప్రాప్యస్థానముగా, అహుః = (వేదవేత్తలు) చెప్పుచున్నారు, యమ్ = దేనిని, ప్రాప్య = పొంది, నివర్తన్తే = మరలజన్మించరో, తత్ = అది, మమ = నాయొక్క, పరమమ్ = శ్రేష్ఠమైన, ధామ = స్థానము (స్వరూపము).

తా:- పరమాత్మ (ఇంద్రియములకు) అగోచరుడనియు, నాశరహితుడనియు చెప్పబడెనో, వానినే పరోక్షమైన ప్రాప్యస్థానముగా (వేదవేత్తలు) చెప్పుచున్నారు. దేనిని పొందినచో మరల (మనుజకు తిరిగి శరీరంపొందుట) జన్మించరో, అదియే నాయొక్క శ్రేష్ఠమైన స్థానము (స్వరూపము) అయియున్నది.

వ్యాఖ్య:- ప్రపంచములోని అన్నివస్తువులకంటెను, ప్రాప్యస్థానములకంటెను పర్వ శ్రేష్ఠమైనది ఏది అను విషయమున్ను, దేనిని పొందినచో మరల తీయుటకు పున రావృత్తి (పునర్జన్మము) కలుగదో అవిషయమున్ను ఇటుల చెప్పబడినది. మూర్ఖు పైకి అగోచరుడును, నాశరహితుడునగు పరమాత్మయే పరోక్షతమ ప్రాప్యస్థానమని వేద శాస్త్రాదులన్నియు వచించుచున్నవి. కావున క్షరమును (నశించుదానిని) ఆశ్రయించినచో శోక మాశించినచో ఏమి ప్రయోజనము. అక్షరమునే (నశింపనిదానినే) ఆశ్రయించు వలెను. ప్రపంచములోని ఏమన్నదృశ్యపదార్థములున్ను నాశవంతములు. కావున అవి తీయుటకు ఉత్తమ ప్రాప్యస్థానములు కావేరవు. పరమగతి యేదియో దానినే అన్వేషించవలెను

గాని అల్పగతిని, అల్పస్థానమునుగాదు. ఆ పరమగతియో అక్షరపరమాత్మయే యని వచించబడినది. కావున ఏవేదవేదాంగవారు మాయాసంబంధమగు సర్వశ్రేష్ఠమగు పరమాత్మస్థానమునే అవలంబించవలెనుగాని అల్పస్థానంబిక పరమలాభము గాదు. (Aim at the lion and miss it rather than hurt a jackal and catch it - గురితప్పినను పంపామునే వేటాడవలెనుగాని, చేతికి చిక్కినను చెక్కలెవ్వ ప్రయోజనమేమి? అని ఆంగ్లసామెత.)

ఇక అట్టి పరమాత్మనుపొందినవారికి గలుగు పరమప్రయోజనమేమియో తెలుపు చున్నారు. అదియే జన్మరాహిత్యము. ప్రపంచములోని ఏ లోకమును పొందినను తీయుడు మరల జన్మించవలసినదే. కాని పరమాత్మను పొందినవారికి మరల జన్మ లేదు. పంపారదుఃఖములేదు. మాయకులోబడిన ఏస్థానమైనను వారికి మృత్యు వరిణామములతోను, పుట్టుక చావులతోను గూడియుండును. మాయకులోబడిన స్థాన మొక్కటి మాత్రమేకలదు. అదియే దైవస్థానము. అట్టి పరంధామమును పొందినవాడు జననమరణాదులనుండి విముక్తిపొందిన పునరావృత్తిరహిత శాశ్వతైశ్వర్యమునే పొందు చున్నాడు. కావున అట్టి మహోన్నతస్థానమునే అన్వేషించవలయును. జన్మదుఃఖము, జరాదుఃఖము, మరణదుఃఖము మహాభయంకరములైనవి. అట్టి దారుణ సంసృతియందు మరల పడకయుండవలెనని అక్షయ పరమాత్మస్థానమునే ఆశ్రయించవలయుండును.

ప్రః- ప్రపంచములోని అన్నిస్థానములకంటె శ్రేష్ఠమైనదేది ?

ఉ:- అవ్యక్తమై, నాశరహితమైనట్టి పరమాత్మస్థానమే.

ప్రః- దానిని పొందినవారికి గలుగు ప్రయోజనమేమి ?

ఉ:- వారు మరల జననమరణాది సంసారదుఃఖమందు ఎన్నటికి తగుల్కొనరు. మరల జన్మించరు.

ప్రః- దేనిని పొందినచో తీయుడు తిరిగి జన్మాదులను పొందకుండును ?

ఉ:- పరమాత్మ వదనిని.

ప్రః- పరమాత్మ యిచ్చినాడు ?

ఉ:- అవ్యక్తుడు (ఇంద్రియములకు అగోచరుడు), నాశరహితుడు.

॥ ఇక అట్టి పరమాత్మను పొందుట కుపాయమును తెలియజేయుచున్నారు—

22. పురుష: స పర: పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా
యస్యాన్త:స్థాని భూతాని యేన సర్వమిదం తతమ్॥ 22

పదచ్ఛేదము:- సర్వ = ఓ అర్జునా!, భూతాని = ప్రాణులు, యావత్ = ఎంతమట్టుకు, సంజాయన్తే = పుట్టుచున్నవో, యత్ = ఎట్టిచోట, కించ = ఏదైనా సంజాయతే = పుట్టుచున్నదో, తత్ = ఆ, విద్ధి = తెలిసికొనుము, క్షేత్ర = ఆత్మ, క్షేత్రజ్ఞ = పరమాత్మ, సంయోగాత్ = కలయిక వలన (జీవాత్మపరమాత్మల కలయికవలన).

తా:- ఓ అర్జునా! ఎవరియం దీ ప్రాణికోట్లన్నియు నివసించుచున్నవో, ఎవరిచే ఈ ఎముక్క జగత్తును వ్యాపించబడియున్నదో, అట్టి పరమపురుషుడు (పరమాత్మ) అవ్యయుడు (అవినాశియు) భక్తిచేతనే పొందగలడు.

వ్యాఖ్య:- పరమాత్మయొక్క స్వరూపము, వానిని పొందుమార్గము అనగా పర్య వసానము, పాదము - రెండవ శ్లోకమున తెలుపబడినది. అనేక ప్రాణికోట్లలో పుట్టి నిలిచియున్నట్టి ఈ జగత్తంతయు ఎవరిచే వ్యాపింపబడియున్నది? దాని కాధారమేమి? పర మాత్మయను ఆధారమునై, అధిష్ఠానమునై ఈచరాచరప్రపంచమంతయు రజ్జువునందు సర్పమువలె కల్పింపబడియున్నది. ఆరోపితవస్తువులొక్క స్థానము, నివాసము అధి ష్ఠానమన్నచోటులు మాత్రమే కదా. కావున జగత్తంతయు సర్వస్థానములు పరమాత్మలోనే అధ్యస్తమై వెలయు చున్నది. వస్తువులొకమంతయు మేలుకొనివానియందే వర్తించుట్లు ఈ ఎముక్క స్థావరజంగమప్రాణికోటియుక్తమగు ప్రపంచమంతయు అత్మయందే కలదు. కావున అత్మచేతనే అది పరివ్యాప్తమైయున్నది. వెన్న ఏ ప్రకారము పాలయందంతటను వ్యాపించియున్నదో, ఆ ప్రకారమే పరమాత్మ జగత్తునందంతటను వ్యాపించి యున్నారు. (యీ పర్యవేదం తత్వమ్).

అట్టి సర్వవ్యాపకపరమాత్మ కేవలం కేయుపాయమునే లభ్యముకాగలరు ? ఈ ప్రశ్నకును మాలిమైన మహాధావమొసంగబడినది. 'భక్త్యాలభ్యస్త్వనన్యయా' - అన్య భక్తిచేతనే యాతడు పొందబడగలడని వచింపబడినది. 'అవ్యభక్తి' అని పేర్కొనుటలో మోక్షప్రాప్తికి స్వల్పభక్తి చాలదనియు, శీఘ్రతరభక్తి అవసరమనియు సూచింపబడుచున్నది. అవ్యభిచారి 'అనన్యము'. అవగా భగవంతునిమీద తప్ప ఇతరమగు ఏ పదార్థమందును ఆసక్తికలిగియుండుట లేదు. నశ్వరములగు ప్రాపంచిక విషయములపైని కొంత ప్రీతి, భగవంతునిపై కొంతప్రీతి అవ్యభక్తి కాజాలదు. భక్తిమార్గము మిళితమైనది. కావున దాదాపు ప్రతి అధ్యాయము యొక్క వివరము దాని పేర్కొనుచున్నారు. ఏ యోగమును బోధించినను దాని చివర భక్తిని ఉలుంపు చున్నారు. ఏయుపాయ అది సులభమైనది యగుటయేకాక, అన్ని యోగములందును అధ్యాయ ఏమ్యకత అవశ్యకమైయున్నది.

ఈ ప్రకారముగ అనన్యభక్తిచే ఆ పరమపురుషుడు (పరమాత్మ) తప్పక పొంద బడగలడని భగవాను డిందు స్పష్టముగ తెలియజేసినందువలన, ఇచ్చటయందుగల యోగ మార్గము వదలివేసి, అట్టిపథమును మెలమెల్లనే ఆచరించి, మోక్షసామ్రాజ్యమును స్థిర కావలయును. దేవుడిపొందుటకు మార్గమేది ? అని అనేకులు ప్రశ్నించుచుండుట

అట్టివారిక్లేశమును భాగుగగ్రహించి, అవ్యభక్తియే అందరును మార్గమని బోధించి అట్టి పరాభక్తిని ప్రయత్నపూర్వకముగ పొందించవలయునని.

ఇచట భగవానుని 'పరమపురుషుడ'ని వర్ణించిరి. అక్షరమందును సామాన్యపురు షులు. అతడొక్కడే పరమపురుషుడు. పురుషుడు (తత్వము) అక్షరపరమాత్మ పరమాత్మయుం దైక్యమై పరమపురుషుడుగ వాడబడెను. అరియు తీవాత్మయని ప్రతి దారును గుర్తుంచుకొనవలెను.

ప్రశ్న:- ఈ ఎముక్కజగత్తు ఎవరిచుండు సృజింపబడియున్నది? ఎవరిచే వాడ్డైయున్నది?

ఉ:- పరమాత్మయుండు సృజింపబడియున్నది. ఆయనచేతనే వాడ్డైయున్నది.

ప్రశ్న:- ఆ పరమాత్మ యెట్టి పొందబడుట ?

ఉ:- అవ్యభక్తిచే.

॥ ఏ మార్గమునబోయిన అమలు తిరిగి సంపారమున వచ్చియుండలేదో, ఏ మార్గ మునబోయిన తిరిగి వచ్చియుండరో, ఆ రెండుమార్గములనుగూర్చి వాయిం క్లోకముల్యారా యివుడు తెలుపుచున్నారు.

23. యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం చైవ యోగినః
ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ. 23

పదచ్ఛేదము:- భరతర్షభ = భరతవంశశ్రేష్ఠుడవగు ఓ అర్జునా!, యత్రకాలే = ఏ కాలమందు, ప్రయాతాః = (శరీరమువిడిచి) పోయిన, యోగినః = యోగులు, అనావృత్తిం = అక్ష రావృత్తిని (పునర్జన్మరాహిత్యమును), ఆవృత్తిం చ ఏవ = (వికాలమందు పోయిన యోగులు) పునరావృత్తిని (పునర్జన్మను), యాన్తి = పొందుచున్నారో, తం కాలమ్ = ఆ కాలమును, వక్ష్యామి = చెప్పుచున్నాను.

తా:- భరతవంశశ్రేష్ఠుడవగు ఓ అర్జునా! వికాలమందు (లేక, వివార్గమందు) (శరీరమును విడిచి) వెడలిన యోగులు మరల తిరిగిరారో (జన్మమునొందరో), ఏ కాలమందు వెడలిన యోగులు మరల తిరిగివచ్చుదురో (జన్మించుదురో), ఆ యో కాలవిశేషములను చెప్పుచున్నాను. (వినుము)—

॥ పునరావృత్తిరాహిత్యులగువారి 'అర్చిరాది' మార్గమును తెలుపుచున్నారు.

24. అగ్నిర్జ్యోతిరహ శ్శుక్ల షణ్మాసా ఉత్తరాయణమ్
తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః. 24

టీ:- అగ్ని = అగ్ని, జ్యోతిః = ప్రకాశము, అహః = పగలు, శుక్లః = శుక్ల పక్షము, షణ్మాసాః = ఆఱునెలలుగల, ఉత్తరాయణమ్ = ఉత్తరాయణము, (యత్ర ప్రయాతా = ఏ మార్గమునగలవో), తత్ర = ఆ మార్గమందు, ప్రయాతాః = వెడలిన, బ్రహ్మవిదః = బ్రహ్మవేత్తలైన, జనాః = జనులు, బ్రహ్మ = బ్రహ్మమును, గచ్ఛన్తి = పొందుచున్నారు.

తా:- అగ్ని, ప్రకాశము, పగలు, శుక్లపక్షము, ఆఱునెలలుగల ఉత్తరాయణము, ఏమార్గమందుగలవో, ఆమార్గమందు వెడలిన బ్రహ్మవేత్తలగు జనులు బ్రహ్మమునే పొందుచున్నారు.

వ్యాఖ్య:- జ్ఞానము ప్రకాశము. అజ్ఞానము చీకటి. ప్రకాశరూపమగు బ్రహ్మజ్ఞానము కలవాడు బ్రహ్మమేపొందును. దేహమును విడినవుదుటను, దేహముతో గూడియు వున్నపుడుగూడ అతడు బ్రహ్మస్వరూపముగనే యుండును. 'బ్రహ్మవిద్బ్రహ్మైవభవతి' — బ్రహ్మవేత్త బ్రహ్మమేయగుచున్నాడని శ్రుతి. ఈ శ్లోకమున 'బ్రహ్మవిదోజనాః' అని చెప్పబడిన బ్రహ్మమునెఱిగిన (అనుభూతమొనర్చుకొనిన)వారే అట్టి మహోన్నతస్థితిని పొందుటగాని తదితరులుకారని స్పష్టమగుచున్నది. మఱియు 'జనాః' (జనులు) అని సర్వసామాన్యపదము ప్రయోగించబడుటవలన జాతిమతకులంవిషక్షితలేక నిర్ణయము బ్రహ్మజ్ఞానమును యోగ్యతగలిగియుండినచో బ్రహ్మపదము పొందవచ్చునని తెలియుచున్నది.

బ్రహ్మజ్ఞానము తేజోరూపమైనదిగనుక ప్రకాశోద్యోతకములగు కొన్ని వస్తువులు తనకు చెప్పబడినవి — (1) అగ్ని (2) జ్యోతి (3) పగలు (4) శుక్లపక్షము (5) ఉత్తరాయణము. ఇందు మొదటి నాలుగు ప్రకాశమును సూచించును. ఐదవదియగు ఉత్తరాయణము ఊర్ధ్వగతిని వివరించును. ప్రకాశరూపమగు జ్ఞానము వాత్సల్యరూపము వాడు బ్రహ్మమును తప్పక పొందగలడని ఈశ్లోకముయొక్క అంతరార్థము. జీవుడు పరమాత్మను పొందుటకైనను ప్రకాశమందే - అనగా జ్ఞానమందే, న్యస్యరూపవిజ్ఞానమందే స్థితిగొనియుండవలెనుగాని అంధకారరూపమగు అజ్ఞానమందుగాదు. ఊర్ధ్వమార్గమునే, వెళ్ళుమార్గమునే పోవలెనుగాని అధోమార్గమున, అనిత్యమార్గమునగాదు. ఊర్ధ్వదృష్టి (అత్మదృష్టి) యే కలిగియుండవలెనుగాని అధోదృష్టి (ప్రాపంచిక విషయదృష్టి, హేయదృష్టి) కాదు. ఈ ప్రకారమగు ఊర్ధ్వదృష్టిని, ప్రకాశరూప జ్ఞానదృష్టిని ఉత్తరాయణము, అగ్ని మొదలగు ప్రకాశక పదార్థములు సూచించుచున్నవి.

ప్ర:- బ్రహ్మవేత్త కేమార్గములుండా పోవుదురు?

ఉ:- (1) అగ్ని (2) ప్రకాశము (3) పగలు (4) శుక్లపక్షము (5) ఉత్తరాయణము అను ఏ ఆఱువ్వు గలిగియున్న మార్గములుండా పోవుదురు.

ప్ర:- బ్రహ్మవేత్తలు దేనిని పొందుదురు ?

ఉ:- బ్రహ్మమునే పొందుదురు.

॥ ఇక పునరావృత్తిగలిగియుండునట్టి 'ధూమాది' మార్గమును వివరించుచున్నారు.

25. ధూమో రాత్రిస్తథా కృష్ణష్షణ్మాసా దక్షిణాయనమ్
తత్ర చాన్ద్రమసం జ్యోతిర్యోగీ ప్రాప్య నివర్తతే. 25

టీ:- ధూమః = పొగ, రాత్రిః = రాత్రి, తథా = ఆ ప్రకారము, కృష్ణః = కృష్ణపక్షము, షణ్మాసాః = ఆఱునెలలుగల, దక్షిణాయనమ్ = దక్షిణాయనము, (యత్రప్రయాతా = ఏ మార్గమునగలవో), తత్ర = ఆ మార్గమున (వెడలిన), యోగీ = యోగి (పరమాత్మజ్ఞాని), చాన్ద్రమసమ్ = చంద్రసంబంధమైన, జ్యోతిః = ప్రకాశమును, ప్రాప్య = పొంది, నివర్తతే = మరలివచ్చుచున్నాడు. (తిరిగి జన్మించుచున్నాడు).

తా:- పొగ, రాత్రి, కృష్ణపక్షము, ఆఱునెలలుగల దక్షిణాయనము ఏ మార్గమునగలవో ఆ మార్గమున (వెడలిన) పరమయోగియొక్క చంద్రసంబంధమైన ప్రకాశమునందుండి మరల వెనుకకు వచ్చుచున్నారు (తిరిగి జన్మించుచున్నాడు).

వ్యాఖ్య:- జ్ఞానము ప్రకాశరూపమైయున్న చందమున అజ్ఞానము అంధకార రూపమైయున్నది. అట్టి అంధకారమార్గమున జనుడు మరల జన్మించును. మరల సంసారచక్రమున తగుల్కొనును. ఇచట 'ధూమ' అనగా పలాయిత్వముతో గూడియున్న కర్మసంచారంచేయువాడని అర్థము. ఆత్మజ్ఞానములేమినచో అతడు మరల జన్మించును. అజ్ఞానాంధకారమును సూచించుటకు ఇచట కొన్ని పదార్థములు తెలుపబడినవి. అవి యేవియనిన — (1) పొగ (2) రాత్రి (3) కృష్ణపక్షము (4) దక్షిణాయనము. ఇందు మొదటిమూడును అంధకారమూర్తులై యున్నవి. నాల్గవది అధోమార్గమును సూచించుచున్నది. ఇట్టి అంధకారమార్గములేండా చనువాడు అనగా ఆత్మజ్ఞానము లేనివాడు అతనికర్మనమనుసరించి చంద్రలోకము మున్నగువానినిబొంది, మరల కొంత కాలమునకు భూలోకమున జన్మించును. (క్షీణేపుణ్యేమర్త్యలోకంవిశన్తి). పైపదార్థ దక్షిణాయనము అవిద్యావశమున జీవులకులగు అధోదృష్టిని తెలుపుచున్నది.

పై శ్లోకములందలి 'ఉత్తరాయణ, దక్షిణాయన' పదములకు అంతరార్థమును గూర్చి నైకులు ఉత్తమముగ తోచుచున్నది. ఎలయనిన మహాత్ములు చెందెడి దక్షిణాయనమున గూడ దేహమును విడుచుచున్నారు. మార్కండేయుడో ఉత్తరాయణమునగూడ దేహమును వదలుచున్నారు. బాహ్యార్థములమాత్రము నైకులైన దక్షిణాయనమున దేహమువిడు జ్ఞానులు తిరిగి జన్మించుటలేదు, ఉత్తరాయణమున దేహమును వదలు మహాత్ములు జన్మరాహిత్యము పొందుచుందురని చెప్పవలసియున్నది. అది కేవలము సత్యదూరమేయగును. కాబట్టి ఉత్తరాయణ, దక్షిణాయనములకు ఉత్తరమార్గము, దక్షిణమార్గములనిగాని, జ్ఞాన, అజ్ఞానములని గాని కూడ అర్థమెన్నడు సమంజసముగ తోచుచున్నది.

ప్రశ్న:- సమాధిస్థితిలో (శ్రీ, అర్జు) ఏ మార్గములుంటా యనును?

జవా:- ధార, ధ్యాన, ప్రజ్ఞాన్నతము, ఆత్మానుభవము - అనునవి శ్రీ అందారూపమార్గములుంటా యనును.

ప్రశ్న:- ఆయన ఉపదేశమేమి ఉంటుంది?

జవా:- ఏమనగా, ఆయన తన అనుభవమే తెలుపు.

ప్రశ్న:- కాబట్టి ఫలితమేమి?

జవా:- అజ్ఞానమునశించి, ఉత్కృష్టమార్గమునందు, పురాపుణ్యకర్మఫలాన్వితులని కొందరుంటారు.

॥ ఏ విషయమునే స్పష్టీకరించుచున్నారు —

26.ఉక్తాన్యేవ గతి ర్యాతే జగతః శాశ్వతే మతే
వికర్మా యాత్యనావృత్తిమన్యయాఽవర్తతే పునః. 26

టీ:- ఉక్తాన్యేవ = ఉక్త, ప్రజ్ఞానమనెడు, ఏవ గతి ర్హి = ఈ రెండు ప్రసిద్ధమయినటి మార్గములను, జగతః = జగత్తునకు, శాశ్వతయోః = శాశ్వతములని తలంపబడుచున్నవి, వికర్మా = అందారూపమే, అనావృత్తిమ్ = పునర్జన్మరాహిత్యమును, (మనిషాడు), యాతి = పొందుచున్నాడు, అన్యయా = మళ్ళీయథాపూర్వమే, పునః = మరల, అవర్తతే = జన్మనెత్తుచున్నాడు.

తా:- ఈ ఉక్తప్రజ్ఞామార్గములు రెండును జగత్తునందు శాశ్వతముగా నుండునవి తలంపబడుచున్నవి. అందు మొదటిదానిచే జన్మరాహిత్యమును, రెండవదానిచే మరల జన్మమును మనుజుడు పొందుచున్నాడు.

వ్యాఖ్య :- లోకములో రెండురెండు మార్గములు కలవనియు, ఒకటి మనుజుని ముక్తిమార్గముగా గొనిపోవునదియు, మఱియొకటి అధమగతినందుగలుగజేయునదియు ఇటు చెప్పబడినది. ప్రకాశరూపమగు జ్ఞానమార్గము వసువులనుంచువారు అన్యరాహిత్యము (మోక్షము)ను పొందుచున్నారు, అందకారరూపమగు అజ్ఞానమార్గము వసువులనుంచువారు మరల జన్మము పొందుచున్నారు, పంచకోశములలో పొట్టచుట్టుచున్నందుచేతనే పరిణామము పొందినది. ఈ ప్రకారముగ ఒకటి ముక్తిని పొందించుటకు అందమును గలుగజేయుటకు కాబట్టి ఇటు ఉత్కృష్ట మనియోగించి శ్రేయోరూపమగు మొదటిమార్గమునే అనుసరించి, అందకారమగు రెండవమార్గమును త్యజించుటకై.

ప్రశ్న:- ప్రపంచములో ఎన్ని మార్గములు కలవు? అనగా?

జవా:- రెండుమార్గములు కలవు. (1) ప్రకాశరూపమగు ఉత్తరాయణమార్గము (జ్ఞానమార్గము) (2) అందకారరూపమగు దక్షిణాయణమార్గము (అజ్ఞానమార్గము)

ప్రశ్న:- కాబట్టి ఫలితమేమి చేయవచ్చు?

జవా:- మొదటిదగు ప్రకాశమార్గము మనకంటె రెండవదగు అందకారమార్గము తక్కువ యగును.

॥ ఈ రెండుమార్గములనుగూర్చి మొదటిదానిని ఎన్నుకొనుమని 'యోగి కమ్మ'ని అర్జునునకు హితము చెప్పుచున్నారు —

27.నైతే సృతీ పార్థ జానన్యోగీ ముహ్యతి కశ్చన
తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున. 27

టీ:- పార్థ = ఓ అర్జునా!, ఏతే = ఈ రెండుమార్గములను, కానీ = ఎఱుంగుచున్న, యోగీకశ్చన = యోగియు నెవ్వడును, నముహ్యతి = మోహమునొందడు, తస్మాత్ = అందువలన, అర్జున = ఓ అర్జునా!, సర్వేషు కాలేషు = సర్వకాలములందును, యోగయుక్తః = (జ్ఞాన) యోగయుక్తుడవు కమ్ము.

తా:- ఓ అర్జునా! ఈ రెండుమార్గములను ఎఱుంగుచున్న యోగియెవడును ఈ మోహమును పొందడు. కాబట్టి సర్వకాలములందును (నైవ) యోగయుక్తుడవుకమ్ము.

వ్యాఖ్య:- పైవచ్చిన ప్రకాశరూపమగు ఊర్ధ్వమార్గమును, అందకారరూపమగు అధోమార్గమును — రెండింటిని ఎఱింగిన యోగి యెవడును ఈ మోహమును పొంద వేడని వచించబడినది. అనగా నట్టివాడు మరల పొందుటకిని అందకారరూపమగు అజ్ఞానమార్గమును జేబ్బడనీయడు, ప్రకాశరూపమగు జ్ఞానమార్గమునే చేబ్బుపడును, ప్రయత్నం చెన్నటికి వదలనీయడు భావము. 'ఇది మంచిది, ఇది చెడ్డది' అని తెలిసిన పిదప చెన్నటికిని చెడ్డదానిని కోరడు. మంచిదానినే ఆశ్రయించును.

'పశ్యంపశ్యన్నమృతం దృష్ట్వా విషం త్యజతి బుద్ధిమాన్' విషమును, అమృతమును చూచి బుద్ధిమంతుడగువాడు విషమును త్యజించి అమృతమునే గ్రహించును. అట్లే 'ఇది ఆత్మ, ఇది అనాత్మ, ఇది ప్రకాశము, ఇది అందకారము, ఇది మోక్షము, ఇది బంధము, ఇది జ్ఞానము, ఇది అజ్ఞానము' అని తెలిసినవాడు బంధహేతువులగు మిథ్యాపంచక మున్మీలనమగు జ్ఞానమునే ఆశ్రయించును. కావున అట్టివాడు ఫలితంబైన ధ్రువమందుండునట్లని ఇటు వచించబడినది. ఈ ప్రకారముగ వివారణారూపజ్ఞానము కలుగుట మరల మొదటిది మోహమందు (అజ్ఞానమందు) పడకుండ పంపకించును కద్ది. కాబట్టియే 'ఓ అర్జునా! సర్వకాలములను (నైవ) యోగియుక్తుడవై యుండుము. ప్రకాశరూప బ్రహ్మనైష్ఠ్యయుక్తుడవై యుండుము' అని శ్రీకృష్ణపరమాత్మ అర్జు నుని హెచ్చరించుటకు కారణమైనది. ఇటు 'సర్వేషుకాలేషు' అని చెప్పబడినందున, ఏ ఒకానొకసమయమునుమాత్రమే ఎట్టనేలయందు నైష్ఠయందుండి యోగయుక్తుడై యుండవలెనని స్పష్టపఱచినట్లైనది. ఏలయనిన, స్థిరనియందు మనుజుడు భావంబుని మలచునో, ఆ

అశ్వత్థవృక్షమును వ్యక్తపరుచుచున్నది. కావున ఈ ప్రణవమునే 'మాయ' అని గ్రహించి తీరవలెను. కావున ఈ ప్రణవమును ఉపాసించువారు మాయను అతిక్రమించి పరమాత్మను పొందగలరు. ప్రణవమును ఉపాసించువారు మాయను దాటగలరు. ఇదియే 'ఓంకారము పరమాత్మయై యుండును' అని చెప్పుట. ఇటువంటి 'ఓంకారము పరమాత్మయై యుండును' అని చెప్పుట మాయను దాటుట. ఇదియే ముక్తి. ఇదియే 'ఓంకారము పరమాత్మయై యుండును' అని చెప్పుట మాయను దాటుట. ఇదియే ముక్తి. అశ్వత్థ మిక మాయ తొలగిపోవుట, తీపు పదమును పొందగలుగుట కారణమైనది. అశ్వత్థ మిక మాయ తొలగిపోవుట, తీపు పదమును పొందగలుగుట అనునది లేకుండును.

'యాగయుక్తోయ' — 'యాగ' మనగా అవ్యయము. మనమెట్లు అశ్వత్థోపాసన చేయుచుంటిమో యాగము ద్వారమున్నా, లేక జ్ఞానముద్వారా, లేక భక్తిద్వారా, లేక వీటిలో ఏదేని మార్గమున్నా మనమును పొందుము అశ్వత్థవృక్షమందు అయమొనర్చుటయే యాగము. అట్టియాగమే పరంధామము గతిగనుండుటగుట ఇచట దోరవించబడినది.

ప్ర:- ఎట్లాంటి ప్రణవమును మాయాశ్రయముండు పరిణమించును?

ఉ:- 'ఇది ప్రణవమనుట జ్ఞానమార్గము, ఇది అందకారమనుట అజ్ఞానమార్గము' అని యిట్లు రెండవి లాగు తెలుగువాడు మాయామాత్రమున బడవేరును.

ప్ర:- అట్లే మనుష్యుడు ఏ ప్రకారమున సర్వించవలెను?

ఉ:- వర్ణాశ్రమములందును వైదికులాచారుడై, (వైద) యాగయుక్తుడై యుండవలెను.

ప్ర:- కర్మాంగము తమస్సు గతిగనుండి లాంటి?

ఉ:- లాదు. ఫలాశములందును (సర్వసంగము) అట్టి వైదిక్ష యుండవలెను. వీటిలో మాయ మహాబలవంతమైనది.

ఈ యాగయుక్తి సర్వోన్నతస్థితిని, యోగముయొక్క అపారవలితమును తెలుప కేయుచున్నారు.

28. వేదేషు యజ్ఞేషు తపఃసు చైవ
దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా
యోగీ పరం స్థానముపైతి చాద్యమ్. 28

---

* యజ్ఞేషు శ్లోకమున వాటిలో పరిష్కృత పాఠమున్నప్పటికిని పా ఠ్యాన్ని పరిశీలించి.

ఏ శ్లోకంలు వాటిపొందుగ్రంథ రంత అయితే, ఆ శ్లోకం గ్రంథమును, 'వా' చేయుటను, ధ్యానమును అనుట.

టీక:- యోగీ = యోగియైనవాడు, ఇదం విదిత్వా = దీనిని (8వ అధ్యాయము చెప్పబడిన అక్షరపరబ్రహ్మతత్త్వము మున్నగునవి) ఎఱిగి, వేదేషు = వేదములందును, యజ్ఞేషు = యజ్ఞములందును, తపఃసు = తపస్సులందును, దానేషు = దానములందును, యత్ = ఏ, పుణ్యఫలం = పుణ్యఫలము, ప్రదిష్టమ్ = చెప్పబడినట్లో, అత్యేతి = అతిక్రమించుచున్నాడు (తాను పొందిన పుణ్యఫలమును దాటుచున్నాడు), తత్ = మఱియు, సర్వమ్ = అంతటి (శ్రీ మద్భగవద్గీత అతిశయమైనది), ఇదం = పరంధామమే = పరోత్కృష్టమైన స్థానమును (బ్రహ్మమును), ఉపైతి = పొందుచున్నాడు.

భా:- యోగియైనవాడు దీనిని (8వ అధ్యాయము చెప్పబడిన అక్షరపరబ్రహ్మతత్త్వము మున్నగునవి) ఎఱిగి వేదములందును, యజ్ఞములందును, తపస్సులందును, దానములందును ఏ పుణ్యఫలము చెప్పబడియున్నదో, దానినంతను అతిక్రమించుచున్నాడు. (దానిని మించిన పుణ్యఫలమును పొందుచున్నాడు). మఱియు అనాదియగు పరోత్కృష్ట (బ్రహ్మ) స్థానమును పొందుచున్నాడు.

వ్యాఖ్య:- ఈ అధ్యాయమందు చెప్పబడిన అక్షరపరబ్రహ్మతత్త్వము తెలిసిన వాడు ఎట్టి మహత్తరపుణ్యఫలమును పొందగలడో, ఎట్టి పరోత్కృష్టస్థానము పొందగలడో ఇచట వర్ణింపబడినది. (1) వేదాధ్యయనములవలన (2) యజ్ఞదానములవలన (3) తపశ్చిత్తులవలన (4) దానములుచేయుటవలన తీపున కెంతటి పుణ్యమునొందునో దానికంటె వరితరమగు పుణ్యమును పరబ్రహ్మతత్త్వము తెలిసిన యోగి పొందుచున్నాడని యిచట స్పష్టముగ చెప్పబడినది. దీనివల్ల అన్ని పుణ్యములలోను అత్యధికమైనదియేదియో, దేనివాశ్రయించినచో పుణ్యము అన్నిటినిమ్ము పరాకాష్ఠను తీపును పొందగలడో యిచట విచారించవలసినట్లున్నది. ప్రపంచమున పరబ్రహ్మమును వాఙ్మయమే వశ్యమైనది. తదితరములన్నియు మిథ్యాభూతములు. కావున వశ్యమైనటి వాఙ్మయంచినవారికే పరిపూర్ణమగు పుణ్యఫలము లభించుచున్నది.

వేదములవలన, యజ్ఞములవలన, తపస్సులవలన, దానములవలన కొంతకొంత పుణ్యము తీపునకు లభించుచునేయున్నది. కాని పరమాత్మను ధ్యానించు యోగి, లేక అక్ష (బ్రహ్మ) జ్ఞానము కలిగియుండు యోగి వానినన్నింటిని దాటివేయుచున్నాడు. అట్టి ప్రాప్తివే పరమ అనంతపుణ్యమును సంపాదించుచున్నాడు. మనుష్యజీవితమందు చిందిపు అంతర్యాత్మయైయే యుండును. 'శతే పంచాశత్' అనునట్లు మానవుడు యాభైశాతమే యుండును. అట్టి బ్రహ్మజ్ఞానమితో మహాపుణ్యమందు తక్కిన పుణ్యములన్నియు అంతర్యాత్మయైయుండును. పైగా, ఆ చిన్న చిన్న పుణ్యములన్నియు పుణ్యాలోక వానంతరము కాలక్రమమున వశించిపోవును. కాని బ్రహ్మసాక్షాత్కార వల్ల కలుగుపుణ్యము అనంతమైనది. అది జీవితమునకు క్షయంబదు. అది పరిణతియైనది. తక్కిన పుణ్యములన్నియు శ్రేష్ఠమునే అయినను అన్నిటి శ్రేష్ఠతమమై వెలయుచున్నది. కాబట్టి దీన్ని అధ్యాసోంచే యుక్తించవలెను.

లోములో కొందరు చదువురానందువలన వేదములను అధ్యయనము చేయుటకు రానివారు. అట్టివారు అట్లుకాదు. ఎవరందుబాటులోనున్నను. శరీరధార్ఢ్యము కొలదీ కష్టమైన తమ్ములు చేయుటకుపోవచ్చును. వీరివారగుటచే దానములు చేయుటకుపోవచ్చును. ఈ వచ్చినవారికి పుణ్యప్రాప్తికై మార్గమేది? వారు దిగులుపడుటకు వలదా? కాదు, వారిదుఃఖము పిండిన పుణ్యము పంపిణీయగల్గు ఉపాయమును భగవాను డిటు కరుణతో నుపదేశించిరి. అదియే పరమార్థధ్యానము. బ్రహ్మవిద్య మము. అట్టిదానికి చదువులతోగాని, తమ్ములతోగాని, దుఃఖములతోగాని, దానములతోగాని పనిలేదు. మనఃశుద్ధియే, హృదయవిశ్రాంతియే, నిర్మలభక్తియే దానికి కావలసినది. అదిటు వారు ఆత్మ (బ్రహ్మ) జ్ఞానప్రాప్తిద్వారా తక్షణ పుణ్యఫలములన్నిటిని దాటిపోవుదురు. వీరి ఆర్తిని పై చెప్పిన దానాదులను, వేదపఠనాదులను ఉపేక్షించువలెనివారు. వానిని విస్మరించుమని అవసరంబును క్రమముగ రిక్తశుద్ధిని బడసి తద్ద్వారా ఆత్మానుభూతినే మహాపుణ్యము నొందువలెనిదే.

ఖండించిరి. అట్టి బ్రహ్మతత్త్వము వెలుంగుమోగ అద్వయై, నిర్మైత్రము స్థానమై పాక్షాత్ బ్రహ్మమునే పొందుమన్నాడని బుజు వరించబడినది. బ్రహ్మవిద్య బ్రహ్మస్వరూపుడే యనుచు శ్రుతిగణపతియు వలుకుచున్నది. 'పరంస్థామ' అని మొదలవ ప్రపంచమునగల అన్ని పదములకంటెను, స్థానములకంటెను బ్రహ్మవది నిర్మైత్రస్థానమైనదని తేలుచున్నది. తక్కిన పదవులు, స్థానములు, పంపదలు క్షయ స్థానములు, దేశకాలాదిమములు. దేహవియోగముచే వియోగమును పొందునవి. కని బ్రహ్మవది, అత్మస్థానము అట్లనిదారు. అది శాశ్వతమైనది. కనుకనే 'పరంస్థామ' అని భగవాను డానిమొగ్గి పట్టించిరి. కాబట్టి ముముక్షువులగువారు చిన్న చిన్న పుణ్యములతో పెంపైనొందక పుణ్యనిధి(Fountain of Virtue)యై మహత్తరస్థానమై యుండుమందు పరబ్రహ్మపదవి కంటే, ఏ అత్మస్థానము కంటే అద్దానిని భగవ మను గీతయందు తెలిపిన అధ్యాయములద్వారా పొంది మానవజీవితమును పార్థకము చేసికొనవలెను.

'యోగి' — యోగమనగా జీవుని భగవంతునితో చేర్చుమార్గము. అది విస్మా మనోశుద్ధియు, భక్తియు, ధ్యానమును, జ్ఞానమును వరిమే దేనినవరించిను అటను యోగమే యగును.

ఈ శ్లోకమిద్వారా వేదములు, యజ్ఞములు, తపస్సులు, దానములు — ఏవి యిచ్చి చేసినను బ్రహ్మజ్ఞానము, ఆత్మానుభవము శ్రేష్ఠమని, నిర్మైత్రమని స్పష్టపరుచుచున్నది. అట్టి ప్రాధాన్యతతో ఈ ఉపోద్ఘాతమును అశ్రయించిరిని, వానితో పరిపూర్ణమైన ఆత్మ పై కెక్కి క్రమముగ రిక్తశుద్ధిద్వారా ఆత్మజ్ఞానమును, బ్రహ్మానుభూతి బడయుటకై.

ప్రః- (అర్జు) పరబ్రహ్మము తెలిసినవాడు పొందువస్తువేమి అనుము ?

ఉ:- (1) వేదశాస్త్రములు పఠనమును చేయుచుండును (2) యజ్ఞము లాచరించుచుండును (3) తపస్సులను సలుపుచుండును (4) దానములు గావించుచుండును - ఏమి ఫలమునుం పొందుచు అందుచో, బ్రహ్మవేత్తను వాని యున్నంతి పొందిన ఫలమునుం కలుగును.

ప్రః- పరబ్రహ్మమెట్టిది ?

ఉ:- (1) అద్వయస్వరూపము (ఏమత్రములను మూలాధారము) (2) నిర్మైత్రస్థానము (అని స్థానములకంటెను శ్రేష్ఠమైనది).

ప్రః- ప్రపంచములోని స్థానములన్నిటిలోను, పదవులన్నిటిలోను గొప్పదనుట?

ఉ:- పరమాత్మస్థానము (పరబ్రహ్మపదవి).

ప్రః- అన్నిటికంటెను గొప్పదియగు పరమాత్మ స్థానంబును మీరు చేయుటకు ?

ఉ:- రిక్తశుద్ధిగల పుణ్యవిధులు పరమాత్మ స్థానంబుకొను. కానిచో స్వప్నమందున్న మూలమును పోషించినచో శాఖాప్రశాఖలన్నియు పుష్పఫలాదులన్నిటిని పుష్టిచేకూర్చు మాదిరి మూలమును ఆశ్రయించినట్లే కాగలదు.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే అక్షరపరబ్రహ్మయోగోనామ

అష్టమోధ్యాయః

ఈ ఉపనిషత్ప్రతిపాదకమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమునను ఈ భగవద్గీతయందు అక్షరపరబ్రహ్మయోగమను

ఎనిమిదవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

రాజవిద్యారాజగుహ్యయోగము



పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః. *(9-26)*

ఎవడు నాకు భక్తిసో ఆకుముగాని, పువ్వుగాని, పండుగాని, జలము గాని సమర్పించుచున్నాడో అట్టి పరిశుద్ధాంతఃకరణుడియొక్క (జీవ, పరమాత్మ భక్తియొక్కయు) భక్తిపూర్వకముగ నొసంగబడిన ఆ పత్రపుష్పాదులను నేను (ప్రీతితో) అరగించుచున్నాను (అనుభవించుచున్నాను.)

శ్రీ భగవద్గీత

అది తొమ్మిదవ అధ్యాయము

తొమ్మిదవ అధ్యాయము

రాజవిద్యా రాజగుహ్యయోగం

రాజవిద్యా రాజగుహ్యయోగము

ఈ అధ్యాయము యొక్క పేరు :-

'రాజవిద్యా రాజగుహ్యయోగము' – రాజ పదము శ్రేష్ఠత్వమును సూచించును. రాజవిద్యయునగా విద్యలలోకెల్ల శ్రేష్ఠమైనదనియు, రాజగుహ్యమునగా రహస్యములలోకెల్ల పరమరహస్యమైనదనియు అర్థము. కాన, రాజవిద్యయునగా పూర్ణకాలము రాజాలు అనుష్ఠించుచున్న గొప్పవిద్యయనియు చెప్పవచ్చును. ఈ అధ్యాయమువఱకు చెప్పబడిన అమూల్యమగు అధ్యాత్మబోధ విద్యలన్నిటిలోను సర్వోత్కృష్టమైనదియు, రహస్యములన్నిటిలోను పరమరహస్యమైనదియు అయియుండుటవలన ఈ అధ్యాయమువకు రాజవిద్యా రాజగుహ్యయోగమను పేరువచ్చినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు :-

(1) అధ్యాత్మవిద్యా ప్రశంసము (1 శ్లో॥ నుండి - 3 శ్లో॥ వఱకు)

(2) భగవత్స్వరూపవర్ణనము (4 శ్లో॥ నుండి - 6 శ్లో॥ వఱకు)

(3) జగదుత్పత్తి (7 శ్లో॥ నుండి - 10 శ్లో॥ వఱకు)

(4) ఆసురీప్రకృతిసంచారియొక్కయు, దైవీప్రకృతిసంచారియొక్కయు లక్షణములు (11 శ్లో॥ నుండి - 15 శ్లో॥ వఱకు)

(5) భగవానుని సర్వాత్మ స్వరూపము (16 శ్లో॥ నుండి - 19 శ్లో॥ వఱకు)

(6) స్వర్గాదికామనారూపమైన సకామోపాసనయొక్క ఫలము, విష్ణ్వాద్యుపాసన యొక్క ఫలము (20 శ్లో॥ నుండి - 25 శ్లో॥ వఱకు)

(7) భగవద్భక్తితో గూడిన విజ్ఞానమహిమావతరణముయొక్క అఖండమహిమ

(26 శ్లో॥ మంది - 34 శ్లో॥ వఱకు)

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకుగల సంబంధము :-

ఏడవ అధ్యాయములు విజ్ఞానయోగమున భగవానుడు సగుణ, నిర్గుణ పరబ్రహ్మస్వరూపములను వర్ణించివెన్నను తుష్టిపురికిం అధిదూత, అధిదైవాదిసహితముగ బ్రహ్మమును సాక్షాత్కరింపుకొమ్ము విషయములుగూర్చియు, అంత్యకాలమున చిత్తమును పరమాత్మయందు వెలకొల్పు విషయములుగూర్చియు మాత్రమాత్రముగ తెలువ, వెంటనే అర్జునుడు నాని వివరములు తెలిసికొనదలంచి ఏడుప్రశ్నలను గావించెను. ఆ ప్రశ్నలను పురస్కరించుకొని సమాధానముల నొసంగుచు భగవానుడు ఎనిమిదవ అధ్యాయమునం తను దానికొంతై విషదీకరించిరి. ఇటవిపుడు పూర్వము 7వ అధ్యాయమున తాను చెప్పుచువచ్చిన విజ్ఞానవిషయములనే మఱల కొనసాగించుచు శ్రీకృష్ణపరమాత్మ ఈ తొమ్మిదవ అధ్యాయమును ప్రారంభించుచున్నారు. పూర్వము తాను తెలిపియుండిన జ్ఞాన, విజ్ఞాన విషయములనే మఱల ఈ అధ్యాయప్రారంభమున ప్రస్తావించుచు వానిఁగూర్చి వివరముగ ఎపుడు బోధించిరి. అదియే రాజవిద్యా రాజగుహ్యయోగమనంబరు ఈ తొమ్మిదవ అధ్యాయము. అతిరహస్యమై, మోక్షప్రదమైనట్టి అధ్యాత్మజ్ఞానమును విజ్ఞానసహితముగ తానిపుడు చెప్పబోవుచున్నానని భగవానుడు తెలుపుచున్నారు—

శ్రీ భగవానువాచ :-

1. ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే
జ్ఞానం విజ్ఞానసహితం యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్. 1

శ్రీ భగవానువాచ = భగవంతుడగు శ్రీకృష్ణుడు పలికెను—

పదా:- తుత్ = దేనిని, జ్ఞాత్వా = తెలిసికొని, అశుభాత్ = అశుభరూపమగు సంసార బంధమునుండి, మోక్ష్యసే = విముక్తుడవుకాగలవో, (తత్ = అట్టి), గుహ్యతమమ్ = అతిరహస్యమైనదియు, విజ్ఞానసహితమ్ = అనుభవజ్ఞానముతో గూడుకొనినదియునగు, ఇదంజ్ఞానమ్ తు = ఈ బ్రహ్మజ్ఞానమునైతే, అనసూయవే = అసూయలేనివానికిని, తే = నీకు, ప్రవక్ష్యామి = చెప్పగాచెప్పుచున్నాను.

తా:- శ్రీ భగవంతుడు చెప్పెను — (ఓ అర్జునా!) దేనిని తెలిసికొనినచో అశుభరూపమగు ఈ సంసారబంధముండి నీవు విడివడుదువో అట్టి అతిరహస్యమైన, అనుభవజ్ఞానసహితమైన ఈ బ్రహ్మజ్ఞానమును అసూయలేనివానివగు నీకు చెప్పగా చెప్పుచున్నాను (నిమము).

వ్యాఖ్యా- ఇటవిపుడు విద్యలలోకెల్ల శ్రేష్ఠమైనదియు, అతిరహస్యమైనదియునగు బ్రహ్మవిద్యను అనుభవపూర్వకముగ భగవానుడు బోధించుచున్నారు. 'గుహ్యతమమ్' అనగా అతిరహస్యమైనదని. దానిని తెలుసుకొనిన, బోధించు వెంటనే

అది చెప్పుటవలన ఈ బోధ రహస్యముయొక్క పరాకాష్ఠను మాంచుచున్నది. బ్రహ్మోపదేశము సామాన్యముగ అధికారియగు మనుజునికే కావింపఁబడుచుండును. దానిని వినుటకుకూడ యోగ్యత అవసరము. ఆ యోగ్యత దేనిది ? అసూయాది దుర్గుణములు లేకుండుటయే. చిత్తశుద్ధి గలిగియుండుటయే. పాదునపత్తియు సంపత్తియే ఈ యోగ్యత చేకూర్చును. అయితే ఇపుడు బ్రహ్మజ్ఞానము బోధింపఁబడుచున్న అర్జునునకట్టి యోగ్యతకలదా? అని యడుగవచ్చును. కలదనియే చెప్పవలసియున్నది. ఏలయనిన, ఈ అధ్యాయప్రారంభముననే శ్రీకృష్ణమూర్తి అర్జునుని అసూయారహితునిగ ('అనసూయవే') వర్ణించిరి. అసూయాది దుర్గుణములు లేనివాడని దానిగా వెలిగి యున్నందుననే శ్రీకృష్ణపరమాత్మ అర్జునునకు గీతోపదేశమును గావించిరి. కావున మీపించుటలోడనే బ్రహ్మజ్ఞానమును బోధించుమని గురువులను వేడిను శిష్యులు ముమ్మందు తమకట్టి అసూయాది దుర్గుణములు లేనివాయని నిశ్చయించుకొనవలెను. పశ్చాత్తు నిర్మలముగా మున్నుపుడే రంగు అంటునట్లు, శుద్ధచిత్తునియందే బ్రహ్మజ్ఞానము ప్రవేశించును. మలినచిత్తునియందుగాదు.

ఈ ప్రకారముగ 'అనసూయవే' అను పదముద్వారా భగవానుడు బ్రహ్మవిద్యకు యోగ్యతను నిరూపించినవారైరి. కాబట్టి పాఠకులివ్వేషయమున కడుజాగరూకులై బ్రహ్మజ్ఞానమును బడయుటకుముందు అట్టి అసూయారాహిత్యము తమకు గలిగినదా యని నిశ్చయించుకొని, లేకున్న, అట్టివిని దాగుగ సిద్ధపఱచుకొనవలెను. దండదర్పాది దుర్గుణములన్నిటికిని 'అసూయ' రాజ అయియున్నది. కనుకనే అది యనుట వేర్వే పదమైనది. అది ఒక వేరుపురుగువంటిది. వేరుపురుగు వెన్నువంటిని క్రమముగ కుళ్లఁచేసి చనుట్లు అసూయ జీవునియందు ప్రవేశించినచో, అత డంతవఱకు చేసిన పాదనమంతను ఒకట్రుటిలో నది భస్మముచేసివేయుగలదు. కనుకనే పరమార్థరంగమున ఎంతయో పాదనచేసినవారుకూడ ఒక్కొక్కప్పు డీ అసూయారాక్షసికి బలిమై తమ పాదనసర్వస్వమును గోల్పోయి పతనమొందుచున్నారు. కాబట్టి భగవానుడు శ్లోకమున ఈ 'అనసూయవే' అను పదముద్వారా తాగురూకులుగానుండుడని, హెచ్చరికనొసఁగిరి. అసూయను పోగొట్టుకొని అర్జునునివలె బ్రహ్మవిద్యకు అధికారులు కండని బోధించిరి. అట్టి అర్హతను పొందినవారికి నద్గురువులు అతిరహస్యములైన, అంతఃసుష్టిని బహిర్గతముచేసే వైతురు. ఇక్కారణమువనే 'వక్ష్యామి' అని వెలుఁక, 'ప్రవక్ష్యామి' అని భగవానుడు పలికిరి. అనగా 'చెప్పగా చెప్పుచున్నాను వినుము' అని భావము. అర్జునునివై ఈ ప్రేమ గురువగు శ్రీకృష్ణున కేలకలిగెను? అర్జునునియందు అసూయలేదు. అందు చలన; మఱియును సామాన్యముగ మనము రహస్యములను అందఱికిని చెప్పరు. మిక్కిలి సమ్యక్కులుగలిగియున్నవారికే చెప్పరురు. ఇపుడు భగవానుడు చెప్పబోవుది 'గుహ్యతమముగు' విద్య. అనగా అతిరహస్యమైనవిద్య. దానిని చెప్పవలెనని, బోధించు వెంటనే

విశ్వవిపాత్రుడై యుండవలెను. ఆ విశ్వమో అమృతపు స్పాదయునైర్మల్యముతోడి గురువుమీద కలుగుచుండును.

మఱియు 'విజ్ఞాన సహితముగ నీకు జ్ఞానమును బోధించుచున్నాను' అని శ్రీకృష్ణమూర్తి పలికినచోట ఒక విశేషముకలదు. శాస్త్రములో జ్ఞానమని, విజ్ఞానమని రెండుకలవు. జ్ఞానమనగా శాస్త్రజన్యజ్ఞానము, పరోక్షజ్ఞానము. విజ్ఞానమనగా అనుభవ జ్ఞానము, అపరోక్షజ్ఞానము. బోధ అమృతస్వరూపముగ పరిణమించినపుడే పూర్ణఫలిత మును గలుగజేయును. కనుకనే శిష్యుండు జ్ఞానబోధతో తృప్తిపొందక శ్రీకృష్ణమూర్తి విజ్ఞానముగూడ దెమ్మని బోధించినవాడైరి.

ఈ సప్త విజ్ఞాన సహిత జ్ఞానమును తెలిసికొనినందువలన గలుగు ప్రయోజనమేమి? ఆ ప్రయోజనమేదియో భగవానుడే సెలవిచ్చిరి. దాని ప్రయోజనము జనన మరణరూప అనుభవములనుండి విడివడుటయే యగును. పుట్టుక, చావు, దుఃఖము, రోగము, మున లినవము మొదలగు అనుభవములతో గూడుకొనిన ఈ భయంకర సంసారమునుండి అది అనఘము విముక్తులగుటయేయును. కావున దుఃఖమును బోగొట్టుకొన దలంచువారు ఈ బ్రహ్మవిజ్ఞానమును తప్పక సంపాదించవలెను. ఈవిషయమును భగవాను డీపలు వివ్వనెఱింగిరి. మఱియు ఈసంసారమునుండి జనులు ఏమో గొప్పగ తలంచుకొను చున్నాడు. కాని శ్రీకృష్ణమూర్తి దానినంతను 'అనుభవము' వర్ణించిరి. ఏలయనిన అదియంతయు అనిత్యమై, దృశ్యరూపమై, అశ్నేతరమై, క్షణికమై, వశ్వరమైయున్నది. అనుభవము వాశ్రయించినవా డనుభవమునే పొందును. సుఖము వాశ్రయించినవారు సుఖ మునేపొందును. ఈ ప్రపంచమున అత్యధికులేమి, దైవమొకటియే సుఖము. కావున దానినే ఆశ్రయించవలెను. అత్తఱి దుఃఖముయుండి యీతడు విముక్తిని బడయగలడు. ఈ ప్రకారముగ జ్ఞానవిజ్ఞానముల వాశ్రయించువారికి కలుగు ప్రత్యక్షఫలితము సంసార దుఃఖరాహిత్యము, పరిపూర్ణ ఆత్మానందప్రాప్తి అయియున్నది. కాబట్టి విజ్ఞశ్రేష్ఠుడు భగవానుడు బోధించినట్లు ఈ అనుభవపూర్వక బ్రహ్మతత్త్వమునెఱిగి కృతార్థుడు కావలయును.

ప్రశ్న:- బ్రహ్మవిద్య యెట్టిది?

ఉత్త:- విద్యలోకెల్ల శ్రేష్ఠమైనది, అతిరహస్యమైనది.

ప్రశ్న:- అది యెవరికి బోధింపదగును?

ఉత్త:- అనూయా రహితులకెవరికో.

ప్రశ్న:- బ్రహ్మవిద్యను అన్వేషించి ?

ఉత్త:- వ్యాసుఁడాది అనూయా రహితులకు.

ప్రశ్న:- మనుజుడు కృతకృత్యుడవు టేవి తెలిసికొనవలెను ?

ఉత్త:- జ్ఞానమును, విజ్ఞానమును (అనుభవజ్ఞానము).

ప్రశ్న:- దానివి తెలిసికొనినందువలన గలుగు ప్రయోజనమేమి ?

ఉత్త:- జీవుడు జనమరణాది అశుభములనుండి విముక్తుడగుచుండు.

ప్రశ్న:- ఈ సంసార మెట్టిది ?

ఉత్త:- అశుభరూపమైనది.

ప్రశ్న:- దానినుండి తప్పించుకొనుట ఎట్లు ?

ఉత్త:- అనుభవపూర్వకముగ బ్రహ్మజ్ఞానము పొందుటచే.

॥ అట్టి బ్రహ్మజ్ఞానమును సంస్తుతించుచున్నారు—

2. రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్. 2

పదా:- ఇదమ్ = ఈ బ్రహ్మజ్ఞానము, రాజవిద్యా = విద్యలోకెల్ల శ్రేష్ఠమైనదియు, రాజగుహ్యమ్ = రహస్యములలోకెల్ల అతిరహస్యమైనదియు, ఉత్తమమ్ = సర్వోత్కృష్టమైనదియు, పవిత్రమ్ = పవిత్రమైనదియు, ప్రత్యక్షావగమమ్ = ప్రత్యక్షముగ తెలియఁదగినదియు, ధర్మ్యమ్ = ధర్మయుక్తమైనదియు, కర్తుమ్ = అనుష్ఠించుటకు, సుసుఖమ్ = మిక్కిలి సులభమైనదియు, అవ్యయమ్ = నాశములేనిదియు అయియున్నది.

తా:- ఈ బ్రహ్మజ్ఞానము విద్యలలోకెల్ల శ్రేష్ఠమైనదియు, రహస్యములలోకెల్ల అతి రహస్యమైనదియు, సర్వోత్కృష్టమైనదియు, పవిత్రమైనదియు, ప్రత్యక్షముగ తెలియ దగినదియు, ధర్మయుక్తమైనదియు, అనుష్ఠించుటకు మిగుల సులభమైనదియు, నాశ రహితమైనదియు అయియున్నది.

వ్యాఖ్య:- ఈ అధ్యాయమున చెప్పబోవు బ్రహ్మజ్ఞానము ఎట్టిదో, దాని మహిమ ఎటిదో శ్లోకమున వివరింపబడుచున్నది. ప్రపంచములో అనేక విద్యలు కలవు. కాని అవియేవియు జీవుని జనమరణములనుండి తప్పించజాలవు. ఒక్క బ్రహ్మవిద్యయే అట్టివాని చేయఁజాలియున్నది. మఱియు దృశ్యమన్నవులన్నియు వశ్వరములు. కావున వానిఁజూర్చిన విద్యయేదియు మనుజునకు పూర్ణశాంతిని గలుగజేయఁజాలదు. శాశ్వతము బ్రహ్మము (ఆత్మ) ను గూర్చిన విద్యయే శాంతిని చేకూర్చఁగలదు. కనుకనే బ్రహ్మవిద్య విద్యలలోకెల్ల శ్రేష్ఠమని, రాజవిద్యయని యనఁబడినది. మఱియు లోక ములో పవిత్రతమమైనట్టి పరమాత్మవస్తువును ప్రతిపాదించునది యగుటఁబట్టి ఇదియు అతిపవిత్రమైనదియే యగును.

'ప్రత్యక్షావగమమ్' — ఈ బ్రహ్మవిద్యను ప్రత్యక్షముగ తెలిసికొనవచ్చును. అనుభూతి మొందుకొనవచ్చును. ఇది ప్రత్యక్షపరమునే కలుగజేయునుగాని పరోక్షపరముకాదు. ఏలయన, విక్రమాదిత్య పాఠకు ఈ బ్రహ్మవిద్యను అనుభూతమొనర్చుకొనుచున్నాడో, ఆ క్షణమునందే అతడు పాక్షత్ బ్రహ్మమే యుగమందును కావలదనున్నది. కావున ఇది ఎలితమును గలుగజేయునో, లేదో, యను సందేహమున కాస్కారములేదు.

'సుసుఖమ్' — ఈ బ్రహ్మవిద్యను ఆచరించుట తాలతేలికయని చెప్పబడినది. మమ్మునందలి దుష్పంస్కారములను, వాసనాతాండవమును ప్రయత్నపూర్వకముగ తొలగించుకొనినచో, ఇక స్వస్వరూపసాక్షాత్కారమునకు వేలాది జన్మపరిశ్రమలయులేదు. కనుకనే శాస్త్రములం దీ ఆత్మానుభూతి పుష్పములను వలపుటకంటెను, శ్వాసను పీల్చుట కంటెసుగూడ మిలమని పలుచబడినది. బ్రహ్మానుభవము అతిసులభమైనదని ఈ ప్రకారముగ భగవానుడు గీతయందు పాఠకులకు ధైర్యమును గొలుపుచున్నారు. మఱియు ఈ విద్య ధర్మములకు మూలమును, సనాతనమును, అవ్యయమునున్న అనుభవైకవేద్యము ఇటు చెప్పబడినది.

ఈ ప్రకారముగ శ్రీకృష్ణపరమాత్మ తాము బోధింపదలచిన బ్రహ్మజ్ఞానము యొక్క మహిమను ప్రారంభమునందే వెల్లడించెను. దీనివే ముముక్షువులకు దానియందెంతయో ప్రీతి, విశ్వాసము కలిగించుచున్నది.

ప్ర:- బ్రహ్మజ్ఞ మెట్టిది ?

ఉ:- (1) విద్యలన్నిటిలో శ్రేష్ఠమైనది (2) అతిపవిత్రమైనది (3) పరిశ్రమైనది (4) ఉత్తమమైనది (5) ప్రత్యక్షముగ తెలిసికొనదగినది (6) ధర్మయుక్తమైనది (7) సులభముగ ఆచరింపదగినది (8) నాశరహితమైనది.

॥ దానియందు శ్రద్ధలేనివారు ధైర్యమును పొందజాలరనియు, సంసారమార్గమునందే తిరుగాడుచుందురనియు వచించుచున్నారు—

3. అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరన్తప
అప్రాప్య మాం నివర్తన్తే మృత్యుసంసారవర్త్మని. 3

పదా:- పరన్తప = శత్రువులను తుదముట్టించువాడ! ఓ అర్జునా! అస్య = ఈ, ధర్మస్య = (ఆత్మజ్ఞానము) ధర్మమునందు, అశ్రద్దధానాః = శ్రద్ధలేని, పురుషాః = మనుష్యులు, మామ్ = నన్ను, అప్రాప్య = పొందక, మృత్యుసంసారవర్త్మని = మృత్యుమార్గమైన సంసారమార్గమునందు, నివర్తన్తే = మరలుచున్నారు, (అనగా తిరుగుచున్నారు లేక సంసారమునే ప్రేమించుచున్నారు).

భా:- ఓ అర్జునా! ఈ (ఆత్మజ్ఞానము) ధర్మమునందు శ్రద్ధలేనివారై మృత్యుమార్గమైన సంసారమార్గమునందే మరలుచున్నారు, లేక చక్కముగ వర్తించుచున్నారు).

వ్యాఖ్య:- శాశ్వతమగు, పరమార్థమగు ప్రతికార్యమునందును శ్రద్ధ చాల అవసరము. ఒకపని ఒక మన్నుమునందుగాని, ఒక కార్యమునందుగాని ఎంతటి శ్రద్ధయుండునో అంతంతమాత్రముగ ఆ మన్నును పరించుచుందుము. ఆ కార్యము పెంచే రుచుందును. కనుకనే భగవాను డీ శ్లోకమున తామెన్నోసారు బ్రహ్మజ్ఞానము దొరకే శ్రద్ధయుండునో, అతడు శ్రద్ధాపూర్వకముగ దాని సమస్తంని తమ్ము తెలుసుకొనుచుము, అట్లు శ్రద్ధలేనివారు తమ్ము పొందజాలనివారై మృత్యురూపమగు సంసారమునందే మరి తిరుగాడుచుందురనియు వెలిబుచ్చిరి. కాబట్టి విజ్ఞులగువారు చక్కగా యోచించుకొని దుఃఖప్రదమగు సంసారమార్గమున బడకుండులుటకును, ఆనందప్రదమగు పైపథమార్గమును బడయుటకును, శ్రద్ధయను ఈ మొగ్గనుము తొలచి బ్రహ్మవిద్యను చక్కగ అనుభవించి తరించవలయును. లోకమున సామాన్యకార్యములగు పంట, పేర్యము మున్నగువని చక్కగ జరుగుటకే ఎంతయో శ్రద్ధ అవసరమైయుండ ఈ బ్రహ్మవిద్యా పారమున వేయగలేనివారెవరు? కనుకనే గీతాచార్యులు ఈ శ్రద్ధయుండవని వాక్కి చెప్పుచుండిరి.

ఈ ఈ సంసారమార్గమెట్టిదో ఈ శ్లోకమున వివరించుచుండిరి. సామాన్యముగ కొందఱుజనులు లోగిలానమంకులోనై ఈ సంసారమును వ్యర్థత్యాజ్యముగ భావించుదురు. అమృతప్రాయముగ దానిని వర్ణించుదురు. కాని పర్యవసానము పరమాత్మ దానిని మృత్యురూపముగ వర్ణించిరి (మృత్యుసంసారవర్త్మని). అనగా దాని ఎలమావము. మాయావిలాసమునే ఈసంసారము పైకి 'దాలు'గా కనుపించును లోన మృత్యురూపమే కలిగియున్నది. ఈ రహస్యమును భగవాను డీ శ్లోకమున బట్టబయలొనర్చిరి. లోగుగ అంతరించబడిన ఈ మేరకారము పైకి అందముగ గనుపించును లోన క్రిమ్ము, దుర్గంధము గలిగియుండునో, ఈ సంసారస్థితియు అంతియే. కాబట్టి విజ్ఞులు దానిని మోహపోక అమృతరూపులగు పరమాత్మజ్ఞానంని దుమ్ము కావలయును. నివర్తన్తే అను పదమునకు 'సంతి వర్తన్తే' — మళ్ళీ (పైకము) వర్తించుచున్నారు— అనియు చెప్పవచ్చును.

ప్ర:- పరమాత్మను ఎవరు పొందగలరు?

ఉ :- బ్రహ్మజ్ఞానులు శ్రద్ధాళువారు.

ప్ర:- అట్లు శ్రద్ధలేనివారి తుదగతి?

ఉ:- వారు పరమాత్మను పొందక మృత్యురూపమగు సంసారమునే తిరుగాడుచుందురు.

ప్ర:- ఈ సంసారముయొక్క స్వరూపమెట్టిది?

ఉ:- అది మృత్యురూపమై యున్నది. అనగా జననమరణరూపమై, దుఃఖరూపమున్నమైయున్నదని భావము.

అ|| పరమాత్మయొక్క స్వరూపమును ఏదుశ్లోకముద్వారా వర్ణించుచున్నారు.

4. మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా
మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః. 4

ప్ర:- ఇదమ్ = ఈ, సర్వమ్ = సమస్తమైన, జగత్ = ప్రపంచము, అవ్యక్త మూర్తినా = ఇంద్రియగోచరముకాని స్వరూపముగల, మయా = నాచేత, తతమ్ = వ్యాపింపబడినది, సర్వ భూతాని = సమస్తప్రాణికోట్లు, మత్స్థాని = నాయందున్నవి, తేషు = వానియందు, అహమ్ = నేను, న చ అవస్థితః = ఉండుటలేదు (నాకవి ఆధారములు కావు).

తా:- ఈ సమస్తప్రపంచము అవ్యక్తరూపుడనగు నాచే వ్యాపింపబడియున్నది. సమస్తప్రాణికోట్లు నాయందున్నవి. నేను వానియందుండుటలేదు. (నాకవి ఆధారములు కావు).

వ్యాఖ్య:- 'అవ్యక్తమూర్తినా' — ఇంద్రియములకు గోచరముకాని అతిసూక్ష్మవస్తువే పరమాత్మ. సామాన్యమగు భూతాకాశమే నేత్రములకు కానరాకయుండ, ఇక సూక్ష్మాతిసూక్ష్మమైన చిదాకాశము (ఆత్మ) నేత్రాదుల కెట్లుగోచరించును? కనుకనే పరమాత్మ అవ్యక్తరూపుడని ఇట చెప్పబడెను. స్థూలాకాశముచే ఏ ప్రకారము జగత్తంతయు పరివ్యాప్తమైయున్నదో, అట్లే చిదాకాశము(పరమాత్మ) చే ఈ స్థూల, సూక్ష్మజగత్తంతయును, ప్రాణికోట్లన్నియును వ్యాప్తములైయున్నవి. కావున అవియన్నియు పరమాత్మయందే యున్నవగును.

'న చాహం తేష్వవస్థితః' — అవియన్నియు 'నాయందున్నను నేను వానియందు లేను' అని భగవాను డేల పలికెను; వాస్తవదృష్టితో పరికించిన ఈ నామరూపాత్మకమగు దృశ్యజగత్తంతయు స్వప్నమువలె మిథ్యయైయున్నది. ఆత్మయొకటియే సత్యము. ఆ ఆత్మయందే దృశ్యజాలమంతయు రజ్జువునందు సర్పమువలె ఆరోపింపబడియున్నది. కనుక మిథ్యాభూతమగు దృశ్యవస్తువునందు సత్యవస్తువగు పరమాత్మ యెట్లుండ గలదు? కాబట్టియే భగవాను డిచట 'నాయందే భూతములన్నియు కలవు, నేను వానియందు లేను' అని చెప్పుటకు కారణము.

స్థూల సూక్ష్మమగు చరాచరప్రపంచ మంతటను పరమాత్మ వ్యాపించియుండుటచేత, ఆతడు లేనిచోటు లేదు. కనుక సాధకుడు ఆతని ఉనికి సర్వత్ర అనుభూత మొనర్చుకొనుచు సత్కృత్యములు చేయుచు, ప్రాణికోట్ల యెడల దయగలిగి, భక్తిభావసమన్వితుడై యుండవలెను.

ప్ర:- పరమాత్మ యెట్టి రూపముగలవాడు?

ఉ:- ఇంద్రియములకు గోచరముకాని అతిసూక్ష్మరూపము గలవాడు.

ప్ర:- ఆతడెచట నున్నాడు?

ఉ:- స్థూల సూక్ష్మ సమస్త ప్రపంచమునందును వ్యాపించియున్నాడు.

ప్ర:- ప్రాణికోట్లన్నియు ఎచట నున్నవి?

ఉ:- పరమాత్మయందు స్థితిగల్గియున్నవి.

5. న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః. 5

ప్ర:- భూతాని = ప్రాణులు, మత్స్థాని న = నాయం దుండునవియుకావు, మే = నాయొక్క, ఐశ్వరమ్ = ఈశ్వరసంబంధమైన, యోగమ్ = యోగమహిమను, పశ్య = చూడుము, మమ = నాయొక్క, ఆత్మా = ఆత్మ (స్వరూపము), భూతభృత్ = ప్రాణికోట్లను భరించునదియు, భూతభావనః అపి = ప్రాణికోట్లను ఉత్పన్న మొనర్చునదియు (లేక వృద్ధిపొందించునదియు) అయినను, భూతస్థః = ప్రాణికోట్లయందుండునది (వాని నాధారముచేసికొని యుండునది), న చ = కాదు.

తా:- ప్రాణికోట్లు నాయం దుండునవియుకావు. ఈశ్వరసంబంధమగు నా యీ యోగమహిమను జూడుము. నాయాత్మ (స్వరూపము) ప్రాణికోట్ల నుత్పన్న మొనర్చునదియు, భరించునదియునైనను ఆ ప్రాణులయం దుండుటలేదు. (వాని నాధారముగ జేసికొని యుండునదికాదు.)

వ్యాఖ్య:- క్రిందటి శ్లోకములో 'నాయందు సమస్తప్రాణులు కలవు' అని చెప్పి ఈ శ్లోకమున 'నాయం దే ప్రాణులు లేవు' అని చెప్పుట విపరీతము కాదాయని ప్రశ్నించవచ్చును. సామాన్యుల దృష్టియందు దృశ్యమనునది యొకటి యున్నది గనుక అది భగవంతునియందు స్థితిగల్గియున్నదని, దాని కాధార మా భగవంతుడేయనియు చెప్పబడినది. పరమార్థదృష్టియందు ద్వైతమనునదియే యుండదు. కావున ఇక ప్రపంచముగాని, ప్రాణికోట్లుగాని అచ్చటయుండవు. ఒకే పరిపూర్ణపరమాత్మ శోభించియుండును. కావున అట్టి అద్వైతదృష్టియందు 'నాయం దీభూతములు కలవు' అను వాక్యమెట్లు సాగును? కావున్ 'నా యందు ఏ భూతములున్ను లేవు. దృశ్యము నాయందు లేనే లేదు. నేను దృశ్యమందు లేను.' అని సర్వోన్నత అద్వైతదృష్టితో భగవాను డీవాక్యములను పలికెను. ఎట్లనిన, మేలుకొనిన తరువాత మనుజుడు 'స్వప్నలోకము నాయందు లేదు, నేను స్వప్నలోకమునందు లేను' అని ఎట్లుచెప్పునో, సర్పభ్రమ తొలగిన పిదప రజ్జువునందు సర్పముగాని, సర్పమునందు రజ్జువుగాని లేదని ఎట్లుచెప్పునో, అట్లే

పై వాక్యములందున్న భావమును దృఢపరిచి పరమార్థదృష్టియందు ఇట్లు పూర్ణప్రతిపత్తియందు ఒక్క బ్రహ్మము (ఆత్మ) తప్ప అన్యమును ఏ వస్తువును ఉండనేరదు. కావున ద్వైతదృష్టితో ఉపయోగించి వ్యవహారము ప్రామాణము తరించును, రక్షించుచున్నను, పరమార్థదృష్టితో ప్రామాణ్యాన్ని, జగత్తుతోగాని, విమాత్రము సంబంధముతోకూడ పరమాత్మ వెలయుచున్నారు. ఈ సత్యమునే సిద్ధాచార్య శిష్యోత్తమ వెల్లడించి, జగత్తుతోటి తనయొక్క అసంగత్వమును, విశ్లేషత్వమును వ్యక్తపఱచినవారై ఆ తన యోగనిద్రాసమును గాంచవలసినదిగా అర్జునుని కాదేశించిరి. ఇదియే ఈశ్వర సంబంధముగ నొక యోగమహిమ.

పరమార్థదృష్టియందు జగత్తు బ్రహ్మరూపముగనే శోభించియుండును. జగత్తును వేర్వేగ మొఱటి వేయుచుండదు. ఆరోపమన్నపు సత్యదృష్టియందు అధిష్ఠానరూపము గనే పరిణించుచున్నదా! అట్టి పరమార్థదృష్టినే శ్రీకృష్ణపరమాత్మ ఈ శ్లోకమున వ్యక్తపఱచినవారైరి.

ప్రశ్న:- ఈశ్వరుడు యోగమహిమ యిట్లుండ ఏమనుచుండును?

ఉత్తరము:- పరమాత్మ ప్రాణులను భరించుచున్నను, రక్షించుచున్నను, అవియందు వాస్తవముగ ఆసక్తియందు లేకయు ఆత్మ వానియందును లేకయు నున్నాడు. ఇదియే ఈశ్వరయోగము.

ప్రశ్న:- పూర్ణాద్వైతదృష్టియందు జగత్తుయొక్క స్థానమెట్లు?

ఉత్తరము:- అట్టిస్థితియందు జగత్తు అసలులేకయే యుండును. అంతయు ఒకే బ్రహ్మస్వరూపముగ నుండును.

॥ ఇక ద్వైతదృష్టియందు జగత్తుయొక్క స్థానమును వివరించుచున్నారు —

6. యథాఽఽకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగో మహాన్
తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ. 6

పదవిభాగము:- యథా = ఏ ప్రకారముగ, సర్వత్రగం = అంతటను సంచరించుచుండు, మహాన్ = గొప్పదియును, వాయుం = వాయువు, నిత్యం = నిత్యమును, ఆకాశస్థిత: = ఆకాశమున ఉన్నట్లే (అంటియు ఆకాశమునే సంబంధములేకయున్నట్లే), తథా = ఆ ప్రకారముగనే, సర్వాణి = సమస్తమైన, భూతాని = ప్రాణులన్ను, మత్స్థాని = నాయందున్నవని, ఉపధారయ = తెలిసికొనుము.

తా:- ఏప్రకారముగ అంతటను సంచరించుచుండియు, గొప్పదియునగు వాయువు నిత్యమును ఆకాశమునందున్నదో, ఆ ప్రకారమే సమస్త ప్రాణిసమూహమును నాయందున్నవని తెలిసికొనుము.

వ్యాఖ్య:- సమస్తప్రాణికోట్లు పరమాత్మయందు దేవతారూప ప్రతిష్ఠితమైయున్నవో ఇటు ఒక ఉపమానముద్వారా చెప్పబడినది. వాయువు చాల విశాలమైనది. అంతట సంచరించునది. గొప్పది. అయినను అది వట్టి ఆకాశమందు ఒకమూల అంటియే యుండుచున్నది. అట్లే జగత్తు విశాలమైనది. అనేక ప్రాణికోట్లతో నూరినది. అయినను పరమాత్మయందది విమూలమే అంటియుండకయున్నది. మఱియు ఆకాశము తనయందున్న వాయువుతో అతినిగూఢసంబంధమునున్నను, దానితో విమాత్రము సంబంధ విశ్లేషముగ వెల్లువట్లు, అట్లే పరమాత్మ జగత్తును తనయందు (తన్మాత్రముగ) కలిగియున్నను, దానితో నేమియు అంటకయున్నారు. వాయువుయొక్క సంచారస్థలము, ఆకాశమునందంచి విధమున ప్రాణులయొక్క గుణదోషములుగాని, కర్మాదులుగాని పర మాత్మనంటవు. ఆకాశము కంటికి కానరాదు. అట్లే పరమాత్మ అవ్యక్తరూపుడు. ఆకాశము మాత్రమైనది. సర్వవ్యాపకమైనది. అట్లే పరమాత్మ అతిసూక్ష్మరూపుడు, సర్వవ్యాపకుడు. ఈ ప్రకారముగ ఆకాశమువలె, పరమాత్మకు కొన్ని సామ్యము లున్నందున, పరమాత్మను వర్ణించువారు మహాదృష్టిగలవారికి గ్రాహ్యమగుటకొఱకై ఆకాశదృష్టాంతమును వాడుచుందురు. కని వాస్తవముగ పరమాత్మ ఆకాశమికారు. విలయమున, ఆకాశము అడవైనది. పరమాత్మ చైతన్యస్వరూపులు.

ఆకాశమువలె పరమాత్మ సర్వత్రవ్యాపించియున్నారని చెప్పబడుటవలన, వారి అస్తిత్వ మును సర్వత్ర అనుభూతమొనర్చుకొనవలెను. దేవుడు ఎక్కడున్నాడు? అను ప్రశ్నకు ఈ శ్లోకములోట్టి అంతట నున్నాడని చెప్పబడినను. అయినప్పటికిని వారు వ్యాపించియున్నారు. ఈ సత్యమును తెలిసికొనినంత ఇక మనము పాపకృత్యములు చెప్పి చేయగలరు? చేయలేరు. ఏలయనగా, సర్వత్ర పరమాత్మ వారి చేష్టలను గమనించును చేయుచున్నాడని తెలియగలము. కావున అట్టివారు పాపభీతి గల్గి, మనఃపవిత్రతయుతులై మెలగుదురు. మఱియు మనమత్తకరానుసము పరమాత్మ తనయందు గలిగియున్నటుల చెప్పబడినందున, తీవ్రంగాను ఈశ్వరు చెంతటి ఉన్నత స్థానమందు ప్రతిష్ఠితులున్నాడో వితరమగునున్నది. కాబట్టి మనము మన అజ్ఞాన, దౌర్బల్య, భయ, అధికారాదు లనుచారి గర్వించక, తాము గొప్ప మను దర్పమును విడనాడి, సర్వేశ్వరునియందు భక్తిప్రపత్తులుగలవారై వారిని చేరించవలెనని స్పష్టమగుచున్నది.

ప్రశ్న:- సమస్త ప్రాణికోట్లు ఎవ్వరు ప్రతిష్ఠితమున్నవి?

ఉత్తరము:- పరమాత్మయందు.

ప్రశ్న:- ఏ ప్రకారము ?

ఉత్తరము:- ఆకాశమునందు వాయువువలె.

॥ జగత్తుయొక్క సృష్టిస్థితి లయములకు తాను కారణమని రాజమును నెల విచ్చుచున్నారు —

7. సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్. 7

పదచ్ఛేదము:- కౌన్తేయ = ఓ అర్జునా!, సర్వభూతాని = సమస్తప్రాణికోట్లు, కల్పక్షయే = ప్రళయకాలమున, మామికామ్ = వాటియొక్క (స్వాధీనమైన), ప్రకృతిమ్ = ప్రకృతిని (మాయను), యాన్తి = పొందుచున్నవి, కల్పాదౌ = సృష్టికాలమున, తాని = వానిని, పునః = మరల, అహమ్ = నేను, విసృజామి = సృష్టించుచున్నాను.

తా:- అర్జునా! సమస్తప్రాణికోట్లు ప్రళయకాలమున వా ప్రకృతిని (మాయను) లేని యందు అణగియుండును. తిరిగి సృష్టికాలమున వానిని నేను సృజించుచుందును.

వ్యాఖ్య:- జీవులు ప్రకృతికి (మాయకు) లోబడియున్నారు. ప్రకృతి పరమాత్మకు లోబడియున్నది. కనుకనే 'మామికామ్' – నా సంబంధమైన ప్రకృతి, లేక నా స్వాధీనమందున్న ప్రకృతి అని శ్రీకృష్ణమూర్తిచే చెప్పబడెను.

మాయాం తు ప్రకృతిం విద్ధి మాయినం తు మహేశ్వరమ్.

అను శ్రుతివాక్య మీ యర్థమునే బోధించుచున్నది. ప్రకృతియే మాయ. ఆ ప్రకృతిని, మాయను స్వాధీనమందుంచుకొనివాడే మహేశ్వరుడు. దీనినిబట్టి ప్రకృతిని జయించుటకు మాయను స్వాధీనమందుంచుకొనుటకు పరమేశ్వరునియొక్క సహాయము, అనుగ్రహము ఎంతేని అవశ్యకమైయున్నదని స్పష్టమగుచున్నది. కావున పరమార్థరంగమున పారకుడు పురోభివృద్ధిపొందవలెనన, మాయను జయించవలెనన, పరమేశ్వరునియొక్కయు, ఆ మాయను ఇచ్చినట్టి జయించియున్నట్టి జీవన్ముక్తులగు మహాత్ములయొక్కయు అనుగ్రహమును సంపాదించుకొనవలయును. అపుడే యాతడు మిలమిలగ గ్రక్కెక్కగలడు. ప్రకృతికి లోబడినవారందఱు ఈ శ్లోకమున చెప్పబడినట్లు, సృష్టికాలమున పుట్టుచు, ప్రళయకాలమున జయించుచు రాకపోకలకు గురియై యుందురు. ఆ సంసృతిచక్రమందు తప్పించుకొనవలెనన, మాయాధీశుడగు పరమాత్మను జీవుడాశ్రయించియే తీరవలెను.

ప్ర:- ప్రకృతి (మాయ) ఎవని స్వాధీనములో నున్నది?

ఉ:- పరమాత్మయొక్క స్వాధీనములో నున్నది.

ప్ర:- ప్రకృతికి లోబడియున్నవారి గతి ఎట్లుండును?

ఉ:- సృష్టికాలమున పుట్టుచు, ప్రళయకాలమున జయించుచు నుందురు.

8. ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః
భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్. 8

పదచ్ఛేదము:- ప్రకృతిమ్ = ప్రకృతికి (మాయకు లేక వ్యక్తీయకర్మకు), స్వామ్ = అధీనమైయుండు విధ (వశమగుచువిధ), అవష్టభ్య = అత్యంతప్రకృతిని, విసృజామి = నేను, సృష్టించుచున్నాను, భూతగ్రామమ్ = ప్రాణిసముదాయమును, (అహమ్ = నేను), స్వామ్ = వ్యక్తీయమైన, ప్రకృతిమ్ = ప్రకృతిని (మాయను); అవష్టభ్య = అణచిపెట్టి, (స్వీకరించి), పునః పునః = మఱల మఱల, విసృజామి = సృష్టించుచున్నాను.

తా:- ప్రకృతికి (మాయకు లేక వ్యక్తీయకర్మకు) అధీనమై యుండుటవలన అత్యంతప్రకృతినైనట్టి ఈ సమస్త ప్రాణిసముదాయమును నేను వ్యక్తీయప్రకృతిని అణచిపెట్టి మఱలమఱల సృష్టించుచున్నాను.

వ్యాఖ్య:- ఈ శ్లోకమునందు జీవేశ్వరులయొక్క భేదము చక్కగ వివరింపబడినది. జీవుడు ప్రకృతికి వశుడు. ఈశ్వరుడు ప్రకృతిని స్వాధీనమందుంచుకొనినవాడు. జీవులు వారివారి కర్మలకు లోబడి, వారివారి మనఃప్రకృతికి వశులై అత్యంతపరతంత్రులై యున్నారు. 'కృత్స్నం' అని చెప్పుటవలన ఒకరిద్దఱు కాదనియు, సమస్తప్రాణికోటియు (ప్రకృతి జయించిన జీవన్ముక్తులు మినహా) అవశకారము ప్రకృతికి అధీనమైయే యున్నదని స్పష్టపఱచి అనువదింపబడినది. ఎంతవఱకు కర్మయుండునో, వానివఱకుండునో, అంతవఱకు అన్న తప్పదు. కనుకనే అజ్ఞానులగు ఆ జీవులను మఱలమఱల సృష్టించుచున్నానని భగవానుడు వచించి.

కాబట్టి ఈ జనమరణరూప సంసారబంధమును తొలగించుకొన దలంచువాడు పరమాత్మను ఆశ్రయించి వారివారి ప్రకృతిని, మనమ్మును, జయించుకొనవలెను. అంద విముక్తి కీదియే యుపాయము. అజ్ఞానులగు జనులు తమకెంతటి దౌర్భాగ్యమున్నను ప్రకృతికి లోబడినవారే కనుకను, తమ ఇంద్రియములకు దాసులే కనుక, అన్యతంత్రులే యగుదురు. వారు బలాత్కారముగ జన్మకర్మలను పొందుచునేయుందురు. కాబట్టి అధ్యాత్మజ్ఞానమును సముపార్జించి, పరమాత్మయొక్క అనుగ్రహమును సంపాదించి, ప్రకృతిని జయించుటద్వారా జనులు సంసారబంధవిముక్తిని పొందవలయునన్నారు.

రంగులరాట్నముపై ఎక్కిన మనుజులు అనులై తిరుగులాగున, మాయాచక్రమునిలిపించిన జీవులు వారివారి ప్రకృతికి వశులై అత్యంతపరతంత్రులై సంసారమున తిరుగాడుచున్నారు. రంగులరాట్నమును ఆపవలెనన, దానిని త్రిప్పువానిని ఎట్లాశ్రయించవలెనో, అట్లే మాయాచక్రమును త్రిప్పు పరమాత్మను ముక్తికొఱకై జీవు లాశ్రయించవలెను.

ప్ర:- జీవులు దేనికి వశులై యున్నారు?

ఉ:- తమతమ ప్రకృతికి (వశులు)

ప్ర:- కావున ఆత్మస్వాతంత్ర్యమువలై తీపు చేమి చేయవలెను?

ఉ:- మాయాధీనుడగు పరమాత్మయొదల ఆమ్యక్తిగతి తము ప్రకృతిని (మనస్సును, ఇంద్రియములను, కర్మను) అణుంచుకొనవలెను.

శ్లో॥ ఈ ప్రకారము ఇమలము మఱల మఱల సృష్టించుచున్నను వారు కర్మంతో తన కేలాపెంబంధములేదని భగవానుడు పలుకుచున్నారు —

9. న చ మాం తాని కర్మాణి నిబధ్నన్తి ధనంజయ
ఉదాసీనవదాసీన మసక్తం తేషు కర్మసు. 9

పదా:- ధనంజయ = ఓ అర్జునా!, తేషు కర్మసు = ఆ కర్మములందు, అసక్తమ్ = తగులుకొనువాడవై (అసక్తరహితుడవై), ఉదాసీనవత్ = తటస్థునివలె, ఆసీనమ్ = ఉండుచున్న, మామ్ = నన్ను, తాని కర్మాణి = ఆ కర్మములు, న నిబధ్నన్తి = బంధింపవు.

తా:- ఓ అర్జునా! (ఆ ప్రకారము తీపులను సృష్టించినవాడవైనను) ఆ సృష్టాది కర్మలయందు తగులుకొనువాడవై సాక్షీభూతుడుగ నుండుచున్న నన్ను ఆ కర్మలెప్పియు బంధింపనేరవు.

వ్యాఖ్యా:- ఈ ప్రకారముగ తీపులను మఱల మఱల సృష్టించుచున్నను ఆ కర్మలతో పరమాత్మ కేలాటి సంబంధమున్న లేదు. వారు తటస్థులు, సాక్షీభూతులు. సూర్యుడు సృష్టిరూపమాత్రముచేతనే ఇమలు వారివారి కర్మల నాచరించినను, ఆ కర్మలతో సూర్యునకేలాటి సంబంధమున్న ఎట్టులేదో, అట్లే భగవత్సాన్నిధ్యముచే జరుగు ప్రకృతి సర్వములు సృష్ట్యాదికర్మలచే వాస్తవముగ ఆ భగవంతుని కేసంబంధమున్న లేదు, వానిచుండు వారు తగులుకొనువారియు, వానిచే బంధితులుకారియు ఖచ్చితముగ నిరూపించబడినది. దీనివల్ల పరమాత్మతో సైక్యమొందిన జీవులకున్న కర్మబంధమేమియు లేదని స్పష్టమగుచున్నది.

శ్లో॥ భగవత్సాన్నిధ్యమునే ప్రకృతి చరాచరసృష్టినంతయు గావించుచున్నదని వచించుచున్నారు —

10. మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్
హేతునానేన కౌన్తేయ జగద్విపరివర్తతే. 10

పదా:- కౌన్తేయ = ఓ అర్జునా!, అధ్యక్షేణ = అధ్యక్షుండనైయున్న (సాక్షీభూతుడనైయున్న), మయా = నా చేత, ప్రకృతిః = ప్రకృతి, (మాయ) సచరాచరమ్ = చరాచరప్రపంచముతో కూడి, సూయతే = సృష్టించుచున్నది, అనేన హేతునా = ఈ కారణముచేత, జగత్ = జగత్తు, విపరివర్తతే = ప్రకర్షించుచున్నది.

తా:- ఓ అర్జునా! అధ్యక్షుడనై (సాక్షీమాత్రుడనై) యున్న నాచేత ప్రకృతి చరాచర ప్రపంచమునంతను సృజించుచున్నది. ఈ కారణముచేతనే జగత్తు ప్రవర్తించుచున్నది.

వ్యాఖ్యా:- ప్రకృతి జడమైనది. పరమాత్మ చైతన్యరూపుడు. పరమాత్మసాన్నిధ్యము చేతనే ప్రకృతి చరాచరప్రాకోట్యము సృజించగలుచున్నది. మోదంబురాయియొక్క మన్ని ధావనందు ఇనుపమూది కదలుచున్నను, మోదంబురాతికి ఏకర్తృత్వమున్న లేదు. అది సాక్షీమాత్రమైయున్నది. అట్లే పరమాత్మయు జగద్వ్యవహారమున సాక్షీమాత్రుడై యొప్పుచున్నారు. ఆతని సన్నిధానమహిమనే ప్రకృతి సమస్తజగత్కార్యములను జేయుచున్నది. పరమాత్మయొక్క శక్తి తాత్పర్యము, చైతన్యశక్తిని వర్ణించుటకై ఈ శ్లోకమందు 'అధ్యక్షేణ' అను చక్కటి పదమొకటి ప్రయోగింపబడినది. ఒక పరలో ఎందఱు పండ్రులు గుమిగూడినను పరకు చైతన్యమురాదు. అధ్యక్షుడు వచ్చికూర్చొనుటతోనే పరకు చైతన్యము వచ్చును. అట్లే ఒకకోర్టులో తక్కిన వారెంద ఱున్నప్పటికిని 'జడ్జి' వచ్చి కూర్చొనిదే కార్యక్రమము జరుగదు. అతడు వచ్చినతోడనే అతని సాన్నిధ్యముచేతనే కోర్టువ్యవహారమంతయు పడిపోవును. అట్లే ప్రకృతియు తత్ప్రేరకసాన్నిధ్యములేనిచో జడమై, పుదవశక్తిరహితమై యుండును. చిద్ఘనుడగు పరమాత్మవలననే ప్రకృతికి సృష్టిరూపశక్తి ఏర్పడుచున్నది. ఈ హేతువుచేతనే జగత్తంతయు పరివర్తము గలిగియుండుచున్నది. లేకున్న ఇంతమటి సైలుసెట్టివలె ప్రపంచము నిర్వీర్యమై, నిశ్చేష్టమై యుండుగాదు.

సామాన్యముగ ఇమలయొక్కదృష్టి సూత్రాప్రపంచమువలకే పోవుచున్నది గావున దానినే నిత్యమనినమ్మి దానినెంటనే పరుగెత్తుచున్నారు. కాని ఈ శ్లోకముద్వారా వారు పొరబడుచున్నారని తెలియగలదు. సూత్రాప్రపంచము జడమైనది. దానికి త్రిప్రపట్టిదియు, దానికి చైతన్యశక్తిని ప్రసాదించునదియువగు అతిసూక్ష్మమైన (ఆత్మ) వస్తువు దాని నెమకిగలదు. సూత్రజడదృష్టికి అది గోచరించదు. విజ్ఞానశాస్త్రమునే దానినెఱుంగవలెను. అదియే పరమాత్మ. ప్రపంచమంతయు ఆ పరమాత్మయందు ఆరోపించబడినది. ఆరోపితవస్తువునకు వ్యతి ఏ బలమున్ను, వ్యక్తిత్వమున్ను ఉండదు. అది తనశక్తిని అధిష్ఠానవస్తువునుండియే పరిగ్రహించును. అట్లే ఆరోపితమగు జగత్తుయొక్క శక్తి యంతయు అధిష్ఠానమగు పరమాత్మవలననే కలుగుచున్నది. (అయినను పరమాత్మ కర్తృత్వరహితులై, సాక్షీమాత్రులై, ఆ యా జగత్క్రియలయందు నిర్లిప్తులై యున్నారు). దినిబట్టి భౌతికశక్తిగాని, మానసికశక్తిగాని ఎంతగొప్పదైనను అధ్యాత్మశక్తియొద్ద తిని కొట్టియగును. అత్మశక్తి ప్రధానమైనది. చైతన్యవంతమైనది. తక్కిన శక్తులన్నియు ప్రకృతికి చెందినవై అప్రధానములైయున్నవి. కావున విజ్ఞాను వ్యాన్యాన్యా భౌతికశక్తుల మెముపొర్టవమందే జీవితమును దారిలోయుక వానిపాటి మునిపోనక వైనశక్తిని మను పొర్టించవలెను. మతీయు చిన్న చిన్న అధ్యక్షులపులై అల్పులు వానిక, జగదధ్య క్షులగు పరమాత్మయొక్క పాన్నిధ్యమువలై, ఐక్యమువలై యుల్లించవలెను. ఎట్లనినను

శం చరాచరజగత్సంతతియు వ్యవహారమర్థమై యెవ్వనివ్వనిదో అట్టి అధిష్ఠానచైతన్య పరమాత్మయొక్క పాక్షాత్కారముకొఱకే యత్నించవలెనుగాని, బదములగు దృశ్యవస్తువుల ప్రీతికరణమునే వంతపైని బొందరాదు.

ప్ర:- ఈ జాగ్రత్తలు అర్థమైనవి.

ఉ:- పరమాత్మ. అతని పాపిర్యములవలనే ఈ చరాచరజగత్సంతతియు వ్యవహారింపబడుచున్నది.

అ॥ భగవానుని అట్టి మహిమను గుర్తెఱుంగని అసురీప్రకృతియుతులగు మూఢుల యొక్క ప్రవర్తనము రెండు శ్లోకముద్వారా గర్హించుచున్నారు —

11. అవజానన్తి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్
పరం భావమజానన్తో మమ భూతమహేశ్వరమ్. 11

పదా:- మమ = నా యొక్క, పరంభావమ్ = పరమతత్త్వమును (పరోక్షమవ్యయానమును), అజానన్తః = ఎఱుంగని, మూఢాః = అవివేకులు, భూతమహేశ్వరమ్ = సమస్తప్రాణుల విధాతయును, మానుషీంతనుమ్ = (లోకసంరక్షణార్థము) మనుష్యదేహమును, ఆశ్రితమ్ = ఆశ్రయించినవాడనుగను, మామ్ = నన్ను, అవజానన్తి = అవమానించుచున్నారు. (అక్ష్యము చేయుచున్నారు).

తా:- వారియొక్క పరమతత్త్వమును ఎఱుంగని అవివేకులు సర్వభూతమహేశ్వరుడను, (లోకసంరక్షణార్థము) మనుష్యదేహమును ఆశ్రయించినవాడనుగను నన్ను అవమానించుచున్నారు (అక్ష్యము చేయుచున్నారు)

వ్యాఖ్య:- పరమాత్మ సమస్తభూతకోట్లకు విధాతకుడు, ప్రభువు, ఈశ్వరుడు. దుర్జ్ఞేయతముకొఱకు, లోకసంరక్షణముకొఱకు అవుడపుడు లోకమున అవతరించుచుండును. అట్లు మనుష్యదేహమును గ్రహించి లోకమున అవతరించిన పాక్షాత్ భగవానుని మూఢులు తెలిసికొనజాలక, ఎవరో సామాన్యుడని తలంచి అతనిని అవమానించుచున్నారు. విధ్వస్తము చేయుచున్నారు. అతని పరతత్త్వమును వారు గ్రహించుటలేదు. అట్టివారిని 'మూఢులు' అని శ్రీకృష్ణమూర్తి సంబోధించిరి. ఏలయనగా, ఒకింతైనను ఏవేకముకలవారు అట్లు పరమాత్మను ద్వేషించరు. కొందఱు అనులు అపాంత పూరితులై, తమ దివ్యజనసంపదాదులను, అధికారమును డాంబికపు గర్వులై కన్నులమున్న తెలియక మహత్తులను, పాండిత్యంగర్వములను దూషించుచుందురు. హేళనచేయుచుందురు. శిక్షపాలు, దుర్యోధనాదులు ఈ తెగలోవారు. కనకనే వారు దుస్థితముల పొందించిరి.

అధ్యాత్మకపాదనలు చేయువారికి తమతమితములో పండితమ్మన్యులకు గురియగు పెందర్భములు కొన్ని తటస్థించవచ్చును. అట్టి పెందర్భములలో ఎంతటి పవిత్రము

గల్గి తమయం దేమి దోషములున్నచో తొలగించుకొని, ఏ దోషములు లేవుదు గంభీరచిత్తులై ఆ యధా విధులకు అంకిత మందవలెను. లోకులలో కొందఱి వ్యవహార మీ ప్రకారముగనే పరవిధాత్మకముగ మందువని తలంచి మనుష్యమితము గర్హించుచుండవలెను. పాక్షాత్ శ్రీకృష్ణపరమాత్మయే అవివేకుల ఏర్పఱుచువిధంబులు గురియయినపుడు ఇక సామాన్యవిషయము వేఱుగ చెప్పవలెనా? అని ఇట్లు తలంచి ధైర్యము తెచ్చుకొని మహాశీలురై యుండవలెను. మాయయొక్క వ్యవహార మిట్లేయుండునని గ్రహించి విశ్వ అవిక్షిప్తులై యుండవలెను. ఎవరిని ద్వేషించరాదు. ఎవరైన అవివేకులు భగవంతునిగూర్చి వింధావూర్వకముగ పలికినచో ఆ వాక్యములను ముముక్షువులు ఉపేక్షించక అట్టి వాస్తికుల వచనములను విశ్వసించక భగవద్భక్తిని అభివృద్ధిపఱచుకొనుచు, ఉద్ధరా వారికి చక్కని బుద్ధి గఱపవలెను.

ప్ర:- పరమాత్మ మెట్టివాడు?

ఉ:- (1) సమస్తప్రాణికోట్లకు విధాతకుడు (2) లోకసంరక్షార్థము అత డవుడపుడు మనుష్యాది దేహములను గ్రహించుచుండును.

ప్ర:- ఈశ్వరుని పరతత్త్వము ఎఱుంగని అవివేకు లెట్లు ప్రవర్తించుదురు?

ఉ:- లోకసంరక్షణార్థము మానవదేహమును ధరించిన పరమాత్మను అతనివలె సామాన్యుడని తలంచి అవమానించుదురు.

ప్ర:- వీనివిట్టి గ్రహించవలసిన దుంటమునేమి?

ఉ:- (1) మూఢత్వమును పోగొట్టుకొనవలెను (2) పరుషము పలుకరాదు (3) భగవాని విశ్వతత్త్వ మెఱింగి అతనియందు భక్తిభావము గలిగియుండవలెను.

12. మోఘాశా మోఘకర్మాణో మోఘజ్ఞానా విచేతసః
రాక్షసీమాసురీం చైవ ప్రకృతిం మోహినీం శ్రితాః. 12

పదా:- (తే = వారు), మోఘాశాః = వ్యర్థములైన ఆశలుగలవారును, విచేతసః = బుద్ధిహీనులను (అగును), మోహినీమ్ = మోహమును గలుగజేయునటియు, రాక్షసీమ్ = రాక్షస సంబంధమైనటియు, ఆసురీంచ = ఆసురసంబంధమైనటియునగు, ప్రకృతిమేవ = వ్యవహారమునే, శ్రితాః = ఆశ్రయించినవారు (అగుచున్నారు).

తా:- (అట్టివారు) వ్యర్థములైన ఆశలుగలవారును, వ్యర్థములైన కర్మలుగలవారును, వ్యర్థమైన జ్ఞానములుగలవారును, బుద్ధిహీనులను (అగును) రాక్షససంబంధమైనటియు, ఆసురసంబంధమైనటియునగు వ్యవహారమునే ఆశ్రయించుచున్నారు.

వ్యాఖ్య:- ఆసుల ప్రకృతి (వ్యవహారము) సామాన్యముగ రెండువిధములుగ నుండును. (1) దైవీప్రకృతి (2) ఆసురీప్రకృతి — అని. అందు ఆసురీప్రకృతిగలవారి

సూర్తి (పైందిన శ్లోకమువందును, ఈ శ్లోకమువందును తెలియజేసిరి. పైపిప్రకృతి మఱియు సూర్తి రాండవ శ్లోకమున చెప్పుదురు. ఆసురీప్రకృతిగలవారు వ్యర్థములైన ఆశలు, వ్యర్థ సంకల్పములు కలిగియుందురు. వారిలందరు ఒకింత జ్ఞానమున్నను వ్యర్థములగు దృశ్యవస్తువులమీదనే దృష్టినిలిపి, ఆదియు పరమార్థదృష్టియందు పసిపాపలవలె ఏమీయెరుగుదు. వారి చిత్తమందు సత్యవస్తువు (ఆత్మ)ను గూర్చిన పరిజ్ఞానమునాని, ఏవేకమునాని (people) కి, చిత్తమునెరిగినవారుగా, బుద్ధిహీనులుగా పరిగణింపబడిరి. మఱియు వట్టివారు రాక్షసులందురు, మోహాన్ధులందురు, అసుర ఆజ్ఞానమున బడద్రోయుదురు. ఇటుల 'రాక్షసం', 'ఆసురం' అను రెండు పదములను ఒకేచోట ప్రయోగించుటవల్ల వారి ప్రాపంచ్యభావము, రాజస, తామస వ్యవహారము కొద్ది వస్తువ్యామోహము కలిగియుండుటయు, అట్టివారు పరమార్థదృష్టియందు ఎందును పనికిరానివారే యగుదురు. ఇటువంటి వారిప్రకృతిని మోహప్రకృతిని (వ్యర్థ జీవితమని) భగవాను డిటు స్పష్టముగ చెప్పుచున్నాడు. అందుకే 'మోఘ' మనువిద పీశ్లోకమున పరునగ మూడు పర్యాయములు ప్రయోగించబడినది. విద్యారూపమైన దృశ్యవస్తువులే వట్టిప్రపంచము వెళ్ళనగు పరమార్థము విస్మరించువారి జీవితము పిఱుగున వ్యర్థమేయగును.

కావున ఇటులు రాక్షసప్రకృతిని, ఆసురస్వభావమును, కామారిషడ్వర్గములను, రాజస తామస ప్రవృత్తులను పారద్రోలి దైవీసంపత్తిని ఆశ్రయించి నిత్యవస్తువగు పరమాత్మను నమ్మి తమయొక జీవితములను పార్థకము చేసికొనవలయునని. ఈ శ్లోకమందు అజ్ఞానులు వ్యర్థములగు ఆశ, వ్యర్థములగు కర్మ, వ్యర్థములగు జ్ఞానము గలిగియుందురని చెప్పబడెను, గావున విజ్ఞానులగువారు తద్విరుద్ధములగు ఆచరణచే వ్యవహరించుచు ఆసా దైవమును గూర్చిన ఆశ, దైవమును గూర్చిన కర్మ, దైవమునుగూర్చిన జ్ఞానముచే కలిగియుండి మఱియొక్కలకాక 'దైవచిత్తులై' దైవచిత్తులై మెలగవలయును.

ప్ర:- ఆసురప్రకృతి యిట్టిది?

ఉ:- ఆసురు మోహాన్ధులని, అజ్ఞానమున బడద్రోయుదురని.

ప్ర:- ఆసురప్రకృతి కల వారిచ్చి సుగుణములు కలిగియుందురు?

ఉ:- (1) వ్యర్థములగు ఆశలు, (2) వ్యర్థ చేష్టలు, (3) వ్యర్థజ్ఞానము గలిగియుందురు.

ప్ర:- వారిని మీరు మిక్క ప్రవర్తింపజేసెదరు?

ఉ:- ఆసురప్రకృతి కల వారిని దైవప్రకృతికి ఆకర్షింపను, దైవమునుగూర్చిన కర్మ, దైవమును గూర్చి, దైవమునుగూర్చిన జ్ఞానము కలిగియుండునటుల.

ఆ॥ ఇక దైవీప్రకృతిగలవారి లక్షణములందు రెండు శ్లోకములద్వారా చెప్పుచున్నారు—

13. మహాత్మానస్తు మాం పార్థ దైవీం ప్రకృతిమాశ్రితాః
భజన్త్యనన్యమనసో జ్ఞాత్వా భూతాదిమవ్యయమ్. 13

పదా:- పార్థ = ఓ అర్జునా!, మహాత్మానః తు = మహాత్ములైతే, దైవీమ్ = దివ్యమైన, ప్రకృతిమ్ = స్వభావమును, ఆశ్రితాః (సన్తః) = ఆశ్రయించినవారై, మామ్= నన్ను, భూతాదిమ్ = సమస్తప్రాణులకును కారణభూతుడనైనవానిని, అవ్యయమ్ = నాశ రహితుడనైనవానిని, జ్ఞాత్వా = తెలిసికొని, అనన్యమనసః = ఇతరించకులేనివారై, భజన్తి = సేవించుచున్నారు (భజించుచున్నారు).

తా:- ఓ అర్జునా! మహాత్ములైతే దైవీప్రకృతిని (దేవసంబంధమైన స్వభావమును) ఆశ్రయించినవారలై, నన్ను సమస్తప్రాణులకును ఆదికారణమునను, నాశరహితునిగను ఎఱిఁగి వేఱొకదానియందు మనస్సులేనివారలై నన్నే సేవించుచున్నారు.

వ్యాఖ్య:- (పైందటి రెండుశ్లోకములందును ఆసురీప్రకృతిని ఆశ్రయించువారి స్వభావమెట్లుండునో తెలుపబడినది. ఈ శ్లోకమందు, రాండవ శ్లోకమందు దైవీప్రకృతి సంపంచించువారి లక్షణములు వివరింపబడినవి. దైవీప్రకృతిని, పవిత్రగుణమును ఆశ్ర యించిన మహాత్ములు పరమాత్మను అనన్యచిత్తముతో సేవించుచున్నారు. ఎందుకను సేవించుచున్నారు? వారు పరమాత్మయందు రెండు విశిష్టగుణములను చూచిరి. అవి యేవియనిన (1) అవికారణీయము (2) అవ్యయత్వము. భగవానుడు సమస్త చరాచర ప్రపంచమునకు అధికారణుడని, నాశరహితుడని వారెఱిఁగిరి. ఇట్టి మహోత్తరగుణములు మఱియేయితర పదార్థమందునాని, వ్యక్తియందునాని లేవు. పరమాత్మ సనాతనుడు, అనాదివ్యరూపుడు. తక్కిన పదార్థములన్నియు అధ్యంతములు గలిగియున్నవి. కావున అవి అల్పములు. పరమాత్మ అవ్యయుడు. నాశములేనివాడు. తక్కినవన్నియు వాని పరిణామములు. క్షయిష్ణువులు. పుట్టుట, చావు కలవి. ఈ ప్రకారముగ మహాపీయుల దృష్టియందు పదార్థశోధనము కలవారై చేసిన్నధాని మెఱుంగుగా వారు సంసారం ది, దృశ్యమును వస్తుమాత్రము, పరమాత్మము శాశ్వతమును ఎఱిఁగి వారు భగవత్సేవం దాయనే పరమోత్కృష్టమని నిశ్చయించి అనన్యచిత్తముతో వారినే సేవించుచున్నారు.

'అవ్యయమనసః' — మనస్సు మహాత్ములయందు పరిపూర్ణముగా కలిగి వారి కములకు ఎక్కే చేయకుండుట పెంపొందించుచో వారిని అవ్యయమనస్కులందురు. ఇట్టి అవ్యయమనస్కులో పరమాత్మ ధ్యానించుటవలన, వారి పుణ్యఫలమొక్క వ్యర్థ దర్శనములు, పరమాత్మయందలి శాశ్వతత్వాది మహిమలు దాగుగ గ్రహించి

* దైవీప్రకృతి, ఆసురీప్రకృతి లందాని గూర్చి 16వ అధ్యాయములో విస్తరముగ తెలుపబడినది.

యుండవలెను. కనుకనే ఇటు 'భార్యా' అని చెప్పబడినది. ధ్యేయమన్నపుడొక్క పరిజ్ఞానము గలిగియున్నపుడే దానిపై విశ్వాసమేర్పడుగాని. అపుడు మాత్రమే దానిపై అవ్యభిచారమును నిలబెట్టుకోగలరు. అట్లే దృశ్యమన్నపుడొక్క దోషములను విచారించినపుడు వానియెడల విరక్తి గలిగియుండినచో ఇక మనమ్ము లయములు పరుగెత్తక అంతర్ముఖమై ఒకే పరమాత్మయందు నిలకడ గలిగియుండును. చిత్తమునందు అవ్యభిచారము చక్కగ నిర్వహించుకొనవలెను.

'మహాత్మానం' — మహాత్ములనగా ఎట్టివారో ఈ శ్లోకమున చక్కగ వివరించబడినది. 'మహాత్మా' అనునది ఒకటిదురు. అది ప్రయత్నముచే ప్రతివారికిని లభ్యముకాగలదు. ఎవరు (1) దైవీప్రకృతిని ఆశ్రయించి (2) భగవానుని వాఙ్మయమునందును, ఆదికారణమునందును (3) అవ్యభిచారమున్నచో వారిని ధ్యానింపరులో, అట్టివారు మహాత్ములు కాజాలరు. కాబట్టి మహాత్మత్వమువకు తాత్కాలికులుగ్రోత్రాదులతో పనిలేదు. ఎవరైన సరియే దైవదత్తమైన సద్గుణములు గలిగియుండినచో వారు మహాత్ములే యగుదురు. అసురప్రకృతిని ఆశ్రయించువారు, కామక్రోధాదులు కలవారు, భగవంతుని విశ్వాసరహిత ముతో భజించువారు మహాత్ము లెన్నటికిగాలేరు. వారు అల్పాత్ములు, దురాత్ములే యగుదురు.

శ్లోకములో భగవంతునిగూర్చి ధ్యానించువారు చాలమంది యుండవచ్చును గాని అవ్యభిచారముతో ధ్యానించువారు చాల అరుదు. మనమ్ములో కొంతలాగను దృశ్యమునపై మను, కొంతదైవమునపై మను వారికి వ్యాపించుచుండును. అట్టివారు భగవత్తత్త్వమును ఇంకను బాగుగ తెలిసికొని, వారి మహిమను తొన్నగ గుర్తించిన క్రమముగ దృశ్యంలోను తొలగించి అవ్యభిచారముతో దైవమును సేవించుటను అభ్యసించవలెను. మనమ్ములందు మాటికిమారుపాట్లు దైవత్వము (100% దైవత్వము) ఉండులాగున చూడవలెను. అట్టి మనమ్ము ఇక మనమ్మునాయందిక చిద్రూపమునగా, దైవస్వరూపముగా, సత్యముగా మారిపోవును (ఖచ్చితంతత్త్వమున్నచో). అట్టి స్థితియే మోక్షము.

ప్రశ్న:- దైవీప్రకృతిని ఆశ్రయించిన మహాత్ము లిట్లు ప్రవర్తించుదురు?

ఉత్తరం:- పరమాత్మను మొత్తదూతోళ్లకు అధికారులనిగను, అన్యులనుగను ఎఱుగక మనమ్ముతో ఆతని సేవించుచుందురు.

ప్రశ్న:- పరమాత్మ దొట్టి ఋణములు కలవాడు?

ఉత్తరం:- (1) మొత్తదూతోళ్లకు అధికారుడు (2) వాఙ్మయకర్త.

ప్రశ్న:- మహాత్ముడని ఎట్లనాడు చెప్పనగును?

ఉత్తరం:- (1) దైవీప్రకృతిని ఆశ్రయించువాడు (2) భగవత్తత్త్వ మెఱుగువాడు (3) అట్లనే పరమాత్మను అనన్యచిత్తముతో సేవించువాడు.

ప్రశ్న:- భగవంతునియందు అవ్యభిచారమన్నచో ఎట్లుండునంట?

ఉత్తరం:- అతడు వ్యష్టిసమష్టిభావములను దాటుగ తెలిసికొనుచో, అనగా, అతడు వాఙ్మయాదుల అధికారియని తెలుసుకొనుచో, అట్టి భగవత్సంకల్పమువలన వాటిపై శ్రద్ధాభక్తివిశ్వాసములు కలుగుచుండుట చే మనమ్ము అవ్యభిచార మగునని వినుము. అదియే అవ్యభిచారమన్న. అవ్యభిచారమనేర్పరులు కిటుమీదు తుపాయము.

ఈ॥ దైవీప్రకృతి కలవారి లక్షణముల వింశము వివరించుచున్నారు.

14. సతతం కీర్తయన్తో మాం యతన్తశ్చ దృఢవ్రతాః.
నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే. 14

పదార్థం:- (త = వారు), సతతమ్ = ఎల్లప్పుడు, మామ్ = మమ్మునూర్చి, కీర్తయన్తః = కీర్తించుచు, దృఢవ్రతాః = పరించి వ్రతమొనరించువారై, యతన్తః చ = ప్రయత్నించుచు, భక్త్యా = భక్తితో, నమస్యన్తః చ = నమస్కరించుచు, నిత్యయుక్తాః = సదా వానియందు చిత్తమొనరించువారలై (విశ్వాసభక్తులై), మామ్ = మమ్ము, ఉపాసతే = సేవించుచున్నారు.

తాత్పర్యం:- వారు (పైన చెప్పిన దైవీప్రకృతిగలవారు) ఎల్లప్పుడు మమ్మునూర్చి కీర్తించుచు, దృఢవ్రతనిష్ఠులై ప్రయత్నించుచు, భక్తితో నమస్కరించుచు, సదా వానియందు చిత్తమొనరించువారలై మమ్ము సేవించుచున్నారు.

వ్యాఖ్య:- మహాత్ములగువారు పరమాత్మను అనన్యమనమ్ముతో సేవించుటని పై శ్లోకమందు చెప్పబడినది. ఎట్లు సేవించుట? ఆ విధానము ముందు తెలుపబడినది. వర్ణాశ్రమ విద్యావిధులయందును వారు భగవంతుని వ్యవహరించుచుండరు, కీర్తించుచుండరు. 'సతతమ్' అని చెప్పబడినచో ఏదేమో యిట్ట నెమరుముచ కీర్తనములు కాదనియు, నిరంతరము కీర్తించుచుండుటనియు తెలియుచున్నది. వాఙ్మయకర్తలందరునో భగవంతుని నామమ్మెరగనివారు లేనందురు. సర్వాంతర్యామియనో సర్వాధారమనో సర్వత్రయనో ఆ పరమాత్మనుగూర్చిన మహావిద్యానామమంత్రమును గానందురు.

వారు భగవత్ప్రాప్తికై సదాయత్నశీలురై యుందురు. ఇంద్రియనిగ్రహాదులను (శమదమాదులను) అభ్యసించుచుందురు. పోమరులై యుందురు. ప్రయత్నశీలురకు మాత్రమే దైవదయ లభ్యమగునుగాని తదితరులకుగాదని ఈ 'యతన్తశ్చ' అను పదమువలన

సమన్వయమగుచున్నది. ప్రయత్నములేనిచో ప్రాప్తించినవస్తువే నిల్వింపజేయుండ ఇక దైవ వస్తువునుగూర్చి వేఱుగ చెప్పవలెనా? వారు చేయునది సామాన్యప్రయత్నముకాదు. 'దృఢవ్రతము' ననుసరించి గొప్ప పట్టుదలతో పరమార్థసాధనమును గావింతురు.

'తే ద్వన్ద్వమోహనిర్ముక్తా భజన్తే మాం దృఢవ్రతాః' (7-28)

అని వారి యీ దృఢవ్రతత్వమునుగూర్చి యిదివఱకే గీతాచార్యులు చెప్పియున్నారు. ఇపుడు మరల దానినే ప్రస్తావించుటవల్ల అద్దాని గొప్పతనము, ఆవశ్యకత నిరూపితమగుచున్నది. ఆధ్యాత్మిక సాధనలందును, మఱియు సంస్కారములందును ఇది నిరూపితమగుచున్నది. సాధకుడు కొన్ని వ్రతములను గూడి వహించియున్న మనస్సును లొంగదీయవలెనని సాధకుడు కొన్ని వ్రతములను గూడి వహించియుండును. (ఉపవాసవ్రతము, మౌనవ్రతము, జపవ్రతము, ధ్యాన వ్రతము, బ్రహ్మచర్యవ్రతము మున్నగునవి). అయితే దృఢవ్రతములుగ నుండవలెనేకాని దుర్బల వ్రతములుగ నుండరాదు. అనగా వానిని మధ్యమధ్య భంగమొనర్చరాదు. వ్రతములందు, నియమములందు, పరమార్థనిష్ఠయందు ఇట్టి దృఢత్వము లేనందువలననే అనేకులు ఈ మార్గమున ప్రవేశించియు బలవత్తరమగు మాయచే పరాజితులై వెనుకకు మఱలిపోవుచున్నారు. మాయ భయంకరమైన శత్రువు. అది సామాన్యాయుధములకు లొంగదు. కావున దృఢవ్రతము అను దివ్యాస్త్రముచే దానిని ఓడింపవలెను.

'నిత్యయుక్తాః' — అని చెప్పుటచే వారు నిరంతరము ఏకాగ్రతతో భగవంతుని యందు చిత్తమును నెలకొల్పియుందురని స్పష్టమగుచున్నది. అయితే 'భక్త్యా' అను పదమును గూడ చేర్చినందువలన వారు చేయు వందనముగాని, ధ్యానముగాని నిర్మల భక్తితో గూడియుండునదియే యగునని తెలియుచున్నది. భగవంతుని ధ్యానించువారు పెక్కురుండవచ్చునుగాని భక్తితో ధ్యానించువారు చాల అరుదు.

'స తు దీర్ఘకాలనైరన్తర్య సత్కారాసేవితో దృఢభూమిః' అని పతంజలి మహర్షియు శ్రద్ధతో గూడిన ధ్యానాది నిరంతరయత్నములకే ఎక్కువ ప్రాధాన్యమొసంగియుండిరి. ఈ ప్రకారముగ నిరంతరమైన స్మరణము, దృఢవ్రతత్వము, భక్తితోగూడిన నిరంతర ధ్యానము భగవత్సాక్షాత్కారమునకు మార్గములని ఈ శ్లోకము ద్వారా వెల్లడియగుచున్నది. కావున ముముక్షువులు ఇట్టి యాచరణము కలిగి దైవీప్రకృతికలవారై యత్నించినచో బ్రహ్మసాయుజ్యమును క్రమముగ పొందగలరు.

ప్ర:- మహాత్ములగువారు భగవంతుని ఏప్రకారము సేవింతురు?

ఉ:- (1) ఎల్లప్పుడు కీర్తించుచుందురు (2) దృఢవ్రతము అవలంబించి దైవప్రాప్తికై యత్నించుచుందురు. (3) భగవానుని భక్తితో నమస్కరించుచుందురు (4) చిత్తమును అన్యత్రపోనీయక పరమాత్మయందే సదా నెలకొల్పియుండునట్లుగ చేయుదురు.

ప్ర:- ఇచట ఎట్టి భగవత్ప్రాప్తికి ఉపాయము తెలియ స్పష్టమగుచున్నది?

ఉ:- (1) నిరంతర స్మరణము (2) దృఢవ్రతయుక్తమగు యత్నము (3) భక్తితోగూడిన వందనము, ధ్యానము (4) ఏకాగ్రతతో గూడిన నిరంతరైకనిష్ఠ (నిత్యయుక్తత్వము) అనునవి భగవత్ప్రాప్తికి ఉపాయములని తెలుపుచున్నది.

ప్ర:- భగవంతుని ఎప్పుడెప్పుడు స్మరింపవలెను, కీర్తింపవలెను?

ఉ:- నిరంతరము.

ప్ర:- ఎట్టి వ్రతముగలవారై యత్నింపవలెను?

ఉ:- దృఢవ్రతముగలవారై.

ప్ర:- భగవద్వందన మెట్లు చేయవలెను?

ఉ:- భక్తితోగూడి.

అ॥ జనులు పెక్కువిధముల తమ్ము ఉపాసించుచుండిరని (సేవించుచుండిరని) భగవానుడు తెలుపుచున్నారు—

15. జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజన్తో మాముపాసతే
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్. 15

ప:- అన్యే అపి = మఱికొందఱును, జ్ఞానయజ్ఞేన చ = జ్ఞానయజ్ఞముచేతను, యజన్తః = పూజించుచున్నవారై, ఏకత్వేన = (తానే బ్రహ్మము) అద్వైతభావముతోను, (కేచిత్ = మఱి కొందఱు), పృథక్త్వేన = (బ్రహ్మమే వివిధ దేవతారూపముల నున్నదను) ద్వైతభావముతోను, బహుధా = అనేకవిధములుగ (ఈశ వివిధరూపముల), విశ్వతోముఖమ్ = విశ్వరూపుడను (సర్వాత్మకుడను), మామ్ = నన్ను, ఉపాసతే = ఉపాసించుచున్నారు.

తా:- మఱికొందఱు జ్ఞానయజ్ఞముచే పూజించుచున్నవారై (తానే బ్రహ్మమను) అద్వైతభావముతోను, ఇంకకొందఱు (బ్రహ్మమే వివిధదేవతారూపముల నున్నది. ఆ దేవతలలో నేనొకడనని సేవించుచున్నాను) ద్వైతభావముతోను అనేక విధములుగ (ఈశ వివిధరూపముల) నన్ను ఉపాసించుచున్నారు.

వ్యాఖ్య:- మహాత్ములగువారు సదా పరమాత్మను భజించుచుందురని ఇంతదనుక చెప్పబడినది. వారిలో కొందఱు అద్వైతభావముతోను, మఱికొందఱు ద్వైతభావముతోను, ఇంక కొందఱు వేఱు వేఱు విధములుగను వారి వారి సంస్కారము ననుసరించి భగవంతుని సేవించుచుందురని ఇట చెప్పబడుచున్నది. అభేదముగాని, భేదముగాని

ఎట్లు ప్రవహించినను వదులవ్వినయు ఎట్టకేలకు సముద్రమును చేరియే తీరును. అట్లే అధ్యాత్మమార్గమున యుక్తశీలురగువారున్ను వివిధవిధములుగ భగవానుని సేవించినను, ప్రయత్నము విడువాడనిచో, తుట్టతుదకు అందఱున్ను ఆ భగవద్రూపజ్ఞ్యమునే చేరగలరు. అయితే జ్ఞ్యమందు ఏకాగ్రత, భక్తి అందఱికిని యుండవలెను.

'జ్ఞానయజ్ఞేన' — జ్ఞానయజ్ఞమనగానేమి? "బ్రహ్మసత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నాపరః" - బ్రహ్మమొకటియే సత్యము, దృశ్యజగత్తంతయు లేదిది. జీవుడు వాస్తవముగ బ్రహ్మమేకాని అన్యుడుకాడు అను విశ్వయము గలిగియుండుటయే జ్ఞానయజ్ఞము వావరింపబడుటయగును. ఇదియే అద్వైతబ్రహ్మభావన. 'తత్త్వమసి' మహావాక్యచింతన. 'సోహం' భావము. ఇట్టి జ్ఞానయజ్ఞమాచరించువాడు అద్వైతభావము గల్గి తానే బ్రహ్మమను చింతగల్గియుండును. ఈజ్ఞానయజ్ఞముయొక్క శ్రేష్ఠత్వమును గూర్చి, అవశ్యకతనుగూర్చి శ్రీకృష్ణమూర్తి గీతయం దనుచోట వక్కాణించుచునే యున్నారు. తుట్టతుదకు గీతను సమాప్తిచేయుచు "జ్ఞానయజ్ఞేన తేనాహమిష్టస్స్యామితిమేమతిః —" గీతార్థయుక్తము చేయువానినేత, జ్ఞానయజ్ఞముచే నేనారాధింపబడినవాడ నగుదును — అని వలికి జ్ఞానయజ్ఞముయొక్క మాహాత్మ్యమును చాటినవారైరి. సర్వము ఒకే భగవత్స్వరూపమనియు, ఆ స్వరూపము తన ఆత్మకంటె వన్యముకాదనియు, ప్రతి వారును ఏదియో యొకకాలమున తెలిసికొనియే ముక్తినొందవలసియుందురు. ఇదియే జ్ఞానయజ్ఞము.

'విశ్వతోముఖమ్' — సర్వంచమంతటు ముఖముకలవాడు - సర్వాత్మస్వరూపుడు- అని భగవాను డిచట వర్ణింపబడెరి. శంచత్యమెఱింగినచో ఇక ఎవడును ఏ పాప కార్యమును చేయజాలడు. ఏలయనిన అన్నిచోట్లను భగవానునిముఖము, దృష్టి, అస్తిత్వము కలదు. అతడు సర్వమును వీక్షించుచునేయున్నాడు. కావున 'విశ్వతోముఖమ్' అనఁ శం పదమును బాములు మఱల మఱల జ్ఞానకము చేసికొనుచు దుష్కృత్యములనుండి విరమించవలెను.

ప్రశ్న:- బాములు భగవంతుని ఏయే ప్రకారముగ సేవించుచుందురు ?

ఉత్తరం:- కొందఱు జ్ఞానయజ్ఞముద్వారా అద్వైతభావముతోను, మఱికొందఱు ద్వైతభావముతోను శం ప్రకారముగ వారివారి రుచులనుబట్టి వేఱువేఱముఱుగ అర్పించుచున్నారు.

అ॥ శం ప్రపంచమున నమస్తము పరమాత్మయే అని వాల్మీకి శ్లోకములద్వారా వచించుచున్నారు—

16. అహం క్రతురహం యజ్ఞ: స్వధాహమహమౌషధమ్
మన్త్రోఽహమహమేవాజ్యమహమగ్నిరహం హుతమ్. 16

టీక:- అహమ్ = నేను, క్రతుః = క్రతువును (వేదోక్తమైన అగ్నిష్టోమాదులను), అహమ్ = నేను, యజ్ఞః = యజ్ఞమును, అహమ్ = నేను, మన్త్రః = మంత్రమును, అహమ్ = నేను, ఆజ్యమ్ = హోమద్రవ్యమును (వాజ్యమ్), అహమ్ = నేను, అగ్నిః = అగ్నిహోత్రమును, అహ మేవ = నేనే, హుతమ్ (అస్మి) = హోమకర్మమును (అయియున్నాను).

తా:- (అగ్నిష్టోమాదిరూప) క్రతువు నేనే, యజ్ఞము నేనే. పితృదేవతలకిచ్చు అన్నము నేనే, ఔషధము నేనే, మంత్రము నేనే, వాజ్యము నేనే, అగ్ని నేనే, హోమకర్మమున్ను నేనే, అయియున్నాను.

వ్యాఖ్య:- పరమాత్మ సర్వవ్యాపకుఁడై, విశ్వతోముఖుఁడై సమస్తవస్తుజాలము అందును నెలయుచున్నారను వాక్యమును ముఖవుపేయులై దృష్టాంతరూపముగ యజ్ఞమను క్రియనుగైకొని, దానియందువలెనే సమస్తమున్ను భగవత్స్వరూపమేయని వచించు చున్నారు. అదేవిధముగ ప్రపంచమందలి సమస్తవదార్థములున్ను భగవద్రూపములేయని దినదినబట్టి తెలిసికొనవలయును. అట్లు తెలిసికొని భక్తిభావనయందుయుతులై, క్రమముగ అట్టి పరిపూర్ణభావమును అమలూతమొనర్చుకొనవలెను.

17. పితాహమస్య జగతో మాతా ధాతా పితామహ:
వేద్యం పవిత్రమోంకార ఋక్సామయజురేవ చ. 17

టీక:- అస్యజగతం = ఈజగత్తునకు, అహమిహ = నేనే, పితా = తండ్రిని, మాతా = తల్లిని, ధాతా = ధృతుఁడను (శేష, కర్మసంబంధదాతను), పితామహా = తాతను, వేద్యమ్ = తెలిసికొనదగిన వస్తువును, పవిత్రమ్ = పావనవదార్థమును, ఓంకారం = ఓం కారమును (ప్రణవస్వరూపుడను), ఋక్సామయజూంషి = ఋగ్వేద, యజుర్వేద, సామవేదములను (అయియున్నాను).

తా:- ఈ జగత్తునకు నేనే తండ్రిని, తల్లిని, సంరక్షకుడను (శేష, కర్మసంబంధదాతను), తాతను; మఱియు తెలిసికొనదగిన వస్తువును, పావనవదార్థమును, ఓంకారమును, ఋగ్వేద, యజుర్వేద, సామవేదములను అయియున్నాను.

వ్యాఖ్య:- శాశ్వత బిందువులతో జీవుని సంబంధము తాత్కాలికమైనది. మన్మాదేవమున్నంతవఱకే వారితో సంబంధముండును. దాని పతనముతో ఆ సంబంధము ముగిసిపోవును. తల్లిగాని, తండ్రిగాని, తాతగాని, పోదరుడుగాని అంతియే. కాని భగవత్సంబంధ మట్లుకాదు. భగవానుడు తండ్రి, తల్లి, తాత — ఎల్లప్రాణుల సనవెలుమండును. దైవముతో మనసంబంధము మన్మాదేవాపరిమితముకాదు. అది శాశ్వతమైనది. భగవానుడు నిత్యుడు కావున అట్టి నిత్యబంధమునే జీవు డధికముగ ఆశ్రయించవలెను. పరమాత్మయే తండ్రిగ, తల్లిగ, సంరక్షకుడుగ గలవాడు పర్యయుడై అనందమయుడై యుండుగాడు. ఏలయనిన, శాశ్వతశాంతిని, బంధవిముక్తిని ఇచ్చువాడు

అతనికి భగవానుడు గణుగజేయుగలరు. అట్టి లోకైక బంధువును ఆశ్రయించినవారికి, శరణు కొచ్చినవారికి వారు కైవల్యమును ప్రసాదించి, మహోపకారమొనర్చగలరు. కాబట్టి మాతృరక్ష, పితృరక్ష మొదలగునవి కలిగియున్నప్పటికిని వానితోడాము భగవద్రక్షిని గూడ అవలంబించుకొనవలెను.

'వేద్యమ్' — అని చెప్పబడుచున్న శ్లో ప్రపంచమున అనేకమైనవియున్నప్పటికిని ముఖ్యముగ తెలిసికొనదగిన వస్తువు ఆ పరమాత్మయే యని స్పష్టమగుచున్నది. దేనిని తెలిసికొనినచో జీవునకు అత్యంతశాంతి, జన్మరాహిత్యము కలుగునో అట్టిదానిని తెలిసికొనవలెను. అదియే పరమాత్మవస్తువు. అన్నిటిని తెలిసికొనినప్పటికిని, ఆ పరమాత్మను తెలిసికొనినచో మనుజు జీవితము తెలిసికొనినవాడేయగును. వారిని తెలిసికొనినచో, దృశ్యవస్తువులు వేటిని తెలిసికొనకున్నను మనుజుడు తెలిసికొనినవాడే యగును.

'ఓంకారం' — ఓంకారము (ప్రణవము) భగవంతుని నామమైయుండుటవలన దాని మన్నించి, అట్టిది దుర్లభమును మనుజు చేసినచో అద్భుతఫలితములు పొందగలంపు. మంత్రములన్నింటిలోను ప్రణవమంత్రము శ్రేష్ఠతమమై యొప్పుచున్నది.

శ్లో॥ ప్రకారముగ అగత్తువందరి మనుష్యుడు భగవత్స్వరూపమే యనియెంచి భక్తి భావము గలిగియుండవలెను.

ప్రశ్నలు:- శ్లో॥ ప్రపంచమున సర్వులకును తండ్రియెవరు ? తల్లియెవరు? తాతయెవరు? పెండ్లికుమారు ?

జవాబు:- పరమాత్మయే.

ప్రశ్నలు:- శ్లో॥ ప్రపంచమున తెలిసికొనదగిన వస్తువేది ?

జవాబు:- పరమాత్మయే.

ప్రశ్నలు:- అన్నిటికంటెను పవిత్రమైన వస్తువేది ?

జవాబు:- పరమాత్మయే.

ప్రశ్నలు:- ఓంకారము విశేషముగ ఏ యే భావముల పరమాత్మ వెలుగొందుచున్నాడు ?

జవాబు:- ప్రణవ (ఓంకార) భావముల, యుక్, యజుస్సామాది వేదభావముల వెలయుచున్నాడు.

18. కతిర్భర్తా ప్రభుస్సాక్షీ విభావిశ్వకరణం మనోహరో
ప్రథనం ప్రథయం ప్రభావం విభావం వీరమవ్యయమ్. 18

పదచ్ఛేదము:- కతిః = పరమాత్మస్వరూపుడు, భర్తా = భరించువాడును, ప్రభుః = ప్రభువు (పరమాత్మయే), సాక్షీ = సాక్షియు, విభావీ = ప్రాణుల విభావమును, కరణం = (మూలకారణమును), మనోహరో = మనోహరుడు, ప్రథనం = ప్రథనుడు, ప్రథయం = ప్రథయుడు, ప్రభావం = ప్రభావమును, విభావం = విభావమును, వీరం = వీరుడు, అవ్యయం = వ్యయరహితుడు, వీరం = వీరుడును (మూలకారణమును) (18 అయిదవ నామము.)

తా:- పరమాత్మస్వరూపుడును, భరించువాడును, ప్రభువును, సాక్షియు, ప్రాణుల విభావమును, శరణమొందదగినవాడును, హితమొనర్చువాడును, స్పష్టస్థితిలయకర్తయు, విశ్వమును, వ్యయరహితుడైనవీరుడును (మూలకారణమును) వేవే అయిదవనామము.

వ్యాఖ్య:- 'కతిః' — జీవులకు పరమగతి, పరమప్రాప్యస్థానము పరమాత్మయే. అత్యుత్తమగువదియుండియు హేయమైనది కనుక పదవస్తువగు శాశ్వత అత్మయే మనుష్య జీవులకును పరమగతియైయున్నది.

'భర్తా' — పర్యాయము భరించువాడు, పోషించువాడు పరమాత్మ. కావున అతడు జగద్భర్త. స్త్రీలకును, పురుషులకును, నిర్వురకును 'భగవానుడు' భర్త (భరించువాడు). స్త్రీలు తమ పతిసేవ చేయుచున్నను జగత్పతియెడలకూడ అనన్యభక్తి గలిగియుండవలెను. వైధవ్యమును పొందిన స్త్రీలు దుఃఖమునందు కాముగడుచుక ధైర్యమువహించి పరమాత్మనే తమభర్తగ వెంకుకొని ధ్యానించుచు, సేవించుచు మందవలెను.

'ప్రభుః' — పరమాత్మ లోకైక ప్రభువు. మహోపకర్త. విశ్వసామ్రాట్. బ్రహ్మాండనాయకుడు. కావున చిన్నచిన్న రాజ్యములకు, గ్రామములకు, ప్రాంతములకు, పెద్దోళ్ళ, చూలోకములంటిటిని ప్రభువైనవాటిని, సర్వంసహ ఆ మహాప్రభువు యెడల భక్తిప్రపత్తులు గలిగియుండుట శ్రేయస్కరము.

'సాక్షీ' — భగవానుడు సర్వజ్ఞుడగుటచే, అనుటచేతు . పుణ్యపాపములను సాక్షిగా నుండి గమనించుచున్నారు. కాబట్టి ఆచరణయందు అనుట అపాయకరమౌటచే యుండి ధర్మమార్గమునే వేళ్ళవలెను.

'విభావీ' — సర్వజీవులకును భగవానుడే విభావసు. ఎలయనగా బ్రహ్మాండములన్నియు వారి కుక్షియందే వర్తించుచున్నవి. అనుట తను విభావసుడయి యుండినపుడు ఇట్లు, వాటిని, మీరు అని చెప్పుకొనుటయందరు. కాని వాస్తవముగ ఈనామమున్నను ఎట్లనియందు ఏలుబడిగలిగియున్నదో అట్టి పరమాత్మయే వారివిభావ మగును. ఈనామమున్నను దేనియందు ఏలుబడిగలిగియున్నదో అట్టిపరమాత్మయే సర్వులకును విభావమగును.

'కరణమ్' — భగవానుడే పరమకారణుడు. వస్తుర్థపాపంచికమున్నపుడును కరణంబొంది నచో మేము ప్రయోజనము? శాశ్వత మోక్షమెంయిందు వర్ధిల్లుటకే కరణంబొందుటయెను.

'మిత్ర' — పరమాత్మ సర్వులకును ప్రాణమిత్రుడు. ప్రతివలము గోరక మేలు చేయువాడు. ప్రపంచిక మిత్రులతో సంబంధము శం దేహముతో తీరిపోవును. కాని శాశ్వతమిత్రుడగు భగవానునితో సంబంధము ఎల్లకాలములం దుండునది. కావున వారితో మైత్రిని సంపాదించుకొనుట అత్యుత్తమము.

'ప్రభవ: ప్రలయ: స్థానమ్' — జగత్తుయొక్క సృష్టిస్థితిలయకారకుడు ఆ పరమాత్మయే. వీలయినవి వారి సన్నిధానమున శం సమస్తప్రపంచమున్న మాదంటురాతిసెంత మాదివలె క్రియాహీనమగుచున్నది.

'నిధానమ్' — భగవానుడు సర్వజీవులకును గొప్పనిక్షేపము (Store-house). ప్రళయకాలమందును సమస్తము వారియందే అణగియుండుముగావున.

'బీజమవ్యయమ్' — సమస్తజగత్తునకును, సర్వప్రాణులకును, బీజస్వరూపుడు, కారణభూతుడు పరమాత్మయే. కావున ప్రతిజీవియు తాను ఏ కులమందు బుట్టినను, ఏ జాతియందు జనించినను, స్త్రీయైనను, పురుషుడైనను, తన జన్మస్థానము, తన గోత్రము, తనపుట్టిల్లు, ఆ పరమాత్మయేయను విశ్వాసముగల్గి ధైర్యము వహింప వలెను. తాను అల్పుడనని, శక్తిహీనుడనని, దుర్బలుడనని వికలమందును తలంపరాదు. మఱియు సృష్టిని బీజముకంటె అవ్యముకాదు. అట్లే జీవుడు తన బీజమగు (కారణమగు) పరమాత్మకంటె వేఱుకాదు. కావున జీవుడు తన ఉపాధి భ్రాంతి అల్పమై యున్నప్పటికిని తన మూలము (బీజము) అగు పరమాత్మను స్మరించుకొని మహాధైర్యయుతుడై యుండవలెను. 'అవ్యయం బీజం' అని చెప్పినందువలన ఆ పరమకారణము వికారరహితమైనదని నిశ్చయమగుచున్నది.

ప్ర:- జీవులకు పరమగతియేది ? సర్వులకు భర్తయెవరు ? ఏవానిచ్చి ? పాలించువారు? శరణుడు, మిత్రుడు ఎవరు ? సృష్టిస్థితిలయకారకుడెవరు ? సమస్తమునకు నిక్షేపమెచ్చి ? బీజమేది?

ఉ:- పరమాత్మయే.

19. తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున. 19

పదవిభాగము:- అర్జున = ఓ అర్జునా!, అహమ్ = నేను, అహమ్ = (సూర్యకిరణములచే) తపామి = తపింపజేయుచున్నాను, అహమ్ = నేను, వర్షమ్ = వర్షమును, నిగృహ్ణామి = కురిపించుచున్నాను, నిసృజామి = (వర్షమును) వీలుపడినయట్లు చేయుచున్నాను, అమృతమ్ చ = మరణరాహిత్యమున్ను, మృత్యు: = మరణమున్ను, చ = పదార్థమున్ను, అసత్ చ = అపదార్థమున్ను, అహమ్ ఏవ = అయియున్నాను.

ప్ర:- ఓ అర్జునా! నేను (సూర్యకిరణములచే) తపింపజేయుచున్నాను మఱియు వర్షమును కురిపించుచున్నాను. వర్షమును వీలుపడినట్లు చేయుచున్నాను. మరణరాహిత్యమున్ను (మోక్షమున్ను), మరణమున్ను నేనే. అట్లే పదార్థమున్ను, అపదార్థమున్ను నేనే (అయియున్నాను).

వ్యాఖ్య:- సమస్త జగత్తునకు, సమస్త జగత్క్రియలకును ఆధారభూతుడు పరమాత్మయే కనుక, సర్వము వారివలనే అగుచున్నదని ఇంతవఱకు వివరింపబడినది. దృష్టాంతముల కీతడు మూడుక్రియలు చెప్పబడినవి. (1) ఎండకాయించునది (2) వర్షమును కురిపించునది (3) వర్షమును విడగొట్టునది వారే అని. కాబట్టి అది సృష్టిగాని, స్థానముగాని లేక మఱి యేఅవస్థకాని సంభవించినపుడు తన్నివారణమునకు సర్వేశ్వరుడుతప్ప జీవులకు వేఱుశరణ్యము లేదని నిశ్చయించుచున్నది.

రజ్జుసర్పభ్రాంతియందు సర్పము రజ్జువుకంటె అన్యముకానట్లు, అధిష్ఠానమగు పరమాత్మకంటె వేఱుకాదు. కనుకనే పరమార్థదృష్టియందు అమృతము, మృత్యువు, సత్తు, అసత్తు అన్నియు ఒకేదైవస్వరూపముగ వినుట వర్ణించబడినది. వాస్తవముగ భగవానుడు సదస్తునేకాని అసదస్తువుకాడు. అమృతస్వరూపుడేకాని మృత్యురూపుడుకాడని గ్రహించునది.

ప్ర:- గ్రీష్మము, వర్షము, వర్షాభావము ఎవరివలన కలుగుచున్నవి ?

ఉ:- పరమాత్మవలన.

॥ కామ్యభావనతో గూడి స్వర్గాదిభోగములకై యజ్ఞాదులను చెప్పుట ఉత్తమము కాదనియు, అట్టివారు జననమరణములలందే తప్పించుకొనజాలరనియు రెండుశ్లోకముల ద్వారా వచించుచున్నారు—

20. త్రైవిద్యా మాం సోమపా: పూతపాపా
యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే
తే పుణ్యమాసాద్య సురేన్ద్రలోక
మశ్నన్తి దివ్యాన్దివి దేవభోగాన్. 20

పదవిభాగము:- త్రైవిద్యా: = మూడువేదముల సర్యయుక్తముచేసినవారును, సోమపా: = సోమపానముచేసినవారును, పూతపాపా: = పాపక్యమైనముతోనుండువారును, యజ్ఞై: = యజ్ఞములచే, మామ్ = నన్ను, ఇష్ట్వా = పూజించి, స్వర్గతిమ్ = స్వర్గప్రాప్తిని, ప్రార్థయన్తే = వేడుకొనుచున్నారు, తే = వారు, పుణ్యమ్ = పుణ్యఫలము (లేక, మిత్రత్వము), సురేన్ద్రలోకమ్ = దేవేంద్రలోకమును, ఆసాద్య = పొంది, దివి = ఆ స్వర్గమందు, దివ్యాన్ = దివ్యములైన, దేవభోగాన్ = దేవభోగములను, అశ్నన్తి = అనుభవించుచున్నారు.

తాత్పర్యం:- మూడువేదముల పద్ధతులనుచేసేవారును, కర్మకాండము సకామభావముతో వాసిచేసేవారును, సోమపానము గావించినవారును, పాపకల్మషము తొలగినవారునగు మనుజులు యజ్ఞములచే నన్ను పూజించి స్వర్గముకొఱకై ప్రార్థించుచున్నారు. వారు (మరణానంతరము) పుణ్యఫలముగు దేవేంద్రలోకమునుబొంది, అచ్చట స్వర్గమందు దివ్యములగు దేవభోగముల ననుభవించుచున్నారు.

వ్యాఖ్య:- వేదముల పద్ధతించినను కొందరు అందువెండిని సకామకర్మలను మాత్రమే (పూర్వభాగమునే) అవలంబించి యజ్ఞయాగాదులద్వారా భగవంతుని అర్చించి తత్ఫలితముగ స్వర్గాది పుణ్యలోకములను పొందుచున్నారు. అనగా పుణ్యఫలము సమీపించినపుడు మఱల భూలోకమందు జన్మించుచున్నారు. అట్టి సకామ భక్తులను గూర్చి యిటులు చెప్పబడినది. వీరు మోక్షముకొఱకై ప్రయత్నింపక స్వర్గాది భోగములకొఱకే ప్రయత్నించువారగుదురు. కాబట్టి వీరమార్గదృష్టియందు పూర్ణవికాసము కలిగినవారు కారు. ఏలయనగా, అది స్వర్గమైనను, లేక ఏ యితర పుణ్యలోకమైనను పునరావృత్తి కలిగియున్నదేయని ఇచటనే భగవానుడు తెలిపియున్నారు.

ఆబ్రహ్మభువనాల్లోకాः పునరావర్తినోऽర్జున.

కనుక అట్టివారు జనమరణసంసారచక్రమునుండి తప్పించుకొనినవారుకారు. బంగారు సంకెళ్ళచే బంధింపబడినవారిని వారినిగూర్చి చెప్పవచ్చును. ఏలయనిన, వారు సంసార కారాగృహమున పడియున్నవారే యగుదురు. ఏది జనమరణములనుండి తప్పించుకొనుటకు అదియే సర్వోత్తమును ఉత్తమమైనది. ముముక్షువులకు ఆచరణీయమైనది. అదియే ఆత్మవేదము, బ్రహ్మవేదము.

మాముపేత్య తు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే.

అట్టి బ్రహ్మవేదమునొందినవారికిక జన్మలేదు; సంసారములేదు. కాబట్టి పునరావృత్తిరహితమగు అట్టి పరమాత్మపదమును పొందుటకే విజ్ఞులు యత్నించుచుందురుగాని క్షీయమాణమైన పునరావృత్తిసహితములైనట్టి స్వర్గాది లోకములనుగాదు. వేదములందు సకామ, నిష్కామకర్మలను, రెండింటినిగూర్చి చెప్పబడినను, వారందలు సకామకర్మలనే అవలంబించి సంసారమును తిరిగి కొనితెచ్చుకొనుచున్నారు. యజ్ఞాది పుణ్యకార్యములనే వారిపాలి మెఱుంత క్షీయించినను, ఆ పాపక్షయమును చిత్తశుద్ధిద్వారా మోక్షాన్వేషణము అవలంబించుకొనినయెడల వారెంతయో ఉత్తరమగు శ్రేయమును పొందుగలిగియుండెడివారు. కాని వారాట్లు చేయక తిరిగి సత్ఫలములగు స్వర్గాది

భోగములనే కాంక్షించుచున్నారు. అట్టి సకామదృష్టిగలిగియున్నవారి విధానమును గీతాచార్యులు 2వ అధ్యాయమున చెప్పగ ఖండించియున్నారు*.

స్వర్గభోగములు భూలోకభోగములకంటె కొంతమెరుగైనను, వానియందు ఎంతోకాల బంధము తొలగనందుచేతను, ఇంకను దృఢతరములగుటచేతను మోక్షమునకు ప్రతిబంధములగుటవలన విజ్ఞులకవి వాంఛనీయములుకావు.

'ప్రార్థయన్తే' — అని చెప్పనందువలన వారు స్వర్గపదవికై ఎంతయో అతిశక్తితో ప్రార్థించుచున్నారని, అభిలషించుచున్నారని బోధపడుచున్నది. అట్టి ప్రార్థనము భోగముల కొఱకుగాక యజ్ఞయాగములకొఱకు చేసినచో మానవుడెప్పుడో మోక్షమును పొంది యుండెడివారు. కావున ప్రార్థనవేదపదమందునచో మోక్షముకొఱకై ప్రార్థించుచున్నట్లు భోగముల కొఱకుగాదు. అయితే ఈ యజ్ఞయాగాదులు వేదములం దేల చెప్పబడినవి యనగా పాపాచరణము తొలగించి జనులను ఆత్మార్థమార్గమున ప్రవేశపెట్టుకొఱకే యగును. పుణ్యమందాసక్తిని గలుగజేయుటకే యగును. కాని అది చాలదు. పుణ్యముపైకంటె ఆర్జించినను, గమ్యస్థానమగు పరమాత్మను తేరుపఱుకు పాదనలను అవిచ్ఛిన్నముగొనసాగినచో పోవలెను. కావున సకామకర్మమదాటి నిష్కామకర్మను ఏనాటికైనను మనుజుడు చేబట్టవలసియేయుండును. ఆ మెట్టు చొంత శీఘ్రముగ దరిగొన అంతమేలు. కనుకనే సకామకర్మలను, స్వర్గలోకాదులను భగవానుడు గీతయందు పలుతఱుగ విమర్శించి, నిష్కామకర్మాదులనే ప్రోత్సహించిరి.

ప్రశ్న:- సకామకర్మయాగములగు యజ్ఞయాగాదుల వానరించువారిచేత కలుగు ఫలితమేమి ?

ఉత్తరము:- స్వర్గలోకప్రాప్తి.

21. తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి
ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా
గతాగతం కామకామా లభన్తే. 21

పదార్థము:- తే = వారు, తమ్ = ఆ, విశాలమ్ = విశాలమైన, స్వర్గలోకమ్ = స్వర్గలోకమును, భుక్త్వా = అనుభవించి, పుణ్యే = పుణ్యము, క్షీణే (సతి) = అంతరించగా, మర్త్యలోకమ్ (ఈ) మనుష్యలోకమును, విశన్తి = ప్రవేశించుచున్నారు; ఏవమ్ = ఈ ప్రకారముగా,

---

* కామాత్మానం స్వర్గపరా...
...మిమాం న వేదయన్తే (2-43,44)

త్రయీధర్మమ్ = వేదోక్తకర్మమును (కర్మమును), అనుప్రపన్నాః = (పలాపేక్షతో) అనుష్ఠించు వారైన, కామకామాః = కామాభిలాషులు (విషయేచ్ఛగలవారు), గతాగతమ్ = రాకపోకలను (జననమరణములను), లభన్తే = పొందుచున్నారు.

తా:- వారు (అట్టి స్వర్గాభిలాషులు) విశాలమగు స్వర్గలోకము నుభవించి పుణ్యము క్షయింప తిరిగి మనుష్యలోకమున కిష్టింతురున్నారు. ఈ ప్రకారముగ (సకామముగ) వేదోక్తకర్మములు అనుష్ఠించునట్టి ఆ భోగాభిలాషులు రాకపోకలను (జననమరణము లను) పొందుచున్నారు.

వ్యాఖ్య:- అట్లు సకామముగ వేదోక్తములగు యజ్ఞయాగాదులను ఆచరించువారు స్వర్గలోకమునుబొంది, అట దేవభోగములు అనుభవించి, పుణ్యము క్షయించిన మీదట మఱల భూలోకమున పుట్టుచున్నారు. ఈ ప్రకారముగ సకామకర్ములను శరణుబొందు వారగు భోగాభిలాషులు మఱలమఱల పుట్టుట చచ్చుట నుందురని చెప్పబడినది. పుణ్యముగాని పాపముగాని, అనుభవించినకొలది క్షయించుచుండును. దీనినిబట్టి ఆ స్వర్గాదిలోకములందును జీవునకు శాశ్వతస్థితి గలుగజేయదని స్పష్టమగుచున్నది. 'సకామే' అని చెప్పనందువలన, అస్వర్గలోకము భూలోకముకంటె ఒకింత విస్తీర్ణముగ నుండవచ్చునా ! అంతమాత్రముచేత దాని గొప్పతనమేమి ? అటు మోక్షప్రయత్నము చేయుటకు అవకాశములేదు. సైగా అటువంటి భోగాదులకు మోక్షము చుక్కెదురు. స్వర్గాదులన్నియు కర్మానుభవలోకములు. మోక్షప్రయత్నము భూలోకమందే పార్యవసించి, ఒక్కమానవునికే అట్టి ప్రజ్ఞ భగవాన్మదొసంగెనని యును శాస్త్రములు చెప్పుచున్నవి. కాబట్టి ఈ అమూల్య మానవజీవితమును ఆవాగమనములతో గూడిన సంసారముకొఱకు గాక మోక్షముకొఱకే వినియోగించువారు ధన్యులు. లేకున్న మఱల ఏ లోకమందును శిష్టి సదవకాశ మాతనికి లభింపనేరదు.

వేదోక్తకర్మమును ఆచరించుట మంచిదేకాని సకామముగ (పలాపేక్షతో) నాచరించుట ఉత్తమముకాదు. ఆ వేదధర్మములందును యజ్ఞయాగాది కర్మకాండ సంబంధములైన వానికంటె, ఉపాసనాకాండ సంబంధములైనవి, వానికంటె జ్ఞానకాండ సంబంధములైనవి క్రమముగ ఉత్తమోత్తములై యుండును. సకామముగను, భోగాభిలాషముకొఱకును ఆచరించు కర్మములవలన జీవునకు బంధవిముక్తిగాని, పరమార్థప్రాప్తిగాని కలుగజేయవు. కాబట్టి విష్ణ్వాజ్ఞానుగుణమే, దైవప్రాప్తికొఱకే ఆచరించవలెను.

'గతాగతం కామకామా లభన్తే' అని చెప్పనందువలన కోరికలు కలవారు, కామము లకు (భోగములకు) దాసులు జననమరణములను పొందును ఈ సంసారచక్రమునుండి తప్పించుకొనజాలరని స్పష్టమగుచున్నది. కనుక మోక్షమును ముముక్షువులు నిర్ద్వంద్వముగ మనుంకొని కోరికలను పూర్తిగ విడువవలెను. సకామబుద్ధిని త్యజించవలెను. ఈ ప్రపంచములో ఎక్కడను దుఃఖము కోరుటలేదు. జననమరణములను వాంఛించు

వారు. అయినను జననమరణములను కలుగజేయు పనులనే చేయుచున్నారు. ఎందుకనా, సంసృతికి, రాకపోకలకు కారణమేమి? విషయవాంఛయే, కామమే, భోగాభిలాషయే. 'కామకామి'యే సంసారమందునుండి రాకపోకలను పొందుచుండునని భగవాను డిటుల సెలవిచ్చియున్నారు. కాబట్టి చావుపుట్టుకలను తప్పించుకొనదలంచువా రీకామమునకు, స్వర్గాదిభోగాసక్తమునకు, కోరికలకు అతిదూరమున నుండవలెను. కామము మనుష్యునకు మహాఘోరశత్రువని శ్రీకృష్ణమూర్తి లోగడ అనేకపర్లు చెప్పియుండిరి. ఆ విషయమునే మఱల నిటుల స్పష్టపఱచిన వారైరి.

ప్ర:- యజ్ఞాదులను, సకామముగ నాచరించువారు స్వర్గమునుబొంది అటు ఎంతకాల ముందురు?

ఉ:- పుణ్యము క్షయించువఱకును.

ప్ర:- తదుపరి ?

ఉ:- (పుణ్యముక్షయింప) భూలోకమున జన్మించుదురు.

ప్ర:- కోరికలు కోరువారికి, భోగాభిలాషులకు లభించు ఫలమేమి ?

ఉ:- జననమరణములు ('గతాగతమ్')

ప్ర:- కాబట్టి జననమరణములనుండి తప్పించుకొనుటకు ఉపాయమేమి ?

ఉ:- కోరికలు కోరుండుటయే, కామనివర్తనమే, విషయవాంఛారాహిత్యమే.

ప్ర:- స్వర్గలోక మెట్టిది ?

ఉ:- (1) విశాలమైనది (2) భోగానుభవముతో గూడినది (3) పుణ్యక్షయము అవశ్యంభావి.

అ॥ నిర్మలభక్తియుక్త వలితమును వచించుచున్నారు—

22. అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్. 22

పదా:- యేజనాః = ఏ జనులు, అనన్యాః = ఇతరభావములులేనివారై, మామ్ = నన్ను, చిన్తయన్తః = చింతించుచు, పర్యుపాసతే = ఎడతెగక ధ్యానించుచున్నారో, తేషామ్ = అట్టి, నిత్యాభియుక్తానామ్ = ఎల్లప్పుడు వాడుండే నిష్ఠగలవారియొక్క, యోగక్షేమమ్ = యోగక్షేమములను, అహమ్ = నేను, వహామి = వహించుచున్నాను.

తా:- ఎవరు ఇతర భావములు లేనివారై నన్ను గూర్చి చింతించుచు ఎడతెగక ధ్యానించుచున్నారో, ఎల్లప్పుడు వాడుండే నిష్ఠగలిగియుండు అట్టివారియొక్క యోగక్షేమములను నేను వహించుచున్నాను.

వ్యాఖ్య:- ఇది గీతలో ప్రాముఖ్యమైన శ్లోకము. దాదాపు గీతయొక్క మధ్య భాగమున మందుఉన్నది ఇది గీతాసమన్వయాంధ్రములో మధ్యమణిగా వ్యాఖ్యానిస్తానము వలంకరించుచున్నది. భక్తులకు శంకోకముద్వారా భగవాము తమయొక్క అనన్యముఖమ తీర్చువారెవరని భక్తులు శంకించుదురేమోయని తలంచి 'అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే' ఏ భగవాము దీనిని వెలిచ్చిరి. 'యోగ'మనగా కావలసిన వదార్థమును సమకూర్చుట, 'క్షేమ' మనగా దానిని సంరక్షించుట. ఈ ప్రకారముగ భక్తునియొక్క యోగక్షేమములను తాము వహించెదమని, భగవాముడు హామినిచ్చెను. అయితే ఆ భక్తుడెట్టుండవలెనో అదియు చెప్పబడెను. అనన్యచిత్తుడై పరమాత్మనే ఏరం తరము చింతన జేయును అన్నగా నిర్వకాముఖందును పరమాత్మతో గూడియుండవలెను.

'అనన్యా' — అన్యములేనిది అనన్యము. అనగా భగవంతుడు తప్ప అన్యమగు విదియులేనివారని అర్థము. లేక, పరమాత్మయందు తప్ప తక్కిన దేనియందును మనస్సు పోనీయకయుండువారని భావము. ఇంతకుమునుపు వైశ్లోకమందు వ్యర్థ భోగవరాయణులనుగూర్చి చెప్పబడినది. అట్టివారికిని, ఈ 'అనన్యభక్తు'లకును ఎంతయో భేదముకలదు. మొదటివారు దృశ్యమందు మనస్సును పోనిచ్చుట ప్రాపంచిక విషయములందు కోరికలుగలవారై యుందురు. రెండవవారు భగవంతునిదవ్ప అన్యమగు దేనియందును వాంఛలేనివారు. వారిదృష్టియందు దృశ్యవదార్థములన్నియు తుచ్ఛములుగ గానపించును. లేక అత్యల్పంబై నశ్యమగునవియంతయు మిథ్యగాదలంచి వానిపై కోరికలేక దృష్టినంతము అత్యయందే కేంద్రీకరించుదురు. కాబట్టి వారు 'అనన్య చిత్తు'లని చెప్పబడిరి. ప్రపంచములో ఇమలు మూడుతరగతులుగ మందురు – కొందలు భగవంతుని అనలు చింతించకయేయుండి ప్రపంచదృష్టియే కలిగియుందురు. మఱికొందలు దైవమును కొంతసేపు ధ్యానించి తదుపరి ప్రపంచదృష్టి కలిగియుందురు. ఇంక కొందలు ప్రపంచదృష్టియేలేక విరంతరము దైవచింతన, స్మరణ, ధ్యానములో కలిగియుందురు. ఈ మూడవతరగతివారే అనన్యచిత్తులు.

అట్టి విరంతర దైవధ్యానపరులయొక్క యోగక్షేమములను కాపాడుటకు తాము సైకొనెదమని భగవాముడు ప్రతిజ్ఞ చేసిరి. అహా! భక్తులపై ఎట్టి వాత్సల్యము! ఎట్టి కరుణ! ఎట్టి అనుగ్రహబుద్ధి! మహాభక్తుడగు అర్జునునకు శ్రీకృష్ణుడు పారతిత్యమును బోధించుట ఈరోపన్యాసమునే తెలుపుచున్నది. అర్జునుడు రథముయొక్క (గుఱ్ఱపు) పగ్గము లను శ్రీకృష్ణునకొప్పగించెను. ఈ అతని రథమున కేలోటున్నూ ఉండదు. అట్లే ఎవరు తమ 'జీవిత' పగ్గములను భగవానునికి అందించెదరో, వారి జీవితయాత్రకిక లోటున్నూ ఉండదు. ఎవరు తమ సమస్తమును భగవానునకు అర్పణచేసి అనన్య చిత్తులై అతనిని శరణుజొందెదరో, వారి జీవితరథము వాతడు విరామంకముగ వహించుచుండును.

'యోగక్షేమం వహామ్యహమ్' అను దానియర్థ మిదియే. భక్తుడనేది అనుదినమో అది ప్రపంచమన్నుటగాని, అత్యల్పమనుగాని దానిచేయుట, అట్లు చేయుటవలని సంరక్షించుటం రెండునమలను భగవాముడు భక్తునకు చేసియిచ్చును. అయితే ఆ భక్తుడు అనన్య చింతనతో భగవానుని ధ్యానించువాడై యుండవలెను. కొంతదక్కి దృశ్యవిషయములందు, కొంతదక్కి దేవుడియందు సంచియుండుట అనన్యభక్తి కాదేరదు.

భగవాముని ఈ 'అభయ' వాక్యముద్వారా భక్తులకొక అరువు తీరిపోయినది. ఏమయినవ, కొందలు "మేము నిరంతరము భగవంతుని ధ్యానించుచుండినన్ మా సంపారము చూచువారెవరు ? వారికి సంపాదించి యిచ్చువారెవరు ?" అని ప్రశ్నించుచుందురు. అట్టివారిని భగవానుడీ శ్లోకముద్వారా చక్కగ సంతృప్తిపఱచెను.

'అనన్యభక్తుడు' కావలెనేగాని ఇక 'వాని బాగోగులను దేవుడే చూచుకొందును' అని భగవాముడు వెలిచ్చిరి. అట్టివారు ఏ కొందగుపాయుందున్నను, అరణ్యమధ్య మందున్నను, వానిని భగవానుడు అనుసరించియుండి వాని యోగక్షేమములను విచారించుచుందును. కావున శ్రీపముముక్షువులు ఇక ఏ దిగులులేక సమస్తము భగవంతుని కర్పించి వారిదే ఎల్లవేళలందును స్మరించుచు ధ్యానించుచుండవలయును. మహాభక్తులయొక్క చరిత్ర లొక్కపారి పరికించినచో శంశ్లోకమందలి సత్య మెట్టు కార్యాన్వితమైనది తెలియగలదు. వారెవలికిపోయినను ఒకరులు వెన్నోశ్వరుడు వారిని కనిపెట్టుచునే యుండును.

ఇచట 'యోగమా' (విజములు) అని చెప్పబడినవ ఎవరైనమనరియే తాని మత కుండెడము లేక భగవత్కృపకు పాత్రులుకాగలరని స్పష్టమగుచున్నది. అయితే అర్హత కలిగియుండవలెను. అనన్యభక్తియే ఆ అర్హత. అంజనేయుడు మృగాలిలో అనిందిత అనన్యభక్తిచే భగవదనుగ్రహమునకు పాత్రుడు కాగలిగినపు డిక మానవుల విషయమై వేఱుగ చెప్పనలెనా? అనన్యభక్తియను మూల్యము చెల్లించినచో భగవత్కృప యను వస్తువు తద్వారా యోగక్షేమప్రాప్తి లభించును. శంశ్లోకమందు చెల్లించవలసిన మూల్యము, అర్థమగు వస్తువు రెండును తెలుపబడినవి. మూల్యము చెల్లించినచే సామాన్యమగు ప్రపంచవస్తువే లభించకయుండ ఇక పరమార్థవస్తువు విషయమై వేఱుగ చెప్పనలయునా! కాబట్టి భగవదనుగ్రహమును ఈ జీవితమునందే బడసి తరించుటకుగాను, ప్రతివారును అనన్యచింతనము చెప్పగ వర్యసించవలెను.

'పర్యుపాసతే' — 'ఉపాసతే' అని చెప్పక 'పర్యుపాసతే' అని చెప్పటవలన భగవానుని చెప్పగ, ఎడతెగక ధ్యానించవలెనని తెలిపినట్లైనది.

'యోగక్షేమమ్' — అనుదినము యోగమునుదానిలో భక్తులకు వలసిన జీవితావసర మిమ్మలేకాక, ఆత్మజ్ఞానముకూడ చేరియున్నది. విరంతర భగవచ్చింతనచే సర్వేశ్వరుడు వంతున్నవైై ఆత్మజ్ఞానమును కలుగజేసి అది తారిపోకుండ సంరక్షించుచుండును. (దదామి బుద్ధియోగం).

'పర్యాపాసతాం' — అని చెప్పినందువలన ఏ కొద్దిపేపో ధ్యానించువారు కాదనియు, విరంతర ధ్యానశీలురనియు అర్థము.

ప్రశ్న:- భగవంతుని ఏ ప్రకారముగ చింతన చేయవలెను ?

ఉ:- అవ్యభిచారిత్వముతో - ఒక పరమాత్మతప్ప ఇతరమెర్రియు మనస్సునకు రాకయుండవలెను. మఱియు ఇతరమును దేనియందును కోరికలేక యుండవలెను.

ప్రశ్న:- అట్లు అవ్యభిచారులై ధ్యానించువారికి కలుగు ఫలితమేమి ?

ఉ:- భగవత్ప్రాప్తియే. అట్టివారి యోగక్షేమములను భగవానుడు వహించుచుండును.

ప్రశ్న:- కావున భగవత్ప్రాప్తి అభిలాషులై వీరు చేయి చేయవలెను ?

ఉ:- అవ్యభిచారిత్వముతో పరమాత్మను విరంతరము ధ్యానించుచుండవలెను.

అ॥ శ్రద్ధతో ఇతరదేవతలను అర్చించువారు (క్రమవర్జితపక్షి) తన్నే అర్చించు వారగుచున్నారని భగవానుడు తెలుపుచున్నారు.

23. యేఽప్యన్యదేవతాభక్తా యజన్తే శ్రద్ధయాన్వితాః
తేఽపి మామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్. 23

పదా:- కౌన్తేయ = ఓ అర్జునా!, యే అపి = ఎవరైతే, అన్యదేవతాభక్తా = ఇతరదేవతలయందు భక్తిగలవారై, శ్రద్ధాన్వితాః = శ్రద్ధతోగూడినవారలై, యజన్తే = (ఆ దేవతలను) ఆరాధించుచున్నారో, తే అపి = వారుకూడ, మామ్ అపి = నన్నే, అవిధిపూర్వకమ్ = విధిలేని (క్రమముతప్పి), యజన్తి = ఆరాధించుచున్నారు.

తా:- ఓ అర్జునా! ఎవరు ఇతర దేవతలయెడల భక్తిగలవారై శ్రద్ధతోగూడి వారి వారాధించుచున్నారో, వారున్ను నన్నే అవిధిపూర్వకముగ (క్రమముతప్పి) ఆరాధించుచున్న వారగుదురు.

వ్యాఖ్య:- కొందఱు నిరాకార నిర్గుణపరమాత్మగాక, వామదేవాపహితులగు ఇతర దేవతలను ఆరాధించుచుందురు. వారుగూడ శ్రద్ధతో ఆ యారాధనమును చేసినచో, ఒకదృష్టితో వారు ఆ యా దేవతలకు అధిష్ఠానమూర్తులై వర్తించు పరమాత్మను కొలిచి వారేయగుదురు. అయితే ఇది సక్రమ భగవదర్చనముకాదు. విధిపూర్వక పరమాత్మ పేవనము కాదు. క్రమవర్జితి తప్పిన భగవదారాధనమేయగును. ఏయేమిని వారు సర్వవ్యాపక పరమాత్మను పొక్షాత్తుగ పేవించుటలేదు. కాబట్టి పుణ్యాంశముండును తారతమ్యముండును. ఇతరదేవతలను అర్చించినచో ఒకింత పుణ్యము లభించును. సర్వ వ్యాపక, సర్వాధిష్ఠాన పరమాత్మను పేవించినచో పొక్షాన్మోక్షమే చేకూరును. అయితే ఏ దేవతను ఆరాధించినను, కేవలము పరమాత్మను ఆరాధించినను శ్రద్ధమాత్రము తప్పక యుండవలెను. మఱియు ఇతరదేవతలు వారాధించి అల్పఫలములను పొందుట కంటె పొక్షాత్ పరమాత్మనే పేవించి మోక్షరూప మహోన్నత ఫలమును బడయుట శ్రేయస్కరము.

ప్రశ్న:- భగవదారాధన యిట్లు అరుపవలెను ?

ఉ:- శ్రద్ధతోగూడి.

అ॥ ఇతర దేవతారాధకులు మోక్షపదము (పైవపొక్షాత్కారము) పొందుటకు దూరమున్నారో తెలియుచేయుచున్నారు—

24. అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ
న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే. 24

పదా:- హి = ఏలయనగా, సర్వయజ్ఞానామ్ = సమస్తయజ్ఞములకు, భోక్తా చ = భోక్తయు, ప్రభుః ఏవ చ = ప్రభువు (యజమానుడు)ను, అహమ్ ఏవ = నేనే (అయియున్నాను), మామ్ = (అట్టి) నన్ను, తే = వారు, తత్త్వేన = యథార్థముగ, న అభిజానన్తి = తెలిసికొనలేరు, అతః = అందువలన, చ్యవన్తి = తారిపోవుచున్నారు (పునర్జన్మను పొందుచున్నారు).

తా:- ఏలయనగా, సమస్తయజ్ఞములకు భోక్తను, ప్రభువు (యజమానుడు)ను నేనే అయియున్నాను. అట్టి నన్ను వారు యథార్థముగ తెలిసికొనులేదు. అందువలన తారిపోవుచున్నారు. (పునర్జన్మను పొందుచున్నారు).

వ్యాఖ్య:- సమస్తయజ్ఞములకు పరమాత్మయే భోక్త; ప్రభువు. ఇట్టి యథార్థ జ్ఞానము లేనందువలన ఇతరు వంకుచితదృష్టిగలవారై, ఆ యా దేవతల సంబంధించిన క్రియలను ఆచరణమున్నంతవఱకు ఫలితమును పొందుచున్నను అనంతరము పునర్జన్మమున పడిపోవుచున్నారు. పరమాత్మను ధ్యానించి పరమాత్మను పొందువారు అన్ని తక్కిన వారందఱు పునరావృత్తి గలిగియే యుందురు. పరమాత్మను గూర్చిన యథార్థజ్ఞానము లేనివారందఱును తాత్కాలికముగ అనంతరఫలములకు సంతసించునే

యుందురు. ఇదియే మృత్యు సంసారమను గోతియందు దిగజారుట. కావున పరమాత్మమగుగాని దాగుగ తెలిసికొనవలెను. 'తత్త్వేన' అని చెప్పబడినచో సామాన్యజ్ఞానము వాదవిదయు యథార్థముగ, ప్రత్యక్షముగ తెలిసికొనవలెనవిదియు భావము. అనగా భగవానుడు సర్వాంతర్యామియై సమస్తచరాచరములకు అధిష్ఠానమై, జీవులనిజరూపమై వెలయుచుండుటను అమలపవిత్రాత్మముగ తెలిసికొనవలెను. అట్టివారికి జారరు. వారికి మృత్యు సంభవించదు. వారు పరమాత్మయొక్క యథార్థజ్ఞానము కలవారై అతిశీఘ్రమే కుశై, వ్యవ్యక్తరూపాత్మయందే నిత్యగతిగ మిథ్యయగు దృశ్యమును గూర్చిన భావన శేషించి యుందురు.

ప్ర:- సమస్తయజ్ఞములకు భోక్తయెవరు ? ప్రభువెవరు ?

ఉ:- పరమాత్మయే.

ప్ర:- ఇట్టి శేష సంసారమును గతించుకొనిన వారిపోవుచున్నారు ?

ఉ:- భగవంతునిగూర్చిన యథార్థజ్ఞానము లేనందునే.

ప్ర:- కాబట్టి 'సంసారమృత్యు' మండి తప్పించుకొనుట కపాయమేమి ?

ఉ:- పరమాత్మనగూర్చిన యథార్థజ్ఞానము గతించియుండుటయే. (అనగా పరమాత్మయే సమస్త దేవతలకు, సమస్త చరాచర ప్రపంచమునకు అధిష్ఠానరూపుడనియు, త్రికాలాబాధ్యుడనియు, నిత్యస్వరూపుడనియు ఎఱుంగుట).

అ॥ ఏ యే దేవతల వారాధించువా రాయాదేవతలనే పొందుదురనియు, తన్నా రాధించువారు తన్నే పొందుదురనియు భగవానుడు చెప్పుచున్నారు—

25. యాన్తి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాన్తి పితృవ్రతాః
భూతాని యాన్తి భూతేజ్యా యాన్తి మద్యాజినోఽపి మామ్. 25

ప్రతి:- దేవవ్రతాః = దేవతలనారాధించువారు, దేవాన్ = దేవతలను, యాన్తి = పొందుచున్నారు, పితృవ్రతాః = భూతములను పూజించువారు, భూతాని = భూతములను, యాన్తి = పొందుచున్నారు, మద్యాజినోఽపి = నన్నుపూజించువారో (ధ్యానించువారో), మామ్ = నన్నే, యాన్తి = పొందుచున్నారు.

తా:- దేవతల వారాధించువారు దేవతలను, పితృదేవతల వారాధించువారు పితృ దేవతలను, భూతముల వారాధించువారు భూతములను, నన్నారాధించువారు నన్ను పొందుచున్నారు.

వ్యాఖ్య:- మమ్ము ఎట్టిభావముతో గూడియుందుమో అట్టి రూపమునే పొందు చుండుము కాబట్టి ఇమ్ము లేమి దేవతలను అర్చించుచుందురో వారివారినే పొందుచుందురు.

అశాశ్వత దేవతలను భూతించువారు వారినే పొందుదురు. శాశ్వత పరమాత్మను ధ్యానించువారు అట్టి శాశ్వతస్వరూపమునే చేరుదురు. కావున వారువారు ధ్యానిం చుభూతించు లక్ష్యస్వరూపము శాశ్వతమా, అశాశ్వతమా యని విజ్ఞులు ముందుగా యోచువలెయువలెను. పరమాత్మతప్ప తక్కిన వ్యక్తులుగాని, లోకములుగాని ఏదియో యొక కాలమున నశించిపోవువారే. దేవతలుగాని, భూతములుగాని, సర్వములను తపాది ధరించినవారే కనుక, ఆ యుపాధి యేనాటికైనను వెలయొందిపోవునపుడే శాశ్వతము స్థితివి వారు పొందజాలకయే యుందురు. పరమాత్మ అట్లుకారు. అతడు అవినాశి, అవ్యయుడు, సనాతనుడు; దేశకాలములకు వశముకానివాడు. అట్టివానిని అర్చించువారు, ధ్యానించువారు నాశరహితమగు పరమాత్మపదమునే పొందుదురు. కాబట్టి ఇదియే సర్వశ్రేష్ఠమగు లక్ష్యము, గమ్యము. విజ్ఞులగువారు అశాశ్వత వస్తువును వాంఛింపరు. శాశ్వతమునే కోరుదురు. కావున పునరావృత్తిరహిత శాశ్వతపదవి వొసంగు పరమాత్మనే మనశ్చాశ్రయించవలెను. అతనినే ధ్యానించవలెను. ఏ వ్రతములను, పదుములను, నిష్ఠలను ఇతర దేవతల వారాధించుటయందు దుర్వినియోగించువారో, వారివి వర మాత్మ నుపాసించుటయందు వినియోగించవలెను. 'దేవతావ్రతులు' 'ఆత్మవ్రతులు'గ మారవలెను.

ప్ర:- దేవతలనుగాని, పితృదేవతలనుగాని, భూతములనుగాని ఆరాధించువా రెవరి పొందుదురు?

ఉ:- వారివా రుపాసించు ఆ యా దేవతలనే పొందుదురు.

ప్ర:- పరమాత్మను ఆరాధించువారో ?

ఉ:- పరమాత్మనే పొందుదురు.

అ॥ భక్తితో నిష్కల్మషమైపు వొసంగినట్టిది తాము సంతుష్టినొందెదనని భగవానుడు పలుకుచున్నారు—

26. పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః. 26

ప్రతి:- యః = ఎవడు, మే = నాకు, భక్త్యా = భక్తితో, ప్రయచ్ఛతి = అర్పించు(ప్రకటించు) చున్నాడో, పుష్పం = పుష్పమునైనా, ఫలం = పండుమునైనా, తోయం = జలమునైనా, ప్రయచ్ఛతి = ఇచ్చుచున్నాడో, ప్రయతాత్మనః = (అట్టి) పరిశుద్ధాంతఃకరణుడియొక్క (శేష, పరమార్థయుక్తబుద్ధి యొక్క), భక్త్యుపహృతమ్ = భక్తిపూర్వకముగ సమర్పింపబడిన, తత్ = ఆ వ్రతపుష్పాదులను, అహమ్ = నేను, అశ్నామి = (ప్రీతితో) అంగీకరించుచున్నాను (అనుభవించుచున్నాను).

తా:- ఎవడు నాకు భక్తితో ఆకునైనా, పువ్వునైనా, పండునైనా, జలమునైనా సమర్పించుచున్నాడో అట్టి పరిశుద్ధాంతఃకరణుడియొక్క (శేష, పరమార్థయుక్త

శీయిమియొక్క) భక్తిపూర్వకముగ సమర్పించిన ఆ పత్రపుష్పాదులను నేను (ప్రీతో) ఆరగించుచున్నాను (అనుభవించుచున్నాను).

వ్యాఖ్య: సమర్పించిన పత్రపుష్పాదులు పిదలకు, ధనవంతులకు, పండితులకు, పామరులకు, వర్ణాశ్రమ అందుబాటులోనున్న వస్తువులు. భగవత్ప్రీతిని బడయుటకు సామాన్యమైన వస్తువునైనను ప్రీతితో, భక్తితో సమర్పించిన చాలునని శంకోచముద్వారా వెల్లడియగుచున్నది. శక్తిశేనివారు మేము పెద్ద పెద్ద నైవేద్యములను దేవునకు సమర్పింపలేకపోతిమేయని దిగులుపొందరాదు. ఏలయనిన భగవానుడు భక్తిని, హృదయశుద్ధిని ప్రధానముగ పెంచునేకాని వస్తువుమగాడు. వాస్తవముగచూచిన దేవునకు ఒకానొక వస్తువు యొక్క అవశ్యకత యేమియుమున్నదు. బ్రహ్మాండములన్నియు వారి కుక్షియందే యుండ ఇక వారి కేమి కొఱత ? అయినను విర్మలమనస్కులగు భక్తులొసంగునదానిని వారు స్వీకరించుదురు. ఏ వస్తువునైనను పరిగ్రహించుటకు భగవానుడు రెండుషరతులను విధుమించిరి. అవియేవి యనిన—

(1) ఇచ్చువారు పరిశుద్ధుడై యుండవలెను.

(2) ఇచ్చుదానిని పరమభక్తితో నీయవలెను.

మలినచిత్తము గలవాడు విధియొసంగినను, తుదకు రాజ్యాదులను, మేరువర్వతమంత బంగారమిచ్చినను భగవంతుడు స్వీకరింపడు. శుద్ధచిత్తముగలవాడు, విర్మలాంతఃకరణుడు కేవల మొక ఆకు ఇచ్చినను, పువ్వు ఇచ్చినను, నందు ఇచ్చినను, గరిపెడు నీరిచ్చినను మహాసంతుష్టితో గ్రహించును. అట్టి భక్తిశేకుండ రత్నరాసులిచ్చినను స్వీకరింపడు. భక్తితో చిల్లిగవ్వ ఇచ్చినను ఆనందముతో తీసికొనును. ప్రేమగాని, భక్తిగానిలేని దుర్యోధని మనియింట అతిథ్యమును విరాకరించి, దయు, ప్రేమ, ఉట్టిపడుచుండు విదురునియింట శ్రీకృష్ణమూర్తి అతిథ్యమును స్వీకరించుట విర్మలమగు మనస్సుయొక్క విలువ తెలియుటకే కదా! మనయందు మనిషియు అనుకూలమగు పరమప్రీతితో వారు సైకొనివసంగతియు అందులకేని తెలిసినదే కదా !

దీనినిబట్టి భగవంతుని యనుగ్రహము మనమాడియ్యు వస్తువులయొక్క గొప్పతనము సైగాని, చిలువసైగాని ఆధారపడియుండదనియు, ఆతనియొక్క మనస్సత్వముసైనే ఆధారపడియుండునని యిదియు స్పష్టమగుచున్నది. ఆతని విర్మలభక్తి, విర్మలహృదయమునే వీనిసైనవే పర్యేక్షరునిక్రింద ఆధారపడియుండును. కనుకనే ఎంతటి కోటీశ్వరులైనను, రాజాధిరాజులైనను, మహాసంపదీయులైనను, భగవంతుని అనుగ్రహమును కొందరు శేకుండుదురు, వారి దయకు పాత్రులు కాకుండుదురు చిల్లిగవ్వయైనశే, కానీ దారుణైయుండువారు పరమాత్మయొక్క అపారకృపకు పాత్రులగుదురు చరిత్రయందు

కానబడుచున్నది. భక్తి, చిత్తశుద్ధి — అను వీరెండే భగవత్ప్రాప్తిలో ప్రధానములుకాని, తక్కినవికావు. 'అన్నమే' అని చెప్పుటలోని అచ్చి భక్తితో నీయబడిన దానిని పరమాత్మ గ్రహించుటయేకాదు, అనుభవించునని, తుతించునని, స్పష్టమగుచున్నది. అంత! భక్తులపై భగవానుని కెంతటి కరుణయో చూడుము!

'ప్రయతాత్మనః' — అను పదమునకు విర్మలాంతఃకరణుడని, ప్రయత్నశీలుడనియు అర్థములు కలవు.

'యత్' అని ప్రయోగించుటలోని ఎవరైనను సరియే - జాతిమతములనిచ్చిన్నగాని, ధనిక దరిద్ర భేదమునుగాని, స్త్రీపురుష భేదమునుగాని శేక - భక్తితోగూడి విర్మలచిత్తులై యుండినచో' అతడొసంగినది పరేశ్వరుడు స్వీకరించునని తేలుచున్నది.

భక్తి యనునది, హృదయశుద్ధి యనునది మోక్షప్రధానమునకు చాలిచాలని వంటిది. చాలిచాలని వేతగాండారు ఎంతటిదివారైనను, అల్పులమ్మలైనను రైలుపెట్టెలో ఎక్కుచుండగ, విర్మయముగ ప్రధానముమీది గమ్యస్థానమును చేరగలరు. అట్లుకాక, చాలిచాలనివారు ఎంత ధనవంతులైనను, అధికారవంతులైనను, పండితులైనను, సౌందర్యవంతులైనను వారిని రైలుపెట్టెలోనుండి దింపివేయుదురు. వారు గమ్యస్థానమును చేరజాలరు. అచ్చి మోక్షప్రధానమున్న. కాబట్టి భగవత్ప్రాప్తికి భక్తి, చిత్త వైర్మల్యము అతి ప్రధానములైయున్నవి. శబరియును భగవాను దీక్షాముద్వారా మున్నైనను చేయుచున్నారు. ముక్తికి అర్హత, యోగ్యత (Merit) ప్రధానమేకాని తప్పని విషయములుకావని ఇట యిదాపుచేయబడినది. ఇట్టి లోకులందు ప్రపంచములో ప్రతి మానవుడును వైవమార్థమున ప్రయత్నించుటకు అవకాశమేర్పడుచున్నది. దేవునికిష్టంబని ముద్రవేయబడినవా రెక్కడను ఉండరు. అవ్యభక్తిగలవారే, విర్మలచిత్తములవారే దేవుని విష్టులు. అట్టివారినే యుతరు కరుణించును. వారికి అత్యున్నతమును ప్రసాదించును.

'యుమేవైషవృణుతే తేన లభ్య
స్తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్'

అను ఉపనిషద్వాక్య మీవిశయమునే తెలుపుచున్నది.

యమునుతనుకు } పత్రమును — విదురుడు, వ్రౌపది
పుష్పమును — గజేంద్రుడు
ఫలమును — శబరి
తోయమును — రంతిదేవుడు
} భక్తితో ఒసంగి కృతార్థులైరి.

ప్ర:- భగవంతుడు దేనిని ప్రకటించును ?

ఉ:- శ్రద్ధతోను, పరిపూర్ణవిశ్వాసముతోనుగూడిన ఏ వ్యక్తినైనను (పత్రమునైన, పుష్పమునైన, ఫలమునైన, జలమునైన) హృదయమున ప్రేమతో ప్రకటించును.

ప్ర:- శ్రద్ధ భగవత్ప్రాప్తి పొందించుటకైన ఏది అవశ్యకము ?

ఉ:- (1) శ్రద్ధ, (2) శ్రద్ధాభక్తి - అను రెండును అవశ్యకములు.

శ్లో॥ ఏ కార్యమును చేసినను భగవదర్పణముగ చేయవలయునని ఉద్బోధించు చున్నారు—

27. యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్
యత్తపస్యసి కౌన్తేయ తత్కురుష్వ మదర్పణమ్. 27

పదా:- కౌన్తేయ = ఓ అర్జునా !, యత్ = దేనిని, కరోషి = చేయుచున్నావో, యత్ = దేనిని, అశ్నాసి = తినుచున్నావో, యత్ = దేనిని, దదాసి = దానము చేయుచున్నావో, యత్ = ఏ యజ్ఞమును జేయుచున్నావో, యత్ = దానిని, మదర్పణమ్ = నాకర్పణము, కురుష్వ = చేయుము.

తా:- ఓ అర్జునా! నీవేదిచేసినను, తినినను, హోమమొనర్చినను, దానముచేసినను, యజ్ఞముచేసినను, దానిని నా కర్పింపుము.

వ్యాఖ్య:- మనుజుడు తాను చేయు సమస్తకార్యములను ఈశ్వరార్పణబుద్ధితో నాచరించవలెను. ఫలితములను గోరక కార్యములను భగవదర్పితము చేయవలెను. అట్లు చేయుచుండ గలుగు ఫలితము రాళ్ళు క్షేమమున వసరించివేయును. అట్టివాడు ఆ యా కర్మబంధనములనుండి విడువబడి పరమాత్మనే పొందుచున్నాడు. అతని హృదయము మాలిన్యరహితముగా పరిప్రాప్తమును పొందుకొనుచున్నాడు. కాబట్టి ఈ ప్రపంచమున సమస్తకర్మలను భగవదర్పితమునేయుట మోక్షప్రాప్తికి, అత్యుత్కృష్టమార్గము మరియొకటి లేదు. 'చేసినను' అని చెప్పుటచే 'సాధ్యమైనను' చేయవలసిన కార్యములు మరియున్నవి. 'తినినను' అనుటచే ఏ ఆహారమునైనను ఎవరికైనను ఎప్పుడైనను అర్పించుకొనవచ్చును. ఎందుచేత, సాధ్యమైనదానిని భగవంతునికిచ్చుట ఎవరికిని అసాధ్యము కాదు గదా! ఇట్లే 'చేయుచున్నాడు' అనుటచే ఏ విధమైన కార్యమునైనను అన్వయించుకొనవచ్చును.

కర్మచేయక నిశ్చింతగా నుండరాదు. ఉదయము లేచినది మొదలు రాత్రి పండుకొను వరకు ఎన్నో కార్యములను తీరుగా చేయుచుందుము. ఎటువంటి వానిని త్యజించవలెనో చెప్పుచున్నది కావున 'శుభకార్యములను' 'ప్రధానకార్యములను' అని వానినే చేయుదాము ? అట్లు చేయుచుండ భగవదనుగ్రహము పరిపూర్ణముగా పొందగలము, కర్మబంధము తొలగిపోవును

అని చెప్పుచున్నారు. కావున మోక్షమునకైన సన్యాసమును మించిపోయినట్టిది. ముఖ్యముగా మనిషాలు చేసికొను గృహస్థుల కిట్టిది చాలా చులకనగా కనిపించును.

'యత్కరోషి యదశ్నాసి యజ్జుహోషి దదాసి యత్' - 'ఓ అర్జునా! నీవు (వడుచుము, భుజించుము, హోమముచేయుము, దానముచేయుము) ఏదిచేసినను అదియంతయు ఏ రూపాదినీ' అని ఓక్క వస్తువు భగవంతునిగూర్చి పలికిన పలుకు ఓ పండ్రమువ వ్యాఖ్యయైయున్నది.

ప్ర:- ఈ శ్లోకార్థము కర్మం నాచరించుట ?

ఉ:- తానెరిగేనను, తినినను, హోమముచేసిను, దానమొర్చినను, తపస్సుచేసిన అంతయు భగవదర్పణముగ చేయవలెను. ఈశ్వరార్పణబుద్ధితో కర్మం నాచరించుటకైన రాదు.

ప్ర:- అట్లు చేయుటవల్ల కలుగు ఫలితమేమి ?

ఉ:- కర్మబంధవిముక్తి, భగవత్ప్రాప్తి.

శ్లో॥ అట్లు సమస్తకర్మలను భగవదర్పణము చేయుటవల్ల కలుగు ఫలితమేమియో వివరించుచున్నారు—

28. శుభాశుభఫలైరేవం మోక్ష్యసే కర్మబన్ధనైః.
సన్న్యాసయోగయుక్తాత్మా విముక్తో మాముపైష్యసి. 28

పదా:- ఏవమ్ = ఈప్రకారము, సన్న్యాసయోగయుక్తాత్మా = 'కర్మసమర్పణ' యోగముతో కూడినవాడవై, శుభాశుభఫలైః = ఫలసహితములు (లేక పుణ్యపాపములు) వలయులుగాగ, కర్మబన్ధనైః = కర్మబంధములనుండి, మోక్ష్యసే = విడువబడుదువు, విముక్తః = (అట్లు) విడువబడినవాడవై, మామ్ = నన్ను, ఉపైష్యసి = పొందగలవు.

తా:- ఈ ప్రకారముగ 'కర్మసమర్పణ'యోగముతో కూడినవాడవై పుణ్యపాపములు వలయులుగాగల కర్మబంధములనుండి నీవు విడువబడుదువు. అట్లు విడువబడినవాడవై నన్ను పొందగలవు.

వ్యాఖ్య:- క్రిందటి శ్లోకమున తెల్పబడిన సర్వకర్మసంన్యాసమువలెను, భగవదర్పిత కర్మము ఫలమిచ్చు వెల్వటియున్నది. 'సన్న్యాస' మనగా కర్మసంన్యాస మని అర్థము. 'కర్మఫలత్యాగమును వానిని నాకర్పణచేయుము' అని భగవానుడు వెల్వడించుటవల్ల సన్న్యాస మనుట కేవల సంన్యాసమే అర్థమగునుగాని కర్మత్యాగముకాదు. ఈ ప్రకారము సమస్తకర్మఫలములను భగవదర్పణముచేయుటవల్ల తీవ్రమగు శుభాశుభఫలసహిత కర్మబంధముల నుండి విముక్తినై పరమాత్మను పొందగలదని మిక్కిలి వివరించిరి. 'ముక్తినై'

అని చెప్పక 'విముక్తుడై' అని చెప్పుటవల్ల అట్టివాడు కర్మబంధములనుండి పూర్తిగ విడివడునని అర్థమగుచున్నది.

సామాన్యముగ అనులు 'మోక్షము' 'మోక్షము' అని పలుకుచుందురు. ఆ మోక్ష మనగా అర్థమేమి? బంధవిమోచనమే మోక్షము. ఏమిబంధము? కర్మబంధము. ఏమికర్మలు? శుభాశుభ సమిశ్ర సామాన్య కర్మలు. అట్టి కర్మరూప బంధమునుండి విడుదలయే మోక్షము. అయ్యది 'సన్న్యాస'యోగముచే అనగా కర్మసంన్యాస రూప కర్మయోగముచేత కర్మలన్నియు భగవదర్పణబుద్ధితో ఆచరించుటవల్ల కలుగుచున్నది. దీనినే విష్ణ్వాపకర్మయోగమనియు పిలుతురు. అయితే శుభాశుభసమిశ్ర కర్మలు బంధమునందుగా పర్గించబడుట గమనింపవలసినది. అశుభకర్మ, అశుభసంస్కారము బంధమని అందఱకును తెలిసినవిషయమే. అయితే అట్టి పరమార్థదృష్టియందు దృశ్యముగాని, తదంతర్గతమగు ఏ కర్మగాని, ఏ సంస్కారముగాని మిథ్యయే యగుటచే శుభకర్మయు, శుభసంస్కారము—ఇ ద్దానుండి అంతర్గతమగుచుండుట్టి అవియు బంధమని ఇవ్వట తెలుపబడినది. కావున దానిమూలాన దాని పత్యవస్థమగు పరమాత్మను తేరుకొనుయుని తాత్పర్యము. (అయితే శుభకర్మరూపబంధము ముముక్షువునకు ప్రమాదకరమైనదికాదు. మొదట దాని వాసనయించి, క్రమముగ దానిని దాటి నిర్వికల్పాత్మస్థితికి రావచ్చును). ఇంచుమారుగ కర్మము తత్ఫలముతో కూడ భగవదర్పణబుద్ధితో చేయుటవల్ల ఆ కర్మసంబంధమైన బంధమునుండి తేరుదురు విముక్తులై పరమాత్మను తేరుచున్నారు. ఫలాపేక్షరహితముగ కర్మ వాచరించుటవలనను, లేక, కర్మము భగవదర్పణముగావించుటవలనను ఆ కర్మబంధ దోషము నివృత్తమగుచున్నది. అందువే తేరుదురు కర్మబంధవిముక్తులై భగవత్పాదుర్యమును బడయుచున్నారు.

ప్ర:- కర్మబంధ మెట్టిది ?

ఉ:- శుభాశుభ మిశ్రమాత్మకము.

ప్ర:- అట్టి కర్మబంధమునుండి తేరుటెట్లు విముక్తులు కాగలరు ?

ఉ:- కావావరించు మమ్మత్కర్మలను తత్ఫలాదులను వేరుచేయవలెను. దానినే కర్మబంధ విముక్తి పరమాత్మప్రాప్తి— అను రెండుపక్షములకు రాశికి చేయుచున్నది.

ఆ॥ నిర్వశేషులందును తనకు సమభావమే కలదియు, వారివారి భక్తినిబట్టి వారు తరించిపోవుదురనియు భగవానుడు పలుకుచున్నారు—

29. సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః
యే భజన్తి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్. 29

పద:- అహమ్ = నేను, సర్వభూతేషు = సమస్తప్రాణులందును, సమః = సమముగా వుండువాడను, మే = నాకు, ద్వేష్యః = ద్వేషింపబడువాడు, న అస్తి = లేడు, ప్రియః = ప్రియుడును, యే = ఎవరైతే, తు = మఱి, మాం = నన్ను, భక్త్యా = భక్తితో, భజన్తి = సేవించుచున్నారో, తే = వారు, మయి = నాయందు, (వర్తన్తే = ఉన్నారు) తేషు = వారియందును, అహమ్ = నేను, (వర్తే = ఉన్నాను).

భా:- నేను సమస్తప్రాణులందును సమముగా నుందువాడను. వాళ్ళలో ద్వేషింప దగినవాడుగాని, మఱియొకడు ఇష్టుడుగాని ఎవడును లేడు. ఎవరు నన్ను భక్తితో సేవించుదురో వారు వాయందును, నేను వారియందును ఉందుము.

వ్యాఖ్య:- నమస్త చరాచర ప్రాణికోట్లయందును భగవంతుడు సమానముగా నున్నారు. వారిదృష్టియందు అందఱున్ను సమమే. వారికి ఒకడు ప్రియుడు, మఱియొకడు అప్రియుడు ఉండనేరడు. అందఱును వారి బిడ్డలే. అందఱియందును వారికి సమాన వాత్సల్యమే కలదు. అయితే లోకములో కొందఱు సుఖవంతులుగను, మఱికొందఱు దుఃఖవంతులుగను ఉందురుగదా కారణమేమి? భగవంతునకు పక్షపాతము కలదా? అని ప్రశ్నించవచ్చును. భగవానుడ కెవరిపైనను పక్షపాతములేదు. కాని తీవ్రులు వారువారు చేసికొనిన కర్మనమనుసరించి ఆ యా సుఖదుఃఖాది ఫలములనొందును వ్వారు. దేవుడందఱియందును సమముగానున్నను, దేవుడిచ్చు దండనయును సమముగ నేరదు. కొందఱు పుణ్యమును, మఱికొందరు పాపమును ఆచరించుట వలన తత్తత్ఫలితములగు సుఖదుఃఖముల నొందుచున్నారు. ఒకరికి మేలొనరించువారు, భగవంతుని భక్తితో వారాధించువారు, చిత్తశుద్ధితో ప్రయత్నము సలుపువారు మఱి మును లొందుదురు. వరుసగు శిక్షలనుభవించువారు, దేవుని దూషించువారు, మలినచిత్తులు దుఃఖమును లొందుదురు. ఇది ప్రకృతియందుగల అముద్రణమనీయముగు విధానము. దీనివల్ల తీవ్రుల సుఖదుఃఖములందు భగవంతునకు వైషమ్యతయులేదని వ్యక్తమగును వ్వది. సూర్యప్రకాశము అందఱు సమముగానున్నను మబ్బైన ప్రకాశించక, అడ్డమందు లేవ్వగ ప్రకాశించును గదా. అట్లే భగవత్కృప సర్వత్ర వెలయుచున్నను ఎవరు భక్తితో భగవానుని సేవించుదురో వారే దానిని స్వీకరింపగల్గుదురు. సముద్రమునైనగాని అంతట నీరమున్నను ఎవరు తెరచాప ఎత్తుదురో వారి పడవయే కదులుచుగదా! కావున భగవత్కృప యును గాలి సర్వత్రవీచుచున్నను వారివారిప్రాపదయము అను తెరచాపలను బట్టి భగవదనుగ్రహముగలుగుచునో మోక్షమను గమ్యస్థానమును శీఘ్రము గా చేరగలరు. అన్నిసుఖములకంటె గొప్పసుఖము భగవత్ప్రాప్తియే అయియున్నది. అదియో ఎవరు నిరంతరము అనన్యభక్తితో పరమాత్మను సేవింతురో, అరాధింతురో వారు పొందగలరు. అనియు మీద్లోకమున వ్యక్తముగ నిరూపింపబడినది. 'ఎవరు భక్తితో నన్నారాధింతురో వారు వాయందును, నేను వారియందును ఉందుము' అని భగవాను డనుటలెవిన్నిరి. ఆహా! భక్తియొక్క మహిమ యెట్టిదై యున్నది? దాని పలిత మెంత అపారమైయున్నది. పాక్షాత్ భగవత్ప్రాప్తియును మనోన్మనీతత్వము భక్తిసూర్యకి భగవత్ప్రేమమును శీఘ్రమనంత లభించుచున్నది. కాబట్టి ప్రతిమానవుడును

ఎట్టి పరుషోక్తి పలికినను పరమాత్మను వేనోళ్ల కీర్తించుటకు, 'భక్తి' అనునదియున్న 'భక్త్య' అను పదము చేయు పని, పామాన్యమగు ఆదారము, వేషము చూ నదియు భక్తిశోభాదిని వేష మాహాత్మ్యమునియు స్పష్టమగుచున్నది. మఱియు 'మీరు శ కేసుచూస్తానే'అని చెప్పుటలన అల్పబుద్ధులు భగవంతుడిదియందును, భగవంతుడు అల్ప భక్తులందును కావుమనుటయని తెలియు చున్నది. దేవుడుతిట్ట కావుమం అల్ప భక్తులందును కావుమనుటయని తెలియు చున్నది. దేవుడుతిట్ట కావుమం దుంటల్లి దాని శిరోపాది ఒక దేవమందిరముగ మారిపోవును దాని దేవుడూ మారిపోవుదురు. అప్పుడు తీవుడు శపించును. దేవాము దేవాలయమగును. ఎవరు దేవుడుయందు నమించుదురో వారియందు దేవుడు వసించును. కావున 'నాకు దుఃఖము కలుగుచున్నదే' అని వింతించి ప్రయోజనములేదు.

దాని నివారణోపాయము మొఱపెట్టుటయందు. దేవుని తన హృదయమున కాన్ చించుటయేయగును. ఎవరు పరమాత్మయందుదో అపుడు సుఖము, ఐశ్వర్యము, ఐశ్వర్యము తప్ప భయపడును*. కాబట్టి సుఖమునపేక్షించువారు అవ్యగ్రచిత్తి తప్ప ఆత్రపించుటయుండదగదు.

ప్ర:- సర్వత్రా దుఃఖ భావంబున్నప్పటి దొఱ్ఱుండుము ?

ఉ:- పెనుగు మందును.

ప్ర:- అంతే తీపుల్ కాంచుటి సుఖము, సుఖాంచుటి దుఃఖ మేల కలుగుచున్నది ?

ఉ:- వానివాని చేయు కర్మంబుల్ల అట్ల కల్గుచున్నది. ఎవరు భగవంతునియందుందు (దేవుని పేరుంచెదరో) వారియందు భగవంతుడుండును. కావున అట్టివారికి సుఖమే కల్గుచున్నది కాదు.

ప్ర:- భగవంతుని ఏ ప్రకారము చేరుచున్నదో?

ఉ:- భక్తి.

ప్ర:- భగవంతు చెరియందు ఏకైకముగ నివసించుము ?

ఉ:- అవ్యభక్తి అతని చేరుచున్నదని నమించుము. (పాపాత్మయగు అంధ మందును 'సర్వపాపాత్మ'భావముచ పరమాత్మ వ్యాపించియున్నను తప్ప చేరుచున్నదని ఏకైకముగ నమ్మకమై రాక మోక్షమొందును కలుగకయుండి రాదు).

అట్టి పాపియైనను మమ్మునుమాత్రమే తప్ప భక్తితో చేరుచున్నచో అతడు పుణ్యా త్ముడేయగుచని భగవానుడు పలికియున్నారు—

---

* భయ మాశ్రేయం కృష్ణే భయ మాద్యోపాస్యం
భయ మీశ్వరాయా భాక్తిస్తా పిలిచ్చతీమ. (16 76)

30. అవి చేయుదురాచారో రంతే మానవవ్యర్థాక్
పాదుదేవ నీ మన్నవన్నమ్యగ్రహితో నీ మ. 30

ప:- మిక్కిరి దురాచారులనాడైనను (అవ్యభక్తిగలవాడై) ఇతరుల చేయ దుందును భక్తిమంతుడ, (అక్రియంతిక) నన్ను భజించునేని, అతడు సత్పురుషుడనియే (శ్రేష్ఠుడనియే) తలంపబడదగువాడు. ఏలయన అతడు స్థిరమైన (ఉత్తమ) మనో వ్యవసాయముగలవాడు.

వ్యాఖ్య:- మిక్కిరి దురాచారములుగలవాడైనను, మమ్మునుమాత్రమొకటి వైమార్గమున పర్వించును పరమాత్మయే పరమగతియని నమ్మి, ఇతరులను దేవిని చింతించక ఆ పరమాత్మనే ఏదా భజించునో వీతడు ఉత్తముడనియే చెప్పనగును. అతడు పూర్వము దురాచారి అయియున్నను ఇప్పుడు పాపుచేయును. 'దురాచారి' అని చెప్పక 'సుదురాచారి' అని చెప్పుటలన మహాపాపి అయియున్నప్పటికిని మమ్ము మాత్రమొకటి భజించుచు చొప్పగ వాక్రియించినచో అతడు మహాపుణ్యాత్ముడే యగునని భావము. ఎందుకనగా, అతడు నిశ్చయమును గమనించెను. నిరపైమమార్గమును తొలిచెను. ఉత్తమనిశ్చయమువలన వచ్చెను. "[పపంచములో పరమాత్మ ఒకడే సత్యము. తక్కి నదియంతయు అనిత్యము, మిథ్య, నశ్వరము. కావున అనిత్యమై, క్షణికమైనట్టి అశ్వర్యవస్తువులను అవగా దృశ్యపదార్థమును వదలి నిత్యమై శాశ్వతమైన పరమాత్మనే అక్రియించవలెను." అనునది ఉత్తమనిశ్చయము (నిశ్చ — వ్యవసాయము) అగును.

'అవ్యభక్తి' — పరమాత్మతప్ప అన్యము దేనిని అక్రియించనివాడు. పంచతయము పైవమునుమాత్రము చింతించువాడు. అట్టి అవ్యభక్తిని పూర్వకాలికపాపమంతయు, పరమాత్మ సేవనముచే ఒక్కతుటిలో భస్మమైపోవ అతడు వివర్యంపవిత్రుడగును. అనేక వేల పంవత్సరములుచేయు పుణ్యము కన్నను ఒక్కటి ని ప్రకారము ఒక్క నిమిషమునే భస్మీకారముగా, అట్టి పరమభక్తుని పూర్వకాల పాపమంతయు క్షణములో నశించిపోవ అతడు పుణ్యాత్ముడగును. వాల్మీకియే ఇందులకు దృష్టాంతము. ఒక గుహయందు ఎంతకాలముండియో ఏకటి నివాసముచేయుచున్నను ఒక అగ్నిపుల్ల వెలిగించినచో అదియంతయు తుటిలో మాయమైపోవునట్లు అశ్వనిమిషమున పూర్వము ఆచరించిన పాపమంతయు ఇప్పటి భగవద్భక్తిచే నశించిపోవ పాపి పాపము

యున్నాడు. మరుజాతి వారమవుతామని యనుమానిస్తున్నాడు. రాక్షసులకు దేవుడనుచున్నాడు. ఇట్టి మహాద్భుత విరాడ్రూపమును తెచ్చినదెవరు? బాపడ్రక్రియే. సమ్యక్-జ్ఞానమే. ఈ భావమునే పూర్వము-

అవి వేదవిదోవద్యా వదన్త్యేతాం పుష్పితాం గిరమ్
వేదవాదరతాః పార్థ నాన్యదస్తీతి వాదినః. (2-42)

అను శ్లోకమునందు సిద్ధాంతకర్తలు వ్యక్తపఱిచియున్నారు. వీనివలన మనము వెళ్ళ వలసినదేమనగా వేదమునందును ఒకే విషయమెయుండుటచేత వేదములు బాధపడవు, అట్లుండవలెనని చాందసులు అంటుంటే తగదనియు, వేదార్థమును మనమే నిర్ణయము చేయవలయును తప్పులేదనియు, అట్లు చేయుటకు వీలులేదనియు వీనిచేత నిర్ణయమగుచున్నది. పాపి 'ఏ వెల్లకాలముండును పాపిచే' అనుట పూర్వపాఠకులు వీనివల్ల తెలుసుకొన్నది.

మఱియు పాపకూడ బాపడ్రక్రియే పుణ్యాత్ముడు అగుండని చెప్పుటచే దాని అర్థము పాపమును చేయవలెనని, తదుపరి భక్తిచే విడిగిపోవలెనని కాదు. ఇదివఱలో, పాపము పాపము, పుణ్యము పుణ్యార్థంబయినదనుటచేతను, అవ్యభక్తినంటిని, బ్రహ్మజ్ఞానమనుటచేతను ధ్వనియాయెనో మనమాటు తుద్దార్థమగునని చెప్పుటయే యగును. ఇట్టి అదు వాక్యములవలన పాపాభావమును తెంచుటా ఆత్మానుభవము, ధైర్యము చేకూరునందు. అందఱికిని ఉన్నతిపొందుటకు అవకాశము కల్పుచుగనుక.

సైవమార్గమును, 'సమ్యక్ — మార్గమని' (ఉత్తమమార్గమని) చెప్పుటవలను, దానిమతమంతయునిది 'పాదమని' చెప్పుటవలను ప్రపంచ మార్గములన్నింటి అదియే ఉత్తమ మార్గమని భ్రమపడకూడదు. ఇట్టి భ్రమలు తొలగించుటకే ఈ అధ్యాయమంతయు వ్రాయబడినది. కావున అసమ్యక్ — మార్గములను (దృశ్యమే సత్యమని నమ్మి అనుసరించుమార్గములను) త్యజించి, సమ్యక్ — మార్గమునే (బ్రహ్మాత్మైక్యమునే) చేపట్టవలెను.

ఇటు 'పాదము' అనగా ఐదాళ్ళు, పాదాంతరములను ధరించినవాడని కాదు అర్థము. 'పాదు' అనుమాటకు ఉత్తమమని అర్థము. అనగా సన్మార్గుడని భావము.

ప్ర:- గొప్పదుర్మార్గము నన్నిట్లు చెప్పి తగునా ?

ఉ:- బ్రహ్మాత్మైక్యభక్తితో నేనంటినో.

ప్ర:- ప్రపంచమంతా ఉన్మత్తుడను నేనా ?

ఉ:- లోపంతను పశ్యమనుష్యు వాని వాక్యమంటాడు.

॥ సైవమశ్వత్థమేనంచ సువిరూఢమసఙ్గశస్త్రేణ దృఢేన ఛిత్త్వా
తతస్తత్పరిమార్గితవ్యం యస్మిన్గతా న నివర్తన్తి భూయః
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ ॥

31.క్షీణే భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాన్తిం నిగచ్ఛతి
కౌన్తేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి. 31

పదా:- (ఏ - అతడు), క్షీణే = క్షీణమగా, ధర్మాత్మా = ధర్మబుద్ధిగలవాడు, భవతి = అగుచున్నాడు, శశ్వత్ = శాశ్వతమైన, శాన్తిం = శాంతిని, నిగచ్ఛతి = పొందుచున్నాడు, కౌన్తేయ = ఓ అర్జునా, ప్రతి = నీకు, జానీహి = తెలియుము, న = కాదు, మే = నాయొక్క, భక్తః = భక్తుడు, ప్రణశ్యతి (ఏ) = నశించును (పతించును, పినాశాంచంతి) (అని), ప్రతిజానీహి = ప్రతిజ్ఞ చేయుము.

భా:- అతడు (సన్మార్గియంచిన పాపాత్ముడు) క్షీణముగా ధర్మబుద్ధిగలవాడగుచున్నాడు. మఱియు శాశ్వతమైన శాంతిని పొందుచున్నాడు. ఓ అర్జునా! 'వాడిట్లు చెడును' అని ప్రతిజ్ఞ చేయుము.

వ్యాఖ్య:- సైవదేవీప్రకృతముగ పాపాత్ముడైనను తనలోపలి పరమాత్మయందు మనస్సు లగ్నంచుటచే క్షీణముగ ధర్మాత్ముడు, పుణ్యాత్ముడు అగుచున్నాడు. మఱియు శాశ్వతశాంతిని అనుభవించుచున్నాడు. 'క్షీణే' — క్షీణముగ అని తెలుపుటవలన ఇట్టి శాంతి ఏనాడో పొందుటకాదనియు సైవమునాశ్రయించిన మొదలుకొనియే అనంతమగు ఆనందమును పొందుచున్నాడని తెలియు వచ్చుచున్నది. నీవును వెళ్ళలేని మఱియొక్కనిమీది ప్రేమచే పోవుచున్నావా? సైవమార్గమున నీవులు కొందఱు 'మాకు మోక్షమెపుడు లభించునో' అని సంశయ గ్రస్తులై యుందురు. అట్టివారందఱును నీవు తనవానిపై కాంక్షకంటె మిక్కిలి 'అవ్యభక్తితో' మీరు నన్ను భజించుచో క్షీణముగ మీకు మోక్షమూ వెనువెంటనే లభించును' అని పరమాత్మ భక్తుల కీవలి అరుదుమొనంగిరి.

భగవత్ప్రాపణమువలన మనుజునకు రెండు గొప్పలాభములు కలుగుచున్నవి. అవి ఏవనిన అవియే — (1) అతడు ధర్మాత్ముడగుట (2) శాశ్వతమగు శాంతి పొందుట. అతడు ధర్మమయుడై, సదాచారవంతుడై యుండును. ఏ కోణమునను అతనికి అధర్మము పర్తించకుండును. మఱియు సతతము గొప్పశాంతి పొందును.

పదం శాశ్వతశాన్తిం మేనరుడు.

ఈ యుపనిషత్తులను ఈవిధముగనే ఉద్ఘోషించుచున్నవి. దృశ్యమిథ్యయను మెట్లులు కొంది శాంతి మార్గమున పయనించవలయునుచుండును. సైవమను మెట్లుండునో అది తెలియవలయునను వచ్చుచుండును.

॥ ఉద్ఘోషమొనర్చి, రెండవపాదమున 'పదమేతత్,ప్రశాన్తం' (వాక్కు మొ॥ మనోలయం, దుర్గతినొందదు) అను గంభీరసత్యమును భగవానుడు వెల్లడించెను. ఈ శ్లోకపు మహాపరిణామమును ముముక్షువులు నిరంతరము స్మృతియందుంచుకొనవలెను.

ఐశ్వర్యము, పరుత్వాపాము కలిగినపుడెట్లు ప్రేమని స్థిరించుచుండవలెను. పరమార్థం గమని ప్రవేశించుటకుముందు కొంచెమే కొన్ని పంక్తులములు కలుగుచుండును — ఆ. ఆట్టిదాని పరిహారముంబ్బటికి సిద్ధాంతమ్ము లక్ష్యముగ పరిపాలించు చుండవలెను. అప్పుడు 'ప్రేమ నాశించుచు వాడెన్నడు పోడు, ఎడబాటు పడ్డతనికే పోవును' అని అం దిర్థముగ చెప్పబడిరి. అట్టిస్థితిని పొందుటకు దుష్టిలో దోష్ణ కలుగుచు ? గలవారిని ఆశ్రయించినవారికి దానా మెట్లు కలుగును ?

'ప్రతిజానీహి' (ప్రతిజ్ఞచేయుము) అని అర్జునుని యుద్ధానికించుటలో తన భక్తుడు పోవుము అ వాక్య మెంతటి సత్యమో తేటతెల్లమగుచున్నది. ఇది మనుష్యులి సత్యమని భగవానుడు పలుకుటవలన అ వాక్యముయొక్క యుద్ధార్థ్యము చక్కగ బుజ పరుచుచున్నది. భక్తులయొక్క పట్టుదలనిగూర్చి భగవానుడు ఆమల కెట్టి ప్రాధ్యమము గలుగ జేయుచున్నాడో చూచుడు! కాబట్టి ఇక ఆమలందరును ప్రతిజ్ఞాపూర్వకమైన ఈ భగవద్భాక్యములపై పూర్ణవిశ్వాసముంచి తమ హృదయములందలి పంక్తయములను దూరులో పర్యేశ్వరుని ఇతోధికముగ పేరించి కృతార్థులగుదురుగాక!

ప్రే:- ప్రేమ నాశ్రయించినవారి మిట్టిదానా మాము ?

ఉ:- ధన్యాత్ములగా మాము.

ప్రే:- ఎంతధనమువలె ?

ఉ:- శ్రీపతిగా.

ప్రే:- అట్టి భగవదాశ్రయమువలన ఎటిలము పలితమేము ?

ఉ:- శాశ్వతము కాంతి.

ప్రే:- కాపున శాశ్వతాంతి లభించుటకు ఉపాయమేమి ?

ఉ:- అనన్యభక్తితో భగవత్సంకీర్తనము సాధించుట.

ప్రే:- భగవద్భక్తునకు దుర్లభ మన్నదైన కలుగునా ?

ఉ:- ఎన్నటికి కలుగదు, ఈ వాక్యము లోకమాత్రంబు ప్రతిజ్ఞచేసి చెప్పబడ్డది.

అట్టి భగవదాశ్రయమునే ఉపదేశించుటయేకాక వారినామ తరింపజేయుచుచు మన్నారు—

32. మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః.
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాన్తి పరాంగతిమ్. 32

పదా:- పార్థ = ఓ అర్జునా!, హి = ఎందు, పాపయోనయః అపి = పాపజన్మము (నీచజన్మము) గలవారును, స్యుః = అగుదురో, తే అపి = వారున్ను, స్త్రియః = స్త్రీలును, వైశ్యాః = వైశ్యులును, తథా = అటులనే, శూద్రాః = శూద్రులును, మాం = నన్ను, వ్యపాశ్రిత్య = ఆశ్రయించి, పరాంగతిమ్ = పరోత్కృష్టమందించి (మోక్షమును), యాన్తి = పొందుచున్నారు.

తా:- ఓ అర్జునా ! ఎవరు పాపజన్మము (నీచజన్మము) గలవారైయుండుదో, వారును, స్త్రీలును, వైశ్యులును, అట్లే శూద్రులును నన్నాశ్రయించి పరోత్కృష్టమందించి (మోక్షమును) నిశ్చయముగ పొందుచున్నారు.

వ్యాఖ్య:- పాపజన్మము (నీచజన్మము) కలవారైనప్పటికి, లేక స్త్రీ వైశ్య శూద్రాదులైనప్పటికిని భగవంతుని ఆశ్రయించి ధ్యానాదులు చేయుచో వారుకూడ పరమగతియగు మోక్షము పొందగలరని యిటు వంటిచోటులందు చెప్పబడినది. అట్టివారి చిత్తమే మోక్షము పొందుచుండ ఇక తక్కినవారి విషయమై చేయగచెప్పవలెనా అని భావము. ఇటు 'పాపయోనయః' అనెడిపదమును 'స్త్రీవైశ్యశూద్రాదు'లను అవ్యయంబు అక్షరమే చెప్పుటయుక్తముకాదు. ఆ పదమును చేయుటే పాపజన్మమైనవారున్ను మఱియు స్త్రీవైశ్యశూద్రులును భగవదాశ్రయమునే తరించిపోవుదురని చెప్పుటయే ప్రయోజనముగ మందును, శ్రీధరుడు, శంకరానందుడు మున్నగువారట్లే అర్థమొనర్చిరి. ఎందువిన, స్త్రీలను పాపజన్మమనుటే వారికిపుట్టు పంచాపమును పాపజన్మంబనే చెప్పటంచే పడ్డము. అట్లయే ప్రపంచమందలి జనులందరును, అన్ని వర్ణములవారును, పుణ్యాత్ములు సహితము పాపులు కావలసివచ్చును. అది అసంగతము. కావున ఈ అర్థము సమంజసముగ గన్పట్టుటలేదు. పురుషులకువలె స్త్రీలకుకూడ ప్రాపంచికాధికారములుండవలెను, వారికూడ పరమార్థసాధనమను అనుబంధించి తరించవచ్చునని చెప్పుటయే ఈశ్లోకముయొక్క పెద్దపీటగా ఏర్పరచుకొనవలసినది. భాష్యకారులు సేవించుచున్న రోగులందరున్ను అన్నట్లే; వారు పురుషులుకాని, స్త్రీలుకాని, ఏ జాతివారుకాని అవుగాక! అట్టి భగవంతుడనే ఈ ప్రాపంచిద్యమనూర్చడు గ్రహించవలెను. కనుకనే భగవాను డీ శ్లోకమున వైశ్యశూద్రులను వేర్చ్చి చూపలేదనియు, స్త్రీలను వేర్చ్చి పేర్కొనలేదనియు, పాపాత్ములను వేర్చ్చి గుణశీలమునను అధ్యాత్మవిషయమున తొలగించి వైరి. ఎట్టివారైనను వారందరు భగవదాశ్రయమునే తరించిపోవుదురని భావించాలి. అట్టి సిద్ధాంతమునందు ప్రకటించుటయందే గీతయొక్క విశేషతకలదు. పంచమవేదాధ్యాయమున కిరీటమై గీత వెలయుచుండును. దీనియర్థము ప్రాధాన్యమొందగలుగుటయందును.

ఎవరు అర్థమును తుదిముట్టలో వారిముఖము చూచియుండు లాగున కనిపించును, చూచి ఎవరైనను తుదిముట్టవచ్చును. గొప్పకుటుంబంలో జన్మించినవారు అర్థమును తుదముట్టలో వారికి ముఖము ఏలా కనుపించదు. అట్టికులస్థులైనను చూచి తుదిముట్టలో ముఖము చక్కగా గోచరించును. భగవదాశ్రయముచే తరించినవారిలోనుండి పీతాంబరధారులో గుహారుమున్నగువారిని, స్త్రీలలో శబరి, గోపికలు మున్నగువారిని, వైశ్యులలో వసూరా మున్నగువారిని, శూద్రులలో పంజరుడు మున్నగువారిని పేర్కొనవచ్చును.

పరాంగతిమ్ — పరోక్షమనగా అని దైవమనుము వర్ణించుటవలన, ప్రపంచ ముంచి మనమెరుగునట్టి ఇంద్రియములకు, గణములకు, పరమాత్మవలని అత్యంతశ్రేష్ఠమైనది పరోక్షమగుచున్నది. కాపున క్షుద్రములగు క్షణిక ప్రాపంచికవిషయములపై మనుమును దారిలోయుక భక్త్యాదుల వలనించి శాశ్వతదైవవిషయాలపై పర్యటనము తుత్పర మనిపియున్నది.

ప్రశ్న:- ప్రణవము ఎట్టిది ?

ఉత్తరం:- ప్రపంచములోని నమస్తవిషయములకు మరియు సర్వోత్తమమైనది.

ప్రశ్న:- దానివలన ఏంటలగును ?

ఉత్తరం:- భగవాని ఆశ్రయించి పర్యుపాసనతో ధ్యానములను సల్పువారందరును పొందును.

ప్రశ్న:- ఈ మోక్షమార్గమున తారి మంత కులం బింగి వచ్చినచోటా ?

ఉత్తరం:- లేదు. పాపాత్ములు (పీచకులైనట్లు), మలినము స్త్రీలు, వైశ్యులు, శూద్రులు అందరు భగవన్మాత్రాశ్రయముచే ముక్తిపొందగలరు.

॥ ఈ ప్రపంచ మనిత్యమని, దుఃఖమూయున్నదని తెల్సుకు తద్విముక్తికై తపస్సు చేయవలెనని భగవానుడు బోధించుచున్నారు—

33. కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వమామ్. 33

పదచ్ఛేదం:- పుణ్యా = పుణ్యాత్ములైన, బ్రాహ్మణా = బ్రాహ్మణులను, తథా = అటుల భక్తా = భక్తులైన, రాజర్షయః = రాజర్షులను, పునఃకిమ్ (వక్తవ్యమ్) = (చెప్పవలసిన ముద్దాదా ఉత్తమగతిపొందుదురను) మాట ఇంక నేమి ?, అనిత్యమ్ = నిత్యములేనిది, అసుఖమ్ = దుఃఖ (క్షణంగురమైనది), అసుఖమ్ = సుఖములేనిదియును, ఇమమ్ = ఈ, లోకమ్ = లోకమును (దేహ, భవనమును), ప్రాప్య = పొంది, మామ్ = నన్ను, భజస్వ = భజించుము (సేవించుము).

---

* 'మామా'యను వైశ్యస్త్రీనుగూర్చి మార్కండేయ పురాణము (61-93) నందు, బ్రాహ్మణ పురాణము (62-63) నందు గలదు.

భా:- ఈ పుణ్యాత్ములగు బ్రాహ్మణుల విషయమునను, భక్తులగు రాజర్షుల విషయమునను మఱల చెప్పనేల? (భగవదాశ్రయముచే వారును తప్పక ముక్తిపొందుదురని భావము). కావున అశాశ్వతమై, సుఖరహితమైనట్టి ఈలోకమును పొందియున్న నీవు నన్ను భజింపుము.

వ్యాఖ్య:- పాపాత్ములకే పరమాత్మను పొందుటనే ముక్తిని పొందుటలో ఈ పుణ్యాత్ములవిషయమై, భక్తులవిషయమై వేఱుగనెచ్చటనైనా? అని ప్రశ్నించుచున్నారు. మలినము స్త్రీలు, వైశ్యులు, శూద్రులుకూడ భగవంతుని ఆశ్రయించి పరమగతిని పొందుచుండ ఈ బ్రాహ్మణులవిషయమై, భక్తులవిషయమై మఱల చెప్పవలెనా? అవియు నిట్లనే పేర్కొనబడినవి. అయితే ఎవరైనను పుట్టుకతో పుణ్యమును, భక్తిని పొందరాదు. ఈ మార్గమే అట్టి పద్ధతిని బడయుగాందని 'పుణ్యా' 'భక్తా' అను రెండువిధములుగా వ్యక్తమగుచున్నది. అవిశేషవారు ఉత్తములలజాలనను, ముక్తిని పొందజాలరని భావము. కాబట్టి మోక్షకాంక్షులందఱును (1) పుణ్యము (2) భక్తి అను రెండు పదార్థములను తప్పక పేకరించవలసియున్నది.

'రాజర్షయః' — ఐశ్వర్యమును (ఇంద్రియవిషయోపభోగములను) పొందిన రాజులని అర్థము. రాజ్యపాలనమువలన అనేక కార్యకలాపములందు, లోకవ్యవహారములందు మునిగియుండు రాజులే ఐశ్వర్యమును, భక్తిని పెద్దగణములను పూర్వము పొంది పొందియుండి, ఈ పామాన్య మనుష్యవ్యవహారములలో వ్యక్తి ఐశ్వర్యము వేల పొందించలేదు ? ప్రయత్నమునే తప్పక పొందవచ్చును.

'అనిత్యమసుఖం లోకమ్' — ఈ ప్రపంచమును (దేహ ఈ అన్నను దేహ ఈ శరీరమును) భగవానుడు అనిత్యమనుము, సుఖరహితమనును వర్ణించెను. ఈవాక్యమును పర్యాయమును లాగున జ్ఞప్తియుండుంచుకొనవలెను. జీవితము క్షణికము. శరీరములు ఎప్పటికప్పుడు రాలిపోవుటకు సిద్ధముగానున్నవి. మనము ఏనాటైనను మృత్యికబందు కాంపోవుము. అట్టి ఈ ప్రపంచమునాని, దేహములునాని, వానిసంబంధమును పెంచుకొనుట లలో శాంతిమయమున పెలయుపోవుము. కనుకనే ఈ రెంటిని అనిత్యమని వర్ణించబడినది. దేహములు అనిత్యములయినవి వానితో చేయుచుండిన పరమార్థకార్యములను అతిశ్రేమగా చేసేయవలెను. నావ లాగుగమున్నపుడే దానితో సముద్రమును దాటివేయవలెను. ప్రపంచము, దేహము శాశ్వతమని తలంచి విషయాసుభవంలోనే నిత్యము గడిపినంతలో కాలము భగవానుడు 'ఇదియంతయు అనిత్యమైనద'ని చెప్పరించెను. (చావుగాని, వినాశముగాని ఖచ్చితంగా వచ్చినపుడే పామాన్యముగా మనుషులు కదలేరు మాట్లాడలేరు చూడలేరు వినలేరు). అంతేకాదు. ఈ ప్రపంచము 'అసుఖమ్' (సుఖరహితమైనది) అనియు వాక్యించెను.

శాస్త్ర మంటుంది చూడు వై తత్వమ్.

అను ఉన్నవిద్యాశ్యము బోధించువారికి అల్పమగు దృశ్యవస్తువునందు వాస్తవముగ నిజము లేదు. అందుచేతనే అర్థముండదు కందు. క్షణికమగార్థమందు, నశ్వరవస్తువునందు నిజ మెట్లుండగలదు? సామాన్యముగ బోగవిలాసములనుభవించు అమాయకప్రపంచమును వర్ణించినపుడు 'ఇది చాల ఆనందకరమైనది' అని చెప్పరుదు. కాని భగవానుడట్లు చెప్పలేదు. తిర్గు డ్డమును బాధమునే సూచించిరి. దీనిని నిజవర్జితముగ వర్ణించెను. అత్యవస్తువొకటే నిజవస్తువు. అనాత్మరూపమును దృశ్యమంతయు నిజరహితమైనది.

ఈ ప్రకారముగ ప్రపంచము 'అనిత్యము'ని, అసుఖమని వర్ణించబడినది. మరి, అయితే దానినుండి తప్పుంచుకొనుటెట్లు? అను ప్రశ్న సహజముగనే ఫుట్టుచు ఉ యుండును. దానికి సమాధానమును భగవానుడే ఇచట వానంగిరి. — 'భజన్యమామ్' (నన్ను భజింపుము) అని. భజగోవిందునకు, దుఃఖవిముక్తికి ఇదియే పరమౌషధము— భగవత్సంసేవనము, పరమాత్మను సేవించుటయే, ధ్యానించుటయే. 'అనిత్యము'మొక్క దానినుండి తప్పుంచుకొనుటకు నిత్యమునే ఆశ్రయించవలసియుండును. అట్లే 'అసు ఖము'ను (దుఃఖమును) వదలించుకొనుటకు 'సుఖ'వస్తువునే ఆశ్రయించవలెను. అట్లే నిత్యసుఖవస్తువే ఆత్మ, పరబ్రహ్మము, దైవము. వానిని ఆతనినే భజించి శాశ్వతుడు కావలయును (భజన్యమామ్). అసితరమితరయుగు ఈ దృశ్యప్రపంచముయొక్క తుచ్ఛ రెలుకలకు మోహపోక నిత్యసుఖమందరమును పరమాత్మనే ఆశ్రయించి తరించవలెను. ఈ ప్రకారముగ రోగమును, దుఃఖమును - రెండింటిని ఈ శ్లోకమున శ్రీకృష్ణుడొక్క ప్రపంచించివారైరి.

ప్రశ్న:- భగవద్భక్తికి అవసరమైన వస్తువులెవ్వి ?

ఉత్తరం:- (1) పుణ్యము (2) భక్తి.

ప్రశ్న:- ఈ ప్రపంచమెట్టిది ?

ఉత్తరం:- (1) అనిత్యమైనది (2) అసుఖరూపమైనది.

ప్రశ్న:- ఈ అనుపరిణామ పంచపరిణామములుండి తప్పుంచుకొనుటకు ఏమార్గము ?

ఉత్తరం:- భగవానుని భజించుటయే.

అట్లు భగవద్భక్తికి మార్గమునను చెప్పిచున్నవారు—

34. మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు
మామేవైష్యసి యుక్త్వైవమాత్మానం మత్పరాయణ:.

పదార్థం:- మన్మనా = నాయందే మనస్సుగలవాడవును, మద్భక్త: = నాభక్తుడవును, మద్యాజీ = నన్నే పూజించువాడవును, భవ = అగుము, మామ్ = నన్నే, నమస్కురు = నమస్కరించు

వివము = ఈ విధంగా, ఆత్మానమ్ = మనస్సును, యుక్త్వా = నాయందేలిక, మత్పరాయణ: = నన్నేపరమగతిగా నెమ్మకొనినవాడవై, మామ్ ఏవ = నన్నే, ఏష్యసి = పొందగలవు.

భా:- నాయందే మనస్సుగలవాడవును, నాభక్తుడవును, నన్నే పూజించువాడవును అగుము. నాకు నమస్కరింపుము. ఈ ప్రకారముగ చిత్తము నాయందే లిక్కి నన్నే పరమగతిగ నెమ్మకొనినవాడవై యుండు నన్నే పొందగలవు.

వ్యాఖ్య:- సాధనచేయుచో పాధ్యవస్తువు లభించదు. ఈశ్లోకమందు ప్రధాన ధ్యానము చక్కగ వివరించబడినది. బ్రహ్మమును, దైవమును బొందుటకు మార్గము చెప్పబడినది. 'తద్విష్ణో: పరమం పదమన్యోన్యం తత్పరిణామమ్' అనుటచ్చు, ఆత్మయగు దైవమునుగూర్చియే చింతించుట, వారినిగూర్చియే చెప్పట, వారినిగూర్చియే పని వ్యవహారము నెంచుకొనుట, వారిని గూర్చియే ధ్యానించుట మున్నగు క్రియలద్వారా మనిషియు ఆ పరమాత్మను అచిరకాలములో చేరుకొనగలడు. ఇట్టి అర్థమునే ఈ శ్లోకమున తెలియజేయబడినది. నిరంతరము భగవత్సారములుగై శరీరము, వాక్కు, మనస్సు అను త్రికరణములను వారియందే సంలగ్నమొనర్చి అవేశవిష్టుడైయుండువాడు ఆత్మయను సులభముగ బొందగలడు. సామాన్యముగ ఇహలోకమొక్క మనస్సు దృశ్యవస్తువులయందే ఎక్కువగ రమించుచుండును. దానిని అచ్చోటనుండి మరలించి పరమాత్మయందు స్థాపించవలెను. అట్లు స్థాపించుటకును భక్తి ఎంతయో అవశ్యకమై యున్నది.

ఓ! వస్తువునందు ప్రీతి, విశ్వాసము, భక్తి ఉంటేనెపుడే ఆ వస్తువుపై మనస్సు నిలుచును. కాబట్టి భగవంతునియొక్క శాశ్వతత్వ, సుఖరూపత్వములను బాగుగనెఱింగి, వారిపై భక్తివిశ్వాసములను అభివృద్ధిపఱచవలెను. అపుడు సహజముగనే మనస్సు పరమాత్మపైనుండి మరలుచుండును. వారినే ఆరాధించును, వారికే నమస్కరించును.

యుక్త్వైవం తద్భుత

అనుటచ్చు మనస్సు ఎల్లవేళలూర్చి నిరంతరము చింతనచేయుచుండుటే తద్రూపముగా మారిపోవును. కావున మనస్సు అనవరతము పరమాత్మయందే విహరించుచున్నచో, ఆ పరమాత్మయందే లయమై తద్రూపముగ మారిపోవును. అదియే తేజఃప్రాప్యము. 'మామేవైష్యసి' అనుదానియర్థ మిదియే. ఇట్టి స్థితి సైపెచెప్పిన అభ్యాసముబలమునే సిద్ధించును.

దీనివలన్ భగవత్ప్రాప్తికి నిరంతర భగవచ్చింతన, భగవత్సారణత్వము తప్ప అన్యము మార్గమేదియు లేదని స్పష్టపడుచున్నది. కావున దుఃఖాయాసైపై, అనిత్యమైనట్టి ఈ సంసారాకర్షణమండి తప్పుంచుకొని, నిరతిశయానందరూపమైన్ నిత్యసుఖమును పరమపురుషై తేవుడు మనమున్ను దృశ్యవిషయములనుండి మరల్చి, దైవోన్ముఖముగ, అభ్యాసబలముగ నొనర్చవలయును. అట్లుకాక, సామర్థ్యము దృశ్యానుసంధానంతోనే, విషయ భోగములతోనే గడిపియున్నచో అత్యప్రాప్తినిగూర్చిన వార్తకూడ అతనికి లభింపదేదు.

కాబట్టి ఎవరైనను 'నేను భగవంతుని ఎట్లు పొందగలను?' అని ప్రశ్నించినచో వారి ఎట్లు అడుగవలయును — '(1) నీవును దేవుని లగ్నమగుచున్నది? దృశ్యమునైనా, దేవుడనైనా? (2) నీవు దేని యెడల భక్తి గలిగియున్నావు? దృశ్యమునైనా, దేవుడనైనా? (3) దేని నారాధించుచున్నావు? నశ్వరవిషయములనా, శాశ్వతవస్తువునా? (4) దేనిని సమన్వయించుచున్నావు? నామరూపములనా, పరమాత్మనా? (5) దేనియందు పరాయణుడవై యున్నావు? శబ్దాది విషయములందా, హృదయస్థాత్మయందా?' — అట్లు ప్రశ్నించి అతడేమి సమాధాన మొసంగునో చూడవలెను. దృశ్యమందే మనస్సు ఆసక్తమగుచున్నది తెలిసినచో అటునుండి మరల్చి శ్రీకృష్ణభగవాను డీ శ్లోకమున తెలిపినరీతి వైపరాయణముగ గావించవలెనని, అదియే వైపప్రాప్తికి, మోక్షమునకు మార్గమనియు చెప్పవలెను.

ప్ర:- తప్పుడు భగవంతుని ఎట్లు పొందగలము? భగవత్ప్రాప్తికి ఏ యే సాధనము లుపయోగించవలెను?

ఉ:- (1) మనస్సును సమాత్మయందే లగ్నము చేయవలెను. (2) సమాత్మయందే భక్తి గలిగియుండవలెను. (3) సమాత్మనే ఆరాధించవలెను. (4) సమాత్మనే సమన్వయించవలెను. (5) ప్రధానముగ సమాత్మయు వైపరాయణుడవై వర్తించవలెను.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే రాజవిద్యా రాజగుహ్యయోగోనామ

నవమోధ్యాయ:

ఇది ఉపనిషత్ప్రతిపాదితమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమునందు

రాజవిద్యయు రాజగుహ్యయోగమును

తొమ్మిదవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

విభూతి యోగము

అదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ. (10-21)

నేను ఆదిత్యులలో విష్ణువునాడను, ప్రకాశించెడువానిలో కిరణములు గల సూర్యుడను, మరుత్తులను దేవతలలో మరీచియునాడను, నక్షత్రములలో చంద్రుడను అయియున్నాను.

కాబట్టి ఎవరైనను 'నేను భగవంతుని ఎట్లు పొందగలను?' అని ప్రశ్నించినచో వారి ఎట్లు అడుగవలయును — '(1) నీవును దేవుని లగ్నమగుచున్నది? దృశ్యమునైనా, దేవుడనైనా? (2) నీవు దేని యెడల భక్తి గలిగియున్నావు? దృశ్యమునైనా, దేవుడనైనా? (3) దేని నారాధించుచున్నావు? నశ్వరవిషయములనా, శాశ్వతవస్తువునా? (4) దేనిని సమన్వయించుచున్నావు? నామరూపములనా, పరమాత్మనా? (5) దేనియందు పరాయణుడవై యున్నావు? శబ్దాది విషయములందా, హృదయస్థాత్మయందా?' — అట్లు ప్రశ్నించి అతడేమి సమాధాన మొసంగునో చూడవలెను. దృశ్యమందే మనస్సు ఆసక్తమగుచున్నది తెలిసినచో అటునుండి మరల్చి శ్రీకృష్ణభగవాను డీ శ్లోకమున తెలిపినరీతి వైపరాయణముగ గావించవలెనని, అదియే వైపప్రాప్తికి, మోక్షమునకు మార్గమనియు చెప్పవలెను.

ప్ర:- తప్పుడు భగవంతుని ఎట్లు పొందగలము? భగవత్ప్రాప్తికి ఏ యే సాధనము లుపయోగించవలెను?

ఉ:- (1) మనస్సును సమాత్మయందే లగ్నము చేయవలెను. (2) సమాత్మయందే భక్తి గలిగియుండవలెను. (3) సమాత్మనే ఆరాధించవలెను. (4) సమాత్మనే సమన్వయించవలెను. (5) ప్రధానముగ సమాత్మయు వైపరాయణుడవై వర్తించవలెను.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే రాజవిద్యా రాజగుహ్యయోగోనామ

నవమోధ్యాయ:

ఇది ఉపనిషత్ప్రతిపాదితమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమునందు

రాజవిద్యయు రాజగుహ్యయోగమును

తొమ్మిదవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

విభూతి యోగము

అదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ. (10-21)

నేను ఆదిత్యులలో విష్ణువునాడను, ప్రకాశించెడువానిలో కిరణములు గల సూర్యుడను, మరుత్తులను దేవతలలో మరీచియునాడను, నక్షత్రములలో చంద్రుడను అయియున్నాను.

శ్రీ భగవద్గీత

పదకొండవ అధ్యాయము

ఓం

విశ్వరూపసందర్శనయోగం

వి శ్వ రూ ప సం ద ర్శ న యో గ ము

ఈ అధ్యాయమునందున్న శ్లోకముల సంఖ్య :-

'విశ్వరూపసందర్శనయోగము' – విశ్వరూపమనగా అశ్చర్యము, మహిమాతిశయము. ఈ చరాచరప్రపంచమంతయు భగవంతునియొక్క వ్యక్తరూపమే. కావున వారి విభూతియే యగును. ఇదియంతయు వారి మహిమావిస్తారమే. విద్యలాపమే అయియున్నది. భూమధ్యరూపితుడు యగు ఈ ప్రపంచమున భగవానుడు విశేషముగ అలివ్యక్తమైన పదార్థ మంతయగూర్చి వ్యక్తమంతయగూర్చి వర్ణించబడిన అధ్యాయమగుటచే దీనికి 'విశ్వరూపసందర్శనయోగము' అని పేరు వచ్చినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు :-

(1) భగవంతుని విశ్వరూపమొక్క, యోగశక్తియొక్క వర్ణనము – వాని వెలుగులు పలువ గలుగు ఫలితము. (1 శ్లో॥ నుండి - 7 శ్లో॥ వఱకు)

(2) పిమ్మట, ప్రేమావిష్కరణముగ భక్తియోగముయొక్క విధానవర్ణనము. (8 శ్లో॥నుండి - 11 శ్లో॥ వఱకు)

(3) అర్జునుడు భగవానుని స్తుతించుట, వ్యక్తేయవిభూతిని, యోగశక్తిని వర్ణించి చెప్పుటని ప్రార్థించుట. (12 శ్లో॥ నుండి - 18 శ్లో॥ వఱకు)

(4) భగవానునిచే గావింపబడిన విశ్వరూపప్రదర్శనము. (19 శ్లో॥ నుండి - 42 శ్లో॥ వఱకు)

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకుగల సంబంధము :-

7వ అధ్యాయమున, 8వ అధ్యాయమున, 9వ అధ్యాయమున అనుటలు పెక్కులుగా భగవానుడు తన విభూతులనుగూర్చి తెలియజేసెను. అట్టుల యొక్క

ఉపాసనా ప్రకర్షార్థము ఇచట తన విభూతులను విశదముగ వర్ణించవలసిందని భగవాను డీ యధ్యాయమును ప్రారంభించుచున్నారు. ఇట్టి భగవద్విభూతులయొక్క జ్ఞానమునే పర్యాప్త ఈశ్వరదృష్టి అనబడగలదు. అట్టుల భక్తి పక్షమున అభివృద్ధినొంది క్రిందటి అధ్యాయ ముయొక్క చివరి చెప్పబడిన "మమ్మనాభవ మద్భక్తో" — అను ప్రత్యేకాయము శీఘ్రగ కార్యాన్వితమగుటకాగలదు. ఇట్టి విపరంపరాత్మదృష్టికొఱకే భగవద్విభూతిసంగ్రహ విజ్ఞానము మహర్షులచేగా నుండగలదు గనుక ఈ విభూతియోగము ప్రారంభింపబడు చున్నది. పూర్వము తానుపదేశ విభూతిసంబంధములైన పదములనే మఱల విపులముగ తెలుపుచున్నానని భగవానుడు మనవిచున్నారు.

శ్రీ భగవానువాచ:-

1. భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచ:
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా. 1

శ్రీ భగవానువాచ = శ్రీ భగవానుడు చెప్పెను—

పదా:- మహాబాహో = గొప్పబాహువులుగల ఓ అర్జునా!, ప్రీయమాణాయ = (నామాటలే) సంతసించుచున్న, తే = నీ కొఱకు, హితకామ్యయా = హితమును గలుగజేయు మక్కువతో, భూయ: ఏవ = మఱల, యత్ = ఏ, పరమమ్ = శ్రేష్ఠమైన, వచ: = వాక్యమును, అహమ్ = నేను, వక్ష్యామి = చెప్పబోవుచున్నాను, మే = నాయొక్క, (అతి పరమ = ఆ వాక్యమును), శృణు = వినుము.

తా:- శ్రీభగవానుడు చెప్పెను — గొప్ప బాహువులుగల ఓ అర్జునా! (నా మాటలనిని) సంతసించుచున్న నీకు హితమును గలుగజేయు మక్కువతో మరల ఏ శ్రేష్ఠమగు వాక్యమును నేను చెప్పబోవుచున్నానో, దానిని వినుము.

వ్యాఖ్య- గురువాక్యములను శిష్యుడు ఆసక్తితో శ్రవణముచేయును ప్రతి కణిక యనుభవమునకు తెచ్చుకొనుట ఉత్సాహము కలిగి కనులతో ఇంకను ఎంతయో మహాశ్చర్యము లోచనము గావించును. కనుకనే శ్రద్ధ అవసరము. ఆశ్చర్యతో వినినా వినకపోయినా* పనిలేదు. ఇచ్చినది ఇచ్చినదానితో పనిలేదు. అర్జునుడు భగవంతుని వాక్యములను అత్యంతశ్రద్ధతో వాంఛించుచు అమృతపానము చేయుచున్నవాడు కనుకనే ఈ శ్లో॥ శ్రవణముచే పరమప్రీతిని వ్యక్తముచేయుచుండెను. కనుకనే 'ప్రీయమాణాయ' (ప్రీతినొందుచున్న) అని చెప్పబడెను. శ్రీకృష్ణునిచేర అర్జునుని భావము పోగొట్టి యుండెను. అందువలనే అర్జునునకు భగవద్వాక్యములందు ప్రతి మెండగుచుండెను. కనుకనే ఈ శ్లోకము నుండి శ్రీకృష్ణమూర్తి ఉత్సాహరహితుడై ఇట్టి శ్రద్ధాహీను శిష్యునకు

* అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ.

ఇంకను భగవత్తత్త్వమునుగూర్చి చర్చించిన లాగుండునని తలంచి మఱల చోదమున్న వించమనియున్నారు. అందుచే 'భూయ' (మఱల) అని చెప్పబడెను. పరమార్థవిద్యను మఱల మఱల శ్రవణముచేయుము, శ్రవణమొనర్చినదానిని మననము చేయుము, ధ్యానము గావించుచుండిన, అది శీఘ్రముగా ఫలమునుగాగలదు. పూర్వము చెప్పబడిన తిరిగి భగవానుడు చెప్పప్రారంభించుట కిదియును కారణమైయున్నది. అర్జునుడు శ్రద్ధ కావుచున్నవిచారణచే, అతిశయశ్రవణాదులచే వైపరిత్యము లాగుగ వృద్ధియగుగాగలదను అభిప్రాయమునే నిట్లు చెప్పబడినది మఱల చెప్పుట సందర్భించుచున్నది.

'పరమం వచ' — అని చెప్పుచుండిన శ్రీకృష్ణమూర్తి చెప్పబోవుచున్నములు సామాన్యములైనవి కావియు జీవుని వృద్ధియొనర్చునవిగను అవారి అజ్ఞానాంధకారమును తొలగించుటకై గలవి యునియు శ్రీకృష్ణుడుగుర్తించుచున్నది. కావున నిశ్చలదృఢభక్తి విశ్వాసములగు ప్రాపంచికవాక్యములను వినుచుండిన గడియేయుక సంసారతరణోపాయము లను తెలుపుచున్న శ్రీ పరమవాక్యములను, పరమార్థజ్ఞానమును వినవలెను.

శ్రీకృష్ణమూర్తి చెప్పబోవుచు చిట్టి వాక్యములు?

ఉ:- సర్వశ్రేష్ఠములైన వాక్యములు.

ప్ర:- శ్రీకృష్ణ వర్ణమాత్ర పరమార్థజ్ఞానము మఱల ఏం చోదించవలెనెను?

ఉ:- భగవద్వాక్యములందు అర్జునుడు పరమాసక్తి కనబఱచెను. అందుచే మఱల నా మొఱపెట్టుటంచి అట్లు చెప్పబడెనేమి.

ప్ర:- ప్రపంచములో అన్ని హితకార్యములకంటె గొప్పది యేది?

ఉ:- పరమార్థవిచారణము.

॥ ఇటువంటి యోగశక్తిని, ఆధ్యాత్మమహిమాతిశయమును దలు ఫ్లోకములలో భగవానుడు తెలియజేయుచున్నారు —

2.న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః. 2

పదా:- మే = నాయొక్క, ప్రభవమ్ = ఉత్పత్తిని (అవతారరహస్యమును, లేక ప్రభావమును), సురగణాః = దేవతలసమూహములు, న విదుః = ఎఱుంగవు, మహర్షయః = మహర్షులన్ను, న (విదుః) = ఎఱుగరు, అహమ్ = నేను, దేవానామ్ = దేవతలకును, మహర్షీణాం చ = మహర్షులకును, సర్వశః = అన్నివిధములచేతను, అదిః హి = మొదటివాడను (కారణభూతుడను) గదా!

తా:- నాయొక్క ఉత్పత్తిని (అవతారరహస్యమును, లేక, ప్రభావమును) దేవగణము లెఱుంగవు. మహర్షులన్ను ఎఱుంగరు. (ఏలయనిన) నేను ఆ దేవతలకును, మహర్షులకును సర్వవిధముల మొదటివాడను (కారణభూతుడను) గదా!

వ్యాఖ్య:- పరమాత్మ సనాతనుడు. పెద్దలకున్ను అధికారులు. దేవతలకు, మహర్షులకు పెద్దలు, సమస్తభూతకోట్లకును మూలపురుషులు. అవారియైనవారు వారినుండియే ఈ దేవ, మహర్షులందఱున్ను ఆవిర్భవించియున్నారు. కాబట్టి ఆ పరమాత్మయొక్క పుట్టుకను, లేక మాహాత్మ్యమును వారు పూర్ణముగ తెలిసికొన జాలమన్నారు. సమస్తభూతకోట్లకు ప్రాతఃపిర్యము చూచుటకొఱకై, అందు ఉత్తమమైన భువులని (1) దేవతలు (2) మహర్షులు – భగవాను డీరువు ఏరుకొనిరి. అట్టివారికే భగవన్మాహాత్మ్యము, లేక అతని ఉత్పత్తి దురూహ్యముగ మన్నపుడు ఇక తక్కినవారి విషయమై వేఱుగ చెప్పవలెనాయని అర్థము. పరిపూర్ణమగు ఈ మానవబుద్ధితో అపరిచ్ఛిన్నుడగు పరమాత్మయొక్క మహిమను, ఉత్పత్త్యాది విశేషములను ఎవరును కొంతవారు. మహర్షులే కొంతలేరనివు ఓ తక్కినవారమాటేల? కావున అట్టి పరమాత్మయందు (ధ్యానాదులద్వారా) మనస్సును పెండుమొనర్చి, తద్రూపులయగుట తీరును చేయువలసినదని.

ప్ర:- భగవంతు డెట్టివాడు?

ఉ:- అదిపురుషుడు. దేవతలకును, మహర్షులకును, పెద్దలగు సమస్తభూతకోట్లకును అదియు ఆది వెలసిన్నమున్నాడు.

ప్ర:- మఱి తీరులు చేయువంటి వనియేమి?

ఉ:- భక్తితో ఆ భగవంతునియందు చిత్తమును పెంపొనరించి అట్టి నాతనియందు పెలయు మొనర్చుటయే.

॥ భగవాను డవారియని మొఱుగువారు భక్తితో నాతని వారాధించి సర్వపాప విముక్తులగుదురని పలుకుచున్నారు —

3.యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్
అసమ్మూఢస్స మర్త్యేషు సర్వపాపైః ప్రముచ్యతే. 3

టీ:- యః = ఎవడు, మామ్ = నన్ను, అజమ్ = పుట్టుకలేనివానిగను, అనాదిమ్ చ = అనాదివానిగను, లోకమహేశ్వరమ్ = సర్వలోకములకు ఏలికయైనవానిగను, వేత్తి = తెలిసికొను మున్నాడో, సః = అతడు, మర్త్యేషు = మనుష్యులలో, అసమ్మూఢః = అజ్ఞానములేనివాడై, సర్వపాపైః = సమస్తపాపములనుండి, ప్రముచ్యతే = చక్కగ విడువబడుచున్నాడు.

తా:- ఎవడు నన్ను పుట్టుకలేనివానిగను, అనాదిరూపునిగను, సమస్తలోకములకు ఏలికయైనవానిగను తెలిసికొనుచున్నాడో, అతడు మనుష్యులలో అజ్ఞానము లేనివాడై సర్వపాపములనుండి చక్కగ విడువబడుచున్నాడు.

వ్యాఖ్య:- సమస్తప్రాణికోట్లయందును మానవుడు గొప్పవాడు. ఆ మానవులందును అజ్ఞానములేనివాడే గొప్పవాడు. భగవత్తత్త్వమును చక్కగతెలిసినవాడే గొప్పవాడు. అట్టి భగవత్తత్త్వ విజ్ఞానముచే వాని పాపములన్నియు తొలగిపోవుచున్నవి — అని యిచట చెప్పబడినది. ప్రపంచములోని సమస్తపదార్థములు పుట్టుక కలవి. అది కలది. కావున నశ్వరములైనవి. భగవంతుడో, పుట్టుకలేనివాడు (అజుడు), అనాదిస్వరూపుడు. కావున దేవుడు దేనివాశ్రయించవలెను? నశించువస్తువునా? అద్యంతరహితమగు శాశ్వతవస్తువునా? ప్రపంచములో శాశ్వతమన్న వాక్కువరమాత్మ తప్ప అన్యమేదియులేదు. అతడు దేశకాలాతీతుడు. సర్వలోకమహేశ్వరుడు. జగన్నియంత. మాయను ఆడించువారు. తక్కినవారు మాయాధీనులు. ఖచ్చితముగ భగవత్తత్త్వముమగుర్చిన వివేకమునే అతని యెడల భక్తియుదయింప, అతనినే ఆశ్రయించి తద్ద్వారా జీవుడు అనవరత ధ్యానాదులచే భగవత్సాక్షాత్కారము, బంధవిముక్తి, సర్వపాపవిముక్తి బడయగలుగుచున్నాడు. కావున భగవంతుని యుదార్థస్వరూపము తెలుంగగుట జీవుల కత్యావశ్యకమైయున్నది.

ఇట్లు దైవతత్త్వమెఱింగినవాడు అనిత్యమును వీడి (దృశ్యముయొడల విరక్తిగలిగి) నిత్యము నాశ్రయించినందువలన, అంధకారమును వదలి ప్రకాశమును కోరినందువలన, మనుష్యులలోకెల్ల వాతడే మూఢత్వము (అజ్ఞానము) పోయినవాడై, సర్వశ్రేష్ఠుడై చెన్నొందును. మనుజులు ఎంత బలవంతులైనను, ధనవంతులైనను, అంతమాత్రముచేత అతడు మానవులలో గొప్పవాడుకాడు. ఏలయనిన అతడింకను మాయకు లోబడియేయున్నాడు. మాయకు లోబడియున్నవాడు ఎంత గొప్పవాడైనను అల్పుడేయగును; మూఢుడేయగును. భగవత్తత్త్వమెఱిగి ఆ మూఢత్వమును బోగొట్టుకొనువాడే మానవులలో శ్రేష్ఠుడు — అని భగవానుడు 'అసమ్మూఢాః స మర్త్యేషు' అను వాక్యముద్వారా స్పష్టపఱచెను. భగవంతుని దృష్టియందు జనులలో ఎవరు గొప్పవారో యిచట తేలిపోయినది. పరమాత్మయొక్క విజ్ఞస్వరూపమును అనగా అతడు అవ్యయుడని, అనాదిస్వరూపుడని ఎఱింగినవాడే మనుజులలో గొప్పవాడు — అని గీతాచార్యుడు తెలుప వేర్కొనెను. కాబట్టి తక్కిన ప్రాపంచికయోగ్యత లున్నను లేకున్నను దైవతత్త్వవిజ్ఞానము మాత్రము తప్పక అలరించుండవలెనని దీనిద్వారా స్పష్టమగుచున్నది.

మనుజులు జీవులు అనేక జన్మార్జితములైన పాపములంచయములో మునిగియున్నారు. వారి యీ పాపములన్నియు నెట్లు నశించును? ఏ యుపాయమునే మని తొంగి చూడగలవు? ఆ యుపాయము వీళ్లోకమున భగవానుడు చెప్పుచున్నాడు. ఎంతటి గొప్ప కర్మబంధమూఢాత్మనైనను ఒక నిమ్నక్షణమే భక్తిభూతమగువఱకు, ఎంతటి పాపాంచయమైనను జ్ఞానాగ్నిచే, భగవత్తత్త్వనిశ్చయమొందినచో దగ్ధమైపోవును. (సర్వపాపైః ప్రముచ్యతే). కావున దైవతత్త్వమును తప్పక తెలుసుకొనవలెను. దేవు డనాదియని, అవ్యయుడని తెలుసుకొనవలెను. దానిచే భక్తియేర్పడును. భక్తిచే (దృశ్యమందు విరక్తి గలిగి) దైవమును ధ్యానింపదొడగును. దానిచే పాపవిముక్తి, బంధరాహిత్యము, మోక్షప్రాప్తి సిద్ధించును. ఈ ప్రకారము దైవజ్ఞానము మోక్షమునకు దారితీయుచున్నది.

ప్ర:- మనుజులందరిలో ఎవడు వివేకవంతుడు? గొప్పవాడు?

ఉ:- భగవంతుని (1) అవ్యయునిగను (2) అనాదిరూపునిగను (3) సర్వలోకమహేశ్వరునిగను ఎఱింగినవాడు.

ప్ర:- కావున మనుజులలో శ్రేష్ఠత్వమును బడయుటకెవరి అనుసరించుటను పద్ధతి ఏది?

ఉ:- భగవంతునియొక్క స్వరూపమును యుదార్థముగ తెలిసికొనుటే.

ప్ర:- సమస్తపాపములనుండి విడివడుటకు ఉపాయమేది?

ఉ:- భగవత్తత్త్వము నెఱింగినంటే (అత డనాదియని అవ్యయుడని – ఈ రెండును కావలసినవి
ముగ నెఱింగినంట). దానిచే భక్తి, భక్తిచే ధ్యానము, ధ్యానముచే భగవత్సాక్షాత్కారము, దానిచే సర్వపాపరాహిత్యము, అంధవిముక్తి సిద్ధించుచున్నవి).

4. బుద్ధిర్జ్ఞానమసమ్మోహ: క్షమా సత్యం దమ: శమ:
సుఖం దుఃఖం భవోభావో భయం చాభయమేవ చ. 4

5. అహింసా సమతా తుష్టిస్తపో దానం యశోఽయశ:
భవన్తి భావా భూతానాం మత్త ఏవ పృథగ్విధా. 5

టీ:- బుద్ధిః = బుద్ధి (మోక్షమొసఁగుప్రజ్ఞాపాటవము), జ్ఞానమ్ = జ్ఞానము, అసమ్మోహః = మోహరాహిత్యము, క్షమా = ఓర్పు, సత్యమ్ = సత్యము, దమః = బాహ్యేంద్రియనిగ్రహము, శమః = అంతరింద్రియనిగ్రహము, సుఖమ్ = సుఖము, దుఃఖమ్ = దుఃఖము, భవః = పుట్టుక, అభావః = నాశము, భయమ్ చ = భయమున్ను, అభయమ్ ఏవ చ = భయములేకుండుటయు, అహింసా = అహింస, సమతా = సమత్వము, తుష్టిః = సంతుష్టి, తపః = తపస్సు, దానమ్ = దానము, యశః = కీర్తి, అయశః = అపకీర్తి, భూతానామ్ = ప్రాణులయొక్క, పృథగ్విధాః = నానావిధములైన, భావాః = (తమ మొదలగు) గుణములు, మత్తః ఏవ = నాకలనే, భవన్తి = కలుగుచున్నవి.

తా:- బుద్ధి, జ్ఞానము, మోహరాహిత్యము, ఓర్పు, సత్యము, బాహ్యేంద్రియ నిగ్రహము, అంతరింద్రియనిగ్రహము, సుఖము, దుఃఖము, పుట్టుక (ఉత్పత్తి), నాశము, భయము, భయములేకుండుట, అహింస, సమత్వము, సంతుష్టి, తపస్సు, దానము, కీర్తి, అపకీర్తి, ప్రాణులయొక్క ఈ ప్రకారములైన నానావిధములగు గుణములు వాటంతనే కలుగుచున్నవి.

వ్యాఖ్య:- ఈ శ్లోకములందును బుద్ధి, జ్ఞానము మున్నగు 16 అనుకూలగుణములును; దుఃఖము, నాశము, భయము, అపకీర్తియను 4 ప్రతికూల గుణములున్ను చెప్పబడినవి. ఇవియన్నియు భగవంతుని వలనే కలుగుచున్నవని వేర్కొనబడినది. దీని భావమేమి? భగవానుడు వాస్తవముగ ప్రతికూలభావములను జీవులకు కలుగజేయు ఎడేదు. జీవుల ఆ యా కర్మములకు ఫలమొసంగువాడే ఈశ్వరుడు. ఈశ్వరుడు కర్మఫల ప్రదాత. జీవులు కర్మకర్తలు. కొందరికి కీర్తి, మఱికొందరికి అపకీర్తి కొందరికి సుఖము, మఱికొందరికి దుఃఖము వారి వారి పూర్వకృత కర్మఫలమునే కలుగుచున్నవి. ఏ వస్తువును వారు పొందిన ఆ ఫలితము వారికి కలుగుచుండును. ఈశ్వరుడు ఏమిత్తమాత్రము దుష్కర్మలు చేసినవారికి దుఃఖము, సత్కర్మలు చేసినవారికి సుఖము భగవద్భక్తులనే కలుగుచుండును. ఈ దృష్టితోనే ఆ సుఖదుఃఖాదులన్నియు భగవంతునివలన కలుగుచున్నవని చెప్పబడినది.

మఱియు ఇన్నిరు చెప్పబడిన వికారములన్నియు మనస్సునం దుద్భవమగునవి. మనస్సు వ్యక్తం అదమైనది. దానికి ఆధారముగ చైతన్యము అత్యవసరము. మనస్సు చైతన్యమునందే మాత్ర కదలుచున్నట్లు చైతన్యాత్మయొక్క సన్నిధానము మనస్సు క్రియాత్మకమగుచున్నది. ఈ ప్రకారముగ మనస్సునకును తద్గతవికారములకును పరమాత్మయే ఆధారముగనుక ఇట్టి దృష్టితోనే — అవి యన్నియును పరమాత్మవలనే కలిగినవని ఇటు చెప్పబడినది. అంతియేకాని వాని సంబంధమైన కర్తృత్వముగాని, ప్రేరకత్వముగాని అత్మకు (భగవంతునకు) లేదు. (సూర్యునకు దగ్గిర్గియుండుటగాని, వాంఛితమునకు వాంఛకుండుటగాని కర్తృత్వములేనట్లు).

6. మహర్షయస్సప్త పూర్వే చత్వారో మనవస్తథా
మద్భావా మానసా జాతా యేషాం లోక ఇమాః ప్రజాః. 6

పదా:- లోక = లోకమునందు, ఇమాః ప్రజాః = ఈ ప్రజలు, యేషాం = ఎవరియొక్క (ఎవరి అయిదున్నారో వారి), పూర్వే = పూర్వులైన, మహర్షయః = మహర్షులు, సప్త = ఏడుగురును, తథా = అటులనే, చత్వారః = నాలుగురు మిగిలిన మనువులు (మొదటివారు)ను, మద్భావాః = నా యొక్క భావము (ప్రేమభావము) గలవారై (మన్నూర్చిన భావము, భక్తి గలవారై), మానసా జాతా = నా యొక్క మనస్సంకల్పములవలన పుట్టిరి.

తా:- లోకమునం ది ప్రజలు యెవరియొక్క సంతతిలోదున్నారో అట్టి పూర్వులైన సప్తమహర్షులున్ను, వీరికంటెను పూర్వులు మేరులున్ను, మనువులు నలుగురున్ను వీరియొక్క భావము (ప్రేమభావము) గలవారై వీరియొక్క మనస్సంకల్పము వలనే పుట్టిరి.

వ్యాఖ్య:- సప్తర్షులు — 7 మంది
మనకాదులు — 4 మంది
మనువులు — 14 మంది

వీరందరు చాల పూర్వీకులు. వీరు భగవంతునియొక్క సంకల్పముచే మర్త్య మించినవారు. వీరిమండిదియే ప్రపంచములోని మనుజులందరున్ను పుట్టిరి. అనగా వీరు మానవులునులని భావము. వీరందరు భగవద్భావము గలిగియున్నవారై అయిదున్నారు. అనగా భగవద్భక్తి, ఆత్మజ్ఞానము కలిగియుండిరని అర్థము. ఈ శ్లోకము ద్వారా ఈ క్రింది రహస్యములు బోధింపబడుచున్నవి.

(1) భగవంతుడు అపార శక్తిసంపన్నుడయిదు, సంకల్పముచేతనే అతడు ఈ జగమును, లోకములనూని సృష్టించియుండినియు 'మానసా జాతా' అను వాక్యముచే తెలియుచున్నది. ఇట వేర్కొనబడిన సప్తమహర్షులు మున్నగువారందరిని భగవానుడు తన సంకల్పముచేతనే సృష్టించిన వారైరి. అట్టి సర్వశక్తిమంతునకు అంతరిమంచి వారి యెడల భక్తిభావము గల్గియుండుటయే జీవుల కర్తవ్యము.

(2) పైన చెప్పిన మహర్షులు మున్నగువారందరున్ను పామన్యులుకారు. భగవద్భావములు. నిర్మల దైవశక్తిసంపన్నులు. కనుకనే వారినిగూర్చి 'మద్భావా' అని వచించబడినది. అనగా వీరంతరము దైవభావముతో గూడియుండువారు, అత్మజ్ఞానసంపన్నులు, అనిర్దేశ్యమహిమాన్వితులని అని అర్థము. అట్టి మహామహాత్ములందరిని ఈ జనులందరును పుట్టిరని ఇటు చెప్పబడినది. అట్లైన వారికి అనంతమైన వీరు భగవద్భావసంపన్నులై యుండుట విచిత్రముకాదా! వీరిన్ను వారినికి (వారి పేరు ఎవరి) భగవద్భావయుక్తులై యుండునట్లు మాత్రమే శోధింపుము. లేకున్న వారికి బుద్ధి అజ్ఞానులై యుండుట పాపాన్నదముగ నుండును. ఎవ్వారును నిరంతరము దైవభావసంయుక్తులై, ఒక్క క్షణమైనను భగవద్విస్మృతి లేకుండిరో అట్టివారికి అనంత అనిర్వచనీయ దివ్యవ్యామోహమునందుటకే కొట్టుకొనుట వ్యర్థప్రాపంచిక లోభమున్నతలాడుటను పట్టి (వేదాంతు భగవానుడు ఒక నిమిత్తమేని వ్యవహారం దుఃఖ ఎంత శోచనీయము! కావున అందరున్ను తమ పూర్వీకులను మహర్షులను

న్మరించి దైవసంబంధమగు ఉత్తేజమును బడయుదురుగాక! ద్విజులు సంధ్యావందనము చేయునపుడు చిట్టచివర ప్రవర చెప్పునందర్భమున తమ గోత్రమూలపురుషాదులను సంస్మరింపులు విధియై యున్నది. దీనిలాభము తమ వంశమందలి అట్టి మహర్షులను స్మరించి వారివలె తామున్నూ జ్ఞానదవమొంది తరించవలెననియే యుగును. మఱియు వారి వంశమందు ఎందరో ధీశక్తిసమన్వితులు ఉద్యోగులు, అధికారులు, విద్వాంసులు ఉన్నప్పటికిని ఆ బుద్ధిలనే స్మరించుచుండుటవలన జ్ఞానదవమే జీవుని కడతేర్చునదిగాని తక్కిన శక్తిసంపదలు కావియు దీనినే వ్యక్తముగుచున్నది.

(3) ఇక మూడవ విషయము — ఈ సమస్తప్రజలున్ను వైన దెల్పిన మహర్షులందియే తద్భవించిరని చెప్పుటవలన వీరి మూలపురుషులు వారేయని వ్యక్తపడుటంబట్టి ఇక ఎవరున్ను తాము అల్పులమని, అల్పజాతికి చెందినవారమని దిగులుపడవలసిన అవసరములేదు. ఏ జాతికి, మతమునకు, వర్ణమునకు చెందినమ అందఱున్ను మహర్షుల సంతానమే అని తలంచి దైవోత్తేజమును పొందవలెను. ఆ మహర్షులయొక్క పవిత్ర చర్యము ఈ ప్రజలందఱియందును ప్రవహించుచున్నది. ఇట్టి సత్యమువెఱిగి జనులు ధైర్యోపేతులై తమ వైదుర్యాల జ్ఞానదవమును, దైవవారసత్యమును అనుభవించవలెను. అది ఏ ఒక్కరి పాత్తుకాదు. దానిపై సర్వులకును హక్కుగలదు. చండాలుడను తగిన యత్నముచేసినచో ఆ పాత్ర సమర్థవంతుడగలడు. ఈ సత్యమును బోధించుటకే కాలోలు శ్రీకృష్ణపరమాత్మ జనుల వంశపారంపర్యము వీరు వర్ణించినవారైరి. సర్వులకు అమ్మ మహర్షుల దైవసంపత్తికి సమానవారసులని బోధాయించి భగవానుడు చెప్పెనని. కాబట్టి ఎవరైన 'మీవూర్వీకులెవ' రని ప్రశ్నించిన వలని సామాన్యవ్యక్తియని చెప్పక 'వావూర్వీకులు సప్తర్షులు, నవకాదులు, మనువులు' అని సంబావధముగ చెప్పవలెను. తామ అల్పుడని తలంచువారు అల్పుడే యగును. తామ సవిత్రుడని, బుసినారమని తలంచువాడు శుద్ధుడెయగును. కాబట్టి జనులందఱును వారి వారి మూలపురుషులను అమ్మహర్షులను ప్రతిదినము స్మరించుకొని వారివలె భగవద్భావయుతులై సంపారజీవితమును విచ్ఛిన్నమొనర్చుకొని పరమశాంతిని అనుభవించుదురుగాక!

ఇచట తెలుపబడిన పూర్వజులలో నవకాదులు జనులకు నివృత్తిమార్గమును, మన్వా దులు (పరంపూర్వజులు) ప్రవృత్తిమార్గమును లోకమునకు బోధించిరి. ఇందు మొదటివారు గురుపరంపరకును, రెండవవారు వంశపరంపరకును మూలపురుషులు. ఆ మూలపురుషులను కూడి భగవంతుని మానసపుత్రులనగను — సర్వజనులును భగవంతుని బిడ్డలేయని విమర్శించుటకై వచ్చును. ఇచ్చట నవకాదులు పలుగురు వైవస్వతమన్వాదులుగుటచే 'వారికి పుట్టిరి' అను వాక్యమునకు 'వారికి జన్మించిరి' అని అర్థము చెప్పుకొనవలసినయున్నది.

ప్రః- ఈ ప్రపంచమంతటి జనులందఱున్ను ఎటికి చెందిన వారిరి?

ఉ:- (1) సప్తమహర్షులు (2) నవకాదులు (3) మనువులు — వీరికంత పుట్టిరి.

ప్రః- ఆ మహాపురుషు లెవ్వరు?

ఉ:- విరంచి భగవద్భావ సంయుతులు.

ప్రః- ఆ మూలపురుషు లెట్లు జనించిరి?

ఉ:- భగవంతునియొక్క సంకల్పమునే.

అ॥ ఈ ప్రకారముగ భగవద్విభూతి వెలుంగువానికి కలుగు మహోత్తర ఫలితమును వరించుచున్నారు —

7. ఏతాం విభూతిం యోగం చ మమ యో వేత్తి తత్త్వతః
సోవికల్పేన యోగేన యుజ్యతే నాత్ర సంశయః. 7

టీ:- మమ = నాయొక్క, ఏతామ్ = ఈ, విభూతిమ్ = ఐశ్వర్యమును, (విస్తారమును, సృష్టిమహిమను), యోగమ్ చ = యోగమును, (అలౌకికశక్తిని), తత్త్వతః = యథార్థముగా, యః = ఎవడు, వేత్తి = తెలిసికొనుచున్నాడో, సః = అతడు, అవికల్పేన = చలించని, యోగేన = యోగముతో, యుజ్యతే = కూడుకొనుచున్నాడు, అత్ర = ఈ విషయములోండు, సంశయః = సందేహము, న = లేదు.

తా:- నాయొక్క విభూతిని (ఐశ్వర్యమును, విస్తారమును), యోగమును (అలౌకికశక్తిని), ఎవడు యథార్థముగ తెలిసికొనుచున్నాడో అతడు నిశ్చలమగు యోగముతో కూడుకొనుచున్నాడు. ఇందెయములేదు.

వ్యాఖ్య:- ఈ ప్రకారముగ భగవద్విభూతిని (సృష్టిమహిమను) యథార్థముగ ఎవ రెఱింగునో, సమస్తజగత్తు భగవంతునిండియే ఆవిర్భవించినదని చెప్పగ తెలిసికొనునో అతడు నిశ్చలమగు యోగముతో, (భగవద్ధ్యానముతో, దైవనిష్ఠతో) కూడి యుండునని ఇట చెప్పబడినది. 'తత్త్వతః' (యథార్థముగ) అని తెలుపబడినందువలన భగవద్విభూతిని, యోగమును యథార్థముగ తెలుంగవలెనేకాని అన్యవిధముగాదు. అనగా భగవంతుడొకడే నిత్యము, వానినుండియే జగదాదులన్నియు ప్రభవించినవని తెలిసికొను టయే వాస్తవజ్ఞానము. అట్టెఱిగినవాడు అవ్యయుడగు ఆ పరమాత్మనే పొందుటకు కృతనిశ్చయుడై నిశ్చలధ్యానయోగముతో, దృఢనైష్ఠికముతో కూడియుండును. 'అవి కల్పేన' (నిశ్చలముగు) అని చెప్పబడుటవలన అతడిమనసులోనికి ధ్యానమున్, యోగము,

దైవవిభూతిని మాత్రము చలించనివిధము ఇటు దృశ్యమునైకి అటు దైవము వైపు తిరుగులాడువిధంకాదనియు స్పష్టపరుచుచున్నది. 'న సంశయః' (సందేహములేదు) అని పలుకుటలోనే వాక్యములోని సత్యత్వము లెస్సగ విరూపించ బడినట్లైనది. కావున ముముక్షువు భగవద్విభూతిని బాగుగ తెలిసికొని తత్వరితముగ విశ్వరూపము ధ్యానమున్నవనలంచించి భగవత్సాక్షాత్కారమైకి యత్నించవలయును. ఇటుల 'యః ఎవడు' అని యచ్ఛబ్దప్రయోగము చేయుటలనే (జాతిమతభేదములేక) ఎవరైనను సరియే భగవద్విభూతిని గూర్చి బాగుగనెఱింగినచో విశ్వరూపయోగమును బడయగల్గుచున్నాడని స్పష్టమగుచున్నది.

ప్రః- దైవమెంతయైన విశ్వరూపయోగ మెవరికి సిద్ధించును ?

ఉ:- భగవద్విభూతిని యథార్థముగ నెఱింగినవారికి.

అ॥ ఈ ప్రకారముగ భగవద్విభూతిని, భగవత్తత్వమును బాగుగ తెలిసికొనిన భక్తులు నిర్మలభక్తితో వానినివి పేరించుదురని రెండు శ్లోకములద్వారా తెలుపుచున్నారు—

8. అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే
ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః॥ 8

పదార్థ:- అహమ్ = నేను, సర్వస్య = సమస్తమునకును, ప్రభవః = ఉత్పత్తికారణమైనవాడను, మత్తః = నానుండి, సర్వమ్ = సమస్తము, ప్రవర్తతే = ప్రవర్తించుచున్నది (నడచుచున్నది), ఇతి = అని, మత్వా = తెలిసికొని, బుధాః = తెలివిగలవారు (విజ్ఞులు), భావసమన్వితాః = పరిపూర్ణభక్తిభావముతో గూడినవారై, మామ్ = నన్ను, భజన్తే = భజించుచున్నారు (ఉపాసించుచున్నారు).

తాత్పర్యం:- 'నేను సమస్త జగత్తునకును ఉత్పత్తికారణమైనవాడను, నా వలనే ఈ సమస్తము నడచుచున్నది' అని ఏకీకరణంతులు తెలిసికొని పరిపూర్ణభక్తిభావముతో గూడి నన్నే భజించుచున్నారు.

వ్యాఖ్యా:- భగవంతుని ధ్యానించువారు, సేవించువారు, వారి నామమును జపించు వారు చాలమంది కలరు. కాని 'భావము'తో గూడి అనగా నిర్మల భక్తితోను, శ్రద్ధతోనుగూడి ఆ కార్యమును చేయువారరుదు. అయితే అట్టి భక్తిశ్రద్ధ భగవానుని ఎట్లు కలుగగలదు? వారి సృష్టిమహిమను, విభూతివైవిధ్యమును ఎఱింగినపుడు. ఓ మనుష్యుయొక్క విలువ బాగుగ తెలిసినపుడే దానిపై మమకారము శ్రద్ధ ఉదయించును. అట్లే భగవానుడు సమస్త జగత్తునకును మూలకారుడు; వారివలనే సమస్తము ప్రవర్తించుచున్నది. (మత్తః సర్వం ప్రవర్తతే) - అని ఎవరు తెలిసికొనునో ఆ వీ పరమేశ్వరునిపై అచంచల విశ్వాసము కలుగుచున్నది, అత్తఱి యీతడు పరమభక్తితో

వారిని పేరించదొడగును. 'భావసమన్వితాః' అనుదాని యుర్మమిదియే. భగవద్విభూతిని, భగవత్తత్వమును బాగుగ తెలిసికొనినవారికే భగవానునిపై అపారశ్రద్ధాభక్తులు కలుగును. కావుననే వారు భావసమన్వితులై, అనగా శ్రద్ధాభక్తియుతులై భగవంతుని ధ్యానించి అచిరకాలములో భగవత్సాక్షాత్కారం పొందుదురు.

ఈ శ్లోకమందు తెలిపిన 'భావ' మనునది ఆత్మసాక్షాత్కారానికి అత్యావశ్యకమైయున్నది. అది తపోశీలాది గుణసంపదలందిది. గుణములేని తపోశీలి కాలిపాటి శక్తియు సమ్మేళనాది ఫలమును పొందినవాడు. అట్లే జపమందుగాని, ధ్యానమందుగాని మంత్రముతోపాటు మంత్రార్థచింతనముకూడ నుండవలెను. అదియు శ్రద్ధతో గూడి యుండవలయును. కావున ఇటుల తెలుపబడిన 'భావసమన్వితాః' అనుపదమును ముముక్షువు అతిజాగ్రత్తతో గమనించవలెను. ఇదిలేనికారణముననే అనేకుల ధ్యానములు నిష్ఫలతమును గలుగజేయుట మొక్కపోవుచున్నవి. ధ్యానము కుంటితముకాక యుండవలెనన్న 'భావసమన్వితులై' యుండవలయును. భావము కలుగవలెనన్న భక్తి ఉదయించవలెను. భక్తి ఉదయించవలెనన్న, దైవతత్వమిట్టిది, దైవమహిమ ఇట్టిది అని స్పష్టముగా తెలిసియుండవలెను. ఈ రహస్యములన్నియు ఈ శ్లోకమున చక్కగా విశదీకరించబడినవి.

ప్రః- ఈ సమస్తజగత్తునకు ఉత్పత్తికారణమేది? ఎవరివలన ఈ సమస్తము ప్రవర్తించుచున్నది?

ఉ:- పరమాత్మయే — పరమాత్మవలనే ఈ జగత్తంతయు నడచుచున్నది.

ప్రః- భగవానుని ఏ ప్రకారము ధ్యానించవలెను? పేరించవలెను ?

ఉ:- భక్తిభావముతోగూడి, శ్రద్ధతోగూడి.

ప్రః- అట్టి శ్రద్ధాభక్తులు లేనివారు వెట్టి కలుగగలరు ?

ఉ:- భగవత్తత్వము, భగవద్విభూతి బాగుగ తెలిసికొనినపుడు. అనగా పరమాత్మయే ఈ సమస్తమునకు కారణభూతుడు, అతనివలనే ఈ జగత్తంతయు ప్రవర్తించుచున్నది అని తెలిసినపుడు.

అ॥ అట్టి భక్తులు ఏ ప్రకారము దైవచింతనయందు కాలము గడుపుచుందురో చెప్పుచున్నారు—

9. మచ్చిత్తా మద్గతప్రాణా బోధయన్తః పరస్పరమ్
కథయన్తశ్చ మాం నిత్యం తుష్యన్తి చ రమన్తి చ॥ 9

పదార్థ:- (తే = వారు), మచ్చిత్తా = నాయందు మనస్సులగలవారును, మద్గతప్రాణాః = నన్నే పొందిన ప్రాణములు (ఇంద్రియములు) గలవారును (తే = వాండిటం ప్రాణములర్పించినవారును)

అయి), మామే = మమ్మునూర్చి, వరివ్యరమే = ఒకరికొకరు, బోధయన్తః = బోధించుకొనుము, కథయన్తశ్చ = ముచ్చటించుకొనుము, నిత్యమ్ = ఎల్లప్పుడును, తుష్యన్తి చ = సంతృప్తినొందుచున్నారు, రమన్తి చ = ఆనందించుచున్నారు.

తా:- (వారు) వాయందు మనస్సుగలవారును, నన్ను బొందిన ప్రాణములు (ఇంద్రియములు) కలవారును, (శేష వాములైన ప్రాణము వర్ణించినవారును) అయి, మమ్ను గూర్చి పరస్పరము బోధించుకొనుచు, ముచ్చటించుకొనుచు ఎల్లప్పుడును సంతృప్తిని, ఆనందమును బొందుచున్నారు.

వ్యాఖ్య:- భగవద్భక్తికలవా రెట్లు ప్రవర్తించెదరో ఈశ్లోకమున చక్కగ తెలియజేయుబడినది. సామాన్యమనుష్యులయొక్క మనస్సు, చిత్తము, ప్రాణము, ఇంద్రియములు — అన్నియు ప్రాపంచికవిషయములందే తిరుగాడును. కాని భగవన్మహిమను గుర్తెఱిగిన మహాపురుషులయొక్క యీ కరణములన్నియు పరమాత్మయందే సంలగ్నములైయుండును. ఏ ఇక్ష్యమునైనను పొందవలెనన్న, మనస్సు తదేకనిష్ఠతో దానిని గూర్చియే చింతన చేయుచుండవలెను. (అది ప్రాపంచికలక్ష్యముకాని, దైవలక్ష్యముకాని). అట్టిమహా పురుషులగు లౌకికవిద్వాంసులందును, జ్ఞానులు శాశ్వతమగు దైవవస్తువునందును తమ దృష్టిని కేంద్రీకరించుచుందురు. భక్తులు, జ్ఞానులు, పరమభాగవతోత్తములు భగవానుని అవ్యయత్వమును, మహిమను గుర్తెఱిగినవారై ఎల్లప్పుడు ఆ పరమాత్మను గూర్చియే ఒకరికొకరు బోధించుకొనుచు చెప్పుకొనుచుందురు. ఇదియే బ్రహ్మజ్ఞానమనబడును. వారేది మాట్లాడినను, అది దైవసంబంధమైన విషయమే అయియుండును. అన్య మగు దేవిగూర్చియు వారు ప్రసంగించరు; దేవియందు జనులకు మిక్కుటమగు ప్రీతియుండునో దానినిగుఱించియే వారు రోజంతయు ప్రసంగించుకొనుట లోకములో ప్రసిద్ధమైయున్నది. సామాన్యులకు క్షుద్రములగు ప్రాపంచికవస్తువులందే ఎక్కువప్రీతి యుండుట గావున వారెప్పుడు వేరుతెరచినను తత్సంబంధమైన వాక్యములే, ప్రసంగములే వస్తుండును. కాని భక్తులయొక్క ప్రవర్తన అట్లుండదు. వారి త్రికరణములు దైవ మునందే అర్పితములైయుండును. కావున వారేదిచేసినను, మాట్లాడినను, తలంచినను, అంతయు దైవసంబంధమైనదిగనే యుండును. వండినవండును ఎక్కడ కొనినను తీసిగనేయుండునట్లును, కనుమును తన చుట్టు పరిసరమును వెదజల్లునట్లును వారి ఉపాసనుండి యెల్లరకు దైవగంధమే వినిర్గతమగుచుండును.

'బోధయన్తః పరస్పరమ్' — ఒకరికొకరు బోధించుకొనుటవలన, తత్త్వము దృఢపడ గలదు. అత్మజ్ఞ సంభాషణము దనకన్నను ఉదయింపను; వెక్కి దృష్టికోణములలోని వివాదింపను పిండవించును. కావున ముముక్షులకు పరస్పర సత్సాహచర్యము (సాధుసంగతి, సాధు సేవనము).

'నిత్యం తుష్యన్తి రమన్తి' — అని చెప్పినందువలన అట్టి భాగవతులందు పరమ సంతృప్తి, పరమానందము ఏదియోయొకకాలమున గాదనియు ఎల్లకాలముండును తాండ వించుచుండునని యు విశదమగుచున్నది. దైవాయత్తచిత్తులకు అశాంతిగాని, దుఃఖముగాని ఏలకలుగును? శాశ్వతవదార్థము (అత్మ, దైవము) ఆశ్రయించినవారికి అవంతుష్టిగాని, దుఃఖముగాని ఏకోశమందును గలుగనేరదు.

'మద్గతప్రాణాః' — భగవద్విభూతి వెలిగిన మహాపురుషులు తమ జీవితమును ఆ పరమాత్మకొఱకే అంకితము చేసినవారు. దైవప్రాప్తికి తమ ప్రాణములనుగూడ ఒడ్డువారు. దైవరూపలక్ష్యమును పొందులకై తమప్రాణమునుసైతము బలిదానము చేయుటకు సంసిద్ధులైయుందురు. అట్టి తీవ్రనిశ్చయము, తీవ్రత్యాగము కలిగినప్పుడే ఇక్ష్యము సులభముగ చేకూరగలదు. వ్యర్థ వ్యర్థ అభ్యుదయేచ్ఛలముంచేత, అల్పత్యాగ ములచేత, అస్థిరభావములచేత అత్మ (దైవము) లభించుట దుష్కార్యము. (త్యాగేనైకే అమృతత్వమానశుః). ఇక్ష్యసాధనమున ప్రాణమునుకూడ అర్పించునంతటి దృఢమును పట్టుదలచేతనే దైవము సాక్షాత్కరింపబడగలదను విషయు మనకు పాందువరుపబడినది. లోకములో కొందఱు రాజ్యముకొఱకు, సంపదలకొఱకు, తమప్రాణములనుసైతము పర కుగానక ప్రయత్నములుచేయుచున్నారు. కాని పరమాత్మవిషయము వానికంటెను మహోన్నతమైనది. అనంతసుఖమును అది ప్రసాదించునది. కనుకనే మహాపురుషులు తమ మనఃప్రాణేంద్రియములన్నిటిని తత్ప్రాప్తియందే వినియోగించుచున్నారు.

ఈశ్లోకమందు పరమార్థపాఠకు లెట్లు ప్రవర్తించవలెనో వారు తమదినచర్య యెట్లు గడుపవలెనో, ఏమిమాట్లాడవలెనో, ఏమిచేయవలెనో, అంతయు చక్కగ తెలుపబడినది. కావున ముముక్షువు లాప్రకార మనస్సంచి బ్రహ్మానుభూతిని బడయువలయును.

ప్ర:- భగవద్విభూతి వెలిగిన మహాపురుషు లెట్లు ప్రవర్తించెదరు ?

ఉ:- (1) దైవమందే సంలగ్నములైన చిత్తము, ప్రాణము, ఇంద్రియములు కలిగియుందురు.

(2) పరస్పరము దైవమునుగూర్చియే సదా బోధించుకొనుచు ప్రసంగించుకొనుచుందురు.

(3) అట్టి దైవవిహారణగానించుకొనుచు పరమతృప్తిని, ఆనందమును బొందుచుందురు.

ప్ర:- దివిలిప్తి పాదకుడగువాడు మోక్షప్రాప్తికై యే ప్రకారమూహించవలెనని నిశ్చయించుచున్నది?

ఉ:- పైనతెల్పినప్రకారము పరంతర అభ్యాసకలిగియుండు కాలమునకియుపాయమని నిశ్చయించుచున్నది.

ప్ర:- పూర్ణనిష్ఠప్రాప్తి యెట్లు ?

ఉ:- వివరింపబడుచున్నది.

ప్ర:- ముముక్షువు దేనిగూర్చి ధ్యానించుకొనుచుండవలెను ? మాట్లాడుకొనవలెను ?

ఉ:- భగవత్తత్త్వమునుగూర్చి.

ప్ర:- పాలకుడు తన చిత్తమును ప్రాణమును ఇంద్రియములను దేనియందు అగ్నముచేయ వలెను?

ఉ:- పరమాత్మయందు.

॥ నిరంతరము భక్తితో తమ్ము భజించువారికి జ్ఞానయోగమును బహూకరించునని భగవానుడు రెండు శ్లోకములద్వారా తెలియ్చుచున్నారు—

10. తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్
దదామి బుద్ధియోగం తం. యేన మామువయాన్తి తే. 10

పదవిభాగము:- సతతయుక్తానామ్ = ఎల్లప్పుడు వాయందు మనస్సుగలవారై, ప్రీతిపూర్వకమ్ = ప్రీతితో, భజతామ్ = (నన్ను) భజించునట్టి, తేషామ్ = వారికి, అహమ్ = దేవుడ, తమ్ = ఆట్టి, బుద్ధియోగమ్ = జ్ఞానయోగమును (ఆత్మానాత్మవివేచనశక్తిని), దదామి = ఇచ్చుచున్నాను.

తా:- ఎల్లప్పుడు వాయందు మనస్సుగలవారై, ప్రీతితో నన్ను భజించునట్టివారికి — దేనివే వారు నన్నుపొందగలరో — ఆట్టి జ్ఞానయోగమును (ఆత్మానాత్మ వివేచనాశక్తిని) ప్రసాదించుచున్నాను.

వ్యాఖ్యా:- భగవంతుని ప్రీతితో నిరంతరము సేవించువారికి కలుగు మహోత్తర ఫలితమును వివరించబడినది. ఆట్టి పరమభక్తులకు చక్కటి జ్ఞానయోగమును తాము ప్రసాదించెదనని భగవానుడు మరువుచున్నారు. ఆ యోగము దేవుని పరమాత్మ భజనవేర్పుపట్టి నిరుపమసామర్థ్యము కలది అయియున్నది. అయితే ఇట్టి మహోన్నత ఫలము చేకూరవలెనన, దానికి యోగ్యత, అర్హత కావలసియున్నది. ఆ యోగ్యతను విరూపించుటకై ఇచ్చట రెండుక్రియలు ప్రస్తావించబడినవి—

(1) నిరంతరము పరమాత్మయందు చిత్తమును వెలకొల్పుట

(2) ప్రీతిపూర్వకముగ భగవంతుని భజించుట — అని.

ఈ రెండిటిలో మొదటిదానియందు 'నిరంతరము' (సతతయుక్తానాం) అని చెప్పబడినది. కొంతసేపు మాత్రము దైవమును చింతించుట చాలదనియు, ఎల్లకాలమందును చింతించవలెనెడియు దోచినందువలన ఆట్టిస్థితి క్రమముగ అభ్యసించవలెను. లోకములో వెక్కిరు దృశ్యవిషయములందే తమచిత్తమును లగ్నముచేయుచున్నారుగాని భగవంతుని

యందుకాదు. ఒకవేళ కొందలు దైవమందు మనస్సును నిలిపినను, ఎల్లకాలముండును నిలువువారరుదు. అందును ప్రీతిపూర్వకముగ, భక్తిపూర్వకముగ నిలువువారింకను అరుదు. భగవానుని నిరంతరము ధ్యానించినను, శ్రద్ధ, ప్రీతి, భక్తి అందు కలియునో ఆ ధ్యానము ఎక్కువఫలితము పీయుటుగనుక 'ప్రీతిపూర్వకముగ' సేవించవలెనని రెండవ దానిలో చెప్పబడినది. పారశాలలో ప్రవేశమున్న ఉత్తీర్ణుడైన విద్యార్థికి అధికారులు గొప్పబహుమతి వెల్లనంగుదురో అట్లే శాస్త్రప్రకారముగ ప్రీతిపూర్వకముగ నిరంతరము తమ్ము సేవించువారికి, ధ్యానించువారికి భగవానుడు తన కరకమలములద్వారా బుద్ధియోగము (ఆత్మానాత్మవిచారశక్తి) అను గొప్పపురస్కారము వొసంగుచున్నారు. ఓహో! ఎంతటి గౌరవము! ఆ భక్తుని దుర్భస్సె మెట్టిది! అనేక జన్మార్జిత పుణ్యపుంజము వలించి ఇట్టి భాగ్యరేఖగ పరిణమించివచ్చుగుము.

భగవానుడు భక్తువశంగు ఆ బుద్ధియోగము సామాన్యమైనదికాదు. తీపుని శివ నిగ నొనర్చును. వరుని వారాయుణునియొద్దకు చేర్చును. కనుకనే 'మాం ఉపయాన్తి' (దానిద్వారా వారు నన్ను చేరుచున్నారు) అని చెప్పబడెను. ఆబుద్ధియోగముద్వారా జనులు తన్ను 'తప్పక చేరగలరని భగవానుడు వాగ్దానము ఇచ్చిరి. 'బుద్ధియోగ' మనగా నేమి? బుద్ధి (Brain) కి చెందిన యోగము అనగా విచారణాపరంపరయగు యోగము (The yoga of discrimination) అని అర్థము. దీనినే జ్ఞానయోగ మందురు. 'ఇది ఆత్మ, ఇది అనాత్మ; ఇది నిత్యము, ఇది అనిత్యము; ఇది దృక్కు, ఇది దృశ్యము' - అని యిట్లు వివేచించి చూపునదే ఈ యోగము. శరీరమును, ఉపాధిని ఆత్మనుండి వేఱుపరచునదియే ఈ యోగము. దీనిని పొందినవాడికి ప్రపంచములోని ప్రతివస్తువును విడదీసి 'అస్తి, భాతి, ప్రియ'ములను (సత్, చిత్, ఆనందములను) గ్రహించి 'నామ, రూప'ములను త్యజించగలడు.

ఇట్టి బుద్ధియోగము, జ్ఞానయోగము ఎవరికి లభించుచున్నది? ప్రపంచములో అనేక కోట్లమంది జనులున్నట్టికిని ఎవరు భక్తితో, ప్రీతిపూర్వకముగ నిరంతరము భగవంతుని ఆరాధించుచున్నారో అతనికి మాత్రమే లభించుచున్నది. భక్తియే జ్ఞానముగ పరిణమించిపోవుచున్నది. భక్తియను పువ్వును విసిపించి జ్ఞానపుళోత్పత్తికి దారితీయుచున్నది. కొందఱిట్లు ప్రశ్నించుచున్నారు — "ఆత్మ పంచకోశాంతర్గతముగ నున్నాడని చెప్పారుగదా! మే మెవ్వరిను ఉద్దుగుగ చేపుచే — అనగా విగ్రహామునో, మూర్తినో పూజించుచున్నామే; మాకాయంతర్భస్సె ఎవరు కలుగగలరు? విగ్రహారాధన మొదలగువానిద్వారా బాహ్యమున పూజ జరుపు మాయిక్కడ్డస్సె అంతరంగమందుగల ఆత్మనైపుణ చెప్పరు మరలగలరు? హారము విరాకారముగ ఎవరు పరిణమించగలరు? బాహ్యహారదస్సె అంతరంగవిరాకారదస్సెగ ఎవరు మార్చుకొందగలరు? విగహామును

ధ్యానమునగా మేము ధ్యానించునది, అట్టితో అంతరమునగల పరమాత్మను మేమెట్లు పొందగలము?" - ఈ మొదలగు ప్రశ్నలన్నిటికిని ఈ శ్లోకమున చక్కటి సమాధాన మొసంగబడినది. 'శిష్యుడా! ఆ ప్రకారమే కొంతకాలము నిర్విరామముగా (సాకారముగ) నన్ను అర్చింపుము. సేవింపుము. అయితే ప్రీతితో సేవింపుము. శ్రద్ధతో, భక్తితో సేవింపుము. నిరంతరము సేవింపుము. దానిచే నేను సంతుష్టుడనై, అట్లు నన్ను సేవించునట్టి ప్రీతిపొందినవారలై నిర్మలులగువారలకు తగిన బుద్ధిబలమును, జ్ఞానయోగమునకు తగిన శక్తిని, ఆత్మానాత్మవిచారణకు తగిన ప్రజ్ఞాపాటవమును ఒసంగెదను. దానిద్వారా నీవు నన్ను తప్పక పొందగలవు' అని భగవానుడు కరుణతో ఏతదు వచించిరి. దీనిచే పైన ప్రశ్నించినవారి సంశయములన్నియు పటాపంచలైపోయినవి. భగవాను డిచట భక్తులకు గొప్ప అభయమొసంగిరి.

మరియు అప్రకారముగ తీవ్రసేవ భక్తులనుగాని భగవత్కరుణచే బుద్ధియోగము లభించునో ఆ క్షణమునుండి యాతడు నిరాకారపరమాత్మనైపునకు మొగ్గుచూపి అట్టి ఆత్మయొక్క అద్వైతమందును, నిరాకారమందును దత్తచిత్తుడై యుండును. ఇదియే భక్తి జ్ఞానముగ మారునట్టి సుముహూర్తము. 'మా భక్తియోగము శ్రేష్ఠము, మా జ్ఞానయోగము శ్రేష్ఠము' అని కొట్లాడుకొనువారికి, 'భక్తికంటె జ్ఞానము గొప్పది, జ్ఞానము కంటె భక్తి గొప్పది' - అని వితర్కించుకొనువారికి భగవాను డీశ్లోకమున గొప్ప గుణపాఠమును నేర్పిరి. రెండును అవసరములే. మోక్షమునకు రెండును సహాయభూతములే. రెండిటికిని అవినాభావసంబంధము కలదు. వాస్తవముగ రెండును ఒకేవస్తువై యున్నవి; రెండిటికిని భేదములేదు. మొదటిదియగు భక్తి కాలాంతరమున రెండవదియగు జ్ఞానముగ మారగలదు. ఆ మారునట్టి లగ్నమేదియో, సుముహూర్తమేదియో ఈశ్లోకమున చక్కగ తెలుపబడినది. భక్తి పరిపక్వమగు సమయమే ఆ సుముహూర్తము. 'దాసోఽహ'మే కాలాంతరమున 'సోఽహ'ముగ మారును. 'దదామి బుద్ధియోగమ్' (నేను బుద్ధియోగము నిచ్చెదను) అని అసందిగ్ధముగ చెప్పుటవలన ఈమార్పునకు భగవానుడే కారణభూతుడని స్పష్టమగుచున్నది. సమస్తచరాచరప్రాణికోట్లయొక్క మోక్షకర సంకల్పమునుగూడ భావనాగరూకతతో పరిశీలించుచుండు పరమాత్మ, భక్తునియొక్క హృదయక్షేత్రము నిర్మలభక్తిచే పరిప్లావితమగుటగాంచి అట్టి సుక్షేత్రమున 'బుద్ధియోగ'మను (జ్ఞానయోగమను) బీజమును నాటును. అదియే మోక్షవృక్షముగ ప్రవృద్ధమగును. అట్టి ఆ జ్ఞానయోగమే మోక్షసౌధమునకు తీసుకొనిపోగలదు. 'దదామి' (తప్పక ఇచ్చెదను) అని వాక్రుచ్చుటలో భక్తులపై భగవానునకు గల అపారకరుణ వ్యక్తమగుచున్నది. 'నిర్మలభక్తియను మార్గమును నీవవలంబించినచో బుద్ధియోగము (జ్ఞానయోగము) అను అలౌకిక మోక్షప్రద పదార్థమును నీ కొసంగెదన'ని భగవానుడు అభయమొసంగుచున్నారు. సాధ్యవస్తువు నపేక్షించువారు సాధనము తప్పక చేయవలసియున్న సాధ్యము

మోక్షమును, భగవత్సాయుజ్యమును కాంక్షించువారు అభ్యసించవలసిన బుద్ధియోగము (జ్ఞానయోగము)ను, దానికి కారణభూతమగు నిర్మలభక్తిని తప్పక సంపాదించవలెనని ఈశ్లోకముద్వారా వ్యక్తమగుచున్నది. భక్తి మొదటిసోపానమైనదగుటచే, ప్రథమమున దానిని ఆశ్రయించి తద్ద్వారా భగవత్కృపచే జ్ఞానముపొంది మోక్షభాగులు కావలయును.

ప్ర:- మోక్షము (భగవత్సాయుజ్యము) ఎట్లు లభించును ?

ఉ:- బుద్ధియోగముచే (ఆత్మానాత్మ విచారణారూప జ్ఞానయోగముచే)

ప్ర:- అట్టి బుద్ధియోగము జీవుని కెట్లు సంప్రాప్తించును ?

ఉ:- నిరంతరము ప్రీతిపూర్వకముగ భక్తితో భగవంతుని భజించువారికి ఆ భగవానుడే దాని నొసంగును.

ప్ర:- బుద్ధియోగము (జ్ఞానయోగము) సంప్రాప్తించుటకు తగిన యోగ్యతలేవి?

ఉ:- (1) నిరంతర భగవద్భజనము (2) ప్రీతిపూర్వకముగ భగవద్భజనము.

11. తేషామేవానుకమ్పార్థ మహమజ్ఞానజం తమః
నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా. 11

పదవి:- తేషామ్ = వారలకు, అనుకమ్పార్థమ్ = దయచూపుటకొరకు, అహమ్ = నేను, ఆత్మభావస్థః = వారియంతఃకరణమునందు నిలిచినవాడనై, భాస్వతా = ప్రకాశించుచున్న, జ్ఞానదీపేన = జ్ఞానదీపముచేత, అజ్ఞానజమ్ = అజ్ఞానమువలనగలిగిన, తమః = చీకటిని (మోహాంధకారమును), నాశయామి = నశింపజేయుచున్నాను.

తా:- వారలకు (అట్టి భక్తులకు) దయచూపుట కొరకు నేనే వారియంతఃకరణమునందు నిలిచి ప్రకాశమానమగు జ్ఞానదీపముచేత, అజ్ఞానజన్యమగు అంధకారమును నశింపజేయుచున్నాను.

వ్యాఖ్య:- నిరంతరము ప్రీతిపూర్వకముగ తన్ను సేవించువారికి బుద్ధియోగమును (జ్ఞానమును) ప్రసాదించెదనని క్రిందటి శ్లోకమునందు భగవానుడు తెలియజేసిరి. ఎందుకు అట్టి బుద్ధియోగము వారలకొసంగునో అకారణ మిచట తెలియజేయుచున్నది. సదా యీశ్వర చింతనాపరులై చరించు భక్తులయెడల భగవానునకు కనికరము కలుగును. అట్టివారలకు వారికేదైన ఉపకారము చేయవలెనను ఉత్సాహము జనించును, వారి ననుగ్రహించ నెంచినట్టి వారై ప్రపంచమునందుగల సమస్తపదార్థములలో కెల్ల విలువైనదేదియో విచారించి అట్టి వస్తువును భగవత్ప్రాప్తికారణము, జననమరణరహితమగు కైవల్యము సంప్రాప్తించుటకు

అట్టి ఆత్మవిచారణయే, జ్ఞానమే (బుద్ధియోగము) అన్నిటికంటెను మేలయినది వీళ్ళందరి దానినే చూపుచు కొనుచున్నారు. ఆ జ్ఞానమెట్టిది ? ఎట్టి ప్రకాశము కలది? అది యిట్టి దివ్యమనుచుంది. ప్రకాశవానమగు లోకమిది. అజ్ఞానాంధకారమును దోగొట్టువది. అనేక అజ్ఞానితమగు తమోగుణమును, మోహాంధకారమును, అవిద్యయను చీకటిని తీవ్రవిచారణముమూండి పారద్రోలువది. అయితే ప్రపంచములోగల అన్నిదీపములకును ఈ జ్ఞానదీపమునకును చాల వ్యత్యాసము కలదు. అది అల్పప్రకాశము కలది. పైగా కొంతకాలమునకు ఆరిపోవునది. ఈజ్ఞానదీప మట్టిదికాదు. మహాప్రకాశమానమైనది. కనుకనే 'భాస్వతా' అని చెప్పబడెను. మఱియు పాపావృతిలేనిది చాల్యంధకార మును దోగొట్టునది. ఈ జ్ఞానదీపమో అంతఃకరణమందలి మోహరూపతిమిరమును నశింపజేయును. 'అజ్ఞానజం' అని చెప్పుటచేత ఆ తమస్సు అజ్ఞానమునుండియే ప్రభవించినమన్నదని తెలియుచున్నది. అది అహంకార మమకారాదిరూపమునమన్నది, తీవ్రవి వివేకవిచారణాదులకు హేతువై అవశ్యమును నిత్యమునను, నిత్యమును అనిత్యము గను తోపింపజేయుచున్నది. వ్యాదయస్థమగు అట్టి అవిద్యాంధకారమును ఈ జ్ఞానదీపము నశింపజేయుచున్నది.

అయితే ఆ జ్ఞానదీప మెట్లు లభించును ? దానిని భగవానుడే తీవులకొనియిచ్చును. అందఱికి దొరుకునా? కాదు. ఎవరు తమను ప్రీతిపూర్వకముగ నిరంతరము భజించుచున్నారో వారికిమాత్రమే ఇచ్చుచును. అట్టి పరమభక్తులపై దయుగలిగి వారిని కటాక్షించు నిమిత్తము జ్ఞానదీపమును ఈ మహాప్రకాశమును పొందికొనియిచ్చుచున్నారు. ఈ రహస్యములన్నియు ఈ శ్లోకమున చక్కగ తెలుపబడినవి.

భగవంతుని భజించినచో వారి దుష్కర్మము లణగిపోవును.

వారి దుష్కర్మములణగినచో జ్ఞానదీపము దొరుకును.

జ్ఞానదీపముకలిగినచో అజ్ఞానాంధకారము నశించును.

అజ్ఞానాంధకారము తొలగినచో దుఃఖమంతరించును.

కాబట్టి దుఃఖనివారణముకొఱకు ప్రతిజీవియు విశ్వవ్యాపకమునకో, అచంచల భక్తితో మొట్టమొదట భగవదారాధనమును గావింపవలయును. మోక్షమునొక్క శీఘ్రమార్గము అదియే ఈ భగవత్సంబంధమందే యిమిడియున్నదని ఈ శ్లోకముద్వారా స్పష్టముగ తెలియుచున్నది.

ఈ ప్రకారముగ భక్తినంయుక్తులై భగవానుని ధ్యానించువారియొక్క హృదయములు ఈ పరోక్షము మొట్ట తెలిసికొనిరి? వారు దూరములేదు. 'ఆత్మభావస్థ' — ప్రతిజీవియొక్క హృదయమునందే పరమాత్ముడు సాక్షిభూతుడై వారునేదు నివసి యిను గమనించుచున్నారు. వారు సంకల్పించు ప్రతి సంకల్పమునుగూడ వారు చక్కగ

వంశించుచుండి ఇక వారి దుష్కర్మలు ఎవరైన తొలగించక పోవలెనుగదా? కాబట్టి ఎవరును పాపకార్యములను చేయరాదు. మనస్సులోనైనను దుష్టసంకల్పములను పంక ల్పించరాదు. సైపకార్య, ధర్మకార్యపరులుకై యుండవలెను. ఏలనన ప్రతిజీవియొక్క హృదయమునందే భగవానుడు కాపురము పెట్టుకొనియున్నారని యిట్లు తెలుపబడినది (ఆత్మభావస్థం).

'వాళ్ళయామి' 'తమ్ము భజించువారి హృదయములనుగం మోహాంధకారమును నేను నశింపజేయుచున్నాను' — అని భగవానుడు అందిగ్గముగ చెప్పినపిదపను తమ కర్తవ్యమగు భగవదారాధనమును నెరవేర్చినచో పరమాత్మ తమయంతటి (మోహా నాశము) తాను తప్పక చేయు పీరుని వ్యవహరించుచున్నది. 'నేను (అట్టి తీవుల మోహాములు) నశింపజేయుచున్నాను' అని ప్రతిజ్ఞావూర్వకముగ భగవానుడు పలికినందు వలన ఇక భక్తులకు తమ బంధవిముక్తివిషయమున ఏమాత్రము సంకోచమనవలేదు. వారు చేయవలసిన మిది అనా అనవరత ప్రీతిపూర్వక, భజనము, ధ్యానమును చేయ చాలును. చెప్పుమొదలును పిరుపోయుచుండినచో ఇక ఫలవిషయమై పంచవాము పెట్టుకొన నవసరములేదు. అది వచ్చియేతీరును. అట్టి భక్తియను అనుమును పర మార్థవృక్షమునకు దోయుచుండినచో ముక్తియుమఫలము తాను కోరకనే లభించగలదు. రావి భగవానుడే తెచ్చి వానితో పెట్టుగలరు. కనుకనే 'నేనా జ్ఞానదీపమును తెచ్చి వానివ్యాదయమందలి చీకటిని (అజ్ఞానమును) నశింపజేయుచున్నాన'ని శ్రీకృష్ణు మూర్తి తెలిపినవాడైది. ఆ యుంధకారమును తీవులు వెగొట్టుకొనలేదు. దానికి భగవత్సహాయము అవసరము. కాబట్టి వారి యుగ్రహాముకై భగవద్భజన, నేవన, పూజ, ఆరాధన, ధ్యానాదులద్వారా అతిశయప్రయత్న మొనరించవలయుచున్నది.

ప్రశ్న:- తీవులకు మొక్షమెవరు లభించును ?

ఉత్తరం:- అజ్ఞానము అంధకారము తొలగినవారు.

ప్రశ్న:- అది యెట్లు తొలగును ?

ఉత్తరం:- జ్ఞానము ప్రకాశంతమగు దీపమునే తొలగును.

ప్రశ్న:- ఆ జ్ఞానదీప మెట్లు లభించును ?

ఉత్తరం:- అది భగవానునే పొందగలదును.

ప్రశ్న:- ఎలగ ?

ఉత్తరం:- ఆయన ఎంచై కటాక్షముంచునో వాకి

ప్ర:- భగవంతుని తెలిసికొనే విధానము తెలుపుము ?

ఉ:- పరంధాముని ప్రేమతో తమ్మలతించువారికి వారికిని కనిపిస్తాడు, తరు కొలుపును.

ప్ర:- మీరుచెప్పిన ఆ యా పుణ్యములను భగవంతు తెప్పు తెలిపికొనగలము ?

ఉ:- నమ్మకముతోటిమొక్క భాగవతులంటే యాత్ర చరిపించుమన్నాడు. కాపున వారిని పరంధామును, చెప్పిన అతిథు మిలితమై గ్రహించగలరు.

ప్ర:- పరాశరమహాభాగుడు (పిత) చేసుండి పుట్టిను ?

ఉ:- అడ్డుకొనుచుండి.

ప్ర:- ఆమెపేరేమిటి ?

ఉ:- మహాప్రకాశవంతమైనది. తీపుని మోక్షమునకు దారిచూపి అనుటి గానిపోయిను.

॥ సైపదెల్పిన రీతి చక్కగ పిల్లలుయు అభివృద్ధిపొందుటకు భూమిని, భూమ్యాహేమును తెలిసికొనియుండుట అవసరమని భావించి భగవానునిద్వారా వాని నెఱుంగదలంచినవాడై అర్జునుడు మొట్టమొదటు వారిని ఏమఱ్ఱోకములద్వారా పొగడి తుంచి తుట్టతుదకు 'నీ విభూతిని, నైభవమును ఎఱింగింపుడు దేవా!' అని ప్రార్థించుచున్నాడు. భగవానుని బోధనము వని పంతోషముపుట్టలేకయు ఈ ప్రకారము సంప్రశ్నించుచున్నాడు—

అర్జున ఉవాచ :-

12. పరం బ్రహ్మ పరం ధామ పవిత్రం పరమం భవాన్
పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుమ్. 12

13. ఆహుస్త్వాం ఋషయస్సర్వే దేవర్షినారదస్తథా
అసితో దేవలో వ్యాసస్స్వయం చైవ బ్రవీషి మే. 13

అర్జునఉవాచ = అర్జునుడనెను.

టీక:- భవాన్ = నీవు, పరంబ్రహ్మ = పరబ్రహ్మము, పరంధామ = పరంధామము (పరమపదము, తన గొప్ప తేజస్సుగలపుదవు), పరమం పవిత్రమ్ = పరమపావనులవు, శాశ్వతమ్ = నిత్యమైన, శాశ్వతమ్ = పాతుగాను, దివ్యమ్ = ప్రకాశవ్యరూపునిను, పురుషమ్ = పురుషోత్తమునిను, ఆదిదేవమ్ = దేవతలకుయును ఆదిమైనవానిను, అజమ్ = జన్మరహితుని, విభుమ్ = సర్వవ్యాపకుని, ఋషయుస్సర్వే = మునులందరును, దేవర్షి నారద = దేవర్షి నారదుడును, అసిత = అసితుడును, దేవల = దేవలుడును, వ్యాస = వ్యాసుడు మహర్షియును, ఆహు = చెప్పుచున్నారు, స్వయం చ = నీవును, ఏవ = ఈ ప్రకారము గనే, మే = నాకు, బ్రవీషి = చెప్పుచున్నావు.

భా:- అర్జునుడు చెప్పెను — మీరు పరబ్రహ్మవస్తువును, పరంధామము (పరమ పదస్థానము) వవిత్రులలో శ్రేష్ఠులు (గొప్ప పవిత్రులు), పరమపురుషులు. మీమ్ము నిత్యులు సను, ప్రకాశస్వరూపులుగను, పరమపురుషులుగను, ఆదిదేవులుగను, అజన్మరహితులుగను, విభుత్వవ్యాపకులుగను, మునులందరును, దేవర్షియు నారదుడును, అసితుడును, దేవలుడును, వేదవ్యాసమహర్షియు చెప్పుచున్నారు. స్వయముగ మీరుమ్ము అట్లనే (మీమ్ములుగూర్చి) వాకు చెప్పుచున్నారు.

వ్యాఖ్య:- భక్తులపై భగవానుడు కరుణావర్షము కురిపించుటుండ అటుండుగ అ బోధను వని అర్జునుడు ప్రపుల్లితాంతఃకరణుడై తన అపరిమితానందమును అభివ్యక్తి భగవానుని ఈప్రకారముగ స్తోత్రముచేయుచున్నాడు. సరసుపుమీదట ఇట్ట అనన్యభక్తి కలిగియున్నపుడే గురుబోధను శిష్యునకు చక్కగ వ్యాపకుంగాముము కాగలదు.

ప్ర:- శ్రీకృష్ణపరమాత్మ యిట్లనెను ?

ఉ:- (1) పరబ్రహ్మ వ్యరూపుడు (2) పరంధాముడు (3) పరమపావనుడు (4) శాశ్వతుడు (5) ఆదిదేవుడు (6) అవతారాల రహితుడు (7) సర్వవ్యాపకుడు.

ప్ర:- శ్రీకృష్ణ పలికినాడని చెప్పుటకు ఏమైనా ఋషులుకలరు ?

ఉ:- (1) నారదమహర్షి (2) వ్యాసుడు (3) అసితుడు (4) దేవలుడు (5) పరాశరుడు (6) శ్రీకృష్ణమూర్తి (స్వయముగ అర్జు మరి చెప్పు).

14. సర్వమేతదృతం మన్యే యన్మాం వదసి కేశవ
న హి తే భగవన్ వ్యక్తిం విదుర్దేవా న దానవా. 14

టీక:- కేశవ = ఓ కృష్ణా, యత్ = దేని, మామ్ = నన్నుగూర్చి (నాకు), వదసి = చెప్పుచున్నావో, సర్వమేతత్ = ఖతియుంతయు, ఋతమ్ = సత్యమని, మన్యే = తలంచుచున్నాను, భగవన్ = ఓ భగవానుడా!, తే = నీయొక్క, వ్యక్తిమ్ = వ్యక్తిస్వరూపమును, దేవా: = దేవతలు, నవిదు: = ఎఱుంగరు, దానవా: (చ) = అసురులును (రాక్షసులును), నహి (విదు:) = ఎఱుంగరుగదా!

భా:- ఓ కృష్ణా! దేని మీరు నాకుచెప్పుచున్నారో అదియుంతయు సత్యమని నేను తలంచుచున్నాను. ఓ భగవంతుడా! మీయొక్క (నిజ) స్వరూపమును దేవతలుగాని, అసురులుగాని ఎఱుంగజాలరుగదా!

వ్యాఖ్య:- "మీరు చెప్పినదంతయు సత్యమని తలంచుచున్నాను" — అని ఈ ప్రకారముగ గురుబోధ్యములయు శిష్యుడు హృద్గతభావమును ప్రకటించుచున్నాడు. శిష్యుడు ఏ ఏ ప్రశ్నలనైనను గురువునకు శిష్యునపై ప్రేమ, వాత్సల్యము అధికమించుచుండును.

15.స్వయమేవాత్మనాత్మానం వేత్థ త్వం పురుషోత్తమ
భూతభావన భూతేశ దేవదేవ జగత్పతే. 15

పదవిభాగము:- పురుషోత్తమ = ఓ పురుషశ్రేష్ఠా!, భూతభావన = సమస్తప్రాణులను సృష్టించువాడా, భూతేశ = సకలజీవులకును దేవుడవైనవాడా, దేవదేవ = దేవతలకును దేవుడైనవాడా, జగత్పతే = జగన్నాథుడా (జగత్తును పాలించువాడా), త్వం = నీవు, ఆత్మనా = నీ చేతనే, ఆత్మానమ్ = నిన్ను (నిన్నుగూర్చిన జ్ఞానమును), స్వయమ్ = నీవే, వేత్థ = తెలియుచున్నావు.

తా:- ఓ పురుషశ్రేష్ఠా, సమస్తప్రాణి సృష్టికర్తా, సకలజీవ విధాయకా, దేవదేవా, జగన్నాథా, నిన్ను నీవే యెఱుంగుదువు (నీవ్యతిరిక్త మితరులును దుర్జ్ఞానమున్న వారము).

16.వక్తు మర్హస్యశేషేణ దివ్యా హ్యాత్మ విభూతయః
యాభిర్విభూతిభిర్లోకానిమాంస్త్వం వ్యాప్య తిష్ఠసి. 16

పదవిభాగము:- యాభిః = ఏ, విభూతిభిః = ఏ విభూతులచే (ఐశ్వర్యములచే, మహిమల చేతనైతే), త్వమ్ = నీవు, ఇమాన్ లోకాన్ = ఈలోకములను, వ్యాప్య = వ్యాపించి, తిష్ఠసి = ఉన్నావో (ఉన్నచో), దివ్యా = దివ్యములైన (అసాధారణమైన), ఆత్మవిభూతయః = నీ విభూతులను, అశేషేణ = సంపూర్ణముగ, వక్తుమ్ = చెప్పుటకు (నీవే), అర్హసి = తగుదు వనుము.

తా:- నీవు ఏ విభూతులచే (మాహాత్మ్యవిస్తారములచే) మీరి లోకములన్నిటిని వ్యాపించియున్నారో అట్టి దివ్యములగు నీ విభూతులను సంపూర్ణముగ చెప్పుటకు నీవే తగుదువు.

17.కథం విద్యామహం యోగింస్త్వాం సదా పరిచింతయన్
కేషు కేషు చ భావేషు చింత్యోఽసి భగవన్మయా. 17

పదవిభాగము:- యోగిన్ = యోగేశ్వరా!, అహమ్ = నేను, సదా = ఎల్లప్పుడు, అహమ్ = నీ ధ్యానముగ, పరిచింతయన్ = ధ్యానముచేయుచు, త్వామ్ = నిన్ను, విద్యామ్ = తెలిసికొనగలను? భగవన్ = భగవంతుడా, కేషు కేషు = ఏ ఏ చ = ఏ యే వస్తువులయందును, భావేషు = రూపములందు, మయా = నాచేత, చింత్యోఽసి = ధ్యానింపబడువాడవు, అసి = అగుచున్నావు?

తా:- యోగేశ్వరా! నే నెల్లప్పుడును ఏ ప్రకారముగ ధ్యానించిన నిన్ను తెలిసికొనగలను? భావింతువా? ఏ యే వస్తువులందు నీవును నేను ధ్యానింపదగుదువు?

వ్యాఖ్య- అతిమాత్రమగు నైపథ్యము సామాన్యముగ జనులకు నీలో ఆసక్తిని కలుగజేసి పాడుటకు ప్రారంభస్థితియందు తన మనస్సును ఎటుల భగవత్సంబంధమైన వస్తువులందైన నిశ్చలముగ నిలుపుకొనవలెనో తెలియక మూర్ఖుడు కేంద్రీకరించి కొంతకాలము ధ్యానము సల్పవలెనని తలచును. క్రమముగ చిత్తైకాగ్రత సంపాదించిన మీదట విచారణ, విర్మలతత్త్వమునుగూర్చి విచారించవచ్చును. కనుకనే అర్జునుడు ధ్యానించు కొన్ని సాధారణవిభూతులను, దివ్యవిభూతులను తెలుపవేండినదిగా భగవానుని వేడుకొనుచున్నాడు. సమస్తజగత్తును భగవంతునివ్యాపనమే అయినను, ధ్యాన మనుకూలంకాకపోతే ఏ యే రూపములు తగియున్నవో, అట్టి ప్రధానమైన కొన్నిటి నెంచివ్యవసించినదిగా అర్జునుడు ప్రార్థించుచున్నాడు.

18.విస్తరేణాత్మనో యోగం విభూతిం చ జనార్దన
భూయః కథయ తృప్తిర్హి శృణ్వతో నాస్తి మేఽమృతమ్. 18

పదవిభాగము:- జనార్దన = ఓ కృష్ణా!, ఆత్మనః = నీయొక్క, యోగమ్ = యోగసామర్థ్యమును (సామర్థ్య విశేషమును), విభూతిమ్ చ = మఱియు విభూతులను (కీర్తులవిస్తృతులను), విస్తరేణ = విస్తారముగ, భూయః = మఱల, కథయ = చెప్పుము, హి = ఎందుచేతనన, అమృతమ్ = అమృతమాత్మను, శృణ్వతః = వినుచున్న, మే = నాకు, తృప్తిః = సంతృప్తి, నాస్తి = లేదు (కలుగుటలేదు).

తా:- ఓకృష్ణా! నీయొక్క యోగమహిమను, విభూతివిధూతులను, (ధ్యానించదగిన వస్తువులను) విస్తారముగ మఱల తెలియజేయుము. ఎందుచేత నీయొక్క అమృతవాక్యములను వినుచున్న నాకు సంతృప్తికలుగుటలేదు (ఇంకను వినవలెనని కుతూహలము గొనుచున్నాను).

వ్యాఖ్య- శిష్యునకు గురువాక్య శ్రవణమున ఇట్టి ఉత్కంఠ జనించవలెను.

॥ అర్జునుని యీ వాక్యములనువిని భగవానుడు తన విభూతులను వర్ణించదగినను, ప్రధానమైనవానిని మాత్రమే చెప్పదలచి తెలుపుచున్నాడు —

శ్రీ భగవానువాచ :-

19.హన్త తే కథయిష్యామి దివ్యా హ్యాత్మ విభూతయః
ప్రాధాన్యతః కురుశ్రేష్ఠ నాస్త్యన్తో విస్తరస్య మే. 19

శ్రీభగవానువాచ = శ్రీభగవంతుడు చెప్పెను.

పదవిభాగము:- కురుశ్రేష్ఠ = కురువంశశ్రేష్ఠుడా! (శ్రేష్ఠులలో ఓ అర్జునా!, హన్త = ఇదిగో, దివ్యా= దివ్యములైన (అసాధారణమైన), ఆత్మవిభూతయః = నా యొక్క విభూతులను, ప్రాధాన్యతః= ప్రధానమైన వానిలోనుండి, తే = నీకు, కథయిష్యామి = చెప్పెదను, హి = ఎందుచేతనన, మే = నాయొక్క, విస్తరస్య = విభూతి విస్తారమునకు, అన్తః = అంతము, నాస్తి = లేదు.

భా:- శ్రీభగవంతుడు చెప్పెను—పురుషులలో శ్రేష్ఠుడవగు ఓ అర్జునా! ఇప్పుడు దివ్యములైన నాయొక్క విభూతులను ప్రాధాన్యతానుసారంగా (ముఖ్యములైనవాని) నీకు చెప్పెదను. వినుము నా - నాయొక్క విభూతివిస్తారమునకు అంతములేదు.

వ్యాఖ్య:- భగవానుడు అనంతుడు. కాబట్టి వారి విభూతియు అనంతమైనదే యగును. కాబట్టి ముఖ్యములైన విభూతులను మాత్రమే వర్ణించిచెప్పుటకు భగవానుడు పూనుకొనుచున్నారు.

అ॥ ఇటుమీంది ఇరువది శ్లోకములవఱకు (39 వ శ్లో॥ వఱకు) భగవానుడు ఆ వివిధ విభూతులను వర్ణించి చెప్పుచున్నారు—

20. అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః,
అహమాదిశ్చ మధ్యం చ భూతానామన్త ఏవ చ. 20

పదా:- గుడాకేశ = ఓ అర్జునా!, సర్వభూతాశయస్థితః = సమస్తప్రాణులయొక్క హృదయమందున్న, ఆత్మా = ప్రత్యగాత్మ, అహమేవ (అస్మి) = నేనే అయియున్నాను, భూతానాం = ప్రాణులయొక్క, అదిః చ = ఆదియు (సృష్టియు), మధ్యం చ = మధ్యమును (స్థితియు), అన్తః చ = అంతమును (లయమును), అహమ్ (ఏవ అస్మి) = నేనే (అయియున్నాను).

భా:- ఓ అర్జునా! సమస్తప్రాణులయొక్క హృదయమునందున్న ప్రత్యగాత్మను నేనే అయియున్నాను. మఱియు ప్రాణులయొక్క ఆదిమధ్యాంతములను (సృష్టిస్థితిలయములు అన్నీ) నేనే అయియున్నాను.

వ్యాఖ్య:- చెప్పవలసినదానికంతకు ఒక్కవాక్యములోనే భగవానుడు చెప్పినారు. ('అహమాత్మా...స్థితః' — అని) 'సమస్తప్రాణికోట్లయందును వెలయుచున్న ప్రత్యగాత్మను నేనే' అని శ్రీకృష్ణమూర్తి ఇట వచించిరి. ప్రతివిద్యందును దేహేంద్రియ మనోబుద్ధులకు పాక్షికగ ప్రత్యగాత్మనుపర్తించుచున్నారు. వారికే జీవాత్మయనియు అందురు వారు పరమాత్మకంటె వేఱుకాదని ఇట వేర్కొనబడినది. అనగా జీవాత్మయే పరమాత్మయను అంశ మనోవాక్కులకు ఇతఁడు గానివలదినదని యుక్తము — ఇతఁడు అద్వితీయుఁడు. కావున జీవుడు పరమాత్మస్థానమును పొందజాలడని జీవాత్మస్థానము వేరనవలెను. అనగా పంచకోశములనుండి తన్నువేఱుపఱచుకొని, దేహేంద్రియ మనో బుద్ధ్యాదులకు పాక్షికముగా ప్రత్యగాత్మను సాక్షాత్కరించుకొనవలెను. ఆ ప్రత్యగాత్మే పరమాత్మ. ఉపనిషత్తులన్నియు ఈ సత్యమునే బోధించుచున్నవి.

మఱియు ప్రతివిద్యందును భగవానుడు (ప్రత్యగాత్మ రూపమున) వసించియున్నట్లు స్పష్టముగ తెలియవచ్చుచుండగా ఇక ఏ తీరని అల్పుడని చెప్పుటకు వీలు, ఆ యీశ్వర ప్రత్యగాత్మను (దేహేంద్రియాదులకు సాక్షియగు విభూతిమును), స్థిరులకు తెల్పుచూ

ప్రతిమానవుడును తాను అల్పుడై, పశ్చాత్తాపమునొందుచు అహంకారమును, మమకార ఆశ్చర్యములను వెరలద్రోచివేయుటయు నిశ్చయించుకొనవలెను. మఱియు ప్రతిప్రాణియందును భగవంతుడు వసించుచున్నారను విశ్వాసమును దృఢపఱచుకొని ఏ తీరిచి హింసకు చేయుక వర్తించవలెను. అట్టి సద్భావనయే మానవుఁడు అలవఱచుకొనవలసిన ధర్మమని బోధించవలెను. ఈ ప్రకారముగ సర్వత్ర భగవద్భావమును భావించుకొనుట పావకార్యమెట్టిదియు చేయకయుండుటకు వీలుగలిగించి మనుజుని పాపకార్యములనుండి వారించి అతనిమనస్సునుండి వారువారు చేయు పాపపుణ్యములను జ్ఞానాగ్నిచేత దగ్ధముచేయును.

ఆత్మశబ్దమును అటుపిమ్మటను పరమాత్మశబ్దమందు అన్వయించుకొనవలసి వాక్యమునకు ఆత్మ నది అటుపిమ్మటనుండి వేఱుకాదుగనుక మనస్సాక్షుల అధిష్ఠాతలయిన ఆత్మ పరమాత్మలు అయియున్నాడని భగవానుడు చెప్పుటకు కారణము. మఱియు 'సర్వభూతాశయస్థితః' అను వాక్యమునందలి 'సర్వ' అను పదముయొక్క ప్రయోగమువలన ఏ ప్రాణియందైనను తాను లేకుండ ఉండునదిలేదనియు, సమస్తభూతములందును తప్పక అధిష్ఠించుచున్నాడనియు స్పష్టమగుచున్నది. కాబట్టి ఈ ఏ ప్రాణికిని దిగులుపడక, పరమాత్మయెందుఁ తాను అన్యుడని భావించక, తనయందు దాగియున్నట్టి ఆ ఆత్మయెడ మనస్సాక్షులను పాక్షాత్కరించుకొనుటకై యత్నించవలెను. దిగులు, దుఃఖము మున్నగునవి తీవ్రమగు తన వాస్తవస్వరూపమునొక్క విస్మరణమువలనే కలుగుచుండునని గ్రహించవలెను. కావున తన యథార్థస్వరూపమును (ఆత్మను) పునఃస్మరించి, మనోధైర్యమును, ఆనందమును పొంది, దుఃఖరాహిత్యమును బంధవిముక్తిని శాశ్వతశ్రేయస్సును పరిపూర్ణపరచుకొనవలెను.

గుడాకేశ — గుడా + కేశ - నిద్రను జయించినవాడు అర్జునుడు. అనగా, నిద్ర - అను ఇరుపురుదొంగలు మనుజుని జీవితమును హరించివేయుచున్నారు. కావున మనుష్యుడు ఆ రెండింటిని అదుపులోనుంచుకొని మంచిమార్గమున ప్రవర్తించుటకై మెలకువతో, వివేకముతోనే వసించుటను అర్థసూచనమిచ్చెను.

ప్ర:- సమస్తప్రాణికోట్లయొక్క హృదయాంతరాళములందు వసించు ప్రత్యగాత్మ యెవరు ?

ఉ:- సాక్షాత్ పరమాత్మయే.

ప్ర:- ఇంకను ఆ పరమాత్మ యెట్టివాడు ?

ఉ:- ప్రాణులయొక్క ఆదిమధ్యాంతము లాతడే అయియున్నాడు.

21. ఆదిత్యానామహం విష్ణుర్జ్యోతిషాం రవిరంశుమాన్
మరీచిర్మరుతామస్మి నక్షత్రాణామహం శశీ. 21

ప్రతి:- అహమ్ = నేను, ఆదిత్యానామ్ = ఆదిత్యులలో, విష్ణుః = విష్ణువును ఆదిత్యుడు, జ్యోతిషామ్ = ప్రకాశింపజేయువానిలో, అంశుమాన్ = కిరణములుగల, రవిః = సూర్యుడు, మరీచిః = మరీచియనువాడను, అహమ్ = నేను, మరుతామ్ = మరుత్తులను దేవతలలో, మరీచిః = మరీచియనువాడను, అహమ్ = నేను, నక్షత్రాణామ్ = నక్షత్రములలో, శశీ = చంద్రుడను, అస్మి = అయియున్నాను.

తా:- నేను ఆదిత్యులలో విష్ణువనువాడను, ప్రకాశింపజేయువానిలో కిరణములుగల సూర్యుడను, మరుత్తులను దేవతలలో మరీచియనువాడను, నక్షత్రములలో చంద్రుడు అయియున్నాను.

వ్యాఖ్య:- 'ఆదిత్యులు' — ఆదితికుమారులు పండ్రెండుమంది - వీరినే ద్వాదశాదిత్యులందురు. వారు (1) ధాత (2) మిత్రుడు (3) అర్యముడు (4) శక్రుడు (5) వరుణుడు (6) అంశువు (7) భగుడు (8) వివస్వంతుడు (9) పూష (10) సవిత (11) త్వష్ట (12) విష్ణువు - అను పేర్లు గలిగియున్నారు*.

'మరుత్తులు' — ఏడుగురు. వారు క్రమముగ (1) ఆవహుడు (2) ప్రవహుడు (3) సంవాహుడు (4) పరావహుడు (5) ఉద్వహుడు (6) సంవహుడు (7) విసహుడు (మరీచి) - అనుపేర్లు గలిగియున్నారు.

'ఆదిత్యులలో నేను విష్ణువును' — అను వాక్యముయొక్క అర్థము 'ఆదిత్యులలో విష్ణువను ఆదిత్యునియందు తక్కినవారియందుకంటె నేను విశేషముగ ఉన్న శక్తిమంతుండను' — అనియేయగును. అట్లే తక్కినవాక్యములయొక్క అర్థములగూడ ఊహించుకొనవచ్చును.

22. వేదానాం సామవేదోఽస్మి దేవానామస్మి వాసవః
ఇన్ద్రియాణాం మనశ్చాస్మి భూతానామస్మి చేతనా. 22

ప్రతి:- వేదానామ్ = వేదములలో, సామవేదః = సామవేదము, అస్మి = (నేను) అయియున్నాను, దేవానామ్ = దేవతలలో, వాసవః = ఇంద్రుడను, అస్మి = అయియున్నాను, ఇన్ద్రియాణామ్ = ఇంద్రియములలో, మనః చ = మనస్సును, అస్మి = అయియున్నాను, భూతానామ్ = ప్రాణులలో, చేతనా = చైతన్యము (తెలివి), అస్మి = అయియున్నాను.

---

* 1. రాత్రి మిత్రోవ్యమా శక్రో విదుర్మిత్రాంశ్ వివ ఏ
ధా వివస్వాన్ భూషా చ సవితా దశమస్మృతా.

2. విష్ణుర్వరుణ శక్ర్ద్వాభ్యాం విష్ణురుద్వాభ్యాం
అంశుర్భగ ఏకేనాదిత్యానాం గణాదిమ. (మహాభారతము - అనుశాసనిక)

తా:- నేను వేదములలో సామవేదమును, దేవతలలో ఇంద్రుడను, ఇంద్రియములలో మనస్సును, ప్రాణులలో చైతన్యమున్ను (తెలివి) అయియున్నాను.

23. రుద్రాణాం శఙ్కరశ్చాస్మి విత్తేశో యక్షరక్షసామ్
వసూనాం పావకశ్చాస్మి మేరుఃశిఖరిణామహమ్. 23

ప్రతి:- రుద్రాణామ్ = రుద్రులలో, శఙ్కరః = శంకరుడనువాడను, అస్మి = అయియున్నాను, యక్షరక్షసామ్ = యక్షులలోను, రాక్షసులలోను, విత్తేశః = కుబేరుడను, వసూనామ్ = వసువులలో, పావకః చ = అగ్నియు, శిఖరిణామ్ = శిఖరములుగల పర్వతములలో, మేరుః = మేరుపర్వతమును, అస్మి = (నేను) అయియున్నాను.

తా:- నేను రుద్రులలో శంకరుడనువాడను, యక్షులలోను, రాక్షసులలోను కుబేరుడను, వసువులలో అగ్నియు, పర్వతములలో మేరువును అయియున్నాను.

వ్యాఖ్య:- 'రుద్రులు' – ఏబదొకండుగురు – (వీరినే ఏకాదశ రుద్రులందురు)– వారు (1) వారుడు (2) బహారూపుడు (3) త్ర్యంబకుడు (4) అపరాజితుడు (5) వృషాకపి (6) శంభువు (7) కపర్ది (8) రైవతుడు (9) మృగవ్యాధుడు (10) శర్వుడు (11) కపాలి – అను పేర్లు గలిగియున్నారు*.

'వసువులు' — ఎనిమిదిమంది (అష్టవసువులు) – వారు (1) ధరుడు (2) ధ్రువుడు (3) సోముడు (4) అహుడు (5) అనిలుడు (6) అనలుడు (7) ప్రత్యూషుడు (8) ప్రభాసుడు@.

24. పురోధసాం చ ముఖ్యం మాం విద్ధి పార్థ బృహస్పతిమ్
సేనానీనామహం స్కన్దస్సరసామస్మి సాగరః. 24

ప్రతి:- పార్థ = ఓ అర్జునా!, పురోధసామ్ = పురోహితులలో, ముఖ్యమ్ = శ్రేష్ఠుడైన, బృహస్పతిమ్ చ = బృహస్పతినిగాను, మామ్ = నన్ను, విద్ధి = తెలుసుకొనుము, అహమ్ =

---

* 1. వారశ్చ బహురూపశ్చ త్ర్యంబకశ్చాపరాజితః
వృషాకపిశ్చ శమ్భుశ్చ కపర్దీ రైవతస్తథా.

2. మృగవ్యాధశ్చ సర్పశ్చ కపాలీ చ విశాంపతే
ఏకాదశైతే రుద్రాస్తు పురాణే కథితా మయా. (హరివంశము)

@ ధరో ధ్రువశ్చ సోమశ్చ అహశ్చానిలోఽనలః
ప్రత్యూషశ్చ ప్రభాసశ్చ వసవోష్టౌ ప్రకీర్తితాః. (మహాభారతం - అనుశాసనిక)

మహర్షులలో, స్మృతిః = జ్ఞానాభ్యాసము, వదతామ్ = వాదించువారిలో, వాదః = వాదమును, అహమ్ = అయియున్నాను.

భా:- ఓ అర్జునా! పురోహితులలో శ్రేష్ఠుడను బృహస్పతినిగా నన్నెఱుంగుము. మఱియు నేను సేనానాయకులలో కుమారస్వామిని, వరుసలలో సముద్రమును అయియున్నాను.

వ్యాఖ్య- 'ముఖ్యమ్' — అని చెప్పుటవలన శ్రేష్ఠత్వమే, పవిత్రత్వమే దైవత్వ మనుట విష్ణుమని స్ఫురింపుచున్నది.

25. మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేకమక్షరమ్
యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి స్థావరాణాం హిమాలయః. 25

పదా:- అహమ్ = నేను, మహర్షీణామ్ = మహర్షులలో, భృగుః = భృగుమహర్షిని, గిరామ్ = వాక్కులలో, ఏకమ్ అక్షరమ్ = ఒక్క అక్షరమును ప్రణవమును (ఓంకారమును), అస్మి = అయియున్నాను, యజ్ఞానామ్ = యజ్ఞములలో, జపయజ్ఞః = జపయజ్ఞమును, స్థావరాణామ్ = స్థిరవస్తువులలో, హిమాలయః = హిమాలయపర్వతమును, అస్మి = (నేను) అయియున్నాను.

భా:- నేను మహర్షులలో భృగుమహర్షిని, వాక్కులలో ఏకాక్షరమును ప్రణవమును (ఓంకారమును), యజ్ఞములలో జపయజ్ఞమును, స్థిరవస్తువులలో హిమాలయమును అయియున్నాను.

వ్యాఖ్య- 'గిరామస్మ్యేకమక్షరమ్' — వాక్కులు అనేకములయ్యను ఏకాక్షరమైన ప్రణవమే (ఓంకారమే) తానని భగవానుడు చెప్పుటవలన దానికంత ప్రాముఖ్యము కల్గి యేలనెల్లపుడుచున్నది. మూలవాక్యము ఉచ్చరించుటలోనే పారవంశమైన ఓ వాక్యము సుచ్చరించుట మేలు, పుణ్యప్రదము. ఆ పారవాక్యే ప్రణవము. సమస్త శ్రుతులకును అది ప్రాణము. సమస్త వేదములకును అది పారము. అది పరబ్రహ్మమని వాచకము. కావున ఓంకారపూర్వక పారమునను లోగొన్నచో మోక్ష మునకు గానబోవును. కనుకనే సమస్త వేదములు, శాస్త్రములు ఓంప్రణవముగూర్చి విశేషించి చెప్పుచున్నవి. ఈ ప్రకారముగ వాక్యవిన్యాసములోను అది పారమగుట వలన, వర్ణములను ప్రాపంచికవాక్యంబు కాలమును బుద్ధిచేయుచు దివ్యమగుచు పారమే భగవత్స్వరూపమై యుండు ఈ ఏకాక్షరమును (ప్రణవమును) ఉచ్చరించు రాయించుట శ్రేయస్కరము.

'యజ్ఞానాం జపయజ్ఞోఽస్మి' — యజ్ఞములలో తాను జపయజ్ఞమని శ్రీకృష్ణ పరమాత్మయనుచున్నాడు. దీనిలోన్ను జపము చెప్పి మానవశ్రేయస్సులలో పరిపూర్ణుడు జపమును ఓ యజ్ఞమునే చెప్పుటవలన అది మహావిశ్రాంతియై, చిత్తశుద్ధిపై

గొప్పశ్రద్ధను పుట్టించుచున్నది. శాస్త్రములలో అనేకయజ్ఞములు చెప్పబడియున్నను అవియన్నియు వాఙ్మయరూపులే గానీను. కావున అతిసులభమై, పరిపూర్ణము అందు లోనున్నదై, ఆచరణసౌకర్యమై, వివరమైన ప్రయోజనమైనట్టి ఈ జపయజ్ఞము యజ్ఞములన్నిటిలోను మేటియైయున్నది. కనుకనే భగవానుడు దానినే తనరూపముగ వర్ణించెను. ఇది ఖర్చులేని యజ్ఞము. పైగా అనంతమైన ఫలము పొందునది. ఇది చిత్తమును శుద్ధపఱచి అనేక ఐశ్వర్యసంపదలను ప్రాపంచికపారమార్థికములను ప్రాప్తింపజేసి అనుకూలముగ పొనర్చును. కాబట్టి ఇది మోక్షప్రాప్తికి అత్యంత సులభసాధనమున్నది. వెయ్యేల ఇది పారమే భగవత్స్వరూపమే యని వేర్కొనబడుటవలన అనుదినాది అనుష్ఠేయమైయున్నది.

26. అశ్వత్థః సర్వవృక్షాణాం దేవర్షీణాం చ నారదః
గన్ధర్వాణాం చిత్తరథః సిద్ధానాం కపిలో మునిః. 26

పదా:- (అహమ్ = నేను), సర్వవృక్షాణామ్ = అనుచెట్లలోను, అశ్వత్థః = రావిచెట్టును, దేవర్షీణామ్ = దేవర్షులలో, నారదః చ = నారదుడును, గన్ధర్వాణామ్ = గంధర్వులలో, చిత్తరథః = చిత్తరథుడును, సిద్ధానామ్ = సిద్ధులలో, కపిలః మునిః = కపిలుడను మునియు, (అస్మి = అయియున్నాను).

భా:- నేను చెట్లన్నిటిలోనుండు రావిచెట్టును, దేవర్షులలో నారదుడును, గంధర్వులలో చిత్తరథుడును, సిద్ధులలో కపిలమునీంద్రుడను అయియున్నాను.

వ్యాఖ్య- 'అశ్వత్థః సర్వవృక్షాణామ్' చెట్లన్నిటిలోనుండును రావిచెట్టు శ్రేష్ఠమై, పవిత్రమైయున్నది. పురాణములలో దీనిమహిమలుగూర్చి విశేషించి చెప్పబడినది.

---

(1)మూలే విష్ణుః స్థితో నిత్యం స్కన్ధే కేశవ ఏవ చ
నారాయణస్తు శాఖాసు పత్రేషు భగవాన్హరిః ।
(2)ఫలేష్వచ్యుత ఏవేహ సర్వదేవైః పరివృతః ।
(3)య ఏవ విష్ణుర్భగవాన్ ఏవ మూర్తో
మనోజ్ఞరూపః సేవితవ్యమూలాం
యుష్మాశ్రయం పాపహరం పవిత్రం
భజేఽశ్వత్థం శాశ్వతం సుధార్థం ॥

(స్కాందపురాణము - నాగరఖండము 247-41, 42, 44.)

భా:- రావిచెట్టు యొక్క మూలమందు విష్ణువు, రెండవయందు కేశవుడు, కొమ్మలలో నారాయణుడు, ఆకులలో శ్రీహరి, పండ్లయందు అచ్యుతుడు, సమస్తదేవతలతో గూడి సదా స్థానమందును. భక్తులచేత పూజింపబడును. ఇది పాపాలను పరిహరించునది విష్ణువే స్వరూపమును. దీనిమూలమును మనోజ్ఞులు సేవింపుచుందురు. దీని వాశ్రయించినవారికిని అమృతమును ఇది ప్రసాదించును. మఱియు పరి పరిపూర్ణ కోరికలు తెలిపెడుటయందు, పెక్కుపాపములను, శూన్యమును ఎగించుటయందు అయియున్నది.

పుష్పములో' అన్నట్లున్నాము తాము శ్రీకృష్ణపరమాత్మ చెప్పుటవలన ఆ పుష్పము పొంది దృష్టిమాత్రమే చేసి పుష్పములనున్నది. ఇటువంటి అనుభవమునకై ప్రపత్తిని, పూజాదులను నాచరించుచుండుము రాబోవుటకు గొప్ప ప్రాముఖ్యతనిండు.

27. ఉచ్ఛ్రయమమృతాన్నానాం పల్లి మామమృతోద్భవమ్
బరావతం గజేన్ద్రాణాం వరాణాం చ వరాధిపమ్. 27

పదార్థ:- అన్నానాం = గుళ్ళములో, అమృతోద్భవమ్ = (క్షీరసాగరమథనమున) అమృత ముతోబాటు పుట్టిన, ఉచ్ఛ్రయమమ్ = ఉచ్ఛ్రయమమును గుళ్ళమునుగను, గజేన్ద్రాణామ్ = గొప్ప ఏనుగులలో, బరావతమ్ = బరావతమను దేవగజమును, వరాణామ్ = మనుజులలో, వరాధిపమ్ = రాజమును, మామ్ = నన్ను, విద్ధి = తెలిసికొనుము.

భా:- గుళ్ళములలో అమృతముతోబాటు పుట్టిన ఉచ్ఛ్రయమమను గుళ్ళమునుగను, గొప్ప ఏనుగులలో బరావతమను దేవగజమును, మనుష్యులలో రాజమును నన్ను తెలిసికొనుము.

వ్యాఖ్య:- ఉచ్ఛ్రయమమును గుళ్ళము, బరావతమను దేవగజము పూర్వము క్షీర సాగరమథనసమయమునే ఉద్భవించినవి.

28. ఆయుధానామహం వజ్రం ధేనూనామస్మి కామధుక్
ప్రజనశ్చాస్మి కన్దర్పః సర్పాణామస్మి వాసుకిః. 28

పదార్థ:- అహమ్ = నేను, ఆయుధానామ్ = ఆయుధములలో, వజ్రమ్ = వజ్రాయుధము, ధేనూనామ్ = పాడిపశువులలో, కామధుక్ = కామధేనువును, అస్మి = అయియున్నాను, ప్రజనః = ప్రజాసృష్టికి కారణభూతుడైన, కన్దర్పః చ = మన్మథుడును, అస్మి = అయియున్నాను, సర్పాణామ్ = సర్పములలో, వాసుకిః = వాసుకియను సర్పము, అస్మి = అయియున్నాను.

భా:- నేను ఆయుధములలో వజ్రాయుధమును, పాడియావులలో కామధేనువును, ప్రజల (సర్వజీవుల)ను ఉత్పత్తికి కారణభూతుడైన మన్మథుడను, సర్పములలో వాసుకియు అయియున్నాను.

వ్యాఖ్య:- 'ప్రజనశ్చాస్మి కన్దర్పః' -- 'ప్రజనః' అను విశేషణమును మన్మథుడు చేయుచుండెడి సర్వజీవసృష్టి ఉత్పత్తికి హేతుభూతమైనట్టి కామమే కాని పేర్కొనబడినది గ్రహింపవలయును. 'ధర్మావిరుద్ధోభూతేషు కామోస్మి భరతర్షభ (7-11) -' అని వాక్యమున్నది కావున ధర్మవిరుద్ధమైన కామమును దానిని

29. అనన్తశ్చాస్మి నాగానాం వరుణో యాదసామహమ్
పితౄణామర్యమా చాస్మి యమస్సంయమతామహమ్. 29

పదార్థ:- అహమ్ = నేను, నాగానామ్ = నాగులలో, అనన్తః చ = (నాగరాజు) అనంతుడను, అస్మి = అయియున్నాను, యాదసామ్ = జలచరములలో, వరుణః = వరుణుడను, పితౄణామ్ = పితృదేవతలలో, అర్యమా = అర్యముడను దేవుడు నేనే, (అస్మి = అయియున్నాను), అహం = నేను, సంయమతామ్ = నియమించువారిలో (శిక్షించువారిలో), యమః = యముడను (అస్మి = అయియున్నాను).

భా:- నేను నాగులలో అనంతుడను, జలచరములలో వరుణుడను, పితృదేవతలలో అర్యముడను, నియమించువారిలో యముడను అయియున్నాను.

వ్యాఖ్య:- 'నాగానామ్' నాగులను పదములలో శేషమ్ము అనేకము లుండును, కాని విషములుండదు. పదములకు ఒకే శేషమ్ముండును, కాని విషములుండును వాగ, పదములకు విడియే దేవుము.

30. ప్రహ్లాదశ్చాస్మి దైత్యానాం కాలః కలయతామహమ్
మృగాణాం చ మృగేన్ద్రోహం వైనతేయశ్చ పక్షిణామ్. 30

పదార్థ:- అహమ్ = నేను, దైత్యానామ్ = అసురులలో, ప్రహ్లాదః చ = ప్రహ్లాదుడను, కలయతామ్ = లెక్క వెట్టువారిలో, కాలః = కాలమును మృగాణాం = మృగములలోను, మృగేన్ద్రః = మృగరాజు సింహమును, పక్షిణామ్ = పక్షులలో, వైనతేయః చ = గరుత్మంతుడను, అస్మి = అయియున్నాను.

భా:- నేను అసురులలో ప్రహ్లాదుడను, లెక్క వెట్టువారిలో కాలమును, మృగములలో మృగరాజగు సింహమును, పక్షులలో గరుత్మంతుడను అయియున్నాను.

వ్యాఖ్య:- ప్రహ్లాదుడు అసురుడు. అసురకులములో జనించినవారు. అయినను వర మదగ్రగణ్యుడు దుగులుబడ్డ పాప్రాన్ భావంతుని పదవిని పొందగలిగెను. ఇట శ్రీకృష్ణ పరమాత్మ 'ప్రహ్లాదుడను నేనే' అని చెప్పుటవలన, భక్తియొక్క పరాకాష్ఠకెదుగుట యొక్కటే భగవంతుడు ఒకటే యుగమను పరిమితిలేమి నిశ్చయముగా ఫలమునిచ్చునని తేలుచున్నది. ప్రారబ్ధాను భవమునకై తీవ్రము కాలమని చెప్పబడుచున్నది. ప్రారబ్ధానుభవ మంగల అసురజాతియందు బుట్టియు ప్రహ్లాదునిలాగున ఆర్జించినటి వంటిచో, దైవమంటివి మహోన్నత పరమార్థమిచ్చి తీరు శాస్త్రమందు గణనకెక్కినవాడై, భక్తకోటిచే వేనోళ్ళను పొగడ్తను పొందుచున్నాడు. కావున మనుజులం దనమే ప్రధానమని తేలుచున్నది. మీరిప్పటి ఎట్టి పరిస్థితులందు అన్యంపుక్కిటి ఈ ప్రహ్లాదకథయునే మనం మన్నించినట్టి బుద్ధిగలవారి యుండైనది. అందుకే ముక్తకంఠ ఘ తక్కినవారమాట చెప్పనేం? కావున తా మిక ఏం తెలి పెట్టుటకు పెద్దయిన అర్థాత్మకథనంబొన్న భావమ్ము పెంపొందించుచున్నది.

'కామము' — కావలసిన భోగాములు పొందుటకు, కావున అది మనోవిశ్వాసమైన. అజ్ఞానము నశ్వరమునకే, దుర్వినియోగమవుతుంది, నిత్యతత్వంపై విశ్వసించడమనే గతిపోవడమే శాశ్వత పైవిషయాన్వేషణమువంటి మాత్రమే వినియోగించవలెను.

'పైవలెయున్న పట్టితిమి' — గురుత్వంయందు ఒకానొక పట్టి. నానుండు ఒకానొక కోతి. గతించినది మర్గము. అయినను వీరందరును తమతమ లక్ష్యములు చేసుకొనిరి, నిరంతర పైవిమర్శనంచేసిన పిమ్మట భగవద్భావులు కాగలిరి. వీరు మంగ పాపుణ్యాదుల ముక్తిపొందుటెందుకు ఇక మానవు లేల ముక్తికై యత్నించరు? కావున పాపరహితమనుటవలన పైవదిలిన మహాపురుషులందరి పాపమునేర్చుకొని, యిట్లు పూర్ణముగ పైవపాక్షాత్కారమొందిన మానవులు తమ మానవత్వమును పోగొట్టుకొనిరందును.

31. ఎవమం ఎవతామన్మి రామశ్చత్రైర్భుతామవామ్
భుషాణాం మఖరశ్చామ్మి ప్రోతసామన్మి పాన్నవి. 31

పదా:- ఎవమ్ = నేను, ఎవతామ్ = ఎవరిత మొదలుపుచారిలో (లేక నేనూ వారిలో), ఎవమ = వాటియందు, అమ్మి = అయియున్నాను, క్షత్రియాణామ్ = అయియుండు వారిలో, రామ = శ్రీరామచంద్రుడను, భుతీనామ్ = వీరులో, మకరం = మొసళ్ళయందు, అమ్మి = అయియున్నాను, ప్రోతసామ్ = వరులలో, పాన్నవి = గంగానది అమ్మి = అయియున్నాను.

భా:- నేను వివిధమైనవారిలో (లేక నేనంతంలో) వాటియందును, అయియుండు వారిలో శ్రీరామచంద్రుడను, వీరులలో మొసలిని, వరులలో గంగానది అయియున్నాను.

వ్యాఖ్య:- ఈ శ్లోకమందు తెలుపబడినటువంటి గంగానది పాక్షికంగా భగవత్స్వరూపమే కావున అది మనోవిశ్వాసము, పాపనాశనము మొదలగునవి కలుగుచున్నది. కృష్ణుడు తాను రామునివలె వచించినటువంటి రామశబ్దము ఒక్క భగవత్స్వరూపమే సూచించుచున్నది.

32. సర్గాణామాదిరన్తశ్చ మధ్యం చైవాహమర్జున
అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్. 32

పదా:- అర్జున = ఓ అర్జునా, సర్గాణామ్ = సృష్టులయొక్క, ఆదిః = ఆది (మొదలు, లేక ఉత్పత్తి), అన్తః = అంతము (లయము), మధ్యమ్ = మధ్యము (స్థితము), చ = మరియు, ఏవ (అమ్) = వలె అయియున్నాను, విద్యానామ్ = విద్యలలో, అధ్యాత్మవిద్యా = అధ్యాత్మవిద్యను, ప్రవదతామ్ = వాదించువారిలో, వాదః = (రాగద్వేషరహితముగా తత్వనిర్ణయమొనర్చుట వలన) వాదమును, అహమ్ (అమ్) = వైయున్నాను.

భా:- ఓ అర్జునా! సృష్టులయొక్క ఆదిమధ్యాంతములు (ఉత్పత్తి, స్థితి, లయములు) నేనే అయియున్నాను. మఱియు, విద్యలలో అధ్యాత్మవిద్యను, వాదించువారిలో (రాగద్వేషరహితముగా, తత్వనిర్ణయముకొఱకు వాదము చేయువారిలో) వాదమును నేనైయున్నాను.

వ్యాఖ్య:- 'అధ్యాత్మవిద్యా విద్యానామ్' — ప్రపంచములో అనేక విద్యలున్నవిగదా, అధ్యాత్మవిద్యయే తానని భగవానుడు చెప్పుటవలన ఆ విద్యయొక్క శ్రేష్ఠత్వము బాగుగ వెల్లడియగుచున్నది. ఏ విద్యవలన మనుజునకు దుఃఖాహిత్యము, ఆనందప్రాప్తికలుగునో, పరమశాంతి చేకూరునో, అదియే అధ్యాత్మవిద్యగ నొప్పుచుండును. అట్టిదైన ఒక్క ఆధ్యాత్మవిద్య (అధ్యాత్మవిద్య)కు మాత్రమే కలదు. కనుకనే అట్టి లోకోత్తరవిద్య తానని శ్రీకృష్ణమూర్తి పలికిరి. మనుజుడు ఏ విద్యను గడించవలెను? అను ప్రశ్నకిదు చక్కటి సమాధానమొసంగబడినది. అధ్యాత్మవిద్యను తప్పి అనేకములలో ఏ విద్యనార్జించిన మండి పోయినొందును — అని పరమాత్మ కరుణతో బోధించుచున్నాడు. లౌకికవిద్య లేదైనను శాపనార్థమను ఉన్నతము పరమాత్మనుగూర్చిన విద్యగలవారైనచో పూర్తిగ ఉన్నతిజెందును కలవాడేయగును. అది లేనివారు మనోబుద్ధులకైవము పరిపూర్ణతనొందు యుగము*.

'వాదం ప్రవదతామ్' — వాదము, అనగా, వివాదము — అని వాదము మూడువిధములు. (1) రాగద్వేషములు లేక కేవలము తత్వమును తెలిసికొను నది శాస్త్రతో చేయుటకు ప్రశ్నోత్తరాలు వాదమనబడును. (2) పరమతములను ఖండించి స్వమతమును స్థాపించుకొని, ఇతరులను అయుంచుటమిత్తము చేయుటకు ప్రపంచము అభ్యసించబడును. (3) కేవలము పరమతమును దూషించుటకొఱకుగా చేయబడునది వితండమనబడును.

పిదప వాదమును తానని భగవానుడు చెప్పుటవలన తత్వనిర్ణయముకొఱకై చేసు బడు రాగద్వేషరహితమగు విచారణయే ఉత్తమమని స్పష్టమగుచున్నది. కావున వెఱ్ఱివాదనే త్యజించుటెంచెను.

33. అక్షరాణామకారోఽస్మి ద్వన్ద్వస్య సామాసస్యచ
అహమేవాక్షయఃకాలో ధాతాహం విశ్వతోముఖః. 33

పదా:- అక్షరాణామ్ = అక్షరములలో, అకారః = 'అ' కారమును, అస్మి = అయి యున్నాను, సామాసస్య = సమాసములలో, ద్వన్ద్వః = 'ఇంద్ర' సమాసము (అస్మి = అయియున్నాను), అక్షయః = నాశములేని, కాలః = కాలమును (లేక కాలాంతరమున వచ్చే

---

* పట్టిమాదులు యున్నట్లే
శ్రద్ధావ వాదాత్ ఏ పని సాక్షాత్
పంచాక్షరిమాత్రము యున్నట్లే
శ్రద్ధావ వాదాత్ వచ్చే విద్యలు

క్యరుణము), అహమ్ ఏవ = నేనే అయియున్నాము, పశ్యతోమమ = సర్వత్రమున్నట్టుగా (నీ కర్మఫలప్రదాతను), అహమ్ = నేను, (అస్మి = అయియున్నాను).

తా:- నేను అక్షరములో 'ళ' కారమును, సమాసములో ద్వంద్వసమాసమును అయియున్నాను. మఱియు వాశబ్దములేని కాలమును (కాలమనకు కాలమైనట్టి వి మేశ్వరుడను), సర్వత్రముఖములుగల కర్మఫలప్రదాతయును (నీకు విధాత్రీరూపుడు ప్రహ్మదేవుడను) నేనే అయియున్నాను.

వ్యాఖ్య:- 'పశ్యతోమమ' — భగవంతుని సర్వతోముఖుడని వర్ణించుచే వాని అప్రియము, మాపు (దృష్టి) పర్వతవలెయుచున్నదని భావము. ఈ రహస్యమెఱిగినచో ఇక ఎవరు ఏ పాపమును మనమ్ములోగూడ చేయజాలరు.

34. మృత్యుస్సర్వహరశ్చాహముద్భవశ్చ భవిష్యతామ్
కీర్తిశ్శ్రీర్వాక్చ నారీణాం స్మృతిర్మేధా ధృతిః క్షమా. 34

పదా:- సర్వహరః = సమస్తమును సంహరించువట్టి, మృత్యుః చ = మృత్యువును, భవ్య తాం= ఇకముందు ఉత్పత్తికాగల సమస్తమునియొక్క, ఉద్భవః చ = పుట్టుకయు, అహమ్ = నేనే, (అస్మి = అయియున్నాను), నారీణాం = స్త్రీలయొక్క, (నీ స్త్రీలలో గల), కీర్తి- శ్రీ, వాక్ = సంపద (అష్టి), వాక్ చ = వాక్కు (సంస్కృతి), స్మృతిః = జ్ఞాపకము, మేధా = ధారణాశక్తి గల బుద్ధియు, ధృతిః = ధైర్యము, క్షమా చ = ఓర్పును, (అహమ్= నేనే, అస్మి = అయియున్నాను).

తా:- సమస్తమును సంహరించువట్టి మృత్యువును, ఇకముందు ఉత్పత్తికాగల సమస్తమునియొక్క పుట్టుకయు నేనే అయియున్నాను. మఱియు స్త్రీలలోగల కీర్తి, సంపద, వాక్కు, స్మృతిజ్ఞానము, ధారణాశక్తిగల బుద్ధి, ధైర్యము, ఓర్పు, అను ఈ విధగుణములను నేనే అయియున్నాను.

వ్యాఖ్య:- స్త్రీలలోగల పై విధ సద్గుణములు తానేయని భగవానుడు చెపుచున్నారు. ఈ మేధగుణములు పురుషులందును కానవచ్చినను, పురుషులోగాలు స్త్రీలయందు ఎముర్థరించవలసినవాటి భగవాను డీ ప్రకారముగ తెలియజేసి స్త్రీలలోనివై భగవానుని కంటె కరుణామూర్తి ఈ వాక్యముచే వెల్లడి యగుచున్నది. వీని అట్టి స్త్రీలు అరులు, శత్రుహీనులు కావియు; వారిని పురుషులందరి మేధాశక్తి ధైర్యము, విద్య (వాక్కు) మొదలైనవి సంపాదించుకొనుచున్నవనియు వ్యక్తిగతమైన ప్రయత్నముచేతను, అధ్యాసముచేతను, శ్రద్ధవల్లను ఎవరైనను అట్టి సద్గుణములు సంపాదించుకొనవచ్చును. ధైర్యము, మేధాశక్తి, మానము మొదలగు సద్గుణములు తానేయని భగవానుడు తెలిపియుండుటవలన వానిని పెద్దలును అర్థాసమర్థులని ఈ

వ్యాదులమునను భగవద్భిందుములుగా వాడుకొనవలయును. ఎటుల అట్టి మనుజులందురో అటుల పొందిన భగవానుడు కావుననుండును.

ఈశ్లోకమునియొక్క రెండవపాదమునకు మఱియొక అర్థమును చెప్పవచ్చును - ప్రాయంబుమమమువుయొక్క కొమార్తెయగు ప్రమాతి దక్షప్రజాపతిని వివాహమాడగా వారియందుకలిగి ఇరువదినలుగురు కొమార్తెలు కలిగి. వారలో శ్రీదేవి, మేధాదేవి, ధృతిదేవి, స్మృతిదేవి, క్షమాదేవి కలరు. శ్రీదేవి భృగువుయొక్క కొమార్తె, వాక్దేవి ప్రహ్మదేవునివలన గలిగినది. ఈయేడుగురును ఆ యా పద్మములకు అధిష్ఠాన దేవతలు. కావున "స్త్రీలలో ముఖ్యులైనట్టి శ్రీదేవి, కీర్తిదేవి, వాక్దేవి, స్మృతిదేవి, మేధాదేవి, ధైర్యదేవి, క్షమాదేవి, నేనే అయియున్నాను." — ఎట్లు చెప్పినను ఆ పద్మములు భగవత్స్వరూపములనియు, వానిని తీసుకొనుట తప్పక అవలంబింపవలయుననియు తెలుపు విషయము మాత్రము మఱవఱ్ఱదము.

ఈ శ్లోకముద్వారా ముఖ్యముగ స్త్రీలకు ధర్మమార్గావలంబనమునందు, పరమార్థ పథగమనమునందు విశేషప్రోత్సాహము అందించుచున్నది. ఇక వారు తమ విద్యావిషయ మునగాని, ధీశక్తివిషయమునగాని వెనుదీయవలసినపని లేదు. వెనుకంజ వేయవలసిన పనిలేదు. పురుషులతోపాటు వారును అనుగుణాశ్రమంతము తమ ప్రయత్నాతిశయముచే పొందుకొనవచ్చును. ఏలయనిన అవి కంచోకు భగవన్నిలయము.

35. బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్
మాసానాం మార్గశీర్షోఽహం ఋతూనాం కుసుమాకరః. 35

పదా:- తథా = ఆ ప్రకారము, అహమ్ = నేను, సామ్నామ్ = సామవేదమంత్రములలో, బృహత్సామ = బృహత్సామమును, ఛందసామ్ = ఛందస్సులలో (ఛందస్సులోగూడిన మంత్ర ములలో), గాయత్రీ = గాయత్రియను ఛందస్సును (అట్టి ఛందస్సులో గూడిన మంత్రమును), మాసానాం = మాసములలో, మార్గశీర్ష = మార్గశీర్షమాసమును, ఋతూనామ్ = ఋతువులలో, కుసుమాకరః = వసంతఋతువును, అహమ్ (అస్మి) = నేనైయున్నాను.

తా:- సామవేదమంత్రములలో బృహత్సామమును, ఛందస్సులలో గాయత్రియు, మాస ములలో మార్గశీర్షమాసమును, ఋతువులలో వసంతఋతువును నేనైయున్నాను.

వ్యాఖ్య:- 'మాసానాం మార్గశీర్షోఽహం' — ఈ శ్లోకం కారణముచే మార్గశీర్ష మాసమునియొక్క శ్రేష్ఠత్వము మారితమగుచున్నది —

(1) పూర్వము మహాభారతకాలమున సంవత్సరము మార్గశీర్షమాసముతో ప్రారం భమగుచుండెడిది. (మహాభారతము – ఆది – 106, 109 అధ్యా). కావున అది అన్నిమాసములకును మొదటిది అయియుండెను.

(2) రామకార్యాలాభము ఆ వనమందలి మహావిధ్వంసమైయున్నది. శత్రుమూలం దము ఆ వనమందున ప్రతీవనపాలురు నలువురికి గొప్ప పరిభవములు చేకూరునని పలింపబడినది.

(3) జనులకు క్షేత్రవరులు చేతివచ్చును. అందఱియొద్ద దాస్యము పుష్కలముగ నుండును.

(4) వాల్మీకి రామాయణమునందు మార్గశీర్షమాసము వసంతర్తువునకు బాహుళ్యముగ వర్ణింపబడినది.

(5) భగవద్గీత ఈ మార్గశిరమాసమందే అవిర్భవించినది. (మార్గశిర శుద్ధ ఏకాదశి)

(6) అవతారపురుషులగు దత్తాత్రేయులు ఈ నెలయందే జన్మించిరి. (మార్గశిర పూర్ణిమ)

(7) వాతావరణము చల్లగానుండుటచే జనుల వ్యాధులమున్ను తొల్గినముగ నుండును. వ్యాపారులకది అనుకూలసమయము.

'ఋతూనాం కుసుమాకరః' — వసంతఋతువునందు చెట్లన్నియు చిగిర్చి శోభాయమానముగ నుండును. అట్లుటి వాతావరణమున్ను సమశీతోష్ణముగ నుండును. కావున ఋతువులలో నది శ్రేష్ఠముగ వర్ణింపబడెను. శ్రీరామునంత్రిదమున్ను ఆ మిత్ర ఋతువునందే జన్మించెను.

36. ద్యూతం వందుతామస్మి తేజస్తేజస్వినామహమ్
జయోస్మి వ్యవసాయోస్మి సత్త్వం సత్త్వవతామహమ్. 36

టీ:- (అహం = నేను), వంచనాం = వంచకవ్యాపారములలో, ద్యూతమ్ = జూదమును, అస్మి = అయియున్నాను, తేజస్వినామ్ = తేజోవంతులయిన్నిచి, తేజః = తేజస్సును (ప్రభావము), అస్మి = అయియున్నాను, జయః = జయమును, అస్మి = అయియున్నాను, వ్యవసాయః = ప్రయత్నమును, అస్మి = అయియున్నాను, సత్త్వవతామ్ = సాత్త్వికులయిన్నిచి, సత్త్వమ్ = సత్త్వగుణమును, అహమ్ = నేను, అస్మి = అయియున్నాను.

తా:- వంచక వ్యాపారములలో నేను జూదమును అయియున్నాను. మఱియు నేను తేజోవంతులయిన్నిచి తేజస్సును (ప్రభావము), (జయించువారలయిన్నిచి) జయమును, (ప్రయత్నశీలురయిన్నిచి) ప్రయత్నమును, (సాత్త్వికులయిన్నిచి) సత్త్వగుణమును అయియున్నాను.

వ్యాఖ్య- ప్రపంచములోగల సమస్తవిద్యలయందును, మంచిచెడులయందును, నేనే నానియందున్నాని, భగవానుని అస్తిత్వమునెఱిగిన వారి పాండిత్యమే ప్రపంచములోని

సమస్తవిద్యాసముదాయము, క్షేమంను శక్తిని ప్రపాదించుచున్నది. ఈ సత్యమును విచారించుటే భగవానుడే విభూతియోగములో కొందలి దేవతలను, దానవులను, ఋషులను, కొన్ని క్షేత్రములనూర్చి వేర్కొనెను. పండ్లపేంటి చెప్పుటవల్ల ఒక్కొక్క తరగతి ఒక్కొక్కటి చెప్పకొనుచుపోయిరి. ఏ వస్తువును చూచిను, ఏ క్షేత్రమును వరికించిను అచ్చోట పొద్దులో భగవానునియొక్క అస్తిత్వమును చూచినేయు వలెను. ఈ ఉద్దేశ్యముచేతనే చాదివినియు మిగుల ప్రస్తావించబడినది కాని, చాని ప్రోత్సహించుటకాని, అనుసరించుటకాని, అది ఉపాదేయమనికాని అభిప్రాయము గాదు. 'నేను మృగములలో సింహమును' అని చెప్పుటమాత్రమున సింహముతో ఆటలాడుకొనుమని అర్థమగునాయేమి! అట్లే ఈ చూదవిషయమున్ను – అని గ్రహించుకొనవలయును.

'వ్యవసాయము' అనగా ప్రయత్నము. దాని భగవానుడే వేర్కొనుటచేత మోక్ష విషయమున ప్రయత్నరహితులుగ, సోమరులుగుండక సత్ప్రయత్నమాత్రముండుట శ్రేయస్కరమని తెలియవచ్చు. ఎటు చేసను (ఉత్సాహము, ధైర్యము మున్నగునవి) ఉండునో, ఎటు జయముండునో, ఎటు ప్రయత్నముండునో, ఎటు సత్త్వగుణముండునో అటు తానుండునని భగవానుడు వలికిరి. కావున ఆ యా సద్గుణములను చక్కగ అలవఱచుకొనవలెను.

37. వృష్ణీనాం వాసుదేవోస్మి పాణ్డవానాం ధనంజయః
మునీనామప్యహం వ్యాసః కవీనాముశనాకవిః. 37

టీ:- అహమ్ = నేను, వృష్ణీనామ్ = వృష్ణివంశస్థులగు యాదవులలో, వాసుదేవః = వసుదేవుని కుమారుడగు శ్రీకృష్ణుడను, అస్మి = అయియున్నాను, పాణ్డవానామ్ = పాండవులలో, ధనంజయః = అర్జునుడను, మునీనామ్ అపి = మునులలోను, అహమ్ = వేదవ్యాసమహర్షియను, వ్యాసః = వేదవ్యాసమహర్షియను, కవీనామ్ = కవులలో, ఉశనాకవిః = శుక్రాచార్యుడను (అస్మి = అయియున్నాను).

తా:- నేను వృష్ణివంశీయులలో వసుదేవుని పుత్రుడగు వాసుదేవుడను (శ్రీకృష్ణుడను), పాండవులలో అర్జునుడను, మునులలో వేదవ్యాసమహర్షియను, కవులలో శుక్రాచార్యుడను అయియున్నాను.

వ్యాఖ్య- పాండవులలో అర్జునుడను, మునులలో వ్యాసుడను తానేయని భగవానుడు చెప్పుచున్న సీతను బట్టిచూచి అర్జునుడన్నా, కించిత్తుచూచి వ్యాసుడన్నా భగవత్స్వరూపులేయని వృష్ణివంశమున్నది. ఇటువలె సీతావాక్యమునకు కించిత్తు మార్పు చేకూరినది.

'కవీనాముశనాకవిః' — కవులందరా గొప్ప విద్వాంసులలోవాడని భావము. ఈవిధంగా భగవంతుడు ప్రతివస్తువులోని విశేషాంశమును శుక్రాచార్యుడు.

38. దణ్డో దమయతామస్మి నీతిరస్మి జిగీషతామ్
మౌనం చైవాస్మి గుహ్యానాం జ్ఞానం జ్ఞానవతామహమ్. 38

పదా:- అహమ్ (నేను) = నేనే, దమయతామ్ = దండించు (శిక్షించు) వారియొక్క, దణ్డః = శిక్షను (దండనీతి), అస్మి = అయియున్నాను, జిగీషతామ్ = జయించ వచ్చు గనవారియొక్క, నీతిః = (జయోపాయము) నీతి (సామదానభేదదణ్డములను ఉపాయములు), అస్మి = అయియున్నాను, గుహ్యానామ్ = రహస్యములలో, మౌనమ్ = మౌనమును, అస్మి = అయియున్నాను, జ్ఞానవతామ్ = జ్ఞానవంతులయొక్క, జ్ఞానమ్ = జ్ఞానమున్ను, (అస్మి = అయియున్నాను).

తా:- నేను దండించువారియొక్క దండనమును (శిక్షయు), జయింపనిచ్చగల వారియొక్క (జయోపాయమగు) నీతియు అయియున్నాను. మఱియు రహస్యములలో మౌనమును, జ్ఞానవంతులలో జ్ఞానమును నేనై యున్నాను.

వ్యాఖ్య:- 'నీతిరస్మి జిగీషతామ్' — నీతితో గూడిన జయమే జయము కాని, అనీతితోగూడిన జయము జయముకానేరదు; అపజయమేయగును. కావున జయము గొప్పది కాదు, నీతితో గూడిన జయమే గొప్పదని శ్రీ భగవద్వాక్యములచే స్థిరపించుచున్నది.

'మౌనం చైవాస్మి గుహ్యానామ్' — మౌనము భగవత్స్వరూపము కావున వాఙ్మయము, మానసికమౌనము రెండింటి పాలకులు అర్థపించవలెను.

'జ్ఞానం జ్ఞానవతామహమ్' — జ్ఞానము సాక్షాత్ భగవత్స్వరూపము కావున సర్వోత్కృష్టమైనదియగును. కావున దానిని తప్పక వేడవలయును.

39. యచ్చాపి సర్వభూతానాం బీజం తదహమర్జున
న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్. 39

పదా:- అర్జున = ఓ అర్జునా!, సర్వభూతానామ్ = సమస్తప్రాణికోట్లకు, యత్ = ఏది, బీజమ్ = మూలకారణమైయున్నదో (ఉత్పత్తికి హేతువైయున్నదో), తత్ అపి చ = అదియును, అహమ్ (అస్మి) = నేనైయున్నాను. (కిం బహునా = వేరేల), చరాచరమ్ = స్థావరజంగమాత్మకమైన, భూతమ్ = వస్తువు, యత్ స్యాత్ = ఏదికలదో, తత్ = అది, మయా వినా = నన్నువినాగా, నాస్తి = లేదు.

తా:- ఓ అర్జునా! సమస్తప్రాణికోట్లకు ఏది మూలకారణమైయున్నదో అదియు నేనే అయియున్నాను. (వెయ్యేల) స్థావరజంగమాత్మకమైన వస్తువేదియు నన్ను విడిగా లేనే లేదు (నాకంటె వేఱుగలేదు).

వ్యాఖ్య:- ఇంతదనుక తనయొక్క విభూతులను కొన్నింటిని వేర్కొని తుట్ట తుదకు సమస్తము భగవత్స్వరూపమేయని శ్రీకృష్ణమూర్తి వేర్కొనుచున్నారు. సమస్త చరాచర ప్రాణికోట్లయొక్క బీజము (ఉత్పత్తి కారణము) తానేయని భగవానుడు నుడివిరి. బీజము వరమాత్మ అయియున్నపుడు మొలక మఱియొకటిదగునా? కాదు. అదియు వరమాత్మయే యగును. దీనిబట్టి చూచిన సమస్తజీవరాసులు వాస్తవముగ భగవత్స్వరూపులేకాని తదితరులుకారని స్పష్టమగుచున్నది. కావున వారు అల్పులుకారు, పావులుకారు.

'ప్రతిప్రాణియు మహీభూతమగు అత్యద్భూతమేయగును' — అల్పత్వపీనత్వాదు అన్నియు జీవులు కల్పించుకొనినవేకాని వాస్తవములుకావు. జీవుని యథార్థరూపము వర్ణింపనలమే యగును. ఈ సత్యమును విరూపించుకొనుటకే సమస్తచరాచర ప్రాణుల యొక్క బీజము తానని భగవాను డిచట వలికిరి. మఱియు ప్రపంచమునిజముగా ఏ ప్రాణియులేదని ఇచట స్పష్టముగా చెప్పబడుటచే ఇక జీవులు అల్పులని, తక్కువజాతి వారని చెప్పు వాదమన్నియు విచారరాహిత్యములుకాక మఱేమికాగలవు? కాబట్టి ప్రతిజీవియు తన బీజము, తన మూలము పాక్షాత్ పరమాత్మయేయని నిశ్చయించి ఉపాదిభావ మును వీడి, తాను వాస్తవముగ భగవద్రూపుడేయను భావముగ్గి ధైర్యోపేతుడై, స్వస్వరూపానుసంధానపరుడై యుండవలెను.

40. నాన్తోఽస్తి మమ దివ్యానాం విభూతీనాం పరన్తప
ఏష తూద్దేశతః ప్రోక్తో విభూతేర్విస్తరో మయా. 40

పదా:- పరన్తప = ఓ అర్జునా!, మమ = నాయొక్క, దివ్యానామ్ = దివ్యములైన (అద్భుతములైన), విభూతీనామ్ = విభూతులకు (వ్యక్తావిస్తారములకు), అన్తః = అంతము, న అస్తి = లేదు, తు = అయినను, ఏషః = ఈ, విభూతేః = విభూతియొక్క, విస్తరః = వివరణము, ఉద్దేశతః = సంక్షేపముగ, మయా = నాచేత, ప్రోక్తః = చెప్పబడినది.

తా:- ఓ అర్జునా! నాయొక్క దివ్యములైన విభూతులకు అంతములేదు. అయినను కొన్నిటి సంక్షేపముగ నేనిపుడు వివరించి చెప్పితిని.

వ్యాఖ్య:- భగవానుడు అనంతుడగుటచేత వారి విభూతులకును అంతముండదు. కావున సంక్షేపముగ నిట వివరించి చెప్పబడినది.

41. యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంశసమ్భవమ్. 41

పదా:- విభూతిమత్ = ఐశ్వర్యయుక్తమైనటిదియు, శ్రీమత్ = కాంతియంతమైనటిదియు (వర్ణంమైనటిదియు), ఊర్జితమ్ ఏవ వా = ఠీవ్రమైనదో గూడినటిదియు (శక్తియంతమైనటిదియు) మను, సత్త్వమ్ = వస్తువు (కేవ ప్రాణి), యత్ యత్ = ఏదియది (ఎందో), తత్ తత్ = అదియా వస్తువును కేవ ప్రాణిని, మమ = నాయొక్క, తేజోంశసమ్భవమ్ ఏవ = తేజమ్ము (శక్తి) యొక్క అంశము వలన గలిగినదానిగనే, త్వమ్ = నీవు, అవగచ్ఛ = తెలిసికొనుము.

తా:- (ఈ ప్రపంచమున) ఐశ్వర్యయుక్తమైనదియు, కాంతివంతమైనదియు (నిర్మలమైనదియు), ఉత్సాహముతో గూడినదియు (శక్తివంతమైనదియు) మరి వస్తువు (లేక ప్రాణి) ఏది యేది కలదో అదియది నాతేజస్సులొక్క అంశమువలన కలిగిన దానిగనే నీవెఱుంగుము.

వ్యాఖ్య:- ఐశ్వర్యము, మనోనిర్మలత్వము (బాహ్యాభ్యంతరశుద్ధి) ధర్మము మొదలు మోక్షముమేరకు ఉత్సాహము ఎవరిలోనుండునో అటు పాత్రులో పరమాత్మ వెలుగు మన్నారని గ్రహింపవలెను. భగవత్తేజములొక్క అంశమువలన అట్టి వివిధగుణము లుండవలెనని చెప్పుటవలన భగవత్తేజము, ఈశ్వరీయశక్తి అనంతమని, అందలి ఏ ఒకానొక అంశమువలననో ఇట్టి ఉత్తమవిభూతి, ఉత్సాహాది పదార్థగుణములు పుట్టి యుండునని తెలియుచున్నది. కాబట్టి జనులట్టి పదార్థగుణములకు తమ్మాశ్రయించుట స్వభావమువంగి తద్ద్వారా భగవత్సాన్నిధ్యమును అనుభూతమొనర్చుకొనవలెను. మఱియు ఆ ప్రకారములైన సుగుణము లెవరియందున్నను, ఆతడేజాతివాడైనను భగవంతునికే వంద్యుడేయగును.

42. అథవా బహూనైతేన కిం జ్ఞాతేన తవార్జున
విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్. 42

పదార్థ:- అర్జున = అర్జునా!, అథవా = లేక, బహూనా = విస్తారమైన, ఏతేన = ఈ, జ్ఞాతేన = గ్రహింపబడినదానిచే (విభూతి) జ్ఞానమునే, తవ = నీకు, కిమ్ = ఏమిప్రయోజనము?, అహమ్ = నేను, ఇదమ్ = ఈ, కృత్స్నమ్ = సమస్తమైన, జగత్ = జగత్తును, ఏకాంశేన = ఒక్క అంశమునేత (ఏకభాగమునేత), విష్టభ్య = వ్యాపించి, స్థితః = ఉన్నాను.

తా:- అర్జునా! లేక, విస్తారమైన ఈ (విభూతి) జ్ఞానమునే నీ కేమి ప్రయోజనము? నేను జగత్తునంతను ఒక్క అంశముచేతనే వ్యాపించియున్నాను (అని తెలిసికొనుము).

వ్యాఖ్య:- ఈ ప్రకారముగ భగవద్విభూతిని ఎంత తెలిసి కొనినను, ఇంకను తెలిసికొనవలసినది మిగిలియేయుండును గావున, అంతములేని ఈ వర్ణనలవలన ఏమి ప్రయోజనమని భగవాను దర్జునకు హితబోధచేయుచున్నారు. అవియున్నియు ఏ ఒక్క పరమాత్మ చైతన్యమునే వ్యాపింపజేయుచున్నవో, ధరింపజేయుచున్నవో ఆ ఒక్కదానిని తెలిసికొనవలెనని నిర్ణయించుటయగును. ఈ జగత్తంతయు పరమాత్మయొక్క ఒకానొక అంశమునేతనే వ్యాపింపబడియున్నదని చెప్పుటలోనే భగవానుని అనంతశక్తి, విశ్వవ్యాపకత్వము వెల్లడియగుచున్నది. ఈ అనంతకోటి బ్రహ్మాండములున్నియు ఎంతయో విశాలమయినవి. అయినను భగవానుని ఏ ఒక్క అంశముచేతనో అవియున్నియు వ్యాపింపబడియున్నవి. ఇంకను ఎన్ని అంశములో మిగిలియున్నవి.

పాదోస్య విశ్వాభూతాని త్రిపాదస్యామృతం దివి.

* లేక — పాఠాంతరము

అను పురుషసూక్తవచన మీయర్థమునే ప్రస్ఫుటీకరించుచున్నది. దీనినిబట్టి భగవానుని యందు శబ్దవిశ్వమంతయు ఎంత అల్పమైనదో ద్యోతకమగుచున్నది. మఱియు ఈమహాపురుషుని ఒకానొక అంశమునే ఈ జగత్తంతయు వరివ్యాప్తమైయున్నదో అట్టి పరమాత్మయొక్క అఖండ శక్తికి మనుజుడు తోరుటర్పించవలసియున్నాడు. అట్టి సర్వేశ్వరుని విస్మరించుటై అవ్యక్తితో వేసించవలసియున్నాడు. వారి అనంత శక్తిని, విశ్వవ్యాపకత్వమును, విరాడ్రూపమును తలంచుకొని అల్పుడగు తీవుడు తన గర్వమును, అహంకారమును పారద్రోలవలెను. ఆతని ధనముగాని, అధికారముగాని, బలముగాని, శక్తిగాని, సర్వేశ్వరుని అనంతతేజముయొద్ద ఏపాటిది? ఇంతియేకాదు. ఇంకను సైకిలోయి విచారించినచో, ఈ దృశ్యజాతమంతయు మిథ్యయై, కల్పితమై యున్నట్లు తెలియగలదు. సత్యవస్తువొక్క పరమాత్మయే అయియున్నారు. అవస్తువస్తు వెంత పెద్దదైనను, గొప్పదైనను దానికి విలువ ఒకింతైనమలేదు. వస్తువునెంచ మెంత గొప్పదైనను జాగ్రదనుభవముండు తీసికట్టేకదా! కాబట్టి ఈనశ్వరవస్తువులన్నిటి తెలిసికొని తీవుడు తన అహంభావమును, దర్పమును పారవైచి పరమాత్మను శరణుబొంది కృతార్థుడుకావలెను. ఈ విభూతియోగమువలన నేర్చుకొనవలసినది యిదియే.

ప్ర:- ఈ జగత్తంతయు దేనిచే వ్యాప్తమైయున్నది?

ఉ:- పరమాత్మయొక్క ఒకానొక అంశముచే వ్యాప్తమైయున్నది. (భగవద్విభూతియనం దిశ్వమంతయు పరిగణింపబడుటవంత అల్పమై యున్నదని భావము.)

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే విభూతియోగోనామ

దశమోధ్యాయః

ఇది ఉపనిషత్స్వరూపమగు, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జునసంవాదరూపమగు

శ్రీ భగవద్గీతయందు విభూతియోగమను

పదియవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

విశ్వరూపసందర్శనయోగము

అనేక బాహూదర వక్త్ర నేత్రం
పశ్యామి త్వాం సర్వతోఽనంతరూపమ్
నాంతం న మధ్యం న పునస్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప. (11-16)

ఓ అర్జునా! అనేకములగు బాహువులు, ఉదరములు, ముఖములు, నేత్రములు అనంతములుగానున్నవి, అంతంలేకుండుటచే నిన్ను సర్వత్రా చూచుచున్నాను. నీ అంతమును, మధ్యమును, ఆదిని నేను చూడలేకున్నాను. విశ్వేశ్వరా! విశ్వరూపా! నీకు నమస్కారము.

శ్రీ భగవద్గీత

అథ ఏకాదశోఽధ్యాయః

పదునొకండవ అధ్యాయము

విశ్వరూపసందర్శనయోగం

విశ్వరూపసందర్శనయోగము

ఈ అధ్యాయముయొక్క పేరు:-

'విశ్వరూపసందర్శనయోగము' — అర్జునుని పార్థన మన్నించి భగవానుడు తన విశ్వరూపము నాతనికి చూపించెను. ఈ అధ్యాయమునందలి మొక్కవలోపు శ్లోకములలో ఆ విశ్వరూపముయొక్క వర్ణనలోను, అట్టి విశ్వరూపమును భగవానుడు అర్జునుడు నాచించిన ప్రకారములలోను గూడియుండుటచేతను, ఈ అధ్యాయమునకు విశ్వరూపసందర్శనము అర్జునునకు లభించిన అధ్యాయమగుటచేతను, 'విశ్వరూపసందర్శనయోగము'ను పేరు కలిగినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు :-

(1) విశ్వరూపమును తానెరుంగనిదిగా అర్జునుడు భగవానుని ప్రార్థించుట — (1 శ్లో॥ నుండి – 4 శ్లో॥ వరకు)

(2) భగవానుడు తన విశ్వరూపమును వర్ణించుట — (5 శ్లో॥ నుండి – 8 శ్లో॥ వరకు)

(3) సంజయుడు ధృతరాష్ట్రునకు విశ్వరూపమును వర్ణించి చెప్పుట — (9 శ్లో॥ నుండి – 14 శ్లో॥ వరకు)

(4) అర్జునుడు భగవానుని విశ్వరూపమును దర్శించుట, స్తుతించుట — (15 శ్లో॥ నుండి – 31 శ్లో॥ వరకు)

(5) భగవానుడు తనశక్తిని వెల్లడించుచు యుద్ధమొనర్పుటకై అర్జునుని ఉత్సాహపరచుట — (32 శ్లో॥ నుండి – 34 శ్లో॥ వరకు)

(6) విశ్వరూపమును చూచి భీతిల్లిన అర్జునుడు భగవానుని మైత్రింపుట, మరి యథారూపము తిరిగి గ్రహింపుమని ప్రార్థించుట — (35 శ్లో॥ నుండి – 46 శ్లో॥ వఱకు)

(7) భగవానుడు విశ్వరూపసందర్శనమహిమను చెప్పుట, తిరిగి చిన్నరూపమును ప్రదర్శించుట — (47 శ్లో॥ నుండి 50 శ్లో॥ వఱకు)

(8) అవ్యభిచారిణీ భక్తియే విశ్వరూపసందర్శనము పొందుటకుండవని చెప్పుట, పరమ పురుషుడగు అవ్యభిచారిభక్తిమార్గాన్ని ప్రవేశపెట్టుట — (51 శ్లో॥ నుండి – 55 శ్లో॥ వఱకు)

పూర్వాధ్యాయములో 10 అధ్యాయములనుండి గల సంబంధము:-

[పదవ అధ్యాయము (విభూతియోగము) యొక్క చివర తానిలక్షణాన్ని అంతము (Fraction) చేతనే వ్యాపించియున్నానని భగవానుడు మరియూ, వెంటనే అర్జునుడు భగవాని అపరిచ్ఛిన్నరూపమును చూడగోరెను శ్రీవిష్ణు పురాణములో అర్జునుని చూపించినదిగా భగవానుని వేడుకొనెను. అర్జునుని యీ ప్రార్థనతో 10 11వ అధ్యాయము మొదలిడుచున్నది. మరియును [పదవ అధ్యాయము తన విభూతులందుగూర్చి ఒకింత తెలియజేయగా, వానియన్నిటి ప్రత్యక్షముగ చిత్రీకరించెనెందుకు, పరోక్షముని అంత మహిమాధిక్యాన్ని పార్థ అధ్యాయము కన్నా చూడదలంచెను, అట్టి విశ్వరూపసందర్శనమునకై భగవాను వివిధముగ (వాటిని శ్లోకముల్యారా) ప్రార్థించెదరుగాక—

అర్జున ఉవాచ:-

I. మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మ సంజ్ఞితమ్
యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ. 1

అర్జున ఉవాచ = అర్జునుడు చెప్పెను —

పదవి:- మదనుగ్రహాయ = నన్నుగ్రహించుటకొఱకు, పరమమ్ = పరోక్షమైనదియు, గుహ్యమ్ = రహస్యమైనదియు, అధ్యాత్మసంజ్ఞితమ్ = అధ్యాత్మమని పేరుగలిగినది (అగు), యత్ = ఏ కారణము, త్వయా = నీచేత, ఉక్తమ్ = చెప్పబడినదో, తేన = దానిచేత, మమ = నాయొక్క, అయమ్ మోహా = ఈ అజ్ఞానము, విగతః = పూర్తిగ తొలగిపోయినది.

తా॥ అర్జునుడు చెప్పెను — (శ్రీకృష్ణమూర్తి!) నన్నుగ్రహించుటకొఱకై పరోక్షమైన, రహస్యమైన అధ్యాత్మనుమ పేరుగలిగినట్టి ఏ వాక్యమును (బోధను) నీవు చెప్పితివో, దానిచే నా అజ్ఞానము పూర్తిగ తొలగిపోయినది.

వ్యాఖ్య- శ్రీకృష్ణభగవాను పదవఅధ్యా అర్జునుకు సంబంధించి అర్జునుని పరిధిలోనే అర్జునుని మోహము (అజ్ఞానము) తొలగిపోయినది. ఏ అవరోధమువలన మొట్టమొదట ఈ దృశ్యజగత్తు సృష్టియని, 'ఈ బంధువులు వారెవరు' 'ఈ దేహము శత్రువు' అర్జునుడు తలంచెను తత్ఫలితముగ దుఃఖమునొందుచుండెనో ఆ అవరోధము భగవాని అధ్యాత్మవిషయంగమువలన తొలగిపోయినది. గీతలోని మొత్తము పూర్తి కాలేదు. 10 అధ్యాయములుమాత్ర మైనది. ఇంకను 8 అధ్యాయములు రాయబడ్డవి. అయినను ఇంతమాత్రపు బోధనలనే అర్జునుకు చెప్పినచో, క్షణప్రాప్తి, అత్యంతముగ మోహాపనయనము పొందించినది. ఈ విషయమును అర్జునుడు 'మోహోఽయం విగతోమమ' (నా అజ్ఞాన మంతరించినది) — అను వాక్యముద్వారా స్పష్టముగ చెప్పుకొనెను.

అర్జునుడు భవరోగమునే పీడితుడగుచుండెను. శ్రీకృష్ణపరమాత్మయు వైద్యుడు గీతామృతమును రెండవ మొదలుకొని పంచిరి. అర్జునుని వాక్యమాత్రమే అర్జునుడు పొందెను. పూర్తిగాకాదు. అయినను ఆ రవ్వంతముందుతోనే అర్జునుని రోగము (మోహమను వ్యాధి) పూర్తిగ నయమయ్యెను. చినిలిచ్చి ఆ వైద్యుడెంతగొప్పవాడో, అతడిచ్చిన ఆ మందు ఎంతటిఉత్తమమైనదో స్పష్టమగుచున్నది. రెండవముల్కి శ్లోకాన్ని వ్యాధివారణపై ఆధారపడియుండును. వ్యాధితొలగినచో ఆ రెండవ శ్లోకాన్ని పని కాదని యున్నను. ఇటు గీతామృతపానమును దారాపు పగలుపెంచియుండినచో ఫలితము వెంటనే అర్జునునియందు కానబడినది. అటు అజ్ఞానరోగము, ఇట రోగము నిలువజాలకపోయినది. శ్రీకృష్ణపరమాత్మ పాపమ్యులుకారు. మోక్షకారే. యోగేశ్వరులు. వారు బోధించిన అధ్యాత్మబోధము పాపమ్యమైనదికాదు. అది (1) మహత్తరమైనది (పరమం) (2) అతిరహస్యమైనది (గుహ్యమ్) – అని అర్జునుడే వానిని గూర్చి పలికెను. ఎందువల్ల అట్టి వ్యాధియందు ప్రత్యక్షఫలితము కానవచ్చినది. అందకారము తొలగినది. ప్రకాశ మావిర్భవించినది.

ప్రపంచములో ఎన్నియో విద్యలు కలవు. బోధలు కలవు. కాని అవియన్నియు పొందికారనిమానవునందు సమన్వయములుకావు. భవరోగివానినందు శక్తివంతములు కావు. కాని ఈ అధ్యాత్మబోధ అట్టిది కాదు. ఇది అనుపమాన దుఃఖభారము మండి లేపు ఉద్ధరించి దరికి రేర్చునది. కనుకనే అర్జును డిట్లనియె 'పరమమ్' (నిరుపమ శ్రేష్ఠమైనది) అనియు 'గుహ్యమ్' (అతిరహస్యమైనది) అనియు పేర్కొనెను. అంతే యట్టి మహత్తరమైన విద్యను గురువులు అందించి మెచ్చుదు. ఎవరు అటిది పొందినారో, ఎవరియందు వారికి అనుగ్రహము కలుగునో ('మదనుగ్రహాయ') ఎవరు వట్టి శ్రద్ధతో గూడియుందురో అట్టివారికి మాత్రమే వారు బోధించుదురు. ఇట అర్జును డట్టి

యోగ్యతలు గలిగియుండెను. కావున అతడు శ్రీకృష్ణునకు అనుగ్రహపాత్రుడుగలిగి అతనికి పరమరహస్యమగు అధ్యాత్మవిద్య నుపదేశించెను. 'మదనుగ్రహాయ' అను పదముచే అధ్యాత్మవిద్యావిషయమున గురువుయొక్క అనుగ్రహము శిష్యునకు అత్యావశ్యకమని తెలుపబడినది.

భగవంతునికి ప్రేమపాత్రులనే కదా పురుషులందరినుండి గ్రహించుకొనవచ్చును. అనగా అందరికి శ్రీకృష్ణుడు దొరకడు. అదియే దానికి గురుతు. అర్జునుడు గీతాశ్రవణమును తరువాత పాపము చేయుచుండెను. 10 అధ్యాయములలో వివరంతనే అతనికొక ప్రేమపాత్రుడైనను. "మోహోఽయం విగతో మమ" (నా అజ్ఞానము శమించినది) అను వాక్యమే ఆ ప్రేమ. మఱల 18 వ అధ్యాయమున 'నష్టోమోహా స్మృతిర్లబ్ధా' అను వాక్యమును పలుకుటద్వారా తన పరిపూర్ణనింతృప్తిని ఈ ప్రకారమే మఱొకసారి వెల్లడించుకొనెను.

ప్రశ్న:- అధ్యాత్మ విద్య యెట్టిది?

ఉత్తరం:- (1) పరోక్షానుభవమైనది (2) అపరోక్షానుభవమైనది.

ప్రశ్న:- దాని ప్రయోజనమెట్టిది?

ఉత్తరం:- అది మీకు అజ్ఞానమును, పాపకర్మాచరణమును పరిహరించుకొనును.

ప్రశ్న:- శ్రీకృష్ణమూర్తి అజ్ఞానమని అర్జునుని ఏల తలంచెను?

ఉత్తరం:- అతడు విశ్వరూపమును తన్మూలమునకు తెచ్చుకొనుటచే యోగ్యతను బడసెను. కనుక అతనికి అనుగ్రహముకలిగి దానిని తొలగించెను.

ప్రశ్న:- ఆ తొలి అజ్ఞానమును పరిహరించుకొనుటకు గురుతేమి?

ఉత్తరం:- దానిని వివరించి పలుచే 'నా అజ్ఞానము శమించినది' అని యతడు పలికెను.

2. భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశోమయా
త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్. 2

పదవిభాగము:- హి = ఎందువలన, కమలపత్రాక్ష = కమలపత్రములవంటి కన్నులు గల ఓ కృష్ణా!, త్వత్తః = నీనుండి, భూతానాం = ప్రాణులయొక్క, భవాప్యయౌ = ఉత్పత్తిలయములు, విస్తరశః = విస్తారముగా, మయా = నాచేత, శ్రుతౌ = వినబడినవి, అవ్యయమ్ = నాశములేని, (చ = మఱియును), మాహాత్మ్యమ్ అపి చ = మహిమాతిశయమును, శ్రుతం = (నాచే) వినబడినది.

తా:- ఎందువలన కమలపత్రములవంటి కన్నులు గల ఓ కృష్ణా! నీ వలన ప్రాణులయొక్క ఉత్పత్తి వినాశములగూర్చి, మీయొక్క మాహాత్మ్యమును (మహిమను) గూర్చి నేనెరుగుదును వింటిని.

3. ఏవమేతద్యథాత్థ త్వమాత్మానం పరమేశ్వర
ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం పురుషోత్తమ. 3

పదవిభాగము:- పరమేశ్వర = ఓ పరమేశ్వరా!, త్వమ్ = నీవు, ఆత్మానం = నిన్నుగూర్చి, యథా = ఏవిధముగ, అత్థ = చెప్పితివో, ఏవమ్ ఏతత్ = అది అట్లే (అని నేను విశ్వసించుచున్నాను), పురుషోత్తమ = పురుషోత్తముండవగు ఓ కృష్ణా, తే = నీయొక్క, ఐశ్వరమ్ = ఈశ్వరసంబంధమైన (జ్ఞానైశ్వర్యశక్తి అపరిచ్ఛిన్నమగు), రూపమ్ = (విశ్వ)రూపమును, ద్రష్టుమ్ = చూచుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను.

తా:- ఓ పరమేశ్వరా! మిమ్ము గూర్చి మీరు చెప్పినదంతయు నిజమేయని నేను విశ్వసించుచున్నాను. ఓ పురుషోత్తమా! మీయొక్క ఈశ్వరసంబంధమైన విశ్వరూపమును నేనిపుడు చూడదలంచుచున్నాను.

4. మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో
యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మానమవ్యయమ్. 4

పదవిభాగము:- ప్రభో = ప్రభూ, తత్ = ఆ నీ విశ్వరూపము, మయా = నాచేత, ద్రష్టుం = చూచుటకు, శక్యమ్ ఇతి = పాత్రమని, మన్యసే యది = తలంతువేని, తతః = అటుపైని, యోగేశ్వర = ఓ యోగేశ్వరా!, త్వమ్ = నీవు, అవ్యయమ్ = వాశరహితమైన, ఆత్మానమ్ = నీ విశ్వరూపమును, మే = నాకు, దర్శయ = చూపుము.

తా:- ప్రభూ! ఆ మీవిశ్వరూపమును చూచుటకు నాకు పాత్రమగునని మీరు తలంతురేని, ఓ యోగేశ్వరా! వాశరహితమైన ఆ మీ (విశ్వ)రూపమును ఇక నాకు చూపుడు.

వ్యాఖ్య:- వినయవిధేయతలు భక్తిప్రపత్తులుగలిగిన శిష్యునియొక్క అభ్యర్థనము శ్రద్ధాసక్తులు ద్వారా వెల్లడియగుచున్నది. అర్జునునకు భగవానుని విశ్వరూపమును చూడగోరిక అవించినది. అయితే 'అజ్ఞానివి నాకు చూపుడు' అని మాఱుగా అడుగక 'ఆ రూపమును చూచుటకు నేను తగుదునని మీరుతలంచినచో చూపుడు' — అని అత్యంతవినయవిధేయతతో ప్రార్థించెను. గురువుపెంతయందు అంతేవాసి ఇట్టి వినయాన్వితప్రవర్తనను వేడుకొని యుండవలయును.

ఆ తన ప్రియభక్తుడగు అర్జునుని యీ ప్రార్థనను విని శ్రీకృష్ణమూర్తి మూడు శ్లోకములద్వారా తన విశ్వరూపమును వర్ణించెదను అద్దాని నవలోకింపుమని అర్జునునితో పలుకుచున్నారు—

శ్రీ భగవానువాచ—

5. పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః
నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ. 5

శ్రీభగవాన్ = శ్రీభగవంతుడు చెప్పెను—

పదార్థ:- పార్థ = ఓ అర్జునా!, నానావిధాని = అనేకవిధములైనవియు, దివ్యాని = అలౌకికములైనవియు, నానావర్ణాకృతీని చ = అనేకరంగులు, ఆకారములు గలవియు, శతశః అథసహస్రశః = పందలకొలది, వేలకొలది యున్నవియు (అనంత్యములైనవియు) అను, మే = నాయొక్క, రూపాణి = రూపములను, పశ్య = చూడుము.

తా:- శ్రీభగవానుడు చెప్పుచున్నాడు — ఓ అర్జునా ! అనేకవిధములుగ మున్న వియు, అలౌకికములైనవియు, వివిధవర్ణములు ఆకారములుగలవియు, అనంత్యములుగ నున్నవియు నగు నాయొక్క రూపములను గాంచుము.

6. పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రానశ్వినౌ మరుతస్తథా
బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత. 6

పదార్థ:- భారత = ఓ అర్జునా!, ఆదిత్యాన్ = సూర్యులను, వసూన్ = వసువులను, రుద్రాన్ = రుద్రులను, అశ్వినౌ = అశ్వినీదేవతలను, మరుతః = మరుత్తులను, పశ్య = చూడుము, తథా = ఆ ప్రకారమే, అదృష్టపూర్వాణి = మున్నెన్నడును చూడలేదని, బహూని = చెప్పక్క, ఆశ్చర్యాణి = ఆశ్చర్యములను, పశ్య = చూడుము.

తా:- ఓ అర్జునా! సూర్యులను, వసువులను, రుద్రులను, అశ్వినీదేవతలను, మరుత్తులను చూడుము. అట్లే ఇదివఱకెన్నడును నీవు చూడని వెక్కు ఆశ్చర్యములను గాంచుము.

వ్యాఖ్య:- (1) సూర్యులు (12మంది). (2) వసువులు (8మంది). (3) రుద్రులు (11మంది). (4) అశ్వినీదేవతలు (ఇద్దరు). (5) మరుత్తులు (49మంది).

7. ఇహైకస్థం జగత్కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్
మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి.

పదార్థ:- గుడాకేశ = ఓ అర్జునా!, సచరాచరమ్ = చరాచరాత్మకము (స్థావరజంగమాత్మక మగు), కృత్స్నమ్ = మొత్తమైన, జగత్ = ప్రపంచమును, అద్య ఇహ = ఇంకను దేని కొఱకు, ద్రష్టుమ్ ఇచ్ఛసి = చూడగోరుచున్నావో, (తత్) చ = దానినిగూడి, మమ = నాయొక్క, దేహే = శరీరమందు, ఏకస్థమ్ = (అవయవములలో) ఒకచోట మున్నదానినిగా, అద్య = ఇపుడు, పశ్య = చూడుము.

తా:- ఓ అర్జునా! ఈ మొత్తచరాచర ప్రపంచమును, ఇంకను దేనిదేని చూడ దలంచుచున్నావో దానిని ఈనాశరీరమందు (అవయవములలో) ఒకచోటనున్నదానినిగా ఇపుడు చూడుము.

వ్యాఖ్య:- 'ఏష్యేహ్యాపాయిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్' - అని భగవాను డిదివ రలో (ఎదుటితోగాముచివర) చెప్పినచందమున ఈ మమస్తలోకండములతోగూడిన చరాచరజగత్తంతయు పరమాత్మయొక్క ఒకానొక అంశమునందే ఇమిడి యున్నదగును. కావునే తనయొక్క అనంతదేహమున (స్వరూపమున) ఈ విశ్వమునంతను ఒకానొక చోట (అవయవములలో) మున్నదానినిగా వీక్షించవలసినదిగా శ్రీకృష్ణపరమాత్మ అర్జునుడ కిచట తెలిపెను. దీనినిబట్టి పరమాత్మయొక్క స్వరూప మెంత విశాలమైనదో, అనంతమైనదో యోచించుకొనవచ్చును. భూతాకాశమే ఎంతయో విస్తృతమైనది; సూక్ష్మమైనది. దానికంటె చిత్తాకాశము ఇంకను విస్తృతమై, సూక్ష్మతరమైయున్నది. దానికంటె చిదాకాశము (ఆత్మ) ఇంకను విశాలమై, సూక్ష్మతమమై వెలయుచున్నది. కావున అట్టి చిదాకాశమునందు ఈ భూతాకాశముగాని, దానియందెచటనో ఆగోచరమున్న ఈ చరాచరజగత్తుగాని ఏపాటిది? కనుకనే ఆ చిదాకాశమున (ఆత్మయందు) ఈ మమస్తవిశ్వమును ఎక్కడో ఒకమూల (కల్పితమై) ఆణిగి యున్నదని భగవాను డిటు నుడివిరి.

ఇట్టి అనంతరూపుడు, సర్వవ్యాపి, సర్వశక్తిమంతుడునగు పరమాత్మను అర్జునుడు, పరిచిన్నుడును, దేశకాలాదులకు వశుడును నగు తనవీపుడు భక్తివశత్వముగలిగి విశ్వరూ పవిధేయుడై పనిచేయుట ధర్మము. ఈ ప్రకారముగ ఆ మమస్తరూప పరమాత్మను పనిచేయుటచే వారి యనుగ్రహమువలన జ్ఞానమునబడసి వారిలో ఐక్యమొంది తరించుటకు అవకాశముండును. లేకున్న జననమరణప్రవాహమున తగుల్చొని తీవ్రుడు ఇంకెంతకాలమో దుఃఖములపాల్పడవలసి యున్నది.

మనుజావ కెవుడైన తనయొక్క ధన, జన, క్షేత్ర, అధికారాదులఁగూర్చిన అహం కారము, గర్వము కలిగినచో అత్యల్ప శ్లోకమును చక్కగ మననము చేసినచో ఆ గర్వములన్నియు తుడిచిపోగలవు. ఏలయనిన, 'శతసహస్రాణ్డగత్తంతయు ఎల్లవియుం దొకమూల కల్పితమై అణుమాత్రముగ భాసించుచున్నదో అట్టి పరమాత్మయొక్క అనంతరూపమున ఈ నా ధనముగాని, జనముగాని, పరిజనముగాని, అధికారముగాని ఏమూలకు? కావున వానినిబట్టి ఏల గర్వపడవలెను?' అను భావ మాతనికివ్వరు కలుగగా భగవంతునియెడల భక్తిభావ ముత్పన్నమగును. మఱియు అల్పములగు ఈ దృశ్యపదార్థములయెడల విరాగము జనించును.

॥ కౌతికనేత్రమునే విశ్వరూపము నెవరును చూడజాలరు. కనుక అర్జునునకు భగవానుడు దివ్యదృష్టిని ప్రసాదించుచున్నారు—

న తు మాం శక్యసే ద్రష్టుమనేనైవ స్వచక్షుషా
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్. 8

పదా:- న = కాదు, తు = కాని, మాం = నన్ను, ద్రష్టుమ్ = చూడటానికి, న శక్యసే = శక్తుడవుకావు, దివ్యం చక్షుః = దివ్యదృష్టిని (జ్ఞానచక్షువును), తే = నీకు, దదామి = ఇస్తున్నాను, ఐశ్వరమ్ = ఈశ్వరుని అద్భుతమును, మే = నాయొక్క, యోగమ్ = యోగమును (యోగమహిమను, అలౌకికసామర్థ్యమును), పశ్య = చూడుము.

తా:- ఈ నీ మాంసమయ నేత్రములతో నీవు నావిశ్వరూపమును గాంచ జాలవు. కావున దివ్యదృష్టిని (జ్ఞానచక్షువును) నీకు ప్రసాదించుచున్నాను. దానిచే నాఐశ్వరుని అంద మైన నాయోగమహిమను చూడుము.

వ్యాఖ్య:- భగవంతుడు తన విశ్వరూపసందర్శనమును ప్రసాదించుటకు నిర్ణయించిన వెనుక అర్జునుడు ఏమి అడుగునో అని ఆలోచించి, ఆ అడుగుటకు ముందే అతడు అతిసూక్ష్మమైన పరమాత్మను చూడగలిగేటట్లు చేయుటకు ఈ శ్లోకమును చెప్పెను. ఈ చర్మచక్షువులతో (మాంసచక్షువులతో) మాత్రము ఆ అతిసూక్ష్మమైన పరమాత్మను చూడజాలవు. ఏమాత్రం ఆలోచించినా ఈ చర్మచక్షువులతో అతిసూక్ష్మమైన పరమాత్మను (అణోరణీయాన్) ఎట్లు చూడగలము? పంచభూతాత్మకమగు నీ శరీరము పంచభూతాత్మక పదార్థములనే చూడగలుగునే, దివ్యమగు ఆత్మవస్తువును కాదు. కావున పరమాత్మను దర్శించుటకై ఈ జ్ఞానచక్షువు, దివ్యదృష్టి అవసరమైయున్నది.

'ద్రష్టుం త్వమ్ అగ్రహయా బుద్ధ్యా మాత్మయా మాత్మదర్శిభిః' "మాత్మమగు విశాగ బుద్ధితో ఆత్మవేత్తలనే పరమాత్మ చూడబడుచున్నాడు (అనుభూతమగుచున్నాడు)." అను శ్రుతివాక్య మీ సత్యమునే వెల్లడించుచున్నది. భగవానుడు సర్వత్ర వ్యాపించియుండి ప్రత్యక్షముగనే యున్నారుకాని మనలనుండి పొర (అజ్ఞానము) కప్పబడియుండుటవలన కానరాకుండ చేయబడుచున్నారు. అదియే మాయయనిన అదియే అజ్ఞానతిమిరము. దానిని జ్ఞానాంజనముచే తొలగించినచో పరమాత్మను ప్రత్యక్షముగ దర్శించగలరు.

పశ్యం పశ్యతామ్ జ్ఞానచక్షుర్నిక్షిప్తే
అజ్ఞానాక్షేత్రే శాస్త్రం శాణమ్మవాచ్ (1) (శంకరాచార్యులవారు - అత్మబోధ)

'పశ్యతామును పశ్యతామందువారలమ్మాము జ్ఞానచక్షువులోనే మనుజుడు చూడ గలడు. ప్రకాశించుచున్న సూర్యుని గ్రుడ్డివారు చూడజాలనట్లు అజ్ఞానచక్షు దానిని చూడజాలడు'.

'చేయుము మాత్రంచే కనిపించుటలేదు. కావున అతడు లేడ'ని వాదించుట గ్రుడ్డివారు, సూర్యుడులేడని వాదించుటవంటిదే యగును. కాబట్టి భగవద్దర్శనమునకు,

(1) శ్లోకం—శంకరాచార్యులవారు.

దైవానుభూతికి జ్ఞానచక్షువును, దివ్యదృష్టిని సంపాదించవలెను. అయితే, అది యెట్లు లభించును? భగవత్కృపచే. 'దదామి తే చక్షుః' - అని భగవానుడు చెప్పుటబట్టి దానిని వారివ్యవలంబనమే. కాని, అందరికిని దాని విచ్చునా? కాదు. ఎవరు అనన్యభక్తిగలిగి వారిని ధ్యానించుచుండురో, సేవించుచుండురో వారికి మాత్రమే ఇచ్చును. అర్జునుడట్టి అర్హతను సంపాదించుకొనెను గనుక అతనికి లభించినది. అట్టి ఎవరైనను పరమే అట్టి భక్తిప్రపత్తులుగలిగి భగవానుని ప్రీతితో సేవించినచో, ధ్యానించినచో వారికిచ్చి అది తప్పక లభించును. "తేషాం సతతయుక్తానాం . . . దదామిబుద్ధియోగం . . ." (10-10) అను విభూతియోగమందలి శ్లోకమున్న యీ తత్త్వమును ప్రతిపాదించుచున్నది. భూతద్రవ్యము అమర్చబడిన కండ్లతోడను చరించినచో అణువందు, క్షణమందు, ఆకాశమందుగల అతిసూక్ష్మములైన పదార్థములు గోచరించును. మామూలు కండ్ల కవి కానరావు. ఆ అద్దమును వీడువారు చరించినను, పండ్రాకు చరించినను, త్రిచరించినను, చదువురానివారు చరించినను ఎవరు చరించినప్పటికిని ఆ సూక్ష్మవస్తువులు గోచరించును. దానిని చరించనిచో దనవంతుడైనను, ఉన్నతకులసంజాతుడైనను, పురుషుడైనను, మహిళయైనను ఆ వస్తువులు కనిపించవు. అట్లే జ్ఞానచక్షువు (దివ్యదృష్టి) అను కండ్లతోడు చరించినవారికే పరమాత్మ ప్రత్యక్షమగును. అట్టి పెట్టి జాతివాడైనను, ఎట్టి అంతస్సంబంధమున్నను పరియే. భగవద్దర్శనమునకు కనికరించు ఆ కండ్లతోడును పరోక్షకర్తయే ప్రసాదించగలరు (లక్ష్యాదులు గతిగడుచునో). కాబట్టి ఆ వస్తువును సంపాదించకపోయినచో అది ఎవరి దోషము? వారి వారి దోషమేయగును. దేవుడు కావరాకపోవుటకు కారణము జీవులయొక్క ప్రయత్నరాహిత్యమే యగును. కాబట్టి పర్యాయమును గీతయందు తెలుపబడిన లక్ష్యాది, అనూచిత్యాది, అర్హత్వాది మొదలగునంశము ప్రయత్నపూర్వకముగ సంపాదించి భగవత్కృపాపాత్రమును, తద్వారా జ్ఞానచక్షువును, తద్వారా బ్రహ్మసాయుజ్యమును పొందవలెను.

'దివ్యమ్' — దైవసంబంధమైనది-'దైవసంపత్తి'ద్వారా లభించునది.

ప్రశ్న:- భగవంతుని ఈ విశ్వరూపమునే మాత్ర శ్యామగునా ?

ఉత్తరం:- కాదు.

ప్రశ్న:- మఱి దేనిని చూడ వీలగును ?

ఉత్తరం:- దివ్యనేత్రములనే (జ్ఞానచక్షువులనే).

ప్రశ్న:- ఆ దివ్యనేత్ర మెటువంటి వంటిది ?

ఉత్తరం:- భగవానుని వంటి.

ప్రశ్న:- దాని వలన ఏమి కానుంది ?

ఉత్తర:- అవ్యయుడితో అన్ని వేదించుకొనికి, ధ్యానించుకొనికి, సైపగలుగుటలు కలుగుతాయి.

అర్జు (అర్జునకు దివ్యదృష్టి పొందించిన విధము) సంజయుడు భగవానుని విశ్వరూప విశేషములను అదుభోక్తులద్వారా ధృతరాష్ట్రునకు వర్ణించి చెప్పుచున్నారు—

సంజయ ఉవాచ—

9. ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః
దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్. 9

సంజయ ఉవాచ = సంజయుడు చెప్పెను—

పదార్థ:- రాజన్ = ధృతరాష్ట్ర మహారాజా! మహాయోగేశ్వరం = గొప్పయోగేశ్వరుడగు, హరిః = శ్రీకృష్ణపరమాత్మ, ఏవమ్ = ఈప్రకారముగ, ఉక్త్వా = పలికి, పార్థాయ = అర్జునుని కొరకు, పరమమ్ = సర్వోత్తమమైన, ఐశ్వరమ్ = ఈశ్వర సంబంధమగు, రూపమ్ = (విశ్వ) రూపమును, దర్శయామాస = చూపెను.

తా:- సంజయుడు చెప్పెను — ఓ ధృతరాష్ట్ర మహారాజా! మహాయోగేశ్వరుడగు శ్రీకృష్ణపరమాత్మ ఈ ప్రకారముగ పలికి తదుపరి సర్వోత్తమమైన ఈశ్వరసంబంధమగు (విశ్వ) రూపమును అర్జునునకు చూపెను.

వ్యాఖ్య:- శ్రీవేదవ్యాసుల యుగ్రహమునే సంజయుడు యుద్ధరంగమున జరుగు వృత్తాంతములన్నియు తెలిసికొనగలిగియుండుటచే భగవానుని విశ్వరూపమును గూడ సంద ర్భోచిత భాగ్యముగలవాడై, ఆ విశేషములన్నియు ధృతరాష్ట్రునకెఱింగించుచున్నారు.

10. అనేకవక్త్రనయనమ్ అనేకాద్భుతదర్శనమ్
అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్. 10

11. దివ్యమాల్యాంబరధరం దివ్యగన్ధానులేపనమ్
సర్వాశ్చర్యమయం దేవమనన్తం విశ్వతోముఖమ్. 11

పదార్థ:- అనేకవక్త్రనయనమ్ = లెక్కలేనన్ని ముఖములు, నేత్రములుగలిగియు, అనేకాద్భుత దర్శ నమ్= అనేకములగు వింతలను కాంచుచుండి, అనేకదివ్యాభరణమ్ = లెక్కలేనన్ని దివ్యములైన ఆభ రణములతో నొప్పుచుండియు, దివ్యానేకోద్యతాయుధమ్ = ఎత్తబడియున్న అనేక దివ్యాయుధములు గలిగియు, దివ్యమాల్యాంబరధరమ్ = దివ్యములైన పుష్పమాలికలను, వస్త్రములను ధరించియుండి, దివ్యగన్ధానులేపనమ్ = దివ్యములు గంధపుపూతలు గలిగియు, సర్వాశ్చర్యమయమ్= అనేక ఆశ్చర్య మైన విశ్వమంతయును, దేవమ్ = ప్రకాశించుచున్నవాడును, అనన్తమ్ = అంతములేనివాడును, విశ్వతోముఖమ్ = ఎక్కడం చూచినను ముఖములుగలిగియు (అగు విశ్వరూపమును, దర్శయామాస = చూపెను).

తా:- (అర్జున) లెక్కలేనన్ని ముఖములు, నేత్రములు గలిగియు, అనేకములగు అద్భుత విషయములను చూపుచుండియు, దివ్యములైన లెక్కలేనన్ని ఆభరణములతో నొప్పుచుండియు, ఎత్తం బడియున్న అనేక దివ్యాయుధములుగలిగియు, దివ్యములైన పుష్పమాలికలను, వస్త్రములను ధరించియుండియు, దివ్యమగు గంధపుపూతలతో నొప్పుచుండియు, అనేక ఆశ్చర్యములతో నిండియున్నదియు, ప్రకాశమానమైనదియు, అంతములేనిదియు, ఎక్కడెక్కడ ముఖములు గలిగియు(నగు తన విశ్వరూపమును భగవాను డర్జునునకు చూపెను).

12. దివి సూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా
యది భాస్సదృశీ సా స్యాద్భాసస్తస్య మహాత్మనః. 12

పదార్థ:- దివి = ఆకాశమందు, సూర్యసహస్రస్య = వేలకొలది సూర్యులయొక్క, భాః = కాంతి, యుగపత్ = ఒక్కపర్యాయము, ఉత్థితా భవేత్ యది = లభ్యమగునేని, సా = అది, (ఆ కాంతి) తస్యమహాత్మనః = ఆ మహాత్మునియొక్క, భాసః = కాంతికి, సదృశీ = సమానమని, స్యాత్ = అగును.

తా:- ఆకాశమందు వేలకొలది సూర్యులయొక్క కాంతి ఒక్కపారి లభ్యమగునేని అది ఆ మహాత్ముని యొక్క కాంతికి దోలియున్నది.

13. తత్రైకస్థం జగత్కృత్స్నం ప్రవిభక్తమనేకధా
అపశ్యద్దేవదేవస్య శరీరే పాణ్డవస్తదా. 13

పదార్థ:- తదా = అప్పుడు, పాణ్డవః = అర్జునుడు, అనేకధా = నానావిధములుగా, ప్రవిభక్తమ్= విభజింపబడియున్న, కృత్స్నమ్ జగత్ = సమస్తజగత్తును, దేవదేవస్య = దేవదేవుడగు శ్రీకృష్ణ భగవానునియొక్క, శరీరే = శరీరమున, ఏకస్థమ్ = (అవయవములలో) ఒక్కచోటనున్నదానిగ, అపశ్యత్ = చూచెను.

తా:- అప్పు డర్జునుడు నానావిధములుగ విభజింపబడియున్న సమస్తజగత్తును దేవ దేవుడగు శ్రీకృష్ణభగవానునియొక్క శరీరమున (అవయవములలో) ఒక్కచోట నున్న దానిగ చూచెను.

వ్యాఖ్య:- ఈ సమస్తప్రపంచము పరమాత్మయం దేయున్నదో ఒకానొకచోట అణగి యిమిడియున్నది. 'ఇహైకస్థం జగత్కృత్స్నమ్' — అని ఇంతకుముందే 7వ శ్లోకమున భగవాను డీవిషయమునే స్పష్టీకరించియున్నారు. దానినే యిపుడు మఱల నిందుడు పల్కాడుచున్నారు. భగవానుని అనంతవిశ్వయవ్యవస్థారూపమున ఈ జగత్తంతయు (ఆ యవయవములలో) ఎటులో ఒకమూల (కల్పితముగ) స్థితినొందియున్నది.

'ప్రవిభక్తమ్' — పరమాత్మ అవిభక్తుడు. జగత్తు ప్రవిభక్తము (విన్నవిన్న రూపములు గలది అనేక నామరూపములుగ విభజింపబడినది).

అట్లు ఆ యద్భుతరూపమును దర్శించి అర్జునుడు ఆశ్చర్యచకితుడై భగవాను విశ్వరూపుగ స్తుతించుచుండగనే వినయశీలుడు చెప్పుచున్నాడు—

14. తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః
ప్రణమ్య శిరసా దేవం కృతాఞ్జలిరభాషత. 14

టీ:- తతః = అనంతర, సః ధనంజయః = ఆ అర్జునుడు, విస్మయావిష్టః = ఆశ్చర్యముతో నూదినవాడును, హృష్టరోమా = గగుర్పాటుగలవాడును (అయి), దేవమ్ = విశ్వరూపమును తరించిన ఆ భగవానుని, శిరసా = శిరస్సుచేత, ప్రణమ్య = నమస్కరించి, కృతాఞ్జలిః = చేతులుజోడించుకొని, అభాషత = (శ్రీ వక్ష్యమాణ ప్రకారముగ) పలికెను.

తా:- అటువిమ్మట ఆ అర్జునుడు ఆశ్చర్యముతో నూదినవాడును, గగుర్పాటు కలవాడును అయి విశ్వరూపమును దరించిన భగవానునకు శిరస్సుచే నమస్కరించి చేతులు జోడించుకొని (శ్రీ వక్ష్యమాణ ప్రకారముగ) పలికెను.

వ్యాఖ్య:- శిరస్సువంచి నమస్కరించుట, చేతులు జోడించుట మున్నగు క్రియలు వినయమును, భక్తివిశ్వాసములను మాపించును.

అర్జున ఉవాచ—

15. పశ్యామి దేవాంస్తవ దేవ దేహే
సర్వాంస్తథా భూతవిశేషసఙ్ఘాన్
బ్రహ్మాణమీశం కమలాసనస్థ
మృషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్. 15

అర్జున ఉవాచ = అర్జునుడనెను.

టీ:- దేవ = దేవా!, తవ దేహే = నీశరీరమందు, సర్వాన్ దేవాన్ = సమస్త దేవతలను, తథా = అటులనే, భూతవిశేషసఙ్ఘాన్ = స్థావరజంగమాత్మకప్రాణికోట్లనుమూ హములను, కమలాసనస్థమ్ = (పీఠమిత్కి) వాలియుండుపద్మమునందలి, ఈశం బ్రహ్మాణమ్ = సృష్టికర్తయగు బ్రహ్మదేవుని, సర్వాన్ ఋషీన్ చ = సమస్త ఋషులను, దివ్యాన్ ఉరగాన్ చ = దివ్యములగు (దేవలోక సంబంధములగు) సర్పములను, పశ్యామి = చూచుచున్నాను. ['కమలాసనస్థమ్ బ్రహ్మాణమ్ = కమలాసనుడగు బ్రహ్మదేవుని (పీఠమిత్కి) ఈశమ్ = ఈవుని' — అనియు చెప్పవచ్చును.]

తా:- అర్జునుడు నెనెను — దేవా! నీశరీరమందు సమస్త దేవతలను, అట్లే సర వాచరాచరాత్మక సృష్టినంతటిని, కమలాసనుడైన సృష్టికర్తయగు బ్రహ్మదేవుని, సమస్త ఋషులను, దివ్యములగు సర్పములను చూచుచున్నాను.

16. అనేకబాహూదరవక్త్రనేత్రం
పశ్యామి త్వాం సర్వతోఽనన్తరూపమ్
నాన్తం న మధ్యం న పునస్తవాదిం
పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప. 16

టీ:- విశ్వేశ్వర = ప్రపంచమునకు అధిపతివైనవాడా!, విశ్వరూప = జగద్రూపుడా!, అనేక బాహూదరవక్త్రనేత్రమ్ = అనేకబాహువులు, ఉదరములు, ముఖములు, నేత్రములుగలవానిని, అనన్తరూపమ్ = అంతములేని రూపములుగలవానిని (శేషుడనేకరూపములు గలవానిని) త్వామ్ = నిన్ను, సర్వతః = అంతటను, పశ్యామి = చూచుచున్నాను, పునః = మఱియు, తవ = నీయొక్క, ఆదిమ్ = మొదలును, న పశ్యామి = చూడజాలకున్నాను, మధ్యమ్ = మధ్యమును, న (పశ్యామి) = చూడజాలకున్నాను, అన్తమ్ = తుదను, న (పశ్యామి) = చూడజాలకున్నాను.

తా:- ప్రపంచాధిపతీ! జగద్రూపా! నిన్ను సర్వత్ర అనేక బాహువులు, ఉదరములు, ముఖములు, నేత్రములు గలవానిగను, అనంతరూపులుగను నేను చూచుచున్నాను. మఱియు నీయొక్క మొదలుగాని, మధ్యముగాని, తుదముగాని నేను గాంచజాలకున్నాను.

17. కిరీటినం గదినం చక్రిణం చ
తేజోరాశిం సర్వతో దీప్తిమన్తమ్
పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం* సమన్తా
ద్దీప్తానలార్కద్యుతి మప్రమేయమ్. 17

టీ:- త్వామ్ = నిన్ను, సమన్తాత్ = అంతటను, కిరీటినమ్ = కిరీటముగలవానిని గదినమ్ = గదము ధరించినవానిని, చక్రిణమ్ చ = చక్రమునుధరించినవానిని, తేజోరాశిమ్ = కాంతిపుంజముగను, సర్వతః = అంతటను, దీప్తిమన్తమ్ = ప్రకాశించువానిని, దీప్తానలార్కద్యుతిమ్ = జ్వలించు అగ్నివంటి, మార్తాండునివంటి కాంతిగలవానిని, అప్రమేయమ్ = అవరిచ్ఛిన్నులను (పరిమితులేనివానిని) పశ్యామి = చూచుచున్నాను.

తా:- నిన్ను ఎల్లెడలను కిరీటముగలవానిగను, గదము ధరించినవానిగను, చక్రమును ధరించినవానిగను, కాంతిపుంజముగను, అంతటను ప్రకాశించువానిగను, జ్వలించు అగ్ని, మార్తాండునివంటి కాంతిగలవానిగను, అవరిచ్ఛిన్నులుగను (పరిమితులేని వానిగను) చూచుచున్నాను.

---

* దుర్నిరీక్ష్యం — పాఠాన్తరము

18. త్వమక్షరం పరమం వేదితవ్యం
త్వమస్య విశ్వస్య పరం నిధానమ్
త్వమవ్యయశ్శాశ్వతధర్మగోప్తా
సనాతనస్త్వం పురుషో మతో మే. 18

పదా:- త్వమ్ = నీవు, వేదితవ్యమ్ = తెలియందగిన, పరమంఅక్షరమ్ = పరోత్కృష్టమైన అక్షరం (నాశరహిత) పరబ్రహ్మమని, త్వమ్ = నీవు, అస్య విశ్వస్య = ఈ జగత్తునకు, పరం నిధానమ్ = గొప్ప ఆధారమువు (ఆశ్రయమివు), త్వమ్ = నీవు, అవ్యయుడు = నాశరహితుడవని, శాశ్వతధర్మగోప్తా = శాశ్వతములగు ధర్మములను కాపాడువాడవు, త్వమ్ = నీవు, సనాతనపురుషుడు = పురాతనపురుషుడవని, (ఇతి = అని) మే మతం = నా యభిప్రాయము.

తా:- మీరు తెలియదగిన పరోత్కృష్ట అక్షరపరబ్రహ్మస్వరూపులు. మీరే జగత్తున కంతటికి గొప్ప ఆధారభూతులు. మీరు నాశరహితులు. శాశ్వతములగు ధర్మములను కాపాడువారు. మీరు పురాతనపురుషులు — అని నా యభిప్రాయము.

వ్యాఖ్యా:- 'శాశ్వతధర్మగోప్తా' అను పదము బాగుగ గమనింపదగియున్నది. ధర్మము శాశ్వతమైనది. అది ఏకాలమందును మారినది. దేశకాలపరిస్థితులనే లోబడువ దాని ప్రవాహమొకొంచెము తగ్గిన తగ్గవచ్చుగాని ధర్మమేనాడును మారినది. అది తగ్గినవారు పాక్షాత్ భగవానుడుగాని, మహాపురుషులుగాని యవతరించి దానిని సముద్ధరించుదురు. 'ధర్మగోప్తా'యనుటచే భగవానుడు ధర్మమును రొప్పుగ సంరక్షించువాడని వ్యక్తమగు చున్నది. కాబట్టి భగవానునకు అంతఃప్రపంచరమైన వస్తువును అనగా ధర్మమును రక్షించినవారు తప్ప పాత్రులు కాగలరనుట నిర్వివాదాంశము.

19. అనాదిమధ్యాన్తమనన్తవీర్య
మనన్తబాహుం శశిసూర్యనేత్రమ్
పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం
స్వతేజసా విశ్వమిదం తపన్తమ్. 19

పదా:- అనాదిమధ్యాన్తమ్ = మొదలు, మధ్య, తుది లేనివానిని, అనన్తవీర్యమ్ = అపరిమిత పౌరుషములుగలవానిని, అనన్తబాహుమ్ = అనేకహస్తములుగలవానిని, శశిసూర్య నేత్రమ్ = చంద్రసూర్యులు నేత్రములుగ గలవానిని, దీప్తహుతాశవక్త్రమ్ = ప్రజ్వరించు అగ్నిహోత్రమువంటి ముఖములుగలవానిని, స్వతేజసా = స్వతేజస్సుచే (కాంతిచే), ఇదం విశ్వమ్ = ఈ విశ్వమును సంతపింపజేయుచున్నవానిని, త్వామ్ = నిన్ను, పశ్యామి = చూచుచున్నాను.

తా:- అదిమధ్యాన్తరహితులుగను, అపరిమితపౌరుషములుగలవారిగను, అనేకహస్త ములుగలవారిగను, చంద్రసూర్యులు నేత్రములుగ గలవారిగను, ప్రజ్వరించు అగ్ని హోత్రమువంటి ముఖములుగలవారిగను, స్వతేజస్సుచే ఈ సమస్త విశ్వమును సంతపింపజేయుచున్నవారిగను మిమ్ము చూచుచున్నాను.

20. ద్యావాపృథివ్యోరిదమన్తరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః
దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్. 20

పదా:- మహాత్మన్ = ఓ మహాత్మా!, ద్యావాపృథివ్యోః = భూమ్యాకాశములయొక్క, ఇదం అన్తరమ్ = ఈ మధ్యప్రదేశము (అంతరిక్షము) అంతయు, సర్వాః దిశః చ = దిక్కులన్నియును, త్వయా ఏక = నీయొక్కనివలన, వ్యాప్తం హి = వ్యాపింపబడియున్నదిగదా!, ఉగ్రమ్ = భయంకరమైనదియు, అద్భుతమ్ = ఆశ్చర్యకరమైనదియు (అగు), తవ = నీయొక్క, ఇదం రూపమ్ = ఈ (విశ్వ) రూపమును, దృష్ట్వా = చూచి, లోకత్రయమ్ = మూల్లోకములును, ప్రవ్యథితమ్ = మిగుల భీతిని పొందియున్నవి.

తా:- ఓ మహాత్మా! భూమ్యాకాశములయొక్క ఈ మధ్యప్రదేశమంతయును, దిక్కులన్నియును, నీయొక్కనివలన వ్యాపింపబడియున్నదిగదా! మహిమ భయంకర మైనదియు, ఆశ్చర్యకరమైనదియు అగు నీయీ భూమిమొదలాది మూల్లోకములన్ని మిగుల భీతినిపొందియున్నవి.

21. అమీ హి త్వాం సురసఙ్ఘా విశన్తి
కేచిద్భీతాః ప్రాఞ్జలయో గృణన్తి
స్వస్తీ త్యుక్త్వా మహర్షిసిద్ధసఙ్ఘాః
స్తువన్తి త్వాం స్తుతిభిః పుష్కలాభిః. 21

పదా:- అమీ = ఈ, సురసఙ్ఘాః = దేవతాసమూహములు, త్వామ్ = నిన్ను, (ని శ్వరూపమును), విశన్తి హి = ప్రవేశించుచున్నవిగదా, కేచిత్ = (మఱి) కొందఱు, భీతాః = భయపడినవారై, ప్రాఞ్జలయః = చేతులుజోడించినవారలగుచు, గృణన్తి = స్తుతించుచున్నారు, మహర్షి సిద్ధసఙ్ఘాః = మహర్షులయొక్కయు, సిద్ధులయొక్కయు సమూహములు, స్వస్తి ఇతి ఉక్త్వా = (లోకములకు) క్షేమమగుగాక! యని పలికి, పుష్కలాభిః స్తుతిభిః = సంపూర్ణములగు స్తోత్రములచేత, త్వామ్ = నిన్ను, స్తువన్తి = పొగడుచున్నారు.

తా:- ఈ దేవతాసమూహములు నీయందు ప్రవేశించుచున్నవి. (మఱి) కొందఱు భీతిచే చేతులుజోడించుకొని (నిన్ను) స్తుతించుచున్నారు. మహర్షులయొక్కయు, సిద్ధుల యొక్కయు సమూహములు (లోకములకు) క్షేమమగుగాక! యని పలికి సంపూర్ణములగు స్తోత్రములచేత నిన్ను పొగడుచున్నారు.

వ్యాఖ్యా:- 'వ్యప్తేత్యుక్త్వా మహర్షిసిద్ధసఙ్ఘాః' – మహాపీయుషొవుడును లోకముయొక్క క్షేమమునే కోరుచుండురు. 'వ్యప్రైవ్రతార్థ్యా' అనియే వారి వచనము.

'స్తువన్తి' — మహర్షులే భగవానుని స్తోత్రములచేయుచుండ ఇక పామాన్యుల విషయము చెప్పనేల! వారున్ను తప్పక రక్షిస్తారాత్మయించి సర్వేశ్వరుని స్తుతించుట ధర్మము.

22. రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యా
విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ
గన్ధర్వయక్షాసురసిద్ధసఙ్ఘా
వీక్షన్తే త్వాం విస్మితాశ్చైవ సర్వే. 22

టీ:- రుద్రాదిత్యా = రుద్రులును, మార్యులును, వసువులు = వసువులును, యే చ సాధ్యా = సాధ్యులనెడి దేవతలును, విశ్వే = విశ్వేదేవతలును, అశ్వినౌ = అశ్వినీదేవతలును, గన్ధర్వయక్షాసుర సిద్ధసఙ్ఘాః = గంధర్వులయొక్కయు, యక్షులయొక్కయు, అసురులయొక్కయు, సిద్ధులయొక్కయు సంఘములును, సర్వే చ పితరః = పితరులందరున్ను, విస్మితాః = ఆశ్చర్యమును పొందినవారై, త్వాం = నిన్ను, వీక్షన్తే = చూచుచున్నారు.

తా:- రుద్రులును, మార్యులును, వసువులును, సాధ్యులును, విశ్వేదేవతలును, అశ్వినీదేవతలును, గంధర్వులయొక్కయు, యక్షులయొక్కయు, అసురులయొక్కయు సిద్ధులయొక్కయు సంఘములును, పితరులందరున్ను ఆశ్చర్యచకితులై నిన్ను చూచుచున్నారు.

23. రూపం మహత్తే బహువక్త్రనేత్రం
మహాబాహో బహుబాహూరుపాదమ్
బహూదరం బహుదంష్ట్రాకరాలం
దృష్ట్వా లోకాః ప్రవ్యథితా స్తథాహమ్. 23

టీ:- మహాబాహో = గొప్పభుజములుగల ఓ కృష్ణా!, బహువక్త్రనేత్రమ్ = అనేకములైన ముఖములు నేత్రములు గలిగినట్టిదియు, బహుబాహూరుపాదమ్ = అనేకములగు బాహువులు, తొడలు, పాదములు గలిగినట్టిదియు, బహూదరమ్ = పెక్కు కడుపులుగలిగినట్టిదియు, బహుదంష్ట్రాకరాలమ్ = అనేకములైన కోరలచే భయంకరమైనట్టిదియు, తే = నీయొక్క, మహత్ రూపమ్ = గొప్పదైనవిరూపమును, దృష్ట్వా = చూచి, లోకాః = జనులు, ప్రవ్యథితాః = మిగుల భయపడుచున్నారు, అహం = అట్లే నేనున్ను (ప్రవ్యథితుడ = భయపడుచున్నాను).

తా:- గొప్పభుజములుగల ఓ కృష్ణా! అనేక ముఖములు, నేత్రములు గలిగినట్టిదియు, అనేకములగు బాహువులు, తొడలు, పాదములు, గలిగినట్టిదియు, పెక్కు కడుపులు గల్గి

భయమునట్టిదియు, అనేకములైన కోరలచే భయంకరమైనట్టిదియు, నీయొక్క గొప్ప రూపము చూచి జనులందరును మిగుల భయపడుచున్నారు. నేనున్ను అట్లే భయపడుచున్నాను.

24. నభఃస్పృశం దీప్తమనేకవర్ణం
వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్
దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాన్తరాత్మా
ధృతిం న విన్దామి శమం చ విష్ణో. 24

టీ:- విష్ణో = ఓ విష్ణుమూర్తీ!, నభఃస్పృశమ్ = ఆకాశమునుతాకుచున్నవాడవును, దీప్తమ్ = ప్రకాశించుచున్నవాడవును, అనేకవర్ణమ్ = పెక్కువర్ణములుగలవాడవును, వ్యాత్తాననమ్ = తెరవబడిన నోరులుగలవాడవును, దీప్తవిశాలనేత్రమ్ = ప్రకాశించుచున్న విశాలములైన నేత్రములుగలవాడవును, త్వామ్ = నిన్ను, దృష్ట్వా = చూచి, ప్రవ్యథితాన్తరాత్మా = మిక్కిలిభయపడిన మనస్సుగలవాడనై, (అహం = నేను) ధృతిమ్ = ధైర్యమును, శమంచ = శాంతిని, న విన్దామి హి = పొందకున్నానుగదా!

తా:- ఓ విష్ణుమూర్తీ! ఆకాశమును తాకుచున్నవారును, ప్రకాశించుచున్నవారును, పెక్కువర్ణములుగలవారును, తెరువబడిన నోరులుగలవారును, ప్రకాశించుచున్న విశాలములైన నేత్రములుగలవారునగు నిన్నుజూచి మిగుల భీతిచెందిన మనస్సుగలవాడనై ధైర్యమును, శాంతిని నేను పొందజాలకున్నాను.

25. దంష్ట్రాకరాలాని చ తే ముఖాని
దృష్ట్వైవ కాలానలసన్నిభాని
దిశో న జానే న లభే చ శర్మ
ప్రసీద దేవేశ జగన్నివాస. 25

టీ:- దంష్ట్రాకరాలాని = కోరలచే భయంకరములైనవియు, కాలానలసన్నిభాని చ = మండుచున్న ప్రళయాగ్నిని పోలినవియునగు, తే = నీయొక్క, ముఖాని = ముఖములను, దృష్ట్వా = చూచి, దిశః = దిక్కులను, న జానే = తెలియజాలకున్నాను (దిగ్భ్రమజెందియున్నాను) శర్మచ = సుఖమునుగూడ, న లభే చ = పొందజాలుచున్నాను, దేవేశ = ఓ దేవదేవా!, జగన్నివాస = జగదాశ్రయా!, ప్రసీద = ప్రసన్నుడవగుము.

తా:- కోరలచే భయంకరములైనవియు, ప్రళయాగ్నివలెనున్నవియునగు నీముఖము లను చూచి, నేను దిగ్భ్రమజెందియున్నాను. సుఖమునుగూడ పొందజాలుచున్నాను. కావున ఓ దేవదేవా! జగదాశ్రయా! ప్రసన్నుడవగుము (నన్నుమన్నింపుము).

26. అమీ చ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః
సర్వే సహైవావనిపాలసఙ్ఘైః

భీష్మద్రోణమ్సాతపుత్రస్తథాసౌ
సహాస్మదీయైరపి యోధముఖ్యైః. 26

27. వక్త్రాణి తే త్వరమాణా విశన్తి
దంష్ట్రాకరాలాని భయానకాని
కేచిద్విలగ్నా దశనాన్తరేషు
సన్దృశ్యన్తే చూర్ణితైరుత్తమాఙ్గైః. 27

పదచ్ఛేదము:- అమీ = ఈ, ధృతరాష్ట్రస్యపుత్రాః = ధృతరాష్ట్రుని కొడుకులు, సర్వే = అంద రును, భీష్మః = భీష్మాచార్యుడును, ద్రోణః = ద్రోణాచార్యుడును, అసౌసూతపుత్రః = కుమారుడుగా కొనబడిన కర్ణుడును, సహఅస్మదీయైః = మా వైపు, అపియోధముఖ్యైః = ముఖ్యులైన, సహ = (ఇతర) రాజుల సమూహములతో కూడి, త్వా = అనేకులను, అభివిశన్తి = మాదారిని, యోధముఖ్యాః = ఈ సహ = వైపక్షములలోనుండి కూడ, త్వామ్ = నిన్నుగూర్చి, త్వరమాణాః = త్వరపడుచున్నవారై (త్వర తముగ నిన్ను తినును), దంష్ట్రాకరాలాని = కోరలచే భీకరముగనొప్పుచున్నవియు, భయానకాని = భయంకరములైనవియును, తే = వీరిలో, వక్త్రాణి = ముఖములను (నోళ్ళయందు), విశన్తి = ప్రవేశించుచున్నారు, కేచిత్ = (వారిలో) కొందరు, దశనాన్తరేషు = పెదవులమధ్యలందు, విలగ్నాః = చిక్కుకొనువారై, చూర్ణితైః = పొడుముచేయబడిన, ఉత్తమాఙ్గైః = శిరస్సులతో, సన్దృశ్యన్తే = కనపడుచున్నారు.

తా:- ఈ ధృతరాష్ట్రుని కొమారులందరును, భీష్ముడును, ద్రోణుడును, కర్ణుడును, వారి వైపువారందరి సమూహములతో కూడి మనవైపువారందరి వైపక్షములు మును, మిమ్ము త్వరితముగ తినుచున్నవారై కోరలచే భయంకరములుగ మున్నట్టి మీనోళ్ళయందు ప్రవేశించుచున్నారు. (వారిలో) కొందరు మీపండ్లసందులయందు చిక్కుకొనువారై చూర్ణమొనర్పబడిన శిరస్సులతో కనపించుచున్నారు.

వ్యాఖ్య:- పరమాత్మయందు భూత భవిష్యద్వర్తమానకాలభేదము లేదు. కాలా తీతము భగవానునియందు కాలమునకు సంబంధించిన విభేదములుగాని, విధులుగాని ఉండవేరవు. కనుకనే భవిష్యత్తునందు జరుగబోవునదియంతయును వర్తమానమందే విశ్వరూపమున అర్జునునకు గోచరింపజేయుట కారణమైనది. భీష్మద్రోణకర్ణాది కౌరవప్ర వీరులు, మరియు పాండవపక్షమువారు భవిష్యత్కాలమున మృతినొంది కాలగర్భమున ప్రవేశించుటను అర్జునుడు విశ్వరూపమున స్పష్టముగ గాంచగలిగెను. దీనిచూచి భూతభవిష్యద్వర్తమానములన్నియు పరమాత్మయందు ఒకటే. గడచిన అనేకయుగములు కాలము, రాబోవు అనేకయుగములుకాలము పరమాత్మయందు వర్తమానకాలమేయుగము. అదియే కాలాతీతుడు. కాలాతీతుడు. కాలము వారియందు కల్పింపబడినది.

శంశ్లోకమందు వ్యక్తమొనర్పబడిన భావములను బాగుగవిచారించినచో గాని వైరాగ్యము జీవునియం దుదయింపజాలదు. ఎందువలన, ప్రత్యక్షముగా కామించు భీష్మ ద్రోణాదులు తక్కిన వీరులు ఆ క్షణమునందే భయంకరమగు కాలముయొక్క కరాళ వదనమందు త్వరితముగ ప్రవేశించుచున్నట్లు అర్జును డెట్లు గాంచగల్గెనో ఆ ప్రకారమే ఇపుడు ప్రత్యక్షముగా గాంచుచు శం బంధుమిత్రదారాసుతాదులు, ధనధాన్యాదులు, భవనములు, క్షేత్రారామములు, సంపదలు అన్నియు కాలగర్భమున విలీనమైపోవునవే యనియు, నశ్వరములనియు, జీవుడు భావించుకొనవలెను. శం నిత్యమును చక్కగ భావించుకొనినచో దృశ్యవస్తుజాలం దంతయు వైరాగ్యభావ మువ్వెత్తిగలదు.

భవిష్యత్తును వర్తమానమున జూడగల్గుటయే జ్ఞానదృష్టి. రాబోవు మృత్యువును ఇప్పుడు భావించుకొనుటయే జీవుని విజ్ఞతయైయున్నది. అట్టి భవిష్యద్భావనచే, మృత్యు చింతనచే జీవుడు వైరాగ్యోపేతుడై జీవితమును జాగ్రత్తగ వదుపుకొనగలడు. అట్లనే రోగాదులం దాతనికి విరక్తిదు, భగవంతునియందు భక్తిదు ఉదయించును. మరణము సంభవించకమునుపే ఆత్మప్రాప్తినొందవలెనను దృఢనిశ్చయము కలుగజేసికొని అందులకై తీవ్రతరముగ ప్రయత్నించును.

కాబట్టి విశ్వరూపమున అర్జునుడు చూడగల్గిన భవిష్యత్కాలచిత్రమును ప్రతిమనిషి తన హృదయపీఠియందు చిత్రించుకొని, వైరాగ్యయుక్తుడై ఆత్మగుణ పరమాత్మ ప్రాప్తికై అనవరతము యత్నము గావించుచుండవలెను.

28. యథా నదీనాం బహవోఽమ్బువేగాః
సముద్రమేవాభిముఖా ద్రవన్తి
తథా తవామీ నరలోకవీరా
విశన్తి వక్త్రాణ్యభివిజ్వలన్తి. 28

పదచ్ఛేదము:- యథా = ఏ ప్రకారముగ, నదీనామ్ = నదులయొక్క, బహవః = అనేకములైన, అమ్బువేగాః = జలప్రవాహములు, సముద్రమ్ ఏవ = సముద్రమునుగూర్చియే, అభిముఖాః = అభిముఖములై, ద్రవన్తి = ప్రవహించుచున్నవో (ప్రవేశించుచున్నవో), తథా = ఆ ప్రకారముగనే, అమీ = ఈ, నరలోకవీరాః = మనుష్యలోకమందలి వీరులు (రాజులు), అభివిజ్వలన్తి = కొన్ని వ్యక్తమగుచున్న, తవ = నీయొక్క, వక్త్రాణి = నోళ్ళయందు, విశన్తి = ప్రవేశించుచున్నారు.

తా:- ఏ ప్రకారము అనేక నదీప్రవాహములు సముద్రాభిముఖములై ప్రవహించుచు అందుప్రవేశించుచున్నవో, అప్రకారమే ఈమనుష్యలోకమందలి వీరులు (రాజులు) కొన్ని వ్యక్తమగుచున్న నీనోళ్ళయందు ప్రవేశించుచున్నారు.

29. యథా ప్రదీప్తం జ్వలనం పతంగా
విశన్తి నాశాయ సమృద్ధవేగాః
తథైవ నాశాయ విశన్తి లోకా
స్తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః. 29

పదార్థము:- యథా = ఏ ప్రకారముగ, పతంగాః = మిడుతలు, నాశాయ = వినాశముకొఱకు, సమృద్ధవేగాః = మిక్కిలి వేగముకలిగి, ప్రదీప్తం = కాగుచుండుచున్న, జ్వలనం = అగ్ని, విశన్తి = ప్రవేశించుచున్నవో, తథా ఏవ = ఆ ప్రకారముగనే, లోకాః అపి = ఇతరులుకూడ, సమృద్ధవేగాః = మిక్కిలి వేగముతో గూడినవారై, నాశాయ = నాశముకొఱకు, తవ = నీయొక్క, వక్త్రాణి = నోళ్ళను (నోళ్ళయందు), విశన్తి = ప్రవేశించుచున్నారు.

తా:- ఏ ప్రకారము మిడుతలు వినాశముకొఱకు మిక్కిలివేగముతో గూడినవై కాగుచు మండుచున్న అగ్నియందు ప్రవేశించుచున్నవో అట్లకారమే ఇతరులున్ను మిగుల వేగముతో గూడినవారై వినాశముకొఱకు నీనోళ్ళయందు ప్రవేశించుచున్నారు.

30. లేలిహ్యసే గ్రసమానస్సమన్తా
ల్లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః
తేజోభిరాపూర్య జగత్సమగ్రం
భాసస్తవోగ్రాః ప్రతపన్తి విష్ణో. 30

పదార్థము:- విష్ణో = ఓ విష్ణుమూర్తీ, జ్వలద్భిః = మండుచున్న, వదనైః = ముఖములచే (నోళ్ళచే), సమగ్రాన్ లోకాన్ = సమస్తలోకులను, సమన్తాత్ = అంతటను (నలువైపుల), గ్రసమానాః = మ్రింగుచున్నవాడవై, లేలిహ్యసే = అస్వాదించుచున్నావు, తవ = నీయొక్క, ఉగ్రాః = భయంకరములైన, భాసః = కాంతులు, తేజోభిః = తమతేజస్సులచేత, సమగ్రం = సమస్తమైన, జగత్ = జగత్తును, ఆపూర్య = వ్యాపించి, ప్రతపన్తి = మిగుల తపింపజేయుచున్నవి.

తా:- ఓ విష్ణుమూర్తీ! మండుచున్న నీయొక్క నోళ్ళచే సమస్తలోకులను అంతటను మ్రింగుచున్నవాడవై అస్వాదించుచున్నారు. నీయొక్క భయంకరములైన కాంతులు తమ తేజస్సులచేత జగత్సమస్తమును వ్యాపించి మిగుల తపింపజేయుచున్నవి.

31. ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో
నమోఽస్తు తే దేవవర ప్రసీద
విజ్ఞాతుమిచ్ఛామి భవన్తమాద్యం
న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్. 31

పదార్థము:- దేవవర = దేవశ్రేష్ఠ, ఉగ్రరూపః = భయంకరాకారముగల, భవాన్ = నీవు, కః = ఎవడవో, మే = నాకు, ఆఖ్యాహి = చెప్పుము, హి = ఏలయనగా, తవ ప్రవృత్తిమ్ = నీప్రవర్తనను, న ప్రజానామి = ఎఱుంగకున్నాను గనుక, ఆద్యం = ఆదిపురుషుడవగు, భవన్తం = నిన్ను, విజ్ఞాతుమ్ = తెలిసికొనుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను, తే = నీకు, నమః = నమస్కారము, అస్తు = అగుగాక!, ప్రసీద = అనుగ్రహింపుము (ప్రసన్నుడవగుము).

తా:- దేవోత్తమా! భయంకరాకారముగల నీవెవరో నాకు చెప్పుము. ఏల యనగా— నీప్రవర్తనను ఎఱుంగకున్నాను. కనుక ఆదిపురుషుడగు నిన్ను గూర్చి తెలిసికొనగోరు చున్నాను. నీకు నమస్కారము. నన్ననుగ్రహింపుము.

వ్యాఖ్య:- భగవంతుని గుఱించి తెలిసికొనదలంచువారు అర్జునునివలె వినయా న్వితులై, శ్రద్ధాభక్తిసమన్వితులై యుండవలెను.

॥ అర్జునుని ప్రశ్నకు భగవానుడు సమాధానమొసంగుచున్నారు —

శ్రీ భగవానువాచ —

32. కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః
ఋతేఽపి త్వాం న భవిష్యన్తి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః. 32

శ్రీ భగవానువాచ = శ్రీభగవంతుడు పలికెను—

పదార్థము:- (అహమ్ = నేను), లోకక్షయకృత్ = లోకసంహారకుడనై, ప్రవృద్ధః = విస్తరించిన, కాలః = కాలమును, అస్మి = అయియున్నాను, లోకాన్ = ప్రాణులను, సమాహర్తుమ్ = సంహరించుటకు, ఇహ = ఈ ప్రపంచమున, ప్రవృత్తః = ప్రవర్తించియున్నాను, ప్రత్యనీకేషు = ప్రతిపక్షసైన్యములందు (శత్రుసేనలందు), యే యోధాః = ఏ వీరులు, అవస్థితాః = ఉన్నారో, (తే) సర్వే = వారందఱున్ను. త్వా ఋతే అపి = నిన్ను కొలువకయైనను (నిన్ను యుద్ధము చేయకొలిచినను), న భవిష్యన్తి = జీవించియుండరు (మృతినొందక తప్పరు)

తా:- శ్రీ భగవంతుడు చెప్పెను — (నేను) లోకసంహారకుడనై విస్తరించి కాలమును అయియున్నాను. ప్రాణులను సంహరించు నిమిత్త మీ ప్రపంచమున ప్రవర్తించుచున్నాను. ప్రతిపక్షసైన్యములందుగల వీరులు నిన్ను కొలువకయైనను (యుద్ధము చేయుచున్నను) జీవించియుండరు (మృతినొందక తప్పరు).

---

* త్వా = నీవాశ్రయము.

33. తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుఙ్క్ష్వ రాజ్యం సమృద్ధమ్
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్. **33**

పదార్థ:- తస్మాత్ = కాబట్టి, త్వమ్ = నీవు, ఉత్తిష్ఠ = లెమ్ము, శత్రూన్ = శత్రువులను, జిత్వా = జయించి, యశః = కీర్తిని, లభస్వ = పొందుము, సమృద్ధమ్ = సమృద్ధమైన (సమృద్ధమైన), రాజ్యం = రాజ్యమును, భుఙ్క్ష్వ = అనుభవింపుము, ఏతే = వీరు, మయా ఏవ = నా చేతనే, పూర్వమ్ ఏవ = ఇదివఱకే, నిహతాః = చంపబడిరి, సవ్యసాచిన్ = ఓ అర్జునా!, నిమిత్తమాత్రమ్ భవ = (నీవు) నిమిత్తమాత్రముగ నుండుము.

తా:- కాబట్టి నీవులెమ్ము. శత్రువులను జయించి కీర్తిని పొందుము. సమృద్ధమైన (సమృద్ధమైన) రాజ్యము ననుభవింపుము. వీరందఱును ఇదివఱకే నాచేతనే చంపబడిరి. కావున ఓ అర్జునా! నీవు నిమిత్తమాత్రముగ నుండుము.

వ్యాఖ్య:- 'నిమిత్తమాత్రం భవ' — ప్రపంచములోని సమస్తకార్యములన్ను భగవంతుడే చేయుచుండును. జీవులు నిమిత్తమాత్రులే యగుదురు. కాని అజ్ఞానము వలన 'నేను చేసాను' అను భ్రాన్తియను గలిగియుండుటను తత్ఫలితముగ బద్ధులై దుఃఖమునొందుచున్నారు. ఓ అర్జునా! నీ శత్రువు లిదివఱకే నాచే హతులైరి. నీవిపుడు నిమిత్తమాత్రముగ యుద్ధమునందు విజయమునొందుము,' అని భగవాను డర్జునుని బోధించెను. దీనివలన ఈ జగత్తునందలి సమస్తము భగవంతునిచే చేయబడుచున్నది యను, జీవులు భ్రాన్తిలోనికి, అహంభావములోనికి వెళ్లకుండ తమపై కర్తృత్వమును వెనుకొనుచున్నారనియు స్పష్టమగుచున్నది. కావున విజ్ఞులుగారు అట్టి కర్తృత్వమును వదలి అంతయు భగవానుడే చేయుచున్నాడని భావించి తాము లోకవ్యవహారమున నిమిత్తమాత్రులై యుండవలెను. దానివే విరహితాహంభావము, శతప్రతిశతముగ విశ్వంభావము, భగవత్సాక్షాత్కారము అనుకొ లభించుగాక.

'సవ్యసాచిన్' — అర్జునుడు ఎడమచేతితో గూడ బాణములను ప్రయోగించగల నైపుణ్యము గలవాడని యున్నది.

34. ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ
కర్ణం తథాన్యానపి యోధవీరాన్
మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా
యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్. **34**

పదార్థ:- మయా = నాచే, హతాన్ = (ఇదివఱకే) చంపబడిన, ద్రోణం చ = ద్రోణాచార్యుని, భీష్మం చ = భీష్మాచార్యుని, జయద్రథం చ = జయద్రథుని, కర్ణం = కర్ణుని, తథా = అట్లే, అన్యాన్ యోధవీరాన్ అపి = ఇతర యుద్ధవీరులనూగూడ, త్వమ్ = నీవు, జహి = చంపుము, మా వ్యథిష్ఠాః = భయపడకుము, యుధ్యస్వ = యుద్ధముచేయుము, రణే = యుద్ధమందు, సపత్నాన్ = శత్రువులను, జేతాసి = గెలువగలవు.

తా:- నాచే (ఇదివఱకే) చంపబడిన ద్రోణాచార్యుని, భీష్మాచార్యుని, జయద్రథుని, కర్ణుని మఱి ఇట్టి ఇతర యుద్ధవీరులనుగూడ నీవు చంపుము. భయపడకుము. యుద్ధముచేయుము. శత్రువులను గెలువగలవు.

వ్యాఖ్య:- 'మా వ్యథిష్ఠాః' — భయపడవలదు. ఇది నిర్వులకును చక్కని ఉప దేశము. ఏకేశ్వరుని శరణుజొంది తన కర్తవ్యమును ధర్మబద్ధుడుగ నాచరించు వాడే దిగులుపొందనేల? భయపడనేల? కనుకనే భగవాను డర్జునునకు ఉపకర్త వ్యమును, తన విశ్వరూపసందర్శనమును, ధైర్యముతో, నిర్భయముతో నాచరించవలసినదిగా బోధించుచున్నారు. 'మా వ్యథిష్ఠాః' అను ఈ భగవద్వాక్యము నిర్భాగ్యుల తమ నిత్యవ్యవహారములందు ఛిన్నభిన్నముచుకొనవలసియున్నది. జీవితరంగమున మనుజులు వెక్కిచోళ్ల అనేక క్లేశములను, భ్రమలందములను ఎదుర్కొనుచుందురు. అట్టివి ఈ వైవాక్యములను స్మరించి ధైర్యమును తెచ్చుకొనవలెను. అర్జునునికి నిమిత్తమాత్రులై భగవదర్పణముచేసి భగవానుని విశ్వరూపసందర్శనముతో వాగ్రూపంచి తమకర్తవ్య కర్మములను వెరవేర్చుచో ఇక వీరు వెనకొందవలసిన వనిలేదు. ఇట్లు 'యుధ్యస్వ' (యుద్ధమును చేయుము) అను పదము వారివారి కర్తవ్యనిర్వహణమును మారుచుచున్నది. 'జేతాసి' (జయింపగలవు) అను పదము ధైర్యమును ప్రసాదించుచున్నది. అనగా — ఈ ప్రకారము పరమేశ్వరుని అశ్రయించి తమకర్తవ్యము నెరవేర్చువారు ఉత్తమగతిని, తృప్తిని పొందగలుదురని, విజయమును తప్పక పొందుదురని భావము. కార్యవిజయమున కిదియే ఉపాయము. ఎటుల శ్రీకృష్ణులు (భగవద్భావము) ఉందువో అటుల విజయము తథ్యము.

శ్రీకృష్ణులు నీకు బోధించినమయుమువలె భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడు మున్నగు వారు శపించియేయున్నారు. కాని వారు మరణించినట్లు భగవాను డర్జునుని కిట్లు తెలిపిరి. ఇది యేమి ఆశ్చర్యము! దీని కారణముగుఱు. ఈ విశ్వరూపము నింతకుముందే 27 వ శ్లోకవ్యాఖ్యయందు తెలుపబడినది. భగవానుడు కాలాతీతుడు. వారియందు భూతభవిష్యద్వర్తమానములను కాలభేదములు లేవు. కనుకనే భవిష్యద్ఘట్టాంతమును (భీష్మాదులమృతిని) వర్తమానకాలమందు పలుకుచున్నారు. దీనివలన మనకొక సత్యమును వెల్లడి గుణపాఠము లభించుచున్నది. అది యేమిటనగా 'ఈ కామ్యము లంద మిత్రులు, పరివారులు మున్నగువారియున్నారు, భవిష్యత్కాలమున వీరానొందువారే

అయినప్పుడు' అని స్పష్టముగా తెలియుచున్నది. ఆ దివ్యదృష్టిమును పొందినపుడే తను వ్యాధయుతుండు చిత్రించుకొని, సైరాగ్యము పొందసాగెను. అప్పటివరకు ధృతరాష్ట్రుడే 'సంజయు'ని కూర్చి చేసిన ఆశ్చర్యకర్మమునుగూర్చి మరియునే రాగల వింతలని అధ్యాయమే మహోపకారమును చొందగలిగెను.

॥ భగవాని యా వాక్యములను విని అర్జును డేమనుచున్నాడో వెండతురు చెప్పుచున్నారు —

వెండవ శ్లోకము—

35. ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య
కృతాఞ్జలిర్వేపమానః కిరీ
నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం
సగద్గదం భీతభీతః ప్రణమ్య. 35

వెండవ శ్లోక = వెండవ శ్లోకము చెప్పెను—

ప్రతి: కిరీ = అర్జునుడు, కేశవస్య = శ్రీకృష్ణపరమాత్మ, వచనం = మాట, ఏతత్ = ఈ, శ్రుత్వా = వాక్యమును, వచనం = విని, వేపమానా = వణకుచున్నవాడై, కృతాఞ్జలిం = వేఱుచేయబడినవాడై, కృష్ణమ్ = శ్రీకృష్ణునిగూర్చి, నమస్కృత్వా = నమస్కరించి, భీతభీతః = మిక్కిలి భయపడినవాడును, ప్రణమ్య = సాష్టాంగపడి (రాయుచుంగ), సగద్గదం = గద్గదస్వరముతో, భూయ ఏవ = మఱల, ఆహ = (అన్న) పలికెను.

భా:- వెండవ శ్లోకము చెప్పెను — అర్జునుడు శ్రీకృష్ణపరమాత్మయొక్క ఈ వాక్యము లను విని వణకుచున్నవాడై వేఱుచేయబడినవాడైన శ్రీకృష్ణునకు నమస్కరించి మిగుల భయపడినవాడును సాష్టాంగపడి గద్గదస్వరముతో మఱల పలికెను.

వ్యాఖ్య: (1) వేఱుచేయబడినవాడు (2) నమస్కరించుట (3) సాష్టాంగపడి (రాయుచుంగ) వణకుట — మున్నగు క్రియలు అర్జునుని పరిపూర్ణభక్తిభావమును ప్రదర్శనము చేయుచున్నవి.

॥ అట్లు అర్జునుడు భగవాని ఏ ప్రకారమున్నతించెనో (11 శ్లోకముల చ్ఛా) తెలుపుచున్నారు.

అర్జున ఉవాచ —

36. స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా
జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ

రక్షాంసి భీతాని దిశో ద్రవన్తి
సర్వే నమస్యన్తి చ సిద్ధసఙ్ఘా. 36

అర్జున ఉవాచ = అర్జునుడు చెప్పెను.

ప్రతి:- స్థానే = ఓ శ్రీకృష్ణా!, తవ = నీ యొక్క, ప్రకీర్త్యా = నామము మున్నగుంచులనే, మాహాత్మ్యమును తెల్సుకొనియూనుటనే, జగత్ = లోకము, ప్రహృష్యతి = మిగుల సంతోషించుచున్నది, అనురజ్యతే చ = మిక్కిలి ప్రేమనూగ చొందుచున్నది, రక్షాంసి = రాక్షసులు, భీతాని = భయపడినవారై, దిశః = దిక్కులయందుగూర్చి, ద్రవన్తి = పరుగిడుచున్నారు, సర్వేసిద్ధసఙ్ఘాః = సిద్ధుల సమూహములన్నియు, నమస్యన్తి చ = నమస్కరించుచున్నవి. (ఏతాని = ఇవన్నియు), స్థానే = (నీ మహిమకు) తగి యున్నవి.

భా:- అర్జునుడు చెప్పెను — ఓ శ్రీకృష్ణా! నీయొక్క నామము మున్నగుంచులు వేఱను, మాహాత్మ్యమును తెల్సుకొనియూనుటనే లోకము మిగుల సంతోషించుచున్నది. మిక్కిలి ప్రేమించుచున్నది. (మిమ్ము చూచి) రాక్షసులు భయపడినవారై దిగంతములకు పరుగిడుచున్నారు. సిద్ధుల సమూహములన్నియు మీకు నమస్కరించుచున్నవి. ఇవియన్నియు నీ మహిమకు తగియే యున్నవి.

వ్యాఖ్య:- 'ఆవ్రజేర్త్యా జగత్ప్రహృష్యతి' — భగవన్నామసంకీర్తనమువలన, భగవన్మహిమానుభవమువలన అనులు అత్యంత హర్షమును పొందుచున్నారని అర్జునుడు చెప్పెను. 'హృష్యతి' అని చెప్పక 'ప్రహృష్యతి' అని చెప్పుటలన అట్టివారు అపారమగు ఆనందమును అనుభవించుచున్నారని అర్థము. దీనివల్ల అతిహర్షమునకు, దుఃఖాహర్ష మునకు భగవన్నామోచ్చారణ, భగవద్విచారణయే మార్గమని స్పష్టమగుచున్నది.

'రక్షాంసి భీతాని దిశోద్రవన్తి' — భగవద్భక్తులనే రాక్షసులు వలయునను ఎన్ని గింపుచున్నారని చెప్పబడినది. అనగా ఎటులి పరమాత్మయుండునో, ఎటులి పవిత్రత యుండునో, ఎటులి సద్గుణములు విరాజిల్లునో అటులి భూతప్రేతపిశాచ రాక్షసాదులు కి కూడి దుష్టప్రవృత్తులు ఉండనేరవని భావము. కావున తీవులు తమ వ్యాధయుతమయుండు దేవదేవుని పరమాత్మను ధ్యానించి ప్రత్యక్షంచుకొనినచో, ఆ అజ్ఞానము, దంభదర్పాదులు, రాగద్వేషాదులు, కామక్రోధాదులు అంతరించి పోగొట్టుకొనును. రాక్షసులు చెడుటనేకాదు, వ్యాధయుతుండును కావుటయుండదు. వారే వైపరీత్య దుర్గుణములు. భగవద్ధ్యానమునేయు, భగవత్సంకీర్తనమునేయు పర మాత్మ పెద్దలు తీవులు అనుసం చాలించుకొనుచో, అపుడు ఆ అమరేంద్రుని పెంపే అంటి ఉద్ధరించును. ఈ సత్యమును ఏరూపించుటకే కాలోలు అర్జునుడు వైదుషిగా భగవానుని స్తుతించెను.

ఈ శ్లోకమునందు పిల్లవాడులు ఎక్కువగా కనపడినది, దీనిని అపించువారికి భూత్రేతయోగాదులందాల యుండనేరదనియు, భూత్రేతాదులందాల గురించి శ్లోకమును చెప్పి, రాముతో అపించినా ఆ కథను తొందరపడరాదనియు చెప్పలు చెప్పరాదు.

37. కస్మాచ్చ త్వ మనఘేరన్మనోజ్ఞా
నిధయే బ్రహ్మణోప్యాదికర్త్రే
అవ్యక్త దేహే జగన్నివాస
త్వమక్షరం సదసత్తత్పరం యత్.

37

ప్రతి:- కస్మాత్ = ఓ మహాత్మా!, అవ్యక్త = అవ్యక్తరూపా (లేక, నాకగోచరా), కస్మా = దేవదేవా!, జగన్నివాస = జగద్రక్షకా!, సత్ = సత్పదార్థమును (సద్బ్రహ్మను), చ అసత్ చ = అసత్పదార్థమును (మాయను), యత్ = పరిశుద్ధ, తత్పరం = ఈ రెండింటికి పరమైనట్టి, అక్షరమ్ = నాశరహితమగు పరబ్రహ్మము, త్వమ్ (అసి) = నీవే (అయియున్నావు), బ్రహ్మణ అపి = బ్రహ్మమునకును, ఆదికర్త్రే = ఆదికారణమైన (అయియున్నావు), బ్రహ్మణ అపి = బ్రహ్మమునకును, ఆదికర్త్రే = ఆదికారణమైన (అయియున్నావు), నమేరన్ = నమస్కరింపకుందురు, కస్మాత్ = ఏల, న నమేరన్ = నమస్కరింపకుందురు.

భా:- మహాత్మా! అవ్యక్తరూపా! దేవదేవా! జగద్రక్షకా! నీవే, అసత్ అను (మాయాశక్తికార్యమై యెండించెడి) పరమైనట్టి అక్షర (నాశరహిత) పరబ్రహ్మ స్వరూపులు నీరే అయియున్నారు. బ్రహ్మదేవునకుగూడ ఆదికారణరూపులును, కనుకనే బ్రహ్మాదులకైనా నీకు నీవే నమస్కారమొందరు? (వారి నమస్కారములకు నీరు అందరు అని భావము).

వ్యాఖ్య:- 'సదసత్తత్పరమ్' - మహాత్మ నీవే, అసత్తులకు పరమైనవారు. నీవే అవ్యా — మాయాపదార్థము (లేక మాయాశక్తి). అనగా మాయాపదార్థము, (లేక మాయాశక్తి). ఆ రెండింటికి పరమాత్మ విలక్షణమై పరమై వర్తించునని భావము. లేక 'సత్' అనగా మహత్తత్వము, 'అసత్' అనగా దేహమనియు చెప్పవచ్చును. అనగా ఇదియే అష్టమూర్తులు. మాయకు రాశిప్రపంచమైనను, మాయాశక్తియే మహత్తత్వమైనను రెండును పరమాత్మనిర్దిష్టలో మిథ్యాభూతములే యగును. పరమాత్మయొక్కటియే సత్యమైనది. కావునే మిథ్యాభూతములగు ఆ దృశ్యరూపత్రయంబు అతీతమైనవాడని అను వేర్పాటందినది.

ప్రశ్న:- పరమాత్మ ఎట్టివాడు?

ఉ:- (1) సర్వశ్రేష్ఠుడు (2) బ్రహ్మదేవునకును ఆదికారణుడు (3) అనంతుడు (4) తేజోమయుడు ప్రభువు (5) జగద్రక్షకుడు (6) వాఙ్మనోతీతుడు (7) పరమాత్మలకు పరమైనవాడు.

38. త్వమాదిదేవ: పురుష: పురాణ
స్త్వమస్య విశ్వస్య పరం నిధానమ్
వేత్తాసి వేద్యం చ పరం చ ధామ
త్వయా తతం విశ్వమనన్తరూప.

38

ప్రతి:- అనన్తరూప = అంతములేని స్వరూపములుగల (లేక అనేకరూపములు గల) ఓ కృష్ణా!, త్వమ్ = నీవు, ఆదిదేవ: = మొదటి దేవుడవును, పురాణపురుష: = ప్రాచీన (సనాతన) పురుషుడవును, అస్య విశ్వస్య = ఈ ప్రపంచమునకు, పరమ్ = శ్రేష్ఠమైన, నిధానమ్ = ఆధారమును (ఆశ్రయము), వేత్తా = సమస్తమును తెలిసికొనువాడవును, వేద్యం చ = తెలియదగినవాడవును, పరంధామ చ = పరోక్షమైన స్థానమును, త్వమ్ = నీవు, అసి = అయియున్నావు, త్వయా = నీచేత, విశ్వమ్ = ఈ ప్రపంచమంతయు, తతమ్ = వ్యాపింపబడియున్నది.

భా:- అనంతరూపులగు ఓ కృష్ణా! మీరు ఆదిదేవులును, పురాతనపురుషులును, ఈ ప్రపంచమునకు శ్రేష్ఠమైన ఆధారమును, సమస్తమును తెలిసికొనినవారును, తెలియదగినవారును, పరోక్షమైనస్థానమును అయియున్నారు. మీచేతనే ఈ ప్రపంచమంతయును వ్యాపింపబడియున్నది.

ప్రశ్న:- పరమాత్మ ఇంకను ఎట్టి లక్షణములు కలవాడు?

ఉ:- (1) ఆదిదేవుడు (2) పురాతనపురుషుడు (3) ప్రపంచమునకు ఆధారభూతుడు (4) సమస్తము తెలిసినవాడు (5) తెలియదగినవాడు (6) పరోక్షమైనవాడు (7) ప్రపంచమంతను వ్యాపించియున్నవాడు (8) అనంతరూపుడు.

39. వాయుర్యమోగ్నిర్వరుణశ్శశాఙ్క:
ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ
నమో నమస్తేస్తు సహస్రకృత్వ:
పునశ్చ భూయోపి నమో నమస్తే.

39

ప్రతి:- వాయు: = వాయువును, యమ: = యముడును, అగ్ని: = అగ్నియు, వరుణ: = వరుణుడును, శశాఙ్క: = చంద్రుడును, ప్రజాపతి: = బ్రహ్మదేవుడును, ప్రపితామహ: చ = బ్రహ్మదేవునకు తండ్రియును, త్వమ్ (అసి) = నీవే అయియున్నావు, తే = నీకు, సహస్రకృత్వ: = వెయ్యిమార్లు, నమ: నమ: = నమస్కారము, నమస్కారము, అస్తు = అగుగాక, తే = నీకు, పున: చ = మఱల, నమ: = నమస్కారము, భూయ: అపి = మఱల, నమ: = నమస్కారము.

భా:- వాయువును, యముడును, అగ్నియు, వరుణుడును, చంద్రుడును, బ్రహ్మదేవుడును, బ్రహ్మదేవునకు తండ్రియును నీరే అయియున్నారు. నీకనేకవేల నమస్కారములు! మఱల మఱల నీకు నమస్కారము!

వాక్యార్థ- అర్జునుడు భగవానుడిలోని అన్ని అవతారాలకి సాధారణమైన అనంతత్వాన్ని చూస్తున్నాడు.

40.నమ: పురస్తాదథ పృష్ఠతస్తే
నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ
అనన్తవీర్యామితవిక్రమస్త్వం
సర్వం సమాప్నోషి తతోఽసి సర్వ:. 40

ప్రతి- సర్వ = సర్వరూపుడవు ఓ కృష్ణా!, పురస్తాత్ = ఎదుట, పృష్ఠత: = వెనుక, తే = నీకు, నమ: = నమస్కారము, అస్తు = అగుగాక!, అనన్తవీర్యామితవిక్రమ: = అంతులేని పాండిత్యము, పరాక్రమములుగలవాడవు, త్వం = నీవు, సర్వం = అన్నిటిని, సమాప్నోషి = అన్ని వైపులా వ్యాపించియున్నావు, తత: = అందువల, సర్వ = సర్వస్వరూపుడవు, అసి = అయియున్నావు.

భా:- సర్వరూపుడవు ఓ కృష్ణా! ఎదుటను, వెనుకను నీకు నమస్కారము. మఱియు అన్నివైపులను నీకు నమస్కారములుగాక! అనంతమైన పాండిత్యము, పరాక్రమము కలవాడవు నీవు అన్నివైపులను కప్పుగా వ్యాపించియున్నారు. కనుకనే సర్వస్వరూపుడై యున్నారు.

వాక్యార్థ- అర్జునుడు తన స్నేహముచే పొందిపోయినప్పుడు శ్రీకృష్ణుని అనంతత్వమును స్తుతించుచున్నాడు.

'అనన్తవీర్యామితవిక్రమ' — భగవానుడు అనంతమైన శక్తిసామర్థ్యములు కలవాడు. ఒక చిన్న విషయముతో పోలికను, కొద్దిగానే చెప్పును. ఒక్కసారి ఊహించుకోండి ఏదైనా అనంతముగానో ఉన్నదనుట. మొదటిది మనుష్యశక్తి, రెండవది దైవశక్తి. ఒకటిని వెలగించినచో కొద్దిసేపటిలో వెలుగును. మార్కుతుడుచుకొనిచో చీకటి పోయినట్లుగా అయిపోవును. మొదటిది మనుష్యశక్తి, రెండవది దైవశక్తి. పోలికలోని చిన్నమార్పు వలెనే ఇది. మొదటిది మనుష్యశక్తి, రెండవది దైవశక్తి. ఎంత పని చేసినా, ఏమాత్రమైనా, మిన్నకైనా పని పూర్తిచేసినచో ఒకింత పని ప్రపంచమును. అంతమాత్రమునందువలన పెద్దపని పోదును. వేలకొలది ఎకరములు వేసి తిరుగును. మొదటిది మనుష్యశక్తి, రెండవది దైవశక్తి. మనుజుని శక్తిని భగవంతుని శక్తితో పోల్చి చూడలేము. కనుకనే అర్జునుడు భగవానుని 'అనంతవీర్యామితవిక్రముడ'ని సంబోధించెను. కాబట్టి మనుజుడు తన అల్పశక్తిచేగాని సర్వశక్తిసంపన్నుడు పరమాత్మయైనట్టి అనంత శక్తిరూపము గ్రహించుటకెలను.

ప్రశ్న- పరమాత్మ ఎటు ఎట్లాగు?

జవా- (1) అనంతశక్తిరూపుడు (2) అనంత పరాక్రమశీలుడు (3) సర్వశక్తిసంపన్నుడు (4) సర్వరూపుడు.

41.సఖేతి మత్వా ప్రసభం యదుక్తం
హే కృష్ణ హే యాదవ హే సఖేతి
అజానతా మహిమానం తవేదం
మయా ప్రమాదాత్ప్రణయేన వాపి. 41

42.యచ్చావహాసార్థమసత్కృతోఽసి
విహారశయ్యాసనభోజనేషు
ఏకోఽథవాప్యచ్యుత తత్సమక్షం
తత్క్షామయే త్వామహమప్రమేయమ్. 42

ప్రతి:- అచ్యుత = దోషరహితుడవు ఓ కృష్ణా!, అవ = నీయొక్క, ఇదమ్ = ఈ, మహిమానమ్ = మహిమను, అజానతా = ఎఱుగని, మయా = నాచేత, ప్రమాదాత్ = అజాగ్రత్తవలనైనను, (పొరపాటు వలనైనను), ప్రణయేనవా = స్నేహమునకైనను (చనువు వలనైనను), యత్ = ఏదైతే, ఉక్తమ్ = పలికానో, హే కృష్ణ = ఓ కృష్ణా!, హే యాదవ = ఓ యాదవా, హే సఖా = ఓ సఖుడా, ఇతి = అని, ప్రసభమ్ = అజ్ఞానము (బలవంతము), యత్ = ఏది, కృతమ్ = చేసినదో, విహారశయ్యాసనభోజనేషు = మన ము పండుకొనినపుడును, పరుండుకొనినపుడు, కూర్చుండినప్పుడును, భుజించుచున్నపుడును, ఏకమ్ = ఒక్కడవు మండుచున్నపుడైనా, అథవా = లేక, అచ్యుత = దోషరహితుడవు అని = భావించుచున్నావు, అవహాసార్థమ్ = పరిహాసముకొఱకు, అసత్కృత: అసి (అసి) యత్ = అవమానించబడితివి ఏ కారణంచే, తత్ = దానిని (అట్టి అవమానమును), అప్రమేయమ్= ప్రమాణములచే తెలియబడనివాడను, త్వామ్= నిన్ను, అహమ్ = నేను, క్షామయే = క్షమించవేడుచున్నాను.

భా:- దోషరహితుడవు ఓ కృష్ణా! నీయొక్క ఈ మహిమను తెలియక పొ రపాటునైనా, చనువునైనా, పలుమారు తలంచి 'ఓ కృష్ణా, ఓ యాదవా, ఓ సఖా' అని అజ్ఞానము నిమ్మునూర్చి పేరుపెట్టియో మఱియు పరిహాసమొనర్చునపుడునూ, పరుండునపుడునూ, కూర్చుండునపుడునూ, భుజించునపుడునూ, ఒక్కడవు మండునపు డైనా, లేక ఇరువురుండినపుడునూ పరిహాసముకొఱకు ఏ అవమానమును గావించితినో— ఆ యపరాధము అప్రమేయుడవగు నీకు నే క్షమింపవేడుచున్నాను.

వాక్యార్థ- చేసిన తప్పులనుకు పశ్చాత్తాపపడి మనం వద్దనని చేయకుండలు వెళ్ళం ఉన్నది.

43.పితాసి లోకస్య చరాచరస్య
త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్
న త్వత్సమోఽస్త్యభ్యధిక: కుతోఽన్యో
లోకత్రయేఽప్యప్రతిమప్రభావ. 43

టీ:- అనంతమహిమా = పాపములేని ప్రభావముకలవాడా!, త్వమే = నీవు, చరాచరస్య = స్థావరజంగమాత్మకమైన, అస్య లోకస్య = ఈ ప్రపంచమునకు, పితా = తండ్రివి, అపి = అయియున్నావు, చ = మఱియు, పూజ్యా = పూజింపదగినవాడవును, గరీయాన్ గురుః = పెద్దగౌరవమైన గురువును, (అపి = అయియున్నావు), లోకత్రయే అపి = ముల్లోకములందును, అప్రతిమప్రభావ = ఏతో సమానమైనవాడు, చ అస్తి = లేదు, అభ్యధికః = (ఇక) నిన్నుమించినవాడు, అన్యా = మఱియొకడు, కుతః = ఎక్కడ? (ఎట్లుండగలడు?)

తా:- పాపములేని ప్రభావముగల ఓ కృష్ణమూర్తీ! మీరు చరాచరాత్మకమైన ఈ ప్రపంచమునకంతకును తండ్రి అయియున్నారు. మఱియు మీరు పూజ్యులును, పెద్దగౌరవమగు గురువులును అయి వెలయుచున్నారు. ముల్లోకములందును మీతో సమానమైనవారు లేరు. ఇక మిమ్ము మించినవారు మఱియొక రెట్లుండగలరు?

వ్యాఖ్య- చరాచర ప్రపంచమునకు, మనవంటి ప్రాణికోట్లకు భగవంతుడే తండ్రి, వాడే తల్లి, వాడే గురువు. గురువులందఱిలోను పరోత్తముడగు గురువు. కనుకనే 'గురుర్గరీయాన్' అని చెప్పబడినది. వారొకరే సద్వస్తువుగనుకను, తక్కినదంతయు (దృశ్యము) అవద్వస్తువుగనుకను, వారికి సమానుడుగాని, మించినవాడుగాని మఱియొకడు లేనేలేడని చెప్పినయుచున్నది. కావున వెర్రులు వారినే ఆశ్రయించవలెను.

'గరీయాన్' అను ఈ పదమును 'గురువు'నకు విశేషణముగ కాకుండ విడిగాకూడ చెప్పవచ్చును. (గరీయాన్ = శ్రేష్ఠుడవు — అని).

ప్ర:- పరమాత్మ ఇంకను ఎట్టివాడు?

ఉ:- (1) చరాచరప్రపంచమునకు తండ్రి (2) పరమపూజ్యుడు (3) ఉత్తమగురువు (4) ముల్లోకములందును పాపములేని ప్రభావముకలవాడు (5) అతనితో సమానుడుగాని, అతనికంటె అధికుడుగాని లేనివాడు.

అ॥ ఈ ప్రకారముగ భగవానుని ప్రార్థించి అటుపిదప అర్జునుడు సాష్టాంగపడి తన అపరాధములను క్షమింపవేడుకొనుచున్నాడు —

44. తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం
ప్రసాదయే త్వామహమీశ మీడ్యమ్
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః
ప్రియ: ప్రియాయార్హసి దేవ సోఢుమ్. 44

టీ:- తస్మాత్ = అందువలన, కాయమ్ = శరీరమును, ప్రణిధాయ = (భూమిపై) సాష్టాంగముగాంచి (పడవైచి), ప్రణమ్య = నమస్కరించి, ఈశమ్ = శ్రేష్ఠుడవును (సర్వమునకు ప్రభువును), ఈడ్యమ్ = స్తుతింపదగినవాడవును, త్వామ్ = నిన్ను, ప్రసాదయే = అనుగ్రహింపవేడుచున్నాను, దేవ = ఓ దేవా!, పుత్రస్య = కుమారుడియొక్క (అపరాధమును), పితా ఇవ = తండ్రివలెను, సఖ్యుః = చెలికాడియొక్క (తప్పును), సఖా ఇవ = చెలికాడువలెను, ప్రియాయాః = ప్రియురాలియొక్క (తప్పును), ప్రియః (ఇవ) = ప్రియుడువలెను, (నీ = నాయొక్క, అపరాధమ్ = తప్పును), సోఢుమ్ = సహించుటకు (క్షమించుటకు), అర్హసి = తగుదువు.

తా:- అందువలన నేను శరీరమును భూమిపై సాష్టాంగముగ పడవైచి నమస్కరించి, శ్రేష్ఠుడును, స్తుతింపదగినవాడవును అగు మిమ్ము అనుగ్రహింప వేడుచున్నాను. దేవా! కుమారుని (అపరాధమును) తండ్రివలెను, స్నేహితుని (అపరాధమును) స్నేహితుడు వలెను, ప్రియురాలి (అపరాధమును) ప్రియుడువలెను (నాయొక్క అపరాధమును) మీరు క్షమింపుడు.

వ్యాఖ్య:- 'ప్రణిధాయ కాయమ్' – పెద్దల పెట్టు మనస్కరించివలయునో ఆ పద్ధతి ఇచట తెలుపబడినది. శరీరమును భూమిపైపూర్తిగ పడవైచి భక్తితో పెద్దలకు సాష్టాంగపడుట మానరించివలయునని అర్జునుని వెనుక లోకమునకు చూపబడినది. అట్టి క్రియనే అహంకారము, గర్వము చచ్చును. దర్పము నశించును. కనుకనే హిందూమత సాంప్రదాయమున సాష్టాంగపడుటనవర్థతి ప్రవేశపెట్టబడినది. దానిచే పెద్దల ఆశీర్వాదమునకు మనుజుడు ప్రాతుడు కాగల్గును. అర్జునుడు దాసోహమేచేసి భగవానుని అనుగ్రహమును పొందగలిగెను. విశ్వామిత్రుడా ప్రకారమే చేసి వసిష్ఠునిచే 'బ్రహ్మర్షి' అనిపించుకొనెను. అయితే శరీరముతోపాటు మనస్సునందు, వాక్కునందుకూడ వినయము ద్యోతకము కావలెను. అపుడు త్రికరణములతోను, భైవమును, పెద్దలను పూజించినట్లగును.

తన తప్పులను క్షమించుమని అర్జునుడు భగవానుని వినయాన్వితుడై ప్రార్థించెను. పెద్దఅక్షరాలతో గానివలదు ప్రార్థనలను భగవానుడు తప్పక మన్నించును.

ప్ర:- పరమాత్మ ఎట్టివాడు?

ఉ:- (1) సర్వలోకములకును శాసకుడు, ప్రభువు (2) పెద్దలచే స్తుతింపబడినవాడు.

ప్ర:- భగవంతునకుగాని, పెద్దలకుగాని ఏ ప్రకారము నమస్కరింపవలెను?

ఉ:- సర్వాంగాలతో సాష్టాంగపడుట మానరించవలెను.

అ॥ విశ్వరూపమును చూచి భయకంపితుడైన అర్జునుడు తిరిగి సౌమ్యరూపమును చూపుటకుగాను భగవానుని ప్రార్థించుచున్నాడు —

45. అదృష్టపూర్వం హృషితోస్మి దృష్ట్వా
భయేన చ ప్రవ్యథితం మనో మే
తదేవ మే దర్శయ దేవ రూపం
ప్రసీద దేవేశ జగన్నివాస. 45

పదవిభాగము:- అదృష్టపూర్వమ్ = ఇదివఱకెన్నడును జూడనట్టి, హృషితః = ఆనందించినవాడను, అస్మి = అగుచున్నాను, చ = మఱియు, భయేన = భయముచేత, ప్రవ్యథితమ్ = మిక్కిలి బాధపొందిన, మే = నా యొక్క, మనః = మనస్సు, భయేన = భయముచేత, ప్రవ్యథితమ్ = మిక్కిలి బాధపొందినది, దేవ = ఓ దేవా!, తత్ = ఆ పూర్వమే ఏ = మునుపటి శాంతరూపమునే, మే = నాకు, దర్శయ = చూపుము, దేవేశ = దేవదేవా!, జగన్నివాస = జగదాధారా!, ప్రసీద = అనుగ్రహింపుము (ప్రసన్నుడవగుము).

తా:- ఇదివఱకెన్నడును జూడనట్టి ఈ విశ్వరూపమును జూచి ఆనందమును పొందితిని. కాని భయముచే నాయొక్క మనస్సు మిగుల వ్యధపొందుచున్నది. కావున దేవా! ఆ మునుపటి (సౌమ్య) రూపమునే నాకు జూపుము. దేవదేవా! జగదాధారా! అనుగ్రహింపుము!

వ్యాఖ్య:- అర్జునుడు అపూర్వముగు విశ్వరూపమును గాంచుటవలన హర్షమున్ను, అంతలో భయంకర దృశ్యములను వరిశీలించుటవలన కలవరమున్ను, పిదపను గలిగెను. ఆ భయమును పోగొట్టుకొనుటకై సౌమ్యరూపమును జూపుటకును భగవానుని అర్థించుచున్నాడు.

'ప్రసీద దేవేశ జగన్నివాస' — ఇదే వాక్యమును ఈ అధ్యాయములోని 25వ శ్లోకమున అర్జునుడు వరిశీలించినాడు. 'దేవదేవా! జగదాధారా! కరుణింపుము! అనుగ్రహింపుము!' అని దీని భావము.

'తేన,' 'రూపేణ' అను రెండుపదములను బట్టి 'దేవరూపమే' = చతుర్భుజాకారము గల (విష్ణు)రూపమును జూపుము — అని కొందరు అర్థము చెప్పిరి.

ఆ తరువాత జూపించిన సౌమ్యరూపమును అర్జునుడు వర్ణించుచున్నాడు —

46. కిరీటినం గదినం చక్రహస్త
మిచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ
తేనైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో భవ విశ్వమూర్తే. 46

పదవిభాగము:- అహమ్ = నేను, త్వామ్ = నిన్ను, తథా ఏవ = మునుపటివలెనే, ద్రష్టుమ్ = వీక్షింపగోరువానిని, అహమ్ = గదను ధరించినవానిని, చక్రహస్తమ్ = చక్రమునుచేతగలవానిని, ద్రష్టుమ్ = చూచుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను, సహస్రబాహో = అనేక హస్తములు గలవాడా!, విశ్వమూర్తే = విశ్వరూపమును ధరించినవాడా!, చతుర్భుజేన = నాలుగుచేతులుగల, తేనరూపేణ ఏవ = ఆ రూపముతోనే, భవ = (మళ్ళీ) అగుము, (ఆ రూపమునే మళ్ళీ ధరించుము దాల్మి).

తా:- (ఓ కృష్ణమూర్తీ) నేను నిన్ను మునుపటివలెనే కిరీటము, గద, చక్రము చేతధరించినవానిగా జూడదలంచుచున్నాను. అనేక హస్తములుగలదేవా! జగద్రూపా! నాలుగు భుజములుగల అపూర్వరూపమునే మళ్ళీ ధరింపుము.

వ్యాఖ్య:- ఈశ్లోకమునం దొక ప్రశ్న ముదయించుచున్నది — 'తేనైవ = ఆ చతుర్భుజరూపముతోనే' ప్రత్యక్షమగుము – అని యుదుగులలో అర్జునుడు భగవానుని చతుర్భుజాకారమును, పూర్వము చూచియున్నట్లు స్పష్టమగుచున్నది. అయితే దానిని ఎపుడు చూచెను? ఈ అధ్యాయమందలి 41, 42వ శ్లోకములలో అర్జునుడు భగవానునితో 'నిన్ను సామాన్య నెయినిగనెంచి పరిహాసపూర్వకముగ పలికిన వాక్య మంతయు క్షమింపుము' అని వేడుకొనులట్లుండును, భగవానుడు చతుర్భుజాకారముతో నెపుడైన గన్పట్టియుండినచో అట్టిరూపము సామాన్య నెయినిగాక వానిని చూచించి యుండెడివాడు కాదుగనుకనూ, ఆ యాకారముతో పలుకక పలుకుము కేవళ్ళ లేదున్నది. ఈ ప్రకారముగ పరస్పర విరుద్ధములుగనున్న ఈ రెండు భావములను సమన్వయపరచుటెట్లు? ఈ క్రింది విధముగ దీనికి సమాధానము చెప్పుకొనవచ్చును.

(1) విశ్వరూపమును జూపుటకు ముందుగా ప్రారంభములో భగవానుడు పెంపొనర్చుతో తన చతుర్భుజాకారమును అర్జునునకు గన్పించి యుండవచ్చును.

50వ శ్లోకములో 'భూయః పిణ్డం భూపం దర్శయామాస' (తిరిగి తన భూపమును జూపెను) అనియున్న పెంటనే 'పునస్త్వమేవరూప్యాత్మా' (మళ్ళీ శాంతరూపమును ధరించెను) అని వెలువరించిన మొదట చతుర్భుజాకారముతోనూ, ఆ పిమ్మట శాంతమగు మానవరూపమునను ధరించియుండవచ్చును.

(2) దేవకీదేవియొక్క గర్భమున భగవానుడు జన్మించినపుడు శంఖచక్రాది చిహ్నములుండెనని, అది చాల ప్రసిద్ధమైనరూపమనీ మండెమని అర్జునుడు వినియుండవచ్చును.

(3) విశ్వరూపదర్శనమునే శ్రీకృష్ణుడు సామాన్యులకువిడుము, సాక్షాత్ విష్ణువే యిటు వెలసికొనుటచే వైకుంఠమం దల్లి చిహ్నములతోనే తాను మరా ప్రసన్నరూపుడై

వెలయుచుండురని ఎఱిఁగియుండుటవలన అర్జునుఁ డిట్లు ప్రశ్నించియుండవచ్చును.

అట్లు అర్జునుని యీ ప్రార్థనము విని భగవానుఁడు తన సౌమ్యరూపముతో తనకి ప్రత్యక్షముకావలెనన్నవాఁడై విశ్వరూపముయొక్క మహిమను ముందుగా వెల్లడించుచున్నాఁడు—

శ్రీ భగవానువాచ —

47. మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శితమాత్మయోగాత్
తేజోమయం విశ్వమనన్తమాద్యం
యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్. 47

శ్రీ భగవానువాచ = శ్రీ భగవానుఁడు చెప్పుచున్నాఁడు —

పదచ్ఛేద:- అర్జున = ఓ అర్జునా!, తేజోమయమ్ = ప్రకాశముచే పరిపూర్ణమైనది, విశ్వమ్ = ప్రపంచస్వరూపమైనది, అనన్తమ్ = అంతములేనిది, ఆద్యమ్ = మొదటిది, త్వదన్యేన = నీవుతప్ప మఱియొకనిచే, న దృష్టపూర్వమ్ = ఇదివఱకెన్నఁడును కాదు, మే = నా యొక్క, యత్ ఇదమ్ పరం రూపమ్ = ఏ యీ పరోత్కృష్టమైన విశ్వరూపమును, (ద్రష్టుమ్ = చూచుటకో), తత్ = ఆ రూపము, ప్రసన్నేన = ప్రసన్నుఁడగు నా చేత, తవ = నీకు, ఆత్మయోగాత్ = నాయొక్క యోగశక్తివలన, దర్శితమ్ = చూపఁబడినది.

తా:- శ్రీ భగవానుఁడు చెప్పుచున్నాఁడు — అర్జునా! ప్రకాశముచే పరిపూర్ణమైనదియు, జగద్రూపమైనదియు, అంతములేనిదియు, మొదటిదియు, నీవుతప్ప ఇతరులెవ్వరును కాదుండినదియు నగు ఏ యీ పరోత్కృష్టమైన విశ్వరూపముగుఁదో, అట్టిది ప్రసన్నుఁడగు నాచే వ్యక్తీయమోగశక్తివలన నీకు చూపఁబడినది.

వ్యాఖ్య- 'మయా ప్రసన్నేన' అని చెప్పుటవలన అనన్యభక్తిగలవారియెడల భగవానుఁడు అనుగ్రహము చూపునని సిద్ధమగుచున్నది.

ప్ర:- ఆయనఁడు చెప్పెనాఁడు?

ఉ:- (1) తేజోమయుఁడు (2) విశ్వరూపుఁడు (3) అనంతరూపుఁడు (4) అద్యన్యరూపుఁడు.

48. న వేదయజ్ఞాధ్యయనైర్న దానై
ర్న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః

ఏవం రూపఃశక్య అహం నృలోకే
ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర. 48

పదచ్ఛేద:- కురుప్రవీర = కురువంశశ్రేష్ఠుడవగు ఓ అర్జునా!, ఏవం రూపమ్ = ఇట్టిరూపముఁగల, అహమ్ = నేను, నృలోకే = మనుష్యలోకమున, త్వదన్యేన = నీకంటె వేఱొకనిచే, వేద యజ్ఞాధ్యయనైః = వేదాధ్యయన, యజ్ఞాధ్యయనములచేతను, దానైః = దానములచేత, న = చూచుటకు, శక్యః = సామర్థ్యముకావలెనన్నను, క్రియాభిః = (అగ్నిహోత్రాది, శ్రౌతస్మార్తాది) క్రియలచేతను, న = చూచుటకు సామర్థ్యముకావలెనన్నను, ఉగ్రైః తపోభిః న = ఘోరతపస్సులచేసినను, న = చూచుటకు సామర్థ్యముకావలెనన్నను.

తా:- కురువంశశ్రేష్ఠుడవగు ఓ అర్జునా! ఈ నా విశ్వరూపమును నీవు తప్ప మఱియొక వెవరును ఈ మనుష్యలోకమున చూచియుండలేదు (చూడనున్నచోటనే నీవు చూడఁగలిగితివి). మఱియు వేదాధ్యయన, యజ్ఞాధ్యయనములచేనైనఁ, దానముల చేనైనఁ, (అగ్నిహోత్రాది, శ్రౌతస్మార్తాది) క్రియలచేనైనఁ, ఘోరతపస్సులచేనైనఁ, ఇట్టి (విశ్వరూపుఁడగు) నన్నుఁ చూచుటకుఁ శక్యముకాదు.

వ్యాఖ్య:- ఇవఁట వెలిసిన వేదాధ్యయన, యజ్ఞాదులచే భగవానుని విశ్వరూపమును జూడఁజాలరని చెప్పుటంతమాత్రముచే అవియున్నియు నిరుపయోగములని అన్నముకాదు. ఆ క్రియలన్నిటితో భక్తికలిగునంచో నవి యొక్కటవలితము నొసంగఁజాలవని తెలుపుటయే యగును. ఎంత కృషిచేసినను అంతములేనిచో నవ్యములు వలనవుగదా! అట్లే ఆ క్రియలున్ను.

49. మా తే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్
వ్యపేతభీఃప్రీతమనాఃపునస్త్వం
తదేవ మే రూపమిదం ప్రపశ్య. 49

పదచ్ఛేద:- ఈదృక్ = ఇటువంటి, ఘోరమ్ = భయంకరమైన, మమ = నాయొక్క, ఇదం రూపమ్ = ఈ (విశ్వ) రూపమును, దృష్ట్వా = చూచి, తే = నీకు, వ్యథా = భయము (బాధ), మా = వలదు, విమూఢభావాః చ = చిత్తవైకల్యమున్ను, మా = వలదు, త్వమ్ = నీవు, వ్యపేతభీః = భయరహితుడవును అయి, ప్రీతమనాః = ప్రసన్నచిత్తుడవును అయి, మే = నాయొక్క, తత్ ఇదం రూపం ఏవ = (నీవు కోరిన) ఆ యీ పూర్వరూపమునే, పునః = మఱల, ప్రపశ్య = చూడుము చూడుము.

తా:- ఇటువంటి రమణీయమైన నా(విశ్వ) రూపమును తాని నీవు తప్ప మరి ఎవరును గాని, వేదవిద్యలచేతగాని దానము చేతగాని తపస్సుచేతగాని చూడలేరు. నీవు నిర్భయుడవును, ప్రసన్నచిత్తుడవును అయి నా యీ పూర్వరూపమునే, మళ్ళీ బాగుగ చూడుము.

శ్లో॥ ఇట్లు పలికి అటుపిమ్మట శ్రీకృష్ణ దేవుడు మరియొకచో వసుదేవుడు చెప్పుచున్నాడు—

వసుదేవ ఉవాచ —

50. ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః।
ఆశ్వాసయామాస చ భీతమేనం
భూత్వా పునస్సౌమ్యవపుర్మహాత్మా. 50

వసుదేవ ఉవాచ = వసుదేవుడు చెప్పెను —

పదచ్ఛేదము:- ఇతి = ఈ ప్రకారముగ, వాసుదేవః = శ్రీకృష్ణుడు, అర్జునమ్ = అర్జునునితో, ఉక్త్వా = చెప్పి, తథా = ఆ ప్రకారమే, స్వకమ్ = తన పూర్వరూపమును, భూయః = తిరిగి, దర్శయామాస = చూపెను, మహాత్మా = మహాత్ముడగు శ్రీకృష్ణమూర్తి, భూత్వా = అయి, పునః = మళ్ళీ, సౌమ్యవపుః = శాంతరూపముగలవాడు, భీతమ్ = భయపడియున్నట్టి, ఏనమ్ = అర్జునుని, ఆశ్వాసయామాస = ఓదార్చెను.

తా:- వసుదేవుడు చెప్పెను — (ఓ ధృతరాష్ట్రమహారాజా!) ఈ ప్రకారముగ శ్రీకృష్ణ దేవుడు అర్జునునకు చెప్పి ఆ ప్రకారమే తన (పూర్వపు) రూపమును మళ్ళీ చూపించి మరియొకచోట ఆ శ్రీకృష్ణమూర్తి మళ్ళీ తన సౌమ్యరూపమును పొంది భయపడియున్న అర్జునుని ఓదార్చిరి.

వ్యాఖ్య:- ఇటు పైన రెండు శ్లోకాలలో "మళ్ళీ తనరూపమును చూపెను" అని వ్యాఖ్యానించి మొదట అర్జునుని కోర్కినమన్నించి చతుర్భుజాకారముతో ప్రత్యక్షమై ఆ పిదప మళ్ళీ తన సౌమ్యమానవరూపమును చూపియుండవచ్చునని తోచుచున్నది.

శ్లో॥ భగవానుని అన్నిరూపములు శాంతరూపములుగాని అర్జునుడు వెలిబుచ్చిన పలుకులను విమర్శించుచున్నాడు —

అర్జున ఉవాచ —

51. దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన
ఇదానీమస్మి సంవృత్తస్సచేతాః ప్రకృతిం గతః. 51

అర్జున ఉవాచ = అర్జునుడు చెప్పెను —

పదచ్ఛేదము:- జనార్దన = ఓ కృష్ణా!, తవ = నీయొక్క, సౌమ్యమ్ = ప్రసన్నమైన (శాంతమైన), ఇదమ్ మానుషమ్ రూపమ్ = ఈ మనుష్యరూపమును, దృష్ట్వా = చూచి, ఇదానీమ్ = ప్రస్తుతము, సచేతాః = తేటపడిన (కుదుటపడిన) మనస్సుగలవాడను, సంవృత్తః = అయితిని, (మత్తతను) ప్రకృతిమ్ = పూర్వస్థితిని, గతః అస్మి = పొందియున్నాను.

తా:- అర్జునుడు చెప్పెను - ఓ కృష్ణా! నీయొక్క ప్రశాంతమైన ఈ మనుష్యరూప మును చూచి ఇపుడు నా మనస్సు కుదుటపడినది. మళ్ళీ నేను స్వస్థతనుపొందితిని.

శ్లో॥ అర్జునుని యీ వాక్యములను విని భగవానుడు తానుచూపిన రూపమునొక్క మహిమాతిశయమును రెండు శ్లోకములద్వారా వెల్లడించుచున్నాడు—

శ్రీ భగవానువాచ—

52. సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః. 52

శ్రీ భగవానువాచ = శ్రీ భగవానుడు చెప్పెను—

పదచ్ఛేదము:- మమ = నాయొక్క, యత్ = ఏ రూపమును, దృష్టవాన్ అసి = చూచినావేమో అట్టి, (ఆత్మ) ఇదమ్ రూపమ్ = ఈ యీ(విశ్వ)రూపము, సుదుర్దర్శమ్ = చూచుటకు అత్యంత దుర్లభమైనది, దేవాః అపి = దేవతలుకూడ, నిత్యమ్ = ఎల్లప్పుడును, అస్య రూపస్య = ఈ (విశ్వ) రూపముయొక్క, దర్శనకాంక్షిణః (భవన్తి) = దర్శనము నపేక్షించువారు (అగుచున్నారు).

తా:- శ్రీ భగవానుడు చెప్పెను – నాయొక్క ఏరూపమును నీవిపుడు చూచితివో అది మహాదుర్లభమైనది. దేవతలుకూడ నిత్యము నద్దానిని దర్శనముచేయగోరుచుందురు.

వ్యాఖ్య:- భగవంతుని స్వరూపమును సామాన్యులెవరును దర్శించజాలరు. ఎంతటి వారిదయనిర్మలత (చిత్తశుద్ధి), అనన్యభక్తిగలవారుమాత్రమే దానిని దర్శించగలరు. కనుకనే 'దుర్దర్శము' అనకుండ 'సుదుర్దర్శము' అని చెప్పబడినది. భగవద్దర్శనము మహాదుర్లభమని భావము.

53. నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి యాం యథా. 53

పదచ్ఛేదము:- యామ్ = నన్ను, యథా = ఏ విధ, దృష్టవాన్ అసి = చూచినావట్టి అట్టి, విధ వధ = ఆ (విశ్వరూపముగల) వాడను, అహమ్ = నేను, వేదైః = వేదములచేత,

(వేదాధ్యయనవిధులంచేత) ద్రష్టుమే = చూచుటకు, న శక్యా = శక్యుడనుగాను, తపసా = తపమ్మునచేతను, న = (చూచుటకు శక్యుడను) కాను, దానేన = దానమునుచేతను, న = (చూచుటకు శక్యుడను) కాను, ఇజ్యయా = యజ్ఞమునచేతను, న న = (చూచుటకు శక్యుడను) కాను.'

తా:- నన్ను ఏ రీతిగ నీవు చూచితివో, అటువంటి రూపముగల నేను వేదములచే (వేదాధ్యయనవిధులచే) గాని, తపమ్మునచేగాని, దానమునచేగాని, యజ్ఞమునచేగాని చూచుటకు శక్యుడనుగాను.

వ్యాఖ్యా- 48వ శ్లోకమున తెలిపిన భావములనే మఱల తెలియజేయుచున్నారు. వేదాధ్యయన, తప, దాన, యజ్ఞాదిక్రియలు పవిత్రములైనను నిర్మలభక్తి, అనంతం దివ్యత్వమును వానితో తోడినంటబడినవిధులమాత్రమే అవి నశ్వరములవానింగగల్గును. (చూ - వ్యాఖ్య - 48 శ్లో) (ఈ విషయము రాబోవుశ్లోకమున తెలియజేయబడును).

అట్టి భగవత్సందర్శనము మఱి దేనివలన లభించునో తెలియజేయుచున్నారు—

54. భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప. 54

పదా:- పరన్తప = శత్రువులను తపింపజేయువాడా!, అర్జున = ఓ అర్జునా! ఏవం విధః అహమ్ = ఈ విధముగ (చూపుటకుగాను) నేను, అనన్యయా భక్త్యా = అనన్యభక్తిచేత మాత్రమే, తత్త్వేన = యథార్థముగ, జ్ఞాతుమ్ = తెలిసికొనుటకును, ద్రష్టుమ్ చ = చూచుటకును, ప్రవేష్టుమ్ చ = ప్రవేశించుటకును (ఐక్యమొందుటకు), శక్యః (అస్మి) = శక్యుడను (అగుచున్నాను).

తా:- శత్రువులను తపింపజేయువాడా! ఓ అర్జునా! ఈ విధముగ రూపముగల నేను అనన్యభక్తిచేత మాత్రమే యథార్థముగ తెలిసికొనుటకును, చూచుటకును, ప్రవేశించుటకును, పాత్రుడనైనవాడ నగుచున్నాను.

వ్యాఖ్యా- ముందటి శ్లోకమున వేదవిధుల యజ్ఞాదులవలన భగవద్దర్శనము కాజాలదని చెప్పబడినది. మఱిదేనిచేత భగవద్దర్శనము కాగల్గునో ఈ శ్లోకమందు వివరముగ చెప్పబడినది. భగవత్సందర్శనమునకు ఉపాయము చెప్పబడినశ్లోకములగుటచే ఇది అతి ముఖ్యమైనది. ముముక్షువు లిద్దానిని బాగుగ మననముచేసి అందలి దానమును కార్యాచరణ మొనర్పవలెను.

అనన్యభక్తివలనే మనుజుడు పరమాత్మను పొందర్శింపగల్గునని యిట వచించి అది ఇది. భక్తి అను పదమునకు 'అనన్య' అను విశేషణమునేర్పుటవలన, ఇతరములగు

ప్రాపంచిక పదార్థములపై అనక్తినుంచక కేవలము పరమాత్మయందుండి అనన్యమగు ప్రేమ, అనురాగము, అనక్తి కలిగియుండవలయునని సూచింపబడుచున్నది. పంచకములేని భక్తి, మఱియొకవస్తువుపై వెడలిపోనిభక్తి, పరమాత్మతత్వ మన్యమనుపుము అడుగంటని భక్తి అనన్యభక్తి యనబడును. సామాన్యముగ ఇంటిలోపల్కి భక్తి కొంత స్నేహితులందు, దారాపుత్రులందు, బంధువులందు, కీర్తిప్రతిష్ఠలందుండు విడతీయబడినది యగుటవలన, భగవంతునిపై ఏకాగ్రతయో భక్తి మిగులుచున్నది. ఇది అనన్యభక్తికాదు. దృశ్యపదార్థములందు పంచకములేని భక్తియే అనన్యభక్తి. అదియే భగవత్సందర్శనమునకు ఏకైక ఉపాయమని ఇట తెలుపబడినది.

అట్టి అనన్యభక్తిచే భగవానుని (1) తెలిసికొనుటకు (జ్ఞాతుం), (2) చూచుటకు (ద్రష్టుం), (3) ప్రవేశించుటకు (ప్రవేష్టుం) శక్యమగునని చెప్పబడినది. దాని భావమేమి? ఇట తెలిసికొనుట, చూచుట, ప్రవేశించుట అను మూడు క్రియలు చెప్పబడినవి. ప్రారంభమున మనుజునకు 'భగవంతుడున్నాడు' అను విశ్వాసము కలుగును. 'జ్ఞాతుమ్' ఇది మొదటి అంతస్తు. ఈ స్థితియందు భక్తునకు భగవంతుడొకింత దూరముగనే యుండును. ఇది ద్వైతస్థితి. తదుపరి అభ్యాసవశమున ఆ భక్తుడు భగవంతునకు ఇంకను సమీపమునకువచ్చి ప్రత్యక్షముగా (Face to face) అతనిని దర్శింపగల్గును (ద్రష్టుమ్). ఇక భగవద్విషయమై అతనికేమాత్రము సందేహముండదాయెను. ఇది రెండవ అంతస్తు. ఇది మొదటిదానికంటె సైష్ఠితి. ఈ స్థితియందు భక్తుడు భగవంతునకు అతిసమీపమున వచ్చిచేరును. అత్యంత, కఠినతరమందరికి దుర్లభమైనదిగాని, అసంకల్పితముగాని మనుజుడు ప్రత్యక్షముగ చూడగల్గునట్లు, యీతడు భగవంతుని విస్పష్టముగ గాంచగల్గును. ఇది దాదాపు విశిష్టాద్వైతస్థితికి సమానము.

అటుపిమ్మట అభ్యాసప్రాబల్యమునే ఆ భక్తుడు భగవంతునకింకను సమీపమునకుపెల్లి క్రమముగ వారియందు ప్రవేశించి ఐక్యమైపోవును (ప్రవేష్టుమ్). ఉప్పుకల్లు నముద్రమునందు లయించునట్లు, వర్షబిందువు సముద్రమున మిళితమైపోవునట్లు, పిల్లనాల్లో కలిసిపోవునట్లు అత్యంత భక్తుడు భగవంతునియందు విలీనమైపోవును. అపుడు భక్తుడు, భగవంతుడు - అను రెండు వస్తువులుండనేరవు. ఒకే భగవద్వస్తువు మిగిలియుండును. ఇది మొదటి రెండంతస్తులకంటెను పరమైనది. ఇది పూర్ణాద్వైతస్థితి. ప్రతివాడు మొదటి రెండంతస్తుల యుపయోగమునొందినచో, అంతటితో తృప్తిపొందక పాదనాభ్యాసమును ఇతోధికముగ కొనసాగించును మూడవది యగు భగవత్సాయుజ్యమును పొందవలెను. సైనదెల్పిన మూడుస్థితులలో మొదటిది సామీప్యము, రెండవది సారూప్యము, మూడవది సాయుజ్యము. సామాన్యముగ కొందఱు భగవంతునిగూర్చి శాస్త్రాదులవలన ఓకింతతెలిసికొని అంతయు తెలిసినవని తృప్తిపొంది పామును పిరి నిండుదురు. అది సరికాదు. అట్టివారు పూర్ణత్వమును పొందజాలరు. అటువంటి

మొందుటపోయి, భగవానుని ప్రత్యక్షముగ దర్శించుటకు, అతనిలో ఐక్యమొందుటకు యత్నించవలెను. కనుకనే శ్రీకృష్ణమూర్తి కేవలము 'జ్ఞాతుమ్' అని చెప్పి తీరుకొనక, 'ద్రష్టుమ్', 'ప్రవేష్టుమ్' అనికూడ పలికెను.

ఒక మంచిపుస్తకము బజారునందు కలదనియు, దానివర్ణము, రుచి, విలువ ఇట్టి దనియు ఎవరు ఇంటివద్దకూర్చుండి మాటలద్వారా తెలిపికొనెను - అనుకొనుడు. వెంటనే దానిగూర్చి యాసక్తిగలిగి బజారుకువెళ్ళి దానిని చూచును. చూచిన పిదప ఇంకను ఆసక్తిగలిగి దానిని కొని చదివెదరు. ఇచ్చోట, మొదటిస్థితి 'జ్ఞాతుమ్' అని భగవానుడు చెప్పదానికి సరిపోవును. (భగవంతునిగూర్చి పెద్దలవలనను, శాస్త్రములవలనను తెలిసికొనుట) అట్లే రెండవస్థితి 'ద్రష్టుమ్' అనుదానికి సరిపోవును. (భగవంతుని ప్రత్యక్షముగ గాంచగల్గుట). మూడవస్థితి 'ప్రవేష్టుమ్' అను పదమునకు సరిపోవును. (పాదనవరిపక్వతచే భక్తుడు భగవంతునియందైక్యమగుట). ఇదియే తన ముక్తిదశ, మోక్షస్థితి. ఒక ఇంటినిగూర్చి తెలిసికొనుట, తెలిసికొనిన పిమ్మట దానిని ప్రవేశించుట యిట్లో, అట్లే భగవంతునిగూర్చియు తెలుసుకొనుటయును. ప్రతివారును అనన్యభక్తియొక్క సమాశ్రయముచే భగవదైక్యరూపమగు అద్వైత పరాకాష్ఠస్థితిని జీవితములో తప్పక పొందియేతీరవలెను. అపుడే సంపూర్ణుడు మరియేమగును.

'యదాహ్యేవైష ఏతస్మిన్నుదరమన్తరం కురుతే అథ తస్య భయం భవతి' అను శ్రుతివిద్వాక్యానుసారము భగవంతునకు తనకు రవ్వంతైనను ఎడమున్నచో భయము కలుగును. భయముగల్గిన స్థితి యెన్నటికిని కానేరదు. కాబట్టి 'ప్రవేష్టుమ్' అను మూడవదశను ప్రతిజీవియు అనన్యభక్తియొక్క పావిత్ర్యముపొంది కృతార్థుడు కావలయును.

కేవలము వేదపఠనవాదులచే ముక్తి కలుగునని పలికినచో పండితులు అట్లే చేయుదురు. కనుక వారికి ముక్తి శీఘ్రపోవును. కేవలము తపస్సులచేనో, యజ్ఞములచేనో ముక్తి కలుగునని పలికినచో అటియు నిర్బంధులు అందులోలో లేని కనుక అందరును చేయుదురు. కేవలము దానములచే మోక్షము సిద్ధించునని చెప్పినచో పేదవాడు దాని నాచరింపలేకపోవును వారికిన్ని ముక్తి శీఘ్రపోవును. భక్తిచేనే భగవద్దర్శనము, (భగవైక్యము) సాధ్యమగునది ఇన్నిటి వెల్వడవలన, అది సులభముగ మంచిమార్గమేమ, పెద్దదారియు అందులోలో మండుచున్నతమ ఎల్లరకును అవసరమై యున్నదున్నది. కావున పేదరాసిపెద్దమ్మ కరుణగలిగి ఇట్టి సర్వజనసులభమగు మోక్షపాదమును భగవాను డిటుల తెలిపినవాడైరి.

ప్రే:- భగవద్దర్శనమును కలిగించునది?

ఉ:- అనన్యభక్తి.

ప్రే:- దానికంటె మీరుకూడ ఏ యే ప్రయోజనములు పల్కిరిరి?

ఉ:- భగవంతునిగూర్చి తెలిసికొనగల్గును. వారిని చూడగల్గును. వారిలోనికి ప్రవేశింప గల్గును.

అ॥ దేవుని ఎవరు పొందగలరో పలుకుచున్నారు—

55. మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సఙ్గవర్జితః
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాణ్డవ. 55

పదార్థ:- పాణ్డవ = ఓ అర్జునా!, మత్కర్మకృత్ = నాకొఱకే (అనగా లోకసంగ్రహార్థమును శాస్త్రవిధ్యర్థము) కర్మలనుజేయువాడును (కేవ, భగవత్సంబంధమైన, భగవత్ప్రీతికరములైన కర్మలను జేయువాడును), మత్పరమో = వస్తే వరమనుకొనువాడుగ, వరమపురుషార్థముగ నమ్మిన వాడును, మద్భక్తః = నాయందే భక్తిగలవాడును, సఙ్గవర్జితః = సమస్తదృశ్యవస్తుసంబంధములందును, సంగమును (అనక్తిని, మమత్వమును) విడిచినవాడును, సర్వభూతేషు = సమస్తప్రాణులయందును, నిర్వైరం= ద్వేషములేనివాడును, యః = ఎవడో, సః = అతడు, మామ్ = నన్ను, ఏతి = పొందుచున్నాడు.

తా:- అర్జునా! ఎవరు నాకొఱకే కర్మలనేయునో [కేవ నాసంబంధమైన (లైవ సంబంధమైన) కార్యములనే చేయునో], వస్తే వరమనుకొనుచు నమ్మియుండునో, నాయందే భక్తిగలిగియుండునో, సమస్తదృశ్యవస్తుసంబంధములందును సంగమును (అనక్తిని, మమత్వమును) విడిచివేయునో, సమస్తప్రాణులందును ద్వేషము లేకయుండునో అట్టి వాడు నన్ను పొందుచున్నాడు.

వ్యాఖ్య:- భగవంతుని ఎవరు పొందగలరో ఇటుల చక్కగ వివరింపబడినది. అది పెద్దలమాట వచించి, వాని నెవరుగలిగియుండునో అటుది తప్పక భగవత్ప్రాప్తియు మును బడియుగలదని శ్రీకృష్ణపరమాత్మ పల్కెనిది. 'యః' అనిచెప్పబడుటచే ఎవరైనను సరియే ఇట్టి మనోవ్యవస్థగుణములను సంపాదించినయెడల మోక్షలాభము కలుగునని చెప్పబడినది. ఇట్టి జాతిమతకుల విచక్షణ యేమియును లేదు. మోక్షార్థియే ప్రధానము. పొరపడుమను ఎవరు త్రోయను రోగము వదలుమనుమాదా! ప్రేమ, ధైర్యము, పట్టి, విశ్వాసాల్చి తెచ్చుకొనినచో దీనము ఎవరైనను వెలుగుమాదా! నీతియుక్త మొనర్చుటకు ఇట్టి సార్వజనిక భావములే కారణములు.

'మత్కర్మకృత్' - నైవేద్యంచందుటయందు పూజ, ధ్యాన, జపాదులను గావించువారు ఈ ఏ కార్యముచేసిన భగవదర్థముగ చేయువారు, (పాపకార్యములను చేయుట మత్కర్మంచే తత్కారణంబుతో పాపంబనువాడని అర్థము) అట్టివారు క్రమముగ నిష్కళంకులగుదురు, భగవత్కృపకు పాత్రులై, ఆత్మసిద్ధినముసందుదు మోక్షమొందుదురు. తీరికలో మనుజుడు తన నైవేద్యకార్యముల మెల్లగనే ఆచరించును. కాని వానిని వ్యంచి భగవదర్పణబుద్ధితో చేయుచో అవి నైవేద్యంగా పరిణమించిపోవును (Work changes into worship) అట్లగుట అవి సామాన్యకారణములుగనుండక మోక్షహేతువులుగ మారిపోవును. కనుకనే భగవంతుని పొందగోరువారిలో 'మత్కర్మకృత్' (నా నిమిత్తమై కర్మలు చేయువాడు, లేక నా సంబంధమైన కర్మలు చేయువాడు) అనువాడి చేర్చబడెను.

'మత్పరమః' — భగవంతుడే పరమప్రాప్యముగ, పరమోత్కృష్టముగ దలంచి వైవ ఆత్మరతుడైయుండువాడు. సామాన్యముగ మనలో వెక్కడు ప్రాపంచికవిషయములపై వదలు గ్రుమ్మరుచుగ దాచిన వానికొఱకే ఆరాధనాదులు కృషిసలుపుచుండును. కాని దృశ్యపదార్థములన్నియు అనిత్యములు, మిథ్యలు. కావున అవి అందమిమ్మని అడిగినంతట్లో అవి అశాశ్వతములుగ, గమ్యముగ తీరుచు తలంచి ఆత్మోద్ధారకుడై యుండవలెను. అట్టివాడు భగవంతుని తప్ప వేరొందడు.

'మద్భక్తః' — పరమానందప్రదుడగు భగవంతునియందే అతిశయభక్తి కలిగియుండ వలెనుగాని తదితర పదార్థములయందు కాదు. ఐహికములయినుండి తప్పించుకొనుట వల్ల ముక్తిపొందు రక్తి (ప్రీతియున్నచో వేమిప్రయోజనము? భగవద్భక్తిచే అంతరాత్మలో తీరుచు పరమార్థమునను పొందగలను ధన్య మనసు పరిపూర్ణమగును.

'సంగవర్జితః' — సంగమనగా అనక్తి, మోహదృశ్యపదార్థములందు మనుజుడు అట్టిది వదలవలెను. అసంగత్వమును అభ్యసించవలెను. అసంగమను పదమునకు శక్తిగా పంపోర (దుబా) వ్యక్తమును సమూలముగ వేదించివేయుటలని భగవానుడు (గీత 15వ అధ్యాయమున) అతిశయోక్తియున్నారు (అసంగశస్త్రేణ దృఢేన ఛిత్వా). తామరాకు మీది అంటుకొన్న, దృశ్యపదార్థములందు మెలగుచున్నను, విచారణా బలముచే వానితో పనిలేక, అసంగుడై మెలగువాడు, అట్టి సంగరాహిత్యమువలన ముక్తిని బడయగలడని ఇట్లు వేర్కొనబడినది.

'వర్జయిత్వర్యరూతేమ్' — ఈ పదమది మనుష్యప్రాణుల్లో మిడం ప్రేమ, దయ, కృపరాహిత్యము. 'నర్యరూతేమ్' అని వ్యుత్పందుటలన ఏ ఒకటి రెండు ప్రాణుల యందో దయరాహిత్యమున్న చాలదనియు, మనుష్యరూపధారులందరి యందు దయారాహిత్యమును వారించుటయు కనుగ, దయ

గలిగియుండవలెనని భావము తేలుచున్నది. మనుష్యప్రాణులు భగవత్స్వరూపులు, నారాయణ స్వరూపులు. కావున ఏ ప్రాణికైనను, అపకారమొనరించినో, లేదా కనికరము చూపక్కి యుగుము. కాబట్టి నిర్వైరత్వమును చెప్పగ తలంచవలెను. ఈ నిర్వమునే 'అజేష్టసర్వభూతానామ్' మొదలగు వాక్యములద్వారా గీతలో వెక్కడో చెప్పి భగవానుడు తెలిపియున్నారు. ఒకప్రక్క ఉపనిషద్వాక్యములను పఠించుచు, దేవుని భూతదయను పల్కుచు, వేరొకప్రక్క ప్రాణికోట్లను చూపించుచు, దేస్తించుచు, హింసించుచు మనుజుడు ఆ భూతదయవలన వేమి ప్రయోజనము? అది ఆచరణ వేదాంతమగునేరదు. మందితినువాడు పథ్యముకూడ ఆచరించవలెను. సైనికుడవ వాడు మరణములు (మత్కర్మకృత్ - ఇత్యాదులు) మందుచుండవి. ఈ రెండు మరణములు నిర్వ్యరూపతరదు పొందువంటిది. కాబట్టి వానిలోలాలు రెండిటిగూడ తప్పక ఆచరించవలెను. ఆ వాడుడు మరణములలో ప్రతిమిక్కటిదు ఈ రెండు మరణములో చేరియుండవలెను. ఈ ప్రకారముగ భగవద్భక్తి, నిర్వ్యరూపతరదు కలవాడు తప్ప భగవానుని చేరుగలడని ('మామేతి') ఈ శ్లోకమందు అవందిగ్ధముగ చెప్పబడుచున్నది.

నిలయం చిన్నదిగము చాలముఖ్యమైనది. శ్రీశంకరాచార్యులవారును గీత మొత్తము మీద ఈశ్లోకము సర్వోత్కృష్టమైనదని, సారభూతమైనదని తెలిపియున్నారు. ఎందుచేత, చివరం దన్నియోగములమున్న పెంచ్రేష్ఠముగ బోధించుటచే. మనిషు ఆ అన్నియోగము లకు ఆవశ్యకమైన నిర్వ్యరూపతరదును చేర్చుచుండుటచే. ఎట్లనగ—

(1) వాకర్మంను చేయుము—(మత్కర్మకృత్)-కర్మయోగము

(2) వాయందు తత్పరుడవైయుండుము(మత్పరమః)-ధ్యానయోగము } మరియు

(3) వామీదం భక్తిగలిగియుండుము(మద్భక్తః)-భక్తియోగము }

(4) దృశ్యపదార్థములయిడం సంగము } (సంగవర్జితః) - జ్ఞానయోగము
లేకుండుము

(5) సమస్తప్రాణులయిడం } (నిర్వైరమ్నిర్వ్యరూతేమ్) - భూతదయ } వర్యము
దయగలిగియుండుము

కాబట్టి పాడను శ్లోకమయిక్క తాత్పర్యము ఎవరిచే వినబడిను, చదువబడిను మొదలయినట్లగ్గి వరమార్థసాయుజ్యము సిద్ధమగుటే పొందబడుటయు ధ్వనించు చుండును.

ప్రశ్న:- భగవంతుని యందు భక్తి పొందగలదు?

ఉ:- (1) సైన్యకార్యములు నాచరించువాడు, (2) సైన్యమునే పరమప్రాప్యముగ నెంచువాడు, సైన్యత్యాగియై యుండువాడు, (3) సైన్యభక్తుడు, (4) సంగరహితుడు, (5) నిర్వరూపుడు గలవాడు – ఇట్టివాడు భగవంతుని పొందగలడు.

ప్రశ్న:- వీనివల్ల భగవత్ప్రాప్తి ఉపాయములేవియని స్పష్టమగుచున్నది?

ఉ:- (1) సైన్యకార్యములు నాచరించుట, (2) సైన్యమునే పరమప్రాప్యముగ నమ్ముట, సైన్యత్యాగియై యుండుట, (3) సైన్యభక్తి గలిగియుండుట, (4) సంగరాహిత్యము నవలంబించుట, (5) నిర్గుణాత్మయందు దృష్టి, సైన్యముపై గలిగియుండుట.

ఓమ్

శ్రీ శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే విశ్వరూపసందర్శనయోగోనామ

పదకొండవ అధ్యాయము

శ్రీ భగవత్ప్రతిపాదకమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జునసంవాదమునగు

శ్రీ భగవద్గీతయందు విశ్వరూపసందర్శనయోగమను

పదునొకండవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

అథ ద్వాదశోఽధ్యాయః

పండ్రెండవ అధ్యాయము

భక్తియోగం

భక్తి యోగము

ఈ అధ్యాయమునకు పేరు:-

'భక్తియోగము' - భక్తిని గురించి ప్రతిపాదింపబడిన అధ్యాయమగుటచే దీనికి భక్తియోగమను పేరు వచ్చినది. భక్తియొక్క స్వరూపము, భక్తుని లక్షణములు, వివిధ అధ్యాత్మిక సాధనములు ఈ అధ్యాయమున పేర్కొనబడినవి. ఈ అధ్యాయము భక్తితో ప్రారంభింపబడి భక్తితో అంతమైనది. ఈ ప్రకారముగ భక్తిమీమాంస, భక్తుని గూర్చియు విశేషముగ తెలుపబడుటవలన ఈ అధ్యాయమునకు 'భక్తియోగము'ను పేరు కలిగినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు:-

(1) సాకార, నిరాకారోపాసనలను గూర్చిన విషయములు— (1 శ్లో॥ నుండి - 5 శ్లో॥ వఱకు)

(2) భక్తియొక్క మహాత్మ్యము— (6 శ్లో॥ నుండి - 8 శ్లో॥ వఱకు)

(3) వివిధ అధ్యాత్మికసాధనములు— (9 శ్లో॥ నుండి - 12 శ్లో॥ వఱకు)

(4) భక్తుని లక్షణములు— (13 శ్లో॥ నుండి - 20 శ్లో॥వఱకు)

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకు గల సంబంధము:-

రెండవ అధ్యాయము మొదలుకొని పదునొకండవ అధ్యాయముపర్యంతము భగవానుడు కొన్నిచోట్ల విశ్వరూపబ్రహ్మోపాసన, అక్షరపరబ్రహ్మతత్త్వము, జ్ఞానవిజ్ఞానము

ప్ర:- భగవంతుని యెవడు పొందగలడు?

ఉ:- (1) దైవకార్యములు నాచరించువాడు, (2) దైవమునే పరమప్రాప్యముగ నెంచువాడు, దైవతత్పరుడై యుండువాడు, (3) దైవభక్తుడు, (4) సంగరహితుడు, (5) సర్వభూతదయ గలవాడు – అట్టివాడు భగవంతుని పొందగలడు.

ప్ర:- దీనివిబట్టి భగవత్ప్రాప్తికి ఉపాయములేవియని స్పష్టమగుచున్నది?

ఉ:- (1) దైవకార్యముల నాచరించుట, (2) దైవమునే పరమప్రాప్యముగ నమ్ముట, దైవతత్పరుడై యుండుట, (3) దైవభక్తి గలిగియుండుట, (4) సంగరాహిత్యము నవలంబించుట, (5) సర్వప్రాణులయందు దయ, వైరములేమి గలిగియుండుట.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతానూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే విశ్వరూపసందర్శనయోగోనామ

ఏకాదశోఽధ్యాయః

ఇది ఉపనిషత్ప్రతిపాదకమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జునసంవాదమునగు

శ్రీ భగవద్గీతలందు విశ్వరూపసందర్శనయోగమను

పదునొకండవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

శ్రీ భగవద్గీత

అథ ద్వాదశోఽధ్యాయః

పండ్రెండవ అధ్యాయము

భక్తియోగః

భక్తియోగము

ఈ అధ్యాయముయొక్క పేరు:-

'భక్తియోగము' - భక్తిని గుఱించి ప్రతిపాదింపబడిన అధ్యాయమగుటచే దీనికి భక్తియోగమను పేరు వచ్చినది. భక్తియొక్క స్వరూపము, భక్తుని లక్షణములు, వివిధ ఆధ్యాత్మిక సాధనములు ఈ అధ్యాయమున పేర్కొనబడినవి. ఈ అధ్యాయము భక్తితో ప్రారంభింపబడి భక్తితో అంతమైనది. ఈ ప్రకారముగ భక్తినిగూర్చియు, భక్తుని గూర్చియు విశేషముగ తెలుపబడుటవలన ఈ అధ్యాయమువకు 'భక్తియోగము'ను పేరు కలిగినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు:-

(1) సాకార, నిరాకారోపాసకులను గూర్చిన విషయములు— (1 శ్లో॥ నుండి - 5 శ్లో॥ వఱకు)

(2) భక్తియొక్క మహత్తరబలము— (6 శ్లో॥ నుండి - 8 శ్లో॥ వఱకు)

(3) వివిధ ఆధ్యాత్మికసాధనలు— (9 శ్లో॥ నుండి - 12 శ్లో॥ వఱకు)

(4) భక్తుని లక్షణములు— (13 శ్లో॥ నుండి - 20 శ్లో॥వఱకు)

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకు గల సంబంధము:-

రెండవ అధ్యాయము మొదలుకొని పదునొకండవ అధ్యాయమువఱకును భగవానుడు కొన్నిచోట్ల నిర్గుణబ్రహ్మోపాసన, అక్షరపరబ్రహ్మతత్త్వము, జ్ఞాననిష్ఠలను

భక్తి యోగము

సమ శ్శత్రౌ చ మిత్రేచ తథా మానావమానయోః
శీతోష్ణ సుఖదుఃఖేషు సమస్సంగ వివర్జితః. (12-18)

శత్రువువందును, మిత్రునియందును, మానావమానములందును, శీతోష్ణ సుఖదుఃఖములందును సమముగ ఉండువాడును, దేనియందును, ఆసక్తి లేని వాడును అగు మనుజుడు నాకు ఇష్టుడు.

బోధించుచు మఱికొన్నిచోట్ల (విభూతియోగ విశ్వరూపసందర్శనాది యోగములందు) సగుణబ్రహ్మోపాసనను, సాకారార్చనమగూడ తెలుపుచువచ్చిరి. తుట్టతుదకు విశ్వరూపమును జూపిరి. విశ్వరూపమును ఉపసంహరించిన మీదట పలికిన 'మత్కర్మకృత్', 'మత్పరమః', 'మద్భక్తః' మున్నగు వచనములు సగుణోపాసనను మిక్కిలి బలపఱచునవియై యున్నవి. పూర్వము భగవానుడు తెలిపిన అక్షర, నిరాకార, ఆత్మోపాసనకు సంబంధించిన విషయములు అర్జునుని మనంబున వాటుకొని యుండుటచేతను, ఇపుడు తిరిగి సాకారోపాసనానుబంధములైన వాక్యములను వినుట వలనను వెంటనే అర్జునునకు సంశయమొదవ, 'సాకారనిరాకారోపాసకుల' లో ఎవరు శ్రేష్ఠులు? అని ఈ (12వ) అధ్యాయప్రారంభమున భగవానుని ప్రశ్నించుచున్నారు. అర్జునుని యీ ప్రశ్నతో ఈ అధ్యాయము ప్రారంభమగుచున్నది.

అర్జున ఉవాచ:-

1. ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః. 1

అర్జునఉవాచ = అర్జునుడు చెప్పెను.

టీక:- ఏవమ్ = ఈ ప్రకారముగ (11వ అధ్యాయమునినుండి చెప్పబడినవిధముగ), సతత యుక్తాః = ఎల్లప్పుడు మీయందే మనస్సును నెలకొల్పినవారై, యే భక్తాః = ఏ భక్తులు (సగుణోపాసకులు), త్వామ్ = మిమ్ము, పర్యుపాసతే = ఉపాసించుచున్నారో, యే చ అపి = ఎవరైతే, అవ్యక్తమ్ = ఇంద్రియములకు గోచరముకాని, అక్షరమ్ = నాశరహితనిరాకారబ్రహ్మమును, పర్యుపాసతే = ధ్యానించుచున్నారో, తేషామ్ = ఆ యిరుతెగలవారిలో, కే = ఎవరు, యోగవిత్తమాః = యోగమును బాగుగ నెఱిగినవారు.

తా:- అర్జునుడు చెప్పెను — ఈ ప్రకారముగ ఎల్లప్పుడు మీయందే మనస్సును నెలకొల్పినవారై ఏ భక్తులు మిమ్ముపాసించుచున్నారో, మఱియు ఎవరు ఇంద్రియగోచరముగాని అక్షరపరబ్రహ్మను ధ్యానించుచున్నారో, ఆ యిరుతెగలవారిలో యోగమును బాగుగ నెఱిగిన వారెవరు?

వ్యాఖ్య:- — 'ఏవమ్' అను పదము క్రిందటి అధ్యాయముయొక్క 55వ శ్లోకమగు 'మత్కర్మకృత్' అను శ్లోకముయొక్క భావమును సూచించుచున్నది.

భగవానుని విశ్వరూపమునుగాని, లేక దైవసంబంధమైన వేఱొకమూర్తినిగాని, సాకార స్వరూపమునుగాని, అనవరత భక్తితో, ఉపాసించువారు (సగుణోపాసకులు) గొప్పా? లేక ఇంద్రియములకు గోచరముకాని, నిరాకారమైన, సర్వవ్యాపకమైన, అక్షర

పరమాత్మను ధ్యానించువారు (నిర్గుణోపాసకులు) గొప్పా? అని అర్జునుని ప్రశ్న. ఇదివఱలో అనేకతూర్లు భగవానుడు (2 వ అధ్యాయము, 8 వ అధ్యాయము మున్నగుచోట్ల) నిర్గుణపరమాత్మయొక్క తత్త్వమునుగూర్చి, ధ్యానమునుగూర్చి తెలిపి యుండిరి. ఇపుడు విశ్వరూపమునుజూపి, సగుణోపాసనను బలపఱచిరి. కావున రెండిటిలో ఏదిశ్రేష్ఠమను భావము అర్జునునకు కలుగుట సహజమే అయియున్నది —

అ॥ అర్జునుని యా సంశయమును భగవానుడు తీర్చిచెప్పుచున్నారు —

శ్రీ భగవానువాచ —

2. మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే
శ్రద్ధయా పరయోపేతాస్తే మే యుక్తతమా మతాః. 2

శ్రీ భగవానువాచ = శ్రీ భగవంతుడు చెప్పెను.

టీక:- మయి = నాయందు, మనః = మనస్సును, ఆవేశ్య = నిలిపి, నిత్యయుక్తాః= నిరంతర దైవచింతనవారులై (తదేకనిష్ఠులై), పరయా = మిక్కిలి, శ్రద్ధయా = శ్రద్ధతో, ఉపేతాః= కూడుకొనినవారై, యే = ఎవరు, మామ్ = నన్ను, ఉపాసతే = ఉపాసించుచున్నారో, తే= వారు, యుక్తతమాః = ఉత్తమయోగులని, మే మతాః = నాయొక్క అభిప్రాయము.

తా:- శ్రీ భగవంతుడు చెప్పెను — నాయందు మనస్సును నిలిపి నిరంతర దైవచింతనవారులై (తదేకనిష్ఠులై) మిక్కిలి శ్రద్ధతో గూడుకొనినవారై యెవరు నన్నుపాసించుచున్నారో వారే ఉత్తమయోగులని నా యభిప్రాయము.

వ్యాఖ్య:- అర్జునుని ప్రశ్నకు భగవానుడు చక్కటిసమాధాన మొసంగిరి. సగుణోపాసకులు శ్రేష్ఠులా, నిర్గుణోపాసకులు శ్రేష్ఠులా యను ప్రశ్నకు ఎవరైనను సరియే మిక్కిలిశ్రద్ధతో గూడుకొని నిరంతరము దైవాయత్తచిత్తులైయుందురో వారే శ్రేష్ఠులని శ్రీకృష్ణుడు ప్రత్యుత్తరమొసంగిరి. ఇచట మూడుసాధనలు చెప్పబడెను.

(1) మనస్సును పరమాత్మయందు నిలుపుట.

(2) నిరంతరము దైవచింతనవారులై యుండుట.

(3) మిక్కిలి శ్రద్ధతో గూడుకొనియుండుట.

ఈ మూడింటిని అమర్చినవాడెవడో వాడే సర్వశ్రేష్ఠుడగు యోగిగాని, సగుణోపాసకుడా, నిర్గుణోపాసకుడా, పెన్మాపిసియా, గృహస్థుడా, ద్విజుడా, అంత్యజుడా — అను ప్రశ్నయే

ఇచట లేదు. ఆహా! భగవాను డెట్టి విశాలభావమును ప్రకటించిరి! భక్తికి, శ్రద్ధకు, ఏకాగ్రతకు, ప్రాధాన్యమొసంగిరే కాని ఒకానొకమార్గమువకు, సంప్రదాయమువకుగాదు.

అ॥ నిర్గుణోపాసకులను గుఱించి ఒకింత చెప్పుచున్నారు—

3. యే త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే
సర్వత్రగమచిన్త్యం చ కూటస్థమచలం ధ్రువమ్. 3

4. సంనియమ్యేన్ద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః
తే ప్రాప్నువన్తి మామేవ సర్వభూతహితే రతాః. 4

టీక:- యే తు = ఎవరైతే, ఇన్ద్రియగ్రామమ్ = ఇంద్రియముల సమూహమును, సంనియమ్య= శాస్త్ర స్వాధీనమఱుచుకొని, సర్వత్ర = అంతటను, సమబుద్ధయః = సమానభావముగలవారై, సర్వభూతహితేరతాః = సమస్తప్రాణులకును హితమును గలుగజేయుటయం దానక్తిగలవారై, అనిర్దేశ్యమ్= ఇట్టిదని సూచింప నలవికానిదియు, అవ్యక్తమ్ = ఇంద్రియగోచరము కానిదియు (లేక, ఏ ప్రమాణముచేతను దెలియబడనిదియు), అచిన్త్యమ్ = చింతింప నలవికానిదియు (ఊహింపశక్యముకానిదియు), కూటస్థమ్ = నిర్వికారమైనదియు (ప్రపంచమున కధిష్ఠానమైనదియు), అచలమ్= చలింపనిదియు, ధ్రువమ్ = నిత్యమైనదియు, సర్వత్రగం చ = అంతటను వ్యాపించినదియు నగు, అక్షరమ్ = నాశరహితమగు (నిర్గుణ) పరబ్రహ్మమును, పర్యుపాసతే = ధ్యానించుచున్నారో, తే = వారు, మామ్ ఏవ = నన్నే, ప్రాప్నువన్తి = పొందుచున్నారు.

తా:- ఎవరు ఇంద్రియములన్నిటిని బాగుగ నిగ్రహించి (స్వాధీనపఱచుకొని) ఎల్లెడల సమభావముగలవారై, సమస్తప్రాణులకును హితమొనర్చుటయం దానక్తిగలవారై, ఇట్టిదని నిర్దేశింప శక్యముకానిదియు, ఇంద్రియములకు గోచరముకానిదియు, చింతింపనలవికానిదియు, నిర్వికారమైనదియు, చలించనిదియు, నిత్యమైనదియు, అంతటను వ్యాపించియున్నదియు నగు అక్షరపరబ్రహ్మమును ధ్యానించుచున్నారో, వారు నన్ను పొందుచున్నారు.

వ్యాఖ్య:- ఒకే పరమాత్మ సాకారముగను, నిరాకారముగను ఉండుటవలన, సగుణ ధ్యానమునకుగాని, నిర్గుణధ్యానమునకుగాని లక్ష్యము ఒకటియే అయియున్నది. శ్రద్ధతోను, నిర్మలభక్తితోను ఏ ప్రకారము ధ్యానించినను జనులు పరమాత్మనే చేరుదురు. ఈ రెండు శ్లోకములందును నిర్గుణపరబ్రహ్మమును ధ్యానించువారిని గుఱించి చెప్పబడినది. ఇందు మొదటి శ్లోకమున బ్రహ్మమునుగూర్చిన విశేషణములున్ను, రెండవ శ్లోకమున బ్రహ్మప్రాప్తికివలసిన శీలసంపత్తియు తెలుపబడినవి. సాధకుడు సాధ్యవస్తువగు పరమాత్మను ధ్యానించుచున్నప్పటికిని, హృదయశుద్ధిలేనిచో, ఇంద్రియ నిగ్రహము గలిగియుండనిచో, ప్రాణికోట్లయెడల దయలేనిచో ఆ ధ్యానము చక్కని ఫలితము నొసంగజాలదు. అట్టి వానికి బ్రహ్మానుభూతికలుగుట దుస్తరము. అతని ఉపాసన కలాయిలేని పాత్రలోపండిన

వస్తువులనుపలె నుండును. వస్తువులన్నియు మంచివి అయినను పాత్ర శుద్ధముగాలేనిచో అవులుపెట్టు చిలుమెక్కిపోయి నిరుపయోగమగునో, అట్లే హృదయశుద్ధి, ఇంద్రియనిగ్రహము, భూతదయ మున్నగు పవిత్రగుణములు లేక భగవంతుని విరాకారముగాని, సాకారముగాని యెట్లర్చించినను పూర్ణఫలితము కలుగదు. కనుకనే గీతాచార్యులు ధ్యానశీలురను పెచ్చరించుటకు కాబోలు, ధ్యాతకువలసిన మూడు గొప్పసుగుణములను ఇచట నిర్గుణబ్రహ్మోపాసనామట్టమున పేర్కొనిరి. అవి యేవియనిన —

(1) ఇంద్రియ సమూహమును లెస్సగ అరికట్టుట (సంనియమ్యేన్ద్రియగ్రామం)

(2) ఎల్లెడల సమభావము గలిగియుండుట (సర్వత్రసమబుద్ధయః)

(3) సమస్తప్రాణులకు హితమునాచరించుట (సర్వభూతహితేరతాః)

కాబట్టి ముముక్షువులు ధ్యానాదులను పల్పుచు ఈ సుగుణత్రయమును బాగుగ అలవఱచుకొనవలెను. ఇచట 'నియమ్య' అని చెప్పక 'సంనియమ్య' అని చెప్పుటవలన ఇంద్రియములను ఒకింత నిగ్రహించిన చాలదనియు లెస్సగ నిగ్రహించవలెనియు, 'సర్వత్ర' అని పేర్కొనుటవలన సమస్తప్రాణులందును, లేక ఎల్లకాలమందును సమభావము గలిగియుండవలెనియు, 'సర్వభూతహితేరతాః' అని చెప్పుటచే ఏ ఒకానొక ప్రాణియెడల దయగలిగియుండుట చాలదనియు, సమస్తప్రాణికోట్లయెడ ప్రేమ, దయ, ఉపకారబుద్ధి గలిగియుండవలెనియు స్పష్టమగుచున్నది. ఈ ప్రకారములగు సుగుణములుగల్గి పరమాత్మ ధ్యానించుచో వారు తప్పక ఆ పరమాత్మను జేరగలరని 'తేప్రాప్నువన్తి' అను వాక్యముచే భగవానుడు నిశ్చయపూర్వకముగ తెలుపుచు సర్వులకును అభయమొసంగుచున్నారు. కావున భగవద్ధ్యానపరుడు పైమూడు సుగుణములను తనయందున్నవా, లేవా యని పరీక్షించుకొనవలయును.

అ॥ సగుణనిర్గుణోపాసనల రెండిటిలో, నిర్గుణోపాసన (సామాన్యులకు) కష్టతరమనియు, దేహాభావపరులవారి కయ్యది బహుప్రయాసగ నుండుననియు వచించుచున్నారు—

5. క్లేశోఽధికతరస్తేషామవ్యక్తాసక్తచేతసామ్
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే. 5

పదార్థ:- అవ్యక్తాసక్తచేతసామ్ తేషామ్ = ఇంద్రియగోచరముకాని పరమాత్మయందు (నిర్గుణబ్రహ్మమందు) అసక్తిగల మనస్సుగలవారికి, క్లేశ = కష్టము, అధికతరం = మిక్కిలి అధికమైనది, హి = నిజముగా, అవ్యక్తా = నిర్గుణవిషయమైన, గతిం = మార్గము, దేహవద్భిః = దేహాభిమానము గలవారిచేత, దుఃఖమ్ = అతికష్టముగా, అవాప్యతే = పొందబడుచున్నది.

తా:- అవ్యక్త (నిర్గుణ) పరబ్రహ్మమునం దాసక్తిగల మనస్సుగలవారికి (బ్రహ్మమందు నిష్ఠను బొందుటలో సగుణోపాసకులకంటె) ప్రయాస చాల అధికముగ నుండును. ఏలయనిన, నిర్గుణోపాసనామార్గము దేహాభిమానముగలవారిచేత అతికష్టముగా పొందబడుచున్నది.

వ్యాఖ్య:- నిర్గుణోపాసనామార్గము దేహాభిమానముగలవారికి చాల ప్రయాసగ నుండునని యిచట తెలుపబడినది. అదిలేనివారికి చాల సులభముగనుండును. అనగా దేహాహంభావములేక, ఇంద్రియనిగ్రహముగలిగి, నిష్కామకర్మానుష్ఠానముచేతను, ఈశ్వరోపాసనచేతను చిత్తశుద్ధిని బడసినవారికి నిర్గుణోపాసనయం దేమియు కష్టముండదు. ఈ శ్లోకముయొక్క మొదటిపాదమునందు నిర్గుణోపాసన అధికతరక్లేశవంతమై యుండునని చెప్పుట దేహాభిమానముగలవారికే యనియు, ఇంద్రియనిగ్రహములేనివారికే యనియు, సగుణోపాసనచే చిత్తశుద్ధిని బడయనివారికే యనియు గ్రహించవలెను. దేహాభిమానము లేనివారికి, ఇంద్రియనిగ్రహముకలవారికి నిర్గుణమార్గము అతిసులభముగనున్నదై జీవుని పరమాత్మసాన్నిధ్యమునకు తప్పక చేర్చగలదని వెనకటి శ్లోకములందు భగవానుడు చెప్పియేయుండిరను విషయమును ఈ సందర్భమున జ్ఞాపకమునకు తెచ్చుకొనవలెను.

కాబట్టి సాధకులు మొట్టమొదటనే అవ్యక్త (నిరాకార, నిర్గుణ) మార్గమువైపు వరువిడక, దేహాభిమానమను దోషమును భగవదుపాసనా, నిష్కామకర్మాద్యనుష్ఠానముల వలన తొలగించుకొని, ఇంద్రియనిగ్రహమును అభ్యసించి క్రమముగ నిర్గుణపరబ్రహ్మమందు చిత్తమును ప్రవేశింపజేసినచో అత్తఱి ఏ ప్రయాసలేకయే దైవప్రాప్తిరూపలక్ష్యము సిద్ధించగలదు. పరమార్థరంగమున ప్రవేశించి సాధకులనేకులు బ్రహ్మముగూర్చి ఉపాసనాదులు సలుపుచున్నను ఉత్తమఫలితములను బొందజాలకపోవుటకు కారణ మీశ్లోకమున చక్కగ తెలుపబడినది. క్షేత్రమును శుద్ధపఱచక విత్తము వేసినచో ఏమిలాభము? పునాది గట్టిగలేక మేడ కట్టినచో నిలుచునా? అట్లే హృదయమందలి దేహాభిమానము మున్నగునవి తొలగనిచో బ్రహ్మమందు మనస్సు నిలవదు. సాధకులీవిషయమును బాగుగ జ్ఞప్తియందుంచుకొనవలెను. వాస్తవముగ ధ్యానముగాని, ఉపాసనగాని ఎంతయో ఆనందకరమైన వరిస్థితి. అది సచ్చిదానందసాగరమును గూర్చిన విషయముకదా! అందు కష్టమెందులకుండును? అది ప్రయాసను పోగొట్టునదేకాని, కలుగజేయునదికాదు. కాని జనులు దానిని ఆచరించువద్దతిని తెలుసుకొనజాలక దేహాభిమానవశమున కష్టమనుభవించుచున్నారు. కావున సగుణోపాసనమున కొంతకాలము మెలిగి, దేహాభిమానమును పోగొట్టుకొని తదుపరి నిర్గుణోపాసన నవలంబించుట ఉత్తమోత్తమము.

అ॥ అనన్యభావముతో తన్నుగూర్చి ధ్యానించువారిని సంసారసాగరమునుండి ఉద్ధరించెదనని రెండు శ్లోకములద్వారా భగవానుడు చెప్పుచున్నారు—

6. యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః
అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే. 6

7. తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్
భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్. 7

టీక:- పార్థ = ఓ అర్జునా!, యేతు = ఎవరైతే, సర్వాణి= సమస్తములైన, కర్మాణి = కర్మములను, మయి = నాయందు, సన్న్యస్య = సమర్పించి, మత్పరాః = నన్నేపరమగతిగా దలంచినవారై (లేక నాయందే చిత్తముగలవారై), అనన్యేన యోగేన = (పరమాత్మ తప్ప) ఇతరముమదేనివి దలంపని యోగముచే (అనగా ఇతరచింతన లెవ్వియులేక), మామ్ ఏవ = నన్నే, ధ్యాయన్తః = చింతించుచున్నవారలై, ఉపాసతే = ఉపాసించుచున్నారో, మయి = నాయందు, ఆవేశితచేతసామ్ = ఉంచబడిన చిత్తముగల, తేషామ్ = అట్టివారికి (అట్టివారిని), అహమ్= నేను, మృత్యుసంసారసాగరాత్ = మృత్యురూపమగు (మరణాద్యనర్థములను గలుగజేయు) సంసారమను సముద్రముమండి, న చిరాత్ = శీఘ్రముగ, సముద్ధర్తా = బాగుగలేవనెత్తువాడను, భవామి = అగుచున్నాను.

తా:- ఓ అర్జునా! ఎవరు సమస్తకర్మములను నాయందు సమర్పించి, నన్నే పరమగతిగ దలంచినవారై, అనన్యచిత్తముతో నన్నేధ్యానించుచు ఉపాసించుచున్నారో, నాయందు చిత్తముసుదేర్చిన అట్టివారిని మృత్యురూపమగు ఈ సంసారసముద్రమునుండి నేను శీఘ్రముగ బాగుగ లేవదీయుచున్నాను.

వ్యాఖ్య:- ఇందు మొదటిశ్లోకమున సాధకుడు అనుసరించవలసిన పద్ధతియు, రెండవ శ్లోకమున దానియొక్క అఖండఫలితమును భగవానుడు తెలియజేసిరి. ఆ పద్ధతి యేదియనిన (1) సమస్తకర్మములను భగవంతునకు సమర్పించుట (2) వారినే పరమ గతిగ నెమ్మకొనుట, లేక వారియందే చిత్తమును నెలకొల్పుట (3) అన న్యభావముతో (ఏకాంతభక్తితో) అట్టి పరమాత్మను ధ్యానించుట — ఈ ప్రకారము భక్తితో తమ్మునుపాసించువారలను సర్వేశ్వరుడు జననమరణరూపమగు ఈ సంసారసాగ రముమండి లెస్సగ ఉద్ధరించెదరని వలుకుచున్నారు. ఓహో! ఎట్టి మహత్తరఫలితము భగవదుపాసకులకు లభించుచున్నది! భయంకరమై, మరణరూపమైనట్టి ఈ సంసార సముద్రమున మునిగితేలుచు, నానాయాతనలను బొందుచున్న ఈ జనానీకమున కిట్టి వాక్యము లెంతటి ఆశ్వాసనము గలుగజేయగలవు! అనాదికాలమునుండి సంసారరూప మగు ఈ ఘోరవిపత్తువందు తగుల్కొని బద్దుడై 'పునరపి జననం, పునరపి మరణం' అనునట్లు కాలచక్రమున పరిభ్రమించుచు అల్లాడిపోవుచున్న జీవునకు భగవత్ప్రోక్తము లగు ఈవాక్యములు సంజీవనంబులేయగును. మునుగుచున్నవానికి నావయెట్టిదో సంసార

దుఃఖబాధితునకు భగవంతుడట్టివారు. ఎంత గొప్పసముద్రమైనను ఒక చిన్ననావచే దాటబడునట్లు భక్తియను తెప్పచే సంసారసముద్రమును దాటవచ్చును. మిమ్ములను 'తప్పకలేవనెత్తెదను' (సముద్ధర్తా) అని భగవానుడు కరుణతో పలుకుచున్నారు. అయితే ఎవరు హస్తమును పైకి జాచి వారి అనుగ్రహమును వాంఛించుదురో అట్టివానినే లేవనెత్తుదురుగాని తక్కినవారినికాదు. ఎవరువారినిగూర్చి చింతింపరో, ధ్యానింపరో, అట్టి వారి యుద్ధరణమునుగూర్చి వారు పట్టించుకొనరు. వారీదుఃఖసాగరమున ఇంకెంతయో కాలము తిరుగాడవలసివచ్చును. జీవుడు తామ చేయవలసినవానిని చేసినచో భగవంతుడు తానుగావించవలసిన సముద్ధరణమును తానుగావించును. కాబట్టి విజ్ఞుడగువాడు తానము భవించుచున్న సంసారసాగరనిమజ్జనరూప ఘోరవిపత్తును గుర్తెఱిగి మరణాదిలాధలను సంపూర్ణముగ తొలగించుకొనుటకై భగవానుని వెంటనే భక్తిపూర్వకముగ సేవించ వలెను. భవరోగవినాశనమున కిదియే సముచిత భేషజము.

'యేతు' - అని చెప్పినందువలన ఎవరైనను సరియే (జాతి మత కుల భేదములేక) భగవంతు నాశ్రయించి తరింపవచ్చునని స్పష్టమగుచున్నది.

'సర్వాణి కర్మాణి' అనుటచే ఏవియో కొన్ని కర్మలను సమర్పించుట కాదనియు, తానుచేయు సమస్తకర్మలను ఈశ్వరార్పణము గావింపవలయుననియు భావము.

'అనన్యేనైవ యోగేన' - ఇంతవఱకు కర్మయోగము, జ్ఞానయోగము, భక్తియోగము మున్నగు అనేక యోగములు చెప్పి చెప్పి ఇపుడొక క్రొత్తయోగమును భగవానుడు లేవదీసెను. అదియే అనన్యయోగము. ఇది ప్రత్యేకమగు ఒకయోగము కాకున్నను అన్ని యోగములతో ఇది చేరినదే అని రాణించును. ఏ యోగమైనను అనన్యచిత్తముతో నాచరించినచో మాత్రమే ఫలవంతమగును. ఇతరములగు ప్రాపంచిక చింతనలు, దృశ్యసంకల్పములు మనస్సునకు రానీయక కేవలము పరమాత్మవస్తువొక్కదానినే చింతించుచుండవలెనని దాని భావము.

'మాం ధ్యాయన్త ఉపాసతే' - 'మాముపాసతే' అని చెప్పక 'ధ్యాయన్తః' అని కూడ దానికి చేర్చుటవలన సామాన్యమగు ఉపాసనకంటె అర్థభావనతో గావింపబడు ఉపాసనయే శ్రేష్ఠతమమని, అదియే అవలంబనీయమని బోధించినట్లైనది. మంత్రజపము చేయునపుడు మంత్రోచ్చారణతోబాటు మంత్రార్థమునుగూడ నెట్లుభావించవలెనో, అట్లే భగవంతుని ఉపాసించునపుడును వారి స్వరూపస్వభావాదులను బాగుగ చింతన చేయవలెను. 'తత్ర ప్రత్యయైకతానతా ధ్యానమ్' - అను పతంజలి యోగసూత్ర మీ భావమునే తెలుపుచున్నది.

'సముద్ధర్తా' - 'ఉద్ధర్తా' అని పేర్కొనక 'సముద్ధర్తా' అని పేర్కొనుటవలన అట్టి భగవదుపాసకులను తాను లెస్సగ సముద్ధరించెదనని భగవానుడు తెలిపినట్లైనది.

'మృత్యు సంసారసాగరాత్' - సంసారమును సముద్రమునకు పోల్చిచెప్పిరి. సముద్రము వలె భయంకరమై, కామాది దుష్ట జల జంతువులతోగూడి అపారమైయుండుటవలన ఆప్రకార మది సాగరమునకు పోల్చి చెప్పబడినది. అయితే అనేకులు సంసారసుఖములు మహా ఆనందకరములని, కావున సంసారస్థితి అభిలషణీయమని పలుకుచుందురు. అజ్ఞానము వలనవే వారట్లు చెప్పుచుందురు. సంసారస్థితియొక్క వాస్తవస్వరూపము వారికింకను తెలియలేదని యర్థము. దాని యథార్థరూపమును భగవానుడిచట బయటపెట్టిరి - అది 'మృత్యు' సంసారమని వారు వర్ణించిరి. అనగా మరణరూపమైనదని, పుట్టుక చావులతో గూడినది యని భావము. కాబట్టి ఈ మృత్యుసంసారమధ్యమున తగుల్కొనిన జీవుడు అమరత్వసిద్ధికై అమృతస్వరూపుడగు, భగవానుని, సచ్చిదానందప్రభువును తప్పక ఆశ్రయించవలసియున్నాడు.

'న చిరాత్' అని చెప్పుటవలన భగవదాశ్రయముచే జీవుడు శీఘ్రముగ విముక్తి పొందగలడని తెలియుచున్నది. (దృష్టాంతము - గజేంద్రుడు, ప్రహ్లాదుడు, అంబరీషుడు, ద్రౌపది).

ప్ర:- ఈ సంసారస్థితి యెట్టిది?

ఉ:- అది (1) సముద్రమువలె భయంకరమైనది, అపారమైనది. (2) మృత్యురూపమైనది (జనవమరణములతో గూడినది).

ప్ర:- దానిమండి తప్పించుకొనుట యెట్లు?

ఉ:- భగవంతుని ఆశ్రయించినచో అతడే ఆ సంసారసాగరముమండి జీవుని సముద్ధరించును.

ప్ర:- భగవానుని ఏ ప్రకార మాశ్రయించవలెను?

ఉ:- (1) సమస్తకర్మలను భగవానుకర్పించి (2) అతనినే పరమగతిగా భావించి (3) చిత్తము వానియందే నెలకొల్పి (4) అతనినే చింతింపజేయుచు (ధ్యానించుచు) ఉపాసించవలెను.

ప్ర:- అట్లు ధ్యానించువారిని ఎంతకాలమున కాతడు ఉద్ధరించును?

ఉ:- వెంటనే (నచిరాత్)

॥ భగవత్ప్రాప్తికై కొన్ని సాధనక్రమములను వాలుగు శ్లోకములద్వారా తెలియ జేయబోవుచు మొట్టమొదట మనస్సును తనయందు నిలువనలసినదిగా శ్రీకృష్ణమూర్తి బోధించుచున్నారు—

8. మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః. 8

టీక:- మయి ఏవ = నాయందే, మనః = మనస్సును, ఆధత్స్వ = స్థిరముగా నిలుపుము, మయి = నాయందు, బుద్ధిమ్ = బుద్ధిని, నివేశయ = ప్రవేశపెట్టుము, అతః ఊర్ధ్వమ్= అటు పిమ్మట, మయి ఏవ = నాయందే, నివసిష్యసి = నివసింపగలవు, సంశయః = (ఈవిషయమున) సందేహము, న = లేదు.

తా:- నాయందే మనస్సును స్థిరముగానిలుపుము. నాయందే బుద్ధిని ప్రవేశపెట్టుము పిమ్మట నాయందే నివసింతువు. సందేహములేదు.

వ్యాఖ్య:- విద్యార్థికి ఉపాధ్యాయుడు పెట్టు పాఠములను బోధించువో, ఆప్రకారముగ భగవాను డర్జునున కీవుడు ఒకటితరువాత మఱియొకటిగ పెక్కుసాధనము లెలియ జేయబోవుచున్నారు. ప్రప్రథమమున మనస్సును, బుద్ధిని పరమాత్మయందు స్థిరముగ నిలువులాగున ఆనతిచ్చిరి. ఇది మొదటి పాఠము. మనస్సునుమాత్రము విలీన చాలదా, బుద్ధినికూడ ఏలబోడించవలెను? అని ప్రశ్నించినచో, బుద్ధి నిశ్చయము చేయునది కావున, అదిలేనిచో మనస్సు సంకల్పవికల్పములతో గూడియున్నదై చంచలముగనుండును. మనస్సు సంకల్పించును, బుద్ధి నిశ్చయించును. కాబట్టి భగవద్విషయమై దృఢమగు నిశ్చయమును గలుగజేయునది బుద్ధియే కావున దానినిగూడ మనస్సుతో చేర్చిచెప్పిరి. అట్లు మనోబుద్ధుల రెండిటిని ఇతరమైన దృశ్యవస్తువుల వేటియందును ప్రవేశింపనీయక ఒక్కభగవంతునియందే సంలగ్నమైయుండులాగున ప్రయత్నించవలెను. అట్లుచేసినచో నిక మనుజుడు ధ్యేయవస్తువగు ఆ పరమాత్మయందే సదావిమగ్నుడు. ఆహా! ఎంతటి గొప్పస్థానము దతడు వివానమును బడయుము! ఉప్పుకల్లు సముద్రమునందు లయించునట్లు మనస్సు నిరంతరము దేవునిగూర్చి ధ్యానించువో, దేనియందు సంలగ్నమైయుండునో, దానియందే లయించి తదాకారాకారితమై యొప్పును. కావున అనవరతము భగవంతునియందు స్థిరముగనుండునట్టి మనస్సు క్రమముగ ఆ దైవాకారమునే పొందిపోవును. అదియే మోక్షము. దేవునియందు నివసించుట యనగా నిదియే. ఇవ్విషయమున ఏ మాత్రము సందేహములేదనియు, ఇది పరమసత్యమనియు భగవానుడు తెలియజేసిరి. కాబట్టి సాధకులు తమ మనస్సును అన్యత్రపోనీయక ధ్యానాదుల ద్వారా ప్రయత్నపూర్వకముగ భగవంతునియందు నిలిపినచో ఇక తమ మోక్షవిషయమై ఏలాటి సంశయమున్ను పెట్టుకొన నక్కరలేదని స్పష్టమగుచున్నది.

'న సంశయః' — 'ఈ విషయమున సంశయములేదు' అని పాక్షాత్ భగవానుడే చెప్పినందువలన ఇక సాధకుల కీ వాక్యములపై ఎంతటి విశ్వాసముండవలెనో ఊహించుకొనుడు.

'మయి ఏవ' — (నాయందే) అని 'ఏవ' పదప్రయోగముచేయుటవలన, దైవము పైతప్ప ఇతరమగు దేనిపైనను దృష్టిని పోనీయరాదని (మనస్సును నిలువరాదని) భావము.

ప్ర:- మనస్సును, బుద్ధిని ఎచటనుంచవలెను?

ఉ:- భగవంతునియందు.

ప్ర:- అట్లుంచుటవలన ప్రయోజనమేమి?

ఉ:- అత్తఱి భగవంతునియందే యాతడు నివసింపగలడు (ఇట ఏలాటి సంశయములేదు).

అ॥ ఒకవేళ మనస్సు దైవమందు స్థిరముగ నిలవనిచో అప్పుడేమిచేయవలెనో చెప్పుచున్నారు.

9. అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనంజయ. 9

టీక:- ధనంజయ = ఓ అర్జునా!, అథ = ఇక (ఒకవేళ), చిత్తమ్ = మనస్సును, మయి = నాయందు, స్థిరమ్ = స్థిరముగ, సమాధాతుమ్ = నిలుపుటకు, న శక్నోషి (యది)= శక్తుడవు కావిచో, తతః = అటుపిమ్మట, అభ్యాసయోగేన = అభ్యాసమను యోగముచేత, మామ్ = నన్ను, ఆప్తుమ్ = పొందుటకు, ఇచ్ఛ = కోరుము.

తా:- ఓ అర్జునా! ఒకవేళ ఆ ప్రకారము మనస్సును నాయందు స్థిరముగ నిలుపుటకు నీకు శక్తిలేనిచో అత్తఱి అభ్యాసయోగముచే నన్ను పొందుటకు ప్రయత్నింపుము. (అభ్యాసముచే ఆ స్థితిని ఎట్లైనను సాధింపుమని భావము).

వ్యాఖ్య:- మొదట తెల్పిన సాధన చేయలేనివారికి భగవానుడు మఱికొన్ని ప్రత్యామ్నాయవర్ధతులను మాచించుచున్నారు. అహో! భక్తులపై, సాధకులపై సర్వేశ్వరునకు ఎంతటి కరుణ! మనస్సుచేతనే బంధము, మనస్సుచేతనే మోక్షము జీవునకు కలుగు చున్నది. కాబట్టి మోక్షము పొందుటకు ఆ మనస్సు ఏదోవిధముగ అధిష్ఠానమగు పరమాత్మయందు (దైవమందు) లయించియే తీరవలెను. ఇక్కారణముననే గీతాచార్యులు మనస్సు దైవమందు నిలుకడను పొందనిచో అభ్యాసముచే నెట్లైనను దానిని నిలుకడపొందులాగున చేయవలయునని, (అది తప్ప మోక్షమునకు వేఱుదారిలేదని) తెలియజేయుచున్నారు. ప్రతివారును ఏదియోవిధముగ తమ మనస్సును బహిర్ముఖముగ పోనీయక, దృశ్యవిషయములపై ప్రాలనీయక, ఆత్మయందు (దైవమందు) స్థాపనచేయవలెను. ఒకవేళ ప్రారంభస్థితిలో అట్లు మనస్సు ధ్యేయమందు నిలుకడను పొందనిచో అభ్యాసముచే మెల్లమెల్లగా ఆ స్థితిని ఎట్లైనను సాధించియే తీరవలెను. మనస్సు ఆత్మయందు లయించి, ఆత్మరూపమున శేషించుటయే మోక్షము కావున, ఆ స్థితిని

* మన నీవి మనుష్యాణాం కారణం బన్ధమోక్షయోః (అమృతబిందూపనిషత్తు - 10)

ప్రయత్నపూర్వకముగ అభ్యాసము ద్వారా ప్రతివారును పొందించవలెను. "[illegible]గుతో నిశ్చరతి . . . . (6-26)' అని 6వ అధ్యాయమున భగవానుడు తెలియజేసినరీతి చపలమనస్సును నెమ్మదిగా వశమొనర్చుకొని ఆత్మయందు (దైవమందు) స్థాపించవలెను. ఇట్టి అభ్యాసముమగూర్చియే ఈ శ్లోకమందు తెలియజేయబడినది.

'అభ్యాసయోగేన' — ఈ అభ్యాసమనుయోగము కర్మయోగ, భక్తియోగ, ధ్యానయోగ, జ్ఞానయోగాదులన్నిటితోను కూడియుండవలెను. అన్ని యోగములకును 6వ శ్లోకమున తెలుపబడిన అనన్యయోగము, ఈ శ్లోకమందు తెలుపబడిన ఈ అభ్యాసయోగము అవశ్యకమైయున్నది. దీనితో చేరినపుడే తక్కిన యోగములన్నియు అభివృద్ధిని, వికాసమును పొందగలవు.

కొందఱు సాధకులు గురువులయొద్దకు వెళ్ళి 'అయ్యా! ధ్యానకాలమున వా మనస్సు దైవమందు స్థిరముగ నిలుచుటలేదే? ఏమి చేయవలెను?' అని యడుగుచుందురు. అందులకు ప్రత్యుత్తరముగ వారు భగవానుడీశ్లోకమున తెలిపినదానినే చెప్పుదురు. 'వాయునలారా! మనస్సు నిలువనిచో, అభ్యాసముచేసి ఎట్లైనను నిలుచులాగున చేసికొనుడు. వేఱుదారిలేదు' అని వారు బోధించుదురు. మనోనిగ్రహమును గూర్చి 6వ అధ్యాయమున 'అభ్యాసేనతు కౌన్తేయ వైరాగ్యేణ చ గృహ్యతే' అను వాక్యము ద్వారా భగవానుడీ అభ్యాసమునే నొక్కిచెప్పిరి. కాబట్టి ప్రతివారును తమ మనస్సు ధ్యానకాలమున నిలుకడను పొందనిచో నిరుత్సాహపడక భగవాను డిచట బోధించినరీతిగ అభ్యాసముచే దానినెట్లైనను నిలుకడపొందునట్లు చేయవలెను. మోక్షమునకు వేఱుమార్గములేదు.

ప్ర:- మనస్సును దైవమందు స్థిరముగ నిలుపుడని చెప్పిరి, అట్లు మనస్సు నిలువనిచో ఏమి చేయవలెను?

ఉ:- అభ్యాసముచే ఆ స్థితిని ఎట్లైనను సాధించవలెను?

అ॥ ఒకవేళ అట్టి అభ్యాసము కూడ చేతకానిచో అపుడేమి చేయవలెనో చెప్పుచున్నారు —

10. అభ్యాసేఽప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి. 10

టీక:- అభ్యాసే అపి = అభ్యాసముచేయుటయందును, అసమర్థః అపి = సమర్థతలేనివాడవైనచో, మత్కర్మపరమః = నాసంబంధమగు కర్మలనొనర్చుటయం దాసక్తిగలవాడవు, భవ = అగుము, మదర్థమ్ = నాకొఱకు, కర్మాణి = కర్మములను, కుర్వన్ అపి = చేయుచున్నచోడ, సిద్ధిమ్ = (మోక్షసిద్ధిని), అవాప్స్యసి = పొందగలవు.

తా:- ఒకవేళ అభ్యాసముచేయుటయందును నీవసమర్థుడవైతివేని నా సంబంధమైన కర్మలఁజేయుటయం దానక్తిగలవాడవు కమ్ము. అట్లు నాకొఱకు కర్మలను జేయుచున్ననుగూడ నీవు మోక్షసిద్ధిని బడయగలవు.

వ్యాఖ్య:- ఒకవేళ పైన దెల్పిన చిత్తైకాగ్రతాభ్యాసమునుగూడ యెవరైన చేయ లేనిచో అట్టివారు తరించుటకై మఱియొక ప్రత్యామ్నాయ వర్తనిని భగవానుడు కరుణతో సూచించుచున్నారు. మనోనిశ్చలత్వమును పొందివలేనివాడు క్రమముగ దైవ కార్యములందు, ధర్మకార్యములందు, పరోపకారక్రియలందు, పరప్రాణులకు హితమొనర్చు కార్యములందు ఆసక్తి గలిగి వానిని నిష్కామముగ నాచరించుచురావలయుము. జపము, ప్రార్థన, కీర్తన, భజన, పూజ, వ్రతములు మున్నగువానిని భగవత్ప్రీత్యర్థము గావించుచుండవలెను. 'మత్కర్మపరమోభవ' అనుదాని యర్థమిదియే. దానిచే చిత్తము శుద్ధముకాగా, క్రమముగ జ్ఞానమంకురింప, దానిచే మనుజుడు మోక్షసిద్ధిని బడయగలడు. ఈ ప్రకారముగ కర్మాచరణయు ఎట్టకేలకు ముక్తిని ప్రసాదించును. అతిసూక్ష్మమైన మనస్సును, సంకల్పములను అరికట్టలేనివారికి - ఈ కర్మమార్గము ఎంతయో సులభతరమైయుండగలదు. అయితే 'మదర్థం' అని భగవానుడు చెప్పెనే కాని 'త్వదర్థం' అని చెప్పలేదు. కావున ఆ యా క్రియలను దైవప్రీత్యర్థముగనే ఒనర్చవలెనుగాని, స్వార్థముకొఱకుగాదు. నిష్కామముగనే ఆచరించవలెనుగాని, సకామముగగాదు.

'కుర్వన్ సిద్ధి మవాప్స్యసి' — అను వాక్యము ద్వారా కర్మయోగమున్ను మోక్ష సిద్ధికి హేతువుకాగలదని స్పష్టమగుచున్నది. ఎట్లనిన, ఆ కర్మలు, నిష్కామముగ, (దైవప్రీత్యర్థముగ) నాచరింపబడినచో చిత్తశుద్ధిని, తద్ద్వారా జ్ఞానమును, తద్ద్వారా మోక్షసిద్ధిని అవి కలుగజేయగలవు. అయితే నిష్కామాచరణకు మాత్రమే యిట్టి శక్తి కలదనియు, సకామాచరణకుగాదనియు నెఱుఁగవలెను.

ప్ర:- మనస్సును పరమాత్మయందు నిలుపుటకై పలసిన అభ్యాసమునుగూడ ఎవరైన చేయ లేనిచో అట్టివారు తరించుటకు మార్గమేమి?

ఉ:- వారు దైవకార్యములను, ధర్మకార్యములను, పరహితకార్యములను, నిష్కామబుద్ధితో నాచరించుచువచ్చిన క్రమముగ మోక్షసిద్ధిని బడయగలరు.

॥ అట్లు దైవసంబంధమైన కర్మాచరణము చేయజాలనిచో అత్యుత్తమ తరించుటకేమి యుపాయమో తెలియజేయుచున్నారు —

11. అథైతదప్యశక్తోఽసి కర్తుం మద్యోగమాశ్రితః
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్. **11**

టీక:- అథ = ఇకను, మద్యోగమ్ = నన్నుగూర్చినయోగమును, ఆశ్రితః = ఆశ్రయించినవాడనై, ఏతత్ అపి = దీనినిగూడ, కర్తుమ్ = ఆచరించుటకు, అశక్తః అపి (చేత్)= సమర్థుడవుకానిచో, తతః = ఆ పిమ్మట, యతాత్మవాన్ = విజృంభించబడిన మనస్సుగలవాడనై (మనస్సును స్వాధీనపఱచుకొనినవాడనై), సర్వకర్మఫలత్యాగమ్ = సమస్తకర్మములయొక్క ఫలములను విడిచిపెట్టుటను, కురు = చేయుము.

తా:- ఇక నన్ను గూర్చిన యోగము నవలంబించినవాడనై దీనినిగూడ నాచరించుటకు శక్తుడవుకానిచో అటుపిమ్మట నియమింపబడిన మనస్సుగలవాడనై సమస్తకర్మములయొక్క ఫలములను త్యజించివేయుము.

వ్యాఖ్య:- పైన తెలిపిన మూడుసాధనలున్ను చేయజాలనివారికి సులభమైన మఱియొక వర్తనిని భగవాను డిచట సూచించిరి. ఉదయము నిద్రలేచినది మొదలు రాత్రి పరుండువఱకును మనుజుడు అనేక కార్యములు చేయుచుండుగదా! ఆ యా కార్యములు చేయునపుడు దైవభావముగలిగి, తాము నిమిత్తమాత్రుడేయని భావించుకొని, సమస్తజగత్క్రియలు ఆ సర్వేశ్వరుడే జరుపుచున్నారని నిశ్చయించుకొని, తాను చేయు ఆ సమస్తకార్యములయొక్క ఫలములను ఆ సర్వేశ్వరునకే అర్పించవలెను. అనగా ఫలాపేక్షను వదలి ఈశ్వరార్పణబుద్ధితో ఆ యా కర్మలను చేయవలెను. సమస్తకర్మలని చెప్పుటచే అసత్కార్యములు, పాపకార్యములుకూడ అని యెవరును భావించరాదు. ఏలయనిన అవి మొదటనే శాస్త్రములచే నిషిద్ధములై యున్నవి. కావున వాని నెవరును ఆచరించగూడదు. దానధర్మములు, వ్రతపూజాదులు, నిత్యనైమిత్తికకర్మలు ఇంకను తనదినచర్యయందలి వివిధక్రియలు ఆచరించునపుడు దైవభావముగలిగి, ఆయా కర్మలయొక్క ఫలమును, ఈశ్వరార్పణము, (లేక కృష్ణార్పణము, రామార్పణము) గావించవలెను. పైన తెలుపుచు వచ్చిన వర్తనులలో ఒక్కొక్కదానికంటె మఱియొకటి ఉత్తరోత్తర సులభతరమై యుండుటచే సాధకులలో ఎవరెవరికి ఏమే సాధన అనుకూలముగనుండునో, వారివారి మనస్తత్వములనుబట్టి దానిదానిని యేరుకొని, చక్కగ సాధించవచ్చును. చివరికి చెప్పబడిన ఈ సాధన అనగా తాను చేయు సమస్తకార్యముల యొక్క ఫలములను భగవదర్పణము గావించుట యనుదానిని సామాన్యులుకూడ ఆచరించి తరించవచ్చును. తాను వడచుచున్నచో అది భగవంతునకు ప్రదక్షిణమని భావించవలెను. మాట్లాడుచున్నచో అది దైవనంకీర్తనమని యెంచవలెను. ఈప్రకారముగ ఏవని చేయుచున్నను భగవత్స్మృతి గలిగి 'మామనుస్మర యుధ్యచ' అని గీతాచార్యులు తెలిపినవిధమున అట్టి దైవసంస్కారముతో తానాచరించు ఆయా కార్యములన్నిటియొక్క ఫలమును ఈశ్వరార్పణము గావించినచో, క్రమముగ పాపము నశించి, చిత్తశుద్ధిగల్గి జ్ఞానోదయమయి క్రమముగ మోక్షము లభించగలదు.

అయితే ఇట్టిస్థితి కలుగుటకు అనగా సర్వకర్మ ఫలత్యాగము చేయుటకు కొంత మనోనిబ్బరము, మనోనియమనశక్తి, ప్రయత్నము అవశ్యకమైయున్నది. కనుకనే 'యతాత్మవాన్' అని చెప్పబడినది. పట్టుదలతో ప్రయత్నపూర్వకముగ మనస్సును నియమించుకొనుము (స్వాధీనమందుంచుకొనుము) సర్వకర్మఫలత్యాగమను ఆ సులభతరమైన చక్కటి వరమార్గసాధనము జీవులు అమలునందుంచవలెను.

ప్ర:- క్రిందటి శ్లోకమందు తెలుపబడిన విధముగ దైవకార్యములను ఆచరించుటకు శక్తిలేని వాడికి తరించుట కేదైన యుపాయము గలదా! ఉన్నచో అదియేమి?

ఉ:- కలదు, నియమితచిత్తుడై, తాను చేయు సమస్తకార్యములయొక్క ఫలమును ఈశ్వరార్పణము గావించుచుండవలెను. అదియే ఉపాయము.

అ॥ కర్మఫలత్యాగము యొక్క విశిష్టతను విరూపించుచున్నారు —

12. శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే
ధ్యానాత్కర్మఫలత్యాగస్త్యాగాచ్ఛాన్తిరనన్తరమ్. 12

పదా:- అభ్యాసాత్ = (వివేకముతో గూడిన) అభ్యాసముకంటె, జ్ఞానమ్ = (శాస్త్రజన్య) జ్ఞానము, శ్రేయః హి = శ్రేష్ఠమైనది గదా!, జ్ఞానాత్ = (శాస్త్రజన్య) జ్ఞానముకంటె, ధ్యానమ్ = ధ్యానము, విశిష్యతే = శ్రేష్ఠమగుచున్నది, ధ్యానాత్ = ధ్యానము (ధ్యానకాలమందు మాత్రము విషయముగమందు మనస్థితి) కంటె, కర్మఫలత్యాగః = కర్మఫలమును విడుచుట (ప్రవృత్తియందును మనస్సు విషయదోషములేకుండుట), (విశిష్యతే = శ్రేష్ఠమగుచున్నది), త్యాగాత్ అనన్తరమ్ = (అట్టి కర్మఫల) త్యాగము చేసినవెనుక, శాన్తిః = శాంతి, భవతి = కలుగుచున్నది.

తా:- (వివేకముతోగూడిన) అభ్యాసముకంటె (శాస్త్రజన్య) జ్ఞానము శ్రేష్ఠమైనదిగదా! (శాస్త్రజన్య) జ్ఞానముకంటె ధ్యానము శ్రేష్ఠమగుచున్నది. ధ్యానము (ధ్యానకాలమందు మాత్రము విషయముగమందు మనస్థితి) కంటె కర్మఫలమును విడుచుట (ప్రవృత్తియందును విషయదోషములేకుండుట) శ్రేష్ఠమైయున్నది. అట్టి కర్మఫలత్యాగమునే శీఘ్రముగ (చిత్త) శాంతి లభించుచున్నది.

వ్యాఖ్య:- ఇచట అభ్యాసమని చెప్పినచోట వివేకముతోగూడిన అభ్యాసమనియు, జ్ఞానమని చెప్పినచోట శాస్త్రజన్యజ్ఞానమని, ధ్యానమని చెప్పినచోట అసంపూర్ణమగు ధ్యానమని, ధ్యానకాలమందు మాత్రము విషయదోషములేని స్థితియని అనగా ధ్యానావస్థయొక్క స్థితియని గ్రహించుకొనవలెను.

'జ్ఞానాద్ధ్యానం విశిష్యతే' – 'వాచా' జ్ఞానముకంటె అనుభవపూర్వకమైన జ్ఞానము శ్రేష్ఠమైనది. (శ్రవణవిషయములను తదేకచిత్తతో చింతనచేయులయే, అనుభూతమొనర్చు

కొనుటయే ధ్యానము. కాబట్టి 'వాచా' జ్ఞానముకంటె, శాస్త్రజన్యజ్ఞానముకంటె ధ్యానమే గొప్పదని వచింపబడినది.

'ధ్యానాత్కర్మఫలత్యాగః' — కర్మఫలములను త్యజించువాని మనస్సు అనంగమై, విషయదోషము లేనిదైయుండును. ధ్యానాభ్యాసికి ధ్యానకాలమందుమాత్రము చిత్తము నిర్విషయమైయుండును. త్యాగికి ఎల్లప్పుడును అట్లేయుండును. కనుకనే ధ్యానముకంటె కర్మఫలత్యాగము శ్రేష్ఠమని చెప్పినారు. దీనిని బట్టి నిష్కామకర్మయోగమెంత మహిమ గలిగియున్నదో స్పష్టమగుచున్నది. జనులలో అధికులకు నివృత్తి కంటె ప్రవృత్తినంస్కారమే ఎక్కువగ యుండియుండును. కాబట్టి అట్టివారు కర్మలనాచరించుచు కర్మఫలత్యాగమును చక్కగ అలవాటు చేసికొనినచో వారు ధ్యానాభ్యాసికంటె, జ్ఞానాభ్యాసికంటె గొప్పస్థానమును బొందినవారగుదురు. మఱియు భక్తికొంతకైనను, ధ్యానముకొంతకైనను, జ్ఞానము కొంతకైనను చిత్తశుద్ధి చాల అవసరము. అదియో, నిష్కామకర్మయోగముచే, కర్మఫలత్యాగముచే లభించుచున్నది. కాబట్టి అద్దానిని చక్కగ అనుష్ఠించినచో మాత్రమే — పునాది గట్టిగనున్నచో పైనగల మేడయు మిద్దెరముగ నుండునట్లు — ధ్యాన, జ్ఞానాదులన్నియుకూడ చక్కగ అభివృద్ధి నొందగలవు. కనుకనే భగవాను డీశ్లోకమున నిష్కామకర్మయోగము (కర్మఫలత్యాగము) యొక్క ప్రాశస్త్యమును వెల్లడించిరి.

'త్యాగాచ్ఛాన్తిరనన్తరమ్' — కర్మఫలత్యాగముచే, ఈశ్వరార్పణ బుద్ధిచే చిత్తము శుద్ధమగుటవలన వెంటనే శాంతి ఉదయించుచున్నది. కర్తృత్వత్యాగమువలనే, అహంభావత్యాగమువలననే, దోషత్యాగమువలననే, ప్రాపంచికవిషయసుఖత్యాగమువలనే శాంతి లభింపగలదు. చిత్తమందలి దోషములు తొలగుటయే శాంతికి మార్గము. (నేషాం శాన్తిశ్శాశ్వతీ నేతరేషామ్); ఏలయనగా నిర్మలచిత్తమున ఆత్మ ప్రత్యక్షముకాగలదు. దుఃఖభూయిష్ఠమగు ఈ సంసారమున ప్రతివాడును శాంతినే అభిలషించుచున్నాడు. కాని ఆ శాంతి యెట్లు లభింపగలదో తెలియజాలకున్నాడు. 'త్యాగాత్ శాంతిః' — త్యాగము వలననే శాంతిచేకూరునని భగవాను డిచట స్పష్టముగ తెలియజేసెను. కాబట్టి విషయసుఖములను, కర్మఫలములను, మమత్వమును, అహంభావమును, కర్తృత్వమును, త్యాగముచేసి వరమశాంతిని జీవుడనుభవించవలెను.

ప్ర:- కర్మఫలత్యాగముయొక్క మహిమయెట్టిదో వింటిమి?

ఉ:- అది (వివేకముతోగూడిన) అభ్యాసముకంటెను, (శాస్త్రజన్య) జ్ఞానముకంటెను, (ధ్యానకాలమాత్రము నిర్విషయస్థితిగలిగియుండి) ధ్యానముకంటెను శ్రేష్ఠమైనది.

ప్ర:- శాంతి యిట్లు లభించును?

ఉ:- (కర్మఫల) త్యాగముచే.

॥ ఇంతవరకు భక్తియొక్క అంగములైన వివిధసాధనలను చెప్పి, ఇక ఏడు శ్లోకములద్వారా ఉత్తమభక్తుని లక్షణములను వేర్కొనుచున్నారు—

13. అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ. 13

14. సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః
మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తస్స మే ప్రియః. 14

పదచ్ఛేదము:- సర్వభూతానామ్ = సమస్తప్రాణులకును, అద్వేష్టా = ద్వేషి కానివాడును, మైత్రః = మిత్రభావముగలవాడును, కరుణః ఏవచ = దయగలవాడును, నిర్మమః = మమకారము లేనివాడును, నిరహంకారః = అహంకారములేనివాడును, సమదుఃఖసుఖః = సుఖదుఃఖములందు సమభావముగలవాడును, క్షమీ = ఓర్పు గలవాడును, సతతమ్ = ఎల్లప్పుడు, సంతుష్టః = సంతృప్తితో గూడియుండువాడును, యోగీ = యోగయుక్తుడై యుండువాడును (దైవమువందు చిత్తమును వియోగించువాడును), యతాత్మా = నియమింపబడిన మనస్సుగలవాడును (మనస్సును స్వాధీనములోనుకొనినవాడును), దృఢనిశ్చయః = దృఢనిశ్చయముగలవాడును, మయి = నాయందు, అర్పిత = సమర్పింపబడిన, మనః బుద్ధిః = మనస్సు, బుద్ధి గలవాడును, మద్భక్తః = నాయందు భక్తిగలవాడును, యః = ఎవడు (కలడో), సః = అతడు, మే = నాకు, ప్రియః = ఇష్టుడు.

తాత్పర్యము:- సమస్తప్రాణులయెడల ద్వేషములేనివాడును, మైత్రి, కరుణగలవాడును, అహంకారమమకారములు లేనివాడును, సుఖదుఃఖములందు సమభావముగలవాడును, ఓర్పుగలవాడును, ఎల్లప్పుడు సంతృప్తితో గూడియుండువాడును, యోగయుక్తుడును, మనస్సును స్వాధీనములోనుకొనినవాడును, దృఢమైననిశ్చయముగలవాడును, నాయందు సమర్పింపబడిన మనోబుద్ధులుగలవాడును, నాయందు భక్తిగలవాడును ఎవడుకలడో, అతడు నాకు ఇష్టుడు.

వ్యాఖ్య:- ఎట్టివాడు తనకు ప్రియుడో భగవానుడు ఏడు శ్లోకములద్వారా చెప్పుచున్నారు. మువ్వదియైదు సుగుణములను వేర్కొని 'ఇవి కలవాడే నాకుప్రియుడు' అని శ్రీకృష్ణపరమాత్మ తెలియజేయుచున్నారు. ఈగుణములన్నియు 'అద్వేష్టా' అను పదముతో ప్రారంభమగుటచే 'అద్వేష్ట్రాది' గుణములని ప్రసిద్ధికెక్కినవి. ఈమువ్వదియైదుమ్ము మువ్వదియైదు పాఠములు, లేక పాఠ్యవిషయములు (Subjects) అయి వున్నవి. విద్యార్థి పరీక్షలో అన్నిపాఠ్యవిషయములందును ఉత్తీర్ణుడైనచో మాత్రమే వాడు తరగతికి పోవుటకు అర్హత గలిగియుండు విధమున ఈ 36 సుగుణములను చక్కగ గలిగియుండువాడు మాత్రమే భగవంతునకు ప్రీతిపాత్రుడు కాగల్గును. ఇవి లేనివాడు భగవత్కృపకు పాత్రుడుకానందుచే అత డీ జనన మరణసంసారప్రవాహమునుండి తొలుగకొనుమార్గమే యుండదు. దుఃఖమునుండి విడువబడలేనివాడు, భగవదనుగ్రహమును

సంపాదించలేను. వారి యనుగ్రహమో ఈ పల్లక్షణములు, ఈ పద్గుణములు గలవానివైననే ప్రసరించును.

సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః
యే భజన్తి తు మాం భక్త్యా మయి తే తేషు చాప్యహమ్. (9-29)

అని భగవానుడు చెప్పినరీతిగా, వాస్తవముగ వారికి ఎవనిపైనను ప్రీతిగాని, ద్వేషము గాని లేకున్నను ఎవరు వారిని భక్తితో సేవించుదురో వారిపై వారనుగ్రహమును వర్షించుదురు. అట్టి భగవదనుగ్రహమహిమచే ఆత్మజ్ఞానమును, తద్ద్వారా ముక్తిని అతడు పొందియేతీరును. కాబట్టి మోక్షము నభిలషించువాడు, సంసారదుఃఖమును అంతరింప జేసికొనదలంచువాడు, భగవదనుగ్రహమును పొందుగోరువాడు ఈ అధ్యాయమందు తెలుపబడిన ఈ భక్తుని లక్షణములన్నిటిని చక్కగ శీలించవలెను.

అనేకులకు భగవంతునిపై ప్రీతి యుండును. కాని అది చాలదు. భగవంతునకు తనపై ప్రీతి జనించినదాయని పరీక్షించుకొనుచుండవలెను. దేవుడు జీవునకు ప్రియుడైనను, దేవునకు జీవుడు ప్రియుడుగానున్నాడాయని చూచుకొనవలెను. అట్టిస్థితి చేకూరెనా ఇక జీవుడు తరించినట్లే. అయితే భగవంతుడు తాను చెప్పిన ఈ సుగుణములు కలవానినే ప్రియుడుగ నెంచునని 'యోమద్భక్తః సమేప్రియః' మున్నగు వాక్యములద్వారా ఇట తెలియజేసెను గావున వానిని జీవుడు తప్పక సంపాదించవలసి యుండును.

సాధ్యవస్తువగు పరమాత్మను జేరవలెనన, సాధనయందు చక్కగ ఆరితేరవలెను. గీతాగ్రంథము సాధ్యవస్తువును గుఱించి ఒకింతయు, సాధనమగూర్చియే విశేషముగ తెలుపుచుపోవును. కనుకనే దీనిని అనుష్ఠాన వేదాంతగ్రంథమని చెప్పుదురు. మొట్ట మొదట స్థితప్రజ్ఞలక్షణములు, తదుపరి అద్వేష్ట్రాది భక్తలక్షణములు, ఆ పిమ్మట అమానిత్వాది జ్ఞానగుణములు, ఆ పైనుక 'అభయం' ఇత్యాది దైవీసంపత్తి లక్షణములు— ఈ ప్రకారముగ అనుష్ఠానమును గీతాచార్యులు జనులకు మారిపోసిరి.

కాబట్టి ముముక్షువులు వానినన్నింటిని చక్కగ శీలించి భగవంతునకు ప్రీతిపాత్రులై జన్మసార్థకత నొందవలయును. 'సర్వభూతానామ్' — అని చెప్పుటవలన ఏ ఒక రిద్దరిపై ద్వేషములేకుండుట కాదనియు, సమస్తప్రాణికోట్ల యెడల ద్వేషరాహిత్యము కలిగియుండవలెననియు బోధింపబడినది.

'సంతుష్టః సతతమ్' — ఏ కొద్దినేపో తృప్తిగలిగి మఱల విషయవాంఛలతో గూడియుండుట సరికాదు. ఎల్లప్పుడు సంతృప్తుడై యుండవలయును.

'దృఢనిశ్చయుఁ' — దైవవిషయమునగాని, ప్రపంచవిషయమువగాని స్థిరమైన నిర్ణయములు కలిగి సాధనయందు గట్టి నిశ్చయములతో దృఢవ్రతములతో గూడియుండవలెను. శాస్త్ర, గురువాక్యములందు దృఢవిశ్వాసముండవలెను. ఇది 'ఔనో, కాదో' అను ఊగులాట పనికిరాదు. 'దేవుడున్నాడు, వారిని నేను పొందితిరెదను' అనునిట్టి దృఢనిశ్చయములు గర్భియుండవలెను. లేనిచో 'మాయ' చపలమనస్కుని ఊపివేయును.

'మయ్యర్పిత మనోబుద్ధిఁ' — మనస్సుతోబాటు బుద్ధినిగూడ తనయందు నిలువ వలెనని గీతయం ధచటచట భగవానుడు పెచ్చరికలు చేయుచున్నారు. ఏలయనిన మనస్సు వికలాత్మకమైనది గనుక, నిశ్చయాత్మకమగు బుద్ధి దానితో చేరనిచో ఆ మనస్సు చంచలముగనేయుండి లక్ష్యమును సరిగా పొందజాలకుండును.

15. యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యఃహర్షామర్షభయోద్వేగైర్ముక్తో యస్స చ మే ప్రియఃఁ. 15

టీక:- యస్మాత్ = ఎవనివలన, లోకఃఁ = ప్రపంచము (జనులు), న ఉద్విజతే = భయమును పొందరో, లోకాత్ చ = లోకమువలననూడ, యఃఁ = ఎవడు, న ఉద్విజతే = భయమును పొందడో, యఃఁ = ఎవడు, హర్ష, అమర్ష, భయ, ఉద్వేగైఃఁ = సంతోషము, క్రోధము, భయము, మనోవ్యాకులత — అను వానిచే, ముక్తఃఁ = విడువబడినవాడో, సఃఁ చ = అతడును, మే = నాకు, ప్రియఃఁ = ఇష్టుడు.

తా:- ఎవనివలన ప్రపంచము (జనులు) భయమునుబొందరో, లోకమువలన ఎవడు భయమును బొందడో, ఎవడు సంతోషము, క్రోధము, భయము, మనోవ్యాకులత — మున్నగువి లేకుండునో అట్టివాడు నాకు ఇష్టుడు.

వ్యాఖ్య:- 'లోకాన్నోద్విజతే' — సత్యమార్గమున జనువాడు ప్రపంచము యొక్క నిందాస్తుతులకు ఏ మాత్రము జంకగూడదు. నిర్భయుడై ముందుకు సాగి పోవలయును. (Be fearless) —'విగతభీఃఁ' అని యొకతూరి భగవానుడు సెలవిచ్చిన విషయమును శ్వాసకోశమునం దుంచుకొనవలెను.

'హర్షామర్షభయోద్వేగైఃఁ' హర్షము (సంతోషము) మంచిదే అయినను ఆవేశములకు లొంగి, స్తోత్రములకు ఉప్పొంగిపోవుటయు, నిందలకు క్రుంగిపోవుటయు కూడదనియు, ఆ ప్రకారము ద్వంద్వములకు లోబడక, నిర్వికారుడై సమభావముగలిగి యుండవలెననియు తెలుపుటయే యగును.

16. అనపేక్ష శుచిర్దక్ష ఉదాసీనో గతవ్యథఃసర్వారమ్భపరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియఃఁ. 16

టీక:- అనపేక్షఃఁ = కోరికలులేనివాడును, శుచిఃఁ = బాహ్యాభ్యంతరశుద్ధిగలవాడును, దక్షఃఁ = కార్యసమర్థుడును (సమయస్ఫూర్తిగలవాడును), ఉదాసీనఃఁ = తటస్థుడును (దేనియందును తగులని మనస్కుగలవాడును), గతవ్యథఃఁ = దిగులు (దుఃఖము) లేనివాడును, సర్వారమ్భపరిత్యాగీ = సమస్త కార్యములందును కర్తృత్వమును వదలినవాడును (లేక సమస్తకామ్యకర్మలను, శాస్త్రనిషిద్ధకర్మలను త్యజించినవాడును), మద్భక్తఃఁ = నాయందు భక్తి గలవాడును, యఃఁ = ఎవడు (కలడో), సఃఁ = అతడు, మే = నాకు, ప్రియఃఁ = ఇష్టుడు.

తా:- కోరికలు లేనివాడును, బాహ్యాభ్యంతర శుద్ధిగలవాడును, కార్యసమర్థుడును, (సమయస్ఫూర్తిగలవాడును), తటస్థుడును, దిగులు (దుఃఖము) లేనివాడును, సమస్త కార్యములందు కర్తృత్వమును వదలినవాడును (లేక సమస్తకామ్యకర్మలను, శాస్త్రనిషిద్ధ కర్మలను త్యజించినవాడును), నాయందు భక్తి గలవాడును, ఎవడు కలడో, అతడు నాకు ఇష్టుడు.

వ్యాఖ్య:- 'శుచిర్దక్షఃఁ' — గీతాచార్యులు శుచిత్వమును అచటచట వాక్కి చెప్పుచున్నారు. బాహ్యాభ్యంతరముల రెండిటియందును శుద్ధత్వమును కాపాడుకొనవలెను. తన శరీరము, తన వస్త్రములు, తన పరిసరము, తన మనస్సు — అన్నియు నిర్మలముగా మండవలెను. మురికియందున్నవారికి మురికిభావవలే గలుగుచుండును. కావున దేహమనోనిర్మలత్వముల రెండిటిని కాపాడుకొనవలెను.

'దక్షఃఁ' — బహానసమర్థతతో, సమయస్ఫూర్తితో కార్యములను, ఆధ్యాత్మిక సాధనలను నిర్వహించుకొనుచు పోవలెను — అజాగ్రత్తగనున్నచో మాయ పడగొట్టి వేయగలదు.

'గతవ్యథఃఁ' — భక్తుడగువాడు అన్నిటికిని మూలాధారమైన భగవానుని ఆశ్రయించెను గనుక ఇక నాతనికి దిగులునొందవలసిన విషయ మీప్రపంచమున ఏదియుములేదు. కావున దిగులును, దుఃఖమును దరికి జేర్చరాదు.

'సర్వారమ్భపరిత్యాగీ' — కార్యములన్నిటిని సంపూర్ణముగ పరిత్యజించువాడనగా అకర్మణ్యుడనికాదు. దైవేతరములగు సమస్తకార్యములను త్యజించువాడని, లేక సమస్త కార్యములందును కర్తృత్వబుద్ధిని (doership) విడనాడువాడనియే అర్థము. లేక కామ్యకర్మలన్నిటిని త్యజించినవాడనియు, లేక శాస్త్రనిషిద్ధములగు సమస్త కర్మములను వదలువాడనియును చెప్పుకొనవచ్చును. కార్యమునందు కర్తృత్వమును, సంగమును వదలిన వాడు కార్యముచేసినను చేయనట్లేయగును. కావున అట్టివాడు సర్వకార్యపరిత్యాగియే యగును.

17. యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాఙ్క్షతిశుభాశుభ పరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియఃఁ. 17

టీక:- యః = ఎవడు, న ప్రహ్యతి = సంతోషించడో (ఉప్పొంగడో), న ద్వేష్టి = ద్వేషించడో, న శోచతి = శోకమును బొందడో, న కాంక్షతి = కోరడో, యః = ఎవడు, శుభాశుభపరిత్యాగీ = శుభాశుభములను వదలినవాడో, సః భక్తిమాన్ = అట్టి భక్తుడు, మే = నాకు, ప్రియః = ఇష్టుడు.

తా:- ఎవడు సంతోషించడో, ద్వేషించడో, శోకమునుబొందడో, ఎవడు శుభాశుభములను వదలినవాడో అట్టిభక్తుడు నాకు ఇష్టుడు.

వ్యాఖ్య:- 'నప్రహ్యతి' — ఇచట సంతోషించడనగా ఉప్పొంగిపోడని భావము. హర్షము (సంతోషము) మంచిదే అయినను అది హర్షశోకములను ద్వంద్వములలో చేరినదిగనుక, మనోధర్మము గనుకను, పూర్ణమనోలయమునకు, నిరంతరాత్మస్థితికి అదియు ఒకావొక అడ్డే గనుకను ఆ ప్రకారముగ చెప్పబడినది.

'శుభాశుభపరిత్యాగీ' — ఇచట పాఠకులకొక సందేహముదయించవచ్చును— లోకములో అశుభమును వదలుటగదా ధర్మము. కాని ఇచట అశుభముతోబాటు శుభమునుగూడ పరిత్యజించువాడు — అని ఏల చెప్పబడెను? గీతావాక్యములను బాగాగ్రహింప అర్థముచేసికొనవలసియుండును. పూర్వాపరములను సమన్వయించుకొనుచు, ఏ సందర్భమున ఏ భావముతో చెప్పబడెనో గమనించుచు అర్థమును గ్రహించవలసియుండును. ఇచట భక్తియొక్క పరాకాష్ఠస్థితి చెప్పబడుచున్నది. భక్తియొక్క చరమస్థితి, జ్ఞానస్థితి రెండును ఒకటే. పరిపూర్ణభక్తిగల మనుజుడున్ను, జ్ఞానియు ఇరువురును ఒకేదైవస్థితియందు, ఆత్మస్థితియందు నిలుకడగలిగియుందురు. అది మనస్సును, మనోవికారములను దాటిన జీవన్ముక్తస్థితి. అట్టిస్థితిలో శీతోష్ణసుఖదుఃఖ, హర్షశోక, శుభాశుభాది ద్వంద్వభావములెవ్వియు ఉండనేరవు. కేవలము దైవభావము, ఆత్మభావము ఒకటియేయుండును. కనుకనే పరిపూర్ణభక్తుడు శుభాశుభపరిత్యాగియని చెప్పబడెను. సాధకులు మొట్టమొదట శుభమును (శుభకార్యములను, శుభసంకల్పములను) గ్రహించి తద్వారా అశుభమును (అశుభకార్యములను, అశుభసంకల్పములను) త్యజించివేయవలెను. తదుపరి నిస్సంకల్పాత్మస్థితియందు, కేవలదైవస్థితియందు ఆ శుభసంకల్పాదులున్ను వానియంతటనవియే తొలగిపోయి ఒకే దైవవస్తువు మాత్రము మిగులును. శుభాశుభపరిత్యాగమను పదముయొక్క భావమిదియే. అంతియేకాని శుభకార్యములను, పుణ్యకార్యములను త్యజించివేయవలెననికాదు. సాధకులీ విషయమును బాగాగ్రహింప గమనించవలెను.

18. సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సఙ్గవివర్జితః. 18

19. తుల్యనిన్దాస్తుతిర్మౌనీ సన్తుష్టో యేనకేనచిత్
అనికేతః స్థిరమతిర్భక్తిమాన్మే ప్రియో నరః. 19

టీక:- శత్రౌ చ = శత్రువువందును, మిత్రే చ = మిత్రుడయందును, తథా = అటులనే, మానావమానయోః = మానావమానములందును, సమః = సమముగా మండువాడును, శీతోష్ణసుఖదుఃఖేషు = శీతము, ఉష్ణము, సుఖము, దుఃఖము - వీనియందు, సమః = సమముగామండువాడును, సఙ్గవివర్జితః = దేనియందును సంగము (ఆసక్తి, మనస్సంబంధము) లేనివాడును, తుల్యనిన్దాస్తుతిః = నిందాస్తుతులందు సమముగామండువాడును, మౌనీ = మౌనముతో మండువాడును (లేక మననశీలుడును), యేనకేనచిత్ = దేనిచేతనైనను (దొరకినదానితో), సన్తుష్టః = తృప్తినొందువాడును, అనికేతః = నిర్దిష్టమగు నివాసస్థానము లేనివాడును (లేక గృహాదులందాసక్తి లేనివాడును), స్థిరమతిః = నిశ్చయబుద్ధిగలవాడును, భక్తిమాన్ = భక్తిగలవాడును (అగు), నరః = మనుష్యుడు, మే = నాకు, ప్రియః = ఇష్టుడు.

తా:- శత్రువువందును, మిత్రుడయందును, మానావమానములందును, శీతోష్ణసుఖదుఃఖములందును సమముగామండువాడును, దేనియందును సంగము (ఆసక్తి, మనస్సంబంధము) లేనివాడును, నిందాస్తుతులందు సమముగా మండువాడును, మౌనముతో మండువాడును (లేక మననశీలుడును), దేనిచేతనైనను (దొరకినదానితో) తృప్తినొందువాడును, నిర్దిష్టమగు నివాసస్థానము లేనివాడును (లేక గృహాదులందాసక్తి లేనివాడును), నిశ్చయమగు బుద్ధిగలవాడును, భక్తితో గూడియుండువాడునగు మనుజుడు నాకు ఇష్టుడు.

వ్యాఖ్య:- ఈ రెండు శ్లోకములందును ఐదురకములైన ద్వంద్వములు చెప్పబడినవి— (1) శత్రుమిత్రులు (2) మానావమానములు (3) శీతోష్ణములు (4) సుఖదుఃఖములు (5) నిందాస్తుతులు- అని. అవి తటస్థించినపుడు ఏ విధమైన మనోవికారమును బొందక సమస్థితియం దుండువాడని యర్థము.

'మౌనీ' — మౌనము వాక్కునకే కాదు, మనస్సునకు గూడ నుండవలెను. భక్తుడు నిరంతరము దైవమందే లగ్నమైన చిత్తము గలిగియుండును గనుక ఎవరితోను అధికముగ మాటలు పెట్టుకొనడు; లేక 'మౌనీ' శబ్దమునకు మననశీలుడని, అనగా దైవమును గూర్చి సదా మననము చేయుచుండునని యు చెప్పవచ్చును.

'అనికేతః' — నికేతము (నివాసస్థానము) లేనివాడు అనికేతుడు. అనగా ఏ సమయమున ఏనివాసము దొరకునో, దానిచే సంతుష్టినొందువాడు, లేక ఒకేచోట మున్నచో తాను నివసించు గృహాదులయెడలగాని, మఠాదులయెడలగాని మమత్వము ఆసక్తి, సంగములేనివాడని భావము. లేక 'నికేత'మనగా దేహమనియు చెప్పవచ్చును. అనికేతుడనగా దేహమునం దభిమానము లేనివాడు అని అర్థము.

'స్థిరమతిః' — అధ్యాత్మ (దైవ) విషయమునగాని, ప్రపంచ విషయమునగాని స్థిరమైన నిశ్చయములు గలవాడని భావము.

'భక్తిమాన్' — భక్తుడెట్టి లక్షణములు గలిగియుండవలెనో ఇంతదనుక చెప్పబడినది. ఈ ముప్పదియైదు సద్గుణములలో విరాజిల్లువాడే భక్తుడని పేర్కొనబడుటవలనను, ఇవియన్నియు జ్ఞానియొక్క లక్షణములుగనే తోచుచుండుటచేతను వాస్తవముగ పరాభక్తికిని, జ్ఞానమునకును భేదమేలేదని తేలుచున్నది. భక్తి గలవాడు ప్రారంభస్థితియందు దేవుని పత్రపుష్పాదులతో పూజించుచుండును. కాని చిత్తము వికాసము నొందుచు రాగా, క్రమక్రమముగా సర్వాంతర్యామియగు ఆ యాత్మదేవుని తన మనఃపుష్పములచే పూజించును.

'నమస్యైకశ్చేత స్సరసిజ ముమానాథ భవతే
సుఖేనావస్థాతుం జనపి న జనాతి కిమహో.

'ఉమానాథివగు ఓ పరమేశ్వరా! చిత్తమను కమలపుష్పమును మీకర్పించి సుఖముగ నుండుటను జనులు తెలిపికొనలేకున్నారే!' అని శ్రీశంకరభగవత్పాదులు శివానందలహరియందు తెలిపిన చందమున ఆ మనఃకుసుమములచే భక్తుడు భగవానుని ఆరాధించును. ఆ పుష్పములెవ్వి? ఈ అధ్యాయమునందు తెలుపబడిన ఆ ముప్పదియైదు సుగుణములే ఆ పుష్పములు.

మఱియు —

అహింసా ప్రథమం పుష్పం పుష్పమింద్రియనిగ్రహః
సర్వభూత దయాపుష్పం క్షమాపుష్పం విశేషతః
శాంతిపుష్పం తపఃపుష్పం ధ్యానపుష్పం తథైవచ
సత్యమష్టవిధం పుష్పం విష్ణోః ప్రీతికరం భవేత్.

అని చెప్పబడినట్లు అహింస, ఇంద్రియనిగ్రహము, సర్వభూతదయ, క్షమ, శాంతి, తపస్సు, ధ్యానము, సత్యము అను యెనిమిది పుష్పములు విష్ణుభగవానునకు చాల ప్రీతికరములై యుండును. కావున బాహ్యపుష్పాదులతోబాటు ఈ సద్గుణరూపమనఃపుష్పములచేగూడ భగవానుని ఆరాధించుట శ్రేయోదాయకము. కాబట్టి ఈ అధ్యాయమందు తెలుపబడిన సద్గుణములన్నిటిని ముముక్షువు చక్కగ అభ్యసించి, భగవంతునకు ప్రీతిపాత్రుడు కావలయును.

ఈ ప్రపంచమున మనుజుడు సంపాదింపదగిన సమస్తపదార్థములందును పరోత్తమమైనది, అత్యంతమూల్యవంతమైనది ఈ భగవత్ప్రీతియే అయియున్నది. కావున

దానిని తప్పక సంపాదింపవలయును. అయితే అది యెట్లు లభింపగలదు? ఈ అధ్యాయమందుగాని, గీతయందు తక్కినచోట్లగాని తెలుపబడిన సద్గుణరాశినంతను చక్కగ అవలంబించినచో భగవానుడు ప్రీతినొందుదురు. 'భక్తిమాన్ మే ప్రియోనరః' (అట్టి సుగుణములుగల భక్తుడు నాకు ప్రియుడు) – అని వారు చెప్పనే చెప్పిరి. ఒకనికి భగవంతునిపై ప్రీతియుండవచ్చునుగాని, భగవంతుడు కాతనిపై ప్రీతికలిగివచ్చునని ఆలోచించుకొనవలసియుండును. భగవద్వాక్యములకు, శాస్త్రవాక్యములకు వ్యతిరిక్తముగ నడచినచో మనుజుడు ఏకాలమందును భగవత్ప్రీతిని, భగవదనుగ్రహమును పొందించ జాలడు. కాబట్టి భగవత్ప్రీక్తములైన ఈ ముప్పదియైదు సుగుణములను జనులు అవలంబించి దైవానుగ్రహమునకు పాత్రులుకావలయును.

'నరః' — అని చెప్పినందువలన ఏ మానవుడైనను అట్టి స్థితిని అనగా భగవదనుగ్రహమును బడయవచ్చునని తెలిపినట్లైనది.

ప్ర:- ఈ అధ్యాయమున భక్తుని లక్షణములు మొత్తము ఎన్ని చెప్పబడెను? అవియేవి?

ఉ:- మొత్తము ముప్పదియైదు చెప్పబడెను. అవి క్రమముగ (1) ఏ ప్రాణిని ద్వేషింపకుండుట (2) మైత్రి (3) కరుణ (4) మమత్వములేకుండుట (5) అహంకారము లేకుండుట (6) సుఖదుఃఖములందు సమత్వము (7) ఓర్పు (8) నిత్యసంతుష్టి (9) మనోనిగ్రహము (10) దృఢనిశ్చయము (11) మనోబుద్ధులను భగవంతునకు సమర్పించుట (12) లోకమున కెల్ల తానుగాని, తనవలన లోకమునాని భయపడకుండుట (13) హర్షము, క్రోధము, భయము లేకుండుట (14) దేనియందును అపేక్షలేకుండుట (15) శుచిత్వము గలిగియుండుట (16) కార్య సామర్థ్యము (17) తటస్థత్వము (18) మనోవ్యాకులత్వము లేకుండుట (19) సర్వకర్మఫల పరిత్యాగము (20) హర్షములేకుండుట (21) ద్వేషము లేకుండుట (22) శోకము లేకుండుట (23) కోరిక లేకుండుట (24) శుభాశుభపరిత్యాగము (25) శత్రుమిత్రులందు సమత్వము (26) మానావమానములందు సమభావము (27) శీతోష్ణములందు సమత్వము (28) సుఖదుఃఖములందు సమభావము (29) సంగవర్జితత్వము (30) నిందాస్తుతులందు సమత్వము (31) మౌనము (32) దొరికినదానితో సంతుష్టి (33) నివాసమునందు అభిమానము లేకుండుట (34) స్థిరబుద్ధి (35) భగవంతునియందు భక్తి.

ప్ర:- భగవంతునకు ప్రీతిపాత్రుడెవడు?

ఉ:- పైన చెప్పిన ఈ సుగుణములు కలవాడు.

ప్ర:- కాబట్టి భగవదనుగ్రహమును సంపాదించుట కుపాయమేమి?

ఉ:- ఈ సుగుణములన్నిటిని గలిగియుండుటయే.

అ॥ అధ్యాయాంతమున ఫలశ్రుతిని చెప్పుచున్నారు —

20. యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే
శ్రద్దధానా మత్పరమా భక్తాస్తేzతీవ మే ప్రియాః. 20

టీక:- యేతు = ఎవరైతే, శ్రద్దధానాః = శ్రద్ధావంతులై, మత్పరమాః = నన్నే పరమగతిగా నమ్మినవారై (లేక, నాయందాసక్తిగలవారై), ఇదమ్ = ఈ, ధర్మ్యామృతమ్ = అమృత రూపమగు (మోక్షసాధనమైన) ధర్మమును, యథోక్తమ్ = ఈ (పైన) చెప్పబడిన ప్రకారము, పర్యుపాసతే = అనుష్ఠించుచున్నారో, తే భక్తాః = అట్టి భక్తులు, మే = నాకు, అతీవ = మిక్కిలి, ప్రియాః = ఇష్టులు.

తా:- ఎవరైతే శ్రద్ధావంతులై, నన్నే పరమగతిగ నమ్మి (నాయందాసక్తిగలవారై), ఈ అమృతరూపమగు (మోక్షసాధనమైన) ధర్మమును (ఇప్పుడు) చెప్పబడిన ప్రకారము అనుష్ఠించుదురో అట్టిభక్తులు నాకు మిక్కిలి ఇష్టులు.

వ్యాఖ్య:- పైనతెలుపబడిన ధర్మములను శ్రద్ధాభక్తులతో అనుష్ఠించువారికి కలుగు ఫలితమును వచించుచున్నారు. ఏదియైన ధర్మమును బోధించునపుడు దానిఫలిత ముముగూడ చెప్పినచో ఆచరించువారికి దానిపై పరమవిశ్వాస మేర్పడుచుండును. అందువలననే కాబోలు భగవానుడు భక్తులక్షణములను పేర్కొనిపేర్కొని కట్టకడకు వాని ననుష్ఠించుటవలన కలుగు గొప్పఫలితమును చెప్పిచిరి. ఆ ఫలితమేమి? 'తే అతీవ మే ప్రియాః'- భగవంతునకు పరమప్రీతిపాత్రులగుటయే. ఇంతకుమించిన ఫలము జీవుల కేమికావలయును? అదియున్నచో అన్నియు లభించినట్లే. అది లేనిచో తక్కినవి యెన్నియున్నను నిరుపయోగములే - భగవత్కృపకు మించినవస్తువు ముల్లోకములందును మఱియొకటిలేదు. ఏలయనగా, అట్టి కృప మోక్షమునకు దారితీయును. ఎట్ల నిన భగవదనుగ్రహముగలవారికి బుద్ధియోగము (తత్త్వవిచారదాశక్తి) సంప్రాప్తించును. (దదామిబుద్ధియోగమ్) దానిచే సతనికి మోక్షము సన్నిహితమగును.

'ధర్మ్యామృతమ్' - పైనతెలుపబడిన ధర్మములు అమృతరూపముగ వర్ణింపబడినవి. ఎందువలననగా, జననమరణములనుండి తప్పించగల సామర్థ్యము వానియందు గలదు. జీవుని అమరునిగ చేయగలశక్తి వానియందు గర్భీతమైయున్నది. భగవానుడు కరుణతో అమృతవర్షమును కురిపించిరి. వారివారి బుద్ధియనుపాత్రనిండుగ ఆ అమృతమును నట్టి తనివితీర త్రాగుట జీవులధర్మము. ఎవరట్లుచేయరో వారు ఆ అమృతమును త్రాగు పొభాగ్యమును చేతులారా దూరవిడుచుకొనినవారే యగుచు సంసారదావాగ్నిపై తులై దుర్భరయాతనల ననుభవించవలసివచ్చును. అయితే అధర్మముల నేప్రకార మనుష్ఠించవలెను?.

'శ్రద్ధధానాః' - శ్రద్ధతో ననుష్ఠించవలెనని చెప్పబడినది. ఒకతూరికాదు, రెండు తూర్లుకాదు, భగవాను డనేకతూర్లు తనుశ్రద్ధయొక్క ఆవశ్యకతను గీతయందు పేర్కొను

చుండుట గమనింపదగియున్నది. మఱియు 'మత్పరమాః' - పరాత్పరుడే పరమగతియని నమ్మి వారిని ధ్యానించుచు ఆ యా సుగుణములను, ధర్మములను అనుష్ఠించవలెను. 'అతీవమేప్రియాః' అని చెప్పుటవలన, ఆ ప్రకారమాచరించువారు తనకు మిక్కిలి ప్రియులని గీతాచార్యులభావమైయున్నది. పాఠశాలలో ఉపాధ్యాయునకు ప్రీతిపాత్రుడైయుండు విద్యార్థియొక్క భవిష్యద్విద్యాభివృద్ధివిషయమై ఏలాటి సంశయ మెట్లుండదో, తండ్రి యొక్క అభయహస్తముక్రిందనున్న చంటిపిల్లవానియొక్క యోగక్షేమములవిషయమై ఏ సందేహమున్ను ఎట్లుండదో, అట్లే భగవంతునకు మిక్కిలి ప్రీతిపాత్రుడై యుండు జీవునియొక్క మోక్షవిషయమై ఏ సందియమున్ను ఉండదు. అతడు కడతేరినట్లే యగును. కాబట్టి ముముక్షువులు త్వరపడి భగవత్ప్రోక్తమగు ఈ ధర్మ్యామృతమును తనివితీర పానముచేసి కృతార్థులగుటకై యత్నింపవలయును. 'యేతు' - అని 'యచ్ఛబ్ద' ప్రయోగము చేయుటవలన ఎవరైననుసరియే వానివి శ్రద్ధతో ననుష్ఠించినచో మోక్షభాగులు కాగల్గుదురని భావము.

ప్ర:- శ్రీకృష్ణమూర్తి బోధించిన ఈ ధర్మములెట్టివి?

ఉ:- అమృతరూపములు, జననమరణములనుండి తప్పించి జీవుని అమరునిగ (ముక్తునిగ) చేయగలిగినవి.

ప్ర:- ఈ ధర్మముల నేప్రకార మాచరించవలెను?

ఉ:- శ్రద్ధతో, భగవంతునియెడల అపారమైన భక్తితో

ప్ర:- అట్లాచరించినందువలన కలుగు ఫలితమేమి?

ఉ:- వాని నాచరించువాడు భగవానునకు మిక్కిలి ప్రీతిపాత్రుడు కాగల్గును.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే భక్తియోగోనామ

ద్వాదశోzధ్యాయః

ఇది ఉపనిషత్ప్రతిపాదకమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జునసంవాదమునగు

శ్రీ భగవద్గీతలందు భక్తియోగమను

పండ్రెండవ అధ్యాయము

ఓమ్ తత్ సత్



ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్. (13-20)

ప్రకృతి, పురుషుని తత్త్వములను అనాదివారిగా తెలుంగుము. (మన్ మద్దేంద్రియాదుల) వికారములను, (సత్త్వరజస్తమో) గుణములను ప్రకృతిలోనే సంభవించినవిగా తెలుంగుము.

శ్రీ భగవద్గీత

అథ త్రయోదశోఽధ్యాయః

పదుమూడవ అధ్యాయము

క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగం

క్షేత్రక్షేత్రజ్ఞవిభాగయోగము

ఈ అధ్యాయము యొక్క పేరు:-

'క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము' — క్షేత్రమనగా శరీరము. క్షేత్రజ్ఞుడనగా ఆత్మ. శరీరం వాస్తవముగ క్షేత్రజ్ఞుడేగాని క్షేత్రముకాదు. కాని అజ్ఞానులమైన మనము క్షేత్రమని తలంచి తరచు దుఃఖములు పొందుచుంటున్నాము. క్షేత్రము ఎంతవరకు శ్మశానమైనది, నశ్వరమైనది, వికారయుక్తమైనది. క్షేత్రజ్ఞుడు (ఆ క్షేత్రమునెఱింగిన ప్రత్యగాత్మ) నిత్యుడుగాను, శాశ్వతుడు, వికారరహితుడు. ఆ రెండింటియొక్క స్వరూపములు వివరించుటకి, కలిసియున్నట్టి వానియొక్క విభజనమును (విభాగమును) గూర్చి తెలుపుటకిని అధ్యాయమునుంచే దీనికి క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగమను పేరు గలిగెను.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు:-

(1) క్షేత్రక్షేత్రజ్ఞలయొక్క స్వరూపవివరణము — (1 శ్లో॥ నుండి - 7 శ్లో॥ వఱకు)

(2) జ్ఞానాదుల జ్ఞానగుణములు — (8 శ్లో॥ నుండి - 12 శ్లో॥ వఱకు)

(3) జ్ఞేయవస్తువివరణము — (13 శ్లో॥ నుండి - 18 శ్లో॥ వఱకు)

(4) ప్రకృతి, పురుషుల వర్ణనము — (19 శ్లో॥ నుండి - 35 శ్లో॥వఱకు)

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకు గల సంబంధము:-

పదవ అధ్యాయమున శ్రీకృష్ణపరమాత్మ మొదటశ్లోకమున ఉపాసన గూర్చియు, ఏకాదశమున భక్తిజ్ఞానములగూర్చియు అర్జునునకు బోధించెను. కాని

పర్యంతప్రాప్తమయిన్న, తత్త్వమును గుఱించిగాని, జ్ఞానవిజ్ఞానములయిన విచారణము గూర్చి గాని అంత ఎక్కువ ప్రస్తావించలేదు. కాపున పరాపరప్రాప్తమయిన్న, విశ్వము, వాస్తవవస్తువయిన్న, వ్యవహారము అంతయు వెఱిగిన పిదప వెంటనే అర్జునుడు విశ్వము పరమార్థమయిన్న, తత్త్వమును, జ్ఞానవిజ్ఞానమయిన విచారణము స్పష్టముగ తెలిసికొన గుఱించిగాని, వానినుండి భగవానుని ప్రాప్తిని అంతగా వారు విశ్వము పర మార్థతత్త్వమును, అద్వయపరమార్థమును తీరుగు పొందగలుగుట ఉపాయములను వివరముగ వెలిపిరి. తత్త్వజ్ఞానమునుగూర్చిన ఉద్దానే అర్జునుడడిగిన ప్రశ్నతో 13 అధ్యాయము ప్రారంభమగుచున్నది.

అర్జునఉవాచ—

1. ప్రకృతిం పురుషం చైవ క్షేత్రం క్షేత్రజ్ఞమేవ చ
ఏతద్వేదితుమిచ్ఛామి జ్ఞానం జ్ఞేయం చ కేశవ. 1

అర్జునఉవాచ = అర్జునుడు చెప్పెను—

పదా:- కేశవ = ఓ కృష్ణా!, ప్రకృతిమ్ = ప్రకృతిని, పురుషం చ ఏవ = పురుషుని, క్షేత్రమ్ = క్షేత్రమును, క్షేత్రజ్ఞం ఏవ చ = క్షేత్రజ్ఞులను, జ్ఞానమ్ = జ్ఞానమును, జ్ఞేయం చ = జ్ఞేయమును (తెలియదగినది అయిన్నాను), ఏతత్ = వీనిన్నిటిని, వేదితుమ్ = తెలిసికొనుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను.

భా:- అర్జునుడు చెప్పెను — ఓ కృష్ణా! ప్రకృతిని, పురుషుని, క్షేత్రమును, క్షేత్రజ్ఞుని, జ్ఞానమును, జ్ఞేయమును - వీనిన్నిటిని గూర్చి నేను తెలిసికొనగోరుచున్నాను.

వ్యాఖ్య- పరాపరప్రాప్తమయినట్టిది ఇంకనేమీ లేదుగదా! అని విశ్వమున్న అర్జునుడు పర్యంతప్రాప్తతత్త్వమును తెలిసికొన కుతూహలుడయిన్న దానిగూర్చి భగవానుని ప్రశ్నిం మనున్నాడు. ఈఅధ్యాయమునుండి మొదటి ఆఱధ్యాయములు కర్మనిష్ఠకు మిదియు, రెండవ ఆఱధ్యాయములు భక్తినిష్ఠకు మిదియు, మూడవ ఆఱధ్యాయములు ఉభయ 13వ అధ్యా యమును మొదలుకొని 18వ అధ్యాయమువఱకు జ్ఞాననిష్ఠకు మిదియు చెప్పబడును. కాబట్టి యివియు జ్ఞానవిజ్ఞానమయిన విచారణ గావింపబడుచున్నది. జ్ఞానమార్గావలంబియు యధ్యాయము (13 వ అధ్యాయము) అతిముఖ్యమైనది.

ప్ర:- అర్జునుడు వేటిగూర్చి భగవానునిని అడిగాడు?

జ:- (1) ప్రకృతి (2) పురుషుడు (3) క్షేత్రము (4) క్షేత్రజ్ఞుడు (5) జ్ఞాన (6) జ్ఞేయము అను ఏ ఆరింటినిగురించి వివరించెను.

ఈ అర్జునుని యాప్రశ్నను పురస్కరించుకొని భగవానుడు అతనికిని ఈ ప్రపంచమునకు వివరము మహాద్భుతముగా చెబుచున్నాడు—

శ్రీ భగవానువాచ—

2. ఇదం శరీరం కౌన్తేయ క్షేత్రమిత్యభిధీయతే
ఏతద్యో వేత్తి తం ప్రాహు: క్షేత్రజ్ఞ ఇతి తద్విద:. 2

శ్రీ భగవానువాచ = శ్రీ భగవానుడు చెప్పెను —

పదా:- కౌన్తేయ = కుంతీపుత్రుడవగు ఓ అర్జునా!, ఇదం శరీరం = ఈ శరీరము, క్షేత్రమ్ ఇతి = క్షేత్రమని, అభిధీయతే = చెప్పబడుచున్నది, ఏతత్ = దీనిని, యః = ఎవడు, వేత్తి = తెలిసికొనుచున్నాడో, తమ్ = వానిని, క్షేత్రజ్ఞ: ఇతి = క్షేత్రజ్ఞుడని, తత్ విదః = వానినిగూర్చి తెలిసినవారు, ప్రాహు: = చెప్పుదురు.

భా:- శ్రీ భగవానుడు చెప్పెను — కుంతీపుత్రుడవగు ఓ అర్జునా! ఈశరీ రమే క్షేత్రమనబడుచున్నది. దానిని తెలిసికొనువాడు క్షేత్రజ్ఞుడు క్షేత్ర క్షేత్రజ్ఞం తెలిసినవారు చెప్పుదురు.

వ్యాఖ్య- క్షేత్రమనగా పొలము, భూమి. నివ్వుటిల్లిపోయినొండుటిది, పలుచనిది భూమి ఆధారభూతమై ఎంతయో పనిచేయుచుండుగాన నిట్లని తీసిపుచ్చ రూపాంతరమందిన జ్ఞానవిజ్ఞానము అధివృద్ధినొంది కాలాంతరమున మోక్షసామ్రాజ్యము సొంగుచున్నై ఈశరీరము ఆధారభూతముగనుండును. ఎండుచున్న, అనేక పాపవాసనాసముదాయము ఈ శరీరముతోనే చేయువలసియున్నను. ఇది దుర్భరతమమయిన, జ్ఞానవిజ్ఞానములకు క్షేత్రము మాది వర్తించుచున్నది. కనుకనే దీనిని క్షేత్రమనెను.

ఈ జడమైన శరీరమును చైతన్యవంతమైన ఒకానొక తెలిసికొనుచున్నది (ఏతద్యోవేత్తి). ఆ ప్రజ్ఞాస్వరూపము మన్నటనే క్షేత్రజ్ఞులందురు. క్షేత్రమగు శరీరమును తెలిసికొనువాడు క్షేత్రజ్ఞుడు. వాడే ప్రత్యగాత్మ. దేహేంద్రియాది సంఘాతమునకంతకును ఆతడు సాక్షి, విద్యోతకుడు, ద్రష్టయైనవాడు, అవినాశి, పంచకోశవిలక్షణుడు. అదమరుచాపి అదమరుపులి తెలిసికొనలేడు. ప్రజ్ఞయే దానిని తెలిసికొనుచుంది. ఆ ప్రజ్ఞయే క్షేత్రజ్ఞుడు. 'వేత్తి' (ఎఱుంగుచున్నాడు) అని చెప్పబడిన క్షేత్రజ్ఞుడు ప్రజ్ఞాపంథుడనియు, దద్వ్యతిరిక్తుడు కాడనియు స్పష్టమగుచున్నది.

పొలమును చూచువాడు పొలమునంటి వేఱుగనుండును. ఆట్లే శరీరమును (ఈ పని) చూచువాడు (క్షేత్రజ్ఞుడు) శరీరమునంటి వేఱుగనేయుండును. ఆ ప్రత్యగాత్మ దేహమునందున్నను, దేహపాతిత్యమ్ము, జాత్యాద్యను మమ్మకారము అంతయు విడిచియుచున్నది.

ప్ర:- క్షేత్రమనగా నేమి?

ఉ:- ఈ శరీరమే (ఉపాధియే) క్షేత్రము.

ప్ర:- క్షేత్రజ్ఞు డెవరు?

ఉ:- ఈశరీరమును (ఉపాధిని) తెలిసికొనువాడే క్షేత్రజ్ఞుడు (ఏ ద్రష్టృపురుషుడు ప్రత్యగాత్మ).

అ॥ సమస్తప్రాణులందును క్షేత్రజ్ఞుడు తానేయని భగవానుడు మరువుచున్నారు—

3. క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత
క్షేత్రక్షేత్రజ్ఞయోర్జ్ఞానం యత్తజ్జ్ఞానం మతం మమ. 3

పదా:- భారత = ఓ అర్జునా!, సర్వక్షేత్రేషు = సమస్తక్షేత్రములందును (శరీరములందును), చ = మఱి, క్షేత్రజ్ఞం = క్షేత్రజ్ఞుడనికూడ, అపి = తెలిసికొనుము, మాం = నన్ను, విద్ధి = క్షేత్రజ్ఞుడని అపి = తెలిసికొనుము, క్షేత్రక్షేత్రజ్ఞయోః = క్షేత్రక్షేత్రజ్ఞులయొక్క, జ్ఞానం = జ్ఞానము, యత్ = ఏదికలదో, తత్ = అదియే, జ్ఞానం = జ్ఞానమని, మమ = నాయొక్క, మతం = అభిప్రాయము.

తా:- అర్జునా! సమస్తక్షేత్రములందును (శరీరములందును) నన్ను క్షేత్రజ్ఞునిగ నీవు తెలుసుకొనుము. క్షేత్రక్షేత్రజ్ఞులనుగూర్చిన జ్ఞానమేదికలదో, అదియే వాస్తవమగు జ్ఞానమని నా యభిప్రాయము.

వ్యాఖ్య:- ఈ శ్లోకమున 'తత్త్వమసి' మహావాక్యోపదేశమును చేయుచున్నారు. ఇంతలో 2వ అధ్యాయమున 'న త్వేవాహం జాతు నాసం . . .' (2-12) అను శ్లోకముం దిన్నికాలమే 'తత్త్వమసి' మహావాక్యోపదేశమును గావించియున్నారు. ఈవిధముగ పునఃపునరుపదేశము వలసివచ్చుటకు కారణమేమనగా, ఈ క్షేత్రమువందు అనగా దేహేంద్రియాది పంచకోశములందు (ఉపాధియందు, పంచకోశములందు) సాక్షిరూపమున వెలుగొందు ఏ ప్రత్యగాత్మ (జీవాత్మ) కంటే, అది పరమాత్మకంటె వేఱుకాదనియు, రెండును ఒకటేయనియు వినుట స్వప్నమునే యగుచున్నది. క్షేత్రము (ఉపాధిని) తెలిసికొనువాడైన ప్రజ్ఞారూపుడగు చైతన్యము అనగా క్షేత్రజ్ఞుడు ఎవడుకలడో అతనిని 'మాం విద్ధి' — నన్నుగనే తెలిసికొమ్మని భగవానుడు కరుణతో బోధించిరి. దీనివలన్ సాక్షాత్ పరమాత్మ దూరమునగాక, ఈ జీవుని యందును, వారివారి హృదయక్షేత్రమున అధివసించుచున్నారని తెలియుచున్నది. ఈ జీవుడు దూరమవలసేమి? పంపారపరిణామము పొందవలసేమి? వారివారి హృదయస్థాన మలంకరించియున్న ఆ దేవ దేవుని - దృష్ట్యైవైకముగనే చక్కగ తెలిసికొనవలయును, ప్రత్యగాత్మ వెఱేఁగినవలయును, పరమాత్మ వెఱేఁగినట్లే.

ఈ సత్యమును తెలిసికొనినచో, అనగా తనదేహమందు దేహాన్తర్యామియున్న ప్రజ్ఞా పరమాత్మయే (ప్రజ్ఞానం బ్రహ్మ) అని ఎఱిఁగినచో ఇక జీవునకు అపరిమిత ధైర్యము, ఆనందము కలుగగలదు. ప్రపంచమున ఎంతటివిద్యనేగాని, జ్ఞానమునేగాని ఇట్టి మహాధైర్యము జీవునకు కలుగనేరదు. కనుకనే అనేక జ్ఞానములు - సంగీతజ్ఞానము, శిల్పజ్ఞానము, రాజకీయజ్ఞానము మున్నగునవి లోకమున మున్నెన్నటికిని అన్ని జ్ఞానములలోను క్షేత్రక్షేత్రజ్ఞవిభాగవిజ్ఞానమే విజయమైనజ్ఞానమని భగవాను డిటుల తెలియజేసిరి. ఇంతియే కాదు. 'మమ మతమ్' - ఇది వాసిష్ఠాభిప్రాయము - అని చెప్పుటవలన ఈ వాక్యముయొక్క పరమసత్యత్వమును వ్యక్తపఱిచినట్లైనది. కాబట్టి పాఠకులీ మిట్టి భగవన్ముఖారవింద నిఃసృత ప్రతిజ్ఞాపూర్వక పరమసులభ దివ్యవిజ్ఞానముకొరకై, అట్టి క్షేత్రక్షేత్రజ్ఞవిభాగజ్ఞానమును, దృష్ట్యైవైకమును తక్కిన విద్యలకంటె ముందుగా తప్పక సంపాదించి తమలోనే సర్వేశ్వరుని ఉనికిని అనుభూతి మొనర్చుకొని ఆత్మను కృతార్థులుకొనవలెను.

మఱియు సమస్తక్షేత్రములందును తాను క్షేత్రజ్ఞుడనని చెప్పుటవలన, శ్రీకృష్ణ మూర్తి కేవలము మానవమాత్రుడు కాదనియు, సర్వభూతములందు అధిష్ఠానరూపుడుగ వెలయుచున్న పరమాత్మయేయనియు స్పష్టమగుచున్నది. ఇంకను 'సర్వక్షేత్రేషు' అని పేర్కొనుటవలన, ఏ ఒకానొక ప్రాణియందో, జాతియందో, వర్ణమందోకాక సమస్త ప్రాణికోట్లయందు, బ్రాహ్మణునియందు, చండాలునియందు, క్రిమికీటకాదులందు: సర్వత్ర సత్తాసామాన్యరూపమున పరమాత్మ వసించుచున్నారని విశదమగుచున్నది. 'క్షేత్రజ్ఞమ్' అని చెప్పుటవలన, పరమాత్మ ప్రజ్ఞారూపుడేకాని జడరూపుడుగాని, శూన్యరూపుడుగాని కాదని అర్థమగుచున్నది.

ప్ర:- సమస్తప్రాణులందును క్షేత్రజ్ఞ రూపమున (ఉపాధిని యేలుచున్నవాడుగ) వర్తించునా దెవరు?

ఉ:- సాక్షాత్ పరమాత్మయే.

ప్ర:- కాబట్టి పరమాత్మ ఎనిమిదున్నాడని తెలియుచున్నది?

ఉ:- సమస్తప్రాణులయొక్క హృదయమందు సాక్షిరూపమున వెలుగొందుచున్నారని తెలియుచున్నది.

ప్ర:- ఏ ఒకానొక ప్రాణియందే యీతడు నివసించునా?

ఉ:- కాదు - 'సర్వ' ప్రాణులందును.

ప్ర:- భగవంతుడు జడరూపుడా? శూన్యరూపుడా?

ఉ:- కాదు — చిన్మయరూపుడు - ప్రజ్ఞానస్వరూపుడు. కనుకనే ఆతని 'క్షేత్రజ్ఞమ్' అని చెప్పిరి.

ప్ర:- ప్రపంచములో వాస్తవము ఏదనియెద్దురు?

ఉ:- "క్షేత్రక్షేత్రజ్ఞయ వధతంని తెలుసుట్ట జ్ఞానమేనంది" అనగా దృష్టిగోచరమగు. అది నా వస్తువు — అది నా వస్తువు" అని భగవానుడు పలికెను. (మనం అంటే వాస్తవము జ్ఞానము — అని నా వస్తువు)

॥ ఈ ప్రకారముగ క్షేత్రక్షేత్రజ్ఞతత్వము గూర్చి వెంక్షేపముగ తెల్పి ఇక వాని గురించి ఒకింత వివరముగ వివరించుచున్నారు—

4. తత్క్షేత్రం యచ్చ యాదృక్చ యద్వికారి యతశ్చ యత్
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు. 4

ప్ర:- తత్ క్షేత్రము = ఆ క్షేత్రము, యత్ చ = ఏదియో, యాదృక్ చ = ఎటువంటిదో, యత్ వికారి = ఎట్టివికారములు కలదో, యతః చ యత్ = దేనినుండి దేనికి మార్పునైనదో, సః చ = ఆ క్షేత్రజ్ఞుడు, యః = ఎవడో, యత్ ప్రభావః చ = ఎట్టిప్రభావముకలవాడో, తత్ = వాడి (ఆ విషయములన్నింటిని), సమాసేన = వెంక్షేపముగ, మే = నాకును, శృణు = వినుము.

భా:- ఆ క్షేత్రమేదియో, ఎటువంటిదో, ఎట్టివికారములు కలదో, దేనినుండి దేనిగా మార్పునైనదో, ఆ క్షేత్రజ్ఞుడు ఎవడో, ఎట్టిప్రభావముకలవాడో ఆ విషయము లన్నింటిని వెంక్షేపముగ నాకును వినుము.

వ్యాఖ్య:- భగవానుడు తాను చెప్పదలచిన వాక్యములన్నిటిలోకెల్ల పారమును ఇచట ప్రారంభించుటచే మొదలించి. ఎట్లనిన - క్షేత్రమును విశదపరచుటకును (యద్వికారి) క్షేత్రజ్ఞుని ప్రభావశీలమును (యత్ప్రభావశ్చ) వర్ణించి. వాస్తవముగ దేహేంద్రియాదులను మించి వికారములతోగూడి వ్యవహరించేదియు, అన్ని కాలములలో శాశ్వతమై, అమితప్రభావ మంతమై వెలయుచున్నదియు నగుము.

'సమాసేన మే శృణు' — ఈ విచారణంతయు వెంక్షేపముగ చెప్పెదనని భగవా నుడు వచించి. ఎందువల్ల, ఈ దృష్టిగోచరమై విచారణయుంతయు ఒక వెర్రిగుంపు. యుద్ధమొదలుకాపుట దానివంతను చెప్పుటకు అవకాశాంశము లేదు. కాబట్టి వెంక్షేపముగ చెప్పదలంచిరి.

॥ క్షేత్రక్షేత్రజ్ఞవిభాగమును ప్రశంసించుచున్నారు—

5. ఋషిభిర్బహుధా గీతం ఛన్దోభిర్వివిధైః పృథక్
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః. 5

ప్ర:- (ఆ జ్ఞానము) ఋషిభిః = ఋషులచేత, బహుధా = అనేకప్రకారములుగా, పృథక్ = వేరువేరుగా, వివిధైః = వివిధములైన, ఛన్దోభిః = వేదములచేత, గీతం = ప్రతిపాదింపబడినది. (మఱియు) హేతుమద్భిః = హేతువులతో (యుక్తులతో) కూడి, వినిశ్చితైః = చాలా విశ్వయంబుచేసిన, బ్రహ్మసూత్రపదైః చ ఏవ = 'బ్రహ్మసూత్ర' వాక్యములచేతనూ, (గీతం = చెప్పబడినది.)

భా:- (ఆక్షేత్రక్షేత్రజ్ఞజ్ఞానము) ఋషులచే అనేకప్రకారములుగా వాదవిషయమైన వేదమంత్రాలతో వేరువేరుగా ప్రతిపాదింపబడినది. మఱియు హేతువులతో (యుక్తులతో) కూడి బాగుగా విశ్వయంబుచేసిన బ్రహ్మసూత్రవాక్యములచేతనూ వివరించి చెప్పబడియున్నది.

వ్యాఖ్య:- తాను చెప్పదలంచియున్న క్షేత్రక్షేత్రజ్ఞ జ్ఞానముయొక్క మహిమను తెలుపుటకై భగవానుడు అనుభవజ్ఞులగు పరమఋషుల వాక్యములను తార్కాణముగ చూపుచున్నారు—

పదార్థ:- కౌన్తేయ = ఓ అర్జునా!, అనాదిత్వాత్ = అనాదియైనవాడు (కారణంలేనివాడు) అగుటచేతను, నిర్గుణత్వాత్ = (ఏ)గుణములులేనివాడగుటచేతను, అవ్యయః = నాశములేనివాడు, అయం పరమాత్మా = ఈ పరమాత్మ, శరీరస్థః అపి = శరీరమందున్నవాడైనను, న కరోతి = ఏమియు చేయుటలేదు, న లిప్యతే = దేనితోను అంటుటయులు లేదు.

భా:- ఓ అర్జునా! అవినాశియైన (కారణరూపమైన) జ్ఞానమును, (త్ర)గుణ రూపములు లేనిది, ఈ పరమాత్మ శరీరమునందున్నప్పటికిని ఏమియు చేయకయు, దేనిచేతను అంటబడకయు నున్నారు.

వ్యాఖ్య- ప్రపంచములోని సమస్తపదార్థములు అద్భుతములు కలవి. పరమాత్మ ఒకటే అద్భుతములు లేనివారు. మఱియు వారు (త్ర)గుణములులేని, రజస్తమ ఎఱుకే అద్భుతములు లేనివారు, నాశరహితులు (అవ్యయులు). వారికిని వారిచేతను చేయుటలేదు. పర్వము రాదే అయిదుయిందులనే ఇతరులుగాని, ఏమ్యులుగాని, చేయుటలేదు. పరమాత్మ పైన గందు? వారు అవంగులు. దేవతలను అంటకయున్నారు. చేయుట గాని యిట్లు పైన గందు? వారు అవంగులు. దేవతలను అంటకయున్నారు. ఎన్నపదార్థములను మేలుకొనినవా రెట్లు అంటబలరు? కావున శరీరము, మనస్సు, బుద్ధి మున్నగువి ఆచేతకార్యములను చేయుచున్నను అత్మసాక్షిగ, నిష్క్రియముగ, అవంగముగ నవాశ అవందష్టతయందు వెలయుచున్నారు.

'శరీరస్థోపి' — అని చెప్పుటంచ పరమాత్మ దూరమువలేరు. అది నిమ నముచ వారివారి శరీరములందే యున్నారని నిశ్చయముచుచున్నది. కావున వెంటనే వ్యాదయుపాదుందు దాగుకొనియున్న ఆ దేవదేవుని కనుగొని దివ్యదృష్టిని పద్ధ తిను ప్రయత్నించవలెను. శరీరమున దేవాలయమని, అత్మ మూలవిరాట్టని భావించి మనస్సును ఆలయమువలే గతిగయుండులాగునను, పావనస్వరూపులులాగునను చూడవలెను.

33. యథా సర్వగతం సౌక్ష్మ్యాదాకాశం నోపలిప్యతే
సర్వత్రావస్థితో దేహే తథాఽఽత్మా నోపలిప్యతే. 33

పదా:- సర్వగతమ్ = సర్వత్రావ్యాపించియున్న, ఆకాశమ్ = ఆకాశము, సౌక్ష్మ్యాత్ = మాక్ష్మ మగుటచేత, యథా = విధముగా, న ఉపలిప్యతే = (దూరమున్నగుటచేత) అంటబడదో, తథా= అట్లుగానే, సర్వత్రావస్థితః = శరీరమునందంతటను (శీత, వికారశరీరములందును), ఆత్మా = ఉన్న (వ్యాపించియున్న), ఆత్మా = పరమాత్మ, న ఉపలిప్యతే = (శరీరగుణదోషములచే) అంటబడరు.

భా:- సర్వత్రావ్యాపించియున్న ఆకాశము సూక్ష్మమగుటచేత ఏ ప్రకారముగ (దూర మున్నగుటచేత) అంటబడదో, ఆ ప్రకారమే శరీరమునందంతటను (శీత, వికారశరీరము లందును) వెలయుచున్న పరమాత్మ (శరీర గుణదోషములచే) అంటబడకయున్నారు.

వ్యాఖ్య- దృశ్యప్రపంచములో అతిసూక్ష్మమైనవస్తువు ఆకాశము. కావున దానిని దృష్టించుటగాని, తినుటగాని అత్మయిక్ష, నిర్లేప్య, నిర్వ్యాపకత్వ, సూక్ష్మత్వ, నిత్య త్వములు తోచుచుండును. వినుచున్న ఉపమానముద్వారా గొప్పగొప్పతత్వము లెరుకొన్నాను గదయిక్ష, ఓహో ఏమైన! ఆకాశము అని చెప్పుటందువలన అత్మ ఆకాశమని యిమిడము రాదుకదా. ఆకాశమువలె అతిసూక్ష్మమైనది మాత్రమే

యిలుగనవలయును. ఆకాశము ఉపద మొదలగువానియందు వ్యాపించియున్నను, వానిగుణదోషములచే అంటబడనట్లు, అత్మయు దేహమందంతటను వ్యాపించియున్నను, దాని మలినాశాదులచేగాని, అనిమిత్తాదులచేగాని ఏ మాత్రము అంటబడదు. మఱియు మేమమునందు ఎన్ని మెలుపులు, పిడుగులు, నీరు, వడగండ్లు, వరుసదనము, శీతలత్వము మొదలైనవియున్నను, ఆకాశమున కాగుణదోషములేదు అంటబట్టు అత్మ కును శరీరమందంద, మనస్సులందంద, మలినాశాదులు ఏమాత్రమును అంటవేమి చక్కగ భావపడే గంభీరాత్మస్వరూపుడగ పరిపూర్ణ శైతన్యమై యుండవలెను. తాను వాస్తవముగ అత్మస్వరూపుడే కావున తను దేహమునకు పాక్షికము, దేహధర్మము లంతటవేరుయను దేహసంబంధలంద్రయముగాని, మలినాశాదులుగాని తనకు లేవని తలంచి గంభీరముగ, నిర్భయముగ, అనందముగ నుండవలెను.

'పర్వగతాపి తోదేహే' — అని చెప్పునందువలన, (పెనుకటి శ్లోకమునందు తెలుప బడిన విధముగ) భగవంతుడు అతిసమీపమున - శరీరమునే - వర్ణించుచున్నారు. కావున పవిత్రావరణంలో వారిని హృదయమందే పాక్షాత్కరించుకొనవలయును. శరీరము దేవాలయము, దేవుడన్నిటి యందు లోపించి యున్నట్లు మనస్సాక్షిగ, పావకార్యములను, పాప సంకల్పములను దరికి రీర్చరాదు. మఱియు పురుషాకారమైనను, మహిమోపేతమైన స్త్రీనైనను, పురుషుడైనను తనశరీరమున దేవదేవుడు అగపడ్డాడు నమస్కరించుమన్నా రని నిశ్చయించి భైర్యసాహసులై వారిని పాక్షాత్కరించుకొనుటకు శీఘ్రముగ యత్నించ వలెను. వారు దేహమున ఎక్కడున్నారోయని ఎంచకోశములను వెతికివెతికి, మనస్సును శోధించి తుదకు వారిని కనుగొనులో విజయముగాంచవలెను. ప్రయత్నశీలురకు వారు దొరకియేయరుదురు.

ప్ర:- పరమాత్మయిక్ష, వ్యాపకమను?

జ:- అతడు శరీరమందున్నను ఆకాశమువలె వర్జితుడై, దేహసంబంధ మలినాశాదులచే ఏ మాత్రము అంటబడకయుండును.

34. యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత. 34

పదా:- భారత = ఓ అర్జునా!, రవిః = ఒకడైన, యథా = మాత్రము, ఇమమ్ = ఈ, కృత్స్నమ్ = సమస్తమైన, లోకమ్ = లోకమును, యథా = విధము, ప్రకాశయతి = ప్రకాశింపజేయుచున్నాడో, తథా = అట్లుగానే, క్షేత్రీ = క్షేత్రజ్ఞుడు (పరమాత్మ), కృత్స్నమ్= సమస్తమైన, క్షేత్రమ్ = క్షేత్రమును, ప్రకాశయతి = ప్రకాశింపజేయుచున్నారు.

భా:- ఓ అర్జునా! సూర్యుడొక్కడే ఈ సమస్తలోకమును ఎట్లు ప్రకాశింపజేయు చున్నాడో, అట్లే క్షేత్రజ్ఞుడగు పరమాత్మ సమస్తక్షేత్రమును ప్రకాశింపజేయుచున్నారు.

వ్యాఖ్య:- అత్యంతమైన నిర్లేపత్వమును అకాశదృష్టాంతముద్వారా చెప్పి ఇపుడు ప్రకాశత్వమును మార్యుని దృష్టాంతముద్వారా చెప్పుచున్నారు — మార్యుడు లోక మంతటికిని పాక్షిగా మన్నవాడై, ఒంటరిగా వెళ్ళి ప్రకాశింపజేయుచున్నాడో, అ ప్రకారమే క్షేత్రజ్ఞుడును పరమాత్మ దేహేంద్రియ మనోబుద్ధ్యాది దృశ్యజాగ్రదాదిక్షేత్ర మంతటిని ప్రకాశింపజేయును పర్యవసానమై వెలయుచున్నారు. మార్యుడు లేనిచో ఆత్మ నిర్వ్యాపారమైపోవుటవల్ల అత్మజ్ఞేయములేనిచో దేహేంద్రియ మనోబుద్ధ్యాదులన్నియు క్షేత్రమాత్రమైపోవును.

'కృత్స్నమ్' — అని చెప్పటంలోని కేవలము తార్కికార్థములనేగాక వస్తు సమస్తాంశంలోని వివార్థములను, అన్ని భూతభవిష్యత్తుద్వార్థములనుగూడ పరమాత్మ ప్రకాశింపజేయుచున్నారని భావము.

అత్మయొక్క ఈ నిర్లేపత్వ, ప్రకాశత్వ, నిర్వ్యాపారత్వాది వ్యతిరేకములను, దగ్గ కారణము తెలిసి ఆ యా దృష్టాంతములను వ్యరింపజేయుద్వారా సాధకుడు తెలిసిన తానవనేయును తాను వాస్తవముగ అట్టి అనంగచైతన్యుడేకాని దేహేంద్రియాది అన వివార్థములు తానని భ్రమయుగా భావింపనవసరము.

ప్ర:- పరమాత్మ ఈ ప్రకారము ప్రకాశింపజేయుచున్నారు?

ఉ:- మార్యుడు మొత్తలోకము ప్రకాశింపజేయుచునట్లు.

॥ క్షేత్రక్షేత్రజ్ఞ అనుగూర్చిన వివరణమునంతటికి కలుపు ఫలితమును వచించి ఈ అధ్యాయము ముగించుచున్నారు—

35. క్షేత్రక్షేత్రజ్ఞయోరేవమన్తరం జ్ఞానచక్షుషా
భూతప్రకృతిమోక్షం చ యే విదుర్యాన్తి తే పరమ్. 35

పదా:- యే = ఎవరు, జ్ఞానచక్షుషా = జ్ఞానదృష్టిచేత, ఏవమ్ = ఈప్రకారముగా, క్షేత్ర క్షేత్రజ్ఞయో = క్షేత్రక్షేత్రజ్ఞలయొక్క, అన్తరమ్ = భేదమును, భూతప్రకృతిమోక్షం చ = భూతములను పరిణామింపజేయుటకు (తమ కారణమైన) ప్రకృతి (అవిద్య) నుండి విముక్తిని పొందుటను, విదుః = తెలిసికొనుచున్నారో, తే = వారు, పరమ్ = పరమాత్మపదమును (మోక్షమును), యాన్తి = పొందుచున్నారు.

భా:- ఎవరు జ్ఞానదృష్టిచేత ఈ ప్రకారముగ క్షేత్రక్షేత్రజ్ఞలయొక్క భేదమును, భూతములను పరిణామింపజేయుటకు (తమ కారణమైన) ప్రకృతి (అవిద్య) నుండి విముక్తిని పొందుటను ఉపాయమును తెలిసికొందురో వారు పరమాత్మపదమును (మోక్షమును) పొందుదురు.

వ్యాఖ్య:- 'ఏవమ్' - (ఈ ప్రకారముగా) - అని చెప్పటంవలన ఈ అధ్యాయమందు వివరించిన దృష్టిప్రకారమే, క్షేత్రక్షేత్రజ్ఞలనుగూర్చిన జ్ఞానమే శ్రేయస్సాధనకే తప్ప ఏమార్యవహారిక మనోబుద్ధ్యాదులనుగూర్చి జ్ఞానము శ్రేయస్సాధనకాదనియు మోక్షమునకు పరిపూర్ణ మనంటి దివియు మనుష్యులు గుర్తెఱిగి భగవద్వ్యామోహాన్ని పోగొట్టుకొని భగవద్ధ్యానము పొందించి తరించవలయుమని.

'అన్తరమ్' - (భేదమును) - పాపాత్మకులందరిలోను దుష్టత్వమును, క్షేత్రక్షేత్ర జ్ఞత్వము కలిపివేయుచున్నారు. 'నీవే దేహము, నీవే మనస్సు, నేను వెలుపలివాడను' - అని ఈప్రకారముగ తమరు క్షేత్రముతో ఐక్యమొంది పోవుచున్నారు. అదియే దుఃఖములకు కారణము అందరిలోనుండియే. వాస్తవముగ తమరు క్షేత్రజ్ఞుడగు ఆత్మయేకాని క్షేత్రముకారు. తాను క్షేత్రముకాకపోవుట (దేహరహితుడు) పాక్షికము క్షేత్రజ్ఞ దేయనియు, క్షేత్రము తనవంటి వేఱనియు, దుఃఖరహితమొందు వది క్షేత్రమేకాని తాను కాదనియు, తానట్లనుకి వేఱుగా పాక్షిగా మన్నాడనియు నిరాకరణచే తెలిసికొని, ఇట్టి జ్ఞానదృష్టిగలిగి ఆ రెండింటి (క్షేత్రక్షేత్రజ్ఞత) విభజించి చూచుటయే ఈ అధ్యాయమందు తెలుపబడిన పోర్ధ.

'భూతప్రకృతిమోక్షం చ' — తమరు అనాదికాలమునుండి ప్రకృతి (మాయ)చే బద్ధులైయున్నారు. ఇపుడు జ్ఞానదీపమంటే చాలమంది విద్యుద్దీపము లొందుటకై యత్నించుచున్నారు. ప్రకృతివిమోచనమే ప్రతిజీవియొక్కయు పరమపురుషార్థము. ప్రకృతి నుండి ఆ ప్రకారము విడుదలను పొందుటయే మోక్షము. మోక్షమనగా ఆకాశమని గాని, పాతాళమునుగాని, లేక మఱియొకచోటుగాని ఉండబడిన వస్తువుకాదు. జ్ఞాన పరమున ఇంతకాలము ప్రకృతితో గూడియున్నతాము, జ్ఞానదృష్టిని పెంపొందించి అజ్ఞాని నుండి (ప్రకృతినుండి) విముక్తిని పొందుటయే మోక్షము. కనుకనే 'జ్ఞానచక్షుషా' అని చెప్పబడినది. కావున ప్రతివారును బంధవిముక్తికై జ్ఞానసాధనము, విచారణా పాయమును, క్షేత్రక్షేత్రజ్ఞ విభేద వివేచనమును తప్పక పొందవలసియున్నారు. వేఱు దారిలేదు. 'నాకేల మోక్షము కలుగలేదు' అని ప్రశ్నించువారు ముందుగా తమకు జ్ఞానసాధనము లభించినదాయని చూచుకొనవలెను. అట్టిజ్ఞానమో, విచారణము ధ్యానము ఇవి భక్తితో సేవించుటవలన, ఆరాధించుటవలన సంప్రాప్తించునందు - (తేషాం సతతయుక్తానాం. . . దదామిబుద్ధియోగం). కాబట్టి భక్తిచే, ఉపాసనచే, వారికా రాది పుణ్యకార్యములచే భగవానుని ప్రీతిచూరగొని, భగవత్కృపచే జ్ఞానసాధనము (బుద్ధియోగమును) బడసి తద్ద్వారా క్షేత్రక్షేత్రజ్ఞల సమ్యగ్భేదమును తెలిసికొని తాను క్షేత్రజ్ఞడేకాని క్షేత్రముకాదని భావించుట వలన మోక్షము పొందవలసి యుండును. దుఃఖరాహిత్యమునకు, పరమానందప్రాప్తికి తప్పు దిద్దుకొనుట తప్పక భగవానుని దివ్యకృపకు అనుపాత్రులగుటకు చెప్పవలసి.

'యే చైవాహం' నే చెందే' — అని 'తు'శబ్ద ప్రయోగముచేయుటవలన, ఎవరైనను సరే, ఏ మతమువారైనను, ఏ ఆశ్రమమువారైనను, ఏ కులమువారైనను, స్త్రీలైనను, శూద్రులైనను పాపయోనులందురని సూచించుటకొరకే 'తు'శబ్దము ప్రయోగింపబడినది. 'తు'శబ్దము వలనే వారందరి మోక్షప్రాప్తిని విస్పష్టముగా బోధించుటకొరకే 'అపి' శబ్దము ప్రయోగింపబడినది. కావున మనుష్యులలో ఈ అంధవిశ్వాసమునందు లేశమాత్రమైనను ఉంచుకొనక, భగవత్ప్రాప్తియందే పరిపూర్ణ విశ్వాసమును ప్రయత్నపూర్వకముగ కలిగియుండి, పరమపదమును ప్రాప్తింపజేయుమని భగవంతుని ప్రార్థింపవలయును.

ప్ర:- మోక్షమనగా నేమి?

జ:- ప్రకృతి (మాయ, అవిద్య) నుండి విముక్తియే.

ప్ర:- అట్టి మోక్షము నెవరు పొందగలరు?

జ:- క్షేత్రక్షేత్రజ్ఞ వివేకమును చక్కగా పెంపొందించుకొనినవారు.

ప్ర:- అట్టి వివేకము దేనిచే పెంపొందును?

జ:- భగవద్గీత, పఠనమునే.

ప్ర:- కాబట్టి మోక్షమెందరికి లభించుచున్నది?

జ:- భగవద్గీత అతి క్షేత్రక్షేత్రజ్ఞ వివేకము చక్కగ పెంపొందించుచున్నది.

ఓమ్

శ్రీ భగవద్గీతాపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జున సంవాదే క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగోనామ

త్రయోదశోధ్యాయః.

ఈ అష్టాదశాధ్యాయాత్మకమైన, బ్రహ్మవిద్యను, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమునందు

ఈ పదమూడవ క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగమను

పదమూడవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

శ్రీ భగవద్గీత

అథ త్రయోదశోధ్యాయః

పదమూడవ అధ్యాయము

గుణత్రయ విభాగయోగము

గుణత్రయ విభాగయోగము

ఈ అధ్యాయములోని పేరులు:-

'గుణత్రయ విభాగయోగము.' సత్త్వరజస్తమస్సులను మూడుగుణములు, వాని స్వభావములు, అవి జీవుని యే ప్రకారము బంధించునది, ఒక్కొక్క జీవుని యందలి యుగ మునుపు దాని దేహోత్పత్తికారణములు గణించియుండుటను, ఆ యా గుణముల వృద్ధియందులుపలన జీవుని కే యే విధములు కలుగునది, ఆ గుణము లన్నిటి దాటిపైనిలిచి గుణాతీతుడగు జీవన్ముక్తి పొందుటకాయుండుటను ఈ మొదలగు విషయములన్నియు విశదముగ వివరించెలుకొన అధ్యాయమునందలది కావున గుణత్రయ విభాగయోగమను పేరు గలిగెను.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు:-

(1) జ్ఞానమహిమ, ప్రకృతిపురుషులవలన జగదుత్పత్తి (1 శ్లో॥ నుండి 4 శ్లో॥ వరకు)

(2) సత్త్వరజస్తమోగుణములయొక్క స్వరూప స్వభావములు (5 శ్లో॥ నుండి 13 శ్లో॥ వరకు)

(3) ఆ యా గుణములయొక్క ఫలితములు (14 శ్లో॥ నుండి 18 శ్లో॥ వరకు)

(4) భగవత్ప్రాప్తికి ఉపాయము (19 శ్లో॥ నుండి 20 శ్లో॥ వరకు)

(5) గుణాతీతుని లక్షణములు (21 శ్లో॥ నుండి 27 శ్లో॥ వరకు)

గుణత్రయవిభాగయోగము

బ్రహ్మణో హి ప్రతిష్ఠాహమమృతస్యావ్యయస్య చ
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ. (14-27)

ఏలయనగా, నేను నాశరహితమును, నిర్వికారమును, శాశ్వతధర్మస్వరూపమును, (దుఃఖమిశ్రితముకాని) నిరతిశయ (అచంచల) ఆనందస్వరూపమును అగు బ్రహ్మమునకు ఆశ్రయమును (అనగా బ్రహ్మముయొక్క స్వరూపమును) అయియున్నాను.

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకు గల సంబంధము:-

క్రిందటి అధ్యాయమున భగవానుడు క్షేత్రక్షేత్రజ్ఞులగూర్చియు, ప్రకృతిపురుషులమగూర్చియు తెలుపుచు 20వ శ్లోకమునందు 'ప్రకృతిసంభవము'లగు త్రిగుణములమ గుఱించి ప్రస్తావించిరి. అక్కడనుండి మూడు శ్లోకములవఱకు ఆగుణసంబంధమైన చర్చయే వడి చివది. ప్రకృతిజనితములగు ఆ సత్త్వరజస్తమోగుణములే జీవుని ఉచ్చనీచజన్మలకు హేతువులనియు 22వ శ్లోకమున చెప్పబడెను. ఇప్పట్టున సహజముగనే శ్రోతకు ఆ గుణములనుగూర్చిన వివరములు తెలిసికొనవలెనని, అవి జీవుని ఏలాగున బంధించునో, వానినుండి విముక్తిపొందగల్గు ఉపాయముల్వెయ్యో యెఱుఁగవలెనని అభిలాష జనించును. ఇక్కారణమున భగవాముడు అర్జునుడు ప్రశ్నించకమునుపే తనంతట తాను ఆగుణములమ గుఱించి వివరముగ చెప్పదలంచియు, క్రిందటి అధ్యాయమున తెలుపబడిన అఖండపరమార్థ జ్ఞానమును ఇంకను విపులముగ బోధింపనెంచియు అట్టి జ్ఞానముయొక్క మహిమను ప్రప్రథమముననే ఉగ్గడించుచు ఈ అధ్యాయమును ప్రారంభించుచున్నారు—

శ్రీ భగవానువాచ—

1. పరం భూయః ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్
యజ్జ్ఞాత్వా మునయః సర్వే పరాం సిద్ధిమితో గతాః. 1

శ్రీ భగవానువాచ = శ్రీ భగవంతుడు పలికిరి.

టీక:- యత్ = దేనిని, జ్ఞాత్వా = తెలిసికొని, సర్వే మునయః = మునులందఱును, ఇతః = ఈ సంసారబంధమునుండి (విడివడి), పరాం సిద్ధిమ్ = సర్వోత్తమమగు మోక్షసిద్ధిని, గతాః = పొందిరో, (తత్ = అట్టి), పరమ్ = పరమాత్మ సంబంధమైనదియు (లేక, శ్రేష్ఠమైనదియు), జ్ఞానానాం = జ్ఞానములలోకెల్ల, ఉత్తమమ్ = ఉత్తమమైనదియు (అగు), జ్ఞానమ్ = జ్ఞానమును, భూయః = మఱల, ప్రవక్ష్యామి = చెప్పచున్నాను.

తా:- శ్రీ భగవంతుడుచెప్పిరి — (ఓ అర్జునా!) దేనిని తెలిసికొని మునులందఱును ఈ సంసారబంధమునుండి (విడివడి) సర్వోత్తమమగు మోక్షసిద్ధినిబడసిరో అట్టి - పరమాత్మవిషయకమైనదియు, జ్ఞానములలోకెల్ల నుత్తమమైనదియునగు జ్ఞానమును మఱల చెప్పచున్నాను.

వ్యాఖ్య:- 'భూయః' (మఱల) — 'క్రిందటి అధ్యాయమున చెప్పబడిన అఖండ జ్ఞానమును మఱల చెప్పచున్నాను వినుము' - అని పలుకుటచే భగవానునకు భక్తుల యెడల యెంత కరుణగలదో, వారిని తరింపజేయవలెనను కుతూహలమెంతకలదో విశదమగు

చున్నది. ఉత్తముడగు గురువు విశ్వాసపాత్రుడగు శిష్యునకు మనస్సునకెక్కుటకై ఒకే బోధను మఱల మఱల చెప్పుచుండును. 'వక్ష్యామి' అని చెప్పక 'ప్రవక్ష్యామి' (లెస్సగా వచించుచున్నాము) అని చెప్పుటవలన ఈ అధ్యాయమందు తెలుపబడిన విషయములు భగవంతునిదృష్టిలో ఎంత ముఖ్యమైనవో యోచించుకొనవచ్చును.

'జ్ఞానానాం జ్ఞాన ముత్తమమ్' — ప్రపంచములో అనేక జ్ఞానములు (భౌతికజ్ఞానము, సంగీతజ్ఞానము, శిల్పజ్ఞానము, గణితజ్ఞానము మున్నగునవి) ఉన్నను, వానియన్నింటిలోను భగవానునిదృష్టిలో ఆధ్యాత్మికజ్ఞానమే సర్వశ్రేష్ఠమైనదని ఈవాక్యముద్వారా, మఱియు 'పరమ్' అను పదముద్వారా స్పష్టమగుచున్నది.

'యజ్జ్ఞాత్వా మునయః సర్వే' — ఈ జ్ఞానమును తెలిసికొని పూర్వము మును లందఱును బంధవిముక్తులైరని ఇట తెలుపబడినది. ఔషధముయొక్క శ్రేష్ఠత్వము రోగులపై అది కలుగజేయు ఫలితముమీద ఆధారపడియుండును. దీని సేవనముచే రోగము శమించినచో ఆ ఔషధము చాల గొప్పదని అర్థము. అట్లే పూర్వము మునులందఱును ఈ జ్ఞానమును సేవించుటవలన బంధరహితులై శాశ్వత మోక్షపదము పొందిరని మఱల తెలుపుటచే ఆ జ్ఞానముయొక్క మహిమ చెల్లడియగుచున్నది. ప్రత్యక్ష ఫలితమును చూపులుద్వారా భగవానుడు జనులకు జ్ఞానమునై పరమ విశ్వాసమును కలుగజేయుచున్నాడు. 'సర్వే' అని చెప్పుటచే ఈజ్ఞానము నెఱింగినవారిలో ఒకరు కూడ ముక్తినొందకయ మిండలేదనియు అందఱును తరించిపోయిరనియు తెలియుచున్నది. అయితే 'మునయః' = (మననశీలురు) అని పేర్కొనుటవలన, వారందఱును తత్త్వమును బాగుగ మననముచేసియే తరించిరిగాని, వాచాజ్ఞానముచే గాదని స్పష్టమగుచున్నది.

'పరాం సిద్ధిమ్' — మోక్షస్థితి అన్నిటికంటెను గొప్పపదవి - అని చెప్పబడుటచే, చిన్న చిన్న ప్రాపంచికపదవులను, గతులను గొప్పగ తలంచి మురిసిపోక వానికంటె ఎన్నియో రెట్లు ఆనందకరమైనట్టి పరమాత్మపదమును జ్ఞానసముపార్జనముద్వారా పొంది ధన్యులు కావలయును.

ప్ర:- భగవానుడు చెప్పలేని జ్ఞానమెట్టిది?

ఉ:- (1) జ్ఞానములన్నిటిలోను ఉత్తమమైనది (2) దాని వెలుఁగుటవలన మునులందఱును మోక్షస్థితిని బడసిరి.

ప్ర:- మోక్షస్థితి యెట్టిది?

ఉ:- ప్రపంచములో అన్నివేదములకంటెను సర్వోత్తమమైనది.

అ॥ జ్ఞానముయొక్క మహిమను ఇంకను తెలియజెప్పుచున్నారు—

2. ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః
సర్గేఽపి నోపజాయన్తే ప్రలయే న వ్యథన్తి చ. 2

పదచ్ఛేదము:- ఇదమ్ = ఈ, జ్ఞానమ్ = జ్ఞానమును, ఉపాశ్రిత్య = ఆశ్రయించి, మమ = నాయొక్క, సాధర్మ్యమ్ = స్వరూపమును (నాతో సమానధర్మమును, నాతో ఐక్యమును), ఆగతాః = పొందినవారై, సర్గే అపి = సృష్టికాలమందును, న ఉపజాయన్తే = పుట్టరు, ప్రలయే = ప్రళయకాలమందును, న వ్యథన్తి చ = బాధపడరు (నశింపరు).

తా:- ఈ జ్ఞానము నాశ్రయించి జనులు నాతో నైక్యమునొందినవారై (నా స్వరూపమును బడసి) సృష్టికాలమున జన్మింపరు. ప్రళయకాలమున నశింపరు. (జనన మరణరహితులై పునరావృత్తిలేక యుందురని భావము).

వ్యాఖ్య:- 'మమ సాధర్మ్యమాగతాః' — జ్ఞానముయొక్క అఖండమహిమను తెలియ జేయుచున్నారు. ఈ జ్ఞానమును తెలిసికొనినవారు సాక్షాత్ భగవంతునితో నైక్యమొంది భగవద్రూపులే యగుచున్నారు. [జ్ఞానేత్వాత్మైవమేమతమ్(7-18)] అని పూర్వమీ భావమునే గీతాచార్యులు వ్యక్తపరచియుండిరి. ఈ జ్ఞానముచే జీవుడు శివుడగుచున్నాడు. భక్తుడు భగవంతుడగుచున్నాడు. 'సాధర్మ్యమ్' అని చెప్పుటవలన జ్ఞాని భగవంతునితో సరిసమానమైన రూపము, ధర్మములు గలిగియుండునని స్పష్టమగుచున్నది. అట్టి స్థితి ఐక్యమువలననే సిద్ధించగలదు. వీలయనిన, సమానధర్మములుగల-అనగా సద్రూపముగల రెండు వస్తువులు ఎచటను ఉండనేరవు. ఒకే సద్వస్తువు లోకమున ఉండగలదు. కాబట్టి జీవుడు జ్ఞానోపార్జనచే పరమాత్మయందు తప్పక లీనమగుచున్నాడని బుజువగుచున్నది. ఆహా! ఎంత గొప్పపదవి! సాక్షాత్ భగవంతుడే తానగుటలో ఎంత ఘనత కలదు! కావున అట్టి మహోన్నతస్థితికై ఈ జీవితమందే యత్నించువాడు ధన్యాతిధన్యుడు.

అయితే అట్టి భగవత్సాయుజ్యమును, సాధర్మ్యమును, బొందుటవలన కలుగు ఫలితమేమి యనిన, అట్టివారు జననమరణరహితులై పునరావృత్తిలేక యుందురు. వారు సృష్టికాలమున జన్మించుటగాని, ప్రళయకాలమున నశించుట, బాధనొందుటగాని లేని వారై - 'పునరపి జననం పునరపి మరణమ్' - అనుదానిని తప్పించుకొనినవారై ఈ సంసారచక్రపరిభ్రమణమునుండి విడివడి పరమానంద మనుభవించుచుందురు. వెయ్యేల! ఆనందరూపులే యగుదురు. (సర్గేఽపి నోపజాయన్తే ప్రలయే న వ్యథన్తి చ). కాబట్టి సంసారవ్యథలనుండి, బాధలనుండి తప్పించుకొనవలెననిన, ఈ ఆత్మజ్ఞానమొకటియే జనులకు శరణ్యమని తెలుచున్నది.

ప్ర:- ఈ జ్ఞానమును బొందుటవలన గలుగు ఫలితమేమి?

ఉ:- ఈ జ్ఞానమును బొందుటచే జనులు (1) భగవంతునితో నైక్యమొందినవారై భగవ

త్స్వరూపులే యగుదురు. (2) మఱియు సృష్టికాలమున జన్మింపరు, ప్రళయకాలమున నాశమొందరు, బాధితులుకారు. (జననమరణరహితు లగుదురని భావము).

ప్ర:- (దీనినిబట్టి) భగవత్సాయుజ్యమును, మోక్షమును బొందుట కుపాయమేమి?

ఉ:- పరమార్థజ్ఞానమును బడయుటయే.

అ॥ ప్రకృతి పురుషులవలననే ఈ జగత్తంతయు ఆవిర్భవించుచున్నదని రెండుశ్లోక ములద్వారా తెలుపుచున్నారు—

3. మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహమ్
సమ్భవ: సర్వభూతానాం తతో భవతి భారత. 3

టీక:- భారత = ఓ అర్జునా!, మహత్ బ్రహ్మ = గొప్పదైన మూలప్రకృతి (మాయ), మమ = నాయొక్క, యోని: = సర్వభూతోత్పత్తిస్థానము (ఉత్పత్తిక్షేత్రము), తస్మిన్ = దానియందు, అహమ్ = నేను, గర్భమ్ = గర్భకారణమైన చైతన్యరూపమగు బీజమును, దధామి = ఉంచు చున్నాను, తత: = అందువలన, సర్వభూతానామ్ = సమస్తప్రాణికోట్లయొక్కయు, సమ్భవ: = ఉత్పత్తి, భవతి = కలుగుచున్నది.

తా:- అర్జునా! గొప్పదైన మూలప్రకృతి (మాయ) నాయొక్క సర్వభూతోత్పత్తి స్థానము. అద్దానియందు నేను గర్భకారణమైన చైతన్యరూపమగు బీజము నుంచుచున్నాను. దానివలన సమస్తప్రాణులయొక్కయు ఉత్పత్తి సంభవించుచున్నది.

వ్యాఖ్య:- ఈ చరాచరజగత్తు, ప్రాణికోట్లు యెట్లుసంభవించుచున్నవి? కేవలము ప్రకృతివలనకాదు. ఏలయనిన, అది జడమైనది. ప్రకృతిపురుషులయొక్క సంయోగము వలననే, అవగా జడమగు ప్రకృతితో చైతన్యరూపుడగు పరమాత్మయొక్క కలయిక చేతనే సృష్టి నిర్వర్తించుచున్నది. కాబట్టి పరమాత్మయే సర్వజీవులకును పిత. ప్రతిజీవి యొక్కయు బీజము వారే. ఈ రహస్యమే ఈశ్లోకమున స్పష్టముగ తెలియజేయబడినది. కాబట్టి ఏ ప్రాణియు, ఏ జీవుడును ఎంతటి అల్పజాతికి జెందినవ్యక్తికిని దిగులుపడక తనమూలము సాక్షాత్ పరమాత్మయేయని నిశ్చయించి, వారిని జేరుటకు, వారిలో లీనమగుటకు (జ్ఞానాదులద్వారా) సర్వయత్నములను గావించవలెను. మఱియు సర్వ ప్రాణులయొక్క బీజ మా పరాత్పరుడే కావున, ఏ ప్రాణినిజూచినను భగవద్భావముగలిగి జీవకారుణ్యము, పరోపకారపారీణత గలిగియుండవలయును.

ప్ర:- సమస్తప్రాణులు ఏ ప్రకారము ఆవిర్భవించుచున్నవి?

ఉ:- ప్రకృతి పురుషులయొక్క సంయోగమువలన.

4. సర్వయోనిషు కౌన్తేయ మూర్తయస్సమ్భవన్తి యా:
తాసాం బ్రహ్మ మహద్యోనిరహం బీజప్రద: పితా. 4

టీక:- కౌన్తేయ = ఓ అర్జునా!, సర్వయోనిషు = (దేవమనుష్యాది) సమస్తజాతులయందును, యా: మూర్తయ: = ఏ శరీరములు, సంభవన్తి = పుట్టుచున్నవో, తాసామ్ = వానికి, మహత్ బ్రహ్మ = మూలప్రకృతి (మాయ), యోని: = కారణము, మాతృస్థానము (తల్లి), అహమ్ = నేను, బీజప్రద: పితా = (చిద్రూప) బీజమునుంచునట్టి తండ్రిని.

తా:- అర్జునా! (దేవమనుష్యాది) సమస్తజాతులందును ఏశరీరము లుద్భవించు చున్నవో, వానికి మూలప్రకృతి (మాయ) యే మాతృస్థానము (తల్లి). నేను బీజము నుంచునట్టి తండ్రిని.

వ్యాఖ్య:- క్రిందటి శ్లోకమునవలెనే ఈశ్లోకమునగూడ ప్రపంచమునగల సమస్త ప్రాణులు భగవత్స్వరూపులేయని స్పష్టీకరించబడినది. వారికి ప్రకృతియే తల్లి, పరమాత్మయే తండ్రి.

అ॥ ప్రకృతినుండియే (సత్త్వరజస్తమస్సులను) గుణము లావిర్భవించినవనియు జీవుని బంధమున కవియే కారణములనియు వేర్కొనుచున్నారు—

5. సత్త్వం రజస్తమ ఇతి గుణా: ప్రకృతిసమ్భవా:
నిబధ్నన్తి మహాబాహో దేహే దేహినమవ్యయమ్. 5

టీక:- మహాబాహో = గొప్పభుజములుగల ఓ అర్జునా!, ప్రకృతిసమ్భవా: = ప్రకృతివలన బుట్టిన, సత్త్వం రజస్తమ ఇతి = సత్త్వము, రజస్సు, తమస్సు అను, గుణా: = గుణములు, అవ్యయమ్ = నాశరహితుడైన, దేహినమ్ = ఆత్మను, దేహే = దేహమునందు (లేక, దేహమునకు), నిబధ్నన్తి = బంధించుచున్నవి.

తా:- గొప్పభుజములుగల ఓ అర్జునా! ప్రకృతివలనబుట్టిన సత్త్వరజస్తమోగుణములు మూడును నాశరహితుడైన ఆత్మను దేహమునందు (లేక, దేహమునకు) బంధించి వైచుచున్నవి.

వ్యాఖ్య:- సత్త్వరజస్తమోగుణములు మూడును ప్రకృతివలన కలిగినవి. అవి ఆత్మకు లేవు. ఆత్మ నిర్గుణుడు. గుణాతీతుడు. అయినను, జీవుడు తన యథార్థస్వరూప మగు ఆత్మను విస్మరించి, తాను సత్త్వాదిగుణయుతుడని భావించి ఆ గుణములతో తాదాత్మ్యమునొందుచు దేహమునందు, సంసారమునందు బంధితుడగుచున్నాడు. ఆ మూడు గుణములలో ఏ ఒక్కగుణమున్నవ్యక్తికిని జీవు డింకను ప్రకృతి (మాయ) యందే యున్నాడనియు, మాయాతీతుడగు ఆత్మ నింకను చేరలేదనియు తెలిసికొనవలసి

యుండును. జీవుని బంధించుచున్నది. ఈ మూడు గుణములేయని యిచట స్పష్టముగ చెప్పబడినందున వానినుండి సత్వరముగ విడుదలబొందుటకై యాత డహర్నిశము, ప్రయత్నవరుడు కావలసియున్నది. ఇచట రజస్తమస్సులతోబాటు సత్త్వగుణముకూడ జీవుని బంధించుచున్నదని ఏల చెప్పబడినదనగా, పూర్ణనిస్సంకల్పస్థితియందు, లేక నిర్వికల్పావస్థయందు ఏ గుణమున్ను ఉండదుకావునను, అది సత్త్వగుణమునుగూడ దాటిన నిర్వికారావస్థ అయియున్నందువలనను, అత్తఱి సత్త్వగుణమున్ను ఒకానొక బంధనముగనే యుండును. అయితే ప్రారంభములో రజస్తమస్సులనుదాటి ముందు సత్త్వగుణావస్థను కలుగజేసికొని ఆపిదప దానినిగూడ దాటి పూర్ణనిర్వికల్పస్థితిని జేరవలసియున్నది. అదియే మోక్షము.

'మహాబాహో' — ఓ అర్జునా! నీ భుజవరాక్రమముచే బాహ్య శత్రువుల నెట్లు వరిమార్చుచున్నావో, అట్లే నిన్ను బంధించు నీ అంతఃశత్రువులగు త్రిగుణములను నిర్జించి, బంధవిముక్తుడవై ఆత్మసామ్రాజ్యాధిపత్యము నొందుము — అని 'మహాబాహో' అను సంబోధనచే అర్జునునకు తెలిపినట్లైనది.

'దేహే దేహిన మవ్యయమ్' — 'దేహమందు' అని చెప్పినందువలన ఆత్మ భగవానుడు, నాశరహితుడగు వరంజ్యోతి, అతిసమీపమగు దేహమందు అధివసించుచున్నాడని స్పష్టమగుచున్నది. కావున, తీవ్రవరిశోధనచే, విచారణచే ఆతనిని ఈ దేహమందే కనుగొని తరింపవచ్చును. మఱియు 'అవ్యయమ్' అనుటవలన దేహాదులు నశించుచున్నను ఆత్మ నశింపడని స్ఫురించుచున్నది. ప్రపంచములోని సమస్తదృశ్యపదార్థములు 'వ్యయములు' — నశ్వరములు. ఆత్మయొకడే అవ్యయుడు — శాశ్వతుడు. కావున ప్రతివారును వారు ఏ స్థితియందున్నది ఒకింత విచారించుకొని, దేహమందా, లేక దేహియందా నిశ్చయించుకొని, దేహమందైనచో త్రిగుణములను క్రమక్రమముగ రహిత మొనర్చుకొని ఎట్టకేలకు దేహియగు వరమాత్మయందు చేరవలయును. అదియే జన్మసార్థకత.

ప్ర:- ఆత్మ యెట్టివాడు?

ఉ:- నాశరహితుడు (అవ్యయుడు)

ప్ర:- తాను వాస్తవముగ అట్టి నాశరహితుడగు ఆత్మయైయున్నప్పటికిని అజ్ఞానవశమున జీవుడు నేనిచే బంధింపబడుచున్నాడు?

ఉ:- సత్త్వరజస్తమోగుణములచే.

ప్ర:- ఆ గుణములు వేనినుండి జనించినవి?

ఉ:- ప్రకృతినుండి (ప్రకృతినమ్యవా)

ప్ర:- కావున జీవుడు బంధరహితుడగుటకు మార్గమేమి?

ఉ:- త్రిగుణములను దాటి ఆవలనున్న పరమాత్మను జేరుటయే.

అ॥ ఇక సత్త్వాదిగుణములలో ఒక్కొక్క దానియొక్క స్వరూపస్వభావములను క్రమముగ మూడు శ్లోకములద్వారా తెలుపుచున్నారు. మొట్టమొదట సత్త్వగుణమును గూర్చి వేర్కొనుచున్నారు —

6. తత్ర సత్త్వం నిర్మలత్వాత్ప్రకాశకమనామయమ్
సుఖసఙ్గేన బధ్నాతి జ్ఞానసఙ్గేన చానఘ. 6

టీక:- అనఘ = పాపరహితుడవగు ఓ అర్జునా!, తత్ర = ఆ సత్త్వాదిగుణములలో, సత్త్వమ్ = సత్త్వగుణము, నిర్మలత్వాత్ = స్వచ్ఛమైనదగుటవలన, ప్రకాశకమ్ = ప్రకాశమును గలుగజేయునదియు, అనామయమ్ = ఉపద్రవము లేనిదియు (అగుచు), సుఖసఙ్గేన = (ఇంద్రియ) సుఖమునందలి ఆసక్తిచేతను, జ్ఞానసఙ్గేన చ = (వృత్తి) జ్ఞానమునందలి ఆసక్తిచేతను, బధ్నాతి = (జీవుని) బంధించుచున్నది.

తా:- పాపరహితుడవగు ఓ అర్జునా! ఆ సత్త్వాదిగుణములలో సత్త్వగుణము నిర్మలమైనదగుటవలన ప్రకాశమును గలుగజేయునదియు, ఉపద్రవములేనిదియు (అగుచు) (ఇంద్రియ) సుఖమునందలి యాసక్తిచేతను, (వృత్తి) జ్ఞానమునందలి ఆసక్తిచేతను జీవుని బంధించుచున్నది.

వ్యాఖ్య:- గుణములు మూడును ప్రకృతి (మాయా) జన్యములగుటవలనను, సత్త్వగుణముకూడ అందు చేరియుండుటవలనను అదియు మాయయొక్క ఒకానొక భాగమే అయియున్నది. అయితే శుద్ధభాగము. అది నిర్మలమగుటచే తక్కినరెండిటి కంటెను శ్రేష్ఠమైనది. కావున వాంఛనీయమైనదే. కాని పూర్ణాత్మస్థితియం దదియు ఒకానొక అడ్డే అయియున్నది. దీపమునకు నల్లటి గాజుచిమ్నితొడిగినచో నెట్లుండునో ఎఱ్ఱటిది తొడిగిన నెట్లుండునో, తెల్లటిది తొడిగిన నెట్లుండునో, ఈ గుణములచే నావృతమైన ఆత్మయు ఆ యా గుణములచే నావృతమగునపుడు అట్లుండునని తెలిసికొనవచ్చును. తెల్లటిచిమ్ని నిర్మలముగానున్నప్పటికిని, అదియు ఒకానొక ఆవరణమే యగును. అట్లే సత్త్వగుణమున్ను సుఖాసక్తిచేతను, జ్ఞానాసక్తిచేతను ఆత్మను బంధించుచున్నదని యిట తెలుపబడినది. 'నేను సుఖవంతుడను' అను దేహేంద్రియాది క్షేత్రధర్మమైన సుఖమును ఆత్మయం దారోపించుట యను సుఖసంసక్తిచేతను, ప్రపంచవిషయమైన, లేక, పాండిత్య విషయమైన వృత్తిరూపమగు అంతఃకరణధర్మమును ఆత్మయం దారోపించుట యను (వృత్తి) జ్ఞానసంసక్తిచేతను ఆ సత్త్వగుణము ఆత్మను బంధించుచున్నది. కావున అద్దానినిగూడ దాటి ఆ బంధమునుగూడ వదలించుకొని కేవలాత్మస్థితిని బడయుమని అర్జునునకు భగవానుడు బోధించుచున్నారు.

'అనఘ' — 'అఘము' (పాపము) లేనివాడు అనఘుడు. పాపరాహిత్యము, నిర్మల చిత్తత్వము బ్రహ్మవిద్యోపదేశమునకు అర్హత అయియున్నది. అట్టి అర్హతను అర్జునుడు బడసెనని ఈ 'అనఘ' అను సంబోధనచే వ్యక్తమగుచున్నది.

ప్ర:- సత్త్వగుణమెట్టిది?

ఉ:- (1) నిర్మలమైనది (2) ప్రకాశింపజేయునది (3) ఉపద్రవములేనిది.

ప్ర:- అయితే అది యే ప్రకారము జీవుని బంధించుచున్నది?

ఉ:- (ఇంద్రియ) సుఖానక్తిచేతను, (వృత్తి) జ్ఞానానక్తిచేతను బంధించుచున్నది.

ప్ర:- కావున ఫలితాంశమేమి?

ఉ:- జీవుడు ప్రయత్నపూర్వకముగ ఆ సత్త్వగుణమునుగూడ దాటి కేవలాత్మస్థితిని బడయవలెను, అదియే మోక్షము.

అ|| ఇక రజోగుణమును గుఱించి తెలుపుచున్నారు —

7. రజో రాగాత్మకం విద్ధి తృష్ణాసఙ్గసముద్భవమ్
తన్నిబధ్నాతి కౌన్తేయ కర్మసఙ్గేన దేహినమ్. 7

టీక:- కౌన్తేయ = ఓ అర్జునా!, రజః = రజోగుణము, రాగాత్మకమ్ = దృశ్యవిషయముల యెడల ప్రీతినిగలుగజేయునదియు, తృష్ణాసఙ్గసముద్భవమ్ = తృష్ణను (కోరికను), ఆసక్తిని కలుగజేయునదియు (అని), విద్ధి = ఎఱుఁగుము, తత్ = ఆ రజోగుణము, కర్మసఙ్గేన = కర్ములందలి ఆసక్తిచేత (కర్మసంబంధముచేత), దేహినమ్ = ఆత్మను (జీవుని), నిబధ్నాతి = లెస్సగ బంధించుచున్నది.

తా:- ఓ అర్జునా! రజోగుణము దృశ్యవిషయముల యెడల ప్రీతినిగలుగ జేయునదియు, తృష్ణను (కోరికను), ఆసక్తిని గలుగజేయునదియు (అని) యెఱుఁగుము. అయ్యది కర్ములందలి ఆసక్తిచేత (కర్మసంబంధముచేత) ఆత్మను (జీవుని) లెస్సగ బంధించివేయుచున్నది.

వ్యాఖ్య:- లభింపని వస్తువునందలి అభిలాషయే తృష్ణ. లభించినదానియందలి అభిమానమే సంగము. ఈ తృష్ణాసంగముల రెండిటిని రజోగుణము గలుగజేయుచున్నది. మఱియు అనేక దాంభ్యాడంబర కర్మలంచేతము, విషయాసక్తిచేతను, ఖ్యాతినార్జించవలెనను ప్రయత్నములచేతము, ఇంకను దృశ్యసంబంధములైన వివిధ క్రియాకలాపముల చేతను రజోగుణము జీవుని బంధించివైచుచున్నది. 'నిబధ్నాతి' — సత్త్వగుణమును గూర్చి చెప్పినపుడు 'బధ్నాతి' అని చెప్పి, రజోగుణ, తమోగుణములను వర్ణించునపుడు

'నిబధ్నాతి' యని పేర్కొనుట గమనింపదగినది. రజోగుణ, తమోగుణములు జీవుని లెస్సగ బంధించివేయునని భావము.

ప్ర:- రజోగుణ మెట్టిది?

ఉ:- (1) దృశ్యవిషయములపై ప్రీతిని గలుగజేయునది (2) తృష్ణను (కోరికను), ఆసక్తిని జనింపజేయునది.

ప్ర:- అది యే ప్రకారము జీవుని బంధించుచున్నది?

ఉ:- (1) విషయాసక్తిచేతను (2) కర్మసంబంధముచేతను బంధించుచున్నది.

ప్ర:- కాబట్టి ఫలితాంశమేమి?

ఉ:- బంధకరమగు అట్టి రజోగుణమును ప్రయత్నపూర్వకముగ తొలగించుకొనవలెను.

8. తమస్త్వజ్ఞానజం విద్ధి మోహనం సర్వదేహినామ్
ప్రమాదాలస్య నిద్రాభిస్తన్నిబధ్నాతి భారత. 8

టీక:- భారత = ఓ అర్జునా!, తమః తు = తమోగుణమున్నచో, అజ్ఞానజమ్ = అజ్ఞానము వలన గలుగునదియు, సర్వదేహినామ్ = సమస్తప్రాణులకును, మోహనమ్ (ఇతి) = మోహము (అవివేకము)ను గలుగజేయునదియును (అని), విద్ధి = ఎఱుఁగుము, తత్ = అది, ప్రమాదాలస్య, నిద్రాభిః = మఱపు (లేక వరాకు), సోమరితనము, నిద్ర మొదలగువానిచే, నిబధ్నాతి = లెస్సగ బంధించుచున్నది.

తా:- ఓ అర్జునా! తమోగుణము అజ్ఞానమువలన కలుగునదియు, సమస్తప్రాణులకును మోహమును (అవివేకమును) గలుగజేయునదియునని యెఱుఁగుము. అయ్యది మఱపు (వరాకు), సోమరితనము, నిద్ర మొదలగువానిచే జీవుని లెస్సగ బంధించివేయుచున్నది.

వ్యాఖ్య:- తమోగుణము అజ్ఞానజనితమైనది. అది జీవుని మోహపెట్టి అతనికి అవివేకమును గలుగజేసి సంసారమునబడవైచి బంధించుచున్నది. దట్టమగు మేఘము సూర్యుని గప్పిన చందమునను, నల్లటి గాఢచీఁకటి దీవమునకు వెట్టిన చందమునను ఉండును తమోగుణావృతుడగు జీవుని వరిస్థితి. 'సర్వదేహినామ్' అని చెప్పుటవలన వివేకవంతులను, ఆత్మజ్ఞానయుతులనుదవ్వ తక్కినవారినందఱిని అది ఆవరించుచునే యుండునని గ్రహించవలెను. ముముక్షువులకు వారి వారి ప్రయత్నతీవ్రతనుబట్టి అది క్రమముగ తొలగిపోవుచుండును. అయితే ఒకనికి తమోగుణము ఉన్నదా, లేదాయని తెలిసికొనుట ఎట్లు? మత్తు, సోమరితనము, అతినిద్ర, అజాగ్రత, బద్ధకము మున్నగునవి ఎవనికుండునో, అతనికి తమోగుణము మూర్తిగ కలదనియే గ్రహించవలెను. అట్టి లక్షణములను ముందుగనే తెలిసికొని, వానిని నివారించుటద్వారా అంధకారసదృశమగు

ఆ తమోగుణమును వ్యాపదయుముముండి దూరముగ పారద్రోలవలెను. ఏలయనిన, శం తమోగుణ, రజోగుణములు తీవ్రమై గట్టిగ బంధించివైచి సంసారగర్తమున పడవైచి దైవమున కాతని దూరునిగ చేయుచున్నవి (నిబధ్నాతి). కాబట్టి ముముక్షువులు వాని నెట్టయుమున కదుఱాగరూకులై మెలగవలెను.

'భారత' — (భరతవంశమందు జన్మించిన ఓ అర్జునా!) అను శం సంబోధనపదము ఈ అధ్యాయమున వెక్కి-తూర్పు వాడబడుట గమనింపదగినది. ఎట్లనిన —

(1) సంభవం సర్వభూతానాం తతో భవతి భారత (14-3)

(2) ప్రమాదాలస్యనిద్రాభిస్తన్నిబధ్నాతి భారత (14-8)

(3) సత్త్వం సుఖే సంజయతి రజ: కర్మణి భారత (14-9)

(4) రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత (14-10)

(5) రజస్యేతాని జాయన్తే వివృద్ధే భరతర్షభ (14-12)

ఈ ప్రకారముగ ఒక అధ్యాయములో ఒక సందర్భమున 'భారత' అను పదమును ఇన్నిపార్లు ప్రయోగించుటలో ఏదైన విశేషముండియే యుండవలెను. అదియేది యనిన 'భ' అనగా ప్రకాశము (జ్ఞానము); అర్థావియందు 'రతం' — అనెక్తుడవు కమ్ము — అను అర్థము శం పదముద్వారా అర్జునునకు మాపించబడుచున్నది. 'ఓ అర్జునా! ప్రకాశస్వరూపమై, త్రిగుణాతీతస్వభావమై, అతి విర్మలమైనట్టి దివ్యస్వరూప మును జ్ఞానమునకు తెచ్చుకొనుము. నీవు అందకారరూపములగు శం త్రిగుణములతో తీవనాడవు కావు. అవి మాయా (ప్రకృతి) జన్యములు. నీవో తద్విలక్షణుడవు. జ్ఞాన ప్రకాశవిగ్రహానందస్వరూపుడవు. కావున అట్టి ప్రకాశరూపవిజాత్మతత్త్వమున స్థితుడవై త్రిగుణాతీతుడవై వెలుగుము' అని హెచ్చరించుటకై కాబోలు ఇన్నిపార్లు 'భారత' అను పదమును భగవానుడు ప్రయోగించెను.

ప్ర:- తమోగుణము దేనినుండి పుట్టినది?

ఉ:- అజ్ఞానమునుండి.

ప్ర:- దాని స్వరూపమేమి?

ఉ:- అది మిథ్యజ్ఞానమును మోహమును (అవివేకమును) గలుగజేయును.

ప్ర:- ఏ రూపమున అయ్యది జీవుని బంధించును?

ఉ:- మైమరపు, పిచ్చి, పొరపాటుతనము, బద్ధకము, అతినిద్ర మున్నగువానిచే బంధించును.

ఆ॥ శం ప్రకారముగ మూడుగుణములు జీవుని ఏలాగున బంధించునో తెలిపి శ్ర ఆ గుణములయొక్క లక్షణములను వేర్వేనుచున్నారు —

9. సత్త్వం సుఖే సఞ్జయతి రజ: కర్మణి భారత
జ్ఞానమావృత్య తు తమ: ప్రమాదే సఞ్జయత్యుత. 9

చీ:- భారత = ఓ అర్జునా!, సత్త్వమ్ = సత్త్వగుణము, సుఖే = సుఖమునందు, సఞ్జయతి = వేర్చుచున్నది (కలుపుచున్నది), రజ: = రజోగుణము, కర్మణి = కర్మమునందు, (సంజయతి = వేర్చుచున్నది), తమ: తు = తమోగుణమో, జ్ఞానమ్ = జ్ఞానమును (వివేకమును), ఆవృత్య = కప్పి, ప్రమాదే = ప్రమాదమునందు (పొరపాటునందు), సఞ్జయతి = వేర్చుచున్నది, ఉత = ఆశ్చర్యము!

తా:- ఓ అర్జునా! సత్త్వగుణము సుఖమునందును, రజోగుణము కర్మమునందును, తమోగుణము జ్ఞానమును (వివేకమును) కప్పివై ప్రమాదము (పొరపాటు) నందును వేర్చుచున్నవి (కలుపుచున్నవి), ఆశ్చర్యము!

వ్యాఖ్య:- ఇంతవరకు చెప్పిన రామములనే దోషనాదార్ఢ్యముకొఱకై మఱల తెలిపి చెప్పుచున్నారు. సత్త్వగుణము ప్రాపంచికసుఖమునందును, రజోగుణము ప్రాపంచిక కర్మయందును, తమోగుణము విద్రాప్రమత్తతలయందును జీవుని వేర్చుచున్నవి.

జీవుని సత్త్వగుణము ఆవరించినచో దీనముపై గాఢ చిమ్మ దోర్లించివేయుండును.

- రజోగుణము - దీనముపై అంతకంగించి దోర్లించివేయుండును.

- తమోగుణము - దీనముపై కుండ దోర్లించివేయుండును.

ఈ శ్రీరామకృష్ణవరమహంస ఒక సందర్భమున తెలిపియుండిరి. కావున మూడును జ్ఞానదీపమును, అజ్ఞదీపమును ఏదోవిధముగ కప్పునవే అయియుండుటచే వానిని దాటి పై అత్మస్థానమును జీవుడు చేరవలసియున్నది. శం త్రిగుణముల వ్యవహారమును తాచియు, నిత్యనిర్మలుడగు జీవుడు వానికి వశుడై ప్రవర్తించుట తాచియు దగ వాని దాశ్చర్యమును వెలిబుచ్చుచున్నాడని 'ఉత' (ఆశ్చర్యము) అను పదముచే వ్యక్తమగుచున్నది.

ఆ॥ ఈ గుణములనుగూర్చియే ఇంకను వివరముగ చెప్పుచున్నారు —

10. రజస్తమశ్చాభిభూయ సత్త్వం భవతి భారత
రజస్సత్త్వం తమశ్చైవ తమస్సత్త్వం రజస్తథా. 10

పదవిభాగము:- భారత = ఓ అర్జునా!, సత్త్వమ్ = సత్త్వగుణము, రజః = రజోగుణము, తమః = తమోగుణము, అభిభూయ = అణచి, భవతి = కలుగుచున్నది (ప్రవర్తించుచున్నది), రజః = రజోగుణము, సత్త్వమ్ = సత్త్వగుణము, తమః చ = తమోగుణము, (అభిభూయ = అణచి), (భవతి = కలుగుచున్నది), తదా = అప్పుడు, తమః = తమోగుణము, సత్త్వమ్ = సత్త్వగుణము, రజః చ ఏవ = రజోగుణము, (అభిభూయ = అణచి), (భవతి = కలుగుచున్నది.)

తాత్పర్యము:- ఓ అర్జునా! సత్త్వగుణము (బలముగలిగియుండునపుడు) రజోగుణ, తమోగుణ మిశ్రమము అణగద్రొక్కి ప్రవర్తించును. అట్లే రజోగుణము సత్త్వగుణ, తమోగుణములను; తమోగుణము సత్త్వగుణ, రజోగుణములను అణగద్రొక్కి ప్రవర్తించును.

వ్యాఖ్య:- (సత్త్వాది) త్రిగుణములందును ఎయ్యది జీవునియందు అధికముగా నుండునో, అది తక్కినవానిని అణగద్రొక్కి వర్తించుచుండును. కావున పాడుకురు మొట్టమొదట సత్త్వగుణమును బాగుగ వర్ధనొంది దానిచే రజోగుణ తమోగుణము లను త్రొక్కివైచి, అపిదప ఆ సత్త్వగుణమునుగూడ దాటి నిర్గుణపరమాత్మస్థానమును పొందవలయును.

॥ ఏ గుణము జీవునియందు అధికముగానున్నదో తెలిపికొనుటకు గుణములు మూడు శ్లోకములద్వారా వచించుచున్నారు. మొదట సత్త్వగుణమునుగూర్చి తెలుపుచున్నారు —

11. సర్వద్వారేషు దేహేఽస్మిన్ ప్రకాశ ఉపజాయతే
జ్ఞానం యదా తదా విద్యాద్వివృద్ధం సత్త్వమిత్యుత. **11**

పదవిభాగము:- యదా = ఎప్పుడు, అస్మిన్ దేహే = ఈ శరీరమునందు, సర్వద్వారేషు = శ్రోత్రము మొదలగు ఇంద్రియములనెడు సమస్తద్వారములందును, ప్రకాశః = ప్రకాశరూపమగు (జ్ఞానవృద్ధిరూపము), జ్ఞానమ్ = జ్ఞానము, ఉపజాయతే = కలుగుచున్నదో, తదా = అప్పుడు, సత్త్వమ్ = సత్త్వగుణము, వివృద్ధమ్ = వృద్ధినొందియున్నదని, విద్యాత్ = తెలిసికొనవలెను.

తాత్పర్యము:- ఎప్పుడీ శరీరమునందు శ్రోత్రాది ఇంద్రియద్వారములన్నిటియందును ప్రకాశ రూపము (జ్ఞానవృద్ధిరూపము) జ్ఞానము కలుగుచున్నదో, అప్పుడు సత్త్వగుణము బాగుగ వృద్ధినొందియున్నదని తెలిసికొనవలెను.

వ్యాఖ్య:- ఒక్కొక్కగుణము అధికముగానున్నప్పుడు జీవుడు ఒనర్చు కర్మములున్నూ, దాని ఫలములుగనే యుండును. అతడు చుట్టును ఆహారము, మాట్లాడు పద్ధతి, పనులు మొదలు ఆ గుణము మనుపరించియే యుండును. అనగా సత్త్వగుణము అభివృద్ధినొందియున్నపుడు జీవునియొక్క మనస్సు చర్యలు సాత్వికముగ, ప్రకాశయుతముగ, జ్ఞానసంపన్నముగనుండును. ఒక మనుజు బాగుగ వెండియున్నపుడు దానిని ఎక్కడ కొంత

చూచినను తీసిగనే యుండునుగదా! సత్త్వగుణయుతుడు మాట్లాడునపుడు ప్రశాంతముగ మాట్లాడును. చుట్టును చుట్టును సాత్వికాహారమునే భుజించును. చదువునపుడు ఉత్తమగ్రంథములనే చదువును. ఆలోచించునపుడు చక్కని విశ్వాసములనే ఆలోచించును. ఈ సత్యమే ఈ శ్లోకమునందు చెప్పబడినది. ఈ ప్రకారముగ ప్రశాంతత, జ్ఞానప్రకాశము మనుష్యేంద్రియములనుండియు ఎపుడు వెల్లివిరియునో, అపుడా వ్యక్తి యందు సత్త్వగుణము అధికముగానున్నదని నిండుగ గ్రహించవచ్చును. దినదినప్రతి ఒకడు పాడవడుటందు అభివృద్ధినొందినది లేనిది స్పష్టముగా తెలిసికొనుటకు అవకాశమేర్పడు చున్నది. వాని ఆచరణ చూచినచాలును. వాని ఇంద్రియ ప్రవృత్తులు చూచినచాలును. భగవానుడు ఈ శ్లోకమునందును, రాబోవు రెండు శ్లోకములందును జీవుని చరిత్రకర్ర, అంతస్సు కనిపెట్టుటకు చక్కని కొలత మస్తువు (Meter) ను ప్రసాదించెను. వారివారి ఆచరణమే ఆ కొలతపాదనము. కాబట్టి ప్రతివారును తమతమ దైనిక ఆచరణము పరీక్షించుకొనుచు తమయం దేగుణము ప్రవృద్ధమై యున్నదియో బాగుగ కనిపెట్టి పాదనాశయమునే తమమ్మునుండి రజస్సునకు, రజస్సునుండి సత్త్వమునకు, సత్త్వము నుండి విశుద్ధసత్త్వమునకు శీఘ్ర గుణాభివృద్ధికై మారుటకై ప్రయత్నించవలయును. సత్త్వగుణమునకు విపరీతమని దుష్టాంతముగ చెప్పవచ్చును.

ప్ర:- సత్త్వగుణము అధికముగా నున్నపుడు జీవుడెట్లుండును?

ఉ:- అతని సమస్త ఇంద్రియద్వారములనుండి అత్యుజ్జ్వల ప్రకాశరూపమగు జ్ఞానము, సాత్విక వెల్లివిరియుచుండును. అట్టి స్థితి యొనరించిన మండలినో సత్త్వగుణ మాశ్రయించియో రవవ్యక్తి నొందియున్నదని గ్రహించవచ్చును.

॥ రజోగుణము అధికముగ నున్నపుడు జీవుడెట్లుండునో తెలియజేయు చున్నారు—

12. లోభః ప్రవృత్తిరారంభః కర్మణామశమః స్పృహా
రజస్యేతాని జాయన్తే వివృద్ధే భరతర్షభ. **12**

పదవిభాగము:- భరతర్షభ = భరతకులశ్రేష్ఠుడవగు ఓ అర్జునా!, రజసి = రజోగుణము, వివృద్ధే (సతి) = వృద్ధి నొందినపుడుగనుండగా, లోభః = లోభత్వము, ప్రవృత్తిః = కార్యములందు ప్రవృత్తి, కర్మణామ్ = (కామ్య, మిశ్ర) కర్మములయొక్క, ఆరంభః = ప్రారంభింపబడుట, అశమః = మనస్శాంతిలేకపోవుటయు (శీఘ్ర ఇంద్రియనిగ్రహము లేకుండుటయు), స్పృహా = ఆశ (అను), ఏతాని = ఈ లక్షణములు, జాయన్తే = పుట్టుచున్నవి.

తాత్పర్యము:- భరతకులశ్రేష్ఠుడవగు ఓ అర్జునా! రజోగుణ మభివృద్ధినొందియున్నపుడు మను జులయందు లోభత్వము, కార్యములందు ప్రవృత్తి, (కామ్య, మిశ్ర) కర్మములను ప్రారంభించుట, మనశ్శాంతి లేకుండుట (శీఘ్ర ఇంద్రియనిగ్రహము లేకుండుట), ఆశ అను వివి పుట్టుచుండును.

వ్యాఖ్య:- రజోగుణ మభివృద్ధిపొందినవుడు మనుజుడు ఏపనో చేసిపోవి కర్మంను, వ్యవహారములను చైనపేకొనుచుండును. తత్ఫలితముగ అతనికి శాంతి యుండదు. ప్రవృత్తియందే ఎల్లపు డాసక్తి గొనుచుండునుగాని నివృత్తియందుగాదు. అతడు తిను అహారమున్ను రాజసముగనేయుండును. వడక, మాటలుకూడ రాజసముగనే యుండును. అతని వ్యాపారము దనేక విషయాశలు తిరుగాడుచుండును. ఇంద్రియ నిగ్రహ మాతనికి సాధ్యము. మామిడికాయ వక్వముకాకుండ పుల్లగానున్నస్థితికి ఈ రజోగుణయుతుని పోల్చవచ్చును. మఱియు రజోగుణమునకు రావడానురుని దృష్టాంతముగ చెప్ప వచ్చును. ఈ శ్లోకమువందు రజోగుణముకలవారికి శాంతియుండదని తెలుపబడినందు వలన, శాంతిపొందుటకు మార్గము రజోగుణమున వ్యాపారములనుండి తొలగించుటయే యని స్పష్టమగుచున్నది.

ప్ర:- రజోగుణము అభివృద్ధిపొందియున్నపుడు తీరుచెల్లుండును?

ఉ:- అత్తవి యూతడు (1) లోభత్వము (2) కార్యములందు ప్రవృత్తి (3) (కామ్య కర్మల) కర్మము ప్రారంభించుట (4) మనశ్శాంతిలేకుండుట (5) విషయాశ — అను పీని గలిగియుండును. కావున ఈ లక్షణము లెవియందుండునో వానియందు రజోగుణము అధికముగ మున్నదని గుర్తించవచ్చును.

ప్ర:- శాంతి యెవరికి లభించును?

ఉ:- రజోగుణ, తామోగుణములు తొలగినవారికి.

అ॥ ఈ తామోగుణాభివృద్ధియందు తీరుచెల్లుండునో వచించుచున్నారు —

13. అప్రకాశోఽప్రవృత్తిశ్చ ప్రమాదో మోహ ఏవ చ
తమ స్యేతాని జాయన్తే వివృద్ధే కురునన్దన. 13

ప్రతి:- కురునన్దన = కురువంశీయుడవగు ఓ అర్జునా!, తమసి = తామోగుణము, వివృద్ధే (సతి) = అభివృద్ధిపొందినవడగుచుండగా, అప్రకాశ: = అవివేకము (బుద్ధిమాంద్యము), అప్రవృత్తిశ్చ = సోమరితనమున్ను (అజ్ఞానమున్ను), ప్రమాద: = అజాగ్రత (పరాకు, పొరపాటు), మోహ ఏవ చ = అజ్ఞానమున్ను (మూఢత్వము, లేక విపరీతజ్ఞానము), ఏతాని = (ఈ) అని, జాయన్తే = కలుగుచున్నవి.

తా:- కురువంశీయుడవగు ఓ అర్జునా! తామోగుణము అభివృద్ధిపొందినవడగుచుండగా మనుజునియందు అవివేకము (బుద్ధిమాంద్యము), సోమరితనము, అజాగ్రత, అజ్ఞానము (మూఢత్వము, లేక విపరీతజ్ఞానము) అనునివి కలుగుచున్నవి.

వ్యాఖ్య:- తామోగుణ మభివృద్ధిపొందినవుడు జీవునియందు మత్తు, సోమరితనము, [illegible] లక్షణములు గోచరించుచుండును. అనని అట్టి

పనిచేయుములుండును, మాటలుండును ఈ తమోగుణమే వ్యక్తమగుచుండును. మరియు మామిడికాయకు ఈ తామోగుణస్థితిని పోల్చవచ్చును. మఱియు కుందేర్దని ఈ గుణమునకు దృష్టాంతముగ చెప్పవచ్చును. ప్రతివారును తమ తమ వ్యాపారములను పరిశోధించుకొని తమయం దేగుణముయొక్క లక్షణములున్నవో పరీక్షించుకొని వాని నాశనయముచే క్రమముగ తుర్దుస్థితిని బడయుటకై యత్నించవలెను. చెట్టు మొదలుకు పీనిపోయుచున్నచో, పిందెయొక్క వగరుదనము పెమ్మదిగా పులుపుదనముగామారి, ఆ పులుపుదనము తీపిదనముగా పరిణమించి, పలము పక్వమై, తుట్టతుదకు రాలిపోవును. అదియే తీవన్ముక్తదశ. అత్తవి తీవునకు పంపారబంధములనుండి విముక్తి పండించును. అయితే పలముయొక్క పరిపక్వస్థితి, రాలుపట్టుస్థితి చెట్టుయొక్క మొదలుకు వీరు పోయుటవలనవే పిద్ధించునట్లు భగవద్భావము, విరంతర పరమార్థపాదన – వీని మూలకముగనే తీవుడు క్రమపరిణామమొంది రజస్తమములనుండి సత్త్వమునందుకొని, అటుమండి గుణాతీతపదవిని పేరుకొనును.

ప్ర:- తామోగుణ మభివృద్ధి పొందియున్నపుడు తీరుచెల్లుండును?

ఉ:- (1) అవివేకము (2) సోమరితనము (3) అజాగ్రత (4) అజ్ఞానము — మున్నగు లక్షణము అత్తవి యూతనియందు గోచరించును. ఈ లక్షణములున్నచో వెంటనే అతనియందు తామోగుణ మభివృద్ధముగ మున్నదని తెలిసికొనవచ్చును.

అ॥ దేహవియోగసమయమున ఏ గుణ మభివృద్ధియుండుండిన ఏ ఫలితమును తీవుడు పొందగల్గునో రెండు శ్లోకములద్వారా చెప్పుచున్నారు — ముమ్మొండు సత్త్వగుణమును గూర్చి వచించుచున్నారు —

14. యదా సత్త్వే ప్రవృద్ధే తు ప్రలయం యాతి దేహభృత్
తదోత్తమవిదాం లోకానమలాన్ ప్రతిపద్యతే. 14

పదా:- యదా తు = ఎప్పుడైతే, సత్త్వే = సత్త్వగుణము, ప్రవృద్ధే (సతి) = అభివృద్ధి పొందినవడగుచుండగా, దేహభృత్ = తీవుడు, ప్రలయమ్ = మరణమును, యాతి = పొందు చున్నాడో, తదా = అప్పుడు, ఉత్తమవిదామ్ = ఉత్తమజ్ఞానముగలవారియొక్క, అమలాన్ = పరిశుద్ధములైన, లోకాన్ = లోకములను, ప్రతిపద్యతే = పొందుచున్నాడు.

తా:- ఎప్పుడైతే తీవుడు సత్త్వగుణ మభివృద్ధిని పొందినవడగుచుండగా మరణించునో, అప్పుడతడు ఉత్తమజ్ఞానముగలవారియొక్క పరిశుద్ధములైన లోకములనే పొందును.

వ్యాఖ్య:- అంత్యకాలమున చిత్తమున సత్త్వరజస్తమోగుణములలో ఏ యే గుణము ప్రవృద్ధముగనుండునో తదనుగుణ్యమైన లోకమే, అన్నమే తీవునకు కలుగుచుండు మని ఇట చెప్పబడుచున్నది. అంత్యకాలమున సత్త్వగుణ మధికముగమున్నచో ఉత్తమజ్ఞాన

వంతుల శోకములను తీవ్రము పొందుచున్నము. అయితే సత్త్వగుణమనునది ఒక్కటే చాలు వీరిద్దరినుండి రక్షించుటకు. చిత్తమునందలి తమోగుణ, రజోగుణ సంస్కారములు, వృత్తులు తొలగి సత్త్వగుణ సంస్కారమేర్పడుటకు ఎంతయోపాదన, ప్రయత్నము అవసరము. జీవితకాలమంతయు అట్టి సత్ప్రవృత్తిని మార్చరించుచుండినచో, పుణ్యకార్యములు, తరోపకారములు గతించియుండినచో అంత్యకాలమున చిత్తము సత్త్వగుణమయము కాగలదు. అంతియేకాని ఏ ఒక్క క్షణములోనో, ఏ ఒక్క వంకల్పముచేతనో, ఏ ఒక్క వాక్యముచేతనో అమాంతముగ అట్టి సత్త్వగుణస్థితి దొరకదు మనకు. మఱియు ముహూర్తమాత్రావశ్యమగు అట్టి అంత్యకాలగుణమునైనచో భావిజన్మ, భావిలోకము ఆధారపడియుండును. కావున జీవుడు శ్రద్ధతో తన యావత్జీవితమును అట్టి సత్త్వగుణమును, జ్ఞానద్వారా వెన్నుదన్నత్వగుణమును (గుణాతీతస్థితిని) సంపాదించుటకై యత్నశీలుడు కావలయును. జీవితమంతయు పాపకార్యములుచేసినచో చిత్తము అంత్యకాలమున తమోగుణప్రాబల్యము గతించియుండుటనుగాపున తత్ఫలితముగ మనుజుడు నీచలోకములనే పొందును. ఈ విషయమును రాబోవు శ్లోకములందు భగవానుడు తెలుపగలరు.

'దోగ్ధా' – (దోహమును భరించువాడు) — అను పదమునే వాస్తవముగ జీవుడు దోహముకంటె వేఱని తెలియుచున్నది. భరించబడునది భరించువానికంటె వేఱుగనే యుండుటగదా! 'క్షీరమును భరించెను. వస్త్రమును భరించెను' — అను ఈ వాక్యములనే ఆ యా క్షీర వస్త్రాదులు మనుజునికంటె వేఱుగ నెఱుంగుటనో, అట్లే దోహమును భరించు జీవునికంటె దోహము వేఱుగనేయుండును. ఈ సత్యమును తెలిసికొని మనుజుడు దోషాత్మకమగు దేహసాక్షియగు అత్మభావమును గతించియుండవలెను.

'ఉత్తమవిదాం అమలాం' — అని చెప్పబడుటవలన అట్టి సత్త్వగుణోపేతుడు క్షణమైనను అందు నిర్మలలోకములనే పొందునని స్పష్టమగుచున్నది. అట్టి వివిధ వాతావరణము అతని పురోభివృద్ధికి, శాశ్వత బంధవిముక్తికి అత్యంత సహాయభూతముగ నుండునట్లు.

ప్ర:- సత్త్వగుణము అధికముగ నుండగా మరణించుటవలన ఫలితలోకమును పొందును?

ఉ:- ఉత్తమోత్తమలోకములు పరిశుద్ధలోకములు వానిని పొందును.

॥ రజోగుణ, తమోగుణములు మరణానంతరము పొందు గతులను వివరించు చున్నారు —

15. రజసి ప్రలయం గత్వా కర్మసంగిషు జాయతే
తథా ప్రలీనస్తమసి మూఢయోనిషు జాయతే. 15

పద:- రజసి = రజోగుణము, (ప్రవృద్ధే సతి = అధికవృద్ధిని పొందినపుడుసుండగా), ప్రలయమ్ = మరణమును, గత్వా = పొంది (పొందినవాడు), కర్మసంగిషు = కర్మాసక్తులగువారి యందు, జాయతే = పుట్టుచున్నాడు, తథా = అలాగునే, తమసి = తమోగుణము, (ప్రవృద్ధే సతి = అధికవృద్ధిపొందినపుడుసుండగా), ప్రలీనః = మరణమునొందినవాడు, మూఢయోనిషు = పాపయోనులయిన్ (మూర్ఖులయిన్, అవివేకులయిన్) గర్భములందు, జాయతే = పుట్టుచున్నాడు.

తా:- రజోగుణము అధికవృద్ధిపొందియుండగా మరణించువాడు కర్మాసక్తులగు వారి యందు జన్మించుచున్నాడు. అట్లే తమోగుణ మధికవృద్ధిపొందియుండగా మరణించువాడు పాపకుల గర్భములందు, లేక పశుపక్ష్యాది హీనజాతులందు పుట్టుచున్నాడు.

వ్యాఖ్య:- రజోగుణాధిక్యత గలిగి మరణించువాడు తనయొక్క సంస్కారములకు అనుగుణ్యముగనే తిరిగి కర్మాసక్తులయందు జన్మించుచున్నాడు. అట్లు జన్మించి మఱల వెళ్ళి బహిర్ముఖకార్యములందు, విషయాదులందు ప్రవర్తించి – తిరిగి మరణించును — ఈ ప్రకారముగ సంసారబంధములందే విడివడక, వెళ్ళి వచ్చుటయే సంభవించును అశాంతి గలిగియుండును. ఇక తమోగుణాధిక్యయందు మరణించువాడు హీనపరిసరాలగు మూఢజన్మలందో, లేక పశుపక్ష్యాదులందో జన్మించును. అట్టివా రెన్ని దుర్భరదారుణదుఃఖముల ననుభవించువలెనో! కావున అట్టి భయంకర పరిణామములు, వీటిని దుఃఖజనకమని విస్పష్టములు తనకు కలుగకుండ జీవుడు అతిజాగరూకుడై జీవితకాలమున, మరణము దవ్వుగానున్నపుడే ప్రయత్నపూర్వకముగ ఆ రజోగుణ తమోగుణరూప హారసిశాచములను తన హృదయగేహమునుండి తరిమివేసి, భగవద్భక్తి, వైరాగ్యము, ఆత్మజ్ఞానము — ఇత్యాది సద్గుణరాశిని అలవఱచుకొని ముక్తుడై ఐశ్వర్యశాలి వంద వలయును.

ప్ర:- రజోగుణాధిక్యతగలిగి మరణించువా రెచ్చోట జన్మించుదురు?

ఉ:- కర్మాసక్తులందు.

ప్ర:- తమోగుణాధిక్యత గలిగి మరణించువా రెచ్చోట జన్మించుదురు?

ఉ:- పాపకుల (మూఢజనుల) గర్భములందు, లేక, పశుపక్ష్యాది హీనజాతులందు.

॥ సాత్త్విక, రాజసిక, తామసిక కర్మములయొక్క ఫలములను వివరించు చున్నారు —

16. కర్మణస్సుకృతస్యాహుస్సాత్త్వికం నిర్మలం ఫలమ్
రజసస్తు ఫలం దుఃఖమజ్ఞానం తమసః ఫలమ్. 16

పద:- సుకృతస్య కర్మణః = సాత్త్వికమైన కర్మమునకు (లేక పుణ్యకార్యమునకు), సాత్త్వికమ్ = సత్త్వగుణసంబంధమైన, నిర్మలమ్ = పరిశుద్ధమగు ఫలము, ఫలమ్ = ఫలమనియు,

రజస్సు = రజోగుణసంబంధమైన కర్మములకు, దుఃఖమ్ = దుఃఖము, ఫలమ్ = ఫలమనియు
తమసు = తమోగుణసంబంధమైన కర్మములకు, అజ్ఞానమ్ = అజ్ఞానము (అవివేకము),
ఫలమ్ = ఫలమనియు, ఆహుః = (పెద్దలు) చెప్పుదురు.

తా:- సాత్త్వికమైన కర్మములకు (శాస్త్ర పుణ్యకార్యములకు) సత్త్వగుణసంబంధమైన నిర్మలమైన ఫలము ఫలమనియు, రజోగుణసంబంధమైన కర్మములకు దుఃఖము ఫలమనియు, తమోగుణసంబంధమైన కర్మకు అజ్ఞానము ఫలమనియు (పెద్దలు) చెప్పుదురు.

వ్యాఖ్య:- ప్రతివీడయు మనుషునే కోరునుగాని దుఃఖమునుగాదు. అయితే ఆ సుఖము దేనివలన కలుగునో ఆ కార్యములనే చేయవలెనుగాని దుఃఖదాయకములగు క్రియలనుగారు. నిర్మలమగు, అనగా రజస్తమస్సంసర్గములేని సుఖము దేనివలన కలుగును? సాత్త్వికకర్మనే. దుఃఖము, అజ్ఞానము దేనివలన కలుగును? రాజసిక తామసిక కర్మలనే - అని భగవానుడు మడివిరి. కాబట్టి విజ్ఞడుగువాడు సాత్త్వికకర్మలనే అనుసరించును, రాజసిక తామసిక కర్మలను త్యజించివేయవలెను. ఇవ్వలో చేయిపెట్టిన కాలునని తెలిసినవారు మఱల దానివెంతకు జనునా? అట్లే రాజస తామస కర్మలకు దుఃఖము, అజ్ఞానము ఫలములని భగవానుడు తెలుపుటచే, వారి వాక్యములందు పరిపూర్ణవిశ్వాసముంచి, అట్టి కర్మలను వదలిపెట్టి సుఖప్రదములగు సాత్త్వికకర్మములనే ఆశ్రయించవలెను. ఇట్లు కావించి క్రమముగ సాధనమొక్క పరిపక్వతనే ఆ సత్త్వగుణమునుగూడ దాటి గుణాతీత పరమాత్మస్థితిని పొందుకొనవలెయున్నది. ఆ స్థితియందు సాత్త్విక సుఖమునుగూడ దాటినపై గుణసంసర్గములేని కేవలానందమునే అనుభవించును.

'రజసస్తు ఫలం దుఃఖమ్' — రజోగుణ రూపములగు తృష్ణా, కామక్రోధాదుల మొక్క ఫలము దుఃఖమని చెప్పుటవలన సాధకులు, ముముక్షువులు వాని విషయమై అతిజాగరూకులుగుండి వానిని త్యజించివేయవలెను. ఎవరికైనను దుఃఖము, అజ్ఞానము కలిగినచో, అయ్యవి రజోగుణ తమోగుణముల ప్రభావమునే గలిగినవని (శ్ల॥ భగవద్వాక్యములవలన) నిశ్చయించి ఆ దుర్గుణములను వదలివేయవలెను. దుఃఖనివారణకు, సుఖప్రాప్తికి ఇదితప్ప వేఱొక ఉపాయ మెద్దియు లేదు.

'అజ్ఞానం తమసం ఫలమ్' - అన్ని దుర్గుణములు అజ్ఞానమువలన దంతర్భూతములై యుండుము కావున, రజోగుణఫలమగు దుఃఖమున్న శ్ల॥ అజ్ఞానమం దిమిడియే యున్నదని గ్రహించవలెను. కావున ఇది అత్యంతప్రమాదకరమై యున్నది. ముముక్షువు తొలుమున దీనినిగూడ దరికి రేర్చరాదు.

ప్ర:- సాత్త్విక కర్మకు ఫలమేమి?

ఉ:- నిర్మలసుఖము.

ప్ర:- రాజసకర్మకు ఫలమేమి?

ఉ:- దుఃఖము.

ప్ర:- తామసకర్మకు ఫలమేమి?

ఉ:- అజ్ఞానము.

ప్ర:- కాబట్టి దుఃఖము కొంగుటకు, సుఖము పొందుటకు ఏమి చేయుటమేలు?

ఉ:- రాజసిక, తామసిక కార్యములను త్యజించి సాత్త్వికకార్యములనే ఆశ్రయించవలెను.

ఆ॥ ఆ యా గుణములవలన కలుగు ఫలితములను తెలియజేయుచున్నారు—

17. సత్త్వాత్సంజాయతే జ్ఞానం రజసో లోభ ఏవ చ
ప్రమాదమోహౌ తమసో భవతోజ్ఞానమేవ చ. 17

పదవిభాగము:- సత్త్వాత్ = సత్త్వగుణమువలన, జ్ఞానమ్ = జ్ఞానము, సంజాయతే = కలుగుచున్నది, రజసః = రజోగుణమువలన, లోభః ఏవ చ = లోభమే, (సంజాయతే = కలుగుచున్నది), తమసః = తమోగుణమువలన, ప్రమాదమోహౌ = అజాగ్రత (మఱపు), వివేకరాహిత్యము (భ్రమ), భవతః = కలుగుచున్నవి, చ = మఱియు, అజ్ఞానమ్ ఏవ = అజ్ఞానమే, (ఉత్పాత్ అయి = దానినుండి జనించుచున్నది).

తా:- సత్త్వగుణమువలన జ్ఞానము, రజోగుణమువలన లోభము, తమోగుణమువలన, అజాగ్రత (మఱపు) భ్రమ, అజ్ఞానము కలుగుచున్నవి.

వ్యాఖ్య:- తత్త్వము బాగుగ బ్రదువదులుకొంటై - ఉపాధ్యాయుడు విద్యార్థికి బోధించిన వందమున - భగవానుడు అర్జునునకు చెప్పనవిషయమునే వివిధరీతుల మఱల మఱల తెలియజెప్పుచున్నారు. లోభము, అజ్ఞానము మున్నగునవి దుఃఖప్రదములు కావున అవాంఛనీయములైనవి. కాబట్టి అవి వేనివలనకలుగునో, అట్టి రజోగుణ, తమోగుణములను దూరీకరించి జ్ఞానదాయకమగు సత్త్వగుణమునే విజ్ఞడాశ్రయించవలయును.

ప్ర:- సత్త్వగుణమువలన నేమికలుగును?

ఉ:- జ్ఞానము.

ప్ర:- రజోగుణమువలన నేమికలుగును?

ఉ:- లోభము.

ప్ర:- తమోగుణమువలన నేమికలుగును?

ఉ:- అజాగ్రత (మఱపు), భ్రమ, అజ్ఞానము కలుగును.

అ॥ ఆ యీ గుణములు కలవారు మరణానంతర మేయే లోకములను పొందుదురో చెప్పుచున్నారు—

18. ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా మధ్యే తిష్ఠన్తి రాజసాః
జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛన్తి తామసాః. 18

ప్రతి:- సత్త్వస్థా = సత్త్వగుణమువలనున్నవారు, ఊర్ధ్వమ్ = ఊర్ధ్వలోకములకు, గచ్ఛన్తి = పోవుచున్నారు, రాజసాః = రజోగుణముగలవారు, మధ్యే = మధ్యనుండెడు మనుష్యలోకము నందు, తిష్ఠన్తి = ఉండియున్నారు (జన్మించుచున్నారు), జఘన్యగుణవృత్తిస్థాః = నీచగుణవృత్తిగల, తామసాః = తమోగుణముగలవారు, అధః = క్రిందిలోకములకు (శత నీచములగు పశ్వాదిజన్మలకు), గచ్ఛన్తి = పోవుచున్నారు.

తా:- సత్త్వగుణము గలవారు (మరణానంతరము) ఊర్ధ్వలోకముల కేగుచున్నారు. రజోగుణముగలవారు మధ్యమమగు మనుష్యలోకమున జన్మించుచున్నారు. నీచగుణవృత్తిగల తమోగుణయుక్తులు (పాతాళాది) అధోలోకములకు (శత, అల్పములగు పశ్వాదిజన్మలకు) పోవుచున్నారు.

వ్యాఖ్య:- సత్త్వగుణముగలవారు ఊర్ధ్వలోకములకు, ఊర్ధ్వగతికే పొందుదురని తెలుపుటవలన, ఆ గుణము అవలంబనీయమనియు, రజోగుణతమోగుణయుక్తులు, మధ్యలోకమును, అధోలోకమును పొందుదురని చెప్పుటవలన ఆ గుణములు అరిషడ్వర్గములు కావనియు చెప్పబడుచున్నది. దీనివలన ఊర్ధ్వగతిగాని, అధోగతిగాని వారి వారి యధికారమువంటే కలుగునని తేలుచున్నది. కాబట్టి ప్రయత్నపూర్వకముగ సత్త్వగుణమార్గముద్వారా ఊర్ధ్వగతికే పథికులగుట పర్యవసానము యుక్తమని యెరుంగవలెను.

ప్ర:- సత్త్వగుణము కలవారు మరణానంతర మేలోకములకు పోవుదురు?

ఉ:- ఊర్ధ్వలోకములకు (శత, ఊర్ధ్వగతికి).

ప్ర:- రజోగుణము కలవారో?

ఉ:- మధ్యమమగు మనుష్యలోకములకు (శత, మధ్యమగతికి).

ప్ర:- తమోగుణము కలవారు?

ఉ:- అధోలోకములకు (శత, అధోగతికి).

అ॥ మోక్షమును పొందుటకు ఉపాయమును తెలియజేయుచున్నారు—

19. నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టానుపశ్యతి
గుణేభ్యశ్చ పరం వేత్తి మద్భావం సోఽధిగచ్ఛతి. 19

ప్రతి:- యదా = ఎప్పుడు (మనుజుడు), ద్రష్టా (ద్రష్టా) = వివేకంతోడియై (తాను ద్రష్టయని గ్రహించి), గుణేభ్యః = (సత్త్వాది) గుణములకంటె, అన్యమ్ = వేఱైన, కర్తారమ్ = కర్తను, న అనుపశ్యతి = చూడడో, (అథవానమే = తమ్ము) గుణేభ్యః చ = (ఆ) గుణములకంటెను, పరమ్ = అత్యధికునిగా (సాక్షిగా), వేత్తి = తెలిసికొనుచున్నాడో, సః = అతడు, మద్భావమ్ = నాస్వరూపమును, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

తా:- ఎప్పుడు వివేకవంతుడు (సత్త్వాది) గుణములకంటె విభిన్నమగు కర్తను లేనందో, మఱియు తమ్ము గుణములకంటె వేఱుగువానిగ తెలిసికొనుచున్నాడో, అపు డాతడు నాస్వరూపమును (మోక్షమును) పొందుచున్నాడు.

వ్యాఖ్య:- ఈశ్లోకము, రాబోవు శ్లోకము చాలముఖ్యములైనవి. విచారణావలంబు పాఠకు లీవిషయములను, మఱిం మఱిం క్షుణ్ణముగను తెలిసికొనవలెను. ఏలయనిన, సంపూర్ణబంధవిముక్తికి, పరమాత్మస్వరూపప్రాప్తికి (మోక్షమునకు) రాజమార్గము యిచట తెలుపబడినది. తీవుడుచేయు సమస్తకర్మములకు త్రిగుణములే కర్త. అనగా త్రిగుణాత్మకమగు మనస్సే కర్త. ఆ త్రిగుణములే, ఆ మనస్సే దేహేంద్రియాదులచే కర్మలను చేయించుచున్నవి. బంధమునొందునది ఆ మనస్సే; మోక్షమునొందునదియు అదియే. కర్త, భోక్త దానికంటె వేఱుగ నెవరునులేరు. ఆత్మమాత్రము సాక్షిగ వర్తించుచున్నది.

కావున వివేకముచే జీవుడు తాను వాస్తవముగ గుణములకంటె వేఱుగానున్నా డనియు, గుణములకు, దేహేంద్రియాదులకు సాక్షియగు ఆత్మయే తాననియు, కావున ఆ యీ కర్మలకు తాను కర్తకాదనియు ఎపుడు తెలిసికొనునో, అపుడే యాతడు ద్రష్టగ, దృగ్రూపుడుగ శేషించి పరమాత్మస్వరూపమునే పొందుచున్నాడని యిట వివరింపబడినది. కనుకనే ముందు 'ద్రష్ట' కావలెనని ఉద్బోధించుటకు కారణము. 'ఓ జీవుడా! నీవు దృశ్యరూపములగు త్రిగుణములతో, మనస్సుతో, దేహేంద్రియములతో ఐక్యముకాకుము. నీవికి సాక్షియగు ద్రష్టవు కమ్ము' అని భగవానుడు కరుణతో బోధించుచున్నారు.

ఈ జగన్నాటకమందు మనస్సే, త్రిగుణములే కర్త. తాను నాటకమందు జీవుని వలె వాని యున్ని క్రియలకు సాక్షియై వర్తించుచున్నాడు. తాను గుణములకు వరుడై వెలయుచున్నాడు. 'నేనిదా' యుండు అహంస్వరూపమగు తెరగుడ్డవలె అన్నిటికిని అడ్డుగా యుండుటచే, మఱియు గుణములకు వరుడై, నిర్లేపముగా వెలసిల్లుచున్నాడు. ఇదియే పరమ రహస్యము. ప్రపంచములోని సమస్తదుఃఖములకు కారణము తాదాత్మ్యాధ్యాసమే. అనగా జీవుడు గుణములతో, మనస్సుతో, దేహములతో ఐక్యమై 'నేను చేయుచున్నాను, నేను పుట్టుచున్నాను, నేను చచ్చుచున్నాను,' ఇత్యాదిరూపమున కర్తృత్వము గలిగియుండు చున్నాడు. బంధమునకు కారణ మీకర్తృత్వమే అయియున్నది. దానిని వదలగొట్టిన మాత్రక్షణమే జీవుడు భగవత్ - స్వరూపమును పొందుచున్నాడని శ్రీకృష్ణపరమాత్మ తెలుపుచున్నారు.

'మద్భావం సోఽధిగచ్ఛతి' — అని తెలిపినందువలన, ఏ జీవుడు త్రిగుణాలన్నిటిని గుణములే కర్తయనియు, తాను వాస్తవముగ ఆ గుణములకంటె వేఱుగనున్నాడనియు తెలిసికొనునో అతడు ఎవరైనను ఏ కాలికి తెందినవాఁడైనను, స్త్రీయైనను, పురుషుడైనను ఆ క్షణమునందే భగవానుని వ్యరూపమును తప్పక పొందగలడని స్పష్టమగుచున్నది. కావున జీవుడు శివు డగుటకు, నరుడు నారాయణునిస్థితిని తెందుటకు, అనుదినకార్యమును జరుపుటకు ఇది చక్కటి ఉపాయము. మోక్షమున కిదియే చక్కని దారి; ఇక జీవుడు తాను అల్పుడని, దుర్బలుడని తలంపక తాను వాస్తవముగ నిరంజనుడనియు, పవిత్రుడనియు, గుణాతీతుడనియు, సాక్షాత్ భగవత్స్వరూపుడేయని నిశ్చయించి, ధైర్యవంతుడై అట్టి ఏకత్వమును బడయుటకు యత్నముగావించవలెను.

'అధిగచ్ఛతి' — అను పదమునే బ్రహ్మైక్యమును అట్టివాడు తప్పక పొందగలడని భగవానుడు వాక్కు చెప్పవచ్చినది. కావున ముముక్షువులు భగవద్ధ్యానమునందు విశ్వాసము గలిగి, పరిశీలనమును పారద్రోలి, త్రిగుణములను తెగద్రుంచి గుణాతీత పరమాత్మస్వరూపులై వెలయవలెను.

'జన్మ' అని చెప్పక 'అమృతమ్' - అని చెప్పుటవలన - 'తామసకర్మకాండ'ను ఈ భావమును మఱుల మఱుల చింతనజేసి దృఢపఱచుకొనవలెనని భావము.

అయితే భగవానుడు తెలిపిన ఈ సత్యములను బహుజాగ్రత్తగ అర్థము చేసికొనవలసియుండును. ఏలయనిచో కొందఱు అవివేకులు 'ఇంద్రియములు ఏమిచేసినను, ఏమి అనుభవించినను నాకేమియు సంబంధములేదు' అను ఈ వాక్యమును వివరితముగ అర్థముచేసికొని ఇంద్రియములచే విషిద్ధకార్యములకు గడంగి దుఃఖరూప సంసార అలా తములో పడిపోవుచున్నారు. అట్టి శుష్కవేదాంతులవచనముల నెవరును విశ్వసింప రాదు. తమోగుణ, రజోగుణములను దాటినవాడు, శేష తనము, వానికంటె వేఱుగ దలంచువాడు మఱుల తద్గుణసంబంధములైన వికారకార్యములం దెన్నటికిని ప్రవర్తింపకుండ మనుష్యులకిని ఎఱుగవలెను.

ప్ర:- తామసకర్మలు చెయ్యకూడదనుట కాస్తవముగ కర్తయెవరు?

ఉ:- త్రిగుణములు (త్రిగుణాత్మకమగు మనస్సు)

ప్ర:- మనుజుడు తాను వాస్తవముగ నెవ్వరాడు?

ఉ:- అకర్త, నిర్వికారి, నిర్గుణుడు.

ప్ర:- ఈ ప్రశ్నలు వెలిగించుటవలన కలుగు ఫలితమేమి?

ఉ:- ఎవరును జీవుడు తాను గుణములకంటె వేఱని, అకర్తయని తెలుసుగనో, ఆ క్షణమునే తమలోని భగవత్స్వరూపమును (బ్రహ్మమును) కొన్ని అడుగులమార్గము; ముక్తిపొందుచున్నాడు.

ప్ర:- తినిని అట్టి మోక్షమునకు, భగవత్సాక్షాత్కారమునకు ఉపాయమేమిటనుట తేలుచున్నది?

ఉ:- 'త్రిగుణములే కర్త, తాను అకర్త' యని తాలంది, జీవుడు గుణములకంటె వేఱు తనెఱుగుటయే మోక్షోపాయము.

॥ ఈ ప్రకారముగ గుణములను ధాటినవాడు జననమరణాది దుఃఖముల నుండి విడువబడి మోక్షమును బడయునని పలికియున్నారు—

20. గుణానేతాన్ అతీత్య త్రీన్ దేహీ దేహసముద్భవాన్
జన్మమృత్యుజరాదుఃఖైర్విముక్తోఽమృతమశ్నుతే. 20

పదచ్ఛేద:- దేహీ = జీవుడు, దేహసముద్భవాన్ = దేహోత్పత్తికి కారణభూతములగు, ఏతాన్ = ఈ, త్రీన్‌గుణాన్ = మూఁడుగుణములను, అతీత్య = దాటి (పోగొట్టుకొనినచో), జన్మ మృత్యు జరాదుఃఖైః = పుట్టుక, చావు, మునిలితనము, దుఃఖము — అనువానిచేత, విముక్తః = చెప్పగ విడువబడినవాడై, అమృతమ్ = మోక్షమును (మరణరహిత అత్యున్నతిని), అశ్నుతే = పొందుచున్నాడు.

తా:- జీవుడు దేహోత్పత్తికి కారణభూతములగు ఈ మూఁడుగుణములను దాటి (దాటినచో) పుట్టుక, చావు, మునిలితనము, దుఃఖములు - అనువానిచేత చెప్పగ విడువబడినవాడై, మోక్షమును (మరణరహిత అత్యున్నతిని) పొందుచున్నాడు.

వ్యాఖ్య:- 'గుణాన్' అని చెప్పవలసియుండ, రజస్తమములతోబాటు సత్త్వగుణమును గూడదాటి నిర్గుణ పరమాత్మను చేరవలెనని భావము. అయితే మొట్టమొదట తమోగుణమును పారద్రోలి సత్త్వగుణమును బాగుగ అభ్యసించవలెను. ఆ పిదప నిష్పంకల్పాతీతస్థితియం దా సత్త్వగుణము దానియంతట పడియే అతిక్రమింపబడుచుండును.

గుణములవలన కలుగు గొప్ప అపకారమేదియో, అవి తొలగినందువలన కలుగు గొప్ప ఉపకారమేదియో శ్లోకమునందు తెలుపబడినది. 'దేహసముద్భవాన్' దేహ ములను సృష్టించుటయే వానివలనగలుగు దారుణమగు అపకారము. వానివలన జీవుడు జననమరణరూపమగు ఈ సంసారచక్రమునుండి తప్పించుకొనజాలడు. ఒక దేహము పోయిన మఱియొక దేహము వచ్చుచుండును. ఇప్పటికి ఎన్నియో కోట్లకొలది జన్మలు, శరీరములు, అతిగుణరూప బీజములుండియే, మూలముండియే ఉద్భవించినవి. ఆ మూలము విచ్ఛిన్నముకానిచో ఇంకను ఎన్నియో అగణితములైన జన్మలు రాగలవు.

అయితే జన్మవచ్చినచో వచ్చేమి? యని ప్రశ్నించవచ్చును. ఆ వచ్చే మేమిటో భగవానుడే శ్లోకమందు తెలియజేసెను. మునిలితనము, రోగము, చావు, దుఃఖములు మొదలగు అవస్థలన్నియు శరీరోద్భవము వలనే జీవునకు కలుగుచున్నవి. కాబట్టి అసలు శరీరమే రాకుండ, అనగా జన్మలేకుండ చేసికొనుటయే ఉత్తమము.

అట్టి అన్యరాహిత్యమో గుణములను దాటినపుడే కలుగుటయని ఇచట స్పష్టముగ చెప్ప వేయుటయినది. కాబట్టి ముముక్షువు తన సత్పరియత్నములచే తమోగుణమును, రజో గుణమును తొలగద్రుంచి, సత్త్వగుణమును దాటివైచి శాశ్వత కైవల్యపదవి పొందునటు లయ్యది మరణరహితస్థితి గనుకనే దానిని 'అమృతము' అని భగవాను డిటు పేర్కొనిరి.

'ముక్తః' అని చెప్పక 'విముక్తః' అని చెప్పుటచే త్రిగుణములను దాటినవారు జననమరణాలందముమండి పూర్తిగ విముక్తులగునని భావము.

ప్రః- ఈ దేహములు పొందుటలు కలుగుచున్నవి?

ఉ:- త్రిగుణములవలన.

ప్రః- మరణరహితము కైవల్య (మోక్ష) పదమెట్లు చేకూరగలదు?

ఉ:- ఈ మూడుగుణములను దాటుటచే.

ప్రః- దేహము (జన్మ) వచ్చినచో నష్టమేమి?

ఉ:- ముసలితనము, రోగము, చావు, వియోగము, దుఃఖము, మున్నగునవియున్నిటు ఆ దేహములవలనే పొందించుబడుటవలన, అది మహోన్నదాయకమైయున్నది. కావున దేహరహిత (జన్మ రహితమోక్ష) అవస్థలనే శీఘ్రము పొందవలెను.

ప్రః- మోక్షస్థితి యెట్టిది?

ఉ:- అది జననమరణములు లేని స్థితి (అమృతమ్).

అట్లు త్రిగుణములను దాటినవాడు మోక్షపదవినొందునని శ్రీకృష్ణభగవానుడు చెప్ప గనే, అట్లు దాటినవా డేయే లక్షణములతో గూడియుండునో తెలిపికొనవలెనని అర్జునునకు కుతూహలముగలిగి, ఆ విషయమును గురించి భగవానుని ప్రశ్నించుచున్నారు—

అర్జున ఉవాచ—

21. కైర్లిఙ్గైస్త్రీన్గుణానేతానతీతో భవతి ప్రభో
కిమాచారః కథం చైతాంస్త్రీన్గుణానతివర్తతే. 21

అర్జున ఉవాచ = అర్జునుడు పలికెను.

ప్రః- ప్రభో = ప్రభువు ఓ కృష్ణా!, ఏతాన్ = ఈ, త్రీన్‌గుణాన్ = మూడుగుణము లను, అతీతః = అతిక్రమించినవాడు (దాటినవాడు), కైర్లిఙ్గైః = ఏ లక్షణములతో, (తల్లక్ష = కూడినవాడుగా), భవతి = అగుచున్నాడు?, కిమాచారః (భవతి) = ఎట్టివర్తనముకలవాడుగా అగుచున్నాడు?, ఏతాన్ త్రీన్‌గుణాన్ = ఈ మూడుగుణములను, కథం చ = ఎట్లు (ఏ ఉపాయములచే), అతివర్తతే = అతిక్రమించుచున్నాడు? (దాటివేయుచున్నాడు?).

భా:- అర్జునుడు పలికెను — ప్రభువగు ఓ కృష్ణా! ఈ మూడుగుణములను దాటి నవాడెట్టి లక్షణములతో గూడియుండును? ఎట్టి ప్రవర్తన గలిగియుండును? మఱియు ఈమూడుగుణములను వాడు దేనివలన దాటివేయగల్గును?

వ్యాఖ్య- మూడుగుణములను దాటినవాడు జన్మమృత్యుజరాదుఃఖములనుండి విడి వడి అమృతత్వము (మోక్షము)ను పొందునని భగవద్వాక్యమును విని వెంటనే అర్జునునకు ఆగుణము లెట్లు దాటబడునో, అట్లు దాటినవా డెట్లు ప్రవర్తించునో ఏ లక్షణములు, గుర్తులు గలిగియుండునో తెలిసికొనవలెనని వెంటనే ఆ విషయమును గూర్చి భగవానుని ప్రశ్నించినైనము.

'కైర్లిఙ్గైః' = 'ఏ లక్షణములనే, ఏ గుర్తులనే గుణాతీతుడు తెలియబడగలడు?' అని అర్జునుడడుగుట చాల సమంజసముగానున్నది. ఎందుచేత కొందఱు తాము చాల శ్రేష్ఠస్థితియం దున్నవారిని, దృశ్యవాచలు తమకంటను నశించుకున్నవారిని, తాము పిచ్చివారుమాలినవారిని, గుణాతీతులమనియు, జీవన్ముక్తులమనియు చెప్పకొని తిరుగుచు ప్రజలను మోసము చేయుచున్నను. గుణాతీతుని యుద్దేశమున లక్షణములు, చిహ్నములు తెలిసికొనినచో, ఇక నట్టిస్థితికి అవకాశములేదు. పైగా అట్టి లక్షణములను ఎఱిగియున్నచో మనుజుడు తానుకూడ ప్రయత్నాతిశయముచే వాని పొందగలుగును వీలుండును. ఇవియన్నియు ఆలోచించి అర్జునుడు సమంజసముగ ప్రశ్నానుచెను. ఇదివఱలో గీతప్రారంభమునందు రెండవ అధ్యాయమున 'స్థితప్రజ్ఞస్య కా భాషా' - అను నిట్లనే ప్రశ్నచే అర్జునుడు కాంచి యుండలు ఈ సందర్భములో గమనింపదగియున్నది. పంచస్థితప్రజ్ఞ లక్షణములుగాని, గుణాతీతుని లక్షణములుగాని, అద్వైష్ట్యాది దశలక్షణములుగాని, అమానిత్వాది జ్ఞానగుణములుగాని ఒక 'బరా మీటరు' (Barometer) వంటివి. 'బరామీటరు' చే తీసిస్థితిని తెల్సి కొనవలయునో, అట్లే మనుజుని ఆధ్యాత్మికోన్నత్యము పంచలక్షణములచే కొలవబడగలదు. ఈ లక్షణములు అట్లే మానివచో జనులలో ఆధ్యాత్మికశక్తిగలవారెవరో, వేషధారులెవరో మిళితముగ తేలిపోవును. మన్మ వేదాంతమును రూపుమాపుటకు, పరమార్థక్షేత్రమునందు పోరు అనే కల్పించబడిన కృత్రిమవాతావరణమును విచ్ఛిన్నమొనర్చుటకు ఇట్టి ప్రశ్నలెంతయో అవశ్యకములైయున్నవి.

'కిమాచారః' — గుణాతీతుని ఆచరణ, ఆచరణము ఎట్టిదో అర్జునుడు తెలుగ దలంచెను. 'కిమాచీత ప్రజేత కిమ్' - అని యిట్టి యూహరూపమునుగూర్చియే యిదివఱలో

అర్జునుడు ప్రశ్నించియుండెను. అధ్యాత్మికక్షేత్రమున అనుష్ఠానమునకు గొప్పప్రాధాన్య మొసంగబడియున్నది. 'పాద్య' మన్నపుడుగుఱించి, ఇచ్ఛయును గుఱించి తెలిసికొనుట అవసరమైయున్నను, ఆ ఇచ్ఛయు ఏ పాదమనే దొందలుడిగిందో దాని నెఱుగుట ఇంకను అవశ్యకమైయున్నది. ఏలయనిన, 'పాదన' మనబంధించినచో 'పాద్యము' దానియంతటి వదియే వేఱుకూరుము. కనుకనే అర్జునుడు గుణాతీతునియొక్క ప్రవర్తనమెట్టిదో తెలిసి కొన దలంచెను. అర్జునుని ఈ ప్రశ్న దానికి భగవాను డొసంగబోవు సమాధానము సాధకలోకమునకు చాల ముఖ్యముకైయున్నది. గీతలో పాదనసంబంధమైన ప్రముఖ మట్టములలో వదియు నొకటైయున్నదికావున ముముక్షువీ గుణాతీతుని లక్షణములను బాగుగ మననముచేసి, కార్యాన్వితమొనర్చుకొనవలయును.

ప్ర:- అర్జునుడు భగవానునిద్వారా ఏ ఈ విషయములను తెలిసికొనదలంచెను?

ఉ:- (1) గుణాతీతుని లక్షణము లెవ్వి? (2) అతడు ప్రవర్తన యెట్టిది? - ఈ విషయములను తెలిసికొనదలంచెను.

॥ అర్జునుని ఈ ప్రశ్నను విని భగవానుడు గుణాతీతుని లక్షణములను వివరముగ నెఱుఁగఁజేయుచున్నారు—

శ్రీ భగవానువాచ—

22. ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహమేవ చ పాణ్డవ
న ద్వేష్టి సంప్రవృత్తాని న నివృత్తాని కాఙ్క్షతి. 22

23. ఉదాసీన వదాసీనో గుణైర్యో న వికార్యతే
గుణా వర్తన్త ఇత్యేవ యోఽవతిష్ఠతి నేఙ్గతే. 23

24. సమదుఃఖసుఖస్వస్థస్సమలోష్టాశ్మకాఞ్చనః
తుల్యప్రియాప్రియో ధీరస్తుల్యనిన్దాత్మసంస్తుతిః. 24

25. మానావమానయోస్తుల్యస్తుల్యో మిత్రారిపక్షయోః
సర్వారమ్భపరిత్యాగీ గుణాతీతస్స ఉచ్యతే. 25

శ్రీ భగవానువాచ = శ్రీ భగవానుడు చెప్పెను—

---

* మోహమోహనయోః - పాఠాంతరము.

టీక:- పాణ్డవ = ఓ అర్జునా!, యః = ఎవడు, సంప్రవృత్తాని = సంప్రాప్తములైన, ప్రకాశం చ = సత్త్వగుణసంబంధమగు ప్రకాశమును (సుఖమును), ప్రవృత్తిం చ = రజోగుణ సంబంధమగు కార్యప్రవృత్తిని, మోహమేవ చ = తమోగుణసంబంధమగు మోహమును (నిద్రాతంద్రాదులను), నద్వేష్టి = ద్వేషించడో, నివృత్తాని = విడిపోయిన ఆ గుణసంబంధ కార్యములను, నకాఙ్క్షతి = కోరడో, ఉదాసీనవత్ = తటస్థునివలె, అసీనః = ఉన్నవాడై, గుణైః = గుణములచేత (గుణకార్యములగు మఱుదులచేత), నవిచాల్యతే = చలింపజేయబడడో, గుణాః = గుణములు, వర్తన్తే = ప్రవర్తించుచున్నవి, ఇతి ఏవ = అనుమాత్రము, యః = ఎవడు, అవతిష్ఠతి = (తెలిసికొనును) ఉన్నాడో, న ఇఙ్గతే = (వివరింపఁబడదుండును) చలించడో, సమదుఃఖసుఖః = సుఖదుఃఖములందు సమభావము గలవాడును, స్వస్థః = ఆత్మయందే స్థిరముగనున్నవాడును, సమలోష్టాశ్మకాఞ్చనః = మట్టిగడ్డ, రాయి, బంగారము — వీనియందు సమబుద్ధిగలవాడును, తుల్యప్రియాప్రియః = ఇష్టానిష్టములందు సమభావము గలిగియుండువాడును, ధీరః = ధైర్యవంతుడును (శీత, ఉష్ణాదిద్వంద్వములకు లోనుగాకవాడును), తుల్యనిన్దాత్మసంస్తుతిః = తన్నిందలు దూషించినను, దూషించిన మహోపకారముచేసినవాడును (పొగడ్తలందు సమబుద్ధి గలవాడును), మానావమానయోః = సన్మానమునందును, అవమానమునందును, తుల్యః = సమబుద్ధిగలవాడును, మిత్రారిపక్షయోః = శత్రుమిత్రులందు, తుల్యః = సమభావముగలవాడును, సర్వారమ్భపరిత్యాగీ = సమస్తకార్యములందును కర్తృత్వబుద్ధిని విడిచినవాడును (శీత కామ్యకర్మలన్ని టిని విడచువాడును, శీత సమస్తకర్మలను త్యజించి నిరంతరము బ్రహ్మనిష్ఠయందుండువాడును) అయియుండునో*), సః = అతడు, గుణాతీతః = గుణాతీతుడని (గుణములను దాటినవాడని), ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా:- శ్రీ భగవానుడు చెప్పెను — ఓ అర్జునా! ఎవడు తనకు సంప్రాప్తము లైన సత్త్వగుణసంబంధమగు ప్రకాశమును (సుఖమును) గాని, రజోగుణసంబంధమగు కార్య ప్రవృత్తినిగాని, తమోగుణసంబంధమగు మోహమును (నిద్రాతంద్రాదులను) గాని ద్వేషించడో, అవి తొలగిపోయినచో వానిని అపేక్షించడో, తటస్థునివలె ఉన్నవాడై గుణములచేత (గుణకార్యములగు మఱుదులచేత) చలింపజేయడుడో, గుణములు ప్రవర్తించు చున్నవని మాత్రము తెలిసికొనియుండునో, (వివరింపఁబడదుండును) చలింపక నిశ్చలముగ నుండునో, మఱియు ఎవడు సుఖదుఃఖములందు సమభావము గలవాడును, ఆత్మయందే స్థిరముగనున్నవాడును, మట్టిగడ్డ, రాయి, బంగారము — వీనియందు సమబుద్ధి గలవాడును, ఇష్టానిష్టములందు సమభావము గలిగియుండువాడును, ధైర్యవంతుడును, సమస్తకార్యములందును కర్తృత్వబుద్ధిని విడిచినవాడును, (శీత కామ్యకర్మలన్ని టిని విడ చువాడును, శీత సమస్తకర్మలను త్యజించి నిరంతరము బ్రహ్మనిష్ఠయందుండు వాడును) అయియుండునో అట్టివాడు గుణాతీతుడని చెప్పబడును.

వ్యాఖ్య:- గుణాతీతునియొక్క లక్షణము లిచట వేర్వేఱఁబడినవి. ఈలక్షణములను బట్టి మనుజుడు త్రిగుణములను దాటినది, లేనిది తెలిసికొనవచ్చును. గుణాతీతుడు తటస్థుగుణమందును తనశరీరమునేగాని, సత్త్వగుణసంబంధమైన ప్రకాశము (సుఖము) గాని, రజోగుణసంబంధమైన కార్యప్రవృత్తిగాని, తమోగుణసంబంధమైన మోహము

(విశ్వాతీతులు) గాని పంపొందించినచో వానియందు ద్వేషముగాని, అవి తొలగినచో వానిని కోరుటగాని లేకుండును. గుణాతీతునియొక్క లాలస్యమును, ఔదాసీన్యస్థితిని తెలుపు శ్లోకభాగము రచింపబడినదేకాని ఆ యా మోహాదిగుణములు అవలంబి పీడములని తెలుపుటగాదు. మఱియు, ఇవి మోహమనగా అజ్ఞానమని అర్థముకాదు. ఎందువలన గుణాతీతునకు అజ్ఞానమెపుడో తొలగిపోయియుండును. భగవానుడు తెలిసిన ఈ గుణాతీతుని లక్షణములందు 'నిస్పృహత్వము', 'సమత్వము' అనునవి ప్రధానముగ గోచరించుచున్నవి—

(1) 'నిస్పృహత్వము' — ఏ చిన్న పనులను అరిగినను అజ్ఞాని వెదరిపోవును. తన సమర్థమును గోల్పోవును. కాని గుణాతీతుడు మేరువునూనాంభీర్యముగలిగి, పరిస్థితులకు ఏమాత్రము చలించకుండును (న విచాల్యతే, నేఙ్గతే). శ్వాసవాయువు, లేక చిన్న అలలు పర్వతమును కదలించజాలవట్లును, మేనుమఱుకు వైపున్న మార్పుని మేనుల ఎత్తుములగు పీడగులు, మెఱపులు, పర్వము చాలించజాలవట్లును, త్రిగుణములను దాటి మనమున్నతకు అవతలనున్న అత్యద్భుతుండు ఎలుకడగిలిగియున్న యోగివుంగవుడు ప్రపంచము లోని ఏపనులనుచేసినా, అవత్తుచేసినా, చలించక సదా అత్యద్భుతుండే నుస్థిరుడైయుండును. అచింత్యవిస్ఫూర్తియు మనమ్మునకు తెలిసినది. 'నేను గుణములకంటె వేఱుగనున్నాను. మనమ్మునకు అతీతుడనైయున్నాను' అని తలంచి యోగుడు మహాధైర్యయుతుడై మెలగును. గుణాతీతునియొక్క గుణము లిదియే.

(2) సమత్వము — మానావమానములందు, నిందాస్తుతులయందు, మిత్రవిత్రాదులందు, శత్రుమిత్రాదులందు, శిలాకాంచనములందు గుణాతీతుడగు మహాపురుషుడు సమబుద్ధి గలిగియుండును. గుణాతీతుడైన శుకమహేంద్రుడు జనకుని యాస్థానమున కేగినపుడు, అతని పరీక్షార్థము జనకుడు పంపిచే కలుగజేయబడిన మిథిలాపురి అంతా మొండి సమత్వముమాటనో తనందర్శనమున క్షోభకమునకు తెచ్చుకొనవలెను. అట్టి మహాపురుషులు నిరంతరము ఆత్మస్థితియందే (ధ్యేయాకారమందే, నిత్యవస్తువందే) నిలుకడ గలిగియుందురు. కావున మిథ్యాభూత ప్రపంచమునందలి ఇట్టి ద్వంద్వములు వారిసమత్వము చేయజాలవు. మఱియు నిందాస్తుతులు, మిథ్యాభూతములు మున్నగునవి మనోధర్మములేకావున మనస్థాపకత్వము అత్యద్భుతుండు సదా నుస్థిరుడైయుండు గుణాతీతునకు, క్షోభమను అవి కదలించలేయజాలవు. మఱియునిటి కలుగు మిథ్యాభూతములు మనుజాతి యొక్క ధర్మములు, అట్టి ఉపాధిని తనకంటె వేఱుచేసికొనిన క్షోభని, గుణాతీతుని ఆ యా ద్వంద్వములు చాలించజాలవు.

'సర్వారంభపరిత్యాగీ' — ఈ పదమునకు 'సమస్తకార్యములందును కర్తృత్వమును విడిచినవాడు' ఏ అర్థము చెప్పబడు సమంజసముగ నుండును. లేక, కామ్యకర్మలన్నింటి విడిచినవాడనియు చెప్పవచ్చును. లేక, ఇతరకార్యములన్నింటి త్యజించినవాడు నిరంతరము బ్రహ్మనిష్ఠయందుండువాడనియు వేర్కొనవచ్చును.

ఇట్టివాడు 'ఈ' - ఎవడో 'ఏ' అతడు 'గుణాతీతుఁ ఉచ్యతే' గుణాతీతుడని చెప్పబడును - అని తెలుపుటవలన - అనగా యుష్మద్బ్రహ్మయోగము గావించబడుటవలన ఎవరైనను సరియే ఆ స్థితిని బడయవచ్చునందురు, అట్లు (ప్రయత్నపూర్వకముగ) ఆ యా సద్గుణములను బడయువాడే గుణాతీతుడగునాని తక్కినవారు కారనియు సుస్పష్టమగుచున్నది. కావున పర్యుటను అట్టి మహాప్రస్థితికై యత్నించి కృతార్థత బడయవచ్చును.

ప్రశ్న:- గుణాతీతుని లక్షణములెవ్వి?

ఉత్తరం:- ఎవరు తమకు పంపొందించి నిత్యగుణసంబంధముగు ప్రకాశము (సత్వము) ను గాని, రజోగుణసంబంధముగు కార్యప్రవృత్తినిగాని, తమోగుణసంబంధముగు మోహాదుల (నిద్ర, అంధత) ను గాని ద్వేషించిన్, అసహ్యపడియున్నా గాని అక్షీణించిన్, తటస్థులయినచో ఆ యా గుణకార్యములలో ఏ మాత్రము చలించిన్, గుణములు ప్రవర్తించుచున్నవని మాత్రము తెలిసికొనుచుండిన్, ఏ పరిస్థితులందును చలించిన్, మఱియు ఎవరు ఆత్మయందే స్థిరముగ నుండిన్, మట్టిగడ్డ, రాయి, బంగారములందు సమదృష్టిగలిగియుండిన్, మిత్రులయందు, ఇష్టాపేక్షలయందు, సదా స్తుతులందు, మానావమానములందు, శత్రుమిత్రులయందు సమభావముగలిగి యుండిన్, ధీరులై వర్తించిన్, నమస్త కార్యములయందును కర్తృత్వమును విడిచిపెట్టిన్ (లేక కామ్యకర్మలన్నిటి త్యజించివేయుచున్, లేక నమస్తకర్మలను త్యజించి నిరంతరము బ్రహ్మనిష్ఠయందుండిన్) అట్టివాడు గుణాతీతుడని చెప్పబడును. కావున ఈపద్యములో గుణాతీతుని లక్షణములైయున్నవి.

అ॥ అనంతమైన భక్తితో తనను సేవించువాడు త్రిగుణములను దాటి బ్రహ్మపదార్థారమును బడయుగొందునని భగవానుడు పలుకుచున్నారు—

26. మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే
స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే. 26

పదా:- యః = ఎవరు, మాం చ = నన్ను, అవ్యభిచారేణ = అనంతమైన (ఇరుము వాత్సల్యములని), భక్తియోగేన = భక్తియోగముచేత, సేవతే = సేవించుచున్నారో, సః = అతడు, ఏతాన్ = ఈ, గుణాన్ = గుణములను, సమతీత్య = దాటినవాడై, బ్రహ్మభూయాయ = బ్రహ్మముగా నగుటకు (తమ్ముక్తిపదములకొఱకు), కల్పతే = సమర్థుడగుచున్నాడు.

భా:- ఎవరు నన్ను అనంతమైన భక్తియోగముచేత సేవించుచున్నారో, అట్టి గుణములన్నిటిని దాటినవారై బ్రహ్మముగానగుటకు (తమ్ముక్తి పదములకొఱకు) సమర్థులగుచున్నారు.

వ్యాఖ్య:- త్రిగుణముల కవ్వల - పరమాత్మకండు. త్రిగుణములను దాటినచో భావాతీతస్థితినందుట. కాని వానిని దాటుటెట్లు? ఎంతయో ఎగాడా, మన్

ఎఱ్ఱవాము, వంతుమము దాని కవరము. కాని భక్తియొక్క వసోయమున్నచో శంఖాన స్థితి మఱలముగ లభించెగలదు. కమకనే గీతాచార్యులు దాదాపు ప్రతి అధ్యాయమందును, ప్రతియోగమందును శం భక్తిని గూర్చి చెప్పుచున్నారు. శం వదువాళ్లవ అధ్యాయము అంతిమగు జ్ఞానోపదేశము గావింపబడిన సందర్భమైనప్పటికిని దీని చివరగూడ భక్తి యోగముయొక్క అవశ్యకతను విరూపించిరి. అయితే సామాన్యభక్తి చాలదనియు, అనంతభక్తి, 'అవ్యభిచారిణీభక్తి', అనన్యభక్తి యుండవలయుననియు బోధించిరి. అనగా, దృశ్యవిషయములందు విరతించబడని ఏకాంతభక్తి అవసరమని భావము. భక్తిమార్గము వర్ణనకము చాలమంచదైనది యుగుటచే, అట్టి ఉత్తమభక్తిని ప్రతివారును సంపాదించి తద్వారా భగవత్సాక్షాత్కారము, తద్వారా బ్రహ్మజ్ఞానవాప్తిని, దానిచే బ్రహ్మమధూతిని బడయుటకు అనుకూలముగ మండుము. ఆ విషయమే ఇటు తెలుపబడినది.

బ్రహ్మాత్మ్యమును ఎవరు పొందగలరో, మోక్షసిద్ధి యేప్రకారము చేకూరగలదో శం శ్లోకమందు చక్కగ విరూపించబడినది. అనంతభక్తికలవాడే మోక్షమునకు, (ఆత్మాను భూతికి) అర్హతము సంపాదించుకొండని స్పష్టముగ ఇటు వేర్కొనబడినది. కావున యోగ్యతయే యిటు ప్రధానముగాని జాతిమతకులవర్ణాశ్రమాదులు కావు.

'అవ్యభిచారిణీభక్తి' అని చెప్పక 'అనన్యభక్తి' అని చెప్పుటచే విర్మలభక్తికలవాడు త్రిగుణములను దెప్పగ దాటగలడని తెలియుచున్నది.

'కథం చైతాం త్రీన్గుణానతివర్తతే' — 'శం గుణము లెట్లు దాటబడును?' అను అర్జునుని ప్రశ్న కీ శ్లోకము సమాధానమైయున్నది. అనంతభక్తిచేతనే (జ్ఞానప్రాప్తివలనే, తద్వారా) మూడుగుణములను దాటి మనుజుడు బ్రహ్మాక్యమును బడయగల్గుచున్నాడని యిచ్చోట వచించబడినది. కావున మఱియొకమైన్న శం భక్తియోగము యొక్క ఏకోయముచే పాదకుడు అత్యుజ్జ్వల మొంది త్రిగుణములనుదాటి ముక్తిని శీఘ్రముగ బడయుచున్నాడు.

అట్లు తాను పాక్షాత్ పరబ్రహ్మమేయని శ్రీకృష్ణమూర్తి తెలుపుచున్నారు—

27. బ్రహ్మణో హి ప్రతిష్ఠాహమమృతస్యావ్యయస్య చ
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ. 27

పదచ్ఛేదము:- హి = ఏలయనగా, అహమ్ = నేను, అమృతస్య = నాశరహితమును, అవ్యయస్య చ = వికారమును, శాశ్వతస్య ధర్మస్య చ = శాశ్వతధర్మస్వరూపమును, ఏకాన్తికస్య సుఖస్య చ = (దుఃఖమిశ్రితముకాని) నిరతిశయ (అనంత) ఆనందస్వరూపమును అగు, బ్రహ్మణః = బ్రహ్మమునకు, ప్రతిష్ఠా = ఆశ్రయమును (అనగా బ్రహ్మముయొక్క స్వరూపమును) అయియున్నాను.

తాత్పర్యం:- ఏలయనగా, నేను నాశరహితమును, వికారమును, శాశ్వత ధర్మస్వరూపమును, (దుఃఖమిశ్రితముకాని) నిరతిశయ (అనంత) ఆనందస్వరూపమును అగు బ్రహ్మమునకు ఆశ్రయమును (అనగా బ్రహ్మముయొక్క స్వరూపమును) అయియున్నాను.

వ్యాఖ్య:- 'అనంత భక్తితో నన్ను సేవించువారు త్రిగుణములనుదాటి బ్రహ్మమును పొందు'నని పైశ్లోకమునందు శ్రీకృష్ణమూర్తి తెలియజేసి, తాను వాస్తవముగ ఎవరో, తనయదార్థస్వరూపమెట్టిదో శంశ్లోకమున మెుదటనే విశదీకరించుచున్నారు. శ్రీకృష్ణుడు సామాన్య మానవుడు కాడు. సాక్షాత్ పరమాత్మయే, పరబ్రహ్మమే. ఆ సత్యమే యిటు తెలియజేయబడినది. అతడు యశోదాతనయుడు మాత్రమేకాడు; నాశరహితమై, శాశ్వతధర్మస్వరూపమై, నిరతిశయ ఆనందరూపమైనట్టి బ్రహ్మమే తానని శ్రీకృష్ణమూర్తి తెలియజేసిరి. ఇక్కారణమున వారిని అనంతభక్తితో ధ్యానించువారు భ్రమరకీటకన్యాయము వలనించి వారియంటి అనగా బ్రహ్మమునంటి అయించి బ్రహ్మస్వరూపులే యుగుదురు. ధ్యాత ధ్యేయాకారముగనే పరిణమించును. ఆ పరబ్రహ్మముయొక్క స్వరూపమెట్టిదో ఇటు విశదముగ తెలుపబడినది. అది (1) అమృతము, అవ్యయము - అనగా మరణరహితమైనది, వికారవర్జితమైనది - శం పదముద్వారా బ్రహ్మముయొక్క 'సత్' అంశము విరూపితమైనది. మఱియు అది (2) శాశ్వత ధర్మస్వరూపము - శం పదముద్వారా బ్రహ్మముయొక్క 'చిత్' అంశము విరూపించబడినది. (3) నిరతిశయానందరూపము - శం పదముద్వారా 'ఆనంద' అంశము విరూపితమైనది. శం ప్రకారముగ సత్, చిత్, ఆనందమగు పరబ్రహ్మమే తానని శ్రీకృష్ణభగవానుడు తెలియజేసిరి. ఉపాసనాసౌలభ్యముకొఱకు ప్రారంభమున శ్రీకృష్ణుని యశోదాతనయుని రూపమునను, శ్రీరాముని కౌసల్యాతనయుని రూపము నను ధ్యానించినను, వాస్తవముగ వారిరువురును, నిర్గుణ, నిరాకార, సచ్చిదానంద పరబ్రహ్మరూపులేయని ఎప్పటికైనను తెలిసికొనవలయుండును. శం శ్లోకమునే ద్వైత, విశిష్టాద్వైత, అద్వైతముల మూడిటియొక్క ఐక్యము యుద్దార్థముగ ఒకచోటుగుమున్న దని స్పష్టమగుచున్నది. ఏలయనిన ద్వైత, విశిష్టాద్వైతు లేదగవద్రూపమును అర్చించు చున్నారో ఆరూపము వాస్తవముగ సచ్చిదానందమే అయియున్నదని ఇట తెలిపోయు నది. భక్తియోగము, జ్ఞానయోగము శం శ్లోకమున పరస్పరము కాంగించుకొనుచున్నవి. కావున ఇక అయా సంప్రదాయములవారు పరస్పరము విమర్శించుకొనక అందఱు ధ్యానించునది ఒకే పరబ్రహ్మమనియే విశ్వసించి వారి వారి సంస్కారమున కనుగుణ్యమైన ఉపాసనావద్ధతిని, ధ్యేయాకారమును ఏర్పాటుచేసికొని కృతకృతులు అందఱును ఆ పరబ్రహ్మమునే చేరవచ్చును.

ప్రః- శ్రీకృష్ణమూర్తి వాక్యముగా నెట్టిదాను?

ఉ:- పరబ్రహ్మవ్యాపారము.

ప్రః- పరబ్రహ్మ మెట్టిది?

ఉ:- (1) నాశరహితమైనది, వ్యాపారమైనది (అక్ష) (2) కార్యకారణవ్యాపారమైనది (అక్ష) (3) విభిన్నము అనందరూపమైనది (అనందము).

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే గుణత్రయ విభాగయోగోనామ

చతుర్దశోధ్యాయము.

ఈ ఉపనిషత్ప్రతిపాదితము, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జునసంవాదరూపము

ఈ భాష్యతాత్పర్యము గుణత్రయ విభాగయోగమును

పదునాల్గవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

శ్రీ భగవద్గీత

అథ పంచదశోధ్యాయం

పదునైదవ అధ్యాయము

పురుషోత్తమప్రాప్తియోగం

పురుషోత్తమప్రాప్తియోగము

ఈ అధ్యాయముయొక్క పేరు :-

'పురుషోత్తమప్రాప్తియోగము' — 'పురుషోత్తము'డనగా పరమాత్మ. ఉపాధి (క్షేత్రము) అయిమాని అగు క్షరపురుషునికంటెను, జీవుడు (మనమ్ము యొక్క అయిమాని) అను అక్షరపురుషునికంటెను* వేరై వారిరువురికంటెను ఉత్తముడై వెలుగుచుండు పర మాత్మకు పురుషోత్తముడని పేరు వచ్చినది. అట్టి పురుషోత్తముడగు పరమాత్మయొక్క స్వరూపమేమి? వారెట్టి వారు? వారిని పొందుటకు మార్గమేమి? అట్లు వారిని పొందుటవలన కలుగు ఫలితమేమి? — మున్నగు విషయములన్నియు తెలుపుటచే ఈ అధ్యాయమునకుఁ బరమాత్మ పురుషోత్తమప్రాప్తియోగము' అను పేరు గలిగినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు :-

(1) సంసారవృక్షవర్ణనము, భగవత్ప్రాప్తికి ఉపాయము (1 శ్లో॥ నుండి - 6 శ్లో॥ వఱకు)

(2) జీవాత్మనుగూర్చిన విచారణ (7 శ్లో॥ నుండి - 11 శ్లో॥ వఱకు)

(3) సర్వత్ర భగవంతునియొక్క ఆధిక్యమును తెలుపుట, భగవత్ప్రభావమును వర్ణించుట (12 శ్లో॥ నుండి - 15 శ్లో॥ వఱకు)

(4) క్షరాక్షర పురుషులనుగూర్చినట్టియు, పురుషోత్తమునుగూర్చినట్టియు వివరణము (16 శ్లో॥ నుండి - 20 శ్లో॥ వఱకు)

---

* ఇచట అక్షరపురుషుడనగా అక్షరబ్రహ్మమని అర్థముకాదు. కూటస్థచైతన్య సహితమైన జీవుడని అర్థము.

ప్ర:- శ్రీకృష్ణపరమాత్మ వాక్యమును ఎప్పటివారు?

జ:- వేదవ్యాసమహర్షి.

ప్ర:- వేదవ్యాసులు ఎప్పటివారు?

జ:- (1) నాలుగవశతాబ్దమునకు పూర్వులు (ఎ) (2) క్రీస్తుశకారంభమునకు తరువాతివారు (బి) (3) పదిశతాబ్దులకు ముందువారు (అందరము).

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే గుణత్రయ విభాగయోగోనామ

చతుర్దశోధ్యాయః.

ఇది ఉపనిషత్తులలోని, బ్రహ్మవిద్యలో, యోగశాస్త్రములో, శ్రీకృష్ణార్జునసంవాదమున

శ్రీ గుణత్రయవిభాగయోగమను పదునాలుగవ అధ్యాయము

పదునాల్గవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

శ్రీ భ గ వ ద్గీ త

అథ చతుర్దశోధ్యాయః

పదునైదవ అధ్యాయము

పురుషోత్తమప్రాప్తియోగం

పురుషోత్తమప్రాప్తియోగము

ఈ అధ్యాయముయొక్క పేరు :-

'పురుషోత్తమప్రాప్తియోగము' — 'పురుషోత్తము'డనగా పరమాత్మ. ఉపాధి (క్షేత్రము) అయిమాని అగు క్షరపురుషునికంటెను, ఈపురుషుడు (మనమ్మి యొక్క ఆత్మమాని) అను అక్షరపురుషునికంటెను* వేరై వారిరువురికంటెను ఉత్తముడై పరిఢవిల్లువాడు పరమాత్మకు పురుషోత్తముడని పేరు వచ్చినది. అట్టి పురుషోత్తముడగు పరమాత్మయొక్క స్వరూపమేమి? వారెట్టి వారు? వారిని పొందుటకు మార్గమేమి? అట్లు వారిని పొందుటవలన కలుగు ఫలితమేమి? — మున్నగు విషయములన్నియు తెలుపుటచేత ఈ అధ్యాయమునకిటువలన ఈపేరు కలిగినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు :-

(1) సంసారవృక్షవర్ణనము, భగవత్ప్రాప్తి! ఉపాయము (1 శ్లో॥ నుండి - 6 శ్లో॥ వరకు)

(2) జీవాత్మనుగూర్చిన విచారణ (7 శ్లో॥ నుండి - 11 శ్లో॥ వరకు)

(3) సర్వత్ర భగవంతునియొక్క ఆప్తత్వమును తెలుపుట, భగవత్ప్రభావమును వర్ణించుట (12 శ్లో॥ నుండి - 15 శ్లో॥ వరకు)

(4) క్షరాక్షర పురుషులనుగూర్చినట్టిదియు, పురుషోత్తమునుగూర్చినట్టిదియు వివరణము (16 శ్లో॥ నుండి - 20 శ్లో॥ వరకు)

---

* ఇచట అక్షరపురుషునకా అక్షరపరబ్రహ్మమని అర్థముకాదు. రాశిత్రయము వర్ణించుటచేత వీరిరువురు అనియే అర్థము.

పురుషోత్తమప్రాప్తి యోగము



ఊర్ధ్వమూలమధఃశాఖమశ్వత్థం ప్రాహురవ్యయమ్
ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్. *(15-1)*

దేనికి వేదములు ఆకులుగనున్నవో, అట్టి సంసారము అశ్వత్థవృక్షము (రావిచెట్టు) ను పైన వేళ్ళుగలదిను, క్రింది కొమ్మలుగలదిను, (జ్ఞానప్రాప్తి వర్ణనము) నాశములేదిను (వెన్నలు) చెప్పుదురు. దాని వెనుక తెలిసికొనుచున్నాడో, అతడు వేదార్థము తెలిసినవాడు (అనుచున్నాను).

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకుగల సంబంధము:

క్రిందటి అధ్యాయమున ప్రకృతిమాయ సూర్చి చెప్పబడినది. చిలుకు దాని రాయుడు ఉపాయములను తెలుసుకొనుటయు అవసరమగుటచే అర్థాధ్యాయము చెప్పి పరిసమాప్తిందినది. అట్టి భక్తిద్వారా మనుజుడు మూడుగుణములను దాటి బ్రహ్మ పొత్తాత్మారము పొందగలడనియు భగవానుడు 26వ శ్లోకమున చెప్పియుండెను. అట్టి అనన్య, అవ్యభిచారభక్తిని ప్రోత్సహించుటకొరకు, అట్లుచేసి జీవుడు చివరకు మోక్షమునొందుటకుగా మందగించుటకుగల పురుషోత్తమునిగూర్చి వివరించుటయు వారిని పొందుటకుగాను, పొందించుటకుగల కొన్ని ప్రయోగములు తెలుపుటకై ఈ అధ్యాయమును ఉపక్రమించుటలో వర్ణనము. మనుజుడు బాహ్యప్రకృతి అధిష్ఠితుడొందుటకుగాను విశ్వమునిచ్చేయు అధ్యాత్మశక్తియు కావున అట్టి విశ్వరూపము బోధించుటకొరకుగా మొట్టమొదట ఈ దృశ్యరూప సంసారము నిజ అశ్వత్థవృక్ష మునుగూర్చి అర్జునుని అనుగ మనుజుడు అజ్ఞానమునే వేరుచేయుటలాగున చెప్పుట. అట్టి సంసారవృక్షవర్ణనముతో ఈ అధ్యాయము ప్రారంభించబడుచున్నది—

శ్రీ భగవానువాచ—

1. ఊర్ధ్వమూలం మధఃశాఖ మశ్వత్థం ప్రాహురవ్యయమ్
ఛన్దాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్. 1

శ్రీ భగవానువాచ = శ్రీ భగవానుడు చెప్పెను—

చీక:- యస్య = దేనికి, ఛన్దాంసి = వేదములు, పర్ణాని = ఆకులుగానున్నవో (అట్టి), అశ్వత్థమ్ = సంసారమను అశ్వత్థవృక్షము (రావిచెట్టు)ను, ఊర్ధ్వమూలమ్ = పైనవేళ్ళుగలదిను, అధఃశాఖమ్ = క్రిందికొమ్మలు గలదిను, అవ్యయమ్ = (జ్ఞానప్రాప్తివర్ణనము) నాశములేదిను, ప్రాహుః = (వెన్నలు) చెప్పుదురు (కీ, వేదములు చెప్పుచున్నవి), యమ్ = దాని, యః = ఎవడు, వేద = తెలిసికొనుచున్నాడో, సః = అతడు, వేదవిత్ = వేదార్థము తెలిసినవాడు (అనుచున్నాను).

భా:- శ్రీ భగవానుడు చెప్పెను — దేనికి వేదములు ఆకులుగానున్నవో, అట్టి సంసారమును అశ్వత్థవృక్షము (రావిచెట్టు) ను పైన వేళ్ళుగలదిను, క్రింది కొమ్మలు గలదిను, (జ్ఞానప్రాప్తి వర్ణనము) నాశములేదిను (వెన్నలు) చెప్పుదురు. దాని వెనుక తెలిసికొనుచున్నాడో, అతడు వేదార్థము తెలిసినవాడు (అనుచున్నాను).

వ్యాఖ్య:- ఈ సంసార మొక వృక్షమువా పోల్చిచెప్పబడినది. అయితే అది ఇట్టి వృక్షములవలె వేళ్ళుక్రిందను, కొమ్మలు పైనను గలదికాదు. వేదములు తద్విరుద్ధముగా నున్నట్లుది. వేళ్ళు పైనను, కొమ్మలుక్రిందను గలిగియున్నది. ఇట్టి పైవర్ణనమున కీ క్రింది కారణములు చెప్పబడుచున్నవి.

(1) పరమాత్మనుండియే అవ్యక్త మహదహంకారాదులు, సమస్తజగత్తు అవిర్భవించి యుండుటవలన వీర్క్షమున వెలయుచున్న ఆ పరమాత్మయే క్రిందనున్న ఈ జగత్తునకు కారణభూతుడని నిరూపించుటకుగాను వైన మూలము, క్రింద కొమ్మలు గలిగియున్నట్లు ఈ బ్రహ్మాండవృక్షము చిత్రించబడియుండవచ్చును.

(2) లేక, మాయాకార్య మేలాగున అంతయు తంత్రీలందు వ్యవహారముగ నుందునో, ఆ రీతిగనే ఈ సంసారవృక్షము వర్ణింపబడినది. మంచిని చెడ్డగను, చెడ్డను మంచిగను, కేవలాసి ఉన్నట్లును, ఉన్నదానిని లేనట్లును, తోపజేయుటవలి యుగంబున నీటియందు ప్రతిబింబింపబడిన వృక్షమువలె ఈ సంసారవృక్షము తంత్రీందుగ వర్ణింపబడినది.

(3) వృక్షము బాలవృక్షమునున్నపుడు దానివలన యాత్రికుల కవరోధముండదు. కాని గాలికి విరిగి తంత్రీందుగ లాలవైబడినచో అపుడు కొమ్మలు క్రిందను, వేళ్ళు పైనము ఉండును. అప్పుడు ఆ వృక్షమువలన పాంథుల కవరోధములగును. ఆలాగునే ఈసంసారవృక్షము బ్రహ్మమార్గమున ఆసమంజసులగు అవరోధములను కల్పించుచుండుటవలన అది తంత్రీందులుగ వర్ణింపబడియుండవచ్చును.

'అశ్వత్థమ్' — 'శ్వ' అనగా రేపు, 'స్థ' - ఉండనిది - 'అశ్వత్థ' - అశ్వత్థము. అనగా రేపు ఉండునో లేదో సందేహముతో గూడినదే ఈ సంసారవృక్షము. నశ్వరమైన దని భావము, క్షణికములగు దేహములు, క్షణికములగు పదార్థములుగలిగి నానావంతమై వికారయుక్తమై యున్నదియగుటచే 'అశ్వత్థమ్' అనుపేరు దీనికి తగుచేయబడ్డది. అయితే 'అవ్యయమ్' - నాశరహితమైనది - అని యిపుడు చెప్పబడినదాని కర్థము ప్రవాహరూపమున నిత్యమైనదిగా తోచునదియేగాని శాశ్వతమనికాదు. మఱియు ఆత్మజ్ఞానము పొందినంతనేఅనగా ఈ జనమరణములు లేవని అంటే వెళ్ళుకొనిపోయే యుండులు వలనము, జ్ఞానప్రాప్తివర్యంతము నిలుకడగలిగి యుండుటవలనను, అజ్ఞానులకు వివేకాభావాదులు దుఃఖములు కలుగజేయుచు నుండుటవలనను ఈ సంసారవృక్షము శాశ్వతమని చెప్పబడినదికాని, అత్యంతిక నిత్యత్వము దానికిలేదు. అట్లుకానప్పటి నుండి ఛేదనశస్త్రమువలె 'అసంగ' శస్త్రమునే ఆ వృక్షమును ఛేదించవలయునని భగవాను డేల చెప్పిరి?

---

* అవ్యక్త, అహం, బుద్ధి, అనాత్మ, పృథ్వి, ఆది, మొదలగునవి వృక్షాః – (పరమాత్మ చూడుము.)

అవ్యయమైనదానిని నిత్యమనిగను, అవినాశమైనదానిని సత్యమనిగను, బుద్ధిమంతు మెత్తమనిగను, అనాత్మను అత్మగను తలంచకయుండుటయే అవిద్య (మాయ).

'యస్తం వేద స వేదవిత్' — ఈ సంసారవృక్షమొక్క రహస్యమును తెలిసినవాడే, వేదములయొక్క పారమెఱిగినవాడనియు చెప్పబడినది. ప్రతిబింబాభాసమైన అజ్ఞానత్రుటికి మూలాధారము చిదంశభూతమగు పరమాత్మయేయని వేదము ఉద్ఘోషించుచున్నది. కావున పరమాత్మయందేయీ జగత్తు విస్తరించినదని యెఱిగినవారు, అట్టి బ్రహ్మాకారమునందేయీ జగద్వ్యక్త మావిర్భవించినదని తెలిసికొనువారు వేదార్థమును చక్కగ నెఱిగినవాడే యగును.

ప్ర:- సంసారవృక్ష మెట్లుండ వర్ణింపబడు?

ఉ:- అది (1) వేళ్ళు పైనను, కొమ్మలు క్రిందను గలది (2) (భ్రాంతిప్రకల్పితము) నాశము కలది (3) వేదములకే అతీతముగా గలది.

ప్ర:- వేదార్థము నెఱిగినవాడెవడు?

ఉ:- ఈ ప్రకారము సంసారవృక్షమునుగూర్చి యెఱిగినవాడు, అనగా బ్రహ్మమునందేయీ జగత్తు అవిద్యాకల్పితమని తెలిసికొనువాడు, తనజగత్తుకారణము పరమాత్మయేయని నిశ్చయించినవాడు వేదార్థము నెఱిగినవాడగును.

శ్లో॥ ఆ సంసారవృక్షమునే ఇంకను వర్ణించుచున్నారు—

2. అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్య శాఖా
గుణప్రవృద్ధా విషయప్రవాలాః
అధశ్చ మూలాన్యనుసన్తతాని
కర్మానుబన్ధీని మనుష్యలోకే. 2

పదవిభాగము: తస్య = ఆ (సంసార) వృక్షముయొక్క, శాఖాః = కొమ్మలు, గుణప్రవృద్ధాః (సత్త్వరజస్తమో) గుణములచే వృద్ధిలొందింపబడినవియు, విషయప్రవాలాః = (శబ్దాది) విషయములనెడు చిగుళ్ళుగలవియునై, అధః చ = క్రిందికిని (స్థావరము మొదలుకొని), ఊర్ధ్వం చ = మీదికిని (బ్రహ్మలోకమువఱకు), ప్రసృతాః = వ్యాపించియున్నవి. మనుష్యలోకే = మనుష్యలోకమునందు, కర్మానుబన్ధీని = కర్మానుబంధమునుగలుగజేయునవియును, మూలాని = వాసనలు, అధశ్చ (అధ్యాత్మం చ) = క్రిందను (మీదను గూడ), అనుసన్ధతాని = లాగున విస్తరించి (వ్యాపించి వాసనలు) యున్నవి.

తా:- ఆ (సంసార) వృక్షముయొక్క కొమ్మలు (సత్త్వరజస్తమో) గుణములచే వృద్ధిలొందింపబడినవియు, (శబ్దాది) విషయములనెడు చిగుళ్ళుగలవియునై, క్రిందికిని (స్థావరము మొదలుకొని) మీదికిని (బ్రహ్మలోకమువఱకు) వ్యాపించియున్నవి. మనుష్యలోకమునందు కర్మసంబంధమును (కర్మవాసనను) గలుగజేయునవియును దాని వేళ్ళు క్రిందను (మీదనుగూడ) లాగున విస్తరించి (వ్యాపించి వాసనలు) యున్నవి.

వ్యాఖ్యా:- ఈ సంసారవృక్షము వ్యర్థమైనదికాదు. అతివిశాలమైనది. అనాది కాలమునుండి కోల్లకొలది జన్మలనుండి బాగుగ దృఢమయినవచ్చి, వేళ్ళు తన్నుకొని శాఖోపశాఖలుగ విస్తరించియున్నది. కర్మవాసనలే దీని వేళ్ళు. సత్వరజస్తమోగుణములే దీని శాఖలు బలమయినవి. శబ్దాది విషయములయొక్క సేవనమునే దీని చిగుళ్లు వృద్ధియగుచున్నవి. దీనివిటప్పే త్రిగుణరాహిత్యమునేత శాఖలు, విషయవిరక్తినేత చిగుళ్లు, వానినారాహిత్యమునేత వేళ్ళు ఈ సంసారవృక్షమునకు తర్వాత నిర్మూలితములు కాగలవని స్పష్టమగుచున్నది. తెల్పునకు ముఖ్యాధారము మూలమే అయినట్లు ఈ సంసారవృక్ష మునకు కర్మవాసనలే మూలము. కావున విజ్ఞుడు వైరాగ్యవిచారణాదులనే ప్రయత్న పూర్వకముగ ఆ వాసనలను తొలగించివేసికొని సంసారబంధవిముక్తుడు కావలయును. అట్లుకాకుండ, రాగద్వేషాదులనే ఆ వాసనలను ఇంకను బలపఱచుచు పోయినచో సంసారదుఃఖ మెన్నటికిని తీవ్రని పడనేరదు.

ప్రశ్నా:- సంసారవృక్షమును ఇంకను విస్తరించి చెప్పుము?

ఉత్తరం:- (1) దాని కొమ్మలు (సత్త్వగుణమైన మేధా) గుణములనే వృద్ధిపొందించుకొనియు, (శబ్దాది) విషయములను చిగుళ్ళుగలిగియున్నవి. (2) మనుష్య లోకమున కర్మసంబంధమును గలుగజేయునట్టిదగు దానివేళ్ళుగూడ క్రిందను మీదను బాగుగ వ్యాపించి దృఢపడి యున్నవి.

అట్టి అల్పి సంసారవృక్షమును 'అసంగ'మను శస్త్రముచే ఛేదించినచో పరమాత్మ పదము పరిపూర్ణముగ పొందబడునని బోధించుచున్నారు—

3. న రూపమస్యేహ తథోపలభ్యతే
నాన్తో న చాదిర్న చ సంప్రతిష్ఠా
అశ్వత్థమేనం సువిరూఢమూల
మసఙ్గశస్త్రేణ దృఢేన ఛిత్త్వా. 3

4. తతః పదం తత్పరిమార్గితవ్యం
యస్మిన్ గతా న నివర్తన్తి భూయః
తమేవ చాద్యం పురుషం ప్రపద్యే
యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణీ. 4

పదచ్ఛేదం:- అస్య = ఈసంసారవృక్షముయొక్క, రూపమ్ = స్వరూపము, తథా = అలాగుగ (ఇపుడు వర్ణింపబడినరీతిగా), ఇహ = ఈలోకమునందు (సంసారానక్తిగలవారిచేత), ఉపలభ్యతే = తెలియబడకున్నది, అన్తః = (కాని) అంతము, న = కనబడకున్నది, ఆదిః న న = మొదలున్నూ కానరాకున్నది, సంప్రతిష్ఠా న న = స్థితియు (మధ్యమము) కనబడకున్నది, సువిరూఢమూలమ్ = గట్టిగా వాటుకొనివేళ్ళుగల, ఏనమ్ = ఈ, అశ్వత్థమ్ = సంసారమనెడు అశ్వత్థవృక్షమును (రావిచెట్టును), దృఢేన = బలమైన, అసఙ్గశస్త్రేణ = అసంగము (ప్రపంచిక పదార్థములందు అభిమానమును, ఆసక్తినివిడుచుట) అను ఆయుధముచేత, ఛిత్త్వా = నఱికి, తతః = పిమ్మట, యస్మిన్ = ఏస్థానమందు, గతాః = ప్రవేశించినవారు, భూయః = తిరిగి, న నివర్తన్తే = వెనుకకు (సంసారమునకు) రారో, యతః = ఎవనినుండి, పురాణీ = అనాదిగానున్న, ప్రవృత్తిః = ఈసంసారమను వృక్షముయొక్క ప్రవృత్తి, ప్రసృతా = వ్యాపించెనో, తమ్ ఏవ చ ఆద్యం పురుషమ్ = ఆ అదిపురుషుడగు పరమాత్మనే, ప్రపద్యే = శరణుజొందుచున్నాను, (ఇతి = అను నిష్ఠ భావముగల్గి), తతో పదమ్ = ఆ (పరమాత్మ) స్థానము, పరిమార్గితవ్యమ్ = వెదకబడదగినది (దానిని అన్వేషించవలెను).

తాత్పర్యం:- ఆ సంసారవృక్షముయొక్క స్వరూపము అలాగున (ఇపుడు వర్ణింపబడిన రీతిగా) ఈప్రపంచమున (సంసారాసక్తిగలవారిచేత) తెలియబడకున్నది. దాని ఆదిగాని, అంతముగాని, మధ్యము (స్థితి) గాని కనబడకున్నది. గట్టిగ వేళ్ళుతాటుకొనిన ఈ సంసారమను అశ్వత్థవృక్షమును అసంగమను బలమైన ఆయుధముచే నఱికివైచి అపు మ్మట ఏస్థానమందు ప్రవేశించినవారు మఱల వెనుకకు (సంసారమునకు) రారో, ఎవరినుండి అనాదిగానున్న ఈసంసారవృక్షముయొక్క ప్రవృత్తివ్యాపించెనో, (అట్టి) అది పురుషుడగు పరమాత్మనే శరణుజొందుచున్నాను - అనునిష్ఠ (దృఢ) భావముతో ఆ పరమాత్మపదమును వెదకవలయును.

వ్యాఖ్యా:- క్రిందటి శ్లోకములందు వర్ణింపబడినట్లుగాను ('ఊర్ధ్వమూలముగ, అధఃశాఖగ' - ఇత్యాదిరూపముగ) ఈసంసారవృక్షమేల కనుపించుటలేదు? సంసారాసక్తిగల అజ్ఞానుల కట్టిరూపము తెలియబడదు. దాని అద్యంతమధ్యములుకూడ తెలియబడవు. ఏలయనగా వారు దానిలో మునింగియుండి సత్యమును తెలిసికొనజాలకున్నారు (ఏకులో మున్నవారికి వస్తువులు గోచరించవట్లు). ప్రకాశమునందు వస్తువులు తెలియునట్లు, వైరాగ్యము, ముముక్షుత్వము, ఆత్మజ్ఞానము కలవారికి దానిస్వరూపము గోచరించునందు.

ఈసంసారవృక్షము అనాదికాలమునుండి వర్ధించుచు అతివిశాలముగ, శాఖోపశాఖలుగ వ్యాపించి, బాగుగ వేళ్ళుతన్నుకొని యున్నది. కనుకనే దానివేళ్ళనుసూర్చి వర్ధించు పురు షోత్తముడు 'ఊర్ధ్వమూలమ్' అనిగాని, 'సువిరూఢమూలమ్' అనిగాని చెప్పక 'మవి రూఢమూలమ్' అనిచెప్పటకు కారణము. దానివేళ్ళు చాలగట్టిగ పాతుకొనిపోయినవని రావము. అయితే అంతమాత్రముచేత దిగులుచెందవలసిన పనిలేదు. తెల్పు ఎంతగొప్ప దైనను బలమైన అయుధముచే నేలమట్టము కాగలదు. అట్లే ఈ సంసారవృక్షమును ఛేదించుటకు భగవానుడు చక్కని అయుధమును సూచించెను. అదియే అసంగము. ప్రాపంచిక పదార్థములందు అభిమానము, ఆసక్తి గలిగియుండుటయే సంగము. అది

లేకుండుటయే అసంగము. వైరాగ్యమని భావము. అయితే మందమంది వైరాగ్య భావములచేత శం గొప్పసంసారవృక్షచ్ఛేదనము సాధ్యపడదు. తీవ్రతర విరక్తి, పరిపూర్ణ అసంగము అవశ్యకమైయున్నది. కనుకనే 'దృఢేన' అను పదమును భగవానుడు ప్రయోగించెను. ఒక పెద్ద 'ఫ్యాక్టరీ' లో మూలచక్రమునకుగల 'బెల్టు' తెగినచో అన్నియంత్రములున్నూ ఎట్లాగిపోవునో, అట్లే శంసంసారరూప బృహద్యంత్రాంగమంతయు సంగరాహిత్యము (అసంగము)చే పక్షవ్రమైపోవును. మహనీయు తీవ్రవంచమున మన్నన్న టికిని ఇట్టి అసంగభావమే గలిగియుండి సంసారబాధలెప్పియు లేకయుండురు. అయితే శం అసంగము బాహ్యమునకేగాక, అభ్యంతర సంకల్పములందును గలిగియుండవలెను. అపుడే ఆ అసంగము పరిపూర్ణము కాగలదు.

ఇంతటితో వని పూర్తి అయినదా? కాదు. సంసారవృక్షచ్ఛేదనము అయిన పిదప అనగా దృశ్యత్యాగము అయినపిదప దృక్- స్వరూపమును అన్వేషించుట అను ముఖ్య మైనవని మఱియొకటి కలదు. అప్పు తొలగవలెను. పాంతముగ కొంత ద్రవ్యము గలిగియుండవలెను. అపుడే మనుజుడు సుఖముగ మండగలడు. దృశ్యభావత్యాగము అప్పు తొలగిపువంటిది. అది చాలదు. ఏలయనిన అప్పు తొలగినమ, తన పోషణనిమిత్తము కొంత ద్రవ్యము లేనిచో మనుజునకు తృప్తియుండదు. అట్లే దృశ్యవిరక్తి, ఆత్మవర ప్రాప్తి రెండును యున్నచో జీవునకు పరిపూర్ణసుఖమేర్పడగలదు. కనుకనే భగవానుడు సంసారవృక్షచ్ఛేదనమునుగూర్చి తెలిపి, 'తతః' — అను పిమ్మట 'పరిమార్గితవ్యమ్' — 'పరమాత్మపదాన్వేషణము గావింపవలెను' అని బోధించుటకు కారణమైనది.

ప్రపంచములో అనేక పదవులున్నవ్వటికిని అన్నిటికంటె గొప్పది పరమాత్మ పదవియే కావున దానినే అనుపరించువలెనని, అన్వేషింపవలెనని ఇచట బోధింపబడినది. ఏలయనిన ఆ మహోన్నతపదమును పొందినవాడిక మరల శం దుఃఖదాయిన్మమగు సంసారస్థితి దిగిరాడు. (యస్మిన్ గతా న నివర్తన్తి భూయః). బ్రహ్మండమునం దేలోకమునకు పోయినను తిరిగిరావలసినదే, మఱల పుట్టవలసినదే – కాని భగవంతుని పొందినవారు, అత్మపదవి పదిస్థించినవారు మఱల జన్మింపరు. అది శాశ్వతపదము. పూర్ణదుఃఖరాహిత్యము దానివలననే కలుగును. కనుకనే అన్ని పదవులలోను అది సర్వోత్కృష్టమైనది. కాబట్టి విజ్ఞులెల్లరును దానినే అన్వేషించి తరించుదురుగాక!

అయితే 'ఆ పరమపురుషునే శరణుపొందుచున్నాను' (తమేవ పురుషం ప్రపద్యే) అను భక్తిభావముతో, విరహాంతరంగములో ఆ ఆత్మపదమును అన్వేషింపవలసియున్నది. పర్యంతభక్తిగలవానికి ఆత్మజ్ఞానము త్వరలో లభించగలదు.

ప్రశ్నకర్త:- సంసారవృక్షము మీరేమని అభివర్ణించుచున్నారు?

ఉత్తరదాత:- దానిని అశ్వత్థవృక్షమని అభివర్ణించుచున్నాను.

ప్రశ్నకర్త:- దాని వివరింపుడు?

ఉత్తరదాత:- 'అశ్వత్థము' (ప్రాపంచిక పదార్థములందు అనక్తి, అభిమానము లేకుండుట) అను లక్షణమునే అది వివరింపబడినది.

ప్రశ్నకర్త:- అట్టి సంసారవృక్షమును వివరించినపిదప యేమి చేయవలెను?

ఉత్తరదాత:- పరమాత్మపదమును అన్వేషింపవలెను.

ప్రశ్నకర్త:- ఆ పరమాత్మ యెట్టివాడు?

ఉత్తరదాత:- (1) అతనిని పొందినవారు మఱల వెనుకకురారు (తతో శం సంసారమున కృంచతి). (2) అతనినుండియే శం జగత్ప్రవృత్తియు ఆవిర్భవించినది. (3) అతడు అధిష్ఠానమై.

శ్లో॥ నాశరహితమును అట్టి పరమాత్మపదమును ఎవరు పొందగలరో వివరించుచున్నారు.

నిర్మానమోహా జితసఙ్గదోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః
ద్వన్ద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞై
ర్గచ్ఛన్త్యమూఢాః పదమవ్యయం తత్. 5

టీక:- నిర్మానమోహాః = అభిమానము (లేక అహంకారము), అవివేకము లేనివారును, జితసఙ్గదోషాః = సంగము (దృశ్యపదార్థములయందు దాసక్తి) అను దోషమును జయించినవారును, అధ్యాత్మనిత్యాః = నిరంతరము ఆత్మజ్ఞానము (బ్రహ్మనిష్ఠ) కలవారును, వినివృత్తకామాః = కోరికలన్నియు కొన్ని (వానివానిహితముగ) తొలగినవారును, సుఖదుఃఖసంజ్ఞైః = సుఖదుఃఖము అనబడు, ద్వన్ద్వైః = ద్వంద్వములచేత, విముక్తాః = బాగుగ విడువబడినవారును (అగు), అమూఢాః = అజ్ఞానరహితులు (జ్ఞానులు), తత్ = అ, (వెలుకొన్నటిని), అవ్యయమ్ = నాశములేని, పదమ్ = స్థానమును (మోక్షపదమును), గచ్ఛన్తి = పొందుచున్నారు.

తా:- అభిమానము (లేక, అహంకారము) అవివేకము లేనివారును, సంగము (దృశ్య పదార్థములం దాసక్తి) అను దోషమును జయించినవారును, నిరంతరము ఆత్మజ్ఞానము (బ్రహ్మనిష్ఠ) గలవారును, కోరికలన్నియు కొన్ని (వానివానిహితముగ) తొలగినవారును, సుఖదుఃఖము లను ద్వంద్వములనుండి బాగుగ విడువబడినవారును అగు జ్ఞానులు అట్టి అవ్యయమగు బ్రహ్మపదమును (మోక్షమును) పొందుచున్నారు.

వ్యాఖ్య:- పునరావృత్తిలేని శాశ్వతబ్రహ్మపదమును (మోక్షమును) పొందు గురించి ఈశ్లోకమునందు చక్కగా వివరింపబడినది. అట్టి సల్లక్షణములు గలవారు అట్టి మహోన్నతపదవిని పొందగలరు. అవి యేవి యనిన —

(1) అభిమాన, అవివేకరాహిత్యము.

(2) సంగము దోషము అయింపులు — (సంగమనగా దృశ్యపదార్థములందు అనక్తి, తగులము. అసంగమనగా అది లేకుండుట, వానితో అంటుకొనుండుట.)

(3) నిరంతరము ఆత్మయందు నిమగ్నులయియుండుట. ఇచట నిరంతరము (నిత్యం) అను పదము గమనింపదగినది. ఏదియో యొక కాలమున ధ్యానించిన చేయుట మంచిదే కాని, అది చాలదు. క్రమక్రమముగ ఆ ధ్యాననిష్ఠాపరిపక్వముచేసి పెంచుకొనుచూయుండు 'నిరంతర ధ్యానవిద్య' యను స్థితిని తేరుకొనవలయును. ఏలయనిన, ధ్యానాభ్యాసము ప్రకాశము వీచిన మాత్రముచే అంధకారము వెంటనే వచ్చి అలముకొనును. అట్టిది మరల ప్రయోగించుట వంటివలసిన్ది. కావున నిరంతర అధ్యాత్మనిష్ఠద్వారా మాయకు ఒకింత యినా అవకాశమీయక మండవలెను. ప్రపంచములో మహాయంత్రకముల అనుభవించుచున్న కొందఱు ఆహార్యశము ఆత్మస్థితిని, ధ్యానాభ్యాసమును గల్గియుందురు. వీరు ఉత్తములు. మఱికొందఱు కొద్దిపాటి ధ్యానించుటకిని తదుపరి ప్రాపంచిక కార్యకలాపములయందు నిమగ్నులగుదురు. వీరు మధ్యములు. సాధనాశిథిలముచే వీరు మొదలుతరగతి క్రమముగ తేరుకొనగలరు. ఇక నిరంతరము దృశ్యపదార్థవ్యామోహములోని కొట్టి కొనుము ధ్యానవిరుద్ధ ఒకింతైనను జేసినారు కనిష్ఠులు. ఈ స్థితి నింద్యము, గర్హితము అయియున్నది. కావున వివేకమంతయు లబ్ధానిని త్యజించవలయును.

(4) ఇక మోక్షపదప్రాప్తికి అనివార్యమైన వాంఛ ముముక్షుత్వము కోరికయను సంజ్ఞ గలిగి, వానివాసనాసహితముగ తొలగించుట (వినివృత్తకామాః). 'వినివృత్త' అని చెప్పక 'వినివృత్త' అని చెప్పుటవలన కోరికనిశ్శేషము నిశ్శేషముగ (వాసనా సహితముగ) తొలగిపోవలెనని భావము. 'అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః' అను ఈ శ్లోకపాదమును ముముక్షువులు ఎప్పుడూ స్మరించుచుండుట మంచిది. ఏలయనిన అధ్యాత్మసాధనానిత్యత్వమంతయు ఈ రెండు పదములలోనే ఇమిడియున్నది. మొదటిది తత్త్వజ్ఞానము (అధ్యాత్మనిత్యాః), రెండవది వానివాసక్షయము (వినివృత్తకామాః). మొదటిది ధ్యాన — వ్యవహారిత. రెండవది దృశ్యరాహిత్యము. ఈ రెండింటి సాధకుడు ఏకాంతములో అభ్యసించుచుండవలెనని శాస్త్రము బోధించుచున్నది.

(5) ఇక అనుపాధిని సుఖదుఃఖాది ద్వంద్వరాహిత్యము.

(6) అనువది అమూఢత్వము. అనగా అజ్ఞానము లేకుండుట. అజ్ఞానము, అవిద్యను దరికిచేరనీయక, జ్ఞానమందే సదా విలసిల్లుచుండుట. ఈ ప్రకారముగ భగవానుడు తెలిపిన ఆటుపోటులను చక్కగ అవలంబించువారు పొందుచున్న ఫలితమేది? అవ్యయమగు మోక్షమే (గచ్ఛన్తి తదమవ్యయమ్). ప్రపంచములోని వదవులన్నియు వ్యయములు, వినాశనములు, క్షయిష్ణువులు. పరమాత్మపదవి యొక్కటే అవ్యయమైనది. శాశ్వతమైనది. తరుగనిది. కావున విజ్ఞులెల్లరును అట్టిదానినే అన్వేషించవలయును.

ప్రశ్న:- పరమాత్మపద మెట్టిది?

ఉత్తరం:- అవ్యయమైనది. నాశరహితమైనది.

ప్రశ్న:- దాని నెవరు, పొందగలరు?

ఉత్తరం:- (1) అభిమానము అవివేకము లేనివారు (2) సంగము (దృశ్యవస్తువుల దాన్ని) అను దోషమును అయించినవారు (3) నిరంతరము ఆత్మనిష్ఠయందుండువారు (4) కోరికను పూర్తిగా (వాసనాసహితముగ) తొలగించినవారు (5) సుఖదుఃఖాది ద్వంద్వములనుండి విముక్తులైనవారు (6) మూఢత్వము (అజ్ఞానము) లేనివారు — ఈ ప్రకారములగు లక్షణములుగలవారు పరమాత్మపదమును (మోక్షపదమును) పొందగలరు.

॥ అట్టి పరమాత్మపదమును పొందినవారు తిరిగిరారని అనగా మఱల జన్మ రాదనుట యొక్కటివలన వచించుచున్నాడు—

న తద్భాసయతే సూర్యో న శశాఙ్కో న పావకః
యద్గత్వా న నివర్తన్తే తద్ధామ పరమం మమ. 6

పదార్థం:- తత్ = ఆ (పరమాత్మ) స్థానమును, సూర్యః = సూర్యుడు, న భాసయతే = ప్రకాశింపజేయజాలడు, శశాఙ్కః = చంద్రుడు, న (భాసయతే) = ప్రకాశింపజేయజాలడు, పావకః = అగ్ని, న (భాసయతే) = ప్రకాశింపజేయజాలడు, యత్ = దేనిని, గత్వా = పొంది, న నివర్తన్తే = తిరిగిరానేరరో, (మఱల జన్మించరో), తత్ = అది, మమ = నాయొక్క, పరమమ్ = శ్రేష్ఠమైన, ధామ = స్థానము.

భాష్యం:- ఆ (పరమాత్మ) స్థానమును సూర్యుడుగాని, చంద్రుడుగాని, అగ్నిగాని ప్రకాశింపజేయజాలరు. దేనిని పొందినచో (అనగా) మఱల (ఈ సంసారమునకు) తిరిగిరారో అదియే నాయొక్క శ్రేష్ఠమైన స్థానము (అయియున్నది).

వ్యాఖ్య:- సూర్యచంద్రాగ్నులు దృశ్యవస్తువులను ప్రకాశింపజేయుచున్నవి. వేతము ఆ సూర్యాదులను ప్రకాశింపజేయుచున్నది. బుద్ధి అనేకమును ప్రకాశింపజేయుచున్నది.

అత్మ ఆబుద్ధిని ప్రకాశింపజేయుచున్నది. కావున ఇక మార్యాదులు అత్మ నెట్లు ప్రకాశింపజేయగలవు? ముందుకొనిపత్తునందు శంవిషయము చక్కగ నిరూపింపబడినది. (న తత్ర మార్యో భాతి . . .).

"యద్గత్వా న నివర్తన్తే" - అత్మస్థానమును బొందినవారు మఱల జన్మనరం వరలందు, పంపారదుఃఖరూపగర్భమందు పడరు. బ్రహ్మాండమునం దేలోకమునకేగినను మఱల తిరిగి రావంపినదే. మఱల జన్మింపవంపినదే. దుఃఖము నంతముచేయగలశక్తి వానికిలేదు. కాని ఒక్క పరమాత్మస్థానమునకుమాత్ర మట్టి శక్తికలదు. అద్దానిని బొందినవారు తిరిగిరారు. మఱల దుఃఖప్రదమగు ఈనంపారమున జన్మింపరు. పునరావృత్తిరహిత శాశ్వత కైవల్యపదమే అయ్యది. ఈ విషయమునే పై శ్లోకములో 'యస్మిన్గతా న నివర్తన్తి భూయః' అని తెలిపియుండిరి.

తనయొక్క స్థానమును వర్ణించుచు భగవానుడు 'పరమమ్' (శ్రేష్ఠమైనది) అని వేర్కొనినందువలన భగవానుని దృష్టియం దున్న పదములలోనికి ఆ యాత్మపదమే, బ్రహ్మరూప నిజపదమే పర్యవశేషమను అభిప్రాయమును వెలిబుచ్చినట్లైనది. కావున దేవునిదృష్టిలో ఏది గొప్పదో దానినే ప్రాజ్ఞుడనునరించవలెనుగాని ప్రాపంచికమగు దృష్టిలో గొప్పదగు వస్తువుమగాదు.

అ॥ దేవుడు వాస్తవముగ తనయొక్క అంశమేయని భగవానుడు తెలుపుచున్నారు—

7. మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః
మనఃషష్ఠానీన్ద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి. 7

పదచ్ఛేదము:- మమ = నాయొక్కయే, ఏవ = అనాదియగు (నిత్యమగు), అంశః = అంశము, జీవలోకే = జీవలోకమందు, జీవభూతః = జీవుడై, ప్రకృతిస్థాని = ప్రకృతియందున్న, మనఃషష్ఠాని = మనస్సు అంతవరిగా గలిగిన (త్వక్, చక్షుః, శ్రోత్ర, జిహ్వ, ఘ్రాణ, మనంబు లను), ఇన్ద్రియాణి = ఇంద్రియములను, కర్షతి = ఆకర్షించుచున్నది.

తా:- నాయొక్కయే అనాదియగు (నిత్యమగు) అంశము జీవలోకమందు జీవుడై ప్రకృతియందున్న త్వక్ చక్షు శ్రోత్ర జిహ్వ ఘ్రాణ మనంబు లను ఆరు ఇంద్రియములను ఆకర్షించుచున్నది.

వ్యాఖ్య:- 'మమైవాంశః' - జీవుడు (జీవాత్మ), దేవుడు వాస్తవముగ వేరు వేరు కాదు. దేవుని యంశమే జీవుడు. జీవుడు పాక్షిక దేవుడే. ఇరువురును సనా తన వ్యక్తులే. నిత్యులే. కాని అజ్ఞానవశమున, ఉపాధినిబంధమువలన జీవుడు ఆ

ఉపాధిని, ఉపాధిగుణములను తనదుం దారోపంచుకొని, ఆ ఉపాధికిచెందిన ఇంద్రియా దులతో గూడినవానిగ తన్ను భావించుకొనుచున్నాడు. మహాకాశము విశాలాకాశము యొక్క అంశమాత్రమే యగును. విశాలాకాశముయొక్క ఆవ్రణములచ్చిద్రము మహాకా శమునందు ఉండియేయున్నవి. అట్లే పరమాత్మయొక్క సనాతనత్వము జీవునిదుండు (జీవాత్మయందు) కలిగియేయున్నది. ఎపుడు జీవుడు తన ఉపాధిభావమునుపోది నిజ రూపమును స్మరించునో అపు డాతడు పాక్షిక పరమాత్మయే యగుచున్నాడు.

'మమైవాంశః' అని జీవునిగూర్చి చెప్పులువలన భగవంతునియొక్క అంశమే జీవుడని తేలుచున్నచో, ఇక నట్టి భగవదంశములలో తక్కువయేమి? ఎక్కువయేమి? కావున సర్వజీ వులును సమానులే. సర్వులు భగవదంశస్వరూపులేయని విజ్ఞుడు దలంచి సర్వులయెడల ప్రేమ, దయ, సమబుద్ధిగలిగి యుండవలెను. భగవానుని శంవాక్యమునే జీవులకు పరమధైర్యము లభించుచున్నది. ఏయనగా, ఇంతవఱకు అజ్ఞానమునే తాము బద్ధుడ నయితిని, అల్పుడనయితిని, దుఃఖినయితిని తలంచియున్నవారు ఈ వాక్యములచే గొప్ప ఆశ్వాసనము బడయుచున్నాడు. తాము వాస్తవముగ అల్పుడుకాదు, జీవుడుకాదు, నశ్వరుడుకాదు, తాము సనాతనుడు. పాక్షిక పరమాత్మయే తాను. మాయావశమునే ప్రకృతికి లోబడి, భగవంతుని మఱచి, ప్రకృతిస్థములగు ఇంద్రియాదులతో గూడి కాలక్షేపము చేయుచున్నాడు. వానిని ఆకర్షించుచున్నాడు (కర్షతి). అవా! ఇది వఱకు (అజ్ఞానకాలమున) ఎంత గొప్ప తప్పుడ మాచరించుచునుండెను. ఇప్పు డీ భగవద్వాక్యస్మరణముచే జ్ఞానముకలుగ, అట్టి పొరపాటుల కావ్కాశములేదు. తిరిగి తన అమర, ఆనంద, ఆత్మరూపమునుగూర్చి చింతించి జీవుడు దానితో ఐక్యమొందవలెను. అదియే మోక్షము.

జీవుడు తన వ్యష్టిని మీ జీవలోకముకాదనియు ఆత్మలోకమేయనియు భావిం పవలెను. ఇది తన వ్యష్టిలముకాదనియు పరమాత్మనియు చింతియింపవలెను. దీనినే ఆశ్రయించుకొనినచో, ఈ ఇంద్రియములనే, ఈ ప్రకృతినే నమ్ముకొనినచో జన్మపరంపర తప్పదు. సంసారబాధలు తప్పవు - అని నిశ్చయించుకొని జీవుడు తన నిజరూపమును, నిజస్థానమును అగు పరమాత్మను సంస్మరించి తద్భావమునందే శేషించి ధన్యుడు కావలయునని శ్లోకముయొక్క తాత్పర్యమై యున్నది.

ప్ర:- జీవుడు వాస్తవముగ నెట్టివాడు?

ఉ:- భగవదంశస్వరూపుడు, సనాతనుడు (నిత్యుడు).

ప్ర:- కాని అజ్ఞానవశమున నేమియొనర్చుచున్నాడు?

ఉ:- తాను ఉపాధిని తలంచి, ఇంద్రియాదులతోను మనస్సుతోనుగూడి కాలక్షేపము చేయుచున్నాడు.

ప్రశ్న:- కాబట్టి తీవు చేయవలసినదేమిటి?

ఉత్తరం:- (దృశ్యవస్తువులయెడల విరక్తిగలిగి) తన నిజరూపమగు పరమాత్మను నెమ్మదించి తద్రూపుడుగనే శేషించవలెను. అదియే మోక్షము.

అ॥ తీవుడు తాను దేహమునువీడి చనునపుడును, నూతన శరీరమును గైకొనునపుడును ఈ ఇంద్రియాదులను (వాని సంస్కారములను) తనవెంట గొనిపోవునని వచించుచున్నారు—

8. శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః
గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధా నివాశయాత్. 8

పదార్థ:- ఈశ్వరః = దేహేంద్రియాది సంఘాతమునకు ప్రభువగు జీవుడు, యత్ = ఏ అపి = ఎప్పుడైనా, ఉత్క్రామతి = (శరీరమును విడిచి) బయలుదేరుచున్నాడో, యత్ = ఎప్పుడు, శరీరమ్ = (మళ్ళీమొక) శరీరమును, అవాప్నోతి = పొందుచున్నాడో, (తదా = అప్పుడు), అశయాత్ = పుష్పాది స్థానములనుండి, వాయుః = గాలి, గన్ధాన్ ఇవ = వాసనలనువలె, ఏతాని = ఈ (అయిదు) ఇంద్రియములను, గృహీత్వా = గ్రహించి, సంయాతి = వెడలుచున్నాడు.

తాత్పర్యం:- దేహేంద్రియాది సంఘాతమునకు, ప్రభువగు జీవుడు శరీరమును విడుచు సమయమును, మూతన శరీరమును పొందునపుడును — పుష్పాది-స్థానములనుండి గాలి వాసనలను గ్రహించిపోవు చందమున — పంచేంద్రియములు, మనస్సు అను అయిందిని గ్రహించి వెడలుచున్నాడు.

వ్యాఖ్య:- 'జీవుడు ఈ శరీరమును వీడునపుడు మూతన శరీరమును గ్రహించునపుడు' — అను వాక్యముద్వారా జీవుడు శరీరముకాదనియు, శరీరముకంటె అమ్యడనియు, పవిత్రమునకై శరీరమును ధరించుచు, త్యజించుచు నుండుననియు స్పష్టమగుచున్నది. కాబట్టి దేహాభిమానమును త్యజించివేయవలెను. (తాను అత్మయే యను భావము గలిగియుండవలెను).

మఱియు 'ఈశ్వరః' (ప్రభువు) — అను పదముచే జీవుడు వాస్తవముగ దేహము నకు, ఇంద్రియములకు, మనస్సునకు, దేహాత్మగు తదితరమునకు, వెయ్యేల, సమస్త సంఘాతమునకు ప్రభువేకాని సేవకుడుకాడనియు, భావికాడనియు ధ్వనించుచున్నది. కాని అట్టివి ఇట్టి ఈశ్వరత్వమిలో, ప్రభుత్వమిలోమండక, సేవకాస్థితి నవలంబించి, ఇంద్రియసంఘాతములకు దాసానుదాసుడై దీనముగ ప్రవర్తించుచున్నాడు. అని చెప్పినట్లు అనుచున్నాడు. దీనివానిని తెలిపిన ఈశ్వరత్వమెటులు, ఈ క్షుద్రదాసీనత్వమెటులు! కావున ఈ 'ఈశ్వర' పదమును గుర్తునందుంచుకొని, దేహేంద్రియాదులకు లోబడక మండవలెను. మఱియు తాను వాస్తవముగ జీవుడుకాదు, పాక్షాత్ ఈశ్వరుడే యను భావమును గలిగియుండవలెను.

'గృహీత్వైతాని సంయాతి' — జీవుడు శరీరమును వీడి చనునప్పుడును, తిరిగి శరీరమును గ్రహించునపుడును ఇంద్రియ మనంబులను వెంట తీసుకొని వెళ్ళుచున్నాడని చెప్పబడినది. జీవుడు తన జీవితకాలమంతయు అనేక ప్రాపంచిక విద్యాభ్యాసములను సేక రించుటలోను, అనుభవించుటలోను కాలమును గడిపివైచుచున్నాడు. కాని తుట్టతుదకు వానిలో ఒక్క వస్తువునుగూడ తనవెంట (మరణానంతరము) తీసికొని వెళ్ళుటకు వీలుకాదని భగవాను డిచట స్పష్టముగ చెప్పుచున్నాడు. అయితే తనవెంట ఈ యూహం టివి మాత్రము తీసికొనివెళ్ళవచ్చును — అవియే పంచేంద్రియములు, మనస్సు. కావున ఆ యూహలు వస్తువులను శుద్ధముగా, పవిత్రముగా, దైవపంస్కారయుతములుగా చేసి కొనవలయును. అట్లు కావించుటకై జీవితములో ఎంతటివో పారమార్థిక ప్రయత్నము చేయవలసియున్నది. ఏలయనగా, అవిమాత్రమే జీవునకు వెంటవచ్చి మాతనజన్మను ఏర్పఱచును. ఇంద్రియమనంబులు శుద్ధములైనచో శుద్ధజన్మ, మలినములైనచో క్రిమికీటాది క్షుద్రజన్మనివ్వను. కాబట్టి భావికాఱణ, భావిజన్మ మనచేతులోనివై. ఇపుడే ఆ యింద్రియమనంబులను అధ్యాత్మవిచారణచే పవిత్రభావములుగా వాటిన్నిటిని పతనమునుండి తప్పించుకొనవలెను.

ఆ శంద్రియమనంబులు మన అంతు పట్టకమునుపే మరణానంతరము జీవునకు దారి బట్టెను. అవితప్ప ఇతరమును ఒక్క పదార్థముగూడ వెంటరాదు. అంత్యకాలమున ఎవరిని పిలిచినను ఎవరును పలుకరు, ఎవరును అక్కఱకు రారు. భార్యాబంధువులుతప్పనిస రిగ వత్తురేమోనని వారుచెప్పినయట్లు అత్తజే జీవునకు సహాయముచేయుదురుగాని. వెంటరాజాలరు. రాదలంచినను వచ్చుటకు పొక్కఱలేదు. శుద్ధమొనర్చబడిన (పైవిధముగా చేయబడిన) మనస్సు, ఇంద్రియములే, అపుడు జీవునకు సహాయమొనర్చును. వానికి మాత్రమే అతడువెంట వెళ్లుటకు, సహాయముచేయుటకు అనుమతిగలదు. అవియే వానిని సంరక్షించుటకు రక్షకుల (Body-Guards) వలె వెంటవచ్చును. కాబట్టి జీవితకాల మంతను మనుజుడు జాగరూకుడై ఆ యింద్రియమనంబులను ప్రయత్నపూర్వకముగ శుద్ధమొనర్చుకొనవలెను. మన భవిష్యత్తును మనమే ఇపుడే నిర్మించుకొనవలెను. పవిత్రజన్మగాని, శుద్ధజన్మగాని, జన్మరాహిత్యముగాని అన్నియు మనచేతులోనేయున్నవి. కావున మూడవదియగు జన్మరాహిత్యముకొఱకే విశ్వాసి పాటుపడును, తదనుగుణ్యమగు పవిత్రవాతావరణములనే స్పృశించుకొనవలయును.

'వాయుర్గన్ధానివాశయాత్' — శ్రీకృష్ణమూర్తి తాను చేసినవిచారము విష యము బాగుగా అర్థమగుటకుగాను ఇట వొక చక్కని ఉపమానమును వేర్కొనిరి. సుగంధమునుగాని, దుర్గంధమునుగాని వాయువు అయావస్తువులుండి గ్రహించి వేఱొక స్థానమునకు గొనిపోవుచుండును. వానికి సంబంధించిన సూక్ష్మతరములగు అణువులను సంగ్రహించుకొని అది వెడలుచుండును. ఎంతయోదూరమునుండి పుష్పదూపాదులనుండి సుగంధము, క్రుళ్ళువస్తువులనుండి, అపరిశుభ్రమునుండి దుర్గంధము మనుజాది కులయూథ సుగుచుండుటకు కారణమిదియే అయియున్నది. ఆ యా సుగంధ, దుర్గంధాణువులను

వాయువు వెంబడించిపోని ఇసుకలు పోవుచుండును. కార్యార్థమున వాయువుయొక్క పక్షపాతమేమియుండదు. వార్తావాహకుని పనిది అది ప్రవర్తించును. అట్లే తీవుడు మరణానంతరము ఇంద్రియములనెంబులను గైకొని వెంబడి మాతన శరీరమున ప్రవేశించును. ఇంద్రియములు, మనస్సు అవిద్యాత్మములుగానున్నచో, తీవుడు మరణానంతర మాత్రమున దుర్భావనోద్భవములగు ఇంద్రియములనే, పాపాణువులనే గ్రహించిపోయి వానితో నిండి మాతనమగు సూక్ష్మశరీరమున ప్రవేశించును. ఇంద్రియమనంబులు విద్యాత్మములుగా మన్నచో మరణానంతరి మానిద్యావనోద్భవములగు ఇంద్రియములనే, పుణ్యాణువులనే గ్రహించి మాతనమగు శుద్ధశరీరమున ప్రవేశించును. కావున ఇటు భగవంతునివారి, కర్మదేవతలవారి ఎవరిమను వెళ్ళపాతములుండవు. ఆత్మయము (చిత్తము) సంబెల్పి సంస్కారములుండియో దానినిబట్టియే అన్న మేర్పడును. కేవ ఆత్మయము (చిత్తము) నానావాసనాత్మకమై, విస్ఫులంకల్పితని బడమిచే ఇవ అన్యయేతర మోక్షము, తీవుడ వాసనాక్షయము ఇటువే సిద్ధించును. కాబట్టి ప్రయత్నపూర్వకముగ వారివారి భవిష్యత్తును వారే ఇటు తీర్చిదిద్దుకొనవలెను. తీవులందరి ప్రతినిమిషమున్ను ఆ యింద్రియ మనంబులను శుద్ధమొనర్చుకొనుండు, విగ్రహించుచుండు వినియోగించినచో అవియే తీవుని వెంటకి గావలోవును. అన్యథాహేత్యమునుగూడ గణించును.

ప్ర:- శరీరమును విడిచిపుటినాని, క్రొత్తశరీరమును గ్రహించిపుటినాని తీవుడు తనతో ఏ ఏ వస్తువులను తీసుకొనిపోవును?

ఉ:- మనస్సును, ఇంద్రియములను, వాసనాత్మకుండుండు సంస్కారములను గైకొని పోవును. శరీరమును ఏ వస్తువును గాదు.

ప్ర:- ఏ ప్రకారముగ?

ఉ:- మొండివస్తువులుండినాని, దుర్గంధవస్తువులుండినాని వాయువు ఆ యా సుగంధ దుర్గంధాలనులను తీసుకొనిపోవునట్లు.

ఆ॥ తీవుడు ఏ ఇంద్రియములను ఆశ్రయించి విషయముల సమభవించునో తెలియజేయుచున్నారు—

9. శ్రోత్రం చక్షుః స్పర్శనం చ రసనం ఘ్రాణమేవ చ
అధిష్ఠాయ మనశ్చాయం విషయా నుపసేవతే. 9

పదచ్ఛేద:- అయమ్ = ఈ తీవుడు, శ్రోత్రమ్ = చెవి, చక్షుః = కంటిని, స్పర్శనమ్ చ = చర్మమును (త్వగింద్రియమును), రసనమ్ = నాలుకను, ఘ్రాణమ్ ఏవ చ = ముక్కును, మనః చ = మనస్సును, అధిష్ఠాయ = ఆశ్రయించి, విషయాన్ = శబ్దాదివిషయములను, ఉపసేవతే = అనుభవించుచున్నాడు.

తా:- ఈ తీవుడు (జీవాత్మ) చెవిని, కంటిని, చర్మమును (త్వగింద్రియమును), నాలుకను, ముక్కును, మనస్సును ఆశ్రయించి (అల్లరి) విషయములను అనుభవించుచున్నాడు.

వ్యాఖ్య:- 'అధిష్ఠాయ మనశ్చాయమ్' — మనస్సును, ఇంద్రియములను ఆశ్రయించి - అని చెప్పబడిన తీవుడు (జీవాత్మ) వాస్తవముగ మనస్సుకంటెను, ఇంద్రియముల కంటెను వేఱుగనున్నాడనియు, ఇంద్రియ మనంబులు ఉపాధియేనమి తీవుడని, (అజ్ఞానమున) ఆ ఉపాధిని ఆశ్రయించి అతడు నిజాదుఃఖముల మనుభవించుచున్నాడనియు స్పష్టమగుచున్నది. కాబట్టి మనోవికారములుగాని, ఇంద్రియవికారములుగాని ఆత్మకుకేం టవు. తనకంటె వేఱైన ఇంద్రియమనంబులను ఉపాధిరూపమైన తొడుగును ధరించి ఆత్మ (తీవుడు) విషయాదులను, సుఖదుఃఖాదులను అనుభవించుచున్నాడు. కావున వాస్తవముగ ఆ ఉపాధితోగాని, ఉపాధిని వికారములతోగాని ఆ యాత్మకు ఏమాత్ర సంబంధమున్ను లేదు.

ప్ర:- తీవుడు (జీవాత్మ) ఏ యే ఇంద్రియములను ఆశ్రయించి విషయముల అనుభవించుచున్నాడు?

ఉ:- (1) చెవి (2) కన్ను (3) చర్మము (4) నాలుక (5) ముక్కు — అను పంచజ్ఞానేంద్రియములను (6) మనస్సును ఆశ్రయించి విషయముల అనుభవించుచున్నాడు.

ఆ॥ ఈ ఆత్మను ఎవరు తెలిసికొనగలరో, ఎవరు తెలిసికొనలేరో వివరించుచున్నారు—

10. ఉత్క్రామన్తం స్థితం వాపి భుఞ్జానం వా గుణాన్వితమ్
విమూఢా నానుపశ్యన్తి పశ్యన్తి జ్ఞానచక్షుషః. 10

పదచ్ఛేద:- ఉత్క్రామన్తమ్ = (ఒక శరీరమునుండి మఱియొక శరీరమునకు) అదులుబదులు చున్నవాడును, వా = లేక, స్థితమ్ = శరీరమందున్నవాడును, వా = లేక, భుఞ్జానమ్ = విషయముల అనుభవించుచున్నవాడును, గుణాన్వితమ్ అవ = (ఇట్టివి) గుణములతో గూడి వాడును మఱు, (ఏమమ్ = ఈ తీవాత్మను), విమూఢాః = అజ్ఞానులు, న అనుపశ్యన్తి = చూడజాలరు (తెలిసికొనజాలరు), జ్ఞానచక్షుషః = జ్ఞానదృష్టిగలవారు, పశ్యన్తి = చూచుచున్నారు (తెలిసికొనుచున్నారు).

తా:- (ఒకశరీరమునుండి మఱియొక శరీరమునకు) అదులుబదులుచున్నవాడును, లేక, శరీరమునందున్నవాడును, లేక విషయముల అనుభవించుచున్నవాడును, (ఇట్టివి) గుణములతో గూడినవాడునగు ఈ తీవాత్మను అజ్ఞానులు చూడజాలరు (తెలిసికొనజాలరు). జ్ఞానదృష్టిగలవారు మాత్రము చూచుచున్నారు (తెలిసికొనుచున్నారు). (అనగా ఈ యా క్రియలు అనుభవించువాడు తానేనని అజ్ఞానులు తెలుసుకొనజాలరనియు, జ్ఞానులమాత్ర మెఱుంగి గలరనియు భావము.)

వ్యాఖ్య:- భగవంతుడు మాకేల కామపించకనున్నారని అనేకులు ప్రశ్నించుచుందురు. దానికి సమాధానమును శ్రీకృష్ణమూర్తి ఈ శ్లోకమున సూచించిరి. వీరు జ్ఞానచక్షువును (ఆత్మానాత్మవివేకమును) సంపాదించినవో ఇచ్చటనే, ఈ శరీరమువంటే వరమాత్మను దర్శించుదురు. అని భగవానుడు నుడువుచున్నారు. వారికై దూరమున వెతకవలసిన లేదు. జీవుడుయొక్క వ్యష్టిశరీరమువనే ఆతనిని కనుగొనవచ్చును. తినుచు, త్రాగుచు, అనుభవించుచున్న ఆ వ్యక్తిని వివేకముతో, సూక్ష్మదృష్టితో, జ్ఞానచక్షువుతో సులభుడు కనుగొనగలడు (విశ్వచక్షుర్జ్ఞానచక్షుషః). ప్రపంచిక దృశ్యవాసనాప్రాబల్యమువలని అజ్ఞాన మాతనిని తెలిసికోపజాలకున్నారు. అర్జునుని ప్రవచనముచేవు త్రిప్పి వెఱ్ఱికొనినచో ముఖము అందు కానరాదు. తనచేవు త్రిప్పికొనినచో మాత్రమే కానవచ్చును. ఆశ్చర్య మనెన్నడు బహిర్ముఖముగ, చపలముగ, వాసనాయుక్తముగ గానించినచో ఆత్మ వస్తువు అందు గానరాదు. అంతర్ముఖముగ, నిశ్చలముగ, వాసనారహితముగ వొచ్చిన మాత్రమే కానవచ్చును. నిశ్చలమనెన్ను, ఆత్మానాత్మవివేకము కలవానికే ఆత్మదర్శనము, వేర భగవద్దర్శనమును అగుచుండును. (ఇటుల భగవద్దర్శనమనగా భగవదుపాధియని అజ్ఞాని).

'ఉత్క్రామన్తం . . .' అని చెప్పుచే ఆత్మ జీవదూపమున ఈ శరీరమందే తిరుగు, తొలగు, వెఱొకయొక శరీరమును పొందుచున్నదని తెలియుచున్నది. కావున ముముక్షువులు భగవద్దర్శనమునకై దూరదూరముగ బోవక్కఅవసరము.

జ్ఞానచక్షువుచే మహాత్ములు ఆత్మను తమ్మిక చూడగల్గుచున్నారని ఇట చెప్పుట వలన జీవితమునందు ప్రతి మానవునియొక్క ప్రథమకర్తవ్యము (అవివేకమును దోగ ట్టుకొని, వివేచనచిన్నగలిగి, మనస్సును బయటకు పరుగెత్తనీయకుండచే జ్ఞాన విచారద్వారా, ధ్యానముద్వారా లోనగు) ఆత్మనెఱుంగుటయే యగును. 'వశ్యన్తి జ్ఞానచక్షుషః' అని అనుదిన్నముగ చెప్పబడినందువలన జ్ఞానచక్షువును సంపాదించుటే ఆత్మదూపమున భగవద్దర్శనము తీవ్రముగ లభించియే తీరునని స్పష్టమగుచున్నది. అట్టి జ్ఞానచక్షువు లేనిచో, జీవితము నిరర్థకమే కాగలదు.

ప్ర:- ఆత్మను ఎవరు చూడగలరు? ఎవరు చూడలేరు?

జ:- జ్ఞానచక్షువులవారు చూడగలరు. అది లేనివారు ఎంత ప్రయత్నించినను ఆత్మను చూడలేరు. (జ్ఞానచక్షువు = ఆత్మానాత్మవివేకము).

ఈ చిత్తశుద్ధిలేనివారు ప్రయత్నము చాలినప్పటికిని ఆత్మను చూడలరని చెప్పుచున్నారు —

11. యతన్తో యోగినశ్చైనం పశ్యన్త్యాత్మన్యవస్థితమ్
యతన్తోఽప్యకృతాత్మానో నైనం పశ్యన్త్యచేతసః. 11

పదచ్ఛేద:- యతన్తః = (ఆత్మసాక్షాత్కారముచై) ప్రయత్నముచేయుచున్న, యోగినః = యోగులు, ఆత్మని = తమయందు, అవస్థితమ్ = ఉన్నట్టి, ఏనమ్ = ఈ ఆత్మను, పశ్యన్తి = చూచుచున్నారు (అనుభూతి పొందుచున్నారు). యతన్తః అపి = (అట్లు) ప్రయత్నముచేయుచున్నవారైనను, అకృతాత్మానః = చిత్తశుద్ధిలేని, అచేతసః = అవివేకులు, ఏనమ్ = ఈ ఆత్మను, న పశ్యన్తి = చూడజాలకున్నారు.

తా:- (ఆత్మసాక్షాత్కారముచై) ప్రయత్నము చేయుచున్న యోగులు తమయందున్నట్టి ఈ ఆత్మను చూచుచున్నారు (అనుభూతి పొందుచున్నారు). అట్లు ప్రయత్నము చేయుచున్నవారైను చిత్తశుద్ధిలేని అవివేకులు ఈ ఆత్మను చూడజాలకున్నారు.

వ్యాఖ్య:- అనేకులు భగవత్ప్రాప్తికై యత్నించుచున్నప్పటికిని అందులో కొందలు సఫలురగుచుకును, కొందలు విఫలురగుచుకును కారణమేమియో ఇటుల తెలుపబడుచున్నది. చిత్తశుద్ధిగలిగి యత్నించువారు తప్పక పాపల్యమును పొందగలరు. అనగా వరమాత్మను తమయందు సాక్షాత్కరించుకొనగలరు. కాని అదేప్రయత్నము, అనే ధ్యానాదులు గావించుచున్నప్పటికిని, మలినచిత్తులు, సంస్కరించబడని మనస్సు గలవారు, వరమాత్మను సాక్షాత్కరించుకొనజాలరు. కొందలు శాస్త్రపాండిత్యము మున్నగునవి మాత్రము కలిగి హృదయవిశ్రాంతిలేక ఆత్మాన్వేషణముచై ఉపక్రమింతురు. మఱికొందలు కేవలము వేషధారులుగ మున్నవారై ధ్యానాదులను చేయుచున్నట్లు కనిపించుచుందురు. అట్టివారు ఇంద్రియవిగ్రహము లేనికారణముచేతను, చిత్తశుద్ధి లేనందువలనను ఆత్మను తమయందు గాంచజాలరని ఈశ్లోకమున మంచూవిధముగ చెప్పవేయబడినది. ప్రేరణమును బాగుగ దున్ని, కలుపుతీసి, శుద్ధముచేసి, ఎరువువేసి ఆపదవి విత్తనము వేసినచో చక్కగ పైరగును. అట్లుకాక, దున్నక, కలుపుతీయక వేసినను, వేక ఉష్ణక్షేత్రమునవేసిను ఆ విత్తనము మొలవదు. ఒకవేళ మొలచినను పెరగదు. ఒకవేళ పెరిగినను ఫలించదు. అట్లే సాధనచతుష్టయసంపత్తి మున్నగువానిద్వారా చిత్తమును మున్నుందు శుద్ధమొనర్చుకొనినచో, అత్తవి ఆత్మవిచారధ్యానాదులచే అతిసులభముగ ఆత్మ యనుభూతము కాగలదు. అవి లేనివారు ఎంతప్రయత్నించినను ఆత్మను చూడజాలరు. భగవద్దర్శనమునకై రెండు విషయములు ప్రతిపాదించి అత్యవసరములవి ఇచ్చట తెలుపబడినది. అవియేవి యనిన — (1) ప్రయత్నము (2) చిత్తశుద్ధి – ఈ రెంటిని సంపాదించి వరమాత్మ తప్పక అనుభూతుడు కాగలడు. రెండిటి అవసరములో. 'యతన్తః' – అని చెప్పడంవలన వరమార్థమార్జనమున ప్రయత్నము అత్యావశ్యకమని తెలుపబడినది. అయితే ఆ ప్రయత్నమునకు చిత్తశుద్ధియు తోడుకావలసినదని అది లేనిచో ప్రయత్నము నిష్ఫలమని సూచించబడినది. ఇటుల 'అచేతసః' అని చెప్పబడినవారికి ఆత్మను కేవలము మూఢులని, అజ్ఞానులని, నాస్తికులని కాదు. ఏలయనిన ఆ యత్నించువారికి వైదుషమును పాండిత్యమును

పదమును తలంచుగలరు. ముముక్షుత్వము కలదు. లేకున్న వారు భగవత్ప్రాప్తికై ఆలు ప్రయత్నమే చేయుగదా! వీరు ప్రయత్నము చేయుచున్నారు. కాని వ్యభిచారిణియ, ఎవరివ్య పద్ధతిలో చేయుచున్నారు. అట్టివారు అనుదినము అల్లరగు పెద్దల సాంగత్యముచే వలన నిత్యవస్తువును కనుగొని తరించగలరు. పైవస్తువునే ప్రయత్నము మంచిదేకాని దానికి చిత్తశుద్ధికూడ తోడైనచో ఇంకను చక్కగ రాణించును. లాగున పలికెను. మోక్షమా పాపవేదులువలన గొప్పవరమోక్షములు చేకూరవు; సాధనసంపత్తిని, పాపక్షయమును దానధర్మాదులను భగవద్భక్తులను ఇచ్చి పవనములవలనను, నిర్గ్రంథములవలనను, మహాత్ముల సాంగత్యములవలనను తెలిసికొని ముముక్షువులు వ్యభిచారిణిలో ధ్యానించి తరించవలయును.

ప్రశ్న:- పరమాత్మ యెందు గలడు?

ఉ:- అందుండే.

ప్రశ్న:- అతనిని ఎవరు చూడగలరు?

ఉ:- చిత్తశుద్ధిగల ధ్యానాదిప్రయత్నములను చేయువారు.

ఉ:- ఎవరు చూడలేరు?

ఉ:- చిత్తశుద్ధిలేక ప్రయత్నము చేయువారు.

ప్రశ్న:- కాబట్టి భగవద్దర్శనమున కేది అవసరము?

ఉ:- (1) చిత్తశుద్ధి (2) ప్రయత్నము.

శ్లో॥ అట్టి పరమాత్మయొక్క మహిమను వాఁడగు శ్లోకములద్వారా తెలియజేయు చున్నారు—

12. యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలం
యచ్చన్ద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్. 12

పదవిభాగము:- యత్ = ఏ, ఆదిత్యగతమ్ = సూర్యునియందుగల, యత్ తేజ = ఏ తేజస్సు (ప్రకాశము, చైతన్యము), అఖిలమ్ = సమస్తమైన, జగత్ = ప్రపంచమును, భాసయతే = ప్రకాశింప జేయుచున్నదో, చంద్రమసి = చంద్రునియందు, యత్ (తేజ + అస్తి) = ఏ తేజస్సుగలదో, అగ్నౌ = అగ్నియందును, యత్ (తేజ + అస్తి) = ఏ తేజస్సుగలదో, తత్ = ఆ, తేజ = (ఏటువంటి) తేజస్సును, మామకమ్ = నాదియని, విద్ధి = తెలుసుకొనుము.

తా:- సూర్యునియందలితేజస్సు (ప్రకాశము, చైతన్యము) ప్రపంచమునంతను ప్రకాశింపజేయుచున్నదో, అట్టి చంద్రునియందును, అగ్నియందును ఏ తేజస్సులుగలవో, అదియంతయు నాదిగా తెలుంగుము.

వ్యాఖ్య:- సూర్యాది ప్రకాశకవిద్యార్థములందలి తేజస్సు తనదియని భగవానుడు తెలుపుటవలన ఆ యా వస్తువులను దర్శించినవుడు అవి భగవద్విభూతిచే యును భావన గలిగియుండవలెను. ప్రపంచములో అనేక పదార్థములున్నప్పటికిని వాని యుల్లంఘించి మఱియొక వస్తువును ప్రకాశింపజేయు సామర్థ్యములేదు. సూర్యచంద్రాగ్న్యాదులమాత్రమే కాదు. అవి తాము ప్రకాశించును; ఇతరములనుగూడ ప్రకాశింపజేయుచుండును. వాని యందలి ఆ ప్రకాశశక్తి, ఆ తేజస్సు భగవానుని విభూతియే అయియున్నదని శ్లోకముద్వారా తెలియుచున్నది. (అయితే సూర్యాదులు పరమాత్మను ప్రకాశింప జేయుటాంతనిదియు, పరమాత్మయే సూర్యాదులను ప్రకాశింపజేయుచునిదియు ఈ పంది రృమున జ్ఞాపకముంచుకొనవలెను).

ప్రశ్న:- సూర్యచంద్రాగ్న్యాదులందలి తేజస్సు ఎట్టిది?

ఉ:- పరమాత్మనంతటిదైనది; వైశిష్ట్యము కలిగినది.

శ్లో॥ భూమియందు ప్రవేశించి సస్యాదుల నభివృద్ధిపఱచుచుని తాను భూమిని పలుకుచున్నారు—

13. గామావిశ్య చ భూతాని ధారయామ్యహ మోజసా
పుష్ణామి చౌషధీస్సర్వాస్సోమో భూత్వా రసాత్మకః. 13

పదవిభాగము:- చ = మఱియు, అహమ్ = నేను, గామ్ = భూమిని, ఆవిశ్య = ప్రవేశించి, ఓజసా = బలము (శక్తి) చేత, భూతాని = (చరాచరములను సమస్త) ప్రాణికోట్లను, ధారయామి = ధరించుచున్నాను, రసాత్మకః = రసస్వరూపుడగు, సోమః = చంద్రుడను, భూత్వా = అయి, సర్వాః = సమస్తమైన, ఓషధీః = సస్యములను (ధాన్యములను), పుష్ణామి = పోషించుచున్నాను.

తా:- మఱియు నేను భూమిని ప్రవేశించి శక్తిచేత సమస్త ప్రాణికోట్లను ధరించుచున్నాను (నిలుపుచున్నాను). రసస్వరూపుడగు చంద్రుడనై సస్యము లన్నింటిని పోషించుచున్నాను.

వ్యాఖ్య:- 'ధారయామి ఓజసా' - అని చెప్పుటవలన జీవాత్మలందలి సమస్త పదార్థములంటును, ప్రాణికోట్లను శక్తిని, సామర్థ్యమును, బలమును ఎవరిచేనని ఆ పరాత్పరుడే యని తెలియుచున్నది. వైజ్ఞానమువలన శ్రీకృష్ణమూర్తి సమదీప్తులను అన్నిటిని ఒకానొక చిన్న ఉపాధిమాత్రమే కానియు, వ్యాప్తిని, విభుత్వమును పొందెనని యున్నది. మఱియు సస్యములను అభివృద్ధిపఱచునది తానేయని

చెప్పుటచే జీవులు చేయు ఆహారము సాక్షాత్ పరమాత్మస్వరూపమనే సంభావించుచున్నది తెలియుచున్నది. కావున, ఆహారమును భుజించునపుడు ఈ అన్న మొదలైనవి మనకు వచ్చినది? అని ఆలోచించి అన్నదాత యగు ఆ సర్వేశ్వరునకు నివేదనము కృతజ్ఞత చూపవలసియున్నారు. మనుజుడు తాను ఆహారమును భుజించుటకుముందు అర్థాదులు ఆ దేవదేవునకు సమర్పించి తదుపరి వైవభావముతో దానిని భుజించవలెను. విశ్వములను భరించువాడు పోషించునట్లే జీవులకు అన్నము దొరకును; సూర్యచంద్రాగ్ని రూపములలో లోక మంధకారావృతమై యుండును. కాబట్టి ఎన్నియో అను కూలములుచేసే ప్రాణులను భరించుచున్న ఆ జగద్రక్షకుకి మనలను వదా కృతజ్ఞులై నివేదింపవలెను. సర్వకాలములందును వారిని స్మరించుచు, కీర్తించుచు నుండవలెను.

ప్రశ్న:- భగవాను డే యేప్రకారముగా ప్రజలకు మేలొనర్చుచున్నారు?

ఉ:- (1) భూమియందు ప్రవేశించి తానుచే సమస్తప్రాణులను ధరించుచున్నాడు. (2) వెలుపలియు నున్నములనెడివి పోషించుచున్నాడు.

ప్ర:- కావున జీవు లేమి చేయవలెను?

ఉ:- అతనికి కృతజ్ఞులై నివేదించు, సంకీర్తన, ఆ, పూజాదులనే నిరంతర మాతని స్మరించుచుండవలెను.

ఆ॥ జీవులు భుజించు ఆహారమును తానే పచనమొనర్చుచున్నానని భగవానుడు చెప్పుచున్నారు—

14. అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః
ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్. 14

పదా:- అహమ్ = నేను, వైశ్వానరః = 'వైశ్వానరుడ'ను అగ్నిగా, భూత్వా = అయి, ప్రాణినామ్ = ప్రాణులయొక్క, దేహమ్ = శరీరమును, ఆశ్రితః = ఆశ్రయించియుండువాడనై, ప్రాణాపానసమాయుక్తః = ప్రాణ, అపానవాయువులతో గూడుకొని, చతుర్విధమ్ = నాలుగు విధములగు, అన్నమ్ = అన్నమును, పచామి = పక్వమొనర్చుచున్నాను.

తా:- నేను 'వైశ్వానరుడ'ను అగ్నిరూపమున ప్రాణులయొక్క శరీరమును ఆశ్రయించుండి, ప్రాణాపానవాయువులతో గూడుకొని నాలుగువిధములగు అన్నమును పచనము చేయుచున్నాను.

వ్యాఖ్య:- క్రిందిశ్లోకములో భగవానుడు తాను సమస్తము ప్రాణులద్వారా జీవులు తిను అన్నమును సృష్టించుచున్నానని పలికి, ఇపుడా యన్నమును తానే

జీవుల శరీరములందు పచనమొనర్చుచున్నానని పలుకుచున్నారు. తినుట, అరగటమునే నేర్పరుచుచున్నది. ఆ యాహారము అరిగాగనే నిశ్శేషమైపోవు, రక్తమాంసాదులు శరీరమంతటను వ్యాపించనేరదు. కావున అరిగాక్ష శరీరమున కీలకస్థానమగుహృదయమందుండి, భగవానుడు తానే అరిగాక్షరూపమున అన్నాలు పరిణమింపచేయుచున్నారని చెప్పబడును. దేహధారణ, దేహపోషణకర్త వారేయని స్పష్టపరుచుచున్నది. ఈ ప్రపంచమున ఆహారమును ధాన్యములద్వారా సృజించి, మనకు దానిని రక్షగా పచనముచేసి శరీరమునకు పుష్టిని కలుగజేయుచు జీవులకు మహోపకృతి చేయుచున్న ఆ పరమాత్మను కృతజ్ఞతా చెప్పించక, ఆ అన్నము వారికి నివేదించక భుజించువాడు ఎంతటి కృతఘ్నుడు? అట్టివాడు దొంగదీ యుగునని పూర్వము శ్రీకృష్ణమూర్తి చెప్పుయుండలు గమనింపదగినది. [యో భుంక్తే స్తేన ఏవ స: (3-12)] కనుకనే ఆహారమును భుజించుటకు ముందు దేవునకు 'వైవేద్యము' సమర్పించు ఆచారము లోకములో నేర్పడినది. అట్లు దేవునకు నివేదించకుండ, వైవభావనలేకుండ భుజించువారి అవగాహనే కాదు. కాబట్టి ప్రతివారును తాము భోజనముచేయుటకు ముందుగా, తమ యాహారమును వైవ మునకునమర్పించి, లేక అంతరి కొంతభాగమును వైవవ్యయార్థమేయని భావకోష్ఠకు పెట్టి, భగవద్భావనతో భుజించవలెను. అప్పుడా భోజనము క్రిందు దుష్టమైనను, భుజించువస్తువు అమృతమునాను మారిపోవును.

'ప్రాణినాం దేహమాశ్రితః' — అని చెప్పుటవల భగవంతుడు అతిసూక్ష్మమైన దేహ మందే యున్నాడని నిశ్చితమగుచున్నది. కావున తమ శరీరమున వైవసన్నిధానమును అనుభవించుచు, భగవద్భక్తిగలిగి, పాపాచరణలేక ఇతులు మాత్రమాచరించి వేల్పవలెను.

'పచామ్యన్నం చతుర్విధమ్' – పరమాత్మ జీవుల శరీరములో జఠరాగ్నిరూపమున వర్తించును, వారు తిను వానిను విధములైన ఆహారమును పక్వమొనర్చుచున్నారని తెలుపబడినది.

వానిను విధములైన ఆహారము — (1) భక్ష్యము (2) భోజ్యము (3) లేహ్యము (4) చోష్యము.

(1) భక్ష్యము = దంతములనే కాటికి తినుటకు కఠినపదార్థములు, పిండివంటలు, కూరగాయలు మొదగునవి.

(2) భోజ్యము = నాలుకచే నమలించి మ్రింగుటకు మెత్తటి పదార్థములు అన్నము మొదలైనవి.

(3) లేహ్యము = నాలుకచే రుచిచూడుటకు పదార్థములు

(4) చోష్యము = పీల్చుటకు అర్థములు పానీయము, పాలు, పళ్ళ రసములు

ఇట్టియాహారమును భగవానుడే జీర్ణమొనర్చుచుండుటవలన ఇక ఆహారవిషయమై మనుజు డెంత జాగరూకుడుగా నుండవలెనో యోచించుకొనవలయును. ఆహారసంబంధముగ ఈ క్రింది జాగ్రతలను పాటించుట ఉత్తమము — (1) అమితముగా భుజించి జీర్ణకర్తయగు భగవంతునకు వనిని కల్పించరాదు. (2) సాత్త్వికాహారమునే భుజించవలెను. రాజస, తామసాహారములను వర్జించవలెను*. (3) తిను ఆహారమును భగవంతునకు ముందుగా భక్తితో నివేదించవలెను. (4) ఆ యాహారము న్యాయార్జితవిత్తముచే నేర్పడినదిగా నుండవలెను. అధర్మమార్గముద్వారా సంపాదించిన ధనముతో పంచభక్ష్యపరమాన్నము లను భుజించుటకంటె, న్యాయార్జితమైన సాత్తుతో లభించిన అంబలిత్రాగి బ్రతుకుట ఉత్తమము. భగవానుడు ప్రతివాని కడుపులో దాగి అంతయు గమనించుచున్నారు. కావున ఆహారాదివిషయములలో జనులు బహుజాగరూకులై యుండవలెను.

ఈ ప్రకారముగ ఈ అధ్యాయములో ఆహారవిషయమైన ప్రస్తావన విశేషముగ వచ్చియుండుటఁబట్టి భోజనకాలమున ఈ అధ్యాయమును పఠించు ఆచారము లోక మున ఏర్పడినది. అనేక ఆశ్రమములందును, మఠములందును, గృహములందును ఈ అధ్యాయమును సమష్టిగాగాని వ్యష్టిగాగాని భోజనకాలమున జనులు పఠించి తదుపరి ఆహారమును సేవించుచుందురు. ఈ ప్రకారముగ భగవద్భావనతో భుజించువానికి పెట్టబడు అన్నము సాక్షాత్ భగవంతునకు పెట్టబడినట్లేయగును. అంతటి పుణ్య మాతనికి తప్పక లభింపగలదు. మఱియు దైవధ్యానముతో భుజించుటవలన మనుజుని శరీరములోని అణువణువు దైవశక్తితో గూడియుండును.

భోజనముచేయుటకు ముందుగా 15వ అధ్యాయమంతయును చెప్పి చివఱకు చేతిలో తీర్థమును గ్రహించి "బ్రహ్మార్పణం బ్రహ్మహవిః — " అను గీత 4వ అధ్యాయములోని 24వ శ్లోకమును భక్తితో పఠించి పిదప ఆ నీటిని అన్నముపైచల్లి ఆ పిదప భుజించుట ఉత్తమము.

ప్ర:- పరమాత్మ జీవుల శరీరములం దే రూపమున వెలయుచున్నాడు?

ఉ:- (వైశ్వానరుడను) జఠరాగ్నిరూపమున.

ప్ర:- అట్లుండి యాతడేమిచేయుచున్నాడు?

ఉ:- ప్రాణాపానవాయువులతోగూడి జీవులు భుజించు ఆహారమును పచనమొనర్చుచున్నాడు.

* సాత్త్విక, రాజస, తామసాహారముల వివరణమువకై 17 వ అధ్యాయములోని 8, 9, 10 వ శ్లోకములను జూడుడు.

ప్ర:- కాబట్టి జను లేమి చేయవలెను?

ఉ:- తమశరీరమునందే వెలయుచున్నట్టి ఆ పరమాత్మను భక్తితో ధ్యానించుచు, తాము భుజించుటకు ముందుగా వానిని కల్పించి, దైవధ్యానతో భుజించవలెను.

అ|| సకల జీవుల హృదయములందును తాను వెలయుచున్నాడనియు, అన్నిటికిని తానే యాధారభూతుడనియు భగవానుడు తెలుపుచున్నారు —

15. సర్వస్య చాహం హృది సన్నివిష్టో
మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ
వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో
వేదాన్తకృద్వేదవిదేవ చాహమ్. **15**

టీక:- అహమ్ = నేను, సర్వస్య చ = సమస్తప్రాణులయొక్కయు, హృది = హృదయమునందు, సన్నివిష్టః = ఉన్నవాడను, మత్తః = నా వలన, స్మృతిః = జ్ఞాపకశక్తి, జ్ఞానమ్ = జ్ఞానము (తెలివి), అపోహనం చ = మఱపును, (భవన్తి = కలుగుచున్నవి), సర్వైః = సమస్తములైన, వేదైః చ = వేదములచేతను, వేద్యః = తెలియదగినవాడను, అహమ్ ఏవ = నేనే, వేదాన్తకృత్ = వేదాంతమును నిర్మించినవాడను, వేదవిత్ ఏవ చ = వేదము నెఱిఁగినవాడనుగూడ, అహమ్ ఏవ = నేనే (అయియున్నాను).

తా:- నేను సమస్తప్రాణులయొక్క హృదయమందున్నవాడను; నావలననే (జీవు నకు) జ్ఞాపకశక్తి, జ్ఞానము (తెలివి), మఱపు కలుగుచున్నవి. వేదములన్నిటిచేతను తెలియదగినవాడను నేనే అయియున్నాను. మఱియు వేదము నెఱిఁగినవాడనుగూడ నేనే అయియున్నాను.

వ్యాఖ్య:- 'సర్వస్య' — జాతిమతకులతారతమ్య మెద్దియులేక చరాచరప్రాణికోట్ల యందు భగవానుడు నివసించుచున్నాడని చెప్పబడుటవలన ఇక నెవరును అధైర్యపడవలసిన పనిలేదు. మహాపాపియైనను చండాలుడైనను తనయందలి దైవమన్నిధిని స్మరించి పవి త్రాచరణద్వారా వారిని తెలిసికొనవచ్చును. అట్టి పాపియు తన వెనుకనున్న, తనకు ఆధారముగనున్న అఖండ చైతన్యమును స్మృతియందుంచుకొనినచో తన నిజరూపమును చింతించినచో పుణ్యాత్ముడే అయి తరించును.

ఇట్టి అవకాశమును శ్రీకృష్ణపరమాత్మ గీతయందు సర్వులకును కల్పించియున్నాము. ఎటువంటివారికైనను తరించుటకు చక్కని అవకాశము నొసంగియున్నారు. తరం గము చిన్నదైనను, పెద్దదైనను తెండిటివెనుక మహాసముద్రమే కలదు. కాబట్టి చిన్నతరంగము (ప్రాణి) అధైర్యమొందవలసిన పనిలేదు. తనయందలి అంతర్యామియు

పరమాత్మను తెలిసికొనిన చాలును. ఆ పరమాత్మ అందలి యొక్కయు 'జన్మహాక్కు' అని గీతాచార్యులు 'పర్యన్య' అను పదముద్వారా భేరిమ్రోగించి చెప్పుచున్నారు.

'హృది' (హృదయమునందు) — అని వేర్కొనుటవలన, భగవానుడు ప్రతివాని కిని అతిసమీపమున హృదయమందే వర్తించుచున్నారని భావము. కావున శిక్షకుడు చెంతనే యున్నారని గ్రహించి, పాపకృత్యములనుచేయక భగవత్ప్రీతికరములైన కార్యము లనే (ధర్మకార్యములనే) చేయవలెను.

'మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ' — స్మృతి, జ్ఞానము, మఱపు - ఇవి యున్నియు మనస్సుయొక్క వివిధరూపములు. పరమాత్మయో మనస్సునకు అధిష్ఠానముగ, ఆధారభూతుడుగ మున్నవారు. కావున వారివలననే యవి కలుగుచున్నవని చెప్పబడినది. దీనివిలట్టి కేవలము న్యూనవస్తువులనేకాక, అతినూక్ష్ములగు జీవుని మానసిక ప్రవృత్తులనుగూడ భగవానుడు గమనించుచున్నట్లును, వారికి తెలియకుండ ఎదియు మనస్సునందు జరుగదనియు స్పష్టమగుచున్నది. కాబట్టి ప్రతివారును తమ మనస్సునం దేలాటి అపవిత్రత, మాలిన్యము, దుస్సంకల్పములు, విషయవాసనలు రావీయకుండ భద్రముగా చూచుకొండవలెను.

'వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః' — వేదములందు, శాస్త్రములందు అనేక దేవులు, దేవతలు చెప్పబడివున్నటికిని, తెలిసికొనదగినవాడు ఆ పరమాత్మ ఒకడే అయి యున్నారు. బ్రహ్మవిష్ణుమహేశ్వరాది వివిధదేవులందఱును ఒక్క పరమాత్మ యొక్కయే వివిధరూపులైయున్నారు. ప్రపంచమున ఒకే చరమలక్ష్యము, ధ్యేయము, జ్ఞేయము కొందు. అది సచ్చిదానందపరబ్రహ్మమే (పరమాత్మయే) యగుము.

'వేదాన్తకృత్' — వేదములన్నిటిని సృష్టించినది సాక్షాత్ పరమాత్మయేకాని మానవ మాత్రుడుకాడని యిట సృష్టముగ తెలుపబడుటవలన, ఆ వేదాదులందు తెలుపబడిన సత్యములందు ('ఇవి భగవత్ప్రోక్తములే' అను) నమ్మకముగలిగి ప్రవర్తింప్ వలయును. అవి దైవనిర్మితములగుటచే వానియం దణుమాత్రసంశయముంచవలెను. లోకమున గురు పరంపర చెప్పనివరుకును 'ఓమ్ నారాయణం వద్మధువం . . .' అని మొట్టమొదట ఆ పరమాత్మనే, శ్రీమన్నారాయణునే వేర్కొనుచుందురు.

ప్రశ్న:- భగవంతు డెచటుండువాడు?

ఉత్త:- అందఱిలోయొక్క హృదయములో నుండుచున్నాడు.

ప్రశ్న:- స్మృతి, జ్ఞానము, మఱపు ఎవనివలన కలుగుచున్నవి?

ఉత్త:- ఆ పరమాత్మవలనే.

ప్రశ్న:- వేదములన్నిటిచే తెలియబడదగిన వాడెవరు? వేదాంతమును సృష్టించినవాడెవరు? వేదమును చెప్పగ తెలిసినవాడెవరు?

ఉత్త:- ఆ పరమాత్మయే.

అ॥ క్షర, అక్షర పురుషులయొక్క స్వరూపమును వర్ణించుచున్నారు—

16. ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవ చ
క్షరస్సర్వాణి భూతాని కూటస్థోక్షర ఉచ్యతే. 16

టీక:- లోకే = ప్రపంచమునందు, క్షరః చ = క్షరుడు (నశించువాడు) అనియు, అక్షరః ఏవ చ = అక్షరుడు అనియు, ద్వౌ ఇమౌ పురుషౌ (స్తః) = ఈ రెండు పురుషులు కలరు, సర్వాణి భూతాని = సమస్తప్రాణులయొక్క దేహములయొక్క అభిమాని, క్షరః = క్షరుడని, (ఉచ్యతే = చెప్పబడుచున్నవి), కూటస్థః = కూటస్థుడగు (మోక్షపర్యంతము నశింపకనుండునట్టి) జీవుడు (మనస్సుయొక్క అభిమాని), అక్షరః = అక్షరుడనియు, ఉచ్యతే= చెప్పబడుచున్నాడు.

తా:- ప్రపంచమునందు క్షరుడనియు, అక్షరుడనియు ఇరువురు పురుషులు కలరు. అందు సమస్తప్రాణులయొక్క దేహముల యొక్క అభిమాని క్షరుడనియు, కూటస్థుడగు జీవుడు (మనస్సుయొక్క అభిమాని) అక్షరుడనియు చెప్పబడుచున్నారు.

వ్యాఖ్య:- క్షరపురుషుడు, అక్షరపురుషుడు, పురుషోత్తముడు - అను మువ్వురు పురుషులను గూర్చి చెప్పబోవుచు మొట్టమొదట క్షరాక్షరులను గూర్చి భగవానుడీ శ్లోకమునందు తెలియజేయుచున్నారు. నశించునట్టి దేహాదిదృశ్యపదార్థములన్నియు అనగా చరాచరజీవులయొక్క ఉపాధులన్నియు తాము అని అభిమానించువారు క్షరపురుషులనియు, ఆత్మచైతన్యము యొక్క ప్రతిబింబరూపులగు జీవులు (మనస్సులు తాము అని అభిమానించువారు) అక్షరపురుషులనియు ఇచట చెప్పబడిరి. క్షరమైన దేహములతో పోల్చిచూచినచో మోక్షపర్యంతము అనేక జన్మలకాలముపాటు నశింపకుండ ఉండువా డగుటచే జీవుడు అక్షరుడనియు, కూటస్థుడనియు చెప్పబడెను. అయితే ఈ అక్షరుడు 15వ అధ్యాయమందు తెలుపబడిన అక్షరపరబ్రహ్మమనిగాని, కూటస్థుడనగా కూటస్థ చిదాత్మయనిగాని యెవరును తలంచరాదు. ఏలయనిన వారిరువురికిని 'ఆకాశపాతాళ' భేదముకలదు. ఒకడు బింబము; మఱియొకడు ప్రతిబింబము. ఈ అధ్యాయమందు తెలుపబడిన అక్షరుడు ప్రతిబింబము - అనగా జీవుడు. ఈ క్షరాక్షరుల యిరువురి కంటెను వేఱైనట్టి, అనగా ఉపాధి అభిమానికంటెను, చిత్ప్రతిబింబమగు జీవుని (మనస్సుయొక్క అభిమాని) కంటెను వేఱుగానున్నట్టి ఉత్తమపురుషుని గూర్చి రాబోవు శ్లోకమున చెప్పబడును. అతడే పరమాత్మ.

ప్ర:- ఈ ప్రపంచమున పురుషు లెందఱున్నారు? వారెవరు?

ఉ:- ఇరువురు కలరు — (1) క్షరుడు (2) అక్షరుడు — అని.

ప్ర:- అందు క్షరపురుషు డెవరు?

ఉ:- సమస్తప్రాణులయొక్క దేహద్యుపాధుల అభిమాని క్షరపురుషుడని చెప్పబడును.

ప్ర:- అక్షరపురుషు డెవరు?

ఉ:- కూటస్థుడగు జీవుడు (మనస్సులయొక్క అభిమాని).

అ॥ వారిరువురికంటెను వేఱైనట్టి ఉత్తమపురుషునిగూర్చి వచించుచున్నారు—

17. ఉత్తమ: పురుషస్త్వన్య: పరమాత్మేత్యుదాహృత:
యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వర:. 17

పదా:- య: = ఎవడు, లోకత్రయమ్ = మూఁడులోకములను, ఆవిశ్య = ప్రవేశించి, బిభర్తి = ధరించుచున్నాడో (అట్టి), అవ్యయ: = నాశరహితుడును, ఈశ్వర: = జగన్నియామకుడును, అన్య: = (పైనదెలిపిన క్షరాక్షరులిద్దఱికంటెను) వేఱైనవాడును(అగు), ఉత్తమ: పురుష: = ఉత్తమపురుషుడు (పురుషోత్తముడు), పరమాత్మేతి = పరమాత్మయని, ఉదాహృత: = చెప్పబడియున్నాడు.

తా:- ఎవడు మూఁడులోకములందును ప్రవేశించి వానిని ధరించుచున్నాడో, అట్టి నాశరహితుడును, జగన్నియామకుడును, (పైనదెల్పిన క్షరాక్షరులిద్దఱికంటెను) వేఱైన వాడును అగు ఉత్తమపురుషుడు పరమాత్మయని చెప్పబడుచున్నారు.

వ్యాఖ్య:- పైన దెలిపిన నశ్వరదేహాభిమానికంటెను, చిర్ - ప్రతిబింబరూపుడగు జీవుని (మనస్సులయొక్క అభిమాని) కంటెను వేఱుగ అత్మ కలదు. అతడే ఉత్తమపురుషుడని యిట వచింపబడెను. ఎందువిన, క్షణికమగు దేహము యొక్క అభిమాని కంటెను, బద్ధుడగు జీవుని (మనస్సులయొక్క అభిమాని) కంటెను ముక్తుడగు అత్మ శ్రేష్ఠుఁడుగదా! జీవుడు త్రిగుణసహితుడు. పరమాత్మ త్రిగుణరహితుడు, గుణాతీతుడు. ఇక్కారణమున అతడు తప్పిన రెండగు క్షరాక్షరపురుషులకంటెను ఉత్తముడుగ వర్ణింపఁబడి 'ఉత్తమపురుషుడ'ని లేక పురుషోత్తముడని వ్యవహరింపబడుచున్నాడు.

ప్రపంచములో కొందఱు 'దేహస్థితి' యందును, కొందఱు 'జీవస్థితి'యందును ఉందుచుందురు. వారిరువురును సామాన్యపురుషులు. అత్మయందుందువాడే ఉత్తమపురుషుడు. అట్టి ఉత్తమపురుషత్వమును, లేక పురుషోత్తమత్వమును వర్ణించు

ప్రయత్నపూర్వకముగ సంపాదించవలయును. ఎర్రకాములందును 'పురుష' (జీవ) స్థితిలోనే అనగా బద్ధజీవితములోనే యుండుట విజ్ఞానము పాడికాదు. క్రమముగ దేహస్థితిని, జీవస్థితిని (మనస్థితి, పురుషస్థితి) దాటి పైఱెడుగు అత్మయొక్క స్థితి అనగా పురుషోత్తముని స్థితికి వచ్చినవాడే ధన్యుడు, పర్యాప్తకాముడు. అట్టి స్థితియే జీవితము యొక్క పరమావధి, పరమలక్ష్యము. దానిచే అన్న పార్థక్యమగును. తక్కిన ఏయితర క్రియలచేతను ఈ మానవజన్మ సార్థకతము పొందలేదు.

'అవ్యయ:' — అని చెప్పినందువలన పరమాత్మ దేహముయొక్కఅభిమానికంటెను, జీవునికంటెను (మనస్సులయొక్క అభిమానికంటెను) వేఱుగనున్నాడని, వానికి పైపైగ వెలయుచున్నాడని తెలియుచున్నది. కాబట్టి జీవుడు ఆ దేహానందంద, జీవనందంద (మనస్సందంద) వికారములు తనకు వాస్తవముగ లేవని, తాను నిర్వికారి అవ్యయుడు అత్మయని నిశ్చయముచేకొని, అట్టి అత్మస్థితియందే సదా యుండులాగున అభ్యసించవలెను.

ఆ పరమాత్మ యెట్టివాడో తెలిసికొనినచో, అతని మహిమను ఎఱిఁగినచో, అతనిపై విశ్వాసము బాగుగ కలుగగలదు. ఇచ్చోట పరమాత్మకు రెండు విశేషణములు చెప్పఁబడినవి - అతడు (1) సర్వలోకాధారకుడని (2) అవ్యయుడని. ముల్లోకములందును చొచ్చుగ ప్రవేశించి, అంతర్యామిరూపుడై వానిని ధరించును, ఈశ్వరుడై యుతడు వెలయుచున్నాడు. ముజ్జగంబులందును ఎల్లెడల అతడు నిండి నిబిడీకృతుడైయున్నాడు. మఱియు నాతడు అవ్యయుడు, నాశములేనివాడు. దేహాది దృశ్యవిదార్థములన్నియు, తుచ్ఛతుదకు నిత్ - ప్రతిబింబరూపుడగు జీవుడున్ను ఒకానొక కాలమున అంతరించిపోవుదురు (మోక్షప్రాప్తినమయమున జీవత్వము తొలగిపోవును గావున). పరమాత్మయో ఏ కాలమందును నశింపడు; కావున అట్టి అవ్యయ అత్మవిదములొఱిఁకే, పురుషోత్తమస్థితి కొఱిఁకే నిర్వ్యాజమును ప్రయత్నించవలెను. క్షణికములగు అల్పాపాంచికవస్తువులకై, నదవులకై వెరుగిడుట ఉత్తమము కాదు.

ప్ర:- ఈ క్షరాక్షరములకంటె వేఱైన వాడెవడైనకలఁడా?

ఉ:- కలఁడు. అతడే ఉత్తమపురుషుడు (పురుషోత్తముడు).

ప్ర:- అతడెట్టివాడు?

ఉ:- (1) ముల్లోకములందును ప్రవేశించి వానిని ధరించువాడు. జగన్నియామకుడు. (2) నాశరహితుడు.

ప్ర:- కాబట్టి వెలయించుమీమి?

ఉ:- క్షర (దేహ) అక్షర (జీవ) భావములందాటి పురుషోత్తమభావమును, ఈ పరమాత్మ భావమును అవలంబించవలెను.

ఆ॥ పరమాత్మ పురుషోత్తముడని యేల చెప్పుదెనో తెలియజేయుచున్నారు—

18. యస్మాత్క్షర మతీతోఽహమక్షరాదపి చోత్తమః
అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః. 18

చీక:- యస్మాత్ = వికారములనెడి, అహమ్ = నేను, క్షరమ్ = క్షరస్వరూపుని, అతీతః = అతిక్రమించినవాడనుగనుక, అక్షరాత్ అపి = అక్షరస్వరూపుని (జీవుని) కంటెను, ఉత్తమః చ = శ్రేష్ఠుడుగను ఉన్నాను, అతః = ఆ కారణమువలన, లోకే = ప్రపంచమునందును, వేదే చ = వేదమునందుమునూడ, పురుషోత్తమః = పురుషోత్తముడుగా, ప్రథితః = ప్రసిద్ధుడనై, అస్మి = ఉన్నాను.

తా:- నేను క్షరస్వరూపునికంటె మించినవాడను, అక్షరస్వరూపుని (జీవుని) కంటె శ్రేష్ఠుడను అయియున్నందువలన ప్రపంచమునందును, వేదమునందును 'పురుషోత్తము'డని ప్రసిద్ధికెక్కియున్నాను.

వ్యాఖ్య:- క్షర, అక్షర పురుషులిరువురికంటెను అతీతుడై యుండుటవలన పరమాత్మ పురుషోత్తముడని ప్రసిద్ధికెక్కెను. జీవుడున్ను తన పురుషత్వము (జీవత్వము)తో తృప్తి పడక పురుషోత్తమత్వమునకై అనగా ఆత్మస్థితికై యత్నించుచుండును కావలెను. అప్పుడే యతడు కృతార్థుడగును భవబంధవిముక్తుడై సాక్షాత్ భగవానునివలె లోకమున కీర్తిం పడయగలడు.

ప్ర:- భగవానుడు పురుషోత్తముడని లోకమున ఏల ప్రసిద్ధికెక్కెను?

ఉ:- అతడు క్షర, అక్షరపురుషులిరువురికంటెను అతీతుడుగనుక.

ఆ॥ ఆ ప్రకారముగ పురుషోత్తముడని పరమాత్మను ఎఱింగినవా డాతనిని నిర్మల భక్తితో సేవించునని పచించుచున్నారు—

19. యో మామేవ మసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్
స సర్వవిద్భజతి మాం సర్వభావేన భారత. 19

చీక:- భారత = ఓ అర్జునా!, యః = ఎవడు, అసమ్మూఢః = అజ్ఞానములేనివాడై, ఏవమ్ = ఈ ప్రకారముగ, మామ్ = నన్ను, పురుషోత్తమమ్ = పురుషోత్తమునిగా, జానాతి = ఎఱింగియున్నాడో, సః = అతడు, సర్వవిత్ = సమస్తమును తెలిసినవాడగును, సర్వభావేన = పూర్తిమనస్సుతో (అనన్య, సర్వవిధములం), మామ్ = నన్ను, భజతి = భజించుచున్నాడు (ధ్యానించుచున్నాడు).

తా:- ఓ అర్జునా! ఎవడు అజ్ఞానము లేనివాడై, ఈ ప్రకారముగ నన్ను పురుషోత్తముడుగా ఎఱింగియున్నాడో, అతడు సమస్తమును తెలిసినవాడగుచు పూర్తి మనస్సుతో (సర్వవిధములం) నన్ను భజించుచున్నాడు.

వ్యాఖ్య:- భగవంతునిపై భక్తి కుదరవలెనని, వారిక్రిందనే ముందుగ తెలిపియుండవలెను. ఒక వస్తువుయొక్క మహిమాతిశయము తెలియుటచే దానిపై ఎనలేని ప్రీతి జనించును. ఒకవేళ జనించినను అట్టిప్రీతి భగవానునిపై ఆకుంఠితభక్తి దోర్ఘడవలెనని, 'వారు శాశ్వతులని, ఆనందస్వరూపులని, క్షరాక్షరములకు అతీతులని' చాలచోట్ల గ్రహించియుండవలెను. ఆ విషయమే ఈ శ్లోకమందు చెప్పబడినది. 'ఎవడు అజ్ఞానమును పారద్రోలి వస్తు పురుషోత్తమునిగ, క్షరాక్షరాతీతునిగ నెఱింగునో, అతడు పూర్ణజ్ఞానముతో వస్తు వీక్షించును' అని భగవాను డిచట తెలియజేసిరి.

'అసమ్మూఢు'డనగా, దృశ్యవస్తువులు శాశ్వతములను మూఢత్వము (అజ్ఞానము) లేనివాడని, ఆత్మయే శాశ్వతమను జ్ఞానము కలవాడని భావము.

'స సర్వవిత్' — ప్రపంచములో ఎన్ని లౌకికవిద్యలు సంపాదించినను, ఎంతటి పాండిత్యమును బడసినను, ఎన్ని కళలను నభ్యసించినను మనుజుడు సర్వజ్ఞుడు కాజాలడు.

'యస్మిన్ విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి'

అనువట్లు దేనిని తెలిసికొనినచో మనమెల్లను తెలిసికొనుటగునో అట్టి పరమాత్మ నెఱుంగువాడే ప్రపంచమున సర్వవేత్త, సర్వజ్ఞుడు కాగల్గును. మనమీ ప్రపంచములు, మనమీ విద్యలు, శాస్త్రములు, కళలు, భగవానుని చుట్టియుండి యుండులాగున, వాని నెఱింగినచో వాటి నన్నింటిని ఎఱింగినట్లేయగును. కావుచే, 'స సర్వవిత్' - అట్టివాడు 'సర్వవేత్త', 'సర్వజ్ఞుడు' అని యిటుల చెప్పబడెను.

'సర్వభావేన' — ఆ ప్రకారము భగవానుని యథార్థస్వరూపము తెలుసుకొనువారి పైన ఆచంచల భక్తిభావము గలవాడై, సర్వవిధములా వారినే భజించును, సేవించును. దృశ్యవస్తువులన్నియు వశ్వరునుండి తెలిసికొనినవాడు సమస్తమునందే శాశ్వతమగు చైతన్యవస్తువైన ఆత్మనొక్కదానినే సేవించుచుండును. 'సర్వభావేన' అని చెప్పుచోట అట్టి వాడు పరిపూర్ణమనస్సుతో నాతనిని భజించునని భావము. అట్టి పరిపూర్ణ భావము 'సైవమయొక్క యథార్థతత్త్వము' తెలుసుటచే కలుగును. కావున మొట్టమొదట పరమాత్మయొక్క వైభవము, వాస్తవస్వరూపము లాగున తెలిసికొని యుండవలెను. మఱియు ఈ 'సర్వభావేన' అను పదములోని భావములు భగవానుని యోగమాయా ప్రభావమునగుపించువలెనో అవగతి తెలుపబడినట్లైనది. పూర్ణభక్తితో, ఆచంచల విశ్వాసముతో సేవించవలెను. భక్తిని, భావమును విభజించరాదు. ప్రపంచ వస్తువులపైకంటె, దేవునిపై కొంత భక్తిని పెంచినను అది 'సర్వభావము'తోటి సేవనము కానేరదు. అయితే మొట్టమొదట అట్టి 'సర్వభావము'తో నూడిన భజనము సాధ్యపడకపోయినను, అట్లాని ఏ సమయమున ఎవ్వరికైనను అట్టి పూర్ణభక్తిని (100% భక్తిని), (భగవానుడు తెలిసిన) 'సర్వభావము'ను అందజేయను పొందియే తీరవలెను.

ప్ర:- భగవానుని పూర్ణమనస్సుతో ఎవరు సేవించెదరు?

ఉ:- ఎవరు అర్జునుడివలె (పైన తెలిపిన ప్రకారము) భగవానుని క్షరాక్షరపురుషులకంటె ఉత్తముడగు పురుషోత్తమునిగా తెలుసుని అట్టివారు పూర్ణమనస్సుతో సతతము సేవించెదరు, ధ్యానించెదరు.

ప్ర:- భగవంతుని యీప్రకారముగ భజించవలెను?

ఉ:- అచంచలభక్తితో, పరిపూర్ణమనస్సుతో భజించవలెను (పద్యభాగము).

ఆ॥ అధ్యాయముయొక్క వలశ్రుతిని చెప్పుచున్నారు—

20. ఇతి గుహ్యతమం శాస్త్రమిదముక్తం మయానఘ
ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్కృతకృత్యశ్చ భారత. 20

పదా:- అనఘ = పాపరహితుడవగు ఓ అర్జునా!, ఇతి = ఈ ప్రకారముగ, గుహ్యతమమ్= అతిరహస్యమైనట్టి, ఇదమ్ = ఈ, శాస్త్రమ్ = శాస్త్రము, మయా = నాచేత, ఉక్తమ్= చెప్పబడినది, భారత = ఓ అర్జునా!, ఏతత్ = దీనిని, బుద్ధ్వా = తెలిసికొని (మనుజుడు), బుద్ధిమాన్ = జ్ఞానవంతుడును, కృతకృత్యః చ = కృతకృత్యుడును, స్యాత్ = అగును.

తా:- పాపరహితుడవగు ఓ అర్జునా! ఈ ప్రకారముగ అతిరహస్యమైనట్టి ఈ శాస్త్రమును నీకు చెప్పితిని. దీనిని చక్కగా తెలిసికొనినవారు జ్ఞానవంతుడును, కృతకృత్యుడును కాగలరు.

వ్యాఖ్య:- ఇంతవరకు చెప్పబడిన ఈ గీతాశాస్త్రమువంటిని చక్కగా తెలిసికొనవారికి కలుగు పరిణామమును ఇపుడు వచించుచున్నారు. తానుగావించిన ఈ బోధయంతయు అతిరహస్యమైనదని ('గుహ్యతమమ్') మొట్టమొదట భగవానుడు పలికెను. కనుకనే 'గుహ్యమ్' అనిగాని, 'గుహ్యతరమ్' అనిగాని చెప్పక 'గుహ్యతమమ్' - అని 'తమ' ప్రత్యయమును ప్రయోగించి బోధయొక్క అతి గోప్యత్వమును, పరమరహస్యత్వమును నొక్కిచెప్పెను. పామరవ్యక్తులకు అతిరహస్యమైన విషయమును మహాపురుషులు అందించి యిచ్చెదరు. యోగ్యతగలిగినవానికే, 'అధికారి'కే చెప్పెదరు. "మాకే అర్జునుని వంటి యోగ్యతము లేకపోవా? అతనికి చిత్తశుద్ధికలదా" అని మనము ప్రశ్నించుకొనుచున్నాము. అయినచో అంతరంగమును తెలిసినవాడు భగవానుడు మెచ్చుకొనుటనే 'అనఘ' (పాపరహితుడా) అని అర్జునుని సంబోధించి ఆ వాక్యమును పలికెనని తెలియవలెను. అర్జునుడు పాపరహితుడు, నిర్మలచిత్తుడు, అర్థాత్మకవిజ్ఞానశ్రవణమునకు, గ్రహణమునకు అధికారి. అర్జునునివంటి ఎవరైనను సరే తమ చిత్తమందలి దోషములను, పాపములను కడిగివైచుకొనినచో వారికి వశ్యేశ్వరుడు పరమాత్ముడగు గురువుద్వారానో, లేక ఏదియోయొక నిమిత్తమునేనో బ్రహ్మజ్ఞానము నందవలసియుండును. లేక వ్యక్తముగానే అట్టి అర్థాత్మకజ్ఞానప్రదాతమహాత్ముని శిక్షణ వారికి కలుగజేయును (దానిని బుద్ధియోగం తమ్).

భగవదుక్తములు ఈ బోధ వెఱుంగుటవలన కలుగు ఫలితమేమి? దాని వలన మనుజుడు (1) జ్ఞానవంతుడు (ప్రజ్ఞారూపాపరమము కలవాడు) (2) కృతకృత్యుడు కాగలడు. ఇట్టి బోధ తెలిసికొనుటవలన మనుజుడు భగవంతునిపై అమ్యక్తగల వాడైతద్వారా బుద్ధియోగమును అనగా జ్ఞానమయమును (ప్రజ్ఞారూపాపరమును) పరిపుష్టిగొల్పును. దానిచే వాడు కృతకృత్యుడు కాగలడు. అట్టి కృతకృత్యత్వమునే కృతార్థుడుమున్న తప్పక కాగలడు. ప్రపంచములో ఏ యితరకార్యమునే కూడ మనుజుడు కృతకృత్యుడు కాజాలడు. ఒక్క బ్రహ్మవిద్యచేతనే, అధ్యాత్మజ్ఞానముచేతనే అతడు కృతకృత్యుడు కాగలడు - అని భగవాను డీపలు 'ఏతద్బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్కృతకృత్యశ్చ' - అను వాక్యముద్వారా స్పష్టముగ చెప్పుచున్నాడు. కావున ధన్యులు, కృతకృత్యులు కాదలచినవారు, ఐహికపారలౌకిక సౌందర్యంబంధివారు భగవానుని ఈ వాక్యములపై విశ్వాసముంచి గీతయందు తెలుపబడిన పరమార్థవిషయములెల్ల చక్కగ తెలుసుకొనవలయును. అట్లు కృతకృత్యులు కానుండ మరణించినచో గొప్ప ప్రమాదము గలదు. ఎన్నటికిని వారికి విడవాడదు. దుఃఖాంతము చెప్పనలుమనే యుండును.

ప్ర:- భగవానుడు బోధించిన ఈ అధ్యాత్మశాస్త్రము చెప్పదే?

ఉ:- అతిరహస్యమైనది (గుహ్యతమమ్).

ప్ర:- దానిని అర్జునుడికే ఏల బోధించెను?

ఉ:- అతడు పాపరహితుడు (అనఘుడు) గనుక.

ప్ర:- ఈ బోధ వెఱుంగుటవలన కలుగు ఫలితమేమి?

ఉ:- దాని వెఱుంగుటవలన మనుజుడు (1) జ్ఞానవంతుడు (2) కృతకృత్యుడు కాగలడు.

ప్ర:- కావున జ్ఞానవంతులగుటకు, కృతకృత్యత్వమును అబ్బుటకు ఏమి మేమియు చేయవచ్చునది?

ఉ:- భగవానుడు బోధించిన ఈ పరమార్థవాక్యములను చక్కగ అవగాహనచేయుటయే అందులకు ఉపాయము.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే పురుషోత్తమప్రాప్తియోగోనామ
పంచదశోధ్యాయః

ఇది ఉపనిషత్స్వరూపమైనది, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జునసంవాదమునైన
శ్రీ భగవద్గీతయందు పురుషోత్తమప్రాప్తియోగమను
పదునైదవ అధ్యాయము
ఓమ్ తత్ సత్

దైవాసురసంపద్విభాగయోగము

త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః
కామక్రోధస్తథా లోభస్తస్మాదేతత్త్రయం త్యజేత్. (16-21)

కామము, క్రోధము, లోభము అను నీ మూడును మూడువిధములగు నరకద్వారములు. ఇవి తనకు (జీవునకు) నాశము గలుగజేయును - కాబట్టి ఈమూడింటిని విడనాడవలెను. (లేక, కామము, క్రోధము, లోభము అను మూడువిధములగు ఈ అసురసంపద నరకమునకు ద్వారములు - అనియు చెప్పవచ్చును).

శ్రీ భగవద్గీత

అథ షోడశోధ్యాయః

పదునాఱవ అధ్యాయము

దైవాసుర సంపద్విభాగయోగః

దైవాసుర సంపద్విభాగయోగము

ఈ అధ్యాయము యొక్క పేరు:-

'దైవాసుర సంపద్విభాగయోగము' — సంపదయనగా ఐశ్వర్యము; దైవసంపద యనగా దైవికములగు సద్గుణములయొక్క సంపత్తి, దైవసంబంధమైన గుణరాశి, జీవుని భగవంతుని సమీపమునకు చేర్చునట్టి శీలసంపద. అసురసంపద యనగా రాక్షసగుణములు, దుర్గుణరాశి; భగవంతుని దూరముగ జేసైచువట్టి దుశ్శీలము. ఈ అధ్యాయమునందు శ్రీకృష్ణపరమాత్మ దైవగుణములను, అసురగుణములను రెండింటిని గూర్చి విపులముగ తెలియజేసిరి. ఏలయనిన ఆ రెండింటిని తెలిసికొనియుండినచో పాఠకుడు తన హృదయమును బాగుగ పరిశోధించుకొని, దైవగుణములలేనిచో సంపాదించుకొనుము, ఉన్నచో ఇంకను అభివృద్ధినొందించుకొనును, అసురగుణములుండినచో పారద్రోలుకొనుము అవకాశముండును. కావున రెండింటిని తెలిసికొనియుండవలెను. ఈప్రకారముగ అధ్యాత్మక్షేత్రమున సర్వులకును ఉపయోగముగ నుండుటకై భగవానుడు ఆ సద్గుణ, దుర్గుణముల రెండింటిని; దైవ, అసుర సంపదల రెండింటిని చక్కగ వివరించి తెలిపిన యధ్యాయమగుటచే దీనికి దైవాసుర సంపద్విభాగయోగమను పేరుకలిగినది.

ఈ అధ్యాయమందలి ప్రధాన విషయములు:-

(1) దైవసంపద (దైవిక గుణసముదాయము)- (1 శ్లో॥ నుండి 3 శ్లో॥ వఱకు)

(2) అసురసంపద (అసురగుణసముదాయము)- (4ష శ్లోకము)

(3) ఆ రెండింటియొక్క ఫలములు . . . (5ష శ్లోకము)

(4) అసురసంపదగలవారియొక్క లక్షణములు, వారికి గలుగు అధోగతి (6 శ్లో॥ నుండి 20 శ్లో॥వఱకు)

(5) వరకద్వారములు. . . (21వ శ్లోకము)

(6) శాస్త్రవిరుద్ధమగు ఆచరణను త్యజించి, శాస్త్రానుకూలమగు ఆచరణను గ్రహించుటనుగూర్చిన ఉద్బోధము (22 శ్లో॥ నుండి 24 శ్లో॥ వఱకు)

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకు గల సంబంధము:-

ఇదివఱలో 7వ అధ్యాయమునందలి 15వ శ్లోకమగు 'న మాం దుష్కృతినో మూఢాః-' అనుదానియందును, 9వ అధ్యాయమందలి 11వ, 12వ శ్లోకములగు 'అవజానన్తిమాంమూఢా...', 'మోఘాశామోఘకర్మాణో...' - అనువానియందు భగవానుడు తన్నుగూర్చి చింతింపనివారును, అసురగుణయుతులు నగువారిని గుఱించి చెప్పియుండిరి. మఱల వెనువెంటనే 9వ అధ్యాయమందలి 13వ, 14వ శ్లోకములగు "మహాత్మానస్తు మాం పార్థ...." "సతతం కీర్తయన్తోమాం...." అనువానియందు తన్ను భజించు సత్పురుషులనుగూర్చి పలికియుండిరి. ఇవియన్నియు వినినవానికి సహజముగనే దైవిక లక్షణములనుగూర్చియు, ఆసురిక లక్షణములనుగూర్చియు విపులముగ తెలిసికొనవలెనను కుతూహలము జనించును. కాబట్టి వానిని వివరముగ తెల్పు నిమిత్తము భగవాను డీయధ్యాయమును ప్రారంభించుచున్నారు. మఱియు క్రిందటి అధ్యాయమునందు తెలుపబడిన పురుషోత్తమప్రాప్తికి సద్గుణావలంబనము, దుర్గుణత్యాగము ఎంతయో అవసరములైయున్నవి. ఇక్కారణమున అట్టి భగవత్ప్రాప్తికి ఏసద్గుణములను స్వీకరించవలెనో, ఏ దుర్గుణములను త్యజించివేయవలెనో ముముక్షువునకు చక్కగ తెలిసియుండవలెను. కావున అట్టి శీలసంబంధ విజ్ఞానము నాతనికి లభింపజేయుటకై ఆ ప్రకారములగు బోధలతోగూడిన ఈ అధ్యాయము ప్రారంభింపబడినదనియు చెప్పవచ్చును. గ్రాహ్యములగు దైవగుణములు, త్యాజ్యములగు అసురగుణములు రెండిటినిగూర్చి అచట చెప్పదలంచినవారై శ్రీకృష్ణమూర్తి మొట్టమొదట దైవగుణములను వేర్కొనుచున్నారు—

శ్రీ భగవానువాచ:—

1. అభయం సత్త్వసంశుద్ధిర్జ్ఞానయోగవ్యవస్థితిః
దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్. 1

2. అహింసా సత్యమక్రోధస్త్యాగశ్శాన్తిరపైశునమ్
దయా భూతేష్వలోలత్వం* మార్దవం హ్రీరచాపలమ్. 2

* 'భూతేష్వలోఅవ్వం' — పాఠాన్తరము.

3. తేజః క్షమా ధృతిశ్శౌచమద్రోహో నాతిమానితా
భవన్తి సమ్పదం దైవీమభిజాతస్య భారత. 3

శ్రీ భగవానువాచ = శ్రీ భగవంతుడు చెప్పుచున్నాడు—

టీక:- భారత = ఓ అర్జునా!, అభయమ్ = భయములేకుండుట, సత్త్వసంశుద్ధిః = అంతఃకరణశుద్ధి, జ్ఞానయోగవ్యవస్థితిః = జ్ఞానయోగమువందుండుట, దానమ్ = దానము, దమః చ = బాహ్యేంద్రియనిగ్రహమున్ను, యజ్ఞః చ = (జ్ఞాన) యజ్ఞమున్ను, స్వాధ్యాయః = (వేదశాస్త్రాదుల) అధ్యయనము, తపః = తపస్సు, ఆర్జవమ్ = ఋజుత్వము (కపటములేకుండుట), అహింసా = ఏప్రాణికిన్ని బాధకలుగజేయకుండుట, సత్యమ్ = సద్వస్తువగు పరమాత్మ వాశ్రయించుట, లేక, నిజమువలుకుట, అక్రోధః = కోపములేకుండుట, త్యాగః = త్యాగబుద్ధిగలిగియుండుట, శాంతిః = శాంతిస్వభావము, అపైశునమ్ = కొండెములు చెప్పకుండుట, భూతేషు = ప్రాణులందు దయ, కరుణ గలిగియుండుట, అలోలత్వమ్ = విషయలోలత్వములేకుండుట, తేజః = ప్రతిభ (లేక, బ్రహ్మతేజస్సు), క్షమా = ఓర్పు (కష్టసహిష్ణుత), ధృతిః = ధైర్యము, శౌచమ్ = బాహ్యాంతరశుచిత్వము, అద్రోహః = ఎవనికిని ద్రోహముచేయకుండుట (ద్రోహచింతనము లేకుండుట), నాతిమానితా = స్వాతిశయము లేకుండుట (తాను పూజింపదగినవాడనను దురభిమానము, గర్వము లేకుండుట) (అను ఏ మనుగుణములు), దైవీమ్ = దైవసంబంధమగు, సంపదమ్ = సంపత్తియందు (సంపత్తినిపొందదగి), అభిజాతస్య = పుట్టినవానికి, భవన్తి = కలుగుచున్నవి.

తా:- శ్రీ భగవాముడు చెప్పెను — ఓ అర్జునా! (1) భయములేకుండుట (2) అంతఃకరణశుద్ధి (3) జ్ఞానయోగమునందుండుట (4) దానము (5) బాహ్యేంద్రియనిగ్రహము (6) (జ్ఞాన) యజ్ఞము (7) (వేదశాస్త్రాదుల) అధ్యయనము (8) తపస్సు (9) ఋజుత్వము (కపటము లేకుండుట) (10) ఏ ప్రాణికిన్ని బాధగలుగజేయకుండుట (అహింస) (11) సద్వస్తువగు పరమాత్మ వాశ్రయించుట, లేక, నిజమువలుకుట (సత్యము) (12) కోపము లేకుండుట (13) త్యాగబుద్ధిగలిగియుండుట (14) శాంతిస్వభావము (15) కొండెములు చెప్పకుండుట (16) ప్రాణులందు దయగలిగియుండుట (17) విషయలోలత్వము లేకుండుట, అనగా విషయములందాసక్తి లేకుండుట, వానిచే చలింపకుండుటయు (18) మృదుత్వము (క్రౌర్యములేకుండుట) (19) (ధర్మవిరుద్ధకార్యములందు) సిగ్గు (20) చంచలస్వభావము లేకుండుట (21) ప్రతిభ (లేక, బ్రహ్మతేజస్సు) (22) ఓర్పు (కష్టసహిష్ణుత) (23) ధైర్యము (24) బాహ్యాభ్యంతర శుచిత్వము (25) ఎవనికిని ద్రోహముచేయకుండుట, ద్రోహచింతనము లేకుండుట (26) స్వాతిశయములేకుండుట (తాను పూజింపదగినవాడనను అభిమానము, గర్వము లేకుండుట) – అను నీనుగుణములు దైవసంపత్తియందు పుట్టినవానికి కలుగుచున్నవని భావము).

వ్యాఖ్య:- గీతాగ్రంథమున 'సాధన'కు విశేషప్రాముఖ్యత నొసంగబడినది. చిత్తము నిర్మలముగానున్నచో, అత్తఱి పారమార్థికలక్ష్యము చేరువనేయుండును. కావున అట్టి చిత్తశుద్ధివికరము లనేకములు గీతయం దొసంగబడినవి. ఈ అధ్యాయప్రారంభమునగల దైవీసంపద్విపరణము వానిలో చేరినదే అయియున్నది. ఇఱువదియారు సుగుణములను భగవాను డిచట తెలియజేసిరి. వానిన్నింటిని ముముక్షువు - విద్యార్థి పాఠములనువలె - క్షుణ్ణముగ నభ్యసించి హృదయమును పరిశుద్ధ మొనర్చుకొనినచో ఇక మోక్ష లక్ష్యము సన్నిహితమైవోలే యగును. కావున సాధకు డీసద్గుణరాశిని ప్రయత్నపూర్వకముగ నవలంబించి కడుజాగరూకతతో వానిని కాపాడుకొనుచుండవలెను.

సంపద యనగా ధనము, ఐశ్వర్యము. దైవసంపదయనగా దైవధనము. శ్రీకృష్ణ పరమాత్మ దైవధనము నివుడు లోకులముందు వెదజల్లుచు 'ఓ జీవులారా! నశ్వర ప్రాపంచికధనములతో క్రీడించుచు, వానియందే అమూల్యకాలమంతయు వినియోగించుచు దుఃఖపరంపరలను, జన్మపరంపరలను బొందకుడు! ఇవిగో! తీసికొనుడు. దైవసంపద్రూపు లను, పారమార్థిక రత్నచయములను' అని వచించుచున్నారు. ఈ దైవధనముముందు ప్రాపంచిక సంపదలు, వజ్రవైడూర్యాదులు ఏపాటి విలువగలవి? కావున వివేకవంతు లీ దైవసంపదను శీఘ్రముగ హస్తగతమొనర్చుకొని జ్ఞానధనులై బ్రహ్మసాయుజ్యము నొందెదరుగాక!

'అభయమ్' — శ్రీకృష్ణపరమాత్మ అర్జునునకు అనేక సుగుణములను చెప్పదలంచిన వారై మొట్టమొదట 'సుగుణరాశి' అనదగు, 'సుగుణసింహ' మనఁదగు 'అభయము'ను వేర్కొనెను. ఇది గమనింపదగినవిషయమైయున్నది. ఏలయనిన, ఎన్నియో ఇతర సుగు ణములుండ ఈ 'భయరాహిత్యము'నే తొలిదొల్త చెప్పనేల? దీనికి కారణములు కలవు- (1) అన్ని దుర్గుణములకును భయమే మూలము; భయముమండియే తక్కిన అవ గుణములన్నియు వంకురించును. కావున విజ్ఞులద్దానిని మొట్టమొదట పారద్రోలినచో, అనగా నిర్భయత్వము నవలంబించినచో ఇక తక్కిన సుగుణము లన్నియు అవలీ లగా వచ్చిచేరగలవు. ఇక్కారణమున నయ్యది మొదట చేర్చబడి యుండవచ్చును. మఱియు (2) త్రాడులాగు పందెము (Tug of war) లో మొదటివానిని చివఱివానిని మహాబలశాలులుగ మండువట్లుచూచి పెట్టుదురు. అట్లే అసురగుణములతో గావింప బడుచున్న పందెమున దైవగుణములపక్షమున 'అభయం' - అను సుగుణరాజమును ఏరి భగవాను డద్దానిని నాయకునిగ (Captain) జేసి రణరంగమున నిలబెట్టెను. దీనిని బట్టి అది యెంతటి మహత్తర సుగుణమో వ్యక్తము కాగలదు. (3) 'అభయందై బనక

ప్రాప్తోzసి' - అని ఉపనిషత్తు లాయుధయముము సాక్షాత్ బ్రహ్మపదముగనే వర్ణించి చెప్పినవి. కాబట్టి గీతయందు భగవానునిచే వెంతయో ప్రముఖముగ వెంచబడినట్టి ఈ నిర్భయత్వమను గుణరత్నమును సర్వులము లెస్సగ నభ్యసించి దైవసంపత్తిని బాగుగ కూడబెట్టుకొనవలెను.

'సత్త్వసంశుద్ధిః' — 'శుద్ధిః' అని చెప్పక 'సంశుద్ధిః' అనిచెప్పుటవలన చిత్తము అత్యంత నిర్మలముగా నుండవలెనని భావము. మనస్సువం దేలాటి ప్రాపంచిక పంక ల్పములకు, మలినసంస్కారములకు, పాపములకు చోటీయరాదు. నిర్మలదర్పణమందే ప్రతిబింబము స్పష్టముగ గోచరించునట్లు నిర్మలచిత్తముననే ఆత్మ చక్కగ స్ఫురించగలదు.

'జ్ఞానయోగ వ్యవస్థితిః' — భగవానుడు గీతలో అనేక యోగములమగూర్చి బోధించి నను, అచటచట జ్ఞానయోగాధిక్యతను వెల్లడించుచునేయున్నారు. (ఆత్మ జ్ఞానమ భూతియే అన్నిటియొక్క పరమావధిగమక). కనుకనే దైవసంపదలో ప్రారంభములోనే దానినిగూర్చిన ప్రస్తావనను లేవనెత్తిరి. 'సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే' అనునట్లు అన్ని కర్మలు, అన్ని యోగములును తుదకు జ్ఞానమందే పర్యవసించుచున్నవి. కాబట్టి అట్టి జ్ఞానయోగమందు దృఢస్థితిని సంపాదించవలసివదిగా భగవాను డిచట నాదేశించుచున్నారు.

'దానం' — భూదానము, సంపద్దానము, అన్నదానము, జలదానము, శ్రమదానము, విద్యాదానము, జ్ఞానదానము - ఇవియన్నియు దానములో చేరివవే.

'దమశ్చ' — 'శమ' మను అంతరేంద్రియనిగ్రహము 'సత్త్వసంశుద్ధిః' అను వదము ద్వారా ఇదివఱకే వేర్కొనబడియుండుటవలన ఇచట 'దమ' మను బాహ్యేంద్రియ నిగ్రహమునుమాత్ర మివుడు చెప్పబడినది. ఇంద్రియనిగ్రహములేనిది పరమార్థరంగమున ఎవరును ముందునకు పోజాలరని ఘంటాపథముగ చెప్పవచ్చును. కనుకనే గీతలో శమ, దమములకు సముచితస్థాన మొసంగబడుచునున్నది.

'యజ్ఞశ్చ' ఇచట యజ్ఞమనగా తపోయజ్ఞము, యోగయజ్ఞము, స్వాధ్యాయయజ్ఞము, జ్ఞానయజ్ఞము మున్నగునవిమాత్రమేయని గ్రహించవలెను.

'స్వాధ్యాయః' — గీత, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, యోగవాసిష్ఠము, భారత, భాగవత, రామాయణములు - ఇత్యాది ఆధ్యాత్మిక ఉద్గ్రంథములను పఠించి అందలి సారమును మననముచేయుట స్వాధ్యాయ మనబడును.

'తపః' — తపస్సనగా తల క్రిందబెట్టి కాళ్లు పైనబెట్టుకొనియుండుట కాదు. గీత 17వ అధ్యాయమున చెప్పబడిన శారీరక, వాచిక, మానసిక తపస్సులని భావము.

'ఆర్జవమ్' — శరీరము, వాక్కు, మనస్సు - అను మూడింటితోను ఏకరీతి వర్తించుట - అనగా త్రికరణశుద్ధి గలిగియుండుటయని అర్థము. విషజంతువులగు సర్పాదులు వక్రగతి గలిగియుండును. కావున వక్రస్వభావము గలిగియుండు మానవులున్ను విషజంతువులతో సమానులే యగుదురు.

'అహింసా' — శరీరముతో, వాక్కుతో, మనస్సుతో, ఏ ప్రాణికి హింసచేయకుండుట, ఏ ప్రాణిని బాధింపకుండుట.

'సత్యం'— (1) శరీర వాఙ్మనంబులతో అనత్యమాడకుండుట.

(2) సత్యవస్తువగు పరమాత్మయందు నిలుకడ గలిగియుండుట.

'అక్రోధః' — క్రోధము చాల చెడ్డగుణము. పరమార్థసాధకునకేకాదు, ప్రతి మానవునికిని అది యెంతయో కీడొనర్చగలదు. అది ఆవహించినవుడు మనుజుడు కల్లు త్రాగినవాని చందమున నుండును. ఆ 'కైపు'లో యుక్తాయుక్తములను విస్మరించి యతడు అధఃపతనమునొందును. కాబట్టియే 'క్రోధాద్భవతి సమ్మోహః ..... ప్రణశ్యతి' — అని దీని అగడమును గూర్చి భగవాను డిదివఱకే వివులముగ తెలిపియుండెను. క్రోధము రజోగుణసంబంధమగు దుర్గుణము. కావున అది మనుజుని యావేశించునపు డతని కంట్లోబడును. దీపామంతయు చెమటబట్టును. తుదకు వికృతరూపుడై, దాదాపు రాక్షసునివలె మారిపోవును. ఇక్కారణమున పరమార్థోన్నతికి క్రోధరాహిత్యము (అక్రోధము) ఒక గొప్ప అవశ్యకతయైయున్నది. కనుకనేయది దైవసంపదయందు చేర్చబడినది.

'త్యాగః' — 'త్యాగేనైకే అమృతత్వమానశుః' — త్యాగమువలననే మోక్షము సిద్ధించును అని ఉపనిషత్తు లుద్ఘోషించుచున్నవి. దృక్ — స్వరూపమగు ఆత్మను, భగవంతుని అవలంబించి, దృశ్యవస్తువులగు విషయసమూహములయం దాసక్తిని త్యజించుటయే త్యాగము. దుర్గుణములను, దుస్సంస్కారములను, దుష్టసంకల్పములను, విషయవ్యామోహమును, కర్మఫలమును త్యజించుటయే వాస్తవమగు త్యాగము. ఇదియే అంతరత్యాగము. బాహ్యత్యాగముకంటె అంతరత్యాగము శ్రేష్ఠమైనది.

'శాంతిః' — చిత్తము శాంతియుతముగ నుండవలెను. కల్లోలసముద్రమువలె నుండరాదు. సంకల్పములచే కొట్టుకొనుచుండరాదు. పూర్ణశాంతి చిత్తము పరమాత్మ

యందు లయించినపుడే సంభవించును. శాంతిలేనివానికి సుఖముండదు (అశాంతస్య కుతస్సుఖమ్). భగవదాశ్రయము, దృశ్యవిషయసంకల్పవివర్జనము శాంతికి ఉపాయములు.

'అపైశునమ్' — ఇతరులదోషములను లెక్కింపకుండుట, చాడీలు చెప్పకుండుట. వరులగుణములతో మనకు పనియేకాని వరులదోషములతోగాదు. జనులు తమ తమ హృదయములందు దాగియున్న కోటానుకోట్ల దోషములను ముందు విర్మూలించు కొనినచాలును. ఇతరులదోషములను లెక్కింపవలసినవనిలేదు.

'దయా భూతేషు' — 'సమస్తప్రాణికోట్లయెడల దయగలిగియుండుట' పాఠకువకొక అత్యవసరమైన సుగుణముగనుక దానినిగూర్చి గీతయం దనేకచోట్ల ప్రస్తావించబడెను. బ్రహ్మజ్ఞానమను మందుకు భూతదయయను పథ్యము ఉండియే తీరవలెను. అపుడే ఆ మందు చక్కగ పనిచేయును. కాబట్టి భక్తి, జ్ఞాన, వైరాగ్యాదులతోబాటు భూత దయనుగూడ సాధకులు బాగుగ నభ్యసించవలయును.

'అలోలత్వమ్' — ఇంద్రియలోలత్వము లేకుండుట, విషయచాపల్యము వదలియుండుట; ఇంద్రియములయొక్క శక్తియంతయు విషయభోగములందు వ్యర్థమైపోయినచో ఆత్మచింతనాదులం దది సమర్థమైయుండజాలదు. కావున ప్రత్యాహారముచే ఆయా యింద్రియములను విషయములనుండి మఱలించి, ఆత్మయందు స్థాపించవలెను. మనస్సు చపలత్వము లేకయుండవలెను.

'మార్దవమ్' — మాటయందు, చేష్టయందు కాఠిన్యముచూపక మృదుత్వము గలిగియుండవలెను. పరుషత్వమును వీడవలెను. ఇది సాత్త్వికగుణసంపన్నుని లక్షణము.

'హ్రీః' — (సిగ్గు) – (1) పాపకార్యములు చేయుటయందు సిగ్గుగలిగి యుండవలెను. (అనగా వానిని చేయరాదు)

(2) 'నేనింతవఱకు పరమార్థక్షేత్రమున ఏమియున్నతిని చొందితిని?' అని ప్రశ్నించుకొని, ఉన్నతినిపొందనిచో సిగ్గు పడవలెను.

(3) మహనీయులను, అనుభవజ్ఞులను పాదుమపోత్కులను, లక్షలనుగాంచి, తన పాంసారిక – అవనతిని తలంచుకొని సిగ్గునొందవలెను. మఱియు వారివలె ఉన్నత పారమార్థిక శిఖరము నధిరోహించుటకు పట్టుదలతో ప్రయత్నించవలెను.

'అచాపలమ్' — చంచలత్వము రజోగుణస్వభావము – అట్టిది లేకుండవలెను. మనస్సును అత్మనుండి (దైవమునుండి) చలించలేయరాదు.

'తేజ' — బ్రహ్మతేజస్సుగలిగి యుండవలెను.

'క్షమా' — ఓర్పు, సహనము; ద్వంద్వములందు విక్రియారుడై వృథివలె, బలవత్తరమువలె క్షమాశీలుడై యుండవలెను. శుకుడు, భీముడ్రక్షస్తు మున్నగువారి క్షమాశీలత్వమును, సహనత్వమును అపుడపుడు తలంచుకొనుచుండవలెను.

'ధృతి' – ధైర్యముగలిగి యుండవలెను. నిజరూపమగు ఆత్మను గూర్చి చింతించు చుండినచో, మఱియు ప్రపంచమిథ్యాత్వమునుగూర్చి మననము చేయుచుండినచో మనుజావకు గొప్పధైర్యము చేకూరుచుండగలదు. ఎన్ని విపత్తులు తటస్థించినను మేరుసమానముగ గంభీరుడై యుండవలెను.

'శౌచమ్' — (1) బాహ్యశౌచము (శరీర, గృహాదులశుద్ధి) (2) అభ్యంతర శౌచము (ఇంద్రియ మనంబుల శుద్ధి, అవిత్రసంకల్పములు లేకుండుట)

'అద్రోహ' = ఎవరికిని ద్రోహము, బాధ కలుగజేయకుండుట, మనస్సువందును ద్రోహచింతన లేకుండుట.

'నాతిమానితా' — తాము గొప్పపూజ్యుడమని ఎన్నడును విఱ్ఱవీగరాదు. తన్ను వరులు గౌరవించవలెనను అభిమానమున్ను గలిగియుండరాదు. ఇది పాఠకులకు అత్యం తావశ్యకమగు సుగుణము. ఇది లేకారణమున అనేకులు దంభ, అభిమానాదులచే నశనమొందిపోయిరి.

అంజనేయునకు గల్గియున్నటువంటి వినయవిధేయతలు, నిరభిమానము, దైవభక్తి కలవాడే పరమార్థమార్గమున నముత్తీర్ణుడుకాగలడు.

ఈ యిరువదియాఱు సుగుణములు దైవసంపత్తియందు జన్మించినవారికి కలుగు చుండును. ఇవిలేనివారు అట్టి దైవసంపదకై యత్నించి అద్దానిని పొందవలెను. మోక్షమున కీ సద్గుణములన్నియు అత్యావశ్యకములు.

ప్ర:- శ్రీకృష్ణభగవానుడే దైవగుణము లెన్ని చేర్కొనెను? అవి యేవి?

ఉ:- ఇరువదియాఱు. అవి క్రమముగ (1) భయరాహిత్యము (2) చిత్తశుద్ధి (3) జ్ఞాన యోగస్థితి (4) దానము (5) బాహ్యేంద్రియనిగ్రహము (6) (జ్ఞాన) యజ్ఞము (7) శాస్త్రార్థయనము

(8) (జ్ఞాన) తపస్సు (9) ఋజుత్వము (10) అహింస (11) సత్యము (12) క్రోధరాహిత్యము (13) త్యాగము (14) శాంతి (15) కొండెములు చెప్పకుండుట (16) భూతదయ (17) విషయలోలత్వము లేకుండుట (18) మృదుత్వము (19) సిగ్గు (20) చపలత్వము లేకుండుట (21) వ్రతిథ (బ్రహ్మతేజస్సు) (22) ఓర్పు (23) ధైర్యము (24) శుచిత్వము (25) ద్రోహబుద్ధిలేకుండుట (26) అభిమానరాహిత్యము — ఈ సద్గుణములే దైవసంపద యనబడును.

ఆ॥ ఇక అసురసంపదను (అసురగుణములను) చేర్కొనుచున్నారు —

4.దమ్భో దర్పోzభిమానశ్చ క్రోధ: పారుష్య మేవ చ
అజ్ఞానం చాభిజాతస్య పార్థ సమ్పదమాసురీమ్. 4

టీక:- పార్థ = ఓ అర్జునా!, దమ్భ: = డంబము (కపటవేషము), దర్ప: = గర్వము, అభిమాన: చ = అభిమానమున్ను (తానే గొప్పవాడమను దురహంకారము), క్రోధ: = కోపము, పారుష్యమ్ ఏవ చ = (వాక్కు మున్నగువానియందు) కఠినత్వమున్ను, అజ్ఞానమ్ చ = అవివేకమున్ను, ఆసురీమ్ = అసురసంబంధమైన, సంపదమ్ = సంపత్తియందు (అసురసంపత్తిని పొందదగి), అభిజాతస్య = పుట్టినవానికి (భవతి = కలుగుచున్నవి).

తా:- ఓ అర్జునా! డంబము, గర్వము, అభిమానము (దురహంకారము), కోపము, (వాక్కుమున్నగువానియందు) కాఠిన్యము, అవివేకము అను వీదుర్గుణములు అసురసంపత్తి యందు పుట్టినవానికి కలుగుచున్నవి. (అనగా అసురసంపత్తిని పొందదగి జన్మించినవానికి కలుగుచున్నవని భావము).

వ్యాఖ్య:- ఇదివఱలో తెలుపబడిన సుగుణములను దైవసమ్పత్తులు, భక్తులు, ఎట్లు సంపదగను, గొప్పదనముగను భావించుచున్నారో అట్లే ఈశ్లోకమునందు తెలుప బడిన దుర్గుణజాతమును అసురులు, దుర్మార్గులు గొప్పసంపదగ తలంచుకొని మురిసి పోవుచు వానినే ప్రీతితో సేవించుచున్నారు. కాబట్టియే వానికి అసురసంపద యనుపేరు గలిగినది. అంతియేకాని వాస్తవముగ అవి సంపద్రూపములుకావు. దారిద్ర్య రూపములేయగును. వ్యాసుడు ఇరువదియాఱు సుగుణములను చేర్కొని, ఇపుడు ఆఱు దుర్గుణములను మాత్రము వచించుచున్నారు. ఈదుర్గుణములనే వివరించి భగవా నుడు విస్తారముగ చెప్పబోవుచుండును. పాఠకుడు మాయతో, ప్రకృతితో, అవిద్యతో నొవర్చు సంగ్రామమందు స్వపక్షవీరులను, ప్రతిపక్షవీరులను ఇరువురినిగూర్చి బాగుగ తెలిసికొని యుండవలెను. అపుడే స్వపక్షసైనికులను బలపఱచుకొనుటకును, పరపక్షసైనికులను దునుమాడుటకును వీలుండును. కనుకనే భగవాను డిచట దైవసంబంధమైన పవిత్రగుణ ములను చేర్కొని అంతటితో ఱొమ్ము కొనక అసురసంబంధమైన అపవిత్రగుణములనుగూడ

పేర్కొనుచున్నారు. ఒకయిల్లు శుభ్రముగానుండవలెననిన, అందు పూర్వముండిన దుమ్ము, బూజు, మురికినీరు మున్నగువానిని బయటకు త్రోసివేయవలెను. మఱియు ధూపము, అగరువత్తి మున్నగువానిచే ఇంటిని పరిమళవంతముగజేసి, త్రాగుటకు బయటనుండి మంచినీరు మున్నగువానిని లోనికి తెచ్చుకొనవలెను. శరీరము ఆరోగ్యముగ, పుష్టిగ నుండవలెననిన, లోనగలమలమూత్రాదులు బయటకుపోవలెను; చక్కని పుష్టికర ఆహారము, పానీయము లోనికి పోవలెను. ఆప్రకారముగనే మనఃపారిశుద్ధ్యము నిమిత్తము ఆ మనస్సునందు అనాదిగనుండుచున్న దుష్టప్రవృత్తులను, దుర్వాసనలను, దుర్గుణములను బయటకుగెంటివేసి, అనగా ఆసురీసంపదకు ఉద్వాసనముచెప్పి, సద్గుణములను (సచ్ఛీలమును) అనగా దైవీసంపదను ఆహ్వానించవలెను, అవలంబించవలెను.

దుర్గుణములలో మొట్టమొదట దంభము చెప్పబడినది. పరమార్థరంగమునగాని వీరంగమువగాని కపటము, వేషము, మోసము పనికిరాదు. తాము గొప్పవారమని నటించినంతమాత్రమున ఒకవేళ వారు లోకులను మోసపుచ్చగలరేమోకాని భగవంతుని మోసపుచ్చలేరు. వారి హృదయగుహయందు దాగి వారి సంకల్పములన్నిటిని సర్వేశ్వరుడు కనిపెట్టుచునేయున్నాడు. కాబట్టి డంబమును దుర్గుణమును మొదలంట నఱికివేయవలెను. గర్వమును పారద్రోలవలెను. తనకేదైన గొప్పవిద్యగాని, అధికారముగాని లభించినచో గర్వపడక, అదియంతయు సర్వేశ్వరుని యనుగ్రహమువలననే కలిగినదని భావించి వినయాన్వితుడై యుండవలెను. అట్లే క్రోధమును విడువవలెను. దైవగుణములలో 'అక్రోధము', అసురగుణములలో 'క్రోధము' చెప్పబడుట గమనింపదగినది. అక్రోధమును గ్రహింపుమని చెప్పినను, క్రోధమును త్యజింపుమని చెప్పినను రెండును ఒకటే. దైవ, అసురసంపత్తుల రెండిటియందును క్రోధమును గూర్చిన ప్రస్తావన వచ్చుటవలన, క్రోధరాహిత్యము అధ్యాత్మక్షేత్రమున ఎంత ఆవశ్యకమో తేట తెల్లమగుచున్నది. మఱియు పాధకుడు పరుషముగా మాట్లాడరాదు. వాక్కు మున్నగు వానియందు కాఠిన్యము చూపరాదు. దైవగుణములలో పేర్కొనబడిన 'మృదుత్వము'నే స్వీకరించవలెను.

ప్ర:- అసురగుణము లెన్ని చెప్పబడెను? అవియేవి?

ఉ:- ఆఱు. అవి క్రమముగ (1) డంబము (2) గర్వము (3) అభిమానము (4) కోపము (5) కాఠిన్యము (6) అవివేకము అనునవి అయియున్నవి. ఈ దుర్గుణములే అసురీసంపద యనబడును.

ప్ర:- ఈ దుర్గుణముల నేమిచేయవలెను?

ఉ:- వెన్వెగ వర్జించవలెను.

అ॥ దైవీసంపద మోక్షమును, ఆసురీసంపద బంధమును గలుగజేయునని చెప్పుచున్నారు —

5. దైవీసంపద్విమోక్షాయ నిబన్ధాయాసురీ మతా
మా శుచః సంపదం దైవీమభిజాతోఽసి పాణ్డవ. 5

టీక:- దైవీ = దైవసంబంధమైన సంపద, విమోక్షాయ = పరిపూర్ణ (సంసార) బంధనివృత్తి కొఱకును, ఆసురీ (సంపత్) = అసురసంబంధమైన సంపద, నిబన్ధాయ = అతిశయ (సంసార) బంధము కొఱకును, మతా = (కారణములని) నిశ్చయింపబడినది, పాణ్డవ = ఓ అర్జునా!, (త్వమ్ = నీవు), దైవీమ్ = దైవసంబంధమైన, సంపదమ్ = సంపత్తునందు, (సంపత్తును పొందదగి), అభిజాతః = జన్మించినవాడవు, అసి = అయియున్నావు, మాశుచః = (కావున) దుఃఖింపకుము.

తా:- ఓ అర్జునా! దైవీసంపద పరిపూర్ణ (సంసార) బంధనివృత్తిని, ఆసురీసంపద గొప్ప (సంసార) బంధమును గలుగజేయునని నిశ్చయింపబడినది. నీవు దైవీసంపదయందే (దైవీసంపదను పొందదగియే) జన్మించినాడవు కావున శోకింప నవసరములేదు.

వ్యాఖ్య:- ఇంతదనుక దైవాసురసంపదల రెండిటిని వివరించిచెప్పి, ఇక వాని ఫలితములను చెప్పుచున్నారు. ఏలయనిన, ఫలితములు బాగుగ తెలిసియున్నచో, వానిని గ్రహించుటకుగాని, త్యజించుటకుగాని ప్రవృత్తికలుగగలదు. దైవసంపద మోక్షమును అనగా బంధవిముక్తిని, అసురసంపద బంధమును గలుగజేయునని యిట ప్పుడమగ చెప్పివేయబడెను. ఒకటి విడుదలచేయును. మఱియొకటి బంధించుము. కావున వీనిలో ఏదిశ్రేష్ఠమో, అవలంబనీయమో విజ్ఞులే యోచించుకొనవచ్చును. బాధను, దుఃఖమును ఎవరైన కోరుకొందురా? సంకెళ్లను ఎవరైన స్వీకరింతురా? స్వీకరింపరు. కాబట్టి ఫలితములలో ఒకటి మోక్షము, మఱియొకటి బంధము కలుగజేయునని చెప్పబడినపుడు వివేకముగలవారు మోక్షప్రదమగు దైవసంపదనే స్వీకరించి, బంధజనకమగు అసురసంపదను పారద్రోలవలెను. ఇప్పటికెన్నియోకోట్లజన్మలు బంధమునందు, దాస్యశృంఖలములందు ప్రఱ్ఱిగియున్న జీవుడు ఇప్పటికైనను విడుదలపొందుటకై అఖిలషించుట శ్రేయస్కరము. కాబట్టి శ్రేయఃకాములగు ప్రతివారును ప్రయత్నపూర్వకముగ భగవత్ప్రోక్తములగు దైవగుణములను అభ్యసించి అసురగుణములను పారద్రోలవలెను.

ఈ పైనాలుగు శ్లోకములందును ఆ యా సంపదలందు జన్మించినవారికి ఆ యా గుణములు కలుగుచున్నవి అనుదానియర్థము ఆ యా సంపదలను భావికాలమున పొందదగి పుట్టినవారికి కలుగుచున్నవనియే యగును. అనగా వారు పుట్టినపిదప ప్రయత్నపూర్వకముగ ఆ యా గుణములను సంపాదించుదురనియే అర్థము. అంతియేకాని

ఆ యా సంపదలు వారివారి వంశముపై, కులముపై ఆధారపడునవి యనికాదు. అర్జునుడు దైవీసంపదయందు జన్మించినవాడని భగవానుడు చెప్పుటవలన, అధ్యాత్మవిద్యా శ్రవణమున కాతడు అర్హతను పొందియున్నట్లే యనియు, సద్గుణశీలుడేయనియు స్పష్టమగు చున్నది. అట్టి సచ్ఛీలయుతుడుకాబట్టియే సాక్షాత్ భగవానుని ముఖారవిందమునుండి బోధామృతమును గ్రోలు భాగ్యమును పొందుకొనగల్గెను.

'మా శుచః' — అను ఈ వాక్యము గీతయొక్క సందేశము. అదియే గీతయొక్క ఆదేశమున్ను. 'దుఃఖింపవలదు' — 'ఓ అర్జునా! నీవు దైవసంపదయందు జన్మించియున్నావు కాబట్టి ఇక దుఃఖింపకుము' అని శ్రీకృష్ణభగవానుడు చెప్పినదానినిబట్టి దుఃఖరాహిత్యమునకు దైవసంపత్తే కారణమనియు, సచ్ఛీలమే, హృదయనైర్మల్యమే అద్దానికి హేతువులనియు తేలుచున్నది. ఇంతియేకాదు. అసురసంపద దుఃఖమునకు కారణమనియు, అది కలవారు విరంతరము శోకింపవలసివచ్చుదురనియు ఈవాక్యమునందు ధ్వనించుచున్నది. కాబట్టి దుఃఖరాహిత్యము, ఆనందప్రాప్తిని వాంఛించువారందరును భగవత్ప్రోక్తమగు దైవసంపదను తప్పక స్వీకరించి, అసురసంపదను నిర్మూలించి వేయవలెను.

ఇచట 'మోక్షాయ' అని చెప్పక 'విమోక్షాయ' అని చెప్పుటయు, 'బన్ధాయ' అనిచెప్పక 'విబన్ధాయ' అని చెప్పుటయు గమనించదగినది. అనగా దైవసంపద గలవాడు పొసగ విముక్తుడనియు, అసురసంపదగలవాడు పూర్ణముగ బద్ధుడగుననియు భావము.

ప్ర:- దైవసంపదయొక్క ఫలమేమి?

ఉ:- మోక్షము. బంధనివృత్తి.

ప్ర:- అసురసంపదయొక్క ఫలమేమి?

ఉ:- బంధము.

ప్ర:- దీనినిబట్టి మోక్షమునకు మార్గమేమి యని తేలుచున్నది?

ఉ:- దైవసంపదను (పైనచెప్పిన దైవగుణములను) చక్కగ అభ్యసించి వానిని బడయుటయే ముక్తికి మార్గము.

ప్ర:- బంధము (దుఃఖము) దేనివలన కలుగుచున్నది?

ఉ:- అసురగుణములను గలిగియుండుటవలన.

ప్ర:- అర్జును డెట్టి సంపదయందు జన్మించెను?

ఉ:- దైవసంపదయందు.

ప్ర:- ప్రపంచమున దుఃఖమును పోగొట్టుకొనగలవాడెవడు?

ఉ:- దైవసంపద (దైవగుణములు) కలవాడు.

అ॥ దైవగుణములుకలవారు, అసురగుణములుకలవారు అని ప్రాణులు రెండు విధములుగా నుందురని చెప్పుచున్నారు.

6. ద్వౌ భూతసర్గౌ లోకేzస్మిన్ దైవ ఆసుర ఏవ చ
దైవో విస్తరశః ప్రోక్త ఆసురం పార్థ మే శృణు. 6

టీక:- పార్థ = ఓ అర్జునా!, అస్మిన్ లోకే = ఈ ప్రపంచమువందు, దైవః = దైవసంబంధమైన గుణములకలదియని, ఆసురః ఏవ చ = అసురసంబంధమైన గుణములుగలదియని, ద్వౌ = రెండువిధములగు, భూతసర్గౌ = ప్రాణులసృష్టులు, (ప్రః = కలవు), (అందు), దైవః = దైవసంబంధమైనది, విస్తరశః = విస్తారముగ, ప్రోక్తః = (నీకు) చెప్పబడినది, (ఇక) ఆసురమ్ = అసురసంబంధమైనదానిని, మే = నా వలన, శృణు = వినుము.

తా:- ఓ అర్జునా! ఈ ప్రపంచమున దైవసంబంధమైన గుణములకలదియని, అసురసంబంధమైన గుణములకలదియని రెండువిధములగు ప్రాణుల సృష్టులు కలవు. అందు దైవసంబంధమైనదానినిగూర్చి నీకు సవిస్తరముగ తెలిపితిని. ఇక అసురసంబంధమైన దానినిగూర్చి నావలన వినుము.

వ్యాఖ్య:- వాస్తవముగ ప్రపంచమున రెండేరెండు జాతులు కలవని ఈశ్లోకము ద్వారా తెలియుచున్నది. (1) దైవజాతి (2) అసురజాతి — అని. అనగా ఒకటి ఆర్యజాతి, మఱియొకటి అనార్యజాతి. తక్కిన అవాంతరజాతులన్నియు తదువరి ఏర్పడినవేయగును. కావున ప్రతివారును తాము ఏజాతికిచెందినది బాగుగ పరీక్షించుకొని తమయందేవైన అసురగుణములున్నచో వానికి తిలాంజలినొసంగి దైవగుణముల నభివృద్ధి పఱచుకొని 'దైవజాతి' లో చేరినవారై పరమశ్రేయము (మోక్షము) నొందవలయును.

అ॥ ఇక అసురస్వభావము గలవారినిగూర్చి వం।।రెండు శ్లోకములద్వారా వివరముగ బోధించుచున్నారు —

7. ప్రవృత్తిం చ నివృత్తిం చ జనా న విదురాసురాః
న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే. 7

టీక:- ఆసురాః = అసురస్వభావముగల, జనాః = జనులు, ప్రవృత్తిం చ = ధర్మప్రవృత్తినిగాని, నివృత్తిం చ = అధర్మనివృత్తినిగాని, న విదుః = ఎఱుంగరు, తేషు = వారియందు, శౌచమ్ = శుచిత్వము, న విద్యతే = ఉండదు, ఆచారః చ = ఆచారము (నిత్యకర్మానుష్ఠానము)న్ను, న = ఉండదు, సత్యమ్ అపి = సత్యమున్ను, న = ఉండదు.

తా:- అసురస్వభావముగల జనులు ధర్మప్రవృత్తినిగాని, అధర్మనివృత్తినిగాని యెఱుంగరు. వారియందు శుచిత్వముగాని, ఆచారము (సత్కర్మానుష్ఠానము) గాని, సత్యముగాని యుండదు.

వ్యాఖ్య :- అసురస్వభావయుతులు ధర్మకార్యములను చేయుటనుగాని, అధర్మకార్యములనుండి మరలుటనుగాని యెఱుంగరు. ఒకరు చెప్పినను వినరు. వీరు అధములు. తమ తప్పిదమునుగూర్చి మఱియొకరు చెప్పినవుడు దానిని మార్చుకొనువారు మధ్యములు. అసలు తప్పిదమే చేయనివారు ఉత్తములు. ఈ శ్లోకమున అధములను గూర్చియే చెప్పబడినది. మఱియు ప్రవృత్తి, నివృత్తియని ఇచట రెండు తెలుపబడినవి. ఇచట 'ప్రవృత్తి' యనగా చేయదగినదియనియు, నివృత్తియనగా విడిచిపెట్టదగినది యనియు అర్థము. రెండిటిని విజ్ఞుడు తెలిసికొనియుండవలెను. అనగా దైవసంబంధకార్యములు, దైవగుణములు మున్నగు గ్రాహ్యవస్తువులనుగూర్చియు, విషయసేవనము, అధర్మకార్యములు, ఆసురగుణములు మున్నగు త్యాజ్యవస్తువులనుగూర్చియు ఎఱిఁగియుండవలెను. అసురస్వభావయుతులు వాని నెఱుంగరని ఇట చెప్పబడినది.

ప్ర:- అసురస్వభావుల కొన్ని లక్షణములను వేర్కొనుము?

ఉ:- (1) వారు ధర్మప్రవృత్తిగాని, పాపనివృత్తిగాని యెఱుంగరు (2) శుచిత్వము, ఆచారము, సత్యము వారియందుండదు.

8. అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్
అపరస్పరసమ్భూతం కిమన్యత్కామహైతుకమ్. 8

పదచ్ఛేద:- తే = వారు, జగత్ = జగత్తు, అసత్యమ్ = అసత్యమనియు (వేదాది ప్రమాణరహితమనియు), అప్రతిష్ఠమ్ = ప్రతిష్ఠ (ధర్మాధర్మవ్యవస్థలు) లేనిదనియు, అనీశ్వరమ్ = (కర్తయగు) ఈశ్వరుడు లేనిదనియు, కామహైతుకమ్ = కామమే హేతువుగాగలదై, అపరస్పర సమ్భూతమ్ = స్త్రీపురుషులయొక్క పరస్పరసంబంధముచేతనే కలిగినదనిగాక, అన్యత్ = మఱియొకటి, కిమ్ = ఏమి కలదనియు, ఆహు: = చెప్పుదురు.

తా:- వారు జగత్తు అసత్యమనియు (వేదాది ప్రమాణరహితమనియు), ప్రతిష్ఠ (ధర్మాధర్మవ్యవస్థలు) లేనిదనియు, (కర్తయగు) ఈశ్వరుడు లేనిదియు, కామమే హేతువుగా గలదై స్త్రీపురుషులయొక్క పరస్పరసంబంధముచేతనే కలిగినదనియు, అదిగాక ఈ జగత్తునకు వేఱొకకారణమేమియు లేదనియు చెప్పుదురు.

వ్యాఖ్య:- అసురతత్త్వముకలవారు ఈ జగత్తు వేదప్రమాణవిహితమైన ధర్మాధర్మవ్యవస్థలతో కూడి భగవంతునిచే సృష్టింపబడిన ఖ్యంగీకరింపక, జగత్తు తనంతట తానే కలుగుచున్నదనియు, స్త్రీపురుషసంయోగమే జగత్తునకు కారణమనియు చెప్పుదురు.

వారిది స్థూలదృష్టియే కావున వారికి అంతమాత్రమే గోచరించినది. కంటికి పొరకప్పబడినవాడు ఎదుటనున్న వస్తువులను సరిగా చూడజాలనట్లు అజ్ఞానతిమిరావృతుడగు జీవుడు సత్యస్థితిని గాంచజాలడు.

ప్ర:- అసురస్వభావుల లక్షణములను మఱికొన్నింటిని చెప్పుము?

ఉ:- వారు (1) ఈ జగత్తు వేదాదిప్రమాణరహితమైనదనియు, ధర్మాధర్మవ్యవస్థలు లేవి దనియు, కర్తయగు ఈశ్వరుడు లేనిదనియు చెప్పుదురు. (2) కేవలము కామమే హేతువుగాగలదై స్త్రీపురుషుల అన్యోన్యసంబంధమువలననే ఈ జగత్తు ఏర్పడినది కాని మఱియొకవిధముగ గాదనియు వారు వలుకుదురు.

9. ఏతాం దృష్టిమవష్టభ్య నష్టాత్మానోఽల్పబుద్ధయ:
ప్రభవన్త్యుగ్రకర్మాణ: క్షయాయ జగతోఽహితా:. 9

పదచ్ఛేద:- (శ = ఆ యసురసంబంధులుగలవారు), ఏతామ్ దృష్టిమ్ = ఈ (నాస్తిక) దృష్టిని, అవష్టభ్య = అవలంబించి, నష్టాత్మాన: = చెడినమనస్సుగలవారును, అల్పబుద్ధయ: = స్వల్పబుద్ధిగలవారును, ఉగ్రకర్మాణ: = క్రూరకార్యములను (వరులను హింసించు కార్యములు) చేయువారున్ను, అహితా: = (లోకమునకు) శత్రువులును (అయి), జగత: = ప్రపంచముయొక్క, క్షయాయ = నాశముకొఱకు, ప్రభవన్తి = పుట్టుచున్నారు.

తా:- (వారు) ఇట్టి నాస్తికదృష్టిని అవలంబించి, చెడిన మనస్సుగలవారును, అల్పబుద్ధితో గూడియున్నవారును, క్రూరకార్యములను చేయువారును, (జగత్తునకు) శత్రువులును (లోకకంటకులును) అయి ప్రపంచముయొక్క వినాశముకొఱకు పుట్టుచున్నారు.

వ్యాఖ్య:- 'నష్టాత్మాన:' అను ఈ పదముచే నాస్తికదృష్టి, కామస్వభావములు కలవారి మనస్సు తప్పకచెడిపోగలదని స్పష్టమగుచున్నది. మఱియు అట్టివారిబుద్ధి అల్పముగనే యుండును కాని విశాలముగా నుండదనియు తెలియుచున్నది. వారిది ప్రాపంచికదృష్టి. విశాలదృక్పథము, విశాలదృష్టి వారికి ఉండదు. ఇవ్విధముగ నాస్తికత్వము, కామదృష్టి చిత్తవినాశకరములగుటచే త్యాజ్యములని వైభగవద్వాక్యముల వలన బుజువగుచున్నది. మఱియు నాస్తికులు, కామమే సర్వస్వమని, సృష్టికి మూలమని తలంచు అవివేకులు తమ్ము గొప్పగా తలంచుకొనినను భగవద్దృష్టిలో, పెద్దల దృష్టిలో వారు 'అల్పబుద్ధులే' యని తెలుచున్నది.

'క్షయాయ జగత:' — జగత్తుయొక్క నాశముకొఱకే వారిపుట్టుక కాని ఉద్ధారముకొఱకుగాదు. వరప్రాణులను హింసించుటయే వారివినిగాని, వారికి ఉపకారము చేయుటగాదు. వారు లోకకంటకులేకాని, లోకహితులుకారు. వారు 'కబంధులే' కాని లోకబాంధవులుకారు. వెఱ్ఱుల, అట్టివారు భూమికి భారభూతులే యగుదురు.

ప్ర:- అసురస్వభావముకలవారి లక్షణములను మఱికొన్నింటిని వేర్కొనుము?

ఉ:- వారు (1) (ఇట్టి) నాస్తికదృష్టి నవలంబించి మనస్సును చెడగొట్టుకొందురు (2) స్వల్పబుద్ధి గలిగియుందురు (3) క్రూరకర్ములు చేయుదురు (4) లోకకంటకులై వర్తించుదురు (5) జగత్తు యొక్క క్షయమునకే జన్మించుదురు.

10. కామమాశ్రిత్య దుష్పూరం దమ్భమానమదాన్వితాః
మోహాద్గృహీత్వాऽసద్గ్రాహాన్ ప్రవర్తన్తేऽశుచివ్రతాః. 10

టీక:- దుష్పూరమ్ = నింపశక్యముకాని (తనివితీరని), కామమ్ = కామమును, ఆశ్రిత్య= ఆశ్రయించి, దమ్భమానమదాన్వితాః = డంబము, అభిమానము, మదము — వీనితో గూడినవారలై, మోహాత్ = అవివేకమువలన, అసద్గ్రాహాన్ = నత్పురుషులు కానివారిచే గ్రహింపబడదగిన విషయములను (లేక, చెడువట్టుదలలను), గృహీత్వా = అవలంబించి, అశుచివ్రతాః = అపవిత్రవ్రతములు (నీచవృత్తులు) గలవారై, ప్రవర్తన్తే = ప్రవర్తించుచున్నారు.

తా:- వారు తనివితీరని కామమునాశ్రయించి, డంబము, అభిమానము, మదము గలవారలై, అవివేకమువలన చెడువట్టుదలల నాశ్రయించి, అపవిత్రములగు వ్రతములు (నీచవృత్తులు) గలవారై ప్రవర్తించుచున్నారు.

వ్యాఖ్య:- 'దుష్పూరమ్' — ఎంత అనుభవించినను తనివితీరనిదియగుటచే కామము దుష్పూరమని చెప్పబడినది. అనగా నింపశక్యముకానిది. 'దుష్పూరేణానలేన' అని ఇదివఱలో 3వ అధ్యాయమున దీనిని గుఱించి ప్రస్తావించబడెను. ఇట్టి దుష్పూరమగు కామమును ఆశ్రయించినందువలన వారు అసఫలమనోరథులై తత్ఫలితముగ అశాంతికిలోనై యుందురు.

'దమ్భమానమదాన్వితాః' = దంభ, అభిమాన, మదములలో ఏ ఒక్కటి యున్నను జీవునకు వినాశమేకలుగుచుండ ఇక మూడును కలిగియున్నవారి విషయము వేఱుగచెప్ప వలయునా? వారేల ఈ ప్రకారముగ దుష్టాచరణశీలురై యుందురు? 'మోహాత్' — అవివేకమువలన అజ్ఞానమను 'శైవు' లో వారు చేయరాని పనులన్నిటిని చేయుదురనియు, గ్రహించదగనివానినన్నిటిని గ్రహించుదురనియు భావము.

'అశుచివ్రతాః' — వారు నింద్యములై, అపవిత్రములైనట్టి మద్యసేవన, మాంసభక్షణాదివ్రతములను గలిగియుందురు. అనగా ప్రతిరోజు ఆ యా కార్యములను చేయవలెనను పట్టుదలగలిగియుందురు. వ్రతము, పట్టుదల యనునవి మంచివే అయినను అవి ఉత్తమ పదార్థములకు, పవిత్రకార్యములకు సంబంధించినవియగునపుడే సత్ఫలముల నొసంగ గల్గును. కావున వానిమార్గమును త్రిప్పవలెను. శుచివ్రతములనే ఆచరించవలెనుగాని అశుచివ్రతములనుగాదు. సద్గ్రహణమే గల్గియుండవలెనుగాని అసద్గ్రహణముకాదు.

ప్ర:- కామ మెట్టిది?

ఉ:- పూరింప శక్యముకానిది (దుష్పూరమ్)

ప్ర:- అసురసంపదగలవారి మఱికొన్ని లక్షణములను జెప్పుము?

ప్ర:- వారు (1) అంతులేని కామమును ఆశ్రయించుదురు (2) దంభము, అభిమానము, మదము గల్గియుందురు (3) అవివేకము గల్గియుందురు (4) చెడ్డవట్టుదలలు (నీచప్రవృత్తులు) అపవిత్రవ్రతములు శీలించుదురు.

11. చిన్తామపరిమేయాం చ ప్రలయాన్తాముపాశ్రితాః
కామోపభోగపరమా ఏతావదితి నిశ్చితాః. 11

12. ఆశాపాశశతైర్బద్ధాః కామక్రోధపరాయణాః
ఈహన్తే కామభోగార్థమన్యాయేనార్థసంచయాన్. 12

టీక:- చ = మఱియు, అపరిమేయామ్ = అపరిమితమైనదియు, ప్రలయాన్తామ్ = మరణము వఱకు (లేక, ప్రళయకాలమువఱకు) విడువనిదియునగు, చిన్తామ్ = విషయచింతను (లేక, కోరికలను), ఉపాశ్రితాః = ఆశ్రయించినవారును, కామోపభోగపరమాః = కామముల ననుభవించుటయే పరమప్రయోజనముగ దలంచువారును, ఏతావత్ ఇతి = కామోపభోగమే పరమపురుషార్థము, ఇంతకు మించినది వేఱొకటిలేదని, నిశ్చితాః = నిశ్చయించుకొనినవారును, ఆశాపాశశతైర్బద్ధాః = వెక్కు ఆశాపాశములచే బంధింపబడిన వారును, కామక్రోధపరాయణాః = కామము క్రోధము — వీనినే ముఖ్యముగ నాశ్రయించినవారును (అయి), కామభోగార్థమ్ = కామముల ననుభవించుట కొఱకు, (అన్యాయేన = అన్యాయమార్గములద్వారా), అర్థసంచయాన్ = ధననమూహములను, ఈహన్తే = కోరుచున్నారు.

తా:- మఱియు వారు అపరిమితమైనదియు, మరణమువఱకు (లేక, ప్రళయకాలమువఱకు) విడువనిదియునగు విషయచింతను (కోరికలను) ఆశ్రయించినవారును, కామోపభోగమే పరమపురుషార్థముగ దలంచువారును, ఇంతకుమించినది వేఱొకటి లేదని నిశ్చయించువారును, వెక్కు ఆశాపాశములచే బంధింపబడినవారును, కామక్రోధములనే ముఖ్యముగ నాశ్రయించినవారును అయి కామముల ననుభవించుట కొఱకుగాను అన్యాయమార్గములద్వారా ధననమూహములన్ కోరుచున్నారు.

వ్యాఖ్య:- అట్టి ప్రాపంచిక మనుజులయొక్క చింతలకు, కోరికలకు, మనోరథములకు అంతముండదు. వారి యా చింతలను చావు (లేక మహాప్రళయము) నిలువుదల చేయవలసినదేతప్ప వారు స్వయముగ నిలువరు. భక్తులు, ముముక్షువులు దైవమునే పరమపురుషార్థముగను, గమ్యముగను, జీవితలక్ష్యముగను ఎట్లుతలంచుదురో,

అట్లే ఈ అసురప్రవృత్తికలవారు కామోపభోగములనే పరమార్థముగదలంచి అంతకు మించి ప్రపంచములో గొప్పదికావి, సుఖసాధనమార్గముకావి లేదని వచించుదురు. మఱియు లోకములో ఒక్కఁడాఁటలే కట్టబడినవారే ఎంతయో బాధనొందుచుండగా వీరు వంద లకొలది ఆశలమఁడాళ్ళచే బంధింపబడియుందురుటచే (ఆశాపాశశతైర్బద్ధాః) ఇక వారి బాధ, అశాంతి వర్ణనాతీతముగనుందునని ఊహించుకొనవచ్చును. అట్టివారు కామ క్రోధముల నేకాలమందును విడిచియుండక తత్పరాయణులైయుందురు. మఱియు తమ కామోపభోగముకొఱకు అన్యాయమార్గములద్వారా విత్తము సంపాదించుచుందురు. 'అర్థానంచయాన్' — అని చెప్పినందువలన వారు ఏకొద్దిధనముతోనో తృప్తిపడువారు కారనియు, ధనమూహామునే కోరుచుందురనియు, అదియు నత్కార్యములకొఱకుగాక కేవలము విషయోపభోగములకొఱకేయనియు తెలిసికొనవలసియున్నది. దీనినిబట్టి వీరు రెండు ఘోరప్రమాదముల నాచరించుచున్నట్లు విదితమగుచున్నది – (1) కామాశ్రయము (2) అన్యాయార్జనము. కావున సాధకులు, ముముక్షువులు ఇట్టి అల్పచరితుల సాంగ త్యము చేయక కడుజాగరూకులైయుండవలెను.

ప్రఁ:- అసురసంపదగల వారింకను ఎట్లుందురో తెలుపుడు?

ఉఁ:- (1) అంతులేని ఆశ, చింతలు గలిగియుందురు (2) కామోపభోగమే గొప్పదిగ తలంచుదురు (3) దానినిమించి మఱియొకటిలేదని భావించుదురు (4) వెక్కు ఆశాపాశములచే బంధింపబడియుందురు (5) కామక్రోధతత్పరులైయుందురు (6) విషయోపభోగములను మిక్కుటముగ అనుభవించుచు వానికొఱకై అధికధనమును వాంఛించి, అన్యాయమార్గములద్వారా మోసపుపద్ధ తుల్లారా దానిని సంపాదించ దలంచుదురు.

13. ఇదమద్య మయా లబ్ధమిమం ప్రాప్స్యే మనోరథమ్
ఇదమస్తీదమపి మే భవిష్యతి పునర్ధనమ్. 13

14. అసౌ మయా హతశ్శత్రుర్హనిష్యే చాపరానపి
ఈశ్వరోఽహమహం భోగీ సిద్ధోఽహం బలవాన్ సుఖీ. 14

15. ఆఢ్యోఽభిజనవానస్మి కోఽన్యోఽస్తి సదృశో మయా
యక్ష్యే దాస్యామి మోదిష్య ఇత్యజ్ఞానవిమోహితాః. 15

16. అనేకచిత్తవిభ్రాన్తా మోహజాలసమావృతాః
ప్రసక్తాః కామభోగేషు పతన్తి నరకేఽశుచౌ. 16

టీఁ:- ఇదమ్ = ఇది (ఈ యభీష్టము), అద్య = ఇప్పుడు, మయా = నాచేత, లబ్ధమ్ = పొందబడినది, ఇదం మనోరథమ్ = ఈ కోరికను, ప్రాప్స్యే = పొందగలను, ఇదమ్ = ఈ (ధనము),

అస్తి = కలదు, ఇమం ధనమ్ అపి = ఈ ధనముగూడ, మే = నాకు, పునః = మఱల, భవిష్యతి = కలుగగలదు, అసౌ శత్రుః = ఈ శత్రువు, మయా = నాచేత, హతః = చంపబడెను, అపరాన్ అపి చ = ఇతరశత్రువులనుగూడ, హనిష్యే = చంపగలను, అహమ్ = నేను, ఈశ్వరః = ప్రభువును, అహం = నేను, భోగీ = సమస్తభోగములను అనుభవించువాడను, అహమ్ = నేను, సిద్ధః = తలంచిన కార్యములను నెరవేర్చుశక్తిగలవాడను, బలవాన్ = బలవంతుడను, సుఖీ = సుఖవంతుడను, అఢ్యః = ధనవంతుడను, అభిజనవాన్ = గొప్పవంశమున బుట్టినవాడను, అస్మి = అయియున్నాను, మయా = నాతో, సదృశః = సమానుడు, అన్యః = మఱియొకడు, కః = ఎవడు, అస్తి = కలడు?, యక్ష్యే = యాగము చేసెదను, దాస్యామి = దానముల నిచ్చెదను, మోదిష్యే = ఆనందము ననుభవించెదను, ఇతి = ఈ ప్రకారముగ, అజ్ఞానవిమోహితాః = అజ్ఞానముచే మోహము (భ్రమ) నొందినవారును, అనేకచిత్తవిభ్రాన్తాః = అనేకవిధములైన చిత్తచాంచల్యములతోగూడినవారును, మోహజాల సమావృతాః = మోహము (దారాపుత్రక్షేత్రాదులందు అభిమానము) అను వలచే చెన్నుగ ఆవరింపబడినవారును, కామభోగేషు = కాములు (విషయములు) ననుభవించుటయందు, ప్రసక్తాః = ఎక్కువగ ఆసక్తిగలవారును, (సన్తః = అగుచు), అశుచౌ = అపవిత్రమైన, నరకే = నరకమందు, పతన్తి = పడుచున్నారు.

తాఁ:- "ఈ కోరికను ఇపుడు నేను పొందితిని, ఈ కోరికను ఇకమీదట పొందగలను; ఈ ధనము ఇపుడు నాకు కలదు, ఇంకను ఎంతయోధనము నేను సంపాదింప గలను. ఈ శత్రువును నేనివుడు చంపితిని, తక్కినశత్రువులనుగూడ చంపగలను; నేను ప్రభువును; సమస్తభోగములను అనుభవించువాడను; తలంచినకార్యమును నెర వేర్చ శక్తిగలవాడను; బలవంతుడను; సుఖవంతుడను; ధనవంతుడను; గొప్పవంశమున జన్మించినవాడను; నాతో సమానమైనవాడు మఱియొక డెవడుకలడు? నేను యజ్ఞ ములఁ జేసెదను; దానముల నిచ్చెదను; ఆనందము ననుభవించెదను" — అని యీ ప్రకారముగ అజ్ఞానముచే మోహము (భ్రమ) నొందినవారును, అనేకవిధములైన చిత్త చాంచల్యములతో గూడినవారును, మోహము (దారాపుత్రక్షేత్రాదులందు అభిమానము) అను వలచే బాగుగ గప్పబడినవారును, కామముల ననుభవించుటయందు మిగుల యాసక్తిగలవారును అయి, వారు (అసురప్రకృతి గలవారు) అపవిత్రమైన నరకమునందు పడుచున్నారు.

వ్యాఖ్యఁ:- అసురసంపద నాశ్రయించువారి స్వభావము, చిత్తవృత్తి యెట్లుండునో ఈ శ్లోకములందు శ్రీకృష్ణపరమాత్మ చాల విశదముగ వర్ణించిరి. అసురగుణయుతులు ఈ దృశ్యప్రపంచమును శాశ్వతమని నమ్మి, ఆ క్షణిక పదార్థములందే పేరాశగల వారై, ఆ యా వస్తునంపాదనమునే గొప్పగ దలంచుచు గర్వముతో పలుకు వాక్యము లిచట చక్కగ నుదహరింపబడినవి. ఈ వాక్యములందు ఆ యసురస్వభావులయొక్క అహంభావము, దర్పము, గర్వము ప్రస్ఫుటితమగుచున్నవి.

కోరికలను అనుభవించినకొలది అవి ఇంకను పెరుగునేకాని తరగవు. కనుకనే వారు ఒక్కొక్క కోరికను అనుభవించుచు ఇంకను ఎన్నిటినో అనుభవించవలెనను కుతూహలము

గలిగియుందురని చెప్పబడినది. మఱియు 'నేను గొప్పవాడను. నాతో సమానమైన వాడెవడు?' అని విఱ్ఱవీగుచు గర్వాహంకారయుతులై వారు పెక్కు చిత్తవికారములు కలిగి అశాంతికిలోనై, తుదకు ఘోరనరకములనే పొందగలరని యిచట వేర్కొనబడుట వలన ఆ దుర్గుణములన్నిటిని వివేకవంతుడు తప్పక త్యజించవలెనని స్పష్టమగుచున్నది. ఈ శ్లోకములందు వారుగావించు దోషములు, ఆ దోషములయొక్క దుష్ఫలితము — రెండును చెప్పబడినవి. నరకప్రాప్తియే ఆ దుష్ఫలితము. అజ్ఞానులీ ప్రపంచమున ఏమో సుఖమనుభవించుచున్నట్లు వైకి గోచరించినను లోన అనేక మనోవ్యథలను, చిత్తచాంచల్యములను, అనుభవించుచు తుదకు అపవిత్రమగు నరకమునే పొందుదురు. వారనుభవించు విషయసుఖములు రాజససుఖములేకాని సాత్త్వికసుఖములు కావు. రాజససుఖములు కడకు దుఃఖములుగనే పర్యవసించును. 'యజ్ఞములఁ జేయుదును, దానముల నిచ్చెదను' అని వారు పలుకుట డంబమునకే గాని, వాస్తవముగాదు. ఒకవేళ వారా యజ్ఞాదులను చేసినను, వరులమెప్పును సంపాదించుటకేగాని, సదుద్దేశ్యముతో గాదు. వారు కావించు ఆ యజ్ఞాదులు పేరునకు మాత్రమే యని 17 వ శ్లోకమున భగవానుడు చెప్పబోవుదురు. (నామయజ్ఞైస్తే). ఇచట 'సక్తాః' అని చెప్పక 'ప్రసక్తాః' అని చెప్పుటవలన వారు విషయభోగములందు లెస్సగ ఆసక్తులైయుందురని తెలియుచున్నది. మఱియు 'పతన్తి' అని పేర్కొనుటవలన వారు పతనమునే పొందుదురుగాని అభివృద్ధిని గాదని భావము. ఈ శ్లోకములనుబట్టి ప్రపంచములో మనుజులు ఎంత బలము, ఎంత ధనము, ఎంత కీర్తి, ఎంత ఐశ్వర్యము గలిగియున్నప్పటికిని చిత్తశుద్ధిలేనిచో, అహంకారము, గర్వము తొలగనిచో తుదకు పతనమునే పొందగలరని విదితమగుచున్నది.

ప్ర :- అసురసంపదగల వారింకను ఎట్లు ప్రవర్తించుదురో తెలియజేయుడు?

ఉ:- వారు "ఈ కోరిక ఇపుడు వెరవేరినది. ఆ కోరిక త్వరలో వెరవేరగలదు; ఈ ధనమిపుడున్నది. ఆ ధనము త్వరలో సమకూడగలదు; నేను ఈ శత్రువును చంపితిని, మిగిలిన శత్రువులను గూడ చంపెదను. నేను ప్రభువును; నేను భోగిని; నేను కార్యసిద్ధిగలవాడను; నేను బలవంతుడను; నేను సుఖవంతుడను; నేను ధనవంతుడను; నేను గొప్పకులమందు జన్మించిన వాడను; నాతో సమానుడెవడు? నేను యాగములను చేయుదును, దానములను చేయుదును, ఆనందము ననుభవించెదను!" అని గర్వముతో అజ్ఞానమువలన పలుకుచుందురు. అనేక చిత్తవికార ములఁగల్గి భ్రాంతి జెందియుందురు. మఱియు మోహము (అజ్ఞానము, అభిమానము) అను వలచే బాధ్యబడియుందురు.

ప్ర:- ఇట్టి లక్షణములు గలవారికి ఏగతి లభించును?

ఉ:- వారు అపవిత్రమగు నరకమందు పడుదురు.

17. ఆత్మసమ్భావితాः స్తబ్ధా ధనమానమదాన్వితాः
యజన్తే నామయజ్ఞైస్తే దమ్భేనావిధిపూర్వకమ్. 17

18. అహంకారం బలం దర్పం కామం క్రోధం చ సంశ్రితాः
మామాత్మపరదేహేషు ప్రద్విషన్తోఽభ్యసూయకాः. 18

టీక:- ఆత్మసమ్భావితాः = తమ్ముతాము గొప్పగా తలంచువారును, స్తబ్ధాः = వినయము, పెద్దలయెడల మర్యాదలేనివారును, ధనమానమదాన్వితాः = ధనముకలదని దురభిమానముతో, మదముతో గూడియుండువారును, అహంకారమ్ = అహంకారమును, బలమ్ = (వరపీడాకర మగు) బలమును లేక, వశుబలమును, దర్పమ్ = గర్వమును, కామమ్ = కామమును, క్రోధం చ = క్రోధమునుగూడ, సంశ్రితాः = బాగుగ ఆశ్రయించినవారును, ఆత్మపరదేహేషు = తమ శరీరములందును, ఇతరుల శరీరములందును (సాక్షిగనున్న), మామ్ = నన్ను, ప్రద్విషన్తఃం = మిగులద్వేషించువారును, అభ్యసూయకాः = అసూయాపరులైయుండువారునగు, తే = (అసురసం పదగల) వారు, దమ్భేన = డంబముతో, అవిధిపూర్వకమ్ = శాస్త్రవిరుద్ధముగ, నామయజ్ఞైः = నామమాత్రపు యజ్ఞములచే, యజన్తే = యాగము చేయుచున్నారు (పూజించుచున్నారు).

తాత్పర్యం:- తమ్ముతాము గొప్పగాదలంచువారును, వినయము (మర్యాద) లేనివారును, ధనముకలదని అభిమానముతోను, మదముతోను గూడియుండువారును, అహంకార మును, (వరపీడాకరమగు) బలమును, గర్వమును, కామమును క్రోధమును బాగుగ ఆశ్రయించినవారును, తమ శరీరములందును, ఇతరుల శరీరములందును (సాక్షిగ) నున్న నన్ను మిగుల ద్వేషించువారును, అసూయాపరులైయుండువారునగు (అసురసం పదగల) వారు డంబముతో శాస్త్రవిరుద్ధముగ నామమాత్రపు యజ్ఞములచే యాగము చేయుచుందురు.

వ్యాఖ్య:- 'ఆత్మసమ్భావితాः', 'ప్రద్విషన్తఃం' అను రెండు పదములద్వారా ఆత్మ స్తుతి, పరనింద అను రెండు గొప్పదోషము లిచట తెలుపబడినవి. అజ్ఞులు తమ్ము తాము గొప్పగ చెప్పుకొనుచుందురు. 'పండితం మన్యమానాः' అనునట్లు తమ్ముతామే గొప్పపండితులుగ తలంచుకొనుచుందురు. ఇంతియేకాదు ఇతరులను చాల చులకనగ చూచుచు, ద్వేషించుచునుందురు. సమస్త చరాచర ప్రాణికోట్లయొక్క శరీరములం దును సాక్షిరూపుడై వెలయుచున్న పరమాత్మనుగూడ వారు ద్వేషించుచుందురు. వారి యాజ్ఞ నుల్లంఘించుచుందురు. వారి వాక్కగు వేదములను, శాస్త్రములను ధిక్కరించి ప్రవర్తించుదురు. ధనమదముచే కన్నుమిన్ను తెలియకనుందురు. పేరుకు మాత్రము డంబముగా యజ్ఞములను చేయుచుందురు. ఆ క్రియలను వారు భక్తితోను, భగవత్ప్రీత్యర్థముగాను చేయరు. పేరుప్రఖ్యాతుల కొఱకే చేయుదురు.

'మామాత్మపరదేహేషు' — 'తమదేహమునందును, ఇతరుల దేహములందును ఉన్న నన్ను ద్వేషించువారు' అని చెప్పుటవలన, భగవానుడు సమస్తప్రాణికోట్ల యొక్క శరీరములందును నివసించుచున్నారని స్పష్టమగుచున్నది. భగవంతు డెచట నున్నారని ప్రశ్నించువారి కిచట చక్కని సమాధానముగలదు. సమస్తచరాచరప్రాణు లయొక్క శరీరములందును సాక్షిమాత్రులై వారు విలసిల్లుచున్నారని ఈవాక్యము ద్వారా

తెలియుచున్నది. అట్టి సర్వవ్యాపక, సర్వశరీరస్థ పరమాత్మను తెలిసికొనలేక ప్రాణి మఱియొక ప్రాణిని ద్వేషించుచున్నాడు. అట్లు ద్వేషించువాడు ఎదుటివాని యంతరంగ మున విరాజమానుడై యున్న సాక్షాత్ భగవానునే ద్వేషించినట్లగుచున్నది. అదేవిధమున ఒకరికి ఉపకారముచేసినచో, ఎదుటివాని యంతరమునగల పరమాత్మను పూజించినవాడే యగుచున్నాడు. కావున ఇచట 'ద్విషన్తః' అను పదముచే వారు 'పరులను దూషించుటద్వారా భగవంతుని దూషించుచున్నార'నిగాని, లేక, నేరుగా భగవంతుని దూషించుచున్నారనిగాని తలంపవచ్చును.

'శ్రితాః' అని చెప్పక 'సంశ్రితాః' – అని చెప్పుటవలన వారు కామాది దుర్గుణ ములను లెస్సగ ఆశ్రయించుదురనియు, 'ద్విషన్తః' అని వేర్కొనక 'ప్రద్విషన్తః' — అని వేర్కొనుటవలన భగవానుని మిగుల ద్వేషించుచుందురనియు తెలియుచున్నది. వారియొక్క పరమనీచప్రవృత్తి ఈ పదములచే ద్యోతకమగుచున్నది.

ప్ర:- అసురసంపదగలవారియొక్క మఱికొన్ని లక్షణములను చెప్పుడు?

ఉ:- వారు (1) తమ్ముతాము గొరవించుకొందురు (2) పెద్దలయెడల వినయాదులులేకుం దురు (3) ధనమదము, ధనాభిమానము గలిగియుందురు (4) డంబమునకు, పేరుప్రఖ్యాతులకు శాస్త్రనిరుద్ధముగ యజ్ఞాదులను గావించుచుందురు (5) అహంకారము, (బల)బలము, దర్పము, కామము, క్రోధము వీనిని యెక్కువగ ఆశ్రయించుచుందురు (6) తమశరీరమందును, ఇతరుల శరీరమందునుగల భగవానుని ద్వేషించుచుందురు (7) అసూయ గలిగియుందురు (ఒకరిమేలుజూచి ఓర్వరు).

ప్ర:- భగవంతు డెచటనున్నారు?

ఉ:- సమస్తప్రాణికోట్లయొక్క శరీరములందు.

అసురసంపదగలవారియొక్క లక్షణములను వది శ్లోకములద్వారా చెప్పి తుట్టతు దకు అట్టి దుర్గుణశీలురు నరకములందు బడుదురు (పతన్తినరకేశుచౌ) — అని ఫలశ్రుతియు చెప్పి - అంతటితో వ్యూహ్యచేయక మఱల రెండుశ్లోకములద్వారా వారి దుశ్చేష్టలను, దున్నభావములను వర్ణింపదొడంగుట జూడ అసురగుణములకు జనులు తమ్మాదయమున వివేమాత్రము చోటీయక పరిపూర్ణముగ వానిని త్యజించివేయవలెనని భగవదాశయమై యున్నట్లు విదితమగుచున్నది.

శంశ్లోకముతో అసురసంపదగలవారి లక్షణములు పరిసమాప్తిగావించబడినవి. పండ్రెండు శ్లోకములందు వికదాటిగా పరమాత్మ అసురసంపత్తిని పర్లించి చెప్పిరి. ఈ దుర్గుణ ములు ఎవరియందున్నప్పటికిని, వారెంతటి విద్యావంతులు, ధనవంతులు, కులవంతులు, అధికారవంతులు, సౌందర్యవంతులు, బలవంతులు, అయియున్నను గూడ రాక్షసు లుగనే ఆమకట్టబడుదురు. వారు మానవులైనమ దానవులుగనే పరిగణింపబడుదురు.

సురలోకవాసులైనను అసురులుగనే లెక్కింపబడుదురు. సామాన్యముగ రాక్షసులు పాతాళలోకములోనో ఉందురని ప్రతీతి. కాని మనుజ హృదయమందుగూడ వారు కావురముందురు. కామాది దుర్గుణములే ఆ రాక్షసులు. మనుజుడు తనహృదయ మును బాగుగ పరిశోధించి, తనయం దేయేఅసురులు కావురముందుచున్నారో చక్కగ పరికించి ప్రయత్నపూర్వకముగ వారందరిని బయటకు పాగవంపవలెను. భగవానుడు ఈ అధ్యాయమందు ఇంతవఱ కెన్నియో అసురగుణములను చెప్పియుండెను. వానిలో అన్నిగాని, లేక, కొన్నిగాని తుదకు ఒక్కటిగాని హృదయకుహరమున దాగియున్నచో - మంత్రోచ్చాటనముచే భూతములను వెడలగొట్టుచందమున - వానినన్నింటిని తొల గించివేయవలెను. అట్లు తొలగించి, ఇతఃపూర్వము భగవానుడు చెప్పిన 'అభయము' మున్నగు దైవగుణములను, దైవసంపత్తిని లెస్సగ పరిగ్రహించవలెను.

'అభయార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసామ్'

"ఓ దేవతలారా! రండు! ఓ రాక్షసులారా! పొండు!" అను ఈ ఆగమవాక్యము ననుసరించి ప్రతివారును తమచిత్తములందు ఈ దుష్టగ్రహోచ్చాటనమును, పవిత్రదేవ తాహ్వానమును - రెండిటిని గావించి హృదయములను దేవనిలయములుగ గావించుకొని పరబ్రహ్మానుభూతిని పడయవలయును.

అ॥ ఇంతవఱకు అసురస్వభావముగలవారి లక్షణములనుచెప్పి ఇక రెండు శ్లోక ములద్వారా వారు పొందు ఘోరదుర్గతిని వివరించుచున్నారు—

19. తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్
క్షిపామ్యజస్రమశుభా నాసురీష్వేవ యోనిషు. 19

టీక:- ద్విషతః = (అట్లు సమస్తప్రాణులలోనగల ఆత్మయగు) నన్ను ద్వేషించువారును. క్రూరాన్ = క్రూరులును (కఠినచిత్తులును), అశుభాన్ = అశుభ(పాప)కార్యములను చేయువా రును, లేక అశుభ(పాప)సంకల్పములుగలవారును (బాహ్యాభ్యంతర శుచిత్వములేనివారు) (అను), తాన్ నరాధమాన్ = ఆ మనుజాధములను, అహమ్ = నేను, సంసారేషు = జననమరణ రూపములగు ఈ సంసారమార్గములందు, అసురీషు యోనిషు ఏవ = అసురసంబంధమైన (పిశా చ్యములందే, అజస్రమ్ = ఎల్లప్పుడును, క్షిపామి = త్రోసివైచెదను.

తా:- (ఆ ప్రకారము సమస్తప్రాణులలోనగల ఆత్మయగు) నన్ను ద్వేషించువారును, క్రూరులును, అశుభ (పాప) కార్యములను చేయువారును అగు ఆట్టి మనుజాధ ములను నేను జననమరణరూపములగు సంసారమార్గములందు అసురసంబంధమైన పిశాచ్యములందే యెల్లప్పుడు త్రోసివైచెదను.

వ్యాఖ్య:- 'ద్విషతః' - ఇతరుని ద్వేషించినచో అతనిహృదయమున భగవానుడు కలడు కనుక భగవానుని ద్వేషించివట్లే యగుచున్నది.

దైవదెల్విన ప్రకారముగ అసురగుణములుగలిగి భగవంతుని ద్వేషించుచు నీచకార్యములకు గడంగువట్టి జనుల కెట్టి భయంకరపరిణామముగలుగునో ఇచట తెలియజేయుచున్నారు. ప్రపంచములో సత్కార్యములు చేయువారికి సద్గతి, దుష్కార్యములు చేయువారికి దుర్గతి యను ఫలితములు సృష్టియందే ఏర్పడియున్నవి. అది ఈశ్వరనియతి. దాని నెవరును ఉల్లంఘించరాదు. ఉల్లంఘించినచో దాని దుష్ఫలితములకు వారే బాధ్యులగుదురు. కనుకనే భగవానుడు మొట్టమొదట అనేక దైవగుణములుచెప్పి, వానిని ఉల్లంఘించువారు, అనగా అసురగుణములను ఆశ్రయించువారు తత్ఫలితముగ నీచజన్మలను, దుఃఖపరంపరను తప్పక బొందగలరని యిచట వచించుచున్నారు. వారు జనవమరణ ప్రవాహరూపమగు ఈ సంసారమునందే పడి పుట్టుచు, చచ్చుచు పలువిధ యాతనల ననుభవించుచుందురు. కాబట్టి అసురగుణముల నెవరును అవలంబించరాదు. దైవసంపదనే ఆశ్రయించి ముక్తిని బడయవలెను.

'తానహం' - 'నేనే వారిని కర్మఫలానుసారముగ కృమికీటకాది, రాక్షసాది నీచ జన్మలందు బడద్రోసెదను' అని శ్రీకృష్ణమూర్తి చెప్పుటవలన, సర్వజగన్నియామకుడు, సర్వశాసకుడు, కర్మఫలప్రదాత, సర్వజీవగతినిర్ణేత ఆ పరమాత్మయేయని స్పష్టమగుచున్నది.

'నరాధమాన్' - 'మనుజాధము'లను కఠినపదము నిచట ప్రయోగించుటవలన భగవానుడు పాపులపై, దైవవిద్వేషులపై, అసురగుణాశ్రయులపై ఎంతటి రౌద్రముము వహించిరో తెలియుచున్నది. 'వినాశాయ చ దుష్కృతామ్' అని ఇదివఱలో పాపాత్ములను శిక్షించుటకు (పుణ్యాత్ములను రక్షించుటకు) తానవతరించుచుందునని పలికిన వాక్యముల పీ పందర్భమున జ్ఞాపకమునకు తెచ్చుకొనవలయును. మనుజుడు నరాధముడుగ మండరాదు, నరోత్తముడుగ నుండవలెను. పురుషాధముడుగ వర్తించక పురుషోత్తముడుగ మండుటకైయే యత్నింపవలెను. ఒకవేళ పాపకార్యములుచేసి నరాధముడుగ మారెనా, తగినశాస్తి జరిగియే తీరునని యిచట వచింపబడినది. కాబట్టి మనుజులు భయభక్తులుగల్గి జాగరూకులై, తమ విజ్ఞత నవయోగించి తమ జీవితమున అసురగుణముల నేమాత్రము ఆశ్రయింపక దైవసంపదనే బాగుగ అభ్యసింపవలయును.

'సంసారేషు', 'ఆసురీష్వేవ యోనిషు' — అని బహువచనము ప్రయోగించుటచే వారు ఏ ఒకటి రెండు జన్మలోకాదు, కృమికీటకాది, రాక్షసాది అనేక జన్మలను పొందుదురని స్పష్టమగుచున్నది. సంసారమనగా, జన్మపరంపరయందేపడి వారు తమ

దుష్కర్మప్రభావముచే అందుండి తప్పించుకొనజాలక వాపాబాధలను పొందుచుందురు. పారిపోవు గొఱ్ఱెను కసాయివారు మఱల వెనుకకు తెచ్చి వధించుచందమున ఆట్టివీచులు దుఃఖమునుండి, సంసారబంధమునుండి తప్పించుకొనవలంచినను, దుష్కర్మఫలితముండు వఱకు భగవదాజ్ఞచే తిరిగి దానియందే పడద్రోయబడుదురు. గరుడపురాణమును చదివినచో ఏ యే పాపముచేసినవారు నరకమున ఏ యే దుఃఖమనుభవించుచుందురో బాగుగ తెలియగలదు. అట్టి దారుణ నరకదుఃఖమునుగాని, కృమికీటకాది నీచజన్మజనితదుఃఖములనుగాని తప్పించుకొనదలంచు ప్రతిమానవుడును తన చరిత్రవిషయమై కడుజాగరూకుడై భగవానుడు పైనదెలిపిన దుష్ప్రవృత్తులు (అసురసంపద) నీవియు లేకుండ చూచుకొని, సదాచారపరాయణుడై దైవ్యసదము నలంకరించవలయును.

'క్షిపామి' — 'నిసరివేసెదను' - పాపాత్మలను, అసురగుణావలంబులను 'నీచజన్మలందు చేర్చెదను' అని చెప్పక నీచజన్మలందు నిసరివేసెదనని భగవానుడు పలుకుటచే అట్టి దుర్మార్గులయెడల భగవాను డెంతటి తీవ్రవైఖరి యవలంబించెనో తేలుతెల్లము కాగలదు. ఒక రాయినిగాని, బంతినిగాని దూరముగ నిసరునట్లు పాపులను నరకాదిలోకములలో నీచజన్మలందు నిసరివేయుదునని శ్రీకృష్ణపరమాత్మ యిచట చెప్పిరి. కావున భగవదాశయమును, జగన్నియతిని ఎఱిఁగి సత్పథమునే చేబట్టుట విజ్ఞుల కర్తవ్యము.

'అజస్రమ్' — (ఎల్లప్పుడు) - జనుల దుష్ప్రవృత్తు లెంతకాలముండునో అంత కాలము దుఃఖము వారిని వెన్నంటుచునే యుండును. నీడవలె శోకము వారిని అనుగమించుచుండునని 'అజస్రమ్' అను ఈ పదముచే స్పష్టమైనది. కొందరిట్లు ప్రశ్నించుదురు - 'అయ్యా! ఈ సంసారబాధలు మాకింకను ఎన్నాళ్లుండును?' - వారి యీ ప్రశ్న కిచట సమాధానమొసంగబడినది. జనులందు పాపము, దుర్మార్గము, దుశ్చరితము, భగవద్విస్మృతి, అజ్ఞానము మున్నగునవి ఎంతవఱకుండునో అంతవఱకును ఈ దుఃఖములు జనులను వీడనేవీడవు. దుర్గుణములు ఎల్లవుడుండుచో ఈ తాపములున్న ఎల్లవుడుండును. అవి పోయినచో ఇవియుపోవును. 'అజస్రమ్' అను పదముచే - 'పాపాత్మలకు శిక్ష లభించును' అను ఈ శాసనము ప్రపంచమున ఎల్లవుడును అమలునందుండును - అను భావమున్ను వ్యక్తమగుచున్నది.

ప్ర:- అసురగుణములు కలవారికి, దైవవిద్వేషులకు ఎట్టి ఫలితము లభించును?

ఉ:- వారు దైవనియతిచే అసురసంబంధమైన నీచజన్మలందే మఱల మఱల పుట్టుచుందురు. అనగా కృమికీటకాది, రాక్షసాది హీనజాతులందే వారు (దుష్కర్మలవిన్నత్తికాలమువఱకు) జన్మించి వానాయాతనల ననుభవించుదురు. భగవానుడే వారిని ఆ యా జన్మలందు నిసరివేయును.

ప్ర:- దైవశాసన మెంతకాలముండును?

ఉ:- ఎల్లవుడును ఉండును (అజస్రమ్).

అ॥ అట్టి పీచజన్మలను బడసి దైవప్రాప్తిలేక తుదకు వారు అధఃపతనమునే పొందుదురని వచింపుచున్నారు—

20. ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని
మామప్రాప్యైవ కౌన్తేయ తతో యాన్త్యధమాం గతిమ్. 20

టీక:- కౌన్తేయ = ఓ అర్జునా!, ఆసురీమ్ = అసురసంబంధమైన, యోనిమ్ = జన్మము, ఆపన్నాః = పొందినవారలగు, మూఢాః = మూఢులు (అవివేకులు), జన్మని జన్మని= ప్రతిజన్మయందును, మామ్ = నన్ను, అప్రాప్య ఏవ = పొందకయే, తతః = అంతకంటె, అధమామ్ = పీచతరమైన, గతిమ్ = జన్మమును, యాన్తి = పొందుచున్నారు.

తా:- ఓ అర్జునా! అసురసంబంధమైన (నీచ) జన్మమును పొందినవారలగు మూఢులు ప్రతి జన్మయందును నన్నుపొందకయే, అంతకంటె (తాముపొందిన జన్మ కంటె) నీచతరమైన జన్మమును పొందుచున్నారు.

వ్యాఖ్య:- పాపాత్ములను, అసురగుణములు కలవారిని నీచజన్మలందు బడద్రోసెద నని క్రిందటి శ్లోకమున భగవానుడు తెలిపియుండిరి. తదువరి వారిస్థితి యేమగునో ఇచట తెలియజేయుచున్నారు. తమ దుష్కర్మప్రభావముచే వారు భగవానుని పొందు పాభాగ్యమును నోచుకొనలేక, ఆనందమును చవిచూడలేక తామింతవఱకు పొందియున్న హీనజన్మకంటె ఇంకను హీనతరమైన జన్మమును పొందుదురని యిట వచింపబడినది. మేడమెట్లపైనుండి క్రిందకుజారిన బంతి ఒక్కొక్క మెట్టు దిగజారి ఏ ప్రకారముగ క్రిందకు పడిపోవునో, ఆప్రకారమే వారు అధోగతి నొందుచుందురు. ఆహా! పాపచిత మెంత దారుణమైనది! కావున ఇటువంటి భగవద్వాక్యములు వినిన తరువాత యైనను దురాచారపరులు తమ దుర్వృత్తుల నికకట్టిపెట్టి సత్పథగాములై వర్తించుట శ్రేయోదాయకము.

'మామప్రాప్యైవ' - (నన్ను పొందకయే) - అని చెప్పుటవలన వారికి దైవప్రాప్తి లేక పోగా, ఇంకను హీనతరమైన జన్మము కలుగుచున్నదని భావము. కావున (1) మనుజుడు హీనజన్మనొందక యుండులాగునను (2) దైవమును పొందులాగునను ఏకకాలముననే ప్రయత్నింపవలెను. ఇట్టి పాభాగ్యస్థితి జీవుని సదాచారణపైనే ఆధారపడియుండుము. ఈ విషయమును రాబోవుశ్లోకమున చెప్పనున్నారు.

ప్ర:- అసురజన్మము పొందిన మూఢులయొక్క పరిస్థితి యిట్లుండును?

ఉ:- వారు పరమాత్మను పొందక, తామింతవఱకున్నట్టి పీచజన్మకంటెను ఇంకను పీచతరమగు జన్మము పొందుచుందురు.

ప్ర:- కాబట్టి జీవుడు కడతేరుటకు మార్గమేమి?

ఉ:- 'ఆసురసంపద'ను (దుర్గుణములను, దురాచారములను) వదలి 'దైవసంపదను' (సద్గుణములను, సదాచారములను) పరిగ్రహించవలెను.

అ॥ నరకబాధనుండి తప్పించుకొను ఉపాయమును తెలిపెచ్చుచున్నారు—

21. త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః
కామక్రోధస్తథా లోభ స్తస్మా దేతత్త్రయం త్యజేత్. 21

టీక:- కామః = కామము (ఆశ), క్రోధః = కోపము, తథా = అటులనే (మఱియు), లోభః = లోభము (ఇతి = అను), ఇదమ్ = ఇది, త్రివిధమ్ = మూడువిధములగు, నరకస్య ద్వారమ్ = నరకద్వారము, (మఱియు), ఆత్మనః = తనకు (జీవునకు), నాశమ్ = నాశనమునుగలుగచేయునది, తస్మాత్ = ఆ కారణమువలన, ఏతత్ త్రయమ్ = ఈ మూడింటిని, త్యజేత్ = విడువవలెను.

తా:- కామము, క్రోధము, లోభము అను వీమూడును మూడువిధములగు నరక ద్వారములు. ఇవి తనకు (జీవునకు) నాశము గలుగజేయును - కాబట్టి ఈమూడింటిని విడనాడవలెను. (లేక, కామము, క్రోధము, లోభము అను మూడువిధములగు ఈ అసురసంపద నరకమునకు ద్వారములు - అనియు చెప్పవచ్చును).

వ్యాఖ్య:- నరకప్రాప్తికి హేతుభూతమైన దుష్ప్రవృత్తి వీశ్లోకమున తెలియజేయబడినది. ఆ మూడును (కామాదులు) నరకమునకు ద్వారములవంటివేయని చెప్పబడివది. అనగా అవి కలవారికి నరకద్వారము తెఱవబడినట్లేయని అర్థము. ఆ మూడు దుర్గుణములు లేనివారికి ఆ ద్వారములు మూయబడియుండుటవలన, ఇక వారికి నరక ప్రవేశము లేనేలేదని యర్థము. ఇంతదనుక భగవానుడు అనేక అసుర గుణములు చెప్పుచువచ్చెను. అట్టి దుర్గుణములు కలవారు క్రిందిక్రింది లోకము లకు, నీచనీచజన్మలకు జనుచు నానాదుఃఖపరంపరలను అనుభవించుచుందురనియు తెలిపెను. అయితే ఇక వారిగతి అంతియేనా? వారుద్ధరింపబడుటకిక అవకాశములు లేవా? అని ప్రశ్నించిన, కలవని గీతాచార్యులు చెప్పుచున్నారు. అసురగుణముల న్నిటిని మూడుగ విభజించవచ్చును. అవియే (1) కాముము (2) క్రోధము (3) లోభము. కాబట్టి ఎవడీ మూడింటిని ప్రయత్నపూర్వకముగ త్యజించివేయునో అతడు నరకముయొక్క బెడదనుండి తప్పించుకొని ఊర్ధ్వగతిని బడయగలడు. ఈసత్యమింకను రాబోవు శ్లోకమున చక్కగ విశదీకరింపబడగలదు. కాబట్టి ఇక పాపాత్ములెవ రును తమ యధఃపతనమునుగూర్చి దిగులువడక, తామెచ్చోటనున్నారో అచటినుండియే భగవానుడు తెలిపిన ఈ కామక్రోధలోభ త్యాగరూపప్రయత్న మాచరించుచు నుండినచో

అచిరకాలములోనే వారు పరకవిముక్తులై, దుఃఖవర్జితులై పరమశ్రేయము నొందగలరు. కావున ప్రతివారును వారివారి హృదయములను చక్కగ పరిశోధించుకొని ఈకామ, క్రోధ, లోభము అను ముగ్గురుదొంగలను కనిపెట్టి వివేకాదుల సహాయమున వారిని దూరముగ తరుమగొట్టవలెను.

ఈశ్లోకమున 'త్రివిధమ్' అను పదమును 'నరకమ్' అనుదానికిగాక, 'ఇదమ్' అను పదమువకు విశేషణముగ జెప్పి, (కామ, క్రోధ, లోభములను) మూడువిధములుగనున్న ఆసురీసంపద 'నరకద్వారము' అనియు అర్థము చెప్పవచ్చును.

ప్ర:- నరకమున కెన్ని ద్వారములు? అవియేవి?

ఉ:- మూడు. అవి క్రమముగ (1) కామము (2) క్రోధము (3) లోభము అనునవి.

ప్ర:- ఆ కామాదులవలన జీవునకు కలుగు హాని యేమి?

ఉ:- అవి యాతనిని నశింపజేయును. (అతని వినాశనమునకవి హేతువులైయున్నవి).

ప్ర:- కాబట్టి శ్రేయము గలిషించువాడేమి చేయవలెను?

ఉ:- ఆ మూడు దుర్గుణములను త్యజించివేయవలెను.

ప్ర:- ఆసురీసంపదకు సంబంధించిన అనేక దుర్గుణములను భగవానుడు తెలిపెనుగదా! వానినన్నింటిని సంక్షేపించి మూడుగ జెప్పెను?

ఉ:- (1) కామము (2) క్రోధము (3) లోభము.

అ॥ ఈ కామాదులను తొలగించుకొనువాడు పరమశ్రేయమును బొందునని నెల విచ్చుచున్నారు—

22. ఏతైర్విముక్తః కౌన్తేయ తమోద్వారైస్త్రిభిర్నరః
ఆచరత్యాత్మనః శ్రేయస్తతో యాతి పరాం గతిమ్. 22

టీక:- కౌన్తేయ = ఓ అర్జునా!, ఏతైః = ఈ, త్రిభిః = మూడైన, తమోద్వారైః = (అజ్ఞాన రూపములగు) నరకద్వారములనుండి, విముక్తః = బాగుగ విడువబడినట్టి, నరః = మనుజుడు, ఆత్మనః = తనకు, శ్రేయః = మేలును (హితము), ఆచరతి = కావించుకొనుచున్నాడు, తతః = అందువలన, పరామ్ గతిమ్ = సర్వోత్కృష్టమగు మోక్షగతిని, యాతి = పొందుచున్నాడు.

తా:- ఓ అర్జునా! (కామక్రోధలోభము లనునట్టి) ఈ మూడు నరకద్వారముల నుండి బాగుగ విడువబడిన మనుజుడు తనకు హితమును గావించుకొనుచున్నాడు. అందువలన సర్వోత్కృష్టమగు మోక్షగతిని పొందుచున్నాడు.

వ్యాఖ్య:- కామ, క్రోధ, లోభము లను ఈ మూడు దుష్టగుణము లున్నంతవఱకును ఎవడును వృద్ధికిరాలేడు. హితమును బొందలేడు. తనకు మేలొనర్చుకొనలేడు. అందుచేత మొట్టమొదట వానిని తొలగించివేయవలెనవియు, అపుడు మాత్రమే మానవుడు తనకు శ్రేయము నొనగూర్చుకొని సర్వోత్తమమగు మోక్షపదవిని బడయగలడనియు భగవాను డిచట బోధించుచున్నారు. సూర్యచంద్రులు రాహుపుమండి విడువబడినట్లున్న, గజేంద్రుడు మొసలిబారినుండి విడుదలబొందినట్లుమ, బంధితుడు కారాగృహమునుండి విముక్తుడైనట్లును జీవు డీ దుష్టత్రయము యొక్క బంధమునుండి విడుదలను బొందవలెను. 'ముక్తః' అని చెప్పక 'విముక్తః' అని చెప్పుటవలన వానినుండి పూర్తిగ విడుదల జెందవలెనని, వానిపొడ వీమాత్రము హృదయకోశమున మండరాదని భావము. మఱియు అవి 'తమోద్వారము' లని పేర్కొనబడుటవలన, ఆ కామాదులు అజ్ఞానరూపములేయనియు, అంధకారబంధురములనియు, ప్రకాశాభావరూపములనియు, నరకహేతువులనియు స్పష్టమగుచున్నది. అవి తమోద్వారములగుటచే, అవి కలవాడు 'చీకటియింటి'లో కావురము పెట్టిన చందమునసే యుండును. అవగా దుఃఖములనే యనుభవించును.

'ఆచరత్యాత్మనః శ్రేయః' — ఆ కామాదులున్నంతవఱకు ఎవరును తనకు శ్రేయమును గలుగజేసికొనజాలరు. ఆత్మోద్ధరణము గావించుకొనజాలరు. తానెవరు? జగత్తేమి? అని విచారింపజాలరు. అనగా వాసనాక్షయము కానంతవఱకు ఆత్మజ్ఞానము పూర్ణముగ ఉదయించనేరదనియు, ఆత్మానుభూతి లేస్సగ కలుగదనియు అర్థము. కామాదులు వదలిపోయినపుడే అట్టి జ్ఞానము బాగుగ సంప్రాప్తము కాగలదని ఈ శ్లోకముద్వారా తెలియుచున్నది. కాబట్టి సాధకుడు ప్రప్రథమమున ఆ దుష్టత్రయమును పారద్రోలవలెను.

'పరాంగతిమ్' — అని చెప్పుటచే మోక్షము అన్ని పదములకంటెను, అన్ని గతులకంటెను సర్వోత్కృష్టమైనదని తెలియుచున్నది. మఱియు కామాదులున్న స్థితి అత్యంతనికృష్టమైనదనియు దీనివలన ధ్వనించుచున్నది.

ప్ర:- కామాదు లెట్టివి?

ఉ:- అవి నరకద్వారములు.

ప్ర:- మోక్షమను హితమునకై ఎవడు యత్నించును?

ఉ:- ఆ కామాదులనుండి లేస్సగ విముక్తుడైనవాడు.

ప్ర:- అట్లు యత్నించుటవలన అతనికి కలుగు ఫలితమేమి?

ఉ:- అతడు మోక్షమును బడయగలడు.

ప్ర:- మోక్షపద మెట్టిది?

ఉ:- అన్నిటికంటెను సర్వోత్తమమైనగతి (పరాంగతిమ్).

అ॥ ఈ ప్రకారముగ (శాస్త్రాదేశము ననుసరించి) వర్తింపక తనయిష్టమువచ్చినట్లు ప్రవర్తించినచో మనుజు డున్నతిని పొందలేడని వచించుచున్నారు—

23. యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్తతే కామకారతః
న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిమ్. 23

టీక:- యః = ఎవడు, శాస్త్రవిధిమ్ = శాస్త్రోక్తమగు విధిని, ఉత్సృజ్య = విడిచిపెట్టి, కామకారతః = తనయిష్టమువచ్చినట్లు, వర్తతే = ప్రవర్తించుచున్నాడో, సః = అతడు, సిద్ధిమ్ = అనుష్ఠానముచే పొందదగు సిద్ధిని (పురుషార్థసిద్ధిని లేక జ్ఞానసిద్ధిని), న అవాప్నోతి = పొందడు, సుఖమ్ = సుఖమును, న (అవాప్నోతి) = పొందడు, పరాంగతిమ్ = ఉత్తమమగు మోక్షమును, న (అవాప్నోతి) = పొందడు.

తా:- ఎవడు శాస్త్రోక్తమగు విధిని విడిచిపెట్టి తనయిష్టమువచ్చినట్లు ప్రవర్తించునో, అట్టివాడు పురుషార్థసిద్ధినిగాని, సుఖమునుగాని, ఉత్తమగతియగు మోక్షమునుగాని పొందనేరడు.

వ్యాఖ్య:- వారివారి యిష్టమువచ్చినట్లు ఆచరించుటయనునది (స్వేచ్ఛాప్రవర్తన) ఈ శ్లోకమున ఖండింపబడినది. ఒక్కొక్కరు వారివారికి తోచిన పద్ధతిననుసరించుచు అదియే సరియైనదని వాదించుట పరిపాటి. ఒకరుచేయు అనుష్ఠానము సరియై నదా కాదా యని పరీక్షించుటకు శాస్త్రప్రమాణము ఆవశ్యకమైయున్నది. వారివారి యనుభవములు శాస్త్రప్రమాణము ననుసరించియున్నవాయని పరీక్షించుకొనుచుండవలెను. అట్టిదానికి తమ యనుభవము పరిపోయినచో అపుడు తనది సరియైనమార్గమని, సిద్ధాంతమని నిర్ణయించుకొనవచ్చును. శాస్త్రవాక్యములు అనుభవజ్ఞులగు మహర్షుల యొక్క నిర్ణయ మొఱుగమికము, భగవదాశయములేగనుకము, వానినెవరును ఉల్లంఘింపరాదు. కనుకనే వాని ఉల్లంఘించి వర్తించువారు మోక్షమును పొందజాలరని శ్రీకృష్ణమూర్తి పలుచట అనతిచ్చుచున్నారు. కాబట్టి విజ్ఞులెల్లరు శాస్త్రాదేశము ననుస రించియే ప్రవర్తించవలెను. దీనినిబట్టి సుఖమునుగాని, మోక్షమునుగాని వాంఛించువాడు శాస్త్రోక్తవిధిప్రకారము చక్కగ అనుష్ఠానమును శీలించవలెనని తెలియుచున్నది.

ప్ర:- మనుజుడు తన యనుష్ఠానమునందు ఏ ప్రకారము ప్రవర్తింపవలయును?

ఉ:- శాస్త్రవిధి ననుసరించి ప్రవర్తింపవలెను.

ప్ర:- అట్లుకాక తనయిష్టమువచ్చిన ట్లాచరించినచో?

ఉ:- అత్తఱి యాతడు పురుషార్థసిద్ధినిగాని, సుఖమునుగాని, మోక్షమునుగాని బడయజాలడు.

ప్ర:- సుఖమును బడయుటకుగాని, మోక్షమునొందుటకుగాని ఉపాయమేమి?

ఉ:- శాస్త్రాదేశము ననుసరించి చక్కగ ననుష్ఠించుటయే.

ప్ర:- ప్రపంచములోగల పదవులన్నిటిలోను ఉత్కృష్టమైనదేది?

ఉ:- మోక్షము (పరాంగతిమ్).

అ॥ కాబట్టి శాస్త్రోక్తవర్తతి ననుసరించియే కార్యము లాచరించులాగున అర్జునునకు శ్రీకృష్ణపరమాత్మ బోధించుచున్నారు—

24. తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ
జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం కర్మ కర్తుమిహార్హసి. 24

టీక:- తస్మాత్ = ఆ కారణమువలన, తే = నీకు, కార్యాకార్యవ్యవస్థితౌ = చేయదగిన దియు, చేయరానిదియు నిర్ణయించునపుడు, శాస్త్రమ్ = శాస్త్రము, ప్రమాణమ్ = ప్రమాణమై యున్నది, శాస్త్రవిధానోక్తమ్ = శాస్త్రమునందు చెప్పబడినదానిని, జ్ఞాత్వా = తెలిసికొని, ఇహ = ఈప్రపంచమున, కర్మ = కర్మమును, కర్తుమ్ = చేయుటకు, (త్వమ్ = నీవు), అర్హసి = తగియున్నావు.

తా:- కావున నీకు చేయదగినదియు, చేయరానిదియు నిర్ణయించునపుడు శాస్త్రము ప్రమాణమైయున్నది. శాస్త్రమునందు చెప్పబడినదానిని తెలిసికొని దాని ననుసరించి నీ వీ ప్రపంచమున కర్మమును చేయదగును.

వ్యాఖ్య:- ఏ కార్యమును చేయవలెను? ఏ కార్యమును చేయరాదు? అను వితర్కము కలిగినపుడు శాస్త్రమే యిట ప్రమాణమైయున్నది. దాని ననుసరించియే వర్తించవలెనని భగవాను డిచట బోధించుచున్నారు. 'తస్మాత్' అనగా, పూర్వశ్లోకము నందు చెప్పబడినరీతిగ శాస్త్రవిరుద్ధముగ నాచరించినచో సుఖముగాని, మోక్షముగాని గలుగదు కాబట్టి - అని యర్థము. ఈ వాక్యములవలన భగవద్దృష్టి యందు వేద శాస్త్రము లెంతటి పరమప్రమాణములో విదితమగుచున్నది. మఱియు అవి గొప్ప ప్రమాణములని సాక్షాత్ భగవానుడే పలవిచ్చుటవలన ఇక నట్టిశాస్త్రాదులందు జను లెంతటి విశ్వాసముంచవలయునో యోచించుకొనవలసియున్నది. కావున ఇక వేదశా స్త్రముల గొప్పతనము విషయమై, ప్రామాణ్యము విషయమై జనులకేమాత్రము సందేహముండరాదు. అకుంఠితవిశ్వాసముతో వానియందు బోధించిన రీతి యనుష్ఠించిన చాలును. మనుజుడు తరించిపోగలడు.

'జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం' అని చెప్పటవలన కర్మాచరణకు పూర్వము శాస్త్ర జ్ఞాన మవసరమని తేలుచున్నది. శాస్త్రాదులద్వారా కర్మచేయు పద్ధతిని తెలిసికొని పిదప కర్మచేయుట ఉత్తమము. శాస్త్రవిచయముపలన అనగా అపరావిద్యవలన ఉత్తమ కర్మా చరణము సాధ్యమై క్రమముగ చిత్తశుద్ధి గలుగగా పరావిద్యయు అనగా బ్రహ్మానుభూతియు అచిరకాలములో (అభ్యాసవశమున) లభించుట కవకాశమేర్పడుచున్నది.

'కర్మకర్తుమిహార్హసి' - అని బోధించుటవలన కర్మచేయుటలో తప్పలేదనియు, అయితే ఆ కర్మ శాస్త్రానుకూలముగా నుండవలెననియు గీత తెలుపుచున్నది. కను కనే అర్జునుని అట్టి శాస్త్రోపదిష్ట కర్మము నాచరింపవలసినదిగా భగవాను డిచట నుద్బోధించుచున్నారు.

ప్ర:- ఏ కార్యము చేయవలెను, ఏకార్యము చేయరాదు, అనువిషయమందు ప్రమాణమెయ్యది?

ఉ:- శాస్త్రము. కావున శాస్త్రోపదిష్టవద్ధతి ప్రకారమే ఆచరించవలెను.

ప్ర:- కర్మమెవుడు చేయవలెను?

ఉ:- శాస్త్రవిధానమెట్లున్నదో తెలిసికొని ఆపిదప చేయవలెను.

ప్ర:- కర్మ మెట్లు చేయవలెను?

ఉ:- శాస్త్రములం దుపదేశింపబడినరీతి చేయవలెను.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే దైవాసుర సంపద్విభాగయోగోనామ

షోడశోఽధ్యాయః

ఇది ఉపనిషత్ప్రతిపాదకమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును శ్రీకృష్ణార్జున సంవాదమునగు

శ్రీ భగవద్గీతలందు దైవాసుర సంపద్విభాగయోగమను

పదునాఱవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

శ్రీ భగవద్గీత

అథ సప్తదశోఽధ్యాయః

ఓం

పదునేడవ అధ్యాయము

ఓం

శ్రద్ధాత్రయ విభాగయోగః

శ్రద్ధాత్రయ విభాగయోగము

ఈ అధ్యాయము యొక్క పేరు:-

'శ్రద్ధాత్రయ విభాగయోగము' - శ్రద్ధ మూడువిధములుగా నుండుమ. సాత్త్విక శ్రద్ధ, రాజసికశ్రద్ధ, తామసికశ్రద్ధ అని. ఏ యే శ్రద్ధగలవాని లక్షణము లే యే విధముగనుండునో ఈ అధ్యాయమున వివరముగ దెలుపబడినవి. ఈ ప్రకారముగ మూడు విధములైన శ్రద్ధను (గుణమును) గుఱించి చెప్పబడిన అధ్యాయమగుటవలన దీనికి శ్రద్ధాత్రయవిభాగయోగమను పేరు కలిగెను.

ఈ అధ్యాయమునందలి ప్రధాన విషయములు:-

(1) మూడువిధములైన శ్రద్ధను గుఱించిన విషయము— (1 శ్లో॥ నుండి - 3 శ్లో॥ వఱకు)

(2) మూడువిధములైన ఆరాధన - శాస్త్రవిరుద్ధమగు ఘోరతపస్సు— (4 శ్లో॥ నుండి - 6 శ్లో॥ వఱకు)

(3) మూడువిధములైన ఆహారము— (7 శ్లో॥ నుండి - 10 శ్లో॥ వఱకు)

(4) మూడువిధములైన యజ్ఞము— (11 శ్లో॥ నుండి - 13 శ్లో॥ వఱకు)

(5) మూడువిధములైన తపస్సు— (14 శ్లో॥ నుండి - 19 శ్లో॥ వఱకు)

(6) మూడువిధములైన దానము— (20 శ్లో॥ నుండి - 22 శ్లో॥ వఱకు)

(7) ఓం తత్ సత్ - అను మంత్రముయొక్క వ్యాఖ్య— (23 శ్లో॥ నుండి 27 శ్లో॥ వఱకు)

(8) అశ్రద్ధతోచేయు కార్యముయొక్క ఫలితము— (28 వ శ్లోకము)

'జ్ఞాత్వా శాస్త్రవిధానోక్తం' అని చెప్పుటవలన కర్మాచరణకు పూర్వము శాస్త్ర జ్ఞాన మవసరమని తేలుచున్నది. శాస్త్రాదులద్వారా కర్మచేయు పద్ధతిని తెలిసికొని పిదప కర్మచేయుట ఉత్తమము. శాస్త్రవిచయమువలన అనగా అపరావిద్యవలన ఉత్తమ కర్మా చరణము సాధ్యమై క్రమముగ చిత్తశుద్ధి గలుగగా పరావిద్యయు అనగా బ్రహ్మానుభూతియు అచిరకాలములో (అభ్యాసవశమున) లభించుట కవకాశమేర్పడుచున్నది.

'కర్మకర్తుమిహార్హసి' - అని బోధించుటవలన కర్మచేయుటలో తప్పలేదనియు, అయితే ఆ కర్మ శాస్త్రానుకూలముగా నుండవలెననియు గీత తెలుపుచున్నది. కను కనే అర్జునుని అట్టి శాస్త్రోపదిష్ట కర్మము నాచరింపవలసినదిగా భగవాను డిచట నుద్బోధించుచున్నారు.

ప్ర:- ఏ కార్యము చేయవలెను, ఏకార్యము చేయరాదు, అనువిషయమందు ప్రమాణమెయ్యది?

ఉ:- శాస్త్రము. కావున శాస్త్రోపదిష్టపద్ధతి ప్రకారమే ఆచరించవలెను.

ప్ర:- కర్మమెవుడు చేయవలెను?

ఉ:- శాస్త్రవిధానమెట్లున్నదో తెలిసికొని ఆపిదప చేయవలెను.

ప్ర:- కర్మ మెట్లు చేయవలెను?

ఉ:- శాస్త్రములం దుపదేశింపబడినరీతి చేయవలెను.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే దైవాసుర సంపద్విభాగయోగోనామ

షోడశోఽధ్యాయః

ఇది ఉపనిషత్ప్రతిపాదకమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును శ్రీకృష్ణార్జున సంవాదమునగు

శ్రీ భగవద్గీతలందు దైవాసుర సంపద్విభాగయోగమను

పదునాఱవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

శ్రీ భగవద్గీత

అథ సప్తదశోఽధ్యాయః

ఓం

పదునేడవ అధ్యాయము

ఓం

శ్రద్ధాత్రయ విభాగయోగః

శ్రద్ధాత్రయ విభాగయోగము

ఈ అధ్యాయము యొక్క పేరు:-

'శ్రద్ధాత్రయ విభాగయోగము' - శ్రద్ధ మూడువిధములుగా నుండుమ. సాత్త్విక శ్రద్ధ, రాజసికశ్రద్ధ, తామసికశ్రద్ధ అని. ఏ యే శ్రద్ధగలవాని లక్షణము లే యే విధముగనుండునో ఈ అధ్యాయమున వివరముగ దెలుపబడినవి. ఈ ప్రకారముగ మూడు విధములైన శ్రద్ధను (గుణమును) గుఱించి చెప్పబడిన అధ్యాయమగుటవలన దీనికి శ్రద్ధాత్రయవిభాగయోగమను పేరు కలిగెను.

ఈ అధ్యాయమునందలి ప్రధాన విషయములు:-

(1) మూడువిధములైన శ్రద్ధను గుఱించిన విషయము— (1 శ్లో॥ నుండి - 3 శ్లో॥ వఱకు)

(2) మూడువిధములైన ఆరాధన - శాస్త్రవిరుద్ధమగు ఘోరతపస్సు— (4 శ్లో॥ నుండి - 6 శ్లో॥ వఱకు)

(3) మూడువిధములైన ఆహారము— (7 శ్లో॥ నుండి - 10 శ్లో॥ వఱకు)

(4) మూడువిధములైన యజ్ఞము— (11 శ్లో॥ నుండి - 13 శ్లో॥ వఱకు)

(5) మూడువిధములైన తపస్సు— (14 శ్లో॥ నుండి - 19 శ్లో॥ వఱకు)

(6) మూడువిధములైన దానము— (20 శ్లో॥ నుండి - 22 శ్లో॥ వఱకు)

(7) ఓం తత్ సత్ - అను మంత్రముయొక్క వ్యాఖ్య— (23 శ్లో॥ నుండి 27 శ్లో॥ వఱకు)

(8) అశ్రద్ధతోచేయు కార్యముయొక్క వలితము— (28 వ శ్లోకము)

శ్రద్ధాత్రయవిభాగయోగము



ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధ స్మృతః
బ్రాహ్మణాస్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితాః పురా. *(17-23)*

పరబ్రహ్మమునకు 'ఓమ్' అనియు, 'తత్' అనియు, 'సత్' అనియు మూడువిధములగు పేర్లు చెప్పబడినవి. ఈ నామత్రయమువలననే (దాని యుచ్చారణ చేతనే) పూర్వము బ్రాహ్మణులు (బ్రహ్మజ్ఞానులు), వేదములు, యజ్ఞములు నిర్మింపబడినవి.

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకుగల సంబంధము:-

క్రిందటి అధ్యాయముయొక్క చివర భగవానుడు శాస్త్రోపదేశములకు భిన్నముగ ప్రవర్తింపరాదనియు, శాస్త్రవిధి నుల్లంఘించి విచ్చలవిడిగ ప్రవర్తించినచో మోక్షసిద్ధి లభించదనియు చెప్పగా ఆ వాక్యములను వినినపుడు అర్జునుని మనంబున నొక సంశయ ముదయించెను. అది యేదనగా - యెవరైన అజ్ఞానమువలనగాని, లేక మఱియొక కారణమువలనగాని శాస్త్రవిధిని వదలివేసి, శ్రద్ధతో గూడుకొనినవారై పూజాయజ్ఞాదు లాచరించుచుండినచో అట్టివారి పరిస్థితి యేవిధముగనుండును? వారియొక్క ప్రవర్తన సత్వగుణసంబంధమైనది యగునా లేక, రజోగుణసంబంధమైనది యగునా, లేక తమో గుణసంబంధమైనది యగునా అని. అట్టి సంశయము కలుగగనే అర్జునుడు వెంటనే దానినిగూర్చి భగవానుని ప్రశ్నించినవైచెను. అర్జునుని యా ప్రశ్నతో ఈ అధ్యాయము ప్రారంభమగుచున్నది.

అర్జున ఉవాచ—

1. యే శాస్త్రవిధిముత్సృజ్య యజన్తే శ్రద్ధయాన్వితాః
తేషాం నిష్ఠా తు కా కృష్ణ సత్త్వమాహో రజస్తమః. 1

అర్జున ఉవాచ = అర్జునుడు అడిగెను.

టీక:- కృష్ణ = ఓ కృష్ణా!, యే = ఎవరు, శాస్త్రవిధిమ్ = శాస్త్రోక్తవిధానమును, ఉత్సృజ్య = విడిచి, శ్రద్ధయా అన్వితాః = శ్రద్ధతోగూడుకొనినవారై, యజన్తే = పూజాదుల నొనర్చుచున్నారో, తేషామ్ = వారియొక్క, నిష్ఠాతు = స్థితి (ప్రవృత్తి), కా = ఎట్టిది?, సత్త్వమ్ = సాత్త్వికమా, అహో = లేక, రజః = రాజసమా, (అథవా = లేక) తమః = తామసమా?

తా:- అర్జునుడు అడిగెను - ఓ కృష్ణా! ఎవరు శాస్త్రోక్తవిధానమును విడిచిపెట్టి శ్రద్ధతో గూడుకొని పూజాదుల నొనర్తురో వారియొక్క స్థితి సాత్త్వికమా, లేక రాజసమా, లేక తామసమా? విదితమైయున్నది?

వ్యాఖ్య:- క్రిందటి అధ్యాయముయొక్క చివర శాస్త్రవిధి నుల్లంఘించి స్వేచ్ఛా చారులై ప్రవర్తించువారికి మోక్షసిద్ధి కలుగదని చెప్పబడినది. అయితే కొందఱు శాస్త్రనిర్దిష్టములగు విధినిషేధములను శ్రమయనితలంచియో, లేక, ఔదాసీన్యము వహించియో, వానినిగూర్చి తెలిసికొనుటకైయత్నింపక, శ్రద్ధతోగూడుకొనివారై, ఆస్తికబుద్ధిగలిగి దేవతాదులను అర్చించుచుందురుగదా! అట్టివారియొక్క ప్రవృత్తి యెట్టిది? అది సాత్త్వికమా, రాజసమా, తామసమా అని అర్జునుని ప్రశ్న—

అ|| అర్జునుని యీ ప్రశ్నకు భగవానుడు సమాధాన మొసంగుచున్నారు—

శ్రీ భగవానువాచ—

2.త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు. 2

శ్రీ భగవామవాచ = శ్రీ భగవంతుడు చెప్పెను—

టీక:- దేహినామ్ = ప్రాణులయొక్క, స్వభావజా = స్వభావముచే (పూర్వజన్మ సంస్కారములచే) గలిగిన, సాశ్రద్ధా = ఆ శ్రద్ధ, సాత్త్వికీ = సాత్త్విక (సత్త్వగుణసంబంధమైన) శ్రద్ధయనియు, రాజసీ చ ఏవ = రాజస (రజోగుణసంబంధమైన) శ్రద్ధయనియు, తామసీ చ ఇతి= తామస (తమోగుణసంబంధమైన) శ్రద్ధయనియు, త్రివిధా = మూడువిధములుగా, భవతి= అగుచున్నది, తామ్ = దానిని, శృణు = వినుము.

తా:- శ్రీ భగవంతుడు చెప్పెను — ప్రాణులయొక్క స్వభావముచే (పూర్వజన్మ సంస్కారముచే) గలిగిన ఆ శ్రద్ధ సాత్త్వికమనియు, రాజసమనియు, తామసమనియు మూడు విధములుగా నగుచున్నది. దానిని గూర్చి వినుము.

వ్యాఖ్య:- 'సాస్వభావజా' - అని చెప్పుటవలన పూర్వజన్మ సంస్కారమువలన, జన్మాంతర వాసనాప్రాబల్యమువలన అట్టిశ్రద్ధ వారియందు స్వభావముగనే జనించునని భావము.

ప్ర:- శ్రద్ధ యెన్ని విధములు? అవియేవి?

ఉ:- మూడువిధములు — అవి క్రమముగ (1) సాత్త్వికశ్రద్ధ (2) రాజసికశ్రద్ధ (3) తామసికశ్రద్ధ అని చెప్పబడును.

ప్ర:- అట్టి శ్రద్ధ జీవులకెట్లు జనించును?

ఉ:- స్వభావముగనే. అనగా జన్మాంతరసంస్కారప్రాబల్యమువలన, లేక ఇహజన్మప్రయత్నాతిశయమున వహజముగనే అది జనించునని భావము.

అ|| శ్రద్ధయే (సంస్కారమే లేక గుణమే) మనుజుని స్వరూపమనియు వచించుచున్నారు—

3.సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత
శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధస్స ఏవ సః. 3

టీక:- భారత = ఓ అర్జునా!, సర్వస్య = సమస్తజీవులకును, సత్త్వానురూపా = వారివారి (పూర్వజన్మసంస్కారముతోగూడిన) అంతఃకరణము సమనరించిన, శ్రద్ధా = శ్రద్ధ (గుణము, సంస్కారము), భవతి = కలుగుచున్నది, అయమ్ = ఈ, పురుషః = జీవుడు, శ్రద్ధామయఃఁ= శ్రద్ధయే స్వరూపముగా గలవాడు, యః = ఎవడు, యచ్ఛ్రద్ధః = ఎట్టిశ్రద్ధగలవాడో, సః= అతడు, సః ఏవ = అట్టిశ్రద్ధయే, (భవతి = అగుచున్నాడు), (అట్టిశ్రద్ధనే గ్రహించుచు తద్రూపుడే అయియుండునని భావము).

తా:- ఓ అర్జునా! సమస్తజీవులకును వారివారి (పూర్వజన్మసంస్కారముతో గూడిన) యంతఃకరణము ననుసరించి శ్రద్ధ (గుణము, సంస్కారము) కలుగుచున్నది. ఈ జీవుడు శ్రద్ధయే స్వరూపముగ గలవాడైయున్నాడు. ఎవడెట్టిశ్రద్ధగలిగియుండునో అతడట్టి శ్రద్ధయే యగుచున్నాడు. (అట్టిశ్రద్ధనే గ్రహించును; తద్రూపుడే అయియుండునని భావము).

వ్యాఖ్య:- మనస్సే (అంతఃకరణమే) మనుజుడు (ప్రతిబింబరూపజీవుడు); మనుజుడు మనస్సే. కావున మనస్సు శుద్ధముగా నున్నచో మనుజుడుమ్ము శుద్ధరూపుడే యగుచున్నాడు. ఇచట 'సత్త్వానురూపా'అను పదములోని సత్త్వమనగా అంతఃకరణము. ప్రతివారికిని వానివాని జన్మాంతర సంస్కారములతో గూడిన యంతఃకరణమెట్లుండునో అట్టిశ్రద్ధ, అట్టిసంస్కారము, అట్టిగుణము వానికి కలుగుచున్నది. ఎవడు ఏ శ్రద్ధ ఏ గుణము గలిగియుండునో అతడు తద్రూపుడే అయియుండును. కాబట్టి మొట్టమొదట మనుజుడు తనయంతఃకరణమును శుద్ధమొనర్చుకొని సాత్త్వికశ్రద్ధామయుడై యుండులాగున ప్రయత్నించి, సాధనాభ్యాసముచే క్రమముగ నిర్గుణాత్మరూపుడై చెన్నొందుటకు ప్రయత్నించవలెను. ఎవనియొక్క చిత్త మెట్టి శ్రద్ధ, గుణము గలిగియుండునో తదనుగుణ్యమగు ప్రవృత్తియే అతడు కలిగియుండుటఁబట్టి (రాజసిక, తామసిక, శ్రద్ధలను పారద్రోలి) సాత్త్వికశ్రద్ధనవలంబించి క్రమముగ దానినిన్ని అధిరోహించి విశుద్ధసత్త్వ(ఆత్మ)స్థితిని జేరుకొనవలెను. అదియే అతని యథార్థస్వరూపము. స్థానము.

ప్ర:- జీవులకు ఎట్టిశ్రద్ధ గలుగుచున్నది?

ఉ:- వారి యంతఃకరణమెట్లుండునో దాని కనుగుణ్యమగు శ్రద్ధయే (గుణమే) కలుగుచున్నది.

ప్ర:- మనుజు డెద్దానిచే వరివూర్ణుడైయుండును?

ఉ:- శ్రద్ధచే.

ప్ర:- మనుజుని స్వరూపమేమి?

ఉ:- అతడెట్టి శ్రద్ధగలిగియుండునో, అదియే యాతని స్వరూపము (అయితే ఇది ప్రతిబింబిత (జీవ) రూపము. వాస్తవముగ బింబభూతమగు ఆత్మయే అతనిస్వరూపమని యెఱుంగవలెను).

అ|| ఎవడెట్టి శ్రద్ధ (గుణము) గలిగియుండునో తదనుగుణ్యమైన ధ్యేయమునే అతడారాధించునని వచించుచున్నారు—

4. యజన్తే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజన్తే తామసా జనాః. 4

టీక:- సాత్త్వికాః = సత్త్వగుణముగలవారు, దేవాన్ = దేవతలను, యజన్తే = పూజించుచున్నారు, రాజసాః = రజోగుణముగలవారు, యక్షరక్షాంసి = యక్షులను, రాక్షసులను, (యజన్తే = పూజించుచున్నారు), అన్యే = ఇతరులగు, తామసాః జనాః = తమోగుణముగల జనులు, ప్రేతాన్ = ప్రేతములను, భూతగణాన్ చ = భూతగణములను, యజన్తే = పూజించుచున్నారు.

తా:- సత్త్వగుణముగలవారు దేవతలను, రజోగుణముగలవారు యక్షులను, రాక్షసులను, తమోగుణముగలవారు భూతప్రేతగణములను పూజించుచున్నారు.

వ్యాఖ్య:- ఎవరెవరు ఏ యే గుణము గలిగియుందురో, వారిస్వభావము, వారి నడక, వారియాహారము, వారిమాట, వారితీరు, వారు చదువుగ్రంథములు, వారు పూజించుదేవులు - తదనుగుణ్యముగనేయుండును. ఈ విషయము నిదివఱకు 14వ అధ్యాయమున తెలిపియుండిరి. భావము దృఢపడుటకొఱకై మఱల నివుడు తెలియజేయుచున్నారు.

అ॥ అమరస్వభాముగల వారాచరించు ఘోరతపస్సులు త్యాజ్యములని రెండుశ్లోకములద్వారా చెప్పుచున్నారు—

5. అశాస్త్రవిహితం ఘోరం తప్యన్తే యే తపో జనాః
దమ్భాహంకారసంయుక్తాః కామరాగబలాన్వితాః. 5

6. కర్శయన్తశ్శరీరస్థం భూతగ్రామమచేతసః
మాం చైవాన్తశ్శరీరస్థం తాన్విద్ధ్యాసురనిశ్చయాన్. 6

టీక:- యేజనాః = ఏ జనులు, శరీరస్థమ్ = శరీరమునమన్నట్టి, భూతగ్రామమ్ = పంచభూతముల సమూహమును, లేక ఇంద్రియసమూహమును, కర్శయన్తః = (ఉపవాసాదులచే) శుష్కింపజేయువారును, అన్తశ్శరీరస్థమ్ = శరీరమునందు అంతర్యామిగమన్న, మామ్ చ ఏవ = మన్నిమ, కర్శయన్తః = శుష్కింపజేయువారును, (కష్టపెట్టువారును), దమ్భాహంకారసంయుక్తాః = దంభము, అహంకారము - వీనితో గూడివవారును, కామరాగబలాన్వితాః = కామము, రాగము (ఆసక్తి), (వీని) బలము కలవారును, (లేక కామబలము, రాగబలము కలవారును), అచేతసః = వివేకులును, అయి, అశాస్త్రవిహితమ్ = శాస్త్రమునందు విధింపబడనిదియు, ఘోరమ్ = తమకును ఇతరులకును గూడ బాధాకరమైనదియునగు, తపః = తపస్సును, తప్యన్తే = ఆచరించుచున్నారో, తాన్ = వారిని, అసురనిశ్చయాన్ = అసురస్వభావము గలవారినిగ, విద్ధి = తెలిసికొనుము.

తా:- ఏ జనులు శరీరమునమన్నట్టి పంచభూతసముదాయమును లేక ఇంద్రియసమూహమును (ఉపవాసాదులచే) శుష్కింపజేయువారును, శరీరమందంతర్యామిగమన్న నన్నును కష్టపెట్టువారును, దంభాహంకారములతో గూడినవారును, కామము, రాగము (ఆసక్తి), బలము కలవారును (లేక కామబలము, రాగబలము గలవారును), అవివేకులును అయి శాస్త్రమునందు విధింపబడనిదియు, తమకును ఇతరులకును గూడ బాధాకరమైనదియునగు తపస్సును జేయుచున్నారో, అట్టివారిని అసురస్వభావము గలవారినిగ తెలిసికొనుము.

వ్యాఖ్య:- 'అశాస్త్రవిహితమ్' — శాస్త్రమునందు విధింపబడనికార్యముల నెవరును చేయరాదని గీత శాసించుచున్నది. ఘోరతపస్సులు, భయంకర రాజస, తామస క్రియలు శాస్త్రవిహితములు కావు. కాబట్టి శాస్త్రవిరుద్ధములగు అట్టి క్రియలు నింద్యములేయగును.

'తప్యన్తే యే తపోజనాః' — వాస్తవముగ తపస్సనగా అంతఃకరణమువందుగల దోషములను భస్మమొనర్చుటయేకాని దేహాదులను క్షీణింపజేయుటగాదని యెఱుఁగవలెను. కావున అట్టి తపస్సునే ఆశ్రయింపవలెనుగాని తనకును, ఇతరులకును ఉపద్రవకరములైనట్టి క్రూరతపస్సులను (రావణ, హిరణ్యకశిపు లొనరించినవానిని) కాదు.

'కామరాగబలాన్వితాః' — ప్రాపంచిక బలము లెన్నియున్నను, దైవబలములేనిచో అవియన్నియు నిరుపయోగములేయగును. క్షుద్రబలములు కలవారు, దైవగంధము లేనివారు వారెవరైనమనుజులే రాక్షసులక్రిందనే జమకట్టబడుదురు. కామరాగములు మానవులయొక్క మానవత్వమును, తదంతర్గతమగు దేవత్వమును హరించివైచి, వారి పారమార్థికతను పీల్చి పిప్పిచేసి, నిజాత్మస్వరూపమును గప్పివైచి వారలను రాక్షసులనుగా మార్చివేయగలవు. కావున వానిని త్యజించివేయవలెను. అసురస్వభావులకు కామమే బలము, రాగమే బలము; దైవీసంపదగలవారికి భక్తియే బలము, జ్ఞానమే బలము. కాబట్టి కామ, రాగ బలమును వదలివేసి భక్తి, జ్ఞానాదిబలమునే స్వీకరించవలెను.

'కర్శయన్తః శరీరస్థం భూతగ్రామమ్' — శుష్కోపవాసాదులచే ఇంద్రియాదులను కృశింపజేయువారు అసురస్వభావులని యిట చెప్పబడినది. దేహారోగ్యముకొఱకు, వ్రతాదుల నిమిత్తము ఉపవాసమును అపుడపుడు శీలించుట మంచిదే అయినను, అది మితముదప్పి యుండరాదు. అట్లు మితముతప్పినచో అది అసురికతవస్సేయగును. పుట్టనుకొట్టినంతమాత్రమున లోని పాము చావదు. కాబట్టి కేవల దీర్ఘశుష్కోపవాపాదులచే లోనగల దుర్వాసనాదున్సంస్కారాదులెవ్వియు నశింపనేరవు. కొందఱు తమయొక్క ఆ యుపవాసాదులనుగూర్చి ఘనముగ చెప్పకొందురు. కాని భగవానుడీ

శ్లోకములందు వానిని మెచ్చుకొనలేదు. పైగా అట్లు దేహాదులనుశుష్కింపజేయువారు అసురస్వభావులని చెప్పివైచిరి. కాబట్టి పాఠకులివ్విషయమున జాగరూకులై భగవానుడు వెలివిచ్చినట్లు 'యుక్తాహారవిహారులై' మానవస్థితినుండి దైవస్థితికి ఎగబ్రాకవలెనేకాని అసుర స్థితికి దిగజారకూడదు.

'మాం చైవాన్తః శరీరస్థమ్' — 'అట్టి శుష్కోపవాసాదులద్వారా వారి శరీరముల లోపలనున్న నన్ను (భగవంతుని) గూడ కృశింపజేయుచున్నార'ని శ్రీకృష్ణపరమాత్మ చమత్కారముగ నిచట పలికిరి. వాస్తవముగ విచారించిన, నిర్వికారుడు కృశించుట యేమి? అయినను అట్టివారి చర్యను గర్హించుటకు భగవాను డీవిధముగ పలికిరి. లేక, కృశింపజేయుచున్నారవగా వారి ఆజ్ఞను నిరాకరించుచున్నారనియు చెప్పవచ్చును. 'అన్తఃశరీరస్థమ్' అను ఈ పదముచే భగవానుడు దూరముగా లేరనియు, ప్రతివాని శరీరములోపల (పంచకోశాంతర్గతముగ) దాగియున్నారనియు స్పష్టమగుచున్నది. కావున పాపాచరణమును త్యజించివైచి వివేక విచారణాదులద్వారా పంచకోశములను వేఱుపఱచి విజశరీరమునందే భగవంతుని కనుగొని జనులు కృతార్థులు కావలయును. మఱియు శుష్కోపవాసాదులచే లోపగల ఆత్మను బాధింపక మధ్యమార్గమును జేబట్టి, మితాహార సాత్త్వికాహారాదుల నవలంబించి, ధ్యానాదులచే దైవానుభూతిని బడసి కృతకృత్యులు కావలెను.

ప్ర:- అమరస్వభావముగలవా రెవరు?

ఉ:- (1) డంబము, అహంకారము కలవారై (2) కామము, రాగము, (వశ) బలముగలవారై (3) అవివేకులై (4) శాస్త్రమందు విధింపబడని ఘోరతపస్సులు చేయుచు ఇంద్రియాదులను శుష్కింపజేయుచు శరీరాంతర్గతుడగు పరమాత్మనుగూడ బాధించువారు అసురస్వభావులే యగుదురు.

ప్ర:- కావున విజ్ఞ లేమి చేయవలెను?

ఉ:- డంబము, అహంకారము, కామము, రాగము – వీనిని త్యజించి వివేకవంతులై, శాస్త్రోక్తరీతి ననువరించుచు, కేవల శుష్కోపవాసాదుల నాశ్రయింపక, మితాహారాదులను సేవించుచు లోపగల పరమాత్మను భక్తిపూర్వకముగ ధ్యానించవలయును.

అ॥ ఇక మూడువిధములైన ఆహారము, యజ్ఞము, తపస్సు, దానములను గూర్చి చెప్పచున్నారు —

7. ఆహారస్త్వపి సర్వస్య త్రివిధో భవతి ప్రియః
యజ్ఞస్తపస్తథా దానం తేషాం భేదమిమం శృణు. 7

టీక:- ఆహారః తు అపి = ఆహారముకూడ, సర్వస్య = సర్వులకును, త్రివిధః = (సత్త్వాది గుణములనుబట్టి) మూడు విధములుగా, ప్రియః భవతి = ఇష్టమగుచున్నది, తథా = అలాగుననే, యజ్ఞః = యజ్ఞము, తపః = తపస్సు, దానమ్ = దానము (కూడ), త్రివిధం ప్రియభవతి = మూడువిధములుగ ఇష్టమగుచున్నది, తేషామ్ = వానియొక్క, ఇమమ్ = ఈ, భేదమ్ = భేదమును, శృణు = వినుము.

తా:- ఆహారముకూడ సర్వులకును (సత్త్వాది గుణములనుబట్టి) మూడు విధములుగ ఇష్టమగుచున్నది. అలాగుననే యజ్ఞము, తపస్సు, దానముకూడ జనులకు మూడువిధములుగ ప్రియమైయుండుచున్నది. ఆ యాహారాదుల ఈభేదమును గూర్చి (చెప్పెదను) వినుము.

వ్యాఖ్య:- ఆహారాదులను నాలుగింటిని గుఱించి చెప్పదలంచి భగవానుడు వానిలో ఆహారమును గూర్చియే మొట్టమొదట ప్రస్తావించుట గమనింపదగినది. జీవుని ఆధ్యాత్మిక సాధనక్రమములో ఆహారశుద్ధి ప్రప్రథమమైనది. ఆహారశుద్ధిచే చిత్తశుద్ధి, చిత్తశుద్ధిచే జ్ఞానోదయము సంభవించును. ఆహారము శుద్ధముగలేనిచో మనస్సున్ను మలినముగానుండుటవలన దానివలన లక్ష్యప్రాప్తి చేకూరకయేయుండును.

ప్ర:- ఆహారము, యజ్ఞము, తపస్సు, దానము జనులకు ఎన్నివిధములుగ ప్రియమై యుండును?

ఉ:- వారివారి గుణమువననురించి మూడు విధములుగ ప్రియమైయుండును (సత్త్వగుణము గలవారికి సాత్త్వికాహారము — ఈత్రికారముగ).

అ॥ అందు సాత్త్వికాహారమునుగూర్చి వచించుచున్నారు —

8. ఆయుస్సత్త్వబలారోగ్యసుఖప్రీతివివర్ధనాః
రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా ఆహారాః సాత్త్వికప్రియాః. 8

టీక:- ఆయుస్సత్త్వబలారోగ్యసుఖప్రీతివివర్ధనాః = ఆయుస్సును, మనోబలమును, శరీరబలమును, ఆరోగ్యమును, సౌఖ్యమును, ప్రీతిని బాగుగ వృద్ధినొందించునవియు, రస్యాః = రసముగలవియు, స్నిగ్ధాః = చమురుగలవియు, స్థిరాః = దేహమునందు చాలకాలముండునవియు, హృద్యాః = మనోహరములైనవియునగు, ఆహారాః = ఆహారములు, సాత్త్వికప్రియాః = సత్త్వగుణముగల వారికి ఇష్టములైనవి.

తా:- ఆయుస్సును, మనోబలమును, దేహబలమును, ఆరోగ్యమును, సౌఖ్యమును, ప్రీతిని బాగుగ వృద్ధినొందించునవియు, రసముగలవియు, చమురుగలవియు, దేహమందు చాలకాలముండునవియు, మనోహరములైనవియునగు ఆహారములు సత్త్వగుణముగలవారికి ఇష్టములై యుండును.

వ్యాఖ్యా:- జనులయందు సత్త్వగుణ మభివృద్ధినొందునపుడు ఇట్టియాహారము వారికి రుచించునని భావము. అనగా కారముతోను, పులుపుతోనుగూడినదియు, రాజసికమైన దియు లేక తామసికమైనదియునగు ఆహారము వారికెన్నడును ప్రీతికరము కానేరదు. సైవదెల్పిన పాత్త్వికాహారమే వారికి ఇష్టముగనుండును. ధ్యానాదుల కిట్టి యాహా రము మిక్కుటముగ అనుకూలించును. ఆహారవిషయము పరమార్థరంగమున ఎంతయో ముఖ్యమైనది. కమకనే శ్రీకృష్ణమూర్తి గీతలో వెక్కుచోట్ల దానిని గుఱించి ప్రస్తా వించుచువచ్చిరి. కావున ముముక్షువులు ఆహారసంయమము ఏదియో చిన్నవిషయమని తలంపక, బ్రహ్మమార్గమున కీలకస్థాన మాక్రమించియున్నదానినిగ అద్దానిని భావించి పాత్త్వికాహారమునే సేవించుచురావలెను.

ప్ర:- పాత్త్వికాహార మెట్టిది?

ఉ:- (1) ఆయుస్సును, మనోబలమును, శరీరబలమును, ఆరోగ్యమును, , సుఖమును, ప్రీతిని కల్గగ అభివృద్ధిందించువదియు (2) రసము గలదియు (3) చమురుతో గూడినదియు (4) దేహమునందు చాలకాల ముండునదియు, మనోహరమైనదియు పాత్త్వికాహార మనబడును. కావున విజ్ఞ లట్టి ఆహారమునే సేవించవలయును.

అ॥ రాజసాహార మేదియో వివరించి చెప్పుచున్నారు —

9. కట్వామ్ల*లవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః. 9

టీక:- కటు = చేదుగాను, అమ్ల = పులుపుగాను, లవణ = ఉప్పగాను, అత్యుష్ణ = మిక్కిలి వేడిగాను, తీక్ష్ణ = కారముగాను, రూక్ష = చమురులేనివిగాను, విదాహినః = మిగుల దాహము గలుగజేయునవిగాను ఉండునవియు, దుఃఖశోకామయప్రదాః = (శరీరమునకు) దుఃఖమును, (మనస్సునకు) వ్యాకులత్వమును, రోగమును గలుగజేయునవియునగు, ఆహారాః = ఆహారపదార్థములు, రాజసస్య = రజోగుణముగలవానికి, ఇష్టాః = ప్రియములు (అయియుండును).

తా:- చేదుగాను, పులుపుగాను, ఉప్పగాను, మిక్కిలి వేడిగాను, కారముగాను, చమురులేనివిగాను, మిగుల దాహము గలుగజేయునవిగాను ఉండునవియు, (శరీరమునకు) దుఃఖమును, (మనస్సునకు) వ్యాకులత్వమును గలుగజేయునవియునగు ఆహారపదార్థములు రజోగుణముగలవానికి ఇష్టములైయుండును.

వ్యాఖ్యా:- ఈ శ్లోకమున తెలుపబడిన ఆహారపదార్థములు రాజసములని పేర్కొనుట వలన అవి సర్వదా త్యాజ్యములే అయియున్నవి.

---

* కట్వమ్లలవణాత్యుష్ణ — పాఠాన్తరము.

'దుఃఖశోకామయప్రదాః' — ఇచట దుఃఖమనగా భుజించినవెంటనే శరీరాదులకు గలుగు బాధయనియు, శోకమనగా భుజించిన పిమ్మట మనస్సునకు గలుగు క్లేశమనియు గ్రహించవలెను.

కొందఱు 'ఉష్ణ' అను పదమునకు ముందున్న 'అతి' యును విశేషమును కట్వాది పదములకన్నిటికిని అన్వయించి అర్థము చెప్పిరి. కాని అట్లుచేయుట సమీచీనముగ గన్పట్టలేదు. ఏలయనిన, అత్తఱి 'అతికటుత్వము నిషిద్ధమని అల్పకటుత్వము గ్రాహ్య మని' అర్థమువచ్చును. అది అసమంజసమే యగును. (కొద్ది చేదుకూడ ఎవరును కోరరుగదా). మఱియు 'విదాహినః' అను పదమునకు 'అతి' చేర్చినచో, 'అతివిదాహినః' అగును. అపుడు 'వి' అను ఉపసర్గమీద మఱల 'అతి' అను విశేషణమును జోడించుట అప్రస్తుతముగ నుండగలదు. (రెండును ఒకే అర్థమును సూచించుమ గావున).

రాజససుఖముయొక్క లక్షణము — ప్రారంభమున అమృతతుల్యముగనుండి తుదకు విషప్రాయముగ పరిణమించుటయే యని 18వ అధ్యాయమున భగవానుడు చెప్ప బోవుదురు — "విషయేన్ద్రియ సంయోగా ద్యత్తదగ్రేఽమృతోపమమ్, పరిణామే విష మివ తత్సుఖం రాజసం స్మృతమ్" అట్లే ఈ రాజసాహారమున్ను ప్రారంభమున జనులకు ఇంపుగా తోచవచ్చును, కాని భుజించిన కొంతసేపటికి గొప్పదుఃఖము, వ్యాకులత్వమును గలుగజేయును. నిత్యజీవితమున ఈ విషయమును వెక్కురు అనుభ వించుచునేయున్నారు. మఱియు రజోగుణాత్మకమగు ఈ ఆహారమును భుజించువారికి ధ్యానమున్ను సరిగా జరుగదు. చిత్తము వికారవంతమై, చంచలమైయుండును. అత్తఱి కొద్దినేవైనను మనస్సు నిశ్చలముగానుండదు. జంతువులలోగూడ రజోగుణాహారమగు మాంసాదులను భుజించు సింహము, పులి, ఎలుగుగొడ్డు, అతిచంచలములై, క్రూర ములై యుండును. తృణాదులను భుజించు గోవు, మేక మొదలైనవి సాత్త్వికచిత్తవృత్తి గలిగియుండును.

'ఆమయప్రదాః' — అని చెప్పుటవలన రాజసాహారము ఆరోగ్యమునుగూడ చెడ గొట్టి వ్యాధులను గలుగజేయునని తెలియుచున్నది. కాబట్టి ఆరోగ్యభంగకరములును, దుఃఖ, శోకప్రదములును, ధ్యానప్రతిబంధకములునునగు అట్టి రాజసాహార పదార్థము లను ముముక్షువు లెన్నడును గ్రహించరాదు. అట్టియాహారముపై ఎపుడైన ఇష్టము గలిగినచో తనయందింకను రజోగుణ మేకోశమందునో గలదని నిశ్చయించి దానిని తొలగద్రోయుటకై యత్నించవలెను.

'దాః' అని చెప్పక 'ప్రదాః' అని చెప్పుటవలన రోగాదుల నవి లెన్నగ గలుగజేయునని అర్థము.

ప్ర:- రాజసాహారమెట్టిది?

ఉ:- (1) చేదు, పులుపు, ఉప్పు, కారము పినితో గూడినది (2) మిక్కిలి వేడిగా నున్నది (3) చమురులేనిది (4) మిగుల దాహమును గలుగజేయునది.

ప్ర:- కావున ముముక్షు వేమి చేయవలెను?

ఉ:- ఆ యాహారమువలన కలుగు దుష్పరిణామమును మఱల మఱల భావించుచు దానిని త్యజించివేయవలెను.

అ॥ ఇక తామసాహారమెట్టిదో తెలుపుచున్నారు —

10. యాతయామం గతరసం పూతి పర్యుషితం చ యత్
ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియమ్. 10

టీక:- యాతయామమ్ = వండినపిమ్మట ఒక జాముదాటినదియు (అనగా వండి చాల వేపైనదియు, లేక బాగుగ ఉడకనిదియు), గతరసమ్ = సారమునశించినదియు, పూతి = దుర్గంధముగలదియు, పర్యుషితం చ = పాచిపోయినదియు (వండినపిదప నొకరాత్రి గడచినదియు), ఉచ్ఛిష్టమ్ అపి = ఒకరు తినగా మిగిలినది (ఎంగిలిచేసినది)యు, అమేధ్యం చ = అశుద్ధముగా నున్నదియు, (భగవంతునకు నివేదింపబడనిదియు) అగు, యత్ = ఏ, భోజనమ్ = ఆహారము, (అస్తి = కలదో, తత్ = అది), తామసప్రియమ్ = తమోగుణముకలవారి కిష్టమైనది (అగును).

తా:- వండిన పిమ్మట ఒక జాము దాటినదియు (లేక బాగుగ ఉడకనిదియు), సారము నశించినదియు, దుర్గంధము గలదియు, పాచిపోయినదియు (వండిన పిదప ఒక రాత్రి గడిచినదియు), ఒకరు తినగా మిగిలినది (ఎంగిలిచేసినది)యు, అశుద్ధముగా నున్నదియు (భగవంతునకు నివేదింపబడనిదియు) అగు ఆహారము తమోగుణము గలవారి కిష్టమైనది అగును.

వ్యాఖ్య:- ఆరోగ్యశాస్త్రప్రకారమున్న ఇట్టి తామసాహారము, పైనదెల్పిన రాజసాహారము విషిద్ధములే అగును. సారము నశించి పాచిపోయినట్టి పదార్థమును తినినచో మలినమైన ఆహారపదార్థములయొక్క అణువులు శరీరమున ప్రవేశించి రక్తమును చెడగొట్టి ఆరోగ్యమును గలుగజేయుటయేగాక వాని సూక్ష్మాంశములు మనస్సునందు ప్రవేశించి అద్దానినిగూడ మలిన మొనర్చును. కాబట్టి ముముక్షువు లట్టి ఆహారముల నెన్నడును సేవించరాదు.

అ॥ ఇక యజ్ఞములనుగూర్చి చెప్పబోవుచు మొట్టమొదట సాత్త్విక యజ్ఞము యొక్క లక్షణములను వివరించుచున్నారు —

11. అఫలాకాంక్షిభిర్యజ్ఞో విధిదృష్టో య ఇజ్యతే
యష్టవ్యమేవేతి మనస్సమాధాయ స సాత్త్వికః. 11

టీక:- యష్టవ్యమ్ ఏవ = చేయదగినదే, ఇతి = అని, మనః = మనస్సును, సమాధాయ = సమాధానపఱచి, విధిదృష్టః = శాస్త్రసమ్మతమగు, యః యజ్ఞః = ఏ యజ్ఞము, అఫలాకాంక్షిభిః = ఫలాపేక్ష లేనివారిచేత, ఇజ్యతే = చేయబడుచున్నదో, సః = అది, సాత్త్వికం = సాత్త్వికమైనది, (భవతి = అగుచున్నది).

తా:- 'ఇది చేయదగినదియే' యని మనస్సును సమాధానపఱచి శాస్త్రసమ్మతమగు ఏ యజ్ఞము ఫలాపేక్ష లేనివారిచేత చేయబడుచున్నదో అది సాత్త్వికయజ్ఞమనంబడును.

వ్యాఖ్య:- ప్రతివాడును తానుచేయు కార్యము శాస్త్రసమ్మతమైనదో, కాదో బాగుగ విచారించుకొని శాస్త్రవిరుద్ధమైనదానిని త్యజించివేసి శాస్త్రసమ్మతమైన దానినే గ్రహించవలెను. కనుకనే 'విధిదృష్టః' అని చెప్పబడినది. మఱియు 'ఇది చేయదగినది' యను కర్తవ్యబుద్ధి అద్దానియందు లెస్సగనుంచుకొని ఫలాపేక్ష లేక అద్దాని నాచరించవలెను. అపుడది సాత్త్వికకార్యమై చెన్నొందును. ఇచట యజ్ఞమని చెప్పబడినదాని యర్థము పశుహింసాదులతోగూడిన యాగములనికాదు. భగవద్ధ్యానము, పరోపకారము, దైవసంబంధమైనకార్యములు మున్నగునవి, లేక యేసత్కార్యమైనను — అనియే యగును.

'మనః సమాధాయ' — అని చెప్పబడినందువలన, ప్రతివారును తాము కార్యమును ప్రారంభించుటకు ముందుగా మనస్సును బాగుగ కుదుటపఱచుకొని సంశయములకు తావీయక నిశ్చయబుద్ధితో నద్దాని నుపక్రమించవలెనని తెలియుచున్నది. మనస్సును సమాధానపఱచక, నిశ్చలపఱచక, ఆరంభించబడు ఏ కార్యమున్ను చక్కగ జరుగదు. కావున చేయబోవు కార్యముయొక్క బాగోగులను బాగుగ నిర్ణయించుకొని శాస్త్రాదులద్వారా, ఆప్తవాక్యములద్వారా నిశ్చయమునకువచ్చి మనస్సును స్థిరపఱచుకొని నిష్కామబుద్ధితో అట్టి శాస్త్రసమ్మతకార్యము నాచరించినచో అద్భుతఫలితముల నొసంగగలదు. అదియే సాత్త్వికకార్యము, సాత్త్వికయజ్ఞము నగును.

ప్ర:- సాత్త్వికయజ్ఞ మెట్టిది?

ఉ:- (1) శాస్త్రోక్తమైనదియు (2) ఫలాపేక్షరహితముగ చేయబడునదియు (3) 'ఇదిచేయదగినది' అని మనస్సును సమాధానపఱచుకొని మనుజునిచే నాచరింపబడునదియు సాత్త్వికయజ్ఞమనంబడును.

అ॥ రాజసయజ్ఞమును గూర్చి తెలుపుచున్నారు —

12. అభిసన్ధాయ తు ఫలం దమ్భార్థమపి చైవ యత్
ఇజ్యతే భరతశ్రేష్ఠ తం యజ్ఞం విద్ధి రాజసమ్. 12

టీక:- భరతశ్రేష్ఠ = భరతవంశశ్రేష్ఠుడవగు ఓ అర్జునా!, ఫలమ్ = ఫలమును, అభిసన్ధా యతు= అపేక్షించియు, దమ్భార్థమ్ అపి చ ఏవ = డంబము కొఱకును, యత్ = ఏది, (ఏ యజ్ఞము), ఇజ్యతే = చేయబడుచున్నదో, తం యజ్ఞమ్ = ఆ యజ్ఞమును, రాజసమ్= రాజసమైనదానినిగా, విద్ధి = తెలిసికొనుము.

తా:- భరతవంశశ్రేష్ఠుడవగు ఓ అర్జునా! ఫలమునుగోరియు, డంబముకొఱకును గావింపబడు యజ్ఞమును రాజసమైనదానినిగా నీవు తెలిసికొనుము.

వ్యాఖ్య:- ఫలమునుగోరి చేయబడు కర్మచే చిత్తశుద్ధి యెన్నటికిని కలుగనేరదు. చిత్తము శుద్ధముకానిచో ఆత్మతత్త్వము ప్రకాశింపదు (అనుభూతముకాదు). కావున అట్టి ఫలాభినంధియుక్తమగు కర్మ ఇచట రాజసమని (కావుననే త్యాజ్యమని) చెప్పబడినది. మఱియు కేవలము వేరుప్రఖ్యాతులకొఱకు, వేషముకొఱకు, డంబము కొఱకు చేయబడు కార్యమున్ను రాజసమేయని యిట పేర్కొనబడినది. కాబట్టి వాని నెవరును ఆశ్రయించరాదు.

ప్ర:- రాజసయజ్ఞ మెట్టిది?

ఉ:- (1) ఫలాభిలాషతోను (2) డంబముకొఱకును గావింపబడు యజ్ఞము రాజసమని చెప్పబడును.

అ|| తామసయజ్ఞము చెప్పబడుచున్నది —

13. విధిహీనమసృష్టాన్నం మన్త్రహీనమదక్షిణమ్
శ్రద్ధావిరహితం యజ్ఞం తామసం పరిచక్షతే. 13

టీక:- విధిహీనమ్ = శాస్త్రవిధిననుసరింపనిదియు, అసృష్టాన్నమ్ = అన్నదానములేనిదియు, మన్త్రహీనమ్ = మంత్రరహితమైనదియు, అదక్షిణమ్ = దక్షిణలేనిదియు, శ్రద్ధావిరహితమ్ = శ్రద్ధ బొత్తిగ లేనిదియునగు, యజ్ఞమ్ = యజ్ఞమును, తామసమ్ = తామసమని, పరిచక్షతే= చెప్పుచున్నారు.

తా:- విధ్యుక్తము కానిదియు, అన్నదానము లేనిదియు, మంత్రరహితమైనదియు, దక్షిణలేనిదియు, శ్రద్ధ బొత్తిగలేనిదియునగు యజ్ఞము తామసయజ్ఞమని చెప్పబడును.

వ్యాఖ్య:- 'అసృష్టాన్నమ్' — అన్నదానమనునది అనుష్ఠానవేదాంతముయొక్క ఒకొ వొక స్వరూపము. సర్వభూతములందును పరమాత్మకలడను సత్యము ననుభూత మొవర్చుకొనినవాడు పరోపకారము తప్పక చేయును. అదియే ఆచరణవేదాంతము. అందువలనే కాబోలు అన్నిపుణ్యకార్యములందును, శ్రాద్ధాదులందును, యజ్ఞములందును అన్నదానమును పెద్దలు విధించిరి. తనవలె ఎల్లప్రాణులను చూచునట్టి గొప్పసాధన

ఈ అన్నదానకార్యమువలన లెస్సగ అనుభవమునకు రాగలదు. కావున ఇట్టి పవిత్రమగు అంగము కొఱతపడిన యజ్ఞము తామసమేయని భగవానుడు పలికిరి.

'అదక్షిణమ్' — ఇదియు పైనదెల్పిన అన్నదానమును బోలినదే. తనపాత్రలో కొంతభాగమును ఋత్విక్కులకు, బీదలకు, దరిద్రనారాయణులకు దక్షిణగా నొసంగ వలెను. ఇది త్యాగమునకు చిహ్నము. కావున ఇట్టి త్యాగభావములేని యజ్ఞము తామసమైనదని గీతాచార్యులు పేర్కొనిరి.

'శ్రద్ధావిరహితమ్' — ఏ కార్యమునైనను శ్రద్ధతో, భక్తితో పరిపూర్ణవిశ్వాసముతో చేయబడినపుడే ఉత్తమఫల మొసంగగలదు. శ్రద్ధలేకుండ చేయబడు కార్యము చేయని దానితో సమానమేయని ఈ అధ్యాయముననే మున్ముందు భగవానుడు చెప్పబోవు దురు. — (అశ్రద్ధయా హుతం — అసదిత్యుచ్యతే ...) కావున శ్రద్ధారాహిత్యముమ, తామసప్రవృత్తిని విడనాడి జనులు శ్రద్ధాసమన్వితులైయే సమస్తకార్యములను ఆచరించి ఉత్తమఫలములను బొందవలయును.

ప్ర:- తామసయజ్ఞ మెట్టిది?

ఉ:- (1) శాస్త్రోక్తముకానిది (2) అన్నదానములేనిది (3) మంత్రరహితమైనది (లేక మంత్ర లోపములుగలది) (4) దక్షిణలు లేనిది (5) శ్రద్ధతో చేయబడనిది — తామసయజ్ఞమనబడును.

అ|| ఇక శారీరక, వాచిక, మానసిక తపస్సులను చెప్పబోవుచు ముందుగా శారీరక తపస్సునుగూర్చి వర్ణించుచున్నారు —

14. దేవద్విజగురుప్రాజ్ఞపూజనం శౌచమార్జవమ్
బ్రహ్మచర్య మహింసా చ శారీరం తప ఉచ్యతే. 14

టీక:- దేవద్విజగురుప్రాజ్ఞపూజనమ్ = దేవతలను, బ్రహ్మనిష్ఠులను, గురువులను, జ్ఞానులను (బ్రహ్మజ్ఞానముకల పెద్దలను) పూజించుట, శౌచమ్ = బాహ్యాభ్యంతరశుద్ధిగలిగియుండుట, ఆర్జవమ్ = ఋజుత్వముతో గూడియుండుట (కౌటిల్యము లేకుండుట, మనోవాక్కాయములచే ఏకరీతిగా ప్రవర్తించుట), బ్రహ్మచర్యమ్ = బ్రహ్మచర్యవ్రతమును పాలించుట, అహింసా చ = ఏ ప్రాణిని హింసించకుండుటయు, శారీరమ్ = శరీరసంబంధమైన, తపః = తపస్సని, ఉచ్యతే= చెప్పబడుచున్నది.

తా:- దేవతలను, బ్రహ్మనిష్ఠులను, గురువులను, జ్ఞానులను (మహాత్ములను, బ్రహ్మజ్ఞా నముగల పెద్దలను) పూజించుట, బాహ్యాభ్యంతరశుద్ధి గలిగియుండుట, ఋజుత్వముతో గూడియుండుట (కుటిలత్వము లేకుండుట, మనోవాక్కాయములతో ఏకరీతిగ వర్తిం చుట), బ్రహ్మచర్యవ్రతమును పాలించుట, ఏ ప్రాణిని హింసించకుండుట, శారీరక (శరీరసంబంధమైన) తపస్సని చెప్పబడుచున్నది.

వ్యాఖ్య:- శారీరక, వాచిక, మానసికము అను త్రివిధతపస్సులను గూర్చి చెప్పబడిన ఈమట్టము (14, 15, 16 శ్లోకములు) చాలముఖ్యమైనది. సాధకులు ఈమూడువిధములైన తపస్సులను చక్కగ శీలించి త్రికరణశుద్ధులైయుండినచో నిర్మల దర్పణమున ప్రతిబింబమువలె, ఆత్మానుభూతి వారికి సులభముగ లభ్యముకాగలదు. ఈ అధ్యాయమున ఆహారము, యజ్ఞము, దానము అనువానిని గూర్చి చెప్పినపుడు వానియొక్క సాత్త్విక, రాజస, తామసరూపములనే పేర్కొని, ఒక్క తపస్సునుగూర్చి వర్ణించునపుడు మాత్రము, అద్దాని సాత్త్విక, రాజస, తామసరూపములనేగాక, తత్సంబంధమైన శారీరక, వాచిక, మానసిక తపస్సులమగూడ వక్కాణించిరి. ఉపాధియందలి (ఇంద్రియాదులందలి) మాలిన్యములను బాగుగ తపింపజేసి వానిని తొలగించుటయే తపస్సు. అదియే మోక్షమువకు హేతువు. పరమార్థసాధనలలో అది చాల ప్రధానమైనది. అందువలనే కాబోలు గీతాచార్యులు తపస్సును గుఱించి చెప్పినపుడు అన్నిటి వలె సామాన్యముగ చెప్పక ప్రత్యేకించి మఱల మూడువిధములుగ చెప్పిరి. జనులలో కొందఱు తపస్సుమాటు వినగనే భీతిల్లుచుందురు. ఎండలో, వానలో బాధ పెందుటయే తపస్సని వారిభావము. కాని శ్రీకృష్ణపరమాత్మ తపస్సును గూర్చి యిచట గావించిన వివరణమును, వ్యాఖ్యను పరిశీలించినచో ఇక వారట్టి భీతిపెందనవసరములేదని స్పష్టముకాగలదు. భయంకరములైన తపస్సులను గూర్చిన ప్రస్తావనయే ఇచట లేదు. కాబట్టి సులభసాధ్యములై, పర్యవసానము ఆచరణయోగ్యములైనట్టి ఈ త్రివిధతపస్సు అను ప్రతివారును స్త్రీలును, పురుషులును చక్కగ ఆచరించి శరీర వాఙ్మనంబులను శుద్ధమొనర్చుకొని మోక్షభాగులు కావలయును.

ఈ శ్లోకమునందు శారీరక (శరీరసంబంధమైన) తపస్సు చెప్పబడినది. ఇందు ఐదు సాధనలు వచింపబడినవి. (1) మొట్టమొదట పెద్దలం పేవనము, పూజనము పేర్కొనబడినది (దేవద్విజగురుప్రాజ్ఞ పూజనమ్). పెద్దలను, బ్రాహ్మణోత్తములను పూజించుటవలన, పేవించుటవలన రెండు విధములైన ఫలితములు పొందుటకు కలుగగలవు. అవియేవియనిన — (1) వారియొక్క అనుగ్రహము పొందుట (2) తనయొక్క అహంకారము, అభిమానము శమించుట. అధ్యాత్మమార్గమున పరమేశ్వరుని యొక్కయు, సద్గురువియొక్కయు, మహాత్ముయొక్కయు అనుగ్రహములేనిచో దుస్తరమగు మాయ ఎవరికిని దాటి పోనొందదు. ప్రతిబంధకములు తొలగవు. అత్తవే మనము పరమార్థరంగమున ముందుకు మనము సాగిపోవుము. కాబట్టి వారియొక్క పూజా, సేవాదులచేతను, వారియెడల వినయవిధేయతలను చూపుటవలనను, వారి అనుగ్రహమును, ఆశీర్వాదమును ఎట్టిన పెంపొందించవలెను. వారి కటాక్షము ముముక్షువులకు అపారమగు మేలును చేకూర్చగలదు. ఇంతియేకాదు. పెద్దలను పేవించుటవలన మనజీవనమున తన యందలి అహంకారము, గర్వము, అభిమానము శీఘ్రముగ శమించి పోగలదు. కాబట్టి ముముక్షువున కీ సాధన చాల అవసరమైయున్నది. అందులకే కాబోలు భగవానుడు మొట్టమొదట దానినే వక్కాణించిరి.

'ద్విజ' — ద్విజులనగా రెండవజన్మయెత్తినవారు; అనగా పుట్టుకతో వచ్చిన జన్మకాక, సంస్కారముచే, సాధనచే వచ్చిన రెండవజన్మకలవారని అర్థము. అజ్ఞానమును ఛేదించి, లేక అజ్ఞానముతో గూడిన పాతశరీరమును, పాతమనస్సును వదలిపేసి బ్రహ్మజ్ఞానముతో గూడిన నూతన శరీరమనంబులను పొందినవారని భావము. వారి జీవితము పూర్వజీవితమువలె నుండదు. వారియందు బ్రహ్మతేజస్సు ప్రకాశించుచుండును.

'ప్రాజ్ఞ' — ప్రజ్ఞకలవాడు ప్రాజ్ఞుడు. జ్ఞానియని అర్థము. 'ప్రజ్ఞానం బ్రహ్మ' అను మహావాక్యమందు తెలుపబడిన బ్రహ్మరూపమగు ప్రజ్ఞను, చిద్వస్తువును ఎఱుఁగువారే ప్రాజ్ఞులనియు చెప్పవచ్చును. అట్టి ప్రాజ్ఞులను, మహనీయులను సత్కరించుట, పూజించుట ఒక విధమైన తపస్సనియే ఇట చెప్పబడినది.

'శౌచమ్' — మనశ్శుద్ధి, శరీరశుద్ధి, వసిసరశుద్ధి — మూడును అవసరములే. తన మనస్సు, తన శరీరము, తానుండుచోటు —మూడిటిని శుద్ధముగా నుంచుకొనవలెను. మురికితావులందుండువారికి ఆరోగ్యము చెడుటయేగాక 'మురికి' భావములుగూడ గలుగుచుండును. మలినశరీరముగలవానికి స్వాస్థ్యము చెడుటచే నిష్ఠకు విఘ్నములు కలుగును. ఇక మలినమనస్సుగలవారికి అసలు దైవమార్గమే గోచరింపకుండును. కాబట్టి సాధకుడు కడుజాగరూకుడై శుచిత్వమును లెస్సగ సంపాదించవలెను. ఊడ్చిశుద్ధముచేయుటద్వారా పరిసరమును, స్నాన సాత్త్వికాహారాదులద్వారా శరీరమును, మలినసంకల్పత్యాగముద్వారా, దైవసంకల్పములను చేర్చుటద్వారా మనస్సును శుచివంతముగ గావించుకొనవలెను.

'ఆర్జవమ్' — ఋజుత్వము — కుట్ర, కపటము, కౌటిల్యము లేకుండుట — పాపమువలె వక్రత గలిగియుండువానియందు విషము (పాపము, అజ్ఞానము) ఉండియేయుండును. కావున తలంపునందు, వాక్కునందు, క్రియయందు ఒకే విధమైన ప్రవర్తన గలిగియుండవలెను. శరీరవాఙ్మనంబులలో ఏకరీతివర్తింపవలయును. 'వక్ర' వ్యవహారము మానవలెను.

'బ్రహ్మచర్యమ్' — త్రికరణములతో బ్రహ్మచర్యమును శీలించుట ఒక మహాతపస్సని భగవానుడు చెప్పుచున్నారు. బ్రహ్మచర్యమనగా విషయదోషము, కామభావన, కామవ్యవహారము లేకుండుట; మఱియు బ్రహ్మమును గూర్చి చింతించుట. అన్ని సాధనలకును బ్రహ్మచర్యము పునాదివంటిది. కనుకనే గీతలో భగవాను డచటచట అద్దానిని ప్రోత్సహించుచువచ్చిరి. దీనివిషయమై అశ్రద్ధవహించినచో మనుజుడు పరమార్థపథమున ఉన్నతిని బడయజాలడు. అధ్యాత్మసాధనమున బ్రహ్మచర్యము కీలకస్థానము ఆక్రమించు కొనియున్నది(Main-Switch).

'అహింస' — శరీరవాఙ్మనంబులచే ఏ ప్రాణికిని అపకారము చేయకుండుట. (అజ్ఞానముగలిగియున్నచో తన ఆత్మను తాను హింసించుకొనివట్లగునుగావున, అజ్ఞానమునుతొలగించి, జ్ఞానసముపార్జనము గావించుటద్వారా ఆత్మహింసను త్యజించుటయు అహింసయే యగును. అయితే యిది అహింసయొక్క మహోన్నతమగు రూపమని యెఱుఁగవలెను.

ప్ర:- శరీరతపస్సనగా నేమి?

ఉ:- (1) దేవతలు, గురువులు, బ్రహ్మనిష్ఠులు, ప్రాజ్ఞులగు మహనీయులు (జ్ఞానులు, పెద్దలు) – వీరిని పూజించుట (2) బాహ్యాభ్యంతరశుచిత్వము (3) ఋజుత్వము (4) బ్రహ్మచర్యము (5) అహింస — వీనివి గలిగియుండుట శరీరతపస్సని చెప్పబడును.

అ॥ వాచికతపస్సును గూర్చి చెప్పుచున్నారు –

15. అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్
స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయం తప ఉచ్యతే. 15

టీక:- అనుద్వేగకరమ్ = ఇతరుల మనస్సునకు బాధగలిగింపనిదియు, సత్యమ్ = సత్యమైనదియు, ప్రియహితమ్ చ = ప్రియమైనదియు, మేలుగలిగించునదియు (అగు), వాక్యమ్ = వాక్యమున్న, స్వాధ్యాయాభ్యసనమ్ చ ఏవ = వేదాదులయొక్క అధ్యయనమును అభ్యసించుట (వేదము, ఉపనిషత్తులు, భగవద్గీత, భారతము, భాగవతము, రామాయణము, యోగవాసిష్ఠము మున్నగువానిని అధ్యయనముచేయుట, ప్రణవాది మంత్రములను జపించుట), యత్ = ఏదికలదో, (తత్ = అది), వాఙ్మయమ్ = వాక్కునకు సంబంధించిన (వాచిక), తపః (ఇతి) = తపస్సని, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా:- ఇతరుల మనస్సునకు బాధగలిగింపనిదియు, సత్యమైనదియు, ప్రియమైనదియు, మేలు గలిగించునదియునగు వాక్యమును, వేదాదులయొక్క అధ్యయనమును అభ్యసించుట* (వేదము, ఉపనిషత్తులు, భగవద్గీత, భారతము, భాగవతము, రామాయణము, యోగవాసిష్ఠము మున్నగువానిని అధ్యయనముచేయుట, ప్రణవాది మంత్రములను జపించుట) వాచిక తపస్సని చెప్పబడుచున్నది.

వ్యాఖ్య:- 'అనుద్వేగకరం వాక్యమ్' — ఉచ్చరింపబడు వాక్యము వరుల మనస్సునకు నొప్పిగలుగజేయరాదు. మఱియు అది సత్యమై (యథార్థమై) యుండవలెను. సత్యవాక్కు అయినప్పటికిని దానిని వరుషముగ, అప్రియముగ పలుకరాదు. ఇతరులకు ప్రియముగ, హితముగ నుండవలెను.

'స్వాధ్యాయాభ్యసనమ్' — 'అభ్యసనమ్' అని చెప్పనందువలన అట్టి స్వాధ్యాయమును లెస్సగ అభ్యాసము చేయవలెనని, ప్రతిరోజు దానిని సాధించవలెనని స్పష్టమగుచున్నది. 'ధ్యానముగదా ప్రధానము, శాస్త్రాభ్యాసమెందులకు?' అని పలుకువారి కిచట చక్కని సమాధానమును భగవాను డొసంగిరి. ధ్యానమే ముఖ్యమైనప్పటికిని విరామసమయములందు శాస్త్రాదులను పరిశీలించుట, అధ్యయనముచేయుట, నిష్ఫకు గాలి

* వేదాన్త శతరుద్రియప్రణవాది జపం బుధాః
నిత్యశుద్ధికరం పుంసాం స్వాధ్యాయం పరిచక్షతే.

తోడైనట్లు, అతని ధ్యానాదులకు చాల సహాయకారిగానుండునవి యెఱుంగవలెను. ఇట్టి అధ్యయనము చేతను, ప్రణవాదిమంత్రముల జపముచేతను, సత్యవాక్కుచేతను వాక్ — శుద్ధియు కలుగగలదు.

ప్ర:- వాచికతపస్సు అనగా నేమి?

ఉ:- (1) వరులకు నొప్పిగలుగజేయనిదియు, సత్యమైనదియు, ప్రియముగను, హితముగ నుండునదియునగు వాక్కున్ను (2) వేదాదుల అధ్యయనమున్ను వాచికతపస్సని చెప్పబడును.

అ॥ ఇక మానసిక తపస్సును గూర్చి వచించుచున్నారు –

16. మనః ప్రసాదస్సౌమ్యత్వం మౌనమాత్మవినిగ్రహః
భావసంశుద్ధిరిత్యేతత్తపో మానసముచ్యతే. 16

టీక:- మనః ప్రసాదః = మనస్సును నిర్మలముగా నుంచుట (కలతనొందనీయక స్వచ్ఛముగా నుంచుట), సౌమ్యత్వమ్ = ముఖప్రసన్నత్వము (క్రూరభావము లేకుండుట), మౌనమ్ = భగవంతుని గూర్చిన, సత్ప్రవర్తననుగూర్చిన మననము గలిగియుండుట, అనగా ఆత్మధ్యానాదులందు చిత్తమును నిలుపుట [లేక దృశ్యసంకల్పము లెవ్వియులేక ఆత్మయందే స్థితిగలిగియుండుట అను (వాఙ్మానసాహిత) మనోమౌనము], ఆత్మవినిగ్రహః = మనస్సును లెస్సగ నిగ్రహించుట, భావసంశుద్ధిః = పరిశుద్ధమగు భావము గలిగియుండుట (మౌనము మున్నగునవి లేకుండుట), ఇతి ఏతత్ = అనువివి, మానసమ్ = మనస్సంబంధమైన, తపః = తపస్సని, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా:- మనస్సును నిర్మలముగానుంచుట (కలతనొందనీయక స్వచ్ఛముగానుంచుట), ముఖప్రసన్నత్వము (క్రూరభావము లేకుండుట), పరమాత్మనుగూర్చిన మననము (దైవధ్యానము) గలిగియుండుట [లేక, దృశ్యసంకల్పము లెవ్వియు లేక ఆత్మయందే స్థితిగలిగియుండుట, అను (వాఙ్మానసాహిత) మనోమౌనము], మనస్సును బాగుగ నిగ్రహించుట, పరిశుద్ధమగు భావము గలిగియుండుట (మౌనము మున్నగునవి లేకుండుట) అనువివి మానసిక తపస్సని చెప్పబడుచున్నది.

వ్యాఖ్య:- 'మనః ప్రసాదః' — మనస్సు తేటగా, నిర్మలముగా, కలతనొందకుండ నుండవలెను. మనస్సునందు రజోగుణ, తమోగుణములయొక్క సంపర్కమున్నచో, అది చంచలముగానో, మత్తుగానో యుండును. కావున సత్త్వగుణమును, విశుద్ధసత్త్వగుణము నాశ్రయించి మనస్సును నిర్మలముగా నుంచుకొనవలెను. చిల్లగింజ అరగదీసి నీటిలోకలిపినచో మురికియంతయు క్రిందకుజని నీరు తేటగానుండునట్లు, భక్తి జ్ఞాన వైరాగ్యాదులచే మనోమాలిన్యమును రహితమొనర్చి చిత్తమును నిర్మలముగా జేయవలెను. ఇదియే

మనఃప్రసాదము, మానసిక తపస్సు. ఇట్టి మనఃప్రసాదమును స్వీకరించినవాడు మఱల బంధమున బొందనేరడు.

'సౌమ్యత్వమ్' — అంతఃకరణవృత్తి సామాన్యముగ ముఖమునందు ప్రతిబింబించుచుండును. ముఖము సౌమ్యముగా, వికారముగానున్నచో దానినిబట్టి చిత్తవృత్తియు నిర్మలముగా, నిశ్చలముగా, సౌమ్యముగా నున్నదని ఊహించవచ్చును. అట్టి సౌమ్యస్థితి గలిగియుండుటయు మానసిక తపస్సేయగును.

'మౌనమ్' — 'వాఙ్మౌనము, మనోమౌనము' అని మౌనము రెండు విధములు. ఇచట మౌనమున మానసిక తపస్సునందు చెప్పఁబడిన మానసిక మౌనమే ఇచట విశిష్టమని తెలియుచున్నది. అయితే వాఙ్మౌనము మనోమౌనమునకు సహాయకారిగా నుండగలదు. కాబట్టి అదియు అభ్యసించవలసినదే. అయితే మనోమౌనమునకై యత్నింపక కేవలము వాఙ్మౌనముమాత్రము గలిగియున్నచో అత్తఱి మనస్సు అనేక సంకల్పములతో గూడుకొని చంచలమైయుండుటవలన – ఆ మౌనమువలన ఎక్కువ ప్రయోజనముండదని ఈ సందర్భమున గ్రహించవలసియున్నది. మౌనమునకు ముఖ్యార్థము మనోవృత్తుల నిశ్చలత్వము, దృశ్యసంకల్పరాహిత్యమేయగును. కనుకనే మౌనమును భగవానుడు వాచిక తపస్సులో చేర్చక మానసిక తపస్సులో చేర్చుట సంభవించినది. కాబట్టి మనోమౌనమే సర్వులకును ముఖ్యమైనదనియు, వాఙ్మౌనము దానికి సహాయభూతముగ మండునదనియు నెఱుఁగవలెను.

'ఆత్మవినిగ్రహః' — ఇచట 'ఆత్మ' అను పదమువకు మనస్సని, ఇంద్రియములని యర్థము. నిగ్రహమని చెప్పక వినిగ్రహమని చెప్పుటవలన సామాన్యనిగ్రహము చాలదనియు, ఇంద్రియ మనంబులను లెప్పగ నిగ్రహించవలెననియు తెలుచున్నది. అట్లే 'భావసంశుద్ధి' అను పదమునందును, శుద్ధి అని చెప్పక 'సంశుద్ధి' అని చెప్పుటవలన భావమందు పరిపూర్ణమగు శుద్ధత్వము గలిగియుండవలెనని స్పష్టమగుచున్నది. జ్ఞానసిద్ధికి భావశుద్ధి అవసరము. అనగా ఆత్మానుభూతికి భావనిర్మలత్వము అత్యంతావశ్యకమైయున్నది. నిర్మలజలమందు సూర్యుడు దేదీప్యమానముగ ప్రకాశించునట్లు శుద్ధహృదయమున ఆత్మభాస్కరుడు చక్కగ భాసించును. కాబట్టి మనస్సునందు, భావములందు ఏలాటి దృశ్యదోషము, అపవిత్రత చేరకుండ బహుజాగరూకతతో జూచుచుండవలెను.

ప్రశ్న:- మానసికతపస్సు అనగా నేమి?

ఉత్తరము:- (1) మనస్సు నిర్మలముగా నుండుట (2) ముఖమందు ప్రసన్నత్వము గలిగియుండుట (3) మౌనము (ఆత్మనుగూర్చిన మననము, లేక దృశ్యసంకల్పరాహిత్యపూర్వకమగు ఆత్మస్థితి) — అనునిది మానసిక తపస్సని చెప్పఁబడును.

అ॥ ఇంతదనుక శారీరక, వాచిక, మానసిక తపస్సులనుగూర్చి చెప్పి, ఇక సాత్త్విక, రాజసిక, తామసిక తపస్సులను వివరించుచున్నారు —

17. శ్రద్ధయా పరయా తప్తం తపస్తత్త్రివిధం నరైః
అఫలాకాంక్షిభిర్యుక్తైః సాత్త్వికం పరిచక్షతే. 17

టీక:- అఫలాకాంక్షిభిః = ఫలాపేక్ష లేనివారును, యుక్తైః = విశ్వలచిత్తులును (లేక దైవభావప తోగూడియున్నవారును) అగు, నరైః = మనుజులచే, పరయా = అధికమైన, శ్రద్ధయా = శ్రద్ధతో, తప్తమ్ = ఆచరింపబడినదైన, తత్ త్రివిధమ్ = (పైన తెలుపబడిన) ఆ మూడువిధములైన, తపః = తపస్సును, సాత్త్వికమ్ = సాత్త్వికమైనదిగా, పరిచక్షతే = (పెద్దలు) చెప్పుచున్నారు.

తా:- ఫలాపేక్ష లేనివారును, విశ్వలచిత్తులును (లేక, దైవభావనాయుక్తులును) అగు మనుజులచే అధికమగు శ్రద్ధతో ఆచరింపబడినట్టి ఆ (పైనదెలిపిన శారీరక, వాచిక, మానసికము లను) మూడు విధములైన తపస్సును సాత్త్వికమని (సాత్త్వికతపస్సని) (పెద్దలు) చెప్పుచున్నారు.

వ్యాఖ్య:- 'శ్రద్ధయా' అన్న పదమునకు 'పరయా' అను విశేషణమును చేర్చుట వలన సామాన్యశ్రద్ధ చాలదనియు, మిక్కుటమైన శ్రద్ధ, లేక ఉత్తమమైనశ్రద్ధ అవసర మని విదితమగుచున్నది. ఏలయనగా సాధకునకు మధ్యమధ్య ఏవైన అంతరాయములు గలిగినచో అల్పమగు శ్రద్ధ చలించిపోవచ్చును. అందుచే అపరిమితమగు శ్రద్ధతో, విశ్వాసముతో, పట్టుదలతో గూడుకొనియున్నప్పుడు మాత్రమే మాయను దాటఁగలుగును.

'నరైః' — ఇచట నరులు అని చెప్పబడినదే కాని జాతిమతకులాదు లెవ్వియు పేర్కొన బడలేదు. కావున మానవులందఱును పరమార్థలక్ష్యమును సాధించుటకు, భగవంతుని అన్వేషించుటకు అర్హులేయని గీతాచార్యులు తేల్చిచెప్పిరి.

'యుక్తైః' — భగవంతునితో, ఆత్మతత్త్వముతో, పరమార్థసాధనతో కూడిక (యోగము) కలవారు, ప్రాపంచికదృశ్యజాలముతో కూడిక తగ్గించుకొని, భగవద్ధ్యాన పరులై యుందువారు, నిశ్చలచిత్తులు యుక్తులనబడుదురు.

దీనినిబట్టి సాత్త్వికతపస్సు నాచరించువారు మూడు సద్గుణములు గలిగియుండవలెనని తెలుచున్నది. అవి యేవియనిన – (1) వారు పరమశ్రద్ధతో గూడియుండవలెను (2) ఫలమును గోరక కర్మలనుచేయవలెను (3) విశ్వలచిత్తము, లేక భగవద్ధ్యానపరత్వము గలిగియుండవలెను — ఇట్టి ఉత్తమ స్వభావములు గలిగి పైనదెల్పిన త్రివిధ (శారీరక, వాచిక, మానసిక) తపస్సుల నాచరించుచో అది సాత్త్విక తపస్సనబడును.

ప్ర:- పాత్త్వికతపస్సునగా నెట్టిది?

ఉ:- (1) అత్యంతశ్రద్ధతో (2) ఫలాభిసారహితముగ (3) విశ్వసించిత్తుడై (లేక, దైవధ్యానరుడై) సైవ చెసిన త్రివిధతపస్సులను చేయుటయే పాత్త్వికతపస్సనబడును.

అ॥ రాజసిక తపస్సునుగూర్చి చెప్పుచున్నారు —

18. సత్కారమానపూజార్థం తపో దంభేన చైవ యత్
క్రియతే తదిహ ప్రోక్తం రాజసం చలమధ్రువమ్. 18

టీక:- సత్కారమానపూజార్థమ్ = ఇతరులచే తాను సత్కరింపబడవలెనని, గౌరవింపబడవలెనని, పూజింపబడవలెనని, దంభేన చ ఏవ = డంబముతో మాత్రమే, యత్ = ఏ, తపః= తపస్సు, క్రియతే = చేయబడుచున్నదో, తత్ = అది, చలమ్ = అస్థిరమై, అధ్రువమ్ = అనిశ్చితమైనట్టి ఫలములగలదై, రాజసమ్ = రాజసతపస్సని, ఇహ = ఈ ప్రపంచమందు, ప్రోక్తమ్= చెప్పబడినది.

తా:- ఇతరులచే తాను సత్కరింపబడవలెనని, గౌరవింపబడవలెనని, పూజింపబడవలెనని డంబముతోమాత్రమే చేయబడు తపస్సు అస్థిరమై, అనిశ్చితమైనట్టి ఫలములగలదై (లేక చపలమైనట్టి రూపములగలదై) ఈ ప్రపంచమున రాజస తపస్సు అని చెప్పబడినది.

వ్యాఖ్య:- కొందఱు తమ తపస్సునుజూచి ఇతరులు తమ్ము సత్కరించెదరను భావముతో తపస్సుచేయ నారంభింతురు. అది సదుద్దేశ్యముతోను, హృదయపూర్వక ముగను, భక్తిశ్రద్ధలతోను చేయబడు తపస్సుకాదుగనుక, డంబముకొఱకే చేయబడునది గనుక స్థిరమైయుండదు. దాని ఫలితమున్ను అట్లే చపలముగ, అనిశ్చితముగ నుండును. కావున విజ్ఞులిద్దాని మనసరించరాదు.

ప్ర:- రాజసతపస్సు ఎట్టిది?

ఉ:- సత్కారమానపూజాదులకొఱకై డంబముతో చేయబడునది రాజసతపస్సనబడును.

ప్ర:- అది యెట్టి ఫలితము గలిగియుండును? ఎట్టి స్వరూపము గలిగియుండును?

ఉ: అస్థిరమై, అనిశ్చితమైనట్టి ఫలము గలిగియుండును. చంచల, అనిశ్చితస్వరూపము గలిగియుండును.

అ॥ ఇక తామసిక తపస్సును గుఱించి తెలుపుచున్నారు —

19. మూఢగ్రాహేణాత్మనో యత్పీడయా క్రియతే తపః
పరస్యోత్సాదనార్థం వా తత్తామసముదాహృతమ్. 19

టీక:- యత్ తపః = ఏ తపస్సు, మూఢగ్రాహేణ = మూర్ఖపు పట్టుదలతో, ఆత్మనః పీడయా = తన శరీరమును (శుష్కోపవాసాదులచే) బాధించుకొనుటచేగాని, పరస్య = ఇతరుని యొక్క, ఉత్సాదనార్థం వా = నాశముకొఱకుగాని, క్రియతే = చేయబడుచున్నదో, తత్ = అది, తామసమ్ = తామస తపస్సని, ఉదాహృతమ్ = చెప్పబడినది.

తా:- మూర్ఖపుపట్టుదలతో తన శరీరమును (శుష్కోపవాసాదులచే) బాధించు కొనుటద్వారాగాని, లేక ఇతరులను నాశనముచేయవలెనన ఉద్దేశ్యముతోగాని చేయబడు తపస్సు తామసిక తపస్సని చెప్పబడినది.

వ్యాఖ్య:- 'మూఢగ్రాహేణ' — (మూర్ఖపుపట్టుదలతో) — పట్టుదల మంచిదేకాని అది వివేకముతో గూడినపుడే సత్ఫలముల నొసంగగలదు. మూర్ఖపుపట్టుదలల వలన ప్రయోజనములేదు.

'ఆత్మనో యత్పీడయా' - కొందఱు మూర్ఖపు పట్టుదలతో శుష్కోపవాసాదుల ద్వారా తమ శరీరమును బాధించుకొనుచు తపస్సు చేయుదురు. తపస్సుగాని, ఉపవాసముగాని మంచివే అయినను కొంత వివేకమును వానికి తోడించినపుడే అవి శోభించును. లేకున్న మనుజుడు వక్రమార్గమున జను ప్రమాదముకలదు అట్టి వివేకములేని కారణముచేతనే కొందఱు ఇతరులను నాశమొనర్చుటకుగాను తపస్సుచేయుచుందురని ఇట చెప్పబడినది. ఈ ప్రకారముగ వారు తపస్సును పాదవమును దుర్వినియోగపఱచుకొనుచున్నారు. దీనికంతటికిని మూఢత్వమే కారణము. కావున దానిని పోగొట్టుకొని రాజస, తామస తపస్సుల నాశ్రయింపక తమకున్న యా పట్టుదలను సన్మార్గమున వినియోగించి, దైవప్రాప్తికై పాత్త్విక తపస్సునే ఆశ్రయించి తరించవలయును.

ఈ శ్లోకముద్వారా ఈ క్రింది యంశములు తెలుచున్నవి—

1. మూర్ఖపుపట్టుదల వనికిరాదు. 2. శుష్కోపవాసాదులద్వారా తన శరీరమును గాని, మనస్సునుగాని బాధించుకొనగూడదు. 3. పరప్రాణికి కీడుచేయరాదు.

ప్ర:- తామసిక తపస్సు ఎట్టిది?

ఉ:- (1) మూర్ఖపుపట్టుదలతో తన శరీరమును బాధపెట్టుట ద్వారాగాని (2) ఇతరులను నాశమొనర్పవలెనను ఉద్దేశ్యముతోగాని చేయబడు తపస్సు తామసిక తపస్సనబడును.

అ॥ ఇక నివుడు దానములను గూర్చి చెప్పదలంచి మొట్టమొదట సాత్త్వికదాన మెట్టిదో తెలుపుచున్నారు—

20. దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్. 20

టీక:- దాతవ్యమ్ ఇతి = ఇవ్వవలసినదేయను నిశ్చయముతో, యత్ దానమ్ = ఏ దానము, దేశే = (పుణ్య) ప్రదేశమందును, కాలే చ = (పుణ్య) కాలమందును, పాత్రే చ = యోగ్యునియందుమ, అనుపకారిణే = ప్రత్యుపకారముచేయ శక్తిలేనివానికొఱకు, దీయతే = ఇవ్వబడుచున్నదో, తత్ దానమ్ = ఆ దానము, సాత్త్వికమ్ (ఇతి) = సాత్త్వికమని, స్మృతమ్ = తలంపబడుచున్నది.

తా:- ఇవ్వవలసినదే యను నిశ్చయముతో ఏదానము పుణ్యప్రదేశమందును, పుణ్య కాలమందుమ, యోగ్యుడగువానికి మఱియు ప్రత్యుపకారముచేయ శక్తిలేనివానికొఱకు ఇవ్వబడుచున్నదో అది సాత్త్వికదానమని చెప్పబడుచున్నది.

వ్యాఖ్య:- 'దాతవ్యమితి' — ప్రతివాడును దానముచేయుట తన ధర్మమని తలంచి దానము చేయవలెను. అంతియేకాని ఒకరిమెప్పుకొఱకుగాని, ప్రతిఫలాపేక్ష చేగాని చేయ రాదు. 'నీవేల దానము చేయుచున్నా'వని యెవరైన దాత నడిగినచో 'ఇది నాధర్మము. నేను దానము చేయవలసినదే ('దాతవ్యమ్'). కాబట్టి చేయుచున్నాను' అనియే సమా ధానము చెప్పవలయును. వాస్తవముగ త్యాగముచేయుట, దానముచేయుట తపమేలు కొంకే యగును. ఒకరికి ఉపకారము చేసినను అదియు (పుణ్యప్రాప్తిఫలమ) తనకు తాము చేకొను ఉపకారమే యగును. కావున దానముచేయువారు తామేదో ఒకరి నుద్ధ రించితిమని తలంచుటకంటె ఆ దానక్రియచే తమ్ముతాము ఉద్ధరించుకొనినవారైరని భావించుట యుత్తమము.

'అనుపకారిణే' — అని చెప్పినందువలన, ప్రత్యుపకారము చేయలేనివారికి, బీద వారికి, ఆశక్తులకు, వికలాంగులకు, దరిద్రనారాయణులకు చేయు దానము ఉత్కృష్టమని తెలుపుచున్నది. మఱియు శక్తిగలవారికి, ప్రత్యుపకారము చేయగల సమర్థతగలవారికి దానముచేయుట అంత ఉత్తమమైనదిగాదనియు ఈ పదముద్వారా సూచితమగుచున్నది.

'దేశే' - అనగా పుణ్యక్షేత్రమందు, తీర్థాదులందు, పవిత్ర ఆశ్రమాదులందు లేక పవిత్రమైనట్టి, దైవసంబంధయుతమైనట్టి ఏ ప్రదేశమందైనను అని యర్థము. 'కాలే' యనగా గ్రహణము, సంక్రాంతి, లేక ఏదైన పుణ్యకార్యసందర్భము - ఇత్యాదిరూపమగు పవిత్రకాలమునందు అని యర్థము. 'పాత్రే' యనగా యోగ్యతగలవానికి, తగినవానికి అని యర్థము. పాత్రతనెఱిగి దానముచేయుడని పెద్దలు చెప్పుదురు. అపాత్రునకు దానముచేసినచో దాతకు ఉత్తమఫలము చేకూరదని భావము.

ప్ర:- సాత్త్వికదానమనగా నెట్టిది?

ఉ:- 'దానముచేయవలసినదే' అని నిశ్చయించుకొని (1) ప్రత్యుపకారము చేయలేనివారికి, బీదలకు, అనాథులకు (2) దేశ, కాల, పాత్రతలనుజూచి చేయబడు దానము సాత్త్వికమని చెప్పబడును.

అ॥ రాజసదానమును వేర్కొనుచున్నారు—

21. యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః
దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్. 21

టీక:- ప్రత్యుపకారార్థం = ప్రత్యుపకారముకొఱకుగాని, పునః = మఱల, ఫలమ్ = ఫలమును, ఉద్దిశ్యవా = ఉద్దేశించికాని, పరిక్లిష్టమ్ చ = మనఃక్లేశముతో (అతి కష్టముతో) గాని, యత్ తు = ఏదయితే, దీయతే = ఈయబడుచున్నదో, తత్ దానమ్ = ఆ దానము, రాజసమ్ (ఇతి) = రాజసదానమని, స్మృతమ్ = తలంపబడుచున్నది.

తా:- ప్రత్యుపకారముకొఱకుగాని, లేక ఫలము నుద్దేశించిగాని లేక మనఃక్లేశముతో (అతికష్టముతో) గాని ఇవ్వబడు దానము రాజసదానమని చెప్పబడుచున్నది.

వ్యాఖ్య:- ప్రత్యుపకారము కోరి చేయు దానము ఉత్తమమైనదికాదని నుడువు చున్నారు. ప్రత్యుపకార మభిలషించి చేయు దానము బజారులోని వ్యాపారవిధానమే (Shop-keeping) కాగలదు. ఇచ్చిపుచ్చుకొను పద్ధతి అంత శ్రేష్ఠమైనదికాదు. అది రాజ సదానపద్ధతియే యగును. మఱియు తపకేదియో మున్ముందు వరలోకాదులందు ఫలము కలుగునని ఆశించి చేయుదానము, అనగా ఫలాపేక్షతో చేయు దానమున్ను ఉత్తమ మైనదికాదు. నిష్కామముగా, భగవత్ప్రీత్యర్థముగా చేయుదానమే సుశోభనమైనది.

'పరిక్లిష్టమ్' - కొందఱు దానము చేయునపుడు 'అయ్యో! ఈ వస్తువు పోవు చున్నదే' యని మనస్సులో బాధపడుచుందురు. మఱికొందఱు ఇతరుల బలవంత ముచే దానము చేయుచుందురు. అట్లు క్లేశముతో దానమొసంగుట ఉత్తమపద్ధతికాదు. అట్టిది వస్తుప్రియోజనమునున్ను గలుగజేయజాలదు. దానముచేయుట తనకర్తవ్యమని, (ధర్మమని) భావించి ఐచ్ఛికముగ, ఆనందముతో ఒకరికిచ్చుటయే సాత్త్వికదానము. తదితరము రాజస, తామస, దానములే యగును. కావున విజ్ఞుడు సాత్త్వికదానమునే అవలంబించుటకై.

---

* తత్ దానమనుదాహృతమ్ - పాఠాంతరము.

ప్ర:- రాజసదాన మెట్టిది?

ఉ:- (1) ప్రత్యుపకారముకొఱకుగాని (2) ఫలమునుగోరికాని (3) మనస్సునందు బాధ పడుచుగాని చేయుదు దానము రాజసదానమనబడును.

అ॥ ఇక తామస దానమునుగూర్చి వచించుచున్నారు—

22. అదేశకాలే యద్దానమపాత్రేభ్యశ్చ దీయతే
అసత్కృతమవజ్ఞాతం తత్తామస ముదాహృతమ్. 22

పదా:- అదేశకాలే = దానమునకు తగని (అపవిత్రములగు), దేశ, కాలములందు, అపాత్రేభ్యః చ = పాత్రులు (అర్హులు) కానివారికొఱకును, అసత్కృతమ్ = సత్కారశూన్యముగను, అవజ్ఞాతమ్ = అమర్యాదతోను (అవమానముచియు), యత్ దానమ్ = ఏ దానము, దీయతే = ఒసంగబడుచున్నదో, తత్ = అది, తామసమ్ (ఇతి) = తామసదానమని, ఉదాహృతమ్ = చెప్పబడినది.

తా:- దానమునకు తగని (అపవిత్రములగు) దేశకాలములందును, పాత్రులు (అర్హులు) కానివానికొఱకును, సత్కారశూన్యముగను, అమర్యాదతోను ఇవ్వబడు దానము తామస దానమని చెప్పబడును.

వ్యాఖ్య:- దానము చేయువపుడు సత్కారభావనతో, మర్యాదతో, ఆదరముతో చేయవలెనేకాని, తిరస్కారభావముతోగాదు. అనాదరభావముతో 'పో! తీసికొని పో!' అని డబ్బు మున్నగువానిని విసిరివేయరాదు. తీసుకొనుము ఇవ్వరాదు. అదియంతయు తామసలక్షణమేయగును. అట్టి తామసదానమువలన దానఫలితము ఎంతయో తగ్గిపోవును. లేక అసలు లేకుండను పోవచ్చును. ఏలయనగా అశ్రద్ధతో ఇవ్వబడు వస్తువు ఇవ్వబడినదానితోనే సమానమని భగవానుడీ యధ్యాయమందే కట్టకడకు చెప్పబోవుచుండు - (అశ్రద్ధయా హుతం దత్తం . . . అసదిత్యుచ్యతే); కాబట్టి ఇట్టిదానము నెవరును ఆశ్రయించరాదు. పాత్రోచితదానమునే ఆశ్రయించవలెను.

ప్ర:- తామసదాన మెట్టిది?

ఉ:- (1) దేశకాలపాత్రలు చూడకుండ చేయబడునదియు (2) సత్కారపూర్వకముగ చేయబడనిదియు (3) తిరస్కారభావముతో చేయబడునదియు నగుదానము తామసదాన మనబడును.

అ॥ బ్రహ్మముయొక్క నామమును గుఱించి ఐదు శ్లోకములద్వారా తెలియజేయుచున్నారు—

23. ఓం తత్సదితి నిర్దేశో బ్రహ్మణస్త్రివిధ: స్మృత:
బ్రాహ్మణాస్తేన వేదాశ్చ యజ్ఞాశ్చ విహితా: పురా. 23

పదా:- బ్రహ్మణ: = పరబ్రహ్మమునకు, ఓమ్ ఇతి = 'ఓమ్' అనియు, తత్ (ఇతి) = 'తత్' అనియు, 'సత్' (ఇతి) = 'సత్' అనియు, త్రివిధ: = మూడువిధములగు, నిర్దేశ: = నామనిర్దేశము (నామములు), స్మృత: = చెప్పబడినది, తేన = దానిచేత, బ్రాహ్మణా: = బ్రాహ్మణులును (బ్రహ్మజ్ఞానులును), వేదా: చ = వేదములును, యజ్ఞా: చ = యజ్ఞములును, పురా = పూర్వము, విహితా: = నిర్మింపబడెను.

తా:- పరబ్రహ్మమునకు 'ఓమ్' అనియు, 'తత్' అనియు, 'సత్' అనియు మూడు విధములగు పేర్లు చెప్పబడినవి. ఈ నామత్రయమువలననే (దానియుచ్చారణచేతనే) పూర్వము బ్రాహ్మణులు (బ్రహ్మజ్ఞానులు), వేదములు, యజ్ఞములు నిర్మింపబడినవి.

వ్యాఖ్య:- పరబ్రహ్మము వాస్తవముగ నామరూపరహితమైనను, భక్తులు ధ్యానించుటకు, చింతించుటకు అద్దానికి నామములు నిర్దేశింపబడెను. అవియే 'ఓమ్' అనియు, 'తత్' అనియు, 'సత్' అనియు చెప్పబడును. అట్టి మంత్రముల చింతనద్వారా, లక్ష్యమగు పరబ్రహ్మమును జనులు చింతనచేయుచున్నారు. సాక్షాత్ పరబ్రహ్మము యొక్క వాచకములు గనుక ఆ మూడునామములకు మహత్తరముగుశక్తి, పవిత్రత గలిగి యున్నది. వేదశాస్త్రాదులం దెల్లెడలను ఈ ప్రణవాది మంత్రములనుగూర్చి విశేషముగ చెప్పబడియున్నది.

'తస్యవాచకః ప్రణవః' — ఆ పరమాత్మయొక్క నామము ఓంకారము—

'తజ్జపస్తదర్థభావనమ్' — "ఆ నామమును జపించుచు దానియర్థమును తెల్సుకొని భావించవలెను" - అని పతంజలి మహర్షియు ఓంకారమహిమనుగూర్చి శ్లాఘించి యున్నారు. కర్మానుష్ఠానమందు ఏవైన లోపములు, విఘ్నములు, దోషములు మున్నగునవి యున్నచో అవియన్నియు పరమపవిత్రములగు ఆ మూడునామముల యొక్క ఉచ్చారణచే నశించిపోవును. కనుకనే ఏ కార్యమును ప్రారంభించినను పెద్దలు ప్రణవోచ్చారణము చేయుదురు. మంత్రములన్నిటిలోను ప్రణవము శిరోమణియై యులరుచున్నది. కనుకనే ప్రతిమంత్రమునకును అదిలో ఓంకారము చేర్చబడుచుండును. అయితే 'ఓం తత్ సత్' అను మంత్రము నుచ్చరించునపుడు అద్దాని అర్థమును భావించుచు దాని వాచ్యరూపమగు పరబ్రహ్మమును చింతనచేయవలెను. భావముతో గూడినపుడుమాత్రమే మంత్రము ఎక్కువగ శక్తివంతమగును.

మఱియు వేదములు, యజ్ఞములు మున్నగునవి ఆ ప్రణవమంత్రోచ్చారణము చేతనే నిర్మింపబడినవని చెప్పబడుటవలన వేదములయొక్క మూలము, బీజము ఓంకారమే (పరబ్రహ్మమే) అయియున్నదని తేలుచున్నది. మఱియు వేదసారమంతయు ఆ ప్రణవమునందే యున్నటుల గోచరమగుచున్నది. కావున వేదసారమగు ఓంకారము నుచ్చరించి భావమును మననముచేసినవారు సమస్త వేదములను ఉచ్చరించినట్లే యగుచున్నది.

'ఓమ్ తత్ సత్' అనుదానికి మఱియొక అర్థమున్ను గలదు. ఓమ్ అనగా పరబ్రహ్మము, తత్ అనగా అది (ఆ పరబ్రహ్మము) ఒకటియే, సత్ = సద్వస్తువు, తక్కినదియగు దృశ్యజగత్తంతయు మిథ్యావస్తువు అని యర్థము. కావున ఈ 'ఓమ్ తత్ సత్' అను మంత్రముయొక్క ఉచ్చారణచేత 'బ్రహ్మసత్యం జగన్మిథ్యా' అను సర్వవేదాంతసిద్ధాంతసారసంగ్రహము ప్రస్ఫుటమగుచున్నది. అట్టి నామోచ్చారణ చేయుచు సద్వస్తువగు బ్రహ్మమును సత్యముగ భావించుచు, మిథ్యాభూతమగు దృశ్యజగత్తును అసత్యముగ తలంచుచు వైరాగ్యభావమును అభివృద్ధివఱచుకొనవలెను. నద్రూపదైవభావనను, ఆత్మభావనను దృఢపఱచుకొనవలెను 'ఓమ్ తత్ సత్' అను మంత్రమువకు ఈక్రింది రెండు అర్థములున్ను చెప్పవచ్చును.

(1) ఓమ్ = పరబ్రహ్మము (కలదు)	(2) తత్ = ఆ
తత్ = ఆ పరబ్రహ్మము	సత్ = సద్వస్తువు
సత్ = నద్రూపమైనది	ఓమ్ = పరబ్రహ్మము

ప్ర:- పరబ్రహ్మమునకు ఎన్ని పేర్లు కలవు? అవియేవి?

ఉ:- మూడుపేర్లు కలవు. అవి క్రమముగ (1) ఓమ్ (2) తత్ (3) సత్ అని చెప్పబడును.

ప్ర:- వానియొక్క మహత్తు యెట్టిది?

ఉ:- వానినుండియే (శీక, వాని నామోచ్చారణచేతనే) పూర్వము (1) బ్రాహ్మణులు (బ్రహ్మజ్ఞానులు) (2) వేదములు (3) యజ్ఞములు సృష్టింపబడినవి.

ప్ర:- కావున బ్రహ్మజ్ఞానులు, వేదములు, యజ్ఞములు — వీనికి మూలమేమి?

ఉ:- ఓంకారమే. (తల్లక్ష్యముగు) పరబ్రహ్మమే.

24. తస్మాదోమిత్యుదాహృత్య యజ్ఞదానతపఃక్రియాః
ప్రవర్తన్తే విధానోక్తా సతతం బ్రహ్మవాదినామ్. 24

టీక:- తస్మాత్ = అందువలన, బ్రహ్మవాదినామ్ = వేదములను బాగుగ వెఱింగినవారియొక్క, విధానోక్తాః = శాస్త్రములందు చెప్పబడిన, యజ్ఞదాన తపఃక్రియాః = యజ్ఞము, దానము, తపస్సు అనెడి కర్మలు, సతతమ్ = ఎల్లప్పుడును, ఓమ్ ఇతి = 'ఓమ్' అని, ఉదాహృత్య = చెప్పి(నపిమ్మట), ప్రవర్తన్తే = ప్రవర్తించుచున్నవి (అనుష్ఠింపబడుచున్నవి).

తా:- అందువలన, వేదములను బాగుగవెఱింగినవారియొక్క శాస్త్రోక్తములగు యజ్ఞ దాన తపఃక్రియలన్నియు ఎల్లప్పుడును 'ఓమ్' అని చెప్పిన పిమ్మటనే అనుష్ఠింపబడుచున్నవి.

వ్యాఖ్య:- 'ఓమ్' 'తత్' 'సత్' అను మూడుపదములలోను మొదటిది యగు 'ఓమ్' అను పదముయొక్క మహిమను వెల్లడించుచున్నారు - పరబ్రహ్ముయొక్క వాచకము (నామము) అయి అతిపవిత్రమై, మహాశక్తివంతమై యులరుచుండుటచే వేదవేత్తలందఱును తాము ప్రారంభించు యజ్ఞ దాన తపస్సులను క్రియలన్నిటియొక్క ఆదియందు ఎల్లప్పుడును 'ఓమ్' అను ఆ ఏకాక్షర ప్రణవమంత్రమును ఉచ్చరించుచున్నారు. అట్లుచ్చరించిన పిదపయే ఆ యా క్రియలను వారు ఉపక్రమించుదురు. [అట్లే ఆ యా క్రియలు సమాప్తమైన వెనుకను మఱల 'ఓమ్' అని (ఆ ప్రణవమును) ఉచ్చరించుచుందురు]. అట్లొనర్చుటవలన ఆ యా క్రియలలో ఏవైనలోపములు, దోషములు ఉన్నచో అన్నియు తన్మంత్రప్రభావమువలన భస్మీభూతములైపోవ ఆ కర్మలు పరిపూర్ణఫలముల నొసంగగలవు.

'సతతమ్' - (ఎల్లప్పుడును) అని చెప్పుటవలన అట్టి వేదవేత్తలు తామాచరించు ఆ యా యజ్ఞదానాది సత్క్రియల ప్రారంభమున ఎల్లప్పుడును ఆ ప్రకారమే ప్రణవోచ్చారణము చేయుదురని స్పష్టమగుచున్నది. ఇంజనువలన రైలువెళ్ళినట్లును, ఒకటి యను సంఖ్యచే ప్రక్కనగల పూర్ణాంకప్పారములు (సున్నలు) అన్నియు శక్తివంతము లగునట్లును, మొదటగల ఓంకారముచే తక్కిన మంత్రములు క్రియలు అన్నియు చైతన్యవంతములు, ప్రతిభావంతములు అగును.

ప్ర:- 'ఓం కారము'యొక్క మహిమను తెలుపుడు?

ఉ:- వేదవేత్తలు తా మాచరించు యజ్ఞ దాన తపఃక్రియలకు మొదట ఎల్లప్పుడును ఓంకారమును ఉచ్చరించియే పిమ్మట ఆ యా క్రియలను చేయుచుందురు.

25. తదిత్యనభిసన్ధాయ ఫలం యజ్ఞతపఃక్రియాః
దానక్రియాశ్చ వివిధాః క్రియన్తే మోక్షకాఙ్క్షిభిః. 25

టీక:- మోక్షకాఙ్క్షిభిః = ముముక్షువులచేత, 'తత్' ఇతి = 'తత్' అని, [ఉదాహృత్య= (బ్రహ్మనామమును) ఉచ్చరించి], ఫలమ్ = ఫలమును, అనభిసన్ధాయ = కోరక, వివిధాః= పలువిధములైన, యజ్ఞ తపః క్రియాః = యజ్ఞములు, తపస్సులు మున్నగుకర్మలు, దాన క్రియాశ్చ = దానరూపములగు కర్మలును, క్రియన్తే = చేయబడుచున్నవి.

తా:- అట్లే 'తత్' అను పదమును ఉచ్చరించియే ముముక్షువులు ఫలాపేక్ష లేక పలువిధములైన యజ్ఞ, దాన, తపః కర్మలను చేయుచున్నారు.

వ్యాఖ్య:- ముముక్షువులు ఫలముమగోరక యజ్ఞ, దాన తపఃక్రియల నాచరింపుదురని చెప్పుటవలన ఫలాభిసంధిరహితముగ నాచరించినపుడే చిత్తశుద్ధి ద్వారా ఆ యా

క్రియలు మోక్షమునకు సహాయభూతములుగ నుండునని తెలియుచున్నది. ఇట్టి కర్మ సంన్యాసమే గీతయొక్క ప్రధానబోధంలో వాటిపైయున్నది; మఱియు ముముక్షువున కత్యంతావశ్యకమైన అంగమైయున్నది.

మఱియు వినుట 'మోక్షకాంక్షలు' తపోయజ్ఞదానాదిక్రియలను విస్మరింపకుండా వానిని రించుచుండుటని చెప్పుటవల్ల, చిత్తశుద్ధిద్వారా ఆ యా క్రియలు మోక్షమునకు సహాయకారులుగ నుండునవియు, అట్టి తపోదానాది పుణ్యకార్యములను ముముక్షువు ముక్తి యొమ్మగు తన ఇచ్ఛాప్రాప్తికై తప్పక ఆచరించునవలెనవియు వినుట ధ్వనించు చున్నది. అనగా ఆ యజ్ఞదాన తపఃకార్యములను ముముక్షువులు వదలివేయరాదనియు, అవి యున్నియు మోక్షమునకు సహాయభూతములుగ నుండునవియు తెలిపవచ్చినది. ఈ భావమునే రాబోవు అధ్యాయమున 'యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్' అను శ్లోకము ద్వారా గీతాచార్యులు స్పష్టీకరించుచున్నారు; లోకములో నివుడు కొందఱు పుణ్యకార్యములను తప్పనగా జాచుచుందురు. వానిని చేయువిధియు, అవి బంధము గలిగించుననియుగూడ చెప్పరు. కావి భగవానుడు గీతలో అట్లు చెప్పలేదు. వానిని వదలవద్దని చెప్పుటయేకాక తప్పక ఆచరించవలయుననిగూడ వేర్కొ నియె. కాబట్టి సహస్యుం వాక్యములపై విశ్వాసముంచి ఇహము పరాపేక్షారహితముగ (జ్ఞాన) యజ్ఞతపోదానాది పుణ్యకార్యముల నాచరించి, చిత్తశుద్ధిని బడసి మోక్షభాగులు కావలయును.

ప్ర:- మోక్షము వదలిపెట్టువారు ఏ ప్రకారముగ ప్రవర్తించుదురు?

ఉ:- 'తత్' అను బ్రహ్మవాచకము నుచ్చరించి వివిధములగు తపోయజ్ఞదానాది పుణ్యకార్యములను ఆచరించుదురు.

ప్ర:- ఆ యా కార్యములను కారెట్లాచరించెదరు?

ఉ:- పరాపేక్షారహితముగ.

ప్ర:- కాబట్టి మోక్షాపేక్షకు ముఖ్యమేదియని తేలుచున్నది?

ఉ:- 'ఓమ్' 'తత్' 'సత్' అను పరబ్రహ్మనామత్రయము, వాచకములగు వివిధనామములు మున్ను రెండు, ఆది (జ్ఞాన) యజ్ఞదానాది వివిధక్రియలను పరాపేక్షారహితముగ నాచరించునటే చిత్తశుద్ధి ద్వారా క్షణము, అవియే మోక్షము ఆందింపజేయు; కాబట్టి ఇదియే మోక్షప్రాప్తికి ముఖ్యమైయున్నది.

28. అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ. 28

టీక:- పార్థ = ఓ అర్జునా!, అశ్రద్ధయా = 'కలదు' అనెడి అర్థమందును, హుతం = 'యందిది' అనెడి అర్థమందును, సత్ ఇతి నిత = 'సత్' అను ఈ పరబ్రహ్మనామము, ప్రయుజ్యతే = ప్రయోగింపబడుచున్నది, తథా = అలాగునని, ప్రోక్తే కర్మణి = ఉత్తమమైన కర్మమునందును, సత్ శబ్ద = 'సత్' అను పదము, యుజ్యతే = ప్రయోగింపబడుచున్నది.

తా:- ఓ అర్జునా! 'కలదు' అనెడి అర్థమందును, 'యందిది' అనెడి అర్థమందును 'సత్' అను ఈ పరబ్రహ్మనామము ప్రయోగింపబడుచున్నది. అట్లే ఉత్తమమైన కర్మమునందును ఆ 'సత్' అను పదము వాడబడుచున్నది.

వ్యాఖ్య:- పరబ్రహ్మవాచకమగు 'సత్' అను పదము 'ఉనికి'ని, 'శ్రేష్ఠత్వము'ను రెండింటిని సూచించుచున్నది. ఆ రెండు అర్థములలోగూడ ఆ పదము ప్రయోగింప బడుచుండును. (దృష్టాంతమునకు సత్ + కర్మ = మంచికర్మ, సత్ + భావము = ఉనికి).

ప్ర:- పరబ్రహ్మవాచకమగు 'సత్' అను పదము ఏ యర్థములందు వాడబడుచుండును?

ఉ:- (1) 'కలదు' అను అర్థమందును ('ఉనికి' యనెడి అర్థమందు), (2) 'యందిది' అనెడి అర్థమందును అది వాడబడుచున్నది.

27. యజ్ఞే తపసి దానే చ స్థితిః సదితి చోచ్యతే
కర్మ చైవ తదర్థీయం సదిత్యేవాభిధీయతే. 27

టీక:- యజ్ఞే = యజ్ఞమునందును, తపసి చ = తపమ్మునందును, దానే చ = దానమునందును (గల), స్థితిః = నిష్ఠ (లేక, ఉనికి), సత్, ఇతి ఉచ్యతే = 'సత్' అని చెప్పబడుచున్నది, తదర్థీయం కర్మ చ ఏవ = ఆ బ్రహ్మోద్దేశమైన (భగవత్ప్రీత్యర్థమైన) కర్మకూడ, సత్ ఇతి ఏవ = 'సత్' అనియే, అభిధీయతే = పిలువబడుచున్నది.

తా:- యజ్ఞమునందును, తపమ్మునందును, దానమునందుగల నిష్ఠ (ఉనికి) కూడ 'సత్' అని చెప్పబడుచున్నది. మఱియు బ్రహ్మోద్దేశమైన (భగవత్ప్రీత్యర్థమైన) కర్మలు కూడ 'సత్' అనియే పిలువబడుచున్నవి.

వ్యాఖ్య:- గీతయందు తపో, యజ్ఞదానాది పుణ్యకార్యములను భగవానుడు చెప్పగ ప్రోత్సహించుచువ్వారు. వానియందలి స్థితి, (ఉనికి, నిష్ఠ) కేవలము బ్రహ్మవాచకమగు 'సత్' అనియే శబ్దకమునందు చెప్పుటవల్ల ఆ పుణ్యకార్యముల చెట్టి యూదిక్యతయొవెంగబడెవో విదితమగుచున్నది. మఱియు 'తదర్థీయం కర్మ' అనగా భగవత్ప్రీత్యర్థమగు (భగవత్సంబంధమగు) కర్మయు 'సత్' అని చెప్పుటవల్ల అట్టి కర్మయు, సైగదెల్ల యజ్ఞాదికర్మలమ్ము చిత్తశుద్ధిద్వారా సద్రూపమగు బ్రహ్మమునే పొందించునని

స్పష్టమగుచున్నది. ఇవ్విధముగ సద్రూపమగు బ్రహ్మముయొక్క ప్రాప్తికి హేతుభూతము లగుటవలననే ఆ యా పుణ్యకార్యములను, వానియందలిస్థితిని సాక్షాత్ బ్రహ్మముయొక్క నామమగు నత్తుగనే ఇచట వర్ణింపబడినది. అయితే కర్మ 'తదర్థీయము'గా నున్నపుడే అనగా, భగవత్సంబంధమైనదిగా (భగవత్ప్రీత్యర్థముగ, భగవద్భావనతో చేయబడినదిగా, మఱియు నిష్కామముగా) నున్నపుడే ఆ కర్మ కట్టి పవిత్రత, ఔన్నత్యము కలుగునుగాని లేకున్న కాదు. లేకున్న ఆ కర్మ సామాన్య కర్మగా నుండిపోవునేకాని బ్రహ్మరూపమగు 'సత్తు'గా నుండదు. కాబట్టి వాస్తవముగ కర్మలో లోపములేదు. కర్మచేయు విధానమందే లోపము కలదు. దైవబుద్ధితో చేసినచో కర్మ దైవరూపమును ('సత్' రూపమును) తప్పక బడయగలదని ఈ శ్లోకముద్వారా వ్యక్తమగుచున్నది. కావున అట్టి యజ్ఞదానాది పుణ్యకార్యములను భగవత్ప్రీత్యర్థముగ, నిష్కామముగ నాచరించి జనులు చిత్తశుద్ధిని తద్వారా 'సత్' రూప బ్రహ్మప్రాప్తిని బొందవలయును. ఈశ్లోకమందు భగవానుడు కర్మయందు దైవత్వమును బోధించిరి.

ప్ర:- యజ్ఞదానతపంబులందరి నిష్ఠను, భగవత్ప్రీత్యర్థకర్మను పెద్దలు ఏమందురు?

ఉ:- పరబ్రహ్మవాచకమగు 'సత్' అని అందురు (అనగా అవి దైవరూపములేయనిభావము).

అ॥ అశ్రద్ధతో వాచరింపబడు కార్యము అసత్తనియే (చేయబడనిదానితో సమమనియే, లేక, బ్రహ్మసంబంధము కానిదనియే) చెప్పచువ్వారు—

28. అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్
అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ. 28

టీక:- పార్థ = ఓ అర్జునా!, అశ్రద్ధయా = అశ్రద్ధతో, హుతమ్ = హోమమొనర్పబడినదియు, దత్తమ్ = దానముచేయబడినదియు, తప్తం తపః చ = చేయబడిన తపస్సును, కృతమ్ చ = చేయబడిన ఇతరకర్మలుమ్మ, యత్ = నిదికిందో, (తత్ = అది), 'అసత్' ఇతి = 'అసత్తు'అని, ఉచ్యతే = చెప్పబడుచున్నది, తత్ = అది, ప్రేత్య = పరలోకఫలముకొఱకు, నో = కాదు, ఇహ చ = ఇహలోక ఫలముకొఱకుమ్మ, చ = కాదు.

తా:- ఓ అర్జునా! అశ్రద్ధతో చేయబడిన హోమముగాని, దానముగాని, తపస్సుగాని, ఇతర కర్మలుగాని 'అసత్తని' చెప్పబడును. అవి ఇహలోకఫలమును (సుఖమును) గాని, పరలోకఫలమును (సుఖమును) గాని కలుగజేయవు.

వ్యాఖ్య:- పరమార్థసాధనలయందుగాని, లేక వ్యవహారమువగాని శ్రద్ధకు అత్యధిక ప్రాముఖ్యతగలదు. శ్రద్ధతోగూడని కార్యము ఏరంగమందైనను విఫలమేయగును. ఇక పరమార్థరంగమువ వేఱుగ చెప్పవలెనా? కనుకనే భగవానుడు గీతయందు పెక్కుచోట్ల శ్రద్ధయొక్క అవశ్యకతను నొక్కివక్కాణించుచున్నారు. గీత వూర్తికాబోవుచున్న ఈసమయమునగూడ శ్రీకృష్ణమూర్తి శ్రద్ధనుగూర్చి బోధించదగు అవకాశమును

ఏమాత్రము జారవిడుచుకొనలేదు. ఏ కార్యమైనప్పటికిని, అది హోమముకాని, దానముకాని, తపస్సుకాని, అధ్యయనముకాని శ్రద్ధతో జేయబడనిచో నిరుపయోగమ గును; దైవసంబంధము లేనిదగును; అసత్తే (Zero) యగును. అనగా చేయనిదానితో సమానమేయగును - అని యిచట వేర్కొనబడినది. ఒకవేళ అట్టికార్యము ఈ లోకమున ఫలించకున్నను వరలోకమున ఏమైన ఫలించునాయనిన, అచటను ఫలించదు (న చ తత్ప్రేత్య) అని ఖండితముగ చెప్పివేయబడెను; వంటకు పనికివచ్చు పదార్థములన్నియు సిద్ధముగనున్నప్పటికిని, వండువానికి శ్రద్ధలేనిచో, అవంటక మెట్లు చెడిపోవునో, అట్లే అధ్యాత్మక్షేత్రమందును ముముక్షువునకు తక్కిన యెన్నిగుణములు వున్నప్పటికిని శ్రద్ధ యొక్కటి లేనిచో సాధన ఫలించనేరదు. అత్తఱి యాతడు చేసినది చేయనిదానితో సమానమే అని చెప్పబడినందున (అసత్) అతనిది వ్యర్థపరిశ్రమయే యగునని తేలుచున్నది. లేక, శ్రద్ధతో చేయనికార్యము అసత్తగు జగద్రూపముగనే యుండునుగాని సత్యమగు పరమార్థరూపమును బొందదనియు చెప్పవచ్చును. ఈ ప్రకారముగ ఇహలోకమునగాని, వరలోకమునగాని శ్రేయమునొసంగజాలవి ఈఅశ్రద్ధను ముముక్షువు పారద్రోలి, సమస్తకార్యములందును శ్రద్ధను జోడించి తానుజేయుకార్యము అసత్తుగా (నిష్ఫలముగా) పరిణమించక సత్తుగా (దైవరూపముగ) పరిణమించులాగున చేసికొనవలెను. అపుడే యాతడు పరమార్థపథమున శీఘ్రముగ ఉన్నతిని బడయగలడు.

ప్ర:- అశ్రద్ధతో చేయబడు తపోయజ్ఞదానాదికర్మ లెట్టిఫలితమును గలుగజేయును?

ఉ:- ఏ ఫలమును గలుగజేయవు. అవి నిష్ఫలములేయగును. అవి చేయనివానితో సమానమే యగును. అనద్రూపములేయగును.

ప్ర:- అవి వరలోకమందైన ఫలించవా?

ఉ:- ఎక్కడను ఫలించవు.

ప్ర:- కాబట్టి తేలినయంశమేమి?

ఉ:- ప్రతివారును శ్రద్ధను ఆశ్రయించి, ద్విగుణీకృత విశ్వాసముతో, శ్రద్ధతో, వారివారి ఆధ్యాత్మికాది కార్యముల నొనర్పవలెను.

ఓమ్

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
శ్రీకృష్ణార్జునసంవాదే శ్రద్ధాత్రయ విభాగయోగోనామ
సప్తదశోఽధ్యాయః

ఇది ఉపనిషత్ప్రతిపాదకమును, బ్రహ్మవిద్యయు, యోగశాస్త్రమును, శ్రీకృష్ణార్జున సంవాదమునగు
శ్రీ భగవద్గీతలందు శ్రద్ధాత్రయ విభాగయోగమను
పదునేడవ అధ్యాయము

ఓమ్ తత్ సత్

మోక్షసన్న్యాసయోగము

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ. (18-78)

ఎచట యోగేశ్వరుడగు శ్రీకృష్ణుడున్నూ ఎచట ధనుర్ధారియగు అర్జునుడున్నూ ఉందురో అచట సంపదయు, విజయమున్నూ, ఐశ్వర్యమున్నూ, ధ్రువమగు నీతియు ఉండునని నా యభిప్రాయము.

శ్రీ భగవద్గీత

అథ అష్టాదశోఽధ్యాయః

ఓం

పదునెనిమిదవ అధ్యాయము

ఓం

మోక్షసన్న్యాసయోగః

మోక్షసన్న్యాసయోగము

ఈ అధ్యాయముయొక్క పేరు:-

'మోక్షసన్న్యాసయోగము' — (1) మోక్షమనగా విడుదల; బంధమునుండి విడుదల. సాంసారిక దుఃఖమునుండి, జనన మరణములనుండి విడుదల. అనగా బంధవిముక్తి యని భావము. అట్టి బంధవిమోచనరూపమగు కైవల్యము (మోక్షము) త్యాగముచేతనే లభించును*. త్యాగమనినను, సన్న్యాసమనినను, రెండును ఒకటియే. త్యాగము (సన్న్యాసము) అనగా వాస్తవముగ దృశ్యభావనావరిత్యాగము, వర్యనంగవరి త్యాగము. ప్రపంచము, దేహము, మనస్సు - ఇత్యాది సమస్త దృశ్యవస్తువులయొక్క సంగమును పరిత్యజించి మోక్షరూపుడగు భగవంతునొకరినే, ఆత్మవస్తువొక్కడావినే శరణుబొందవలెను. దృశ్యవస్తుసంబంధమైన భావనయంతయు క్షీణముగ మనుజుడు త్యజించివేయునో, ఆ క్షణముననే యతడు దృక్ - వస్తువగు ఆత్మగనే శేషించును. అదియే మోక్షస్థితి. అనగా 'క్షేత్రమును త్యజించుటచే క్షేత్రజ్ఞుడు శేషించునని భావము. దృశ్యసన్న్యాసము (త్యాగము)చే దృగ్రూపమగు మోక్షము (దైవము, ఆత్మ) లభించునని యర్థము. ఈప్రకారముగ సన్న్యాసముచేతన, త్యాగముచేతన, వర్యదృశ్యవస్తు సంగవరిత్యాగముచేతన మోక్షము లభించునని బోధించబడిన అధ్యాయముగుట చేత దీనికి మోక్షసన్న్యాసయోగమను పేరువచ్చినది.

(2) మోక్షసన్న్యాసమునకు మఱియొక అర్థము — మోక్షమనగా దైవము, భగవంతుడు. సన్న్యాసమనగా సమస్తకర్మములను అర్పించుట. సమస్తకర్మలను, ఆ కర్మలయొక్క ఫలములను భగవంతునకు అర్పించుటయే మోక్షసన్న్యాసమనియు చెప్పవచ్చును.

---

* త్యాగేనైకే అమృతత్వ మానశుః (కైవల్యోపనిషత్)

(3) ఇంకొక అర్థము — మోక్షమును సన్న్యసించుట, వదలుట మోక్షసన్న్యసము. ప్రతివారును మోక్షమును కోరుదురేకాని వదలరుగదాయనిన, కోరునదియెవరు? మోక్షమును కోరునది బంధముననున్నవారే. బద్ధుడే ముక్తిని కోరును. కాని గీత పదునేడధ్యాయములందు తెలువబడిన అఖండమగు బోధను జీర్ణించుకొనినవాడిక బద్ధుడెట్లగును? 'అజో నిత్యశ్శాశ్వతోzయం పురాణో' అని నిత్యసత్యసనాతనమగు తన ఆత్మనెఱిగినవానికిక బంధమెచట? బంధమే లేనపు డిక మోక్షముమగార్చిన ప్రశ్నయే యెచట@? కాబట్టి అట్టి ముక్తస్థితిలో జీవుడు మోక్షభావననుగూడ త్యజించివైచును, సన్న్యసించివైచును. ఏలయనిన అత్తఱి తానే మోక్షరూపుడై వెలయును. లేక, అట్టి 17 అధ్యాయముల బోధను చక్కగ అనుభూతమొనర్చుకొనినచో భగవానుడే అతనికి మోక్షమును ప్రసాదించుదురు. కావున మోక్షమునుగూర్చిన సంకల్పమే యతని కనవసరము. అత్తఱి మోక్షసంకల్పము నతడు త్యజించివేయవచ్చును. అదియే మోక్షసన్న్యాసము.

ఇంతవఱకు 17 అధ్యాయములందు తెలువబడిన బోధలన్నియు ఈ అధ్యాయమున సంక్షేపముగ తెలువబడినవి. మఱియు ఇదివఱకు ఏవైనబోధలు విడిచియుండిన అవియు ఇచ్చోట సంపూర్తిచేయబడెను. కావున ఈ అధ్యాయమును గీతాసారమనిగాని, సంక్షిప్తగీతయనిగాని చెప్పవచ్చును. ఇట్టి అపూర్వ అధ్యాత్మబోధలను బడసినవాడిక ముక్తినొందక నుండునా? కావున అట్టివాడిక మోక్షమునుగూర్చిన సంకల్పమును త్యజించవచ్చును. అనగా మోక్షసన్న్యాసమును గావింపవచ్చును. ఇట్టి భావమును సూచించునదియగుటచేగూడ దీనికి మోక్షసన్న్యాసయోగమని పేరుకలిగియుండవచ్చును.

(4) ఇంతదనుక చెప్పబడిన 17 అధ్యాయములయొక్క పేర్లు జ్ఞానయోగమని, కర్మయోగమని, భక్తియోగమని — ఈ ప్రకారముగ నుండుటఁబట్టి ఆ యా పేర్ల యొక్క అర్థము – 'జ్ఞానముచే భగవద్ధైక్యము (యోగము)ను', 'కర్మచే భగవద్ధైక్యమును', 'భక్తిచే భగవద్ధైక్యమును'గలుగజేయు పద్ధతులను తెలుపు అధ్యాయములని చెప్పకొనుచుంటిమి. అట్లే ఇచట 'మోక్షసన్న్యాసయోగ'మని చెప్పినపుడు, 'మోక్షసన్న్యాస'మను క్రియద్వారా భగవద్ధైక్యమును సిద్ధింపజేయు యోగమని ఈ అధ్యాయమునుగూర్చి చెప్పవలసివచ్చును. ఈ ప్రకారముగ సాక్షాత్ మోక్షస్వరూపమగు లేక మోక్షప్రదమగు సన్న్యాసముద్వారా, త్యాగముద్వారా లేక భగవదర్పణముద్వారా, సర్వసంగరాహిత్యము ద్వారా యోగము (భగవద్ధైక్యము) సిద్ధించునని తెలుపు అధ్యాయమగుటచేతను దీనికి మోక్షసన్న్యాసయోగమను పేరు గలిగియుండవచ్చును.

@ న విరోధో న చోత్పత్తిర్నబద్ధో న చ సాధకః
న ముముక్షుర్నవైముక్త ఇత్యేషా పరమార్థతా. (అమృతబిందూపనిషత్తు - 2)

(1) సన్న్యాసముచే, త్యాగముచే, సర్వసంగపరిత్యాగముచే మోక్షము లభించును.

(2) మోక్షమును (మోక్షసంకల్పమును) గూడ సన్న్యసింపుము.

(3) మోక్షరూపుడగు భగవంతునకు సర్వకర్మలను సన్న్యసింపుము.

} అని బోధించిన అధ్యాయమగుటచే దీనికి మోక్షసన్న్యాస యోగమను పేరు వచ్చినది.

(4) మోక్షప్రదమగు, లేక మోక్షరూపమగు సన్న్యాసముచే (త్యాగముచే) భగవద్ధైక్యము (యోగము) సిద్ధించును.

ఈ అధ్యాయమునందలి ప్రధాన విషయములు:-

(1) త్యాగమునుగూర్చిన ప్రసంగము- (1 శ్లో॥ నుండి - 12 శ్లో॥ వఱకు)

(2) సాంఖ్యసిద్ధాంతప్రకారము కర్మలయొక్క స్థితికి కారణము వచించుట, ఆత్మ అకర్తయని బోధించుట- (13 శ్లో॥ నుండి - 18 శ్లో॥ వఱకు)

(3) జ్ఞానము, కర్మ, బుద్ధి, ధైర్యము, సుఖము - అను వీనియొక్క సాత్త్విక, రాజస, తామసరూపములు- (19 శ్లో॥ నుండి - 40 శ్లో॥ వఱకు)

(4) చాతుర్వర్ణ్యములవారి ధర్మములు- (41 శ్లో॥ నుండి - 48 శ్లో॥ వఱకు)

(5) బ్రహ్మసాక్షాత్కారసిద్ధికి ఉపాయములు - జ్ఞానవిష్ణుమగూర్చిన ప్రసంగము- (49 శ్లో॥ నుండి - 55 శ్లో॥ వఱకు)

(6) భక్తిసహిత నిష్కామకర్మయోగముమగూర్చిన వర్ణనము- (56 శ్లో॥ నుండి - 60 శ్లో॥ వఱకు)

(7) భగవచ్చరణాగతి, గీతాపారసంగ్రహము- (61 శ్లో॥ నుండి - 66 శ్లో॥ వఱకు)

(8) గీతామహిమ- (67 శ్లో॥ నుండి - 73 శ్లో॥ వఱకు)

(9) సంజయుని గీతా సంస్తుతి- (74 శ్లో॥ నుండి - 78 శ్లో॥ వఱకు)

పూర్వాధ్యాయముతో ఈ అధ్యాయమునకుగల సంబంధము:-

ఇంతదనుక శ్రీకృష్ణపరమాత్మ అనేకయోగములను గుఱించి అర్జునునకు బోధించుచు వచ్చిరి. అవియన్నియు వినినపిదప అర్జునునకు వాని యున్నంటియొక్క పారమును దెలిసికొన కుతూహలము గలిగి సన్న్యాసముయొక్కయు, త్యాగముయొక్కయు తత్త్వ ముమగూర్చి భగవానుని ప్రశ్నించెను. అర్జునుని యా ప్రశ్నతో ఈ అధ్యాయము ప్రారంభమగుచున్నది. (ఇది చివఱి అధ్యాయమగుటవలన ఇంతవఱకు బోధింపబడిన తత్త్వము లన్నిటియొక్క పారము ఈ అధ్యాయమునందు చెప్పబడుచున్నది.)

అర్జున ఉవాచ—

1. సన్న్యాసస్య మహాబాహో తత్త్వమిచ్ఛామి వేదితుమ్
త్యాగస్య చ హృషీకేశ పృథక్కేశినిషూదన. 1

అర్జున ఉవాచ = అర్జునుడు చెప్పెను (ప్రశ్నించెను)—

టీక:- మహాబాహో = గొప్పభుజములుకలవాడవును, హృషీకేశ = ఇంద్రియములయొక్క నియామకుడవును, కేశినిషూదన = 'కేశి' యను రాక్షసుని సంహరించినవాడవును*నగు ఓ కృష్ణా!, సన్న్యాసస్య = సన్న్యాసముయొక్కయు, త్యాగస్య = త్యాగముయొక్కయు, తత్త్వమ్ = యథార్థమును (నిజస్థితిని), పృథక్ = వేర్వేఱుగా, వేదితుమ్ = తెలిసికొనుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను.

తా:- అర్జునుడు చెప్పెను (ప్రశ్నించెను) — గొప్పభుజములుగలవారును, ఇంద్రియములయొక్క నియామకులును, కేశియను రాక్షసుని సంహరించినవారునగు ఓ కృష్ణా! సన్న్యాసముయొక్కయు, త్యాగముయొక్కయు యథార్థమును తెలిసికొనగోరుచున్నాను. కావున ఆ రెండింటిని వేఱువేఱుగా నాకు దెల్పుడు.

వ్యాఖ్య:- గీతయం దింతదనుక అనేక ప్రసంగములందు శ్రీకృష్ణపరమాత్మ సన్న్యాస, త్యాగ శబ్దములను వాడుచువచ్చిరి. కాని వానిని సూచించిన వివరణమును తెలిపియుండ లేదు. (శ్లో॥ 3-30, 4-20, 4-41, 9-28, 12-6, 12-11, 12-12, 12-16, 1-25). అందువలన అర్జునునకు వాని వివరములు తెలిసికొనవలెనను కాంక్ష ఉదయింప వానినిగూర్చి భగవానుని యిట్లు ప్రశ్నించెను.

[ఉపనిషత్తులందు సన్న్యాసము, త్యాగము రెండును మోక్షమునకు హేతువులని చెప్పబడినది.

(1) 'త్యాగేనైకే అమృతత్వ మానశుః' — (2) సన్న్యాసయోగాద్యతయశ్శుద్ధసత్త్వాః . . . ఇత్యాదివాక్యము లనేకములు ఉపనిషత్తులందు గలవు.]

ఈ శ్లోకమున అర్జునుడు భగవానుని మూడు విశేషణములద్వారా సంస్తుతించుచు సంబోధించెను. ఇట్లస్తుతించే సతడు తనలక్ష్యభావమును బాగుగ వెల్లడించెను. ఈ ప్రకారముగ వినయాన్వితుడై, వివృద్ధలక్ష్యభావసంయుతుడై, ప్రశ్నించుటనే 'పరిప్రశ్న' యందురు. శిష్యుడు గురువుదగ్గఱ శ్రద్ధావిశ్వాసములతో మెలగవలెను. అట్టి పక్షమునే గురువు సంతోషించి శిష్యుని శ్రేయముకొఱకై జ్ఞానబోధను వర్షించును.

* సుబ్బమ్మగారిలో 'కేశి' యను రాక్షసుడు వారుతెలుసుకొని శ్రీకృష్ణునిపై యుద్ధమునకు రాగా శ్రీకృష్ణ తాతని నోటలో తన చేతినిదూర్చి దానిని చెరుగనివ్వగా, అంతట నా రాక్షసుడు వారు బ్రద్దలై చచ్చిపోయెను.

ప్ర:- అర్జునుడు భగవానునివలన ఏయే విషయముల తెలుంగగోరెను?

ఉ:- సన్న్యాసము, త్యాగము — అను రెం రెండిటియొక్క తత్త్వములఁగోరెను.

అ॥ అర్జునుని యీప్రశ్నకు భగవానుడు సమాధాన మొసంగుచునారు—

శ్రీ భగవానువాచ:—

2. కామ్యానాం కర్మణాం న్యాసం సన్న్యాసం కవయో విదుః
సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం విచక్షణాః. 2

శ్రీ భగవానువాచ = శ్రీ భగవంతుడు పలికెను—

టీక:- కామ్యానామ్ = ఫలమునుగోరిచేయబడు (కామ్యములైన), కర్మణామ్ = కర్మములయొక్క, న్యాసమ్ = వదలుటను, సన్న్యాసమ్ = సన్న్యాసమునుగా, కవయ: = (కొందఱు) పండితులు (జ్ఞానులు), విదు: = తెలిసికొనుచున్నారు, సర్వకర్మఫలత్యాగమ్ = సమస్త కర్మములయొక్కయు ఫలమును త్యజించుటను, త్యాగమ్ = త్యాగమునుగా, విచక్షణా: = (మఱికొందఱు) పండితులు (విద్వాంసులు), ప్రాహు: = చెప్పుదురు.

తా:- శ్రీ భగవంతుడు చెప్పెను — (ఓ అర్జునా!) కామ్యకర్మలను వదలుటయే సన్న్యాసమని కొందఱు పండితులు చెప్పుదురు. మఱికొందఱు పండితులు సమస్తకర్మములయొక్క ఫలమును త్యజించుటయే త్యాగమని వచించుదురు.

వ్యాఖ్య:- గీతయందు సన్న్యాసమనగా సమస్తమునుత్యజించి అడవులకుపోవుట అని చెప్పబడలేదు. కామ్యకర్మలను త్యజించుటయే సన్న్యాసమని చెప్పబడినది. అనగా నిష్టసన్న్యాసమును గృహస్థులుకూడ నాచరించవచ్చునన్నమాట. నిష్కామకర్మల నాచరించువాడు, కామ్యకర్మలను త్యజించువాడు సన్న్యాసియే అని యర్థము. అట్లే సమస్తకర్మలయొక్క ఫలమును త్యజించువాడు అత డేయాశ్రమమున నున్నవఱికిని 'త్యాగి'యే యగును.

ప్ర:- సన్న్యాసమనగా నేమి?

ఉ:- కామ్యకర్మలను వదలుటయే సన్న్యాసము.

ప్ర:- త్యాగమనగా నేమి?

ఉ:- సమస్తకర్మలయొక్క ఫలమును వదలుటయే త్యాగము.

అ॥ కర్మనుగూర్చిన కొందఱి యభిప్రాయములను తెల్పుచున్నారు—

3. త్యాజ్యం దోషవదిత్యేకే కర్మ ప్రాహుర్మనీషిణ:
యజ్ఞదానతప:కర్మ న త్యాజ్యమితి చాపరే. 3

టీక:- ఏకే = కొందఱు, మనీషిణః = బుద్ధిమంతులు (సాంఖ్యులు), దోషవత్ = దోషమువలె, కర్మ = కర్మము, త్యాజ్యమ్ = విడిచిపెట్టదగినది, ఇతి = అని, ప్రాహుః = చెప్పుదురు, అపరే = మఱికొందఱు, యజ్ఞ దాన తపః కర్మ = యజ్ఞము దానము తపస్సు అనెడి కర్మము, న త్యాజ్యమ్ ఇతి చ = విడువదగినదియనియు (ప్రాహుః = చెప్పుదురు).

తా:- కొందఱు బుద్ధిమంతులు (సాంఖ్యులు) దోషమువలె కర్మము విడిచిపెట్టదగినదని చెప్పుదురు. మఱికొందఱు యజ్ఞము, దానము, తపస్సు - మున్నగు కర్మములు విడువదగినవనియు చెప్పుదురు.

వ్యాఖ్య:- కర్మ ఉపాధికి (శరీర, ఇంద్రియ, మనంబులకు) సంబంధించినదిగావునను ఉపాధి భ్రాంతిజన్యమైనది గనుకను, ఆత్మ సర్వసాక్షికావునను కర్మ దోషమువగిది త్యజింపదగినదని కొందఱి (సాంఖ్యుల) మతము. కర్మ బొత్తిగా వదలినచో జీవునకు చిత్తశుద్ధి యెట్లు కలుగుననియు, అనలు దేహయాత్రయే యెట్లు జరుగుననియు భావించినవారై కొందఱు చిత్తశుద్ధికరములగు తపో యజ్ఞ దానాది కర్మలు వదలదగినవి కావని చెప్పుదురు. ఈ ప్రకారముగ జనులలో కర్మనుగూర్చిన భిన్నాభిప్రాయములను భగవానుడు వ్యక్తపఱచి ఇవ్విషయమున తనయొక్క నిర్ణయమును రాబోవు శ్లోకమున తెలియజేయుచున్నారు.

ప్ర:- కర్మమగూర్చి కొందఱి యభిప్రాయమేమి?

ఉ:- కొందఱు కర్మను దోషమువలె త్యజించవలెననియు, మఱికొందఱు తపోయజ్ఞదానాది కర్మలను త్యజించరాదనియు చెప్పుచున్నారు.

అ॥ ఇట్లు కర్మనుగూర్చి భిన్నమతములను దెలిపి శ్రీకృష్ణమూర్తి అవ్విషయమున తన నిశ్చయమును తెలియజేయుచున్నారు—

4. నిశ్చయం శృణు మే తత్ర త్యాగే భరతసత్తమ
త్యాగో హి పురుషవ్యాఘ్ర త్రివిధః సంప్రకీర్తితః. 4

టీక:- భరతసత్తమ = భరతవంశములో నుత్తముడవగు ఓ అర్జునా!, తత్రత్యాగే = (భిన్నవాదములుగల) ఆ కర్మత్యాగవిషయమందు, మే = నాయొక్క, నిశ్చయమ్ = నిశ్చయమును, శృణు = వినుము, పురుషవ్యాఘ్ర = పురుషశ్రేష్ఠుడవగు ఓ అర్జునా!, త్యాగః = త్యాగము, త్రివిధః = మూడువిధములుగా, సంప్రకీర్తితః హి = చెప్పబడియున్నదికదా!

తా:- భరతకులోత్తముఁడవును, పురుషశ్రేష్ఠుఁడవునగు ఓ అర్జునా! అట్టి కర్మ త్యాగవిషయమున నా యొక్క నిశ్చయమేదియో చెప్పెదను వినుము. త్యాగము మూడువిధములుగా చెప్పబడియున్నదిగదా!

వ్యాఖ్య:- (1) కర్మలను బొత్తిగా వదలివేయువలెను. (2) తపోయజ్ఞదానాది కర్మలను మాత్రము వదలరాదు — అను రెండు వాదములమ చెప్పి భగవానుడు ఆ విషయమున తన తీర్పును చెప్పుచున్నారు—

'నిశ్చయం శృణు మే' - అని చెప్పినందువలన భగవానుడు తాము పూర్ణముగ స్థిరపఱచుకొని, నిశ్చయించుకొనినదానినే వచించుచున్నారని అర్థము. అహో! ఇట్టి భగవన్నిశ్చయమందు జనుల కేల విశ్వాసముండరాదు? సామాన్యులు ప్రకృతికి, మాయకు లోబడినవారుకావున వారి నిశ్చయములం దేవేని లోపములుండవచ్చును. కాని ప్రకృతికి అతీతుడై మాయాదోషములేని (చైతన్యరూపుడగు) పరమాత్మయొక్క భావములు అతినిర్దుష్టములై యుండును. అట్టి మహనీయుడు 'నా నిశ్చయము వినుడు' అని చెప్పినపుడు ఇక జీవులు ఎన్ని చెవులతో దానిని వినవలయునో యోచించుకొనుడు! కావున భగవాను డిపుడు చెప్పబోవు త్యాగము మున్నగువానిని గూర్చిన ఉదాత్తభావములను, నిశ్చయములను కడుజాగరూకతతో విని తదనుసారి యుమస్మించి తరించవలెను.

ప్ర:- త్యాగ మెన్నివిధములని భగవానుడు తెలియజేసెం?

ఉ:- మూడు విధములని.

5. యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్
యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్. 5

టీక:- యజ్ఞ దాన తపః కర్మ = యజ్ఞము, దానము, తపస్సు అనెడి కర్మము, న త్యాజ్యమ్ = విడిచిపెట్టదగినదికాదు, కార్యమ్ ఏవ = చేయదగినదియే యగును, యజ్ఞః = యజ్ఞము, దానమ్ = దానము, తపః చ ఏవ = తపస్సును, మనీషిణామ్ = (ఏలాంటివారికి) బుద్ధిమంతులకు, పావనాని = పవిత్రతను (చిత్తశుద్ధిని) గలుగజేయునని (అయియున్నవి).

తా:- యజ్ఞము, దానము, తపస్సు అనెడి కర్మములు త్యజింపదగినవి కావు; చేయదగినవియే యగును. ఏలయనిన ఆ యజ్ఞదానతపంబులు బుద్ధిమంతులకు పవిత్రతను (చిత్తశుద్ధిని) గలుగజేయునవై యున్నవి.

వ్యాఖ్య:- భగవానుడీ శ్లోకమున కర్మలనుగూర్చిన తన నిశ్చయమును చెప్పుచున్నారు—

(1) న త్యాజ్యమ్ = తపోయజ్ఞదానాది కర్మలము వదలగూడదు.

(2) కార్యమేవ తత్ = వానిని తప్పక చేయవలెను.

'పుణ్యకర్మలను వదలగూడదు' అను వాక్యములోనే ఆ కర్మలము చేయవలెనను అర్థముకూడ ఇమిడియున్నది. అయినను భగవంతుడు దానితో తృప్తిపడక ఆ పుణ్య

కర్మలనుతప్పకచేయవలెనని మఱలచెప్పటచే ఈ విషయమువారెంతగా నొక్కిచెప్పినదో విదితముకాగలదు. మఱియు అట్టి పుణ్యకార్యములను చేయుట ముముక్షువుల కెంతటి అవసరమో అదియు స్పష్టమైనది. సామాన్యముగ లోకములో కొందఱు జనులు 'పుణ్యకార్యములు చేసినచో మఱల జన్మకలుగును; కావున వానిని చేయరాదు' అని అమాయకులగువారికి దుర్బోధలుచేయుచు అట్టి కార్యములనుండి వారిని విరమింప జేయుచున్నారు. ఇది చాల ఘోరము. ఏలయనిన, అట్లు కావించుట భగవదాశయమునకు విరుద్ధము. భగవానుడు గీతలో పలుచోట్ల పుణ్యకార్యములను, తపోదానాది కర్మలను మిక్కుటముగ ప్రోత్సహించుచు వచ్చిరి. ఈ శ్లోకమునందును వానిని తప్పక చేయవలెననియే పెచ్చరించిరి. వానిని వదలరాదనియు శాసించెను. ఈ ప్రకారముగ సాక్షాత్ భగవానుడే పలుకుచుండ ఇక మానవమాత్రుల సత్యేతరవాక్యముల నేల విశ్వసించి అధోగతి నొందవలెను? యజ్ఞతపోదానాది పుణ్యకార్యములను నిష్కామముగ నాచరించినచో జనులకు చిత్తశుద్ధి కలుగును. చిత్తశుద్ధివలన ఆత్మజ్ఞాన ముదయించును. ఆత్మజ్ఞానముచే మోక్షము లభించగలదు. ఈ ప్రకారముగ ఆ యజ్ఞాది కర్మలు మోక్షహేతువులే యగుచున్నవి. కాబట్టి విజ్ఞులు వానినెన్నడును వదలరాదు.

'పావనాని' — అని చెప్పటచే ఆ యజ్ఞాద్యి కర్మలు పరమపవిత్రములైనవని స్పష్టమగుచున్నది. అయ్యవి చేయరానివి అయినచో, అపవిత్రములైనచో, దోషజనకములైనచో భగవానుడు వానినిగూర్చి 'పావనాని' అని యిచట చెప్పనేచెప్పరు.

'మనీషిణామ్' — తెలివిగలవారికి - బుద్ధిమంతులకు - అనగా ఫలమునుగోరక చేయువారికి అని యర్థము. ఫలమునుగోరి చేయువారు బుద్ధివికాసము లేనివారు కావున వారు మనీషులు కారు.

ఇచట యజ్ఞమవగా జ్ఞానయజ్ఞమనియు, ఇదివఱలో 4వ అధ్యాయమున తెలుపబడిన స్వాధ్యాయాది చిత్తశుద్ధికరములగు వివిధయజ్ఞములనియు భావము.

ప్ర:- యజ్ఞతపోదానాది కర్మలను చేయవలెనా? వదలవలెనా?

ఉ:- వానిని వదలరాదు. తప్పక చేయవలెను.

ప్ర:- ఎందువలన?

ఉ:- అవి జనులను పవిత్రవంతులుగ నొనర్చును. వారికి చిత్తశుద్ధిని గలుగజేయును.

ప్ర:- ఏవిధమగు నాచరించినచో?

ఉ:- ఫలాభిసంధారహితముగ (నిష్కామముగ) నాచరించినచో [మనీష (తెలివి) గలిగి వానివిషయమై జాగ్రత్తగ వర్తించినచో]

అ॥ తన యీ నిశ్చయమును భగవానుడు ఇంకను దృఢపఱచుచున్నారు—

6. ఏతాన్యపి తు కర్మాణి సఙ్గం త్యక్త్వా ఫలాని చ
కర్తవ్యానీతి మే పార్థ నిశ్చితం మతముత్తమమ్. 6

టీక:- పార్థ = ఓ అర్జునా!, ఏతాని కర్మాణి అపి తు = ఈ (యజ్ఞదానతపములను) కర్మములనుగూడ, సఙ్గమ్ = ఆసక్తిని, తగులుబాటును (తాను కర్తనను అభిమానమును), ఫలాని చ = ఫలములను, త్యక్త్వా = విడిచి, కర్తవ్యాని = చేయదగినవి, ఇతి = అని, మే = నాయొక్క, నిశ్చితమ్ = నిశ్చయింపబడినదియు, ఉత్తమమ్ = శ్రేష్ఠమైనదియునగు, మతమ్ = అభిప్రాయము.

తా:- అర్జునా! ఈ యజ్ఞదానతపఃకర్మలమగూడ ఆసక్తిని, ఫలములను విడిచియే చేయవలెనని నాయొక్క నిశ్చితమగు ఉత్తమాభిప్రాయము.

వ్యాఖ్య:- క్రిందటిశ్లోకమునందు యజ్ఞదానతపములను తప్పక చేయవలెనని చెప్పబడినది. అయితే వానిని ఏవిధముగ నాచరింపవలయునో, ఆ పద్ధతి విపులతెలియజేయుచున్నారు. ఆ యీ కర్మలను అసంగముగ, తగులుబాటులేక, ఫలాపేక్షను వదలి చేయవలయునని చెప్పబడినది. సంగముతో (నేను కర్తయను అభిమానముతో) చేయుటవలన, ఫలములను కోరుటవలన కర్మయొక్క పవిత్రత తగ్గిపోవుచున్నది. కర్మలో దోషములేదుకాని దానిని సంగముతో, కర్తృత్వాభిమానముతో చేయుటచే దోషమేర్పడుచున్నది. కాబట్టి ముముక్షువులు అసంగముగ, ఫలాపేక్షారహితముగ ఆ తపోదానాది పుణ్యకార్యముల నాచరించవలెను. తన యీ యభిప్రాయమునుగూర్చి 'ఇది నిశ్చయింపబడినది, శ్రేష్ఠమైనది' (నిశ్చితమ్, ఉత్తమమ్) అని భగవానుడు తెలిపిఁదువలన అద్దాని మహత్తరశక్తి, ఉపాదేయత్వము వెల్లడియగుచున్నవి. ఇది సాక్షాత్ భగవంతుడే బాగుగ నిశ్చయించి చెప్పిన భావముగనుక అతినిర్దిష్టమై యుండుటచే విజ్ఞులెల్లరును ఇద్దానిని అనుసరించవలయును.

ప్ర:- పైన చెప్పిన యజ్ఞదానాది కార్యముల నెట్లాచరించవలెను?

ఉ:- సంగరహితముగ (నేను కర్తనను అభిమానములేక), ఫలాపేక్షారహితముగ (నిష్కామముగ) నాచరించవలెను.

ప్ర:- ఈ యభిప్రాయ మెట్టిది?

ఉ:- సాక్షాత్ భగవానునిచే బాగుగ నిశ్చయింపబడినది, మఱియు సర్వశ్రేష్ఠమైనది.

అ॥ సాత్త్విక, రాజసిక, తామసిక, త్యాగములు మూడిటిని చెప్పదలంచి మొట్ట మొదట తామసత్యాగమునుగూర్చి చెప్పచున్నారు—

7. నియతస్య తు సన్న్యాసః కర్మణో నోపపద్యతే
మోహాత్తస్య పరిత్యాగస్తామసః పరికీర్తితః. 7

టీక:- నియతస్య = (వేదశాస్త్రాదులచే) విధింపబడినట్టి, కర్మణః = కర్మముయొక్క, సన్న్యాసః తు = పరిత్యాగమైతే, న ఉపపద్యతే = యుక్తముకాదు, మోహాత్ = అజ్ఞానము వలన, తస్య = అట్టి కర్మముయొక్క, పరిత్యాగః = విడిచిపెట్టుట, తామసః = తామసమగు (తమోగుణసంబంధమైన) త్యాగమని, పరికీర్తితః = చెప్పబడుచున్నది.

తా:- (వేదశాస్త్రాదులచే) విధింపబడినట్టి కర్మముయొక్క పరిత్యాగము యుక్తము కాదు. అజ్ఞానముచే అట్టి కర్మమును ఎవడైన విడిచిపెట్టునేని అది తామస త్యాగమే యగునని చెప్పబడుచున్నది.

వ్యాఖ్య:- శాస్త్రవిహితమగు కర్మను ఎవరును త్యజించరాదు. శాస్త్రములందు విధింపబడు కర్మలన్నియు జీవునియొక్క నైతిక ఆధ్యాత్మిక సమున్నతికి దోహదమును గలుగజేయునవియే యగుటవలన వాని నెవరును త్యజించరాదు. అట్లు త్యజించుట అవివేకమే యగును. కనుకనే 'మోహాత్' అని యిచట చెప్పబడినది. అనగా మోహముచే, అజ్ఞానముచే ఆవరింపబడునపుడు మాత్రమే అట్టి విధ్యుక్తకర్మమును, ధర్మమును త్యజించు సంకల్పము జీవునకు కలుగుచుండునని భావము. కాబట్టి వివేకము నాశ్రయించి అట్టి శాస్త్రనియతకర్మలను పరిత్యజించక ఆచరించుటయే శ్రేయస్కరము. సోమరితనముచేగాని, అజ్ఞానముచేగాని అట్టిదేయగు మఱేకారణముచేగాని వానిని త్యజించినచో అది తామసత్యాగమే కాగలదు.

ఇదివఱలో యజ్ఞదానాదులనుగూర్చి వర్ణించునపుడును, మున్ముందు జ్ఞానము, ధైర్యము మున్నగువానిని చెప్పనపుడును మొదట సాత్త్వికమైనదానిని తదుపరి రాజసమైనదానిని ఆపిమ్మట తామసమైనదానిని చెప్పి, ఈ ఒక్క త్యాగమునుగూర్చి చెప్పనపుడుమాత్రము మొదట తామసమును, తదుపరి రాజసమును, ఆపిమ్మట సాత్త్వికమును చెప్పుట గమనార్హమైనది. మొట్టమొదటనే తామసత్యాగుల చర్యను ఖండించవలెనను ఉద్దేశ్యముతో భగవానుడీ విధముగ చెప్పియుండవచ్చును.

ప్ర:- తామసత్యాగ మెట్టిది?

ఉ:- శాస్త్రవిహితములగు తపో యజ్ఞ దానాది కర్మలయొక్క పరిత్యాగము తగదు. అట్టి త్యాగము తామసమనియే చెప్పబడును.

ప్ర:- దేనివలన ఇతులు నియతకర్మలను త్యజించుచుందురు?

ఉ:- అవివేకమువలన, అజ్ఞానమువలన.

ప్ర:- కాబట్టి శాస్త్రవిహితకర్మలను త్యజించువారెట్టివారని నిశ్చయించుకొనవచ్చును?

ఉ:- అవివేకుని, మోహావశుని నిశ్చయించుకొనవచ్చును.

ఆ|| రాజసత్యాగమున్ను వర్ణించుచున్నారు—

8. దుఃఖమిత్యేవ యత్కర్మ కాయక్లేశభయాత్త్యజేత్
స కృత్వా రాజసం త్యాగం నైవ త్యాగఫలం లభేత్. 8

టీక:- (యః = ఎవడు) యత్ కర్మ = ఏ కర్మమును, కాయక్లేశభయాత్ = శరీర ప్రయాసవలని భయముచేత, దుఃఖమ్ ఇతి ఏవ = దుఃఖము (కష్టము)మని గలుగజేయునదియనియే తలంచి, త్యజేత్ = విడిచిపెట్టునో, సః = అతడు, రాజసమ్ = రజోగుణసంబంధమైన, త్యాగమ్ = త్యాగమును, కృత్వా = చేసి, త్యాగఫలమ్ = త్యాగముయొక్క ఫలితమును, న లభేత్ ఏవ = పొందనే పొందడు.

తా:- ఎవడు శరీరప్రయాసవలని భయముచేత దుఃఖమును గలుగజేయునది యనియే తలంచి విధ్యుక్తకర్మమును విడిచిపెట్టునో, అట్టివాడు రాజసత్యాగమును గావించినవాడై త్యాగఫలమును బొందకయే యుండును.

వ్యాఖ్య:- తామసత్యాగి అజ్ఞానమువలన విధ్యుక్తకర్మలను వదలుచున్నాడు. రాజస త్యాగియో ఆ కర్మచేయుట ప్రయాసమని తలంచి దానిని వదలివేయుచున్నాడు. అనగా సోమరితనము వహించుచున్నాడని అర్థము. ఉత్తమసుఖమును గలుగజేయు క్రియలు సామాన్యముగ ప్రారంభములో కష్టముగా తోచును. కాని తుదకు అనంతసుఖమునే కలుగజేయును. కాని రాజసత్యాగి ప్రారంభమునతోచు కష్టమునకు బెదరిపోయి, సోమరితనముచే ఏమాత్రము శ్రమించక, ఆ కర్మలనే వదలివైచుచున్నాడు. బ్రహ్మ ముహూర్తమున లేచుట, శీతలోదకముచే స్నానముచేయుట, బ్రహ్మచర్యమును పాలించుట మున్నగు క్రియలు పారంభములో కష్టముగా తోచవచ్చును. కాని అవియే తుదకు మహదానందమును కలుగజేయును. కాని రాజసత్యాగి (బద్ధకము వలన) వానిని చేయుటకు నిశ్చయించక వదలిపెట్టుచున్నాడు. అట్టివానికి త్యాగముయొక్క ఫలమేమియు లభించుటలేదు ఏలననగా త్యాగమనగా సంగత్యాగమేకాని కర్మత్యాగముకాదు. వారో, కర్మలనే త్యజించివైచుచున్నారు. ఈప్రకారముగ తామసుడు, రాజసుడు వేర్వేఱు కారణములచే విధ్యుక్తకర్మలను త్యజించివైచుచు తత్ఫలములను పొందకున్నారు.

ప్ర:- రాజసత్యాగముయొక్క లక్షణమేమి?

ఉ:- కార్యము కష్టమని తలంచి (సోమరితనముచే) దానిని వదలివేయుట రాజసత్యాగ మనబడును.

ప్ర:- దానివలన అతనికి కలుగు నష్టమేమి?

ఉ:- అతడు త్యాగఫల మినుమంతేని పొందకుండును.

ఆ|| ఇక సాత్త్వికత్యాగమును వివరించుచున్నారు—

9.కార్యమిత్యేవ యత్కర్మ నియతం క్రియతేఽర్జున
సఙ్గం త్యక్త్వా ఫలం చైవ స త్యాగస్సాత్త్వికో మతః. 9

టీక:- అర్జున = ఓ అర్జునా!, నియతమ్ = శాస్త్రముచే నియమింపబడిన, యత్ కర్మ = ఏ కర్మము, కార్యమ్ ఇతి ఏవ = చేయదగినదియేయని (తెలిసికొని), సఙ్గమ్ = అభిమానమును (ఆసక్తిని), ఫలం చ ఏవ = ఫలమునుగూడ, త్యక్త్వా = విడిచి, క్రియతే = చేయబడుచున్నదో, సః త్యాగః = అట్టి త్యాగము, సాత్త్వికః = సత్త్వగుణసంబంధమైనదని, మతః = నిశ్చయింపబడినది.

తా:- ఇది చేయదగినదియే యని తలంచి శాస్త్రనియతమగు ఏ కర్మము అభిమానము, ఫలము విడిచిపెట్టబడి చేయబడుచున్నదో అట్టి (కర్మమందలి సంగఫల) త్యాగము సాత్త్వికత్యాగమని నిశ్చయింపబడినది.

వ్యాఖ్య:- త్యాగమనగా సంగత్యాగమేకాని, ఫలత్యాగమేకాని, కర్మత్యాగముకాదని ఈశ్లోకముద్వారా స్పష్టముగ వెల్లడియగుచున్నది. మఱియు 'కార్యమ్' అని చెప్పినందు వలన శాస్త్రనియతమగు కర్మ మనుజుడు తప్పక చేయవలెననియే బోధితమగుచున్నది. తామసుడు శాస్త్రవిధి తెలియక దాని నాచరించకనుండును. రాజసుడు తెలిసియు ఆచరించుట కష్టమని భావించి దానిని చేయకుండును. సాత్త్వికుడు తెలిసియు, కష్టములకు జంకక, సంగమును, ఫలమును త్యజించి దాని నాచరించును. సాత్త్వికునిదే ఉత్తమవర్ధతియనియు, అతడు కావించిన త్యాగమే ఉత్తమత్యాగమనియు ఈశ్లోకముద్వారా విదితమగుచున్నది. కావున అద్దానివే విజ్ఞులవలంబించవలెను.

ప్ర:- సాత్త్వికత్యాగముయొక్క లక్షణమేమి?

ఉ:- శాస్త్రనియతమగు కర్మను, 'ఇది తప్పక చేయువలెను' అని యించి, ఫలమును, సంగమును (ఆసక్తిని) వదలివైచి చేయుట సాత్త్వికత్యాగమనబడును.

అ॥ అట్టి త్యాగశీలుడు కర్మలందు ఇచ్ఛాద్వేషములు లేకుండునని తెలుపుచున్నారు—

10.న ద్వేష్ట్యకుశలం కర్మ కుశలే నానుషజ్జతే
త్యాగీ సత్త్వసమావిష్టో మేధావీ ఛిన్నసంశయః. 10

టీక:- సత్త్వసమావిష్టః = సత్త్వగుణముతో గూడినవాడును, మేధావీ = ప్రజ్ఞాశాలియు, ఛిన్న సంశయః = సంశయములను బోగొట్టుకొనినవారును నగు, త్యాగీ = త్యాగశీలుడు, (సంగమును, ఫలమును త్యజించి కర్మలంజేయువాడు), అకుశలమ్ కర్మ = అశుభమును, దుఃఖకరమును, కామ్యమునగు కర్మను, న ద్వేష్టి = ద్వేషింపడు, కుశలే = శుభమును, సుఖకరమును, నిష్కామమునగు కర్మమందు, న అనుషజ్జతే = అసక్తుడు కాడు (అభిమానము గలిగియుండడు).

తా:- సత్త్వగుణముతో గూడినవాడును, ప్రజ్ఞాశాలియు, సంశయములను బోగొట్టుకొనినవాడును నగు త్యాగశీలుడు, అశుభమును, కామ్యమును, దుఃఖకరమును నగు కర్మమును ద్వేషింపడు; శుభమును, నిష్కామమును, సుఖకరమునగు కర్మయందు ఆసక్తుడుకాడు (అభిమానము గలిగియుండడు).

వ్యాఖ్య:- సత్త్వగుణముతో గూడిన కర్మఫలత్యాగి ద్వంద్వములందు సమబుద్ధి గలిగి యుండునని చెప్పబడుచున్నది. ఒకదానిని ద్వేషించుటగాని, మఱియొక దాని యందు ఆసక్తిగలిగి తగుల్కొనుటగాని యతనికుండదు. అతడు ఇచ్ఛాద్వేషరహితుడై యుండును. అశుభకర్మను, కామ్యకర్మను ద్వేషింపడని చెప్పినంతమాత్రముచేత దానిని ప్రేమించునని అర్థముకాదు. జీవన్ముక్తునివగిది దానియెడల తటస్థభావముగలిగి, తాను మాత్రము దాని నాచరింపక శుభకార్యమునే, నిష్కామకర్మమునే ఆచరించును. అట్లాచరించినను దానితో కలియక, దానియం దభిమానము (సంగము) లేకయుండును.

ప్ర:- సత్త్వగుణశీలుడగు కర్మఫలత్యాగియొక్క స్వభావమెట్లుండును?

ఉ:- అతడు (1) సత్త్వగుణసంపన్నుడై (2) ప్రజ్ఞాశాలియై (3) సంశయరహితుడై (4) అశుభ(కామ్యాది)కర్మలను ద్వేషింపకయు, శుభ(నిష్కామాది)కర్మములందు తగుల్కొనకయు, (అభిమానము లేకయు) నుండును.

అ॥ కర్మఫలములను త్యజించువాడే త్యాగియని వచించుచున్నారు—

11.న హి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః
యస్తు కర్మఫలత్యాగీ స త్యాగీత్యభిధీయతే. 11

టీక:- కర్మాణి = కర్మలను, అశేషతః = సంపూర్ణముగా, త్యక్తుమ్ = విడుచుటకు, దేహభృతా = దేహధారియగు జీవునకు, న శక్యం హి = సాధ్యముకాదుగదా!, యః తు = ఎవడైతే, కర్మఫలత్యాగీ = కర్మలయొక్క ఫలములను విడుచుచున్నాడో, సః = అతడు, త్యాగీ ఇతి = త్యాగియని, అభిధీయతే = పిలువబడుచున్నాడు.

తా:- కర్మములను పూర్తిగా విడుచుటకు దేహధారియగు జీవునకు సాధ్యము కాదు. ఎవడు కర్మలయొక్క ఫలమును విడుచుచున్నాడో అట్టివాడే త్యాగియని పిలువబడుచున్నాడు.

వ్యాఖ్య:- దేహధారియగు జీవుడు దేహసంరక్షణాదులకై కర్మను చేయవలసియే యున్నాడు. కావున కర్మలను సంపూర్తిగా విడచుట కాతనికి సాధ్యపడదు. ఇక్కారణమున ఆ యా కర్మలను చేయుచు వానిఫలములను విడచుటయే సర్వోత్తమమగు పద్ధతి. అట్టివాడిక ఆ కర్మలచే బద్ధుడు కానేరడు. మఱియు అట్టివాడే త్యాగియని చెప్పబడును. త్యాగి యనగా బాహ్యవస్తువులను త్యాగముచేయువాడు కాదనియు,

కర్మలను చేయుచు వాని ఫలములను వదులువాడ త్యాగియనియు, అభిమానమును, సంగమును త్యజించువాడే త్యాగియనియు ఈ శ్లోకముద్వారా వెల్లడియగుచున్నది. కేవలము కర్మలను వదలివేసినంతమాత్రమున మనుజుడు త్యాగికానేరడు, త్యాగఫలమును బొందనేరడు. కర్మలను గావించుచు వాని ఫలములను వదలువాడే త్యాగియగును. మఱియు త్యాగఫలమును బొందగలుగును. దీనినిబట్టి అంతరంగమునగల త్యాగిత్వము ఫలాపేక్షారూప (దేహాభిమానరూప) అంతరంగమనోవృత్తియొక్క త్యాగముపైననే ఆధార పడియున్నదిగాని బాహ్యవస్తువులయొక్క పరిత్యాగముపై గాదని స్పష్టపడుచున్నది. కావున కర్మలను జేయవలెననియు, కాని ఫలాభిసంధిరహితముగ చేయవలెననియు భగవంతుని ఆశయమైయున్నట్లు తెలియుచున్నది.

ప్ర:- కర్మలను పూర్తిగ విడచుటకు పాధ్యపడునా?

ఉ:- దేహధారియగు జీవున కది పాధ్యపడదు.

ప్ర:- త్యాగి అనగా ఎవరు?

ఉ:- ఎవడు కర్మలజేయును వాని ఫలములను వదలివేయునో అతడే త్యాగి యనబడును (అంతియే కాని కర్మలను వదలినవాడుకాదు).

అ॥ కర్మఫలములను త్యజించుటచే కర్మబంధమునుండి మనుజు డేల విడివడగలడో చెప్పుచున్నారు—

12. అనిష్టమిష్టం మిశ్రం చ త్రివిధం కర్మణ: ఫలమ్
భవత్యత్యాగినాం ప్రేత్య న తు సన్న్యాసినాం క్వచిత్. 12

టీక:- అనిష్టమ్ = దుఃఖకరమైనదియు (నరకము, పీడజన్మాదులు గలుగజేయునది), ఇష్టమ్= సుఖకరమైనదియు (స్వర్గము, దైవతాజన్మము గలుగజేయునది), మిశ్రం చ = సుఖదుఃఖములు రెండును గలిసినదిగాను (మనుష్యజన్మ ను గలుగజేయునది) ఆగు, త్రివిధమ్ = మూడువిధములైన, కర్మణ: ఫలమ్ = కర్మములయొక్క ఫలము, అత్యాగినామ్ = కర్మఫలత్యాగముచేయనివారలకు, ప్రేత్య = మరణానంతరము, భవతి = కలుగుచున్నది, సన్న్యాసినాం తు = కర్మఫలత్యాగము చేసినవారికన్నచో, క్వచిత్ = ఒకప్పుడున్న, న = కలుగదు.

తా:- దుఃఖకరమైనదియు, సుఖకరమైనదియు, సుఖదుఃఖములు రెండును గలిసినదియునగు మూడువిధములైన కర్మఫలము కర్మఫలత్యాగము చేయనివారలకు మరణానంతరము కలుగుచున్నది. కర్మఫలత్యాగముచేసినవారికన్నచో అవి యెన్నటికిని కలుగవేరవు.

వ్యాఖ్య:- కర్మ బంధమును గలుగజేయునని, జన్మకు హేతువగునని, కావున చేయరాదని చెప్పువారికి భగవాను డీశ్లోకమున సరియైన సమాధాన మొసంగిరి. కర్మ యెవరికి బంధమును గలిగించును? అందఱికినిగాదు. ఫలాపేక్షతో చేయువారికి, సంగముతోను, అభిమానముతోను, కర్తృత్వబుద్ధితోను ఆచరించువారికిమాత్రమే కర్మ బంధకరముగ పరిణమించునుగాని, అసంగముగ, నిష్కామముగ ఫలాపేక్షారహితముగ ఆచరించువారికి గాదు. ఆ విషయమే ఈ శ్లోకమందు స్పష్టముగ చెప్పబడినది. స్వర్గాది సుఖరూప ఇష్టఫలముగాని, నరకనీచజన్మాది దుఃఖరూప అనిష్టఫలముగాని, మానవజన్మయను సుఖదుఃఖమిశ్రమఫలముగాని ఫలాపేక్షతో కర్మలను జేయువారికే కలుగునుగాని, ఫలములను వదలిన వారికికాదు. (నతు సన్న్యాసినాం క్వచిత్). క్వచిత్ అని చెప్పుటవల్ల ఏకాలమందును వారికి బంధము కలుగదని భావము. ఏలయనగా కర్మఫలములను త్యజించువారికి చిత్తశుద్ధిద్వారా మోక్షమే కలుగును. జన్మరాహిత్యమే సిద్ధించును. వారికి లోకాదుల (జన్మాదుల) ప్రసక్తియే యుండదు. సంపారచక్ర పరిభ్రమణమంతయు ఫలాపేక్షతో కర్మలను జేయువారికే యగును. దీనినిబట్టి ఫలాపేక్షారహితముగు (నిష్కామముగు) కర్మ యెంతటి మహిమతో గూడుకొనియున్నదో, భగవానుకు దానియెడల యెంతటిప్రీతియో విస్పష్టమగుచున్నది.

ప్ర:- కర్మఫల మెన్నివిధములు? అవి యేవి?

ఉ:- మూడు విధములు — (1) ఇష్టమైనది (సుఖకరమైన స్వర్గాదులు) (2) అయిష్ట మైనది (దుఃఖకరమగు నరకనీచజన్మాదులు) (3) ఇష్టానిష్టమిశ్రమమైనది (సుఖదుఃఖములు రెండునుగల మానవజన్మ).

ప్ర:- ఈ మూడు ఫలములు యెవరికి కలుగును?

ఉ:- కర్మఫలములను వదలక కర్మలను ఫలాపేక్షతో చేయువారికే కలుగును.

ప్ర:- ఎవరు కలుగును?

ఉ:- మరణానంతరము (ప్రేత్య).

ప్ర:- ఈ కర్మఫలములు ఎవరికి కలుగవు?

ఉ:- కర్మఫలములను త్యజించి కర్మనాచరించువారికి అనగా, నిష్కామకర్మాచరణపరులకు కలుగవు. (వారికి చిత్తశుద్ధిద్వారా మోక్షమే లభించును గావున).

అ॥ కర్మలు నెరవేరుటకుగల ఐదు కారణములను వచించుచున్నారు—

13. పఞ్చైతాని మహాబాహో కారణాని నిబోధ మే
సాంఖ్యే కృతాన్తే ప్రోక్తాని సిద్ధయే సర్వకర్మణామ్. 13

టీక:- మహాబాహో = గొప్పబాహువులు గల ఓ అర్జునా!, సర్వకర్మణామ్ = సమస్త కర్మములయొక్క, సిద్ధయే = నెరవేరుటకొఱకు (సంపూర్తికొఱకు), కృతాన్తే = కర్మకాండయొక్క

అంతమును దెలుపు (లేక కర్మసందర్భమున నిలచితేనిది, లేక, కర్మసంబంధమార్గము) సాంఖ్య = సాంఖ్యశాస్త్రమందు (వేదాంతశాస్త్రమునందు), ప్రోక్తాని = చెప్పబడిన, నిబోధ = ఈ, పంచ కారణాని = ఐదు కారణములను, మే (మమాత్) = నా వాక్యములవలన, విద్ధి = తెలిసికొనుము.

తా:- గొప్పబాహువులుకల ఓ అర్జునా! నమస్త కర్మలు నెరవేరుటకు కర్మకాండ యొక్క అంతమును దెలుపు సాంఖ్యశాస్త్రమునందు చెప్పబడిన ఈ ఐదు కారణములను నావలన తెలిసికొనుము.

వ్యాఖ్య:- కృత + అన్తే = కృతాన్తే, సాంఖ్యే – అనగా కర్మకాండయొక్క అంతమును బోధించు వేదాంతశాస్త్రమందు - అని అర్థము. వేదాంతమున ఆత్మ స్వరూపమును నిర్ణయించువారు అది ప్రకృతికి పరమై, అతీతమైయుండునది యనియు, నమస్తకర్మలు ప్రకృతిచేతనే జరుగుచుండునవియు, ఆత్మ సాక్షిగ, నిష్క్రియముగ నుండునదియు అట తెలియజేయుదురిచట. కనుకనే నమస్తకర్మలు అంతమగు వేదాంత శాస్త్రమున అని యిట్లు చెప్పబడినది. మఱియు 'సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే' అని చెప్పబడినందువలన కర్మంతయు జ్ఞానమందు లయించిపోయి, పరిసమాప్తమగుచున్నది. ఎందువల, ఆ చైతన్య (బ్రహ్మచూపు) ఆత్మప్రతిబింబమందు శరీర, ఇంద్రియ, మనస్సంకల్పాదులుండవుకావున అటుల కర్మ రహితమగును. కర్మము దాటిపోయిన స్థితి అది. కనుకనే ఇటుల జ్ఞానమునకు, వేదాంతశాస్త్రమునకు కర్మయొక్క అంతము (కృతాంతము) అని చెప్పబడినది.

ప్ర:- ఏ కర్మ అయినను జరుగవలెనన ఎన్ని కారణములుండవలెను?

ఉ:- ఐదు.

ప్ర:- వానినిగూర్చి ఏమని తెలుపబడినది?

ఉ:- కర్మయొక్క అంతమగు జ్ఞానమును బోధించు సాంఖ్య (వేదాంత) శాస్త్రమున తెలుపబడినది.

అ॥ ఆ యైదు కారణము లెవ్వనో తెలుపుచున్నారు—

14. అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్
వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్. 14

టీక:- అత్ర = ఈ కర్మాచరణ విషయమున, అధిష్ఠానమ్ = శరీరము, తథా = అటులనే, కర్తా = కర్త, పృథగ్విధమ్ = వేఱువేఱు విధములగు, కరణం చ = ఇంద్రియములు, విధాశ్చ = నానావిధములగును, పృథక్ = వేఱువేఱుగనుండు, చేష్టా చ = క్రియలు, పఞ్చమమ్ = అయిదవదియైన, దైవం చ = దైవమున్ను, (భవన్తి = కారణములగుచున్నవి).

తా:- ఈ కర్మాచరణ విషయమున (1) శరీరము (2) కర్త (3) వివిధములగు ఇంద్రియములు (4) వలువిధములుగను, వేఱువేఱుగను మరియు క్రియలు (వ్యాపారములు) ఐదవదియగు (5) దైవమున్ను కారణములుగా నున్నవి.

వ్యాఖ్య:- కారణములనగా పంచేంద్రియములు (పంచకర్మేంద్రియములు + పంచజ్ఞానేంద్రియములు + మనస్సు + బుద్ధి). చేయనగా వానివానివ్యాపారములు. ఇటుల 'దైవ'మనగా ఆ యా ఇంద్రియాదుల అధిష్ఠానదేవతలనిగాని, లేక పూర్వార్జనసంస్కారములు (అదృష్టపుణ్యపాపములు) అనిగాని చెప్పనున్నము.

ప్ర:- ఏ కర్మ అయినను జరుగవలెనన వానికిని ఈ ఐదున్ను అందులకు కారణములని చెప్పుచున్నారు—

15. శరీరవాఙ్మనోభిర్యత్కర్మ ప్రారభతే నరః
న్యాయ్యం వా విపరీతం వా పఞ్చైతే తస్య హేతవః. 15

టీక:- నరః = మనుజుడు, శరీరవాఙ్మనోభిః = శరీరము, వాక్కు, మనస్సు — అను వీనిచేత, న్యాయ్యం వా = న్యాయమైనట్టిదని (శాస్త్రీయమైనట్టిదని), విపరీతం వా = అన్యాయమైనట్టిదని (అశాస్త్రీయమైనట్టిదని), యత్ కర్మ = ఏ కర్మమును, ప్రారభతే = ఆరంభించుచున్నాడో, తస్య = ఆ కర్మమునకు, ఏతే పఞ్చ = ఈ అయిదున్ను, హేతవః = కారణములైయున్నవి.

తా:- మనుజుడు శరీరము, వాక్కు, మనస్సు అను వీనిచేత న్యాయమైనట్టిదని (శాస్త్రీయమైనట్టిదని), అన్యాయమైనట్టిదని (అశాస్త్రీయమైనట్టిదని)గాని ఏకర్మమును ప్రారంభించుచున్నాడో దానికిదైయున్ను కారణములైయున్నవి.

అ॥ పాక్షికముగు అత్మను కర్తయని తలంచువారు అవివేకియని తెలుపుచున్నారు—

16. తత్రైవం సతి కర్తారమాత్మానం కేవలం తు యః
పశ్యత్యకృతబుద్ధిత్వాన్న స పశ్యతి దుర్మతిః. 16

టీక:- తత్ర = ఆ కర్మవిషయములందు, ఏవం సతి = ఇట్లుండగా, (దైవరీత్యా అయిదున్ను కారణములైయుండగా), యః = ఎవడు, అకృతబుద్ధిత్వాత్ = (శాస్త్రబోధ) ఎన్నఁడింతలవడి బుద్ధిగలవాడగుటచే, కేవలం ఆత్మానం తు = విడిపోకయుండును ఆత్మను, కర్తారమ్ = కర్తయని, పశ్యతి = చూచుచున్నాడో (తలంచుచున్నాడో), సః దుర్మతిః =

అట్టి దుర్బుద్ధి (అవివేకి), న పశ్యతి = కర్మముయొక్క స్వరూపమునుగాని, ఆత్మయొక్క స్వరూపమును గాని ఎఱుంగకున్నాడు.

తా:- కర్మవిషయమం దిట్లుండగా (పైనదెల్పిన అయిదున్ను కారణములై యుండగా) ఎవడు సంస్కరింపబడని బుద్ధిగలవాడగుటచే, నిరుపాధికుడగు ఆత్మను కర్తగా తలంచు చున్నాడో, అట్టి అవివేకి కర్మముయొక్కగాని, ఆత్మయొక్కగాని వాస్తవస్వరూపమును ఎఱుంగకున్నాడు.

వ్యాఖ్య:- కర్మయందు ఆత్మకర్తకాదు. పైనదెల్పిన అయిదుమాత్రమేకర్తలు. ఆత్మ సాక్షి, కేవలుడు, నిరుపాధికుడు, సంగరహితుడు, అయినను కర్తృత్వమును ఆత్మయం దారోపించువాడు వివేకహీనుడేయగును. అతడు పరమార్థతత్త్వమును తెలియనివాడు. శ్రవణాది సంస్కారములేని బుద్ధిగలవాడు – దుర్మతి. అసంగమగు ఆత్మను కర్తగజూచు వాడు నేత్రములున్నను గ్రుడ్డివాడేయగును. ఏలయనిన అతడు సత్యమును గాంచుటలేదు. ఆత్మకు కర్తృత్వము ఆరోపించుట అజ్ఞానమేయగును. కావుననే అట్టివారు గ్రుడ్డివారే యని చెప్పబడినది. దీనికి కారణము వారిబుద్ధికి సరియైన సంస్కారము లేకుండుటయే (అకృతబుద్ధిత్వాత్). ఎంత పాండిత్యము, ఎన్ని లౌకికవిద్యలు గలిగియున్నప్పటికిని, సత్యదృష్టిలేనిచో, ఆత్మజ్ఞానములేనిచో అట్టివారు అంధప్రాయులేయగుదురు. ఏలయనిన వారు జ్ఞాననేత్రవిహీనులై యున్నారు. వారెంత గొప్పవారైనప్పటికిని చీకటిలోనున్నవారి చందమునసేయుండుచు వాస్తవమును గ్రహించజాలకయుందురు.

కాబట్టి ఎంతటి ప్రాపంచిక వివేకమున్నను, ఆత్మజ్ఞానము లేనివారు దుర్మతులు, అందులేకనుక, ప్రపంచదృష్టిలో కీర్తి, ప్రతిష్ఠలు సంపాదించుకొనినప్పటికిని పరమార్థ దృష్టిలో వారు గణనీయులుకారు. కనుక, జనులు ఆత్మతత్త్వమెఱిగి మానవులకేకాక, భగవంతునకుగూడ ప్రీతిపాత్రులు కావలయుము.

దోషము – అసంగమగు ఆత్మను కర్తగ భావించుట.

దోషకారణము – బుద్ధి శ్రవణాదులచే సంస్కరింపబడకుండుట.

దోషవలితము – అజ్ఞానరూప అంధత్వము (సత్యమును జూడజాలకుండుట).

ప్ర:- ఆత్మ యెట్టిది?

ఉ:- కేవలమై, సాక్షియై, అసంగమైయున్నది.

ప్ర:- అట్టి నిష్క్రియ, అసంగఆత్మను కర్తయని మనుజు లేల చెప్పుచున్నాడు?

ఉ:- అజ్ఞానమువలన, బుద్ధికి ఇంకను శ్రవణాది సంస్కారము లేనందువలన.

ప్ర:- కాబట్టి అతని స్థితి యెట్లున్నది?

ఉ:- గ్రుడ్డివానివలె నున్నది. సత్యము అతడు కాంచుటలేదు.

అ|| అహంకారము, కర్తృత్వబుద్ధి లేనివాడు కర్మలచే సంబంధుడని వచించుచున్నారు—

17. యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే
హత్వాపి స ఇమాన్ లోకాన్న హన్తి న నిబధ్యతే. 17

టీక:- యస్య = ఎవనికి, అహంకృతః భావః = 'నేను కర్తను' అను తలంపు, న= లేదో, యస్య = ఎవనియొక్క, బుద్ధిః = బుద్ధి (అంతఃకరణము), న లిప్యతే = విషయములను, కర్మలను అంటదో, సః = అతడు, ఇమాన్ లోకాన్ = ఈ ప్రాణులన్నిటిని, హత్వాఅపి = చంపినను, న హన్తి = చంపుటలేదు, న నిబధ్యతే = (కర్మలచే, పాపముచే) బంధింపబడుటయులేదు.

తా:- ఎవనికి 'నేను కర్తను' అను తలంపులేదో, ఎవనియొక్క బుద్ధి విషయములను, కర్మలను అంటదో అతడీ ప్రాణులన్నిటిని చంపినను వాస్తవముగ ఏమియు చంపుటలేదు. మఱియు నతడు (కర్మలచే, పాపముచే) బంధింపబడుటయులేదు.

వ్యాఖ్య:- అహంకారముగాని, నేను కర్తనను తలంపుగాని లేనివానికి, బుద్ధి విషయములందుగాని కర్మలందుగాని అంటనివానికి ఈ ప్రాణులన్నిటిని వధించినను, వధించనట్లేయనియు, పాపముచే నతడు చుట్టుకొనబడడనియు, అతడు బంధింపబడడనియు ఇచట తెలుపబడెను. ఈ శ్లోకార్థమును బహుజాగ్రత్తగ యోచనచేయవలయును. లేకున్న మనుజుడు అజ్ఞానమను అఖాతమున వడిపోవు ప్రమాదము గలదు.

కర్మబంధమునకు కారణము కర్మలందు కర్తృత్వబుద్ధి గలిగియుండుట, బుద్ధి ఆ యా విషయములకు, కర్మలకు అంటుకొనుట (సంగము) అయియున్నది. కర్తృత్వబుద్ధి లేకుండ కర్మలు చేయువానికిగాని, విషయములందు బుద్ధి అంటకుండ (సంగములేకుండుట) కర్మలు చేయువానికిగాని, ఆ కర్మజనిత సుఖదుఃఖములుగాని పుణ్యపాపములుగాని అంటవు. ఆ సత్యమే యిచట చెప్పబడినది. అంతియేకాని ప్రాణులను చంపుమనిగాని, చంపుట యుక్తమనిగాని యిచట బోధింపబడలేదు. పైగా సమస్తమును ఆత్మరూపముగ వీక్షించువాడు, కర్తృత్వములేనివాడు, అసంగుడై యుండువాడు, తాను మనస్సుగాదని తలంచువాడు, ఆత్మయందే స్థితిగలిగియుండును గావున అట్టివాడు సమస్తప్రాణులందును తన ఆత్మనే చూచుటవలన ఒక ప్రాణి కెట్లు బాధకలుగజేయగలడు? కాబట్టి అట్టి అసంగభావము గలవాడు, ఆత్మస్థితుడు జనుల కుపకారము చేయునేకాని, అపకారము చేయడు. ప్రాణులను హింసించడు. ఒకవేళ హింసించినచో అతని కింకను ఆత్మజ్ఞానము కలుగలేదనియే ఊహించవలసియుండును.

మనుజుడు వాస్తవముగ దేహముగాని, మనస్సుగాని కాదు; ఆత్మయే. కర్తృత్వము, అహంభావము లేనివాడు ఆత్మయందే స్థితి గల్గియుండును. అట్టివారు బుద్ధిచే గావింపబడు కర్మలతోగాని, తజ్జనిత బంధముతోగాని ఏ సంబంధమును లేకుండును. కాబట్టి యతడు ఒకప్రాణినేకాదు, అన్నిప్రాణులను ఒకవేళ చంపినను, బుద్ధితో సంగము

లేకుండుటవలన, కర్తృత్వము లేకుండుటవలన, ఆత్మయందేయుండుటవలన ఆతడు చంపనక్లేయగుచున్నాడు. మఱియు ఆ వధవలన కలుగుపాపముచే, బంధముచే అంట బడక నుండుచున్నాడు. ఇచట ఆత్మయొక్క, ఆత్మస్థితునియొక్క నిర్లేపత్వమును గూర్చిన ఒకానొక సిద్ధాంతము, సత్యము చెప్పబడినదేకాని హింసాప్రేరణముకాదు. వాస్తవముగ అట్టి నిర్లేపత్వమును బడసినవాడు, ఆత్మయందున్నవాడు నిరంతరము ప్రాణికోట్లకు మేలుచేయునే కాని, వానినేమాత్రము బాధింపడు. ఈ విషయమును ముముక్షువులు ముఖ్యముగ జ్ఞప్తియందుంచుకొనవలెను.

పుణ్యపాపములకు కారణము కర్తృత్వము, సంగము, ఆసక్తి; అనగా జీవుడు తన ఆత్మస్థానమునువదలి, దిగివచ్చి దృశ్యముతో, బుద్ధితోజేరి 'నేను చేయుచున్నాను' అని తలంచుటయే. కాని యెవు డట్టి సంగము (ఆసక్తి), కర్తృత్వములేదో అత్తఱి ఆ పుణ్యపాపములతోగాని, తజ్జనితసుఖదుఃఖములచేగాని, బంధమోక్షములతోగాని మనుజునకు సంబంధముండదు. కావుననే అట్టివాడు అందఱిని చంపినను, చంపనివాడే యని చెప్ప బడుటకు కారణము. 'ఎంతపాపమైనను అంటదు' - అనుదానికి ఒక తార్కాణముగ, 'అతడొకవేళ అందఱిని చంపినను చంపనివాడేయగునని' వచింపబడినదేకాని వారిని చంపుమని బోధింపబడలేదు.

మఱియు అర్జునుడు క్షత్రియుడు. దుష్టశిక్షణ ప్రభువుల ధర్మము, కర్తవ్యము. కౌరవులు అధర్మమునుజేబట్టి దుష్టులుగ తయారైరి. "కావున అట్టివారినందఱిని ఓ అర్జునా! అసంగబుద్ధిగల్గి, నిరహంకారముతో నీవు వధించినను వధింపనక్లేయగు"నని భగవానుడు అర్జునునకు తెలియజేయుచున్నారనియు భావించవచ్చును. బుద్ధినిదాటి, అహంభావమునుదాటి ఆత్మయందు నెలకొనియుండువానికి ఆ బుద్ధితో ఏది చేసినను చేయనక్లేయగునుగదా! అయితే అట్టి స్థితియందుండువారు అనభ్యమైన, అధర్మయుత మైన, హింసాకరమైన, పీడాకరమైన క్రియలెవ్వియును జేయరు. 'ఇమాన్ లోకాన్' అని అర్జునునకు చెప్పినందువలన 'ఈ యెదుటనున్న కౌరవరాజులు మున్నగువారు' అనియు తలంచవచ్చును. ప్రభువులు దుష్టులకు, ద్రోహులకు గావించు శిక్షణము పాపముగా పరి గణింపబడదు. కావున అది వారిని బంధింపదు. పైగా అట్టి క్రియను అసంగబుద్ధితో నాచరించునపుడు ఇంకను ఏ మాత్రము బంధప్రభావమును కలుగజేయదు.

కాబట్టి భగవానుడు తెలిపిన ఈ శ్లోకమందలి భావమును చాల లోతుగ విచారించి, వరప్రాప్తికి ఏమియు బాధ కలుగజేయక, ఆత్మయందు స్థితుడై అసంగబుద్ధితో ఆ యా కార్యముల నెరవేర్చుచు, బంధవిముక్తుడై వెలయవలెను.

ప్ర:- పాపమునకు, బంధమునకు కారణమేమి?

ఉ:- (1) అహంభావము ('నేను కర్తను' అనుభావము) (2) బుద్ధియొక్క సంగము (విషయాదులతో, కర్మాదులతో అంటుకొనుట).

ప్ర:- పాపము, బంధము తొలగుటకు ఉపాయమేమి?

ఉ:- అట్టి సంగ కర్తృత్వాదులు లేకుండుట. అత్తఱి కార్యములనుజేసినను వానిచే వ్యక్తి బంధింపబడడు.

అ॥ కర్మకు కారణమును, ఆధారమును తెలుపుచున్నారు—

18. జ్ఞానం జ్ఞేయం పరిజ్ఞాతా త్రివిధా కర్మచోదనా
కరణం కర్మ కర్తేతి త్రివిధః కర్మసంగ్రహః. 18

టీక:- కర్మచోదనా = కర్మమునకు (కర్మమును పడిపించుటకు) హేతువు (కర్మప్రవర్తనము), జ్ఞానమ్ = తెలివి, జ్ఞేయమ్ = తెలియబడదగినవస్తువు, పరిజ్ఞాతా = తెలియువాడు (అవి), త్రివిధా = మూడువిధములుగనున్నది, కర్మసంగ్రహః = కర్మమున కాధారమున్ను, కరణమ్ = ఉపకరణము (సాధనము, బాహ్యాభ్యంతరేంద్రియములు), కర్మ = క్రియ, కర్తా = చేయువాడు, ఇతి = అని, త్రివిధః = మూడువిధములుగ నున్నది.

తా:- కర్మమునకు హేతువు తెలివి, తెలియదగిన వస్తువు, తెలియువాడు అవి మూడువిధములుగ నున్నది. అట్లే కర్మ కాధారమున్ను, ఉపకరణము (సాధనము), క్రియ, చేయువాడు - అని మూడు విధములుగ మన్నది.

ప్ర:- కర్మమునకు హేతు వెన్ని విధములుగ నున్నది? అవియేవి?

ఉ:- మూడువిధములుగ. అవి (1) తెలివి (2) తెలియబడదగినవస్తువు (3) తెలియువాడు అయియున్నవి.

ప్ర:- కర్మమున కాధార మెన్నివిధములుగ నున్నది? అవియేవి?

ఉ:- మూడువిధములుగ. అవి (1) ఉపకరణము (2) క్రియ (3) కర్త (చేయువాడు) అయియున్నవి.

అ॥ జ్ఞానము, కర్మ, కర్త – అనువానియొక్క సాత్త్విక, రాజస, తామసరూపములను తెలియజేసెదనని భగవానుడు పలుకుచున్నారు—

19. జ్ఞానం కర్మ చ కర్తా చ త్రిధైవ గుణభేదతః
ప్రోచ్యతే గుణసంఖ్యానే యథావచ్ఛృణు తాన్యపి. 19

టీక:- గుణసంఖ్యానే = గుణములనుగూర్చి విచారణచేయుసాంఖ్యశాస్త్రమునందు, జ్ఞానమ్ = జ్ఞానము, కర్మచ = కర్మమును, కర్తాచ = కర్తయును, గుణభేదతః = సత్త్వాదిగుణములయొక్క భేదము ననుసరించి, త్రిధా ఏవ = మూడువిధములుగానే, ప్రోచ్యతే = చెప్పబడుచున్నవి, తాని అపి = వానినిగూడ, యథావత్ = యథారీతి (శాస్త్రమునందు చెప్పబడిన ప్రకారము), శృణు = వినుము.

తా:- గుణములనుగూర్చి విచారణచేయు సాంఖ్యశాస్త్రమునందు జ్ఞానము, కర్మము, కర్త అనునివియు సత్త్వాదిగుణములయొక్క భేదముననుసరించి మూడువిధములుగనే చెప్పబడుచున్నవి. వానినిగూడ యథారీతి (శాస్త్రోక్తప్రకారము) చెప్పెదను వినుము.

ప్ర:- భగవానుడు గుణభేదముననుసరించి మూడువిధములుగ వేనినిగుఱించి చెప్పదలంచెను?

ఉ:- (1) జ్ఞానము, (2) కర్మ, (3) కర్త - అను ఈ మూడింటినిగూర్చి.

ప్ర:- వానినిగుఱించి యెచట తెలుపబడినది?

ఉ:- సాంఖ్యశాస్త్రమువందు.

అ॥ అందు మొదట జ్ఞానము నెత్తుకొని సాత్త్వికజ్ఞానముయొక్క స్వరూపమును తెలియజేయుచున్నారు —

20. సర్వభూతేషు యేనైకం భావమవ్యయమీక్షతే
అవిభక్తం విభక్తేషు తజ్జ్ఞానం విద్ధి సాత్త్వికమ్. 20

టీక:- విభక్తేషు = విభజింపబడి వేఱువేఱుగనున్న, సర్వభూతేషు = సమస్త (చరాచర) ప్రాణికోట్లయందును, ఏకమ్ = ఒక్కటైన, అవ్యయమ్ = నాశరహితమగు, భావమ్ = ఆత్మవస్తువును (లేక దైవముయొక్క ఉనికిని), యేన = ఏ జ్ఞానముచేత, అవిభక్తమ్ = విభజింపబడక (ఏకముగ) మున్నట్లుగ, ఈక్షతే = చూచుచున్నాడో (ఎఱుఁగుచున్నాడో), తత్ జ్ఞానము = ఆ జ్ఞానము, సాత్త్వికమ్ = సాత్త్వికమని, విద్ధి = తెలిసికొనుము.

తా:- విభజింపబడి వేఱువేఱుగనున్న సమస్త చరాచర ప్రాణులందును, ఒక్కటైన నాశరహితమగు ఆత్మవస్తువును (దైవముయొక్క ఉనికిని) విభజింపబడక (ఏకముగ) నున్నట్లు ఏ జ్ఞానముచేత ఎఱుఁగుచున్నాడో అట్టి జ్ఞానము సాత్త్వికమని తెలిసికొనుము.

వ్యాఖ్య:- అజ్ఞానుల దృష్టికి, (స్థూలదృష్టికి భౌతికనేత్రమునకు) ఈ ప్రపంచము, సమస్తపదార్థములు, సమస్తప్రాణులు విభజింపబడియున్నట్లు, వేఱువేఱుగానున్నట్లు కానుపించును. కాని జ్ఞానులదృష్టికి అంతయు అవిభక్తముగను, సర్వత్ర నాశరహితమగు ఒకే ఆత్మవస్తువు (పరబ్రహ్మము) వ్యాపించియున్నట్లును గోచరించును. ఏ జ్ఞానముచే అట్టి అవిభక్తము వారికి అనుభూతమగునో అట్టి జ్ఞానము సాత్త్వికమైనదని యిచట వేర్కొనబడెను.

'సర్వభూతేషు' — అని చెప్పినందువలన భగవంతుడు (ఆత్మ) సమస్తచరాచర ప్రాణికోట్లయందును వ్యాపించియున్నాడని తెలియుచున్నది. కావున ఎట్టి నిక్షుద్ర జీవి అయినప్పటికిని, తనవెనుకనున్న పరమాత్మను తెలిసికొని, తనయథార్థరూపమును

అవగతమొనర్చుకొని తరించుటకు అవకాశము కలదు. తరంగము చిన్నదైనను దాని కాధారభూతమైన సముద్రమును భావించి దానిలో లీనమగుటకు, సముద్రరూపమగుటకు అడ్డానికి హక్కుగలదు. కావున ఎట్టి అల్పవ్యక్తి అయినప్పటికిని ఎవరును ఇక అధైర్యపడవలసిన పనిలేదు. హృదయమును పవిత్రమొనర్చుకొని తన విజరూపమగు ఆత్మను తెలిసికొనిన చాలును. తరించిపోవును.

అనేకతరంగములున్నప్పటికిని వాని నామరూపములను వదలి జలమును మాత్రము చూచువానివలెను, వెక్కుకుండలను చూచియు వానియందలి మృత్తికనే వీక్షించువానివలెను, పుష్పమాలలోని అనేకపుష్పములలోనగల దారమును చూచువానివలెను ప్రపంచమున అనేక జీవరాసులను, భిన్నభిన్న పదార్థములను చూచినను వాని ఉపాధిరూపమును, నామరూపములను వదలి అన్నిటియందును అనుస్యూతమైయున్న అవిభక్తమగు ఏకమైన ఆత్మనే చూచువాడు సాత్త్విక జ్ఞానయుతుడని చెప్పబడును. అనగా అనేకత్వములో ఏకత్వమును, నాశములో అవినాశిత్వమును, విభజిత వస్తువులలు అవిభక్తత్వముగ వీక్షింపగల్గుటయే ఉత్తమజ్ఞానమని భావము. దీనినిబట్టి ప్రపంచమున అనేకత్వమును జూచుట కేవలము అజ్ఞానమేయని తేలుచున్నది.

ఈ శ్లోకమున ఆత్మవస్తువునకు మూడు విశేషణములు చెప్పబడినవి — అది (1) ఏకమైనది (2) అవ్యయమైనది (3) అవిభక్తమైనది — అని. ప్రపంచవస్తువులకును ఆత్మకును భేదము ఈ క్రింద తేలుపబడుచున్నది.

ప్రపంచవస్తువులు	ఆత్మ (దైవము)
(1) అనేకములైనవి	ఏకమైనది (ఏకమ్)
(2) నాశవంతములు	నాశరహితమైనది (అవ్యయమ్)
(3) విభాగముతో గూడినవి	అవిభక్తమైనది (అవిభక్తమ్)

లోకమున వెక్కు జ్ఞానములు కలవు — సంగీతజ్ఞానము, సాహిత్యజ్ఞానము, రాజకీయ జ్ఞానము మున్నగునవి. కాని ఏ జ్ఞానమువలన మనుజుడు అనేకత్వములో ఏకత్వమును, మృత్యువులో అమృతత్వమును, విభాగములో అవిభాగమును గాంచగల్గునో అదియే అన్ని జ్ఞానములలోను శ్రేష్ఠమైనదని, అదియే సాత్త్వికజ్ఞానమని భగవానుడు తెలిపెను. అదియే అధ్యాత్మవిద్య. కాబట్టి విజ్ఞులు ఈ భగవద్వాక్యమునందు విశ్వాసముకలవారై ఉత్తమోత్తమజ్ఞానమునే బడసి ధన్యులయ్యెదరుగాక! దీనినిబట్టి ప్రపంచములో ఎందఱో మేధాసంపన్నులు, కళాకుశలురు ఉన్నప్పటికిని ఇట్టి సర్వభూతాత్మభావము, సర్వాత్మజ్ఞానము, అవిభక్తదైవభావములేనిచో వారందఱును భగవద్దృష్టిలో వాస్తవజ్ఞానరహితులే యగుదురు. కావున లౌకికములగు ఇతర విద్యలు, జ్ఞానములు ఎన్నియున్నప్పటికిని ప్రతివారును భగవత్ప్రోక్తమగు ఈ సాత్త్వికజ్ఞానమును అవలంబించి సర్వాత్మదృష్టిగలవారై

జీవితమును తరింపజేసికొనవలెను. అట్లు కాక, లోకములో భిన్నత్వమును కాంచుచో, అందులకు ఫలితము సంసారబంధమే, మృత్యువే, జననమరణదుఃఖమే. ఉపనిషత్తు తీయర్థమునే ఈప్రకారముగ తెలుపుచున్నవి —

'మృత్యోస్సమృత్యు మాప్నోతి య ఇహానానేవ పశ్యతి'. కావున ప్రపంచములో ఏ ప్రాణిని చూచినప్పటికిని అతని దేహమునైగాని, గుణములనైగాని దృష్టినుంచక లోనగల ఆత్మనైనచే దృష్టిమంచవలెను. దేహదృష్టిమాత్రము గలిగియుండువారు అధములు. మనోదృష్టి గలిగియుండువారు, అనగా ఒకప్రాణిని జూచినపుడు అతని గుణములను మాత్రము పరికించువారు మధ్యములు. ఆత్మదృష్టి, దైవదృష్టిగలవారు ఉత్తములు. ఈ భావమే ఈ శ్లోకమున వ్యక్తీకరింపబడినది. కావున అట్టి ఆత్మదృష్టికై పాత్త్వికజ్ఞానమునకై పర్యాలము యత్నించవలెను.

ప్ర:- పాత్త్వికజ్ఞానముయొక్క లక్షణమేమి?

ఉ:- ఏ జ్ఞానముచే మనుజుడు వేఱువేఱుగమున్న సమస్త ప్రాణులందును, ఏకమై, వాశరహితమై, అవిభక్తమైనట్టి ఆత్మవస్తువును వీక్షింపగల్గునో అదియే పాత్త్వికజ్ఞానము.

ప్ర:- భగవంతు డెనటుగలరు?

ఉ:- సమస్త చరాచర ప్రాణికోట్లయందును గలరు.

ప్ర:- ఆత్మయొక్క స్వరూపమేది?

ఉ:- అది (1) ఏకమైనది (2) వాశరహితమైనది (3) అవిభక్తమైనది.

ప్ర:- ఈ ప్రపంచమున అనేకత్వము సత్యమా?

ఉ:- కాదు. ఏకత్వమే సత్యమైనది (వూసలలో దారమువలె, తరంగములలో జలమువలె).

అ॥ రాజసజ్ఞానము చెప్పుచున్నారు —

21. పృథక్త్వేన తు యుజ్జ్ఞానం నానాభావాన్ పృథగ్విధాన్
వేత్తి సర్వేషు భూతేషు తజ్జ్ఞానం విద్ధి రాజసమ్. 21

టీక:- యత్ జ్ఞానమ్ = ఏ జ్ఞానమును, సర్వేషు = సమస్తమైన, భూతేషు = ప్రాణులందును, పృథగ్విధాన్ = వేఱువేఱు విధములుగమున్న, నానాభావాన్ = అనేకములగుజీవులను, పృథక్త్వేనతు = వేఱువేఱుగా, వేత్తి = తెలిసికొనుచున్నదో, తత్ జ్ఞానమ్ = అట్టిజ్ఞానము, రాజసమ్ = రాజసజ్ఞానమని, విద్ధి = ఎఱుఁగుము.

తా:- ఏ జ్ఞానమువలన మనుజుడు సమస్తప్రాణులందును వేఱువేఱువిధములుగ మున్న అనేక జీవులను వేఱువేఱుగా తెలుఁగుచున్నాడో, అట్టి జ్ఞానమును రాజసజ్ఞానమని తెలిసికొనుము.

వ్యాఖ్య:- ప్రపంచమునగల ప్రాణులలో 'వీడువేఱు, వీడువేఱు' – అని యీప్రకారముగ అనేకత్వమునుజూచుట ఉత్తమజ్ఞానముకాదు. అది రాజసమేయగును. అట్టి జ్ఞానముకలవా రొకవ్యక్తిని చూచినపుడు అతని గుణమును పరికించుదురేకాని ఆత్మను కాదు. కనుకనే వారు వ్యక్తులలో భిన్నత్వమును జూచుదురు. ఇట్టి రాజసజ్ఞానమునే యిపుడు ప్రపంచమున నెక్కుడు కలిగియుండుచున్నారు. ఏయనగా వారు ప్రాణులలో భిన్నత్వమునే కాంచుచున్నారు. కావున అద్దానిని తొలగించుకొని అద్వైత భావమును సమదృష్టిని అవలంబించవలెను (దిండ్లయందు నై గలీబులనై దృష్టినుంచక లోనగలదూదినైనచే దృష్టిగలిగియుండునట్లు).

ప్ర:- రాజసజ్ఞానముయొక్క లక్షణమేమి?

ఉ:- ప్రపంచములో అనేకత్వమునుజూచుట, పర్యవీవులందును 'వీడు వేఱు, వీడు వేఱు' అను భేదభావము గలిగియుండుట.

అ॥ ఇక తామసజ్ఞానమును గూర్చి తెలుపుచున్నారు —

22. యత్తు కృత్స్నవదేకస్మిన్ కార్యే సక్తమహైతుకమ్
అతత్త్వార్థవదల్పం చ తత్తామసముదాహృతమ్. 22

టీక:- యత్ తు = ఏ జ్ఞానమైతే, ఏకస్మిన్ కార్యే = ఏదేని ఒక్క వివియందు (శరీరప్రతిమాదులందు), కృత్స్నవత్ = సమస్తమునందువలె (అంతయు అదియేయని), సక్తమ్ = తగిలి యుండునో, అహైతుకమ్ = అందులకు తగిన హేతువులేకయుండునో, అతత్త్వార్థవత్ = తత్త్వమును (సత్యవస్తువును) తెలియక నుండునో, అల్పంచ = అల్పమైనదిగ (వ్యాపనంలేమిమ గలిగినదిగ)నుండునో, తత్ = అట్టి జ్ఞానము, తామసం = తామసజ్ఞానమని, ఉదాహృతమ్ = చెప్పబడినది.

తా:- ఏ జ్ఞానమువలన మనుజుడు ఏదేని ఒక్క వివియందు (శరీర, ప్రతిమాదులందు) సమస్తమును అదియేయని తగిలియుండునో, అందులకు తగిన హేతువు లేకుండునో, తత్త్వమును (సత్యవస్తువును) తెలియకనుండునో, అల్పమైనదిగ (అల్పనంలేమి గలిగినదిగ) యుండునో అట్టి జ్ఞానము తామసజ్ఞానమని చెప్పబడినది.

వ్యాఖ్య:- తామసజ్ఞానము కలవాడు ఏదియో యొక దృశ్యవస్తువును పట్టుకొని ఏదియో మునిగిపోయినట్లు దానియందే ఆసక్తిగలిగి, అదియే సమస్తమని తలంచుచుండును. అతడు ఒకవ్యక్తియొక్క శరీరమును మాత్రమేచూచి, ఆ శరీరమే ఆత్మయని అదియే సమస్తమని భావించుచుండును. రాజసజ్ఞానము గలవాడు లోని గుణములను, మనోభావములను మాత్రమే చూచును. పాత్త్వికజ్ఞానముకలవాడు లోని అవిభక్తమగు ఆత్మనే వీక్షించును. చంచలవస్తువులగు దేహము, మనస్సు రెండును వికారవంతములై నవి. అస్థిరములైనవి. కావున వాని నాశ్రయించువాడు, వానియెడల దృష్టిగలవాడు

అస్థిరత్వమునే, వినాశమునే, జననమరణములనే పొందుచుండును. నిత్యమై, స్థిరమై, అవ్యయమైనట్టి ఆత్మనాశ్రయించువాడు, అట్టి ఆత్మదృష్టిగలవాడు నిత్య, పునరావృత్తి రహిత ఆత్మపదవినే పొందును. కాబట్టి రాజస, తామసజ్ఞానముల రెండిటిని వదలి సాత్త్వికజ్ఞానముచే విజ్ఞుడవలంబించవలెను.

ప్ర:- తామసజ్ఞాన మెట్టిది?

ఉ:- విడియో యొక దృశ్యమన్నట్లును పట్టుకొని దానియందే ఆసక్తిగలిగి, అదియే సమస్తమని భావించునది (దృష్టాంతమునకు శరీరమును జూచి అదియే ఆత్మయనిభావించుట) (2) అందులకు తగిన హేతువును జూపజాలనిది (3) తత్త్వమును, సత్యమన్నట్లును తెలియనిది (4) అల్పవిలము గలిగి యుండునది — తామసజ్ఞానమనబడును.

అ॥ ఇంతవరకు మూడు విధములైన జ్ఞానములనుగూర్చి తెలిపి ఇక మూడు విధములైన కర్మలను గుఱించి తెలుపదోవుచు మొట్టమొదట సాత్త్వికకర్మమునుగూర్చి చెప్పుచున్నారు —

23. నియతం సఙ్గరహితమరాగద్వేషతః కృతమ్
అఫలప్రేప్సునా కర్మ యత్తత్సాత్త్వికముచ్యతే. 23

టీక:- నియతమ్ = శాస్త్రముచే నియమింపబడిన, యత్ కర్మ = ఏకర్మము, అఫలప్రేప్సునా = ఫలాపేక్ష లేనివానిచేత, సఙ్గరహితమ్ = ఆసక్తి లేకయు (తాను కర్తయను అభిమానములేక), అరాగద్వేషతః = రాగద్వేషములు లేకుండగను, కృతమ్ = చేయబడినదో, తత్ = అది, సాత్త్వికమ్ = సాత్త్వికకర్మయని, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా:- శాస్త్రముచే నియమింపబడినదియు, ఫలాపేక్షగాని, ఆసక్తి (సంగము), అభిమానముగాని, రాగద్వేషములుగాని లేకుండ చేయబడునదియు సాత్త్వికకర్మమనంబడును.

వ్యాఖ్య:- కర్మను గుఱించి యెంచిచెప్పవలసివచ్చినను 'నియతం' 'నియతం' అని భగవానుడు పదేపదే వ్యాకుచ్చుచున్నారు. నియతమనగా వేదశాస్త్రాదులచే నియమింపబడినది అని యర్థము. వారివారికి తోచినదే సత్యమని భావించక జనులు శాస్త్రప్రమాణమును గైకొని, దానితో తన యనుభవమును మేళవింపజేసికొని వ్యవహరింపవలెను. కనుకనే ఇష్టమువచ్చిన కర్మనుచేయక శాస్త్రనియతమగు కర్మనే చేయవలెనని యీశ్లోకంబులకు కారణమైనది. 'నహికశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్' అనునట్లు ప్రపంచములో కర్మచేయక ఎవరును ఉండలేరుగనుక, కర్మయనునది నిత్యజీవితములో సర్వులకును అవశ్యకర్తవ్యమైయుండుటవలన దానిరహస్యమును ఎల్లరును బాగుగ తెలిసికొనియుండుట చాల్యమైయున్నది. కాబట్టి సాత్త్వికకర్మమునుగూర్చి భగవాను డిచట తెలిపిన శ్లోకములు సర్వులకును చాల ముఖ్యములైయున్నవి. కర్మ యేప్రకారముండవలెనన—

(1) శాస్త్రనియతమై యుండవలెను.

(2) సంగరహితముగ (ఆసక్తి, అభిమానములేకుండ) గావింపబడవలెను.

(3) రాగద్వేషములులేకుండ చేయబడవలెను.

(4) ఫలాపేక్షలేక వొనర్చబడవలెను.

శ్లో వాలుగు విధముల పరిపోయి ఆచరింపబడు కర్మ చిత్తశుద్ధికరమై, వ్యాధి మాలిన్యనివారకమై, దోషధ్వంసకమై, జ్ఞానదాయకమై, మోక్షప్రదమైయుండుటందు.

'సఙ్గరహితమ్' — 'బుద్ధిర్యస్య న లిప్యతే' అని ఇదివఱలో తెలుపబడినట్లు కర్మ లందు బుద్ధి అంటుకొనకయుండుటయే అసంగత్వము. అనగా 'నేను చేయుచున్నా'ను అభిమానముగాని, మమత్వముగాని, ఆసక్తిగాని యుండదాయె. అట్టివాడు కర్మపాశ ముచే 'న నిబధ్యతే —' బంధింపబడనేరడని గీతాశయము. కావున సంగరహితముగ, ఫలాపేక్షావర్జితముగ కార్యముల నాచరించుటమ అభ్యసింపవలెను.

'అరాగద్వేషతః' — పదార్థములపై రాగద్వేషములులేనప్పుడే సంగరహితముగ కార్య మాచరించుటకు వీలుపడును. మఱియు ఫలాభిలాషను త్యజించుటకును అమకూలంపడును. కాబట్టి కర్మయొక్క శుద్ధత్వమున కీ రాగద్వేషరాహిత్యము అత్యంతావశ్యకమైయున్నది.

ప్ర:- సాత్త్వికకర్మయెట్టిది?

ఉ:- (1) శాస్త్రనియమితమైనది (2) సంగరహితముగ నాచరింపబడునది (3) రాగద్వేష వర్జితముగ నొనర్చబడునది (4) ఫలాభిలాషలేక గావింపబడునది — సాత్త్వికకర్మయనబడును.

అ॥ రాజసకర్మమునుగూర్చి చెప్పుచున్నారు —

24. యత్తు కామేప్సునా కర్మ సాహంకారేణ వా పునః
క్రియతే బహులాయాసం తద్రాజసముదాహృతమ్. 24

టీక:- కామేప్సునా = ఫలాపేక్షగలవానిచేతగాని, పునః = మఱియు, సాహంకారేణ వా = (నేను కర్తయను) అహంకారముతోగూడినవానిచేగాని, బహులాయాసమ్ = అధికప్రయాసకరమగు, యత్ కర్మతు = ఏ కర్మమైతే, క్రియతే = చేయబడుచున్నదో, తత్ = అది, రాజసమ్ = రాజసకర్మయని, ఉదాహృతమ్ = చెప్పబడినది.

తా:- ఫలాపేక్షగలవానిచేతగాని, మఱియు అహంకారముతోగూడినవానిచేగాని అధిక ప్రయాసకరమగు కర్మ మేది చేయబడుచున్నదో, అది రాజసకర్మయని చెప్పబడినది.

వ్యాఖ్య:- (1) ఫలాపేక్షతోను (2) అహంకారముతోను గూడి చేయబడు కర్మ రాజసకర్మ మనబడును. 'ఆయాసమ్' అని చెప్పక 'బహులాయాసమ్' అని చెప్పుటవలన రాజసకర్మావలంబి అత్యంతప్రయాసతోగూడిన కార్యములను జేయుచుండునని తెలియు

చున్నది. కాని అట్టి కర్మలవలన ఆతనికి ప్రయాసయే మిగులునుగాని, బంధనివృత్తి కలుగజాలదు. ఏలయనిన అయ్యవి అహంకారము, ఫలాపేక్షయను దోషములతో గూడి యున్నవి. అహంకారమే బంధము, కర్తృత్వమే బంధము. ఫలాకాంక్షయే బంధము. కాబట్టి విజ్ఞుడట్టి రాజసకర్మలజోలికిపోక, సాత్త్వికకర్మలనే నిష్కామబుద్ధితో నాచరించి తరించవలెను.

ప్ర:- రాజసకర్మ యెట్టిది?

ఉ:- (1) ఫలాపేక్షతోను (2) అహంకారముతోనుగూడి యాచరింపబడునది (3) అధిక ప్రయాసతో గూడినది.

అ|| తామసకర్మను వేర్కొనుచున్నారు —

25. అనుబన్ధం క్షయం హింసామనపేక్ష్య చ పౌరుషమ్
మోహాదారభ్యతే కర్మ యత్తత్తామసముచ్యతే. 25

టీక:- అనుబన్ధమ్ = తామచేయుకర్మకు మున్ముందు గలుగబోవు దుఃఖాదులను, క్షయమ్ = (ధనాదులయొక్క) నాశమును, హింసామ్ = (తనయొక్కయు, ఇతరులయొక్కయు శరీరాదులకు గల్గు) బాధను, పౌరుషమ్ = తన సామర్థ్యమును, అనపేక్ష్య = ఆలోచింపక, మోహాత్ = అవివేకమువలన, యత్ కర్మ = ఏ కర్మము, ఆరభ్యతే = ప్రారంభింపబడుచున్నదో, తత్ = అది, తామసమ్ = తామసకర్మయని, ఉచ్యతే = చెప్పబడుచున్నది.

తా:- తానుచేయుకర్మకు మున్ముందు కలుగబోవు దుఃఖాదులను (ధనాదుల) నాశమును, (తనయొక్క, ఇతరులయొక్క శరీరాదులకుగల్గు) బాధను, తన సామర్థ్యమును ఆలోచింపక, అవివేకముతో ప్రారంభింపబడు కర్మము తామసకర్మయని చెప్పబడుచున్నది.

వ్యాఖ్య:- తామసకర్మావలంబి ముందు వెనుకలు ఆలోచింపక కర్మలు ప్రారంభించును. ఆకర్మవలనకలుగబోవు దుఃఖములనుగుఱించి విచారింపడు. ఇతరులకు దానివలన కలుగు బాధనుగూడ యోచింపడు. తనశక్తిసామర్థ్యములనుగూడ చూచుకొనడు. అవివేకముతో గ్రుడ్డిగా కర్మలుచేయ మొదలిడును. అట్టివాడు చేయుకర్మ మహాప్రమాదభూయిష్ఠమైయుండును గావున అది సర్వదా త్యాజ్యమేయగును.

మఱియు సామాన్యముగ భగవద్విముఖుడై, స్వార్థసాధనకొఱకు గావించు దృశ్యవిషయసంపాదనారూపమైన కర్మలన్నియు రాజస, తామస క్రియలక్రిందకే వచ్చును. ఏలయనిన, వానిచే తన ఆత్మకు కలుగు నష్టము (సంసారబంధము) నతడు ఆలోచించుటలేదు.

'మోహాత్' — అనుటవలన ఈ రాజస, తామసక్రియలన్నిటికిని మూలకారణము అవివేకము, అజ్ఞానము అయియున్నదని స్పష్టమగుచున్నది. కాబట్టి మొట్టమొదట

వివేకమును సంపాదించి ఇట్టి రాజస తామసాది వృత్తులను త్యజించి జీవితమును సంస్కరించుకొనవలయును.

ప్ర:- తామసకర్మ యెట్టిది?

ఉ:- ముందు కలుగబోవు దుఃఖాదులను, (ధనాదుల) నాశమును, (దేహాదుల) బాధను తన సామర్థ్యమును ఆలోచింపక అవివేకముతో గ్రుడ్డిగా నాచరింపబడు కర్మము తామసకర్మమనబడును.

ప్ర:- ఇట్టి తామస ప్రవృత్తికి కారణమేమి?

ఉ:- అవివేకము.

అ|| మూడు విధములగు కర్తలను గుఱించిచెప్పుచు మొదట సాత్త్విక కర్తయొక్క స్వభావమును తెలియజేయుచున్నారు.

26. ముక్తసఙ్గోనహంవాదీ ధృత్యుత్సాహసమన్వితః
సిద్ధ్యసిద్ధ్యోర్నిర్వికారః కర్తా సాత్త్విక ఉచ్యతే. 26

టీక:- ముక్తసఙ్గః = సంగమును (ఫలాపేక్షను) విడిచినవాడును, అనహంవాదీ = 'నేను కర్తను'నన్ అభిమానము, అహంభావము లేనివాడును, ధృత్యుత్సాహసమన్వితః = ధైర్యము, ఉత్సాహము — వీనితో గూడియున్నవాడును, సిద్ధ్యసిద్ధ్యోః = కార్యము సిద్ధించువాడును, సిద్ధింపకుండునవ్వాడును, నిర్వికారః = వికారమును జెందనివాడును నగు, కర్తా = కర్త, సాత్త్వికః = సాత్త్వికకర్తయని, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా:- సంగమును (ఆసక్తిని, ఫలాపేక్షను) విడచినవాడును, 'నేను కర్తను'ను అభిమానము, అహంభావము లేనివాడును, ధైర్యముతోను, ఉత్సాహముతోను గూడియున్నవాడును, కార్యము సిద్ధించినను, సిద్ధింపకున్నను వికారమును జెందనివాడునునగు కర్త సాత్త్వికకర్తయని చెప్పబడుచున్నాడు.

వ్యాఖ్య:- నిత్యజీవితములో మనుజుడు నిరంతరము ఏదియోయొక కర్మను చేయవలసియే యుండుటవలన కర్తకుండవలసిన ఈ లక్షణములను తెలిసికొనినచో చక్కగ వ్యవహరించుటకు వీలగును. ఇచట కర్తకు నాలుగు ఉత్తమ లక్షణములు వేర్కొనబడినవి — అందు మొదటిది సంగము లేకుండుట. అనగా కార్యముచేసినను ఫలాపేక్షను విడచిపెట్టి కార్యమునందు తగుల్కొనక అసంగుడై యుండవలెను. రెండవది, 'అహం' భావము లేకుండుట. అనగా 'నేను కర్తను'ను అభిమానము లేకుండవలెను. ఇక మూడవది ధైర్యోత్సాహములతో గూడియుండుట. పిరికితనమునకును, విరుత్సాహమునకును అధ్యాత్మక్షేత్రమున చోటే లేదు. అవికలవాడు ఒక్క అడుగైనను పరమార్థరంగమున ముందునకు వేయలేడు. తాను కేవలము నిత్యశుద్ధబుద్ధముక్తఆత్మస్వరూపుడే యని తలంచుకొనుచుండినచో అవరిమిత ధైర్యము, ఉత్సాహము మనుజునకు కలుగు

చుండును. వాస్తవముగ తానట్టి నిర్మలాత్మయేకావున ఇక ఆధైర్యమును, నిరుత్సాహము పారద్రోలి సాధనలందు ప్రయత్నశీలుడు కావలెను. సాత్త్వికకర్తయొక్క లాభనష్టక్షణము కార్యముయొక్క సిద్ధి, అసిద్ధులందు నిర్వికారుడైయుండుట. కార్యమునందు అవజయమును పొందినచో, లేక కార్యము విఫలమైనచో జయము కొఱకై, సఫలత్వము కొఱకై తిరిగి యత్నించవలసినదేకాని వివిధమైన మనోవికారమును బొందగూడదు. ద్వంద్వములకును ఏమాత్రము జంకగూడదు. ఈ జగత్తంతయు మిథ్యాభూతమని యెంచియు, తాను సాక్షియగు సత్యఆత్మస్వరూపుడని భావించియు, ద్వంద్వములందు సమబుద్ధిగలిగి వర్తించవలెను.

ప్ర:- సాత్త్వికకర్తయొక్క లక్షణము లేవి?

ఉ:- (1) సంగముమ (వలాపేక్షను) విడచుట (2) 'నేను కర్తన' ను అహంభావము లేకుండుట (3) ధైర్యోత్సాహములు గలిగియుండుట (4) కార్యము సఫలమైనను, విఫలమైనను, వివిధమైన వికారమును బొందకుండుట.

అ॥ రాజసకర్తనుగూర్చి చెప్పుచున్నారు —

27. రాగీ కర్మఫలప్రేప్సుర్లుబ్ధో హింసాత్మకోఽశుచిః
హర్షశోకాన్వితః కర్తా రాజసః పరికీర్తితః. 27

టీక:- రాగీ = అనురాగము (బంధ్యాదులం దభిమానము) గలవాడును, కర్మఫలప్రేప్సుః = కర్మఫలము ఆశ్రయించువాడును, లుబ్ధః = లోభియు, హింసాత్మకః = హింసాస్వభావముకలవాడును, అశుచిః = శుచిత్వములేనివాడును, హర్షశోకాన్వితః = (కార్యము సిద్ధించినవుడు) సంతోషములోను (కార్యము చెడినవుడు) దుఃఖములోను గూడియుండువాడునగు, కర్తా = కర్త, రాజసః = రాజసకర్తయని, పరికీర్తితః = చెప్పబడియున్నాడు.

తా:- అనురాగము (బంధ్యాదులం దభిమానము) గలవాడును, కర్మఫలము నాశించువాడును, లోభియు, హింసాస్వభావము కలవాడును, శుచిత్వము లేనివాడును, (కార్యము సిద్ధించినవుడు) సంతోషములోను, (చెడినవుడు) దుఃఖములోను గూడియుండువాడునగు కర్త రాజసకర్తయని చెప్పబడును.

వ్యాఖ్య:- ఈ పై లక్షణములు గలవాడు రాజసకర్తయని చెప్పబడుటవలన, ఉత్తముడైనవాడు ఆ లక్షణములను త్యజించివేయవలెననుట సుస్పష్టమై యున్నది. అనగా బంధ్యాదులందును, ఇతర ప్రాపంచిక పదార్థములందును అనురాగము (అభిమానము) లేకుండవలెను. కర్మఫలమును కోరరాదు. ఏప్రాణిని హింసింపరాదు. అశుభ్రతమును త్యజించవలెను. కార్యముయొక్క సిద్ధి, అసిద్ధులందు హర్షశోకము లను మనోవికారములు లేకుండ సమచిత్తుడై, ద్వంద్వసహిష్ణువై యుండవలెను. ప్రతివాడును తన హృదయమును పరిశోధించుకొని ఈపైవదెలిపిన రాజసకర్తయొక్క లక్షణములున్నచో వానిని ప్రయత్నపూర్వకముగ విడనాడి సాత్త్వికకర్తయే అయియుండులాగున చూడవలెను.

ప్ర:- రాజసకర్త యెట్టివాడు?

ఉ:- (1) (బంధ్యాదులందు) అనురాగముగలవాడును (2) కర్మఫలము నాశించువాడును (3) లోభియు (4) హింసాస్వభావముగలవాడును (5) శుచిత్వములేనివాడును (6) (కార్య సిద్ధియందు) సంతోషముతోను, (కార్యవైఫల్యమునందు) దుఃఖముతోను గూడియుండువాడును రాజసకర్తయనబడును.

అ॥ ఇక తామసకర్తయొక్క లక్షణములను వివరించుచున్నారు —

28. అయుక్తః ప్రాకృతః స్తబ్ధః శఠో నైష్కృతికోఽలస*
విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే. 28

టీక:- అయుక్తః = మనోనిగ్రహము (లేక, చిత్తైకాగ్రత) లేనివాడును, ప్రాకృతః = పామర స్వభావముగలవాడును (అవివేకియు), స్తబ్ధః = వినయములేనివాడును, శఠః = మోసగాడును, నైష్కృతికః = ఇతరులను వంచించి వారికార్యములను పాడుచేయువాడును, అలసః = పోరుతనముగలవాడును, విషాదీ = ఎల్లప్పుడు దిగులుతో మండువాడును, దీర్ఘసూత్రీ చ = స్వల్పకాలములో చేయవలసినదానిని దీర్ఘకాలమునకైనను పూర్తిచేయనివాడును అగు, కర్తా = కర్త, తామసః = తామసకర్తయని, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా:- మనోనిగ్రహము (లేక చిత్తైకాగ్రత) లేనివాడును, పామర స్వభావము గలవాడును (అవివేకము), వినయము లేనివాడును, మోసగాడును, ఇతరులను వంచించి వారిజీవనములను పాడుచేయువాడును, పోరితనముగలవాడును, ఎల్లప్పుడు దిగులుతో నుండువాడును, స్వల్పకాలములో చేయవలసినదానిని దీర్ఘకాలమునకైనను పూర్తిచేయని వాడును అగు కర్త తామసకర్త యని చెప్పబడుచున్నాడు.

వ్యాఖ్య:- 'అయుక్తః' — మనస్సు బహిర్ముఖముగాను, చంచలముగాను నుండువాడు, ఆత్మయందు నిలుకడలేనివాడు, ఏకాగ్రత, నిగ్రహము లేకయుండువాడు అయుక్తుడనబడును. ఆత్మతో, భగవంతునితో గూడియుండనివాడు అయుక్తుడు. అట్టి వాని మనస్సు నిగ్రహములేక బయటనే తిరుగాడుచుండును.

'ప్రాకృతః' = ప్రకృతిగుణములు కలవాడు ప్రాకృతుడు. సంస్కారము లేనివాడు పామరుడని అర్థము. ప్రతివాడును తనయందలి ప్రకృతిగుణములను తొలగించుకొని అప్రాకృతుడుగ, దైవస్వరూపుడుగ మారవలెను.

'నైష్కృతికః' = ఇతరుల కార్యములను చెడగొట్టువాడు. ఇతరులను వంచించువాడు. పామాన్యముగ జనులు వాలుగు రకములుగ నుందురు. (1) తన నిజమునుగూడ చూడక ఇతరులకు మేలుచేయువాడు (2) తన నిజము చూచుకొనుచు ఇతరులకు

* నైకృతికోఽలసః — పాఠాన్తరము.

హితమొనర్చువాడు (3) తనసుఖము కొఱకు వరులకు కీడుచేయువాడు (4) అనవసర ముగా ఇతరులకు కీడుచేయువాడు. మొదటివాడు ఉత్తముడు. రెండవవాడు మధ్యముడు. మూడవవాడు అధముడు. నాల్గవవాడు అధమాధముడు. ఈశ్లోకమున తెలువబడిన 'నైష్కృతికులు' చివరి రెండు తరగతులకు జెందినవారు.

'అలసః' — సోమరి — భగవానుడు సోమరితనమును తామసగుణముగజెప్పి దానిని పారద్రోలవలసినదిగా బోధించుచున్నారు. సోమరి ఏరంగమందును వృద్ధికి రానేరడు. అధ్యాత్మరంగమున సోమరులకు చోటేలేదు.

'విషాదీ' — తామసకర్త ప్రతికార్యమందును ఏడువుమొగము పెట్టుకొని యుండును. వాస్తవముగ అనంతానందపరిపూర్ణుడగు మానవుడు విషాదయుక్తుడై మూలుగుచుండుట కేవలము అజ్ఞానమువలననే యగును. కావున గంభీరమగు స్వస్వరూపము నెఱిఁగి విషాదమున పారద్రోలవలెను.

'దీర్ఘసూత్రీ' — మందకొడిగ ప్రవర్తించువాడు. తాబేలు నడకవంటి గమనము గలిగి చిన్నవనిని గంటలతరబడి చేయుచు, లేక అసలేచేయక 'వాయిదా' వేయుచునుం డును. తామసకర్త 'తరువాత చూచెదములే' అను ప్రమత్తతతో గూడిన భావము గలిగియుండును. మహాభారతములోని శాంతిపర్వమున భీష్ముడు ధర్మరాజునకు 'దీర్ఘ దర్శి, ప్రాప్తకాలజ్ఞుడు, దీర్ఘసూత్రి' అను మూడు చేవలనుగూర్చి బోధించిన విషయ మీసందర్భమున జ్ఞప్తికి తెచ్చుకొనుట యుక్తము. ఆమూడు చేవలలో దీర్ఘదర్శి దూరపు ఆలోచనగలది. ప్రాప్తకాలజ్ఞుడు కొంత ప్రయత్నలోపముగలది. దీర్ఘసూత్రి ఏ ప్రయ త్నము చేయని సోమరి. (కథలో అది బెస్తవాని వలలోపడి మరణించును). కాబట్టి ఇట్టి దీర్ఘసూత్రత్వమును, అలసత్వమును, సోమరితనమును ముముక్షువులు దరికి చేర్చరాదు. అమూల్యమగు మానవజన్మను బడసి భగవత్ప్రాప్తికై యత్నింపక సోమరిగ కాలము గడుపుట మహాప్రమాదకరమని యెఱుంగవలెను.

ప్ర:- తామసకర్త యెట్టివాడు?

ఉ:- (1) మనోనిగ్రహము (చిత్తైకాగ్రత) లేనివాడు (2) పామరుడు (3) మొద్దు, వినయము లేనివాడు (4) మోసగాడు (5) ఇతరుల కార్యములను చెడగొట్టువాడు (6) సోమరి (7) ఎల్లప్పుడు ఏదియోచింతతో దుఃఖముతో గూడియుండువాడు (8) పనులను తెమల్చక దీర్ఘకాలము కొనసాగించువాడు — తామసకర్త యనబడును.

అ॥ బుద్ధి, ధైర్యము — అనువానియొక్క సత్త్వాది త్రివిధరూపములను వేఱువేఱుగ తెలువబోవుచున్నారు —

29. బుద్ధేర్భేదం ధృతేశ్చైవ గుణతస్త్రివిధం శృణు
ప్రోచ్యమానమశేషేణ పృథక్త్వేన ధనంజయ. 29

టీక:- ధనంజయ = ఓ అర్జునా!, బుద్ధేః = బుద్ధియొక్కయు, ధృతేః చ ఏ = ధైర్యముయొక్కయు, భేదమ్ = భేదమును, గుణతః = గుణములనుబట్టి, త్రివిధమ్ = మూడు విధములుగా, పృథక్త్వేన = వేఱ్వేఱుగాను, అశేషేణ = సంపూర్ణముగాను, ప్రోచ్యమానమ్ = చెప్పబడుచున్నదానిని, శృణు = వినుము.

తా:- ఓ అర్జునా! బుద్ధియొక్కయు, ధైర్యముయొక్కయు భేదమును గుణము లనుబట్టి మూడువిధములుగా వేఱ్వేఱుగను, సంపూర్ణముగను చెప్పబడుచున్నదానిని (నీ వివుడు) వినుము.

అ॥ మొట్టమొదట సాత్త్వికబుద్ధిని గూర్చి చెప్పచున్నారు —

30. ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే
బన్ధం మోక్షం చ యా వేత్తి బుద్ధిస్సా పార్థ సాత్త్వికీ. 30

టీక:- పార్థ = ఓ అర్జునా!, యాబుద్ధిః = ఏబుద్ధి, ప్రవృత్తించ = ధర్మమందు ప్రవృత్తిని (లేక ప్రవృత్తిమార్గమగు కర్మమార్గమును), నివృత్తిం చ = అధర్మమునుండి నివృత్తిని (లేక నివృత్తిమార్గమగు సన్న్యాసమార్గమును), కార్యాకార్యే = చేయదగుదానిని, చేయదగనిదానిని, భయాభయే = భయమును, అభయమును (నిర్భయత్వమును), బంధమ్ = బంధమును, మోక్షం చ = మోక్షమును, వేత్తి = తెలిసికొనుచున్నదో, సా = అట్టిబుద్ధి, సాత్త్వికీ = సాత్త్వికమైనది యగును.

తా:- ఓ అర్జునా! ఏ బుద్ధి ధర్మమందు ప్రవృత్తిని (లేక ప్రవృత్తిమార్గమగు కర్మమార్గమును), అధర్మమునుండి నివృత్తిని (లేక నివృత్తిమార్గమగు సన్న్యాసమార్గ మును), చేయదగుదానిని, చేయదగనిదానిని, భయమును, అభయమును, బంధమును, మోక్షమును తెలిసికొనుచున్నదో అట్టి బుద్ధి సాత్త్వికమైనది యగుము.

వ్యాఖ్య:- సాత్త్వికబుద్ధి మంచి చెడ్డల రెండిటినిగూర్చి తెలిసికొని మంచిని గ్రహించి చెడ్డను వదలివేయుచుండును. అట్లే బంధము, మోక్షము రెండిటిని తెలిసికొని బంధ మును పరిత్యజించి మోక్షమునుగూర్చి యత్నించును. అదేవిధమున భయరూపమగు ఈ దృశ్యసంసారస్థితినిజాచి, దానియెడల విరక్తిగలిగి, అభయరూపమగు నిత్యానంద పరమాత్మనే ఆశ్రయించి తరించును. అట్టి సాత్త్వికబుద్ధియే ఉత్తమోత్తమమైనది. కాబట్టి అట్టి బుద్ధి తమకు కలదాయని ప్రతివారును యోచించుకొని భగవద్దృష్టిలో 'బుద్ధి మంతులై' వర్తించుటకు ప్రయత్నించవలెను. ఇట్టి లక్షణములుగల బుద్ధిలేనిచో ఎంతటి పాండిత్యము, లౌకికప్రజ్ఞ యున్నవ్వటికిని జనులు బుద్ధికొఱవడినవారే యగుదురు.

ప్ర:- సాత్త్వికబుద్ధి యెట్టిది?

ఉ:- (1) ధర్మప్రవృత్తిని (లేక ప్రవృత్తిమార్గమును) (2) చేయదగినదానిని, చేయదగనిదానిని (3) భయమును, అభయమును (4) బంధమును, మోక్షమును — వీనిని చక్కగ తెలిసికొనగల బుద్ధియే సాత్త్వికబుద్ధియనబడును.

అ॥ రాజసబుద్ధిని తెలుపుచున్నారు —

31. యయా ధర్మమధర్మం చ కార్యం చాకార్యమేవ చ
అయథావత్ప్రజానాతి బుద్ధిస్సా పార్థ రాజసీ. 31

టీక:- పార్థ = ఓ అర్జునా!, యయా = ఏ బుద్ధిచేత, ధర్మమ్ = ధర్మమును, అధర్మమ్ చ = అధర్మమును, కార్యం చ = చేయుదగువదానిని, అకార్యం ఏవం చ = చేయుదగనిదానిని, అయథావత్ = ఉన్నది ఉన్నట్లుగాక (మఱియొక విధముగ, పొరపాటుగ), ప్రజానాతి = తెలిసికొనుచున్నాడో, సా బుద్ధిః = ఆ బుద్ధి, రాజసీ = రాజసమైనది (రజోగుణసంబంధమైనది) అగును.

తా:- ఓ అర్జునా! ఏ బుద్ధిచేత మనుజుడు ధర్మమును, అధర్మమును, చేయు దగినదానిని, చేయరానిదానిని, ఉన్నదిఉన్నట్లుకాక (మఱియొకవిధముగ, పొరపాటుగ) తెలిసికొనుచున్నాడో ఆ బుద్ధి రాజసబుద్ధియైయున్నది.

వ్యాఖ్య:- కొందఱిబుద్ధి ధర్మాధర్మములను, కర్తవ్యాకర్తవ్యములను శాస్త్రములందు బోధింపబడిన రీతిగాగాక, పెద్దలగు గురువులు తెలిపినరీతిగాగాక మఱియొక విధముగ పొరబాటుగ గ్రహించును. అట్టిబుద్ధి రాజసమైనది. దానిని పరిహరించి సాత్త్వికబుద్ధిగా ప్రయత్నముచే మార్చుకొనవలెను.

ప్ర:- రాజస బుద్ధి యెట్టిది?

ఉ:- ధర్మమును, అధర్మమును, కర్తవ్యమును, అకర్తవ్యమును ఉన్నదిఉన్నట్లుకాక పొరబాటుగా తెలిసికొను బుద్ధి రాజసబుద్ధియైయున్నది.

అ॥ ఇక తామసబుద్ధినిగూర్చి వచించుచున్నారు —

32. అధర్మం ధర్మమితి యా మన్యతే తమసావృతా
సర్వార్థాన్విపరీతాంశ్చ బుద్ధిస్సా పార్థ తామసీ. 32

టీక:- పార్థ = ఓ అర్జునా!, యా = ఏ బుద్ధి, తమసా = అవివేకముచేత, ఆవృతా = కప్పబడినదై, అధర్మమ్ = అధర్మమును, ధర్మమ్ ఇతి = ధర్మమనియు, సర్వార్థాన్ = మొత్తపదార్థములను, విపరీతాన్ చ = విరుద్ధములుగాను, మన్యతే = తలంచుచున్నదో, సా బుద్ధిః = అట్టిబుద్ధి, తామసీ = తామసమైనది (తమోగుణసంబంధమైనది) అగును.

తా:- ఓ అర్జునా! ఏ బుద్ధి అవివేకముచేత కప్పబడినదై అధర్మమును ధర్మమని యెంచునో, మఱియు సమస్తపదార్థములను విరుద్ధములుగా తలంచునో, అట్టి బుద్ధి తామసబుద్ధియైయున్నది.

వ్యాఖ్య:- తామసబుద్ధి గలవానికి అంతయు తల్లకిందుగానే కనిపించును. వికారమైన అద్దములో ముఖము వికృతముగ గనిపించునట్లును, పీటలో ప్రతిబింబము తల్లకిందుగ బాహించునట్లును, తామసబుద్ధియుతుడు కంతయు విపరీతముగ తోచును. 'సర్వార్థాన్' అని చెప్పనందువలన ఒకవిషయము కాదనియు, విశ్వజీవితములో ప్రతివిషయమును అతనికి విరుద్ధముగ గన్పట్టుననియు తెలియుచున్నది. దీనికంతటికిని కారణమేమి? — 'తమసావృతా' — బుద్ధి అవిద్యచే, అజ్ఞానముచే, అవివేకముచే గప్పబడు టయే కారణము. కల్లుతాగినవానికి లోకము తిరుగుచున్నట్లు గోచరించు విధమున, మాయామోహమదిరాపానముచే మత్తుడైయున్న అజ్ఞాని కీ జగత్తంతయు వ్యాప్తముగ గోచరించును. దృష్టాంతమువకు —

(1) లేని దేహము, జగత్తు వానికి ఉన్నట్లు చూపట్టును.
ఉన్న ఆత్మ (దైవము) లేనట్లు కన్పించును.

(2) దుఃఖభూయిష్ఠములైన విషయభోగములు వానికి సుఖకరములుగ తోచును. పర మానందదాయకమగు ఆత్మ (దైవము) వానికి రుచించకయే యుండును.

(3) రక్తమాంసమయమగు క్షణికదేహమందు వారు పొందర్యబుద్ధి గలిగి యుందురు. సచ్చిదానందస్వరూపమగు శాశ్వతపరమాత్మయందు హేయబుద్ధిని చూపుదురు.

వెయ్యేల, ధర్మమును అధర్మముగ జూచుదురు. అధర్మమును ధర్మముగ భావించు చుందురు. దీనికంతటికిని కారణము అవివేకమేయని ఇదివఱలో తెలుపబడియున్నది. కావున ఏ బుద్ధియందు అట్టివిద్య, తమస్సు కావురముండునో ఆ బుద్ధి మనోవిక్షిప్తమైన దియే యగును — అతడెంతటి లౌకికబలయుతుడైనను, విజ్ఞానసంపన్నుడైనను సరిసుమీ. కాబట్టి వివేకము వాకిలించి ప్రయత్నపూర్వకముగ అట్టి తమస్సును బుద్ధిమండి పారద్రోలి, సత్యమును సత్యముగను, అసత్యమును, అసత్యముగను గ్రహించు శక్తిని సంపాదించి కృతార్థులుకావలయును.

ప్ర:- తామసబుద్ధి యెట్టిది?

ఉ:- అవివేకముచే గప్పబడినదై అధర్మమును ధర్మముగను మొత్తపదార్థములను విరుద్ధ ములుగను గ్రహించునట్టి బుద్ధియై యున్నది.

అ॥ మూడు విధములగు ధైర్యములనుగూర్చి చెప్పబోవుచు మొదట సాత్త్వికధైర్య మును వివరించుచున్నారు —

33. ధృత్యా యయా ధారయతే మనఃప్రాణేన్ద్రియక్రియాః
యోగేనావ్యభిచారిణ్యా ధృతిస్సా పార్థ సాత్త్వికీ. 33

టీక:- పార్థ = ఓ అర్జునా!, అవ్యభిచారిణ్యా = చలించని, యయా ధృత్యా (యుక్తః) = ఏ ధైర్యముతోగూడినవాడై, మనఃప్రాణేన్ద్రియక్రియాః = మనస్సుయొక్కయు, ప్రాణులయొక్కయు, ఇంద్రియములయొక్కయు క్రియలను, యోగేన = యోగసాధనచేత (లేక, చిత్తైకాగ్రతచేత), ధారయతే = (విషయములనుండి త్రిప్పి), ఆత్మధ్యానమున, లేక శాస్త్రోక్తమార్గమున నిలబెట్టుచున్నాడో, సా ధృతిః = ఆ ధైర్యము, సాత్త్వికీ = సాత్త్వికమైనది.

తా:- ఓ అర్జునా! చలించని (విషయములందు ప్రవర్తించని) ఏ ధైర్యముతో గూడిన వాడై మనస్సుయొక్కయు, ప్రాణముయొక్కయు, ఇంద్రియములయొక్కయు క్రియలను యోగసాధనచేత (విషయములనుండి త్రిప్పి ఆత్మధ్యానమున, లేక శాస్త్రోక్తమార్గమున) నిలబెట్టుచున్నాడో, అట్టి ధైర్యము సాత్త్వికమైనది.

వ్యాఖ్య:- ప్రపంచములో ధైర్యముగలవా రనేకులుందురు. కొందఱు యుద్ధమున ధైర్యముతో పోరాడుదురు. కొందఱు ధైర్యముతో నిశీధసమయమున భీకరారణ్యములలో సంచరించుదురు. కొందఱు ధైర్యముతో మహోన్నత పర్వత శిఖరముల నధిరోహించుదురు. సముద్రములను లంఘించుదురు. కాని ఆ ధైర్యములన్నిటికంటెను ఉపరిస్థానమునన్నున్న ధైర్యమొకటి యిచ్చోట చెప్పబడినది. అదియే సాత్త్వికధైర్యము. అనగా ఏధైర్యముచే మనుజుడు తనమనస్సును, ఇంద్రియములను విషయభోగములనుండి నిరోధించునో, దృశ్యవ్యామోహమునుండి నివృత్తుడగునో, అదియే గొప్పధైర్యమని భగవాను డిచట సెలవిచ్చెను. కాబట్టి తక్కిన ధైర్యములు కలిగియున్నను, జన్మసాఫల్యకారణమగు ఈ పారమార్థిక ధైర్యమునుగూడ మనుజుడు తప్పక గలిగియుండవలెను.

అయితే ఆ ధైర్యము చపలముగనుండరాదు. ఈ రోజున ఉండి రేపు అదృశ్యము కారాదు. కనుకనే 'అవ్యభిచారిణ్యా' (నిశ్చలమైన) అని చెప్పబడినది. ఏలయనగా కొందఱు ముముక్షువులు ఏదియో యొక ఆవేశములో ధైర్యము కలిగి తమ ఇంద్రియా దులను నిగ్రహించినవారై, మఱల వరిస్థితుల ప్రాబల్యముచే క్రమముగ ఆ ధైర్యమును నడఁచి, విషయములందు ప్రవర్తించుట కానంబడుచున్నది. అది 'అవ్యభిచారిణీ ధైర్యము' కాదు. కాబట్టి స్థిరముగ నుండునట్టి ధైర్యమునే అవలంబించవలెను.

ప్ర:- సాత్త్వికధైర్య మెట్టిది?

ఉ:- ఏ నిశ్చలధైర్యముతో గూడి యోగసాధనచే మనుజుడు ఇంద్రియాదులను విషయముల నుండి నిరోధింపగల్గునో అట్టిధైర్యము సాత్త్వికమని చెప్పబడును.

అ॥ రాజసధైర్యమునుగూర్చి చెప్పచున్నారు —

34. యయా తు ధర్మకామార్థాన్ ధృత్యా ధారయతేఽర్జున
ప్రసఙ్గేన ఫలాకాఙ్క్షీ ధృతిస్సా పార్థ రాజసీ. 34

టీక:- పార్థ = ఓ అర్జునా!, యయా ధృత్యా తు = ఏ ధైర్యముచేత, ఫలాకాఙ్క్షీ = ఫలాపేక్షగలవాడై, ధర్మకామార్థాన్ = ధర్మమును, కామమును, అర్థమును, ప్రసఙ్గేన = మిగుల యాసక్తితో, ధారయతే = అనుష్ఠించుచున్నాడో, సా ధృతిః = ఆ ధైర్యము, రాజసీ = రాజసమైనది.

తా:- ఓ అర్జునా! ఏ ధైర్యముచేత మనుజుడు ఫలాపేక్షగలవాడై ధర్మమును, అర్థమును, కామమును మిగుల యాసక్తితో అనుష్ఠించుచుండునో, అట్టి ధైర్యము రాజసమై యున్నది.

వ్యాఖ్య:- పురుషార్థములు నాలుగు — (1) ధర్మము (2) అర్థము (3) కామము (4) మోక్షము. ఈ చతుర్విధ పురుషార్థములలో మొదటిమూడుమాత్రమే యిచట తెలుపబడినవి. నాల్గవది యగు మోక్షము చెప్పబడలేదు. దీనివిలట్టి రాజస ధైర్యయుతులు మోక్షమునుగూర్చి అంతగా పట్టించుకొనరని విదితమగుచున్నది. కాబట్టి ఈ ధైర్యము వరమార్థదృష్టిలో అంత ఉత్తమమైనదిగాదని తెలుచున్నది. ఇంద్రి యములను నిరోధించుటద్వారా మోక్షముకొఱకు యత్నింపజేయునట్టి సాత్త్వికధైర్యమే ఉత్కృష్టమైనది.

ధర్మార్థకామము లను మూడు పురుషార్థముల నన్వేషించువారికంటె, వాటిని పురుషార్థమగు మోక్షము నన్వేషించువాడే శ్రేష్ఠుడు. అయితే చతుర్విధపురుషార్థము లందలి మొదటిదియగు ధర్మమున కర్థము సామాన్యధర్మమనియే గ్రహించవలెను. విశేషధర్మము వరమాత్మావలంబనమే, దైవనిష్ఠయే, ఆత్మజ్ఞానమే యగును.

'సఙ్గేన' అని చెప్పక 'ప్రసఙ్గేన' యని చెప్పటచే అట్టివారా పురుషార్థములందు మిక్కుటమగు నాసక్తిని జూపుదురని తెలియుచున్నది.

ప్ర:- రాజసధైర్య మెట్టిది?

ఉ:- ఏ ధైర్యముచే మనుజుడు ఫలాపేక్షగలవాడై ధర్మార్థకామములను మిగులయాసక్తితో ననుష్ఠించుచుండునో అయ్యది రాజసధైర్యమనబడును.

అ॥ ఇక తామసధైర్యమును వేర్కొనుచున్నారు —

35. యయా స్వప్నం భయం శోకం విషాదం మదమేవ చ
న విముఞ్చతి దుర్మేధా ధృతిస్సా పార్థ తామసీ. 35

టీక:- పార్థ = ఓ అర్జునా!, యయా = ఏ బుద్ధిచేత, దుర్మేధాః = దుర్బుద్ధిగలవాడు, స్వప్నమ్ = నిద్రను, భయమ్ = భయమును, శోకమ్ = దుఃఖమును, విషాదమ్ = సంతాపమును (దిగులును), మదం ఏవ చ = మదమును, న విముఞ్చతి = విడువకయుండునో, సా ధృతిః = ఆ ధైర్యము, తామసీ = తామసమైనది.

తా:- ఓ అర్జునా! ఏ బుద్ధిచేత దుర్బుద్ధియగు మనుజుడు నిద్రను, భయమును, దుఃఖమును, సంతాపమును (దిగులును), మదమును విడువకయుండునో, అట్టి ధైర్యము తామసమైనది.

వ్యాఖ్యా:- ధైర్యము గొప్పసుగుణమే. కాని అది దుర్విషయములందు వినియోగింప బడువుచు నిస్సంశయమైపోవును. తమోగుణయుతుడు ఒకానొక ధైర్యమవలంబించి తన అతినిద్రను, భయమును, దుఃఖమును, దిగులును, మదమును వదలకయే యుండును. ధైర్యము గొప్ప సుగుణము అట్టి విద్రాభయాది నిక్కష్టవస్తునంపాదనమువ వినియోగించుటచే నిర్వకమైపోయినది. కాబట్టి ఆ ధైర్యమునే సద్వస్తునంపాదినమువకు, నర్వోత్తమ మోక్షప్రాప్తికి, దైవకటాక్షమును సంపాదించుటకు వినియోగించుట ఉత్తమము. దుర్మైయున్నది. వాళ్ళకికి అసాంధైర్యము, పట్టుదల కలదు. కాని మొట్టమొదట ఆ ధైర్యమును, పట్టుదలను దుర్వృత్తులందు, పరమహింసాకార్యములందు ఉపయోగించి వివలుదియ్యను. కాని మహనీయుల పాంత్య ప్రభావముచే తిరిగి ఆ ధైర్యమునే రామనామజపమందును, దైవధ్యానమందును వాడుకొని ధన్యుడయ్యెను.

'దుర్మేధా' — అనిచెప్పుటవలన అతనికి మేధ (తెలివి) యున్నప్పటికిని దానిని వక్రమార్గమున ప్రవేశపెట్టెనని భావము.

'స్వప్నమ్' — (నిద్ర) ఇచట నిద్రయని చెప్పినచోట 'అతినిద్ర' యని భావించుకొనవలెను. ఎంతనిద్ర నర్వులకును అవసరమే అయియున్నది.

ప్ర:- తామసధైర్య మెట్టిది?

ఉ:- ఏ ధైర్యమునే దుర్బుద్ధి నిద్రను, భయమును, శోకమును, దిగులును, మదమును విడువకయుండునో అది తామసధైర్యమని చెప్పబడును.

అట్లు సాత్త్వికము, రాజసము, తామసము — అను మూడు సుఖములనుగూర్చి వర్ణించుచున్నారు—

36. సుఖం త్విదానీం త్రివిధం శృణు మే భరతర్షభ
అభ్యాసాద్రమతే యత్ర దుఃఖాన్తం చ నిగచ్ఛతి. 36

పదా:- భరతర్షభ = భరతాంశ్రేష్ఠుడవు ఓ అర్జునా!, యత్ర = దేనియందు, అభ్యాసాత్ = అభ్యాసమువలన, యత్ = ఆనందమునొందుచున్నాడో, దుఃఖాన్తం చ = దుఃఖాశమునుగూడ, నిగచ్ఛతి = దివ్య పొందుచున్నాడో, (అట్ = అ). సుఖమ్ తు = సుఖమునైతే, ఇదానీమ్ = ఇప్పుడు, త్రివిధమ్ = మూడువిధములుగా, మే = నాయొక్క, (సమనాత్ = నాకుమువలన), శృణు = వినుము.

తా:- భరతకుల శ్రేష్ఠుడవగు ఓ అర్జునా! దేనియొక్క అభ్యాసమునే మనుజుడు ఆనందము పొందుచుండునో, దుఃఖాంతమునుగూడ వెగ్గర బడయుచుండునో, అట్టి మూడువిధములుగా వాటి తెలుపబడుచున్నది. వినుము—

వ్యాఖ్యా:- అభ్యాసాత్' — పాత్త్వికసుఖము, దైవసుఖము, బ్రహ్మానందము అభ్యాసమువలననే జీవునకు లభించుచుండని భగవాను డిటుల తెలియజేయుచున్నారు. అధ్యాత్మవిద్య మాటలచే, 'వాచా' జ్ఞానమునే కలుగువదికాదు. అది అనుభవవిద్య(Practical Science). అందలి ప్రతిసిద్ధాంతమును అనుభవములోనికి తెచ్చుకొనవలెను. అపుడే జీవునకు ప్రత్యక్ష సుఖము లభించును. చాలమంది 'మాకు పాత్త్వికాది మెట్లు కలుగును, దుఃఖ మెట్లు తొలగును, సుఖ మెట్లుకలుగును?' అని ప్రశ్నించుచుందురు. భగవాను డందులకు 'అభ్యాసముచేయుడు, మీకవి లభించును' అని యిటుల చెప్పుచున్నారు. ప్రయత్నము చేయక, సాధించక, ఒట్టినకూర్చొని మాటలు చెప్పుటద్వారా పరమార్థమదియెన్నటికిని కలుగనేరదు. పెరుగును చిలికినచే వెన్నవచ్చును. మబ్బులను పిండినచే మానవచ్చును. చెఱకును నమిలినచే మాధుర్యమనుభూతమగును. అట్లే అభ్యాసముచేతనే 'దుఃఖాంతము,' సుఖావిర్భావము జీవునకు కలుగగలదు.

'దుఃఖాన్తం చ నిగచ్ఛతి' — ఈ ప్రపంచమున ప్రతిజీవియు కోరునది దుఃఖరాహిత్యము, 'దుఃఖాంతము'. జీవితమందలి అతిముఖ్యమైన, క్లిష్టతరమైన సమస్య ఈ దుఃఖాంతసంపాదనమేయగును. ప్రతివాడు ఈ సమస్యయే బాధించుచున్నది. సీమయు ఈ దుఃఖాంతమునకే, అనగా దుఃఖము పోగొట్టుకొనులకొఱకే యత్నించుచున్నది. దోమయు దానికొఱకే యత్నించుచున్నది. చతుర్ముఖబ్రహ్మయు దానికొఱకే యత్నించుచున్నాడు. దుఃఖమొయొక్క అంతమును (దుఃఖరాహిత్యమును) ప్రాణి యెచట పొందగలదు! ఈ మహాపాపాత్మక బాధలన్నియు ఎన్నో మహత్ మించుగదవు? దుఃఖములేనిచోటు ఏది? ప్రపంచములో ఎటుల వెతకిను అట్టిచోటు లభించుందా? శాశ్వతసుఖము పొందుటకై ఎన్నవేదమీ ఈ దృశ్యమునాశించుకుండా? లేదు. దుఃఖమొయొక్క అంత మొక అభ్యాసందే, దైవమందే కలదు. అభ్యాసము వలనే, పాత్త్వికానందమందే దుఃఖమొయొక్క అంతమును జీవుడు పొందగలుచున్నాడని ఈ శ్లోకమున చెప్పబడినది. ఈ భగవద్వాక్యమువలన ప్రతి ప్రాణి వేధించుచున్న 'దుఃఖనివారణసమస్య' తీరిపోయినది. దుఃఖనివారణ కుపాయము పాత్త్వికసుఖసంపాదనమే అభ్యాసంద్వారాప్రాప్తియే. కాబట్టి అభ్యాసముచే, దైవసుఖమునే అన్వేషించవలయును. అది యెట్లు లభ్యమగును? అభ్యాసమువలన, పాపపు ఎత్తుపయిపాపంత్రిచేత, అహంవిత్యాదిగుణములచేత, 'నిగచ్ఛతి' అని చెప్పుటవలన అభ్యాసముచే వట్టి దుఃఖరాహిత్యస్థితి జీవుడు చెగ్గర బడయగలదని తెలియుచున్నది.

ప్ర:- సుఖ మెన్ని విధములు?

ఉ:- మూడువిధములు. (1) సాత్త్వికసుఖము (2) రాజససుఖము (3) తామససుఖము-అని.

ప్ర:- దుఃఖరాహిత్యము ఎట్లు కలుగును?

ఉ:- అభ్యాసముద్వారా ఉత్తమ (సాత్త్విక) సుఖమును బొందుటచే దుఃఖము సంపూర్ణముగ తొలగిపోగలదు.

అ॥ సాత్త్వికసుఖముయొక్క లక్షణమును వచించుచున్నారు—

37. యత్తదగ్రే విషమివ పరిణామేఽమృతోపమమ్
తత్సుఖం సాత్త్వికం ప్రోక్తమాత్మబుద్ధిప్రసాదజమ్. 37

టీక:- యత్ తత్ = ఏ సుఖము, అగ్రే = ఆరంభములో, విషమివ = విషమువలెను, పరిణామే = పర్యవసానమందు (చివరకు), అమృతోపమమ్ = అమృతమును బోలినదిగను నుండునో, ఆత్మబుద్ధి ప్రసాదజమ్ = తన బుద్ధియొక్క నైర్మల్యముచే గలుగునట్టి (లేక ఆత్మవిషయకమైన బుద్ధియొక్క నిర్మలత్వముచే గలుగునట్టి), తత్ సుఖమ్ = ఆ సుఖము, సాత్త్వికమ్= సాత్త్వికమని, ప్రోక్తమ్ = చెప్పబడినది.

తా:- ఏ సుఖము ప్రారంభమునందు విషమువలెను, పర్యవసానమందు అమృతమును బోలినదిగను నుండునో, తన బుద్ధియొక్క నిర్మలత్వముచే గలుగునట్టి ఆ సుఖము సాత్త్వికమని చెప్పబడినది.

వ్యాఖ్య:- అధ్యాత్మక్షేత్రమున సాధకునకు అభ్యాసకాలమందు ప్రారంభమున బ్రహ్మనిష్ఠ, ధ్యాన, వైరాగ్యాదులు ఒకింత కష్టముగా తోచవచ్చును. కాని అభ్యాసము, సాధన పూర్తియగుకాలమున అమృతతుల్యముగ నుండును. ఆత్మసుఖము నవి కలుగచేయును - అని యిచట వచింపబడినది. కావున సాధనదశలోగాని, అభ్యాసకాలములోగాని ఎవరికైనను కష్టముకలిగినచో, విసుగు జనించినచో, అధైర్యపడక, అది వాస్తవముగు బాధ కాదనియు, పరిణామమున అనంతానందము కలుగుననియు నిశ్చయించి సాధనను విడనాడక ధైర్యముతో కొనసాగించవలెను. కనుకనే 'విషమివ' అని చెప్పిరేకాని 'విషమ్' అని చెప్పలేదు. అనగా ఆ ప్రారంభకష్టము విషమువలె తోచునేగాని వాస్తవముగ విషముకాదని భావము. ఇచట ప్రయోగించిన 'ఇవ' అను పదమునందు గొప్ప అర్థముకలదు. 'బాధవలె తోచునేకాని బాధకాద'ని ఆ పదమువలన స్పష్టమగుచున్నది. ఆ తాత్కాలిక బాధకైనమ కారణము జన్మార్జితములైన పాపవాసనలకును, అధునిక పుణ్యవాసనలకుమ, మధ్యగలుగు సంమర్షణమే యగుమ. పుణ్యవాసనలు బలమై, పాప వాసనలను తొలగద్రోయునపుడు అవి వెడలి పోవుచు పోవుచు జీవుని గిల్లిపోవును.

ఆ నొప్పియే ఈ 'విషమివ' అనుదాని యర్థము. అదియే జీవుని ప్రారంభదాధ. వాస్తవముగ అది బాధకాదు. అనుపమ సుఖమునకు వాందియే యగుమ.

ఒకానొక రోగమునకు 'వేపఉండ'అను మందు ఇచ్చుదురు. అది చేదుగా మన్నమ ఆరోగ్యమును గలుగజేయును. ఔషధము సేవించునపుడు అప్రీతిగామన్నమ, బలవంతముగా నైనను సేవించవలసినదే ఆరోగ్యముకొఅకు. ఒక తాయి దేవవిగ్రహముగా మారుటకు మొదట ఉలిదెబ్బలు తినునట్లును, బంగారము శిరోభూషణముగా మారుటకు స్వర్ణకారుని నుత్తిదెబ్బలు తినునట్లును, అనంతమగు బ్రహ్మానందము పమభవించుటకుముందు జీవుడొకింత త్యాగము చేయవలసియుండును. ఆట్లు అల్పసుఖమును వదలువవ్వడు ఒకింత దుఃఖము కలుగవచ్చును. అనేక జన్మలనుండి ఆవిషయసుఖముంను బంధువులు జీవుని హృదయగేహములో నివసించుచున్నారు. వారు పోవునపుడు బంధువియోగమందువలె తాత్కాలిక ఆవేదన కొంతకలుగును. అంతమాత్రముతో సాధకుడు చెదరిపోరాదు. కొంత ఓపికబట్టి సాధనను విడువక కొనసాగించినచో ఆ కష్టకాలము తొంగిపోయి సుఖకాలమే తెంచును.

ఒక విద్యార్థి విద్యార్థిదశలో రేయింబవళ్లు కష్టపడి చదువును. తదువరి ఉద్యోగ కాలమందు సుఖించును. అట్లే అధ్యాత్మరంగమున ఇంద్రియాదులను నిగ్రహించునపుడు, అంతర్యుద్ధఫలితముగ కొంత ప్రయాస కలిగినపుడు దానిని సహించుకొని ముందునకు సాగిపోవలెను. అంతియేకాని భయపడి సాధనను విరమించరాదు. కనుకనే భగవామడిచట సాత్త్వికసుఖముయొక్క నిజస్థితిని తెలుపుచున్నారు. విషరూపదుఃఖములో అమృతరూప సుఖముయొక్క బీజములున్నవని సెలవిచ్చిరి. తాత్కాలికకష్టరూపమగు ఆ విషము నెట్లైనను దిగమ్రింగివేసినచో వానిలోనగల అమృతబీజము లవుడు మొలకెత్తును. ఇది విషమువలె నున్నదికదాయని పారవేసినచో దానిలోని అమృతబీజములమగూడ జనులు పోగొట్టుకొనినవారగుదురు. కాబట్టి సాధకు లివ్విషయమున కడుజాగరూకులై యుండి భగవానుని ఈ అమూల్యోపదేశము జ్ఞప్తియందుంచుకొని అనంతాత్మసుఖము తమకై వేచియున్నదని భావించి, కష్టసహిష్ణువులై, త్యాగశీలురై, సాధనను విడువకుండ చేయుచునే యుండవలెను. కనుకనే 'కశ్చిద్ధీరः' — ఏ ఒకానొక ధీరుడో (అన్నికష్టముల నోర్చుకొని) ప్రత్యగాత్మను చూడగలడని ఉపనిషత్తులలో చెప్పబడినది. శ్రీ బుద్ధదేవుడు, శ్రీ రామకృష్ణపరమహంస మున్నగువారి సాధనకాలదీవితములను చూచినచో ఈ సత్యము బోధపడగలదు. మఱియు 'అమృతోపమమ్' - 'అమృతమునుబోలి' అని యిచట చెప్పటయు చాల సమంజసముగా నున్నది. ఏలయనిన, ఆత్మసుఖము, దైవసుఖము దేవతల అమృతమును పోలినదేకాని, జడమగు ఆ దేవతల అమృతముకాదు. దానికంటె ఎన్నికోట్ల రెట్లో అధికశక్తివంతమైనదది. దేవతల యొద్దగల

అమృతము స్థూలదేహమునకు కొంతకాలము మృతిలేకుండ నివారించును. కాని ఈ ఆత్మసుఖరూపమగు అమృతము శాశ్వతముగ జననమరణ సంసారప్రవాహమునుండి జీవుని తప్పించివేయును.

'ఆత్మబుద్ధి ప్రసాదజమ్' - ఆ పాత్త్వికసుఖము (ఆత్మసుఖము) యెట్లు కలుగగలదు? బుద్ధి నిర్మలముగానున్నచో, విషయదోషము లెవ్వియు లేకయుండినచో, నిర్మలదర్పణమున ప్రతిబింబమువలె ఆత్మసుఖము అందు గోచరింపగలదు. అనుభూతము కాగలదు. కాబట్టి సుఖము నపేక్షించువారు మొట్టమొదట తమబుద్ధిని నిర్మలముగా నొనర్చుకొనవలెను. 'మోక్షమెచటనున్నది, సుఖమెచటనున్నది' అని కొందఱు ప్రశ్నించుదురు. దానికి భగవాను డిచట సమాధాన మొసంగిరి. మోక్షము, దైవసుఖము ఆకాశములో లేదు. పాతాళములో లేదు. నిర్మలమగు తనబుద్ధియందే కలదు. ఈ యర్థమునే శ్రీ వసిష్ఠమహర్షియు శ్రీరామచంద్రున కిట్లు బోధించిరి—

న మోక్షో నభసి పృష్ఠే పాతాళే న చ భూతలే
మోక్షో హి చేతో విమలం నమ్యగ్జ్ఞానవిబోధితం. (శ్రీ వసిష్ఠగీత)

ప్ర:- పాత్త్వికసుఖముయొక్క లక్షణమేమి?

ఉ:- ప్రారంభములో (అభ్యాసకాలములో) విషమువలె కష్టముగదోచి తుదకు అమృతమువలె సుఖదాయకముగ నుండునది పాత్త్వికసుఖము.

ప్ర:- అట్టి పాత్త్వికసుఖము జీవున కెట్లుకలుగును?

ఉ:- నిర్మలబుద్ధినుండి ఆ సుఖము జనించును. కావున సుఖాభిలాషి బుద్ధిని నిర్మలమొనర్చుకొనవలయును.

ప్ర:- కాబట్టి జీవుని కర్తవ్యమేమి?

ఉ:- అధ్యాత్మికసాధనలు గావించునపుడు కలుగు కష్టములకు జంకక భగవంతునిపై పూర్ణ విశ్వాసముంచి, సాధనను ధైర్యముతో కొనసాగించి, బుద్ధియందు విషయదోషమెద్దియు లేకుండ అద్దానివి నిర్మలముగా గావించవలెను. అత్యంత మహత్తరమగు ఆత్మసుఖ మాతనికి అనుభూతము కాగలదు. అదియే మోక్షము.

అట్లు రాజససుఖమును వివరించుచున్నారు—

38. విషయేన్ద్రియసంయోగాద్యత్తదగ్రేఽమృతోపమమ్
పరిణామే విషమివ తత్సుఖం రాజసం స్మృతమ్. 38

టీక:- యత్తత్ = ఏ సుఖము, విషయేన్ద్రియసంయోగాత్ = విషయములు, ఇంద్రియములు కలిసికొనుటవలన (వాని సంబంధమువలన), అగ్రే = మొదట, అమృతోపమమ్ = అమృతమును బోలియుండునదియు, పరిణామే = పర్యవసానమందు (అనుభవానంతరమున), విషమ్ ఇవ = విషమువలె నుండునదియు, (భవతి = అగుచున్నదో), తత్ సుఖమ్ = ఆ సుఖము, రాజసమ్ = రాజసమని, స్మృతమ్ = చెప్పబడెను.

తా:- ఏ సుఖము విషయేంద్రియసంబంధమువలన మొదట అమృతమును బోలియు, పర్యవసానమందు (అనుభవానంతరమున) విషమువలెను నుండుచున్నదో అట్టి సుఖము రాజసమని చెప్పబడినది.

వ్యాఖ్య:- విషయ సుఖము తాత్కాలికమైనది; క్షణికమైనది. ఇంద్రియములకు విషయములకు సంయోగము కలిగినపుడే ఆ సుఖ ముదయించును. మఱల వెంటనే పోవును. మఱియు ప్రారంభములో అమృతమువగిది సుఖముగా తోచినను, పర్యవసానమున విషమువలె దారుణ దుఃఖరూపముగ పరిణమించునని ఇచట తెలుపబడినది. దీనినిబట్టి రాజససుఖము ప్రారంభమున జీవులకు అమృతమువలెతోచుసుఖము అమృతము కాదనియు, పయోముఖవిషకుంభస్థవిషమే యనియు తెలియుచున్నది. విషరూపమగు ఆ అమృతము మహాప్రమాదకరమైనవస్తువు. ఏలయనిన ఆ అమృతములోన విషబీజములు కావురముండును. ఆ సుఖమందు దుఃఖబీజములు నివసించును. కాబట్టి అట్టి అమృతము విడనాడనిచో, దానిలో దాగియున్న విషబీజములనుగూడ స్వీకరించవలసివచ్చును. కావున ముముక్షువులు దృశ్యవిషయములద్వారా తమకేదైన సుఖము గలిగినవపుడు అది దుఃఖగర్భితమని, చేపయొక్క ఎరలోపలనుండు గాలమువంటిదని నిశ్చయించి దానిని త్యజించి వేయవలెను. ఆ సుఖము ఈ జీవితమునేకాక అనేక భావికాల జీవితములనుగూడ నాశనముచేయును. కనకనే భగవానుడు కరుణించి సాధకులకిచట హెచ్చరికచేయుచున్నారు. ఆ దృశ్యసుఖములయొక్క అవలురంగును గీతాచార్యులు బయటపెట్టుచున్నారు. 'మోసపోకుడు' అని సలహానిచ్చుచున్నారు. అజ్ఞాన మీసత్యము తెలుగక తృణావృత కూపములమాడ్కి కానవచ్చు శబ్దాదిదృశ్యవిషయములనే సేవించి అగాధసంసారకూపములో పడిపోవుచున్నారు.

భగవానుని ఈవాక్యములు జీవులకు అంధకారమునందు వెలుగునిచ్చుచున్నవి. జగత్తు యొక్క వాస్తవస్వరూపమును బోధించుచున్నవి. పైపై తళుకుబెళుకులకు మోసపోగూడదను విషయమును తెలియబఱచుచున్నవి. కావున ముముక్షువులు విషయసుఖమువలన కలుగు ఈ కీడును గుర్తెఱిగి, ఇంద్రియములకు మనస్సునకు ఆ యా విషయములతో నేమాత్రము సంయోగము కలుగకుండ చూచుచుండవలెను. ఒకవేళ జన్మాంతర సంస్కారప్రాబల్యముచే ఇంద్రియములు బయటకు విషయములపై పరుగెత్తినను, వానిని వివేకముతోనే వెనుకకు లాగి, ప్రత్యాహరించి ఆత్మయందు నెలకొల్పవలెను.

ప్ర:- రాజససుఖముయొక్క లక్షణమేమి?

ఉ:- మొదట అమృతమువలె మహాసుఖముగ కానుపించి, తుట్టతుదకు (అనుభవానంతరమున) విషమువలె దారుణ దుఃఖరూపముగ పరిణమించుటయే రాజససుఖలక్షణము.

అ॥ ఇక తామససుఖమునుగూర్చి వర్ణించుచున్నారు—

39. యదగ్రే చానుబన్ధే చ సుఖం మోహనమాత్మనః
నిద్రాలస్యప్రమాదోత్థం తత్తామసముదాహృతమ్. 39

టీక:- నిద్రాలస్యప్రమాదోత్థమ్ = నిద్ర, సోమరితనము, ప్రమత్తత అనువానివలన బుట్టినదై, యత్ సుఖమ్ = ఏ సుఖము, అగ్రే చ = ఆరంభమందును, అనుబన్ధే చ = అంతమందును (అనుభవించిన తరువాతను), ఆత్మనః = తనకు, మోహనమ్ = మోహమును (అజ్ఞానమును, భ్రమను) గలుగజేయుచున్నదో, తత్ = అది, తామసమ్ = తామససుఖమని, ఉదాహృతమ్ = చెప్పబడినది.

తా:- నిద్ర, సోమరితనము, ప్రమత్తత - అనువానివలన బుట్టినదై, ఏ సుఖము ఆరంభమందును, అంతమందును (అనుభవించిన మీదటను) తనకు మోహమును (అజ్ఞానమును, భ్రమను) గలుగజేయుచున్నదో అది తామససుఖమని చెప్పబడినది.

వ్యాఖ్య:- అతినిద్ర, సోమరితనము (బద్ధకము), ప్రమత్తత - అనువాని వలన కలుగువదియే తామససుఖము. ఇది ఆరంభమునను, మధ్యమునను, అంతమునను గూడ జీవునకు మోహమును (అజ్ఞానమును, భ్రమను) గలుగజేయునదియే యగుటచే అత్యంత నికృష్టమైనది. ఇది జీవుని అజ్ఞానకూపమున ఇంకను అధికముగ త్రోసివేయునది యగుటచే మహాప్రమాదకరమైనది యగును. కావున అతినిద్రతోను, సోమరితనముతోను గూడి అమూల్యమగు ఈ మానవజీవితకాలమును వ్యర్థముగ గడపి వేయువారు సంసారదుఃఖ పారావారమగు ఈ సంసారమునకు హేతువైన అజ్ఞానరూపబీజము తామస సుఖావలంబులందు నశింపకయేయుండి ఇంకను బలపడుచుండునుగావున అట్టి సుఖము అత్యంత ప్రమాదజనకమైనదియగుటచే సర్వదా త్యాజ్యమేయగును. కాబట్టి భగవానుని ఈ సద్బోధమ గ్రహించి ముముక్షువు లిట్టి తామసిక, రాజసిక సుఖముల రెండిటిని విడిచిపెట్టి సాత్త్వికసుఖమునే అవలంబించి శ్రేయము పొందవలెను.

ప్ర:- తామససుఖముయొక్క లక్షణమేమి?

ఉ:- (1) నిద్ర, సోమరితనము, ప్రమత్తత — వీనివలన కలుగువదియు, (2) ఆరంభమున, అంతమున (అనుభవానంతరమున) గూడ తనకు మోహమును (భ్రమను, అజ్ఞానమును) గలుగజేయునదియు తామససుఖమనఁబడును.

అ॥ ఈ సత్త్వాది త్రిగుణములతో గూడియుండని వస్తు వీ ముల్లోకములందును ఏదియులేదని వచించుచున్నారు—

40. న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః
సత్త్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిస్స్యాత్త్రిభిర్గుణైః. 40

టీక:- ప్రకృతిజైః = ప్రకృతి (మాయ) నుండి పుట్టినవగు, ఏభిః త్రిభిః గుణైః = ఈ మూడుగుణములచేత, ముక్తమ్ = విడువబడిన, సత్త్వమ్ = వస్తువు, యత్ స్యాత్ = ఏదికలదో, తత్ = అది, పృథివ్యాం వా = భూలోకమందుగాని, పునః = తిరిగి, దివి = స్వర్గమువగాని, దేవేషు వా = దేవతలయందుగాని, న అస్తి = లేదు.

తా:- ప్రకృతి (మాయ) నుండి పుట్టినవగు ఈ మూడుగుణములతో గూడియుండని వస్తు వీభూలోకమునగాని, స్వర్గమందుగాని, దేవతలయందుగాని, ఎచటమలేదు.

వ్యాఖ్య:- ముల్లోకములందలి ప్రతివస్తువున్ను సత్త్వరజస్తమస్సులను ఈమూడు గుణములతో గూడియుండుననియు, ఆ గుణములతో గూడియుండని వస్తువు (జీవన్ముక్తుడు తప్ప) ఏదియు ఈ ప్రపంచమున లేదనియు చెప్పుచున్నారు. జీవన్ముక్తులగు మహనీయులుతప్ప తక్కినవారందఱు ఏదియో యొక గుణముతోకాని, గుణములతోగాని గూడియున్నవారే. స్వర్గలోకమున నున్నవారున్ను త్రిగుణములతో గూడినవారేయనియు, వానినుండి విడుదలపొందినవారు కాదనియు ఈ శ్లోకమున భగవానుడు చెప్పిరి. కాబట్టి వారున్ను బంధముననున్నవారే. వారున్ను ఎప్పటికైనను జ్ఞానాదులను బడసి గుణరహితులు, ముక్తులు కావలసియున్నారు.

'ప్రకృతిజైః' — అని చెప్పినందువలన ఈ మూడు గుణములకు ఉత్పత్తిస్థానము ప్రకృతి, లేక మాయ (అజ్ఞానము) అని స్పష్టమగుచున్నది. ఈ మూడు గుణములలో ఏది యున్నను వారింకను ప్రకృతితో గూడియున్నవారేయని తాత్పర్యము. కావున రజస్తమస్సులను ప్రయత్నాతిశయముచేతను, అభ్యాసప్రాబల్యముచేతను దాటి సత్త్వగుణముయొద్దకు వచ్చి, క్రమముగ గుణాతీత ఆత్మస్థితిని బడయవలెను. అదియే మోక్షము.

ప్ర:- సత్త్వాది త్రిగుణములు దేనినుండి పుట్టినవి?

ఉ:- ప్రకృతినుండి (మాయనుండి, అజ్ఞానమునుండి).

ప్ర:- ఈ గుణములతో గూడని వస్తువేదైన ఈ ప్రపంచమున గలదా?

ఉ:- లేదు (జీవన్ముక్తుడు తప్ప).

ప్ర:- ఇట్టిస్థితి ఈ లోకమందేనా? లేక తదితర లోకములందుగూడనా?

ఉ:- స్వర్గాది ఇతర లోకములందును, దేవతలందును ఇదియే వరిస్థితి.

అ|| లోకములో జనులకు వారి వారి గుణములనుబట్టి కర్మములు విభజింపబడినవని తెలుపుచున్నారు—

41. బ్రాహ్మణక్షత్రియవిశాం శూద్రాణాం చ పరన్తప
కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః. 41

టీక:- పరన్తప = శత్రువులను తపింపజేయు ఓ అర్జునా!, బ్రాహ్మణక్షత్రియవిశామ్ = బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు, శూద్రాణాం చ = శూద్రులకును, కర్మాణి = కర్మములు, స్వభావప్రభవైః = వారి వారి (జన్మాంతర సంస్కారము ననుసరించిన) స్వభావము (ప్రకృతి) వలనబుట్టిన, గుణైః = గుణములనుబట్టి, కర్మాణి = కర్మములు, ప్రవిభక్తాని = వేఱువేఱుగా విభజింపబడినవి.

తా:- శత్రువులను తపింపజేయు ఓ అర్జునా! బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులకు వారి వారి (జన్మాంతర సంస్కారము ననుసరించిన) స్వభావము (ప్రకృతి) వలన పుట్టిన గుణములనుబట్టి కర్మలు వేఱువేఱుగా విభజింపబడినవి.

వ్యాఖ్య:- ఇదివఱలో 4వ అధ్యాయమున 13వ శ్లోకమందు చాతుర్వర్ణ్యములవారు వారివారి గుణములనుబట్టి కర్మలనుబట్టి సృష్టింపబడిరని భగవానుడు చెప్పియుండిరి*. ఇప్పుడును ఆ భావమునే వ్యక్తీకరించుచు వారివారి జన్మాంతర సంస్కారము వలన నేర్పడిన గుణముల ననుసరించియే వారివారికి ఆ యా కర్మములు, (వానినను సరించి ఆ యా వర్ణములు) విభజింపబడినవని తెలియజేయుచున్నారు. దీనినిబట్టి పుట్టుకతోనే జాతి ఏర్పడులేదనియు, వారి వారి గుణములనుబట్టియే జన్మ, కర్మలు ఏర్పడుచున్నవనియు స్పష్టపఱచుచున్నది. ఇట్టి పరిస్థితియందు ప్రతివానికిని ఊర్ధ్వస్థితికి పోవుటకు అవకాశము లభించుచున్నది. అనగా ఏ జన్మనా నీచజాతియందు పుట్టినప్పటికి తమ తమ కర్మానుష్ఠాన శుద్ధత్వముచే, పారమార్థిక సాధనాతిశయముచే, పవిత్రతచే ఉత్తమవర్ణస్థులుగా తీర్చుకొనవచ్చును. ఈ ప్రకారముగ సర్వులకును ఆధ్యాత్మిక ఉన్నతశిఖరముల నధిరోహించుటకు అవకాశములు కల్పించుట గీతయొక్క ఒకానొక విశిష్టతయై యున్నది.

ప్ర:- బ్రాహ్మణాది వర్ణములు దేనిచే నేర్పడినవి?

ఉ:- వారి వారి గుణములచే.

ప్ర:- చాతుర్వర్ణ్యములవారికి కర్మ లేవ్రకారముగ విభజింపబడినవి?

ఉ:- వారి వారి (జన్మాంతర సంస్కారము ననుసరించిన) స్వభావమువలన పుట్టిన గుణములనుబట్టి ఆ యా కర్మలు వారికి విభజింపబడినవి.

---

* చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః (4-13)

ప్ర:- పుట్టుకచే జాతి ఏర్పడినదా?

ఉ:- కాదు. వారి వారి కర్మలచే.

అ|| అట్లు స్వభావమువలన కలుగు ఆ యా కర్మలను వేర్కొనుచున్నారు—

42. శమో దమస్తపఃశౌచం క్షాన్తిరార్జవమేవ చ
జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజమ్. 42

టీక:- శమః = అంతరింద్రియనిగ్రహము (మనోనిగ్రహము), దమః = బాహ్యేంద్రియనిగ్రహము, తపః = తపస్సు, శౌచమ్ = శుచిత్వము, క్షాన్తిః = ఓర్పు, ఆర్జవమ్ ఏవ చ = ఋజుత్వము (కపటములేకుండుట, ఋజుమార్గవర్తనము), జ్ఞానమ్ = శాస్త్రజ్ఞానము, విజ్ఞానమ్ = అనుభవజ్ఞానము, ఆస్తిక్యమ్ = దైవమందు, గురువునందు, శాస్త్రమందు నమ్మకము (అమనివి), స్వభావజమ్ = స్వభావమువలన పుట్టిన, బ్రాహ్మంకర్మ = బ్రాహ్మణకర్మయై యున్నది.

తా:- అంతరింద్రియ నిగ్రహము (మనోనిగ్రహము), బాహ్యేంద్రియ నిగ్రహము, తపస్సు, శుచిత్వము, ఋజుమార్గవర్తనము, శాస్త్రజ్ఞానము, అనుభవజ్ఞానము, దైవమందు, గురువునందు, శాస్త్రమందు నమ్మకము గలిగియుండుట (అమనివి) స్వభావము వలన పుట్టిన బ్రాహ్మణకర్మయైయున్నది.

వ్యాఖ్య:- జ్ఞాన, విజ్ఞానముల రెండిటిని ముముక్షువు తప్పక గలిగియుండవలెనని భగవానుడు గీతయందు పెక్కుతావుల వేర్కొనుచున్నారు. కేవలము శాస్త్రజ్ఞానముచాలదు. అనుభవముగూడ నుండవలెను. అనుభవమువలననే మనుజునకు ప్రాప్తయథార్థము, ఆనందము కలుగుచుండును. మఱియు జనులకు వరమార్థవిషయములపై విశ్వాసమున్ను ఉదయించుచుండును. కాబట్టి ప్రతివారును శాస్త్రజ్ఞానముతోబాటు అనుభవజ్ఞానమున్ను సంపాదించవలెను. ఈశ్లోకమున శమదమాదు లను తొమ్మిది కర్మలు చెప్పబడియున్నవి. ఆ సత్కర్మల ననుష్ఠించువాడు బ్రాహ్మణుడే యగునని భావము. ఇచట 'తపస్సని' చెప్పబడినదాని కర్థము 17వ అధ్యాయమున తెలుపబడిన శారీరక, వాచిక, మానసికతపస్సులే యని గ్రహించునది.

ప్ర:- ఏయే కర్మలు బ్రాహ్మణులకు స్వభావముగ నుండును? (లేక ఏయే కర్మలు బ్రాహ్మణత్వమును నిర్ణయించును)?

ఉ:- (1) అంతరింద్రియ నిగ్రహము (మనోనిగ్రహము) (2) బాహ్యేంద్రియ నిగ్రహము (3) తపస్సు (4) (బాహ్యాభ్యంతర) శుచిత్వము (5) ఓర్పు (6) ఋజుప్రవర్తన (7) శాస్త్రజ్ఞానము (8) అనుభవజ్ఞానము (9) ఆస్తికభావము (దేవునియందు, గురువునందు, శాస్త్రములందు విశ్వాసము) - అను ఈ తొమ్మిది కర్మలున్ను బ్రాహ్మణులకు స్వభావముగ నుండును. లేక, ఇవి కలవాడే బ్రాహ్మణుడనబడును.

అ|| క్షత్రియుల కర్మలను వివరించుచున్నారు—

43. శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధేచాప్యపలాయనమ్
దానమీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్. 43

టీక:- శౌర్యమ్ = శూరత్వము (పరాక్రమము), తేజః = తేజస్సు, (కీర్తి = ప్రతాపము), ధృతిః = ధైర్యము, దాక్ష్యమ్ = సామర్థ్యము, యుద్ధే = యుద్ధమునందు, అపలాయనమ్ అపి చ = పాఱిపోకుండుటయు, దానమ్ = దానము, ఈశ్వరభావః చ = (ధర్మపూర్వక) ప్రజాపరిపాలనా శక్తియు (శాసకత్వము), స్వభావజమ్ = స్వభావమువలన పుట్టిన, క్షాత్రం కర్మ = క్షత్రియకర్మము (అయియున్నది).

తా:- శూరత్వము, తేజస్సు (కీర్తి, ప్రతాపము), ధైర్యము, సామర్థ్యము, యుద్ధమునందు పాఱిపోకుండుట, దానము, (ధర్మపూర్వక) ప్రజాపరిపాలనాశక్తి (శాసకత్వము) - ఇయ్యవి స్వభావమువలన పుట్టిన క్షత్రియకర్మమైయున్నది.

వ్యాఖ్య:- 'యుద్ధేచాప్యపలాయనమ్' యుద్ధమునందు పాఱిపోవుట క్షత్రియుని ధర్మముకాదనియు తెలుపబడినది. అయితే బాహ్యయుద్ధ మెవుడో యొకపుడు సంభవించును. కాని అంతర్యుద్ధము మోక్షపర్యంతము సర్వజీవులయందును జరుగుచునే యుండును. మంచికి చెడ్డకు, ధర్మమునకు అధర్మమునకు, దైవసంపదకు అసురసంపదకు సంగ్రామము హృదయమున నిరంతరము పాగుచునే యుండును. బలవత్తరమగు మాయతో జరుగు అట్టి యుద్ధమున ప్రతిమనుజుడు ఇట్టి క్షాత్రమునే ప్రదర్శించవలసియుండును. అనగా మాయ (ప్రకృతి)తో జరుగుయుద్ధమున వెన్నుచూపరాదు. ముందు వేసిన అడుగుము వెనుకకు త్రివ్వరాదు. బాహ్యయుద్ధమున క్షత్రియులు చూపు ధైర్య, పరాక్రమములకంటె అధికతరములగు ధైర్యసాహసములను మనుజుడు తన అంతర్యుద్ధమున జూపవలసియుండును. అపుడే విజయము కరతలామలకమై జీవుడు మోక్షసామ్రాజ్యాభిషిక్తుడు కాగల్గును. కావున బ్రహ్మతేజము, క్షాత్రవీర్యము - అను నీ రెండిటిని జీవుడు సంపాదించవలసియున్నది. మఱియు లక్ష్యమగు ఆత్మసాక్షాత్కారము, జీవన్ముక్తి పొందువఱకు మనుజుడు వెనుకకు మఱలరాదు. ఇవ్విధమున 'యుద్ధేచాప్యపలాయనమ్' అను ఈ క్షత్రియ ధర్మసూత్రమును ప్రతివాడును తన అంతర్యుద్ధమున అవలంబించి కృతార్థుడు కావలయును.

ప్ర:- క్షత్రియుని స్వభావజనిత కర్మలెవ్వి?

ఉ:- (1) శూరత్వము (2) తేజస్సు (కీర్తి, ప్రతాపము) (3) ధైర్యము (4) సామర్థ్యము (5) యుద్ధమునందు వెనుకకు మఱలకుండుట (6) దానము (7) ప్రజాపరిపాలనాశక్తి (శాసకత్వము) ఇవి క్షత్రియుని కర్మములు.

అ॥ వైశ్య, శూద్రుల స్వభావజనిత కర్మలను విరూపించుచున్నారు—

44. కృషిగోరక్ష్యవాణిజ్యం* వైశ్యం కర్మ స్వభావజమ్
పరిచర్యాత్మకం కర్మ శూద్రస్యాపి స్వభావజమ్. 44

టీక:- కృషి = వ్యవసాయము, గోరక్ష = గోసంరక్షణము, వాణిజ్యం = వర్తకము, స్వభావజమ్ = స్వభావమువలనవుట్టిన(స్వభావసిద్ధమైన), వైశ్యంకర్మ = వైశ్యునికర్మమైయున్నది, అపి = మఱియు, పరిచర్యాత్మకమ్ = సేవారూపమైన, కర్మ = కర్మము, శూద్రస్య = శూద్రునకు, స్వభావజమ్ = స్వభావసిద్ధమైనది.

తా:- వ్యవసాయము, గోసంరక్షణము, వర్తకము వైశ్యునకు స్వభావజనితములగు కర్మలైయున్నవి. అట్లే సేవారూపమైన కర్మము శూద్రునకు స్వభావసిద్ధమై యున్నది.

ప్ర:- వైశ్యుని స్వభావజనిత కర్మలెవ్వి?

ఉ:- (1) వ్యవసాయము (2) గోసంరక్షణము (3) వర్తకము.

ప్ర:- శూద్రుని స్వాభావిక కర్మలెవ్వి?

ఉ:- సేవ.

అ॥ వారి వారి స్వాభావిక కర్మలను చక్కగ నాచరించుటవలన జనులు జ్ఞానయోగ్యతారూపసిద్ధిని బడయగల్గుచున్నారని వచించుచున్నారు—

45. స్వే స్వే కర్మణ్యభిరతస్సంసిద్ధిం లభతే నరః
స్వకర్మనిరతస్సిద్ధిం యథా విన్దతి తచ్ఛృణు. 45

టీక:- స్వే స్వే కర్మణి = (పైనదెల్పిన) తన తన స్వాభావిక కర్మమువందు, అభిరతః = అనక్తి (శ్రద్ధ) గల, నరః = మనుజుడు, సంసిద్ధిమ్ = జ్ఞానయోగ్యతారూపసిద్ధిని, లభతే = పొందుచున్నాడు, స్వకర్మనిరతః = స్వకీయకర్మమువం దానక్తిగలవాడు, యథా = ఏ ప్రకారమునా, సిద్ధిమ్ = జ్ఞానయోగ్యతారూపసిద్ధిని, విన్దతి = పొందుచున్నాడో, తత్ శృణు = దానిని వినుము.

తా:- తన తన స్వాభావిక కర్మమునందానక్తి (శ్రద్ధ) గల మనుజుడు జ్ఞానయోగ్యతారూపసిద్ధిని బొందుచున్నాడు. స్వకీయకర్మయందానక్తిగలవాడు జ్ఞానయోగ్యతారూపసిద్ధిని యెట్లు వడయగల్గునో దానిని చెప్పెదను వినుము.

వ్యాఖ్య:- వారివారి స్వాభావిక కర్మలను ఈశ్వరార్పితముగ, (లేక, ఫలాదిలాషారహితముగ) చేయుటవలన మనుజుడు జ్ఞానయోగ్యతారూపసిద్ధిని పొందగలడని యిట

* కృషిగౌరక్ష్యవాణిజ్యం — పాఠాన్తరము

నచింపబడినది. కర్మచే మోక్షసిద్ధి యెట్లు కలుగగలదని చాలమందికి సందేహము కలదు. ఆ సందేహమును భగవాను డిచటను, రాబోవు శ్లోకమందును తీర్చివైచిరి. కర్మను నిష్కామముగ నాచరించుటవలన చిత్తశుద్ధి కలుగగా దానిచే జ్ఞాన మావిర్భవింప మనుజుడు మోక్షసిద్ధిని పొందగల్గుచున్నాడు. ఈ ప్రకారముగ కర్మము (పరంపరారూపమున) మోక్షసిద్ధికి హేతువగుచున్నది. కర్మయోగమందలి ఈగొప్ప రహస్యమును భగవాను డీప్రకారముగ గీతయందు ప్రస్ఫుట మొనర్చిరి.

ప్ర:- జ్ఞానయోగ్యతారూపసిద్ధిని మనుజుడెట్లు పొందగలడు?

ఉ:- తన తన స్వాభావిక కర్మను ఫలాభిసంధిరహితముగ, ఈశ్వరార్పణముగ, నిష్కామముగ నాచరించుటచే చిత్తశుద్ధి గలుగగా, దానిచే జ్ఞానయోగ్యత లభించుచున్నది.

అ॥ స్వకీయ కర్మాచరణచే మనుజుడు జ్ఞానయోగ్యతారూపసిద్ధిని ఎట్లు బడయగలడో వివరించుచున్నారు—

46. యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్
స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః. 46

టీక:- యతః = ఎవనివలన, భూతానామ్ = ప్రాణులకు, ప్రవృత్తిః = ఉత్పత్తి మొదలగు ప్రవర్తనము [(ప్రవృత్తి) — కలుగుచున్నదో], యేన = ఎవనిచేత, ఇదం సర్వం = ఈ సమస్తప్రపంచము, తతమ్ = వ్యాపింపబడియున్నదో, తమ్ = అతనిని (పరమాత్మను), మానవః = మనుజుడు, స్వకర్మణా = తనకర్మముచేత, అభ్యర్చ్య = ఆరాధించి, సిద్ధిమ్ = జ్ఞానయోగ్యతారూపసిద్ధిని, విన్దతి = పొందుచున్నాడు.

తా:- ఎవరివలన ప్రాణులకు ఉత్పత్తి మొదలగు ప్రవర్తనము (ప్రవృత్తి) కలుగుచున్నదో, ఎవరిచేత ఈ సమస్తప్రపంచము వ్యాపింపబడియున్నదో, వారిని (అట్టి పరమాత్మను), మనుజుడు స్వకీయ కర్మముచే నారాధించి జ్ఞానయోగ్యతారూపసిద్ధిని పొందుచున్నాడు.

వ్యాఖ్య:- 'యతః ప్రవృత్తిర్భూతానామ్' - 'ఎవరినుండి సమస్తప్రాణికోట్లకు ఉత్పత్తి మొదలగునవి కలుగుచున్నవో' అని చెప్పుటవలన, సమస్తజీవులకును ఆధారభూతుడు ఆ పరమాత్మయే యని స్పష్టమగుచున్నది. జడమైన వస్తువు చైతన్యముయొక్క సహాయములేనిదే ఏమియు చేయజాలదు. జడమగు ప్రకృతి చిద్రూప పరమాత్మవలననే స్పందించుచున్నది. (మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే స చరాచరమ్). కాబట్టి జీవులు తమ సమస్తమువకును కారణభూతుడైన ఆ పరాత్పరునియెడల అపారభక్తిశ్రద్ధలు గలిగి వారిచే యారాధించుచు పరమశ్రేయము పొందవలెను.

'యేన సర్వమిదం తతమ్' — ఇదే వాక్యము గీతయందు మూడు పర్యాయములు ప్రయోగింపబడినది. 'దేనిచేత ఈ సమస్తప్రపంచము వ్యాపింపబడియున్నదో'

అని దానియర్థము. పరమాత్మ సర్వవ్యాపకుడై యుండుటవలన ఈ ప్రపంచమున వారు లేనిచోటు లేదని నిశ్చితమగుచున్నది. పాలలో వెన్నవలె వారు సర్వత్రవ్యాపించియున్నారు. స్థూలనేత్రమునకు వారు గోచరముకాకున్నను, జ్ఞాననేత్రమువకు సర్వత్ర గోచరించుదురు. ఈ ప్రకారముగ అణువణువువందును భగవంతుడు వ్యాపించియుండుటచే, సర్వసాక్షియై సమస్తము వరికించుచుండుటచే జీవులాతని సాన్నిధ్యమును సర్వత్ర యనుభూతమొనర్చుకొనుచు, పాపకృత్యము లెవ్వియు చేయక, భక్తిభావ మమ్మితులై యుండవలెను.

'స్వకర్మణా తమభ్యర్చ్య' — మనుజుడు మోక్షసిద్ధిని కర్మాచరణముద్వారా ఎట్లు పొందగలడను ప్రశ్నకు భగవాను డిచట చక్కగ సమాధానమొసంగిరి – 'నీవు ఏ కర్మ చేసికొనుచు దైవమును ఆరాధించుచుండుము, స్మరించుచుండుము, ఈశ్వరార్పణముగా నీ కర్మముల నాచరింపుము. అనగా నీ కర్మలద్వారా పరమాత్మను ఆరాధింపుము. అట్టిచో నీవు జ్ఞానసిద్ధిని, తద్ద్వారా మోక్షసిద్ధిని బడయగలవు' – అని భగవానుడిచట బోధించిరి. ఈ ప్రకారముగ కర్మను ఈశ్వరార్పణబుద్ధితో చేయువపుడే చిత్తశుద్ధిద్వారా యది జ్ఞానావిర్భవమునకు హేతువై మోక్షప్రదమగును. అట్లుకాక ఫలాభిలాషతో చేసినచో కర్మ మోక్ష హేతువు కానేరదు. 'కర్మనుచేయుము కాని ఫలమును ఈశ్వరార్పణము గావింపుము' - ఇదియే కర్మద్వారా ఈశ్వరుని యారాధించుట. అనగా భగవత్ప్రీత్యర్థము కర్మలనాచరించవలెనని భావము.

కర్మచే మోక్షము లభించునా యని కొందఱు ప్రశ్నించుదురు. 'లభించును, కాని, దానిని చేయవలసిన పద్ధతిలో చేసిననే లభించును' అని తెలియవలెను. అవద్ధతి యేదియనిన, ఆ కర్మచే భగవంతుని అర్చించవలెను. అనగా ఆ కర్మనాచరించి తత్ఫలితమును భగవంతున కర్పించవలెను. నిష్కామముగ (భగవదర్పితముగ) కర్మాచరణ చేయవలెనని భావము. అత్తఱి కర్మయందలి దోషము తొలగిపోయి చిత్తశుద్ధిద్వారా యది మోక్షసాధనముగ పరిణమించును. ఇదియే కర్మమార్గమందుగల కీలకము. ఆ కీలకమును, ఆకర్మరహస్యమును భక్తులపై కరుణచే భగవంతు డిచట వెల్లడిచేసివైచిరి. 'ఓ జీవుడా!, కర్మ చేయుము. కాని ఈశ్వరార్పణబుద్ధితో చేయుము. ఆ కర్మచే ఈశ్వరుని యారాధించుము. ఫలితములను కోరకుము. కర్మ చేయుటయే నీ వంతు. ఫలితమును భగవంతునకే అర్పింపుము' అని యిచట చక్కగ బోధింపబడినది. ఈ పద్ధతిద్వారా కర్మ తనకర్మత్వమును పోగొట్టుకొని, తన బంధరూపమును తొలగించుకొని మోక్ష హేతువుగా మారిపోవుచున్నది. దీనినిబట్టి కర్మ నింద్యముకాదనియు, కర్మమార్గము నికృష్టముకాదనియు, దాని నాచరించువద్ధతిని తెలిసికొనినచో అది తక్కిన భక్తిజ్ఞానాదులవలె పరమ పవిత్రమగు ఒకానొక మోక్షసాధనము కాగలదనియు ఈశ్లోకముద్వారా స్పష్టమగుచున్నది.

కాని 'స్వకర్మణా తమభ్యర్చ్య' (స్వకీయకర్మచే భగవంతుని ఆరాధించుట) - అను ఈ పద్ధతిని జనులు సరిగా గమనించక, దైవార్పితముగ కర్మలు చేయుట మాని

కామ్యబుద్ధితో జేయుచున్నారు. అందువలన కర్మ బంధనరూపముగా మారిపోవుచున్నది. భగవానుడో, కర్మను మోక్షరూపముగ మార్చవచ్చునని తెలిపి దాని కిచట ఉపాయమునుగూడ నెలవిచ్చిరి. కాబట్టి ముముక్షువులెల్లరు ఈ సత్యమును జ్ఞాపకము నందుంచుకొని, ఈ భగవద్వాక్యములపై విశ్వాసముంచి తాము చేయు సమస్తకర్మలను ఈశ్వరార్పణబుద్ధితో, భగవత్కైంకర్యబుద్ధితో చేయవలయును. అట్లు చేసినచో 'సిద్ధిం విన్దతి మానవః' అనునట్లు మోనవుడు జ్ఞానసిద్ధిని, మోక్షసిద్ధిని తప్పక బడయగలడని గీతాచార్యులు ఘంటావథముగ తెలుపుచున్నారు.

ఈ శ్లోకమున కర్మ, భక్తి, జ్ఞానములయొక్క సముచ్చయము తెలుపబడినది. ఎట్లనిన—

1. కర్మనాచరించుట ——— (కర్మ)
2. దానిద్వారా భగవంతుని ఆరాధించుట ——— (భక్తి)
3. అట్లు ఆరాధించుటచే చిత్తశుద్ధికలుగ జ్ఞానమావిర్భవించుట ———(జ్ఞానము)

కర్మయను ప్రమిదలో భక్తియను తైలమునుపోసి ధ్యానమను వత్తినిబెట్టి జ్ఞానమను జ్యోతిని వెలిగించవలెను.

ప్ర:- సమస్త ప్రాణికోట్లు ఎవనినుండి ఉత్పత్తిని పొందుచున్నవి?

ఉ:- పరమాత్మనుండి.

ప్ర:- ఈ ప్రపంచమంతయు ఎవనిచే వ్యాప్తమైయున్నది?

ఉ:- పరమాత్మచే.

ప్ర:- జీవుడు మోక్షసిద్ధిని యెట్లు పడయగలడు?

ఉ:- స్వకీయకర్మచే భగవానుని ఆరాధించినచో, అనగా ఈశ్వరార్పణబుద్ధితో (నిష్కామముగ) కర్మలను ఆచరించినచో చిత్తశుద్ధిద్వారా జ్ఞానమును, దానిచే మోక్షమును పడయును.

అ॥ స్వధర్మాచరణము చాల ఉత్తమమైనదని వచించుచున్నారు—

47. శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వభావనియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్. 47

టీక:- స్వధర్మః = తనయొక్క ధర్మము, విగుణః (అపి) = (తన అవివేకముచే) గుణములేనిదిగ కనబడినను (లేక, అసంపూర్ణముగ అనుష్ఠితమైనను), అనుష్ఠితాత్ = చక్కగా అనుష్ఠింపబడిన, పరధర్మాత్ = ఇతరుల ధర్మములకంటె (లేక ఇతర ధర్మములకంటె), శ్రేయాన్ = శ్రేష్ఠమైనది, స్వభావనియతమ్ = స్వభావముచే పీర్పడిన (తన ధర్మమునకు తగిన), కర్మ = కర్మమును, కుర్వన్ = చేయుచున్నయెడల, కిల్బిషమ్ = పాపమును, న ఆప్నోతి = పొందదు.

తాత్పర్యం:- తనయొక్క ధర్మము (తన అవివేకముచే) గుణములేనిదిగ కనబడినను (లేక, అసంపూర్ణముగ అనుష్ఠింపబడినను) చక్కగా అనుష్ఠింపబడిన ఇతరుల ధర్మములకంటె (లేక, ఇతర ధర్మములకంటె) శ్రేష్ఠమైనదేయగును. స్వభావముచే పీర్పడిన (తన ధర్మమునకు తగిన) కర్మమును చేయుచున్నయెడల మనుజుడు పాపమును పొందడేరడు.

వ్యాఖ్య:- స్వకీయకర్మ, లేక తన ధర్మము ఆచరించుట ఒకింత కఠినమైనను, తేలికగా ఆచరింపబడినట్టి ఇతరుల కర్మను గ్రహించుటకంటె అది ఎంతయో మేలని చెప్పబడినది. కావున నిజధర్మమును ఒకింత కష్టమైనను వదలరాదు. స్వకీయ కర్మమ వైశ్లోకమందు తెలుపబడిన చందమున ఈశ్వరార్పణబుద్ధితో చేసినచో మనుజుడు పాపమును బొందకుండును.

[లేక, ఇచట స్వధర్మమనగా ఆత్మకు సంబంధించిన ధర్మమనియు చెప్పవచ్చును. ఆత్మచింతనాదులు, ఆత్మధ్యానాదులు ఒకింత ప్రయాసముగా తోచినను, వరధర్మములైన దృశ్యవస్తుధర్మములను, లేక, దృశ్యవస్తుచింతనమును గ్రహించుటకంటె ఎంతయో మేలైనవి. ఆత్మచింతనాదులు (స్వధర్మము) ప్రారంభమున ఒకింత కష్టముగ తోచినను తుదకు అనంత సౌఖ్యమును ప్రసాదించును. దృశ్యవస్తువులు (వరధర్మము) ప్రారంభమున సుఖవంతములుగ తోచినను తుదకు వరమదుఃఖమునే కలుగజేయును. కావున వరధర్మముకంటె స్వధర్మమే మేలని చెప్పబడినది.]

ప్ర:- జీవునకు ఏ కర్మము, ఏ ధర్మము శ్రేష్ఠమైనది?

ఉ:- ఒకింతకష్టముగా తోచినను స్వకీయకర్మమే శ్రేష్ఠమైనది.

ప్ర:- దేనిచే మనుజుడు పాపమును పొందకుండును?

ఉ:- స్వభావముచే పీర్పడిన కర్మమును, స్వధర్మమును (ఈశ్వరార్పణబుద్ధితో) చక్కగ నాచరించినపుడు పాపమును పొందకుండును.

అ॥ స్వకీయకర్మము (స్వధర్మము) ఒకవేళ దోషముతో గూడియున్నదైనప్పటికిని దానిని వదలరాదని చెప్పుచున్నారు—

48. సహజం కర్మ కౌన్తేయ సదోషమపి న త్యజేత్
సర్వారమ్భా హి దోషేణ ధూమేనాగ్నిరివావృతాః. 48

టీక:- కౌన్తేయ = ఓ అర్జునా!, సహజమ్ = స్వభావసిద్ధమైన, కర్మ = కర్మము, సదోషమపి = దోషముతో గూడినదైనను (దృశ్యరూపమైనను, లేక, త్రిగుణాత్మకమైనను), న త్యజేత్ = విడువగూడదు, ధూమేన = పొగచేత, అగ్నిః ఇవ = నిప్పువలె, సర్వారమ్భాః = సమస్తకర్మములు, దోషేణ = (త్రిగుణములయొక్క) దోషముచేత, ఆవృతాః హి = కప్పబడియున్నవికదా!

తా:- ఓ అర్జునా! స్వభావసిద్ధమగు కర్మము దోషయుక్తమైనను (దృశ్యరూపమై నను, లేక త్రిగుణాత్మకమైనను) దానిని వదలరాదు. పొగచేత అగ్ని కప్పబడునట్లు సమస్తకర్మములను (త్రిగుణములయొక్క) దోషముచేత కప్పబడియున్నవికదా!

వ్యాఖ్య:- కర్మ యనునది ఇంద్రియాదులచే చేయబడునదిగనుక దృశ్యమం దంత ర్భూతమైనది. త్రిగుణాత్మకమైనది. ప్రకృతి (మాయ) యందు వర్తించునది. కనుకనే 'దోషేణ' అని చెప్పబడినది. కాబట్టి ఆత్మకాని దోషము, దృశ్యరూపమగు దోషము, త్రిగుణాత్మకమైన దోషము ప్రతికర్మయందును గలదు. అందుచేతనే 'సర్వారంభాహి' (సమస్తకర్మలును) — అని తెలుపబడినది. కావున పొగచే అగ్ని కప్పబడి యుండునట్లు సమస్తకర్మలు (దృశ్యరూపములు కనుక) ఈ దృశ్యరూప దోషముచే గప్పబడియున్నవి. అయినను స్వభావసిద్ధములగు కర్మలను వదలరాదు. ఏలయనగా వానిని నిష్కామ బుద్ధితో, భగవదర్పితబుద్ధితో నాచరించినచో అవి చిత్తశుద్ధిద్వారా జ్ఞానమును, మోక్షమును గలుగజేయగలవు. అయితే పాపకార్యములను మాత్రము చేయరాదు. సమస్తకర్మము లును 'మాయా' రూప దోషముచే నావరింపబడియున్నప్పటికిని, అందు శుద్ధకర్మచే అశుద్ధకర్మను, పుణ్యకర్మచే పాపకర్మను, నిష్కామకర్మచే సకామకర్మను తొలగించివేసి ఆ పీదప క్రమముగ పాదవాతిశయముచే ఇంకను పైకిపోయి నైష్కర్మ్యాత్మరూపమున చేరవలయును.

ఈ విషయమును మఱియొకదృష్టితోగూడ విచారించవచ్చును. వారువారు చేయు కొన్ని కార్యములందు పంచమూవాది అనివార్యదోషము లేర్పడుచుండును. జీవిత యాత్రకై ఆ యా కార్యములను జనులు తప్పక చేయవలసియేయున్నారు. కావున ఆ యా దోషముల నివారణకై పంచవిధ ప్రాయశ్చిత్తము లేర్పడినవి.

దోషము (పంచమూవములు)	ప్రాయశ్చిత్తము (పంచమహాయజ్ఞములు)
(1) ధాన్యమును ఉత్పత్తి చేయునపుడు సంభవించు ప్రాణిహింస	(1) బ్రహ్మయజ్ఞము — వేదాధ్యయనాదులను జేయుట
(2) విసరునపుడు "	(2) పితృయజ్ఞము — పితృదేవతలను తర్పణాదులచే తృప్తిపఱచుట
(3) కట్టెలు వరకునపుడు, వానిచే వంటవండునపుడు, "	(3) దేవయజ్ఞము — హోమము మున్నగువని చేయుట
(4) జలము తెచ్చునపుడు, కాచునపుడు "	(4) భూతయజ్ఞము — ప్రాణులకు అన్నాదుల నొసంగుట
(5) ఊడ్చునపుడు "	(5) మనుష్యయజ్ఞము — అతిథులను, బ్రాహ్మణులను, దీనులను భోజనాదులచే తృప్తిపఱచుట.

ఈ ప్రకారముగ కర్మలవలన గలుగు ఆ యా అనివార్యదోషములు పుణ్యకార్యము లచే, నిష్కామకార్యములచే తొలగిపోగలవు. ఇంతియేకాక బ్రహ్మవిచారణ, ఆత్మధ్యానము మున్నగు మహోన్నత పవిత్రకార్యములచే జీవులందరి ప్రకృతి దోషములు పెచ్చగ తుడిచి పెట్టుకొని పోగలవు. కావున వారి వారి స్వభావసిద్ధ కార్యమువందు ప్రకృతిజన్యములగు దోషములున్నప్పటికిని వానిని త్యజించక, నిష్కామబుద్ధితో వానివాచరించుచుండినచో క్రమముగ హృదయము నిర్మలమై జీవునకు జ్ఞానప్రాప్తి ఉత్తమ బ్రహ్మపదప్రాప్తి పిద్దించ గలవు.

అ॥ 41వ శ్లోకముమండి ఇంతవఱకు కర్మయోగమును గూర్చివ విచారణ గావించి, ఇక ఇక్కడనుండి జ్ఞానయోగమును గూర్చివ (సాంఖ్యయోగమును, లేక సన్న్యాసయోగమును) గూర్చివ విచారణను గావించుచున్నారు —

49. అసక్తబుద్ధిస్సర్వత్ర జితాత్మా విగతస్పృహ:
నైష్కర్మ్యసిద్ధిం పరమాం సన్న్యాసేనాధిగచ్ఛతి. 49

టీక:- సర్వత్ర = సమస్తవిషయములందును, అసక్తబుద్ధి: = తగులుబాటు లొందని బుద్ధి గలవాడును (తనదనెడి అభిమానము లేనివాడును), జితాత్మా = మనస్సును జయించినవాడును (మనోనిగ్రహము గలవాడును), విగతస్పృహ: = ఆశలేనివాడును (కోరికలు వశించినవాడును) (అగు మనుజుడు), సన్న్యాసేన = సంగత్యాగముచే (లేక కర్మసంత్యాగముచే, లేక జ్ఞానమార్గముద్వారా), పరమామ్ = సర్వోత్కృష్టమైన, నైష్కర్మ్యసిద్ధిమ్ = నిష్కర్మయమైన ఆత్మస్థితిని, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

తా:- సమస్తవిషయములందును తగులుబాటునొందని (అసక్తమగు) బుద్ధిగలవాడును, మనస్సును జయించినవాడును, కోరికలు లేనివాడునగు మనుజుడు సంగత్యాగముచే (జ్ఞాన మార్గముచే) సర్వోత్కృష్టమైన నిష్కర్మయాత్మస్థితిని పొందుచున్నాడు.

వ్యాఖ్య:- ఇంతవఱకు నిష్కామకర్మయోగమును ప్రతిపాదించుచువచ్చి ఇటుమండి జ్ఞానయోగ (సాంఖ్యయోగ) విచారణయందు ప్రవేశించుచున్నారు. కొన్ని మెలుకువలు చెప్పి, అవి కలవాడు నిష్కర్మయపరమాత్మస్థితిని బొందగల్గునని వచించుచున్నారు. అవి యేవియనగా (1) దేనియందును తగుల్కొనని బుద్ధిగలిగియుండుట (2) మనస్సును జయించుట (3) ఆశ లేకుండుట.

'సర్వత్ర' — అని చెప్పుటచే ఏవస్తువునందును, ఏ కాలమందును బుద్ధి తగు ల్కొనరాదనియు సర్వత్ర అసక్తుడై మెలగవలెననియు భావము. ఏలయనగా కొందఱు కొన్ని విషయములందు విరక్తులైయున్నను, కొన్నిటియందు ఆసక్తులై యుందురు. అట్లే కొందఱు ధ్యానకాలమందు అసక్తచిత్తులైయున్నను, బహిఃప్రపంచములో ప్రవేశించునపుడు విషయములందు సక్తత గలిగియుందురు. అట్టిదేమియు లేకుండులటకుగాను, 'సర్వత్ర' అని ఉపదేశింపబడినది.

'జితాత్మా' — తన మనస్సును జయించినవాడు ప్రపంచమునంతను జయించినట్లే. అట్లు మనస్సును జయించనివాడు ప్రపంచమునంతను జయించినను పరతంత్రుడేయగును. దుఃఖ మాతనిని వీడదు. కాబట్టి బయటి శత్రువులతోబాటు అంతఃశత్రువులనుగూడ జయించవలెను. లేనిచో 'భోక్తుర్గళే కణ్టకవత్పృతీతమ్' — అని శ్రీ శంకరులు చెప్పినట్లు, దుష్టమనస్సు 'భుజించువాని కంఠమున తగుల్కొనిన ముల్లువలె' బాధించును. కాబట్టి వివేకవంతులు మున్ముందు తమ మనస్సును, ఇంద్రియములను ప్రయత్నపూర్వకముగ జయించవలెను.

'విగతస్పృహ' — దృశ్యవదార్థముల వేనియందును కోరిక, ఆశ యుండరాదు. అవుడే మనస్సు బయటకువరుగెత్తక అంతర్ముఖమై ఆత్మయందు నెలకొనును. చంచల చిత్తముచే ఆత్మానుభూతి యెన్నటికిని కలుగదు. చిత్తము నిశ్చలముగా నుండవలెననిన క్కోరికలు నశించవలెను. కనుకనే 'విగతస్పృహ' (ఆశ, కోరికలు లేకుండవలెను) అని చెప్పబడినది.

'నైష్కర్మ్యసిద్ధిమ్' — మోక్షము నిచట నైష్కర్మ్యస్థితియని వర్ణించిరి. అనగా సమస్తకర్మలు రహితమైన ఆత్మస్థితియని అర్థము. దేహము ఇంద్రియములు, మనస్సు అన్నిటిని దాటిన స్థితిగనుక అట్టి ఆత్మస్థితియందు కర్మ సంభవింపమి అద్దానిని నైష్కర్మ్యమని చెప్పిరి. అట్టి నైష్కర్మ్యరూపమగు ఆత్మస్థితి త్యాగము (సన్న్యాసము) చేతనే లభించునని ఇట తెలుపబడినది. దేని త్యాగము? కర్మఫలత్యాగము, విషయవాంఛా త్యాగము, సంగపరిత్యాగము. దీనినిబట్టి కర్మఫలత్యాగముచే, విషయాశాపరిత్యాగముచే క్రమముగ కర్మరహిత (నైష్కర్మ్య, లేక కర్మాతీత) మోక్షపదవి లభించగలదని స్పష్టమగుచున్నది.

'పరమామ్' — అని చెప్పుటచే ఆ యాత్మస్థితి అన్ని పదవులకంటెను, అన్ని సిద్ధులకంటెను శ్రేష్ఠతమమైనదని విదితమగుచున్నది.

ప్ర:- నైష్కర్మ్యసిద్ధియనగా నేమి?

ఉ:- నిష్క్రియ ఆత్మస్థితి, మోక్షము.

ప్ర:- అది యెట్లు లభ్యమగును?

ఉ:- (1) దేనియందును తగుల్కొనని బుద్ధిగలిగియుండుటచేతను (2) మనస్సును జయించుట చేతను (3) ఆశలు లేకుండుటచేతను (4) త్యాగబుద్ధి చేతను, (సర్వకర్మఫలత్యాగము, సంగపరిత్యాగముచేతను) అట్టి నైష్కర్మ్యరూపమోక్షస్థితి లభించును.

ప్ర:- ఆ మోక్షస్థితి యెట్టిది?

ఉ:- అన్ని సిద్ధులలోను, పదవులలోను ఉత్కృష్టమైనది.

ప్ర:- కర్మముచే నైష్కర్మ్యము (మోక్షము) నెట్లు పొందవచ్చును?

ఉ:- ఫలత్యాగపూర్వకముగ కర్మలనుచేయుటవలన చిత్తము శుద్ధమగుటచేతను, నైన దెల్పిన మనోనిగ్రహాదుల నభ్యసించుటచేతను జీవుడు క్రమముగ నైష్కర్మ్యస్థితిని (మోక్షమును) బొందగల్గుచున్నాడు.

50. సిద్ధిం ప్రాప్తో యథా బ్రహ్మ తథాఽఽప్నోతి నిబోధ మే
సమాసేనైవ కౌన్తేయ నిష్ఠా జ్ఞానస్య యా పరా. 50

టీక:- కౌన్తేయ = ఓ అర్జునా!, సిద్ధిమ్ = (నిష్కామకర్మయోగమస్థానముచే కలుగు చిత్తశుద్ధిరూపమగు) కర్మసిద్ధిని, ప్రాప్తః = పొందినవాడు, యథా = ఏ ప్రకారముగ, బ్రహ్మ = పరమాత్మను, ఆప్నోతి = పొందుచున్నాడో, తథా = ఆ విధమును, జ్ఞానస్య = జ్ఞానముయొక్క, పరా = శ్రేష్ఠమైన, నిష్ఠా = నిష్ఠ (లేక పరాకాష్ఠ, పర్యవసానము), యా = ఏదికలదో (దానినిన్ని), సమాసేన ఏవ = సంక్షేపముగానే, మే = నా వలన, నిబోధ = తెలిసికొనుము.

తా:- ఓ అర్జునా! కర్మసిద్ధిని (నిష్కామకర్మలచే చిత్తశుద్ధిని) బడసినవాడు పరమాత్మ నే ప్రకారముగ పొందగలడో ఆవిధమును, మఱియు జ్ఞానముయొక్క శ్రేష్ఠమైననిష్ఠ (లేక పర్యవసానము) ఏది కలదో దానినిన్ని (జ్ఞాననిష్ఠను, లేక జ్ఞాన పరాకాష్ఠను) సంక్షేపముగ నావలన దెలిసికొనుము.

వ్యాఖ్య:- 'పరబ్రహ్మమును పొందు విధానమును, జ్ఞానముయొక్క పరాకాష్ఠను తెలుపబోవుచున్నానని భగవానుడు నెలవిచ్చుటవలనను గీత పరినమాప్తము కాబోవుచున్నందున గీతాసారమంతయు సంక్షేపముగ (సమాసేనైవ) తెలుపబడనున్నందువలనను ఈ ఘట్టము అతిముఖ్యమైయున్నది. దీనిని ముముక్షువులు బహుజాగ్రతగ గమనింపవలయును. ఏలయనిన గీతసార మిచట తెలుపబడుచున్నది.

'సమాసేనైవ' — యుద్ధమారంభింపబడనున్నందున, ఇక అధికముగా చెప్పుటకు సమయము లేనందుచే సంక్షేపముగ తెలుపదలంచి యుండవచ్చును. లేక ఇంతవఱకు అనేక ధర్మరహస్యములను చెప్పెనుగావున, ఇక నధికముగ చెప్పనవసరములేదని యెంచి సారమంతను సంక్షేపముగ చెప్పదలంచి యుండవచ్చును. ఇవుడు చెప్పబోవు ఈ మూడుశ్లోకములున్ను 'గీతాసారమని', 'సంక్షిప్తగీత' యని ప్రసిద్ధికెక్కినవి.

అ॥ వరబ్రహ్మమును పొందు విధానమునుగూర్చి, జ్ఞాననిష్ఠనుగూర్చి మూడుశ్లోకములద్వారా తెలుపుచున్నారు —

51. బుద్ధ్యా విశుద్ధయా యుక్తో ధృత్యాఽఽత్మానం నియమ్య చ
శబ్దాదీన్విషయాం స్త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్య చ. 51

52. వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః. 52

53. అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్
విముచ్య నిర్మమశ్శాన్తో బ్రహ్మభూయాయ కల్పతే. 53

టీక:- విశుద్ధయా = అతి నిర్మలమైన, బుద్ధ్యా = బుద్ధితో, యుక్తః = కూడినవాడును, ధృత్యా = ధైర్యముతో, ఆత్మానమ్ = మనస్సును, నియమ్యచ = నిగ్రహించి (స్వాధీనపఱచుకొని), శబ్దాదీన్ విషయాన్ = శబ్దస్పర్శాది విషయములను, త్యక్త్వా = విడిచిపెట్టి, రాగద్వేషౌ = రాగద్వేషములను, వ్యుదస్య చ = వరిత్యజించి, వివిక్తసేవీ = ఏకాంతస్థలములందు నివసించువాడును, లఘ్వాశీ = మితాహారమును సేవించువాడును, యతవాక్కాయమానసః= వాక్కును, శరీరమును, మనస్సును, స్వాధీనము చేసికొనినవాడును, నిత్యమ్ = ఎల్లప్పుడును, ధ్యానయోగపరః= ధ్యానయోగతత్పరుడైయుండువాడును, వైరాగ్యమ్ = వైరాగ్యమును, సముపాశ్రితః= లెస్సగ నవలంబించినవాడును, అహంకారమ్ = అహంకారమును, బలమ్ = కామక్రోధాదులతో గూడిన బలమును (లేక మొండిపట్టును, లేక నేను బలవంతుడనను అభిమానమును, వశబలమును), దర్పమ్= డంబమును, కామమ్ = విషయాసక్తిని, క్రోధమ్= కోపమును, పరిగ్రహమ్= వస్తుసంగ్రహణమును, విముచ్య = బాగుగ వదలి, నిర్మమః = మమకారములేనివాడును, శాంతః = శాంతుడుమ (అయియుండువాడు), బ్రహ్మభూయాయ = బ్రహ్మస్వరూపుడగుటకు (బ్రహ్మైక్యమునకు), కల్పతే= సమర్థుడగుచున్నాడు.

తా:- అతినిర్మలమైన బుద్ధితోగూడినవాడును, ధైర్యముతో మనస్సును నిగ్రహించువాడును, శబ్దస్పర్శాది విషయములను విడిచిపెట్టువాడును, రాగద్వేషములను పరిత్యజించువాడును, ఏకాంతస్థలములందు నివసించువాడును, మితాహారమును సేవించువాడును, వాక్కును, శరీరమును, మనస్సును స్వాధీనముచేసికొనినవాడును, ఎల్లప్పుడును ధ్యానయోగతత్పరుడై యుండువాడును, వైరాగ్యమును లెస్సగ నవలంబించినవాడును, అహంకారమును, బలమును (కామక్రోధాది సంయుక్తమగు బలమును లేక మొండిపట్టును), డంబమును, కామమును (విషయాసక్తిని), క్రోధమును, వస్తుసంగ్రహణమును, బాగుగ వదలివైచువాడును, మమకారము లేనివాడును, శాంతుడును అయియుండువాడు బ్రహ్మస్వరూపము నొందుటకు (బ్రహ్మైక్యమునకు, మోక్షమునకు) సమర్థుడగు చున్నాడు.

వ్యాఖ్య:- ఈ మూడు శ్లోకములున్ను గీతాసారమని చెప్పబడును. తరించుటకు కావలసిన సాధన సంపత్తియంతయు వీనియందుగలదు. ఈ మూడు శ్లోకములందును తెలుపబడిన సాధనలను చక్కగ అనుష్ఠించినచో మనుజుడు బ్రహ్మసాక్షాత్కారము (మోక్షమును) తప్పక పొందగలడు (బ్రహ్మభూయాయకల్పతే). సాధన విధానము, దానిఫలితమును రెండును ఇచట వేర్కొనబడినవి. బ్రహ్మైక్యరూపమగు మహోన్నత ఫలితమును గలుగజేయునవి యగుటవలన ముముక్షువు శ్రద్ధతో వానిని ఒక్కొక్కటిగ చక్కగ పాఠించి, క్రమముగ అన్నిటిని పాఠించవలెను.

'విశుద్ధయా' — 'శుద్ధయా' అని చెప్పక 'విశుద్ధయా' అని చెప్పుటవలన బుద్ధి ఒకింత శుద్ధముగానున్నచో చాలదనియు, మిక్కిలి శుద్ధముగా నుండవలెననియు స్పష్టమగుచున్నది. అత్యంతనిర్మలమైన అద్దమందే ముఖము స్పష్టముగ గోచరించునుగదా!

'ధృత్యా' — మనస్సు పామాన్యముగ లొంగువదికాదు. దానిని జయించుటకు, నిగ్రహించుటకు ఎంతయో ధైర్యమవపరము. ఆత్మ పిరికివందంచే పొందబడునది కాదు.

'కశ్చిద్ధీరః' — అనువట్లు ధైర్యవంతుడే మనస్సును లొంగదీసికొని ఆత్మను బొందును.

'ఆత్మానం నియమ్య చ' — మనస్సును, ఇంద్రియములను నిగ్రహించనిచో అధ్యాత్మక్షేత్రమున ఎవరును విజయశ్రీని జేబట్టజాలరు. సాధన క్రమములో మనస్సంయమము అత్యంత ప్రధానమైయున్నది. 'నియమ్య' అని చెప్పుటచే మనస్సును బాగుగ నిగ్రహించవలెనని ఆదేశించడమైనది.

'శబ్దాదీన్విషయాం స్త్యక్త్వా' — శబ్దాది దృశ్యవిషయములవెంట పరుగిడువారు ఆత్మానుభవము నెన్నటికిని బొందజాలరు. మనస్సు బహిర్ముఖత్వమునవీడి అంతర్ముఖమై ఆత్మధ్యానమందు నెలకొనియుండవలెను.

'వివిక్తసేవీ' — ఏకాంతస్థలమున నివసించవలెను. లేక గృహమందు ధ్యానమునకు ప్రతిబంధములేని ఒకానొక గదిని ఏర్పాటుచేసికొని అందు బ్రహ్మనిష్ఠాదులను జరుపు కొనవచ్చును. సాధనదశలో బహుజనమధ్యమున నుండినచో చిత్తమునకు విక్షేపము కలుగును. కావున ఏకాంతముగ ధ్యానాదులను శీలించవలెనని చెప్పబడినది.

'లఘ్వాశీ' — మితాహారమును గైకొనవలెను. అధికముగ భుజించుటవలన ఆరోగ్యము చెడుటయేగాక ధ్యానమున్ను సరిగా జరుగదు. శరీరము ఎంత తేలికగా నుండిన అంతమంచిది. అయితే కేవల శుష్కోపవాసాదులు పనికిరావు. యుక్తాహారవిహారుడై యుండవలెను. సాధకుడు ఆహారవిషయమై కడుజాగరూకుడైయుండవలెను. ఆహారము వలననే శరీరము, మనస్సు వీర్పడునుకావున ధ్యానానుకూలమగు సాత్త్విక, మితాహారమునే సేవించవలెను. ఆధ్యాత్మిక సాధనరూప సాధమునకు ఆహారనియమము పునాదివంటిది. కాబట్టి దానివిషయమైబహుజాగ్రతవహించవలెను. ఇదివఱలో గీతయందు భగవానుడు దానిని గూర్చి పలుమార్లు పెచ్చరించియుండిరి. ఇపుడు గీత పరిసమాప్తమగుచున్నందువలన తిరిగి జ్ఞాపకముచేయుచున్నారు. గీతలోని 701 శ్లోకముల సారము 3 శ్లోకములలో ఇచట చెప్పబడుచున్నపుడు, ఆ శ్లోకములందు చేర్చబడు అంశములు (ఆహారసంయమాదులు) ఎంత ప్రధానమైనవో యోచించుకొనవచ్చును. కావున ఆహారవిషయమై జాగ్రతవహించుట చాల ముఖ్యమైనది.

'యతవాక్కాయమానసః' - వాక్కును, శరీరమును, మనస్సును అదుపులోనుంచుకొనవలయును. మదపుటేనుగును మావటివాడు అంకుశముచే స్వాధీనపఱచుకొనునట్లు సాధకుడు భక్తిజ్ఞానాదులచే, వివేకముచే వై మూడింటిని తన యధీనమందుంచుకొనవలెను. తాను చెప్పినట్లు అది నడువవలెనేకాని అదిచెప్పినట్లు తాను ఆడగూడదు.

'ధ్యానయోగపరోనిత్యం' — 'నిత్యం' అని చెప్పుటవలన, ఒకవుడు ధ్యానశీలుడై, దైవచింతనావరుడై మఱియొకవుడు దృశ్యవిషయాదులందు విచ్చలవిడిగ తిరుగరాదని ఆదేశించడమైనది. ఇట్టిస్థితి ప్రారంభములో సాధ్యముకాకున్నను అభ్యాసముచే క్రమముగ సిద్ధించును. ధ్యానమునుండి బయటకువచ్చినవుడుకూడ ఆ ధ్యానకాలస్థ ప్రశాంత సాత్త్వికవాతావరణమునే కాపాడుకొనవలెను.

'వైరాగ్యం నముపాశ్రితః' — శ్రితః — ఆశ్రయించినవాడు

ఆశ్రితః — బాగుగ ఆశ్రయించినవాడు

ఉపాశ్రితః — ఇంకను బాగుగ ఆశ్రయించినవాడు

నముపాశ్రితః — లెస్సగ సంపూర్ణముగ ఆశ్రయించినవాడు.

'నముపాశ్రితః' అని చెప్పుటవలన వైరాగ్యమును పరిపూర్ణముగ లెస్సగ నాశ్రయించవలెనని బోధింపబడినది. ఏలయనగా మందవైరాగ్యయుతుని మాయ ఒక్క ఊపులో పడగొట్టివైచును*.

'బలమ్' — ఇచట 'బలమ్' అని చెప్పబడిన దానియర్థము దైవబలము, వరమార్థబలమనికాదు. అసురబలము, పశుబలము, కామక్రోధాదులబలము అనియే. లేక తాను బలవంతుడనను అభిమానమనియు చెప్పవచ్చును. వీనిని త్యజించివేయవలెను. సత్కార్యముల కువయోగించు బలము ఉత్తమమైనది కాని దుష్కార్యముల కువయోగించునది కాదు. మొండివట్టుదలతో చూపబడుబలము త్యాజ్యమేయగును. కావున వానిని వదలి దైవబలమునే సంపాదించవలెను.

'కామం క్రోధమ్' — ఈ రెండును గీతలో చాలచోట్ల అన్నదమ్ములవలె కలసి వచ్చుచున్నవి. ఒకదానినొకటి విడిచివచ్చినచోట్లు గీతలో చాల అరుదుగా నుండును. ఏలయనగా, క్రోధమునకు పుట్టిల్లు కామము (కామాత్క్రోధోభిజాయతే). ఆ కామక్రోధముల రెండిటిని సమూలముగ ఛేదించివేయవలెను.

'పరిగ్రహమ్' — పరిగ్రహమనగా ఇతరులనుండి వస్తువులను స్వీకరించుట. తన దేహపోషణకు అవసరమైన భిక్షాదులు తప్ప తదితరములను సాధకుడు ఒరులనుండి

---

* అపాతవైరాగ్యవతో ముముక్షూన్
భవాబ్ధిపారం ప్రతియాతుముద్యతాన్
అశాగ్రహో మజ్జయతేऽన్తరాలే
నిగృహ్య కంఠం వినివర్త్య వేగాత్. (వివేకచూడామణి — శ్రీ శంకరాచార్యులవారు)

మందవైరాగ్యముగల ముముక్షువులను సంసారసాగరమున ఆశ యను మొసలి గట్టిగ కంఠము పట్టుకొని శీఘ్రముగ ముంచివైచుచున్నది.

గ్రహింపరాదు. అట్లు గ్రహించుటచే ఆ యా వస్తువుమగూర్చిన ఆశాదులచే చిత్తమునకు విక్షేపము గలుగుటయు, ఇతరులకర్మ తనకు తగుల్కొనుటయు, భోగపామగ్రిచే సాధన చెడుటయు సంభవించును. కావున పరిగ్రహమును వదలివేయవలెను. అహంకారాది దుర్గుణములలో 'పరిగ్రహము'న్ను చేర్చబడుటఁబట్టి అదియు తక్కువదావివలె ప్రమాదకరమనియు, అనుపాదేయమనియు స్పష్టమగుచున్నది.

'విముచ్య' — అని చెప్పుటవలన వైనదెల్పిన అహంకారాది దుర్గుణము లన్నిటిని సంపూర్ణముగ విడనాడవలెనని బోధించినట్లైనది.

'బ్రహ్మభూయాయ కల్పతే' — ఈ చెప్పబడిన సాధనయందారితేరువారు వారెవరైనను సరియే బ్రహ్మప్రాప్తికి, మోక్షమునకు అర్హులే యగుదురు. వారు తప్పక బ్రహ్మానుభూతిని బడయగలరు. కాబట్టి ముముక్షువులు ఆ బోధలన్నిటిని చక్కగ కార్యాన్వితమొనర్చి బ్రహ్మప్రాప్తి నొందవలయును.

ఈ మూడు శ్లోకములును గీతాసారమగుటవలనను, అతిముఖ్యములైనవి యగుటవలనను వీనిని ముముక్షువులు బాగుగ కంఠస్థముచేసి అర్థమును సదా మనమునుచేయుచు వానిని చక్కగ కార్యాన్వితమొనర్చి (మోక్షప్రాప్తి నొందుటద్వారా) కృతార్థులు కావలయును. వీనియందు కొన్ని గ్రహించవలసిన గుణములు, కొన్ని త్యజించవలసిన గుణములుకూడ చెప్పబడినవి. అనగా ఔషధము, పథ్యము రెండును తెలుపబడినవి. రెండును సమకూడినపుడే భవరోగము కుదురును.

ప్ర:- బ్రహ్మసాక్షాత్కారమునకు (మోక్షప్రాప్తికి) ఏ యే సాధనలను చేయవలెను? ఎట్లు ప్రవర్తించవలెను?

ఉ:-(1) బుద్ధిని మిగుల నిర్మలముగా నొనర్చుకొనవలెను.

(2) ధైర్యముచే ఇంద్రియమనంబులను స్వాధీనము చేసికొనవలెను.

(3) శబ్దస్పర్శాది విషయములను త్యజించవలెను.

(4) రాగద్వేషములను విడిచిపెట్టవలయును.

(5) ఏకాంతస్థలము నాశ్రయించవలెను.

(6) మితాహారమును సేవింపవలెను

(7) వాక్కును, శరీరమును, మనస్సును స్వాధీనమునందుంచుకొనవలెను.

(8) నిరంతరము ధ్యానయోగతత్పరుడై యుండవలెను

(9) వైరాగ్యమును లెస్సగ నాశ్రయించవలెను (శీఘ్రవైరాగ్యము గలిగియుండవలెను)

(10) అహంకారమును, దుష్కార్యముల కువయోగించు బలమును (లేక బలాభిమానమును) దర్పమును, కామమును, క్రోధమును, పరిగ్రహమును బాగుగ వదలివేయవలెను

(11) మమకారమును పోగొట్టుకొనవలెను

(12) శాంతచిత్తుడై యుండవలెను

ప్ర:- ఇంద్రియమనంబులను ఏ ప్రకారము నిగ్రహించవలెను?

ఉ:- ధైర్యముతో.

ప్ర:- బ్రహ్మప్రాప్తికి (మోక్షమునకు) ఎవడు అర్హుడు?

ఉ:- పైన చెప్పిన సుగుణములుకలవాడు (అతడెవడైనను సరియే)

అ|| అట్లు బ్రహ్మరూపమును బొందిన మహనీయు డెట్లు ప్రవర్తించునో తెలుపు చున్నారు —

54. బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాఙ్క్షతి
సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్. 54

టీక:- బ్రహ్మభూతః = బ్రహ్మరూపమును (లేక) (బ్రహ్మైక్యమును) బొందినవాడు (జీవన్ముక్తుడు), ప్రసన్నాత్మా = నిర్మలమైన (ప్రశాంతమైన) మనస్సుగలవాడు (అగు మనుజుడు), న శోచతి = దేనిని గూర్చియు దుఃఖించడు, న కాఙ్క్షతి = దేనిని కోరడు, సర్వేషు భూతేషు= సమస్తప్రాణులందును, సమః = సమబుద్ధిగలవాడై (వానిని తనవలెనే చూచుకొనుచు), పరామ్= ఉత్కృష్టమైన, మద్భక్తిమ్ = నాయందలి భక్తిని (సమస్తము బ్రహ్మమను భావమును), లభతే= పొందుచున్నాడు.

తా:- బ్రహ్మరూపమును (బ్రహ్మైక్యమును) బొందినవాడు (జీవన్ముక్తుడు), నిర్మలమైన (ప్రశాంతమైన) మనస్సుగలవాడు అగు మనుజుడు దేనిని గూర్చియు దుఃఖించడు. దేనిని కోరడు. సమస్త ప్రాణులందును సమబుద్ధిగలవాడై (వానిని తనవలెనే చూచుకొనుచు) నాయందలి ఉత్తమ భక్తిని పొందుచున్నాడు.

వ్యాఖ్య:- నిర్మలచిత్తుడే బ్రహ్మసాక్షాత్కారము నొందగలడు. మలినచిత్తుడు కాడు. కనుకనే 'ప్రసన్నాత్మా' అని చెప్పబడినది. ఈ శ్లోకమునందు బ్రహ్మసాక్షాత్కారము నొందినవా డెట్లు ప్రవర్తించునో చక్కగ తెలుపబడినది. అట్టివాడు నిర్మలచిత్తుడై యుండి దేనిని గూర్చి దుఃఖింపక, దేనిని కోరక సర్వభూతముల యెడల సమబుద్ధిగలిగి (భూతదయగలవాడై) పరాభక్తియుతుడై వెలయుచుండును.

'న శోచతి న కాఙ్క్షతి' – దృశ్యప్రపంచమంతయు తనయందే (స్వాత్మయందే) కల్పితమైయున్నదని యెఱింగినవాడుకాబట్టి అతడిక దేనిని వాంఛించును? దేనికొఱకు దుఃఖించును? ఈ సత్యమునే ఈ క్రింది ఈశావాస్యోపనిషన్మంత్రము తెలుపుచున్నది.

యస్మిన్ సర్వాణి భూతాని ఆత్మైవాభూద్విజానతః
తత్ర కో మోహః కః శోక ఏకత్వ మనుపశ్యతః. (ఈశావాస్యోపనిషత్)

'సమః సర్వేషు భూతేషు' — ఆత్మానుభూతి, బ్రహ్మానుభవము పొందినవానికి గుఱుతు సమస్తప్రాణికోట్లయందు సమభావముగల్గి తనవలెనే వానిని జూచుట. జ్ఞాన ప్రాప్తికి సర్వభూతదయ చిహ్నమైయున్నది. అదిలేనిచో పూర్ణజ్ఞానము, ఆత్మానుభవము ఇంకను కలుగలేదనియే అర్థము. కనుకనే బ్రహ్మప్రాప్తినొందిన మహనీయుడు సర్వ ప్రాణులందును సమబుద్ధి గల్గి, సర్వభూతహితుడై వర్తించుచుండునని భగవానుడు సెలవిచ్చిరి.

'మద్భక్తిం లభతే పరామ్' — అట్టి బ్రహ్మజ్ఞాని వాయొక్క పరాభక్తిని పొందుచున్నా డని చెప్పటవలన భక్తియొక్క పరాకాష్ఠకు, జ్ఞానమునకు భేదములేదని తెలియుచున్నది.

భక్తి రెండు విధములు — (1) సామాన్యభక్తి (2) పరాభక్తి — అని. ఇందు రెండవదియగు పరాభక్తి కేవలము జ్ఞాననిష్ఠతో సమానము.

'స్వస్వరూపానుసంధానం భక్తి రిత్యభిధీయతే' — అని శంకరుల వచనప్రకారము ఆత్మతత్త్వానుసంధానమే పరాభక్తియొక్క లక్షణమగును. కావున పరాభక్తికి జ్ఞానమునకు భేదములేదు. మఱియు జ్ఞానమును పొందినవారికి అపరిమితమగు భక్తి ఉండియుండునను వరమనత్య మిచట వెల్లడియగుచున్నది. జ్ఞానికి ఆత్మదేవుని యెడల అనన్య భక్తి యుండును.

ప్ర:- బ్రహ్మసాక్షాత్కారమునొందిన మహనీయు డెట్లుండును?

ఉ:- (1) నిర్మల, శాంతమనస్కుడై యుండును. (2) దేనినిగూర్చి దుఃఖించడు. (3) దేనిని కోరడు. (4) సర్వభూతములందు (ప్రాణికోట్లయందు) సమభావముగలిగి వానిని తనవలెనే చూచుకొనుచుండును.

ప్ర:- అట్టి బ్రహ్మజ్ఞాని దేనిని పొందును?

ఉ:- ఉత్కృష్టమగు దైవభక్తిని (పరమాత్మయెడల అనన్యభక్తిని, పరాభక్తిని) పొందును.

అ|| భక్తిచే జ్ఞానము కలుగునని, జ్ఞానముచే మోక్షము లభించునని తెలుపు చున్నారు—

55. భక్త్యా మామభిజానాతి యావాన్యశ్చాస్మి తత్త్వతః
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరమ్. 55

టీక:- భక్త్యా = భక్తిచేత, మామ్ = నన్ను, తత్త్వతః = యథార్థముగా, యావాన్ = ఎంతటివాడనో, యః చ అస్మి = ఎట్టివాడనో, అభిజానాతి = తెలిసికొనుచున్నాడు, తతః =

దానినిబట్టి, మామ్ = నన్ను, తత్త్వతః = వాస్తవముగా, జ్ఞాత్వా = తెలిసికొని, తదనన్తరమ్= తదుపరి, విశతే = (నాయందు) ప్రవేశించుచున్నాడు.

తా:- భక్తిచేత మనుజుడు 'నేనెంతటివాడనో, ఎట్టివాడనో' యథార్థముగ తెలిసికొనుచున్నాడు. ఈ ప్రకారముగ నన్నుగూర్చి వాస్తవముగా నెఱిఁగి అనంతరము నాయందు ప్రవేశించుచున్నాడు.

వ్యాఖ్య:- క్రిందటి శ్లోకమునందు జ్ఞానముచే భక్తికలుగుచున్నదని చెప్పబడెను. ఈశ్లోకమువందు భక్తిచే జ్ఞానముదయించుచున్నదని చెప్పబడుచున్నది. దీనినిబట్టి భక్తి జ్ఞానములు పరస్పర మొకదానినొకటి పరిపోషించుకొనుచున్నవని స్పష్టమగుచున్నది. భక్తి సర్వులకును సులభసాధ్యమగుటవలనను, భక్తిచే జ్ఞానముదయించుటవలనను గీతయందు దాదాపు ప్రతి అధ్యాయమందును భక్తినిగూర్చిన ప్రస్తావనచేయబడుచునేయున్నది. భక్తి యను పుష్పమే జ్ఞానమను ఫలముగ మారుచుండును.

'మామభిజానాతి' — 'జానాతి' అని చెప్పక 'అభిజానాతి' యని చెప్పుటవలన భక్తిచే మనుజుడు భగవంతుని లెస్సగా తెలిసికొనగల్గుచున్నాడని భావము.

'తత్త్వతః' — భగవంతుని అనేకులు అనేకవిధములుగ నెఱుంగుచున్నారుకాని యథార్థముగ నెఱుంగువారు చాల అరుదు. భక్తి చేతనో వారిని వాస్తవముగ తెలిసికొనగల్గుచున్నారు.

'విశతే తదనన్తరమ్' — భగవత్స్వరూపమును, లేక ఆత్మస్వరూపమును, భక్తి ద్వారా యథార్థముగ తెలిసికొనిన పిమ్మట మనుజుడు ఆ స్వరూపమందు ప్రవేశించుచున్నాడు. అనగా లయించిపోవుచున్నాడు. అత్తఱి ఉప్పుకల్లు సముద్రమున లయించుచున్నట్లు ఆతడు బ్రహ్మమందు లయించి బ్రహ్మరూపుడుగనే శేషించుచున్నాడు.

[(జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తప) (11-54)].

దీనినిబట్టి భగవంతుడెట్టివాడో బాగుగ తెలిసికొనిన పిదపయే వారియం దైక్యము సంభవించునుగాని అంతకుముందుకాదు అని 'అనన్తరమ్' అను పదముచే భగవానుడు స్పష్టపఱిచిరి. అట్టి యథార్థ భగవద్జ్ఞానమో భక్తివలననే సిద్ధించుచున్నది. దీనినిబట్టి రెండు ప్రధానములగు అంశములు బోధపడుచున్నవి—

(1) జ్ఞానముచేతనే ముక్తిలభించును.

(2) ఆ జ్ఞానము భక్తిచేతనే లభించుమ — అని.

కాబట్టి మోక్షమునకై భగవద్భక్తి సర్వజీవులకును అత్యావశ్యకమని తేలుచున్నది.

ప్ర:- భగవంతు డెట్టివాడో మనుజుడు దేనిచే తెలుసికొనగండు?

ఉ:- భక్తిచే.

ప్ర:- అట్లు తెలిసికొనినపిదప అతడేమి చేయును?

ఉ:- భగవంతునియందు ప్రవేశించును. (ద్రైవమందు విలీనమగును) బ్రహ్మైక్యమునుబొందును.

ప్ర:- దీనినిబట్టి బ్రహ్మైక్యము దేనిచే సిద్ధింపగలదని తెలియుచున్నది?

ఉ:- భగవత్తత్త్వపరిజ్ఞానముచే. అట్టి తత్త్వజ్ఞానమో భక్తివలన గలుగుచున్నది. కాబట్టి భక్తిచే జ్ఞానము, జ్ఞానముచే మోక్షము జీవునకు సిద్ధించుచున్నవి.

అ॥ భగవంతుని ఆశ్రయించువానికి భగవదనుగ్రహముచే శాశ్వత మోక్షపదవి లభించ గలదని చెప్పుచున్నారు.

56. సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః
మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్. 56

టీక:- సర్వకర్మాణి = సమస్తములైన కర్మములను, సదా = ఎల్లప్పుడు, కుర్వాణః అపి= చేయుచున్నవాడైనను, మద్వ్యపాశ్రయః = (కేవలము) నన్నే ఆశ్రయించువాడు (శరణుపొంది యుండువాడు), మత్ప్రసాదాత్ = నాయనుగ్రహమువలన, అవ్యయమ్ = నాశరహితమగు, శాశ్వతం పదమ్ = శాశ్వతమోక్షపదమును, ఆప్నోతి = పొందుచున్నాడు.

తా:- సమస్తకర్మములను ఎల్లప్పుడును చేయుచున్నవాడైనను కేవలము నన్నే ఆశ్రయించువాడు (శరణుబొందువాడు) నా యనుగ్రహమువలన నాశరహితమగు శాశ్వత మోక్షపదమును పొందుచున్నాడు.

వ్యాఖ్య:- భక్తితోగూడి కర్మనాచరించుటవలన భగవదనుగ్రహము లభ్యమై జీవునకు మోక్షపదవి చేకూరుచున్నదని యిచట తెలువబడినది. 'సర్వకర్మాణ్యపి' అని చెప్పబడినదాని యర్థము విద్యుక్తములగు సమస్తకర్మములనియే కాని, దోషయుక్తములగు కర్మములుకూడ అనికాదు. ఏలయనిన అవి మొదటనే నిషిద్ధములైయున్నవి. సర్వేంద్రియములచే ఏ యే కర్మలు చేయుచున్నను భగవంతుని సదా స్మరించుచునే యుండువాడు, లేక ఆ యా కర్మఫలములను భగవదర్పణముచేయుచు నుండువాడు భగవదనుగ్రహమునకు పాత్రుడు కాగల్గును. దానిచే మోక్ష మాతనికి సులభముగ లభించుచున్నది. దీనినిబట్టి భక్తితోగూడి కర్మచేయుచో ఆ కర్మయే మనుజుని మోక్షపదమునకు గొనిపోగలదని స్పష్టమగుచున్నది. భగవంతుని ఆశ్రయించినవాడు ఒక కార్యముకాదు అనేక కార్యములను చేసినను బంధింపబడడు. అదియు ఎవుడో ఒకపుడు కాదు, నిరంతరము చేసినను బద్ధుడుకాడు. పైపెచ్చు భగవదనుగ్రహమును బడసి దానిచే

అవ్యయమోక్షపదమును బొందును. శిరస్సుపై ఉదకకుంభముంచుకొని నృత్యమొనర్చు స్త్రీ, నోటితో పాటపాడినను, చేతులతోను కాళ్ళతోను నాట్యవిన్యాసములనుగావించినను, ఆమె మనస్సు మాత్రము శిరస్సుపైగల ఉదకకుంభముపైననే యుండునట్లు సమస్త కార్యములను సదా చేయుచున్నను ఎవని మనస్సు భగవంతునిపైననే లగ్నమైయుండునో అతడు భగవదనుగ్రహమునకు పాత్రుడై ముక్తినొందగలడని యిచట వచింపబడినది.

దీనినిబట్టి కర్మ దైవస్మృతితో చేయబడినపుడే, లేక ఈశ్వరార్పణబుద్ధితో చేయబడినపుడుమాత్రమే మోక్షహేతువగునుగాని తదితర సమయములందు గాదని స్పష్టమగుచున్నది. అట్లు భగవంతుని ఆశ్రయింపక, ఫలములను ఈశ్వరార్పణము గావింపక చేయు కామ్యకర్మాదులచే జీవుడు బద్ధుడై మోక్షమును పొందజాలకుండును. కావున కర్మమార్గము నవలంబించు సాధకు లీవిషయము చక్కగా తెలుఁగవలెను.

'మత్ప్రసాదాత్' — భగవంతుని యనుగ్రహములేనిచో ఈ మాయాబంధమునుండి యెవడును తప్పించుకొనజాలడు. మాయాధీనులగు జనులు మాయాధీశుడగు ఈశ్వరుని యనుగ్రహమును పొందనిదే మాయను దాటజాలరు. (మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే). కావున ఆతని యనుగ్రహమును మొట్టమొదట సంపాదించవలెను. అది యెట్లు లభించును? భగవదాశ్రయముచే. సమస్తకర్మములను ఈశ్వరార్పణబుద్ధితో గావించుటచే. అట్టివారిని అతడు కరుణించి అనుగ్రహించునేకాని తదితరులనుగాదు. ఇట భగవంతుని పక్షపాతమేమియులేదు. ఎవరాతని వాశ్రయించుదురో వారి వత డనుగ్రహించును. అట్టి భగవదనుగ్రహముచే నతనికి ముక్తిపదవి లభించుచున్నది. కాబట్టి సర్వులును మొట్టమొదట భగవదాశ్రయ పూర్వకముగ, భగవత్ప్రీత్యర్థముగ కర్మలను చేయవలెను.

దానిచే లభించు మోక్షపదవి యెట్టిది? శాశ్వతమైనది. నాశరహితమైనది. దృశ్యపదార్థమెద్దియు శాశ్వతముకాదు; అది యెంతటి గొప్పదైనను సరియే. అది దేశ కాలములకు లోబడియే యుండును. కాబట్టి అట్టి మహోన్నత నిత్యపదవికై, సర్వోత్కృష్ట దైవపదమునకై సర్వులును నిష్కామకర్మ భక్త్యాదులద్వారా యత్నించవలయును.

ప్ర:- మోక్ష మెట్టిది?

ఉ:- శాశ్వతమైనది, నాశరహితమైనది.

ప్ర:- అది యెట్లు లభించును?

ఉ:- భగవదనుగ్రహముచే (మత్ప్రసాదాత్).

ప్ర:- భగవదనుగ్రహ మెట్లు లభించును?

ఉ:- సమస్తకార్యము లాచరించుచుండినను భగవంతుని ఆశ్రయించి భగవత్స్మరణగలిగి యుండినచో, లేక భగవత్ప్రీత్యర్థముగా ఆ యా కర్మలను చేయుచుండినచో లభించును.

ప్ర:- మోక్షముపొందుటకు కర్మలను వదలవలెనా?

ఉ:- లేదు. అన్ని కార్యములను విరంతరము చేయుచున్నను, భగవంతునియందు మనస్సు లగ్నమై యున్నచో వారిని యనుగ్రహమువలన జీవునకు శాశ్వతమగు మోక్షము చేకూరుటయందు కాపున భగవద్భక్తి, నిష్కామకర్మాచరణము అవశ్యకములై యున్నవి.

ప్ర:- కర్మల నేవిధముగా నాచరింపవలెను?

ఉ:- భగవంతుని ఆశ్రయించి కర్మలను భగవత్ప్రీతికరములుగా, నిష్కామముగ, ఈశ్వరార్పణముగా గావించవలెను.

ప్ర:- అట్టి భక్తిపూర్వక నిష్కామకర్మాచరణముచే నేమి లభించును?

ఉ:- భగవదనుగ్రహము, అట్టి యనుగ్రహముచే మోక్షము లభించును.

అ॥ సమస్త కర్మములను భగవదర్పణముచేసి చిత్తముచే సదా ఆ పరమాత్మయందే నెలకొల్పవలెనని వచించుచున్నారు—

57. చేతసా సర్వకర్మాణి మయి సన్న్యస్య మత్పరః
బుద్ధియోగముపాశ్రిత్య మచ్చిత్తస్సతతం భవ. 57

టీక:- సర్వకర్మాణి = సమస్తకర్మలను (కర్మఫలములను), చేతసా = వివేకముతోగూడిన బుద్ధిచేత, మయి = వాయందు, సన్న్యస్య = సమర్పించి, మత్పరః = వస్తే పరమప్రాప్యముగా నెంచినవాడవై, బుద్ధియోగమ్ = చిత్తైకాగ్రతతో గూడిన తత్త్వవిచారణము (లేక, ధ్యానయోగమును), ఉపాశ్రిత్య = అవలంబించి, సతతమ్ = ఎల్లప్పుడును, మచ్చిత్తః = వాయందే చిత్తమును నిల్పినవాడవు, భవ = కమ్ము.

తా:- సమస్త కర్మములను (కర్మఫలములను) వివేకయుక్తమగు బుద్ధిచేత వాయందు సమర్పించి, నన్నే పరమప్రాప్యముగా నెంచినవాడవై చిత్తైకాగ్రతతో గూడిన తత్త్వ విచారణను (లేక ధ్యానయోగమును) అవలంబించి ఎల్లప్పుడు వాయందే చిత్తమును నిల్పుము.

వ్యాఖ్య:- 'చేతసా' — శరీరముతో సమస్తకర్మలు చేయుచున్నను మనస్సుతో ఆ కర్మలన్నిటిని, భగవంతునికే అర్పించి వారియందే మనస్సును నంటగ్న వఱుపవలెను. 'చేతసా' అని చెప్పుటవలన కర్మఫలసన్యాసమే ఇట బోధింపబడినది కాని కర్మసన్న్యాసము కాదు. శరీరము నిశ్చలముగానుండి ఏకర్మచేయకున్నను మనస్సు ప్రపంచములో తిరుగుచున్నచో దానివలన ఇసుమంతైనను ప్రయోజనములేదు. అట్లుకాక, శరీరముతో అనేక కర్మలు చేయుచున్నను మనస్సుతో ఆ కర్మలను, కర్మఫలములను ఈశ్వరార్పణముగావించినచో అది మోక్షహేతువగును. కనుకనే ఇచట 'చేతసా' (చిత్తముతో) అని చెప్పబడినది.

'బుద్ధియోగమ్' – ప్రీతితో భక్తిపూర్వకముగ తన్ను భజించువారికి 'బుద్ధి యోగము' నొసంగెదనని 10వ అధ్యాయమున భగవానుడు తెలిపియుండిరి (దదామి బుద్ధియోగం తమ్). అనగా చిత్తైకాగ్రత, తత్త్వవిచారణాశక్తి ఆతనికి భగవత్కృపచే కలుగును. అద్దానిని లెస్సగ నాశ్రయించి నిరంతరము చిత్తమును ఆ పరమాత్మయందే నెలకొల్పుమని యిట చెప్పబడినది. 'సతతమ్' అని పచించుటవలన ఏకాలమందును దైవవిస్మృతి కలుగనీయక నిరంతరము చిత్తము ఆత్మయందే (దైవమందే) యుండులాగున ప్రయత్నించవలసియున్నది. ఏలయనిన, మాయ జీవుని పడగొట్టుటకు కాచుకొనియున్నది. అతడేమాత్రమొకింత అజాగ్రతగనున్నవ్వటికిని అది యాతని నావరించివైచి తమస్సులో, (అజ్ఞానములో) విషయసుఖములలో పడవేయుటకు సిద్ధముగ నున్నది. కావున సాధకులు 'సతతమ్' అను ఈ పదమును జ్ఞప్తియందుంచుకొని దైవవిస్మృతి ఏ మాత్రము కలుగకుండులాగున చూడవలెను.

'మత్పరః' - ప్రపంచమందలి సమస్త దృశ్యపదార్థములు నశ్వరములు. కావున విజ్ఞుడగువాడు శాశ్వతుడగు ఒక్క పరమాత్మనే పరమగమ్యముగ, పరమప్రాప్యముగ నెంచుకొనవలెను.

ప్ర:- పరమాత్మను పొందుటకై జీవు డేమి చేయవలెను?

ఉ:- (1) చిత్తముతో సమస్తకర్మములను భగవంతున కర్పించవలెను.

(2) వారివే పరమప్రాప్యముగ నెంచుకొనవలెను.

(3) బుద్ధియోగమును (చిత్తైకాగ్రతాపూర్వకవిచారణను) లెస్సగ నవలంబించవలెను.

(4) భగవంతునియందే నిరంతరము చిత్తమును నెలగ్న మొనర్పవలెను.

ప్ర:- భగవానుడు కర్మసన్న్యాసమును బోధించెనా, కర్మఫలసన్న్యాసమునా?

ఉ:- 'చేతసా' (చిత్తముతో సమస్త కర్మలను భగవంతునకర్పించి) అని చెప్పటవలన శరీరముతో కర్మలను చేయుచున్నను, మనస్సుతో వానివాని ఫలములను ఈశ్వరార్పణముగావించవలెనని బోధింపబడినదగును. కావున కర్మఫలసన్న్యాసమే ఇట వివక్షితముగాని కర్మసన్న్యాసముకాదు.

ప్ర:- మనుజుడు దేనిని పరమప్రాప్యముగ నెంచుకొనవలెను? ఎందుచేత?

ఉ:- పరమాత్మను; వారు శాశ్వతులు కనుక.

ప్ర:- నిరంతరము చిత్తము దేనియందు నెలగ్నమై యుండవలెను?

ఉ:- పరమాత్మయందు.

అ॥ ఈ ప్రకారముగ భగవంతునియందు చిత్తమును నెలకొల్పువారికి భగవదనుగ్రహముచే సమస్తదుఃఖములు తొలగిపోగలవని పచించుచున్నారు—

58. మచ్చిత్తస్సర్వదుర్గాణి మత్ప్రసాదాత్తరిష్యసి
అథ చేత్త్వమహంకారాన్న శ్రోష్యసి వినఙ్క్ష్యసి. 58

టీక:- మచ్చిత్తః = నాయందు చిత్తమును జేర్చినవాడవైతివేని, మత్ప్రసాదాత్ = వాడు నుగ్రహమువలన, సర్వదుర్గాణి = సమస్త పాంపారికదుఃఖములను (దాటులకు కష్టసాధ్యములైన కష్టములను, ప్రతిబంధములను), తరిష్యసి = దాటగలవు, అథ = ఇక (అట్లు గాక), త్వమ్ = నీవు, అహంకారాత్ = అహంకారమువలన, న శ్రోష్యసి చేత్ = (వా యీ వాక్యములను) వినకుందువేని, వినఙ్క్ష్యసి = చెడిపోదువు.

తా:- నాయందు చిత్తమును జేర్చినవాడవైతివేని వా యనుగ్రహమువలన సమస్త సాంసారికదుఃఖములను దాటగలవు. అట్లుగాక అహంకారమువలన నా యీ వాక్యములను వినకుందువేని చెడిపోదువు.

వ్యాఖ్య:- లోకములో ప్రతివారును తమకు దుఃఖములెవ్వియును కలుగకూడదనియు, సుఖములే కలుగవలెననియు వాంఛించుదురు. కాని అందులకై, ఏ సాధన చేయవలెనో దానినిమాత్రము చేయరు. ఆ సాధన యెద్దియో భగవానుడే యిచట భక్తులపై కరుణచే తెలిపివైచిరి. సర్వేశ్వరునియందు ఎవరు తమ చిత్తమును లగ్నమొనర్చుదురో అనగా ఎవరు తమ చిత్తమును దృశ్యమందుంచక, విషయములందు సంచరింపనీయక ఆత్మయందే (భగవంతునియందే) కేంద్రీకరించుదురో, అట్టివారికి భగవదనుగ్రహమువలన సమస్తదుఃఖములును, ఆటంకములు నశించిపోవును. 'సర్వ' అను పదమును ప్రయోగించుటవలన ఏవియో కొన్ని అవత్తులుమాత్రము నశించుటకాదనియు భగవద్భక్తులకు సమస్త ఆపదలు, దుఃఖములు తొలగిపోవుననియు భావము. ఇట్టి స్థితియేకదా ప్రతివారును కోరునది! జీవులపై కరుణచే భగవాను డీ ప్రకారముగ తెలియజేయుచువ్వారు — 'ఓ జీవులారా! మీ చిత్తమును నాయందు (ఆత్మయందు, భగవంతునియందు) లగ్నము చేయుడు. దానికి ప్రతిఫలముగ నేను మీయొక్క సమస్తసాంసారికదుఃఖమును, ఆటంకములను పారద్రోలెదను!' కాబట్టి భగవద్వాక్యములపై పరిపూర్ణవిశ్వాసముంచి మనుజులు భక్తిభావసమన్వితులై, దైవనంలగ్నచిత్తులై - మెలగవలయుము.

'దుర్గాణి' — దుర్గమనగా కోట, ప్రతిబంధము అని అర్థము. మాయ జీవుని చుట్టును పెక్కు అడ్డుగోడలను, దుఃఖములను, ఆటంకములను, విఘ్నములను నిర్మాటుచేసియుంచినది. సంసారశృంఖలములచే జీవుని కట్టివైచినది. అట్టిదుర్గములను భేదించుటకు లౌకిక ఉపాయములు పనికిరావు. మాయను భేదింపవలెనినిన, మాయాధీశుడే శరణ్యము. కావున దుఃఖరాహిత్యమునకై సుఖానుభూతికై పరమాత్మయొక్క చరణారవిందములను పట్టుకొనుటయే పరమాత్మను ధ్యానించుటయే జీవులకు ఏకైకమార్గము. వేఱుదారిలేదు.

'మత్ప్రసాదాత్' — నా యనుగ్రహముచే దుఃఖమును దాటగలవు. భగవానునకు అందఱును సమానులే అయియున్నప్పటికిని ఎవరు వారిని భక్తిపూర్వకముగ

ద్యానింతురో, నేవింతురో, అట్టివానియెడల మాత్రమే వారు తమయమగ్రహమును జూపుదురు. గాని అంతటిమ నీచుచున్నను ఎవరు తెరచావ ఎత్తుదురో వారి వడవ మాత్రమే కదలును. చెట్టుక్రిందకు ఎవరు వెళ్లుదురో వారికిమాత్రమే చెట్టు నీడ యొసంగును. కాబట్టి సుఖానుభూతి కావలసియున్నచో భగవంతుని ఆశ్రయించుటవ్ప వేఱొక ఉపాయ మెద్దియుమ లేదు.

ఒకవేళ యెవరైన అహంకారముచేగాని, ధనమదముచేగాని, అధికారగర్వముచేగాని భగవామని ఈవాక్యములపై విశ్వాసము లేకయుండినచో, లేక ఈ వాక్యములమ వినకుండినచో వారుచెడిపోవుదురనియు, నంసారకూపమునందే వడి నానాబాధల వొందు దురనియు నిచట తెలుపబడినది. కావున దైవవాక్యములపై శ్రద్ధగలిగి తదనుగతి యాచరించి తరించుట జీవుల కర్తవ్యము.

ప్ర:- జీవునకు నమస్త పాంపారికదుఃఖములు ఎట్లు వశించగలవు?

ఉ:- భగవంతునియందు చిత్తమును నంలగ్నముంచి, భగవత్పరాయణుడై యున్నచో అవన్ను లన్నియు అతనికి తొలగిపోగలవు.

ప్ర:- అట్లు భగవద్వాక్యములమ వినవిచో వారిగతి యేమగును?

ఉ:- వారు చెడిపోవుదురు. నంపారదుఃఖములపాల్పడుదురు.

ప్ర:- వారట్లు వినకుండుటకు కారణమేమి?

ఉ:- అహంకారముచే, గర్వముచే ప్రేరితులై వారట్లు వినకుందురు.

అ|| ఒకవేళ అహంకారముచే నా వాక్యములను వినక 'నేను యుద్ధముచేయ'నని నీవు చెప్పినను ప్రకృతియే నీచే యుద్ధము చేయించునని భగవానుడు అర్జునునితో పలుకుచున్నారు—

59. యద్యహంకారమాశ్రిత్య* న యోత్స్య ఇతి మన్యసే
మిథ్యైష వ్యవసాయస్తే ప్రకృతిస్త్వాం నియోక్ష్యతి. 59

టీక:- యది = ఒకవేళ, అహంకారమ్ = అహంకారమును, ఆశ్రిత్య = అవలంబించి, న యోత్స్యే ఇతి = యుద్ధముచేయనని, మన్యసే (చేత్) = తలంచెదవేని, వ్యవసాయః = ఈ నీ ప్రయత్నము, మిథ్యా = వ్యర్థమైనదియే యగును, ప్రకృతిః = నీ (క్షత్రియ) స్వభావమే, త్వామ్ = నిన్ను, నియోక్ష్యతి = (యుద్ధమున) నియోగించగలదు.

* యదహంకారమాశ్రిత్య = పాఠాన్తరము.

తా:- ఒకవేళ అహంకారము నవలంబించి 'నేను యుద్ధముచేయను' అని నీవు తలంచెదవేని అట్టి నీ ప్రయత్నము వ్యర్థమైనదియే యగును. (ఏలయనిన) నీ (క్షత్రియ) స్వభావమే నిన్ను (యుద్ధమున) నియోగించగలదు.

వ్యాఖ్య:- కర్తృత్వమునువీడి, క్షత్రియోచితమగు ధర్మయుద్ధమును గావింపుమని అర్జునునకు భగవాను డిదివఱలో తెలిపియుండిరి. ఇపుడు 'ఓ అర్జునా! అహంకారము లన నా యీ వాక్యములను ఉల్లంఘించినచో అది నీయొక్క వ్యర్థప్రయత్నమే గలదు. ఏలయనిన, నీ క్షత్రియసంబంధ ప్రకృతియే, స్వభావమే బలాత్కారముగ న్ను యుద్ధమున దింపగలదు.' అని భవిష్యద్ధ్వనిగల పరమాత్మ వచించిరి.

అ|| మనుజుడు తానొకవనిని చేయగూడదనుకొనినమ తన స్వాభావిక కర్మప్రభా ముచే నద్దానిని చేసియే తీరునని వచించుచున్నారు.

60. స్వభావజేన కౌన్తేయ నిబద్ధస్స్వేన కర్మణా
కర్తుం నేచ్ఛసి యన్మోహాత్కరిష్యస్యవశోఽపి తత్. 60

టీక:- కౌన్తేయ = ఓ అర్జునా!, స్వభావజేన = స్వభావము (పూర్వజన్మసంస్కారము)చే గలిగిన (ప్రకృతిసిద్ధమైన), స్వేన = నీయొక్క, కర్మణా = కర్మముచేత, నిబద్ధః = లెస్సగ బంధింపబడినవాడవై, మోహాత్ = అవివేకమువలన, యత్ = దేనిని (ఏ యుద్ధమును), కర్తుమ్ = చేయుటకు, న ఇచ్ఛసి = ఇచ్ఛగించవో, తత్ అపి = దానినిగూడ, అవశః అపి = పరాధీనుడవై (కర్మాధీనుడవై), కరిష్యసి = చేయగలవు.

తా:- ఓ అర్జునా! స్వభావము (పూర్వజన్మసంస్కారము) చే గలిగిన (ప్రకృతిసిద్ధ మైన) నీయొక్క కర్మముచే లెస్సగ బంధింపబడినవాడవై దేనిని చేయుటకు అవివేకమున నిచ్ఛగింపకున్నావో దానిని పరాధీనుడవై (కర్మాధీనుడవై) తప్పక చేసియే తీరుదువు.

వ్యాఖ్య:- 'నిబద్ధః' - మనుజుడు తన కర్మచేతనే తాము బంధింపబడియున్నాడు. 'బద్ధః' అనిచెప్పక 'నిబద్ధః' అని చెప్పుటవలన లెస్సగ బంధింపబడియున్నాడని భావము. పూర్వజన్మసంస్కారము అర్జునునకు యుద్ధముచేయునదిగా నుండియున్నదని త్రికాలజ్ఞ లగు భగవానుడు తెలిసికొనిరి. కావుననే 'నేను యుద్ధముచేయను' అని వీవమకొనినను సంస్కారప్రభావముచే 'యుద్ధము చేసియేతీరుదువు' అని అర్జునునకు ధైర్యముగ తెలియ జేయగల్గిరి. ఇంతమాత్రముచేత పురుషప్రయత్నము వ్యర్థమని యెవరును తలంపరాదు. మనుజునకు (1) పూర్వజన్మసంస్కారము (2) ఇహజన్మ పురుషప్రయత్నము అని రెండు కలవు. ఈ రెండింటికిని విరంతరము జీవునియందు సంఘర్షణ జరుగుచునే యుండును. అందు ఇహజన్మ పురుషప్రయత్నము అధికముగా మున్నచో పూర్వజన్మ సంస్కారము జయించివేయబడును. ప్రతివారికిని వారి పూర్వజన్మసంస్కార మెట్లన్నదో తెలియదు గనుక తీవ్రపురుషప్రయత్నముచే ఈ జన్మమందు దైవిక సంస్కారము

లనే అలవాటు చేసికొనినచో పూర్వదుస్సంస్కారము లేవైనయున్నచో అవియన్నియు వానిచే జయించివేయబడును. ఇప్పటి ప్రయత్నము అధికముగ లేనిచో పూర్వసంస్కారములే జయించును. కావున జీవుడు బహుజాగరూకుడై ప్రయత్నపూర్వకముగ దైవసంస్కారములను అభ్యసించవలెను.

ప్ర:- మనుజుడు దేనిచేత బంధింపబడియున్నాడు?

ఉ:- తన పూర్వజన్మ కర్మచే.

ప్ర:- దేనిచే ముక్తుడగును?

ఉ:- ఇహజన్మయందలి సత్కర్మరూప పురుషప్రయత్నముచే.

అ॥ ఈశ్వరుడు తనమాయచే సమస్తభూతములను కీలుబొమ్మలనువలె త్రిప్పుచున్నారని తెలుపుచున్నారు—

61. ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి
భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా. 61

టీక:- అర్జున = ఓ అర్జునా!, ఈశ్వరః = జగన్నియామకుడగు పరమేశ్వరుడు (అంతర్యామి), మాయయా = మాయచేత, సర్వభూతాని = సమస్తప్రాణులను, యన్త్రారూఢాని (ఇవ) = యంత్రమునారోహించినవారివలె (కీలుబొమ్మలనువలె), భ్రామయన్ = త్రిప్పుచు (నియమించుచు), సర్వభూతానామ్ = సమస్తప్రాణులయొక్క, హృద్దేశే = హృదయప్రదేశమునందు, తిష్ఠతి = వెలయుచున్నారు.

తా:- ఓ అర్జునా! జగన్నియామకుడు పరమేశ్వరుడు (అంతర్యామి) మాయచేత సమస్తప్రాణులను యంత్రము నారోహించిన వారినివలె (కీలుబొమ్మలనువలె) త్రిప్పుచు సమస్తప్రాణులయొక్క హృదయమున వెలయుచున్నారు.

వ్యాఖ్య:- ఈశ్వరు డెచట నున్నారు? ఏమి చేయుచున్నారు? అను ప్రశ్నలకిచట సమాధానము చెప్పబడినది. ఈశ్వరుడు (భగవంతుడు) దూరముగనే యున్నారని తలంచుట వెఱ్ఱి. వారు జీవులకు, అతిసమీపమున హృదయమందుగూడ (ఆత్మరూపమున) అధివసించుచున్నారు. కనుకనే 'సర్వభూతానాం హృద్దేశే' — అని చెప్పబడినది. కావున భగవత్సాన్నిధ్యమును ఎల్లపుడు ననుభవించుచు, పాపాచరణములేక, భక్తియుతులై మెలగవలెను. జీవులుచేయు సమస్తకార్యములను, సంకల్పించు సమస్త సంకల్పములను ఈశ్వరుడు సాక్షిమాత్రుడై సదా వీక్షించుచునేయుండునని ఎవరును మఱువరాదు. ఈశ్వరుడనగా ప్రభువు, శాసకులు, నియామకులు. రాజా ప్రజలను శాసించువట్లు వారు సమస్తప్రాణికోట్లను శాసించుచుందురు. వారివారికి కర్మానుకూలముగ ఫలముల నొసంగుచుందురు. రాజాజ్ఞను మీరినచో జనులకెట్లు దండనము లభించునో అట్లే ఈశ్వరుని ఆజ్ఞయగు ధర్మము మల్లంఘించినచో మనుజుడు వారిచే శిక్షితుడై, తన దుష్కర్మఫలితమగు ఘోరదుఃఖము ననుభవించును. కావున హృదయమున, బాహ్యమున, సర్వత్ర ఈశ్వరసన్నిధిని సదా భావించుచు ధర్మమును, సత్యమును, ఎవరును ఉల్లంఘించరాదు.

భగవంతుడు ఏ ప్రదేశమందుండును? వైకుంఠమందా? కైలాసమందా? పాతాళమందా? ఇతరలోకమందా? వారెల్లెడల వసించుచుందురు. అతిసమీపమువగల హృదయప్రదేశమందును ఉండును. కావున అట్టి పరమాత్మను సదా భక్తితో గొల్చుచుండవలెను. 'సర్వభూతానామ్' అని చెప్పుటవలన ఏ ఒకానొక ప్రాణియందో కాదనియు సమస్త జీవకోట్లయందును భగవానుడు వెలయుచుందురనియు స్పష్టమగుచున్నది. కాబట్టి చీమయందును, దోమయందును, పశువునందును, చండాలునియందుమకూడ వారు వసించుచున్నారు. కాని ఎవని చిత్తము నిర్మలమునా నందునో అతనియందు లెస్సగ భాసించుచు, వ్యక్తమగును.

యన్త్రారూఢాని — ఈశ్వరుడు మాయద్వారా సమస్తజీవులను సంసారరూప యంత్రమున త్రిప్పుచున్నారు. యంత్రముయొక్క పెద్దచక్రములపై చిక్కుకొనిన చీమగాని, పురుగుగాని, ఆచక్రముతోబాటు తిరుగుచునేయుండును. అట్లే జీవులున్ను (ఈశ్వరునిచే మాయద్వారా త్రిప్పబడుచున్న) ఈ సంసారచక్రమున తగుల్కొని, ఆ చక్రముతోబాటు వివశులై తిరుగుచున్నారు. దానినుండి తప్పించుకొనుట కుపాయము రాబోవు శ్లోకమున తెలుపబడును. ఆ యంత్రమును త్రిప్పుచున్నవానిని (భగవంతుని) ఆశ్రయించుటయే ఆ యుపాయము.

'మాయయా' అని చెప్పుటవలన ఈశ్వరుడు ఈ సంసారచక్రమును త్రిప్పుచున్నవ్వటికిని మాయద్వారా ఆ పరిభ్రమణమును గావించుటవలన వాస్తవముగ వారికేమియు కర్తృత్వము లేకయేయున్నది. వారు సాక్షిమాత్రులై వర్తించుచున్నారు.

ప్ర:- ఈశ్వరుడు ఎచట నివసించుచున్నారు?

ఉ:- సమస్తప్రాణికోట్ల హృదయమందు.

ప్ర:- ఏమిచేయుచున్నారు?

ఉ:- ఈ సంసారచక్రమున తగుల్కొనియుండు జీవులందఱిని త్రిప్పుచున్నారు.

ప్ర:- దేనిద్వారా?

ఉ:- మాయాశక్తిచేత.

ప్ర:- ఏ ప్రకారముగ?

ఉ:- యంత్రమందు తగుల్కొనియుండు పురుగులవలె.

అ॥ జీవులు సంసారచక్రమున తగుల్కొని పరిభ్రమించుచున్నారని చెప్పబడినది గదా? మఱి వారు శాంతిని, మఱియు (మోక్షమును) ఎట్లు పొందగలరు? ఆ యుపాయము పీఠ్లోకముద్వారా వచింపుచున్నారు.

62. తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత
తత్ప్రసాదాత్పరాం శాన్తిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్. 62

టీక:- భారత = ఓ అర్జునా!, సర్వభావేన = సర్వవిధముల, తమ్ ఏవ = (హృదయస్థుడగు) ఆ ఈశ్వరుని, శరణం గచ్ఛ = శరణుపొందుము, తత్ ప్రసాదాత్ = అతని యనుగ్రహముచే, పరామ్ = ఉత్కృష్టమైన, శాన్తిమ్ = శాంతిని, శాశ్వతమ్ = శాశ్వతమగు, స్థానమ్ = మోక్షపదవిని, ప్రాప్స్యసి = పొందగలవు.

తా:- ఓ అర్జునా! సర్వవిధముల ఆ (హృదయస్థుడగు) ఈశ్వరునే శరణుపొందుము. వాని యనుగ్రహముచే పరోత్తమమగు శాంతిని, శాశ్వతమగు మోక్షపదవిని నీవు పొందగలవు.

వ్యాఖ్య:- క్రిందటిశ్లోకమున జీవులు సంసారచక్రమున తగుల్కొని పరిభ్రమించుచున్నారని చెప్పబడినది. మఱి వారు తప్పించుకొనుమార్గమ్ము? జనమరణరూప సంసార దుఃఖములనుండి వారు విడివడుట యెట్లు? అను ప్రశ్నల కీశ్లోకమున సమాధానము చెప్పబడుచున్నది. సకల జీవులయొక్క హృదయస్థానమున ఏ పరాత్పరుడు (ఏ పరమాత్మ, ఏ పరమేశ్వరుడు) వసించుచున్నాడో వారిని సర్వవిధముల శరణుపొందుటయే బంధవిముక్తికి ఏకైక ఉపాయమని ఇచట తెలుపబడినది. యంత్రమును అచపలమైనవిని, ఆ యంత్రమును త్రిప్పువానిని ఆశ్రయించవలెను. ఈవంసారరూపయంత్రమును త్రిప్పువాడో, పాప్రాత్ ఈశ్వరుడేయని క్రిందటి శ్లోకమున చెప్పబడినది. (ఈశ్వరుడు భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని). కాబట్టి ఆ ఈశ్వరునే జీవుడు శరణు పొందవలసియున్నది. లేకున్న మాయ అతనికి దారియివ్వదు. మాయయొక్క శక్తి ఒక్క భావచక్రానికి తప్ప మఱిదేనికిని లోబడదు. ప్రాపంచిక శక్తులన్నియు మాయాశక్తికిన్ని, మాయాశక్తి దైవశక్తికిని (ఈశ్వరాశక్తికిని) లోబడియున్నవి. కావున మాయాధీనులగు జీవులందఱున్ను మాయామోహమును, సంసారచక్రపరిభ్రమణమును దాటివేయువలెనన్న, మాయాధీశుడగు పరమాత్మను శరణుపొందవలయును. ఆ విషయమే ఈ శ్లోకమున తెలియజేయబడినది.

'సర్వభావేన' - అని చెప్పుటవల ఆ హృదయస్థ పరమాత్మను సర్వవిధముల సంపూర్ణమనస్సుతో శరణుపొందవలెనని స్పష్టమగుచున్నది. శరీరవాఙ్మనంబులతో

పరిపూర్ణముగ సేవించవలయునని అర్థము. అర్థమనస్సులో, అర్ధవాక్కుతో దేవుని ప్రార్థించుట, సేవించుట చాలదు. మోక్షప్రాప్తికి పూర్ణమనస్సుతో భగవానుని ధ్యానింప వలెను. దృశ్యవిషయములపై మనస్సు పంపకము చేయబడరాదు.

'తత్ప్రసాదాత్' — మోక్షమువరం భగవదనుగ్రహము అత్యావశ్యకమై యున్నది. దానిని సంపాదించుట తక్కిన యెన్ని ఉపాయములను గనించినను మాయాబంధము తొలగదు. అది యెట్లు లభించునో ఈ శ్లోకముయొక్క మొదటిపాదమున తెలుప బడినది. భగవచ్ఛరణాగతిచేతను, సర్వవిధముల ఆ పరమాత్మను భక్తితో వాత్సల్యించుట చేతను లభించును. భగవానుని నిర్మలభక్తితో సర్వవిధముల శరణుపొందుటనే వారి అనుగ్రహము కలుగును. ఆ యనుగ్రహమువలన జీవునకు పరోత్తమశాంతి, శాశ్వతమగు మోక్షపదము లభించుచున్నవి. ఓహో! ఎంతటి గొప్పవిషయము! కావున జీవుని ప్రథమ కర్తవ్యము ఈశ్వరునకు శరణాగతి పొందుటయే యగును.

'పరాం శాన్తిమ్' — ఆ మోక్షపదవి యెట్టిది? పరము శాంతమైనది. దుఃఖ రహితమైనది. పూర్ణశాంతి యెచట గలదు? దృశ్యములో లేదు. ఏ లోకమందును లేదు. చక్రవర్తిపదవియందుగాని, ఇంద్రపదవియందుగాని లేదు. దృక్ప్రపంచమగు పరమాత్మయందే కలదు. కావున ప్రపంచములో శాంతిగోరు ప్రతిమానవుడును అట్టి శాంతికి విధియైన భగవంతుని శరణుపొందవలెను. అత్యంత దూరపుకాంతి తప్పక లభించగలదని శ్రీకృష్ణమూర్తి యిచట నిర్ణయాత్మకముగ చెప్పుచున్నాడు (స్థానం ప్రాప్స్యసి). అయితే అట్టి పరోత్తమస్థానము పొందుటకు తగిన మూల్యమును చెల్లించవలెను. దృశ్యవిషయాభిలాషను పరిత్యజించి పూర్ణభావముతో పరమాత్మను ఆశ్రయించుటయే ఆ మూల్యము.

'శాశ్వతమ్' - అని చెప్పుటచే దైవపదము కాలాతీతమై వెలయుచున్నదని, దానికి వినాశము లేనేలేదని స్పష్టమగుచున్నది. ప్రపంచములోని ప్రతివస్తువు అశాశ్వతమే అయియున్నది. కాలాధీనమే అయియున్నది. కావున అమూల్యమగు ఈ మానవ జన్మము బడసి జన్మసార్థకత పొందుటకై అట్టి శాశ్వత దైవ (ఆత్మ) పదమునే పరమార్థము పొందుటకు యత్నింపవలెను. భగవానుని ఈ వాక్యములపై పరిపూర్ణ విశ్వాసముంచి తదనంతరం భక్తితో ప్రవర్తింపవలయును.

ప్ర:- పరమాత్మస్థాన మెట్టిది?

ఉ:- (1) పరమశాంతి నిండినది (2) శాశ్వతమైనది.

ప్ర:- అది కేవలే లభించును?

ఉ:- భగవదనుగ్రహమునే.

ప్ర:- భగవదనుగ్రహం మెట్లు కలుగును?

ఉ:- సర్వవిధముల ఆ పరమాత్మను శరణుపొందుటచే కలుగును.

ప్ర:- శాంతిని పొందుటకు మార్గమేమి? శాశ్వత కైవల్యపదవి దేనిచే ప్రాప్తించును?

ఉ:- భక్తులచే సర్వేశ్వరుని యనుగ్రహమును పంపాదించుటయే శాంతికిని, కైవల్యపదవికిని నిశ్చితమార్గము.

॥ ఇంతదనుక చెప్పినబోధను చక్కగ విచారణచేసి తర్కించి తనకు తెల్లుచితమని తోచునో అట్లాచరించుమని భగవానుడు అర్జునునకు హితము చెప్పుచున్నారు—

63. ఇతి తే జ్ఞానమాఖ్యాతం గుహ్యాద్గుహ్యతరం మయా
విమృశ్యైతదశేషేణ యథేచ్ఛసి తథా కురు. 63

టీక:- ఇతి = ఈ విధముగా, గుహ్యాత్ = రహస్యముకంటెను, గుహ్యతరమ్ = మిక్కిలి రహస్యము, జ్ఞానమ్ = జ్ఞానము (కర్మ, భక్తి, ధ్యాన, జ్ఞాన వైరాగ్యాది బోధయుక్తమగు శాస్త్రము), మయా = నాచేత, తే = నీకు, ఆఖ్యాతమ్ = చెప్పబడినది, ఏతత్ = దీని, అశేషేణ = సంపూర్ణముగ, విమృశ్య = విమర్శించి (బాగుగ విచారణచేసి) యథా = ఏ ప్రకారముగా, ఇచ్ఛసి = (చేయుటకు) తలంచుచున్నావో, తథా = ఆ ప్రకారముగ, కురు= చేయుము.

తా:- ఈ విధముగా రహస్యములలోకంటెను పరమరహస్యమైనట్టి జ్ఞానమును (గీతాశాస్త్రము) నేను నీకు బోధించితిని. దీనినంతను బాగుగ విచారణచేసి తదుపరి నీకెట్లనిపించునో అట్లాచరింపుము.

వ్యాఖ్య:- 'గుహ్యాద్గుహ్యతరమ్' - శ్రీకృష్ణపరమాత్మ గీతాశాస్త్రమంతయు మనకు తెలియచేసి తెల్పుటకు దానిని అతిరహస్యమైన విద్యగా వర్ణించుచున్నారు. ఉపనిషత్సారమగు ఈ మహాజ్ఞానమును పద్ధతులు అతిగోప్యముగ మంచుకొని అధికారులగు వచ్చిన వారికే యుపదేశించుచుండిరి. అధికారివిషయమడగుటచే అర్జునునకు శ్రీకృష్ణుడద్దానిని బోధించి తద్ద్వారా లోకమున కంతకును మహోపకార మొనర్చిరి. ఈ జ్ఞానము రహస్యము లలోకెల్ల అతిరహస్యమని చెప్పుటవలన దానిప్రభావమెట్టిదో మనము ఊహించుచున్నము. ఏయుపనిషత్తు, పామరవ్యక్తులకు విలువగలిగిన వస్తువులనే జనులు రహస్యముగ మంచుదురు కాబట్టి ఈఉపోత్తర జ్ఞానవిషయమునకు విలువనుగ్రహించి విజ్ఞులగువారు దానిని వివేచనోపయోగపరంచుకొని ధన్యులు కావలయును.

'విమృశ్యైతదశేషేణ' - మహాపీయులు తాము ధర్మమును బోధించినప్పటికిని దానిని గూర్చి ఆలోచించుటకును, విమర్శించుటకును ఇతరులకు పూర్తిగ అధికారమిచ్చుదురు. వారు చెప్పినబోధను పూర్వాపరవిచారణలేక, వ్యర్థముగ దానినిగూర్చి ఆలోచించక

అనుసరించుట గ్రహించుటను ఇతరులకు వారు చెప్పరు. మనమట్లుగాక గురువు చెప్పినదానిని అక్షరము మిక్కిలి యుండును. గురువు బోధించినదానిని శిష్యుడు తన పాండిత్యపరిజ్ఞానముతో, విజ్ఞానప్రకారముతో చక్కగ పరిశీలించి, విచారణ చేసి, పూర్వాపరములను విమర్శించి తదుపరి దానిలో తనకు వచ్చినదానిని గ్రహించవచ్చును. ఇట్టి స్వాతంత్ర్యము పూర్వపు గురువులు తమ శిష్యులకిచ్చియుండిరి. ఈవర్తకికి అనుగుణ్యముగనే గురోర్గురువగు శ్రీకృష్ణపరమాత్ముడు వ్యవహరించిరి. శ్రీకృష్ణుడు అర్జునునకు బోధించవలసిన దానినంతను బోధించి తదుపరి 'ఓ అర్జునా! నాపై భక్తిచే, విశ్వాసముచే, గురుత్వముచే నేను చెప్పినదానినంతను నీవు కమ్మూమూసికొని గ్రహించవలెనని నేను చెప్పను. మంచిదేమనిన, నీవు పాండిత్యముగ దానిని చక్కగ విమర్శింపుము. వివేచనచేయుము. ఆ పిమ్మట నీకు వచ్చినదానిని గ్రహింపుము.' అని పలుకుచు తనయొక్క విశాలభావమును, ఔదార్యమును ప్రకటించిరి. గురువు బోధించిన దానిని శిష్యుడు పాండిత్యపద్ధతిచే సమాలోచన చేయునపుడో శిష్యుని బుద్ధి బిగియదు. ఇదియంతయు ఆలోచించియే భగవానుడు నైవాక్యములను పలికినవాడైరి. మంచియు బోధయందు పటుత్వము, యథార్థ్యము లేనిచో ఇట్టి వాక్యములను ధైర్యముగా ఎవరును పలుకజాలరు గనుక గీతాబోధయొక్క పరమప్రామాణ్యత్వము, సత్యత్వము దీనిచే సువ్యక్తమగుచున్నది. 'అశేషేణ' అని చెప్పుటచే ఒకింత విచారణతో మునిం చవలదనియు, సంపూర్తిగ, సర్వవిధముల సమస్తప్రమాణములతో విచారించుమనియు అర్జునునకు తెలియపరచెను.

'యథేచ్ఛసి తథాకురు' - 'అట్లు విచారణచేసినపిదప నీకెట్లనితోచునో అట్లాచరింపుము' అని భగవానుడు పలుకుచున్నారు. గురుతుల్య శ్రీకృష్ణుడు కర్తవ్యమును తనపై పెట్టుకొనలేదు. విష్కామకర్మయొక్క చక్కని దృష్టాంత మిటుల కావందగుచున్నది. పదునెనిమిది అధ్యాయముల బోధను అనర్గళముగ మనకేరీంచి తుట్టతుదకు దాని వలితమును కోరకయే భగవానుడు విరమించుచున్నారు. అర్జునునిచే తిరిగి యుద్ధము చేయింపించుట తన బోధయొక్క ఒకానొక ఉక్కృష్టమైనట్టిని ఆ బోధయొక్క వలనగు అట్టి ఉక్కృష్టమును వాంఛించకయే శ్రీకృష్ణుడు దానిని ముగించినాడేమో. 'నీవు యుద్ధముచేయుము, లేక చేయకుమందుము - దానితో నాకు పనిలేదు. నేను చెప్పవలసిన ధర్మమును నీకు చెప్పివేసితిని. ఆ పిదప నీయిష్టము (యథేచ్ఛసి తథాకురు)' - అని భగవానుడు విశాలదృష్టితో పలికిరి. విష్కామకర్మయొక్క మహత్తుకది.

అట్లుకాక కర్తృత్వము తమపై వేసికొనినచో శత గురువులకు శాంతియుండదు. కావున వారెన్నటికిని అట్లు చేయరు. వారి ధర్మము (Duty) వారు నెరవేర్చుదురు. వలసినది వాంఛించువరు. శత శిష్యుడు తన ఉద్ధారమును తాను చూచుకొనవలయుదురుము. గురువు దారిచూపును. శిష్యుడు తాను పాండిత్యముగ నడువవలెను.

'జ్ఞానమాఖ్యాతమ్' - అని చెప్పనందువలన గీతాశాస్త్రమందు కర్మ ధ్యాన్యనేక ములు వచింపబడినను అవి యన్నియు జ్ఞానమం దంతర్భూతములే యని స్పష్టపరుచుచున్నది.

కర్మ, భక్తి, ధ్యానాద్యనేక ధర్మములుబోధించి తుట్టతుదకు వాని నన్నింటిని కలిపి భగవానుడు 'జ్ఞానం' అను ఒక్క పదములో ఇమిడ్చి యిచట చెప్పివైచిరి. కాబట్టి సమస్తమార్గములు తుదకు జ్ఞానమునందే పరిసమాప్తతను బొందుననియు, జ్ఞానమేతీవుల చరమలక్ష్యమనియు, అకర్మభక్త్యాదులు జ్ఞానప్రాప్తికి సహాయభూతములుగ నుండుననియు దీనిద్వారా నిశ్చయించుకొనవచ్చును.

ప్ర:- ఈ గీతాజ్ఞాన మెట్టిది?

ఉ:- పరమరహస్యమైనది.

ప్ర:- గురువు జ్ఞానమును బోధించినపిదప శిష్య డేమిచేయవలెను?

ఉ:- ఆ చెప్పినదానిని తన సొంత భావములతో చక్కగా విమర్శించి, సమాలోచనచేసి తనకు నచ్చినదానిని కార్యానిత్య మొనర్చవలెను.

అ॥ అర్జునునిపై ప్రీతిగలిగి శ్రీకృష్ణభగవానుడు అతిరహస్యమైన, సారభూతమైన ఒకటి రెండు వాక్యములను మఱల చెప్పదలంచి యిట్లు నుడువుచున్నారు—

64. సర్వగుహ్యతమం భూయః శృణు మే పరమం వచః
ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్. 64

టీక:- సర్వగుహ్యతమమ్ = రహస్యములన్నిటిలోను పరమరహస్యమైనదియు, పరమమ్ = శ్రేష్ఠమైనదియు నగు, మే = నాయొక్క, వచః = వాక్కును, భూయః = మఱల, శృణు = వినుము, (త్వమ్ = నీవు), మే = నాకు, దృఢమ్ = మిక్కిలి, ఇష్టః అసి = ఇష్టుడవగు చున్నావు, ఇతి తతః = అను కారణమువలన, తే = నీకు, హితమ్ = హితమును (మేలును), వక్ష్యామి = చెప్పుచున్నాను.

తా:- (ఓ అర్జునా!) రహస్యము లన్నిటిలోను పరమ రహస్యమైనదియు, శ్రేష్ఠమైనదియునగు నా వాక్యమును మఱల వినుము. (ఏలయనిన) నీవు నాకు మిక్కిలి ఇష్టుడవు. ఇక్కారణమున నీయొక్క హితమునుగోరి మఱల చెప్పుచున్నాను.

వ్యాఖ్య:- 'సర్వగుహ్యతమమ్' - గుహ్యమ్ = రహస్యమైనది, గుహ్యతరమ్ = పరమరహస్యమైనది, గుహ్యతమమ్ = మిగుల పరమరహస్యమైనది, సర్వగుహ్యతమమ్ = మిక్కిలి అత్యంత పరమరహస్యమైనది. — ఈ ప్రకారముగ శ్రీకృష్ణపరమాత్మ తాము వేయగలిగినన్ని విశేషణములన్నిటిని వేసి ఈ పదమును ప్రయోగించిరి. బోధయొక్క రహస్యత్వపరిమాణము, ప్రభావము దీనిచే గోచరమగుచున్నది. మఱియు చెప్పబోవు బోధయందు పరమ విశ్వాసము, కుతూహలము ఈ పదముచే నిర్దేశించుచున్నవి.

'భూయః' - మఱల చెప్పుచున్నాను వినుము. శిష్యునిపైగల వాత్సల్యముచే గురువాతనికి బోధను మఱల మఱల చెప్పును. చెప్పినదానినే మఱల జ్ఞాపకము చేయును. క్రిందటిశ్లోకమున 'ఇతి తే జ్ఞాన మాఖ్యాతమ్' అను వాక్యమును చెప్పి భగవానుడు గీతాబోధనంతను పరిసమాప్తము చేసిరి. అయినను అర్జునునిపైగల వాత్సల్యముచే ప్రేరితుడై మఱల కొంత ఉపదేశము చేయదలంచి ఈ వాక్యములను తిరిగి పలికిరి.

'పరమం వచః' — అని చెప్పుటవలన ఈ చెప్పబోవు వాక్యములు పరమోత్కృష్టములని స్పష్టమగుచున్నది. సాక్షాత్ భగవంతుడే వానిని ఉత్కృష్టములని పేర్కొనుటవలన ఆ వాక్యములపై జను లెంతటి విశ్వాసము గలిగియుండవలెనో ఊహించుకొనవచ్చును.

'ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్' — గురువుయొక్క ఇష్టమును సంపాదించుకొనుటలోనే ఉన్నది శిష్యుని ప్రజ్ఞ. గురువునకు ప్రీతిపాత్రుడగుట శిష్యునకు గొప్పవరప్రసాదము. ఏలయనిన, ప్రీతిపాత్రుడగు శిష్యునకే గురువు తన హృదయమును విప్పి అతిరహస్యములైనవానిని ఉపదేశించును. కనుకనే సేవాశుశ్రూషలద్వారా, నమస్కారాదులద్వారా, వినయవిధేయతలద్వారా గురువు యొక్క ప్రీతిని, ఇష్టమును సంపాదించుకొనినచో ఇక ముక్తిమార్గము శిష్యునకు చేతికి అందివచ్చి యుండును. ఈ విషయమునే భగవానుడు 'తద్విద్ధి ప్రణిపాతేన' . . . (4-34) అను శ్లోకముద్వారా పూర్వము స్పష్టపఱచియుండిరి.

ఇచట అర్జునుడు గురువగు శ్రీకృష్ణునకు ప్రీతిపాత్రుడయ్యెను. ఈసంగతిని శ్రీకృష్ణుడే 'ఇష్టోఽసి మే దృఢమితి' అను వాక్యముద్వారా తేటతెల్లమొనర్చిరి. హృదయమెవ్వడు పరిపక్వమై, నిర్మలమై, భక్తియుతమై యలరారునో, అపుడు గురువాతనిని వెతికి కొనుచువచ్చి ఆతనిహృదయక్షేత్రమునందు జ్ఞానబీజమును నాటిపోవును. చరిత్రలో అనేక దృష్టాంతము లిట్టివి కానంబడుచున్నవి. ప్రస్తుత సందర్భమునగూడ అర్జునుడు పరిపక్వ నిర్మలహృదయుడుగా నుండుటంబట్టి సాక్షాత్ భగవానుడే అర్జునునకు స్వయముగ హితమును బోధించిరి. మోక్షమునకు ఎవరు దారిచూపువారాయని చింతింప నవసరములేదు. వారి వారి హృదయమును, మనస్సును, భక్తిసంయుతముగ, పవిత్రముగ నుంచుకొనిన చాలును. సద్గురువులను భగవానుడే వారిచెంతకు పంపును. లేక వారినే సద్గురువుల యొద్దకు చేర్చును. లేక తానే వారిహృదయమున నిల్చోడలను గావింపజేయును.

'నీవు నాకు ఇష్టుడవైనందువలన నీకు హితమును చెప్పుచున్నాను' అని భగవానుడు అర్జునునితో చెప్పుటవలన సర్వేశ్వరునియొక్కయు, సద్గురువులయొక్కయు అనుగ్రహమును సంపాదింపనివారికి వారిద్వారా బోధయు లభింపకుండునని స్పష్టమగుచున్నది. కనుకనే శాస్త్రములలో వెక్కుచోట్ల ఈశ్వరానుగ్రహములేనిచో, సద్గురువుల అనుగ్రహములేనిచో అద్వైతజ్ఞానము (ఆత్మసాక్షాత్కారము) కలుగజాలదని చెప్పబడినది. కాబట్టి ముము క్షువులగు సాధకులందరును ఇవ్విషయమున కడుజాగరూకులై సర్వేశ్వరునియొక్కయు,

సద్గురువులయొక్కయు అనుగ్రహమును సంపాదించుటకొఱకై నామస్మరణ, పూజా, సేవాదికార్యములను జేయుచు భక్తిభావనమన్వితులై యుండవలెను.

ప్ర:- శ్రీకృష్ణమూర్తి అర్జునునకు తిరిగి యిట్టి బోధను చెప్పదలంచిరి?

ఉ:- అతి రహస్యమై, సర్వోత్కృష్టమైనట్టిబోధను.

ప్ర:- శ్రీకృష్ణమూర్తి గీతాశాస్త్రమును అర్జునునికే ఏల బోధించిరి?

ఉ:- అర్జునుడు శ్రీకృష్ణునకు వరమప్రీతిపాత్రుడు కనుక (ఇష్టోऽసి మే దృఢమితి).

అ॥ తాను చెప్పదలంచిన వరమరహస్యమగు బోధను భగవానుడు రెండుశ్లోకముల ద్వారా చెప్పుచున్నారు—

65. మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు
మామేవైష్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోऽసి మే. 65

టీక:- మన్మనాः = నాయందు మనస్సుగలవాడవును, మద్భక్తः = నాయందు భక్తియున్నవాడవును, మద్యాజీ = నన్నారాధించువాడవును, భవ = అగుము, మామ్ = నన్ను, నమస్కురు = నమస్కరింపుము, మామ్ ఏవ = నన్నే, ఏష్యసి = పొందగలవు, మే = నాకు, ప్రియः అసి = ఇష్టుడవైయున్నావు (కాబట్టి), తే = నీ కొఱకు, సత్యమ్ = యథార్థముగా, ప్రతిజానే = ప్రతిజ్ఞ చేయుచున్నాను (ప్రతిజ్ఞచేసి చెప్పుచున్నాను).

తా:- నాయందు మనస్సునుంచుము, నాయెడల భక్తిగలిగియుండుము, నన్నారాధించుము, నాకు నమస్కరింపుము. అట్లు కావించెదవేని నీవు నన్నే పొందగలవు. నీవు నాకిష్టుడవైయున్నావు. కాబట్టి యథార్థముగా ప్రతిజ్ఞచేసి చెప్పుచున్నాను.

వ్యాఖ్య:- ఈ శ్లోకము, రాబోవు చరమశ్లోకము గీతాసారమును తెలుపువవియై యున్నవి. భగవానుడు అతిరహస్యమగు బోధను చెప్పెదనని వలికి వీనిని ప్రారంభించుటవలన ఈశ్లోకములయొక్క మహత్తు ఎట్టిదో ముందుగనే ఊహించుకొనవచ్చును. ఈ రెండుశ్లోకములందును మొదటిపాదము 'సాధనను' రెండవపాదము 'సాధ్యమును' తెలుపుచున్నవి. అనగా ఏ సాధనచేయవలెనో మొదటిపాదములో చెప్పి దానికి లభించు ఫలితమునుగూడ వెంటనే రెండవపాదములో చెప్పివైచెను. ఇచట వాలుగు సాధనలు పేర్కొనబడినవి. (1) మనస్సును దైవమందు లగ్నముచేయుట (2) దైవమందు భక్తిగలిగియుండుట (3) దైవమునే ఆరాధించుట (4) దైవమునకే నమస్కరించుట. ఈ వాలుగు సాధనలను చేయువాడు ఱక్ష్యమగు వరమాత్మను తప్పక పొందగలడు (మామేవైష్యసి). వరమాత్మప్రాప్తియే ఈసాధనయొక్క ఫలితమైయున్నది.

కాబట్టి జనులు తమ మనస్సును ప్రాపంచిక దృశ్యవిలాసములనుండి, శబ్దాది విషయములనుండి మఱలించి ఆత్మయందే (దైవమందే) వెలికొల్పవలెను. మఱియు జనులకు ఏ భక్తి, ఏ ప్రీతి బాహ్యవిషయములందు కలదో దానిని అచ్చోటినుండి మఱలించి భగవంతునియందు స్థాపించవలెను. వారినే అర్చించవలెను. ధ్యానించవలెను. వారికే నమస్కరించవలెను. అజ్ఞానులగు జనులు అట్లుచేయక తమచిత్తములను దృశ్యవిషయములందే లగ్నముచేయుచు, వానినే సేవించుచు, కామాది రాక్షసులకే నమస్కరించుచు, వారినే అర్చించుచు, పరిపోషించుచువ్వారు. అట్టివారు భగవానుని యెవ్వఁడును పొందలేరని ఈశ్లోకముద్వారా స్పష్టమగుచున్నది. కావున అట్టి విషయవాసనలను వదలివైచి జనులు తమ చిత్తమును పరమాత్మయందే కేంద్రీకరించవలెను. అత్తఱి వారు పరమాత్మను నిక్కముగా పొందగలరు.

'సత్యం తే ప్రతిజానే' — ఆ ప్రకారముగ సాధనలను చేయువారు భగవానుని పొందుదురో – లేదో యని అర్జునునకు సంశయములు కలుగునేమోయని తలంచికాబోలు 'ఇది సత్యము నేను ప్రతిజ్ఞచేసి చెప్పుచున్నాను' అని శ్రీకృష్ణమూర్తి అవందిగ్ధముగ చెప్పివైచిరి. సాక్షాత్ భగవానుడే తాను ప్రతిజ్ఞచేసి చెప్పుచున్నాడని వలికినపుడు ఇక ఆ వాక్యము లెంతటి పరమసత్యములో ఊహించుకొనవచ్చును. ఈప్రకారముగ భగవానుడు ప్రతిజ్ఞచేసి చెప్పినచోట్లు గీతలో చాల అరుదు. కావున సాధకు లిట్టి అపూర్వవాక్యములపై పరిపూర్ణశ్రద్ధనుంచి తదనురీతియాచరించి, భగవత్సాక్షాత్కారమను మహోన్నత ఫలితమును బొంది కృతార్థులు కావలయును.

'మన్మనాభవ' — అను వాక్యమువందు కర్మ, భక్తి, ధ్యాన, జ్ఞానములను వాలుగు సాధనలున్ను తెలుపబడినవి.

ప్ర:- భగవత్ప్రాప్తికి (మోక్షమునకు) ఉపాయములేవి?

ఉ:- (1) భగవంతునియందు (ఆత్మయందు) మనస్సు లగ్నమైయుండుట (2) భగవంతునిపై భక్తి కలిగియుండుట (3) భగవానుని ఆరాధించుట (4) భగవంతునకు నమస్కరించుట.

ప్ర:- భగవంతు డెవనిపై తన కృపాకటాక్షమును ప్రసరించును?

ఉ:- తన్నారాధించుటద్వారా తన యిష్టతమ సంపాదించుకొనినవారిపై.

ప్ర:- పైనచెల్పిన విధముగ దైవముమగూర్చి యత్నించువారికి కలుగు ఫలితమేమి?

ఉ:- వారు దైవమునే పొందెదరు. ఈ వాక్యము పరమసత్యము. సాక్షాత్ శ్రీకృష్ణమూర్తియే ఆ వాక్యములను సత్యమని ప్రతిజ్ఞచేసి చెప్పిరి.

అ॥ గీతాసారమగు చరమశ్లోకమును చెప్పుచున్నారు —

66. సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః. 66

టీక:- సర్వధర్మాన్ = సమస్తధర్మములను, పరిత్యజ్య = విడిచిపెట్టి, మామ్ = నన్ను, ఏకమ్ = ఒక్కనిమాత్రము, శరణం వ్రజ = శరణుబొందుము, అహమ్ = నేను, త్వా= నిన్ను, సర్వపాపేభ్యా = సమస్తపాపములనుండియు, మోక్షయిష్యామి = విడిపించెదను, మాశుచః= శోకింపకుము.

తా:- సమస్తధర్మములను విడిచిపెట్టి నన్నొక్కనిమాత్రము శరణుబొందుము. నేను సమస్త పాపములనుండియు నిన్ను విముక్తునిగ జేసెదను.

వ్యాఖ్య:- ఈ శ్లోకము చాల ముఖ్యమైనది. దీనిని చరమశ్లోకమని యందురు. ఋష్యాది న్యాసములలో ఈ శ్లోకముయొక్క మొదటిపాదము శక్తియనియు, రెండవ పాదము కీలకమనియు చెప్పబడినది. దీనిచే ఈ శ్లోకముయొక్క ప్రాధాన్యము వెల్లడియగు చున్నది. గీతాశాస్త్రముయొక్క తత్త్వబోధయందలి తుదిశ్లోకముగనుక పారమంతయు నిమిడ్చి భగవాను డిద్దానిని చెప్పివైచిరి. ఇందు తెలుపబడిన భగవచ్ఛరణాగతి, ప్రపత్తి సాధకులకు అతిముఖ్యమైనది. వైష్ణవులీశ్లోకమును అతిప్రధానముగ నెంచి మంత్రమువలె సదా దీనిని జపించుచుందురు.

'సర్వధర్మాన్ పరిత్యజ్య' — విత్తనైమిత్తికాది సమస్త ధర్మములకంటెను, కర్మములకంటెను భగవచ్ఛరణాగతి ఎన్నియోరెట్లు అధికఫలములను గలుగజేయును. ఆ చిన్నచిన్న ధర్మములు, కర్మములు అన్నియు పుణ్యమును గలుగజేయును. భగవచ్ఛరణాగతి మోక్షమునే కలుగజేయును. ఆ యా ధర్మములన్నింటియొక్క, కర్మలన్నింటియొక్క ఫలితము శరణాగతియొక్క ఫలితముననే ఇమిడియున్నది. (మాటలో పది ఇమిడియున్నట్లు). కావువనే భగవానుడు ఆ స్వల్పస్వల్పకార్యము లన్నిటిని విడిచిపెట్టి అనంతమోక్షఫలమును గలుగజేయుదానినే పట్టుకొనుమని బోధించిరి. 'మామేకమ్' — అని చెప్పిలువలన భగవంతు డొక్కరిని ఆశ్రయించిన చాలును, సమస్త కర్మ ధర్మములను ఆశ్రయించినట్లే యగునని విదితమగుచున్నది. చెట్టుమూలమును తడిపినచో శాఖోపశాఖాదులన్నిటి తడిపినట్లే యగునుగదా! వైగా వెక్కుమార్గములు, కర్మములు, ధర్మములు గజిబిజిగానుండి ఫలస్పృహకు విక్షేపమునుగూడ కలుగజేయవచ్చును. కాబట్టి ఒక్కదానినే ఆశ్రయించుట శ్రేయస్కరము. ఆ ఒక్కటి యేది? దేనిని తెలిసికొనినచో సమస్తము తెలియబడినదగునో, దేనినిపొందినచో సమస్తము పొందబడినదియగునో, అట్టి ఆత్మవస్తువును, బ్రహ్మవస్తువును (భగవంతుని) ఒక్కరిని ఆశ్రయించిన చాలును. ఇతర గొడవలతో, ఇతర సాధనలతో, ఇతర ధర్మములతో, ఇతర కర్మలతో పనిలేదు. కావునే వాని సన్నింటినివదలి తనయొక్కనినే శరణుబొందుమని భగవాను డుపదేశించిరి.

'అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి' — అయితే కొందఱిట్లు ప్రశ్నించ వచ్చును — అన్ని కర్మములు, ధర్మములు వదలుకొని భగవంతుని ఆశ్రయించిన చో ఆతడు మాకేమి యెపంగగలడు? అని. అందులకు శ్రీకృష్ణభగవానుడు మాటిమాటి సమాధానమిచ్చిరి — 'అట్లు సర్వాశ్రయించినచో మీయొక్క సమస్తపాపములనుండి, బంధములనుండి మిమ్ములను విముక్తునిగ జేసెదను' — అని. 'సర్వపాపేభ్యో' - అని చెప్పటవలన ఏ ఒక్క పాపమునుండియో కాదనిడు సమస్తపాపములనుండియు విడుదల పొందించెదననియు హామీనిచ్చిరి - అనగా సంపూర్ణముగ బంధవిముక్తునిగ జేసెదనని చెప్పిరి. మనుజున కింతకంటె నధికముగ కావలసినది యేమున్నది? జనన మరణాది బంధమునుండి తప్పించుకొనుట, కర్మపాశమునుండి విముక్తుడగుట ఒక్కటియే అతనికి కావలసినది. అది కలుగజేసెదనని భగవానుడు ప్రతిజ్ఞ చేసిరి. అయితే యెవరికి? అందఱికినికాదు. అందఱును భగవంతుని బిడ్డలు అయియున్నప్పటికిని ఎవరు చేయిజాచి ఆతని వాహ్వానింతురో వారినే పట్టుకొని తన యొడిలో కూర్చుం డబెట్టుకొనును. ఎవడు సమస్తవాంఛలను, కర్మలను, ధర్మములను వదలి తన్ను (భగవానుని, లేక ఆత్మను) ఒక్కనినే శరణుబొందునో, శరీరవాఙ్మనంబులచే తనపే ఆశ్రయించునో, అనగా దృశ్యవస్తువులను, దృశ్యవిషయసంబంధ కర్మలను, ధర్మములను త్యజించి దృగ్రూపమగు ఆత్మనొకదానినే అవలంబించునో అట్టివానిని మాత్రమే సంసారబంధ (పాప) శృంఖలములనుండి విడివడజేసి తరింపజేసెదనని శ్రీకృష్ణమూర్తి అసందిగ్ధముగ చెప్పివైచిరి.

దీనినిబట్టి జీవుడు తాను నెరవేర్చవలసినదానిని నెరవేర్చినచో భగవంతుడు తానీయ వలసినదానిని ఇచ్చునని స్పష్టమగుచున్నది. ఈ శ్లోకమందలి మొదటిపాదము జీవుని కర్తవ్యమును సూచించును. రెండవపాదము భగవంతు డొనంగు ప్రతిఫలమును సూచించును. జీవుడు తానుచేయవలసినది చేయనిచో భగవంతుడు తానొసంగవలసినదానినొసంగరు. జీవుడు పరమాత్మనాశ్రయించనిచో, దృశ్యపదార్థములమాత్రమే అంటి పెట్టుకొనినచో పరమాత్మ మాత్ర మేమి చేయగలరు? ప్రకృతియందొకానొక అతిపాత నియమమును భగవాను డేర్పఱిచిరి. అది యేదనగా — పాపముచే దుఃఖము, పుణ్యముచే సుఖము, జ్ఞానముచే లేక భగవచ్ఛరణాగతిచే మోక్షము కలుగును. ఎవరు ఏవిధముగ నాచరించుదురో వారావిధమగు ఫలితమునే అనుభవించుదురు. ఇందు భగవంతుని పక్షపాతమేమియులేదు. "చేసుకొన్నవారికి చేసుకొన్నంత మహాదేవ!"

'సర్వధర్మాన్ పరిత్యజ్య' — అను వాక్యమునకు మఱియొక అర్థమున్నది కలదు. 'దృశ్యభావనలన్నింటిని వదలి దృగ్వస్తువగు ఆత్మనొకదానినే శరణుబొందుము' అనియు చెప్పవచ్చును. ఇది ఇంకను శ్రేష్ఠమైన అర్థము. త్యాగమువే మోక్షము

లభించునను శాస్త్రనిర్ణయము నిది చక్కగ పోషించుచున్నది. ఒకదానిని త్యజించినిదే మఱియొకటి లభించదు. దయ్యమును వట్టుకొనివచో దేవుడు లభించడు. దేవుని వట్టుకొనవలెననిన దయ్యమును (దృశ్యరూప పిశాచమును) వదలవలెను. అనగా దృశ్య మునుగూర్చిన, అనగా క్షేత్రమునుగుఱించిన భావములను త్యజించి క్షేత్రజ్ఞుడగు పరమాత్మను శరణుబొందవలెను.

ఈ శ్లోకములో సమస్త ధర్మములను వదలుమని చెప్పినంతమాత్రమున అధర్మము వాచరింపవలెనని అర్థముకాదు. లేక ధర్మములను వదలి పోమరిగ నుండుమని కాదు. మహాధర్మమగు భగవచ్ఛరణాగతిలోనే, ఆత్మాశ్రయములోనే తక్కిన అవాంతర ధర్మము లన్నియు అంతర్భూతములైయుండునుగావున — 'శతే పంచాశత్' (మారులో యాభై ఇమిడియుండును అను) న్యాయము ననుసరించి అట్టి మహాధర్మము నాశ్రయించువారు చిన్న చిన్న ధర్మములను ప్రత్యేకముగ ఆచరించ నవసరములేదనియు, దాని నొక్కదానిని చక్కగ పాలించిన చాలుననియు చెప్పుటయే యగుమ. ఇచట పెద్దధర్మమున్నపుడు చిన్నధర్మమును వట్టుకొన నవసరములేదని చెప్పుటయేకాని, చిన్నధర్మమునందు అసలు ఏమియు సత్తువలేదనికాని, దానిని వదలి సోమరిగా నుండుమని కాని అర్థముకాదు. కాబట్టి పదములను జాగ్రత్తగ అన్వయించుకొనవలెను.

'మాశుచ' — 'ఈ సత్యమును తెలిసికొని భగవచ్ఛరణాగతి యొనర్చి ఇక యేమాత్రము శోకింపకుము' అని శ్రీకృష్ణమూర్తి అర్జునుని కానతిచ్చిరి. దుఃఖరహిత మగు శాశ్వత ఆత్మవదము, భగవంతుని స్థానము లభించుచున్నపుడు, ఇక శోకమున కాస్కారమే లేదు. దృశ్యము నాశ్రయించువారిని, నశ్వరవస్తువులను నమ్ముకొనువారిని శోకము బాధించునేకాని, శాశ్వతమగు ఆత్మను, భగవంతుని ఆశ్రయించువారినికాదు. వారు నిత్యము పరమానందమునే యనుభవించుదురు. కనుకనే 'నన్నాశ్రయించినచో ఇక వీవు దుఃఖపడవలసిన అవసరము లేదనియు, కాబట్టి శోకించవద్దు (మాశుచ)' అనియు అర్జునునకు శ్రీకృష్ణమూర్తి బోధించుటకు కారణము.

'అశోచ్యానన్వశోచస్త్వం' — అను శోకరాహిత్యబోధద్వారా గీత ప్రారంభమై 'మాశుచ' అను శోకరాహిత్యవాక్యముతో అంతమైనదికావున గీతాలక్ష్యము శోకరాహి త్యమే యని స్పష్టపడుచున్నది. దుఃఖరాహిత్యము, ఆనందప్రాప్తి — సంసార దుఃఖశమనము, బ్రహ్మానందప్రాప్తి — ఇవియే గీతాలక్ష్యములు. అట్టి లక్ష్యములను జీవులచే పొందింపజేయుటయే గీతయొక్క ఆశయము.

ఈ శ్లోకమువందు అతిసుందరమైన భక్తి, ప్రపత్తి, శరణాగతిమాత్రమే ముక్తికి హేతువుగ తెలుపబడుటచే ఇక గొప్పగొప్ప శాస్త్రములు చదువలేనివారు పాండిత్య ప్రతిభ లేనివారు, చదువురానివారు మోక్షమునకై దిగులుపొందవలసిన పనిలేదనియు, నిర్మల దైవభక్తియొక్కటుండిన చాలువనియు తెలియుచున్నది.

ఈ శ్లోకము గీతయందు చాల ముఖ్యమైనదగుటచే దీనిని బాగుగ కంఠస్థము చేసి అర్థము సదా మననము చేయుచుండుట ముముక్షువుల కత్యంత శ్రేయస్కరము.

ప్ర:- జీవులకు సమస్త పాపనివృత్తి, బంధనిమృక్తి, దుఃఖనివృత్తి యెట్లు కలుగునందు?

ఉ:- సమస్త (నిత్యనైమిత్తికాది) ధర్మములను, కర్మములను లేక సమస్త దృశ్యరాశులను వదలినై చి భగవంతుని (ఆత్మను) ఒక్కనినే ఆశ్రయించినచో, వారే జీవన్ముక్తు మోక్షమునొందగలరు.

ప్ర:- శోకరాహిత్యమునకు మార్గమేమి?

ఉ:- భగవచ్ఛరణాగతియే, దైవాశ్రయమే.

అ॥ భక్తిలేనివానికి, భగవద్వాక్యముపై విశ్వాసములేనివానికి ఈ గీతాశాస్త్రమును ఉపదేశింపరాదని తెలుపుచున్నారు —

67. ఇదం తే నాతపస్కాయ నాభక్తాయ కదాచన
న చాశుశ్రూషవే వాచ్యం న చ మాం యోఽభ్యసూయతి. 67

టీక:- తే = నీకు, (అభిహితమ్ = చెప్పబడిన), ఇదమ్ = ఈ గీతాశాస్త్రము, కదాచన = ఎప్పుడును, అతపస్కాయ = తపస్సు లేనివానికొఱకు (లేక సంసారబంధమునుండి తప్పించు కొనవలెనని పరితపించనివానికి), న వాచ్యమ్ = చెప్పదగినదికాదు, అభక్తాయ = భక్తుడు కానివాని కొఱకును, న (వాచ్యమ్) = చెప్పదగినదికాదు, అశుశ్రూషవే చ = వినుట కిష్టములేనివానికొఱకును (లేక గురుసేవ చేయనివానికొఱకు), న (వాచ్యమ్) = చెప్పదగినదికాదు, యః = ఎవడు, మామ్ = నన్నుగూర్చి, అభ్యసూయతి = దూషించునో (లేక అసూయజెందునో) (వాని) చ = అతనికొఱకును, న (వాచ్యమ్) = చెప్పదగినది కాదు.

తా:- నీకు బోధింపబడిన ఈగీతాశాస్త్రమును తపస్సులేనివానికిగాని, భక్తుడు కానివానికిగాని, వినుట కిష్టములేనివానికిగాని (లేక గురుసేవ చేయనివానికిగాని), నన్ను దూషించువానికిగాని (లేక, వాయెడల అసూయజెందువానికిగాని) ఎన్నడును చెప్పదగినదికాదు.

వ్యాఖ్య:- ఈ గీతాశాస్త్రమును ఎవరికి బోధింపరాదో ఈ శ్లోకమున తెలియ జేయబడినది. ఏలయనగా అతివిత్రమైన ఈ బోధ అపాత్రునకు, అవర్ణునకు ఒసంగబడుటద్వారా నిరుపయోగముకారాదు. అపాంతరాళము, గర్వము స్పాదయమున

బాగుగ తాండవించునపుడు జనులకీ బోధచేసినను వారి మనస్సునకెక్కదు. మురికి గుడ్డకు రంగువట్టదు. కావున వినయవిధేయతలు, భక్తిసేవాది భావములు మున్నగువని ఉన్నవారికే ఈగీతాశాస్త్రమును బోధింపవలెనుగాని తదితరులకు కాదని భగవానుడు చెప్పెరి. ఇట్టి అమూల్యమగుబోధ అనర్హులచేతిలోపడినచో నిష్ప్రయోజనమై పోవుమాత్రమే అట్టిస్థితిని ఎవరును కలుగజేయకుండులకుగాను గీతాబోధ చివర ఇట్టి హెచ్చరికచేయబడినది. తపస్సులేనివానికి, భక్తిలేనివానికి, (గురు) శుశ్రూష చేయనివానికి, భగవంతుని నిందించువానికి ఈ గీతాశాస్త్రమును బోధింపరాదని యిచట తెలుపబడినది. ఇచట తపస్సనగా పాపములను, హృదయమాలిన్యమును తపింపజేయులయే యగును. లేక 'ఈ సంసారబంధమునుండి ఎవ్వరు తప్పించుకొందుమా' యను తీవ్రపరితపన అనియు చెప్పవచ్చును. అట్టి ఉత్కటపరితపనగలవానికి పరమార్థబోధ ఏది చెప్పినను బాగుగ ఒంటపట్టును (రోగికి ఔషధమువలె). ఇచట శుశ్రూషయనగా గురుసేవ, పెద్దలసేవ, భగవత్సేవయని చెప్పవచ్చును. లేక శ్రవణము చేయుటకు కుతూహలము అనియు పేర్కొనవచ్చును. 'కదాచన' అని చెప్పటవలన ఇట్టి సుగుణములు లేనివారికి ఏ కాలమందును గీతాశాస్త్రమునుపదేశింపరాదని భగవానుడు హెచ్చరికచేసిరి. వారెవరైనను సరియే లోకదృష్టిలో ఎంతటి గొప్పవారైనను సరియే. అవికలవారికో - వారెంతటి పీచజాతి యందున్నను, విద్యావిహీనులైనను సరియే తప్పక ఉపదేశించవచ్చునని భావము. అపాత్రులకు, అనర్హులకు, అసూయాపరులకు, దైవవిద్వేషులకు, వాస్తికులకు బోధింప బడినచో అధ్యాత్మవిద్య సత్ఫలితములను గలుగజేయజాలకుండును. కావున యోగ్యులకే అద్దాని మపదేశింపవలయును. ఇచట గీతాశాస్త్రశ్రవణమునకు, పఠనపాఠనములకు భక్త్యాది పద్ధణముల యొక్కయే ఆవశ్యకత చెప్పబడినదిగాని, తదితరముకాదనువిషయము బాగుగ గమనించదగియున్నది.

ప్ర:- ఈ గీతాశాస్త్రమును ఎవని కుపదేశింపరాదు?

ఉ:- (1) తపస్సులేనివానికి (2) భక్తిలేనివానికి (3) శుశ్రూషచేయనివానికి (4) భగవంతుని నిందించువానికి — ఉపదేశింపరాదు.

ప్ర:- దీనినిబట్టి గీత నెవరికి బోధింపవచ్చునని తేలుచున్నది?

ఉ:- (1) తపస్సు కలవానికి (2) భక్తికలవానికి (3) శుశ్రూషచేయువానికి (4) భగవంతుని నిందింపనివానికి బోధింపవచ్చును.

॥ ఈ గీతాశాస్త్రమును శ్రద్ధగల యితరులకు బోధించువారు తనకు అత్యంత ప్రియులని, వారు తప్పక తమ్ము పొందగలరని భగవానుడు రెండు శ్లోకములద్వారా తెలియజేయుచున్నారు —

68. య ఇమం* పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి
భక్తిం మయి పరాం కృత్వా మామేవైష్యత్యసంశయం. 68

టీక:- యః = ఎవడు, పరమం గుహ్యమ్ = అతిరహస్యమైన, ఇమమ్ = ఈ గీతాశాస్త్రమును, మద్భక్తేషు = నా భక్తులకు, అభిధాస్యతి = చెప్పునో, (సః = అట్టివాడు), మయి = వాయందు, పరామ్ = శ్రేష్ఠమైన, భక్తిమ్ = భక్తిని, కృత్వా = చేసి (ఉన్న), అసంశయమ్ = సంశయరహితుడై (లేక నిస్సందేహముగ), మామ్ ఏవ = నన్నే, ఏష్యతి = పొందగలడు.

తా:- ఎవడు అతిరహస్యమైన గీతాశాస్త్రమును వాభక్తులకు చెప్పునో అట్టి వాడు వాయం దుత్తమభక్తిగలవాడై, సంశయరహితుడై (లేక, నిస్సందేహముగ) నన్నే పొందగలడు.

వ్యాఖ్య:- గీతాప్రచారముయొక్క మహత్తర ఫలితమును భగవాను డిచట తెలుపు చున్నారు. గీతాప్రచారము యెడల భగవానుని కెంత ప్రీతియో ఈ వాక్యముల వలన వెల్లడియగుచున్నది. గీతాప్రబోధ ఫలితము సాక్షాన్మోక్షమే యని యిట నిశ్చయింప బడినది. (మామేవైష్యతి). తన భక్తులకు గీతాశాస్త్రమును బోధించువారు పరాభక్తి కలవారై బ్రహ్మసాయుజ్యమును బడయుదురని యిట నిర్ణయింపబడినది. దీనివిలువ ఇతరులకు ఉపకారముచేయుటలోనే సర్వోత్తమభక్తి (పరాభక్తి) యగుచున్నది. ఇతరులకు ఉపకారముచేయుట యనగా ఆ యా రూపములతోనున్న భగవంతునకు సేవ చేయుటలోనే యగును. కావునవే యిది సామాన్యభక్తిగా గాక పరాభక్తిగా నిట వర్ణింపబడెను. అన్నిదానములకంటెను జ్ఞానదానము సర్వోత్తమమైనది కావున ఇతరులకు చేయు జ్ఞానదానము పరాభక్తిగ నిట వర్ణింపబడెను. 'అసంశయమ్' అని చెప్పనందువలన అట్టి గీతాప్రబోధకుడు తప్పక ముక్తినొందగలడని, సంశయరహితుడు కాగలడని విదితమగు చున్నది. కావున సర్వులున్ను ఇట్టి మహత్తరఫలితము నొసంగగల ఈ గీతాశాస్త్రమును తాము శ్రద్ధతో పఠించి దానిని ఇతరులకుకూడ బోధించుట ధర్మము.

ప్ర:- ఈగీతాశాస్త్ర మెట్టిది?

ఉ:- రహస్యమైనది.

ప్ర:- దీనిని ఎవరికి బోధించవలెను?

ఉ:- భగవద్భక్తులకు (క్రిందటి శ్లోకమున చెప్పిన దుర్లభములు లేనివారికి)

---

* ఇదం — పాఠాన్తరము.

ప్ర:- అట్లు బోధించువారికి కలుగు ఫలితమేమి?

ఉ:- వారు పరాభక్తికలవారై సంశయరహితులై భగవంతునే పొందుదురు (ముక్తులగుదురు). ఇవ్విషయమున సందియములేదు.

69. న చ తస్మాన్మనుష్యేషు కశ్చిన్మే ప్రియకృత్తమః
భవితా న చ మే తస్మాదన్యః ప్రియతరో భువి. 69

టీక:- మనుష్యేషు = మనుజులలో, తస్మాత్ = అట్టివానికంటె, మే = నాకు, ప్రియకృత్తమః = మిక్కిలి ప్రియమునొనర్చువాడు, కశ్చిత్ = ఒక్కడును, న చ = లేనేలేడు, తస్మాత్ = అతనికంటె, మే = నాకు, ప్రియతరః = మిక్కిలి ఇష్టుడైనవాడు, అన్యః = ఇతరుడు, భువి = భూలోకమున, భవితా న చ = కలుగబోడు.

తా:- మనుజులలో అట్టివానికంటె నాకు మిక్కిలి ప్రియమునొనర్చువా డెవ రును లేడు. మఱియు అతనికంటె నాకు మిక్కిలి ఇష్టుడైనవాడు ఈ భూలోకమున మఱియొకడు కలుగబోడు.

వ్యాఖ్య:- క్రిందటి శ్లోకమున్న, ఈ శ్లోకమున్న భగవానునకు అధ్యాత్మవిద్యా వ్యాప్తియెడల, గీతాతత్త్వ ప్రచారముయెడల ఎంతటి ప్రీతిగలదో సువ్యక్తము చేయు చున్నవి. గీతను భగవద్భక్తులకు బోధించువానికంటె మిక్కిలి ప్రియమునొనర్చువాడు తనకు మఱియొక డెవడును లేడని శ్రీకృష్ణమూర్తి వచించిరి. 'ప్రియకృత్తమః' అని 'తమ' ప్రత్యయమును వాడుటచే అట్టివాడు భగవానునకు మహాప్రియమునొనర్చువాడని స్పష్టమగుచున్నది. (ప్రియకృత్, ప్రియకృత్తరః, ప్రియకృత్తమః) ప్రపంచములో దేవునకు ప్రియమొనర్చుటకై అనేక పుణ్యకార్యములను జనులు చేయుచున్నారు. కాని వారి యందఱికంటెను ఈగీతాతత్త్వప్రబోధకుడే అధికపుణ్యమును సంపాదించుకొనుచున్నాడు. ఏలయనిన, అక్కార్యముద్వారా యతడు సర్వేశ్వరునకు మహత్తరప్రియము నొనర్చుచు తత్ఫలితముగ సాక్షాత్ బ్రహ్మసాయుజ్యమునే పడయుచున్నాడు. అట్టివాడు భగవంతునకు పరమ ప్రీతిపాత్రుడు (ప్రియతముడు) అగుచున్నాడు. భూతభవిష్యద్వర్తమానముల యందు అంతటి ఇష్టుడు వేఱొకడు తనకెన్నడును లేడని శ్రీకృష్ణపరమాత్మ అట్టి గీతాప్రబోధకునిగూర్చి తన అభిప్రాయమును వెల్లడించుటచూడ అట్టి గీతాప్రచార కార్యము మహాపుణ్యప్రదమైనదని, భగవత్ప్రీతికరమైనదని తెలియుచున్నది. నిజముగా జీవితములో భగవంతునకు ప్రీతిపాత్రుడుగ మండుటకంటె వేఱొక గొప్ప విషయ మేమున్నది? అట్టివానిజన్మ పార్థకమైనట్లే.

జగన్నాథుడగు సర్వేశ్వరునకు ప్రియుడుగా మండగల్గుటట్టి జన్మము ధన్యము. అట్టి భగవత్ప్రీయత్వమే జీవితపరమావధి. కావున ప్రతివారును గీతాతత్త్వము తాము చక్కగ అనుభూతమొనర్చుకొని, ఇతరులకున్న దానిని బోధించవలెను. ఇట్లధముగ తాను తరించి ఇతరులనుగూడ తరింపజేసి, తద్ద్వారా భగవంతునకు అతిప్రియముగా నుండగల్గు సౌభాగ్యమును పోచుకొనవలెను. ఎవడు దేవునకు మిగుల ప్రియమగు కార్యమును జేయునో అతడు దేవునకు మిక్కిలి ఇష్టుడగును.

గీతాప్రబోధముయొక్క మహిమమగూర్చి భగవాను డివ్విధముగ తెలియజేసినందు వలన ఇక ప్రతివారును తమతమ గ్రామములలోను తమతమ పరిసర ప్రాంతములలోను, గీతాసంఘములను స్థాపించి, తద్ద్వారా గీతాజ్ఞానమును ప్రజలలో పెంపొంద జేయుట ధర్మము. అట్లు చేసినచో అది భగవానునకు అతిప్రియకరకార్యమై యుండును. వారున్న సర్వేశ్వరునకు మిక్కిలి ప్రీతిపాత్రులగుదురు (గీతాప్రచారమును గూర్చిన వివరములకై గ్రంథారంభమువగల 'గీతాప్రచారము' అను శీర్షికక్రింద చూడవగును.)

ప్ర:- ఈ ప్రపంచమున భగవంతునకు మిక్కిలి ప్రియమొనర్చువాడు, భగవంతునకు మిక్కిలి ఇష్టుడు ఎవడు?

ఉ:- గీతాతత్త్వమును భగవద్భక్తులకు బోధించువాడు.

ప్ర:- అతనికంటె మిక్కిలి ప్రియుడు భగవంతునకు వేఱొకడుండునా?

ఉ:- భూతభవిష్యద్వర్తమానములం దెవడును లేడు.

అ॥ ఈ గీతాశాస్త్రము నధ్యయనము చేయువాడు జ్ఞానయజ్ఞము నాచరించినట్లేయని వచించుచున్నారు —

70. అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః
జ్ఞానయజ్ఞేన తేనాహమిష్టస్స్యామితి మే మతిః. 70

టీక:- యః చ = ఎవడైతే, ధర్మ్యమ్ = ధర్మయుక్తమైన (లేక, ధర్మవ్యాఖ్యానమయము), ఆవయోః = మనయిద్దఱియొక్క, ఇమం సంవాదమ్ = ఈసంభాషణమును (తద్రూపమైన గ్రంథమును), అధ్యేష్యతే = అధ్యయనమొనర్చునో, తేన = అతనిచేత, జ్ఞానయజ్ఞేన = జ్ఞానయజ్ఞముచే, అహమ్ = నేను, ఇష్టః = అరాధింపబడినవాడను, స్యామ్ ఇతి = అగుదునని, మే = నాయొక్క, మతిః = నిశ్చయము.

తా:- ఎవడు ధర్మయుక్తమైన (లేక ధర్మవ్యాఖ్యానమయము) మన యిరువురి ఈ సంభాషణమును అధ్యయనముచేయునో అట్టివానిచే జ్ఞానయజ్ఞముచేత నే నారాధింప బడినవాడ నగుదునని నానిశ్చయము.

వ్యాఖ్య:- 'ధర్మ్యమ్' — అని చెప్పటవలన ఈ గీతాశాస్త్రము ధర్మమార్గమునుండి తొలగనిదనియు, సాక్షాత్ ధర్మస్వరూపమేయనియు విదితమగుచున్నది. 'ధర్మక్షేత్రే' — అని ధర్మశబ్దముతోనే గీత ప్రారంభమగుట ఈ సందర్భమున గమనింపదగియున్నది.

'జ్ఞానయజ్ఞేన' — ఈ గీతాగ్రంథము నధ్యయనము చేయువాడు జ్ఞానయజ్ఞముచే భగవంతుని పూజించినవాడగుచున్నాడని యిచట తెలుపబడినది. కావున ఈ గ్రంథము యొక్క కేవలము పారాయణముకూడ గొప్పఫలితమును గలుగజేయగలదని తెలియుచున్నది. అయితే భక్తితోగూడి చేయవలెను. అర్థము తెలిసికొని అధ్యయనము చేసినచో ఇంకను గొప్ప మేలు చేకూరగలదు. మఱియు గీతనంతను అధ్యయనము చేసినవాడు జ్ఞానయజ్ఞముచే తననారాధించుచున్నాడని చెప్పటవలన గీతాగ్రంథముయొక్క పరమతత్త్వము జ్ఞానమేయనియు, కర్మ, భక్తి, ధ్యానాదులన్నియు ఆ జ్ఞానమందే పర్యవసించుచున్నవనియు, అవిజ్ఞానోత్పత్తికి సహాయభూతములుగ నుండుననియు తెలియుచున్నది. అట్లు కానిచో గీతాగ్రంథాధ్యయనమంతయు జ్ఞానయజ్ఞమనియే యిచట యేల పేర్కొనవలెను? కావున తక్కిన కర్మ, భక్త్యాదులను సహాయముగ గైకొని జ్ఞానమును లెస్సగ నభ్యసించి అట్టి జ్ఞానరూపయజ్ఞముచే భగవత్సాక్షాత్కారము బడయవలెను. ఫల పుష్పాదులచే భగవంతుని పూజించుట సామాన్యపూజ. జ్ఞానయజ్ఞముచే నాతనిని పూజించుట వరాపూజ. మొదటిదానికంటె రెండవది మహోత్కృష్టమైనది.

'మే మతిః' — 'ఇది నా నిశ్చయము'. అని భగవానుడు చెప్పటవలన ఈ వాక్యము పరమ ప్రమాణమైయున్నట్లు మనము భావించవలెను. ఏలయనగా సాక్షాత్ భగవానుడే 'ఇది నా స్థిరనిశ్చయము' అని ఘంటాపథముగ నొక్కి చెప్పిరిగదా!

ప్ర:- ఈ గీతాశాస్త్రము నధ్యయనముచేసినవాడు ఏ యజ్ఞము నాచరించినవాడగును?

ఉ:- జ్ఞానయజ్ఞమును.

అ॥ శ్రద్ధతో ఈ గీతాగ్రంథమును వినువాడుకూడ గొప్ప పుణ్యమును బడయగలడని వచించుచున్నారు —

71. శ్రద్ధావాననసూయశ్చ శృణుయాదపి యో నరః
సోఽపి ముక్తశ్శుభాన్ లోకాన్ ప్రాప్నుయాత్పుణ్యకర్మణామ్. 71

టీక:- యః నరః = ఏ మనుజుడు, శ్రద్ధావాన్ = శ్రద్ధగలవాడును, అనసూయః చ = అసూయలేనివాడునునై, శృణుయాత్ అపి = (ఈ గీతాశాస్త్రమును) వినినప్పటికిని, సః అపి = అతడుకూడ, ముక్తః = పాపవిముక్తుడై, పుణ్యకర్మణామ్ = పుణ్యకార్యములను చేసినవారియొక్క, శుభాన్ లోకాన్ = పుణ్యలోకములను, ప్రాప్నుయాత్ = పొందును.

తా:- ఏ మనుజుడు శ్రద్ధతోగూడినవాడును, అసూయలేనివాడునునై ఈ గీతాశాస్త్రమును వినునో, అట్టివాడును పాపవిముక్తుడై పుణ్యకార్యములను చేసినవారి యొక్క పుణ్యలోకములను పొందును.

వ్యాఖ్య:- శ్రద్ధనుగూర్చి, అసూయారాహిత్యమునుగూర్చి గీతయందు వెక్కిచోట్ల చెప్పబడియున్నది. గ్రంథము పూర్తియగుచున్న ఈ సందర్భమున మఱల వానిని గూర్చిన ప్రస్తావనను భగవానుడు తీసికొనివచ్చిరి. ముముక్షువునకు ఆ సద్గుణము లెంత అవసరములో దీనివలన తెలియగలదు. శ్రద్ధలేక ఏ కార్యముచేసినను అది విఱపయోగమేయగును. అట్లే అసూయతో గూడియున్నవాడు ఏ రంగమునను వృద్ధికిరాలేడు. అసూయ అనునది ఒక వేరుపురుగువంటిది. అది హృదయములో ప్రవేశించినచో ఇతర సద్గుణములన్నిటిని, ఇతర శక్తులన్నిటిని తొలచివైచి గుల్లచేసివేయును. కావున ఆదుర్గుణము నెవరును దరికి చేర్చరాదు.

ఈ ప్రకారము శ్రద్ధ, అసూయారాహిత్యము గలిగియుండువాడు గీతను వివిధపాటికివి పాపరహితుడై గొప్పపుణ్యలోకములను బడయగలడని యిట చెప్పబడినది. భగవానుని ఈ వాక్యములు చదువురాని కొందఱు భక్తులకు పరమాశ్వాసనము గలుగజేయుచున్నవి. ఏలయనిన, 'వారు మాకు విద్యలేదే, గీతను పారాయణము చేయలేమే. మాకు పుణ్య మెట్లు లభించును?' అని సంశయగ్రస్తులై యున్నారు. అట్టివారి సంశయమును భగవాను డిచట తీర్చివైచిరి. చదువురాకున్నను, భక్తిశ్రద్ధలతోగూడి, అసూయాది దుర్గుణములులేక, ఇతరులవలన గీతను చక్కగ శ్రవణముచేసినను అట్టివారు మహాపుణ్యమును సంపాదించుదురని భగవానుడు తెలియజేసిరి. అధ్యాత్మతత్త్వము హృదయముతో సంబంధము గలిగియున్నదేకాని శిరస్సు (Brain) తో కాదు. భగవానుడు నివసించు స్థానము ముఖ్యముగ హృదయమే అయియున్నది. మహామహాపండితులు అనేక విద్యలను కళలను సంపాదించుకొని శిరస్సును (లౌకికప్రజ్ఞను) విశాలమొనర్చుకొనినను, వారి హృదయము సంకుచితముగ నున్నచో, దయ, కరుణ, శ్రద్ధ, అసూయ మొదలగు సద్గుణములు లేనిచో ఎక్కువ ప్రయోజనముండదు. కావునవే భగవాను డిచట ఒకవేళ చదువురాకున్నను, చక్కని గుణములు కలిగి వరులవలన గీతాదులను వినినను గొప్ప పుణ్యమును సంపాదించగలరని నుడువుచున్నారు. అయితే ఈశ్రద్ధాదులతోబాటు విద్యయు నుండినచో ఇంకను మంచిది.

ప్ర:- చదువురానివాడు ఈగీతాగ్రంథమును అధ్యయనము చేయలేడుకదా! మఱి యీతడు తరించుట ఎట్లు?

ఉ:- (1) శ్రద్ధగలిగి (2) అసూయలేక ఈ గీతాశాస్త్రమును ఎవరివలనైన వినినచో అట్టివాడు పాపరహితుడై పుణ్యాత్ములు పొందు ఉత్తమలోకములను పొందగలడు. ఈ ప్రకారముగ నతడు సిద్ధిని పొందగలడు.

అ॥ 'నా యీ బోధచే నీ యజ్ఞానము (భ్రమ) శమించినదా?' యని శ్రీకృష్ణమూర్తి అర్జునుని ప్రశ్నించుచున్నారు —

72. కచ్చిదేతచ్ఛ్రుతం పార్థ త్వయైకాగ్రేణ చేతసా
కచ్చిదజ్ఞానసమ్మోహః ప్రనష్టస్తే ధనంజయ. 72

టీక:- పార్థ = ఓ అర్జునా!, ఏతత్ = ఇది (నాచే నుపదేశింపబడిన శ్రీగీతాశాస్త్రము), త్వయా = నీచేత, ఏకాగ్రేణచేతసా = ఏకాగ్రమైన మనస్సుతో, శ్రుతం కశ్చిత్ = వినబడినదిగదా, ధనంజయ = ఓ అర్జునా!, తే = నీ యొక్క, అజ్ఞానసమ్మోహః = అజ్ఞానమువలన గలిగిన మోహము (భ్రమ), ప్రనష్టః కచ్చిత్ = సంపూర్ణముగా నశించినదిగదా?

తా:- ఓ అర్జునా! నా యీ బోధను నీవు ఏకాగ్రమనస్సుతో వింటివా? అజ్ఞానజనితమగు నీయొక్క భ్రమ (దానిచే) సంపూర్ణముగా నశించినదా?

వ్యాఖ్య:- శ్రీకృష్ణపరమాత్మ తాను చెప్పదలంచిన బోధనంతను చెప్పివైచి కట్టకడకు అర్జునుని ఈ విధముగ ప్రశ్నించుచున్నారు. ఈ వాక్యముచే గీతాచార్యుని బోధయంతయు పరిసమాప్తమైపోవును. 'ఓ అర్జునా! నా యీ వాక్యములను నీవు ఏకాగ్రచిత్తుడవై వింటివా? నీ భ్రమ నశించినదా?' అని భగవానుడు ప్రశ్నించిరి. రోగికి ఔషధము నొసంగినపిదప ఆతని. రోగము శమించినదా యని యడుగుట వైద్యుని కర్తవ్యమైయున్నది. భవరోగవైద్యుడగు శ్రీకృష్ణపరమాత్మయు ఆప్రకారమే చేసిరి. అజ్ఞానరుగ్మతచే బాధితుడగు అర్జునునకు గీతాశాస్త్రమను అనుపమ ఔషధము నొసంగి భ్రమరూపమగు ఆతని వ్యాధి శమించినదాయని ప్రశ్నించుచున్నారు.

'ఏకాగ్రేణచేతసా' — ధ్యానించువపుడుగాని, శ్రవణముచేయునపుడుగాని, విచారణ సల్పునపుడుగాని మనస్సు ఏకాగ్రముగ మండవలెను. చంచలచిత్తముతో ఏదిచేసినను ప్రయోజనకరముగా మండదు. చంచల జలమందు సూర్యప్రతిబింబము చక్కగా పడవట్లును, చంచలదర్పణమందు ముఖము సరిగా కనపించనట్లును, చంచలమనస్సునందు ఆత్మ సరిగా ప్రతిబింబించదు. శ్రవణాదులున్న సరిగా జరుగవు. మఱియు అది యుద్ధకల్లోల సందర్భముగమక అర్జునుని మనస్సు ఏమైన విశ్లేషమును బొందియుండి ఏకాగ్రతమ గోల్పోయినచో తాను గావించిన బోధయంతయు విరుపయోగమగును. కావున భగవాను డిట్టి ప్రశ్నవేయుట సముచితముగనే యున్నది. ప్రతివారును తాము పారాయణము చేయువపుడుగాని, తత్త్వవిచారణ సలుపువపుడుగాని, ధ్యానమొనర్చువపుడుగాని మనస్సును బహిర్ముఖముగ పరుగెత్తనీయక ఏకాగ్రముగ నుంచుకొనవలెను. ఇదియే తుట్టతుదకు భగవాను డు కావించిన బోధ. 'మనస్సును ఏకాగ్రవఱచుకొని శ్రవణాదులొనర్చి, అజ్ఞానమును సమూలముగ నశింపజేసికొనుడు' అను ఈ వాక్యమే శ్రీకృష్ణపరమాత్మ గీతాశాస్త్రమందు గావించిన అంతిమోపదేశము.

'అజ్ఞానసమ్మోహః' — మోహమువకు (భ్రమకు) కారణము అజ్ఞానము. అజ్ఞానముచే మనుజుడు త్రాటిని జూచి పాము అను భ్రమలో పడిపోవును. అట్లే అజ్ఞానముచే అనిత్యవస్తువు నిత్యమను మోహములో జీవుడు పడిపోవును. అజ్ఞానమువలన అర్జునుని మోహము (తన బంధువులు చనిపోవుదురను భ్రమ) శ్రీకృష్ణపరమాత్మచే నుపదేశింపబడిన జ్ఞానముచే నశించిపోయెను. అది నశించినదా, లేదా యని భగవాను డర్జునుని ప్రశ్నించుచున్నారు.

'ప్రనష్టః' — ఔషధము శక్తివంతమైనది యగుచో రోగము సంపూర్తిగ నయమైపోవును. శ్రీకృష్ణుని అనుపమజ్ఞాన దేషజముచే అర్జునుని భవరోగము సంపూర్తిగ వినాశమొందినది. తాను ప్రయోగించిన ఔషధముయొక్క ప్రభావమెట్టిదో తెలియును. గనుకనే భగవానుడు ధైర్యముగ 'నీ రోగము శమించినదా?' అని యడుగగల్గిరి. 'నష్టః' యని యడుగక 'ప్రనష్టః' యని యడుగుటచే 'నీ అజ్ఞానవ్యాధి సంపూర్తిగ నశించినదా?' అని భగవానుడు ప్రశ్నించినవారైరి.

'ధనంజయ' — 'ఓ అర్జునా! పూర్వము రాజసూయయాగమున నీవు దానము నెట్లు జయించి తెచ్చితివో, అట్లే యివ్వుడును నీమాయాసమ్మోహమును, అజ్ఞానమును జయించి కీర్తి వహించుము.' అని పౌచ్చరించుటకు కాబోలు ఈ 'ధనంజయ' పదమును భగవాను డిచట ప్రయోగించిరి.

ప్ర:- శ్రవణాదు లే ప్రకారము గావించవలెను?

ఉ:- ఏకాగ్రమనస్సుతో.

అ॥ భగవానుని యీప్రశ్నకు అర్జునుడు సమాధాన మొసంగుచున్నారు —

అర్జున ఉవాచ —

73. నష్టో మోహః స్మృతిర్లబ్ధా త్వత్ప్రసాదాన్మయాచ్యుత
స్థితోఽస్మి గతసందేహః కరిష్యే వచనం తవ. 73

అర్జున ఉవాచ = అర్జునుడు చెప్పెను.

టీక:- అచ్యుత = ఓ కృష్ణా, త్వత్ప్రసాదాత్ = నీ యనుగ్రహమువలన, మోహః = నా యజ్ఞానము, నష్టః = నశించినది, మయా = నాచేత, స్మృతిః = జ్ఞానము (ఆత్మస్మృతి), లబ్ధా = పొందబడెను, గతసందేహః = సంశయరహితుడనై, స్థితః అస్మి = ఉన్నాను, తవ = నీ యొక్క, వచనమ్ = వాక్యమును (ఆజ్ఞను), కరిష్యే = నెరవేర్చెదను.

తా:- అర్జునుడు చెప్పెను — ఓ శ్రీకృష్ణా! నీ యనుగ్రహమువలన నాయజ్ఞానము నశించినది. జ్ఞానము (ఆత్మస్మృతి) కలిగినది. సంశయములు తొలగినవి. నీ యాజ్ఞను నెరవేర్చెదను.

వ్యాఖ్య:- శ్రీకృష్ణమూర్తి 'నీ అజ్ఞానము నశించినదా?' అని ప్రశ్నింప అర్జును డందులకు చక్కని సమాధానమును జెప్పిరి. 'నా అజ్ఞానము (మోహము) అంతరించినది' అని యాతడు విన్నవ్తెముగ చెప్పివైచెను. అర్జునుడు దేహభ్రాంతిలో గూడియున్నవాడై, కర్తవ్యాకర్తవ్యములను విన్మరించియున్న సందర్భమున శ్రీకృష్ణమూర్తి యాతనికి యధార్థతత్త్వము నుపదేశించిరి. (రోగికి ఔషధము నొసంగిన చందమున). ఇచట వైద్యుడు గొప్పవాడు. ఔషధము గొప్పది. ఇక రోగ మెంత తీవ్రమైనప్పటికిని ఏమి? గీతామృతమునుగ్రోలిన అర్జునునకు మోహ మంతరించినది. అజ్ఞానమను తైపు తొలగినది. ఈ విషయమును 'నష్టోమోహ' అను వాక్యముచే అర్జునుడు తానే ఒప్పకొనెను. ఔషధమునకు సద్యఃఫలితము కలిగినది. బోధితునియందు తత్క్షణఫలిత మును సాధింపగల్గుట యనునది బోధకునియొక్కయు, బోధయొక్కయు మహిమను చాటుచున్నది. కాబట్టి శ్రీకృష్ణపరమాత్మ యెంతటి శక్తిశాలియో, గీతాజ్ఞాన మెంత పటుతరమైనదో దీనిచే న్పష్టమగుచున్నది.

అధ్యాత్మజ్ఞానము అనుభవవిద్య. అది 'వాచా' జ్ఞానముతో వ్యూర్తియగునది కాదు. ప్రతివారును దానిని ఆచరణలోపెట్టి అనుభవములో చూచుకొనవచ్చును. శాస్త్రాదు లందు తెలిపినది, మహాత్ములగు ఋషులు బోధించినది కపోలకల్పితము కాదని అవుడు తేలిపోవును. అర్జునుడు శ్రీకృష్ణుని బోధను, సిద్ధాంతమును తన యుపాధియందు పరీక్షించుకొని చూచెను. సిద్ధాంతము నరియైనదేయని వెంటనే ఋజువుచేసెను. ఆ సత్యమునే ఈ శ్లోకముద్వారా అర్జునుడు లోకమునకు వెల్లడించుచున్నాడు. 'ఓ జనులారా! మందుతిని చూచితిని. తత్క్షణఫలితము కలిగినది. కావున ఓ సంసార వ్యాధిపీడితులారా! మీరందఱున్ను నిరాటంకముగ, నిస్సంకోచముగ దీనిని సేవింపుడు. నాకువలె మీకును తప్పక భవరోగము శమింపగలదు.' అని యాతడు లోకమునకు చాటుచున్నాడు. మఱియు ఆకలితీరినందులకు గుఱుతు త్రేవు వచ్చుటయే. అట్లే గీతామృతమును తనివితీర గ్రోలగా అర్జునునకు కడుపునిండుటచే త్రేవువచ్చెను. ఈ శ్లోకమే ఆ త్రేవు. 'వాయాకలి తీరినది, నాదాహము శమించినది. సంతృప్తుడనైతిని' అని అర్జునుడు పలికెను. కావున ఇక జనులకు గీతాప్రభావమువై నమ్మకము బాగుగ కుదురగలదు. ఏలయనిన, దానిని సేవించిన అర్జునునకు ప్రత్యక్షముగ సత్ఫలితము కలిగినది. కావున తక్కినవారికిన్ని తప్పక కలుగగలదు.

'స్మృతిర్లబ్ధా' – మఱచిపోయినదానిని జ్ఞాపకమునకు తెచ్చుకొనుటయే స్మృతి, స్మరణ యనబడును. అర్జునుడు తన వాస్తవస్వరూపమగు ఆత్మను మరచి దేహభ్రాంతి

కలిగియుండెను. ఇపుడు భగవానుని బోధచే నాతనికి తిరిగి తనయొక్క ఆత్మస్వరూప జ్ఞానము కలిగినది. తాను దేహముకాదనియు, దేహాతీతమగు సచ్చిదానందాత్మయనియు భావము తిరిగి జ్ఞప్తికివచ్చినది. 'స్మృతి' అని చెప్పుటవలన ఈ ఆత్మస్వరూపము ప్రతివానిచేతను క్రొత్తగ పొందబడునదికాదనియు, అనాదినుండి యాతనికి వ్యక్తమ్పై ముగనే యుండియున్నదనియు, దానిని యాతడు మరచిపోయెననియు, తిరిగి అప్పుని వాక్యముచే నివుడు జ్ఞాపకము చేసికొనవలసి యున్నదనియు న్పష్టమగుచున్నది.

ఆత్మా తు సతతం ప్రాప్తో వ్యక్తప్రాప్తవదవిద్యయా

తన్నాశే ప్రాప్తవద్భాతి స్వకంఠాభరణం యథా (ఆత్మబోధ — శ్రీశంకరాచార్యులవారు)

'ఆత్మ ఎల్లప్పుడు పొందబడియేయున్నది. పొందబడనట్లు అవిద్యచే గోచరించుచున్నది. ఆ అవిద్య తొలగిపోవునపుడు మఱచిన స్వకంఠాభరణమువలె తిరిగి పొందునట్లు గోచరించును' — అని శ్రీశంకరభగవత్పాదులు తెలిపినట్లు ఆత్మ సర్వజీవులకును స్వతస్సిద్ధముగ ఉండియేయున్నది. కాని మఱువబడినది. గురువాక్యముచే తిరిగి ఇపుడు జ్ఞాపకము చేసికొనవలసియున్నది. అదియే 'స్మృతి'. దీనినిబట్టి సర్వజీవులును వాస్తవ హిత ఆత్మస్వరూపులే యనియు అవిద్యాప్రభావమున ఆ సంగతిని మఱచిపోయి తామ దేహేంద్రియాదులని తలంచి వ్యర్థముగ దుఃఖించుచున్నారనియు తేలుచున్నది. కావున అనుభవజ్ఞులగు మహనీయుల బోధచేతను, గీతాశాస్త్రవిచారణచేతను ఆ మఱచిపోయిన నిజరూపమును ప్రతివారును అర్జునునివలె తిరిగి జ్ఞప్తికితెచ్చుకొని నిజమహిమము గుర్తెఱిగి శోకవిముక్తులు కావలసియున్నారు.

'త్వత్ప్రసాదాత్' — సద్గురువులయొక్క అనుగ్రహమునకు అధ్యాత్మరంగమున గొప్పస్థానము కలదు. శిష్యుడు స్వాత్మోన్నతికై, తానెంతగా ప్రయత్నించినప్పటికిని సర్వేశ్వరునియొక్కయు, సద్గురునియొక్కయు కృపలేనిచో ఈ మాయను దాటుట కష్ట సాధ్యము. కనుకనే భగవంతుని గూర్చిన వ్యూహవిభవార్చావతారములను గావించుట, సద్గురుని త్రికరణశుద్ధముగ సేవించుట ముముక్షువునకు విధిగా విధింపబడినవి. మహాత్ముల యనుగ్రహమువలన మాయాబంధము నడలిపోవును. కనుకనే మన పూర్వీకులు తామెంత గొప్పవారైనను ఒకానొక గురువును ఆశ్రయించి, సేవించి, అదేవిధమున భగవంతుని పూజించి, అర్చించి తరించిపోయిరి. ఇచటగూడ అర్జునుడు తనకు అజ్ఞానము నశించుట గురువగు శ్రీకృష్ణునియొక్క అనుగ్రహమువలననే యని విన్నవ్తెముగ పేర్కొనెను.

'అచ్యుత' — తన భక్తులను సంసారచ్యుతులు కాకుండ తప్పించువాడు గనుక శ్రీకృష్ణునకు అచ్యుతుడను పేరు వచ్చెను. ఈ పద మిచట చాల సమయోచితముగ

వ్యాఖ్య:- శ్రీకృష్ణమూర్తి 'నీ అజ్ఞానము నశించినదా?' అని ప్రశ్నింప అర్జును డందులకు చక్కని సమాధానమును జెప్పిరి. 'నా అజ్ఞానము (మోహము) అంతరించినది' అని యాతడు విన్నవ్తెముగ చెప్పివైచెను. అర్జునుడు దేహభ్రాంతిలో గూడియున్నవాడై, కర్తవ్యాకర్తవ్యములను విన్మరించియున్న సందర్భమున శ్రీకృష్ణమూర్తి యాతనికి యధార్థతత్త్వము నుపదేశించిరి. (రోగికి ఔషధము నొసంగిన చందమున). ఇచట వైద్యుడు గొప్పవాడు. ఔషధము గొప్పది. ఇక రోగ మెంత తీవ్రమైనప్పటికిని ఏమి? గీతామృతమునుగ్రోలిన అర్జునునకు మోహ మంతరించినది. అజ్ఞానమను తైపు తొలగినది. ఈ విషయమును 'నష్టోమోహ' అను వాక్యముచే అర్జునుడు తానే ఒప్పకొనెను. ఔషధమునకు సద్యఃఫలితము కలిగినది. బోధితునియందు తత్క్షణఫలిత మును సాధింపగల్గుట యనునది బోధకునియొక్కయు, బోధయొక్కయు మహిమను చాటుచున్నది. కాబట్టి శ్రీకృష్ణపరమాత్మ యెంతటి శక్తిశాలియో, గీతాజ్ఞాన మెంత పటుతరమైనదో దీనిచే న్పష్టమగుచున్నది.

అధ్యాత్మజ్ఞానము అనుభవవిద్య. అది 'వాచా' జ్ఞానముతో వ్యూర్తియగునది కాదు. ప్రతివారును దానిని ఆచరణలోపెట్టి అనుభవములో చూచుకొనవచ్చును. శాస్త్రాదు లందు తెలిపినది, మహాత్ములగు ఋషులు బోధించినది కపోలకల్పితము కాదని అవుడు తేలిపోవును. అర్జునుడు శ్రీకృష్ణుని బోధను, సిద్ధాంతమును తన యుపాధియందు పరీక్షించుకొని చూచెను. సిద్ధాంతము నరియైనదేయని వెంటనే ఋజువుచేసెను. ఆ సత్యమునే ఈ శ్లోకముద్వారా అర్జునుడు లోకమునకు వెల్లడించుచున్నాడు. 'ఓ జనులారా! మందుతిని చూచితిని. తత్క్షణఫలితము కలిగినది. కావున ఓ సంసార వ్యాధిపీడితులారా! మీరందఱున్ను నిరాటంకముగ, నిస్సంకోచముగ దీనిని సేవింపుడు. నాకువలె మీకును తప్పక భవరోగము శమింపగలదు.' అని యాతడు లోకమునకు చాటుచున్నాడు. మఱియు ఆకలితీరినందులకు గుఱుతు త్రేవు వచ్చుటయే. అట్లే గీతామృతమును తనివితీర గ్రోలగా అర్జునునకు కడుపునిండుటచే త్రేవువచ్చెను. ఈ శ్లోకమే ఆ త్రేవు. 'వాయాకలి తీరినది, నాదాహము శమించినది. సంతృప్తుడనైతిని' అని అర్జునుడు పలికెను. కావున ఇక జనులకు గీతాప్రభావమువై నమ్మకము బాగుగ కుదురగలదు. ఏలయనిన, దానిని సేవించిన అర్జునునకు ప్రత్యక్షముగ సత్ఫలితము కలిగినది. కావున తక్కినవారికిన్ని తప్పక కలుగగలదు.

'స్మృతిర్లబ్ధా' – మఱచిపోయినదానిని జ్ఞాపకమునకు తెచ్చుకొనుటయే స్మృతి, స్మరణ యనబడును. అర్జునుడు తన వాస్తవస్వరూపమగు ఆత్మను మరచి దేహభ్రాంతి

కలిగియుండెను. ఇపుడు భగవానుని బోధచే నాతనికి తిరిగి తనయొక్క ఆత్మస్వరూప జ్ఞానము కలిగినది. తాను దేహముకాదనియు, దేహాతీతమగు సచ్చిదానందాత్మయనియు భావము తిరిగి జ్ఞప్తికివచ్చినది. 'స్మృతి' అని చెప్పుటవలన ఈ ఆత్మస్వరూపము ప్రతివానిచేతను క్రొత్తగ పొందబడునదికాదనియు, అనాదినుండి యాతనికి వ్యక్తమ్పై ముగనే యుండియున్నదనియు, దానిని యాతడు మరచిపోయెననియు, తిరిగి అప్పుని వాక్యముచే నివుడు జ్ఞాపకము చేసికొనవలసి యున్నదనియు న్పష్టమగుచున్నది.

ఆత్మా తు సతతం ప్రాప్తో వ్యక్తప్రాప్తవదవిద్యయా

తన్నాశే ప్రాప్తవద్భాతి స్వకంఠాభరణం యథా (ఆత్మబోధ — శ్రీశంకరాచార్యులవారు)

'ఆత్మ ఎల్లప్పుడు పొందబడియేయున్నది. పొందబడనట్లు అవిద్యచే గోచరించుచున్నది. ఆ అవిద్య తొలగిపోవునపుడు మఱచిన స్వకంఠాభరణమువలె తిరిగి పొందునట్లు గోచరించును' — అని శ్రీశంకరభగవత్పాదులు తెలిపినట్లు ఆత్మ సర్వజీవులకును స్వతస్సిద్ధముగ ఉండియేయున్నది. కాని మఱువబడినది. గురువాక్యముచే తిరిగి ఇపుడు జ్ఞాపకము చేసికొనవలసియున్నది. అదియే 'స్మృతి'. దీనినిబట్టి సర్వజీవులును వాస్తవ హిత ఆత్మస్వరూపులే యనియు అవిద్యాప్రభావమున ఆ సంగతిని మఱచిపోయి తామ దేహేంద్రియాదులని తలంచి వ్యర్థముగ దుఃఖించుచున్నారనియు తేలుచున్నది. కావున అనుభవజ్ఞులగు మహనీయుల బోధచేతను, గీతాశాస్త్రవిచారణచేతను ఆ మఱచిపోయిన నిజరూపమును ప్రతివారును అర్జునునివలె తిరిగి జ్ఞప్తికితెచ్చుకొని నిజమహిమము గుర్తెఱిగి శోకవిముక్తులు కావలసియున్నారు.

'త్వత్ప్రసాదాత్' — సద్గురువులయొక్క అనుగ్రహమునకు అధ్యాత్మరంగమున గొప్పస్థానము కలదు. శిష్యుడు స్వాత్మోన్నతికై, తానెంతగా ప్రయత్నించినప్పటికిని సర్వేశ్వరునియొక్కయు, సద్గురునియొక్కయు కృపలేనిచో ఈ మాయను దాటుట కష్ట సాధ్యము. కనుకనే భగవంతుని గూర్చిన వ్యూహవిభవార్చావతారములను గావించుట, సద్గురుని త్రికరణశుద్ధముగ సేవించుట ముముక్షువునకు విధిగా విధింపబడినవి. మహాత్ముల యనుగ్రహమువలన మాయాబంధము నడలిపోవును. కనుకనే మన పూర్వీకులు తామెంత గొప్పవారైనను ఒకానొక గురువును ఆశ్రయించి, సేవించి, అదేవిధమున భగవంతుని పూజించి, అర్చించి తరించిపోయిరి. ఇచటగూడ అర్జునుడు తనకు అజ్ఞానము నశించుట గురువగు శ్రీకృష్ణునియొక్క అనుగ్రహమువలననే యని విన్నవ్తెముగ పేర్కొనెను.

'అచ్యుత' — తన భక్తులను సంసారచ్యుతులు కాకుండ తప్పించువాడు గనుక శ్రీకృష్ణునకు అచ్యుతుడను పేరు వచ్చెను. ఈ పద మిచట చాల సమయోచితముగ

నున్నది. ఏలయనిన తనభక్తుడగు అర్జునుని సంహారకూపమున (అజ్ఞానమందు) జారిపోకుండ భగవంతుడు రక్షించి తన 'అచ్యుత' నామమును సార్థకము చేసికొనిరి. అర్జునుడు చ్యుతుడు కాలేదనుటకు గుఱుతు ఈ శ్లోకమునం దాతడు పలికిన పలుకులే యగును.

'గతనందేహాఃʼ — అజ్ఞానకాలములో సందేహావరణావరణములు మనుజుని పీడించును. కాని ఆత్మతత్త్వముయొక్క, జగత్ప్రీతియొక్క ప్రత్యక్షానుభూతిని బడసినవు డిక అట్టి సంశయములకు తావేయుండడు.

భిద్యతే హృదయగ్రన్థిశ్ఛిద్యన్తే సర్వసంశయాఃʼ
క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే.

అను ఉపనిషద్వాక్య మీ సత్యమునే బుజువుచేయుచున్నది.

'కరిష్యే వచనం తవʼ — రోగికి ఆరోగ్యము కలిగినదానికి గుఱుతు లేచి చక్కగ నడవగల్గుట ఎట్లగునో అట్లే ఆత్మజ్ఞానమును పొందినదానికి గుఱుతు దేహభ్రాంతి తొలగి కర్తవ్యమును పాలించుటయే యగును. అట్లే అర్జునునకు అజ్ఞానము శమించుటంబట్టి 'మీరు చెప్పినట్లు చేసెదను' అని శ్రీకృష్ణపరమాత్మతో పలికి కర్తవ్యోన్ముఖుడు కాగల్గెను.

మఱియు లోకములో నొక శిష్టాచారము కలదు. శిష్యుడు ఎంత స్థితికి పోయినప్పటికిని గురుభక్తిని, గురువాక్యపాలనమును వదలరాదు. అట్లే అర్జునుడు తనకు జ్ఞానోదయమైనప్పటికిని గుర్వాజ్ఞాపాలనమునువదలలేదు. గురుభక్తికి ఇదియొక ప్రబల నిదర్శనము. అర్జునుడు జ్ఞానమును బడసి జీవితలక్ష్యము నెరవేర్చుకొని కృతకృత్యు డయ్యెను. ఇక నాతనికి చేయవలసినదేమియు ఈప్రపంచమునలేదు. అయినను 'కరిష్యే వచనం తవʼ — మీరు చెప్పినట్లాచరించెదను అని భక్తితో వచించెను. అర్జునుని ఈ యూదర్శమును ముముక్షువు లెల్లరు సదాజ్ఞావకమువందుంచుకొని, గురుభక్తిని, దైవభక్తిని, శాస్త్రవిశ్వాసమును ఏకాలమందును విడనాడక యుండవలెను.

ప్ర:- శ్రీకృష్ణునిబోధచే అర్జునున కెట్టి సత్ఫలితములు కలిగినవి?

ఉ:- అతనికి (1) అజ్ఞానము తొలగినది (2) ఆత్మస్మృతి గలిగినది (3) సంశయములు పటాపంచలైనవి (4) అతడు కర్తవ్యపరాయణుడు కాగల్గెను.

ప్ర:- జీవునకు అజ్ఞానాదు లెట్లు తొలగగలవు?

ఉ:- మహాత్ములగు వేదులవలు బోధచేతను, వారి యనుగ్రహముచేతను తొలగగలవు. (త్యత్ప్రసాదాత్)

అ॥ గీతాబోధయంతయు వివరింపదవి సంజయుడు తనకు కలిగిన అనందానుభవమును ఐదు శ్లోకములద్వారా ధృతరాష్ట్రునకు వ్యక్తముచేయుచున్నాడు —

సంజయ ఉవాచ —

74. ఇత్యహం వాసుదేవస్య పార్థస్య చ మహాత్మనఃʼ
సంవాదమిమమశ్రౌషమద్భుతం రోమహర్షణమ్. 74

సంజయ ఉవాచ = సంజయుడు చెప్పెను —

టీక:- ఇతి = ఈ ప్రకారముగా, అహమ్ = నేను, వాసుదేవస్య = శ్రీకృష్ణునియొక్కయు, మహాత్మనః = మహాత్ముడగు (మహాబుద్ధిశాలియగు), పార్థస్య చ = అర్జునునియొక్కయు, ఇమమ్ = ఈ, అద్భుతమ్ = ఆశ్చర్యకరమైనదియు, రోమహర్షణమ్ = పులకాంకురమును (గగుర్పాటును) గలుగజేయునదియునగు, సంవాదమ్ = సంభాషణమును, అశ్రౌషమ్ = వింటిని.

తా:- సంజయుడు చెప్పెను — ఓ ధృతరాష్ట్రమహారాజా! ఈప్రకారముగా నేను శ్రీకృష్ణునియొక్కయు, మహాత్ముడగు అర్జునునియొక్కయు ఆశ్చర్యకరమైనట్టియు, పులకాంకురమును గలుగజేయునదియు నగు ఈ సంభాషణమును వింటిని.

వ్యాఖ్య:- శ్రీకృష్ణపరమాత్మ కావించిన గీతాబోధయంతయు వ్యాసుల యనుగ్రహముచే వినగల్గిన సంజయుడు, తచ్ఛ్రవణానంతరము అపూర్వమగు తన అపందాతిశయమును ధృతరాష్ట్రున కెఱిఁగించుచున్నాడు —

'పార్థస్య చ మహాత్మనఃʼ — ఇంతవరకు మోహగ్రస్తుడై, భ్రాంతియుక్తుడై, అల్పాత్ముడుగనున్నట్టి అర్జునుడు భగవానుని దివ్యబోధలచే 'మహాత్ముడు'గ మారిపోయెను. అర్జునునివలెనే ప్రతివారునుగూడ శ్రీకృష్ణుని బోధామృతమును చక్కగ పానముచేసి సంసారబంధవిచ్ఛిత్తిని, మాయామోహవినాశమును గావించుకొని "మహాత్ములై" వెలుగవలెను. 'మహాత్మాʼ అనునది ఒక బిరుదు. ప్రయత్నముచే దాని నెవరైనను సంపాదించుకొనవచ్చును. గీతయొక్క ముఖ్యోద్దేశ్యము, లక్ష్యము అల్పాత్ములను మహాత్ములుగ జేయుటయే యగును. మందబుద్ధులను బుద్ధిమంతులుగ మార్చుటయే యగును. అజ్ఞానిని జ్ఞానిగ నొనర్చుటయే యగును.

'అద్భుతం రోమహర్షణమ్ʼ — శ్రీకృష్ణార్జున సంవాదరూపమగు ఈ గీతాశాస్త్రము అత్యాశ్చర్యకరమైనది. ఏలయనిన స్పర్శవేది ఇనుమును బంగారుగ జేయు నట్లు ఈ శాస్త్రము మాయామోహితుని మాయావిముక్తునిగ జేయగల్గుచున్నది. ఏడ్చుచున్నవానిని నవ్వించుచున్నది. ఇట్టి అమోఘదైవీశక్తి దీనియందు కలదు. మఱియు దీనిని చదివిన, వినిన వ్యక్తి ఆనందముతో తన్మయుడైపోవును. ఇక్కారణమువనే దీనిని సంజయుడు 'అద్భుతమనియు' 'రోమహర్షణ' మనియు వర్ణించిచెప్పెను. ఇట్టి అపూర్వమహిమ ఈ గీతాశాస్త్రమునం దుండుటవలనే ఇయ్యది జగద్విఖ్యాతమై సర్వజనసమాదరణీయమై, ముముక్షువులకు కల్పతరువై యొప్పుచున్నది.

ప్ర:- ఈ కృష్ణార్జునసంవాద మెట్టిదై యున్నది?

ఉ:- (1) అద్భుతమైనది (2) పులకాంకురమును (గగుర్పాటును) గలుగజేయునది.

అ॥ శ్రీ వేదవ్యాసుల యనుగ్రహముచే తా నీసంభాషణను వినగల్గితినని సంజయుడు చెప్పుచున్నాడు —

75. వ్యాసప్రసాదాచ్ఛ్రుతవానేతద్గుహ్యాతమం* పరమ్
యోగం యోగేశ్వరాత్కృష్ణాత్సాక్షాత్కథయతస్స్వయమ్. 75

టీక:- వ్యాసప్రసాదాత్ = శ్రీ వేదవ్యాసమహర్షియొక్క అనుగ్రహమువలన, అహమ్ = నేను, గుహ్యామ్ = రహస్యమైనదియు, పరమ్ = శ్రేష్ఠమైనదియు నగు, ఏతత్ యోగమ్ = ఈ యోగశాస్త్రమును, స్వయమ్ = స్వయముగనే, కథయతః = అర్జునునకు చెప్పుచున్న, యోగేశ్వరాత్ = యోగేశ్వరుడగు, కృష్ణాత్ = శ్రీకృష్ణునివలన, సాక్షాత్ = ప్రత్యక్షముగా, శ్రుతవాన్ = వింటిని.

తా:- శ్రీ వేదవ్యాసమహర్షియొక్క అనుగ్రహమువలన, నేను అతిరహస్యమైనదియు, మిగుల శ్రేష్ఠమైనదియు నగు ఈ యోగశాస్త్రమును స్వయముగనే అర్జునునకు చెప్పుచున్న యోగేశ్వరుడగు శ్రీకృష్ణునివలన, ప్రత్యక్షముగా (నేరులో) వింటిని.

వ్యాఖ్య:- ఈగీతాశాస్త్రమునుగూర్చి 'యోగమ్' అని యిచట చెప్పబడినది. యోగమనగా కలుపునది. జీవుని పరమాత్మతో నైక్యపఱచునది యని అర్థము. ఈ గీతోపదేశము అట్టిదే కావున నిది యోగమనబడినది. మఱియు నిది పరమరహస్యమైనదనియు, సర్వోత్కృష్టమైనదనియు, నిట చెప్పబడినది. కావున ముముక్షువులకు అవశ్యము ఉపాదేయమై యొప్పుచున్నది.

